

108 ఉపనిషత్తులు సంపూర్ణముగా సమగ్రముగా
మూలమంత్రములతో తాత్పర్యములతో 3 సంపుటములు

ప్రథమ సంపుటము


ప్రార్థనాగాన ప్రచార సంఘము

ఉపనిషత్ కల్పతరువు

(108 ఉపనిషత్తులు సంపూర్ణముగా సమగ్రముగా
మూలమంత్రములతో తాత్పర్యములతో-3 సంపుటములు)

—వర్ధతాం బ్రహ్మ విద్యాచ లోకేభ్యః సుఖమేధతామ్—

ప్రథమ సంపుటము




ప్రధానాచార్యులు :

విద్వాన్ గట్టి సత్యనారాయణ గుప్త

ప్రార్థనాగాన ప్రచార సంఘము
23-27-19 రాజాప్రతాప్ వీధి
సత్యనారాయణపురం
విజయవాడ-520 011

1992 - 500 ప్రతులు



(ఈ గ్రంథములోని ఉపనిషత్తులన్నియు పండితులచే పరిష్కరించబడినవి)

సంగ్రాహకులు :
విద్వాన్ గట్టి సత్యనారాయణ గుప్త
ప్రధానాచార్యులు : ప్రార్థనాగాన ప్రచారసంఘము

ప్రార్థనాగాన ప్రచారసంఘము
23.27.19 రాణాప్రతాప్ వీధి
సత్యనారాయణపురం - విజయవాడ - 520 011

మహాయంత్రములు, చక్రములు మున్నగు శాస్త్రీయ చిత్రపటములు
తృతీయ సంపుటములో గలవు.

PUBLISHED BY :
విద్వాన్ గట్టి సత్యనారాయణ గుప్త

విషయసూచిక

(ఈ ఉపనిషత్ కల్పతరువు గ్రంథమును 3 సంపుటములలో ప్రచురించియున్నాము)

ప్రథమ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు :-

1. ఈశావాస్య, 2. కేనోపనిషత్, 3. కఠోపనిషత్, 4. ప్రశ్నోపనిషత్, 5. ముండక, 6. మాండూక్య, 7. తైత్తిరీయ, 8. ఐతరేయోపనిషత్, 9 ఛాందోగ్య, 10. బృహదారణ్యక, 11. బ్రహ్మోపనిషత్, 12. కైవల్య, 13. జాబాలోపనిషత్, 14. శ్వేతాశ్వతర, 15. హంసోపనిషత్ 16. ఆరుణిక, 17. గర్భోపనిషత్, 18. నారాయణ, 19. పరమహంస, 20. అమృతబిందు, 21. అమృతనాద, 22. అథర్వశిర, 23. అథర్వశిఖ, 24. మైత్రాయణి, 25. కౌషితకీబ్రాహ్మణ.

ద్వితీయ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు:-

26. బృహజ్జాబాల, 27. నృసింహతాపిని, [పూర్వతాపిని, ఉత్తరతాపిని] 28. కాలాగ్ని రుద్ర, 29. మైత్రేయోపనిషత్, 30. సుబాలోపనిషత్, 31. క్షురిక, 32. మంత్రిక, 33. సర్వసార, 34. నిరాలంబ, 35. శుకరహస్య, 36. వజ్రసూచి, 37. తేజోబిందు, 38. నాదబిందు, 39. ధ్యానబిందు, 40. బ్రహ్మవిద్య, 41. యోగతత్త్వ, 42. ఆత్మబోధోపనిషత్, 43. నారదపరివ్రాజక, 44. త్రిశిఖిబ్రాహ్మణ, 45. సీతోపనిషత్, 46. యోగచూడామణి, 47. నిర్వాణోపనిషత్, 48. మండలబ్రాహ్మణ, 49 దక్షిణామూర్తి, 50. శరభోపనిషత్, 51. స్కందోపనిషత్, 52. మహానారాయణ, 53. అద్వయతారక, 54. రామరహస్య, 55. రామతాపిని, (పూర్వతాపిని, ఉత్తరతాపిని) 56. వాసుదేవోపనిషత్, 57. ముద్గలోపనిషత్, 58. శాండిల్యోపనిషత్.

తృతీయ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు:-

59. పైంగలోపనిషత్, 60. భిక్షుకోపనిషత్, 61. మహోపనిషత్, 62. శారీరకోపనిషత్, 63. యోగశిఖోపనిషత్, 64. తురీయాతీత. 65. సన్న్యాస, 66. పరమహంస పరివ్రాజక, 67. అక్షమాలిక, 68. అవ్యక్తోపనిషత్, 69. ఏకాక్షర, 70. అన్నపూర్ణ, 71.సూర్యోపనిషత్, 72.అక్ష్యుపనిషత్ 73. అధ్యాత్మ, 74. కుండికోపనిషత్, 75. సావిత్రి, 76. ఆత్మోపనిషత్, 77. పాశుపతబ్రహ్మ, 78. పరబ్రహ్మ, 79. అవధూతోపనిషత్, 80. త్రిపురతాపిని, 81. దేవ్యుపనిషత్, 82. త్రిపురోపనిషత్, 83. కఠరుద్ర, 84. భావనోపనిషత్, 85. రుద్రహృదయ, 86. యోగకుండలి, 87. భస్మజాబాల, 88. రుద్రాక్షజాబాల, 89. గణపతి, 90. దర్శనోపనిషత్, 91. తారసార, 92. మహావాక్య, 93. పంచబ్రహ్మ, 94. ప్రాణాగ్నిహోత్ర, 95. గోపాలతాపిని, 96. కృష్ణోపనిషత్, 97. యాజ్ఞవల్క్య, 98. వరాహోపనిషత్, 99. శాట్యాయనోపనిషత్, 100. హయగ్రీవ, 101. దత్తాత్రేయ, 102. గారుడోపనిషత్, 103. కలిసంతారణ, 104. జాబాలి, 105. సౌభాగ్యలక్ష్మి, 106. సరస్వతీరహస్య, 107. బహ్వృచ, 108. ముక్తికోపనిషత్.

ని వే ద న ము

ఉపనిషత్తులను మానవజాతికి అందించిన మహర్షులకు; తాళపత్రములుగూడ లేని కాలములో ఋషిపరంపరగా శిష్యపరంపరగా మంత్రములను ధారణచేసి ఉపనిషద్ జ్ఞానమును సజీవముచేసియున్న మహామనీషులకు; అనేక తాళపత్రములను లిఖిత గ్రంథములను బహు కాలము భద్రపరచి పరిష్కరించి గ్రంథములుగా ముద్రించి ప్రచారము చేసియున్న మహాత్ములకు; ఉపనిషద్ విజ్ఞానమును వివిధరూపములుగా విస్తృతము చేసియున్న సంస్థలకు - సమాజములకు; జటిలమైన ఉపనిషద్‌భాషకు సరియైన అర్థములను చెప్పి మహాభాష్యములను రచించియున్న భాష్యకారులకు; తెలుగులో అనువాదములను వ్యాఖ్యానములను రచించియున్న ప్రాచీన అర్వాచీన కవిపండితులకు; ఇంతవరకు అనేక రూపములతో ఉపనిషద్ గ్రంథములను ప్రచురించియున్న ప్రచురణ కర్తలకు సహస్రాధిక కృతజ్ఞతా నమస్కారములను సమర్పించుకొనుచున్నాను.

ఉపనిషత్తులకు ప్రసిద్ధముగా తెలుగులో తాత్పర్యములను, వ్యాఖ్యానములను, మధురముగా రచించియున్న మహాపండితులు : 1. శ్రీ కనుపర్తి మార్కండేయశర్మగారు, 2. జగద్గురు శ్రీబోధానంద మహర్షులువారు, 3. శ్రీవిశలదేవుని సుందరశర్మగారు, 4. శ్రీవిద్యా ప్రకాశానందగిరి స్వాములువారు, 5. శ్రీ సత్యానంద మహర్షులువారు, 6. శ్రీ కల్యాణానంద భారతీమాంతాచార్య మహాస్వాములువారు, 7. శ్రీ నిర్వికల్పానంద స్వాములువారు, 8. శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, 9. శ్రీ సోమయాజుల వేంకట శివశాస్త్రిగారు, 10. శ్రీ వారణాశి గంగాధరశాస్త్రిగారు, 11. శ్రీ చదలువాడ సుందరరామ శాస్త్రులువారు, 12. శ్రీ పాలావఝ్ఝల శ్రీరామశర్మగారు, 13. శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రిగారు, 14. Dr. W. రాధాకృష్ణయ్యగారు, 15. శ్రీ పండిత గోప దేవ్‌గారు, 16. పూజ్యపాదులు శ్రీ రామకృష్ణానందస్వాములువారు, 17. మహర్షి శ్రీ మళయాళ స్వాములువారు, 18. శ్రీ శంకరానందగిరి స్వాములువారు, 19. శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు గారు, 20. బ్రహ్మశ్రీ నోరి శ్రీనాథ వేంకట సోమయాజులుగారు, 21. శ్రీ శుద్ధ చైతన్య స్వాములువారు, 22. తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు శ్రీ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M. A; Ph. d. గారు, 23. సాహిత్య శిరోమణి, పండిత, టి. శివచరణముగారు, 24. మహామండలేశ్వర్ శ్రీరామ శరణ్ శ్రీ కుందుర్తి వేంకట నరసయ్యగారు, 25. శ్రీ శంకరానందగిరి స్వాములు(గంజిగుంట)వారు, 26. పూజ్యపాద శ్రీ శారదా ప్రియానంద స్వామినివారు, 27. శ్రీ శ్రీ సుందర చైతన్యానంద స్వాములువారు, 28. వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారి ఆస్థాన పండితులు.

ఉపనిషత్తులను బహుకాలము పఠించి ప్రార్థనా గాన సంఘములకు ఎనలేని సేవను చేసియున్న దివ్యశ్రీ పొట్లుముత్తు వెంకట సుబ్బారావు, ఎడ్వకేట్ (యలమంచిలి) గారికి కృతజ్ఞతా నమస్కారములను సమర్పించుకొను చున్నాను.

తైత్తిరీయోపనిషత్తునకు, బృహదారణ్యకోపనిషత్తునకు, అర్థ తాత్పర్యవ్యాఖ్యానములను రచించిన మహాత్ములలో అగ్రగణ్యులు, మహాపండితులు దివ్యశ్రీ సోమయాజుల వేంకటశివశాస్త్రి గారు; శ్రీ వేంకటశివశాస్త్రిగారు బ్రహ్మవిద్యా జిజ్ఞాసువులకు అమృతభిక్షను పెట్టియున్నారు.

తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M. A. Ph. d. గారు ఈ యుపనిషత్తుల మూలమంత్రములను ప్రాచీన గ్రంథములయొక్క ఆధారముతో పరిష్కరించి యున్నారు. పెక్కు ఉపనిషత్తులకు స్వయముగా తాత్పర్యములను గూడ వ్రాసి యున్నారు. ఈ మహత్తర కార్యములో వారి సహకారము అమూల్యము. శ్రీరామగోపాల కృష్ణ మూర్తిగారికి ప్రత్యేకముగా హృదయపూర్వక కృతజ్ఞతాభివాదములను తెలుపుకొనుచున్నాను.

ఉపనిషత్తులకు ఆంగ్లభాషలో వ్యాఖ్యానములను (Commentaries) రచించియున్న మహాత్ములు :
1) Professor Sri V. M. Bedekar, 2) Professor Sri J. B. Palsula 3) Schopen Hauer, 4) Sri Swamy Swahananda, 5) Robert Ernest Hume (New york) 6) Paul Dewssen 7) Sri Swami Vimalananda.

పైన తెలిపియున్న మహాత్ములయొక్క భాష్యములను, తాత్పర్యములనుగూడ ఆధారముగా తీసికొని నేనీ గ్రంథములో తాత్పర్యములను వ్రాసియుంటిని. కొన్ని ఉపనిషత్తులకు శాస్త్రపండితులచే తాత్పర్యములను వ్రాయించియుంటిని. కొందరి మహాత్ములయొక్క తాత్పర్య రచనలనుండి కొన్ని వాక్యములను, భావములను యథాతథముగా తీసికొని యీ గ్రంథములో చేర్చి యుంటిని. ఈ మాన్యమహాత్ములందరికి భక్తిపూర్వక సాష్టాంగ ప్రణామములను సమర్పించు కొనుచున్నాను.

ఈ పవిత్ర గ్రంథమును ప్రచురించుటకు ఆరు సంవత్సరములు నిరంతర కృషిచేయ వలసివచ్చినది. పండితులు, భక్తులు, జ్ఞానులు, జిజ్ఞాసువులు నేను చేసియున్న ఈ కృషిని గ్రహించి, నన్ను ఆశీర్వదించగలరని అభ్యర్థించుచున్నాను.

ఇట్లు,
విన్నవించు, బుధజన విధేయుడు,
గట్టె సత్యనారాయణగుప్త
(సంగ్రహకర్త)

విజయవాడ
21-2-1991

మహావాక్య చతుష్టయము

1. "ప్రజ్ఞానం బ్రహ్మ"

(ఋగ్వేదము, ఐతరేయోపనిషత్తు, లక్షణ వాక్యము)

ఓం. యేనేక్షతే శృణోతీదం, జిఘ్రతి వ్యాకరోతి చ।
స్వాద్వస్వాదు విజానాతి, తత్ప్రజ్ఞాన ముదీరితమ్ ॥

తా:- పరబ్రహ్మను చూచుచు, వినుచు, వాసన జూచుచు, విస్తరింపజేయుచు, మంచి చెడ్డలను గ్రహించుటయే ప్రజ్ఞనముగా చెప్పబడుచున్నది.

శ్లో॥ చతుర్ముఖేంద్ర దేవేషు, మనుష్యాశ్వ గవాదిషు।
చైతన్య మేకం బ్రహ్మాతః, ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి ॥

తా:- బ్రహ్మేంద్రాది దేవతలయందును, మానవులు గుఱ్ఱములు గోవులు మొదలైన వానియందును బ్రహ్మ స్వరూపమైన యే చైతన్యము గలదో, అట్టి ప్రజ్ఞానమైన బ్రహ్మమే నా యందును గలదు.

2. "అహం బ్రహ్మాఽస్మి"

(యజుర్వేదము, బృహదారణ్యకోపనిషత్తు, స్వానుభవ వచనము)

శ్లో॥ పరిపూర్ణః పరాత్మాఽస్మిన్, దేహే విద్యాధికారిణి।
బుద్ధేస్సాక్షి తయా స్థిత్వా, స్ఫురన్న హ మితీర్యతే ॥

తా:- ఈ శరీరమందు. పరిపూర్ణుడైన పరమాత్మ బుద్ధికి సాక్షీభూతుడైయుండి ప్రకాశించువాడై, 'నేను' అని చెప్పబడుచున్నాడు.

శ్లో॥ స్వతః పూర్ణః పరాత్మాఽత్ర, బ్రహ్మశబ్దేన వర్ణితః।
అస్మీత్యైక పరామర్శః, తేన బ్రహ్మ భవామ్యహమ్ ॥

తా:- స్వతస్సిద్ధముగా పరిపూర్ణుడై, ఆ పరమాత్మయే బ్రహ్మశబ్ద వాచ్యుడగుచున్నాడు. జీవబ్రహ్మల యొక్క ఐక్యతయే "అస్మి" అను శబ్దమునకు లక్షణము కావున నేను ఆ బ్రహ్మ స్వరూపుడనే అగుచున్నాను.

3. "తత్త్వమసి"

(సామవేదము, ఛాందోగ్యోపనిషత్తు, ఉపదేశవాక్యము)

శ్లో॥ ఏకమేవాఽద్వితీయం స, న్నామ రూప వివర్జితమ్ ।
సృష్టేః పురాఽధునాఽప్యస్య, తాదృక్త్వం త దితీర్యతే॥

తా:- ఏకమును అద్వితీయమును అగుచు, నామరూపరహితమై, సృష్టికి పూర్వమునను పరమునందును ఉన్న పరబ్రహ్మమే, త్వం (నీవు) శబ్దవాచ్యమై చెప్పబడుచున్నది.

శ్లో॥ శ్రోతు ర్దేహేన్ద్రియాతీతం, వస్తుత స్త్వం పదేరితమ్ ।
ఏకతాగ్రాహ్యతేఽసీతి, తదైక్య మనుభూయతామ్ ॥

తా:- ఈ శరీరమునకును ఇంద్రియములకును అతీతమై, వస్తుతః త్వంపదవాచ్యమై, బ్రహ్మపదము ఒప్పియుండును. ఒకేచోట గ్రహింపరానిదై, "అసి" యనబడును. అట్టి "తత్" శబ్దవాచ్యముతో నైక్యమునొందిన బ్రహ్మము ననుభవించి ఆనందించవలెను.

4. అయమాత్మా బ్రహ్మ

(అథర్వణ వేదము, మాండూక్యోపనిషత్తు, సాక్షాత్కార వాక్యము)

శ్లో॥ స్వప్రకాశాఽపరోక్షత్వమ్, అయమిత్యుక్తితో మతమ్ ।
అహంకారాది దేహాన్తాత్, ప్రత్యగాత్మేతి గీయతే ॥

తా:- స్వయంప్రకాశమై అపరోక్షమై 'అయం' శబ్దవాచ్యమై అహంకారాదులును దేహమును కానిదైన, ఆ పరబ్రహ్మము 'ప్రత్యగాత్మ' యని చెప్పబడుచున్నది.

శ్లో॥ దృశ్యమానస్య సర్వస్య, జగత స్తత్త్వ మీర్యతే ।
బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ, స్వప్రకాశాత్మరూపకమ్ ॥

తా:- కంటికి గనబడు సమస్త జగత్తునకు తత్త్వము చెప్పబడుచున్నది. స్వయం ప్రకాశాత్మకమైన ఆ బ్రహ్మస్వరూపమే "పరబ్రహ్మ"ముగా చెప్పబడుచున్నది.

108 ఉపనిషత్తుల వివరములు

ఋగ్వేదీయములు_11

1. ఐతరేయ 2. కౌషీతకీబ్రాహ్మణ 3. నాదబిందు 4. ఆత్మబోధ 5. నిర్వాణ 6. ముద్గల 7. అక్షమాలికా 8. త్రిపుర 9. సౌభాగ్యలక్ష్మీ 10. సరస్వతీ రహస్య 11. బహ్వృచ.

శుక్లయజుర్వేదీయములు_19

1. ఈశావాస్య 2. బృహదారణ్యక 3. జాబాల 4. హంస 5. పరమహంస 6. సుబాల 7. మంత్రిక 8. నిరాలంబ 9. త్రిశిఖిబ్రాహ్మణ 10. మండల బ్రాహ్మణ 11. అద్వయతారక 12. పైంగల 13. భిక్షుక 14. తురీయాతీత 15. అధ్యాత్మ 16. తారసార 17. యాజ్ఞవల్క్య 18. శాట్యాయని 19. ముక్తికోపనిషత్.

కృష్ణయజుర్వేదీయములు-31

1. కఠవల్లి 2. తైత్తిరీయ 3. బ్రహ్మ 4. కైవల్య 5. శ్వేతాశ్వతర 6. గర్భ 7. నారాయణ 8. అమృతబిందు 9. అమృతనాద 10. కాలాగ్నిరుద్ర 11. క్షురిక 12. సర్వసార 13. శుకరహస్య 14. తేజోబిందు 15. ధ్యానబిందు 16. బ్రహ్మవిద్య 17. యోగతత్త్వ 18. దక్షిణామూర్తి 19. స్కంద 20. శారీరక 21. యోగశిఖ 22. ఏకాక్షర 23. అక్షి 24. అవధూత 25. కఠరుద్ర 26 రుద్రహృదయ 27. యోగకుండలిని 28. పంచబ్రహ్మ 29. ప్రాణాగ్నిహోత్ర 30. వరాహ 31. కలిసంతారణ

సామవేదీయములు-16

1. కేన 2. ఛాందోగ్య 3. ఆరుణిక 4. మైత్రాయణి 5. మైత్రేయ 6. వజ్రసూచిక 7. యోగచూడామణి 8. వాసుదేవ 9. మహత్ 10. సన్న్యాస 11. అవ్యక్త 12. కుండిక 13. సావిత్రి 14. రుద్రాక్షజాబాల 15. దర్శన 16. జాబాలి.

అథర్వణ వేదీయములు - 31

1. ప్రశ్న 2. ముండక 3. మాండూక్య 4. అథర్వశిర 5. అథర్వశిఖ 6. బృహజ్జాబాల 7. నృసింహతాపిని 8. నారద పరివ్రాజక 9. సీతోపనిషత్ 10. శరభ 11. మహానారాయణ 12. రామ రహస్య 13. రామతాపిని 14. శాండిల్య 15. పరమహంస పరివ్రాజక 16. అన్నపూర్ణ 17. సూర్య 18. ఆత్మ 19 పాశుపతబ్రహ్మ 20. పరబ్రహ్మ 21. త్రిపురతాపిని 22. దేవి 23 భావన 24. భస్మజాబాల 25. గణపతి 26. మహావాక్య 27. గోపాలతాపిని 28. కృష్ణ 29. హయగ్రీవ 30. దత్తాత్రేయ 31. గరుడ.

(నిర్ణయ సాగర్ ప్రెస్ బొంబాయివారు ప్రచురించిన శుద్ధప్రతి ప్రకారము ముక్తికోపనిషత్తులో ఈవివరములు కలవు.)

మహత్తరమైన ఉపనిషత్తులు నాలుగు వేదములలోను కలిసి 1180 (ఋగ్వేదములో 21, యజుర్వేదములో 109, సామవేదములో 1000, అథర్వణ వేదములో 50) ఉన్నవి. వానిలోనుండి శ్రీరామచంద్రమూర్తి తన ముఖ్యభక్తుడును, శిష్యుడును అగు హనుమంతునకు 108 ఎంపి ఉపదేశించి నాడనియు అందుచేత ఆ 108 ఉపనిషత్తులు ఇప్పుడు అమలులోనున్నవనియు ప్రసిద్ధము. ఈ 108 లోను 11 ఋగ్వేదమునకు సంబంధించినవి; 19 శుక్ల యజుర్వేదమునకు చెందినవి; 31 కృష్ణ యజుర్వేదమునకు చెందినవి; 16 సామవేదమునకు చెందినవి; 31 అథర్వణ వేదమునకు చెందినవి. ఈ 108 లోను ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరీయ, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యకములను 10 యును ముఖ్యముగా పరిగణింపబడి త్రిమతాచార్యులచే రచింపబడిన భాష్యములచే ప్రకాశించుచున్నవి.

ప్రతి ఉపనిషత్తులోను మామూలు వాక్యములకు తోడుగా కొన్ని మహావాక్యములు కలవు. 108 ఉపనిషత్తులలోనుండి శ్రీ రామచంద్రమూర్తి తన పట్టాభిషేకములో, తమకు మహోప కారముగానించిన హనుమంతునికి 108 మహావాక్యములను ఏరి ఒక మాలగా ఉపదేశించి ఇచ్చి నాడు అని ఒకగాథ కలదు. మొత్తము మహావాక్యములు 1008 కలవు. 108 ఉపనిషత్తులలో నిగూఢ ముగానున్న **1008 మహా వాక్యములను** తృతీయ సంపుటములోని చివర భాగములో "మహావాక్య భాగ్యరత్నావళి" అను శీర్షికలో విపులముగా ప్రచురించియున్నాము.

సన్న్యాసమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. ఆరుణికోపనిషత్ 2. సన్న్యాసోపనిషత్ 3. కఠోపనిషత్ 4. కుండికోపనిషత్ 5. పరమహంసోపనిషత్ 6. మైత్రేయోపనిషత్ 7. బ్రహ్మోపనిషత్ 8 జాబాలోపనిషత్ 9. నారదపరివ్రాజకోపనిషత్ 10. నిర్వాణోపనిషత్ 11. భిక్షుకోపనిషత్ 12. తురీయాతీతోపనిషత్ 13. పరమహంసపరివ్రాజకోపనిషత్ 14. పరబ్రహ్మోపనిషత్ 15. అవధూతోపనిషత్ 16. యాజ్ఞవల్క్యోపనిషత్ 17. శాట్యాయనీయోపనిషత్.

యోగవిద్యలను ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అద్వయతారకోపనిషత్ 2. అమృతనాదోపనిషత్ 3. అమృతబిందూపనిషత్ 4. క్షురికోపనిషత్ 5. తేజోబిందూపనిషత్ 6. త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్ 7. దర్శనోపనిషత్ 8. ధ్యానబిందూపనిషత్ 9. నాదబిందూపనిషత్ 10. పాశుపతబ్రహ్మోపనిషత్ 11. బ్రహ్మవిద్యోపనిషత్ 12 మండలబ్రాహ్మణోపనిషత్ 13. మహావాక్యోపనిషత్ 14. యోగకుండల్యుపనిషత్ 15 యోగచూడామణ్యుపనిషత్ 16. యోగతత్త్వోపనిషత్ 17. యోగశిఖోపనిషత్ 18. వరాహోపనిషత్ 19. శాండిల్యోపనిషత్ 20. హంసోపనిషత్.

వేదాంత విజ్ఞానమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అక్ష్యుపనిషత్ 2 అధ్యాత్మోపనిషత్ 3. అన్నపూర్ణోపనిషత్ 4. ఆత్మోపనిషత్ 5. ఆత్మబోధోపనిషత్ 6. ఏకాక్షరోపనిషత్ 7. కౌషీతకీ బ్రాహ్మణోపనిషత్ 8. గర్భోపనిషత్ 9. నిరాలంబోపనిషత్ 10. పైంగలోపనిషత్ 11. ప్రాణాగ్నిహోత్రోపనిషత్ 12. మంత్రికోపనిషత్ 13. మహోపనిషత్ 14. ముక్తికోపనిషత్ 15. ముద్గలోపనిషత్ 16. మైత్రాయణ్యుపనిషత్ 17. వజ్రసూచికోపనిషత్ 18. శారీరకోపనిషత్ 19. శుకరహస్యోపనిషత్ 20. సర్వసారోపనిషత్ 21. సావిత్ర్యుపనిషత్ 22. సుబాలోపనిషత్ 23. సూర్యోపనిషత్ 24 స్కందోపనిషత్.

వైష్ణవ సిద్ధాంతమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అవ్యక్తోపనిషత్ 2. కలిసంతారణోపనిషత్ 3. కృష్ణోపనిషత్ 4. గారుడోపనిషత్ 5. గోపాలతాపిన్యుపనిషత్ 6. తారసారోపనిషత్ 7. మహానారాయణోపనిషత్ 8. దత్తాత్రేయోపనిషత్ 9. నారాయణోపనిషత్ 10. నృసింహతాపిన్యుపనిషత్ 11. రామతాపిన్యుపనిషత్ 12. రామరహస్యోపనిషత్ 13 వాసుదేవోపనిషత్ 14. హయగ్రీవోపనిషత్.

శైవసిద్ధాంతమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అక్షమాలికోపనిషత్తు 2 అథర్వశిరోపనిషత్తు 3. కాలాగ్నిరుద్రోపనిషత్తు 4. అథర్వశిఖోపనిషత్తు 5. కైవల్యోపనిషత్తు 6. గణపత్యుపనిషత్తు 7. జాబాల్యుపనిషత్తు 8. దక్షిణామూర్త్యుపనిషత్తు 9. పంచబ్రహ్మోపనిషత్తు 10. బృహజ్జాబాలోపనిషత్తు 11 భస్మజాబాలోపనిషత్తు 12 రుద్రహృదయోపనిషత్తు 13 రుద్రాక్షజాబాలోపనిషత్తు 14. శరభోపనిషత్తు 15. శ్వేతాశ్వతరోపనిషత్తు.

శక్తి (దేవి) సిద్ధాంతమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. త్రిపురోపనిషత్తు 2. త్రిపురతాపిన్యుపనిషత్తు 3. దేవ్యుపనిషత్తు 4. బహ్వృచోపనిషత్తు 5. భావనోపనిషత్తు 6. సరస్వతీ రహస్యోపనిషత్తు 7. సీతోపనిషత్తు 8. సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్తు.

(108 ఉపనిషత్తులకు సంబంధించిన పూర్తి వివరములు, క్రమము ముక్తికోపనిషత్తులో విపులముగా తెలుపబడినవి.)

ఉపనిషత్తుల పంచ శాంతిమంత్రములు

(ఈ క్రింద తెలుపబడిన శాంతిమంత్రములను ఆయా ఉపనిషత్తులయొక్క ప్రారంభమందును, సమాప్తమందును విధిగా పఠించవలెను.)

1. ఋగ్వేదాంతర్గతమైన (ఐతరేయాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా - మనో మే వాచి ప్రతిష్ఠితం, ఆవి రావీ ర్మ ఏధి, వేదస్య మ ఆణీ స్థః-శ్రుతం మే మా ప్రహాసీః అనేనాధీతేన అహోరాత్రాన్ సందధామి - ఋతం వదిష్యామి - సత్యం వదిష్యామి - తన్మా మవతు-తద్వక్తార మవతు-అవతుమాం అవతువక్తారం. ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము :— ఓం - వాక్ - మే - మనసి - ప్రతిష్ఠితా - మనో - మే - వాచి - ప్రతిష్ఠితం - ఆవిః - ఆవీః మే - ఏధి - వేదస్య - మే - ఆణీ - స్థః - శ్రుతం - మే - మా - ప్రహాసీః - అనేన - అధీతేన- అహోరాత్రాన్ - సందధామి - ఋతం - వదిష్యామి - సత్యం - వదిష్యామి - తత్ - మాం - అవతు - తత్ - వక్తారం - అవతు - అవతు - మాం - అవతు - వక్తారం.

తా:- నాయొక్క వాక్కు నిరంతరము మనస్సునందు స్థిరమగునుగాక! నాయొక్క మనస్సు వాక్కునందు నెలకొని యుండుగాక! ఓ జ్యోతిస్వరూపమైన పరమాత్మా! నా అజ్ఞానమును పోగొట్టి (జ్ఞాన) ప్రకాశము కలుగునట్లను గ్రహింపుము. ఓ మనోవాక్కులారా! నాకు విజ్ఞానము నొసంగుటకు సమర్థులగుదురుగాక! నాచే వినబడిన గ్రంథము దాని అర్థమును మఱువకయుండునుగాక! అధ్యయనముచేసి మరువకయుండు గ్రంథమును నేను రాత్రింబవళ్ళు అను సంధానము చేయుదునుగాక! యథార్థవస్తువగు పరమాత్మను గూర్చి తెలిసికొందును. వాచికసత్యమును, మానసిక సత్యమును వచించెదను. ఆ పరమాత్మ నన్ను రక్షించుగాక! నా గురువును రక్షించుగాక! త్రివిధతాపములును శాంతింపబడునుగాక!

2. శుక్లయజుర్వేదాంతర్గతమైన(ఈశావాస్యాది)ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం పూర్ణ మదః పూర్ణ మిదం, పూర్ణా త్పూర్ణ ముదచ్యతే।
పూర్ణస్య పూర్ణ మాదాయ, పూర్ణమే వావశిష్యతే॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము:— ఓం - పూర్ణం - అదః - పూర్ణం - ఇదం - పూర్ణాత్ - పూర్ణం - ఉదచ్యతే - పూర్ణస్య - పూర్ణం- ఆదాయ - పూర్ణం - ఏవ - అవశిష్యతే.

తా:- ఇయ్యది సంపూర్ణమైనది, అదిగూడ సంపూర్ణమే. పూర్ణమునుండియే పూర్ణము పుట్టుచున్నది. పూర్ణము నుండి పూర్ణము తీసికొనినను తిరిగి పూర్ణమే మిగులుచున్నది.

3. కృష్ణయజుర్వేదాంతర్గతమైన (కఠ, తైత్తిరీయాది) ఉపనిషత్తులకు శాంతి మంత్రములు :-

ఓం - సహనావవతు - సహనౌ భునక్తు - సహవీర్యం కరవావహై-
తేజస్వి నావధీత మస్తు - మా విద్విషావహై॥ ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥

తా:- (గురు శిష్యులమగు) మమ్ము ఆ పరమాత్మ రక్షించుగాక! మాకు పోషణమును కలుగజేయునుగాక! మేము కలిసి విద్యకు సామర్థ్యమును కలుగ జేయుదముగాక! మా చదివిన విద్య తేజస్వంతమగుగాక! మేము పరస్పరము ద్వేషింపక యుందుము గాక! త్రివిధ తాపములు శాంతింపబడును గాక!

ఓం. శం నో మిత్ర శ్శం వరుణః। శం నో భవ త్వర్యమా। శం న ఇంద్రో బృహస్పతిః। శం నో విష్ణు రురుక్రమః। నమో బ్రహ్మణే। నమస్తే వాయో। త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి। త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి। ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి। తన్మా మవతు। తద్వక్తార మవతు। అవతు మామ్। అవతు వక్తారమ్। ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥

తా:- మిత్రుడును, వరుణుడును, అర్యముడును, ఇంద్రుడును, బృహస్పతియును, విష్ణువును - వీరలు క్రమముగా ప్రాణమునందును, అపానమునందును, నేత్రమునందును, బలమునందును, వాగ్బుద్ధులయందును, పాదములయందును, బ్రహ్మవిద్యా శ్రవణధారణ సమర్థమగునటుల మాకు అనుకూలము చేయుదురుగాక! పరబ్రహ్మమా! నమస్కారము. వాయుదేవా! నీకు నమస్కారము. నీవే ప్రత్యక్ష బ్రహ్మముగా నుంటివి. (ముమ్మాటికి) నీవే ప్రత్యక్ష బ్రహ్మగా చెప్పుచున్నాను. అప్రయత్న సత్యముగా వచ్చు వాక్యరూపముగా (నిన్నే) చెప్పుచున్నాను. సత్యరూపమైన వాక్కుతో (నిన్నే) చెప్పుచున్నాను. (ఆ నీవు) నన్ను రక్షించువాడవుగా నగుదువుగాక! (ఆ నీవు) ఆచార్యుని రక్షించువాడవుగా నగుదువుగాక! నన్ను కాపాడువాడవుగా అగుగాక! (ఆ నీవు) వక్తను రక్షించువాడవుగా నగుదువుగాక! (ఓ ప్రణవ బ్రహ్మమా) ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికములైన తాపత్రయములు (మాకు) శాంతింపబడును గాక !!!

4. సామవేదాంతర్గతమైన (ఛాందోగ్యాది) ఉపనిషత్తులకు శాంతి మంత్రములు :-

ఓం ఆప్యాయన్తు మమాంగాని, వాక్ ప్రాణశ్చక్షు శ్శ్రోత్ర మథో బల మిన్ద్రియాణిచ సర్వాణి; సర్వం బ్రహ్మౌపనిషదం; మాహం బ్రహ్మ నిరాకుర్యాం; మామా బ్రహ్మనిరాకరోత్; అనిరాకరణ మస్త్వనిరాకరణం మేఽస్తు; తదాత్మని; నిరతే య ఉపనిషత్సు ధర్మాః తే మయిసన్తు తే మయిసన్తు. ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము :— ఓం ఆప్యాయస్తు - మమ - అంగాని - వాక్ - ప్రాణః - చక్షుః - శ్రోత్రం - అథో - బలం - ఇంద్రియాణి - చ - సర్వాణి - సర్వం - బ్రహ్మ - ఔపనిషదం - మా - అహం - బ్రహ్మ - నిరాకుర్యాం - మా - మా - బ్రహ్మ - నిరాకరోత్ - అనిరాకరణం - అస్తు - అనిరాకరణం - మే - అస్తు - తత్ - ఆత్మని .. నిరతే - యే - ఉపనిషత్సు - ధర్మాః - తే - మయి సన్తు - తే - మయి సన్తు.

తా :— ఉపనిషత్తులచే ప్రబోధింపబడిన బ్రహ్మము, నాయొక్క అంగములు వాక్కు నేత్రములు శ్రోత్రములు ప్రాణములు, బలము, ఇంద్రియములు మొదలగువానిని రక్షించుగాక! బ్రహము నన్ను నిరాదరణచేయక యుండుసుగాక! నేను బ్రహ్మమును నిరాదరణ చేయకుండునట్లు అనుగ్రహించుగాక! నా విషయమున బ్రహ్మమునకు ఆదరము కలుగుగాక! నేను ఆత్మజ్ఞాన నిరతుడనై యుందునుగాక! ఉపనిషత్తులలో చెప్పబడిన ధర్మములు నాలో స్థిరపడి యుండును గాక! త్రివిధపాపములును శాంతింపబడునుగాక!

ఓం. సహనావవతు, సహనౌ భునక్తు, సహవీర్యంకరవావహై
తేజస్వి నావధీతమస్తు, మావిద్విషావహై, ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః ॥

5. అథర్వణ వేదాంతర్గతమైన(మాండూక్యాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః. భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః, స్థిరై రంగై స్తుష్టువాగ్ంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః॥ స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః। స్వస్తి నః పూషా విశ్వవేదాః, స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః, స్వస్తి నో బృహస్పతి ర్దదాతు। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

పదవిభాగము :— ఓం - భద్రం కర్ణేభిః - శ్రుణుయామ - దేవాః - భద్రం - పశ్యేమ - అక్షభిః - యజత్రాః - స్థిరైః - అంగైః - తుష్టువాగ్ంసః - తనూభిః - వ్యశేమ - దేవహితం - యత్ - ఆయుః - స్వస్తి - నః - ఇంద్రః - వృద్ధశ్రవాః - స్వస్తి - నః - పూషా - విశ్వ వేదాః - స్వస్తి - నః - తార్క్ష్యః - అరిష్టనేమిః - స్వస్తి - నః - బృహస్పతిః - దదాతు.

తా:— దేవతలారా! మేము (జ్ఞాన) ప్రకాశ యుక్తులమై శుభమైనదానినే చెవులతో వినెదముగాక! యజనశీలురమైయుండి శుభమునే కన్నులతో చూతుముగాక! బలమైన అవయవాలతో ఆరోగ్యముగా ఉండి మిమ్ము స్తుతించుచు మాకు విధించిన ఆయుష్కాలము వరకు జీవించెదముగాక! పురాతనుడు ప్రసిద్ధుడు, అధికకీర్తి గలవాడు అయిన ఇంద్రుడు, సర్వమును తెలిసిన సూర్యుడు (పూషా), మిక్కిలి వేగముగల వాయుదేవుడు, మాలోని అధ్యాత్మిక సంపదను రక్షించు బృహస్పతి, వీరందరు మాకు విషయమును గ్రహించగల బుద్ధికౌశల్యమును, వాటిని అనుసరించగల హృదయధైర్యమును ఇచ్చి అనుగ్రహింతురుగాక! త్రివిధతాపములు శాంతింపబడునుగాక!

ఈశావాస్యోపనిషత్-1

—: వాజసనేయ సంహితోపనిషత్ :—

(శుక్ల యజుర్వేదాంతర్గతము) (శుక్ల యజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ 12చూడుము)

మంత్రము. శ్లోకము॥ ఓం ఈశావాస్య మిదగ్ం సర్వం యత్కించ జగత్యాంజగత్।
తేన త్యక్తేన భుఞ్జీథా మాగృధః కస్యస్విద్ ధనమ్॥ 1

తా:— అనిత్యమగు నీ జగత్తునంతనుగూడ నామ రూప క్రియారహితమగు నీశ్వర స్వరూపమాత్రముగా తిలకింపుము. ఇందలి నామాకృతి క్రియాదులను, మనస్సుచేత త్యజించి, స్వరూపమను భోజనమును భుజింపుము. నీ ధనమునుగాని పరధనమునుగాని ఆశించకుము.

మం. శ్లో॥ కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ం సమాః।
ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే॥ 2

తా:— శాస్త్రసమ్మతమునైన కర్మలను చేయుచు మాత్రమే మానవుడు వంద సంవత్సరాలు జీవించవలెనని కోరుకొనవలెను. జీవితము పైన మమకారము ఉన్నంతవరకు దుష్కర్మకాలుష్యములను పోగొట్టుకోవడానికి ఇది తప్ప వేరే మార్గములేదు,

మం. శ్లో॥ అసుర్యానామ తే లోకా అంధేన తమసావృతాః।
తాగ్ంస్తే ప్రేత్యాభిగచ్ఛన్తి యేకే చాత్మహనో జనాః॥ 3

తా:— అవిద్యా దోషమున ఆత్మనెరుగని అవిద్వాంసులు అజ్ఞానమను తమస్సుచే ఆవరింపబడిన దేవాది లోకములను దేహము విడిచిన తర్వాత పొందుదురు.

మం. శ్లో॥ అనేజదేకం మనసో జవీయో నైనద్దేవా ఆప్నువన్ పూర్వమర్షత్।
తద్ధావతోఽన్యానత్యేతి తిష్ఠత్తస్మిన్నపో మాతరిశ్వా దధాతి॥ 4

తా:— పరమాత్మ ఒక్కటే చలనరహితమయినది. అయినా మనస్సుకంటె మహా వేగము కలది. మనసు కంటే ముందే వెళ్ళుటవలన అది ఇంద్రియాలకు చిక్కదు. నిత్యమైనది, స్థిరమైనది. అయినప్పటికి పరుగెత్తే అన్నింటినీ అది దాటిపోవుచున్నది. ఆత్మసాన్నిధ్యమున్నందువలననే జీవకోటులు తమ కార్యకలాపాలను సాగించుటకు సమర్థవంతములగుచున్నవి.

మం. శ్లో॥ తదేజతి తన్నైజతి తద్దూరే తద్వంతికే।
తదన్తరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః॥ 5

తా:— ఆ యాత్మ చలించును. చలించదు. ఆయాత్మ దూరములో నున్నది; దగ్గరగా నున్నది. ఆ యాత్మయే సర్వవ్యాపకముగా నున్నది. ఈ అంతటి వెలుపల లోపలగూడ నున్నది.

మం. శ్లో॥ యస్తు సర్వాణి భూతాన్యాత్మన్యేవాను పశ్యతి ।
సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే ॥ 6

తా :- అన్ని ప్రాణులు తన ఆత్మకంటే భిన్నములు కావనీ, తన ఆత్మయే అన్ని జీవులలోనున్న ఆత్మ అనీ దర్శించే జ్ఞాని, ఆ దర్శన వివేకముచేత దేనిని ద్వేషింపడు.

మం. శ్లో॥ యస్మిన్ సర్వాణి భూతా న్యాత్మై వాభూద్విజానతః ।
తత్రకో మోహః కః శోక ఏకత్వ మనుపశ్యతః ॥ 7

తా :- వెనుక చెప్పబడిన రీతిగా సర్వ స్వరూపమగు ఆత్మ ఒక్కడియే అని తెలిసికొనిన వానికి శోక మోహము లెక్కడనున్నవి ?

మం. శ్లో॥ స పర్యగాచ్ఛుక్ర మకాయ మవ్రణ మస్నావిరగ్ం శుద్ధ మపాప విద్ధమ్, కవిర్మనీషీ
పరిభూః స్వయం భూర్యాథా తథ్యతోఽర్థాన్ వ్యదధాచ్ఛాశ్వ తీభ్యః సమాభ్యః॥ 8

తా:- స్వయంభువు, సర్వవ్యాపి, అశరీరి, అస్నాయువు, పాపకళంక రహితుడు ఉజ్జ్వలుడు, పరిపూర్ణుడు. స్వచ్ఛమైనవాడు, సర్వదర్శి, సర్వవిదుడూ, సర్వ పరిచ్ఛేదకుడూ అయిన ఆ పరమాత్మ శాశ్వతులైన ప్రజాపతులకు, యథావిధిగా వారి వారి కర్తవ్యములను నిర్ణయించి యిచ్చినాడు.

మం. శ్లో॥ అంధం తమః ప్రవిశన్తి యేఽవిద్యా ముపాసతే ।
తతో భూయఇవ తే తమో య ఉ విద్యాయాగ్ం రతాః ॥ 9

తా:- అవిద్య నుపాసించువారు - అవిద్య (అజ్ఞానము)నే పొందుదురు. కర్మవలన చిత్తశుద్ధి నొందక యుండి, విద్యను (బ్రహ్మవిద్యను) ఉపాసించువారు - అంతకంటెను గూడ అవిద్యను పొందుదురు.

మం. శ్లో॥ అన్యదేవాహు ర్విద్యయా అన్యదాహు రవిద్యయా ।
ఇతి శుశ్రుమ ధీరాణాం యేనస్త ద్విచచక్షిరే ॥ 10

తా:- విద్యను సాధించుటవల్ల ఒక విధమైన ఫలితము లభించుననియును, అవిద్యను సాధించుటవల్ల ఇంకొక విధమైన ఫలితము లభించుననియును ప్రాజ్ఞులు చెప్పుదురు.

మం. శ్లో॥ విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయగ్ం సహ ।
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే ॥ 11

తా:- కర్మోపాసనలు రెండునుగూడ ఒకడే యాచరింపదగునని తెలిసికొని యా రెండింటినిగూడ నాచరించు మనుష్యుడు - కర్మచేత క్షయరూపమగు మృత్యువు నతిక్రమించి, ఉపాసనచేత - దేవతాస్వరూప భావము నొందును,

మం. శ్లో॥ అంధం తమః ప్రవిశన్తియేఽసంభూతి ముపాసతే।
తతోభూయ ఇవ తే తమో య ఉ సంభూత్యాగ్ం రతాః॥ 12

తా:- ప్రపంచ కారణమగు ప్రకృతిని సేవించువారు గాఢాంధకారములో ప్రవేశించెదరు. అంతకంటె మించినదా అని అనిపించు చీకట్లలో, హిరణ్యగర్భాదులను సేవించువారు ప్రవేశించెదరు.

మం. శ్లో॥ అన్యదేవాహుః సంభవాదన్యదాహు రసంభవాత్,
ఇతి శుశ్రుమ ధీరాణాం యేన స్త ద్విచచక్షిరే॥ 13

తా:- అసంభూత్యుపాసనమువలన ప్రకృతిలయమును, సంభూత్యుపాసనమువలన అణిమాద్యైశ్వర ప్రాప్తియు కలుగునని ధీరులు మాకు చెప్పియున్నారు.

మం. శ్లో॥ సంభూతించ వినాశంచ యస్త ద్వేదోభయగ్ం సహ,
వినాశేన మృత్యుం తీర్త్వా సంభూత్యాఽమృతమశ్నుతే॥ 14

తా:- అసంభూతిని - సంభూతిని, తెలిసికొని, రెండింటిని గూడ ఉపాసించు నతడు - సంభూత్యుపాసనము వలన అణిమాద్యైశ్వర్యములనొంది, దానివలన అధర్మాది మృత్యువు నతిక్రమించి - అసంభూత్యుపాసనముచేత ప్రకృతిలయము నొందును.

మం. శ్లో॥ హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖమ్,
తత్త్వం పూషన్నపావృణు సత్యధర్మాయ దృష్టయే॥ 15

తా:- సర్వజీవ పోషకుడవైన ఓ సూర్యదేవా! నీ యథార్థ ముఖము మిరుమిట్లు గొల్పెడి తేజఃపుంజముతో కప్పబడియున్నది. కరుణించి ఆయావరణమును తొలగించి నీశుద్ధ భక్తునకు దర్శనము ననుగ్రహించుము.

మం. శ్లో॥ పూషన్నే కర్షేయమ సూర్య ప్రాజాపత్య వ్యూహ రశ్మీన్ సమూహ,
తేజో యత్తే రూపం కల్యాణ తమం తత్తే పశ్యామి యోఽసావసౌ పురుషః సోహమస్మి॥

తా:- ఓ సూర్యదేవా! ప్రజాపతి పుత్రా! విశ్వపోషకా! నియమనిర్దేశకా! విశుద్ధభక్త గమ్యస్థానమా! ప్రజాసృష్టికారకా! నీ ఆనందాకృతిని చూడగలందులకు నీ దివ్య కిరణకాంతి పుంజమును తొలగింపుము. సూర్యుడవగు నీవు శాశ్వతుడవైన దేవదేవుడవు. నేనుగూడ నీ యంతటివాడనే.

మం. శ్లో॥ వాయురనిల మమృత మథేదం భస్మాంతగ్ం శరీరమ్,
ఓం క్రతోస్మర కృతగ్ంస్మర క్రతోస్మర కృతగ్ంస్మర॥ 17

తా:- ఈ శరీరము నందున్న ప్రాణవాయువు సర్వాత్మక ప్రాణముతో లీనమగును గాక! ఈ శరీరము భస్మమగుగాక. మనసా! జ్ఞప్తి తెచ్చుకో: పూర్వకర్మ గుర్తు తెచ్చుకో! మనసా' గుర్తు తెచ్చుకో: పూర్వ కర్మల స్మరణ చేసికో!

మం. శ్లో॥ అగ్నేనయ సుపథారాయే అస్మాన్ విశ్వాని దేవవయునాని విద్వాన్,
యుయోధ్యస్మజ్జుహురాణమేనో భూయిష్ఠాంతే నమ ఉక్తిం విధేమ॥ 18

తా:- ఓ యగ్ని దేవా! నీవు సకల కర్మలను జ్ఞానములను, తెలిసినవాడవు. నీవు ఫలోపభోగనుకొఱకు మమ్ములను కల్యాణ మార్గము చేత కొనిపొమ్ము. పంచనాత్మకమగు పాప బుద్ధిని మానుంచి తొలగింపుము. నీకు పరిచర్య నొనర్పజాలము, సరికదా నమస్కారమునుగూడ క్రియాపూర్వకముగా నొనర్పుటకు శక్తులముకాము. మాటలతో మాత్రమే మరల మరల నమస్కరించుచున్నాము. (ఈశావాస్యోపనిషత్తు సమాప్తము.) (శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 12 చూడుము.) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. —గట్టి సత్యనారాయణ గుప్త.)

కేనోపనిషత్ - 2

—: తలవకారోపనిషత్ :—

(సామవేదాంతర్గతము) (సామవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 13 చూడుము)

ప్రథమః ఖండః

మంత్రము. శ్లోకము॥ ఓం. కేనేషితం పతతి ప్రేషితం మనః కేన ప్రాణః ప్రథమః ప్రైతియుక్తః।
కేనేషితాం వాచ మిమాం వదంతి చక్షుః శ్రోత్రం క ఉ దేవో నియుక్తి॥ 1

తా:— (శిష్యుని ప్రశ్న) ఎవరి ఆజ్ఞ వలన సంకల్పములవలన, జడములగు మనస్సునకు, ప్రాణమునకు వాగాది కర్మేంద్రియములకు, చక్షురాది నేత్రేంద్రియములకు ఆయా వ్యవహారములను చేయు శక్తి కలుగుచున్నది? ఎవరు ఈ దేహేంద్రియముల నాజ్ఞాపించుచున్నారు? ఆ యింద్రియములను ఆ రీతిగా నిర్మాణము చేసిన దేవుడెవరు?

మం. శ్లో॥ శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనో యద్ వాచో హ వాచం స ఉ ప్రాణస్య
ప్రాణః। చక్షుష శ్చక్షు రతి ముచ్య ధీరాః ప్రేత్యాస్మా ల్లోకాదమృతాభవంతి॥ 2

తా:- (గురువు) ఆ యాత్మ చెవికి చెవి, మనసునకు మనసు, వాక్కుకు వాక్కు మరియు, ప్రాణమునకు ప్రాణము, కన్నుకు కన్ను. వీటియందు ఆత్మ భావమువదలి, ఇంద్రియవ్యవహార జీవితము వదలుకొనిన బ్రహ్మ జ్ఞానులు అమృత పదవిని పొందుచున్నారు.

మం.శ్లో॥ న తత్ర చక్షుర్ గచ్ఛతి, న వాగ్గచ్ఛతి నో మనః న విద్మో న
విజానీమో యథైత దనుశిష్యా దన్యదేవ తద్విదితా దథో అవిదితాదధి,
ఇతి శుశ్రుమ పూర్వేషాం యేన స్తద్ వ్యాచచక్షిరే॥ 3

తా:- పరబ్రహ్మమును నేత్రముతో చూచుటకు వీలుకాదు; వాక్కుతో చెప్పుటకు వీలుకాదు. మనసుతోకి చింతించుటకు వీలుకాదు; అట్టి ఆత్మను బోధించుట ఎట్లు? మాకు తెలియదు. అది తెలియువాటికి, తెలియబడని వాటికి అతీతముగా నున్నది. మా గురుదేవులు ఈరీతిగా చెప్పుచుండుట వినియుంటిమి.

మం. శ్లో॥ యద్వాచా౽ నభ్యుదితం, యేన వాగభ్యుద్యతే।
తదేవ బ్రహ్మ త్వంవిద్ధి. నేదం యదిద ముపాసతే॥ 4

తా:- ఏయాత్మ వాగింద్రియముచేత గ్రహింపబడదో. దేని శక్తిచేత వాగింద్రియము పని చేయుచున్నదో, ఆ యాత్మయే పరమాత్మయన్ని తెలిసికొనుము. దీనికి అన్యమైనది బ్రహ్మముకాదు.

మం. శ్లో॥ యన్మనసా నమనుతే, యేనాహుర్మనో మతమ్।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి, నేదం యదిదముపాసతే॥ 5

తా:- ఎయ్యది మనస్సుచేత భావించుట కశక్యమగునో, దేనిచేత మనస్సు పని చేయుచున్నదో, అద్దానినే పరబ్రహ్మమని తెలియుము. అన్యమైన దేదియు బ్రహ్మముకాదు.

మం. శ్లో॥ య చ్చక్షుషా న పశ్యతి యేన చక్షూగ్ంషి పశ్యతి। 6
త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం య దిద ముపాసతే॥

తా:- దేనిని చక్షుస్సుచే చూడలేదో, దేనిచే అంతఃకరణవృత్తులను చూచునో, అదేబ్రహ్మ. అనాత్మను ఈశ్వరుడని ఉపాసించుచున్నారే, అది బ్రహ్మకాదు. (బ్రహ్మమునకట్టి చక్షువులు లేవు. సాధనముల సహాయ మపేక్షింపకయే బ్రహ్మము సర్వము తెలిసికొనగలడని భావము.)

మం. శ్లో॥ య చ్ఛ్రోత్రేణ న శృణోతి యేన శ్రోత్ర మిదం శ్రుతమ్।
త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం య దిద ముపాసతే॥ 7

తా:- ఎయ్యది చెవితో వినుటలేదో, దేనిచేత ఈ శ్రవణేంద్రియము పని చేయుచున్నదో, అదియే నీవు (బ్రహ్మను) అని యెరుంగుము. శబ్దమును గ్రహింపగలుగుచున్నదనియు తెలియనగును. చెవికి శబ్దగ్రాహక శక్తి నొసంగునదియే బ్రహ్మము.

మం. శ్లో॥ యత్ ప్రాణేన న ప్రాణితి యేన ప్రాణః ప్రణీయతే।
త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం య దిద ముపాసతే॥ 8

తా:- ఏది, ఉచ్ఛ్వాస నిశ్వాసాత్మకమగు ప్రాణక్రియతో, ముక్కుపుటములతో సుచ్ఛ్వాస నిశ్వాసముల నొనర్పదో, దేనిచే ప్రాణము నిజ కర్మమున నడుపబడుచున్నదో, అదియే బ్రహ్మమని నీ వెరుగుము. జనులు దేని నుపాసించుచున్నారో యా జగత్తు బ్రహ్మము కాదు.

ద్వితీయః ఖండః

మం. శ్లో॥ యది మన్యసే సువేదేతి దభ్రమేవాపి నూనం త్వం వేత్థ బ్రహ్మణో రూపమ్,
యదస్య త్వం యదస్య చ దేవేష్వథను మీమాంస్యమేవ తే మన్యే విదితం॥ 1 [9]

తా:- పూర్వఖండమున వర్ణింపబడిన యీ బ్రహ్మముయొక్క, ఏ స్వరూపము కలదో, అది యత్యంతము సూక్ష్మమే, దానిని, నీవు నిశ్చయముగా, బాగుగ తెలిసికొంటిని, అని, భావించుచువేని, విద్వాంసులలో, ఈ బ్రహము యొక్క యే రూపము, తెలియబడి యున్నదో, అది నీవు, తెలిసికొంటి వని, నేను భావింపను. కారణ మేమన , నీకు, అనంతరముకూడ, ఆ బ్రహ్మరూపము, తెలిసికొనదగినదియేయని నేను తలంచుచున్నాను. నీవు తెలిసికొనిన బ్రహ్మ స్వరూపముగాని, దేవతల స్వరూపముగాని అతిస్వల్పము. కనుక ఏది నీవు తెలుసుకొనదలచియున్నావో అది ఇంకను తెలుసుకొనవలసియేయున్నది.

మం. శ్లో॥ నాహం మన్యే సువేదేతి నో న వేదేతి వేద చ।
యో న స్తద్వేద తద్వేద నో న వేదేతి వేదచ॥ 2 [10]

తా:- నాకు బాగుగా బోధపడినదని తలంచజాలను, నాకు పూర్తిగా తెలియకపోలేదు. నాకు కొంచెము తెలిసినది. ఎందుకు బోధపడలేదని, తెలిసినదని, తెలిసికొనుచున్నానో, అతనికి దాని విషయము పూర్ణము తెలియుచున్నది. (వాగాది ఇంద్రియములతో మనస్సుతో బ్రహ్మము తెలియబడదు.)

మం. శ్లో॥ య స్యామతం తస్య మతం మతం యస్య న వేద సః।
అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాత మవిజానతామ్॥ 3 [11]

తా:- ఎవడు బ్రహ్మమును తెలిసికొనబడజాలనిదిగ నెఱుగునో అతడు బ్రహ్మమును గూర్చి తెలిసికొనినవాడు. ఎవడు బ్రహ్మమును (భౌతికవస్తువువలె) తెలిసికొంటినని యెఱుగునో అతడు బ్రహ్మము నెఱుగనివాడె యగును. రూపాదులు బ్రహ్మమునకు లేనందున చక్షువుల కడియందదు కావుననే మనస్సునకు నది విషయముకాదు. ఈ కారణముచే మనస్సులో బ్రహ్మము తెలియబడునని యెంచువాడు బ్రహ్మ నెరుగజాలడు.

మం. శ్లో॥ ప్రతిబోధ విదితం మత మమృతత్వం హి విందతే।
ఆత్మనా విందతే వీర్యం విద్యయా విందతేఽమృతమ్॥ 4 [12]

తా:- బోధవలన తెలిసిన బ్రహ్మము, బ్రహ్మముగా నెరుంగుము. అట్టి ఆత్మ జ్ఞానముతో జీవుడు మోక్షమును పొందును. స్వరూప జ్ఞానముతో వీర్యమును పొందును. బ్రహ్మవిద్యతో అమృతమును పొందును.

మం. శ్లో॥ ఇహ చే దవేదీ దథ సత్య మస్తి న చే దవే దీన్మహతీ వినష్టిః।
భూతేషు భూతేషు విచింత్య ధీరాః ప్రేత్యాస్మాల్లోకా దమృతా భవంతిః 5[13]

తా:- ఈ మానవ జన్మయందు పరమాత్మను గూర్చి తెలిసికొనినచో, అతనికి సత్యమైన బ్రహ్మానందము సిద్ధించుచున్నది. ఆ ప్రకారముగ ఈ జన్మయందు భగవంతుని గూర్చి తెలిసికొనలేనిచో, గొప్ప వినాశము సంభవించుచున్నది. ధీరులగువారు సమస్తభూత కోట్ల యందును అద్వితీయాత్మతత్త్వమును తెలిసికొని ఈ లోకమునుండి (దేహమునుండి) వేఱై జనన మరణ రహితులగుచున్నారు.

తృతీయః ఖండః

మం. శ్లో॥ బ్రహ్మ హ దేవేభ్యో విజిగ్యే తస్య హ బ్రహ్మణో విజయే దేవా అమహీయంత త ఐక్షం తాస్మాక మేవాయం విజయోఽస్మాక మేవాయం మహి మేతి. 1 [14]

తా:- (గురువు) ఒకానొకప్పుడు పరబ్రహ్మ, దేవతలకొరకు అసురులను యుద్ధమున జయించెను. బ్రహ్మవలన జయము కలిగియుండినను, దేవతలు అహంకరించి, "ఈ విజయము మావల్లకలిగినది. ఈ మహిమ యంతయు మాది" అని భావించిరి. వాని కా మహిమ పరమేశ్వరునివలన లభించినదియే. అగ్న్యాది దేవత లా విషయమును విస్మరించి యాయహిమ, విజయము తమవగానే యెంచినట్లు ఆలంకారికముగా వర్ణింపబడినది.

మం. శ్లో॥ తద్ధైషాం విజజ్ఞౌ, తేభ్యోహ ప్రాదుర్బభూవ।
త న్న వ్యజానంత, కి మిదం యక్ష మితి॥ 2 [15]

తా:– అగ్న్యాది దేవతల భావమును గుర్తించి బ్రహ్మము వారియెదుట యక్షరూపమున ప్రత్యక్షమయ్యెను. అప్పు డా దేవతలాయక్షుని జూచి గుర్తింపజాలక యా యక్షుడెవడు అని యాశ్చర్యపడసాగిరి.

మం. శ్లో॥ తేఽగ్ని మబ్రువన్ జాతవేద ఏత ద్విజానీహి।
కి మేతద్ యక్ష మితి, తథేతి॥ 3 [16]

తా:– ఆ దేవతలు అగ్నిదేవునితో నిట్లు చెప్పిరి. ఓ యగ్నీ! ఈ యక్షుడెవడు? తెలిసికొనుము అని అగ్ని దేవతను అందులకై ముందుగా నియమించిరి. అగ్నియు యక్షుని దెలిసికొనుటకు సమ్మతించెను.

మం. శ్లో॥ త దభ్యద్రవత్త మభ్యవదత్ కోఽసీతి, అగ్ని ర్వా అహ మస్మీ
త్యబ్రవీ జ్జాతవేదావా అహ మస్మీతి॥ 4 [17]

తా:– అపు డా యగ్ని, యక్ష రూపమున గనబడిన బ్రహ్మమునకు ఎదురుగా వెళ్ళెను: అంతట నా యక్షుడు, ఆ యగ్నిని, నీ వెవడవు అని అడిగెను. అందుల కా యగ్ని, నేను, అగ్నిదేవుడను, జాతవేదుడను, అని చెప్పెను.

మం. శ్లో॥ తస్మిం స్త్వయి కిం వీర్య మి త్యపీదగ్ం సర్వం
దహేయమ్ యదిదం పృథివ్యా మితి॥ 5 [18]

తా:- అప్పు డా యక్షుడు, అగ్ని నామము గల నీయందు, ఎట్టి బలమున్నది? అని యడిగెను. అందులకు అగ్ని భూమియందలి, ఏ వస్తువు కలదో దానిని అంతయు దహింపగలను. అని సమాధానము చెప్పెను.

మం. శ్లో॥ తస్మై తృణం నిదధా వేత ద్దహేతి త దుపప్రేయాయ సర్వజవేన త న్న శశాక
దగ్ధుం స తత ఏవ నివవృతే నైత దశకం విజ్ఞాతుం య దేత ద్యక్ష మితి॥ 6 [19]


తా:– ఆ అగ్ని కెదురుగా తృణమును ఉంచి ఇది దహింపుము అని చెప్పెను. అంతట నాయగ్ని తనకు గల సమస్త వేగముతో, ఆ తృణమును సమీపించి, ఆగడ్డిపోచను దహించుటకు ప్రయత్నించి విఫలుడయ్యెను. తన కొరకు ప్రతీక్షించుచున్న వాయువునకు, ఇంద్రునకు తా నా యక్షుని గూర్చి యేమియు తెలిసిగొనజాలకపోయితినని చెప్పెను.

మం. శ్లో॥ అథ వాయు మ బ్రువన్ వాయవేత ద్విజానీహి కి మేత ద్యక్ష మితి, త థేతి॥ 7 [20]

తా:– ఆ తరువాత, అగ్ని మున్నగు దేవతలు, వాయువును సమీపించి ఓ వాయుదేవతా! ఈ యక్షుడెవడో తెలిసికొనుము, అని కోరిరి. అతడట్లే అనెను.

మం. శ్లో॥ త దభ్యద్రవత్త మభ్యవదత్ కోఽసీతి వాయుర్వాహ మస్మీ
త్యబ్రవీ న్మాతరిశ్వావా అహ మస్మీతి॥ 8 [21]

తా:–అంతట వాయువు, యక్షుని వద్దకు వెళ్ళెను. అతడెవరని యక్షుడు ప్రశ్నించెను, నేను వాయుదేవుడను. నా పేరు మాతరిశ్వుడు (గగనసంచారి) - అని పలికెను.



మం. శ్లో॥ తస్మిం స్త్వయి కిం వీర్య మిత్యపీదం సర్వ
మాదదీయ య దిదం పృథివ్యా మితి॥ 9 [22]

తా:— తన సమీపమునకు వచ్చిన వాయువును 'నీకుగల సామర్థ్య మేమి?' యని యక్షుడు ప్రశ్నించెను. అందుల కా వాయువు 'భూమియందుండు నే వస్తువైనను గ్రహింపగల'నని సమాధానము పలికెను.

మం. శ్లో॥ తస్మై తృణం నిదధా వేతదాదత్స్వేతి త దుపప్రేయాయ సర్వజవేన।
తన్న శశా కాదాతుం, స తత ఏవ నివవృతే, నై తదశకం విజ్ఞాతుం యదేత ద్యక్షమితి 10[23]

తా:— ఈ తృణమును గ్రహింపుము అని, ఆ వాయువునకెదుట గడ్డిపరకను ఉంచెను. అంతట వాయువు, సమస్త వేగముతో ఆ తృణమును సమీపించి, దానిని గ్రహించుటకు సమర్థము కాకపోయెను, ఆ వాయువు అటనుండియే మరలివెళ్ళెను. ఈ యక్షుడెవడో తెలియుటకు నాకు శక్తిలేదు అని చెప్పెను.

మం. శ్లో॥ అథేంద్ర మబ్రువన్ మఘవన్। ఏత ద్విజానీహి కిమేత ద్యక్ష
మితి। తథేతి, తదభ్యద్రవ త్తస్మా త్తిరోదధే॥ 11 [24]

తా:—ఆ పిమ్మట అగ్ని, వాయువు, యక్షుని తెలిసికొనజాలక తుదకు ఇంద్రుని ఆ యక్షుని తెలిసికొనుమని కోరిరి. ఇంద్రుడును యక్షుని సమీపించెను. కాని, యక్షు డా యింద్రునికి కనిపించక, అదృశ్యుడయ్యెను.

మం. శ్లో॥ స తస్మిన్నే వాకాశే స్త్రియ మాజగామ బహుశోభమానా ముమాం
హైమవతీం తాం హోవాచ కిమేత ద్యక్షమితి॥ 12 [25]

తా:— ఇంద్రుడు యక్షుని చూచుటకు ప్రయత్నించగా నత డట కనిపింపడయ్యె. ఆ యక్షస్థానమున నొక స్త్రీ మిక్కిలిగా శోభించుచు నింద్రునకు దర్శన మిచ్చెను. ఇంద్రుడామెను హిమవత్పుత్రికనుగా, ఉమనుగా గుర్తించి యక్షుని గురించి ప్రశ్నించెను.

చతుర్థః ఖండః

మం. శ్లో॥ సా బ్రహ్మేతి హోవాచ బ్రహ్మణో వా ఏతద్విజయే।
మహీయధ్వ మితి తతో హైవ, విదాంచకార బ్రహ్మేతి॥ 1 [26]

తా:— ఉమ యనెడి యాస్త్రీ, (మీ ముందు నింతకు పూర్వ మావిర్భవించిన యక్షుడు) బ్రహ్మమని పలికెను. ఆ బ్రహ్మముయొక్క మహిమవలననే మీకును మహిమ ఏర్పడినది అని ఉమ బదులు పలికెను. అప్పు డా యింద్రుడు తమ యెదుట నావిర్భవించిన యక్షుడు పరబ్రహ్మమని నిశ్చయించుకొనెను.

మం. శ్లో॥ తస్మాద్ వా ఏతే దేవా అతితరామి వాన్యాన్ దేవాన్ యదగ్నిర్ వాయు రింద్ర
స్తే హ్యేన న్నే దిష్ఠం పస్పర్శు స్తే హ్యేనత్ ప్రథమో విదాంచకార బ్రహ్మేతి॥ 2[27]

తా:— అగ్ని, వాయువు, ఇంద్రుడు - (జీవుడు)నను, దేవతలు, ముగ్గురే, ఆ కనబడిన యక్షరూప బ్రహ్మమును, మిక్కిలి దగ్గరగా, స్పృశించిరి. వారే, ఈ యక్షుని బ్రహ్మమని మొదట తెలిసికొనిరి. అందువలన, అగ్ని, వాయువు, ఇంద్రుడు నను మువ్వురు, ఇతర దేవతలకంటె ఉత్తములుగా ప్రకాశించిరి.

మం. శ్లో॥ తస్మాద్ వా ఇంద్రోఽతి తరామి, వాన్యాన్ దేవాన్ స హ్యేన
న్నేదిష్ఠం పస్పర్శ స హ్యేనత్ ప్రథమో విదాంచకార బ్రహ్మేతి॥3[28]

తా:— ఇంద్రుడు - జీవాత్మ, తమ యెదుట నావిర్భవించిన యక్షుని మిక్కిలి దగ్గరగా స్పృశించెను. ఆ జీవుడే, యక్షుని, ప్రథమమున, పరబ్రహ్మమని తెలిసికొనెను. అందువలన, నిశ్చయముగ, ఇతరములగు నగ్న్యాది దేవతలకంటె శ్రేష్ఠుడైయున్నాడు.

మం. శ్లో॥ తస్యైష ఆదేశో య దేతద్ విద్యుతోఽ వ్యద్యుతదా3
ఇతీతి న్యమీమిషదా3 ఇత్యధిదైవతమ్॥ 4 [29]

తా:— ఆ బ్రహ్మముయొక్క ఉపదేశము ఇదియే. విద్యుత్తుయొక్క ప్రకాశమువలె కన్ను తెఱచినపుడు వస్తువులు చూడనగును. అది మూయగానే వస్తువులు కనిపింపవు. అట్లే క్షణమాత్రము మెరుపు మెఱసినపుడు కన్నులు మిరుమిట్లు గొనిపోవును, విద్యుత్తు క్షణమాత్రమే ప్రకాశించును. అట్లే బ్రహ్మయొక్క దర్శనముగూడ.

మం. శ్లో॥ అథాధ్యాత్మం య దేతద్ గచ్ఛతీవ చ మనో ఽ నేన
చైత దుపస్మర త్యభీక్ష్ణం సంకల్పః॥ 5 [30]

తా:— అధిదైవతము - దేవతలకు సంబంధించిన ఉపదేశమునకు తరువాత దేహాంతర్గత విషయము చెప్పబడుచున్నది. ఈ మనస్సు - అంతఃకరణము, బ్రహ్మమును గూర్చి వెళ్ళుచున్నట్లు ధ్యాన మొనర్పవలెను. మరియు నీ మనస్సుతో, అతి సమీపముగ బ్రహ్మమును స్మరింపవలెను. సంకల్పమును మాటిమాటికి - పలుమారు బ్రహ్మచింతనతో నుంచవలెను.

మం. శ్లో॥ తద్ధ తద్వనం నామ తద్వన మిత్యుపాసితవ్యం స య ఏత
దేవం వేదాఽభిహైనం సర్వాణి భూతాని సంవాంఛంతి॥ 6 [31]

తా:— పూర్వము వర్ణింపబడిన బ్రహ్మమే. తద్వనమనం బడును. ఆ బ్రహ్మమును సర్వ భూతాత్మగా ఉపాసించవలెను. బ్రహ్మము 'తద్వనం' అని ధ్యానించవలెను. సర్వ ప్రాణులు నతనిని బ్రహ్మమువలెనే కోరును.

మం. శ్లో॥ ఉపనిషదం భో బ్రూహీ త్యుక్తా త ఉపనిషద్
బ్రాహ్మీంవావ త ఉపనిషద మబ్రూమేతి॥ 7 [32]

తా:— ఓ యాచార్యా! బ్రహ్మవిద్యను బోధించుము అని, శిష్యుడు ప్రశ్నించెను. నీకు బ్రహ్మవిద్య చెప్పబడినది. నీకు బ్రహ్మవిద్యను నిశ్చయముగ చెప్పితిమి, ఇంక మిగిలినదేదియు లేదని గురువు-ఆచార్యుడు చెప్పెను.

మం. శ్లో॥ తస్యై తపోదమః కర్మేతి ప్రతిష్ఠా వేదాః
సర్వాంగాణి సత్య మాయతనమ్॥ 8 [33]

తా:— ఆ యుపనిషత్తు కొఱకు - బ్రహ్మవిద్యాప్రాప్తి కొరకు, తపస్సు, దమము, కర్మము ఇవి యన్నియు - సాధనములు. సత్కర్మానుష్ఠానముచే కీర్తి వచ్చును. వేదములు, శిక్షావ్యాకరణాది సర్వాంగములు, సత్యము, అన్నిండికి ఆధారమైయున్నవి.

మం. శ్లో॥ యోవా ఏతా మేవం వేద అపహత్య పాప్మాన మనంతే
స్వర్గే లోకే జ్యేయే, ప్రతితిష్ఠతి, ప్రతితిష్ఠతి॥ 9 [34]

—: కేనోపనిషత్సమాప్తా :—

తా:— పైన తెలిపిన విధముగా కేనోపనిత్తు నెరింగిన విద్వాంసుడు జన్మ జన్మాంతరములనుండి సంచిత మయిన కల్మషమును నశింపజేసికొని, స్వస్వరూపమగు బ్రహ్మానందమునందు స్థితిని సంపాదించి యానందించును. జన్మ మరణబంధనమునుండి విముక్తుడగును. ఆత్మానంద లోకమున ప్రతిష్ఠితుడగుచున్నాడు. (కేనోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతి పాఠము పేజీ 13 చూడుము.) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. —గట్టి సత్యనారాయణ గుప్త.)

కఠోపనిషత్ - 3

(కృష్ణయజుర్వేదాంతర్గతము) (కృష్ణ యజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ 13చూడుము.)

(ప్రథమాధ్యాయము) 1వ వల్లి

మం. శ్లో॥ ఓం ఉశన్హ వై వాజశ్రవసః సర్వవేదసం దదౌ।
తస్య హ నచికేతా నామ పుత్ర ఆస॥ 1

తా:— వాజశ్రవసుడు అను ఋషి విశ్వజిత్ అను పేరుగల యజ్ఞముచేసి అందులో తన సర్వస్వమును ఋత్విక్కులకు దానముగా నిచ్చెను. అతనికి నచికేతుడు అను పుత్రుండుండెను.

మం. శ్లో॥ తగ్ంహకుమారగ్ం సన్తం దక్షిణాసు నీయమానాసు శ్రద్ధాఽఽవివేశ సోఽమన్యత॥ 2

తా:- ఆ విధముగా తండ్రి దక్షిణలు పంచిపెట్టుచుండగా పుత్రుడగు నచికేతుని బాల హృదయములో, తండ్రియొక్క భావి శ్రేయస్సును గురించి తీవ్రమైన శ్రద్ధ ఆవహించెను. అప్పుడు నచికేతు డీ రీతిగా భావించెను.

మం. శ్లో॥ పీతోదకా జగ్ధతృణా దుగ్ధదోహా నిరింద్రియాః।
ఆనన్దానామ తే లోకా స్తా న్స గచ్ఛతి తా దదత్॥ 3

తా:- (దానమిచ్చిన) గోవులు ఇంక నీరు త్రాగలేనివి. ఇంక గడ్డిని తినలేనివి. ఇవ్వగలిగినన్ని పాల నన్నిట నిచ్చి వట్టిపోయినవి. కాబట్టి అట్టి గోవులను దానము చేయువారు 'ఆనంద' (సుఖము లేని) అను నామముగల నరకలోకమునకు వెళ్ళగలరు.

మం. శ్లో॥ సహోవాచ పితరం తతః కస్మై మాం దాస్యసీతి। ద్వితీయం
తృతీయం తగ్ం హోవాచ, మృత్యవే త్వా దదామీతి॥ 4

తా:- నచికేతుడు తండ్రిని సమీపించి "తండ్రీ! నన్నెవరికి దానమిచ్చెదవు?" అని అడిగెను. తండ్రి బదులు పలుకకపోగా, అదే ప్రశ్నను రెండవసారి మూడవసారికూడ అడిగెను. చిరాకుతో, కోపముతో "మృత్యువున కిచ్చెదను" అని తండ్రి జవాబు చెప్పెను.

మం. శ్లో॥ బహూనా మేమి ప్రథమో బహూనా మేమి మధ్యమః।
కిగ్ంస్వి ద్యమస్య కర్తవ్యం యన్మయాఽద్య కరిష్యతి॥ 5

తా:- నచికేతుడు భావించుచున్నాడు : "అనేకమంది శిష్యులలో నేను ఉత్తముడను, లేదా యనేకమందిలో నేను మధ్యముడను. (కాని అధముడను మాత్రము కాదు.) ఇటువంటి నా వలన యమధర్మరాజునకు ప్రయోజన మేమున్నది? నాచేత నతడెట్టి పనిని స్వీకరించును?" అని చెప్పెను.

మం. శ్లో॥ అనుపశ్య యథాపూర్వే ప్రతిపశ్య తథాఽపరే।
సస్య మివ మర్త్యః పచ్యతే, సస్య మివాఽఽజాయతే పునః॥ 6

తా:- ఓ తండ్రీ! మన పూర్వులెట్లాచరించిరో, మన తరమువారు ఏ విధముగా ప్రవర్తించుచున్నారో, జ్ఞప్తికి తెచ్చుకొనుము ' సస్యములు నశించి మరల పుట్టునటుల మానవుడు ఈ దేహమును త్యజించి మరల పైరుపంటల వలెనే జన్మించు చున్నాడు.

మం. శ్లో॥ వైశ్వానరః ప్రవిశత్యతిథి ర్బ్రాహ్మణో గృహాన్।
తస్యైతాగ్ం శాన్తిం కుర్వన్తి హర వైవస్వతోదకం॥ 7

తా:- అతిథిగావచ్చిన బ్రాహ్మణుడు అగ్నివలె గృహములో ప్రవేశించును. ఆ బ్రాహ్మణుని యజమాని తృప్తిపరచవలెను. యమధర్మరాజా! నీవు నీటిని తీసికొని పొమ్ము.

మం. శ్లో॥ ఆశాప్రతీక్షే సంగతగ్ం సూనృతాం చేష్టాపూర్తే పుత్రపశూగ్ంశ్చ సర్వాన్।
ఏతద్వృంక్తే పురుషస్యాల్ప మేధసో యస్యానశ్నన్ వసతి బ్రాహ్మణో గృహే॥ 8

తా:- ఎవరి గృహములో బ్రాహ్మణుడు నిరాహారుడై యుండునో, అట్టి యజ్ఞానియొక్క ఆశలు, ఆకాంక్షలు, సత్సాంగత్యము, మైత్రి, యజ్ఞములు, పుణ్యదానములు, పుత్ర పశుసంపదలు అన్నియు నాశనమగును.

మం. శ్లో॥ "తిస్రో రాత్రీ ర్యదవాత్సీర్గృహే మేఽనశ్నన్ బ్రహ్మన్నతిథి ర్నమస్యః।
నమస్తేఽస్తు బ్రహ్మ న్స్వస్తిమేఽస్తు తస్మాత్ప్రతిత్రీ న్వరాన్వృణీష్వ"9

తా:- "అతిథిగా వచ్చియున్న బ్రాహ్మణోత్తమా! నీవు నా గృహములో మూడు రాత్రులుపవాస ముంటివి. దానికి ప్రాయశ్చిత్తముగా మూడు వరములను ఈయదలంచితిని కోరుకొనుము. నీకు నమస్కరించుచున్నాను. నాకు శుభమగుగాక" అని వైవస్వతుడు నచికేతునితో చెప్పెను.

మం. శ్లో॥ శాన్తసంకల్ప స్సుమనా యథాస్యాద్వీతమన్యు ర్గౌతమో మాఽభిమృత్యో।
త్వత్ప్రసృష్టం మాఽభివదేత్ప్రతీత ఏత త్త్రయాణాం ప్రథమం వరం వృణే॥ 10

తా:- "ఓ వైవస్వతా! నా తండ్రియైన గౌతముడు (వాజశ్రవసుడు) నామీద కోపములేక, కరుణగలిగి, సమాధానపడి, నీవు పంపిన నేను, తిరిగి వెళ్ళగానే నన్ను అంగీకరించునటుల చేయుము. ఇయ్యది నీవిచ్చెదనన్న మూడు వరములలో మొదటిది" అని నచికేతుడు వచించెను,

మం. శ్లో॥ యథా పురస్తాద్భవితా ప్రతీత ఔద్దాలకి రారుణి ర్మత్ప్ర సృష్టః।
సుఖగ్ం రాత్రీః శయితా వీతమన్యు స్త్వాం దదృశివా న్మృత్యుముఖా త్ప్రముక్తమ్॥ 11

తా:- నచికేతు డడిగిన మొదటి వరమునకు యముడు అంగీకారమును తెలుపుచున్నాడు. నా యనుగ్రహము చేత ఆరుణి పుత్రుడైన ఔద్దాలకి నిన్ను గుర్తించునుగాక! రాత్రియందు నిర్విచారముగా, సుఖనిద్ర జెందువాడై, మృత్యు ముఖమునుండి వెలువడిన నిన్ను కోపములేక యాదరించును. పూర్వము నీ తండ్రి యెట్టిప్రేమ కలిగియుండెనో అట్టి ప్రేమనే నీయందు కలిగియుండును.

మం. శ్లో॥ స్వర్గేలోకే న భయం కించనాస్తి న తత్ర త్వం న జరయా బిభేతి।
ఉభే తీర్త్వాఽశనాయా పిపాసే శోకాతిగో మోదతే స్వర్గలోకే॥ 12

తా:- (స్వర్గ ప్రశంస) ఆకలి దప్పులు, జరామరణములు, లేక సమస్త దుఃఖాతీతుడై స్వర్గములో ఆనందించు చున్నాడు. అచట ఎటువంటి భయమునులేదు. బాహ్యమానసిక శోకములులేవు. (నీవు అక్కడయుండవు)

మం. శ్లో॥ స త్వమగ్నిగ్ం స్వర్గ్యమధ్యేషి మృత్యో ప్రబ్రూహి త్వగ్ం శ్రద్దధానాయ మహ్యం।
స్వర్గలోకా అమృతత్వం భజన్త ఏతద్ద్వితీయేన వృణే వరేణ॥ 13

తా:- ఓ వైవస్వతా! స్వర్గసాధనమైన అగ్ని (యజ్ఞము) నీకు బాగా తెలియును. శ్రద్ధాళువైన నాకు ఆ యజ్ఞవిజ్ఞానమును రెండవ వరముగా కోరుచున్నాను.

మం. శ్లో॥ ప్రతే బ్రవీమి తదు మే నిబోధ స్వర్గ్యమగ్నిం నచికేతః ప్రజానన్।
అనన్తలోకాప్తిమథో ప్రతిష్ఠాం విద్ధి త్వమేతం నిహితం గుహాయాం॥ 14

తా:- ఓ నచికేతా! స్వర్గమునకు తీసికొనిపోవు ఆ యగ్ని (యజ్ఞ) విజ్ఞానము నాకు బాగా తెలియును. నీకు చెప్పెదను శ్రద్ధగా నేర్చుకొనుము. ఆ విద్య శాశ్వత స్వర్గ సుఖము ననుభవించుటకు సాధనము. సకల లోకములకు ఆధారము. విద్వాంసుల హృదయములలో ప్రకాశించుచున్నది.

మం. శ్లో॥ లోకాదిమగ్నిం తమువాచ తస్మై యా ఇష్టకా యావతీర్వా యథా వా।
న చాపి తత్ప్రత్య వదద్యథోక్తం అథాఽస్య మృత్యుః పునరేవాహ తుష్టః॥ 15

తా:- ఆ పిమ్మట యముడు ఆ అగ్ని విజ్ఞానమును వివరించెను. ఆ యజ్ఞము అన్ని లోకములకు కారణమనియు, ఆ యజ్ఞమందు ఎటువంటివి, ఏ రీతిగా ఎన్ని ఇటికల నుపయోగించవలెనో పూర్తిగా వివరించెను. నచికేతుడు దానినంతయు వెంటనే ధారణచేసి చప్పజెప్పెను. సంతుష్టుడై యముడు మరొక వరము నీయదలంచి చెప్పుచున్నాడు.

మం. శ్లో॥ తమబ్రవీత్ప్రీయమాణో మహాత్మా వరం తవేహాద్య దదామి భూయః।
తవైవ నామ్నా భవితాఽయమగ్నిః సృఙ్కాం చేమామనేకరూపాం గృహాణ॥ 16

తా:- మహాత్ముడైన యముడు ఆనందించినవాడై నచికేతునితో చెప్పుచున్నాడు. నీకు మరియొక వరమును ఇచ్చుచున్నాను. ఈ అగ్ని నీ పేరుతో ప్రసిద్ధి చెందునుగాక! మరియు నీవీ చిత్రమాలను (రత్న హారమును) తీసికొనుము.

మం. శ్లో॥ త్రిణాచికేతస్త్రిభిరేత్య సన్ధిం త్రికర్మకృత్తరతి జన్మమృత్యూ।
బ్రహ్మజజ్ఞం దేవమీడ్యం విదిత్వా నిచాయ్యే మాగ్ం శాన్తిమత్యన్త మేతి॥ 17

తా:- (అగ్ని చయన కర్మ ప్రశంస) మూడుసార్లు నాచికేతాగ్ని చయనము చేసినవాడు, తల్లి, తండ్రి, గురువు అను ముగ్గురిచేతను అనుశాసనమును పొంది మూడు విధులను పాలించినవాడగును. మరియు జనన మరణాతీతుడగును. అట్టివాడు బ్రహ్మనుండి జన్మించి, బ్రహ్మ జ్ఞానమును బడసి ప్రకాశవంతమగు నీ యజ్ఞముతో శాంతిని పొందును.

మం. శ్లో॥ త్రిణాచికేత స్త్రయమేతద్విదిత్వా య ఏవం విద్వాగ్ శ్చినుతేనాచికేతమ్।
స మృత్యుపాశాన్పురతః ప్రణోద్య శోకాతిగో మోదతే స్వర్గలోకే॥ 18

తా:- ఈ జ్ఞానముతో ఎవరైతే నచికేతాగ్నిని అభ్యసించెదరో, అట్టివారు సంసార దుఃఖవిముక్తులై స్వర్గములో సర్వసుఖముతో ఆనందించుచున్నారు.

మం. శ్లో॥ ఏషతేఽగ్ని ర్నచికేతః స్వర్గ్యో యమవృణీథా ద్వితీయేన వరేణ।
ఏతమగ్నిం తవైవ ప్రవక్ష్యన్తి జనాస స్తృతీయం వరం నచికేతో వృణీష్వ॥ 19

తా:- స్వర్గమునకు తీసికొనుపోవు ఈ అగ్ని విద్యను నీవు రెండవ వరముగా కోరియున్న దానిని ప్రజలు నీ పేరుతో పిలిచెదరుగాక! ఓ నచికేతా! మూడవ వరముసుగూడ నీవు కోరుకొనుము.

మం. శ్లో॥ యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే।
ఏతద్విద్యామనుశిష్టస్త్వయాఽహం వరాణామేష వరస్తృతీయః॥ 20

తా:- మనుష్యుడు (జీవాత్మ) తన దేహమును విడిచి వెళ్ళిన పిమ్మట, కొందరతడున్నాడని, కొందరతడు లేడని పలుకుచున్నారు. నీచేత బోధింపబడినవాడనై నేనా రహస్యమును నీనుండి శ్రవణము చేయగోరుచున్నాను. మూడవ వరము ఇదియే.

మం.శ్లో॥ దేవైరత్రాపి విచికిత్సితం పురా, న హి సుజ్ఞేయ మణురేష ధర్మః।
అన్యం వరం నచికేతో వృణీష్వ, మా మోపరోత్సీ రతి మా సృజైనమ్॥ 21

తా:- నచికేతా! ఆత్మ విషయమగు నీ ధర్మము అత్యంత సూక్ష్మమైనది. ఈ విషయముపై పూర్వము దేవతలుకూడా సంశయముగల వారైరి. సూక్ష్మాతిసూక్ష్మమగుటచే ఇది అంత తేలికగా తెలిసికొనుటకు సాధ్యము కాదు. ఈ విషయమున నన్ను నిర్బంధింపకుము. దీనిని విడిచిపెట్టి మరియొక వరమును కోరుకొనుము.

మం. శ్లో॥ దేవైరత్రాపి విచికిత్సితం కిల త్వం చ మృత్యో యన్న సుజ్ఞేయ మాత్థ।
వక్తా చాస్య త్వాదృగన్యో న లభ్యో నాన్యో వరస్తుల్య ఏతస్య కశ్చిత్॥22

తా:- ఓ మృత్యుదేవా! దేవతలుకూడా ఈ విషయమై సంశయ గ్రస్తులైరని, ఆత్మధర్మము నభ్యసించుట కష్టసాధ్యమని నీవే చెప్పియుంటివి. నీకంటె గొప్పవాడు ఆత్మధర్మమును చెప్పగలవాడు మరియొకడు లేడు. ఈ వరముతో సమానమైన వరముకూడ మరియొకటిలేదు.

మం. శ్లో॥ శతాయుషః పుత్రపౌత్రాన్ వృణీష్వ బహూన్పశూన్ హస్తిహిరణ్య మశ్వాన్।
భూమేర్మహదాయతనం వృణీష్వ స్వయం చ జీవ శరదో యావదిచ్ఛసి॥ 23

తా:- నచికేతా! పూర్ణాయువుగల పుత్రపౌత్రులను కోరుకొనుము. అసంఖ్యాకములుగా పశువులను, గజములను, అశ్వములను, బంగారమును కోరుకొనుము. గొప్ప సామ్రాజ్య మంతయును కోరుకొనుము. నీకిచ్ఛవచ్చినన్ని సంవత్సరములు జీవించుము.

మం. శ్లో॥ ఏతత్తుల్యం యది మన్యసే వరం వృణీష్వ విత్తం చిర జీవికాం చ।
మహాభూమౌ నచికేతస్త్వమేధి కామానాం త్వా కామభాజం కరోమి॥ 24

తా:- ఓ నచికేతా! అపారమగు ఐశ్వర్యమును పూర్ణ ఆయుష్యము, భూప్రపంచమునకు చక్రవర్తి పదవి అన్నియును నీవనుభవించినట్లు చేసెదను. దీనితో సమానమగు మరియొక వరమున్నచో అదిగూడ కోరుకొనుము.

మం. శ్లో॥ యే యే కామా దుర్లభా మర్త్యలోకే సర్వాన్ కామాన్ఛందతః ప్రార్థయస్వ!
ఇమా రామాః సరథాః సతూర్యా న హీదృశా లమ్భ నీయాః మనుష్యైః।
ఆభిర్మత్ప్రత్తాభిః పరిచారయస్వ నచికేతో మరణం మాఽనుప్రాక్షీః॥ 25

తా:— ఓ నచికేతా! ఈ మర్త్యలోకములో, ఏ యే విషయ భోగములు దుర్లభమైయున్నవో ఆ వరములను నీ ఇచ్ఛానుసారము కోరుకొనుము. మానవలోక దుర్లభమైన ఈ అప్సరసలు వారి రథములతో సంగీత వాయిద్యములతో అనుభవింపదగినవారు. వారిని నీకిచ్చుచున్నాను. వారిని పూర్తిగా అనుభవింపుము. మరణమునకు పిమ్మట ఆత్మ విచారమునుగూర్చి మాత్రము మరల అడుగకుము.

మం. శ్లో॥ శ్వోభావా మర్త్యస్య యదన్తకై తత్సర్వేంద్రి యాణాం జరయన్తి తేజః।
అపి సర్వం జీవితమల్పమేవ, తవైవ వాహాస్తవ నృత్య గీతే॥ 26

తా:— ఓ యమరాజా! మనుష్యులకు సర్వభోగములు శాశ్వతములుకావు. ఇవన్నియు ఇంద్రియముల యొక్క శక్తిని నాశనము చేయునవి. దీర్ఘాయువుకూడా అత్యల్పమైనదే. అందువలన ఈ అప్సరసలు, నృత్యగీతములు రథాశ్వములు అన్నియు నీకేయుండును గాక!

మం. శ్లో॥ న విత్తేన తర్పణీయో మనుష్యో, లప్స్యామహే విత్త మద్రాక్ష్మ చేత్త్వా।
జీవిష్యామో యావదీశిష్యసి త్వం వరస్తు మే వరణీయః సః ఏవ॥ 27

తా:— మానవు డెప్పుడికీ భోగభాగ్యములతో సంతృప్తిని జెందడు. నిన్ను దర్శించిన పిమ్మట ఐశ్వర్యము లభించుచున్నది. నీవు రాజ్యము చేయునంతకాలము మేముకూడా జీవించెదము. అందువలన నేను కోరియున్న ఆత్మ సంబంధమైన ఆ వరమునే ప్రసాదించుము.

మం. శ్లో॥ "అజీర్యతామమృతానాముపేత్య జీర్యన్మర్త్యః క్వధస్థః ప్రజానన్।
అభిధ్యాయన్వర్ణ రతి ప్రమోదాన్ అతిదీర్ఘే జీవితే కో రమేత" 28

తా:— మహాత్ముడు శాశ్వతుడు అగు యమధర్మ రాజు అనుగ్రహమును పొందిగూడ, బుద్ధిమంతుడగు ఏ మానవుడు విషయసుఖములయొక్క స్వభావమును తెలిసి దీర్ఘాయువును వాంఛించును?

మం. శ్లో॥ "యస్మిన్నిదం విచికిత్స న్తిమృత్యో యత్సాంపరాయే మహతి బ్రూహి
నస్తత్।యోఽయం వరో గూఢమనుప్రవిష్టో నాన్యం తస్మా న్నచికేతా వృణీతే" 29

తా:— ఓ మృత్యుదేవా! నన్ను పరీక్షించుట మాని ఆత్మజ్ఞానమును మాత్రమే నాకు చెప్పుము. దేని వెనుక గొప్ప మహత్తుగలదో, ఏది ఇంతవరకు అనూహ్యమో అట్టి ఆత్మజ్ఞానమును గురించి గాక ఇతరమైన వరమును నచికేతుడు కోరడు. దేవతలందరు దేని విషయమై సంశయచిత్తులై విచారించుచున్నారో ఆ జ్ఞానమును చెప్పుము.

(ప్రథమాధ్యాయము) 2వ వల్లి

మం. శ్లో॥ అన్యచ్ఛ్రేయో ఽన్యదుతైవ ప్రేయస్తే ఉభే నానార్థే పురుషగ్ం సినీతః।
తయోః శ్రేయ ఆదదానస్య సాధు భవతి హీయతేఽర్థాద్య ఉ ప్రేయో వృణీతే॥ 1[30]

తా:- యముడు చెప్పుచున్నాడు—"ఒకటి శ్రేయస్సును గూర్చునది, రెండవది ప్రేయస్సును గూర్చు చున్నది. విభిన్నదృష్టిగల యీ రెండును మానవుని బంధించుచున్నవి. ఎవడు శ్రేయస్సునే కోరుచున్నాడో వాడు శుభమును పొందును. ప్రేయస్సును వాంఛించువాడు గమ్యస్థానమును జేరలేడు."

మం. శ్లో॥ శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేత స్తౌ సంపరీత్య వివినక్తి ధీరః।
శ్రేయో హి ధీరోఽభి ప్రేయసో వృణీతే ప్రేయో మన్దో యోగక్షేమాద్వృణీతే॥ 2[31]

తా:- శ్రేయస్సు ప్రేయస్సు అను రెండును మానవుని చేరును. వివేకి పరీక్షించి విమర్శించుచున్నాడు. ఏలనన అతడు ప్రేయస్సుకన్న శ్రేయస్సునే కోరుకొనును; కాని అజ్ఞాని యిహమందలి యోగక్షేమముల కొఱకు ప్రేయస్సునే వాంఛించుచున్నాడు.

మం. శ్లో॥ స త్వం ప్రియాన్ప్రియరూపాగ్ంశ్చ కామానభిధ్యాయ న్నచికేతోఽత్యస్రాక్షీః।
నైతాగ్ం స్సృంకాం విత్తమయీమవాప్తో యస్యాం మజ్జన్తి బహవో మనుష్యాః॥ 3[32]

తా:- ప్రియరూపములు గలవియు, రామ్యములైనవియు నగు సంపదలను ఆశలను, వాని సహజ స్వభావమును తెలిసికొన్నవాడవై త్యజించితివి. మనుష్యులు ఏ మార్గము ననుసరించి క్రుంగిపోవుచున్నారో, అట్టి విత్తమయ మార్గమును నీవు చేరుటలేదు.

మం. శ్లో॥ దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యాచ విద్యేతి జ్ఞాతా।
విద్యాఽభీప్సినం నచికేతసం మన్యే న త్వా కామా బహవోఽలోలుపన్త 4 [33]

తా:- విద్య, అవిద్య అను ఈ రెండును దూరదూరములును, భిన్న ప్రయోజనకరములును అయి యున్నవి. అనేక కామ్యవస్తువుల నిచ్చెదనని తెలిపినను వానికి లొంగకపోవుట వలన నచికేతుడు విద్యను మనస్ఫూర్తిగ కోరుచున్నాడని భావించెదను.

మం. శ్లో॥ అవిద్యాయా మంతరే వర్తమానాః స్వయం ధీరాః పండితం మన్యమానాః।
దన్ద్రమ్యమాణాః పరియన్తిమూఢాః అన్ధేనైవ నీయమానా యథాఽంధాః॥5 [34]

తా:- అవిద్యయందు నివసించుచు, తామే పండితులమని, వివేకవంతులమని భావించుచు గర్వముతో నిండియుండు మూఢులు గ్రుడ్డివానివెంట బోవు గ్రుడ్డివారివలె సర్యటించుచున్నారు.

మం. శ్లో॥ న సాంపరాయః ప్రతిభాతి బాలం ప్రమాద్యన్తం విత్తమోహేన మూఢమ్।
అయం లోకో నాస్తి పర ఇతి మానీ పునః పునర్వశమాపద్యతే మే॥ 6 [35]

తా:- ప్రమత్తుడగు అజ్ఞానికి ధనమోహమున ముగ్ధుడైనపుడు పరలోక మార్గము కనిపించదు. 'ఇదియే వాస్తవమగు లోకము, పరలోకము లేదు' అని తలంచువాడు మరల మరల నా వశమగుచున్నాడు అని మృత్యుదేవత (యముడు) పలుకుచున్నాడు.

మం. శ్లో॥ శ్రవణాయాఽపి బహుభిర్యో న లభ్యః శృణ్వంతోఽపి బహవో యం న విద్యుః।
ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధాఽశ్చర్యో జ్ఞాతా కుశలానుశిష్టః 7 [36]

తా:- ఆత్మను గురించి వినుటకు అనేకులకు సాధ్యముకాదు. ఒకప్పుడు వినినప్పటికి దానిని సరిగా అర్థము చేసికోలేరు. అట్టి స్థితిలో ఆత్మజ్ఞానమును బోధించువాడు లభించిన ఆశ్చర్యకరమైన విషయమే! తగిన గురువుచేత బోధింపబడినవాడై దానిని గ్రహించగల శిష్యుడు లభించుటయు నాశ్చర్యకరమైన విషయమే.

మం. శ్లో॥ న నరేణావరేణ ప్రోక్త ఏష సువిజ్ఞేయో బహుధా చింత్య మానః।
అనన్యప్రోక్తే గతిరత్ర నాస్తి అణీయాన్ హ్యతర్క్య మణుప్రమాణాత్॥ 8[37]

తా:- బహురీతుల విచారణ చేయవలెను. ఆ యాత్మ, అల్పబుద్ధులచే బోధింపబడినదై తెలిసికొనుటకు శక్యముకాదు. కాని ఆ యాత్మ బ్రహ్మైక్యముపొందిన సద్గురువుచేత బోధింపబడినదైన, దానిని పొందవచ్చును. ఆ యాత్మ అణువుకంటె అణువగుటచే కేవల వాదమాత్రముచేత సిద్ధించునది కాదు. అది అనుభవమునకు సంబంధించిన విషయము.

మం. శ్లో॥ నైషా తర్కేణ మతిరాపనేయా ప్రోక్తాఽన్యేనైవ సుజ్ఞానాయ ప్రేష్ఠ।
యాం త్వమాపః సత్యధృతిర్బతాసి త్వాదృఙ్నో భూయాన్నచికేతః ప్రష్టా॥ 9[38]

తా:- ఈ ఆత్మజ్ఞానము తర్కముద్వారా పొందబడజాలదు. మరియొకనిచే (సద్గురువుచే) ఉపదేశింపబడి నపుడే ఇది సులభముగా తెలియును. నీవు దానిని పొంది ఆ సత్యమునందు స్థిరపడితివి. ఓ నచికేతా! నీవంటి జిజ్ఞాసువులు మరల మాకు లభించెదరా ?

మం. శ్లో॥ జానామ్యహగ్ం శేవధిరిత్యనిత్యం న హ్యధ్రువైః ప్రాప్యతే హి ధ్రువం తత్।
తతో మయా నచికేతశ్చితోఽగ్నిరనిత్యైర్ద్రవ్యైః ప్రాప్తవానస్మి నిత్యం 10[39]

తా:- ధనము అనిత్యమని నాకు తెలియును. ఆ స్థిరమైన యాత్మ యీ యస్థిరములైన వానిచే పొంద బడదని నాకు స్పష్టముగా తెలియును. అయినప్పటికి నాచే నచికేతాగ్ని వ్రేల్చబడినది. దానిచేతనే ఈ నిత్యమును అనుభవించియున్నాను.

మం. శ్లో॥ కామస్యాప్తిం జగతః ప్రతిష్ఠాం క్రతోరానన్త్య మభయస్య పారమ్।
స్తోమ మహదురుగాయం ప్రతిష్ఠాం దృష్ట్వా ధృత్యా ధీరో నచికేతోఽత్యస్రాక్షీః॥ 11[40]

తా:- కోరిక లన్నిటిని నెరవేర్చుకొనుట లోకముయొక్క సహజము. కర్మ లన్నిటియొక్క శాశ్వత ఫలము, భయరహితమైన తీరము స్తుతింపదగినది, అది చాల గొప్పది. మహా విశ్రాంతి స్థానము. జీవితముయొక్క ఆశ్రయమైన అద్దానినిచూచి ఓ నచికేతుడా! నీవు దృఢమైన సంకల్పముతో ప్రాపంచిక విషయములను త్రోసివేసితివి.

మం. శ్లో॥ తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణం।
అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి॥ 12[41]

తా:- సాహసవంతుడగు యోగి, తన ఆత్మధ్యాన సాధనద్వారా పురాణమై, చర్మచక్షువున కగోచరమై, హృదయకుహరమందు గుప్తమై సంసార బంధమున చిక్కుకొని బుద్ధిమధ్యస్థుడైయున్న ఆ పరమాత్మను దర్శించి సుఖదుఃఖములను త్యజించుచున్నాడు.

మం. శ్లో॥ "ఏతచ్ఛ్రుత్వా సంపరిగృహ్య మర్త్యః, ప్రవృహ్య ధర్మ్యమణుమేతమాప్య।
స మోదతే మోదనీయగ్ం హి లబ్ధ్వా వివృతగ్ం సద్మ నచికేతసం మన్యే" 13 [42]

తా:- "బ్రహ్మానంద కారకమైన ఆత్మనుగూర్చి విని, ఆత్మను అర్థముచేసికొని, ధర్మరూపమైన ఆత్మను సంగ్రహించి, సూక్ష్మరూపమైన ఆత్మను అనుభవించుటచేత, అతడు సర్వసంపత్కరుడైనాడు. నచికేతునికి ఆ బ్రహ్మలోకద్వారము తెరచి స్వాగత మొసంగు చున్నదని నేను భావించుచున్నాను."

మం. శ్లో॥ "అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మాదన్యత్రాస్మాత్ కృతాకృతాత్
అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్ పశ్యసి తద్వద" 14 [43]

తా:- (నచికేతుడు చెప్పుచున్నాడు.) నీవు త్రికాలా బాధిత పదార్థమును కార్య కారణములకు అతీతమును భూతభవిష్యత్తులకంటే పరమును (పరమాత్మను) నీ వెరుంగుదువు. నీ వెరింగియున్న ఆ యాత్మవిద్యను నాకుపదేశించుము.

మం.శ్లో॥సర్వే వేదా యత్పదమామనన్తి,తపాగ్ంసిసర్వాణి చ యద్వదన్తి।యదిచ్ఛన్తో
బ్రహ్మచర్యం చరన్తి తత్తేపదగ్ం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్॥ 15 [44]

తా:- యమధర్మరాజు చెప్పుచున్నాడు - సమస్త వేదములు ఏ వస్తువును లక్ష్యముగా చెప్పుచున్నవో, కృచ్ఛ్రచాంద్రాయణాది రూపములగు తపస్సులన్నియు ఏవస్తువును పొందుటయే ప్రయోజనములుగా గలిగి ఆచరింపబడుచున్నవో, ఏ వస్తువును కోరి బ్రహ్మచర్యము నవలంబించుచున్నారో, అట్టి పరమపదమును గురించి నీకు సంగ్రహముగా చెప్పుచున్నాను. ఆపరమ పదమే ఓం.

మం. శ్లో॥ ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ ఏతద్ధ్యేవాక్షరం పరం।
ఏతద్ధ్యేవాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్॥ 16 [45]

తా:- ఈ అక్షరమే బ్రహ్మ. ఇదియే అన్నిటికంటె గొప్పది. ఈ అక్షర పరబ్రహ్మమును తెలిసికొనిన వానికి, సర్వకార్యములు సిద్ధించును.

మం. శ్లో॥ ఏతదాలమ్బనగ్ం శ్రేష్ఠ మేతదాలమ్బనం పరం।
ఏతదాలమ్బనం జ్ఞాత్వా బ్రహ్మలోకే మహీయతే॥ 17 [46]

తా:- ఈ బ్రహ్మము (ఆత్మ) శ్రేష్ఠమైన ఆలంబనము. అది సర్వోత్కృష్టమైనది. దానిని తెలిసికొనినవాడు బ్రహ్మలోకమునందు పూజింపబడును.

మం.శ్లో॥ న జాయతే మ్రియతేవా విపశ్చిత్ నాయంకుతశ్చిన్న బభూవ కశ్చిత్।
అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే॥ 18 [47]

తా:- ఈ ఆత్మ జన్మించదు. మరణించదు. దేనినుండియు ఈ యాత్మ ఉద్భవించలేదు. ఆత్మనుండి ఏదియు ఉద్భవించలేదు. జన్మలేనిది. నిత్యమైనది, శాశ్వతమైనది, అయిన ఆత్మ తన దేహము హత్య గావింపబడినపుడు తాను చంపబడుటలేదు.

మం. శ్లో॥ హన్తా చేన్మన్యతే హన్తుగ్ం హతశ్చేన్మన్యతే హతం।
ఉభౌ తౌ న విజానీతో నాయగ్ం హన్తి న హన్యతే॥ 19 [48]

తా:— ఆత్మ అసంగి స్వభావము గలది. దేహబుద్ధిగల హంతకుడు శరీరమును గాయపఱచుటవలన ఆత్మను చంపితిననిగాని, హత్యచేయబడినవాడు తన ఆత్మకు మరణము వచ్చినది యనిగాని తలచినచో, నీ యిద్దరును దేహమే ఆత్మయను మాయా భావము కలవారగు చున్నారు. వీరుభయులకు ఆత్మను గురించిన తెలివిలేదు. ఈ యాత్మ యెవ్వరిని చంపుటలేదు. ఎవరిచేతను చంపబడుటలేదు.

మం. శ్లో॥ అణోరణీయాన్మహతో మహీయానాత్మాఽస్య జన్తోర్నిహితో గుహాయాం।
తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుప్రసాదాన్మహిమాన మాత్మనః॥ 20 [49]

తా:— ఆత్మతత్త్వము అణువుకంటె అణువుగాను, మహత్తుకంటె మహత్తుగాను ప్రతి జీవియొక్క హృదయకుహరమునందు నివసించుచున్నది. మనో బుద్ధీంద్రియముల కరుణచే ఎవడు సంకల్ప వికల్పములనుండి విముక్తుడగుచున్నాడో, అట్టివాడు పైన తెలిపిన ఆత్మయొక్క మహామహిమను గుర్తించి సర్వ శోకములనుండి రక్షింపబడుచున్నాడు.

మం. శ్లో॥ ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః।
కస్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతుమర్హతి॥ 21 [50]

తా:— ఆత్మ కూర్చొనియుండియే దూరముగా పోవుచున్నాడు. శయనించియే, సర్వత్ర సంచరించు చున్నాడు. కావున నాకంటె ఎవడు హర్షశోకములు లేని పరమాత్ముని తెలిసికొన గలుగుచున్నాడు?

మం. శ్లో॥ అశరీరగ్ం శరీరేష్వనవస్థేష్వవస్థితం।
మహాంతం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి॥ 22 [51]

తా:— అశాశ్వత శరీరములలోనుండి యున్నను, ఈ యాత్మ శరీరములేనిది, మిక్కిలి గొప్పది. సర్వ వ్యాప్తిగలది. దేహములందు దేహము లేనివానిగను అనిత్యములయందు నిత్యునిగను, మహాత్మునిగను, ఆత్మను తెలిసికొనిన ధీరుడు దుఃఖింపడు.

మం. శ్లో॥ నాయమాత్మా ప్రవచనేన లభ్యో, న మేధయా న బహునా శ్రుతేన।
యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూగ్ం స్వాం॥ 23[52]

తా:— అనేక వేదముల నధ్యయన మొనర్చుటచేత, ఆత్మను పొందుటకు శక్యముకాదు. గ్రంథార్థ శ్రవణము చేతగూడ ఆత్మ ప్రాప్తి సాధ్యముకాదు. కేవలమయిన విశేష పాండిత్యముచేతగూడ ఆత్మనుపొందుట సాధ్యముకాదు. ఇంక దేనిచేత ఆత్మప్రాప్తి లభ్యమగుననగా, సాధకుడగువాడెవ్వడు స్వాత్మభూతుడగు ఆత్మను పొందవలయునని కోరునో అట్టివానిచేతనే స్వయముగా ఆత్మలభ్యుడగునని తెలిసికొనవలయును: అట్టి జ్ఞానినే ఆత్మ వరించును.

మం. శ్లో॥ నా విరతో దుశ్చరితాత్ నాశాన్తో నా సమాహితః।
నాశాన్త మానసోవాఽపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్॥ 24 [53]

తా:— దుష్ప్రవర్తననుండి విరమింపనివారు, శాంతిలేనివారు, సమాహిత చిత్తములేనివారు, అశాంత మానసులు, జ్ఞానముద్వారా ఐనను ఈ ఆత్మను పొందజాలరు.

మం. శ్లో॥ యస్య బ్రహ్మ చ క్షత్రంచ, ఉభే భవత ఓదనః।
మృత్యు ర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః॥ 25 [54]

తా:— ఎవనికి బ్రహ్మ క్షత్రియ జాతులు రెండును అన్నమగుచున్నవో, మృత్యువు ఊరగాయ అగుచున్నదో, అటువంటిదగు ఆ ఆత్మ ఎచటనున్నదని ఒకడు ఎట్లు తెలుసుకొనగలడు ? దేనికి మృత్యువు ఉపసేచన పదార్థమో అట్టి యాత్మ యెచటనున్నదో ఎవరికి తెలియును ? (సర్వ సంహారకమగు మృత్యువు ఎవరికి భోజనముగా కూడ కాలేక తదుప సేచనమయి యున్నదో, అట్టి ఆ యాత్మను సాధన సంపత్తిగల జ్ఞానియే తెలిసికొనగలడు. అజ్ఞాని తెలిసికొనలేడు అని భావము.)

(ప్రథమాధ్యాయము) 3వ వల్లి

మం. శ్లో॥ ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే।
ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి, పంచాగ్నయో యే చ త్రిణాచికేతాః॥ 1 [55]

తా:— ఆ పరమాత్మకు స్థానమైన హృదయకుహరములో కూర్చుని తమ పుణ్యకర్మ ఫలాన్ని అనుభవించువారు ఈ లోకములో ఇద్దరున్నారు. బ్రహ్మవిదులు ఆ యిద్దరిని వెలుగు నీడలని చెప్పుచున్నారు. నాచికేతాగ్నిని మూడుసార్లు వేల్చియున్న గృహస్థులుగూడ ఈ రీతిగానే చెప్పుచున్నారు.

మం. శ్లో॥ యః సేతురీజానానామక్షరం బ్రహ్మ యత్పరమ్।
అభయం తితీర్షతాం పారం నాచికేతగ్ం శకేమహి॥ 2 [56]

తా:— నాచికేతాగ్ని యజ్ఞములు చేయువారికి సేతువువంటిది. మఱియు నా యగ్ని పరబ్రహ్మ స్వరూపము, నిర్భయమైనది. సంసారమును తరింపగోరు వారికి ఆవలితీరము. అట్టి అగ్నిని మనము తెలిసికొనుటకు సమర్థుల మగుదుము.

మం. శ్లో॥ ఆత్మానగ్ం రథినం విద్ధి, శరీరగ్ం రథమేవ తు।
బుద్ధిం తు సారథిం విద్ధి, మనః ప్రగ్రహమేవ చ॥ 3 [57]

తా:— ఆత్మను రథములోని యజమానిగా తెలిసికొనుము. శరీరమును రథమునుగాను, బుద్ధిని సారథిగాను, మనస్సును కళ్లెముగాను తెలిసికొనుము.

మం. శ్లో॥ ఇంద్రియాణి హయానాహుర్విషయాం స్తేషు గోచరాన్।
ఆత్మేంద్రియ మనోయుక్తం, భోక్తేత్యాహుర్మనీషిణః॥ 4 [58]

తా:— ఇంద్రియములు గుఱ్ఱములు. వాటి మార్గములు ఇంద్రియ విషయములు. ధీమంతులు వానిని (ఆత్మను) ఈ దేహేంద్రియ మనస్సులతో కూడినపుడు 'భోక్త' యని పేర్కొనెదరు.

మం. శ్లో॥ యస్త్వవిజ్ఞాన వాన్భవ త్యయుక్తేన మనసా సదా।
తస్యేన్ద్రియాణ్యవశ్యాని, దుష్టాశ్వా ఇవ సారథేః॥ 5 [59]

తా:— అయుక్తమైన మనస్సు కలిగి, సరియైన విజ్ఞానములేనివాని యింద్రియములు సారథికి దుష్టాశ్వముల వలె, తన వశములో లేనివగుచున్నవి.

మం. శ్లో॥ యస్తు విజ్ఞానవా న్భవతి యుక్తేన మనసా సదా।
తస్యేన్ద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః॥ 6 [60]

తా:— విజ్ఞానము కలవాడును యుక్తమనస్సు కలవాడును నగువాని యింద్రియములు, సారథికి మంచి అశ్వములవలె వశములో నుండును.

మం. శ్లో॥ యస్త్వవిజ్ఞానవాన్భవ త్యమనస్కః సదాఽశుచిః।
న స తత్పదమాప్నోతి, సంసారం చాధిగచ్ఛతి॥ 7 [61]

తా:— విజ్ఞానములేనివాడు, సదా అపవిత్ర మనస్సు కలవాడు గమ్యస్థానమును చేరలేక, జనన మరణ రూప సంసారమందు భ్రమించుచున్నాడు.

మం. శ్లో॥ యస్తు విజ్ఞానవాన్ భవతి, సమనస్కః సదా శుచిః।
సతు తత్పదమాప్నోతి, యస్మాద్భూయో నజాయతే॥ 8 [62]

తా:— విజ్ఞానము కలవాడును, సదా పవిత్రమైన మనస్సు కలవాడు మనోనిగ్రహము కలవాడు, పునర్జన్మ రహితమగు ఆత్మ పదము పొందుచున్నాడు.

మం. శ్లో॥ విజ్ఞాన సారథిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః।
సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్॥ 9 [63]

తా:— ఎవనికి విజ్ఞానము సారథియు, స్వాధీనములో నున్న మనస్సు అను కళ్లెమును ఉండునో, అట్టివాడు జీవితమార్గముయొక్క గమ్యమగు విష్ణుపదమును (సర్వవ్యాపక బ్రహ్మపదమును) చేరుచున్నాడు.

మం. శ్లో॥ ఇంద్రియేభ్యః పరాహ్యర్థాః అర్థేభ్యశ్చ పరం మనః।
మనసశ్చ పరా బుద్ధి ర్బుద్ధేరాత్మా మహాన్ పరః॥ 10 [64]

తా:- ఇంద్రియములను స్థూలములనుగా గ్రహించునది. ఈ యింద్రియములకు కారణభూతములగు శబ్దాది విషయములు. ఇంద్రియములకంటె సూక్ష్మములు అగుచున్నవి. ఆశబ్దాది విషయములకంటె ప్రత్యగాత్మభూతమగు మనస్సు మహత్తైనది. మనస్సుకంటె బుద్ధి గొప్పది. బుద్ధికంటె పరబ్రహ్మము పరమైనదిగా నున్నది.

మం. శ్లో॥ మహతః పరమవ్యక్త మవ్యక్తాత్పురుషః పరః।
పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరాగతిః॥ 11 [65]

తా:- మహత్తత్వముకంటె పరమైనది అవ్యక్తము; అవ్యక్తముకంటె పరమైనవాడు ప్రత్యగాత్మ పురుషుడు, ఆ పురుషునికన్న శ్రేష్ఠమైనది మరియొకటిలేదు; అదియే పరమగమ్యము; అవ్యక్త, అవ్యాకృత ఆకాశాది నామవాచ్యము.

మం. శ్లో॥ ఏష సర్వేషు భూతేషు, గూఢోఽఽత్మా న ప్రకాశతే।
దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా, సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః॥ 12 [66]

తా:- ఈ యాత్మ సమస్త ప్రాణులందును నిగూఢమైయున్నది. సులభముగా అందరికి కనబడునది కాదు. సూక్ష్మదృష్టి గలవారు తీక్ష్ణమై, సూక్ష్మమైన బుద్ధితో యాత్మను దర్శించగలుగుచున్నారు.

మం. శ్లో॥ యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛే జ్ఞాన ఆత్మని।
జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్తద్యచ్ఛే చ్ఛాన్త ఆత్మని॥ 13 [67]

తా:- ఓ నచికేతా! వివేకియైనవాడు జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను సంకల్ప వికల్పాత్మకమగు మనస్సునందు ఉపసంహరించ వలయును. అట్టి మనస్సును ప్రకాశ స్వరూపమగు బుద్ధ్యాత్మయందు ఉపసంహరించ వలయును. అట్టి బుద్ధిని మహత్తగు ఆత్మయందు అనగా ప్రథమజుడగు హిరణ్యగర్భునియందు ఉపసంహరించ వలయును. అట్టి మహదాత్మక ఆత్మను సర్వవిశేష శూన్యమును వికారరహితమును సర్వాంతరమును సర్వప్రత్యయ సాక్షియునగు ముఖ్యాత్మయందు - పరమాత్మయందు ఉపసంహరింపవలెను.

మం. శ్లో॥ ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరా న్నిబోధత। క్షురస్య ధారా నిశితా
దురత్యయా, దుర్గం పథస్తత్కవయో వదన్తి॥ 14 [68]

తా:- నచికేతా! లెమ్ము, మేలుకొనుము - సద్గురువును సమీపించి ఆత్మజ్ఞానమును సంపాదించుము. పదునుగల కత్తి అంచువలె ఆ మార్గము చాల నిశితమైనది. దాటశక్యముగానిది, పొంద శక్యముకానిది - అని కవులు ప్రవచించుచున్నారు.

మం. శ్లో॥ అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం,తథాఽరసం నిత్య మగన్ధవచ్చ యత్।అనాద్యనన్తం
మహతః పరం ధ్రువం, నిచాయ్య త న్మృత్యుముఖాత్ప్రముచ్యతే॥ 15 [69]

తా:- ఆత్మ శబ్ద స్పర్శ రూప రసగంధములు లేనిదియు అవ్యయమైనదియు, ఆద్యంతములు లేనిదియు నిత్యమైనదియు, మహత్తుకు పరమైనదియు నయియున్నది. అట్టి ఆత్మను తెలిసికొనినవాడు మృత్యుముఖమునుండి పూర్తిగ విడివడును.

మం. శ్లో॥ నాచికేత ముపాఖ్యానం, మృత్యుప్రోక్తం సనాతనమ్।
ఉక్త్వా శ్రుత్వాచ మేధావీ, బ్రహ్మలోకే మహీయతే॥ 16 [70]

తా:– మృత్యుదేవతచేత చెప్పబడిన, సనాతనమైన, ఈ నాచికేతోపాఖ్యానమును చెప్పినను, విన్నను, బ్రహ్మలోకమునందు బుద్ధిమంతుడు బ్రహ్మానందమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ య ఇమం పరమం గుహ్యం, శ్రావయే ద్బ్రహ్మసంసది।
ప్రయతః శ్రాద్ధకాలేవా, తదానన్త్యాయ కల్పతే తదానన్త్యాయ కల్పత ఇతి॥ 17 [71]

తా:– పరమ గుహ్యమయిన ఈ యుపనిషత్తును బ్రాహ్మణ సభలో భక్తితో చదివి వినిపించినను, శుచియై శ్రాద్ధకాలమునందు వినిపించినను అతడు అమరత్వమును పొందుచున్నాడు. అనంత ఫలము నిచ్చును. అనంత ఫలము నిచ్చును. (1. బ్రహ్మైవలోకః = బ్రహ్మలోకః; 2. బ్రహ్మణః లోకః = బ్రహ్మలోకః. ఇందులో మొదటి సమాసమును మాత్రమే భాష్యకారులు అంగీకరించి యుండిరి.)

(ద్వితీయాధ్యాయము) 4వ వల్లి

మం. శ్లో॥ పరాఞ్చిఖాని వ్యతృణత్ స్వయంభూ స్తస్మాత్ పరాఙ్ పశ్యతి నాన్త రాత్మన్।
కశ్చిద్ధీరః ప్రత్యగాత్మానమైక్ష దావృత్త చక్షు రమృతత్వ మిచ్ఛన్॥ 1 [72]

తా:– పరమేశ్వరుడైన బ్రహ్మ, బయటకుపోవు స్వభావముగల యింద్రియములను సృష్టించెను. అందు వలననే మానవుడు అంతరాత్మను చూడక, బైటి విషయములనే చూచుచున్నాడు. కాని కొంతమంది ధీమంతులు ఆత్మాభి ముఖముగా దృష్టిని లోనికి మరలించి యా ప్రత్యగాత్మను దర్శించుచున్నారు.

మం. శ్లో॥ పరాచః కామాననుయన్తి బాలాస్తే మృత్యోర్యన్తి వితతస్య పాశమ్।
అథ ధీరా అమృతత్వం విదిత్వా ధ్రువమధ్రువేష్విహ న ప్రార్థయన్తే॥ 2[73]

తా:- బాలురు (అజ్ఞానులు) బాహ్యములగు విషయసుఖములను, వెంబడించుచు విశాలమగు మృత్యుపాశములో చిక్కుకొనుచున్నారు. కాని ధీరులగువారు అశాశ్వత వస్తువుల మధ్య నిశ్చలమగు అమృతత్వమును (ఆత్మను) తెలిసికొని ఈ ప్రపంచములో ఏ వస్తువులను వాంఛింపరు.

మం. శ్లో॥ యేన రూపం రసం గన్ధం, శబ్దాన్ స్పర్శాంశ్చ మైథునాన్।
ఏ తేనైవ విజానాతి, కిమత్ర పరిశిష్యతే, ఏతద్వైతత్॥ 3 [74]

తా:– ఏ ఆత్మచేత మనుష్యుడు శబ్ద స్పర్శ రూప రస గంధములను కామాదులు మున్నగువానిని తెలిసికొనుచున్నాడో, అట్టి ఆత్మకు ఈ జగత్తులో తెలియనిదేమున్నది? ఇదియే అది (నీవు తెలిసికొనగోరిన ఆత్మ అదియే అయి యున్నది.)

మం. శ్లో॥ స్వప్నాన్తం జాగరితాన్తం, చోభౌ యేనానుపశ్యతి।
మహాన్తం విభుమాత్మానం, మత్వా ధీరో న శోచతి॥ 4 [75]

తా:- జాగ్రత్ స్వప్న దశలయందు సమస్త విషయములను దేనిచే తెలిసికొనుచున్నాడో అట్టి ఆత్మ (తత్) సర్వవ్యాపియగు పరమాత్మయని ధీరుడు తెలిసికొన్నవాడై శోకింపడు.

మం. శ్లో॥ య ఇమం మధ్వదం వేద, ఆత్మానం జీవమన్తికాత్।
ఈశానం భూతభవ్యస్య, న తతో విజుగుప్సతే, ఏతద్వైతత్॥ 5 [76]

తా:- మధువును ఆస్వాదించుచున్నది. జీవితమును పోషించుచున్నది, భూతభవిష్యత్తులకు ఈశుడు అయిన ఆత్మను తనకు దగ్గరగయున్నవానిగ ఎవడు గ్రహించునో అతడు భయపడడు. ఇదియే ఆ ఆత్మ.

మం. శ్లో॥ యః పూర్వం తపసోజాత మద్భ్యః పూర్వమజాయత।
గుహాం ప్రవిశ్య తిష్ఠన్తం యో భూతేభిర్వ్యపశ్యత, ఏతద్వైతత్॥ 6 [77]

తా:- జ్ఞానమునకు (బ్రహ్మకు) ముందు జన్మించినవాడు, నీకంటె ముందుగా జన్మించినవాడు, పంచ భూతముల మధ్య నున్నవాడు, బ్రహ్మయొక్క తపస్సుచే పుట్టినవాడు, జలముకంటె పూర్వము సృష్టింపబడినవాడు, హృదయ కుహరమందు నివసించువాడు, అగు ఆత్మను ఎవడు చూచుచున్నాడో అట్టివాడే బ్రహ్మను దర్శించుచున్నాడు. ఇదియే అది (బ్రహ్మ) నీవింతకు ముందడిగి యున్నది.

మం. శ్లో॥ యా ప్రాణేన సంభవత్యదితి ర్దేవతామయీ।
గుహాం ప్రవిశ్య తిష్ఠన్తీం యా భూతేభి ర్వ్యజాయత, ఏతద్వైతత్॥ 7[78]

తా:- అదితియను పేరుగలవాడై సమస్తదేవతామయుడై, సమస్త ప్రాణములతో సహా యేపడుద్భవించు చున్నాడో, హిరణ్య గర్భరూపమైన ప్రాణాత్మగా నున్నాడో, పంచభూతములతో సహా సర్వ ప్రాణుల బుద్ధిగుహయందు ప్రవేశించియున్నాడో అతడే నీవడిగిన ఆత్మ. ఇదియే అది.

మం. శ్లో॥ అరణ్యోర్నిహితో జాతవేదా, గర్భ ఇవ సుభృతో గర్భిణీభిః।
దివే దివ ఈడ్యో జాగృవద్భిర్హవిష్మద్భిర్మనుష్యేభి రగ్నిః, ఏతద్వైతత్॥ 8 [79]

తా:- గర్భవతులగు తల్లులచేత రక్షింపబడు గర్భమువలె, రెండరణుల మధ్యనున్న యగ్ని యప్రమత్తులైన ఋత్విక్కులచేత ప్రతి దినము ఆహుతులద్వారా పూజింపబడుచున్నటుల, అనుదినము ఆ యాత్మ ఆరాధింపబడుచున్నాడు. ఇదియే అది.

మం. శ్లో॥ యతశ్చోదేతి సూర్యో అస్తం యత్ర చ గచ్ఛతి।
తం దేవాః సర్వే అర్పితా స్తదు నాత్యేతి కశ్చన, ఏతద్వైతత్॥ 9[80]

తా:- ఎక్కడనుండి సూర్యోదయము జరుగుచున్నదో, భాను డెక్కడ అస్తమించుచున్నాతో ఆ ప్రదేశము మీద సర్వదేవతలు ఆధారపడియున్నారు. ఆ ప్రదేశమును దాటి యెవ్వరును పోలేరు. ఇదియే అది.

మం. శ్లో॥ యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ।
మృత్యోః స మృత్యుమాప్నోతి, య ఇహ నానేవ పశ్యతి॥ 10 [81]

తా:- ఇచట యేది ప్రత్యక్ష జగద్రూపముగా నున్నదో, అదియే యచట అప్రత్యక్షమైన బ్రహ్మముగా నున్నది. అచ్చట ఏది యున్నదో, ఇచ్చటను నదియే యున్నది. ఎవరైతే యిచట నానాత్వమును చూచెదరో, వారు మృత్యువునుండి మృత్యువునకు పరుగిడుచున్నారు.

మం. శ్లో॥ మనసైవేదమాప్తవ్యం, నేహ నానాస్తి కించన।
మృత్యోః స మృత్యుం గచ్ఛతి, య ఇహ నానేవ పశ్యతి॥ 11 [82]

తా:- మనస్సుతో మాత్రమే దీనిని (ఆత్మను) పొందవలెను. ఇచట అనేకత్వము ఒకింతైనను లేదు. ఇచట అనేకత్వము ఉన్నట్లు ఎవనికి గోచరించునో అతడు ఒక మృత్యువునుండి మఱియొక మృత్యువును పొందుచున్నాడు.

మం. శ్లో॥ అంగుష్ఠమాత్రః పురుషో, మధ్య ఆత్మని తిష్ఠతి।
ఈశానో భూత భవ్యస్య నతతో విజుగుప్సతే, ఏతద్వైతత్॥ 12 [83]

తా:- బొటనవ్రేలి పరిమాణముగల పురుషుడు శరీరములో హృదయమధ్యమున నున్నాడు. ఈ పురుషుడు, భావిభూత కాలముల కధిపతి యగుటచే నిక నెవనివలనను భయములేదు. ఇదే ఆ ఆత్మ.

మం. శ్లో॥ అంగుష్ఠమాత్రః పురుషో, జ్యోతిరివా ధూమకః।
ఈశానో భూతభవ్యస్య స ఏవాద్య స ఉశ్వః ఏతద్వైతత్॥ 13 [84]

తా:- బొటనవ్రేలి పరిమాణము గలిగి భూత భవిష్యత్కాలములకు అధిపతియగు పురుషుడు పొగలేని అగ్నివంటివాడు. ఈనాడు, రేపుగూడ భేదరహితుడైన ఈతడే కలడు. ఈతడే ఆ ఆత్మ.

మం. శ్లో॥ యథోదకం దుర్గే వృష్టం, పర్వతేషు విధావతి।
ఏవం ధర్మాన్ పృథక్ పశ్యన్, తానేవాను విధావతి॥ 14 [85]

తా:- (నచికేతా) నిర్మలమగు జలము నిర్మలమగు జలమందు దుర్గములలోపడి, దానిలో ఏకమగునట్లు జ్ఞానముకల యోగియొక్క ఆత్మకూడ పరబ్రహ్మమే యగుచున్నది.

మం. శ్లో॥ యథోదకం శుద్ధే శుద్ధమాసిక్తం తాదృగేవ భవతి।
ఏవం మునేర్విజానత, ఆత్మా భవతి గౌతమ॥ 15 [86]

తా:- పరిశుద్ధమైన జలము శుద్ధమైన జలములోనే కలసినప్పుడు శుద్ధముగానే యున్నట్లు గౌతమ! సాధకుడు ఏ రీతిగా భావించుచున్నాడో, ఆ భావమే యగుచున్నాడు. (తల్లిదండ్రులకే, తన సంతానమునందు ప్రీతికలిగి యుండుట సర్వానుభవసిద్ధము. ఎయ్యది ప్రాణులకు హితమో, ఎయ్యది అహితమో అను విషయము నెఱుంగుటకు సామర్థ్యము ప్రతికంటె చద్విన్నుల కుండజాలదు. తల్లిదండ్రులకంటె వేయిరెట్లధికముగ సకల ప్రాణులయందు వేదము హితము కలిగియున్నది. కావున అట్టి వేదమాత యుపదేశమును నిరసించుట శుభావహముకాదని తాత్పర్యము.)

(ద్వితీయాధ్యాయము) 5వ వల్లి

మం. శ్లో॥ పుర మేకాదశద్వార మజస్యావక్రచేతసః।
అనుష్ఠాయ న శోచతి, విముక్తశ్చ విముచ్యతే, ఏతద్వైతత్॥ 1 [87]

తా:- పుట్టుకలేని బ్రహ్మయొక్క పట్టణమునకు పదునొకండు ద్వారములు గలవు. అట్టి పురమునందున్న బ్రహ్మను ఆరాధించినవాడు దుఃఖముల ననుభవింపడు. మఱియు అజ్ఞానబంధమునుండి విముక్తుడై స్వేచ్ఛను పొందుచున్నాడు. ఇదియే అది.

మం. శ్లో॥ హంసః శుచిషద్ వసురన్తరిక్షసద్-హోతా వేదిష దతిథిర్దురోణసత్।
నృషద్వరసదృతసద్ వ్యోమస దబ్జాగోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్॥ 2 [88]

తా:- సూర్యునివలె స్వర్గములో నివసించును. వాయువువలె యాకాశములో నివసించును. అగ్నివలె భూమి యందును, అతిథివలె గృహములో నివసించును. ఆ పురుషుడు మానవులలోను, దేవతలలోను, యజ్ఞములలోను, సత్యములోను, అగ్నిలోనుకూడ నిండియుండును. జలములో జన్మించుచున్నాడు. భూమిలో జన్మించున్నాడు. కొండలలో నుద్భవించుచున్నాడు. ఆ యాత్మ సత్యస్వరూపుడై ప్రకాశించుచున్నాడు.

మం. శ్లో॥ ఊర్ధ్వం ప్రాణమున్నయత్యపానం ప్రత్యగస్యతి।
మధ్యే వామన మాసీనం, విశ్వేదేవా ఉపాసతే॥ 3 [89]

తా:- పూజనీయుడగు పరమాత్మ ప్రాణమును పైకి పంపుచున్నాడు. అపానమును క్రిందకును పంపుచున్నాడు. మధ్యలో ఆసీనుడైయున్న ఆ యాత్మను దేవతలందరు ఆరాధించుచున్నారు.

మం. శ్లో॥ అస్య విస్రంసమానస్య, శరీరస్థస్య దేహినః।
దేహాద్విముచ్యమానస్య, కిమత్ర పరిశిష్యతే, ఏతద్వైతత్॥ 4 [90]

తా:- దేహములో నివసించు నట్టి యాత్మ, దేహమును విడిచిపోగా నచట యపుడేమి మిగులుచున్నది? ఇదియే ఆ పరమాత్మ, (ప్రాణాదులకంటె ఆత్మ అన్యుడని అర్థము.)

మం. శ్లో॥ న ప్రాణేన నాపానేన మర్త్యో జీవతి కశ్చన।
ఇతరేణ తు జీవన్తి, యస్మి న్నేతా వుపాశ్రితౌ॥ 5 [91]

తా:— ప్రాణముచేతగాని, అపానముచేతగాని మర్త్యుడు జీవించుటలేదు. ఈ ప్రాణాపానములు రెండు దేనిమీద యాధారపడియున్నవో యట్టి మరియొక దానిచే (ఆత్మచే) మనుష్యుడు జీవించుచున్నాడు.

మం. శ్లో॥ హన్త త ఇదం ప్రవక్ష్యామి, గుహ్యం బ్రహ్మ సనాతనం।
యథా చ మరణం ప్రాప్య, ఆత్మా భవతి గౌతమ॥ 6 [92]

తా:— ఓ గౌతమా! సనాతనమైన గుహ్యమైన యా బ్రహ్మనుగూర్చి నీకు చెప్పెదను. మరియుమరణము పిమ్మట ఆత్మ యేమగుచున్నదో కూడ వివరముగా చెప్పెదను.

మం. శ్లో॥ యోనిమన్యే ప్రపద్యన్తే, శరీరత్వాయ దేహినః।
స్థాణుమన్యేఽను సంయన్తి యథాకర్మ యథాశ్రుతం॥ 7 [93

తా:— తమతమ జ్ఞానము ననుసరించి, కర్మ ననుసరించి కొన్ని జీవాత్మలు గర్భములో ప్రవేశించుచున్నవి. కొన్ని జీవులు వృక్షాదులలో జన్మించుచున్నవి.

మం. శ్లో॥ య ఏష సుప్తేషు జాగర్తి, కామం కామం పురుషో నిర్మిమాణః।
తదేవశుక్రం తద్బ్రహ్మ, తదేవామృత ముచ్యతే॥ తస్మిన్ల్లోకాః
శ్రితా స్సర్వే, తదు నాత్యేతి కశ్చన, ఏతద్వై తత్॥ 8 [94]

తా:— జనులు నిద్రించునపుడుగూడ సమస్త విధములైన విషయేచ్ఛలను స్వప్నములోకి రూపొందించుచు మేలుకొనియుండు పురుషుడే పవిత్రమైన బ్రహ్మ. ఆ యాత్మనే "అమృతము" అనికూడ పిలుచుచున్నారు. సర్వ ప్రపంచము దానిమీదనే ఆధారపడియున్నది. దీనినెవ్వరును అతిక్రమించలేరు. ఇదియే ఆత్మ.

మం. శ్లో॥ అగ్నిర్యథైకో భువనం ప్రవిష్టో, రూపం రూపం ప్రతిరూపో బభూవ।
ఏక స్తథా సర్వభూతాన్తరాత్మా, రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ॥ 9 [95]

తా:- ప్రకాశస్వభావుడగు అగ్ని యొక్కడే పలురకములగు కట్టెలను ప్రవేశించి ఆయాబాహ్య పదార్థమునకు దగిన రూపముగలవా డెట్లగుచున్నాడో, అదేవిధముగా ఒక్కడే అయిన ఆత్మయే, సర్వభూతములందు, సర్వ దేహములందు, అతి సూక్ష్మరూపమున అంతరాత్మభూతుడయి ప్రవేశించి, ఆయా దేహములకు తగిన రూపముగల వాడుగా అగుచున్నాడు.

మం. శ్లో॥ వాయుర్యథైకో భువనం ప్రవిష్టో, రూపం రూపం ప్రతిరూపో బభూవ।
ఏక స్తథా సర్వభూతాన్తరాత్మా, రూపం రూపం, ప్రతిరూపో బహిశ్చ॥ 10[96]

తా:- ఒకే వాయువు లోకమునందు ప్రవేశించి, తాను పొందిన రూపానుసారముగా నెట్లు మార్పును పొందుచున్నదో, అట్లే సర్వజీవులలోని యా పరమాత్మ యొకటియే అయినను, తాను ధరించు రూపముల కనురూపముగా దర్శనమిచ్చుచున్నాడు. ఆత్మ, లోకమున కతీతముగా నున్నది.

మం. శ్లో॥ సూర్యో యథా సర్వలోకస్య చక్షు ర్న లిప్యతే చాక్షుషై ర్బాహ్యదోషైః।
ఏకస్తథా సర్వభూతాన్త రాత్మా, న లిప్యతే లోక దుఃఖేన బాహ్యః॥ 11 [97]

తా:- సూర్యుడేవిధముగా బాహ్యదృష్టిదోషములచే అంటబడడో, యట్లే సర్వ భూతాన్త రాత్మయైన పరమాత్మ బాహ్యప్రపంచ దోషములచేత అంటబడడు. అతడు సాక్షి మాత్రము.

మం. శ్లో॥ ఏకో వశీ సర్వభూతాన్త రాత్మా, ఏకం రూపం బహుధా యః కరోతి।
తమాత్మస్థం యేఽను పశ్యన్తి ధీరాస్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్॥ 12 [98]

తా:- "ఆ పరమేశ్వరుడు సర్వభూతాన్తరాత్మ, తన ఏకరూపమును బహురూపములుగా వ్యక్తపరచు చున్నాడు" అని అతని దివ్యరూపమును ఏ జ్ఞానులు గ్రహించుచున్నారో వారే శాశ్వతమైన సుఖమును పొందుచున్నారు. తదితరులు పొందలేరు.

మం. శ్లో॥ నిత్యోఽనిత్యానాం చేతనశ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్।
తమాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరాస్తేషాం శాన్తిః శాశ్వతీ నేతరేషామ్॥ 13 [99]

తా:- ఆ పరమాత్మ అనిత్యులలో నిత్యుడు. చేతనులలో చేతనుడు. ఏకైకుడైనను బహుకామములను నెరవేర్చువాడునగు ఆత్మను తమ ఆత్మలోనే దర్శించు ప్రాజ్ఞులకు మాత్రమే శాశ్వత శాంతి లభింపగలదు. ఇతరులు ఆ శాంతిని పొందలేరు.

మం. శ్లో॥ తదేతదితి మన్యన్తే అనిర్దేశ్యం పరమం సుఖం।
కథం ను తద్విజానీయాం, కిము భాతి విభాతి వా॥ 14 [100]

తా:- ఇదియే అది, అని యెట్లు తెలిసికొనగలను ? అది స్వయముగా ప్రకాశించుచున్నదా లేక యితర ప్రకాశముచేత ప్రకాశింపబడుచున్నదా ? అని నిర్దేశింప శక్యముగాని యా పరమసుఖమును గూర్చి మహర్షులు భావించుచున్నారు.

మం. శ్లో॥ న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం, నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః।
తమేవ భాన్త మనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి॥ 15 [101]

తా:- సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, విద్యుత్తులు అక్కడ ప్రకాశింపవు. ఇక ఈఅగ్ని సంగతి చెప్పవలెనా ? ఆ యాత్మ ప్రకాశించుటచే దానిని ఆశ్రయించుకొని మిగిలిన వన్నియు భాసించుచున్నవి. ఆత్మ వెలుగుచే ఇదంతయు వెలుగుచున్నది. (ఆ బ్రహ్మము "భాతి విభాతి" అని చెప్పబడుచున్నది. అనగా కార్యరూపములుగా నున్న వివిధ ప్రకాశముచేత బ్రహ్మముయొక్క ప్రకాశము స్వయముగా తెలియబడుచున్నది.)

[ద్వితీయాధ్యాయము] 6వ వల్లి

మం. శ్లో॥ ఊర్ధ్వమూలోఽవాక్శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః।
తదేవ శుక్రం తద్బ్రహ్మ, తదేవామృత ముచ్యతే। తస్మిఁల్లోకాః
శ్రితాః సర్వే। తదు నాత్యేతి కశ్చన, ఏతద్వై తత్॥ 1 [102]

తా:- పైకి వేళ్ళు క్రిందకు కొమ్మలు వ్యాపించిన ప్రాచీనమైన అశ్వత్థ వృక్షమిది. ఇదే శుద్ధము, బ్రహ్మ అమృతమునని పిలువబడుచున్నది. దీనియందు లోకములన్నియు ఆధారపడియున్నవి. ఏదియు దీనిని అతిక్రమింప లేదు. ఇదే ఆ పరమాత్మ

మం. శ్లో॥ యదిదం కిం చ జగత్సర్వం ప్రాణ ఏజతి నిస్సృతం।
మహద్భయం వజ్రముద్యతం, య ఏతద్విదురమృతాస్తే భవన్తి॥ 2[103]

తా:- ప్రాణమువంటి ఈ ఆత్మనుండియే ప్రపంచమంతయు ఆవిర్భవించుచు, దానియందు చలించుచున్నది. పైకెత్తిన వజ్రాయుధమువలె ఆత్మ గొప్ప భయమును కలిగించును (ఆశ్చర్యముగ, భయప్రదముగ నుండును.) ఈ ఆత్మను తెలిసికొనినవారు జననమరణ రహితు లగుదురు.

మం. శ్లో॥ భయాదస్యాగ్నిస్తపతి, భయాత్తపతి, సూర్యః।
భయాదిన్ద్రశ్చ, వాయుశ్చ, మృత్యుర్ధావతి పంచమః॥ 3 [104]

తా:- ఓ నచికేతుడా ! ఆ పరమేశ్వరునియొక్క భయమునుండియే అగ్ని ఆయాపదార్థములను దహించుచున్నాడు. సూర్యుడు తపించుచున్నాడు, ఇంద్రుడు దేవలోకమును పరిపాలించుచున్నాడు. వాయువు వీచుచున్నాడు. పంచముడగు మృత్యువు శరీరధారులను వారి వారి కాలనియత్యనంతరము యమలోకమును పొందించుచున్నాడు.

మం. శ్లో॥ ఇహచేదశకద్బోద్ధుం, ప్రాక్శరీరస్య విస్రసః।
తతః సర్గేషు లోకేషు, శరీరత్వాయ కల్పతే॥ 4 [105]

తా:- శరీరము పడిపోకపూర్వమే ఈ ఆత్మను తెలిసికొనువాడు సంసారబంధమునుండి విముక్తుడగుచున్నాడు. అట్లు తెలిసికొనలేనిచో అతడు మరల శరీరమును ధరింపవలసివచ్చును (పునర్జన్మను పొందవలసివచ్చును.)

మం. శ్లో॥ యథాఽదర్శే తథాఽఽత్మని, యథా స్వప్నే తథా పితృలోకే। యథాఽప్సు పరీవ
దదృశే తథా, గన్ధర్వలోకే ఛాయాతపయోరివ బ్రహ్మలోకే॥ 5 [106]

తా:- అద్దములో ప్రతి వస్తువు గోచరించునట్లు ఈ యాత్మ ప్రతివ్యక్తియొక్క యంతరంగమునందును, స్పష్టముగా ప్రతిబింబించుచున్నది. స్వప్నమందువలెనే పితృలోక మందును, జలమందువలెనే, గంధర్వలోకమందును, ఎండ నీడలయందువలెనే, బ్రహ్మలోకమునందును, ఆ బ్రహ్మ అనుభూతమగుచున్నాడు.

వె

మం. శ్లో॥ ఇన్ద్రియాణాం పృథగ్భావ ముదయాస్తమయౌ చ యత్ ।
పృథక్ ఉత్పద్యమానానాం, మత్వా ధీరో న శోచతి॥ 6[107]

తా:- పరిపరి విధముల నుత్పన్నమైన మనో బుద్ధీంద్రియములు ఆత్మకంటె ఇతరమైనవని తెలిసికొని, వానియొక్క వృద్ధి క్షయములను స్పష్టముగా గ్రహించినపుడా జ్ఞాని శోకమునను భవించడు.

మం. శ్లో॥ ఇంద్రియేభ్యః పరం మనో, మనసః సత్త్వముత్తమం।
సత్త్వాదధి మహానాత్మా, మహతోఽవ్యక్తముత్తమమ్॥ 7 [108]

తా:- ఇంద్రియములకంటె మనస్సు శ్రేష్ఠమయినది; ఆ మనస్సుకంటె సత్త్వము అనగా బుద్ధి శ్రేష్ఠమయినది. ఆ బుద్ధికంటె మహదాత్మ శ్రేష్ఠమయినది. ఆ మహదాత్మకంటె సర్వకారణమగు అవ్యక్తము శ్రేష్ఠమైనది.

మం. శ్లో॥ అవ్యక్తాత్తు పరఃపురుషో, వ్యాపకోఽలిఙ్గ ఏవ చ।
యత్ జ్ఞాత్వా ముచ్యతే జన్తురమృతత్వం చ గచ్ఛతి॥ 8 [109]

తా:- అవ్యక్తముకంటె పరమైనవాడు పురుషుడు, అతడు సర్వవ్యాపకుడు, లింగరహితుడు. అట్టి వానిని తెలిసికొనినవాడు సంసారబంధమునుండి విముక్తుడై యమృతత్వమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ న సందృశే తిష్ఠతి రూపమస్య, న చక్షుషా పశ్యతి కశ్చనైనం।
హృదా మనీషా మనసాఽభిక్లృప్తో య ఏతద్విదురమృతాస్తే భవన్తి॥ 9 [110]

తా:- దృగ్గోచరములగు వస్తుజాలములో నతనికి రూపములేదు. కన్నులతో నతనిని ఎవరును చూడలేరు. హృదయములోనుండి మనస్సును వశముచేసికొనిన ప్రతిభ యనబడు జ్ఞానముచేత నతడభివ్యక్తుడగుచున్నాడు. అతనిని తెలిసికొనినవారు అమృతులగుదురు.

మం. శ్లో॥ యదా పంచావతిష్ఠన్తే, జ్ఞానాని మనసా సహ।
బుద్ధిశ్చ న విచేష్టతే, తామాహుః పరమాం గతిమ్॥ 10 [111]

తా:- ఈ పంచ జ్ఞానేంద్రియములు మనో బుద్ధులతోకూడి విశ్రాంతి పొందినయట్టి స్థితి అత్యున్నతమైనది. దానినే వారు "పరమగతి" "పరమాత్మపదము" అని చెప్పుచున్నారు.

మం. శ్లో॥ తాం యోగమితి మన్యన్తే. స్థిరామిన్ద్రియ ధారణాం।
అప్రమత్తస్తదా భవతి, యోగో హి ప్రభవాప్యయౌ॥ 11 [112]

తా:- స్థిరమగు ఇంద్రియధారణనే యోగమని చెప్పెదరు. అట్టి స్థితియందు యోగి అప్రమత్తుడై యుండును. ఈ యోగమును పొందవచ్చును, (అజాగ్రత్తచే) పోగొట్టుకొనవచ్చును.

మం. శ్లో॥ నైవ వాచా న మనసా, ప్రాప్తుం శక్యో న చక్షుషా।
అస్తీతి బ్రువతోఽన్యత్ర, కథం తదుపలభ్యతే॥ 12 (113)

తా :- ఆత్మ వాక్కుచేతను, మనస్సుచేతను, నేత్రములచేతను పొందజాలనిది అయియున్నది. "అది ఉన్నది" అని చెప్పువారి ద్వారా కాక మఱి ఏ యితర సాధనముచే దీనిని పొందవచ్చును?

మం. శ్లో॥ అస్తీత్యేవోపలబ్ధవ్యస్తత్త్వ భావేన చోభయోః।
అస్తీత్యేవోపలబ్ధస్య, తత్త్వ భావః ప్రసీదతి॥ 13 [114]

తా:- ఉన్నది, లేదు-అను రెండింటిలోను "ఉన్నది" అనునది మాత్రమే తత్త్వభావముతో పొందబడవలెను. ఇట్టి అస్తిత్వమును అనుభవించు వానికే తత్త్వము అనుభవమగుచున్నది.

మం. శ్లో॥ యదా సర్వే ప్రముచ్యన్తే, కామాయేఽస్య హృది శ్రితాః।
అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే॥ 14 [115]

తా:- హృదయమున గల కోరిక లన్నియు ఎప్పుడు పూర్తిగా తొలగిపోవునో, అప్పుడు మర్త్యుడు అమృతుడై ఇచటనే బ్రహ్మమును లెస్సగ పొందుచున్నాడు.

మం. శ్లో॥ యదా సర్వే ప్రభిద్యన్తే, హృదయస్యేహ గ్రన్థయః।
అథ మర్త్యోఽమృతో భవత్యేతావదను శాసనమ్॥ 15 [116]

తా:- ఈ జీవితములోనే హృదయ గ్రంథులను భేదించిన మానవుడు అమరత్వమును పొందునని సమస్త వేదాంతమును బోధించు చున్నది.

మం. శ్లో॥ శతం చైకా చ హృదయస్య, నాడ్యస్తాసాం మూర్ధాన మభి నిఃసృతైకా।
తయోర్ధ్వమాయ న్నమృతత్వమేతి, విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవన్తి॥ 16 (117)

తా:- హృదయముయొక్క నాడులు నూటఒకటి. వీనిలో నొకటి (సుషుమ్న) తలపైదాక వ్యాపించి యున్నది. దీనితో పై వరకు పోవు మానవుడు అమృతత్వమును పొందును. మిగిలినవి మాత్రము భిన్న మార్గముల ద్వారా వెడలిపోవునవి. (ఈ విషయము మంద బ్రహ్మవిద్యాధికారుల గురించి అని భాష్యకారులు చెప్పిరి.)

మం. శ్లో॥ అంగుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా, సదాజనానాం హృదయే సన్నివిష్టః,
తం స్వాచ్ఛరీరాత్ ప్రవృహేన్ముఞ్జాదివేషీకాం ధైర్యేణ।
తం విద్యాచ్ఛుక్రమమృతం, తం విద్యాచ్ఛుక్ర మ మృతమితి॥ 17[118]

తా:- అంగుష్ఠమాత్ర పరిమాణముగల హృదయపద్మ పురుషుడు అంగుష్ఠమాత్రు డనంబడును. అట్టి యంగుష్ఠమాత్ర పురుషుని, ముంజయను తృణవిశేషమునుండి తదంతర్గతమగు ఇషీకను-పరకను వెలుపలకు లాగునటుల

సర్వశరీరము నుండి జ్ఞానముచేత వేరుపఱచవలయును. శరీరము నుండి వేరు పరచిన చిన్మాత్రుడగు ఆ యాత్మనే శుద్ధమయిన బ్రహ్మముగా నెరుంగవలయును. అతనినే పరిశుద్ధమయిన బ్రహ్మముగా తెలియవలయును. ఈ ద్విరుక్తి ఉపనిషత్సమాప్తి ద్యోతకము.

మం. శ్లో॥ మృత్యుప్రోక్తాం నచికేతోఽథ లబ్ధ్వా, విద్యామేతాం యోగ విధించ కృత్స్నం।
బ్రహ్మప్రాప్తోవిరజోఽభూద్వి మృత్యురన్యోఽప్యేవం యో విదధ్యాత్మమేవ॥ 18(119)
(కఠోపనిషత్సమాప్తా)

తా:- నచికేతుడు, మృత్యుదేవత చెప్పిన ఈ జ్ఞానమును, యోగపద్ధతిని అర్థముచేసికొని సమస్త మాలిన్యముల నుండి విముక్తుడై, బ్రహ్మైక్యమును పొందుచున్నాడు. అదే రీతిగా ఈ యుపనిషత్తును అర్థము చేసికొనిన వారందరు ఆత్మ జ్ఞానముతో మోక్షమును పొందగలరు. (కఠోపనిషత్తు సమాప్తము.) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 18 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసి యుంటిని.. గణ్టి సత్యనారాయణగుప్త.)

ప్రశ్నోపనిషత్ - 4

(అథర్వ వేదీయము) (అథర్వవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 14 చూడుము)

ప్రథమః ప్రశ్నః

మం. శ్లో॥ ఓం. సుకేశా చ భారద్వాజః శైబ్యశ్చ సత్యకామః సౌర్యాయణీ చ గార్గ్యః
కౌసల్యశ్చాశ్వలాయనో, భార్గవో వైదర్భిః, కబన్ధీ కాత్యాయనస్తే హైతే బ్రహ్మపరాః
బ్రహ్మనిష్ఠాః పరం బ్రహ్మాన్వేషమాణా ఏషహవై తత్సర్వం వక్ష్యతీతి తేహ సమిత్పాణయో
భగవన్తం పిప్పలాదముపసన్నాః॥ 1

తా:- భరద్వాజ పుత్రుడైన సుకేశుడు, శిబి కుమారుడైన సత్యకాముడు, గార్గ్యగోత్రోద్భవుడగు సౌర్యాయణి, అశ్వలుని పుత్రుడైన కౌసల్యుడు, భృగు గోత్రజుడగు వైదర్భి, కత్యుని కుమారుడైన కబంధి, అను ఆరుగురు మునీశ్వరులు బ్రహ్మనిష్ఠులై, పరబ్రహ్మమును స్పష్టముగా తెలిసికొనగోరి సమిత్పాణులై బ్రహ్మవేత్త కొరకు ప్రయాణమైరి. పిప్పలాదమహర్షి బ్రహ్మజ్ఞానము నుపదేశించగలడని నిశ్చయించుకొని, ఆ మహర్షిని సమీపించిరి.

మం. శ్లో॥ తాన్హ స ఋషిరువాచ, భూయ ఏవ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా
సంవత్సరం సంవత్స్యథ యథాకామం ప్రశ్నాన్ పృచ్ఛత, యది
విజ్ఞాస్యామః సర్వం హ వో వక్ష్యామ ఇతి॥ 2

తా:- భక్తి శ్రద్ధలతో శుశ్రూషచేయుటకు వచ్చియున్న వారితో పిప్పలాదుడు ఇట్లు పలికెను. మీరు పూర్వమే తపస్సులు చేసియున్నారు. అయినను మరియొక సంవత్సరము తపస్సు, శ్రద్ధ, బ్రహ్మచర్యము—వీటితో గురుశుశ్రూషచేయుచు ఇచటనే నివసించండి. ఆ పిమ్మట మీకు ఇష్టము వచ్చిన రీతిగా నన్ను ప్రశ్నలు అడుగవచ్చును. మాకు తెలిసిన బ్రహ్మజ్ఞానమును ఉపదేశించగలను.

మం. శ్లో॥ అథ కబన్ధీ కాత్యాయన ఉపేత్య పప్రచ్ఛ।
భగవన్ కుతో హ వా ఇమాః ప్రజాః ప్రజాయన్త ఇతి॥ 3

తా:- సంవత్సరము గడచిన పిమ్మట కత్యుని కుమారుడైన కబంధి, పిప్పలాదుని సమీపించి, ఓ గురుదేవా! ఈ ప్రజలు, ఎచటి నుండి పుట్టుచున్నారు? అని ప్రశ్నించెను.

మం. శ్లో॥ తస్మై స హోవాచ. ప్రజాకామో వై ప్రజాపతిః స తపోఽతప్యత,
స తపస్తప్త్వా స మిథున ముత్పాదయతే, రయిం చ ప్రాణం చేత్యేతౌ
మే బహుధా ప్రజాః కరిష్యత ఇతి. 4

తా:- సుకేశాదులలో నొకడగు కబంధితో, పిప్పలాదముని యిట్లు చెప్పెను. ప్రజలను సృష్టిచేయవలెనను వాంఛగల ప్రజాపతి ముందుగా తపస్సు చేసెను. ఆ ప్రజాపతి, తపస్సుచేసి, ఈ ఇద్దరును నాకు, అనేక విధములగు సంతానమును చేయగలరని తలచి. (రయిం) సోమునీ ప్రాణమునూ (అన్న భోక్తయగు అగ్నినీ) మిథునమునుగా పుట్టించెను.

మం. శ్లో॥ ఆదిత్యో హ వై ప్రాణో రయిరేవ చన్ద్రమాః రయిర్వా ఏత
త్సర్వం యన్మూర్తం చామూర్తం చ తస్మాన్మూర్తి రేవ రయిః॥ 5

తా:- ప్రాణము అనగా (భుజించే అగ్ని) సూర్యుడు. రయి అనగా (అన్నము) చంద్రుడే, మూర్తమూ (ఇంద్రియ గోచరమూ) అమూర్తమూ అయిన, ఏది గలదో, అది అంతయూ, రయియే. వేరు చేయబడిన ఆ అమూర్తముకంటె ప్రత్యేక మూర్తరూపమే రయిగా నున్నది.

మం. శ్లో॥ అథాదిత్య ఉదయన్యత్ప్రాచీం దిశం ప్రవిశతి తేన ప్రాచ్యాన్ ప్రాణాన్ రశ్మిషు
సంనిధత్తే। యద్దక్షిణాం, యత్ప్రతీచీం, యదుదీచీం యదధో, యదూర్ధ్వం, యదన్తరా
దిశో, యత్సర్వం ప్రకాశయతి తేన సర్వాన్ ప్రాణాన్ రశ్మిషు సన్నిధత్తే॥ 6

తా:- ఆదిత్యుడుదయించి దిక్కులన్నిందియందును తన కిరణములను ప్రసారము చేయుటవలన సర్వ ప్రాణములను, తన కిరణములలో చేర్చుకొనుచున్నాడు. అందువలన సూర్యుడు సర్వాత్మభావము కలవాడని ప్రసిద్ధి.

మం. శ్లో॥ స ఏష వైశ్వానరో విశ్వరూపః ప్రాణోఽగ్ని రుదయతే తదేత దృచాభ్యుక్తమ్. 7

తా:- అట్టి ప్రసిద్ధుడగు వైశ్వానరుడు సకల ప్రపంచాత్ముడై ప్రాణమూ, అగ్నియూ అయిన ఆదిత్యుడై ప్రతి దినము ఉదయించుచున్నాడు. ఈ విషయము, ఋగ్వేద మంత్రముచే చెప్పబడినది.

మం. శ్లో॥ విశ్వరూపం హరిణం జాతవేదసం పరాయణం జ్యోతిరేకం తపన్తమ్,
సహస్రరశ్మిః శతధా వర్తమానః ప్రాణః ప్రజానా ముదయత్యేష సూర్యః ॥ 8

తా:- విశ్వరూపమైనవాడును, సర్వమును ఉపసంహరించువాడును, సమస్త విజ్ఞానములకును నిలయమైనవాడును, ఉత్కృష్టమైనవాడును, తేజోమండల రూపుడును, అద్వితీయుడును, తపింపచేయువాడును సహస్ర కిరణములు కలవాడును, అనేక రూపములుగ వెలుంగువాడును, స్థావరజంగమాత్మకములగు సమస్త భూతములకును ప్రాణమైనవాడును అగు, ఈ సూర్యుడు ఉదయించుచున్నాడు.

మం. శ్లో॥ సంవత్సరో వై ప్రజాపతిః తస్యాయనే దక్షిణం చోత్తరం చ తద్యేహ వై
తదిష్టాపూర్తే కృతమిత్యుపాసతే తే చాన్ద్రమస మేవ లోకమభిజయన్తే. త ఏవ పునరావర్తన్తే
తస్మాదేతే ఋషయః ప్రజాకామా దక్షిణం ప్రతిపద్యన్తే. ఏషహవై రయి ర్యః పితృయాణః॥ 9

తా:- ఆ సూర్యచంద్రులే రయిప్రాణమిథునము, సంవత్సర రూప మగు కాలము, ప్రజాపత్యాత్మక మగు ఆ మిధునమే సంవత్సర రూపకాలముగా గోచరించుచున్నది. చంద్రునివలన తిథ్యాదులు, సూర్యుని వలన అహోరాత్రులు కలుగుచున్నవి. కావున ప్రజాపతిచే (మిధునముచే) సంభవించు సంవత్సరము కూడా ప్రజాపతియే. ఇష్టాపూర్తాది అనిత్యమైన యజ్ఞములను ఆచరించువారు చంద్రలోకమునకు వెళ్ళి మరల తిరిగి వచ్చెదరు. ప్రజాకాములై గృహస్థులుగా ఉన్న ఋషులు దక్షిణ మార్గమును, అనగా చంద్రుని చేరుచున్నారు. ఈ పితృయాణమే-అనగా చంద్రుడే రయిగా చెప్పబడినది.

మం. శ్లో॥ అథోత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయాఽఽ
త్మానమన్విష్యాఽఽదిత్యమభిజయన్తే। ఏతద్వై ప్రాణానామా యతన మేతదమృత
మభయ మేతత్పరాయణ మేతస్మాన్న పునరావర్తన్త ఇత్యేష నిరోధస్తదేష శ్లోకః॥ 10

తా:- తదనంతరము ఉత్తరాయణమార్గము ద్వారా, తపస్సుతో, బ్రహ్మచర్యముచేతను, శ్రద్ధచేతను, విద్యచేతను, పరమేశ్వరుని అన్వేషించి (నేను ఆ ఆదిత్యుడనే అని గ్రహించి) ఆదిత్యుని పొందుదురు. ఇదియే సర్వ ప్రాణములకును ఆశ్రయము. ఇది, వినాశము లేనిది, భయములేనిది, ఇది, కార్మాధికారములేని కేవలోపాసనాపరులకును, కర్మజ్ఞానములు రెండును కలవారికిని అత్యుత్తమమైన గమ్యస్థానము, దీనినుండి తిరిగి మరల జన్మించరు. ఎందువలన అనగా, ఈ ఆదిత్య రూపస్థానము, కేవలకర్మవంతులకు నిరోధహేతువు. ఆ విషయమునందు, శ్రుతిని ప్రతిపాదించు శ్లోకమిది.

మం. శ్లో॥ పఞ్చపాదం పితరం ద్వాదశాకృతిం దివ ఆహుః పరే అర్ధే పురీషిణమ్।
అథేమే అన్య ఉ పరే విచక్షణం సప్తచక్రే షడర ఆహురర్పితమితి॥ 11

తా:- అయిదు పాదములు గలదియు, పన్నెండు రూపములు గలదియు జలమునకు హేతువైనదియు, దేవలోకముకంటె పరమైన అర్ధ భాగములో నుండునదియునగు సూర్య స్థానమును జనకునిగా ఆదిత్యునిగా విద్వాంసులు చెప్పెదరు. ఈ సంవత్సరాదిత్యుడు చాల నేర్పు కలవాడనియు, ఏడు గుఱ్ఱాలతో సర్వదా గమనముగల, ఆరు ఋతువు

లనెడు ఆకులుగలవాడనియు, చెప్పెదరు. రథ చక్రముయొక్క నాభియందు ఆకులు కూర్చబడి ఉన్నట్లు జగత్తు అంతయు నిండియున్నది.

మం. శ్లో॥ మాసో వై ప్రజాపతిః తస్య కృష్ణపక్ష ఏవ రయిః శుక్లః ప్రాణః;
తస్మాదేతే ఋషయః శుక్ల ఇష్టం కుర్వన్తి తర ఇతరస్మిన్॥ 12

తా:- అవయవమైన మాసము గూడ ప్రజాపతి. మిథునాత్మకమగు ఈ ప్రజాపతియొక్క ఒక భాగమైన కృష్ణపక్షమే రయి, అనగా అన్నము: చంద్రుడు. రెండవ భాగమైన శుక్లపక్షమే ప్రాణము, ఆదిత్యుడు. అందువలన మంత్రద్రష్టలగు మహర్షులు శుక్ల పక్షమునందు యజ్ఞాదులు చేయుచున్నారు. సర్వాత్మ జ్ఞానము లేనివారు కృష్ణ పక్షమున యజ్ఞాదులను చేయుదురు.

మం. శ్లో॥ అహోరాత్రో వై ప్రజాపతిః; తస్యాహరేవ ప్రాణో రాత్రి రేవ రయిః
ప్రాణం వా ఏతే ప్రస్కన్దన్తి, యే దివా రత్యా సంయుజ్యన్తే,
బ్రహ్మచర్యమేవ తద్యద్రాత్రౌ రత్యా సంయుజ్యన్తే॥ 13

తా:- దివారాత్రములు గూడ ప్రజారక్షకములే, ఈ అహోరాత్రములోని పగటి భాగమే ప్రాణము. ఆదిత్యుడు, అగ్ని. అత్త - రాత్రియే రయి; చంద్రుడు, అన్నము. పగటియందు స్త్రీ సంభోగము చేయువారు జీవన హేతువగు ప్రాణ శక్తిని పోగొట్టుకొనుచున్నారు. రాత్రియందు స్త్రీ సంభోగము (ఋతుకాలమున) బ్రహ్మచర్యము నవలంబించినట్లే యగుచున్నది.

మం. శ్లో॥ అన్నం వై ప్రజాపతిః తతో హ వై తద్రేత స్తస్మాదిమాః
ప్రజాః ప్రజాయన్త ఇతి॥ 14

తా:- అన్నమే ప్రజాపతి. ఆ అన్నము నుండియే, శుక్లశోణితములు కలుగుచున్నవి. అన్నమునుండియే ప్రజలు, (ప్రాణులు) పుట్టుచున్నారు.

మం. శ్లో॥ తద్యే హవై తత్ప్రజాపతివ్రతం చరన్తి, తే మిథున ముత్పాదయన్తే, తేషామేవైష
బ్రహ్మలోకో యేషాం తపో బ్రహ్మచర్యం యేషు సత్యం ప్రతిష్ఠితమ్॥ 15

తా:- అందువలన ఎవరు ప్రజాపతి వ్రతమును ఆచరించుచున్నారో, వారు స్త్రీ పురుషరూప సంతానమును జనింపజేయుచున్నారు. ఎవరియొక్క తపస్సు మన్మేంద్రియ నిగ్రహమో (బ్రహ్మచర్యమో) ఎవరియందు సత్య ధారణము ప్రతిష్ఠితమైయున్నదో వారికే బ్రహ్మదర్శనము కలుగుచున్నది.

మం. శ్లో॥ తేషామసౌ విరజో బ్రహ్మలోకో న యేషు జిహ్మమనృతం న మాయా చేతి॥ 16

తా:- పరిశుద్ధమైన యీ బ్రహ్మలోకము—జిహ్వా చాపల్యము, అసత్యము, మోసములేనివారికి ప్రాప్తించును. (అనగా ఆధ్యాత్మిక జిజ్ఞాసువు సత్యజీవనాభిలాషియై సత్యాచరణ కలిగియుండవలెను.)

ద్వితీయః ప్రశ్నః

మం. శ్లో॥ అథ హైనం భార్గవో వైదర్భిః పప్రచ్ఛ, భగవన్ కత్యేవ దేవాః ప్రజాం విధారయన్తే కతర ఏతత్ప్రకాశయన్తే కః పునరేషాం వరిష్ఠ ఇతి॥ 1[17]

తా:- అనంతరము, భృగువంశజుడగు భార్గవుడు, ఈ పిప్పలాదుని అడిగెను. భగవంతా! ఎంతమంది దేవతలు ప్రాణుల శరీరములను విశేషరూపములలో నిలబెట్టుచున్నారు? ఏవి తమ మాహాత్మ్యమును, ప్రకాశింపచేయుచున్నవి? వీటిలో, ఏది శ్రేష్ఠమైనది? అని (ప్రశ్నించెను.)

మం. శ్లో॥ తస్మై స హోవాచ; ఆకాశో హ వా ఏష దేవో వాయురగ్ని
రాపః పృథివీ వాఙ్మనశ్చక్షుః శ్రోత్రం చ। తే ప్రకాశ్యాభి
వదన్తి వయమేతద్బాణ మవష్టభ్య విధారయామః॥ 2 [18]

తా:- పిప్పలాదుడు ఆ భార్గవున కిట్లు చెప్పెను. ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి - అను నీ పంచభూతములీదేహాది సృష్టికి కారణ పదార్థములు. వాక్పాణిపాద పాయూపస్థ లనెడు కర్మేంద్రియములును, మనస్సు, త్వక్ చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణము లనెడి జ్ఞానేంద్రియములు, వీటి అధిష్ఠాన దేవతలు, తమ తమ కార్యములను చేయుటద్వారా తమ మాహాత్మ్యము లోకమునకు చాటి, "మేమే ఈ శరీరము పడిపోకుండునట్లుచేసి నిలబెట్టుచున్నాము" అని పోటీపడుచు తమ తమ గొప్పతనములను చెప్పుచున్నవి.

మం. శ్లో॥ తాన్వరిష్ఠః ప్రాణ ఉవాచ; మా మోహమాపద్యథాహ మేవైతత్పఞ్చధాఽఽత్మానం
ప్రవిభజ్యైతద్బాణమవష్టభ్య విధారయామీతి, తేఽశ్రద్దధానా బభూవుః॥ 3 [19]

తా:- ముఖ్యమైన ప్రాణము, ఆకాశాదులను గూర్చి, యిట్లు పలికెను - అజ్ఞానమును పొందకుడు. నేనే, నన్ను ఐదు విధములుగా, విభజించి. ఈ శరీరమును, పడిపోకుండునట్లుచేసి, నిలబెట్టుచున్నాను-అని పలికెను. ఆకాశాదులు ఆ మాటలను విశ్వసింపలేదు.

మం. శ్లో॥ సోఽభిమానాదూర్ధ్వముత్క్రామత ఇవ తస్మిన్నుత్క్రా మత్యథేతరే సర్వ
ఏవోత్క్రామన్తే తస్మింశ్చ ప్రతిష్ఠమానే సర్వ ఏవ ప్రాతిష్ఠన్తే, తద్యథా మక్షికా
మధుకర రాజాన ముత్క్రామన్తం సర్వా ఏవోత్క్రామన్తే తస్మింశ్చ ప్రతిష్ఠ మానేసర్వా
ఏవ ప్రాతిష్ఠన్త ఏవం వాఙ్మనశ్చక్షుః శ్రోత్రంచ తే ప్రీతాః ప్రాణం స్తున్వన్తి॥ 4 [20]

తా:- ఆ ప్రాణము అహంకారమునభినయించి పైకి లేచిపోయినది. ఆ ముఖ్యప్రాణము పైకి లేచిపోవుచుండగా, ఇతరమైన ఇంద్రియాదులన్నియు, పైకి లేచిపోయినవి. ఆ ముఖ్య ప్రాణము స్థిరముగా నిలిచి ఉండగా, ఇంద్రియాదులన్నియు, నిలిచినవి. అది, ఎట్లనగా, పైకి లేచిపోవుచున్న తేనెటీగల రాజును అనుసరించి, సమస్తమైన,

తేనెటీగలు లేచిపోవును. ఆ మధుకరరాజు కదలకుండా ఉండగా తేనెటీగ లన్నియు ఎట్లు స్థిరముగా ఉండునో, అట్లే వాక్కు, మనస్సు, నేత్రము, శ్రోత్రము (ప్రవర్తించినవి.) అవన్నియు-సంతోషించినవై ప్రాణమును స్తుతించుకున్నవి.

మం. శ్లో॥ ఏషోఽగ్నిస్తపత్యేష సూర్య ఏష పర్జన్యో మఘవానేష వాయుః।
ఏష పృథివీ రయిర్దేవః సదసచ్చామృతం చ యత్॥ 5 [21]

తా:- ఈ ముఖ్య ప్రాణమే అగ్నిగా ప్రకాశించుచున్నది. ఈ ప్రాణమే సూర్యుడు. ఇదియే మేఘము, ఇదియే దేవేంద్రుడు, ఇదియే వాయువు, ఇదియే పృథివి, దేవుడైన చంద్రుడు, మూర్తము, అమూర్తమునను ఏ అమృత మున్నదో అదియు ప్రాణమే.

మం. శ్లో॥ అరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్, ఋచో
యజూంషి సామాని యజ్ఞః క్షత్రం బ్రహ్మ చ॥ 6 [22]

తా:- రథ చక్రముయొక్క కుండలో ఆకులు ఇమిడియున్నట్లు ప్రాణమునందు సర్వము ప్రతిష్ఠితమై యున్నది. ఋక్కులు, యజుస్సులు, సామములు, యజ్ఞము, క్షత్రియులు, బ్రాహ్మణులు-అన్నియు అందరు ప్రాణము నందే ప్రతిష్ఠితమై యుండును.

మం. శ్లో॥ ప్రజాపతిశ్చరసి గర్భే త్వమేవ ప్రతిజాయసే। తుభ్యం ప్రాణ
ప్రజాస్త్విమాః బలిం హరన్తి యః ప్రాణైః ప్రతితిష్ఠసి॥ 7 [23]

తా:- ప్రజాపతివైన నీవే, గర్భమునందు సంచరించుచున్నావు. జన్మించుచున్నావు. ఓ ప్రాణమా! నీవు, చక్షురాది ప్రాణములతోకూడ కలసి, సర్వ శరీరములందును ఉన్నావు. అట్టి నీ కొరకు, ఈ మనుష్యాది ప్రాణులు, (ఇంద్రియములద్వారా) ఆహారమును అందించుచున్నారు.

మం శ్లో॥ దేవానామసి వహ్నితమః పితౄణాం ప్రథమా స్వధా।
ఋషీణాం చరితం సత్యమథర్వాఙ్గిరసామసి॥ 8 [24]

తా:- ఓ ప్రాణమా! నీవు దేవతలకు హవిస్సును మోసికొని వెళ్ళేవాడవు, పితృదేవతలకు మొదటి అన్నముగా ఉన్నావు. తపస్సులకు నిశ్చయాత్మక తపస్వివి. ఋషీశ్వరులకు సత్యాచరణ రూపములో నున్నావు.

మం. శ్లో॥ ఇన్ద్రస్త్వం ప్రాణ తేజసా రుద్రోఽసి పరిరక్షితా।
త్వమన్తరిక్షే చరసి సూర్యస్త్వం జ్యోతిషాం పతిః॥ 9 [25]

తా:- ఓ ప్రాణమా! నీవే పరమేశ్వరుడవు. నీవే సర్వ జగత్తును పరిపాలించువాడవు. నీవే సూర్యుడవై ఆకాశములో సంచరించుచున్నావు. నీవు జ్యోతిస్సులకెల్ల అధిపతివి.

మం. శ్లో॥ యదా త్వమభివర్షస్యథేమాః ప్రాణ తే ప్రజాః,
ఆనన్దరూపాస్తిష్ఠన్తి కామాయాన్నం భవిష్యతీతి॥ 10 [26]

తా:- ఓ ప్రాణమా! ఎప్పుడు నీవు పర్జన్య రూపుడవై వర్షింతువో, అప్పుడు ఈ ప్రజలు ప్రాణచేష్టలను చేయుదురు. ఇష్టము వచ్చినంత అన్నము లభింపగలదు అని, ఆనందముతో ఉందురు.

మం. శ్లో॥ వ్రాత్యస్త్వం ప్రాణైకఋషిరత్తా విశ్వస్య సత్పతిః,
వయమాద్యస్య దాతారః పితా త్వం మాతరిశ్వ నః॥ 11 [27]

తా:- ఓ ప్రాణమా! నీవు నిత్య శుద్ధుడవు. అథర్వణులకు (ప్రసిద్ధుడైన) ఏక ఋషియనెడు అగ్నివై సర్వహవిస్సులను భుజించువాడవు. సమస్తమైన సత్ పదార్థమునకు పతివి, ప్రభువై నవాడవు. మేము (ఇంద్రియాదులు) భక్ష్యపదార్థములను ఇచ్చేవారము మాత్రమే. ఓ వాయురూపుడవైన ప్రాణమా! నీవు మాకు తండ్రివయి ఉన్నావు.

మం. శ్లో॥ యా తే తనూర్వాచి ప్రతిష్ఠితా యా శ్రోత్రే యాచ చక్షుషి,
యా చ మనసి సన్తతా శివాం తాం కురు మోత్క్రమీః॥ 12 [28]

తా:- ఓ ప్రాణమా! నీయొక్క ఏ తనువు వాక్కునందును, నేత్రమునందును, మనస్సునందును ప్రతిష్ఠితమై యున్నదో ఆ శరీరమును శాంతమైన దానినిగా చేయుము. ఈ దేహమును విడిచి వెళ్ళకుము.

మం. శ్లో॥ ప్రాణస్యేదం వశే సర్వం త్రిదివే యత్ప్రతిష్ఠితమ్,
మాతేవ పుత్రాన్ రక్షస్వ శ్రీశ్చ ప్రజ్ఞాం చ విధేహి న ఇతి॥ 13 [29]

తా:- మూడు లోకములయందును ఏది ప్రతిష్ఠితమైయున్నదో, ఈ సమస్త భోగ్య పదార్థములు, స్వర్గమునందు ఏ భోగ్యవస్తుజాతము ఉన్నదో అదియును, ప్రాణముయొక్క వశమునందే ఉన్నవి. తల్లి పుత్రులను కాపాడునట్లు మమ్ములను రక్షించుము. మాకు ఐశ్వర్యమును, యోగ్యబుద్ధిని ప్రసాదించుము. (వైదర్భి అడిగిన ప్రశ్నకు సమాధానముగా పిప్పలాద మహర్షి ప్రాణతత్త్వము యొక్క మహావైభవమును, సృష్టి స్థితికి ప్రాణముయొక్క ప్రాముఖ్యమును అభివర్ణించి చెప్పియున్నాడు.)

తృతీయః ప్రశ్నః

మం. శ్లో॥ అథ హైనం కౌసల్యశ్చాశ్వలాయనః పప్రచ్ఛ, భగవన్ కుత ఏష ప్రాణో జాయతే;
కథమాయాత్యస్మిన్ శరీరే; ఆత్మానం వా ప్రవిభజ్య కథం ప్రాతిష్ఠతే; కేనోత్క్రమతే;
కథం బాహ్య మభిధత్తే: కథమధ్యాత్మమితి॥ 1 [30]

తా:- ఆ పిమ్మట అశ్వల పుత్రుడగు కౌసల్యుడు ఈ పిప్పలాదుని ఇట్లడిగెను. ఓ పూజ్యుడా! ఈప్రాణము ఎచ్చట నుండి పుట్టుచున్నది? ఈ దేహమునందు, ఏ విధముగా ప్రవేశించుచున్నది? ఈ శరీరమునందు విభజించి, ఎట్లు ప్రతిష్ఠితమగుచున్నది? ఏ విధముగా ఈ శరీరమునుండి నిష్క్రమించుచున్నది? ఏ రీతిగా ఆధిభౌతికమూ, ఆధిదైవికమూ అగు బాహ్య జ్ఞానమును, ఆధ్యాత్మిక మగు అంతరజ్ఞానమును ధరింపుచున్నది?

మం. శ్లో॥ తస్మై స హోవాచ, అతిప్రశ్నాన్ పృచ్ఛసి బ్రహ్మిష్ఠో-
సీతి, తస్మాత్తేఽహం బ్రవీమి॥ 2 [31]

తా:– ఆ పిప్పలాదమహర్షి కౌసల్యుఁడు కోరిన ప్రశ్నలను విని, ఆ ప్రశ్నలవలన అతని యోగ్యతను గుర్తించి ఆ కౌసల్యుని జ్ఞానవంతుడవని ప్రశంసించెను. అతనికి ప్రాణవిషయమై వివరముగా చెప్పుటకు పూనుకొనెను.

మం. శ్లో॥ ఆత్మన ఏష ప్రాణో జాయతే, యథైషా పురుషే ఛాయా,
ఏతస్మిన్నేతదాతతం మనోకృతేనా యాత్యస్మిన్ శరీరే॥ 3 [32]

తా:– ఈ ముఖ్యప్రాణము పరబ్రహ్మమునుండి పుట్టుచున్నది. పురుషునియందు ఈ నీడ (ప్రతిబింబము). ఎట్లున్నదో ఈ బ్రహ్మయందు ప్రాణరూపమైన తత్త్వము సమర్పితమైయున్నది. (ఆప్రాణమే) మానసికములైన ఆలోచనలచే ఏర్పడు కర్మలు మొదలగు నిమిత్తముచే, ఈ దేహములో ప్రవేశించుచున్నది.

మం. శ్లో॥ యథా సమ్రాడేవాధికృతాన్ వినియుఙ్క్తే, ఏతాన్ గ్రామానేతాన్
గ్రామాన్ అధితిష్ఠస్వేత్యేవమేవైష ప్రాణః ఇతరాన్ ప్రాణాన్
పృథక్ పృథగేవ సంనిధత్తే॥ 4 [33]

తా:– చక్రవర్తి భిన్న భిన్న అధికారములలో, భిన్న భిన్న కార్యములను చేయుటకు అధికారులను ఆజ్ఞాపించునట్లు ఈ ముఖ్య ప్రాణము ఇతరములైన చక్షురాది ప్రాణములను, తన భేదములగు ప్రాణాపానాదులను, ప్రత్యేకముగా ఆజ్ఞాపించుచున్నది.

మం. శ్లో॥ పాయూపస్థేఽపానం చక్షుఃశ్రోత్రే ముఖనాసికాభ్యాం ప్రాణః
స్వయం ప్రాతిష్ఠతే మధ్యే తు సమానః, ఏష హ్యేతద్ధుత
మన్నం సమం నయతి తస్మాదేతాః సప్తార్చిషో భవన్తి॥ 5 [34]

తా:– ఈ ముఖ్య ప్రాణము పాయూపస్థలయందు అపానమును నియమించుచున్నది. తాను స్వయముగా ముఖమునుండియు నాసికనుండియు వెలువడుచు చక్షుస్సులందును, శ్రోత్రములయందును సంచరించును. ఈ ప్రాణాపానముల మధ్యలో సమానమున్నది. ఈసమానవాయువు, జఠరాగ్నిలో పచనము చేయబడిన అన్నమును సమానముగా అన్ని అవయవములకు పంచిపెట్టుచున్నది. ఆ జఠరాగ్నినుండి సప్త జ్వాలలు వెలువడుచున్నవి.

మం. శ్లో॥ హృది హ్యేష ఆత్మా, అత్రైతదేకశతం నాడీనాం తాసాం శతం
శతమేకైకస్యాం ద్వాసప్తతిర్ద్వాసప్తతిః ప్రతి శాఖానాడీ
సహస్రాణి భవన్త్యాసు వ్యానశ్చరతి॥ 6 [35]

తా:- ఈ జీవాత్మ హృదయములో నుండును. ఈ హృదయమునందు, ప్రధాననాడులు నూట ఒక్కటి ఉన్నవి. (నూటఒక్కటి ప్రధానమైన నాడులు), ఆ ప్రధాననాడులలో, ఒక్కొక్క నాడికి, నూరేసి ఉపనాడులున్నవి. ఒక్కొక్క ఉపనాడియందు, డెబ్బదిరెండు డెబ్బదిరెండు, ప్రతిశాఖా నాడుల సహస్రములు, అనగా డెబ్బదిరెండు వేల చిన్న నాడులు కలవు. ఈ నాడులన్నిండిలోను వ్యానమను పేరుగల ప్రాణము సంచరించుచున్నది.

మం. శ్లో॥ అథైకయోర్ధ్వ ఉదానః పుణ్యేన పుణ్యం లోకం నయతి।
పాపేన పాపముభాభ్యా మేవ మనుష్యలోకమ్॥ 7 [36]

తా:- ఆ ఉదానవాయువు ఈ 101 నాడులలో ఊర్ధ్వాభిముఖమైన సుషుమ్నా నాడి యను నాడి ద్వారా నాభికిపైన సంచరించునదై, శుభకర్మల వలన పుణ్యలోకమును. (నిషిద్ధ) పాపకర్మల వలన పాపలోకమును, శుభాశుభ కర్మలవలన మనుష్యలోకమును ఈ జీవుని చేర్చుచున్నది.

మం. శ్లో॥ ఆదిత్యో హవై బాహ్యః ప్రాణ ఉదయత్యేష హ్యేనం చాక్షుషం, ప్రాణమనుగృహ్ణానః। పృథివ్యాంయా దేవతాసైషా పురుషస్యాపానమవష్టభ్యాన్తరా యదాకాశః స సమానో వాయుర్వ్యానః॥ 8 [37]

తా:- ప్రసిద్ధుడగు సూర్యుడు బాహ్య ప్రాణము. ఈ ఆదిత్యుడు; చక్షురింద్రియమునందున్న ప్రాణమును. అనుగ్రహించుచూ, ఉదయించుచున్నాడు. భూమియందు ఆ దేవత, పురుషునియొక్క అపానవృత్తిని ఆకర్షించి, తనవశమునందుంచుకొని, నిలబెట్టుచున్నది. భూలోక స్వర్గములమధ్య, ఏ ఆకాశమున్నదో, ఆ ఆకాశము (ఆకాశమునందున్న వాయువు) సమానవాయువు, సామాన్యరూపమున నున్న వాయువు పేరు వ్యానవాయువు.

మం. శ్లో॥ తేజో హవా ఉదానస్తస్మాదుపశాన్త తేజాః।
పునర్భవమిన్ద్రియైర్మనసి సంపద్యమానైః॥ 9 [38]

తా:- తేజస్సు (దేహగతమగు ఉదానమునకు తోడుగా నుండును) ఉదానము. అందువలననే (మరణించిన) శాంతించిన తేజస్సు కలవాడు, మనస్సులో ప్రవేశించుచున్న వాగాదింద్రియములతో తిరిగి జన్మను పొందుచున్నాడు.

మం. శ్లో॥ యచ్చిత్తస్తేనైష ప్రాణమాయాతి ప్రాణస్తేజసా యుక్తః।
సహాత్మనా యథా సఙ్కల్పితం లోకం నయతి॥ 10 [39]

తా:- మరణ సమయములో జీవుడు ఎట్టి సంకల్పమును చేయుచున్నాడో, ఆ సంకల్పానుసారముగా ముఖ్యప్రాణవృత్తిని పొందుచున్నాడు. ఆ ప్రాణము తేజస్సుతో గలసి సంకల్పమునకు అనురూపమగు శరీరమును జీవుడు పొందుచున్నాడు.

మం. శ్లో॥ య ఏవం విద్వాన్ ప్రాణం వేద, న హాస్య ప్రజా హీయతేఽమృతో
భవతి. తదేష శ్లోకో భవతి॥ 11 [40]

తా:- ఏ విద్వాంసుడు ప్రాణమును గురించి యీ విధముగా తెలుసుకొనుచున్నాడో అతనికి పుత్ర

పౌత్రాదిసంతానము విచ్ఛిన్నముకాదు. అతడు అమరుడగును. ఈ అర్థమునే ప్రతిపాదించుచు, రాబోవు శ్లోకము ప్రమాణమగుచున్నది.

మం. శ్లో॥ ఉత్పత్తి మాయతిం స్థానం విభుత్వం చైవ పఞ్చధా। అధ్యాత్మం చైవ ప్రాణస్య విజ్ఞాయాఽ మృతమశ్నుతే, విజ్ఞాయాఽమృతమశ్నుత ఇతి॥ 12 [41]

తా:- ప్రాణముయొక్క జన్మమును, మనస్సు ద్వారా ఈశరీరములోనికి చేరుటయు, పాయూపస్థాదులందు స్థితిని, చక్రవర్తికివలె ప్రాణమునకుగల ప్రభుత్వమును, దేహమునందు చక్షురాద్యాకారమున ఐదు విధములుగా సంచరించుటయు, ఆధిదైవికస్థితినీ తెలిసికొన్నవాడు అమరత్వమును పొందును; అనుభవించును. "విజ్ఞాయామృత మశ్నుతే" అనువాక్యమును రెండు పర్యాయములుచెప్పి, తృతీయ ప్రశ్న సమాప్తిని మహర్షి తెలియజేసియున్నాడు.

చతుర్థః ప్రశ్నః

మం. శ్లో॥ ఓం. అథ హైనం సౌర్యాయణీ గార్గ్యః పప్రచ్ఛ, భగవన్నేతస్మిన్ పురుషే కాని
స్వపన్తి; కాన్యస్మిన్ జాగ్రతి; కతర ఏష దేవః స్వప్నాన్ పశ్యతి; కస్యైతత్సుఖం భవతి:
కస్మిన్ను సర్వే సంప్రతిష్ఠితా భవన్తీతి॥ 1 [42]

తా:- ఆ పిమ్మట సూర్యుని ప్రపౌత్రుడు గర్గగోత్రుడునగు సౌర్యాయణి ఈ పిప్పలాదుని అడిగెను. ఓ గురుదేవా ! (శిరస్సు, హస్తములు, మొదలగు అవయవములు గల) ఈ పురుషునియందు, ఏ కరణములు నిద్రించుచున్నవి? ఈ పురుషుడు మేల్కొనియుండగా, ఏ యింద్రియములు మేల్కొని ఉన్నవి ? కార్య (శరీర) కరణ (ఇంద్రియ) ములలో ఏ దేవుడు స్వప్నములను చూచుచున్నాడు ? జాగ్రత్స్వప్న వ్యాపారములు ఆగిపోయినపుడు కలుగు ఈ సుఖము, ఎవనికి కలుగుచున్నది ? ప్రాణాదిపదార్థములన్నియు జాగ్రత్స్వప్న కార్యములనుండి విరమించినపుడు, దేనియందు బాగుగా స్థితిగలవియగును ? అని ప్రశ్నించెను.

మం. శ్లో॥ తస్మై స హోవాచ, యథా గార్గ్య మరీచయోఽర్కస్యాస్తం గచ్ఛతః సర్వా
ఏతస్మింస్తేజోమణ్డల ఏకీభవన్తి: తాః పునః పునరుదయతః ప్రచరన్త్యేవం హవై
తత్సర్వం పరే దేవే మనస్యేకీభవతి, తేన తర్హ్యేష పురుషో న శృణోతి న పశ్యతి
న జిఘ్రతి, న రసయతే, న స్పృశతే, నాభివదతే, నాఽఽదత్తే,
నానన్దయతే, న విసృజతే, నేయాయతే స్వపితీత్యాచక్షతే॥ 2 [43]

తా:- పిప్పలాద మహర్షి గార్గ్యునకు ఈ విధముగా చెప్పెను. ఓ గార్గ్యుడా! అస్తమించుచున్న సూర్యుని యొక్క సమస్త కిరణములు ఏ విధముగ ఈ తేజోమండలమునందు ఏకమగుచున్నవో(ఒక్కటిగాఅయిపోవుచున్నవో) ఆ కిరణములు మరల మరల ప్రతి దినము ఆ సూర్యుడు ఉదయించుచుండగా ఏ విధముగా నలుమూలలా వ్యాపించుచున్నవో, ఆ విధముగనే, నేత్రాది ఇంద్రియాదుల సముదాయము అంతయు, సూక్ష్మము దివ్యమునగు మనస్సునందు

ఒక్కటిగా (లీనమగుచున్నది) అయిపోవుచున్నది. ఆ కారణముచేత అప్పుడు ఈపురుషుడు వినడు, చూడడు. వాసన చూడడు. రుచిచూడడు. స్పృశించడు. మాటలాడడు. (పట్టుకొనలేడు) గ్రహించడు. ఉపస్థేంద్రియ సుఖము ననుభవింపడు. మలమూత్రములను విసర్జింపడు, నడువడు. అట్టి వానిని నిద్రపోవుచున్నాడు అని చెప్పుదురు.

మం. శ్లో॥ ప్రాణాగ్నయ ఏవైతస్మిన్ పురే జాగ్రతి, గార్హపత్యో హ వా
ఏషోఽపానో, వ్యానోఽన్వాహార్యపచనో, యద్గార్హపత్యాత్
ప్రణీయతే ప్రణయనాదాహవనీయః ప్రాణః॥ 3 [44]

తా:— ఈ దేహమను పట్టణమునందు, పంచప్రాణములను అగ్నులే మేల్కొని వ్యాపారములను చేయుచుండును. ఈ అపానము గార్హపత్యము. వ్యానము దక్షిణాగ్ని, గార్హపత్యాగ్ని నుండి తీసికొనిరాబడినందున ప్రాణము ఆవహనీయాగ్ని యగుచున్నది.

మం. శ్లో॥ యదుచ్ఛ్వాస నిఃశ్వాసౌ ఏతావాహుతీ సమం నయతీతి స
సమానః, మనో హవావ యజమాన ఇష్టఫలమేవోదానః।
స ఏనం యజమాన మహరహర్బ్రహ్మ గమయతి॥ 4 [45]

తా:- ఉచ్ఛ్వాస నిశ్వాసములను రెండింటిని ఆహుతీరూపమున సమానముగా నడుపుటవలన ఆ ప్రాణ వాయువు సమానము. (హోత అను పేరుగల ఋత్విక్కు) జీవాత్మయే (మనస్సే) యజ్ఞము చేయు యజమానుడు. ఇష్టమైన ఫలమే ఆ ఉదానము, ప్రతి దినమూ యజమానుని బ్రహ్మమును జేర్చును.

మం. శ్లో॥ అత్రైష దేవః స్వప్నే మహిమానమనుభవతి, యద్దృష్టం దృష్టమనుపశ్యతి; శ్రుతం
శ్రుతమేవార్థమనుశృణోతి; దేశ దిగన్తరైశ్చ ప్రత్యనుభూతం పునః పునః
ప్రత్యనుభవతి, దృష్టం చాదృష్టం చ శ్రుతం చాశ్రుతం చానుభూతం చానను
భూతం చ, సచ్చాసచ్చ సర్వం పశ్యతి సర్వః పశ్యతి॥ 5 [46]

తా:- స్వప్నమునందు ఈ జీవుడు తన మహత్వమును అనుభవము చేసికొనును. ఏది జాగ్రదవస్థలో, నేత్రాదీంద్రియములతో చూడబడియున్నదో, దానినే స్వప్నములోగూడ చూచుచుండును. పూర్వము వినిన అర్థమునే మరల వినును. దేశమునందును దిక్కులయందును పూర్వము అనుభవింపబడినదానినే, మాటి మాటికిని, మరల అనుభవించుచున్నది. ఈ జన్మలో చూచినదానిని, ఈ జన్మలో చూడబడనిదానిని (పూర్వజన్మలో చూచినదానిని), ఈజన్మలో వినబడిన దానిని, ఈ జన్మలో వినబడనిదానిని, ఈ జన్మలో అనుభవించినదానిని, ఈజన్మలో అనుభవింపబడనిదానిని సత్యమైన జలాదికమును, అసత్యమైన మరుమరీచికాదులలోని జలమును, సమస్తమునూ చూచుచున్నది. అట్లే సకలేంద్రియవాసనాది రూపమై సకల జీవకోటిని స్వప్నములో చూచుచున్నది.

మం. శ్లో॥ స యదా తేజసాఽభిభూతో భవతి అత్రైష దేవః స్వప్నాన్న
పశ్యత్యథ తదైతస్మిన్ శరీర ఏతత్సుఖం భవతి॥ 6 [47]

తా:- (మనోరూపుడగు) ఆ జీవుడు ఎప్పుడు తేజస్సుచేత ఆచ్ఛాదితుడు అగునో ఆ సమయమునందు ఈ దేవుడు (జీవుడు) స్వప్నములను చూడడు. అదియే సుషుప్తి. అప్పుడు ఈ శరీరమునందు పరమాత్మతో జీవాత్మకు కలిగిన సంబంధము వలన సుఖము కలుగును.

మం. శ్లో॥ స యథా సోమ్య వయాంసి వాసో వృక్షం సంప్రతిష్ఠన్తే,
ఏవం హవై తత్సర్వం పర ఆత్మని సంప్రతిష్ఠతే॥ 7 [48]

తా:- (పిప్పలాదుడు చెప్పుచున్నాడు) ఓ ప్రియదర్శనా! పక్షులు నివాసమైన వృక్షముకొరకు ఎట్లు వెళ్ళునో, అదే రీతిగా ముందు చెప్పబోవునది అంతయు పరమాత్మయందు ఎల్లప్పుడు స్థితిగలదై యుండును

మం. శ్లో॥ పృథివీ చ పృథివీమాత్రాచ, ఆపశ్చాపోమాత్రాచ, తేజశ్చ తేజోమాత్రా చ, వాయుశ్చ వాయుమాత్రాచాకాశ శ్చాకాశమాత్రా చ, చక్షుశ్చ ద్రష్టవ్యంచ, శ్రోత్రం చ శ్రోతవ్యం చ, ఘ్రాణం చ ఘ్రాతవ్యం రసశ్చ చ, రసయితవ్యం చ, త్వక్చ స్పర్శయితవ్యంచ, వాక్చవక్తవ్యం చ, హస్తౌచాదాతవ్యం చ, ఉపస్థశ్చానన్దయితవ్యం చ, పాయుశ్చ విసర్జ యితవ్యం చ, పాదౌ చ గన్తవ్యం చ, మనశ్చ మన్తవ్యం చ, బుద్ధిశ్చ బోద్ధవ్యంచ, అహంకారశ్చాహం కర్తవ్యం చ, చిత్తంచ చేతయితవ్యం చ, తేజశ్చ విద్యోతయితవ్యం చ ప్రాణశ్చ విధారయితవ్యం చ॥ 8 [49]

తా:- పృథివ్యాది పంచస్థూల సూక్ష్మభూతములు, చక్షురాది జ్ఞానేంద్రియములు, వానిచే గ్రహింపబడు శబ్దస్పర్శాది విషయములు, కర్మేంద్రియములు, వానిచే చేయబడు కర్మలు, అంతరింద్రియమగు మనస్సు, మనస్సుతో మననము చేయదగు విషయము, ఇట్లే బుద్ధి చిత్తాహంకారములు, వాని విషయములు, తేజస్సు దానిచే ప్రకాశింప జేయ బడునది, ప్రాణము దానిచే ధరింపబడునది, అన్నియు పరమేశ్వరునియందే స్థితమైయుండును. స్థూల సూక్ష్మ ప్రపంచమున కంతటికి పరమేశ్వరుడే ఆధారము. ఈ స్థూల సూక్ష్మాత్మక జడజగత్తే కాక జీవాత్మలును పరమేశ్వరునియందే యుండునని చెప్పుచున్నారు. (ఇవన్నియు అక్షరమునందు లీనమగుచున్నవని పూర్వమంత్రముతో చెప్పుకొనవలెను.)

మం. శ్లో॥ ఏష హి ద్రష్టా స్ప్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మన్తా బోద్ధా కర్తా
విజ్ఞానాత్మా పురుషః స పరేఽక్షరే ఆత్మని సంప్రతిష్ఠతే॥ 9 [50]

తా:- ఈ కార్యకరణరూపోపాధియందు నిండియున్న ఈ జీవుడు చూచువాడు, స్పృశించువాడు, వినువాడు, వాసనచూచువాడు, జిహ్వతో రుచి చూచువాడు, మనస్సుతో ఆలోచించువాడు, బుద్ధితో తెలుసుకొనువాడు, కార్యములు చేయువాడు, విజ్ఞానస్వరూపుడు. ఈ విజ్ఞానాత్మ అత్యంత సూక్ష్మము, నాశరహితము, సర్వవ్యాపకమగు నా పర బ్రహ్మమునందే స్థితుడై యుండును.

మం. శ్లో॥ పరమేవాక్షరం ప్రతిపద్యతే స యో హవై తదచ్ఛాయ మ
శరీర మలోహితం, శుభ్రమక్షరం వేదయతే యస్తు సోమ్య
స సర్వజ్ఞః సర్వో భవతి, తదేష శ్లోకః॥ 10 [51]

తా:- ఓ గార్గ్య! ఏ విద్వాంసుడు ఆ ఛాయారహితము, శరీర రహితమూ, రక్తవర్ణాది గుణములును లేనిదియు, శుద్ధమైనదియు అయిన (పరమాత్మను), ఈ అక్షరమును తెలుసుకొనుచున్నాడో, అతడు, నిశ్చయముగ పరమైన ఆ అక్షరమును పొందుచున్నాడు. ఎవడు ఈ విధముగా గ్రహించునో, అతడు సర్వజ్ఞుడునూ, సర్వ స్వరూపుడును అగును. అందులకు ఈ మంత్రము (శ్లోకము) ప్రమాణము.

మం. శ్లో॥ విజ్ఞానాత్మా సహ దేవైశ్చ సర్వైః ప్రాణా భూతాని సంప్రతిష్ఠన్తి యత్ర, తదక్షరం వేదయతే యస్తు సోమ్య స సర్వజ్ఞః సర్వమేవా వివేశేతి॥ 11 [52]

తా:- ఓ సౌమ్యుడా! విజ్ఞానాత్మయగు నీ జీవుడు సమస్తమైన అగ్న్యాదిదేవతలతో కూడ (సర్వేంద్రియ ములతో గూడ) పంచ ప్రాణములును, పృథివ్యాది పంచభూతములును, ఏ అక్షరమునందు చేరునో ఆ అక్షరమును, సర్వజ్ఞుడై, సర్వమును ప్రవేశించుచున్నాడు (బంధముక్తుడై ఆత్మానందము ననుభవించుచున్నాడు). సర్వమూ తానే అగుచున్నాడు. ఇతి = ప్రశ్న సమాప్తి సూచకము.

పఞ్చమః ప్రశ్నః

**మం, శ్లో॥ ఓం అథ హైనం శైబ్యః సత్యకామః పప్రచ్ఛ. స యో హ వై తద్భగవన్
మనుష్యేషు ప్రాయణాన్త మోంకారమభిధ్యాయీత; కతమం వావ స తేన
లోకం జయతీతి; తస్మై స హోవాచ॥ 1 [53]**

తా:- గార్గ్యుని ప్రశ్నానంతరము పిప్పలాదమహర్షిని చేరి శైబ్యుడైన సత్యకాముడు ప్రశ్నించెను. భగవన్! మనుష్యులలో ఎవడు మరణాంతము వరకును ఓంకారమును ధ్యానించునో, ఆతడు ఆ ధ్యానముచేత, ఏ లోకమును జయించును? ఆ గార్గ్యునికి ఆ పిప్పలాదాచార్యుడు ఇట్లు బదులు చెప్పెను.

**మం. శ్లో॥ ఏతద్వై సత్యకామ పరం చాపరం చ బ్రహ్మ యదోంకారః
తస్మాద్విద్వానేతే నైవాయతనే నైకతరమన్వేతి॥ 2 [54]**

తా:- సత్యకామా! ఏ అక్షర పరబ్రహ్మ కలదో అదియు, (ప్రాణమను పేరుగల) ఆ పరబ్రహ్మయు అనగా పరాపర బ్రహ్మలు రెండును ఓంకారమే. అందువలన విద్వాంసుడు, ఆత్మప్రాప్తి సాధనమైన ఆలంబనము చేత, పరాపర బ్రహ్మలలో ఒకదానిని అనుసరించుచున్నాడు.

**మం.శ్లో॥ సయద్యేకమాత్రమభిధ్యాయీత స తేనైవ సం వేదితస్తూర్ణ మేవ జగత్యామభిసంపద్యతే,
తమృచో మనుష్యలోకముపనయన్తే స తత్ర తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా
సంపన్నో మహిమానమనుభవతి॥ 3 [55]**

తా:- ఆ భక్తుడు ఒకే మాత్రగల ఓంకారము ధ్యానించుచు, ఆ ఏకమాత్రాభిధ్యానముచేత, ఆఏకమాత్రను మాత్రమే సాక్షాత్కరించుకున్న వాడై, వెంటనే ఈ భూమియందు సంపన్నుడగును. వానిని ఋక్కులు మనుష్య లోకమును చేర్చును. అతడు, ఆ మనుష్య లోకమునందు తపస్సుతోను, బ్రహ్మచర్యముతోను, శ్రద్ధతోను కూడినవాడై, మహిమను అనుభవించును.

మం. శ్లో॥ అథ యది ద్విమాత్రేణ మనసి సంపద్యతే సోఽన్తరిక్షం యజుర్భి రున్నీయతే
స సోమలోకమ్, స సోమలోకే విభూతిమనుభూయ పునరావర్తతే॥ 4 [56]

తా:- ఆ పిమ్మట అకార ఉకారములనెడు రెండుమాత్రలుగల ఓంకారముచే, తత్స్వరూపమును ధ్యానించినచో మనస్సునందు ఏకాగ్రతచే ఆత్మభావమును పొందును. అతడు యజుస్సులచేత, అంతరిక్షము ఆధారముగాగల చంద్ర లోకమును చేరును. అతడు చంద్రలోకమునందు ఐశ్వర్యమును అనుభవించి, తిరిగి ఈ భూలోకమునకు వచ్చును.

మం. శ్లో॥ యః పునరేతం త్రిమాత్రేణోమిత్యేతేనైవాక్షరేణ పరం పురుష మభిధ్యాయీత స తేజసి సూర్యే సంపన్నః, యథా పాదోదరస్త్వచా వినిర్ముచ్యతే ఏవం హ వై స పాప్మనా వినిర్ముక్తః స సామభిరున్నీయతే, బ్రహ్మలోకం స ఏతస్మాజ్జీవఘనాత్ పరాత్పరం పురిశయం పురుషమీక్షతే, తదేతౌ శ్లోకౌ భవతః॥ 5 [57]

తా:- ఎవడు ఈ త్రిమాత్రాత్మకమగు ఓం అను అక్షరముతో సూక్ష్మాతి సూక్ష్మమగు పరబ్రహ్మను ఉపాసించునో (ధ్యానించునో) అతడు తేజోపూర్ణమగు మూర్ధములోని ప్రాణమునందు (సూర్యునియందు) విశేషశక్తితో సంపన్నుడగును. సర్పము కుబుసమునుండి బైటికి వచ్చినరీతిగా, నిశ్చయముగా అతడు పాపముచే విడువబడినవాడై, సామలతో (ప్రాణములతో) సత్యలోకమను ప్రసిద్ధిగల హిరణ్యగర్భుని లోకమును పొందింపబడును. ఆ విద్వాంసుడు, ఈ స్థావరజంగమములకంటె పరుడైనవాడును, ఆ హిరణ్యగర్భ బ్రహ్మకంటె పరుడును, సర్వ శరీరములయందు ఉన్నవాడును అగు పరమేశ్వరుని చూచును. ఈ విషయము పీ క్రింది రెండు మంత్రములు స్పష్టము చేయుచున్నవి.

మం. శ్లో॥ తిస్రో మాత్రా మృత్యుమత్యః ప్రయుక్తా అన్యోన్యసక్తా
అనవిప్రయుక్తాః। క్రియాసు బాహ్యాభ్యన్తర మధ్యమాసు
సమ్యక్ప్రయుక్తాసు న కమ్పతేజ్ఞః॥ 6 [58]

తా:- పరస్పర సంబంధముగలవై (ఆత్మధ్యానమున) పరస్పరము విడువకయుండునవై, వినాశముగలవై (ధ్యానములో నుపయోగించు) ఓంకారముయొక్క మూడు మాత్రలు బాహ్యాంభ్యంతర మధ్యమ క్రియలలో బాగుగ ప్రయోగింపబడినపుడు జీవుడు (సుఖదుఃఖములకు) చలించడు.

మం. శ్లో॥ ఋగ్భిరేతం యజుర్భిరన్తరిక్షం ససామభిర్య త్తత్కవయో వేద
యన్తే, తమోంకారేణైవాయతనేనాన్వేతి విద్వాన్యత్తచ్ఛాన్త
మజరమమృతమభయం పరం చేతి॥ 7 [59]

తా:- ఋక్కులచేత ఈ మనుష్యలోకమును, యజుస్సులచేత చంద్రలోకమును, సామవేదముతో మేధావులు, దేనిని తెలుసుకొనుచున్నారో, దానిని ఆలోకత్రయమును, ఓంకారస్వరూపమను ఆలంబనముచే, విద్వాంసుడు పొందుచున్నాడు. ఏది శాంతమైనదియు, అజరమైనదియు, అమృతమైనదియు భయములేనిదియు అయిన పరబ్రహ్మ స్వరూపము కలదో, దానిని స్వస్వరూపముగా ననుభవించుచున్నాడు. ఓంకారమే ఆ పరబ్రహ్మము. పరబ్రహ్మను శాంతము అజరము, అమృతము, అభయము, పరము అని ఇక్కడ అభివర్ణింపబడినది. వాక్యాంతమునందున్న ఇతి పదము ప్రశ్న యొక్క సమాప్తిని తెలియజేయుచున్నది,

షష్ఠః ప్రశ్నః

మం. శ్లో॥ అథ హైనం సుకేశా భారద్వాజః పప్రచ్ఛ, భగవన్ హిరణ్యనాభః కౌసల్యో రాజపుత్రో మాముపేత్యైతం ప్రశ్నమపృచ్ఛత, షోడశకలం భారద్వాజ పురుషం వేత్థ, తమహం కుమారమబ్రువం నాహమిమం వేద, యద్యహమిమమ వేదిషం కథంతే నావక్ష్యమితి, సమూలో వా ఏష పరిశుష్యతి యోఽనృతమభివదతి తస్మాన్నార్హామ్యనృతం వక్తుమ్, స తూష్ణీం రథమారుహ్య ప్రవవ్రాజ, తం త్వా పృచ్ఛామి క్వాసౌ పురుష ఇతి॥ 1 [60]

తా:- అటు పిమ్మట భరద్వాజ గోత్రుడు సుకేశుడు. పిప్పలాదుని ప్రశ్నించెను. పూజ్యుడా! హిరణ్యనాభుడను పేరుగల కోసలరాజ పుత్రుడు నన్ను సమీపించి ఈ ప్రశ్నను అడిగెను. "ఓ భారద్వాజా, పదహారు కళలు గల పురుషునెరుంగుదువా?" అని. ఆ రాజకుమారునితో, నీ వడిగిన పురుషుని నేను ఎరుగను అని చెప్పితిని. "ఈ షోడశకళలు గల పురుషుని ఎరిగియున్నట్లయితే, నీకు ఎందుకు చెప్పకుందును? ఎవడు అసత్యమును వచించునో, అతడు సమూలముగా (నశించును) ఎండిపోవును. అందువలన అసత్యమును పలుకుటకు శక్తుడను కాను" అని పలికితిని. ఆ రాజకుమారుడు మౌనముగా రథమును ఎక్కి వెళ్ళిపోయెను. ఆ షోడశకళాత్మక పురుషుని గురించి మిమ్ములను అడుగుచున్నాను. ఆ పురుషుడెక్కడ ఉన్నాడు?

మం. శ్లో॥ తస్మై స హోవాచ; ఇహైవాన్తః శరీరే సోమ్య స పురుషో
యస్మిన్నేతాః షోడశ కలాః ప్రభవన్తీతి॥ 2 [61]

తా:- ఓ సుకేశా! ఎవనియందు (ముందు చెప్పబోవు) షోడశకళలు సంభవించుచున్నవో, ఆ పురుషుడు ఇక్కడ నీ దేహమునందే నివసించుచున్నాడు. ఈ విషయము పిప్పలాదుడు భరద్వాజుడగు సుకేశునకు స్పష్టముగా చెప్పెను.

మం. శ్లో॥ స ఈక్షాఞ్చక్రే; కస్మిన్నహముత్క్రాన్త ఉత్క్రాన్తో
భవిష్యామి, కస్మిన్వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామీతి॥ 3 [62]

తా:- ఆ పురుషుడు (జీవాత్మ) ఈ రీతిగా ఆలోచించెను. ఈ దేహమునుండి ఏది లేచిపోయిన దగుచుండగా నేనుగూడ లేచిపోవుదును? ఏశక్తి దేహములో ఉన్నపుడు, నేను నిలచి ఉందును? ఆశక్తియేది? అని ఆలోచించుచుండెను.

మం. శ్లో॥ స ప్రాణమసృజత ప్రాణాచ్ఛ్రద్ధాం ఖం వాయుర్జ్యోతిరాపః
పృథివీన్ద్రియం, మనః అన్నమన్నాద్వీర్యం తపో మన్త్రాః
కర్మలోకా లోకేషు చ నామ చ॥ 4 [63]

తా:- ఆ పరబ్రహ్మము ప్రాణమును సృష్టిచేసెను. (అంతరాత్మను) సృజించెను. ప్రాణమునుండి, శ్రద్ధను (ఆ శ్రద్ధనుండి)ఆకాశము, వాయువు. తేజస్సు, జలము, భూమి, జ్ఞానేంద్రియకర్మేంద్రియదశకము, మనస్సు,అన్నము (అన్నమునుండి) బలము, తపస్సు, మంత్రములు, కర్మయు, లోకములు. లోకములయందు, పేర్లు-వీని నన్నింటిని సృష్టిచేసెను.

మం. శ్లో॥ స యథేమా నద్యః స్యన్దమానాః సముద్రాయణాః సముద్రం ప్రాప్యాస్తం గచ్ఛన్తి భిద్యేతే తాసాం నామరూపే సముద్ర ఇత్యేవం ప్రోచ్యతే ఏవమే వాస్య పరిద్రష్టురిమాః షోడశ కలాః పురుషాయణాః పురుషం ప్రాప్యాస్తం గచ్ఛన్తి, భిద్యేతే తాసాం నామరూపే పురుష ఇత్యేవం ప్రోచ్యతే స ఏషోఽ కలోఽమృతో భవతి తదేష శ్లోకః॥ 5 [64]

తా:- ఏ రీతిగా సముద్రమే తమ గమ్యముగా ప్రవహించునదులు సముద్రమునుపొంది, లీనమైపోవుచున్నవో, ఆ నదులయొక్క నామరూపములు ఏ రీతిగా నశించిపోవుచున్నవో, సముద్రము మాత్రమే మిగులుచున్నదో, అదే రీతిగా అంతటను చూచుచున్న, రూపవంతుడైన ఈ పురుషునియొక్క షోడశకళలు, ఈ పురుషునేచేరి కనబడకుండపోవును. ఈ కళలయొక్క నామరూపములు నశించిపోవును. పరమాత్మ అని మాత్రమే చెప్పబడును. ఈ జీవుడట్టి పరమేశ్వరుని తెలిసికొనినవాడై కళలరూపదేహమునుండి విముక్తుడై అమరుడగును. ఈ విషయమునే రాబోవు మంత్రము చెప్పుచున్నది.

మం. శ్లో॥ అరా ఇవ రథనాభౌ కలా యస్మిన్ ప్రతిష్ఠితాః। తం వేద్యం పురుషం
వేద యథా మా వో మృత్యుః పరివ్యథా ఇతి॥ 6 [65]

తా:- రథచక్రమందలి ఆకులువలె సమస్తకళలు ఏ పురుషునియందు ప్రతిష్ఠను పొందుచున్నవో, తెలియదగిన (ఆత్మను) ఆ పురుషుని తెలుసుకొనవలెను. మిమ్ములను మృత్యువు బాధింపకయుండును.

మం. శ్లో॥ తాన్హోవాచైతావదేవాహమేతత్పరం బ్రహ్మ వేద నాతః పరమస్తీతి॥ 7 [66]

తా:- పిప్పలాదుడు, సుకేశాది శిష్యుల నుద్దేశించి యిట్లు పలికెను. నేను ఈ పరబ్రహ్మను గూర్చి ఎరుగుదును. ఇంతకుమించి సూక్ష్మవస్తువు మరియొకటి యెక్కడనులేదు, అని పలికెను.

మం. శ్లో॥ తే తమర్చయన్తస్త్వం హి నః పితా యోఽస్మాకమవిద్యాయాః పరం
పారం తారయసీతి, నమః పరమఋషిభ్యో నమః పరమఋషిభ్యః॥ 8 [67]

— ప్రశ్నోపనిషత్సమాప్తా —

తా:- సుకేశాది ఆ శిష్యులు ఆ పిప్పలాదమహర్షిని పూజించి, నీవే మాకు తండ్రివి రక్షకుడవు అనిపలికిరి. బ్రహ్మవిద్యాసంప్రదాయకర్తలగు పరమఋషులకు నమస్కారము, బ్రహ్మవిద్యా సంప్రదాయకర్తలగు పరమ ఋషులకు నమస్కారము, అని ప్రార్థన చేసిరి. (ప్రశ్నోపనిషత్తు సమాప్తము) (అథర్వ వేదీయ శాంతిపాఠము పేజీ 14 చూడుము) ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారములతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. — గట్టి సత్యనారాయణ గుప్త.)

ముండకోపనిషత్ - 5

(అథర్వవేదాంతర్గతము) (అథర్వవేదశాంతిపాఠము/మంత్రము పేజీ 14 చూడుము)

ప్రథమముణ్డకే - ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓం బ్రహ్మా దేవానాం ప్రథమః సంబభూవ విశ్వస్య కర్తాభువనస్య గోప్తా,
స బ్రహ్మవిద్యాం సర్వ విద్యాప్రతిష్ఠామ్ అథర్వాయ జ్యేష్ఠపుత్రాయ ప్రాహ॥ 1

తా:- సృష్టికర్తయగు బ్రహ్మ, దేవతలలో (శ్రేష్ఠుడుగా) మొదటివాడుగా ఆవిర్భవించెను. ఆ బ్రహ్మ ప్రపంచమునకు కర్త. ప్రపంచమును రక్షించువాడు. ఆ బ్రహ్మ సకల విద్యలకును మూలాధారమైన బ్రహ్మవిద్యను, జ్యేష్ఠపుత్రుడైన అథర్వునకు ఉపదేశించెను.

మం. శ్లో॥ అథర్వణే యాం ప్రవదేత బ్రహ్మాఽథర్వా తాం పురోవాచాఙ్గిరే బ్రహ్మవిద్యామ్।
స భారద్వాజాయ సత్యవాహాయ ప్రాహ భారద్వాజోఽఙ్గిరసే పరావరామ్॥ 2

తా:— ఆ బ్రహ్మ ఏ బ్రహ్మవిద్యను, అథర్వుణికి బోధించెనో, ఆ బ్రహ్మవిద్యను, అథర్వుడుముందుగా అంగిరునికి బోధించెను. ఆ అంగిరుడు, భరద్వాజ గోత్రీయుడగు సత్యవహునకు బోధించెను. ఆ సత్యవహుడు పైపైవారి నుండి వరుసగా వచ్చుచున్న పరములును అవరములును అగు సమస్త విద్యలకును సంబంధించిన ఈ బ్రహ్మవిద్యను, అంగిరసునకు ఉపదేశించెను. (బ్రహ్మ - అథర్వుడు - అంగిరుడు - సత్యవహుడు — అంగిరసుడు—యివి పరంపర.)

మం. శ్లో॥ శౌనకో హ వై మహాశాలో ఽఙ్గిరసం విధివదుపసన్నః
పప్రచ్ఛ। కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి॥ 3

తా:- గృహస్థుడగు శౌనకుడు అంగిరసుని శాస్త్రప్రకారము సమీపించి పూజించి ప్రశ్నించెను."హేభగవన్! దేనిని తెలుసుకున్నచో అన్నింటినీ తెలుసుకొనినట్లు అగును ? అది యేది ?"—అని అడిగెను.

మం. శ్లో॥ తస్మై స హోవాచ, ద్వే విద్యే వేదితవ్యే ఇతి హ స్మ యద్బ్రహ్మ
విదో వదన్తి పరాచైవాపరా చ॥ 4

తా:- ఆ శౌనకునకు అంగిరసుడు ఇట్లు చెప్పెను:- పరవిద్య అపరవిద్య అను రెండు విద్యలు తెలియదగినవి అని బ్రహ్మజ్ఞానులు పలుకుచున్నారు.

మం. శ్లో॥ తత్రాఽపరా ఋగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వ
వేదః శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛన్దో జ్యోతిష
మితి, అథ పరా యయా తదక్షర మధిగమ్యతే॥ 5

తా:- ఆ విద్యలలో ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, శిక్ష, కల్పము, వ్యాకరణము, నిరుక్తము, ఛందస్సు, జ్యోతిషము-ఇవి యన్ని యుకలిసి అపరవిద్య. ఏ విద్యచే, అక్షరు డను పరమాత్మ యొక్క స్వరూపము ప్రాప్తించునో, అది (పరవిద్య) బ్రహ్మవిద్య.

మం. శ్లో॥ యత్తదద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షుః శ్రోత్రం
తదపాణిపాదమ్, నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం
యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః॥ 6

తా:- ఈ పరబ్రహ్మతత్త్వము, దర్శించుటకుగాని, గ్రహించుటకుగాని వీలుకానిది. సంబంధములేనిది. రంగులు రూపములుగాని, నేత్రములు శ్రోత్రములుగాని, హస్తములు పాదములుగాని లేనిది. నిత్యమైనది. సర్వవ్యాపకమైనది. సర్వగతము, అత్యంత సూక్ష్మము, అవ్యయము, సమస్త భూతములయొక్క ఉత్పత్తి స్థానమైయున్నది. తెలిసిన బ్రహ్మజ్ఞానులు సర్వత్రా ఈ యాత్మనే దర్శించుచుందురు.

మం. శ్లో॥ యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ యథా పృథివ్యామోషధయః సంభవన్తి।
యథా సతః పురుషాత్కేశలోమాని తథా క్షరాత్సమ్భవతీహ విశ్వమ్॥ 7

తా:- సాలెపురుగు, ఏ రీతిగా (దారములను) సృష్టించుచున్నదో, తిరిగి లోపలకు ఏ రీతిగా తీసికొనుచున్నదో, ఆ రీతిగా భూమియందు ఓషధులు పుట్టుచున్నవి. అదే విధముగా, పురుషులకు కేశములు రోమములుపుట్టుచున్నవి. అదే రీతిగా అక్షర బ్రహ్మమునుండి యీ సర్వ జగత్తు పుట్టుచున్నది. (కేశములు = తలపైనుండునవి. రోమములు = దేహముపై నుండునవి.)

మం. శ్లో॥ తపసా చీయతే బ్రహ్మ తతోఽన్నమభిజాయతే,
అన్నాత్ప్రాణో మనః సత్యం లోకాః కర్మసు చామృతమ్॥ 8

తా:- ఓ శౌనకా! అక్షర బ్రహ్మము జ్ఞాన తపస్సుతో అభివృద్ధి యగుచున్నది. ఆ బ్రహ్మమునుండి, అవ్యాకృతము పుట్టుచున్నది. అవ్యాకృతము (అన్నము)నుండి హిరణ్యగర్భుడు (ప్రాణము), మనస్సు, ఆకాశాది పంచ భూతములు, సప్త లోకములు, కర్మలు, కర్మ ఫలములు-పుట్టుచున్నవి.

మం. శ్లో॥ యస్సర్వజ్ఞః సర్వవిద్యస్య జ్ఞానమయం తపః,
తస్మాదేతద్బ్రహ్మ నామ రూపమన్నం చ జాయతే॥ 9

తా:— స్వీయసంకల్పమే జ్ఞాన స్వరూపమైనది కావున, ఎవడు సమస్త జగత్తుయొక్క ప్రవర్తనను తెలిసికొనుచు, ప్రతిచోట ప్రతి క్షణము జరుగుచున్న ప్రతి విషయమును గ్రహించుచున్నాడో, అట్టి పరమాత్మనుండి,యీ సృష్టికర్తయగు బ్రహ్మయు, ఈ నామరూపాత్మకమగు సమస్త విశ్వము, అన్నాది ఆహారములు మున్నగునవన్నియు నుద్భవించినవి. (సామాన్య వృత్తితో, సర్వజ్ఞుడు. విశేషజ్ఞానముతో సర్వవేత్త. అట్టివానికి జ్ఞానమే తపస్సు. ఆ కారణమువలన జగత్తు వేదము మున్నగునవి ఉద్భవించెను.)

ప్రథమ ముణ్డకే – ద్వితీయః ఖణ్డః

మం. శ్లో॥ ఓం తదేతత్సత్యం, మన్త్రేషు కర్మాణి కవయో యాన్యపశ్యం స్తాని
త్రేతాయాం బహుధా సన్తతాని, తాన్యాచరథ నియతం సత్యకామా
ఏష వః పన్థాః సుకృతస్య లోకే॥ 1 [10]

తా:— మహా విద్వాంసులగు వసిష్ఠాదులు, ఋగ్వేదాది మంత్రములయందు, ఏ యజ్ఞకర్మలను దర్శించిరో, అవి అన్నియు సత్యములు. ఆ కర్మలు ఋగ్వేదమునకు సంబంధించిన హౌత్రము, యజుర్వేదమునకు సంబంధించిన అధ్వర్యవము, సామవేదమునకు సంబంధించిన ఔద్గాత్రము అను మూడింటి కలయికచే ఏర్పడినవి. త్రేతాయుగమునందు అనేక రీతులుగా ప్రఖ్యాతిచెందినవి. సత్యకర్మ ఫలమునందు కోరికగల మీరు తప్పక ఆ కర్మలను, ఆచరించండి. ఇది మీకు సత్కర్మయొక్క ఫలము విషయములో ఉత్తమ మార్గము.

మం. శ్లో॥ యదా లేలాయతే హ్యర్చి స్సమిద్ధే హవ్యవాహనే,
త దాజ్యభాగా వన్తరేణాహుతీః ప్రతి పాదయేచ్ఛ్రద్ధయా హుతమ్ 2 [11]

తా:- సమిధలతో జ్వలింపజేయబడిన అగ్నియందు ఎప్పుడు మంటలు ప్రజ్వలించునో అప్పుడు, ఆజ్యభాగముల మధ్యలో ఆహుతులను హోమముచేయవలెను. ఇట్లు చేయుట శ్రద్ధతో హోమముచేయుట అని అందురు.

మం. శ్లో॥ యస్యాగ్నిహోత్రమదర్శ మపౌర్ణమాస మచాతుర్మాస్య మనాగ్రయణ
మతిథివర్జితం చ, అహుతమవైశ్వదేవమవిధినా హుత
మాసప్తమాం స్తస్య లోకాన్ హినస్తి॥ 3 [12]

తా:— ఓ శౌనకా! ఎవనియొక్క అగ్నిహోత్రము దర్శేష్టి లేనిదో, పౌర్ణమాసమను కర్మలేనిదో, చాతుర్మాస్యము లేనిదో, ఆగ్రయణమను కర్మ లేనిదో, అతిథులు లేనిదో, యథాసమయమున హోమము లేనిదో, వైశ్వదేవము లేనిదో, శాస్త్రవిరుద్ధముగ చేయబడినదో, ఆ యజ్ఞము, వానియొక్క (భూరాది సప్తలోకములను) ఏడు తరములవారిని బాధించుచున్నది.

మం. శ్లో॥ కాళీ కారాళీ చ మనోజవా చ, సులోహితా యా చ సుధూమ్రవర్ణా,
స్ఫులిఙ్గినీ విశ్వరుచీ చ దేవీ లేలాయమానా ఇతి సప్త జిహ్వాః॥ 4 [13]

తా:- కాళి, కరాళి, మనోజవ, సులోహిత, సుధూమ్రవర్ణ, స్ఫులింగిని, కాంతివంతమగు విశ్వరుచి అని అగ్నికి హవిరాహుతులను స్వీకరించే సప్త జిహ్వాలున్నవి.

మం. శ్లో॥ ఏతేషు యశ్చరతే భ్రాజమానేషు యథాకాలం చా హుతయో హ్యాదదాయన్,
తం నయన్త్యేతాః సూర్యస్య రశ్మయో యత్ర దేవానాం పతి రేకోఽధివాసః॥ 5 [14]

తా:- ఏ హోత (యజమాని) ప్రకాశించుచున్న యిట్టి అగ్ని జ్వాలలో సకాలములో హోమము చేయునో ఆ యజమానుని ఈ ఆహుతులు గ్రహించినవై, సూర్యరశ్మి రూపములతో స్వర్గమునందు, దేవేంద్రుడు నివసించు స్థానమును చేర్చును.

మం. శ్లో॥ ఏహ్యేహీతి తమాహుతయః సువర్చసః సూర్యస్య రశ్మిభిర్యజమానం వహన్తి,
ప్రియాం వాచమభివదన్త్యోఽర్చయన్త్య ఏష వః పుణ్యః సుకృతో బ్రహ్మలోకః॥ 6 [15]

తా:- "ఇవియే నీ పుణ్యకర్మవలన ప్రాప్తమైన బ్రహ్మలోకముయి"—అని ఆ యజమానుని స్తోత్రములు చేసి యీ ఆహుతులు "ఇటురండి" "ఇటురండి"అని ఆతనిని సూర్యరశ్మి ద్వారా ఆ లోకములకు తీసికొనిపోవుచున్నవి.

మం. శ్లో॥ ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపా అష్టాదశోక్త మవరం యేషు కర్మ।
ఏతచ్ఛ్రేయో యేఽభినన్దన్తి మూఢా జరామృత్యుంతే పునరేవాపియన్తి॥ 7 [16]

తా:- అష్టాదశములైన అత్యల్పకర్మలు దేనిని భరించుచున్నవో, అట్టి యజ్ఞరూపమైన యీ నావ, దృఢమైనదికాదు. కావున నమ్మదగినదికాదు. ఏలనన మూఢులు దీనినే తమ పరమాధారముగా నమ్మి, మరల నీ జననమరణ రూప సంసారసాగరములో పడిపోవుచున్నారు.

మం. శ్లో॥ అవిద్యాయా మన్తరే వర్తమానాః స్వయం ధీరాః పణ్డితంమన్యమానాః।
జఙ్ఘన్యమానాః పరియన్తి మూఢా అన్ధేనైవ నీయమానా యథాన్ధాః॥ 8 [17]

తా:- అవిద్యా మధ్యలో మునిగినవారై పండితమ్మన్యులగు వారు పిక్కిలిగా హతులై సంసారాటవిలో పరిభ్రమించుచున్నారు. అదెట్లున్నదనగా గ్రుడ్డివారిని వెంబడించు గ్రుడ్డివారివలె నున్నది.

మం. శ్లో॥ అవిద్యాయాం బహుధా వర్తమానాః వయం కృతార్థా ఇత్యభిమన్యన్తి బాలాః।
యత్కర్మిణో నప్రవేదయన్తి రాగాత్ తేనాఽతురాః క్షీణలోకాశ్చ్యవన్తే॥ 9 [18]

తా:- ఈ పండితమ్మన్యులు ఇట్లు అవిద్యయందు మునిగినవారై తాము కృతార్థులమైతిమని బాలురవలె భావించుచున్నారు. కాని మోహరాగములతో కూడియున్న వారగుటచే వారా పరమజ్ఞానమును పొందకుండుటయేకాక, తన పుణ్యకర్మ ఫలభోగములు క్షీణించగా మరల అధోగతిని పొందుచున్నారు.

మం. శ్లో॥ ఇష్టాపూర్తం మన్యమానా వరిష్ఠం నాన్యచ్ఛ్రేయో వేదయన్తే ప్రమూఢాః,
నాకస్య పృష్ఠేతే సుకృతేఽనుభూత్వా ఇమం లోకం హీనతరంవా విశన్తి॥ 10 [19]

తా:- సంసారాసక్తిగల మూఢులు యాగాది శ్రౌత కర్మలను (ఇష్ట), వాపీకూపతటాకాది స్మార్తకర్మలను (పూర్త), అన్నింటికంటె ఉత్తమ కర్మలుగా భావించుచు, ఆత్మజ్ఞానమనెడు ఉత్తమ శ్రేయస్సాధనమును తెలియలేక యున్నారు. అట్టి వారు భోగస్థానమైన స్వర్గమునందు, కర్మఫలమును అనుభవించి, ఈలోకములో మనుష్యజన్మనుగాని ఇంతకంటె నీచమైన జన్మమునుగాని, పొందుచున్నారు.

మం. శ్లో॥ తపః శ్రద్ధే యే హ్యుపవసన్త్యరణ్యే శాన్తా విద్వాంసో భైక్షచర్యాం చరన్తః,
సూర్యద్వారేణ తే విరజాః ప్రయాన్తి యత్రామృతస్స పురుషోహ్యవ్యయాత్మా॥ 11 [20]

తా:- ఏ విద్వాంసులు భిక్షాటనమును చేయుచున్నవారై తపస్సంపన్నులై అరణ్యమునందు నివసింతురో, అట్టి వానప్రస్థులును, సన్న్యాసులును, శాంతచిత్తులును (జ్ఞానప్రధానులైన గృహస్థులుగూడ) పుణ్యపాపవిముక్తులై సూర్యునిద్వారా (ఉత్తరాయణమార్గముద్వారా, అమృతుడును, అవ్యయుడునునగు హిరణ్యగర్భుడు నివసించు లోకమునకు వెళ్ళుచున్నారు.

మం. శ్లో॥ పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేన ।
తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్॥ 12 [21]

తా:- బ్రహ్మజ్ఞాని కర్మచే ప్రాప్తించు లోకములయొక్క తారతమ్యమును పరీక్షించి తెలిసికొని, మోక్షము కర్మచేత లభించదని గ్రహించి, వైరాగ్యమునుపొంది, బ్రహ్మము నెఱుగుటకై, సమిధలు హస్తమందుగలవాడై, శ్రోత్రియుండును, బ్రహ్మనిష్ఠుడును అగు గురువును ఆశ్రయింపవలయును.

మం. శ్లో॥ తస్మై స విద్వానుపసన్నాయ సమ్యక్ ప్రశాన్తచిత్తాయ శమాన్వితాయ,
యేనాఽక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యామ్॥ 13 [22]

తా:- ఈ ప్రకారముగ గురువును చేరినట్టి శాంత, శమదమాది సద్గుణములు కల శిష్యునకు ఆ గురువు అక్షరమును, సత్యమును అగు పరమాత్మను తెలిసికొనుటకు సాధనమగు బ్రహ్మవిద్యను ఉపదేశింపవలయును. (ప్రథమ ముండకము సమాప్తము)—(అంగీరసుడు శౌనకమునితో ఈ రీతిగా బోధించెను.)

ద్వితీయముణ్డకే - ప్రథమః ఖణ్డః

మం. శ్లో॥ ఓం తదేతత్సత్యం-యథా సుదీప్తాత్ పావకాద్విస్ఫులిఙ్గాఃసహస్రశః ప్రభవన్తే సరూపాః,
తథాఽక్షరాద్వివిధాః సోమ్య భావాః ప్రజాయన్తే తత్రచైవాపి యన్తి॥ 1 [23]

తా:- ఓ శౌనకా! ఈ పరవిద్యను సంబంధించినదే పరమార్థసత్యము. ప్రకాశించి ప్రజ్వలించుచున్న అగ్ని నుండి, ఆ అగ్నితో సమాన రూపముగల నిప్పురవ్వలు వేలకొలది ఎట్లు పుట్టుచున్ననో అదే రీతిగా అక్షరమునుండి, అనేక విధములైన జీవులు జన్మించుచున్నారు. ఆ అక్షర పరబ్రహ్మమునందే లీనమగుచున్నారు.

మం. శ్లో॥ దివ్యో హ్యమూర్తః పురుషః స బాహ్యాభ్యన్తరో హ్యజః,
అప్రాణో హ్యమనాః శుభ్రో హ్యక్షరాత్పరతః పరః॥ 2 [24]

తా:- శౌనకా! ఆ అక్షర పరబ్రహ్మము జన్మలేనిదై, బాహ్యాభ్యంతరములలో నిండినదై, సమస్తరూప రహితమై, పరిపూర్ణమై ప్రకాశించుచున్నది. అందువలననే ప్రాణములేనిదై, మనస్సులేనిదై, అవ్యాకృతాది సర్వ వికారములకంటె భిన్నమై, నామరూపములకంటె విలక్షణమై, ఉపాధిలేనిదై పరిపూర్ణముగా ప్రకాశించుచున్నది

మం. శ్లో॥ ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేన్ద్రియాణి చ,
ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ॥ 3 [25]

తా:- మాయోపాధితోకూడిన ఈ పురుషుని నుండి ప్రాణములు, మనస్సు, అన్ని ఇంద్రియములు' ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి-ఇవన్నియు జన్మించున్నవి.

మం. శ్లో॥ అగ్నిర్మూర్ధా చక్షుషీ చన్ద్రసూర్యౌ దిశః శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః,
వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీ హ్యేష సర్వభూతాన్తరాత్మా॥ 4 [26]

తా:- ఆ విరాట్పురుషునకు ఆకాశమే శిరస్సు, సూర్యచంద్రులు నేత్రములు, దిక్కులు శ్రోత్రములు, వాగ్వివరములు వేదములు. వాయువే ప్రాణము. ఈ విశ్వమే మనస్సు ఆ పురుషుని పాదములనుండి భూమి పుట్టెను. అతడే సర్వభూతాంతరాత్మగా వెలుగుచున్నాడు.

మం. శ్లో॥ తస్మాదగ్నిః సమిధో యస్య సూర్యః సోమాత్పర్జన్య ఓషధయః పృథివ్యామ్,
పుమాన్ రేతః సించతి యోషితాయాం బహ్వీః ప్రజాః పురుషాత్సంప్రసూతాః॥ 5 [27]

తా:- ఆ పరబ్రహ్మమునుండి ఆకాశము (ప్రథమాగ్ని),ఆ యగ్ని నుండిదానికి సమిథ అయిన సూర్యుడు పుట్టెను. చంద్రునినుండి పర్జన్యుడు (ద్వితీయాగ్ని), ఆ పర్జన్యునినుండి ఓషధులు (తృతీయాగ్ని) ఉద్భవించెను. ఓషధులనుండి మనుష్యులు (చతుర్థాగ్ని) జన్మించెను. ఆ మానవుడు తన బీజమును (పంచమాగ్ని) స్త్రీయందుంచుచున్నాడు. ఈ రీతిగా సమస్త ప్రజలును ఆ పరమ పురుషునినుండి జన్మించియుండిరి.

మం. శ్లో॥ తస్మాదృచః సామ యజూంషి దీక్షా యజ్ఞాశ్చ సర్వే క్రతవో దక్షిణాశ్చ,
సంవత్సరశ్చ యజమానశ్చ లోకాః సోమోయత్ర పవతేయత్ర సూర్యః॥ 6 [28]

తా:- ఆ పురుషునినుండి, ఋక్కులు, సామములు, యజుస్సులు. దీక్ష,సమస్తమైన యజ్ఞములు. క్రతువులు, దక్షిణలు, సంవత్సరము, యజమాని - జన్మించియున్నారు. ఎచట చంద్రుడు పవిత్రము చేయుచున్నాడో, ఎచట సూర్యుడు పవిత్రము చేయుచున్నాడో అట్టి లోకములను పుట్టుచున్నవి.

మం. శ్లో॥ తస్మాచ్చ దేవా బహుధా సంప్రసూతాః సాధ్యా మనుష్యాః పశవో వయాంసి,
ప్రాణాపానౌ వ్రీహియవౌ తపశ్చ శ్రద్ధా సత్యం బ్రహ్మచర్యం విధిశ్చ॥ 7 [29]

తా:- ఆ పరబ్రహ్మము నుండియే, వివిధ దేవతలు, వస్వాదిగణములతో జన్మించిరి. సాధ్యులను దేవతలు, మనుష్యులు, పశువులు, పక్షులు, ప్రాణాపానములు, వ్రీహులు, యవలు, తపస్సు, శ్రద్ధ, సత్యము, బ్రహ్మచర్యము, కర్మవిధానములు - అన్నియు పుట్టినవి.

మం. శ్లో॥ సప్తప్రాణాః ప్రభవన్తి తస్మాత్ సప్తార్చిషః సమిధః సప్తహోమాః,
సప్త ఇమే లోకా యేషు చరన్తి ప్రాణా గుహాశయా నిహితాః సప్త సప్త॥ 8 [30]

తా:- ఆ పరబ్రహ్మమునుండి సప్త ప్రాణములు, సప్త జ్వాలలు, సప్త సమిధలు, సప్త హోమములు, తమ హృదయ గుహలలో సంచరించుచున్న ప్రాణములుగల యీ జీవులు నివాసముచేయు సప్త జగత్తులను పుట్టినవి.

మం. శ్లో॥ అతః సముద్రా గిరయశ్చ సర్వేఽస్మాత్ స్యన్దన్తే సిన్ధవః సర్వరూపాః।
అతశ్చ సర్వా ఓషధయో రసశ్చ యేనైష భూతైస్తిష్ఠతే హ్యన్తరాత్మా॥ 9 [31]

తా:- ఈ పరమ పురుషునినుండి సర్వ సముద్రములు, సమస్తమైన పర్వతములును పుట్టుచున్నవి. అనేక రూపములుగల నదులు ఈ పురుషునినుండి ప్రవహించుచున్నవి. సమస్తమైన ఓషధులును, రసము, ఈ పురుషునినుండి జనించుచున్నవి. పంచమహాభూతములతో (అన్తరాత్మ) లింగదేహముగూడ పుట్టుచున్నది.

మం. శ్లో॥ పురుష ఏ వేదం విశ్వం కర్మ తపో బ్రహ్మ పరామృతమ్। ఏతద్యోవేద
నిహితం గుహాయాం సోఽవిద్యాగ్రన్థిం వికిరతీహ సోమ్య॥ 10 [32]

తా:- ఓ సౌమ్యా! ఈ విశ్వము,తపస్సు, కర్మ, అన్నియు ఆ పరమపురుషుడే. అమృతమైన ఆపరమాత్మయే ఈ సమస్తమునగుచున్నది. కావున ఆ పరబ్రహ్మమును హృదయగుహలో నివసించుచున్నవానినిగా ఎవడు తెలిసికొనుచున్నాడో, అతడు ఈ లోకమునందే అవిద్యయనెడు గ్రంథినే ఛేదించగలుగుచున్నాడు. బ్రహ్మస్వరూపియగుచున్నాడు. (పురుషుడు మాయతో జగద్రూపములో ప్రకాశించుచున్నాడు. వస్తుతత్త్వజ్ఞానమున్న వానికి ఈసర్వస్వము పురుషుడుగనే గోచరించును. అవిద్యయొక్క బంధము ఆత్మబోధవలన విడిపోవును.)

ద్వితీయముణ్డకే - ద్వితీయః ఖణ్డః

మం. శ్లో॥ ఓం. ఆవిః సన్నిహితం గుహాచరం నామ మహత్పద మత్రైతత్సమర్పితమ్,
ఏజత్ప్రాణన్నిమిషచ్చ యదేతజ్జానథ సదసద్వరేణ్యం పరంవిజ్ఞానాద్యద్వరిష్ఠంప్రజానామ్॥ 1 [33]

తా:- ప్రకాశముగలదై, అత్యంత సన్నిహితమై, హృదయ గుహలో సంచరించుచున్నదై, మహత్తై, సమస్తమునకు ఆధారమై, సమస్త విశ్వమును తనలో ధరించియున్నదై, ప్రకాశించు నీ బ్రహ్మమే చలనము కలిగి

ప్రాణవాయువును పీల్చి నిమేషములు కలిగియున్నది. ఈ పరబ్రహ్మమును సత్తుగాను, అసత్తుగాను, సకల ప్రజలలో ప్రతిష్ఠమైయున్నదిగాను, పరమైనదిగాను, ప్రాణుల జ్ఞానమునకు అతీతముగా నున్నదానిగాను తెలిసికొనుము.

మం. శ్లో॥ యదర్చి మదయదణుభ్యోఽణు చ యస్మిన్లోకా నిహితా లోకినశ్చ.
తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణస్తదు వాఙ్మనః. తదేతత్సత్యం,
తదమృతం తద్వేద్ధవ్యం సోమ్య విద్ధి॥ 2 [34]

తా:- ఓ శౌనకా! ఏది కాంతికలదో అణువుకంటెను అణువైనదో, దేనియందు పృథివ్యాది లోకములును మనుష్యాదులును, ఉంచబడినారో, అదియే ఈ అక్షర బ్రహ్మము, అదియే ప్రాణము, అదియే వాక్కు: మనస్సు. ఆ ఈ పరబ్రహ్మమే సత్యము, అదియే అమృతము, నాశరహితము - అదియే మనస్సునకు లక్ష్యముగా చేయదగినది. అట్టి పరబ్రహ్మను తెలిసికొనుము.

మం. శ్లో॥ ధనుర్గృహిత్వౌపనిషదం మహాస్త్రం శరం హ్యుపాసానిశితం సన్దధీత,
ఆయమ్యతద్భావగతేన చేతసా లక్ష్యం తదేవాక్షరం సోమ్య విద్ధి॥ 3[35]

తా:- ఓ శౌనకా! ఉపనిషత్సంబంధమైన ధనుస్సును తీసుకొని, ఉపాసనతో తీక్ష్ణము చేయబడిన బాణమును సంధించి, బ్రహ్మ చింతనమను విజ్ఞానముతో బాగుగా లాగి, ఆ అక్షర పరబ్రహ్మమును లక్ష్యముగా చేసికొని (ప్రయోగించవలెను) సాక్షాత్కరించుకొనవలెను.

మం. శ్లో॥ ప్రణవో ధనుః శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే,
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్॥ 4 [36]

తా:- ప్రణవమే ధనస్సు. (మనస్సు) ఆత్మయే బాణము. బ్రహ్మ ఆ ఆత్మకు లక్ష్యముగా చెప్పబడుచున్నది. ప్రమత్తతలేని సాధకునిచేత, బ్రహ్మ పొందదగినది. జ్ఞాని, బాణమువలె లక్ష్యస్వరూపుడై సాధించవలెను.

మం. శ్లో॥ యస్మిన్ ద్యౌః పృథివీ చాన్తరిక్ష మోతం మనః సహ ప్రాణైశ్చ సర్వైః,
తమేవైకం జానథ ఆత్మానమన్యా వాచో విముఞ్చథామృతస్యైష సేతుః॥ 5 [37]

తా:- దేనియందు, ద్యులోకము, భూమి, అంతరిక్షము, సకల ప్రాణాదికరణములతో కూడిన మనస్సు, సమర్పితమై ఉన్నవో, ఆ అక్షర బ్రహ్మమునే, అద్వితీయునిగాను, మీయొక్క ఆత్మనుగాను తెలుసుకొనుడు. ఇతర విద్యలను వదలివేయుడు. ఈ ఆత్మజ్ఞానము మోక్షమునకు వారధియైయున్నది.

మం. శ్లో॥ అరా ఇవ రథనాభౌ సంహతా యత్ర నాడ్యః స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమానః। ఓమిత్యేవం ధ్యాయథ ఆత్మానం స్వస్తి వః పారాయ తమసః పరస్తాత్॥ 6 [38]

తా:- రథముయొక్క నాభి (కుండ) యందు ఆకులు ఉన్నట్లు ఏ హృదయమునందు, నాడులన్నియు చేరియున్నవో అట్టి హృదయములోపల, ఆ పరమాత్మ అనేక విధములుగా జన్మించుచున్నట్లు సంచరించుచున్నది. అట్టి పరబ్రహ్మమును ఓమ్ అని ధ్యానము చేయవలెను. తమస్సుయొక్క అవలి ఒడ్డును చేరుటలో మీకు ఎట్టి ఆటంకములు లేకయుండునుగాక! శుభమగును గాక!

మం. శ్లో॥ యః సర్వజ్ఞః సర్వవిద్యస్యైషమహిమా భువి।
దివ్యే బ్రహ్మపురే హ్యేష వ్యోమన్యాత్మా ప్రతిష్ఠితః॥ 7 [39]

తా:- ఎవడు సర్వజ్ఞుడో, సర్వమును తెలియువాడో ఆ పరమాత్మ మహిమయే యీ భూలోకమునందు కనిపించుచున్నది. పంచభూతములకును భౌతికములకును సంబంధించిన విశ్వ వ్యవహార మంతయు క్రమబద్ధముగా నడచుచున్న దనగా, ఇది ఆత్మయొక్క ప్రభావమే. అట్టి ఈ పరమాత్మ హృదయాకాశములో వెలుగుచున్నది.

మం. శ్లో॥ మనోమయః ప్రాణశరీరనేతా ప్రతిష్ఠితోఽన్నే హృదయం సన్నిధాయ।
తద్విజ్ఞానేన పరిపశ్యన్తి ధీరా ఆనన్దరూపమమృతం యద్విభాతి॥ 8 [40]

తా:- ఈ పరమాత్మ మనోమయము, ప్రాణ దేహములను నడిపించునది. హృదయాకాశములోనుండి, అన్నమయ శరీరమునందు వెలుగుచున్నది. ఆనందరూపమై, అమృతమయమై ప్రకాశించుచున్నది. అట్టి ఆ ఆత్మ తత్త్వమును ధీరులు (పండితులు) విజ్ఞానముతో దర్శించుచున్నారు.

మం. శ్లో॥ భిద్యతే హృదయగ్రన్థి శ్ఛిద్యన్తే సర్వసంశయాః।
క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే॥ 9 [41]

తా:- ఇట్లు పరావరములను వివేచించి చూడగానే యతని హృదయగ్రంథులు ఛేదింపబడుచున్నవి. సమస్త సంశయములు నివారింపబడుచున్నవి. సమస్త కర్మలు క్షయమును పొందుచున్నవి.

మం. శ్లో॥ హిరణ్మయే పరే కోశే విరజం బ్రహ్మ నిష్కలమ్।
తచ్ఛుభ్రం జ్యోతిషాం జ్యోతి స్తద్యదాత్మ విదో విదుః॥ 10 [42]

తా:- నిష్కళంకుడై, విరాజమానుడై, అవిద్యా దోషములులేనివాడై, హిరణ్మయకోశమందున్న పరబ్రహ్మ పరిశుద్ధుడు. సకల జ్యోతులకు జ్యోతి-అని ఆత్మవేత్తలు తెలిసికొని యున్నారు.

మం. శ్లో॥ న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతోభాన్తి కుతోఽయమగ్నిః।
తమేవ భాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి॥ 11 [43]

తా:- ఆత్మస్వరూపుడగు ఆ పరబ్రహ్మమునందు సూర్యుడు ప్రకాశింపడు. అట్లే చంద్రుడు, నక్షత్రములు, మెఱుపు, అగ్ని ప్రకాశింపవు. ఈ సూర్యాదు లన్నియు ఆ పరమాత్మవలననే ప్రకాశించుచున్నవి. ఆ పరమాత్మ ప్రకాశించుచుండ ఈ సమస్త ప్రపంచము ప్రకాశించుచున్నది.

మం. శ్లో॥ బ్రహ్మైవేదమమృతం పురస్తాద్బ్రహ్మ పశ్చాద్బ్రహ్మ దక్షిణతశ్చోత్తరేణ।
అధశ్చోర్ధ్వం చ ప్రసృతం బ్రహ్మైవేదం విశ్వమిదం వరిష్ఠమ్॥ 12 [44]

తా:- ఓ శౌనకా! ఈ దృశ్యమాన జగత్తు అంతయు అమృతమైన ఆ బ్రహ్మయొక్క రూపమే. ముందు, వెనుక, పైన, క్రింద, దక్షిణ దిక్కులో, ఉత్తర దిక్కులో, కుడి ప్రక్కన, ఎడమ ప్రక్కన, అంతటను ఆ బ్రహ్మమే నిండియున్నది. ఈ ప్రపంచమంతయు ఆ పరబ్రహ్మముతోనే నిండియున్నది. (అన్ని దిక్కులయందును ఆ బ్రహ్మము ప్రకాశించుచున్నది. ఈ జగత్తంతయు బ్రహ్మమునందే అణగియున్నది. జలముకంటె అన్యముగా తరంగములులేవు.)
(ద్వితీయ ముండకము సమాప్తము)

తృతీయముణ్డకే - ప్రథమః ఖణ్డః

మం. శ్లో॥ ఓం. ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్నన్నన్యో అభిచాకశీతి॥ 1 [45]

తా:- అన్యోన్య మైత్రిచే బంధింపబడినవై ఒకే చెట్టుమీద రెండు పక్షులు నివసించున్నవి. అందులో నొకటి సంతోషముతో ఫలము ననుభవించుచుండగా రెండవది తినకుండ దానిని చూచుచు నిలుచున్నది.

మం. శ్లో॥ సమానే వృక్షే పురుషో నిమగ్నో ఽనీశయా శోచతి ముహ్యమానః।
జుష్టం యదా పశ్యత్యన్యమీశ మస్య మహిమానమితి వీతశోకః॥ 2 [46]

తా:- ఒకే చెట్టుమీద కూర్చున్నను, జీవుడైన ఒక పక్షి అజ్ఞాన మోహములలో మునిగినదై దుఃఖించు చున్నది. పూజ్యుడైన రెండవ పక్షియగు ఈశ్వరుని, అతని మహిమను ఎప్పుడయితే చూచుచున్నదో, మొదటిపక్షియైన జీవుడు కూడ దుఃఖమునుండి విముక్తుడగుచున్నాడు.

మం. శ్లో॥ యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్।
తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి॥ 3 [47]

తా:- తేజస్స్వరూపుడై సృష్టికర్తకుగూడ కారణభూతుడైన ఆ పరమాత్మను విద్వాంసుడు ఎప్పుడు దర్శించుచున్నాడో, అప్పుడా బ్రహ్మజ్ఞాని పుణ్యపాపబంధములనుండి విముక్తుడై, నిరంజనుడై సర్వోత్తమమైన ఆ సమాన స్థితిని పొందుచున్నాడు.

మం. శ్లో॥ ప్రాణో హ్యేష యః సర్వభూతైర్విభాతి విజానన్విద్వాన్భవతే నాతివాదీ,
ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావా నేష బ్రహ్మవిదాం వరిష్ఠః॥ 4 [48]

తా:- ప్రాణస్వరూపుడగు పరమాత్మ బ్రహ్మాది స్తంబపర్యంతముగల సమస్త ప్రాణులయందు విరాజిల్లుచున్నాడు — ఆ ఆత్మయు, జీవరూపముగనున్న తానును ఏకమేయని తెలిసికొనిన బ్రహ్మజ్ఞాని అతిక్రమించి మాట్లాడడు. ఆత్మయందే క్రీడించును, ఆత్మయందే ఆసక్తి కలిగియుండును. జ్ఞాన, ధ్యాన, వైరాగ్యాది కర్మలు కలవాడైయుండును. బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడై ప్రకాశించును.

మం. శ్లో॥ సత్యేన లభ్య స్తపసా హ్యేష ఆత్మా సమ్యక్ జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యమ్।
అన్తఃశరీరే జ్యోతిర్మయో హి శుభ్రో యం పశ్యన్తి యతయః క్షీణదోషాః॥ 5 [49]

తా:- క్షీణపాపులు యత్నశీలురనగు బ్రహ్మనిష్ఠులు ఏ ఆత్మ స్వరూపమును చూచుచున్నారో, తేజోమయమైనదియు, పరిశుద్ధమైనదియునగు ఆ ఆత్మ స్వరూపము ఎల్లప్పుడు సత్యముచేతను, తపస్సుచేతను, ఉత్తమజ్ఞానముచేతను, బ్రహ్మచర్యము చేతను ఈ దేహమునందే పొందబడుచున్నది.

మం. శ్లో॥ సత్యమేవ జయతి నానృతం సత్యేన పన్థా వితతో దేవయానః।
యేనాక్రమన్త్యృషయో హ్యాప్తకామా యత్ర తత్సత్యస్య పరమం నిధానమ్॥ 6[50]

తా:- సత్యమే జయించుచున్నది. అసత్యము జయించుటలేదు. సత్యశీలురును, ఆశారహితులును నగు మహర్షులు ఏ మార్గములో (దేవయానములో) మోక్షమునకు పోవుచున్నారో, ఆ మార్గము సత్యమునకు ఉత్తమ స్థానమైయున్నది.

మం. శ్లో॥ బృహచ్చ తద్దివ్యమచిన్త్య రూపం సూక్ష్మాచ్చ తత్సూక్ష్మతరం విభాతి।
దూరాత్సుదూరే తదిహాన్తికే చ పశ్యత్స్విహైవ నిహితం గుహాయామ్॥ 7 [51]

తా:- ఆ బ్రహ్మ చాల గొప్పది, సర్వత్రవ్యాపించి ఉన్నది. దివ్యమైనది. అచింత్యము, సూక్ష్మముకంటె సూక్ష్మతరము. దూరమైనదానికంటె మిక్కిలి దూరము. మరియు ఇక్కడే మన శరీరములోనే మిక్కిలి దగ్గరగానున్నది. ఈ విధముగా ఈ ఆత్మహృదయకుహరములో నున్నదని మహర్షులు తెలిసికొనుచున్నారు.

మం. శ్లో॥ న చక్షుషా గృహ్యతే నాపి వాచా నాన్యైర్దేవై స్తపసా కర్మణా వా।
జ్ఞాన ప్రసాదేన విశుద్ధసత్త్వస్తతస్తు తం పశ్యతే నిష్కలం ధ్యాయమానః॥ 8 [52]

తా:- ఆ పరబ్రహ్మము నేత్రములతో గాని, వాక్కుతోగాని, ఇంద్రియములతోగాని, తపస్సుతోగాని, సత్కర్మతోగాని, గ్రహించుటకు సాధ్యముకాదు. ఆత్మజ్ఞానముతో పరిశుద్ధమగు అంతఃకరణముకలవాడై, ఆ పిమ్మట, పరబ్రహ్మమును నిరాకారముగా ధ్యానించువాడు మాత్రమే ఆత్మను తెలిసికొనగలుగుచున్నాడు.

మం. శ్లో॥ ఏషోఽణురాత్మా చేతసా వేదితవ్యో యస్మిన్ప్రాణః పఞ్చధా సంవివేశ।
ప్రాణైశ్చిత్తం సర్వమోతం ప్రజానాం యస్మిన్విశుద్ధే విభవత్యేష ఆత్మా॥ 9 [53]

తా. ప్రాణము ఏ దేహమునందు ఐదు ప్రాణములుగా ప్రవేశించెనో ఆ శరీరము నందలి హృదయము నందు అతి సూక్ష్మమైన ఈ ఆత్మ చిత్తముచేత తెలిసికొనదగినది పరిశుద్ధమైన చిత్తము నందు ఈ ఆత్మ ప్రకటమగును ప్రజలయొక్క చిత్తమంతయు ప్రాణేంద్రియాదులతొ ఈ ఆత్మ వ్యాపకముగా నున్నది

మం శ్లో యం యం లోకం మనసా సంవిభాతి విశుద్ధసత్త్వః కామయతే యాంశ్చ కామాన్,
తం తం లోకం జయతే తాంశ్చ కామాం స్తస్మాదాత్మజ్ఞం హ్యర్చయేద్భూతి కామః 10 [53]

తా. ఓ శౌనకా పరిశుద్ధాంతః కరణముగల ఆత్మవేత్త మనస్సుతో ఏ యే లోకములను భావించుచున్నాడో ఏ యే వాంఛలను సంకల్పించుచున్నాడో అయా లోకములను వాంఛలను పొందుచున్నాడు - ఆ కారణమువలన ఐశ్వర్యకాముడు బ్రహ్మజ్ఞానము కలవానిని భక్తితో పూజించవలెను (ఐశ్వర్యమును కోరినవాడు ఐశ్వర్యము నిమిత్తము బ్రహ్మవేత్తను సర్వదా పూజించవలెను అదే రీతిగా నిష్కాముడై అతనిని సేవించువాడు తన యొక్క బ్రహ్మత్వమును తెలిసికొనును)

తృతీయముండకే - ద్వితీయఃఖండః

మం. శ్లో॥ సవేదైతత్పరమం బ్రహ్మధామయత్ర విశ్వం నిహితం భాతి శుభ్రమ్।
ఉపాసతే పురుషం యేహ్యకామాః తేశుక్రమేతదతివర్తన్తి ధీరాః 1 [54]

తా. బ్రహ్మజ్ఞాని బ్రహ్మాండమునకు ఆధారమగువానిని స్వయంప్రకాశమగు ఆ పరబ్రహ్మగా తెలిసికొనుచున్నాడు అట్టి బ్రహ్మజ్ఞానిని ఎవరు నిష్కాములై ఉపాసించుచున్నారో అట్టి ధీరులు ఈ జనన మరణరూప సంసార బంధము నుండి విముక్తులగుచున్నారు

మం. శ్లో॥ కామాన్యః కామయతే మన్యమానః స కామభిర్జాయతే తత్ర తత్ర।
పర్యాప్తకామస్య కృతాత్మనస్తు ఇహైవ సర్వే ప్రవిలీయన్తి కామాః॥ 2 [55]

తా. ఎవడు అత్యంత భోగాసక్తుడై కోరికలను కోరుచున్నాడో అట్టివాడు ఆ భోగఫలముల ననుభవించుట కొరకు ఆయా ప్రదేశములలో మరల మరల జన్మించుచున్నాడు ఎవడు ఆప్తకాముడై కృతార్థుడని తలంచుచున్నాడో వానికి కామములన్నియు ఈ శరీరమునందే అణగిపోవును ఆతనికి కోరికలే కలుగవు

మం. శ్లో నాయమాత్మా ప్రవచనేన లభ్యో నమేధయా న బహునా శ్రుతేన।
యమేవైష వృణుతే తేన లభ్య స్తస్యైష ఆత్మా వివృణుతే తనూంస్వామ్॥ 3 [56]

తా:- ఈ ఆత్మ, అధికముగ ప్రవచనములు చేయుటచేత పొంద శక్యమైనదికాదు. మేధాశక్తిచేత పొంద శక్యమైనదికాదు. అధికముగా శ్రవణముచేయుటచేత లభ్యముకాదు. జిజ్ఞాసువగువాడు ఆత్మను పొందవలెనని వాంఛించుచో, ఆ విద్వాంసునిచే లభ్యమగుచున్నది. ఈ ఆత్మ ఆ విద్వాంసునికి, తన స్వరూపమును ప్రకాశింపజేయుచున్నది.

మం. శ్లో॥ నాయమాత్మా బలహీనేన లభ్యో న చ ప్రమాదాత్తపసో వాప్యలింగాత్।
ఏతై రుపాయైర్యతతే యస్తు విద్వాం స్తస్యైష ఆత్మావిశతే బ్రహ్మధామ॥ 4 [57]

తా:- దేహమనోబుద్ధులయం దాసక్తుడగు వానిచేతను, ప్రమత్తుని చేతను, అజ్ఞానయుత తపశ్చర్యలచేతను, ఈ ఆత్మ లభించదు. కాని శ్రద్ధాభక్తులతో, ఉత్సాహముతో, మనః పూర్వకముగా నెవడు ప్రయత్నించునో వానికే ఆత్మైక్యము కలుగుచున్నది.

మం. శ్లో॥ సంప్రాప్యైనమృషయో జ్ఞానతృప్తాః కృతాత్మానో వీతరాగాః ప్రశాన్తాః।
తే సర్వగం సర్వతః ప్రాప్య ధీరా యుక్తాత్మానః సర్వమేవా విశన్తి॥ 5 [58]

తా:- పరబ్రహ్మ దర్శనముగల ఋషులు, ఈ ఆత్మస్వరూపమును అనుభవించి, ఆత్మజ్ఞానముచేత తృప్తిని పొందిన వారును, ఆత్మస్వరూపులును, రాగరహితులును, ప్రశాంతులును అగుచున్నారు. అట్టి ఆత్మజ్ఞానము కల మహాత్ములు సర్వవ్యాపకమగు పరబ్రహ్మమును అంతట పొంది, ధీరులును, ఏకాగ్రచిత్తులును అయి సమస్తమును పొందుచున్నారు (అన్నిటియందును ప్రవేశించుచున్నాడు.)

మం. శ్లో॥ వేదాన్త విజ్ఞాన సునిశ్చితార్థాః సన్యాసయోగాద్యతయః శుద్ధసత్త్వాః।
తే బ్రహ్మలోకేషు పరాన్తకాలే పరామృతాః పరిముచ్యన్తి సర్వే॥ 6 [59]

తా:- వేదాంత విజ్ఞానమునందు నిస్సందేహమైన సునిశ్చిత బుద్ధి గలవారై, సన్యాసయోగము చేత పరిశుద్ధ మనస్సు గలవారైన సంయమివరులు మరణానంతరము బ్రహ్మలోకమును చేరి, యచట కల్పాంతము వఱకు నుండి, తరువాత సంపూర్ణ మోక్షము ననుభవించుచున్నారు.

మం. శ్లో॥ గతాః కలాః పఞ్చదశ ప్రతిష్ఠా దేవాశ్చ సర్వే ప్రతిదేవతాసు।
కర్మాణి విజ్ఞానమయశ్చ ఆత్మా పరేఽవ్యయే సర్వ ఏకీభవన్తి॥ 7 [60]

తా:- మోక్షసమయమునందు ప్రాణాదులైన పదిహేను కళలు, తమ తమ కారణములను చేరిపోవును. సమస్తమైన చక్షురాదీంద్రియ దేవతలు, ప్రతిదేవతలైన సూర్యాదులయందు చేరిపోవును. కర్మలును, విజ్ఞానమయుడగు జీవాత్మయు, అన్నియు అవ్యయమైన పరబ్రహ్మమునందు లీనమగును.

మం. శ్లో॥ యథా నద్యః స్యన్దమానాః సముద్రేఽస్తంగచ్ఛన్తి నామరూపే విహాయ।
తథా విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్॥ 8 [61]

తా:- ప్రవహించుచున్న నదులు తమయొక్క నామరూపములనువదలి సముద్రమునందు ఏ రీతిగా లీనమై

పోవునో, అదే రీతిగా ఆత్మజ్ఞానవంతుడు నామరూపములనుండి విముక్తుడై, పరాత్పరుడగు పరమాత్మను (దివ్యపురుషుని) పొందుచున్నాడు.

మం. శ్లో॥ స యో హ వై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి,
నాస్యాబ్రహ్మవిత్కులే భవతి। తరతి శోకం తరతి పాప్మానం
గుహా గ్రన్థిభ్యో విముక్తోఽమృతో భవతి॥ 9 [62]

తా:- ఎవడు సర్వోత్తమమగు పరమాత్మను తెలిసికొనుచున్నాడో, అట్టి జ్ఞాని సాక్షాత్ పరబ్రహ్మమే అగుచున్నాడు. ఆ ఆత్మవేత్తయొక్క వంశమందు, ఆత్మవేత్తకానివాడు జన్మించడు. ఆత్మజ్ఞాని సకల దుఃఖములను దాటిపోవుచున్నాడు. పాపములను వదలించుకొనగలుగుచున్నాడు. హృదయములోని అజ్ఞాన గ్రంథులు తెంచుకున్నవాడై అమృత స్వరూపుడగుచున్నాడు.

మం. శ్లో॥ తదేతదృచాఽభ్యుక్తమ్ క్రియావన్తః శ్రోత్రియా బ్రహ్మనిష్ఠాః స్వయం జుహ్వత ఏకర్షిం శ్రద్ధయన్తః। తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివద్యైస్తు చీర్ణమ్॥ 10[63]

తా:- బ్రహ్మవిద్యను ఉపదేశించు పద్ధతి మంత్రమునందు స్పష్టీకరింపబడినది. ఋగ్వేదములోని మంత్రములో ఈ క్రింద తెలిపిన సిద్ధాన్తమే బోధింపబడినది. యజ్ఞయాగాదులనుచేసి, వేదశాస్త్రాధ్యయనములనుచేసి, బ్రహ్మనిష్ఠులై ఏకర్షియను యజ్ఞమును శ్రద్ధతో చేసినవారై, శిరోవ్రతమునుగూడ పూర్తిచేసిన వారికే ఈ బ్రహ్మవిద్యను బోధింపవలెను - అని కలదు.

మం. శ్లో॥ తదేతత్సత్యమృషిరఙ్గిరాః పురోవాచ నైతదచీర్ణవ్రతోఽధీతే,
నమః పరమఋషిభ్యో, నమః పరమఋషిభ్యః॥ 11 [64]

(ముణ్డకోపనిషత్సమాప్తా)

తా:- పూర్వకాలంలో అంగిరసుడను మహర్షి ఈ సత్యమును బోధించెను. గ్రంథరూపమైన ఈ సత్యోపదేశమును, వ్రతాచరణము చేయనివాడు పఠించకూడదు. పరమఋషులకు నమస్కారము. పరమఋషులకు నమస్కారము; సద్గురువరేణ్యుడగు అంగిరస మహర్షి ఈ యుపనిషత్తును బోధించెను. జిజ్ఞాసువు కానివానికి బుద్ధి సూక్ష్మత లేనివానికి దీని నీయకూడదని హెచ్చరిక చేయబడినది. (ముణ్డకోపనిషత్తు సమాప్తము) (అథర్వణీయ శాంతి పాఠము పేజీ 14 చూడుము) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసి యుంటిని. — గట్టి సత్యనారాయణగుప్త.)

మాండూక్యోపనిషత్ - 6

(అథర్వ వేదాంతర్గతము (అధర్వవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 14 చూడుము)

మం. శ్లో ఓమిత్యేతదక్షరమిదగ్ం సర్వం తస్యోప వ్యాఖ్యానం భూతం భవత్ భవిష్యదితి సర్వమోంకార ఏవ, యచ్చాన్యత్త్రికాలా తీతం తదప్యోంకార ఏవ । 1

తా. ఓమ్ అని చెప్పబడు అక్షరమే (జడచేతనాత్మకమగు) యిది అంతయు దాని ఉపవ్యాఖ్యానమేమనిన - జరిగిపోయిన భూతకాలము జరుగుతూ వుండే ప్రవర్తమానకాలము జరగబోయే భవిష్యత్కాలము - మొత్తమంతయును ఓంకారమే ఇదే కాక యింకను త్రికాలాతీతమై యేదైతే కలదో - అదికూడ ఓంకారమే

మం. శ్లో॥ సర్వగ్ం హ్యేతద్ బ్రహ్మాయమాత్మా
బ్రహ్మ సోఽయ మాత్మా చతుష్పాత్॥ 2

తా. ఓంకార రూపమైన యీ సంపూర్ణ జగత్తు నిశ్చయంగా బ్రహ్మరూపమే అయింది ఈ ఆత్మయే బ్రహ్మము (అయమాత్మా బ్రహ్మ) ఈ ఆత్మే నాలుగు పాదములు కలది

మం. శ్లో॥ జాగరితస్థానో బహిః ప్రజ్ఞః సప్తాంగ ఏకోన
వింశతి ముఖః స్థూలభుక్ వైశ్వానరః ప్రథమః పాదః॥ 3

తా. జాగ్రదవస్థ స్థానముగ కలవాడు బహిః ప్రజ్ఞకలవాడు ఏడు అంగములు కలవాడు పందొమ్మిది ముఖములు కలవాడు స్థూల భోక్త అయిన వైశ్వానరుడు ప్రథమ పాదము

మం. శ్లో॥ స్వప్నస్థానోఽంతః ప్రజ్ఞః సప్తాంగ ఏకోన
వింశతి ముఖః ప్రవివిక్తభుక్ తైజసో ద్వితీయః పాదః॥ 4

తా. స్వప్నము స్థానముగ కలవాడును అంతః ప్రజ్ఞుడును సప్తాంగములు కలవాడును పందొమ్మిది ముఖములున్నవాడును సూక్ష్మభోక్తయు అయిన తైజసుడు ద్వితీయపాదము

మం శ్లో యత్రసుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతి తత్
సుషుప్తమ్ సుషుప్త స్థాన ఏకీభూతః, ప్రజ్ఞానఘన ఏవానందమయో హ్యానంద
భుక్ చేతో ముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః 5

తా. ఏ చోట ఏ సమయంలో నిద్రించుచున్నవాడై యెట్టి కోర్కెను కోరడో యే స్వప్నమును చూడడో అది సుషుప్తి సుషుప్తియే స్థానంగా కలవాడును ఏకీభూతుడును కేవల ప్రజ్ఞానఘనుడును ఆనందమయుడును, ఆనందభోక్తయు చేతోముఖుడును అయిన ప్రాజ్ఞుడు మూడవ పాదము.

మం. శ్లో॥ ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽం-
తర్యామ్యేష యోనిః సర్వస్యప్రభవాప్యయౌ హి భూతానామ్॥ 6

తా:- ఇతడే సర్వేశ్వరుడు: ఇతడే సర్వజ్ఞుడు: ఇతడే అంతర్యామి; ఇతడే అంతటికి కారణము. ఇతడే సమస్త భూతాలయొక్క ఉత్పత్తి లయాలకు స్థానము.

మం. శ్లో॥ నాంతః ప్రజ్ఞం, న బహిః ప్రజ్ఞం, నోభయతః ప్రజ్ఞం, న ప్రజ్ఞాన ఘనం, న ప్రజ్ఞం, నాఽప్రజ్ఞం। అదృశ్య మవ్యవహార్య మగ్రాహ్యమలక్షణమచింత్య మవ్యపదేశ్య మేకాత్మప్రత్యయ సారం ప్రపంచోప శమం, శాంతం, శివమద్వైతం, చతుర్థం మన్యంతే, స ఆత్మా, స విజ్ఞేయః॥ 7

తా:- ఆ తురీయుడు అంతః ప్రజ్ఞుడు కాదు. బహిఃప్రజ్ఞుడు కాదు; ఉభయ ప్రజ్ఞుడు కాదు; ప్రజ్ఞాన ఘనుడుకాదు; ప్రజ్ఞుడు కాదు; అప్రజ్ఞుడు కాదు; అదృశ్యుడు. వ్యవహారానికి అందనివాడు, గ్రహించుటకు కానివాడు లక్షణరహితుడు. చింతింపరానివాడు. శబ్దముతో నిర్దేశింప వీలుగానివాడు. ఏకాత్మ ప్రత్యయసారుడు, ప్రపంచోపశముడు శాంతుడు, శివుడు, అద్వైతుడు. అతడే తురీయుడు. ఆ విధంగా మాన్యతనిస్తారు, అతడే ఆత్మ. అతనిని తెలుసు కోవలెను.

మం. శ్లో॥ సోఽయ మాత్మాఽధ్యక్షర మోంకారోఽధి మాత్రం, పాదా
మాత్రా, మాత్రాశ్చ పాదా, అకార ఉకారో మకార ఇతి॥ 8

తా:- చతుష్పాత్తని చెప్పబడిన ఆ ఆత్మ అక్షర దృష్టితో ఓంకారము: మాత్రల రూపంలో వుంది. అవి అకార, ఉకార మకారాలు. మాత్రలే పాదములు, పాదములే మాత్రలు.

మం. శ్లో॥ జాగరిత స్థానో వైశ్వానరోఽ కారః, ప్రథమా మాత్రా ఆప్తే రాది
మత్వాద్వాఽప్నోతి హవై సర్వాన్ కామానాదిశ్చ భవతి, య ఏవం వేద॥ 9

తా:- వ్యాప్తిచేతకాని, మొదటిదై ఉండుటబట్టి కాని, జాగ్రదవస్థకు చెందిన వైశ్వానరుడు 'అ' కారమనే మొదటి మాత్ర. ఎవడు ఈ విషయాన్ని తెలుసుకొంటాడో, వానికి సమస్త కామనలప్రాప్తి అవుతుంది. వాడు ప్రథముడుగా కూడా అవుతాడు.

మం. శ్లో॥ స్వప్న స్థాన స్తైజస ఉకారో ద్వితీయా మాత్రోత్కర్షా దుభయత్వాద్వోత్కర్షతి హవై
జ్ఞాన సంతతిం సమానశ్చ భవతి; నాస్యా బ్రహ్మవిత్కులే భవతి య ఏవం వేద॥ 10

తా:- ఉత్కర్షతో కాని, లేదా రెంటి మధ్యయందుండుటచేతకాని, స్వప్నావస్థలో వుండే తైజసుడు, ఉకారమనెడి రెండవ మాత్ర. ఎవడు ఈ విధంగా తెలుసుకోగల్గుతున్నాడో, వాడు జ్ఞాన సంతతిని వర్ధిల్ల జేసుకొంటాడు. వాని వంశంలో బ్రహ్మవిద్య తెలియనివాడు వుండడు.

మం. శ్లో॥ సుషుప్త స్థానః ప్రాజ్ఞో మకార స్తృతీయా మాత్రా, మితే రపీతే ర్వా, మినోతి హవా ఇదగ్ంం సర్వమ పీతిశ్చ భవతి య ఏవం వేద॥ 11

తా:- కొలత కొలిచే స్వభావాన్ని బట్టికాని, సమస్తాన్ని ఒకటి చేసే స్వభావాన్ని బట్టి కాని, సుషుప్తి స్థానంలో వుండే ప్రాజ్ఞుడు మకారమనే మూడవ మాత్ర. ఈ విధంగా యెవడు తెలుసుకోగల్గుచున్నాడో, వాడు యీ సమస్తమును కొలిచివేయ గలిగేవాడు: ఏకీభావమును హొందుచున్నాడు.

మం, శ్లో॥ అమాత్రశ్చతుర్థోఽవ్యవహార్యః ప్రపంచోపశమః శివోఽద్వైత, ఏవ మోంకార ఆత్మైవ, సంవిశత్యాత్మ నాత్మానం య ఏవం వేద, య ఏవం వేద॥12

—(మాండూక్యోపనిషత్సమాప్తా)—

తా:- మాత్రా రహితమైనది తురీయము. అది వ్యవహారాతీతము; ప్రపంచోపశమము. మంగళము అద్వైతము అయివుంది. ఇట్లు ఓంకారము ఆత్మయే, ఎవడు యీ విధంగా తెలుసుకోగల్గుతాడో-వాడు తనలో తాను ప్రవేశిస్తాడు. (స్వస్వరూప స్థితిని పొందుతాడు.) (మాండూక్యోపనిషత్తు సమాప్తము) (అన్ని అవస్థలలోను తురీయ మున్న రీతిగా ఓంకారము అన్నింటిలోను అంతర్యామిగా నున్నది)

(అథర్వవేద శాంతి పాఠము పేజీ 14 చూడుము)

(ఈ మాండూక్యోపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసినవారు:- పూజ్య పాదులు, పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ రామకృష్ణానంద స్వాములువారు.)

తైత్తిరీయోపనిషత్ - 7

(కృష్ణయజుర్వేదాంతర్గతము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము/మంత్రము పేజీ 13 చూడుము)

శీక్షావల్లి — ప్రథమాధ్యాయః — ప్రథమోఽను వాకః

మం. శ్లో॥ ఓమ్ శన్నో మిత్రః శం వరుణః। శన్నో భవత్వర్యమా। శన్న ఇంద్రో బృహస్పతిః। శన్నో విష్ణు రురుక్రమః। నమో బ్రహ్మణే। నమస్తే వాయో! త్వమేవ ప్రత్యక్షం

బ్రహ్మాసి। త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి। ఋతం వదిష్యామి। సత్యం। వదిష్యామి। తన్మా మవతు। తద్వక్తార మవతు। అవతు మామ్। అవతు వక్తారమ్॥ ఓమ్ శాంతిః శాంతిః శాంతిః॥ (సత్యం వదిష్యామి పంచచ)

శీక్షావల్లి—ప్రథమాధ్యాయః— ద్వితీయో౽నువాకః

మం. శ్లో॥ ఓం సహనావవతు। సహనౌ భునక్తు, సహ వీర్యం కరవావహై తేజస్వి నావధీతమస్తు మావిద్వి షా వహై ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

(తాత్పర్యము 13వ పేజీలో కలదు)

మం. శ్లో॥ ఓం శీక్షాం వ్యాఖ్యాస్యామః। వర్ణస్స్వరః। మాత్రా బలమ్। సామ సంతానః। ఇత్యుక్త శ్శీక్షాధ్యాయః॥ (శీక్షాం పఞ్చ)

తా:- ఈ అధ్యాయమునందు అకారాదివర్ణములును, ఉదాత్తాది స్వరములును, హ్రస్వదీర్ఘాదిమాత్రలును, వీని అభ్యాసమునందలి ప్రయత్న విశేషమును, వర్ణములను మధ్యమవృత్తితో నుచ్చరించుటయును, వర్ణములను సంధి చేయుటయును, ఇవి యన్నియు చెప్పబడునవియగుటవలన నిది శీక్ష (వల్లి) ధ్యాయ మని చెప్పబడుచున్నది.

శీక్షావల్లి—ప్రథమాధ్యాయః—తృతీయో౽నువాకః

మం. శ్లో॥ సహ నౌ యశః। సహ నౌ బ్రహ్మవర్చసమ్। అథాతస్సగ్ంహితాయా ఉపనిషదం వ్యాఖ్యాస్యామః। పఞ్చస్వధికరణేషు। అధిలోక మధిజ్యౌతిష మధివిద్య మధిప్రజ మధ్యాత్మమ్। తా మహాసగ్ంహితా ఇత్యాచక్షతే। అథాధిలోకమ్। పృథివీ పూర్వరూపమ్। ద్యౌరుత్తరరూపమ్। ఆకాశస్సంధిః॥ [1] వాయుస్సంధానమ్। ఇత్యధిలోకమ్। అథాధిజ్యౌతిషమ్। అగ్నిః పూర్వరూపమ్ ఆదిత్య ఉత్తరరూపమ్। ఆపస్సంధిః వైద్యుతస్సంధానమ్। ఇత్యధిజ్యౌతిషమ్। అథాధివిద్యమ్। ఆచార్యః పూర్వరూపమ్॥ [2] అన్తేవాస్యుత్తరరూపమ్। విద్యా సంధిః। ప్రవచనం సంధానమ్। ఇత్యధివిద్యమ్। అథాధిప్రజమ్। మాతా పూర్వరూపమ్। పితోత్తరరూపమ్। ప్రజా సంధిః। ప్రజననమ్। సంధానమ్। ఇత్యధిప్రజమ్॥ [3] అథాధ్యాత్మమ్। అధరా హనుః పూర్వరూపమ్।

ఉత్తరా హనురుత్తరరూపమ్। వాక్సంధిః। జిహ్వా సంధానమ్। ఇత్యధ్యాత్మమ్। ఇతీమా మహాసగ్ంహితాః। య ఏవ మేతా మహాసగ్ంహితా వ్యాఖ్యాతా వేద। సంధీయతే ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేనా న్నాద్యేన సువర్గ్యేణ లోకేన॥[4] (సంధిరాచార్యః పూర్వరూప మిత్యధి ప్రజం లోకేన.)

తా:- ఈ యుపనిషత్తులో లోకాదుల పరస్పర సంబంధములు, లోకముల వలన గలుగు ప్రయోజనములు శిక్షారూపమున వర్ణింపబడినవి. ప్రపంచమంతటి సంహిత - సంధి సమన్వయము కనిపించును. ఆ మహా సంధుల రూపము :-

	అధికరణము	పూర్వరూపము	ఉత్తరరూపము	సంధి	సంధానము
1.	అధిలోకము	పృథివి	ద్యువు	ఆకాశము	వాయువు
2.	అధిజ్యోతిషము	అగ్ని	సూర్యుడు	జలము	విద్యుత్తు
3.	అధివిద్యము	ఆచార్యుడు	శిష్యుడు	విద్య	ప్రవచనము
4.	అధిప్రజము	మాత	పిత	ప్రజ	ప్రజననము
5.	అధ్యాత్మము	క్రిందిదవడ	పైదవడ	వాణి	జిహ్వ

ఈ తైత్తిరీయోపనిషత్తును తెలిసికొనుటచేత వచ్చెడి యశస్సును, బ్రహ్మతేజస్సును, ఇవి శిష్యాచార్యులమగు మా యిద్దరికిని కలుగునుగాకయని ప్రార్థనచేయుచుండెడి శిష్యునకు, అధ్యయనమును చదివిన తరువాత ఆ గ్రంథమును తలంచుచుండెడి బుద్ధి,దానిఅర్థమును త్వరగాతెలిసికొనుటకుశక్తి లేనిదగుటవలన ఆశక్తికలుగుటకు అధిలోకమని,అధిజ్యోతిషమని,అధివిద్యమని,అధిప్రజమని,అధ్యాత్మమని,చెప్పబడిన ఈఅయిదువిషయములయందునుఈసంహితయొక్కఉపాసన విస్పష్టముగా చెప్పబోవుచున్నాము. వేదవేత్తలు ఈ అధిలోకము మొదలగు అయిదు విషయములను గొప్ప సంహితలనుగా చెప్పుచున్నారు. ఇట్లు చెప్పబడిన అయిదింటిలో మొదటిదగు అధిలోకమును ధ్యానించెడిపద్ధతి చెప్పబడుచున్నది. ఎట్లనిన భూమియే సంహితా పూర్వవర్ణమగు అకారమునుగాను, అంతరిక్షమే సంహితా ఉత్తరవర్ణమగు ఉకారమునుగాను, ఈ రెండు వర్ణముల సంధి యగు ఓకారమును ఆకాశమునుగాను, దానిని ఉచ్చరించుట కనుకూలమైన ప్రయత్న విశేషము వాయువును గాను తెలిసికొని ధ్యానించుటయే అధిలోకోపాసన యని చెప్పబడుచున్నది. ఈ ప్రకారముగానే అధిజ్యోతిషమును అధివిద్యమును అధిప్రజమును అధ్యాత్మమును అను ఈ నాలుగిండిని తెలిసికొని యుపాసింప వలయును. ఇట్లు మహాసంహితలని చెప్పబడిన వీనిని తెలిసికొని. కామియై ఉపాసన చేయువాడు కోరబడిన ఫలమును పొందుచున్నాడు. నిష్కామియై యుపాసన చేయువాడు పరబ్రహ్మ విద్యను పొందుచున్నాడు.

శీక్షావల్లి—ప్రథమాధ్యాయః—చతుర్థోఽనువాకః

మం. శ్లో॥ యశ్ఛన్దసామృషభోవిశ్వరూపః ఛన్దోభ్యోధ్యమృతాత్సంబభూవ। స మేన్ద్రో మేధయా స్పృణోతు। అమృతస్య దేవధారణో భూయాసమ్। శరీరం మే విచర్షణమ్। జిహ్వా

మే మధుమత్తమా। కర్ణాభ్యాం భూరి విశ్రువమ్। బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహితః। శ్రుతం మే గోపాయ। ఆవహన్తీ వితన్వానా॥ [1] కుర్వాణాచీరమాత్మనః। వాసాంసి మమగావశ్చ। అన్నపానే చ సర్వదా। తతో మే శ్రియమావహ। లోమశాం పశుభిస్సహ స్వాహా। ఆమాయన్తు బ్రహ్మచారిణ స్స్వాహా। (విమాయన్తు బ్రహ్మచారిణ స్స్వాహా। ప్రమాయన్తు బ్రహ్మచారిణః స్వాహా। దమాయన్తు బ్రహ్మచారిణః స్వాహా శమాయన్తు బ్రహ్మచారిణః స్వాహా) యశో జనేఽసానిస్వాహా। శ్రేయాన్వస్య సోఽసానిస్వాహా। తం త్వా భగ ప్రవిశాని స్వాహా। స మా భగ ప్రవిశ స్వాహా। [2] తస్మింత్సహస్రశాఖే। నిభగాహం త్వయి మృజే స్వాహా। యథాపః ప్రవతాయన్తి। యథా మాసా అహర్జరమ్। ఏవం మాం బ్రహ్మచారిణః। ధాతరాయంతు సర్వతస్స్వాహా॥ [3] ప్రతివేఽశోసి ప్ర మా భా హి ప్ర మా పద్యస్వ॥...

తా:— మేధాకామునకును, శ్రీకామునకుసు, ఆ మేధయు, సంపదయు పొందుటకు సాధనములైన జప హోమములు చెప్పబడుచున్నవి. అమృతస్వరూప మగు వేదములవలన పుట్టి, వేదములలో శ్రేష్ఠమై, సర్వస్వరూపము, పరమేశ్వర స్వరూపము నగు ఓంకారము, నన్ను మఱుపులేని బుద్ధితో స్పృశించును గాక! ప్రకాశస్వరూప మగు ఓ ప్రణవమా! బ్రహ్మజ్ఞానముయొక్క ధారణ నాకు అగునుగాక! నా శరీరము పరిశుద్ధ మగును గాక! నా జిహ్వ, మాధుర్యము కలది యగును గాక! శ్రోత్రములచేత నేను అనేకములు వినినవాడ నగుదును గాక! ఓంకారమా! నీవు బ్రహ్మకు స్థానమై మఱుపులేని బుద్ధిచేత కప్పబడినదాన వైతివి. ఇటువంటి నీవు నేను వినిన ఆత్మజ్ఞానము మొదలగు విజ్ఞానమును రక్షింపుము! ఈ ప్రకారము మేధాకాముడు ఈ మంత్రజపముచే ప్రణవమును ప్రార్థించుట చెప్పబడినది. ఇట్లు ప్రార్థనము చేసి బ్రహ్మప్రాప్తికి సాధనమగు బుద్ధిని పొందిన తరువాత నాకు వస్త్రములను కలుగజేయుచు, గోవులను వృద్ధిపొందించుచు, ఎల్లప్పుడు అన్నపానములను కలుగజేయుచు, రోమములుగల మేకలు గొఱ్ఱెలు మొదలగు ఇతర పశువులతో గూడుకొనియున్న మహాలక్ష్మిని పొందింపజేయుము! పూజార్హ మగు ఓ ప్రణవమా! బ్రహ్మచారులు నావద్దకు వత్తురుగాక! సమస్తజనులలో నేను కీర్తిగలవాడ నగుదునుగాక! ధనవంతులతో మిక్కిలి శ్రేష్ఠుడ నగుదును గాక! ఆ బ్రహ్మకు స్థానభూతమైన, నిన్ను నేను ప్రవేశించుదును గాక! అటువంటి నీవు నన్ను పొందుము! అనేక భేదములుగల అటువంటి నీయందు నేను పరిశుద్ధి చేసికొనుచున్నాను! బ్రహ్మస్వరూపమగు ఓ ప్రణవమా! నీరు పల్లపు ప్రదేశమునకు పోయెడి విధముగాను, నెలలు సంవత్సరమును పొందిన విధముగాను, బ్రహ్మచారులు సమస్త దిక్కులనుండి నన్ను గూర్చి వత్తురుగాక! ఓ ఓంకారమా! నీవు నాకు సమస్తపాపములవలననైన దుఃఖమును పోగొట్టుటకు శ్రమను పొందిన వానికి గృహమువలె నున్నావు. ఆకారణమువలన నన్ను ప్రకాశింపజేయుము. నీవు నన్ను పొందుము. నన్ను నీ స్వస్వరూపమునుగానే చేయుము. ఇట్లు మేధాకాముడును, శ్రీకాముడునగు జనుడు ప్రథమమందు చెప్పిన జపము కొఱకైన మంత్రముచేతను, అనంతరము చెప్పిన హోమముకొఱకైన మంత్రములచేతనున్ను, క్రమముగా ప్రణవ ప్రార్థనమును చేయవలయును.

శీక్షావల్లి - ప్రథమాధ్యాయః - పంచమోఽనువాకః

మం. శ్లో॥ భూర్భువస్సువరితి వా ఏతా స్తిస్రో వ్యాహృతయః। తాసాముహ స్మైతాం చతుర్థీమ్। మాహాచమస్యః ప్రవేదయతే। మహ ఇతి। తద్బ్రహ్మ। స ఆత్మా, అఙ్గాన్యన్యాదేవతాః। భూరితి వా అయం లోకః। భువ ఇత్యన్తరిక్షమ్। సువరిత్యసౌ లోకః॥ [1] మహ ఇత్యాదిత్యః। ఆదిత్యేన వావ సర్వే లోకా మహీయన్తే। భూరితి వా అగ్నిః। భువ ఇతి వాయుః। సువరిత్యాదిత్యః। మహ ఇతి చన్ద్రమాః। చన్ద్రమసా వావ సర్వాణి జ్యోతీగ్ంషి। మహీయన్తే। భూరితి వా ఋచః। భువ ఇతి సామాని। సువరితి యజూంషి॥ [2] మహ ఇతి బ్రహ్మ। బ్రహ్మణా వావ సర్వే వేదా మహీయన్తే। భూరితివై ప్రాణః। భువ ఇత్యపానః। సువరితి వ్యానః। మహ ఇత్యన్నమ్। అన్నేన వావ సర్వే ప్రాణా మహీయన్తే। తావా ఏతాశ్చతస్రశ్చతుర్ధా। చతస్రశ్చతస్రో వ్యాహృతయః। తా యో వేద స వేద బ్రహ్మ। సర్వేస్మై దేవా బలి మావహన్తి। (అసౌలోకో యజూగ్ంషి వేద ద్వేచ॥ [3]

తా:— ఇంతకుపూర్వము సంహితావిషయమైన ఉపాసనము చెప్పబడినది. అనంతరము మేధాకామునకును, శ్రీకామునకును, జపహోమార్థములైన మంత్రములు చెప్పబడినవి. ఇవియన్నియును క్రమముగా జ్ఞానోపయోగము కొరకైనవే. ఇప్పుడు వ్యాహృతి స్వరూపమైన హిరణ్యగర్భుడను పేరుగల బ్రహ్మను హృదయమధ్యమునందు ధ్యానించదగినదిగా నుపదేశింపబడుచున్నది. భూః, భువః, సువః, అనెడి ఈ మూడును వ్యాహృతులనబడుచున్నవి. మాహాచమస్యుడను ఋషి, మహః అనుదానిని, ఆ మూడు వ్యాహృతుల సంబంధమైన నాలుగవ వ్యాహృతినిగా తెలిసికొనెను. ఈ నాలుగు వ్యాహృతులలో మహః అను వ్యాహృతియందు ఆత్మ యగు బ్రహ్మయొక్క దృష్టిచేయదగినది. అదెట్లనిన దేవదత్తుడను వానికి పాదము మొదలైనవి అంగములు అనియు, మధ్యభాగము అంగియనియు, ఆ మధ్యభాగమే వ్యాపకమగుటవలన ఇతరాంగములకు ఆత్మగాను ఏ ప్రకారము చెప్పబడుచున్నదో, ఆ ప్రకారముగానే మహః అను వ్యాహృతి, హిరణ్యగర్భుడను పేరుగల బ్రహ్మయొక్క మధ్యభాగమగు ఆత్మగా చెప్పబడుచున్నది. ఇతరములగు వ్యాహృతులు పాదము మొదలైన అవయవములుగా కల్పింపబడుచున్నవి.

అదెట్లనిన, మొదటిదైన భూః అను వ్యాహృతి ఆ హిరణ్యగర్భునకు పాదములుగాను, రెండవది యగు భువః అను వ్యాహృతి ఆయనకు బాహువులుగాను, మూడవదియగు సువః అను వ్యాహృతి ఆయనకు శిరస్సుగాను, ఈ ప్రకారము వ్యాహృతులే పాదాద్యవయవములుగా గల బ్రహ్మమును ఉపాసింపవలయును. ఆ హిరణ్యగర్భుని మధ్యభాగమగు మహోవ్యాహృతియే బ్రహ్మస్వరూపమును, వ్యాపకమైన ఆత్మస్వరూపమునై యున్నది. ఆ ఆత్మకు ఇతరములైన వ్యాహృతులును, లోకములును దేవతలును, వేదములును, ప్రాణములును, అవయవములుగా నున్నవి. ఆ అంగవిశేషవిధి ఎట్లనిన, భూః అనునదియె భూరాదిలోకమును, భువః అనునదియే అంతరిక్షమును, సువః అనునదియే

మనుష్యాది ప్రపంచమును, మహః అనునదియే సూర్యుడును,ఈసూర్యునిచేతనే సమస్తలోకములును వృద్ధిపొందుచున్నవి. భూః అనునదియే అగ్నియును, భువః అనునదియే వాయువును, సువః అనునదియే సూర్యుడును, మహః అనునదియే చంద్రుడును; ఈ చంద్రునిచేతనే సమస్త తేజస్సులును వృద్ధిపొందుచున్నవి. భూః అనునది ఋక్కులును, భువః అనునది సామములును, సువః అనునది యజుస్సులును, మహః అనునది బ్రహ్మస్వరూప మగు ఓంకారమును, ఈ ఈ ఓంకారముచేతనే సమస్త వేదములును వృద్ధి పొందుచున్నవి. భూః అనునది ప్రాణమును, భువః అనునది అపానమును, సువః అనునది వ్యానమును మహః అనునది అన్నమును, ఈ అన్నముచేత సమస్త ప్రాణములును వృద్ధి పొందుచున్నవి. ఇట్లు పూర్వముచెప్పి యుండెడి భూరాదివ్యాహృతులు నాలుగును పదియారు విధములుగా ధ్యానించెనేని ప్రాణాదినామాంతము వరకు నుండెడి షోడశకళలే స్వరూపములుగాగల పురుషుడుపాసింపబడినవాడగుచున్నాడు. ఎవడు ఆ వ్యాహృతులను ఈ ప్రకారము తెలిసికొనుచున్నాడో వాడు పరబ్రహ్మను తెలిసినవాడగుచున్నాడు. ఇట్లు తెలిసికొనిన వానిని దేవతలందరును పూజించుచున్నారు.

శీక్షావల్లి — ప్రథమాధ్యాయః — షష్ఠోఽనువాకః

మం. శ్లో॥ స య ఏషో౽న్తర్హృదయ ఆకాశః। తస్మిన్నయం పురుషో మనోమయః। అమృతో హిరణ్మయః। అన్తరేణ తాలుకే। య ఏష స్తన ఇవావలమ్బతే। సేన్ద్రయోనిః। యత్రాసౌ కేశాన్తో వివర్తతే। వ్యపోహ్య శీర్ష కపాలే। భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి। భువ ఇతి వాయౌ॥ [1] సువరిత్యాదిత్యే। మహ ఇతి బ్రహ్మణి। ఆప్నోతి స్వారాజ్యమ్। ఆప్నోతి మనసస్పతిమ్; వాక్పతిశ్చక్షుష్పతిః। శ్రోత్రపతి ర్విజ్ఞాన పతిః। ఏతత్తతో భవతి। ఆకాశశరీరం బ్రహ్మ। సత్యాత్మ ప్రాణారామం మనఆనన్దమ్। శాన్తి సమృద్ధ మమృతమ్। [2] ఇతి ప్రాచీనయోగ్యోపాస్స్వ (వాయౌ వ మృతమేకంచ॥)

తా:— పూర్వమంత్రమునందు భూరాదివ్యాహృతి స్వరూపుడైన హిరణ్యగర్భుడను పేరుగల బ్రహ్మ యొక్క అంగములు చెప్పబడినవి. ఆ బ్రహ్మను ప్రత్యక్షముగా పొందుటకును, ఉపాసించుటకును, హృదయాకాశ స్థానము చెప్పబడుచున్నది. ప్రత్యక్షముగా సర్వాత్మభావమును పొందుటకు మార్గమును చెప్పవలయునని ఈ అనువాకము అరంభింపబడినది. సర్వపరిపూర్ణుడగు ఆ ఈ ఆత్మ సర్వనాడులకును ఊర్ధ్వభాగమునందున్నదై, ప్రాణములకు స్థానమైన, అధోముఖముగా వ్రేలాడుచుండెడి మాంసపిండరూపమైన హృత్పద్మముయొక్క ప్రసిద్ధమగు ఆకాశమునందు. మనోమయుడును, మరణములేనివాడును, తేజోమయుడునై యున్నాడు. అట్టి పరమాత్మను పొందుటకు మార్గమేదియనిన, హృదయమునకంటె ఊర్ధ్వభాగమునందు సుషుమ్నా నాడి కలదు. ఆ సుషుమ్నా నాడి దవుడల మధ్యయందు మాంసఖండరూపమై స్తనమువలెనే వ్రేలాడుచున్నది. అది ఏ శిరః ప్రదేశమునందు కేశమూలము విభాగమును పొంది యున్నదో ఆ ప్రదేశమును పొంది శిరఃకపాలమును చీల్చుకొని బైలువెడలి యున్నది. అదియే బ్రహ్మప్రాప్తిమార్గము.

ఆత్మస్వరూపమును తెలిసికొనిన విద్వాంసుడు, ఆ మార్గముద్వారా బైలువెడలి భూరాదివ్యాహృతి స్వరూపములైన అగ్ని, వాయువు, ఆదిత్యబ్రహ్మములయందు ఆత్మస్వరూపుడై యుండి, స్వారాజ్యమును పొందుచున్నాడు. ఇట్లు పొంది సర్వస్వరూపుడగుటవలన సర్వమనస్సులకు అధిపతిత్వమును పొందుచున్నాడు. అట్టివాడు

సర్వవాక్కులకు ప్రభువును, సర్వచక్షుస్సులకు ప్రభువును, సర్వశ్రోత్రములకును ప్రభువును, సర్వవిజ్ఞానములకు ప్రభువును అగుచున్నాడు. ఇదేకాదు అతనికి అంతకంటె అధికమైన స్వరూపము నగుచున్నాడు. ఆకాశమువలెనే సూక్ష్మశరీరముకలిగి సర్వవ్యాపకమైనదియును, మూర్తామూర్తములు స్వరూపముగా కలదియును, సర్వప్రాణములును క్రీడాస్థానములుగా గలదియును, సుఖకరమగు మనస్సే ఆనందముగా గలదియును, శాన్తిచేత సమృద్ధమైనదియును మరణము లేనిదియునగు పరబ్రహ్మస్వరూపమునగు చున్నాడు. కనుక ప్రాచీనయోగ్యుడను పేరుగల ఓ శిష్యుడా! నీవు అట్టి పరబ్రహ్మమును ధ్యానించుము.

శీక్షావల్లి ప్రథమాధ్యాయః — సప్తమోఽనువాకః

మం. శ్లో॥ పృథివ్యన్తరిక్షం ద్యౌర్దిశోఽవాన్తరదిశాః। అగ్నిర్వాయురాదిత్యశ్చన్ద్రమా నక్షత్రాణి। ఆప ఓషధయో వనస్పతయ ఆకాశ ఆత్మా। ఇత్యధిభూతమ్। అథాధ్యాత్మమ్। ప్రాణో వ్యానోఽపాన ఉదానస్సమానః। చక్షుశ్శ్రోత్రం మనో వాక్త్వక్। చర్మ మాగ్ంసగ్ం స్నావాస్థి మజ్జా। ఏతదధివిధాయ ఋషిరవోచత్ పాఙ్క్తం వా ఇదం సర్వమ్। [1] పాఙ్క్తేనైవ పాఙ్క్తగ్ం స్పృణోతీతి। (సర్వమేకం చ॥)

తా:— పూర్వము వ్యాహృత్యాత్మకముగానున్న ఏ బ్రహ్మ ఉపాసింపదగినదిగా చెప్పబడినదో ఆ బ్రహ్మమునే ఇప్పుడు పృథివ్యాది స్వరూపముతో నుపాసనచేయుట చెప్పబడుచున్నది. పృథివ్యాదిపంచకమును, అగ్న్యాది పంచకమును, జలాదిపంచకమును, ఈ మూడును చేరి వెలుపల నుండెడి పాఙ్క్తత్రయ మనబడును. ఈ బాహ్య పాఙ్క్తత్రయమే, అధిభూతమును (ఈ అధిభూతమే అధిదైవతమున కుపలక్షణము. అనగా అధిభూతముచేతనే అధి దైవమును చెప్పబడినది). ప్రాణాదిపంచకమును, చక్షురాదిపంచకమును, చర్మాదిపంచకమును, ఈ మూడును చేరి అధ్యాత్మపాఙ్క్తత్రయమనబడును. ఇదియే అధ్యాత్మము. పంచసంఖ్యావిశిష్టమైన పృథివ్యాదికముతో గూడిన ఈ అధి భూతమునందు పంచసంఖ్యావిశిష్టమైన ప్రాణాదికముతో గూడిన అధ్యాత్మను కల్పించి వేదము, ఈ పరిదృశ్యమానమగు ఆకాశాది సమస్తమును పృథివ్యాదిపాఙ్క్తత్రయమును వల్లను ప్రాణాది పాఙ్క్తత్రయమువల్లను పుట్టినది గనుక సర్వ మును పాఙ్క్తమునుగా చెప్పెను. ఆధ్యాత్మికపాఙ్క్తముచేతనే బాహ్యమునందలి పృథివ్యాది పాఙ్క్తమును నింపి యిది అంతయు పాఙ్క్తముగానే యున్నదని తెలిసికొని, దీనిని ఆ వ్యాహృత్యాత్మకమైన హిరణ్యగర్భుడను పేరుగల బ్రహ్మ ముగానే యుపాసించెడివాడు ఆ బ్రహ్మస్వరూపమే అగుచున్నాడు.

శీక్షావల్లి ప్రథమాధ్యాయః — అష్టమోఽనువాకః

మం. శ్లో॥ ఓమితి బ్రహ్మ। ఓమితీదగ్ం సర్వం ఓమిత్యే తదనుకృతిర్హస్మ వా అప్యోశ్రావయేత్యా శ్రావయన్తి, ఓమితి సామాని గాయన్తి ఓగ్ం శోమితి శస్త్రాణిశగ్ంసన్తి॥ ఓమిత్యధ్వర్యుః ప్రతిగరం ప్రతిగృణాతి ఓమితి బ్రహ్మా ప్రసౌతి। ఓమిత్యగ్నిహోత్రమ నుజానాతి ఓమితి బ్రాహ్మణః ప్రవక్ష్యన్నాహ। బ్రహ్మోపాప్నవానీతి। బ్రహ్మైవో పాప్నోతి॥ [1] (ఓం దశ.)

తా:- ఇప్పుడు సమస్త ఉపాసనలకు అంగభూతమైన ఓంకారముయొక్క ఉపాసన విధింపబడుచున్నది. ఈ ఓంకారము పరాపరబ్రహ్మదృష్టిచేత ఉపాసింపబడినదై, పరబ్రహ్మప్రాప్తి సాధనమగుచున్నది. మనస్సుచేత ఈ ఓంకారమను శబ్దము బ్రహ్మముగా ధ్యానించవలయును. లోకమునందలి శబ్దస్వరూప మంతయు ఓంకారముచేతనే వ్యాప్తమైయున్నది. అటువంటి శబ్దస్వరూపముచేత చెప్పబడెడి సమస్తమును ఆ శబ్దాధీనమైన దగుటవలన ఈ సమస్తమును ఓంకారముగానే యున్నది. ఈ ఓంకారముపాస్యమగుటవలన సమస్తము ననుకరించియున్నది. కనుకనే వేదవేత్తలయొక్క సమస్తక్రియలు ఓంకారోచ్చారణ పూర్వకముగానే ప్రవర్తించుచున్నవి. అదెట్లనిన యజ్ఞమునందు బ్రహ్మ, అధ్వర్యుడు మొదలగు వారలందఱును ఓంకారోచ్చారణపూర్వకముగానే విధినిషేధాత్మకమైన సమస్త కర్మలను ప్రవర్తింపజేయుచున్నారు. బ్రాహ్మణుడు వేదస్వరూపమును పొందుదునని (పరమాత్మను పొందుదునని) ఓం అని ఉచ్చరించుచు వేదాధ్యయనాదులను చేయుచుపరబ్రహ్మమును పొందుచున్నాడు. ఇట్లు ఓంకార పూర్వకములైన సమస్త క్రియలును, ఏ కారణమువలన మిక్కిలి ఫలముగలవి యగుచున్నవో, ఏ కారణమువలన ఓంకారరహితములైన సమస్తక్రియలు ఫలరహితములై వ్యర్థము లగుచున్నవో, ఆ కారణమువలన ఓంకారమును పరబ్రహ్మస్వరూపమని ఉపాసన చేయవలయును.

శీక్షావల్లి — ప్రథమాధ్యాయః — నవమోఽనువాకః

మం. శ్లో॥ ఋతం చ స్వాధ్యాయ ప్రవచనేచ। సత్యం చ స్వాధ్యాయ ప్రవచనే చ। తపశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ। దమశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। శమశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। అగ్నయశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। అగ్నిహోత్రం చ స్వాధ్యాయ ప్రవచనే చ। అతిథయశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। మానుషం చ స్వాధ్యాయ ప్రవచనే చ। ప్రజా చ స్వాధ్యాయ ప్రవచనేచ। [1] ప్రజనశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। ప్రజాపతిశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। సత్యమితి సత్యవచా రాథీతరః। తప ఇతి తపోనిత్యః పౌరుశిష్టిః। స్వాధ్యాయ ప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః। తద్ధి తప స్తద్ధి తపః। (ప్రజాచ స్వాధ్యాయ ప్రవచనేచ షట్చ॥)

తా:- ఇంతకు పూర్వము జనుడు కేవల విజ్ఞానమువలననే స్వారాజ్యమును పొందుచున్నాడని చెప్పుటవలన శ్రౌతస్మార్తాది కర్మలు వ్యర్థమని శంక కలుగును. వ్యర్థతలేకుండ కర్మలు పురుషార్థమును గూర్చి సాధనములని చూపుటకు విజ్ఞానసాధనమైన కర్మ చేయవలసినదిగా ఇక్కడ తెలుపబడుచున్నది. జనుడు ఈ మంత్రమునందు చెప్పబడిన ఋతము మొదలైన ఉపాసనల నన్నిటిని మిక్కిలి ప్రయత్నముతో నుపాసించుచు అధ్యయనాధ్యాపనములే ముఖ్యముగా ననుష్ఠింపవలయును. ఇట్లు అనుష్ఠించుటకు ముగ్గురు ఋషుల మతభేదమును చూపించుచు ఆ మతభేదమునందును స్వాధ్యాయప్రవచనములే అతిప్రయత్నముతో ముఖ్యముగా ననుష్ఠించవలయునని చెప్పబడినదిగా దెలియజేయబడుచున్నది. అదెట్లనిన, రాథీతరగోత్రోత్పన్నుడైన సత్యవచసుడను ఆచార్యుడు, స్వాధ్యాయప్రవచనములనే ప్రధానముగా జేసికొని సత్యము ననుష్ఠింపవలయునని, పురుశిష్టుని పుత్రుడగు తపోనిత్యుడను ఆచార్యుడు, స్వాధ్యాయప్రవచనములనే ప్రధానముగా చేసికొని తపస్సును అనుష్ఠించవలయునని, ముద్గలుని పుత్రుడగు నాకుడను ఆచార్యుడు, స్వాధ్యాయ

ప్రవచనములనే ప్రధానముగా అతిప్రయత్నముతో అనుష్ఠించవలయునని చెప్పియుండిరి. ఇట్లు ఈ మంత్రమునందంతటను స్వాధ్యాయప్రవచనములే ప్రధానముగా చెప్పుటవలన అర్థజ్ఞానము స్వాధ్యాయాధీనమనియు పరమశ్రేయస్సు అర్థజ్ఞానాధీనమనియు, ఈ అర్థజ్ఞాన పరమశ్రేయస్సులకు కారణమైన స్వాధ్యాయమును మఱుపకయుండుటకును, ధర్మాభివృద్ధి కొఱకును, ప్రవచనమనియు, ఇదియే ముఖ్యమైన తపస్సుగా చెప్పబడినది. ఇట్లు స్వాధ్యాయ ప్రవచనములనే జనుడు ముఖ్యముగా అనుష్ఠించెనేని అర్థజ్ఞానము కలిగి ముక్తుడై బ్రహ్మస్వరూపి యగుచున్నాడని తెలియబడుచున్నది.

శీక్షావల్లి—ప్రథమాధ్యాయః—దశమోఽనువాకః

మం. శ్లో॥ అహం వృక్షస్య రేరివా। కీర్తిః పృష్ఠం గిరేరివ। ఊర్ధ్వపవిత్రో వాజినీవ స్వమృత మస్మి। ద్రవిణగ్ం సవర్చసమ్। సుమేధా అమృతోక్షితః। ఇతి త్రిశఙ్కోర్వేదానువచనమ్॥ (అహగ్ం షట్)

తా:— నేను నాశనస్వరూపమై, జన్మజరామరణాది రూపమగు దేహమను సంసారవృక్షమునకు అంతర్యామిగానుండి, ప్రేరకుడను, పర్వత పృష్ఠభాగమువలెనే ఖ్యాతిగలవాడను. జ్ఞానముచే ప్రకాశ్యమగు బ్రహ్మరూపము గలవాడను. సూర్యునియందువలెనే ప్రసిద్ధమును పరిశుద్ధమునగు ఆత్మతత్వస్వరూపుడను, మోక్షసుఖహేతువగుటవలన ధనమువంటి ప్రకాశాత్మకమగు ఆత్మతత్వ స్వరూపుడను. సంసారస్థిత్యుత్పత్తి సంహారములయందు నైపుణ్యముచే సర్వజ్ఞత్వ లక్షణరూపమైన మంచిబుద్ధిగలవాడను మరణధర్మము లేనివాడను, క్షీణింపనివాడను, ఈ ప్రకారము త్రిశంకు మహాఋషియొక్క ఆత్మైకత్వజ్ఞానానుకూలమైన వాక్యను. (త్రిశంకు ఋషియును, పఙ్క్తి ఛందస్సును, పరమాత్మ దేవతయును, బ్రహ్మవిద్యార్థరూపమైన జపమునందు వినియోగమును,) ఈ ప్రకారను ఋషి దేవతాఛందస్సులతో నుపాసించువాడు స్వాధ్యాయప్రాప్తిద్వారా అంతఃకరణ పరిశుద్ధికలిగి బ్రహ్మవిద్యాప్రాప్తిని పొందుచున్నాడు.

శీక్షావల్లి—ప్రథమాధ్యాయః—ఏకాదశోఽనువాకః

మం. శ్లో॥ వేదమనూచ్యాచార్యోఽన్తేవాసినమనుశాస్తి। సత్యం వద। ధర్మం చర। స్వాధ్యాయాన్మా ప్రమదః। ఆచార్యాయ ప్రియం ధన మాహృత్య ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః। సత్యాన్న ప్రమదితవ్యమ్। ధర్మాన్న ప్రమదితవ్యమ్। కుశలాన్న ప్రమది తవ్యమ్। భూత్యై న ప్రమదితవ్యమ్। స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్॥ [1] దేవపితృ కార్యాభ్యాం న ప్రమదితవ్యమ్। మాతృదేవో భవ। పితృదేవో భవ। ఆచార్య దేవో భవ। అతిథిదేవో భవ। యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని। నో ఇతరాణి। యాన్యస్మాకగ్ం సుచరితాని। తాని త్వయోపాస్యాని॥ [2] నో ఇతరాణి యే కే చాస్మ చ్ఛ్రేయాగ్ం సో బ్రాహ్మణాః। తేషాం త్వయాసనేన ప్రశ్వసితవ్యం। శ్రద్ధయా

దేయమ్। అశ్రద్ధయాఽదేయమ్। శ్రియా దేయమ్। హ్రియా దేయమ్। భియా దేయమ్।
సంవిదా దేయమ్। అథ యది తే కర్మవిచికిత్సా వా వృత్తవిచికిత్సా వా స్యాత్॥ [3]
యే తత్ర బ్రాహ్మణాస్సమ్మర్శినః। యుక్తా ఆయుక్తాః। అలూక్షా ధర్మకామాస్స్యుః।
యథా తే తత్ర వర్తేరన్। తథా తత్ర వర్తేథాః। అథాభ్యాఖ్యాతేషు। యే తత్ర బ్రాహ్మణాః
స్సమ్మర్శినః। యుక్తా ఆయుక్తాః। అలూక్షా ధర్మకామాస్స్యుః। యథా తే తేషు వర్తేరన్।
తథా తేషు వర్తేథాః। ఏష ఆదేశః। ఏష ఉపదేశః। ఏషా వేదోపనిషత్। ఏతదనుశాసనమ్॥
ఏవముపాసితవ్యమ్। ఏవముచైతదుపాస్యమ్। స్వాధ్యాయప్రవచనాభ్యాం న ప్రమది
తవ్యం, తాని త్వయోపాస్యాని విచికిత్సా వాస్యాత్తేషు వర్తేరన్ సప్తచ॥ [4]

తా:– ఈ అనువాకమునందు ఆచార్యుడు వేదాధ్యయనానంతరము శిష్యునకు బ్రహ్మజ్ఞానమునకంటె పూర్వము శ్రౌతస్మార్తాదికర్మలు చేయదగినవని ఉపదేశించుచున్నాడు. ఓ శిష్యుడా! నీవు సత్యమును పలుకుము. ధర్మమును చేయుము. అధ్యయనము విషయమున ప్రమాదమును పొందకుము. నీ ఆచార్యుడనైన నాకొఱకు కభీష్టమైన ధనమును తెచ్చి ఇచ్చి సంతానమునకు విచ్ఛేదము చేయక పుత్రోత్పత్తియందు పుత్రకామ్యాదికర్మచేత ప్రయత్నమును చేయుము. సత్యమునుండియు, ధర్మమునుండియు, ఆత్మరక్షణకొఱకైన కర్మనుండియు, ఐశ్వర్యముకొఱకైన మంగళయుక్తమగు కర్మనుండియు, దేవపితృకార్యమునుండియు, ప్రమాదమును పొందవద్దు. తల్లిదండ్రులను, ఆచార్యులను అతిథిని, దైవముగా దలంచుము. అనిందితములగు కార్యములను చేయుచు నిందితకార్యములను విడువుము. మనకు గల్గిన శుభములగు ఆచారములను చేయుచు అశుభములగు వానిని విడువుము. ఆచార్యత్వాది ధర్మములచేత మాకంటె ప్రశస్తులగు బ్రాహ్మణులెవరుగలరో వారికి ఆసనాది దానములచేత శ్రమను పోగొట్టుము, వారు చెప్పెడి ధర్మములను మాత్రమే గ్రహించుము, వారు ఏవైన కొన్ని ధర్మవిషయములను గూర్చి మాట్లాడుచుండగా అతివినయము గలవాడవై ఆ ధర్మసారములను మాత్రము గ్రహించుము. వారికి విరోధముగా నిట్టూర్పునైనను విడువకూడదు.

అట్టివారలకేమైనను ఇచ్చుట సంప్రాప్తమైనపుడు దానిని వారికి మిగుల శ్రద్ధతో, లజ్జతో, భయముతో, మిక్కిలి మైత్ర్యాది జ్ఞానముతో ఇయ్యవలయును. అశ్రద్ధతో నెంతమాత్రము ఇయ్యకూడదు. నీకు కర్మయందుగాని ఆచారము నందుగాని ఏదైనను సందేహము కలిగెనేని, ఆకాలమునం దాదేశమునందు ధర్మాధర్మవిచారణ సమర్థులును, ఆచార్యులును, స్వతంత్రులును, క్రూరతలేనివారును, కామహతులు కానివారునగు బ్రాహ్మణశ్రేష్ఠులు ఆ కర్మాచారములయం దెట్లు ప్రవర్తించుదురో, నీవును అట్లు ప్రవర్తించుము. అట్టి బ్రాహ్మణ శ్రేష్ఠులకును సందిగ్ధములగు కర్మాచారములయందు, ధర్మాధర్మ విచారణ సమర్థులును, ఆచార్యులును, స్వతంత్రులును, అక్రూరులును అకామహతులునై ఆయాకాలమునందు, ఆయా ప్రదేశమునందుండెడి బ్రాహ్మణ శ్రేష్ఠులు ఆ కర్మాచారములయం దెట్లు ప్రవర్తింతురో, నీవును అట్లే ప్రవర్తించుము. ఇదియే ఉపదేశము. ఇదియే వేదరహస్యము. ఈ ప్రకారముగానే ఉపాసన చేయదగినది.

శీక్షావల్లి—ప్రథమాధ్యాయః—ద్వాదశోఽనువాకః

మం. శ్లో॥ శం నో మిత్రశ్శం వరుణః శం నో భవత్వర్యమా। శం న ఇన్ద్రో బృహస్పతిః
శం నో విష్ణురురుక్రమః। నమో బ్రహ్మణే। నమస్తే వాయో। త్వమేవ ప్రత్యక్షం
బ్రహ్మాసి। త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మావాదిషమ్। ఋతమవాదిషమ్। సత్యమవాదిషమ్॥[1]
తన్మామావీత్। తద్వక్తారమావీత్। ఆవీన్మామ్। ఆవీద్వక్తారమ్। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

(సత్యమవాదిషం పఞ్చచ)

తా:— మిత్రుడును, వరుణుడును, అర్యముడును, ఇంద్రుడును, బృహస్పతియును, విష్ణువును, వీరలు క్రమముగా ప్రాణమునందును, అపానమునందును, నేత్రమునందును, బలమునందును,వాగ్బుద్ధులయందును, పాదములయందును, విద్యాశ్రవణధారణోపయోగ మగునటుల మాకు సుఖమును చేయుదురుగాక! వాయుదేవా! పరబ్రహ్మస్వరూపివైన నీకు నమస్కారము. ఏకారణమువలన నీవు ప్రత్యక్షమగు బ్రహ్మస్వరూపి వగుచున్నావో, ఆకారణమువలన నిన్ను ప్రత్యక్ష బ్రహ్మమునుగాను, శాస్త్రకర్తవ్యముల నతిక్రమింపని బుద్ధినిశ్చితమగు అర్థమైన ఋతమునుగాను, వాక్కాయములచేత సంపాదింపదగిన సత్యమునుగాను చెప్పితిని. ఇట్లు వాయువను పేరు కలిగిన నాచేత స్తుతింపబడుచుండెడి ఆ పరబ్రహ్మము నన్ను విద్యతో గూర్చుటచేతను, ఆచార్యుని వక్తృత్వసామర్థ్యముతో గూర్చుటచేతను, రక్షించునుగాక! యని విద్యార్థి యగు పురుషుడు ప్రార్థించుచున్నాడు. ఈ శాంతిత్రయము ఆధ్యాత్మికాది తాపత్రయ నివారణము కొరకని తెలియునది.

శిక్షావల్లి సమాప్తము - ప్రథమాధ్యాయము సమాప్తము

ఆనందవల్లి - [బ్రహ్మానందవల్లి]

ద్వితీయాధ్యాయః — ప్రథమోఽనువాకః

**మం.శ్లో॥ హరిః ఓం॥ సహ నావవతు। సహ నౌ భునక్తు; సహ వీర్యం కరవావహై।
తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై। ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥**

(తాత్పర్యము 18వ పేజీలో కలదు)

మం. శ్లో॥ బ్రహ్మవిదాప్నోతి పరమ్। తదేషాభ్యుక్తా। సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ। యో వేద
నిహితం గుహాయాం పరమే వ్యోమన్॥ [1] సోఽశ్నుతే సర్వాన్ కామాన్

సహ। బ్రహ్మణా విపశ్చితేతి। తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః। అద్భ్యః పృథివీ। పృథివ్యా ఓషధయః ఓషధీభ్యోఽన్నమ్ అన్నాత్పురుషః। [2] స వా ఏష పురుషోఽన్నరసమయః, తస్యేదమేవ శిరః। అయం దక్షిణః పక్షః। అయముత్తరః పక్షః। అయమాత్మా ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా। తదప్యేష శ్లోకో భవతి॥ [3]

తా:- (ఉపాధిరహితశుద్ధాత్మ దర్శనము కొఱకు ఈ బ్రహ్మవల్లి ఆరంభించబడుచున్నది) పరబ్రహ్మ స్వరూపమును తెలిసికొనిన జ్ఞాని పరబ్రహ్మను పొందుచున్నాడు. ఈ అర్థమునే ఈఋక్కు చెప్పుచున్నది. బ్రహ్మము సత్యమును, జ్ఞానమును అనంతమునైయున్నది. ఇట్టి పరబ్రహ్మము శ్రేష్ఠమగు అవ్యాకృతమను పేరుగల హృదయాకాశము నందలి బుద్ధి గుహయందున్నది. దీనిని ఎవడు తెలిసికొనుచున్నాడో వాడు సర్వజ్ఞస్వరూపమగు అపర బ్రహ్మముతో గూడ సమస్తకామములను పొందుచున్నాడు. ఇంతవరకును "బ్రహ్మవిదాప్నోతిపరం" అను వాక్యమును వివరించి తిరిగి ఆ అర్థమునే యింకను వివరించుటకు ఉత్తర గ్రంథము ఆరంభింపబడుచున్నది. ఆత్మ శబ్దవాచ్యమును ఈ మంత్రము నందు చెప్పబడిన సత్యజ్ఞానానంత స్వరూపము నగు ఆ పరబ్రహ్మమునుండి శబ్దమే గుణముగా కలిగి సమస్త భూతము లకును అవకాశమును ఇచ్చుచున్న ఆకాశము పుట్టినది. ఆ ఆకాశమునుండి శబ్దస్పర్శములను రెండు గుణములు గల వాయువు పుట్టినది, ఆ వాయువు వలన శబ్దస్పర్శరూపములను మూడు గుణములుగల అగ్ని పుట్టినది. ఆ అగ్ని వలన, శబ్దస్పర్శరూపరసములను నాలుగు గుణములుగల ఉదకములు పుట్టినవి. ఆ ఉదకమువలన, శబ్దస్పర్శ రూపరస గంధములను అయిదు గుణములుగల భూమియును పుట్టినది.

ఆ భూమివలన తరుగుల్మలతాదులును సమస్తసస్యములును, ఇవియే స్వరూపముగాగల ఓషధులును పుట్టినవి. ఆ ఓషధులవలన అన్నము పుట్టినది. రేతోరూపముగా పరిణమించి ఆ అన్నమువలన శిరస్సును హస్తమును మొదలైన అవయవములతో గూడిన ఆకృతిగల పురుషుడు పుట్టెను. ఆ పురుషుడు అన్నరసస్వరూపుడు. (సర్వావయవముల వలన పురుషాకృతి భావితమై తేజస్సంభూత మగు రేతస్సు వలన పుట్టెడివాడు) ఈ ప్రకారము రేతస్సువలన పుట్టిన అన్నరసరూపమైన ఆ పురుషునకు సమస్తావయవములలో ప్రసిద్ధముగానుండు ఇదియే శిరస్సు. ఈ దేహముయొక్క దక్షిణభాగము దక్షిణపక్షము, ఉత్తరభాగము ఉత్తరపక్షము. అన్ని అవయవములకును ఈ దేహముయొక్క మధ్య భాగమే ఆత్మ. గోవుపుచ్ఛాకృతిగా నుండెడి ఈ దేహముయొక్క నాభిక్రింది ప్రదేశమగు పాదాదికము, ఈ దేహమును నిలుపుట కాధారమై పుచ్ఛముగా నున్నది. ఇట్లుండెడి ఈ పురుషాకృతిని ప్రధానముగా జేసికొని ఉత్తరమునందు చెప్ప బోయెడి ప్రాణమయాదికోశములయొక్క స్వరూపత్వసిద్ధియును, మూసయందు కరిగి పోయబడిన రాగి విగ్రహము వలెనే యగుచున్నది. ఇట్లు బ్రాహ్మణోక్తమైన అర్థమునందు అన్నమయమైన ఆత్మను ప్రకాశింపచేయుచున్న ఈ మంత్రమగుచున్నది.

ఆనందవల్లి [బ్రహ్మానందవల్లి] ద్వితీయాధ్యాయః — ద్వితీయోఽనువాకః

మం. శ్లో॥ అన్నాద్వై ప్రజాః ప్రజాయంతే। యాః కాశ్చ పృథివీగ్ం శ్రితాః। అథో అన్నేనైవ జీవంతి। అథైనదపియంత్యంతతః। అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠమ్। తస్మాత్సర్వౌషధ ముచ్యతే। సర్వం వై తేఽన్నమాప్నువంతి। యేఽన్నం బ్రహ్మోపాసతే। అన్నం హి భూతానాం జ్యేష్ఠమ్। తస్మాత్సర్వౌషధముచ్యతే॥ (1) అన్నాద్భూతాని జాయంతే। జాతాన్యన్నేన వర్ధన్తే అద్యతే ఽత్తి చ భూతాని; తస్మాదన్నం తదుచ్యత ఇతి తస్మాద్వా ఏతస్మాదన్నరస మయాత్। అన్యోఽంతర ఆత్మా ప్రాణమయః తేనైష పూర్ణః। స వా ఏష పురుషవిధ ఏవ। తస్య పురుషవిధతామ్। అన్వయం పురుషవిధః। [2] తస్య ప్రాణ ఏవ శిరః। వ్యానో దక్షిణః పక్షః। అపాన ఉత్తరః పక్షః। ఆకాశ ఆత్మా। పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా తదప్యేష శ్లోకో భవతి॥ [3]

తా:- అన్నమువలననే సమస్తప్రజలు పుట్టుచున్నారు. ఈ భూమిని ఆశ్రయించి యుండెడి వన్నియు అన్నముచేతనే జీవధారణమును చేయుచున్నవి. జీవితకాలముయొక్క అంతమునందు తిరిగి అన్నియు అన్నమునే పొందుచున్నవి. ఇట్లు అన్నము అన్నిటియొక్క జన్మస్థితిలయములకు హేతు వగుట వలన సమస్త భూతములకు కారణమై యున్నది. ఆ కారణమువలననే అది సర్వమునకును ఔషధముగా నున్నది. ఇట్టి సర్వకారణమగు అన్నమును పరబ్రహ్మ స్వరూపముగా ఉపాసించెడివారు సమస్తస్వరూపమైన అన్నమును పొందుచున్నారు. సర్వమునకును ఔషధరూపమైన అన్నము సర్వమునకు కారణమై అన్నిటికి ముందు పుట్టినదిగా జెప్పబడుచున్నది. కనుక ఈ అన్నమువలననే సమస్త భూతములు పుట్టుచున్నవి. పుట్టిన ఈ భూతములన్నియు అన్నముచేతనే వృద్ధిపొందుచున్నవి ఇప్పుడు దీనికి అన్నమను పేరు వచ్చుటకు కారణము చెప్పబడుచున్నది. ఏమనిన, దీనిచేతనే అన్ని భూతములు రక్షింపబడుచున్నవి. భూతము లన్నియు దీనిని భక్షించుచున్నవి, కనుకనే ఇది అన్నమని చెప్పబడుచున్నది.

ఇది అన్నమయాత్మ కంటె వేరై అంతరమైన ఆత్మస్వరూపము ప్రాణమయముచే ఈ అన్నమయము నిండింపబడియున్నది. ఆ ఈ ప్రాణమయము అన్నరసవికారమైన కరచరణాద్యాకృతిగల పురుషరూపమే. ఈ ప్రాణమయమునకు పురుషాకారము ఆ అన్నమయముయొక్క పురుషాకృతి ననుసరించియే కలుగుచున్నది. ఇట్టి ప్రాణమయమునకు పురుషాకృతి నిరూపింపబడుచున్నది. అదెట్లనగా, ఆ ప్రాణమయమునకు ముఖనాసికముల ద్వారా బయలు వెడలెడి వాయుభేదమగు ప్రాణవృత్తియే శిరస్సు. వ్యానవాయువృత్తి దక్షిణపార్శ్వము, అపానవాయువృత్తి ఉత్తర పక్షము. ఆకాశమునందున్న సమానమను పేరుగల వాయువృత్తి అన్నిటికిని సమత్వేన, మధ్యయం దుండుటవలన ఆత్మ స్వరూపమైనది. ఈ సర్వమునకు స్థితిహేతువగు భూమి ప్రాణాత్మకు పుచ్ఛాకృతిగా నున్నది ఇట్లు మూసయందు కరగి పోసిన తామ్రవిగ్రహాదులకువలెనే పురుషాకృతియగు అన్నమయమునందు నిండియుండెడి ప్రాణమయమునకును, అన్నమయమునకువలెనే శిరః పాదాద్యాకృతిమత్త్వము ఉన్నది. ఆ అర్థమునందు ఈ మంత్రమగుచున్నది.

ఆనందవల్లి—[బ్రహ్మానందవల్లి] ద్వితీయాధ్యాయః — తృతీయోఽనువాకః

మం. శ్లో॥ ప్రాణం దేవా అనుప్రాణంతి। మనుష్యాః పశవశ్చ యే। ప్రాణో హి భూతానామాయుః। తస్మాత్సర్వాయుషముచ్యతే। సర్వమేవ త ఆయుర్యంతి। యే ప్రాణం బ్రహ్మోపాసతే। ప్రాణో హి భూతానామాయుః। తస్మాత్సర్వాయుషముచ్యత ఇతి। తస్యైష ఏవ శారీర ఆత్మా। యః పూర్వస్య॥ (1) తస్మాద్వా ఏతస్మాత్ప్రాణమయాత్ అన్యోంతర ఆత్మా మనోమయః తేనైష పూర్ణః। స వా ఏష పురుషవిధ ఏవ। తస్య పురుషవిధతామ్। అన్వయం పురుషవిధః। తస్య యజురేవ శిరః। ఋగ్దక్షిణః పక్షః సామోత్తరః పక్షః। ఆదేశ ఆత్మా॥ (2) అథర్వాఙ్గిరసః పుచ్ఛం ప్రతిష్ఠా। తదప్యేష శ్లోకో భవతి॥

తా:- అగ్ని మొదలగు దేవతలును, ఆ దేవతలే అధిష్ఠానములుగాగల చక్షురాదీంద్రియములును, మనుజులును, పశువులును, ఈ మొదలైనవన్నియును వాయుస్వరూపమగు చలనాది ప్రాణ వ్యాపారముగల ప్రాణము ననుసరించియే, ప్రాణవ్యాపారమును చేయుచున్నవి. కనుక జీవులు పరిచ్ఛిన్నమైన అన్నమయముచేతనే ఆత్మస్వరూపములు గలవారుకారు. ఆకారణమువలన మనుష్యదేహములు అంతట వ్యాపించియుండెడిసాధారణమైన అంతర్గతమగు ప్రాణముచేతనే ఆత్మస్వరూపములు కలవగుచున్నవి. ఈ ప్రకారము పూర్వపూర్వమునువ్యాపించినవియును,ఉత్తరోత్తరము సూక్ష్మములును ఆనందమయము అంతముగా గలవియును,ఆకాశాదిభూతములచేనైనవియను, అజ్ఞానముచేజేయబడినవియునగు మనోమయాదులచేతమనుష్యాదులందరు ఆత్మస్వరూపముగల వారలగుచున్నారు. అదెట్లనిన,అనేకవిధములగు పొట్టుగల కోద్రవములు (అటికలు. లేక అష్కు:) వలెనే స్వాభావికమైన అకాశాదికమునకు కారణమును, నిత్యమును, వికారములేనిదియును సర్వమునుపొందినదియును, సత్యజ్ఞానానంతలక్షణమును, పంచకోశాతీతమునగు సర్వాత్మచేతనే మనుష్యాదులు ఆత్మస్వరూపము గలవారలగుచున్నారు.

అందరికిని పరమార్థముగా అదియే ఆత్మ. ఈ అర్థముకొఱకే ప్రాణాద్యాత్మలు చెప్పబడినవి. ఎంతవరకు ఈ దేహమునందు ప్రాణముండునో, అంతవరకే జీవముంటున్నది. కనుక ప్రాణమే సర్వమునకు జీవముగా చెప్పబడుచున్నది. ఇట్టి ప్రాణమును ఎవరు బ్రహ్మస్వరూపముగా ఉపాసించుచున్నారో, వారు సమస్త ఆయుస్సును (నూరు సంవత్సరముల ఆయుర్దాయమును) పొందుచున్నారు. (అట్టివారు ఆయుర్దాయనాశముకంటె పూర్వము అపమృత్యువుచేత మరణమును పొందరు.) ఆకారణమువలన ప్రాణము సర్వమునకు ఆయుస్సుగా చెప్పబడుచున్నది. ఇట్లు ప్రాణమయ కోశనిర్ణయము, పూర్వోక్తమైన ఆ అన్నమయమునకు అంతరమగు ఆత్మస్వరూపమైన ప్రాణమయమునకంటె ఇతర మగు మనోమయము అంతరమగు నాత్మస్వరూపము; అటువంటి మనోమయాత్మచే ఈ ప్రాణమయము నిండియున్నది. కనుక ఆ ప్రాణమయముయొక్క పురుషాకృతి ననుసరించియే ఈ మనోమయమును పురుషాకృతియైనది. ఈ ప్రకారము పురుషాకృతియైన మనోమయమునకు శిరఃపాణ్యాదిమత్త్వము నిరూపింపబడుచున్నది. ఎట్లనిన ఇట్టి మనోమయమునకు యజుర్వేదము శిరస్సు; ఋగ్వేదము దక్షిణపార్శ్వము; సామవేదము ఉత్తరపార్శ్వము ఉపదేశార్థములగు విశేషములనుచెప్పెడి బ్రాహ్మణము ఆత్మస్వరూపము. ఇటువంటి పురుషాకృతియగు మనోమయమును,

అథర్వాంగిరసులను ఋషులచేత జూడబడిన మంత్రవిశేషములు పుచ్ఛాకృతియై నిలుపుట కాధారమైయున్నవి. ఇట్లు మనోమయ ప్రకాశకమగు మంత్రమగుచున్నది.

ఆనందవల్లి — [బ్రహ్మానందవల్లి] ద్వితీయాధ్యాయః — చతుర్థోఽనువాకః

మం. శ్లో॥ యతో వాచో నివర్తంతే। అప్రాప్య మనసా సహ । ఆనందం బ్రహ్మణో విద్వాన్. న బిభేతి కదాచనేతి। తస్యైష ఏవ శారీర ఆత్మా। యః పూర్వస్య। తస్మాద్వా ఏతస్మాన్మనోమయాత్। అన్యోఽంతర ఆత్మా విజ్ఞానమయః। తేనైష పూర్ణః। సవా ఏష పురుష విధ ఏవ॥ [1] తస్య పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః। తస్య శ్రద్ధైవ శిరః ఋతం దక్షిణః పక్షః। సత్యముత్తరః పక్షః। యోగ ఆత్మా । మహః పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి॥

తా:- వాక్కులు వాఙ్మనోవిశిష్టమైన మనోమయమునుండి బ్రహ్మానందము పొందలేక మనస్సుతో కూడ మరలుచున్నవి. అట్టి మనోమయ బ్రహ్మకు ఉపాసనఫలభూతమగు అదిదైవికానందమును తెలిసికొనిన విద్వాంసుడు గర్భవాసాది దుఃఖమునుండి ఎప్పుడును భయపడడు. ఇట్టి వేదాత్మయగు మనోమయాత్మయే పూర్వము చెప్పిన ప్రాణమయమునకు ఆత్మ స్వరూపముగా ఉన్నది. ఇది మనోమయాత్మ. ఇట్టి మనోమయముకంటె ఇతరమగు విజ్ఞానమయాత్మ అభ్యంతరమగు ఆత్మస్వరూపమును అట్టి అంతరమైన విజ్ఞానమయాత్మచేత మనోమయను నిండియున్నది. ఈ విజ్ఞానమయాత్మ ఆ మనోమయముయొక్క పురుషాకృతిత్వమును అనుసరించి పురుషస్వరూపమైనది. అట్టి పురుషాకృతి గలిగి నిశ్చయాత్మకము, వేదార్థ విషయకమునగు బుద్ధి స్వరూపమైన విజ్ఞానమయాత్మకు శిరః పాణ్యాదులేవియనగా ఆసక్తియే శిరస్సు, యథాశాస్త్రకర్తవ్యముగా బుద్ధినిశ్చితమైన ఋతము దక్షిణపార్శ్వము. సత్య స్వరూపము ఎడమ పార్శ్వము. సమాధానము ఆత్మస్వరూపము. ఇట్టి శిరఃపాణ్యాదులుగల విజ్ఞానమయమునకు మహత్తత్త్వము పుచ్ఛాకృతియై నిలుపుచున్నది. ఇట్లు విజ్ఞానమయ ప్రకాశకమగు మంత్రము.

ఆనందవల్లి – [బ్రహ్మానందవల్లి] ద్వితీయాధ్యాయః – పంచమోఽనువాకః

మం. శ్లో॥ విజ్ఞానం యజ్ఞం తనుతే। కర్మాణి తనుతేఽపి చ। విజ్ఞానం దేవాః సర్వే। బ్రహ్మ జ్యేష్ఠముపాసతే। విజ్ఞానం బ్రహ్మ చేద్వేద। తస్మాచ్చేన్న ప్రమాద్యతి। శరీరే పాప్మనో హిత్వా। సర్వాన్ కామాన్ సమశ్నుత ఇతి । తస్యైష ఏవ శారీర ఆత్మా। యః పూర్వస్య॥ [1] తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్ । అన్యోఽన్తర ఆత్మానందమయః। తేనైష పూర్ణః। స వా ఏష పురుషవిధ ఏవ। తస్య పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః। తస్య ప్రియమేవ శిరః। మోదో దక్షిణః పక్షః। ప్రమోద ఉత్తరః పక్షః। ఆనంద ఆత్మా॥ (2) బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి॥

తా. లోకమునందు విజ్ఞానముగలవాడే శ్రద్ధాపూర్వకముగా యజ్ఞమును జేయుచున్నాడు కాన విజ్ఞానమే యజ్ఞాది సమస్తకర్మలకు కర్తగా నున్నది సమస్తమునకు మొదటిదగు నీ విజ్ఞానమునే ఇంద్రాది దేవతలందఱును బ్రహ్మ స్వరూపముగా ధ్యానించుచున్నారు ఇట్టి మహత్స్వరూపమైన బ్రహ్మయొక్క ఉపాసనవలననే ఆ ఇంద్రాదులు జ్ఞానైశ్వర్యములు గలవార లగుచున్నారు అట్టి విజ్ఞానమును బ్రహ్మముగా తెలిసికొని పూర్వము చెప్పిన అన్నమయాదులయం దాత్మభావనను విడిచి బ్రహ్మ స్వరూపమైన విజ్ఞానమయమునందు ఆత్మ భావనను చేయుచు ప్రమాదమును పొందడేని అట్టివాడు ఈ శరీరమునందే పాపములను విడిచి (అనగా శరీరము పోగానే శరీరమునందు పుట్టిన పాపములన్నిటిని ఛత్రిపాయమునందు నీడను వలెనే విడిచి) బ్రహ్మస్వరూపమగు విజ్ఞానమయాత్మతోనే అన్ని కోరికలను అనుభవించుచున్నాడు ఇదియే విజ్ఞానమయాత్మ ఈ విజ్ఞానమయాత్మయే, పూర్వము చెప్పిన మనోమయాత్మకు అంతరంగమగు ఆత్మస్వరూపము అట్టి ఆనందాత్మచేత నీవిజ్ఞానాత్మ నిండియున్నది ఆ విజ్ఞానాత్మయొక్క పురుషాకృతి కలిగిన ఆనందాత్మకు శిరఃపాణ్యాదులేవి యనిన పుత్రాదిదర్శనమువలన పుట్టిన ప్రేమయే శిరస్సు ప్రియలాభనిమిత్తమగు హర్షము కుడి పార్శ్వము మిక్కిలి అధికమైన ఆ ప్రియలాభనిమిత్తమగు హర్షమే ఎడమ పార్శ్వము సుఖసామాన్యము ఆత్మస్వరూపము ఈ ప్రకారము శిరః పాణ్యాదులు గల ఆనందమయమును విద్యా పరికల్పితమగు ద్వైత ప్రపంచమునకు అవసానభూతమును అద్వైతమునగు పరబ్రహ్మము పుచ్ఛాకృతియై నిలుపుట కాధారమైయున్నది. ఇట్లానందమయ ప్రకాశకమగు మంత్రమగుచున్నది

ఆనందవల్లి—(బ్రహ్మానందవల్లి) ద్వితీయాధ్యాయః—షష్ఠోఽనువాకః

మం శ్లో అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేద చేత్ అస్తిబ్రహ్మేతి చేద్వేద సంతమేనం
తతో విదురితి తస్యైష ఏవ శారీర ఆత్మా యః పూర్వస్య అథాతోనుప్రశ్నాః
ఉతావిద్వానముం లోకం ప్రేత్య కశ్చన గచ్ఛతీ 3 అహో విద్వానముం లోకం
ప్రేత్య [1]కశ్చిత్సమశ్నుతా 3 ఉ సోఽకామయత బహు స్యాం ప్రజాయేయేతి స
తపోఽతప్యత సతపస్తప్త్వా ఇదగ్ం సర్వమసృజత యదిదం కించ తత్సృష్ట్వా
తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య (2) సచ్చ త్యచ్చాభవత్ నిరుక్తం చానిరుక్తంచ
నిలయనం చానిలయనం చ విజ్ఞానం చావిజ్ఞానం చ సత్యం చానృతంచ
సత్యమభవత్ యదిదం కించ తత్సత్యమిత్యాచక్షతే తదప్యేష శ్లోకో భవతి

తా:- పరబ్రహ్మము లేనిదని తెలిసికొనలేనివాడు లేనివాడుగానే (పురుషార్థ విహీనుడుగానే) అగుచున్నాడు పరబ్రహ్మము ఉన్నదని తెలిసికొనినయెడల (బ్రహ్మవేత్తలు) ఈ తెలిసికొనినవానిని ఉన్నవానినిగా (బ్రహ్మ స్వరూపముతో నున్నవానిగా) తెలిసికొనుచున్నారు పూర్వము చెప్పబడిన ఆ విజ్ఞానమయమునకు విజ్ఞానమయకోశమందైన ఆత్మ స్వరూపము ఈ ఆనందమయమే ఆ కారణమువలన (ఆచార్యునియొక్క మాటను) అనుసరించినప్రశ్నలు వినుచున్నాడు విద్వాంసుడుకానివాడును మరణముపొంది ఈ లోకమును (ఈ పరమాత్మను) పొందుచున్నాడా?

పొందదముదేదా?) ఒకానొకడగు విద్వాంసుడు మరణముచుపొంది ఈ లోకమును (ఈ పరమాత్మను) పొందు చున్నాడా? ఈ ప్రశ్నల కుత్తరమును చెప్పుట కుత్తరగ్రంథము ఆరంభింపబడుచున్నది ఆ పరమాత్మ అనేకవిధము లుగా (కావలయును) పుట్టవలయునని కోరెను ఆ పరమాత్మ తపస్సును చేసెను (ఆత్మ సృజింపదగిన జగత్తుయొక్క రచనా విషయమైన యాలోచనను చేసెను) ఆ పరమాత్మ తపస్సును చేసి ఈ సమస్తమైన జగత్తును సృజించెను. ఈ సమస్తమగు జగత్తును సృజింపబడిన యా జగత్తునే అనుసరించి ప్రవేశించెను సృజింపబడిన ఆ జగత్తును అనుసరించి ప్రవేశించి . మూర్తస్వరూపముగాను అమూర్త స్వరూపముగాను తానే ఆయెను (ఈ చెప్పబోయెడి నిరుక్తాదిశబ్దములు క్రమముగా ఆ మూర్తామూర్తములకు విశేషణములుగా తెలిసికొనవలయును) నిష్కృష్టమైనదియును ఆశ్రయమైనదియును చేతనరూపమైనదియును సత్యస్వరూపమైనదియునగు మూర్త స్వరూపమును అమూర్త స్వరూపమును ఆశ్రయముకానిదియును చేతనరూపము కానిదియును (అమూర్తస్వరూపమున్ను) ఈ సమస్తమున్ను పరమార్థ సత్యములు సత్యజ్ఞానానందాత్మకమునైన పరమార్థసత్యమగు పరబ్రహ్మము ఈ చెప్పబడినసమస్తమే (మూర్తా మూర్తాదిధర్మ జాతమంతయు) బ్రహ్మవేత్తలు పరమార్థసత్యస్వరూపమగు ఆ పరబ్రహ్మమును చెప్పుచున్నారు ఆయర్థము నందు ఈ మంత్రము అగుచున్నది

ఆనందవల్లి—(బ్రహ్మానందవల్లి) ద్వితీయాధ్యాయః—సప్తమోఽనువాకః

మ శ్లో అసద్వా ఇదమగ్ర ఆసీత్। తతో వై సదజాయత తదాత్మానగ్ం స్వయమకురుత తస్మాత్తత్సుకృతముచ్యత ఇతి యద్వై తత్సుకృతమ్ రసో వై సః రసగ్ం హ్యేవాయం లబ్ధ్వాఽఽనందీ భవతి కో హ్యేవాఽన్యాత్కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందో న స్యాత్ ఏష హ్యేవాఽఽనందయాతి [1] యదా హ్యేవైష ఏతస్మిన్న దృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విందతే అథ సోఽభయం గతో భవతి యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమంతరం కురుతే అథ తస్య భయం భవతి తత్త్వేవ భయం విదుషోఽమన్వానస్య తదప్యేష శ్లోకో భవతి [2]

తా. పూర్వమునందు పరబ్రహ్మస్వరూపముగా జెప్పబడిన ఈ ప్రపంచము సృష్టికి పూర్వము వ్యాకృతమై నామరూపవిశేషములకు విపరీతమగు అవ్యాకృతమైన పరబ్రహ్మముగానే యుండెను అట్టి అవ్యాకృత పరబ్రహ్మము నుండియే ప్రవిభక్తమగు నామరూపవిశేషములగల జగత్తు పుట్టెను ఏ కారణమువలన ఆ పరబ్రహ్మము ఈ ప్రకారము తన్ను తాను చేసికొనెనో ఆ కారణమునుండియే బ్రహ్మము స్వకర్తృక మైనదని చెప్పబడుచున్నది ఇట్లు స్వకర్తృక మైన ఆ పరబ్రహ్మము తృప్తి హేతువగు ఆనందకరమైన రస స్వరూపముగా నున్నది ఇట్టి రస స్వరూపము జీవి పొంది సుఖవంతుడగుచున్నాడు ఈ సుఖస్వరూపమైన పరమాత్మ హృదయాకాశమునందు లేనియెడల ఎవడు ప్రాణా పానాది వ్యాపారమును చేయును? ఈ పరమాత్మయే లోకమును సుఖపెట్టుచున్నాడు సాధకుడగు ఈ జీవుడు కనపడనిది యును శరీరము లేనిదియు చెప్పశక్యముగానిదియును నిరాధారమైనదియునగు ఈ పరబ్రహ్మమునందు భయరహిత మైన ఆత్మభావమును ఎప్పుడు పొందునో అప్పుడే భయరహితమగు పరబ్రహ్మమును పొందినవాడగుచున్నాడు ఈ జీవుడు ఎప్పుడు ఈ పరబ్రహ్మమునందు భేదమును కలుగజేసి కొనుచున్నాడో ఆ జీవునకు భయమే కలుగుచున్నయది ఈ యర్థమునందు ఈ మంత్రము ఉన్నది

ఆనందవల్లి—[బ్రహ్మానందవల్లి] ద్వితీయాధ్యాయః—అష్టమోఽనువాకః

మం. శ్లో భీషాఽస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః భీషాఽస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతి పఞ్చమ ఇతి సైషాఽఽనన్దస్య మీమాగ్ంసా భవతి యువా స్యాత్సాధు యువాధ్యాయకః ఆశిష్ఠో ద్రఢిష్ఠో బలిష్ఠః తస్యేయం పృథివీ సర్వా విత్తస్య పూర్ణా స్యాత్ స ఏకో మానుష ఆనన్దః శ్రోత్రియస్య చాకామహతస్య [1] తే యే శతం మానుషా ఆనన్దాః స ఏకో మనుష్యగన్ధర్వాణామానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతం మనుష్య గన్ధర్వాణామానన్దాః స ఏకో దేవగన్ధర్వాణా మానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతం దేవగన్ధర్వాణామానన్దాః సఏకః పితౄణాం చిర లోకలోకానామానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతం పితౄణాం చిరలోకలోకానామానన్దాః [2] స ఏక ఆజానజానాం దేవానామానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతమాజానజానాం దేవానా మానన్దాః స ఏకః కర్మ దేవానాం దేవానామానన్దః యే కర్మణా దేవానపియన్తి శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతం కర్మదేవానాం దేవానామానన్దాః స ఏకో దేవానామానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తేయేశతం దేవానామానన్దాః [3]స ఏక ఇన్ద్రస్యానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతమిన్ద్రస్యానన్దాః స ఏకో బృహస్పతేరానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతం బృహస్పతేరానన్దాః స ఏకః ప్రజాపతేరానన్దః శ్రోత్రియస్య చాకామహతస్య తే యే శతం ప్రజాపతే రానన్దాః స ఏకో బ్రహ్మణ ఆనందః [4] శ్రోత్రియస్య చాకామహతస్య స యశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః స య ఏవం విత్ అస్మాల్లోకా త్ప్రేత్య ఏతమన్నమయ మాత్మానముపసంక్రామతి ఏతం ప్రాణమయమాత్మానముపసంక్రామతి ఏతం మనోమయమాత్మానముపసంక్రామతి ఏతం విజ్ఞానమయ మాత్మానముపసంక్రామతి [5] ఏత మానందమయమాత్మాన ముపసంక్రామతి తదప్యేషశ్లోకో భవతి

తా.. వాయువు పరబ్రహ్మము వలన భయముచేత వీచుచున్నది సూర్యుడు భయముచేత ఉదయించు చున్నాడు పరబ్రహ్మమువలన భయముచేత అగ్నియును ఇంద్రుడును అయిదవవాడగు యముడును ప్రవర్తించు చున్నారు

(ఇపుడు బ్రహ్మానందము విచారింపబడుచున్నది) యౌవ్వనము సాధుత్వము వేదాధ్యయనము పరిజనము, శరీరదృఢత్వము ధైర్యము బలము, భూతలమంతయు ఏలునట్టి శక్తి కలిగి ఈ భూమి అంతయు ధనముతో నిండినచో అది ఒక మనుష్యానందమని చెప్పబడును (ఇట్టి ఆనందము వేదార్థ మెఱిగిన శ్రోత్రియుడును, కామ రహితుడు అగు బ్రహ్మవేత్తకును కూడా కలదు)

ఇట్టి మనుష్యానందమునకు నూఱురెట్లుకలది మనుష్య గంధర్వానందము దానికి నూఱురెట్లుకలది దేవగంధర్వానందము దానికి నూఱింతలు కలది పితృదేవతలయొక్క ఆనందము దానికి నూఱురెట్లు కలది అజానజ దేవతల యొక్క ఆనందము దానికి నూరింతలు కలది కర్మదేవతల ఆనందము (కర్మదేవతలనగా కర్మచే దేవత్వమును పొందిన వారు) దానికి నూఱురెట్లు కలది దేవానందము దానికి నూరురెట్లు కలది ఇంద్రానందము దానికి నూరింతలు కలది బృహస్పతి ఆనందము దానికి నూఱురెట్లు కలది ప్రజాపతి ఆనందము దానికి నూఱురెట్లు అధికమైన బ్రహ్మానందము. ఆ బ్రహ్మము మనుజుని హృదయ మందున్నది ఈ ఆనందము లన్నియును వేదార్థమెరిగిన శ్రోత్రియునకును కామ రహితునకుకూడ కలవు. మనుజుని యందలి ఈ ఆనందరూప బ్రహ్మమేది కలదో, సూర్యునియందే బ్రహ్మము కలదో, ఆ రెండును ఒకటియే ఇట్లు తెలిసికొనినవాడు విషయములం దపేక్షలేనివాడై అన్నమయ కోశమును దాటుచున్నాడు (ఆత్మకంటె అది వేఱని తెలిసికొనుచున్నాడు) అట్లే మనోమయ విజ్ఞానమయ ఆనందమయ కోశములను కూడ ఆత్మ కాదని యెఱుంగుచున్నాడు ఈ అర్థమునే ఈ మంత్రము చెప్పుచున్నది

ఆనందవల్లి [బ్రహ్మానందవల్లి) — ద్వితీయాధ్యాయః — నవమోఽనువాకః

మం. శ్లో॥ యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చనేతి ఏతగ్ం హవావ న తపతి కిమహగ్ం సాధు నాకరవమ్ కిమహం పాపమకరవమితి స య ఏవం విద్వానేతే ఆత్మానగ్ం స్పృణుతే ఉభేహ్యేవైష ఏతే ఆత్మానగ్ం స్పృణుతే య ఏవం వేద [1] ఇత్యుపనిషత్

— ఇత్యానన్దవల్లీ ద్వితీయో ఽ ధ్యాయః సమాప్తః —

తా:- ఏ పరబ్రహ్మమునుండి వాక్కులు మనస్సుతోగూడా పొందకయే వెనుకకు పోవుచున్నావో, ఆ పరబ్రహ్మముయొక్క ఆనందమును తెలిసికొనినవాడు దేనివలనగూడా భయపడడు ఈ ప్రకారము వాఙ్మనస్సులకు విషయముగాక అతీంద్రియమై యుండెడి పరబ్రహ్మమును ఈ పూర్వముచెప్పిన ప్రకారముతెలిసికొనువాడుదేనినుండియు భయమును పొందడు ఆ విద్వాంసుడు పుణ్యపాపములను ఆత్మభావనతోనే చూచుచు ఆనందమును పొందుటవలన వానిని మరణకాలమునందు ఈ పుణ్యపాపములు దుఃఖపెట్టజాలవు.

మం. శ్లో॥ బ్రహ్మవి దిద మయ మిదమేకవింశతిః అన్నా దన్నరస మయాత్, అన్నాత్ ప్రాణో వ్యానోఽ పాన ఆకాశః పృథివీ పుచ్ఛం షడ్వింశతిః; ప్రాణం యజుర్ ఋక్ సామాదేశోఽ థర్వాంగి రసః పుచ్ఛం ద్వావింశతిః యతః శ్రద్ధర్తం సత్యం యోగో మహోఽష్టాదశ; విజ్ఞానం ప్రియం మోదః ప్రమోద ఆనందో బ్రహ్మపుచ్ఛం ద్వావింశతిః; అసన్నే వాథాష్టావింశతిః; అనత్ షోడశ; భీషాఽస్మాన్మానుషో మనుష్య

గంధర్వాణాం దేవగంధర్వాణాం పితౄణాం చిరలోకలోకానా మాజానజానాం కర్మ దేవానాం యే కర్మణా దేవానా మింద్రస్య బృహస్పతేః ప్రజాపతేర్ బ్రహ్మణః స యశ్చ సంక్రామ త్యేకపంచాశత్; యతః కుతశ్చనైక మేకాదశ నవ॥)

(ఈ సంస్కృత మంత్రములన్నియు నీ బ్రహ్మానందవల్లి యందలి వాక్యములను మొదటి నుండి చివరి వరకు లెక్కపెట్టి జ్ఞాపకముంచుకొనుటకు వ్రాయబడినవి.)

ఓం సహనావవతు। సహనౌభునక్తు। సహవీర్యం కరవావహై। తేజస్వి నావధీతమస్తు మావిద్విషావహై। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః.

— ఆనందవల్లి (బ్రహ్మానందవల్లి) సమాప్తము —

భృగువల్లి - తృతీయాధ్యాయః - ప్రథమోఽనువాకః

మం. శ్లో॥ ఓమ్॥ సహ నావవతు। సహ నౌ భునక్తు। సహవీర్యంకరవావహై।
తేజస్వి నావధీతమస్తు। మా విద్విషావహై। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

(తాత్పర్యము 13 వ పేజీలో కలదు)

మం. శ్లో॥ భృగుర్వై వారుణిః। వరుణం పితరముపససార। అధీహి భగవో బ్రహ్మేతి। తస్మా ఏతత్ప్రోవాచ। అన్నం ప్రాణం చక్షుశ్శ్రోత్రం మనో వాచమితి। తగ్ం హోవాచ। యతో వా ఇమాని భూతాని జాయన్తే। యేన జాతాని జీవన్తి। యత్ప్రయన్త్యభిసం విశన్తి। తద్విజిజ్ఞాసస్వ। తద్బ్రహ్మేతి। స తపోఽతప్యత। సతపస్తప్త్వా॥

తా:- భృగువను పేరుగల వరుణపుత్రుడు బ్రహ్మవిద్యను తెలిసికొననిచ్ఛగలవాడై తండ్రియగు వరుణుని దగ్గరకుపోయి ఓ పూజ్యుడా! బ్రహ్మవిద్యను నాకు చెప్పమని అడుగగా ఆ వరుణుడు, పుత్రుడగు భృగువు కొరకు పరబ్రహ్మవిద్యాప్రాప్తియందు దేహమును, ప్రాణమును, నేత్రమును, శ్రోత్రమును, మనస్సును, వాక్కును, ఇవి సాధనములైన ద్వారములని చెప్పెను. ఇట్లు బ్రహ్మప్రాప్తి ద్వారా భూతములగు అన్నాదులనుచెప్పి బ్రహ్మలక్షణమును చెప్పుచున్నాడు. బ్రహ్మాది స్తంబ పర్యంత ముండెడి సమస్త భూతములు ఏ పరబ్రహ్మమునుండిపుట్టి, ఏపరబ్రహ్మముచే జీవించుచు, అంతమునందు ఏ పరబ్రహ్మమునందు ప్రవేశించి యంతటను ఆపరబ్రహ్మస్వరూపమే తామై దానిని విడుచుటలేదో; అట్టి పరబ్రహ్మము యొక్క ఈ చెప్పబడిన లక్షణమును విశేషముగా తెలిసికొనుటకు కోరుము. అదియే పరబ్రహ్మస్వరూపమని చెప్పగా, ఆ భృగువు తండ్రిచేత చెప్పబడిన పరబ్రహ్మమునుగూర్చి ఏకాగ్రచిత్తుడై జ్ఞానముచే నాలోచించెను, ఇట్లు విచారించి.

భృగువల్లి - తృతీయాధ్యాయః - ద్వితీయోఽనువాకః

మం. శ్లో॥ అన్నం బ్రహ్మేతి వ్యజానాత్। అన్నాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే। అన్నేన జాతాని జీవన్తి। అన్నం ప్రయన్త్యభిసంవిశంతీతి। తద్విజ్ఞాయ పునరేవ వరుణం పితరముపససార। అధీహి భగవో బ్రహ్మేతి। తగ్ంహోవాచ। తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ॥ తపో బ్రహ్మేతి। స తపోఽతప్యత। స తపస్తప్త్వా ॥

తా:- ఆ భృగువు ఇట్లు విచారించి ఈ అన్నమునే బ్రహ్మ స్వరూపముగా తెలిసికొనెను. బ్రహ్మాది స్తంబపర్యంతముండెడి సమస్త భూతములు అన్నమునుండియే పుట్టి, అన్నముచేతనే జీవించుచు, అంతమునందు అన్నమునేపొంది అంతటను ప్రవేశించుచున్నవి. కనుక అన్నము అనగా స్థూలదేహ కారణమైన విరాట్టను పేరుగల భూత పంచకమే బ్రహ్మమని ఎంచి దానిని తెలిసికొనెను. కాని పూర్వము చెప్పిన "యతోవా ఇమాని" అనెడి బ్రహ్మలక్షణము దీనియందు సంపూర్ణము కాకపోవుట వలన, తిరిగి ఆ భృగువు, తండ్రియైన వరుణుని కడకు పోయి ఓ పూజ్యుడా! ఆ బ్రహ్మస్వరూపమును నాకు చెప్పుమని అడిగెను. ఆ వరుణుడు భృగువును గూర్చి నిశ్చలజ్ఞానముచేత బ్రహ్మమును తెలిసికొనగోరుము; జ్ఞానమే బ్రహ్మ స్వరూపమని చెప్పగా ఆ భృగువు నిశ్చల జ్ఞానముచేత విచారించెను.

భృగువల్లి - తృతీయాధ్యాయః - తృతీయోఽనువాకః

మం. శ్లో॥ ప్రాణో బ్రహ్మేతి వ్యజానాత్। ప్రాణాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే। ప్రాణేన జాతాని జీవన్తి। ప్రాణం ప్రయన్త్యభిసంవిశన్తీతి। తద్విజ్ఞాయ। పునరేవ వరుణం పితరముపససార। అధీహి భగవో బ్రహ్మేతి। తగ్ంహోవాచ। తపసా బ్రహ్మవిజిజ్ఞాసస్వ। తపో బ్రహ్మేతి। స తపోఽతప్యత। స తపస్తప్త్వా॥

తా:- ప్రాణము నుండియే సర్వభూతములు పుట్టి ఆ పుట్టిన భూతములు ప్రాణము చేతనే జీవించుచు అంతమునందు ప్రాణమును గూర్చి పోయి,సర్వత్ర ప్రాణస్వరూపమై ప్రవేశించుచున్నవి. కనుక ప్రాణమును బ్రహ్మ స్వరూపముగా తెలిసికొనెను. ప్రాణ శబ్దలక్ష్యమగు హిరణ్యగర్భుని బ్రహ్మస్వరూపముగా తెలిసికొనెను. (ఇట్లు ఆ ప్రాణమును తెలిసికొని) పూర్వము చెప్పిన "యతో వా ఇమాని" అను బ్రహ్మలక్షణము దీనియందు సంపూర్ణము కాకపోవుట వలన, ఆ భృగువు ఓ పూజ్యుడా! బ్రహ్మస్వరూపమును నాకు చెప్పుమా యని తిరిగి యంద్రియగు వరుణుని దగ్గరకు పోగా ఆయన "తపస్సే బ్రహ్మస్వరూపము: తపస్సు చేతనే బ్రహ్మమును తెలిసికొనకోరు"మని వానితో చెప్పెను. ఆ భృగువు విచారణ చేసెను. నిశ్చల జ్ఞానముచే విచారించి—

భృగువల్లి — తృతీయాధ్యాయః—చతుర్థోఽనువాకః

మం. శ్లో॥ మనో బ్రహ్మేతి వ్యజానాత్। మనసో హ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే। మనసా జాతాని జీవన్తి। మనః ప్రయన్త్యభిసంవిశన్తీతి। తద్విజ్ఞాయ పునరేవ వరుణం పితరముపససార। అధీహి భగవో బ్రహ్మేతి। తగ్ంహోవాచ తపసా బ్రహ్మవిజిజ్ఞాసస్వ। తపో బ్రహ్మేతి। స తపోఽతప్యత । స తపస్తప్త్వా॥

తా:- మనస్సునుండియే సమస్త భూతములుపుట్టి ఆ పుట్టిన భూతములు మనస్సుచేతనే జీవించుచు అంతమునందు మనస్సులోనికి పోయి అంతటా మనోరూపమే యగుచున్నవి. కనుకనే మనస్సు బ్రహ్మస్వరూపముగా తెలిసికొనెను. ఇట్లు ఆ మనస్సును తెలిసికొని పూర్వము చెప్పిన "యతో వా ఇమాని" అను బ్రహ్మలక్షణము దీనియందు సంపూర్ణము కాకపోవుటవలన, ఆ భృగువు ఓ పూజ్యుడా బ్రహ్మస్వరూపమును నాకు చెప్పుమా యని తిరిగి తండ్రి యగు వరుణుని కొఱకు పోగా "ఆ తపస్సే బ్రహ్మస్వరూపము. తపస్సుచేతనే బ్రహ్మమును తెలిసికొనకోరు"మని వానిని గూర్చి చెప్పెను. అప్పుడా భృగువు విచారణచేసెను. ఇట్లు నిశ్చలజ్ఞానముచే విచారించి.

భృగువల్లి—తృతీయాధ్యాయః—పంచమోఽనువాకః

మం. శ్లో॥ విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్। విజ్ఞానాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే। విజ్ఞానేన జాతాని జీవన్తి। విజ్ఞానం ప్రయన్త్యభిసంవిశన్తీతి। తద్విజ్ఞాయ। పునరేవ వరుణం పితరముపససార। అధీహి భగవో బ్రహ్మేతి। తగ్ంహో వాచ। తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ తపో బ్రహ్మేతి। స తపోఽతప్యత। స తపస్తప్త్వా॥

తా:- విజ్ఞానమునుండియే సమస్తభూతమలు పుట్టి ఆ పుట్టిన భూతములు విజ్ఞానముచేతనే జీవించుచు అంతమునందు విజ్ఞానమునుగూర్చి పోయి, అంతటా విజ్ఞానరూపమై ప్రవేశించుచున్నవి కనుకనే, విజ్ఞానమును బ్రహ్మస్వరూపముగా తెలిసికొనెను. ఇట్లు ఆ విజ్ఞానమును తెలిసికొని పూర్వము చెప్పిన "యతో వా ఇమాని" అను బ్రహ్మలక్షణము దీనియందు సంపూర్ణము కాకపోవుటవలన ఆ భృగువు ఓ పూజ్యుడా! బ్రహ్మస్వరూపమును నాకు చెప్పుమని తిరిగి తండ్రియగు వరుణుని గూర్చిపోగా నతడు "తపస్సే బ్రహ్మస్వరూపము; తపస్సు చేతనే బ్రహ్మస్వరూపమును తెలిసికొనకోరుమ"ని వానికి చెప్పెను: అప్పుడా భృగువు నిశ్చలమనముచేత వాక్యార్థము తెలిసేపర్యంతము తాత్పర్యము చేత విజ్ఞానలక్ష్యమగు బ్రహ్మస్వరూపమును విచారణచేసెను. ఇట్లు నిశ్చలజ్ఞానముచే విచారించి.

భృగువల్లి — తృతీయాధ్యాయః—షష్ఠోఽనువాకః

మం. శ్లో॥ ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్। ఆనన్దాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే। ఆనన్దేన జాతాని జీవన్తి। ఆనన్దం ప్రయన్త్యభిసంవిశన్తీతి। సైషా భార్గవీ వారుణీ విద్యా పరమే

వ్యోమన్ ప్రతిష్ఠితా। స య ఏవం వేద ప్రతితిష్ఠతి। అన్నవానన్నాదో భవతి। మహాన్ భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన। మహాన్కీర్త్యా॥

తా:- ఆనందము నుండియే సమస్తభూతములుపుట్టి ఆ పుట్టిన భూతములు ఆనందముచేతనే జీవించుచు అంతమునందు ఆనందమును గూర్చి పోయి, తామంతటను ఆనందస్వరూపమై ప్రవేశించి ఆనందమే యగుచున్నవి. కనుక ఆనందమే పరబ్రహ్మస్వరూపముగా దెలిసికొనెను. ఇట్లు భృగువు తపస్సుచేత పరిశుద్ధాంతరంగుడై ప్రాణాదుల యందు సంపూర్ణముగా "యతో వా ఇమాని" యను శ్రుతిచేత జెప్పబడిన బ్రహ్మలక్షణమును చూడనివాడై మెల్లమెల్లగా నంతరమునందు ప్రవేశించి, అంతరతమ మగు ఆనందస్వరూపమైన పరబ్రహ్మమును తపస్సనెడి సాధనముచేతనే తెలిసికొనెను. ఇట్లు వరుణునిచేత జెప్పబడిన ఆ ప్రసిద్ధమగు ఈ పరబ్రహ్మవిద్య శ్రేష్ఠమగు హృదయగుహాయందలి పరమాకాశమునందుంచబడియున్నది. ఈ పరబ్రహ్మవిద్యను ఈ పూర్వము చెప్పిన తపస్సుచేత తెలిసికొనినవాడు బ్రహ్మమునందు స్థితిని జెంది పరబ్రహ్మ యగుచున్నాడు. ఇట్టి బ్రహ్మవేత్తకు దృష్టఫల మేమియనిన, ఆ బ్రహ్మవేత్త, అన్నము గలవాడును, తేజోవంతుడును, పుత్రాదిసంతానముచేతను, గవాశ్వాదిపశుసంపత్తిచేతను, శమదమాదులవలన పుట్టిన తేజస్సుచేతను, లోకమునందలి ఖ్యాతిచేతను మిక్కిలి శ్రేష్ఠుడు నగుచున్నాడు.

భృగువల్లి—తృతీయాధ్యాయః—సప్తమోఽనువాకః

మం. శ్లో॥ అన్నం న నిన్ద్యాత్। తద్వ్రతమ్। ప్రాణో వా అన్నమ్। శరీరమన్నాదమ్। ప్రాణే శరీరం ప్రతిష్ఠితమ్। శరీరే ప్రాణః ప్రతిష్ఠితః। తదేతదన్న మన్నే ప్రతిష్ఠితమ్। స య ఏతదన్న మన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి। అన్న వానన్నాదో భవతి। మహాన్భవతి। ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన। మహాన్కీర్త్యా॥

తా:- అన్నమును నిందింపకూడదు. ఇది బ్రహ్మవేత్తకు ముఖ్యవ్రతముగా నుపదేశింపబడుచున్నది. అన్న ప్రాణములు రెండును ఒకదానియందొకటి యుండుటవలన, అన్నస్వరూపముగాను, ఒకదాని కొకటి ఆధారమగుటవలని అన్నాద మగు ప్రాణస్వరూపముగాను ఉంటున్నవి. ఇట్లు శరీరప్రాణములను రెంటిని అన్నాన్నాదములనుగా తెలిసికొను వాడు అన్నఅన్నాదస్వరూపుడై పుత్రాదిసంతాన సమృద్ధిచేతను, గవాశ్వాది పశుసంపదచేతను, బ్రహ్మతేజస్సుచేతను, లోకమునందలి ఖ్యాతిచేతను మిక్కిలి శ్రేష్ఠుడగుచున్నాడు.

భృగువల్లి—తృతీయాధ్యాయః—అష్టమోఽనువాకః

మం. శ్లో॥ అన్నం న పరిచక్షీత। తద్వ్రతమ్। ఆపో వా అన్నమ్। జ్యోతిరన్నాదమ్। అప్సు జ్యోతిః ప్రతిష్ఠితమ్। జ్యోతి ష్యాపః ప్రతిష్ఠితాః। తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్। స య

ఏతదన్నమన్నే ప్రతిష్ఠితంవేద ప్రతితిష్ఠతి అన్నవానన్నాదో భవతి। మహాన్భవతి,
ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన। మహాన్కీర్త్యా॥

తా:- అన్నమును పరిహరించకూడదు. ఇదియును బ్రహ్మవేత్తకు వ్రతముగా నుపదేశింపబడుచున్నది. అప్జ్యోతులు రెండును, ఒక దానియందొకటి యుండుటను అన్నస్వరూపముగాను, ఒకదానికొకటి ఆధారమగుటవలన అన్నాదస్వరూపముగాను ఉంటున్నవి. ఇట్లు అప్జ్యోతులు రెంటిని అన్న అన్నాదములనుగా తెలిసికొనినవాడు అన్నస్వరూపుడును, అన్నాదస్వరూపుడునై, పుత్రాది సంతానసమృద్ధి చేతనున్ను గవాశ్వాదిపశుసంపద చేతనున్ను, బ్రహ్మతేజస్సు చేతనున్ను, లోకమునందలి ఖ్యాతిచేతనున్ను, మిక్కిలి శ్రేష్ఠుడగుచున్నాడు.

భృగువల్లి — తృతీయాధ్యాయః — నవమోఽనువాకః

మం. శ్లో॥ అన్నం బహుకుర్వీత। తద్వ్రతమ్। పృథివీ వాఽన్నమ్। ఆకాశోఽన్నాదః।
పృథివ్యామాకాశః ప్రతిష్ఠితః। ఆకాశే పృథివీ ప్రతిష్ఠితా। తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్।
స య ఏత దన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి। అన్నవానన్నాదో భవతి।
మహాన్భవతి। ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన। మహాన్కీర్త్యా॥

తా:- అన్నమును బహుమానించవలయును. ఇదియును, బ్రహ్మవేత్తకు వ్రతముగా నుపదేశింపబడుచున్నది. పృథివ్యాకాశములు రెండును ఒకదానియందొకటి యుండుటవలన అన్నస్వరూపముగాను ఒకదానికొకటి ఆధారమగుటవలన అన్నాన్నాద స్వరూపముగాను ఉంటున్నవి. ఇట్లు పృథివ్యాకాశములు రెంటిని అన్న అన్నాదములనుగా తెలిసికొనినవాడు, అన్నస్వరూపుడును, అన్నాద స్వరూపుడునై పుత్రాది సంతాన సమృద్ధిచేతనున్ను గవాశ్వాది పశుసంపద చేతనున్ను, బ్రహ్మతేజస్సు చేతనున్ను, లోకమునందలి ఖ్యాతిచేతనున్ను మిక్కిలి శ్రేష్ఠుడగుచున్నాడు,

భృగువల్లి — తృతీయాధ్యాయః — దశమోఽనువాకః

మం. శ్లో॥ న కంచన వసతౌ ప్రత్యాచక్షీత। తద్వ్రతమ్। తస్మాద్యయా కయాచ విధయా
బహ్వన్నం ప్రాప్నుయాత్। అరాధ్యస్మా అన్నమిత్యాచక్షతే ఏతద్వై ముఖతోన్నం
రాద్ధమ్। ముఖతోఽస్మా అన్నగ్ం రాధ్యతే. ఏతద్వై మధ్యతోన్నగ్ం రాద్ధమ్,
మధ్యతోఽస్మా అన్నగ్ం రాధ్యతే. ఏతద్వా అంతతోఽన్నగ్ం రాద్ధమ్। అంతతోఽస్మా
అన్నగ్ం రాధ్యతే॥ [1]

తా:- నివాసము కొఱకు తన గృహమునకు వచ్చిన వానిని నిరాకరించక చోటును ఇవ్వవలయును. ఇది బ్రహ్మవేత్తకు ముఖ్యమగు వ్రతము. అన్నవంతులగు విద్వాంసులు అన్నార్థియై తమ ఇంటికి వచ్చిన వానికి అన్నము

సిద్ధమైయున్నదని చెప్పవలెను. విద్వాంసుడగు జనుడు ఏ ప్రకారముగానైనను విశేషముగా అన్నమును సంపాదింపవలయును. ఇట్లు సంపాదించి ఇచ్చెడివానికి ఫలమేమియనిన, అన్నార్థియైన యాచకునికొఱకు, పూజాపూర్వకముగా తాను ఇచ్చెడి ఈ అన్నము ఆ ప్రకారముగానే తిరిగి ప్రథమవయస్సునందును, మధ్యవయస్సునందును మధ్యమోపచారముతో తాను ఇచ్చెడి ఈ అన్నము ఆ ప్రకారముగానే తిరిగి మధ్యమవయస్సునందును, అన్త్యవయస్సునందును నీచోపచారముతో తాను ఇచ్చెడి ఈ అన్నము ఆ ప్రకారముగానే తిరిగి అన్త్యవయస్సునందును తన్ను పొందుచున్నది.

మం. శ్లో॥ య ఏవం వేద। క్షేమ ఇతి వాచి। యోగక్షేమ ఇతి ప్రాణాపానయోః। కర్మేతి హస్తయోః। గతిరితి పాదయోః। విముక్తిరితి పాయౌ। ఇతి మానుషీస్సమాజ్ఞాః। అథ దైవీః। తృప్తిరితి వృష్టౌ। బలమితి విద్యుతి॥ [2] యశ ఇతి పశుషు। జ్యోతిరితి నక్షత్రేషు। ప్రజాతిరమృతమానంద ఇత్యుపస్థే। సర్వమిత్యాకాశే। తత్ప్రతిష్ఠేత్యుపాసీత। ప్రతిష్ఠావాన్భవతి। తన్మహ ఇత్యుపాసీత। మహాన్భవతి। తన్మన ఇత్యుపాసీత। మానవాన్భవతి. [3]

తా:- (ఇప్పుడు బ్రహ్మోపాసనా ప్రకారను చెప్పబడుచున్నది) ఎట్లనిన బ్రహ్మము వాక్కునందు క్షేమరూపమైయున్నదనియు, ప్రాణాపానములయందు యోగక్షేమరూపమైయున్నదనియు, హస్తములయందు కర్మరూపమైయున్నదనియు, పాదములయందు గమనరూపమైయున్నదనియు, గుదమునందు మలోత్సర్జనరూపమైయున్నదనియు, నుపాసించదగినది. ఇవియే మనుష్యులయందైన జ్ఞానములు. దేవులయందు దైవజ్ఞానములేవియనిన, బ్రహ్మము వర్షమునందు అన్నాదిద్వారా తృప్తిరూపమైనదనియు, మెఱుపునందు బలరూపమైనదనియు, పశువులయందు యశోరూపమైనదనియు, నక్షత్రములయందు తేజోరూపమైనదనియు, ఉపస్థయందు పుత్రోత్పత్తిరూపమైన ఆనందరూపమైనదనియు నుపాసించదగినది. సమస్తమునకు ప్రతిష్ఠాకారణమైన ఆకాశమును బ్రహ్మమనియును. ఆ బ్రహ్మస్వరూపమైన ఆకాశముసర్వమునకు ప్రతిష్ఠారూపమైనదనియు నుపాసించవలయును. ఇట్లు ప్రతిష్ఠారూపమైన యుపాసనవలన ప్రతిష్ఠగలవాడు నగుచున్నాడు. సర్వప్రతిష్ఠారూపమైన ఆ ఆకాశమును మహత్స్వరూపమని యుపాసించవలయును. ఇట్లు మహత్స్వరూపోపాసనవలన మహత్స్వరూపముగలవాడు నగుచున్నాడు. మఱియు దానిని మననరూపమైనదిగా నుపాసించవలయును. ఇట్లు మననరూపోపాసనవలన మనన సామర్థ్యముగలవాడు నగుచున్నాడు.

మం.శ్లో॥ తన్నమ ఇత్యుపాసీత। నమ్యంతేఽస్మై కామాః। తద్బ్రహ్మేత్యుపాసీత। బ్రహ్మవాన్భవతి। తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత। పర్యేణం మ్రియన్తే ద్విషంతస్సపత్నాః। పరియేఽప్రియా భ్రాతృవ్యాః। స యశ్చాయం పురుషే। యశ్చాసావాదిత్యే స ఏకః [4]

తా:- బ్రహ్మస్వరూపమగు ఆకాశమును నమస్కారము అని ఉపాసింపవలయును. ఈ రీతిగా ధ్యానించువానికి భోగ్యములు, (విషయములు) నమ్రములగుచున్నవి. అది పరబ్రహ్మమని ఉపాసింపవలయును. (ఇట్లుపాసించుటవలన) పరబ్రహ్మ స్వరూపముగలవాడు అగుచున్నాడు, అది, బ్రహ్మయొక్క సంహారసాధనమని ఉపాసింపవలయును.

(వాయుస్వరూపమైన ఆ ఆకాశమును బ్రహ్మయొక్క సంహారసాధనమని యుపాసింపవలయును). ఇట్లు తెలిసికొని యుపాసించు వానినిగూర్చి ద్వేషించెడి శతృవులు మరణమును పొందుచున్నారు. ఇష్టులు కానివారగు శత్రువులు [ద్వేషించని వారైనను,] మరణము పొందుచున్నారు. "ప్రాణో వా అన్నం"అనునది మొదలుకొని ఆకాశాన్తమైన కార్యములకు అన్నాన్నాదత్వమును చెప్పుటచేతనే-భోజ్యభోక్తృ కృతమైన సంసారము కార్యవిషయమైనదే: అది ఆత్మ యందు లేదు. ఆత్మ ఏకస్వరూపమైయున్నది. అదెట్లనిన. కరచరణాద్యవయవములతో కూడుకొనిన పురుష స్వరూప మగు దేహమునందలి యాత్మయును, ప్రకాశస్వరూపమైన సూర్యమండలము నందలి యాత్మయును ఈ రెండును అద్వితీయమైన ఒకటియగు ఆ పరమాత్మ స్వరూపమే అగుచున్నవి.

మం. శ్లో॥ స య ఏవంవిత్ । అస్మాల్లోకాత్ప్రేత్య ఏతమన్నమయ మాత్మానముపసఙ్క్రమ్య।
ఏతం ప్రాణమయ మాత్మాన ముపసఙ్క్రమ్య। ఏతం మనోమయ మాత్మానముప
సఙ్క్రమ్య। ఏతం విజ్ఞానమయమాత్మాన ముపసఙ్క్రమ్య। ఏతమానందమయాత్మాన
ముపసఙ్క్రమ్య ఇమాన్లోకాన్కామాన్నీ కామరూ ప్య నుసఞ్చరన్ । ఏతత్సామ
గాయన్నాస్తే । హా 3 వుహా 3 - వుహా 3 వు॥ [౫]

తా:- ఈ పూర్వము చెప్పిన ప్రకారము తెలిసికొని బ్రహ్మవేత్తయగువాడు ఈ లోకమునుండి మరణ మును పొంది, ఈ అన్నమయాత్మను ఈ ప్రాణమయాత్మను, ఈ మనోమయాత్మను, ఈ విజ్ఞానమయాత్మను, ఆనన్ద మయాత్మను, క్రమముగాపొంది, ఇష్టమువలననైన అన్నమును, ఇష్టమువలననైన రూపమును గలవాడునై ఈభూరాది లోకములను తిరుగుచు, ఆశ్చర్యమగు నటుల సామగానమును చేయుచు, ఆనందరూపుడై యుంటున్నాడు.

మం. శ్లో॥ అహమన్న మహమన్న మహమన్నమ్। అహమన్నాదో౨ హమన్నాదో ౨
హమన్నాదః। అహగ్గ్ శ్లోకకృ దహగ్గ్ శ్లోకకృదహగ్గ్ శ్లోకకృత్। అహమస్మి ప్రథమజా
ఋతా 3 స్య। పూర్వం దేవేభ్యో అమృతస్య నా 3 భా 3 యి। యోమాదదాతి స ఇదేవ
మా 3 వాః । అహమన్నమన్న మదన్తమా 3 ద్మి। అహం విశ్వం భువన
మభ్యభవా 3మ్। సువర్నజ్యోతిః। య ఏవం వేద। ఇత్యుపనిషత్॥ [౬]

— తైత్తిరీయోపనిషత్ సమాప్తా —

తా:- అన్నమును అన్నాదుడును అన్నాన్నాదుల సంఘాతములును నేనే అయియున్నాను. అన్నరూపుడ నైన నేను మూర్తామూర్త స్వరూపమైన జగత్తునకు మొదటివాడగు హిరణ్యగర్భుడను, వ్యష్టిరూపులగు సమస్త దేవతల కంటె మొదటివాడైన విరాట్‌స్వరూపుడనై యున్నాను. ఇటువంటి [అన్నమును] నన్ను ఎవడు అన్నార్థులగు వారలకు ఇచ్చుచున్నాడో, వాడే ఈ ప్రకారము నన్ను నశించనివానినిగా రక్షించుచున్నాడు. ఎవడు నన్ను అన్నార్థులకు ఇవ్వక తాను భక్షించునో, వానిని నేను భక్షించుచున్నాను - బ్రహ్మవిద్యాకార్యమైన సర్వభావముయొక్క స్తుతి కొరకిట్లు చెప్పి, ఈ చెప్పబడినదంతయు కార్యభూతమైనదియేగాని పరమార్థవస్తువుకాదు. పరమార్థమునందు ఈశ్వరరూపముతో కార్యభూతమైన సమస్త ప్రపంచమును తిరస్కరించినవాడనై ముక్తుడనగుచున్నాను. ఇట్లు సకృద్విభాతమగు నా

తేజస్సు సూర్యుడువలెనే ప్రకాశించుచున్నది. ఇట్లు తెలిసికొను వానికి ఈ పూర్వము చెప్పిన ఫలము కలుగుచున్నది. ఈ ప్రకారము పరమాత్మజ్ఞానభూతమైన యుపనిషత్తు సమాప్తము.

మూలము:- రాధ్యతే, విద్యుతి, మానవాన్ భవ,

త్యేకో, హా 3 వు, య ఏవం వేదైకంచ॥

(ఈ సంస్కృత పదములు దశమానువాకములో ఖండాంతములను సూచించుచున్నవి)

(తైత్తిరీయోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము పేజీ 13 చూడుము)

(ఈ తైత్తిరీయోపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసినవారు:- దివ్యశ్రీ సోమయాజుల వేంకటశివశాస్త్రిగారు. శ్రీ శాస్త్రిగారు వ్రాసిన గ్రంథము 1889 లో ప్రచురింపబడియున్నది.)

ఐ త రే యో ప ని ష త్ - 8

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేదశాంతి పాఠము/మంత్రము పేజీ 12 చూడుము)

ప్రథమాధ్యాయః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓం ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ ।

నాన్యత్ కించన మిషత్। స ఈక్షత లోకాన్ను సృజా ఇతి॥

తా:- ఈ అనంత సృష్టికి పూర్వమందే నిత్యసత్య శుద్ధబుద్ధ స్వరూపుడగు పరమాత్మయే ప్రకాశించుచుండెను. ఆత్మతప్ప మరొక్కటిలేదు. ఈ పరిణామజగత్తు అప్పుడులేదు. ఈ పరమాత్మయే అన్ని లోకములనుసృష్టి చేయుటకు సంకల్పించెను.

మం. శ్లో॥ స ఇమాంల్లోకానసృజత। అమ్భో[1] మరీచీర్మరమాపోఽ మ్భః పరేణ దివం

ద్యౌః ప్రతిష్ఠాఽ న్తరిక్షం మరీచయః। పృథివీ మరో యాఅధస్తాత్ తా ఆపః॥2

తా:- ఆ పరమాత్మ యీ జగత్తులను సృష్టిచేసెదనని ఆలోచించి క్రమముగా నాలుగు లోకములను సృష్టిచేసెను. (1) అంభోలోకము (2) మరీచిలోకము (3) మరలోకము (4) జలలోకము, అంభోలోకము (స్వర్గము) ద్యులోకమునకంటె పైనున్నది. ద్యులోకము ఈ అంభోలోకమునకు ఆధారముగానున్నది. ఆకాశమ మరీచిలోకము, పృథ్వీలోకము మరలోకము. (మరణమే స్వభావముగానున్నది). ఈ భూలోకముకంటె క్రిందనున్న లోకమా జలలోకము.

---

1. మరీచీర్మర మాపోఽదోఽమ్భః = పాఠాంతరము

మం. శ్లో॥ స ఈక్షత ఇమేను లోకా లోకపాలాన్ను సృజా ఇతి।
సోఽద్భ్య ఏవ పురుషం సముద్ధృత్యాఽమూర్ఛయత్॥ 3

తా:- ఆ పరమాత్మనుండి లోకములన్నియు సృజింపబడినవి. ఇంక యీ లోకములను పరిపాలించగల వారిని సృష్టి చేయవలెను అని ఆలోచించెను. ఈ రీతిగా యోచనచేసి ఆ జలముల మధ్యలోనుండి ఒక పురుషుని సృష్టి చేసి, మంచిరూపముగలవానినిగా వానిని తీర్చిదిద్దెను.

మం. శ్లో॥ తమభ్యతపత్, తస్యాభితప్తస్య ముఖం నిరభిద్యత, యథాఽణ్డమ్। ముఖాద్వాక్ వాచోఽగ్నిః, నాసికే నిరభిద్యేతాం, నాసికాభ్యాం ప్రాణః। ప్రాణాద్వాయుః। అక్షిణీ నిరభిద్యేతాం। అక్షిభ్యాం చక్షుశ్చక్షుష ఆదిత్యః। కర్ణౌ నిరభిద్యేతాం, కర్ణాభ్యాం శ్రోత్రం; శ్రోత్రాదిశః, త్వఙ్నిరభిద్యత, త్వచో లోమాని। లోమభ్య ఓషధివనస్పతయః హృదయం నిరభిద్యత, హృదయాన్మనః, మనసశ్చంద్రమాః; నాభిర్నిరభిద్యత, నాభ్యా అపానః, అపానాన్మృత్యుః, శిశ్నం నిరభిద్యత, శిశ్నాద్రేతః, రేతస ఆపః॥(4)

తా:- ఆ పరమాత్మ పురుషరూపములోనున్నవానిని గూర్చి అధికముగా సంకల్పించెను. ఆ విధముగా యోచించిన దేవుని నోరు, గ్రుడ్డు వికసించిన విధముగా వికసించినది. ముఖమునుండి వాక్కు, వాక్కునుండి అగ్నియు పుట్టినవి, నాసికారంధ్రములు వికసించినవి. ఆ నాసికారంధ్రములనుండి ప్రాణము, ప్రాణమునుండి వాయువు జనించినవి. రెండు నేత్రములు వికసించినవి. కనులనుండి చక్షురింద్రియము, అందుండి ఆదిత్యుడును జనించిరి. చెవులు రెండు వికసించినవి. చెవులనుండి శ్రోత్రేంద్రియము, అందుండి, దిక్కులును పుట్టినవి. చర్మము వికసించినది. చర్మమునుండి వెంట్రుకలు, అందుండి ఓషధులు, మహావృక్షములు జనించినవి. హృదయము వికసించినది. హృదయనుండి మనస్సు, అందుండి చంద్రుడు జన్మించిరి. నాభి వికసింపగా నాభినుండి అపానము, అందుండి మృత్యువును జనించినవి. శిశ్నము వికసించినది, అందుండి రేతస్సు, రేతస్సునుండి జలమును పుట్టినవి. (ఈ రీతిగా విరాట్ పురుషుని అవయవములనుండి ఇంద్రియములు, ఇంద్రియాభిమాన దేవతలు జన్మించిరి. జలమునుండి సృష్టి ప్రారంభమయి, జల ప్రళయముతో సమాప్తమగుట గోచరించుచున్నది.)

ప్రథమాధ్యాయః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ తా ఏతా దేవతాః సృష్టా అస్మిన్ మహత్యర్ణవే ప్రాపతం స్తమ శనాయా పిపాసాభ్యామన్వవార్జత్ । తా ఏనమబ్రువ "న్నాయతనం నః ప్రజానీహి యస్మిన్ ప్రతిష్ఠితా అన్నమదామ" ఇతి॥ 1 [5]

తా:– ఈ రీతిగా జన్మింపబడిన దేవతలందరు మహాసముద్రమువలె ఈ విశాలమైన విశ్వమునకు దిగిరి. ఆత్మేశుడు కారణరూపుడైన పురుషుని ఆకలిదప్పులు కలవానినిగా జేసెను. అప్పుడిదేవతలు ఆత్మేశుని వీక్షించి మేమెక్కడ స్థిరపడినవారమై అన్నమును తినగలమో, యట్టి స్థానమును మాకు నిర్ణయించి చూపించవలెనని కోరిరి.

మం. శ్లో॥ తాభ్యో గామానయత్తా అబ్రువన్ న వై నోఽయమలమితి।
తాభ్యోఽశ్వమానయత్తా అబ్రువన్ న వై నోఽయ మలమితి। 2 [6]

తా:- దేవతల నిమిత్తమై ఆ పరమాత్మ ఒక వృషభమును తెచ్చియిచ్చెను. ఆ యెద్దు మాకు చాలదు అని దేవతలు చెప్పిరి. ఆ పిమ్మట పరమాత్మ అశ్వమును తెచ్చియిచ్చెను. అదికూడ మాకు చాలదు అని దేవతలు చెప్పిరి.

మం. శ్లో॥ తాభ్యః పురుషమానయత్ తా అబ్రువన్ సుకృతంబత ఇతి।
పురుషో వావ సుకృతం తా అబ్రవీద్యథాఽఽయతనం ప్రవిశతేతి। 3 [7]

తా:– ఆ పరమాత్మ ఆ దేవతల నిమిత్తము పూర్వము నీటినుండి పుట్టిన (తమకు) మూలభూతుడైన పురుషుని తెచ్చెను. వారా పురుషుని జూచి ఈ పురుషుడు బాగుగా సృష్టింపబడినాడనిరి. ఈ పురుషుడే చక్కగా నిర్మింపబడినాడని తమ ఆశ్చర్యమును తెలిపిరి. ఆ దేవతలను జూచి పరమాత్మ మీమీ స్థానములకు వెళ్లుడని చెప్పెను.

మం. శ్లో॥ అగ్ని ర్వాగ్భూత్వా ముఖం ప్రావిశద్వాయుః ప్రాణో భూత్వా నాసికే ప్రావిశ దాదిత్య శ్చక్షుర్భూత్వాఽక్షిణీ ప్రావి శద్దిశః శ్రోత్రం భూత్వా కర్ణౌ ప్రావిశన్నోషధీ వనస్పతయో లోమాని భూత్వా త్వచం ప్రావిశంశ్చంద్రమా మనో భూత్వా హృదయం ప్రావిశ న్మృత్యురపానో భూత్వా నాభిం ప్రావిశదాపో రేతో భూత్వా శిశ్నం ప్రావిశన్॥ 4[8]

తా.– ఆ దేవతలందరినీ పరమాత్మ యెవరిస్థానములకు వారు వెళ్ళుడని ఆజ్ఞాపించగనే, అగ్ని వాక్కుగా నయి ముఖమును ప్రవేశించెను. వాయువు ప్రాణముగా మారి నాసారంధ్రములను ప్రవేశించెను. సూర్యుడు నేత్రేంద్రియముగా మారి నేత్రములను ప్రవేశించెను. దిక్కులు శ్రోత్రేంద్రియముగా నయి, కర్ణద్వారములను ప్రవేశించినవి. ఓషధులు వనస్పతులును వెంట్రులుగా నయి చర్మమును ప్రవేశించినవి. చంద్రుడు మనస్సుగా మారి హృదయమును ప్రవేశించెను. మృత్యువు అపానముగా మారి నాభిని ప్రవేశించెను. జలములు రేతస్సుగా మారి శిశ్న స్థానమును ప్రవేశించినవి.

మం. శ్లో॥ తమశనాయా పిపాసే అబ్రూతామావాభ్యా మభిప్రజానీహీతి। తే అబ్రవీదేతాస్వేవ వాం దేవతాస్వాభజామ్యేతాసు భాగిన్యౌ కరోమీతి। తస్మాద్యస్యై కస్యై చ దేవతాయై హవిర్గృహ్యతే భాగిన్యావేవాస్యామశనాయా పిపాసే భవతః॥ 5 [9]

తా;– ఆ యాకలి దప్పులు పరబ్రహ్మమును జూచి, మాయిద్దఱికిని స్థాననిర్దేశమును చేసి యాజ్ఞాపింపుమని పలికినవి. అదివిని యా పరమాత్మ యాక్షుత్ పిపాసలను జూచి యీ దేవతలయందే మిమ్మిద్దఱను భాగస్వాము

లనుగా చేయుచున్నాను అని చెప్పెను. అందుచేత నేదో యొక దేవత నుద్దేశించి హవిస్సు గ్రహింపబడినను, నీ యాకలి దప్పులు అందు భాగము కలవగుచున్నవి. ఈ రీతిగా క్షుత్ పిపాసలు (ఆకలి దప్పికలు) ప్రతిఇంద్రియాధిష్ఠాన దేవతతోను భాగస్వాములై వెలసెను.

ప్రథమాధ్యాయః - తృతీయఃఖండః

మం. శ్లో॥ స ఈక్షత 'ఇమే ను లోకాశ్చ లోకపాలాశ్చ అన్నమేభ్యః సృజా' ఇతి॥ 1 [10]

తా:- ఇవిగో ఇవన్నీ లోకములు. లోకపాలురను, వారికొరకు అన్నమును సృజింతును అని యా పరమాత్మ యోచనచేసెను,

మం. శ్లో॥ సోఽపోఽభ్యతపత్, తాభ్యోఽభి తప్తాభ్యో మూర్తిరజాయత।
యా వై సా మూర్తిరజాయత, అన్నం వై తత్॥ 2 [11]

తా:- ఆ పరమేశ్వరుడు జలములను గురించి తపస్సు చేసెను. ఆ జలములనుండి యొక మూర్తి యుదయించెను, ఏ మూర్తియైతే జలములనుండి జన్మించెనో అదియే అన్నముగా నుండినది.

మం. శ్లో॥ తదేనత్సృష్టం పరాఙ్త్యజిఘాంస త్తద్వాచాఽజిఘృక్షత్
తన్నాశక్నో ద్వాచా గ్రహీతుమ్। సయద్ధైనద్వాచాఽగ్రహై
ష్యదభివ్యాహృత్య హైవాన్న మత్రప్స్యత్॥ 3 [12]

తా:- అప్పుడే పుట్టిన యా యన్నము వెనుకకు పరుగెత్తెను. ఆదిపురుషుడు పరమాత్మ ఆ యన్నమును వాక్కుతో పట్టుకొన నెంచెను. కాని యది వాగింద్రియముచేత పట్టుకొనుటకు వీలుకాని దయ్యెను. అనికనుక వాక్కుచేత గ్రహింపబడి యుండినట్లైయితే, కేవలము అన్నమును మాటచేతనే తృప్తిచెందవలసి యుండెడిది. అనగా 'అన్నము' అనుమాట మాత్రమే అన్నము నొసంగి తృప్తిచేసియుండెడిది.

మం. శ్లో॥ తత్ ప్రాణేనాజిఘృక్షత్ తన్నాశక్నోత్ ప్రాణేన గ్రహీతుమ్।
స యద్ధైనత్ ప్రాణేనాగ్రహైష్యదభిప్రాణ్య హైవాఽన్నమత్రప్స్యత్॥ 4[13]

తా:- ఆ యన్నమును ప్రాణముతో (వాసనతో) పట్టుకొన ప్రయత్నించెను. కాని వీలుకాలేదు. ప్రాణముతో నా యన్నమును పట్టుకొనియుండిన యెడల, ఆదిపురుషుడు వాసనచూచుటచేత మాత్రమే సంతృప్తిచెంది యుండెడివాడు.

మం. శ్లో॥ తచ్చక్షుషాఽజిఘృక్షత్, తన్నాశక్నోచ్చక్షుషా గ్రహీతుమ్।
స యద్ధైన చ్చక్షుషాఽగ్రహైష్యద్ దృష్ట్వా హైవాన్న మత్రప్స్యత్॥5[14]

తా:- అప్పుడు ఆ పురుషుడు అన్నమును నేత్రేంద్రియముతో పట్టుకొనుటకు ప్రయత్నించెను. కాని ఆ యన్నమును నేత్రేంద్రియముతో గ్రహించుటకు శక్తి లేకపోయెను. ఆ పురుషుడు ఒకవేళ దానిని నేత్రేంద్రియముచేత పట్టుకొనియుండినట్లైయితే, కేవలము చూచుటవలననే సంతృప్తి చెంది యుండెడివాడు.

మం. శ్లో॥ తచ్ఛ్రోత్రేణాఽజిఘృక్షత్, తన్నాశక్నోచ్ఛ్రోత్రేణ గ్రహీతుమ్।
స యద్ధైనచ్ఛ్రోత్రేణాఽగ్రహైష్యత్ శ్రుత్వా హైవాన్న మత్రప్స్యత్॥ 6 [15]

తా:- అప్పుడా పురుషుడా యన్నమును శ్రవణేంద్రియముతో పట్టుకొన ప్రయత్నించెను. కాని వీలు కాలేదు. శ్రవణేంద్రియముతో నొకవేళ పట్టుకొనియుండినట్లయితే, కేవలము అన్నమును వచనమును వినుటతోనే సంతృప్తి కలిగియుండెడిది.

మం. శ్లో॥ తత్త్వచాఽజిఘృక్షత్ తన్నాశక్నోత్త్వచా గ్రహీతుమ్।
స యద్ధైనత్త్వచాఽగ్రహైష్యత్ స్పృష్ట్వా హైవాన్న మత్రప్స్యత్॥ 7 [16]

తా:- అయన్నమును త్వగింద్రియముతో పట్టుకొనుటకు ప్రయత్నించెను, కాని దానిని త్వగింద్రియముతో పట్టుకొనుటకు వీలుకాకపోయెను. అతడొకవేళ అన్నమును త్వగింద్రియముతో పట్టుకొని యుండినట్లయితే అన్నమును స్పృశించుటవలననే సంతృప్తి పొందియుండెడివాడు.

మం. శ్లో॥ తన్మనసాఽజిఘృక్షత్, తన్నాశక్నోన్మనసా గ్రహీతుమ్।
స యద్ధైనన్మనసా గ్రహైష్యత్ధ్యాత్వా హైవాన్న మత్రప్స్యత్॥ 8 [17]

తా:- అప్పుడా యన్నమును మనస్సుతో పట్టుకొనుటకు పూనుకొనెను. కాని వీలుకాకపోయెను. అతడొకవేళ మనస్సుతో అన్నమును పట్టుకొని యుండినట్లైతే, అన్నమును ధ్యానించుటచేతనే సంతృప్తి కలిగియుండెడిది.

మం. శ్లో॥ తచ్ఛిశ్నే నాఽజిఘృక్షత్, తన్నాశక్నోచ్ఛిశ్నేన గ్రహీతుమ్।
స యద్ధైనచ్ఛిశ్నే నాఽగ్రహైష్యత్ విసృజ్య హైవాన్న మత్రప్స్యత్॥ 9 [18]

తా:- ఆ యన్నమును శిశ్నముతో పట్టుకొనసెంచెను. కాని యది సాధ్యముకాలేదు, అతడన్నమును ఒకవేళ శిశ్నముతో పట్టుకొని యుండినచో, అన్నమును విసర్జించుటవలననే సంతృప్తిని కలిగియుండెడివాడు.

మం. శ్లో॥ తదపానేనాజిఘృక్షత్, తదావయత్ । స ఏషోన్నస్య।
గ్రహో యద్వాయుః అన్నమాయుర్వా ఏష యద్వాయుః॥ 10 [19]

తా:- ఆ పరబ్రహ్మము అన్నమును అపానముచేత పట్టుకొనసెంచెను. మరియు అన్నమును పట్టుకొనెను కూడా. అట్టి యీ యన్నమును పట్టుకొనగలిగినది వాయువు. ఆ వాయువే, అన్నముద్వారా ప్రాణధారణ చేయగలుగుచున్నది.

మం. శ్లో॥ స ఈక్షత 'కథంన్విదం మదృతే స్యాత్' ఇతి। స ఈక్షత- 'కతరేణ ప్రపద్యా' ఇతి।స ఈక్షత-'యది వాచాఽభివ్యాహృతం యది ప్రాణేనాభిప్రాణితం,

యది చక్షుషా దృష్టం। యది శ్రోత్రేణ శ్రుతం, యది త్వచా స్పృష్టం। యది మనసా ధ్యాతం, యద్యపానేనాఽభ్యపానితం, యది శిశ్నేన విసృష్టం, అథ కోఽహం' ఇతి॥ 11 [20]

తా:- ఆ పరమాత్మ ఈ విధమైన పిండశరీరము నన్ను వదలి యే రీతిగా నుండగలదని యాలోచించెను. ఏ విధముగా నేనీ పిండశరీరమును ప్రవేశింపగలనని దీర్ఘముగా ఆ పరమాత్మ యోచించెను. నన్ను వదలి (అనగా నా యిష్టము లేకయే) వాక్కు మాటలాడినట్లైతే, నేత్రముచేత చూడబడినట్లైతే, చెవిచేత వినబడినట్లైతే, త్వక్కుచేత తాకబడినట్లైతే, మనస్సుచేత ధ్యానము చేయబడినట్లైతే, అపానముచేత వదలబడినట్లైతే, శిశ్నముచేత విసర్జింపబడినట్లైతే, అప్పుడు నేనెవరను? అనగా నావల్ల ప్రయోజనమేమి ? అని దీర్ఘముగా సమాలోచించెను.

మం. శ్లో॥ స ఏతమేవ సీమానం విదార్యైతయా ద్వారా ప్రాపద్యత । సైషా విదృతిర్నామ ద్వాః, తదేతన్నాందనం । తస్య త్రయ ఆవసథాస్త్రయః స్వప్నాః। అయమావసథోఽయమావసథోఽయమావసథ ఇతి॥ 12 [21]

తా:- ఆ పరమాత్మ ఈ వివరిభాగమైన శిరస్సును ఛేదించి యా ద్వారమునుండి లోపలికి ప్రవేశించెను. అట్టి యీ మార్గమునకు విదృతియని పేరు. ఇది యానందస్థానము. ఆ యాత్మకు నివాసస్థానములుమూడు. నిద్రించుటకున్ను విశ్రాంతికిని స్థానములు మూడు. ఇది (నేత్రము) నివాసస్థానము, ఇది (కంఠము) నివాసస్థానము, ఇది (హృదయము) నివాసస్థానము.

మం. శ్లో॥ స జాతో భూతాన్యభివైఖ్యత్ 'కిమిహాన్యం వావదిషత్' ఇతి। స ఏతమేవ పురుషం బ్రహ్మ తతమమపశ్యత్ 'ఇదమదర్శం' ఇతి॥ 13 [22]

తా:- ఆ పరమాత్మ ఈ రీతిగా పురుషదేహమును ప్రవేశించి. జీవరూపుడై, భూతములను తాదాత్మ్య భావనతో గ్రహించెను. పిమ్మట యిక్కడ నేను తప్ప వేరేది ? అని పలికెను. దీనిని తెలుసుకొంటినని యతడు ఈ పురుషునే సర్వోత్కృష్టుడు, మరియు వ్యాపకుడు, అని గ్రహించెను.

మం. శ్లో॥ తస్మాదిదంద్రో నామేదంద్రో హ వై నామ । తమిదంద్రం సంతమింద్ర ఇత్యాచక్షతే పరోక్షేణ । పరోక్షప్రియా ఇవ హి దేవాః, పరోక్షప్రియా ఇవ హి దేవాః॥ 14 [23]

తా:- పై కారణముల వలన నీశ్వరునకు ఇదంద్రుడను పేరు కలిగెను. ఇతనికి దేవేంద్రుడను పేరు ప్రసిద్ధియయ్యెను. ఇదంద్రుడై నప్పటికిని ఇతనిని పరోక్షతారూప కారణముచే ఇంద్రుడని చెప్పుచున్నారు. ఏలననగా దేవతలు పరోక్షప్రియులు గదా ! దేవతలు పరోక్షతయందే ప్రియము గలవారు గదా ! (నేనే బ్రహ్మను అని తెలుసికొనుటకు సృష్టి విషయమగు పరమార్థము తెలుపబడినది.)

(ప్రథమాధ్యాయము సమాప్తము)

ద్వితీయాధ్యాయః — ప్రథమః ఖండః

(అపక్రామంతు గర్భిణ్యః)

మం. శ్లో॥ ఓం పురుషే హ వా అయమాదితో గర్భో భవతి । యదేత ద్రేత స్తదేతత్ సర్వేభ్యోం
గేభ్యస్తేజః। సంభూత మాత్మన్యేవాత్మానం బిభర్తి । తద్యదా స్త్రియాం
సించత్యథైనజ్జనయతి । తదస్య ప్రథమం జన్మ॥ 1 [24]

(గర్భిణీ స్త్రీలు ఈ మంత్రమును వినగూడదు)

తా:- యథార్థముగా పురుషునియందే మొట్టమొదట గర్భము కలుగుచున్నది. దేనిని రేతస్సని పిలుచుచున్నారో ఆ యీ వీర్యము పురుషుని సర్వాంగములనుండి ఒకటిగా నొకచోట చేరిన తేజస్సు లేక సారమే యగుచున్నది. పురుషుడు తనయందే, శుక్రరూపమైన ఆత్మను, అంతరముగా ధరించుచున్నాడు. ఎప్పుడైతే ఆ వీర్యమును స్త్రీయందు నిషేకముచేయుచున్నాడో. అప్పుడతడు వీర్యరూపములోనున్న యాత్మను (పుత్రుని) పుట్టించుచున్నాడు. ఆ వీర్యరూపముననున్న యాత్మ పురుషశరీరములోనుండి బయలువెడలి స్త్రీ దేహమును చేరుటయే ప్రథమ జన్మ.

ద్వితీయాధ్యాయః — ద్వితీయః ఖండః

**మం.శ్లో॥ తత్ స్త్రియా ఆత్మభూయం గచ్ఛతి। యథా॥ స్వమంగం తథా।తస్మాదేనాం
న హినస్తి సాఽస్యైనమాత్మానమత్ర గతం భావయతి॥ 2 (25)**

తా:- స్త్రీకి తన అవయవములు తన శరీర భాగముగానున్నట్లు ఆ వీర్యమునుగూడ ఒక భాగమై స్త్రీతో తాదాత్మ్యమును బొందుచున్నది. స్తనాదు లెట్లో అట్లే స్త్రీ శరీరములో నొక భాగముగా నగుచున్నదని తాత్పర్యము. అందువలన నీ స్త్రీని ఆవీర్యము బాధపెట్టదు. నిజాంగములేరీతిగా దేహమున భాగముస్న, శరీరమును హింసింపవో, అట్లే ఈ పురుష వీర్యముకూడా స్త్రీ శరీరమును హింసింపదు. అది స్తనమువలె పెరుగుచున్నది, కాని కురుపువలె కాదు.ఆ స్త్రీ పతియొక్క ఆత్మరూపుడైన పుత్రుని గర్భములో నున్నట్లుగా గ్రహించి ప్రేమతో పెంచుచున్నది.

మం. శ్లో॥ సా భావయిత్రీ భావయితవ్యా భవతి, తం స్త్రీగర్భం బిభర్తి సోఽగ్ర ఏవ కుమారం
జన్మనోఽగ్రేఽధిభావయతి । స యత్ కుమారం జన్మనోఽగ్రేఽధిభావయతి ।
ఆత్మానమేవ తద్భావయత్యేషాం లోకానాం సంతత్యా । ఏవం సంతతా హీమే
లోకాః తదస్య ద్వితీయం జన్మ॥ 3 [26]

తా:- గర్భములోనున్న (పతియొక్క)ఆత్మను పోషించుచున్న యా స్త్రీ అధికముగా పోషింపదగినది. స్త్రీయా గర్భస్థపిండమును ధరించుచున్నది. ఆ గర్భస్థశిశువుయొక్క తండ్రి ఆ శిశువుయొక్క జననమునకు పూర్వము

పిమ్మట కూడా, పలువిధసంస్కారాదులలో విశేషరీతిలో పోషించుచున్నాడు. అతడెందువలన పుత్రజన్మకు పూర్వము నుండియే పోషించుచున్నాడో, అందుచేతనే తన్ను తానే పోషించుకొనుచున్నాడు. ఈ ప్రజా సంతతి వృద్ధికొరకు ఈ రీతిగా చేయుచున్నాడు. ఈ విధముగా నీ ప్రజలు వృద్ధిపొందుచున్నారు గదా ! అది ఈ యాత్మయొక్క ద్వితీయమైన చర్య.

ద్వితీయాధ్యాయః – తృతీయః ఖండః

మం. శ్లో॥ సోఽస్యాయమాత్మా పుణ్యేభ్యః కర్మభ్యః ప్రతిధీయతే । అథాఽస్యాఽయమితర
ఆత్మా కృతకృత్యో వయోగతః ప్రైతి । స ఇతః ప్రయన్నేవ పునర్జాయతే। తదస్య
తృతీయం జన్మ తదుక్తమృషిణా॥ 4 [27]

తా:- పుత్రరూపములోనున్న ఆ తండ్రియొక్క ఆత్మ, సత్కర్మానుష్ఠానముల నిమిత్తము గృహమునందు తండ్రియొక్క స్థానమున ప్రతినిధిగా ప్రతిష్ఠింపబడుచున్నాడు. మరి యితరమైన (తండ్రియొక్క) ఆత్మ తన పూర్ణాయువునుపొంది కృతకృత్యుడై ఈ లోకమును వీడును. అతనీలోకమునుండి వెళ్ళుచునే తిరిగి జన్మమును పొందుచున్నాడు. అది మరల మూడవ జన్మ. ఆ విధముగా మహర్షి చెప్పుచున్నాడు.

ద్వితీయాధ్యాయః – చతుర్థః ఖండః

మం. శ్లో॥ 'గర్భేను సన్న న్వేషామవేదమహం దేవానాం జనిమానివిశ్వా ।
శతం మాపురఆయసీరరక్షన్నధః శ్యేనో జవసా నిరదీయమ్'
ఇతి; గర్భ ఏవై తచ్ఛయానో వామదేవ ఏవముువాచ॥ 5[28]

తా:– మాతృగర్భములో నివసించుచు, నేను సకల దేవతలయొక్క జన్మవృత్తాంతములను తెలిసికొంటిని. మొదట అనగా తత్త్వజ్ఞాన మేర్పడుటకు పూర్వము లోహమయములైన పెక్కు మేకులు నన్నురక్షించుచుండినవి.తత్త్వజ్ఞాన ప్రాప్తి పిమ్మట గరుడపక్షివలె వేగముగా వానిని ఛేదించుకొని తిరుగుచు బయటకు వచ్చితిని. అని గర్భంమదే శయనించియుండిన వామ దేవమహర్షి దీని వివరములను వర్ణించి చెప్పెను.

మం. శ్లో॥ స ఏవం విద్వానస్మాచ్ఛరీరభేదాదూర్ధ్వఉత్క్రమ్యాఽ ముష్మిన్ స్వర్గే లోకే సర్వాన్
కామానాప్త్వాఽమృతః సమభవత్, సమభవత్॥ 6 [89]

తా:- బ్రహ్మజ్ఞానియైన వామదేవ మహర్షి ఈ రీతిగా దేహనాశము కారణముగా పైకెగసి యా స్వర్గలోకమందు సకలభోగముల ననుభవించి, యమృతత్వమును శాశ్వతముగా పొందెను.

(ద్వితీయాధ్యాయము సమాప్తము)

తృతీయాధ్యాయః

(యథాస్థానంతు గర్భిణ్యః)

మం. శ్లో॥ కోఽయమాత్మేతి వయముపాస్మహే, 'కతరః స ఆత్మా'యేన వా రూపం పశ్యతి, యేన వా శబ్దం శృణోతి, యేన వా గంధానాజిఘ్రతి, యేన వా వాచం వ్యాకరోతి, యేన వా స్వాదు చాస్వాదు చ విజానాతి॥ 1 [30]

(గర్భిణులు వారి వారి స్థానములకు రావచ్చును. అనగా ఇక్కడనుండి గర్భిణీ స్త్రీలు శ్రవణముచేయవచ్చును.)

తా:- ఆత్మయని మనమెవ్వని నుపాసించుచున్నామో, ఆయాత్మ యెట్టివాడు? దేనివలన రూపమునుచూచు చున్నాడో, దేనివలన శబ్దమును వినుచున్నాడో, దేనివలన వాసనను గ్రహించుచున్నాడో, దేనివలన నోటితోమాటలాడు చున్నాడో, దేనివలన రుచియరుచి యని యెరుంగుచున్నాడో, (అతడాత్మ) యే కారణముచేత వాక్కును వివరించుచున్నాడో, యే కారణముచే మధుర మధురేతర వస్తువులను గుర్తించుచున్నాడో,అట్టి శ్రుతిప్రతిపాదిత ఆత్మలలో నీయాత్మ యెవడు?

మం. శ్లో॥ యదేతద్ధృదయం మనశ్చైతత్ । సంజ్ఞానమాజ్ఞానం విజ్ఞానం ప్రజ్ఞానం మేధాదృష్టిర్ధృతిర్మతిర్మనీషా జూతిః స్మృతిః సంకల్పః క్రతురసుః కామో వశ ఇతి। సర్వాణ్యేవైతాని ప్రజ్ఞానస్య నామధేయాని భవంతి॥ 2 [31]

తా:- ఈ హృదయము, ఈ మనస్సు, ఈ చేతనత్వము, ఈశ్వరత్వము సమస్త వివేకము, సద్జ్ఞానము' శాస్త్రజ్ఞానము, సకలము నెరింగెడి జ్ఞానము, ధైర్యము, మననము, సునోదార్ఢ్యము, మనోవేదనజ్ఞానము, స్మరణము, రూపాదులను వికల్పముగ గాంచుట, నిశ్చయము, ప్రాణవృత్తి, ఆశ, స్వాధీనత, అనునవన్నియు ప్రజ్ఞానముయొక్క నామములేయగుచున్నవి.

మం. శ్లో॥ ఏష బ్రహ్మైష ఇంద్ర ఏష ప్రజాపతిరేతే సర్వే దేవా ఇమాని చ పంచ మహాభూతాని పృథివీ వాయురాకాశ ఆపో జ్యోతింషీత్యేతానీమాని చక్షుద్రమిశ్రాణీవ । బీజానీతరాణి చేతరాణి చాండజాని చ జరాయుజాని చ స్వేదజాని చోద్భిజ్జాని చాశ్వా గావః పురుషా హస్తినో యత్ కిం చేదం ప్రాణి జంగమం చ । పతత్రి చ యచ్చ స్థావరం సర్వం తత్ ప్రజ్ఞానేత్రం ప్రజ్ఞానే ప్రతిష్ఠితత్ । ప్రజ్ఞానేత్రోలోకః ప్రజ్ఞా ప్రతిష్ఠా; ప్రజ్ఞానం బ్రహ్మ॥ 3 [32]

తా:- అతడే బ్రహ్మ, అతడే ఇంద్రుడు. అతడే ప్రజాపతి. ఈ దేవతలెల్లరు అతడే. భూమి, జలము, అగ్ని, వాయువు, అకాశమనెడు పంచభూతములు, అల్పములగు జంతువులు, విత్తనములు, మిగత స్థావరజంగమములు, అండజములు, జరాయుజములు, స్వేదజములు, ఉద్భిజ్జములు, గుఱ్ఱము, ఆవు, ఏనుగు, మనుష్యులు, ఇకజంగమములైన

ప్రాణులేవికలవోయవి, పశులు మిగత స్థావరములు అన్నియు ఆ ప్రజ్ఞానేత్రమే. ప్రజ్ఞానమునందే నిలకడ బడసినవి. లోకములు ప్రజ్ఞానేత్రముగనే యున్నవి. ప్రజ్ఞానమునే ఆధారముగ బడిసినవి. ప్రజ్ఞానమే బ్రహ్మము.

స్థావరజంగమాత్మకమగు ప్రపంచ మంతయు బ్రహ్మమే. శిలాది స్థావరములు, పశులు, ఇంకను సమస్త ప్రాణులును ఆ బ్రహ్మముగనేయున్నవి. సమస్తమూ ప్రజ్ఞానేత్రము. సమస్తము ప్రజ్ఞానమునందు స్థాపింపబడియున్నది. లోకమంతయు ప్రజ్ఞానేత్రము, ప్రజ్ఞయే ప్రతిష్ఠింపబడియున్నది. ప్రజ్ఞానమే బ్రహ్మము.

మం. శ్లో॥ స ఏతేన ప్రజ్ఞానాత్మనాఽస్మాల్లోకా దుత్క్రమ్యాఽముష్మిన్ స్వర్గేలోకే, సర్వాన్ కామానాప్త్వాఽమృతః సమభవత్; సమభవత్; ఇత్యోమ్॥ 4 [33]

(ఐతరేయోపనిషత్సమాప్తా)

తా:- ఈ ప్రజ్ఞానరూపుడైన పరమాత్మవలన ఆ వామదేవుడు ఈ జగత్తునుండి బయలుదేరి యా స్వర్గ లోకమున సమస్తములయిన మనోవాంఛలను అనుభవించి అమృత స్వరూపుడయ్యెను.

(ఐతరేయోపనిషత్తు సమాప్తము) (ఋగ్వేదశాంతిపాఠము/ పేజీ 12 చూడుము)

(ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.– గట్టి సత్యనారాయణగుప్త.)

ఛాం దో గ్యో ప ని ష త్- 9

(సామ వేదాంతర్గతము) (సామవేదశాంతి పాఠము/మంత్రము పేజీ 18 చూడుము)

ప్రథమః ప్రపాఠకః – ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓమ్, ఓ మి త్యేత దక్షర ముద్గీథ ముపాసీత, ఓ[1] మిత్యుద్గాయతి తస్యోప వ్యాఖ్యానమ్. [1] ఏషాం భూతానాం పృథివీ రసః పృథివ్యా ఆపో రసః। అపా మోషధయో. రస ఓషధీనాం పురుషోరసః పురుషస్య వా గ్రసో,వాచ ఋ గ్రస ఋచ స్సామ రస స్సామ్న ఉద్గీథో రసః [2] స ఏష రసానాగ్ం రసతమః పరమః పరార్థ్యోఽష్టమో య 2 దుద్గీథః॥ [3]

1. మితిహ్యుద్గా 2. ఉద్గీథః

తా:- ఓం అను అక్షరమే ఉద్గీథము. ఓంకారము నుపాసించవలెను. ఇది ప్రణవగాన వివరణము. ఈసమస్త సృష్టియొక్క సారము పృథివి. పృథివి రసమయమగానున్నది. జలము భూమియొక్క సారము. ఓషధులు జలముయొక్క సారము. పురుషుడు ఓషధుల సారము. వాక్కు పురుషునియొక్క సారము. ఋక్కు, ఋగ్వేదమంత్రములు వాక్సారమైయున్నవి. సామము సామవేద మంత్రము ఋక్కుయొక్క సారము. ఓంకారము సామవేద సర్వస్వమై యున్నది. ఈఓంకారమే సర్వమునకు సారభూతమై సర్వోత్కృష్టమైయున్నది. సారములలో ఎనిమిదవదైన ఓంకారము పరమాత్మయందుండుటకు సమర్థమై యున్నది.

మం. శ్లో॥ కతమా కతమర్క్కతమ త్కతమత్సామ కతమః కతమ ఉద్గీథ ఇతి విమృష్టం భవతి [4] వాగేవ ఋక్ప్రాణస్సా మో మిత్యేత దక్షర ముద్గీ థ స్తద్వా ఏతన్మిథునం య ద్వాక్చ ప్రాణ శ్చర్క్చ సామ చ. [5] తదేత న్మిథునమో మిత్యేతస్మిన్నక్షరే సంసృజ్యతే, యదావై మిథునౌ సమాగచ్ఛత ఆపయతో వై తా వన్యోన్యస్య కామమ్॥ [6]

తా:- (ఋక్కనగా నేది ? సామమేది? ఉద్గీథ మననేమి? అను నీ విషయము వివరింపబడును.)

వాక్కే ఋక్కు. ప్రాణమే సామము. ఓంకారమే ఉద్గీథము. ఇదే మిథునము (కూడిక) ఋక్కుస్థానమగు వాక్కు మఱియు సామముయొక్క స్థానమగు ప్రాణము ఈ రెండిటియొక్క ఏకతయే మిథునము.

ఓంకారమునందు ఈ మిథునముయొక్క సంయోగ మగును. ఎట్లనిన, ప్రకృతి పురుషుల సమాగమమువలె పరస్పరేచ్ఛా పూర్ణతయగును.

మం. శ్లో॥ ఆపయితా హవై కామానాం భవతి య ఏతదేవం విద్వా నక్షర ముద్గీథ ముపాస్తే. (7) తద్వా ఏతదనుజ్ఞాక్షరం యద్ధి కించానుజానాత్యో మిత్యేవ తదాహ ఏషోఏవ సమృద్ధి ర్యదనుజ్ఞా సమర్థయితా హవై కామానాం భవతి య ఏత దేవం విద్వా నక్షర ముద్గీథ ముపాస్తే॥ [8]

తా:- ఇట్లు తెలిసి ఓంకారోపాసన చేసిన (వాడు) సర్వ కామములను పొందిన వాడగును.

లోకమునందు దేనికైనను ఓం అనియే అనుజ్ఞ అనుమతి నొసంగుట వలన దీనికి అనుజ్ఞాక్షరమనియు అందురు. అనుజ్ఞ యొసగునపుడు మనుష్యుడు ఓం అని యనును. అనుజ్ఞచే వృద్ధియగును. అందువలన దీనికిసంవృద్ధిఅని పేరు. ఈ రీతిగా గ్రహించి ఏ విద్వాంసుడు ఓంకారము నుపాసించునో, అట్టివానికి సర్వ వాంఛలు నెరవేరుచున్నవి.

మం. శ్లో॥ తే నేయం త్రయీ విద్యావర్తతే ఓ మి త్యాశ్రావయ త్యోమితి శం సత్యో మి త్యుద్గాయత్యేతస్యై వాక్షరస్యాపచిత్యై మహిమ్నా రసేన [9] తే నోభౌ కురుతో య

శ్చైత దేవం వేద యశ్చ న వేద । నానాతు విద్యా చావిద్యాచ యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతీతి ఖ ల్వేత స్యైవాక్షరస్యోపవ్యాఖ్యానం భవతి॥ [10]

తా:- ఆ ఓంకారముతో ఈ త్రయీ విద్యయొక్క ప్రవృత్తి కలుగును. ఓం అని అధ్వర్యుడు ఆశ్రవణ కర్మ (ఋగ్వేదము) చేయును. హోత, ఓం అని శంసనకర్మ (యజుర్వేదము) చేయును. మరియు ఉద్గాత సామగానము చేయును. ఈ అక్షరముయొక్క మహిమవలననే సర్వకర్మలును ప్రవర్తించుచున్నవి. ఈ ఓంకార రహస్యము తెలిసినవాడును, తెలియనివాడును ఇద్దరును కర్మ చేయుదురు. జ్ఞానయుక్త కర్మలు. జ్ఞానరహితకర్మలు. వేరు వేరుగామందును. జ్ఞానముతో శ్రద్ధతో చేయు కర్మయే వీర్యవంతమైనది. ఇది ఓంకారముయొక్క వ్యాఖ్యానము.

ప్రథమః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ దేవాసురా హ వై యత్ర సంయేతిర ఉభయే ప్రాజాపత్యా స్తద్ధ దేవా ఉద్గీథ మాజహ్రు రనేనైనా నభిభవిష్యామ ఇతి। (1) తేహ నాసిక్యం ప్రాణముద్గీథ ముపాసాఞ్చక్రిరే తగ్ంహా సురాః పాప్మనా వివిధుః తస్మాత్తేనోభయం జిఘ్రతి సురభి చ దుర్గన్ధి చ పాప్మనా హ్యేష విద్ధః॥[2]

తా:- ప్రజాపతి పుత్రులగు దేవాసురులు ఉభయులును ఒకప్పుడు తమలో తాము వైరము పెంచుకొని యుద్ధమునకు దిగిరి. అసురులను జయించవలెనని దేవతలు ఉద్గీథోపాసనమను ఓంకారోపాసనను చేసిరి.

దేవతలు ఘ్రాణేంద్రియమునందుండు ప్రాణము నవలంబించియున్న ఉద్గీథమును ఉపాసించిరి. కాని అసురులు దానిని పాపముచేత వేధించిరి. అందువలన ఘ్రాణేంద్రియముచే సుగంధ దుర్గంధములను మిశ్రకర్మలయొక్క అనుభవము గలిగెను.

మం. శ్లో॥ అథ హ వాచ ముద్గీథ ముపాసాఞ్చక్రిరే తాంహా సురాః పాప్మనా వివిధుః తస్మాత్తయోభయం వదతి సత్యం చానృతంచ పాప్మనా హ్యేషా విద్ధా। (3) అథహ చక్షు రుద్గీథ ముపాసాఞ్చక్రి రే తద్ధాసురాః పాప్మనా వివిధు స్తస్మా త్తేనోభయం పశ్యతి దర్శనీయం చాదర్శనీయంచ పాప్మనా హ్యేత ద్విద్ధమ్। (4) అథహ శ్రోత్ర ముద్గీథ ముపాసాఞ్చక్రిరే తద్ధాసురాః పాప్మనా వివిధు స్తస్మాత్తేనోభయగ్ం శృణోతి, శ్రవణీయంచాఽ శ్రవణీయంచ పాప్మనా హ్యేత ద్విద్ధమ్॥ (5)

తా:- దేవతలు క్రమముగా వాక్కు, చక్షుస్సు, శ్రోత్రము మరియు మనస్సు నవలంబించి ఉద్గీథోపాసన చేసిరి. కాని అసురులు ఈ అన్నిటిని పాపముచే త్రిప్పికొట్టిరి. అదెట్లనిన, వాక్కు సత్యాసత్యములను బలుకును. నేత్ర మన్ననో సురూప కురూప వంతములగు మంచిచెడ్డలను దర్శించును. శ్రోత్రము మంచిచెడ్డలను వినును. అందుచే ఇవన్నియు పాపముచే బాధన మొందినవియై యున్నవి.

మం. శ్లో॥ అథహ మన ఉద్గీథముపాసాఞ్చక్రిరే తద్ధాసురాః పాప్మనా వివిధుస్తస్మాత్తేనోభయమ్, సఙ్కల్పయతే సఙ్కల్పనీయం చాసఙ్కల్పనీయం చ పాప్మనా హ్యేతద్విద్ధమ్॥ [6] అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తము ద్గీథ ముపాసాఞ్చక్రిరే తంహాసురా ఋత్వా విదధ్వంసు ర్యథాఽశ్మాన మాఖణ మృత్వా విధ్వం సే తైవమ్॥ [7]

తా:- అప్పుడు దేవతలు మనస్సును ఉద్గీథముగా ఉపాసించిరి. కాని అసురులు మనస్సునుగూడ బాధించిరి. మనస్సు పుణ్యపాపములను ఆలోచించుచున్నది గాన రాక్షసుల బాధకు గురియైనది.

చివరకు దేవతలు ముఖ్యప్రాణమునాధారముగా చేసికొని ఉద్గీథోపాసనచేసిరి. (బ్రహ్మము నుపాసించిరి.) అప్పుడు రాక్షసులు (దేవతలను జయింపలేక) మట్టిముద్దను బాతితో కొట్టినప్పుడు నశించురీతిగా, నశించిరి.

మం. శ్లో॥ యథాఽశ్మాన మా ఖణ మృత్వా విధ్వం సతఏవగ్ం హైవ సవిధ్వంసతే య ఏవం విది పాపం కామయతే యశ్చైన మభిదాసతి సఏషోఽశ్మాఖణః [8] నైవైతే నసురభి నదుర్గన్ధి విజానాత్యపహతపాప్మా హ్యేష తేన యదశ్నాతి యత్పిబతి తేనేతరా న్ప్రాణా నవ త్యేత ము ఏవా న్తతోఽవిత్త్వోత్క్రామతివ్యాదదా త్యేవా న్తత ఇతి [9] తం హాఙ్గిరాఉద్గీథ ముపాసా[1] ఞ్చక్ర ఏత ము ఏవాఙ్గిరసం మన్యంతే, అఙ్గానాం యద్రసః [10]

తా:- ముఖ్యప్రాణముయొక్క జ్ఞానముగలవానికి, పాపము - దూషణ లేనివానికి, అపకారము చేయుటకు ప్రయత్నించువాడు, బాతిపై కొట్టబడిన మృత్పిండమువలె నాశనము నొందును. ఎందుకనగా, అతడు నిర్వికారము అద్వితీయమునగు ఆత్మానుభవము కలవాడు: బాతివలె అచలుడు. సుగంధదుర్గంధ జ్ఞానము కలుగుటకు, జనులకు ముఖ్యప్రాణము కారణముగాదు. ముఖ్యప్రాణము నిష్పాపము. మానవుడు తన్ముఖమున భుజించు అన్నముచేతను, త్రాగు నీటివలనను ఇతరమగు అపానవ్యానాది ప్రాణములను రక్షించును. మరణ సమయములో అన్నపానములు లభించనందువలన దేహమును విడిచి ప్రాణముపోవును.

అంగిరస్సను ఋషి ప్రాణరూపోద్గీథోపాసన చేసెను. ప్రాణము దేహముయొక్క సారసర్వస్వమై యున్నందువలన దానిని అంగిరసమందురు.

---

1. చక్రేవాంగిర

మం. శ్లో॥ తేన తంహ బృహస్పతి రుద్గీథ ముపాసాంచక్రఏతము ఏవ బృహస్పతిం[1] మన్యన్తే వాగ్ఘి బృహతీ తస్యా ఏష పతిః। [11] తేన తం హా యాస్య ఉద్గీథ ముపాసాంచక్ర ఏత ము ఏవాయాస్యం మన్యన్త ఆస్యా ద్య దయతే। [12]తేన తంహ బకో దాల్భ్యో విదాంచకార। సహనైమిషీయాణా ముద్గా తా బభూవ సహస్మైభ్యః కామా నాగాయతి। [13] ఆగాతా హవై కామానాం భవతి య ఏత దేవం విద్వా నక్షర ముద్గీథ ముపాస్త ఇత్యధ్యాత్మమ్॥ [14]

తా:- అందుచేత బృహస్పతియు నా ఉద్గీథోపాసన (ప్రాణోపాసన) చేసెను. ఈ ప్రాణమునకు బృహస్పతి యని చెప్పుదురు. ఎందుకనగా, వాక్కు బృహద్రూపము (పెద్దది.) మఱియు ప్రాణము అద్దాని పతియైయున్నది.

అందుచేత ఆయాస్యుడను ఋషి ఈ ఉద్గీథోపాసన మొనర్చెను. కాబట్టి ప్రాణమును ఆయాస్య మనియు నందురు. ఎందుచేత ననగా అది ముఖము (నోరు) నుండి వెలుపలకు పోవును.

దాల్భ్యుని కుమారుడగు బకుడను ఋషియు ఉద్గీథ మిట్టిదని తెలిసికొనెను. అతడు నైమిశారణ్యమునందుండు ఋషులకు ఉద్గాతయైయుండెను· అతడు వారి ఇచ్ఛాపూర్తి కొఱకై ఉద్గానము చేయును.

ఈ ఓంకారమును ఉద్గీథమును జ్ఞానమయముగా నుపాసించువాడు సర్వవాంఛలను బడయును. ఇది ప్రణవము యొక్క అధ్యాత్మము, పరబ్రహ్మాధారముగానుండు దేహస్థ ప్రాణమే, ఓంకారమని తాత్పర్యము.

ప్రథమః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం. శ్లో॥ అథాధిదైవతం య ఏ వాసౌ తపతి త ముద్గీథ ముపాసీతోద్యన్వా ఏష ప్రజాభ్య ఉద్గాయతి ఉద్యం స్తమోభయమపహ న్త్యపహన్తా హ వైభయస్య తమసో భవతి య ఏవం వేద [1] సమాన ఉ ఏవాయం చాసౌ చోష్ణోఽయ ముష్ణోఽసౌ స్వర ఇతీమ మాచక్షతే స్వర ఇతి ప్రత్యాస్వర ఇత్యముం తస్మా ద్వా ఏత మిమ మముం చోద్గీథ ముపాసీత॥ [2]

తా:- ఇప్పుడు ఉద్గీథముయొక్క ఆధిదైవిక రూపోపాసన చెప్పబడుచున్నది. తపింపజేయు ఈ సూర్యుని ఉద్గీథముగా ఉపాసించవలెను. ఈ సూర్యుడుదయించి సమస్త జనులకొఱకు ఉద్గాన మొనర్చుచున్నాడు. అంధకార భయమును పోగొట్టుచున్నాడు. దీనిని తెలిసినవాడు అంధకార భయమును పోగొట్టుచున్నాడు.

ఈ ప్రాణము దేహములోనున్న ఉద్గీథము. లోక ద్రష్టయగు సూర్యుడు గూడ ఉద్గీథము. ఈ రెండును సమానముగానున్నవి. గుణ సాదృశ్యముతో నీ రెండును ఒకటియే. ఇదియు ఉష్ణము, అదియు ఉష్ణమే. ఈ ప్రాణమునకు "స్వర" మని పేరు. ఆ సూర్యునకు "స్వరప్రత్యాస్వర"మని పేరు, అందువలన ప్రాణము, సూర్యుడు— ఈ రెండు రూపములతో ఉద్గీథోపాసన చేయవలెను.

---

1. మన్యతే

మం. శ్లో॥ అథ ఖలు వ్యాన [1]మేవోద్గీథ ముపాసీత యద్వై ప్రాణితి స ప్రాణో యదపానితి
సోఽపానః। అథయః ప్రాణాపానయోస్సన్ధిః స వ్యానో యో వ్యాన స్సా వాక్।
తస్మాద ప్రాణన్ననపాన న్వాచమభివాహరతి। [3] యా వాక్సర్క్ స్మాద
ప్రాణన్ననపానన్నృచ మభివ్యాహరతి యర్క్ త్సామ తస్మా ద ప్రాణ న్ననపాన
న్సామ గాయతి యత్సామ స ఉద్గీథ స్తస్మాద ప్రాణ న్ననపాన న్నుద్గాయతి॥ [4]

తా:- ఇక వ్యానరూప ఉద్గీథోపాసన చేయవలెను, ప్రాణి వెలుపలకు విడుచు వాయువునకు ప్రాణమనియు, లోపలికి దీసికొను వాయువునకు అపానమనియు, ఈ రెండిటి సంధియే వ్యాసవాయువు, వ్యానవాయువు వాక్కే. అందుచే ఉచ్ఛ్వాస ప్రశ్వాస క్రియల నాపి ఊపిరిని బిగియబట్టియే మాటలాడును.

వాక్కే ఋక్కు అందుచేత ఊపిరి యాడించకయే ఋక్కులను పలుకును. ఋక్కే సామము కాబట్టి శ్వాసోచ్ఛ్వాసములు చేయకయే మానవుడు సామగాన మొనర్చును. సామమే ఉద్గీథము. అందువలన ఊపిరియాడించకయే మనుష్యుడు ఉద్గాన మొనర్చును.

మం. శ్లో॥ అతో యాన్యన్యాని వీర్యవన్తి కర్మాణి యథాఽగ్నే ర్మన్థన మాజే స్సరణం దృఢస్య
ధనుష ఆయమన మప్రాణన్ననపానగ్ం స్తాని కరోత్యేతస్య హేతో ర్వ్యాన మే
వోద్గీథ ముపాసీత। [5] [1] అథ ఖలూద్గీథాక్షరాణ్యుపాసీ తోద్గీథ ఇతి ప్రాణఏవోత్ప్రా
ణేనహ్యుత్తిష్ఠతి వాగ్గి ర్వాచోహ గిర ఇత్యాచక్ష తేఽన్నంథమ న్నే హేదం
సర్వం స్థితమ్। [6] ద్యౌరేవో దన్తరిక్షం గీః పృథివీథ మాదిత్యఏవోద్వాయుర్గీ
రగ్నిస్థం సామవేద ఏవోద్యజుర్వేదో గీః ఋగ్వేద స్థం దుగ్ధేస్మై వాగ్దోహం
యోవాచో ద్దోహః అన్నవా నన్నాదో భవతి య ఏతా న్యేవం విద్వా
నుద్గీథాక్షరాణ్యుపాస్త ఉద్గీథ ఇతి॥ [7]

తా:- ఇవియునుగాక కట్టెలను (రుద్ధి) మథించుట, పరుగెత్తుట, దృఢమైన ధనుస్సును ఎత్తి వంచుట, ఇత్యాది బలప్రయోగ కార్యములయందు మానవుడు ప్రాణము నాడించకయే ఊపిరి పట్టియే చేయును, కాబట్టి వ్యానవాయు రూపముచేతనే ఉద్గీథము నుపాసింపవలయును.

ఇక ఉద్గీథమని ఉద్గీథాక్షరముల నుపాసింపవలయును. ప్రాణమే "ఉత్" ఎందుకనగా, ప్రాణముచేతనే మనుష్యుడు పైకి లేచును. వాక్కే "గి" వాక్కునే "గిర్" అని యనెదరు. అన్నమే "థమ్" ఎందుకనగా, అన్నాధారము వల్లనే అన్నియు నిలిచియున్నవి.

ద్యులోకమే "త్" (వాయువే) ఆకాశమే "గీః" అగ్నియే "థం" సామవేదమే "ఉత్" యజుర్వేదమే "గీః, ఋగ్వేదమే "థం" ఋగ్వేదాది అభ్యాసము తగిన విధముగా ఫలముల నిచ్చును. ఉద్గీథాక్షరముల జ్ఞానముగల ఉపాసకుడు, అన్నముగలవాడును, అన్నము నుపభోగించు వాడును నగును.

(ఉపాసనా విధానములు ‒ ఉపాసనాదృష్టి :— ఉత్, గీ, థ; ప్రాణదృష్టి :— ప్రాణము, వాక్కు అన్నము: లోకదృష్టి:— ద్యులోకము, అంతరిక్షము, పృథివి; దేవదృష్టి:— ఆదిత్యుడు, వాయువు, అగ్ని; వేద దృష్టి :- సామము యజుస్సు, ఋక్.)

---

1. ఖలూద్గీథా

మం. శ్లో॥ అథ ఖల్వాశీ స్సమృద్ధి రుపసరణాని త్యుపాసీత యేన సామ్నా స్తోష్య న్స్యాత్తత్సా మోపధావేత్ । [8] యస్యా మృచి తా మృచం యదార్షేయం తమృషిం యాం దేవతా మభిష్టోష్య న్స్యాత్తాం దేవతా ముపధావేత్ । [9] యేన చ్ఛన్దసా స్తోష్య న్స్యాత్తచ్ఛన్ద ఉపధావే ద్యేనస్తోమేన స్తోష్యమాణ స్స్యాత్తగ్ంస్తోమ ముపధావేత్ ।[10]

తా:- ఇంక యిష్ట కామ్యసిద్ధికై యుపాసించవలెను. ఏయే సామములతో ఉద్గాత స్తోత్రము చేయు చున్నాడో. ఆయా సామములయొక్క ఉపాసన చేయవలెను.

ఏ ఋక్కులలో ఆ సామముగలదో, ఆ ఋక్కుయొక్క కర్తయగు ఋషిని, అధిష్ఠాన దేవతను ధ్యానము చేయవలెను.

ఆ సామముయొక్క ఛందస్సును, దాని మంత్రస్వరూపమును ఉపాసించవలెను.

మం. శ్లో॥ యాందిశ మభిష్టోష్యన్స్యాత్తాం దిశ ముపధావేత్ । [11] ఆత్మాన మన్తత ఉపసృత్య స్తువీత కామం ధ్యాయ న్నప్రమత్తోఽభ్యాశోహ యదస్మై స కామ స్సమృధ్యేత యత్కామః స్తువీతేతి యత్కామఃస్తువీతేతి॥ [12]

తా:- ఉద్గాత యేదిక్కును స్తుతించుచున్నాడో, ఆ దిక్కును ధ్యానముచేయవలెను. పిమ్మట తనయొక్క గోత్ర వర్ణాశ్రమాదులను ఉచ్చరించి ధ్యానము చేయవలెను. తన వాంఛలను స్మరించుచు, తప్పులు దొర్లకుండ,ధ్యానము చేయవలెను. ఉద్గాత యేకామములను గురించి స్తోత్రముచేయునో, ఆ కామములు ఆతనికి వెంటనే సంప్రాప్తించును.

ప్రథమః ప్రపాఠకః — చతుర్థః ఖండః

మం. శ్లో॥ ఓమి త్యేతదక్షర ముద్గీథ ముపాసీతోమితి హ్యుద్గాయతి తస్యోపవ్యాఖ్యానమ్ । [1] దేవా వై మృత్యో ర్బిభ్యతస్త్రయీం విద్యాం ప్రావిశంస్తే ఛన్దోభి రచ్ఛాదయ న్య దేభి రచ్ఛాదయగ్ంస్త చ్ఛన్దసాంఛ న్త్వమ్ । [2]తా ను తత్ర మృత్యు ర్యథా మత్స్య ముదకే పరిపశ్యే దేవం పర్యపశ్య దృచి సామ్ని యజుషి । తేను విదిత్వోర్ధ్వా ఋచ స్సామ్నో యజుష స్స్వర మేవ ప్రావిశన్॥ [3]

తా:- "ఓం" అను అక్షరమును ఉపాసించవలెను. ఓం అని దీర్ఘముగా గానముచేయవలెను. ఓంకారము యొక్క వ్యాఖ్యానమే యిది. దేవతలు మరణమునకు భయపడి, త్రయీవిద్యలగు ఋగ్యజుస్సామ మంత్రములను ఆశ్రయించి వేదచ్ఛందస్సులచే ఆచ్ఛాదింపబడిరి. ఆ వేదమంత్రములతో కర్మానుష్ఠానములను చేసినవారై ,తమ్ము తాము మరచి, పరమాత్మ తత్వమును తెలిసికొనలేకపోయిరి. వేదములకు ఛందస్సులని పేరు. చేపలను జలములో స్పష్టముగా

చూచు రీతిగా, మృత్యుదేవత, దేవతలందరిని ఋగ్యజుస్సామమంత్రములలో చూచెను. ఈ విషయమును దేవతలు గ్రహించి వేదోక్త కర్మలకంటె ఉత్తమమగు ఓంకారము నాశ్రయించిరి.

మం. శ్లో॥ యదా వా ఋచ మాప్నోత్యోమిత్యేవాతి స్వరత్యేవం సామైవం యజురేష ఉస్వరో య

దేత దక్షర మే త దమృత మభయం త త్ప్రవిశ్య దేవా అమృతా అభయా అభవన్ [4]

స య ఏత దేవం విద్వానక్షరం ప్రణౌత్యేత దేవాక్షరం స్వర మమృత మభయం

ప్రవిశతి తత్ప్రవిశ్య య దమృతా దేవా స్తదమృతో భవతి॥ [5]

తా:- ఋగ్వేదమును అధ్యయనము చేయునపుడు ఓం అని మిక్కిలి ఆదరముతో చెప్పుము. అదే రీతిగా యజుర్వేద సామవేదములను ఓం అను గానముతో ప్రారంభించుము: ఈ ఓంకారమే స్వరము, అక్షరము అమృతము, అభయము. ఈ ఓంకారము నాశ్రయించి దేవతలు అమృతస్వరూపులైరి. అభయస్వరూపులైరి. ఏ విద్వాంసుడు ఈరీతిగా ,అమృతమును అభయమునునగు ఓంకారమును ఉపాసించుచున్నాడో, అతడు దేవతలవలెనే అమృతత్వమును పొందును.

ప్రథమః ప్రపాఠకః — పంచమః ఖండః

మం. శ్లో॥ అథ ఖలు య ఉద్గీథస్స ప్రణవో యః ప్రణవ స్స ఉద్గీథ ఇత్యసౌ వా ఆదిత్య ఉద్గీథ ఏష ప్రణవ ఓమితి హ్యేష స్వరన్నేతి। (1) ఏత ము ఏవాహ [1] మభ్యగాసిషం తస్మాన్మమత్వ మేకో౽సీతి హ కౌషీతకిః పుత్ర మువాచ, రశ్మీం స్త్వం పర్యావ ర్తయా ద్బహవో వైతే భవిష్యన్తీ త్యధిదైవతమ్ । [2] అథాధ్యాత్మం య ఏవాయం ముఖ్యః ప్రాణ స్తముద్గీథ ముపాసీతోమితి హ్యేష స్వర న్నేతి॥ [3] ఏత ము ఏవాహ [2] మభ్య గాసి షం తస్మాన్మమ త్వమేకో౽సీతి హ కౌషీతకిః పుత్రమువాచ ప్రాణం స్త్వంభూమాన మభిగాయతా ద్బహవో [3] మే భవిష్యంతీతి। [4] అథ ఖలు య ఉద్గీథ స్స ప్రణవో యః ప్రణవ స్స ఉద్గీథ ఇతి హోతృషదనాద్ధైవాపి దురుద్గీథ మనుసమాహర తీత్యనుసమాహరతీతి॥ [5]

తా:- ప్రణవమే ఉద్గీథము; ఉద్గీథమే ప్రణవము; ప్రకాశించు భానుడే ఉద్గీథము మరియు ప్రణవము. సూర్యుడు ఓంకారజపముతో సంచరించుచున్నాడు. సూర్యుడు తన పుత్రుడగు కౌషీతకి మహర్షి కిట్లు చెప్పెను. "నేను ప్రణవగానము చేయువిధముగా నీవును చేయుము. నా కిరణములను ఉద్గీథముగా భావించుము." దేవతలు చేయునట్టి ప్రణవగానము (ధ్యానము) ఇదియే.

అధ్యాత్మమనగా శరీరమునకు సంబంధించిన ఉపాసన. నోటితో ఉచ్చరించు ప్రణవగానమే, ఉద్గీథమను ప్రాణము. కౌషీతకి మహర్షి ప్రాణమును పుత్రుడుగా భావించి ప్రణవోపాసన చేసెను. "నేనింకయు పుత్రులనుబడసెదను." అని భావించి ప్రాణము. ఉద్గీథ గానమును చేసెను. ఇప్పుడు ఉద్గీథగానమే ప్రణవగానము. ప్రణవమే ఉద్గీథము. ఈ విధముగా భావించవలెను. ఈ రీతిగా భావించి గానము చేసినందువలన, తప్పులు దొర్లినను హోతవచ్చి సరిచేయును. దోషములు కలుగవు.

---

1. మభ్యా 2. మభ్యా 3. వై మే

ప్రథమః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ ఇయమేవర్గగ్ని స్సామ తదేత దేతస్యా మృచ్యధ్యూఢం సామ తస్మా దృచ్యధ్యూఢం సామ గీయతే ఇయమేవ సాఽగ్ని రమ స్త త్సామ। [1] అన్తరిక్ష మేవర్గ్వాయు స్సామ తదేత దేతస్యామృచ్యధ్యూఢం సామ తస్మాదృచ్యధ్యూఢం సామ గీయతేఽ న్తరిక్షమేవ సా వాయు రమ స్తత్సామ। [2] ద్యౌ రేవర్గాదిత్య స్సామ తదేత దేతస్యా మృచ్యధ్యూఢం సామ తస్మాదృచ్యధ్యూఢం సామ గీయతే ద్యౌరేవ సాఽదిత్యోఽమ స్త త్సామ। [3] నక్షత్రాణ్యేవ ర్క్చన్ద్రమా స్సామ త దేత దేతస్యా మృ చ్యధ్యూఢం సామ తస్మాదృచ్యధ్యూఢం సామ గీయతే నక్షత్రాణ్యేవ సా చన్ద్రమా అమ స్తత్సామ॥ [4]

తా:- భూమి ఋుగ్వేదము, అగ్ని సామవేదము. ఈ సామము "ఋుక్" పై ఆధారపడియున్నది. 'సా' అనగా భూమి. 'అమ' అనగా అగ్ని: ఈ రీతిగా "సామ" అగుచున్నది. ఆకాశమ "ఋుక్"; వాయువు సామము ఈ సామము "ఋుక్" పై ఆధారపడియున్నది — ఈ ఋుక్‌పై ఆధారపడిన సామము గానముచేయబడుచున్నది. సా అనగా ఆకాశము. అమ అనగా వాయువు. ఈ రెంటి చేరిక సామము. స్వర్గము "ఋుక్"; సూర్యుడు సామము. ఈ సామము ఆ ఋుక్‌పై ఆధారపడియున్నది. అందువలన ఆ ఋుక్‌పై సామము గానము చేయబడుచున్నది. సా అనగా స్వర్గము:అమ అనగా సూర్యుడు. ఈ రెండి కలయికయే సామము. నక్షత్రములు ఋుక్, చంద్రుడు సామము. ఈసామము ఆ ఋుక్‌పై ఆధారము. అందువలన ఆ ఋుక్కుపై ఆధారముతో గానముచేయబడుచున్నది. సా అనగా నక్షత్రములు; అమ అనగా చంద్రుడు. ఈ రెండును చేరి సామము.

మం. శ్లో॥ అథ యదే త దాదిత్యస్య శుక్లం భాస్సైవర్గథ య న్నీలం పరః కృష్ణం త త్సామ తదే త దేతస్యా మృ చ్యధ్యూఢం సామ తస్మా దృ చ్యధ్యూఢం సామగీయతే। [5] అథ య దే వైత దాదిత్యస్య శుక్లం భా స్సైవ సాఽథయన్నీలం[1] పరః కృష్ణం తదమ స్తత్సామాథ య ఏషోఽ న్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రు ర్హిరణ్యకేశ ఆప్రణఖా త్సర్వ ఏవ సువర్ణః। [6] తస్య యథా కప్యాసం పుణ్డరీక మేవ మక్షిణీ తస్యోదితినామ స ఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదిత ఉదేతి హవై సర్వేభ్యః పాప్మభ్యో య ఏవం వేద। [7] తస్యర్క్చ సామ చ గేష్ణౌ తస్మా దుద్గీథ స్తస్మాత్త్వేవో[2] ద్గాతై తస్య హి గాతాస ఏష యేచాముష్మాత్పరాఞ్చో లోకాస్తేషాం చేష్టే దేవకామానాం చే త్యధిదైవతమ్॥ [8]

తా:- సూర్యదేవుని తెల్లనికాంతి 'సా', నల్లనికాంతి 'మా' ఈ రెండ చేరిక సామము. సూర్యునిలో ప్రకాశించు పురుషుడే హిరణ్మయుడు. అతడు బంగారు కేశములతో బంగారురంగుతో బంగారుగోళ్ళతో బంగారుపక్షివలె కనిపించును. అతని నేత్రములు ఎరుపురంగుతో పుండరీకమువలె భాసించును. అతని పేరు"ఉత్",అతడు అన్నిపాపములను పోగొట్టును. ఈ విషయమును తెలిసినవాడు పాపములనుండి విముక్తుడగును. ఋుగ్వేదము, సామవేదము ఆ హిరణ్యగర్భుడే. అతడే ఉద్గీథము. హోతయే ఉద్గీథ. హిరణ్యగర్భుడే సూర్యునకు పైనున్న లోకములను, అక్కడ వారి కోరికలను కాపాడుచున్నాడు, దేవతలందరు హిరణ్యగర్భునిపై ఆధారపడియున్నారు. ఇదియే అధి దైవతము.

---

1. పరా. 2. ద్గీతై

ప్రథమః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ అథాధ్యాత్మం వాగేవ ర్క్ప్రాణ స్సామ తదేతదేతస్యా మృచ్యధ్యూఢం సామ తస్మా దృచ్యధ్యూఢం సామగీయతే వాగేవ సా ప్రాణోఽమస్తత్సామ। [1] చక్షురేవర్గాత్మా సామ తదేత దే తస్యా మృచ్యధ్యూఢం సామతస్మాదృచ్యధ్యూఢం సామ గీయతే చక్షు రేవ సాత్మాఽమ స్త త్సామ । [2] శ్రోత్రమేవర్ మ్మనః సామ తదేతదేత స్యా మృచ్య ధ్యూఢం సామ తస్మా దృచ్య ధ్యూఢం సామ గీయతే శ్రోత్ర మేవ సామ నోఽమ స్త త్సామ । [3]

తా:- శరీరమునకు సంబంధించిన ఆధ్యాత్మ ధ్యానము వాక్కు ఋక్కు; ప్రాణము సామము. ఈ సామము ఆ ఋక్కుపై ఆధారపడియున్నది. అందువలన ఆ ఋక్కు ఆధారముగా సామగానము చేయబడినది.'సా' అనగా వాక్కు 'అమ'అనగా ప్రాణము. ఈరెండింటి కలయిక సామము. కన్ను ఋక్కు, నేత్రేంద్రియము సామము.ఈ సామము ఆ ఋక్కుపై ఆధారపడియున్నది. అందువలన ఆ ఋక్కు ఆధారముతో సామగానము చేయబడినది,నేత్రము సా' నేత్రాత్మ 'అమ', ఈ రెంటి కలయిక సామ. శ్రోత్రము ఋక్కు: మనస్సు సామము. ఈ సామము ఆ ఋక్కుపై ఆధారపడియున్నది. చెవి "సా", మనస్సు "అమ", ఈ రెంటి కలయిక సామ.

మం. శ్లో॥ అథ యదేత దక్ష్ణ శ్శుక్లం భాస్సైవ ర్గథ య న్నీలం పరః కృష్ణం త త్సామ త దేత దేతస్యామృ చ్య ధ్యూఢం సామ తస్మా దృచ్యధ్యూఢం సామ గీయతే। అథ యదే వైత దక్ష్ణం శుక్లం భాస్సైవ సాఽథ య న్నీలం పరః కృష్ణం త దమ స్త త్సామ [4] అథ య ఏషోఽన్తరక్షిణి పురుషో దృశ్యతే సైవ ర్క్ త్సామ తదుక్థం తద్యజుస్త ద్బ్రహ్మత స్యైతస్య తదేవ రూపం యదముష్య రూపం యా॰ వ ముష్య గేష్ణౌ తౌ గేష్ణౌ యన్నామ తన్నామ॥ [5]

తా:- నేత్రముయొక్క శ్వేతవర్ణము ఋక్కు· నలుపురంగు సామము. ఈ సామము ఆ ఋక్కుపై ఆధారపడియున్నది. ఆ ఋక్కు ఆధారముతో సామగానము చేయబడినది. కన్నుయొక్క తెలుపురంగు "సా":నలుపు రంగు "అమ" ఈ రెంటికలయిక సామము. నేత్రములో నివసించు పురుషుడు "ఋక్కు", అతడే సామము. అతడే ఉక్థ, అతడే యజుస్సు, అతడే వేదములు. ఈ నేత్రములో నివసించు పురుషుడే, ఆ సూర్యునిలో నివసించు పురుషుడు. నేత్రములో నివసించువాని పేరు, సూర్యునిలో నివసించువాని పేరు ఒక్కటియే.

మం. శ్లో॥ స ఏష యే చైతస్మా దర్వాఞ్చో లోకా స్తేషాం చేష్టే మనుష్యకామానాం చేతి త ద్య ఇమే వీణాయాం గాయన్త్యేతం తే గాయన్తి తస్మాతే ధనసనయః। [6]

అథ య ఏతదేవం విద్వాన్సామ గాయత్యుభౌ స గాయతి సోఽమునైవ స ఏష యే చాముష్మా త్పరాఞ్చో లోకా స్తాగ్ంశ్చాప్నోతిదేవ [1] కామాంశ్చ । [7] అథానేనైవ యే చైతస్మా దర్వాఞ్చో లోకా స్తాంశ్చాప్నోతి మనుష్యకామాంశ్చ తస్మాదు హైవం వి దుద్గాతా బ్రూయాత్ । [8] కం తే కామ మాగాయా నీ త్యేషహ్యేవ కామా గాన స్యేష్టే [2] య ఏత దేవం విద్వా న్సామ గాయతి, సామ గాయతి॥ [9]

తా:— నేత్రములో నివసించు ఆ పురుషుడే సర్వలోకములకు ప్రభువు, మరియు మానవుల వాంఛిత పదార్థములుగా నున్నాడు. ఎవరు ఆ దేవుని వీణాగానముతో కీర్తించుచున్నారో వారు సర్వ సంపదలను పొందు చున్నారు. ఎవరు ఆ పరమాత్మను ఉద్గీథ దేవునిగా తెలిసికొని సామగానము చేయుచున్నారో, వారు రెండు విధములైన గానములను చేసినవారగుచున్నారు. ఆ రీతిగా గానము చేసినవారికి సూర్యునిలోనున్న హిరణ్యగర్భుడు, దివ్యలోక ప్రాప్తిని దివ్యలోక భోగములను ప్రసాదించును. ఇదే రీతిగా, నేత్రములో నివసించు దేవుడు గూడ దివ్యలోకములను, మానవులు అనుభవించు దివ్య భోగములను ప్రసాదించును. ఈ యజ్ఞము తెలిసిన ఉద్గాత (యజమాని) "ఈ సామ గానమునుచేసి యే యే భోగములను (వాంఛితములు) సంపాదించవలెను?" అని ప్రశ్నించును. ఈ ఉద్గాత ఈ విధముగా సామగానముచేసి వాంఛితములను తీర్చుటలో ప్రవీణుడు.

ప్రథమః ప్రపాఠకః — అష్టమః ఖండః

మం. శ్లో॥ త్రయో హోద్గీథే కుశలా బభూవు శ్శిలక శ్శాలావత్యశ్చైకితాయనో దాల్భ్యః ప్రవాహణో జైబలి రితి తే హోచు రుద్గీథేవై కుశలాః స్మో హన్తోద్గీథే కథాం వదామ ఇతి। [1] తథేతి హసముప వివిశుః సహప్రవాహణో జైబలి రువాచ భగవ న్తా వగ్రే వదతాం బ్రాహ్మణయో ర్వదతోః వాచం శ్రోష్యామీతి॥ [2]

తా:— ప్రాచీనకాలములో ఉద్గీథ గానమును నైపుణ్యముగా చేయగల మహర్షులు ముగ్గురుండిరి. (1) శాల వత్యుని పుత్రుడు శిలకముని (2)దాల్భ్య వంశీయుడగు చైకితాయనుడు (3)జీబలపుత్రుడగు ప్రవాహణుడు. ఆ ముగ్గురు మునులు ఈ రీతిగా చెప్పిరి:- "మేము ఉద్గీథగానములో ప్రవీణులము. మీరంగీకరించినచో ఈ విషయమై చర్చిం చెదము" — అట్లు అంగీకరించి ఆ ముగ్గురు మునులు ఆసీనులైరి. ప్రవాహణ జైబలి యిట్లు చెప్పెను:- "మీ యిద్దరు వందనీయులు. ముందు మీరు రెండు బ్రాహ్మణములను గానముచేయండి. నేను శ్రవణము చేసెదను."

1. కామాస్తాగ్ంశ్చ 2. యఏవం విద్వా

మం. శ్లో॥ స హ శిలక శ్శాలావత్య శ్చైకితాయనం దాల్భ్య ముహచ హన్త త్వా పృచ్ఛానీతి పృచ్ఛేతి హోవాచ। [3] కా సామ్నో గతిరితి స్వర ఇతి హోవా చ స్వరస్య కా గతిరితి ప్రాణ ఇతిహోవాచ ప్రాణస్య కా గతిరిత్యన్న మితి హోవాచాన్నస్య కాగతి రిత్యాప ఇతిహోవాచ।[4] అ పాం కాగతి రి త్యసౌ లోక ఇతి హోవాచ అముష్యలోకస్య కా గ తిరితి న స్వర్గం లోక మతినయే దితి హోవాచ స్వర్గం వయం లోకం సామాభి సంస్థాపయామ స్స్వర్గ సంస్తావంహి సామేతి। [5]

తా:- అప్పుడు శిలక శాలావత్యుడు చైకితా యాన దాల్భ్యునకు చెప్పెను:- "మీ అనుమతితో నేను ప్రశ్నించెదను." ప్రశ్నించుటకు అంగీకరింపబడెను. శిలక :- సామముయొక్క సారమెయ్యది ? దాల్భ్య:- స్వరము. శిలక:- స్వరముయొక్క సారమేది ? దాల్భ్య:- ప్రాణము. శిలక :- ప్రాణముయొక్క సారమేది? దాల్భ్య:- ఆహారము (అన్నము), శిలక:- అన్నములోని సారమేది ? దాల్భ్య:- జలము. శిలక:- జలములోని సారమేది? దాల్భ్య:- స్వర్గము, శిలక:- స్వర్గముయొక్క సారమెయ్యది ? దాల్భ్య:- స్వర్గమునుండి ఎక్కడను తీసికొనిపోలేని సామగానము, సామమును స్వర్గముగా వర్ణించియున్నారు. స్వర్గములోనే సామమును వెదుకవలెను.

మం. శ్లో॥ తంహ శిలక శ్శాలావత్య శ్చైకితాయనం దాల్భ్యముహచాప్రతిష్ఠితం వైకిల తే దాల్భ్య సామ యస్త్వేతర్హి బ్రూయాన్మూర్ధాతే విపతిష్యతీతి మూర్ధాతే విపతే దితి। [6] హన్తాఽహ మేతద్భగవతో వేదానీతి విద్ధీతి హోవా చాముష్య లోకస్య కా గతి రిత్యయం లోక ఇతి హోవా చాస్య లోకస్య కాగతి రితి న ప్రతిష్ఠాం లోక మతినయేదితి హోవా చ ప్రతిష్ఠాం [1] వయం లోకం సామాభిసంస్థాపయామః ప్రతిష్ఠా సంస్తా వంహి సామేతి। [7] తగ్ం హ ప్రవాహణో జైబలి రువాచాన్తవద్వై కిల తే శాలావత్య సామ య స్త్వేతర్హి బ్రూయా న్మూర్ధాతే విపతిష్యతీతి మూర్ధాతే విపతే దితి హన్తాహమేత ద్భగవతో వేదానీతి విద్ధీతి హో వాచ॥ [8]

తా:- చైకితాయనుడగు దాల్భ్యమునికి శాలావత్యుడగు శిలకముని యిట్లు చెప్పెను. "నీవు చేసిన సామ గానములో దోషమున్నది. ఇది విన్నవారలెవరైన నీ తల క్రిందపడునని చెప్పగలరు. ఓ దాల్భ్య! నీ శిరస్సు ఇప్పుడు క్రిందపడగలదు — అని. దాల్భ్య:- భగవన్తా ! దయతో మీరు నాకీ విద్యను బోధించెదరా ? శిలక :- నేర్పెదను. నేర్చుకొనుము. దాల్భ్య:- స్వర్గముయొక్క సారమెయ్యది ; శిలక:- ఈ భూమియే. దాల్భ్య:- ఈ భూమియొక్క సారాంశమెయ్యది ? శిలక :- ఈ సామగానమును ఈ లోకమునుండి ఎవ్వరును తీసికొనిపోలేరు. సామగానమును ఈ లోకముననే సాధించవలెను. సామగాన సారాంశమే యీ పృథివి. ప్రవాహణ జైబలి యీ విధముగా చెప్పెను. "ఓ శాలావత్యా ! నీ సామగానము మరియొక రీతిగా నున్నది. దీనిని విన్నవారు నీ శిరస్సు క్రిందపడునని చెప్పగలరు. నీ శిరస్సు క్రిందపడగలదు. శాలావత్య:- భగవన్తా ! ఈ విద్యాక్రమమును మీరే నాకు నేర్పవలెనని కోరుచున్నాను. జైబలిముని:- నేర్చుకొనుము; నేర్పెదను.

---

1. వధం

ప్రథమః ప్రపాఠకః — నవమః ఖండః

మం. శ్లో॥ అస్య లోకస్య కా గతి రి త్యాకాశ ఇతిహోవాచ సర్వాణి హవా ఇమాని భూతా న్యాకాశా దేవ సముత్పద్యన్త ఆకాశం ప్ర త్యస్తం యన్త్యాకాశో హ్యే వైభ్యో జ్యాయా నాకాశః పరాయణం। [1] స ఏష పరోవరీయా నుద్గీథ స్స ఏషోనన్తః పరోవరీయోహాస్య భవతి పరోవరీయసో హ లోకా జ్జయతి య ఏతదేవం విద్వాన్ప రో వరీయాం సముద్గీథ ముపాస్తే॥ [2]

తా:- శాలావత్యః:- ఈ లోకములో సారభూతమేది? ప్రవాహణః:- ఆకాశము. ఈ జీవులందరు ఆకాశము నుండి పుట్టుచున్నారు; చివరకు ఆకాశమునందే లీనమగుచున్నారు. ఆకాశము అన్ని భూతములకంటె పెద్దది; మరియు సర్వదా అన్నింటికి ఆధారమైయున్నది. ఉద్గీథ గానము అన్నింటెకంటె శ్రేష్ఠము, ఉత్తమము. మరియు నిది అనంతమై యున్నది. ఈ యుద్గీథగానము తెలిసినవారు ఉత్తమోత్తమమైన ఉద్గీథమునే ధ్యానించుచున్నారు. అట్టి విద్వాంసులు ఉత్తమ జీవితమును గడిపినవారై, ఉత్తమమైన దివ్యలోకములను పొందెదరు.

మం. శ్లో॥ తంహైత మతిధన్వా శౌనక ఉదర శాణ్డిల్యాయోక్త్వోవాచ, యావత్త ఏనం ప్రజాయా ముద్గీథం వేదిష్యన్తే పరోవరీయో హైభ్యస్తావదస్మిన్లోకే జీవనం భవి ష్యతి। [3] తథాఽముష్మి న్లోకే లోక ఇతి స య ఏత దేవం విద్వా నుపాస్తే పరోవరీయ ఏవ హా స్యాస్మిన్ లోకే జీవనం భవతి తథాఽముష్మిన్ లోకే లోక ఇతి లోకే లోక ఇతి॥ [4]

తా: శునకపుత్రుడగు అతిధన్వముని, ఉదరశాండిల్యునకు బోధించి యిట్లు చెప్పెను. "మీ శిష్యులు ఉద్గీథ గానమును పరంపరగా చేసినంతకాలము వారి జీవితములు ఇతరుల జీవితములకంటె ఉత్తమోత్తమములుగా ప్రకాశించుచుండును." "మరియు స్వర్గలోకములలో గూడ వారి కీర్తి ప్రకాశించును." ఈ రీతిగా తెలిసికొన్నవారు ఈ లోకములో ప్రకాశించెదరు. ఇతర లోకములలో గూడ ప్రకాశించెదరు. (ఇది ఉద్గీథ గానస్తుతి నిమిత్తము చెప్పిన విషయము.)

ప్రథమః ప్రపాఠకః — దశమః ఖండః

మం. శ్లో॥ మటచీహతేషు కురుష్వాటిక్యా సహ జాయయోషస్తిర్హ చాక్రాయణ ఇభ్యగ్రామే ప్రద్రాణక ఉవాస। [1] స హేభ్యం కుల్మాషాన్ ఖాదన్తం బిభిక్షే తంహోవాచ,

నేతోఽన్యే విద్యన్తే యచ్చ యే మ ఇమ ఉపనిహితా ఇతి। [2] ఏతేషాం మే దేహీతి హోవాచ తా నస్మై ప్రదదౌ హన్తానుపాన మిత్యుచ్ఛిష్టం వై మే పీతంస్యాదితి హోవాచ॥ [3]

తా:- కురుదేశములో తుపాన్లు వరదల వలన పంటలన్ని పాడైపోయిన రోజులలో, చాక్రాయణుడగు ఉషస్తిముని యౌవనవతియగు భార్యతో నివసించుచుండెను. వారు నివసించు చిన్న గ్రామము మావటివాండ్రు నివసించు ఇభ్యగ్రామము; అది బీద పల్లె. ఒక మావటివాడు చెత్తరకము ఉలవ గుగ్గిళ్ళను భుజించుచుండగా, వాని వద్దకు వెళ్ళి ఉషస్తిముని అన్నమును అర్థించెను. అప్పుడా మావటివాడిట్లు చెప్పెను. "ఈ ఉలవగుగ్గిళ్ళుతప్ప, మరియొక ఆహారము నా చెంతలేదు." ఆ గుగ్గిళ్ళను కొంచెమిమ్మని ఉషస్తి కోరెను. మావటీడు కొంచెము గుగ్గిళ్ళనిచ్చి, ఉచ్ఛిష్టమైన పానీయమును గూడ తీసుకొనుమని కోరెను. "నే నీ పానీయముచు గూడ త్రాగెదను" అని ఉషస్తి చెప్పెను.

మం. శ్లో॥ నస్విదేతేఽ ప్యుచ్ఛిష్టా ఇతి నవా అజీవిష్య మిమా నఖాద న్నితి హోవాచ కామో మ ఉదపాన మితి। [4] సహ ఖాదిత్వాఽతి శేషాంజాయాయా ఆజహార సాగ్రఏవ సుభిక్షా బభూవ తాన్ప్రతిగృహ్య నిదధౌ। [5] సహప్రాతః సఞ్జిహాన ఉవాచ యద్బ తాన్నస్య లభేమహి లభేమహి ధనమాత్రాం రాజాసౌ యక్ష్యతే స మా సర్వై రార్త్విజ్యై ర్వృణీతేతి॥ [6]

తా:- "ఈ ఉలవ గుగ్గిళ్ళు ఆహారము కాదా? ఈ గుగ్గిళ్ళుగూడ తిననిచో నేను జీవించి యుండెడివాడనుకాను. పానీయము మాత్రము అధికముగా చేసితిని."—అని ఉషస్తిముని చెప్పెను. ఉషస్తి ఆ గుగ్గిళ్ళను తిన్న పిదప, కొంచెము గుగ్గిళ్ళను భార్య నిమిత్తము తీసికొనివెళ్లెను. ఆయమ్మ భిక్షనునెత్తుకొనివచ్చి భుజించియున్నందున, భర్త తెచ్చియున్న ఉలవ చిక్కుళ్ళ గుగ్గిళ్ళను దాచిపెట్టెను. మరుసటిరోజు ఉదయముననే పడకనుంచి లేచి ఉషస్తి యిట్లు పలికెను. అబ్బా! మరికొంచెము ఆహారమున్నచో కొంత ధనమును సంపాదించగలను. ఈ సమీపములోనున్న రాజు ఒక యజ్ఞమును జేయుచున్నాడు. నన్ను గూడ ఆ యజ్ఞములో ఋత్విక్కుగా స్వీకరించగలడు."

మం శ్లో॥ తం జాయోవాచ హన్త పత ఇమ ఏవ కుల్మాషా ఇతి తాన్ ఖాదిత్వాఽ ముం యజ్ఞం వితత మేయాయ। [7] తత్రోద్గాతౄ నాస్తావే స్తోష్యమాణా నుపోపవివేశ సహ ప్రస్తోతార మువాచ. [8] ప్రస్తోతర్యాదేవతా ప్రస్తావ మన్వాయత్తా తాం చే దవిద్వా న్ప్రస్తోష్యసి మూర్ధా తే విపతిష్యతీతి। [9] ఏవ మే వో ద్గా తార మువాచో ద్గాత ర్యా దేవతో ద్గీథ మన్వాయత్తా తాం చే దవిద్వా నుద్గాస్యసి మూర్ధాతే విపతిష్యతీతి। [10] ఏవ మేవ ప్రతిహర్తార మువాచ ప్రతిహర్త ర్యా దేవతా ప్రతిహార మన్వాయత్తా తాం చే దవిద్వాన్ ప్రతిహరిష్యసి మూర్ధా తే విపతిష్యతీతి తేహ సమారతా స్తూష్ణీ మాసాఞ్చక్రిరే॥ [11]

తా:- అప్పుడు తన భార్య జ్ఞాపకముచేసి, తాను దాచిపెట్టియున్న ఉలవ ఉక్కిళ్ళ గుగ్గిళ్ళనిచ్చి ప్రోత్స హించెను. అప్పుడు ఉషస్తి వానిని తిని యజ్ఞము చేయుచున్న రాజు దగ్గరకు వెళ్ళెను. అక్కడ స్తోత్రములను గానము చేయుచున్న ఋత్విక్కుల సమీపములో ఉషస్తిగూడ కూర్చుండెను. అక్కడ ఉషస్తిముని ప్రస్తోతతో ఇట్లు చెప్పెను. "ఓ ప్రస్తోతా! ప్రస్తావ దేవతను సరిగా తెలిసికొనకుండ ప్రస్తావనమును గానము చేసినచో నీ శిరస్సు క్రిందపడును." అదే రీతిగా ఉద్గాత ఋత్విక్కుతోగూడ నిట్లు చెప్పెను. "ఓ ఉద్గాతా! ఉద్గీథ గాన దేవతను సరిగా తెలిసికొనకుండ ఉద్గీత గానము చేసినచో నీ శిరస్సు క్రిందపడును." అదే విధముగా ప్రతి హర్త ఋత్విక్కుతో గూడ నిట్లు చెప్పెను. "ఓ ప్రతిహర్తా! ప్రతిహర్తర్యా దేవతను సరిగా తెలిసికొనకుండ, ప్రతిహార గానమును చేసినచో నీ శిరస్సు క్రిందపడును."—అప్పుడు అక్కడున్న వారందరును వారి వారి కర్తవ్యములను మానుకొని మౌనమును వహించిరి. (ఉషస్తిముని సామగాన పారంగతుడు. తన అనుమతిని తీసికొనకుండ ప్రస్తావనమును పఠించుట తప్పు అని తెలియజేసినాడు.)

ప్రథమః ప్రపాఠకః — ఏకాదశః ఖండః

మం. శ్లో॥ అథ హైనం యజమాన ఉవాచ భగవన్తం వా అహం వివిదిషాణీ త్యుషస్తిరస్మి చాక్రాయణ ఇతి హోవాచ। [1] స హోవాచ భగవన్తం వా అహ మేభి స్సర్వై రార్త్విజ్యైః పర్యైషిషం భగవతో వా అహ మవి త్త్యాఽన్యా నవృషి। [2] భగవాగ్ంస్త్వేవ మే సర్వై రార్త్విజ్యై రితి తథే త్యథ [1] తర్హ్యేత ఏవసమతిసృష్టాః స్తువతాం యావత్త్వేభ్యో ధనం దద్యాస్తావ న్మమ దద్యా ఇతి తథేతిహ యజమాన ఉవాచ॥ [3]

తా:- అప్పుడు ముఖ్య ఋత్విక్కు "మీరెవరో తెలియజేయండి" అని ప్రార్థించెను. నేను చాక్రాయణుడను అని ఉషస్తి పలికెను. ముఖ్య ఋత్విక్కు ఇట్లు చెప్పెను:- అయ్యా! మీ కొరకై యెంతయో ప్రయత్నించితిని. మీరు లభించనందువలన వీరందరిని నియమించితిని:— "భగవన్తా! మీరే యీ యజ్ఞమును సంతృప్తిగా నిర్వహించవలెనని ప్రార్థించుచున్నాను." అని యజమాని కోరెను. ఉషస్తి యీ విధముగా చెప్పెను:- "సరే, నేనే యజ్ఞమును నిర్వహించెదను. ఈ ఋత్విక్కులందరు నా సలహాల ప్రకారము వేదగానములను చేయుదురుగాక! వీరందరికి ఎంత ధనమును ఇచ్చుచున్నారో, అంత ధనమును నాకుగూడ యివ్వవలెను." యజమాని అందులకు అంగీకరించెను.

మం. శ్లో॥ అథహైనం ప్రస్తోతో పససాద ప్రస్తోతర్యా దేవతా ప్రస్తావ మన్వాయత్తా తాం చేదవిద్వాన్ ప్రస్తోష్యసీ మూర్ధా తే విపతిష్యతీతి మా భగవా నవోచ త్కతమా సా దేవతేతి। [4] ప్రాణఇతి హోవాచ। సర్వాణి హవా ఇమాని భూతాని ప్రాణమేవాభి సంవిశన్తి ప్రాణ మభ్యుజ్జిహతే సైషా దేవతా ప్రస్తావ మన్వాయత్తా తాం చేద విద్వాన్ ప్రాస్తోష్యో మూర్ధాతే వ్యపతిష్య త్తథో క్తస్య మయేతి॥ [5]

---

1. తర్హ్యేథ

తా:- అప్పుడు ప్రస్తోత ఋత్విక్కు ఇట్లు చెప్పెను:- "ఉషస్తి భగవన్నా! ప్రస్తోత్రర్యా దేవతను తెలిసికొనకుండ ప్రస్తావమును గానము చేసినచో నా శిరస్సు క్రింద పడునని చెప్పినారు గదా! ఆ దేవత ఎవరు?" ప్రాణ దేవత అని ఉషస్తి చెప్పెను. ఈ సృష్టిలో చరాచరములన్నియు, ప్రళయ సమయములో ప్రాణములోనే లయమగును; సృష్టి జరుగునప్పుడు ప్రాణమునుండియే ఉద్భవించును. ప్రస్తావ గానమునకు ప్రాణమే దేవతగానున్నది. ఈ ప్రాణ దేవతను తెలిసికొనకుండ (నేనుగూడ చెప్పియుండకపోయినచో) ప్రస్తావ గానమును చేసియున్నచో నీ శిరస్సు క్రింద పడియుండెడిది. అని ఉషస్తి చెప్పెను.

మం. శ్లో॥ అథ హైన ముద్గాతోపససాదోద్గాతర్యా దేవతోద్గీథ మన్వాయత్తా తాం చే దవిద్వా
నుద్గాస్యసి మూర్ధా తే విపతిష్యతీతి మా భగవా నవోచ త్కతమా సా దేవతేతి। [6]
ఆదిత్య ఇతి హోవాచ సర్వాణి హవా ఇమాని భూతాని ఆదిత్య ముచ్చై స్సన్తం
గాయన్తి సైషా దేవతో ద్గీథ మన్వాయత్తా తాం చే దవిద్వా నుద గాస్యో మూర్ధా తే
వ్యపతి ష్య త్తథో క్తస్య మయేతి। [7]

తా:- అప్పుడు ఉద్గాత ఋత్విక్కుగూడ ఉషస్తి ఋషిని ఇట్లు ప్రశ్నించెను. భగవన్నా! ఉద్గాతర్యా దేవతను తెలియకుండ ఉద్గీథగానమును చేసియున్నచో నా శిరస్సు క్రింద పడునని తెలిపియున్నారు గదా! ఆ ఉద్గీథ గానమునకు దేవత యెవరు?" సూర్యభగవానుడే దేవతయని ఉషస్తి చెప్పెను. మరియు సూర్యోదయము కాగానే యీ చరాచర ప్రకృతియంతయు సూర్యదేవుని కీర్తించుచున్నవి. ఉద్గీథ గానమునకు భానుడే దేవత. నేనీ విషయమును చెప్పకయున్నచో ఆ సూర్యదేవతను తెలిసికొనకుండ నీవు ఉద్గీథగానమును చేసియున్నచో నీయొక్క తల క్రిందపడి యుండెడిది. అని ఉషస్తి చెప్పెను.

మం. శ్లో॥ అథహైనం ప్రతిహర్తోపససాద ప్రతిహర్తర్యా దేవతా ప్రతిహార మన్వాయత్తా తాం చే
దవిద్వాన్ప్రతిహరిష్యసి మూర్ధా తే విపతిష్యతీతి మా భగవా నవోచత్కతమా సా దేవ
తేతి (8) అన్న మితి హోవాచ సర్వాణి హవా ఇమాని భూతాన్యన్న మేవ
ప్రతిహరమాణాని జీవన్తి సైషాదేవతా ప్రతిహార మన్వాయ త్తా తాం చే దవిద్వాన్
ప్రత్యహరిష్యో మూర్ధాతే వ్యపతిష్య త్తథో క్తస్య మయేతి తథో క్తస్య మయేతి॥ (9)

తా:- ప్రతిహర్తా ఋత్విక్కుగూడ వారినిట్లు ప్రశ్నించెను:- "ఓ భగవన్నా! ప్రతిహర్తర్యా దేవతను తెలిసికొనకొండ ప్రతిహార గానమును చేసినచో నా శిరస్సు క్రిందపడునని తెలిపియున్నారుగదా! ఆ ప్రతిహార గానమునకు దేవత యెవరు?—అన్నము దేవత అని ఉషస్తి చెప్పెను. మరియు "ఈ చరాచర జీవరాసులన్నియు అన్నమును తీసికొనుట వలననే జీవించుచున్నవి. ప్రతిహార గానమునకు అన్నము దేవత. నేనీ విషయమును చెప్పకముందు, ప్రతిహారగాన దేవతను తెలసికొనకొండ గానము చేసియున్నచో నీ శిరస్సుగూడ క్రిందపడి యుండెడిది."అని చెప్పెను.

ప్రథమః ప్రపాఠకః - ద్వాదశః ఖండః

మం. శ్లో॥ అథాత శ్శౌవ ఉద్గీథ స్తద్ధ బకో దాల్భ్యో గ్లావో వా మైత్రేయః స్వాధ్యాయ
ముద్వవ్రాజ । (1) తస్మై శ్వా శ్వేతః ప్రాదుర్బభూవ త మన్యే శ్వాన ఉపసమేత్యోచు
రన్నం నో భగవా నాగాయ త్వశనాయామ వా ఇతి । (2) తాన్హోవా చే హైవ
మా ప్రాత రుపసమీయాతేతి తద్ధ బకో దాల్భ్యో గ్లావో వా మైత్రేయః ప్రతిపాలయా
ఞ్చకార। [3] తేహ యథై వేదం బహిష్పవమానేన స్తోష్యమాణాః సంరబ్ధా స్సర్పన్తీత్యేవ
మా ససృపు స్తేహ సముపవిశ్య హిఞ్చక్రుః (4) ఓ 3 మదా 3 మోం 3 పిబా 3 మోం
3 దేవోవరుణః ప్రజాపతిః సవితా2ఽన్న మిహా2ఽహరదన్నపతే 3ఽన్నమి హా2ఽ
హారా2ఽఽ హరో 3 మితి॥ (5)

తా:- ఆ పిమ్మట ఉద్గీథగానమును శునకములు చేయగలవు. ఒకప్పుడు దాల్భ్య బక ముని మైత్రేయ గ్లావ ఋషి దగ్గరకు వెళ్లెను. అక్కడనున్న గ్రామ సమీపములో వేదముల నభ్యసించుటకు వెళ్ళిరి. అక్కడ కుక్కల రూపములో వేదగాన దేవతలు ప్రత్యక్షమైరి. అందులో ఒక తెల్లటి కుక్క వారిని చూచి "మేము గానముచేసి అలసి పోయి యున్నాము. మాకు అన్నమును తీసికొని రండి" — అని చెప్పెను. రేపు మా దగ్గరకు రావచ్చును. అని శ్వేత శునకము చెప్పెను. దాల్భ్య బక ముని, మైత్రేయ గ్లావ ఋషి ఆ సమీపములోనేయుండి నిరీక్షించుచుండిరి. ఋత్విక్కులు గానము చేసిన విధముగానే, బహిష్పవమాన స్తోత్రములను, ఆ శునకములు, ఋత్విక్కులు చేతులు కలిపిన రీతిగా, అవయవములను త్రిప్పుచూ మధురముగా గానము చేసినవి. పిమ్మట ఆ శునకములు మంత్రములు చెప్పుచు కూర్చుండి నవి. "ఓం అన్నము తిననిండు! ఓం పానీయమును త్రాగనిండు' వరుణదేవుడు, ప్రజాపతి, సూర్యభగవానుడు మాకు అన్నమును సమకూర్చునుగాక! ఓ అన్నపూర్ణా ! మా కిక్కడ ఆహారమును సమకూర్చుము. ఓం." (తెల్లనికుక్కగా నున్నది ప్రధాన ఋషి, అ శునకములన్నియు ఋషులే, ఉద్గాతలవలెనే శునకములు సామగానములను చేసినవి.)

ప్రథమః ప్రపాఠకః - త్రయోదశః ఖండః

మం. శ్లో॥ అయం వావ లోకో హా ఉకారో వాయు ర్హా ఇకార శ్చన్ద్రమా అథ కారః। ఆత్మే
హకారోఽగ్ని రీకారః। [1] ఆదిత్య ఊకారః నిహవ ఏకారో విశ్వేదేవా ఔ హో యి
కారః, ప్రజాపతిర్హింకారః, ప్రాణ స్స్వరోఽన్నం యా వాగ్విరాట్ । [2] అనిరుక్త
స్త్రయో దశ స్తోభః సఞ్చరో హుంకారః। [3] దుగ్ధేఽస్మై వా గ్దోహం యో వాచో
దోహోఽన్నవా నన్నాదో భవతి య ఏతా మేవం సామ్నా ముపనిషదం వేదో
పనిషదం వేదేతి॥ [4]

తా:- (స్తోభాక్షరములు, అధిష్ఠానములు:— (1) హా ఉకారము = ఈ లోకము, (2) హా ఇకారము = వాయువు, (3) అథకారము = చంద్రుడు, (4) ఇహకారము = ఆత్మ, (5) ఈకారము = అగ్ని, (6) ఊకారము = ఆదిత్యుడు, (7) ఏకారము = నిహవము - ఆహ్వానము, (8) ఔ హో ఇకారము = విశ్వేదేవతలు. (9) హింకారము = ప్రజాపతి, (10) స్వరము = ప్రాణము, (11) యా = అన్నము, (12) వాక్ = విరాట్, (13) హుంకారము = అవ్యాకృతము). ఈ లోకము "హా" ఉకారము. వాయువు "హా ఇ"కారము. చంద్రుడు "అథ." ఆత్మ "ఇహ." అగ్ని "ఈ"— సూర్యుడు ఊకారము. ప్రార్థన ఏకారము. విశ్వే దేవతలు 'ఔ హో ఇ' కారములు. ప్రజాపతి హింకారము. ప్రాణము స్వరము. అన్నము (స్తోభ) యా, మరియు విరాట్ స్తోభ,"వాక్కు"హుం కారము. అనిర్వాచ్యమగు పదమూడవ అక్షరము స్తోభ. ఈ సామగానము చేయువారియొక్క వాక్కు అమృతము. అతనికి అన్నము అధికముగా లభించును. అతడు అన్నమును తృప్తిగా భుజించును. ఈ పవిత్ర సామగానము చేయువారు పూతాత్ములు.

ద్వితీయః ప్రపాఠకః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓమ్, సమస్తస్య ఖలు సామ్న ఉపాసనం సాధు యత్ఖలు సాధు తత్సామేత్యాచక్షతే యదసాధు తదసామేతి । [1] తదుతాప్యాహుః సామ్నైన ముపాగాదితి సాధు నైన ముపాగాదిత్యేవ తదాహు రసామ్నైన ముపాగాదితి అసాధు నైన ముపాగా దిత్యేవ తదాహుః । [2] అథోతా ప్యాహుః సామ నో బతేతి యత్సాధు భవతి సాధుబతేత్యేవ తదాహు రసామనో బతేతి యదసాధు భవత్యసాధు బతేత్యేవ తదాహుః । [3] స య ఏత దేవం విద్వాన్సాధు సా మేత్యుపాస్తేఽభ్యాశో హ యదేనం సాధవో ధర్మా ఆచ గచ్ఛేయు రుపచ న మేయుః । [4]

తా:- ఓం, సామగానముతో ధ్యానము చేయుట సర్వశ్రేష్ఠము సాధువగు అన్నియు సామమే. సాధువు కానిది అసామమగుచున్నది. సామగానముతో అభ్యర్థించుచున్నారని ఎవరైన చెప్పినచో, అట్టివారు సద్బుద్ధితో అర్థించుచున్నారని గ్రహించవలెను. అ సామముతో అర్థించుచున్నారని చెప్పినచో, అట్టివారు కామ్యబుద్ధితో అర్థించుచున్నారని గ్రహించవలెను. "ఇది సామగానము, వీరు సద్బుద్ధితో గానము చేయుచున్నారు. ఈ గాన శ్రవణము మనకు గూడ పుణ్యప్రదము" అని జనులు గ్రహించుచున్నారు. ఆ సామగానమును విన్నపుడు—"ఇది అసామగానము వీరు కామ్యబుద్ధితో గానము చేయుచున్నారు. ఈ శ్రవణము మనకు పాపము నిచ్చును." అని గ్రహించుచున్నారు. ఈవివరములు సరిగా తెలిసికొని సామగానము చేయువారు సర్వ శుభములను, సంపదలను పొందుచున్నారు. ఆ శుభములే వారిని కాపాడును.

ద్వితీయః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ లోకేషు పఞ్చ విధం సామోపాసీత పృథివీ హిఙ్కారః అగ్నిః ప్రస్తావోఽన్తరిక్ష ముద్గీథ ఆదిత్యః ప్రతిహారో ద్యౌర్నిధన మిత్యూర్ధ్వేషు । [1] అథావృత్తేషు ద్యౌర్హి

ఔకార ఆదిత్యః ప్రస్తావోఽన్తరిక్ష ముద్గీథోఽగ్నిః ప్రతిహారః పృథివీనిధనమ్ । [2] కల్పన్తే హాస్మైలోకా ఊర్ధ్వా శ్చావృత్తాశ్చ య ఏతదేవం విద్వాన్లోకేషు పఞ్చవిధం సామోపాస్తే॥ (3)

తా:- లోకములలో సామగాన ధ్యానమును పంచవిధములుగా చేయవలయును. పృథివి హింకారము. అగ్ని ప్రస్తావము, ఆకాశము ఉద్గీథము. సూర్యుడు ప్రతిహారము. స్వర్గము నిధనము. ఈ విధముగా గ్రహించి ఊర్ధ్వలోకము లను గురించి ధ్యానము చేయవలెను. క్రిందనున్న లోకములలో స్వర్గముయొక్క స్వరము హింకారము. సూర్య స్వరము ప్రస్తావము. ఆకాశ స్వరము ఉద్గీథము. అగ్నియొక్క స్వరము ప్రతిహారము. భూమియొక్క స్వరము నిధనము. ఊర్ధ్వలోకములను అధో లోకములను, గుర్తించిన ధర్మస్వరూపులు,పంచ విధములుగానున్న సామమునుగానముచేసెదరు

ద్వితీయః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం. శ్లో॥ వృష్టౌ పఞ్చవిధం సామోపాసీత పురో వాతోహిఙ్కారో మేఘోజాయతే స ప్రస్తావో వర్షతి సఉద్గీథో విద్యోతతే స్తనయతి స ప్రతి హారః (1) ఉద్గృహ్ణాతి తన్నిధనమ్, వర్షతి హాస్మై వర్షయతి హా య ఏతదేవం విద్వాన్వృష్టౌ పఞ్చవిధం సామోపాస్తే॥ [2]

తా - పంచవిధ సామమును వర్షముగా భావించి ధ్యానము చేయవలెను. వాయువును హింకారముగా గానము చేయవలెను. మేఘమును ప్రస్తావముగను, వర్షమును ఉద్గీథముగను, మెఱుపులను, పిడుగులను, ప్రతిహారముగను, విరమించుటను నిధనముగను గానము చేయవలెను. ఈతడు కారణమగుచున్నందువలన వర్షము కురియుచున్నది. ఈ వివరములు తెలిసినవారు పంచవిధ సామగానమే వర్షముగా గుర్తించుచున్నారు.

ద్వితీయః ప్రపాఠకః — చతుర్థః ఖండః

మం. శ్లో॥ సర్వా స్వప్సు పఞ్చవిధం సామోపాసీత మేఘో యత్సంప్లవతే స హిఙ్కారో య ద్వర్షతి సప్రస్తావో యాః ప్రాచ్యః స్యన్దన్తే స ఉద్గీథోయాః ప్రతీచ్య స్సప్రతిహార స్సముద్రో నిధనమ్। [1] స హాప్సు ప్రైతి త్యప్సుమా న్భవతి య ఏత దేవం విద్వాన్సర్వాస్వప్సు పఞ్చవిధం సామోపాస్తే॥ [2]

తా:- అన్ని రకముల జలములలోను పంచవిధ సామగానమును చేయవలెను. మేఘములు కూడుకున్నప్పుడు హింకారము అందురు. వర్షించునపుడు మేఘమే ప్రస్తావము. జలములు తూర్పువైపు ప్రవహించునపుడు ఉద్గీథము; పడమట దిక్కునకు ప్రవహించునపుడు ప్రతిహారము,సముద్రమే నిధనము.ఈ వివరములు తెలిసికొన్న ధర్మాత్ముడు, అన్ని రకముల జలములలోను పంచవిధ సామగానము చేయును. అట్టి వారికి జలమువలన ప్రమాదము లేదు. జలము లలో ధనవంతుడగును.

ద్వితీయః ప్రపాఠకః — పంచమః ఖండః

మం.శ్లో॥ ఋతుషు పఞ్చవిధగం సామోపాసీత వసన్తోహిఙ్కారో, గ్రీష్మః ప్రస్తావో వర్షా ఉద్గీథశ్శరత్ప్రతిహారో హేమన్తో నిధనమ్। [1] కల్పన్తే హాస్మా ఋతవ ఋతుమా న్భవతి యఏత దేవంవిద్వానృతుషుపఞ్చవిధం సామోపాస్తే॥ [2]

తా:— పంచవిధ సామగానమును ఋతువులుగా భావించి ధ్యానము చేయవలెను. వసన్తఋతువు హింకారము గ్రీష్మఋతువు ప్రస్తావము. వర్షఋతువు ఉద్గీథము. శరదృతువు ప్రతిహారము. హేమన్తఋతువు నిధనము. ఎవరు, ఈ వివరములను తెలిసికొని, అన్ని ఋతువులలోను పంచవిధ సామగానమును చేసెదరో, వారిని, అన్ని ఋతువులు రక్షించును. అట్టివారు అన్ని ఋతు సమయములలోను ధనవంతులగుచున్నారు. (హేమంత శిశిర ఋతువులను శ్రుతులలో అనేక భాగములలో ఒక్కటిగానే పరిగణించియుండిరి, ఇక్కడ గూడ ఋతువులు 5 గనే తెలిపిరి.)

ద్వితీయః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ పశుషు పఞ్చవిధం సామోపాసీతాజా హిఙ్కారోఽవయః ప్రస్తావో గావ ఉద్గీథోఽశ్వాః ప్రతిహారః పురుషోనిధనమ్। [1] భవన్తిహాస్య పశవః పశుమా న్భవతి య ఏత దేవం విద్వా న్పశుషు పఞ్చవిధం సామోపాస్తే॥ [2]

తా:- పంచవిధ సామగానమును పశుసంతతిగా ధ్యానము చేయవలెను. అజములు (మేకలు) హింకారము, గొఱ్ఱెలు ప్రస్తావము, గోవులు ఉద్గీథము. అశ్వములు ప్రతిహారము. పురుషుడు నిధనము. ఎవరు ఈ వివరములను తెలిసికొని పంచవిధ సామగానమును, పశువులలో చేయుచున్నారో. వారికి పశుసంపద అభివృద్ధియగును. పశుసంపదలో వారు ధనవంతులగుదురు.

ద్వితీయః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ ప్రాణేషు పఞ్చవిధం పరోవరీయ స్సామోపాసీత ప్రాణోహిఙ్కారో వాక్ప్రస్తావ శ్చక్షు రుద్గీథశ్శ్రోత్రం ప్రతిహారో మనోనిధనం పరోవరీయాం సి వైతాని। [1] పరోవరీయో హాస్య భవతి పరోవరీయసో హ లోకా ఞ్జయతి య ఏత దేవం విద్వా న్ప్రాణేషు పఞ్చవిధం పరోవరీయ స్సామోపాస్త ఇతి తు పంచవిధస్య॥ [2]

తా:- అత్యుత్తమమైన శ్రేష్ఠమైన పంచవిధ సామగానమును ఋతువులుగా భావించి ధ్యానము చేయవలెను. ప్రాణము హింకారము. వాక్కు ప్రస్తావము. నేత్రములు ఉద్గీథము. శ్రోత్రములు ప్రతిహారము. మనస్సు నిధనము.

ఇవన్నియు క్రమముగా అత్యుత్తమమైన శ్రేష్ఠమైన సామగానములు—ఎవరు ఈ వివరములను తెలిసికొని పంచవిధ సామగానమును చేసెదరో, అత్యుత్తమమైన శ్రేష్ఠమైన ఈ గానమును ఋతువులలో ధ్యానమును చేసెదరో, అట్టివారికి సర్వోత్తమమైన జీవితము లభించును, అట్టివారు దివ్యలోకములను పొందుదురు.పంచవిధ సామగానము ఇట్టి మహిమకలది

— పంచవిధ సామోపాసనా విధానము —

ఉపాసనా దృష్టి :-	హింకారము	ప్రస్తావము	ఉద్గీథము	ప్రతిహారము	నిధనము
లోకాలు ఊర్ధ్వదృష్టి:-	పృథివి	అగ్ని	అంతరిక్షము	ఆదిత్య	ద్యులోకము
లోకాలు నిమ్న దృష్టి:-	ద్యులోకము	ఆదిత్య	అంతరిక్షము	అగ్ని	పృథివి
వృష్టి :—	వృష్టికి పూర్వవాయువు	మేఘోత్పత్తి	వర్షించుట	మెరుపులు	జల గ్రహణము
జలము :—	మేఘము ఘనీభవించుట	వర్షించుట	నదులు తూర్పు దిక్కునకు ప్రవహించుట	నదులు పశ్చిమ దిక్కునకు ప్రవహించుట	సముద్రమునకు చేరుట
ఋతువులు :—	వసంతము	గ్రీష్మము	వర్షర్తువు	శరదృతువు	హేమంతయు మరియు శిశిరఋతువు
పశువులు :-	మేకలు	గొఱ్ఱెలు	గోవులు	అశ్వములు	పురుషుడు
ప్రాణములు (ఇంద్రియములు) :-	ప్రాణము	వాక్కు	చక్షుస్సు	శ్రోత్రము	మనస్సు

ద్వితీయః ప్రపాఠకః — అష్టమః ఖండః

మం. శ్లో॥ అథ సప్తవిధస్య వాచి సప్తవిధం సామోపాసీత యత్కిఞ్చ వాచో హుమితి స
హిఙ్కారో యత్ప్రేతి సప్రస్తావో యదేతి స ఆదిః॥ [1] య దుదితి స ఉద్గీథో
యత్ప్రతీతి సప్రతిహారో య దుపేతి స ఉపద్రవో య న్నీతి తన్నిధనమ్ । [2]
దుగ్ధేఽస్మై వా గ్దోహం యో వాచో దోహోఽన్న వా నన్నాదో భవతి య ఏతదేవం
విద్వా న్వాచి సప్త విధం సామోపాస్తే॥ [3]

తా:— ఆ పిమ్మట సప్తవిధ సామగానమును వాక్కుగా భావించి చేయవలెను. వాక్కులోనున్న "హుమ్" అను స్వరమే హింకారము; "ప్ర" అను స్వరమే ప్రస్తావము; "ఆ" అను స్వరమే అది (ఓం);"ఉత్" అనుస్వరమే ఉద్గీథ: 'ప్రతి' అను స్వరము ప్రతిహారము; "ఉప" అను స్వరము ఉపద్రవము; "నీ"అను స్వరము నిధనము. ఎవరు ఈ వివరమును తెలిసికొని సప్త విధగానమును వాక్కుగా ధ్యానము చేయుచున్నారో, అట్టివారికి వాగమృతము లభించును. అట్టివారు మంచి అన్నమును భుజించెదరు. అన్న సంపద వారికి సమృద్ధిగా లభించును.

ద్వితీయః ప్రపాఠకః — నవమః ఖండః

మం. శ్లో॥ అథ ఖల్వము మాదిత్యం సప్తవిధం సామోపాసీత సర్వదా సమస్తేన సామ మాం ప్రతి మాం ప్రతీతి సర్వేణ సమస్తేన సామ॥ [1] తస్మిన్నిమాని సర్వాణి భూతాన్యన్వాయత్తానీతి విద్యాత్తస్య యత్పురోదయాత్స హిఙ్కారస్తదస్య పశవోఽన్వాయత్తాస్తస్మాత్తే హిఙ్కుర్వన్తి హిఙ్కారభాజినో హ్యేతస్య సామ్నః [2]

తా:— పిమ్మట సప్తవిధ సామగానమును ప్రకాశించు సూర్యుడుగా ధ్యానించవలెను. అతడే సామగానము. "అతడు నన్ను సమీపించుచున్నాడు" అని ప్రతి ఒక్కరు భావించుచున్నారు గాన ఆ సూర్యుడే సామగానము. అతడు అందరికి సమానముగా ప్రకాశించుచున్నాడు. ఈ జీవులందరు అతనిపై ఆధారపడియున్నారని గ్రహించవలెను. ఉదయించుటకు ముందున్న సూర్యుడు హింకారము. అన్ని జంతువులు ఆ హింకారముపై ఆధారపడియున్నవి. జంతువులన్నియు సామములోనున్న హింకార శబ్దమును చేయుచున్నవి. సూర్యోదయమునకు ముందుగా హింకారమును చేయుచున్నవి.

మం. శ్లో॥ అథ యత్ప్రథమోదితే స ప్రస్తావస్తదస్య మనుష్యా అన్వాయత్తాస్తస్మాత్తే ప్రస్తుతికామాః ప్రశంసాకామాః ప్రస్తావభాజినో హ్యేతస్యసామ్నః॥ [3] అథ యత్సఙ్గవవేలాయాం స ఆదిస్తదస్య వయాంస్యన్వాయత్తాని తస్మాత్తాన్యన్తరిక్షేఽనారమ్భణాన్యాదాయాత్మానం పరిపతన్త్యాదిభాజీని హ్యేతస్య సామ్నః॥ [4] అథ యత్సమ్ప్రతి మధ్యన్దినే స ఉద్గీథస్తదస్య దేవా అన్వాయత్తాస్తస్మాత్తే సత్తమాః ప్రాజాపత్యానా ముద్గీథభాజినో హ్యేతస్య సామ్నః [5] అథ య దూర్ధ్వం మధ్యన్దినాత్ప్రాగపరాహ్ణాత్స ప్రతిహారస్తదస్య గర్భా అన్వాయత్తాస్తస్మాత్తే ప్రతిహృతా నావపద్యన్తే ప్రతిహారభాజినో హ్యేతస్య సామ్నః॥ [6]

తా:- సూర్యోదయము పిమ్మట వెంటనే ప్రకాశించు సూర్యుడు ప్రస్తావము. మానవులు ఆ ఉదయభానునిపై ఆధారపడియున్నారు. ప్రస్తావ భాగములుగానున్న సామగానములను, ప్రత్యక్షముగాను, పరోక్షముగాను, వాంఛితార్థముల నిమిత్తమై చేయుచున్నారు. - సూర్యకిరణములన్నియు పూర్తిగా విజృంభించినప్పుడు, ఆ సూర్యుని ఆది అందురు. అట్టి సూర్యాకారముపై పక్షులు ఆధారపడియున్నవి. ఆది భాగములైన సామగాన బలముతో పక్షులు ఆకాశములో ఎగిరి తిరుగ గలుగుచున్నవి. — మధ్యందిన సూర్యుడు ఉద్గీథము. అట్టి మధ్యందిన సూర్యాకారముపై దేవతలు ఆధారపడియున్నారు. ఉద్గీథభాగములగు సామములను గానముచేయుచు దేవతలు ప్రజాపతి బ్రహ్మపుత్రులుగా ప్రకాశించుచున్నారు. మధ్యాహ్నము గడచిన వెంటనే ప్రకాశించు సూర్యుడు ప్రతిహారము. ప్రతిహారరూప సూర్యునిపై గర్భపిండము లాధారపడియున్నవి. ప్రతిహార భాగ సామగానముల వలననే గర్భస్థపిండములు (క్రిందపడకుండ) పోషింపబడుచున్నవి.

మం. శ్లో॥ అథ యదూర్ధ్వ మపరాహ్ణాత్ప్రాగ స్తమయా త్స ఉపద్రవ స్తదస్యారణ్యా అన్వాయత్తా స్తస్మాత్తే పురుషం దృష్ట్వా కక్షగ్ం శ్వభ్రమిత్యుపద్రవన్తి, ఉపద్రవభాజినో హ్యేతస్య సామ్నః [7] అథ యత్ప్రథమా స్తమితే తన్నిధనం తదస్య పితరోఽన్వాయత్తా స్తస్మా త్తాన్నిదధతి నిధన భాజినో హ్యేతస్య సామ్న ఏవం ఖల్వముమాదిత్యం స ప్తవిధం సామోపాస్తే॥ [8]

తా:- అ స్తమించుటకు కొంచెము ముందుగా ప్రకాశించు సూర్యుడు ఉపద్రవము. ఉపద్రవరూప సూర్యునిపై మహా క్రూరమృగములు ఆధారపడియున్నవి. ఉపద్రవరూపసామభాగములవలననే క్రూరమృగములు శ క్తిగలవై తమ్ము తాము రక్షించుకొనగలుగుచున్నవి - అ స్తమయము గడచిన వెంటనే ప్రకాశించు సూర్యుడు నిధనము. నిధనరూప సూర్యునిపై పితరులు ఆధారపడియున్నారు. నిధనభాగ సామముల వలననే, పిండరూపములోనున్న పితరులు పోషింప బడుచున్నారు. ఈ రీతిగా స ప్తవిధ సామగానములను, ప్రకాశించు సూర్యుని గురించి గానములను చేయుచున్నారు.

ద్వితీయః ప్రపాఠకః — దశమః ఖండః

మం. శ్లో॥ అథ ఖల్వాత్మసమ్మిత మతిమృత్యు స ప్తవిధం సామోపాసీత హిఙ్కార ఇతి త్ర్యక్షరం ప్రస్తావ ఇతి త్ర్యక్షరం తత్సమమ్॥[1]ఆది రితి ద్వ్యక్షరం ప్రతిహార ఇతి చతురక్షరం తత ఇహైకం తత్సమమ్। [2] ఉద్గీథ ఇతి త్ర్యక్షరముపద్రవ ఇతిచతురక్షరం త్రిభి స్త్రిభి స్సమం భవత్యక్షర మతిశిష్యతే త్ర్యక్షరం తత్సమమ్।[3]నిధన మితి త్ర్యక్షరంతత్సమమేవ భవతి తాని హవా ఏతాని ద్వావింశతి రక్ష రాణి। [4] ఏకవింశ త్యాదిత్య మాప్నో త్యేకవింశో వా ఇతోఽసావా దిత్యో ద్వావింశేన పరమాదిత్యాజ్జయతి తన్నాకం తద్విశోకమ్॥ [5] ఆప్నోతిహాదిత్యస్య జయం పరో హ స్యాదిత్యజయా జ్జయో భవతి య ఏత దేవం విద్వా నాత్మసమ్మిత మతిమృత్యు స ప్తవిధం సామో పాస్తే సామోపాస్తే [6]

రా:- స ప్తవిధ సామములను గానముచేయవలెను. అన్ని భాగములు సమానముగనే యుండును. స ప్తవిధ సామగానము మృత్యువును దాటిపోవుచున్నది. హింకారమునకు మూడు అక్షరములున్నవి. ప్రస్తావమునకు మూడు అక్షరములున్నవి. అందువలన అవి రెండును సమానశ క్తిగలవగుచున్నవి - ఆదికి రెండక్షరములు. ప్రతిహారమునకు నాలుగక్షరములు. ప్రతిహారమునుండి ఒక అక్షరమును తీసికొని, ఆదికి చేర్చవలెను. అప్పుడవి రెండును సమాన మగును - ఉద్గీథమునకు మూడక్షరములు; ఉపద్రవమునకు నాలుగక్షరములు. 3 + 8 సమానమగును. కాని ఒక అక్షరము మిగులుచున్నది. ఆ యక్షరము విభాగము నిమి త్తము అందువలన నవి సమానమగానున్నవి. - నిధనమునకు నాలుగక్షరములున్నవి. అందువలన, మిగతావాటితో నిదిగూడ సమానమే. స ప్తవిధ సామగానమునకు మొ త్తము 22 అక్షరములు. ఎవరు ఈ వివరములన్నియు తెలిసికొని స ప్తవిధ సామములను గానముచేయుచున్నారో వారు భాగ్యవంతులు,

ఈ సామములోనున్న భాగములన్నియు సమానములు. ఈ సామగానము మృత్యువును దాటిపోవును; 21 అక్షరములతో సూర్యుని చేరును. ఈ లోకమునుండి ప్రకాశించు సూర్యునివరకు 21 అక్షరములున్నవి. 22వ అక్షరము సూర్యునకు పైనున్న లోకమునకు చెందినది. ఆ దేవలోకములో ఆనందమే కలదు. దుఃఖములులేవు. సప్తవిధ సామగానములను చేయువారు, ఆ దేవలోకమును ఇంకను పైనున్న దివ్యలోకములను చేరుదురు. (ఈ సప్తవిధ సామపరిచ్ఛేదము పూర్తి అయినదని సూచించుటకు ద్విరుక్తి చెప్పబడినది.)

ద్వితీయః ప్రపాఠకః — ఏకాదశః ఖండః

మం. శ్లో॥ మనోహిఙ్కారో వాక్ప్రస్తావశ్చక్షురుద్గీథః శ్రోత్రం ప్రతిహారః ప్రాణో నిధన మేత ద్గాయత్రం ప్రాణేషు ప్రోతమ్। [1] స య ఏవ మేత ద్గాయత్రం ప్రాణేషు ప్రోతం వేద ప్రాణీభవతి సర్వమాయురేతి జ్యోగ్జీవతి మహాన్ప్రజయా పశుభి ర్భవతి మహా న్కీర్త్యా మహా మనాః స్యా త్తద్వ్రతమ్। [2]

తా:- మనస్సు హింకారము. వాక్కు ప్రస్తావము, నేత్రములు ఉద్గీథము, శ్రోత్రములు ప్రతిహారము. ప్రాణము నిధనము. ప్రాణేంద్రియములలో సంచరించునియ్యది గాయత్రీసామము. ఎవరు ఈ గాయత్రీసామమును, ప్రాణేంద్రియములలో సంచరించునదిగా తెలిసికొని గానము చేయుచున్నారో, అట్టివారికి సర్వేంద్రియశక్తికలుగును. పూర్ణాయుర్దాయము కలుగును. సర్వశుభములు కలుగును. మంచి సంతానము పశుసంపద లభించును. మరియుసత్కీర్తి లభించును. సమృద్ధిని కలిగియుండుటయే అట్టివారి వ్రతము.

ద్వితీయః ప్రపాఠకః — ద్వాదశః ఖండః

మం. శ్లో॥ అభిమన్థతి స హిఙ్కారో ధూమో జాయతే స ప్రస్తావో జ్వలతి స ఉద్గీథో౽ఙ్గారా భవన్తి స ప్రతిహార ఉపశామ్యతి తన్నిధనం సం శామ్యతి తన్నిధన మేతద్రథన్తర మగ్నౌ ప్రోతమ్। [1] స య ఏవ మేత ద్రథన్తర మగ్నౌ ప్రోతం వేద బ్రహ్మవర్చ స్యన్నాదో భవతి సర్వమాయు రేతి జ్యోగ్జీవతి మహాన్ప్రజయా పశుభిర్భవతి మహా న్కీర్త్యా న ప్రత్యఙ్ఙగ్ని మాచామే న్న నిష్ఠీవే త్తద్వ్రతమ్॥ [2]

తా:- అరణి కొయ్యలు మథించుటయే హింకారము. ధూమము పుట్టుటయే ప్రస్తావము. జ్వాల పైకి లేచుటయే ఉద్గీథము. విస్ఫులింగములు లేచుటయే ప్రతిహారము. అగ్ని ఉపశమించుటయే నిధనము. అగ్ని పూర్తిగా చల్లారుటగూడ నిధనము. అగ్నిలో సుద్భవించు నియ్యది రథంతరసామము. - అగ్నిలో సుద్భవించు ఈ రథంతర సామమును ఎవరు ఈ విధముగా తెలిసికొని గానముచేయుచున్నారో, వారు బుద్ధిబలముతో ప్రకాశించెదరు; మంచి జీర్ణ శక్తితో పూర్తి ఆయుర్దాయముతో జీవించెదరు, సుసంతానము పశుసంపద కలిగియుండెదరు; మరియు మంచియశస్సుతో నుందురు. అగ్నిని పవిత్రముగా వ్రేల్చుట వారికి వ్రతము.

ద్వితీయః ప్రపాఠకః — త్రయోదశః ఖండః

మం. శ్లో॥ ఉపమన్త్రయతే స హింకారో జ్ఞపయతే స ప్రస్తావః స్త్రియా సహ శేతే స ఉద్గీథః ప్రతిస్త్రీంసహ శేతే స ప్రతిహారః, కాలం గచ్ఛతి తన్నిధనం పారం గచ్ఛతి తన్నిధన మేత ద్వామదేవ్యం మిథునే ప్రోతమ్ [1] స య ఏవ మేత ద్వామదేవ్యం మిథునే ప్రోతం వేద మిథునీభవతి, మిథునా న్మిథునా త్ప్రజాయతే సర్వ మాయురేతి జ్యోగ్జీవతి మహా న్ప్రజయా పశుభి ర్భవతి మహా న్కీర్త్యా న కాఞ్చన పరిహరే త్తద్వ్రతమ్॥ [2]

తా:- వామ దేవ్యసామము (గాలి, నీరు) మిధునమునుండి పుట్టినది. వామదేవ్య సామము మిధునము నుండి జన్మించినదని ఎవరు తెలిసికొనుచున్నారో వారు ఉత్తమ దంపతులై సుసంతతిని పొందెదరు. అట్టివారు పూర్తి ఆయుర్దాయముతో జీవింతురు: ప్రకాశముతో జీవింతురు; ఉత్తమ సంతానమును పశు సంపదను కలిగియుందురు. సత్కీర్తితోనుందురు. పరకాంతలను పరధనములను ఆశించకయుండుటయే వారియొక్క వ్రతము.

ద్వితీయః ప్రపాఠకః — చతుర్దశః ఖండః

మం. శ్లో॥ ఉద్యన్హింకార ఉదితః ప్రస్తావో మధ్యన్దిన ఉద్గీథోఽ పరాహ్ణః ప్రతిహారోఽ స్తం యన్నిధన మేతద్బృహదాదిత్యే ప్రోతమ్। [1] స య ఏవమేతద్ బృహదాదిత్యే ప్రోతం వేద తేజస్వ్యన్నాదో భవతి సర్వమాయు రేతి జ్యోగ్జీవతి మహా న్ప్రజయా పశుభి ర్భవతి మహాన్కీర్త్యా తపన్తం న నిన్దే త్తద్ వ్రతమ్॥ [2]

తా:- ఉదయించు సూర్యుడు హింకారము: ఉదయించిన పిమ్మట సూర్యుడు ప్రస్తావము: మధ్యాహ్న సూర్యుడు ఉద్గీథము; మధ్యాహ్నము పిమ్మట సూర్యుడు ప్రతిహారము: అస్తమయ సమయసూర్యుడు నిధనము. ఇవి బృహత్సామములో తెలిపిన పేర్లు. ఇవి తెలిసినవారు సుసంతానముతో, పశుసంతతితో కీర్తిని పొందుచున్నారు. దీనిని నిందించక యుండుటే వ్రతము,

ద్వితీయః ప్రపాఠకః — పంచదశః ఖండః

మం. శ్లో॥ అభ్రాణి సంప్లవన్తే స హింకారో మేఘో జాయతే స ప్రస్తావో వర్షతి స ఉద్గీథో విద్యోతతే స్తనయతి స ప్రతిహార ఉద్గృహ్ణాతి తన్నిధన మేతద్వైరూపం పర్జన్యే ప్రోతమ్। [1] స యఏవ మేత ద్వైరూపం పర్జన్యే ప్రోతం వేద విరూపాంశ్చ సురూపాంచ్ఛ పశూ నవరున్ధే సర్వ మాయురేతి జ్యోగ్జీవతి మహాన్ ప్రజయా పశుభి ర్భవతి మహాన్కీర్త్యా వర్షన్తం న నిన్దేత్తద్ వ్రతమ్॥ [2]

తా:— చేరియున్న తెల్లని మబ్బులు హింకారము, వర్షముతోనున్న నీలమేఘములు ప్రస్తావము. వర్షించు మేఘములు ఉద్గీథము. ఉరుములు, మెఱుపులు కలిగియున్న మేఘములు ప్రతిహారము. వర్షము కురిసిన పిమ్మటనున్న మేఘములు నిధనము. ఇవి మేఘములకు సంబంధించిన వైరూప సామగానము. ఎవరు వర్షమేఘములకు సంబంధించిన వైరూప సామగానములను చేయుచున్నారో, వారు పశుసంపదలను సమృద్ధిగా కలిగి, దీర్ఘకాలము జీవించుచున్నారు. మరియు సుసంతానముతో, పశుసంతతితో గొప్ప కీర్తిని గాంచుచున్నారు. వర్షించు మేఘములలో దోషములు నెంచక యుండుటయే వారి వ్రతము.

ద్వితీయః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ వసన్తో హింకారో గ్రీష్మః ప్రస్తావో వర్షా ఉద్గీథ శ్శరత్ప్రతిహారో హేమన్తో నిధన మేత ద్వైరాజ మృతుషు ప్రోతమ్ । [1] స య ఏవ మేత ద్వైరాజ మృతుషు ప్రోతం వేద విరాజతి ప్రజయా పశుభిః బ్రహ్మవర్చసేన సర్వ మాయురేతి జ్యోగ్జీవతి మహా న్ప్రజయా పశుభి ర్భవతి మహా న్కీర్త్యా [1] ర్తూన్న నిన్దేత్తద్ వ్రతమ్॥ [2]

తా:- వసంతఋతువు హింకారము, గ్రీష్మఋతువు ప్రస్తావము, వర్షఋతువు ఉద్గీథము, శరదృతువు ప్రతిహారము, హేమంతఋతువు నిధనము. ఋతువులకు సంబంధించిన వైరాజ సామగానమిదియే. ఋతువులలో తెలిపియున్న ఈ వైరాజ సామగానమును ఎవరు చేయుచున్నారో వారు సుసంతానము పశుసంపద కలిగియుందురు. బుద్ధిబలముతో విజ్ఞానముతో నుందురు. పూర్ణాయుర్దాయముతో కాంతి కలిగియుందురు. గొప్ప కీర్తితో నుందురు. ఋతు ధర్మములలో దోషము లెంచకయుండుటయే వారి వ్రతము. (ఈ వైరాజసామము ఋతువులలో ఆధారమును పొందియున్నది.)

ద్వితీయః ప్రపాఠకః — సప్తదశః ఖండః

మం. శ్లో॥ పృథివీ హిఙ్కారోఽన్తరిక్షం ప్రస్తావో ద్యౌ రుద్గీథో దిశః ప్రతిహార స్సముద్రో నిధన మేతా శ్శక్వర్యో లోకేషు ప్రోతాః [1] స య ఏవ మేతా శ్శక్వర్యో లోకేషు ప్రోతా వేద లోకీ భవతి సర్వ మాయురేతి జ్యోగ్జీవతి మహా న్ప్రజయా పశుభి ర్భవతి మహా న్కీర్త్యా లోకాన్న నిన్దే త్తద్ వ్రతమ్ [2]

తా:— పృథివియే హింకారము, ఆకాశము ప్రస్తావము, స్వర్గము ఉద్గీథము, దిక్కులు ప్రతిహారము, సముద్రము నిధనము, లోకములలో నియ్యది శక్వరీ సామగానము. — ఎవరు లోకములకు సంబంధించిన ఈ శక్వరీ సామగానమును చేయుచున్నారో, వారు లోకసంపదలను పొందుచున్నారు. పూర్తి జీవితము ననుభవించుచున్నారు. సుసంతానమును పశు సంతతిని కలిగియుండి సత్కీర్తితో జీవించుచున్నారు. లోకములలో దోషము లెంచకయుండుటయే వారియొక్క వ్రతము.

---

1. ర్తూ

ద్వితీయః ప్రపాఠకః అష్టాదశః ఖండః

మం. శ్లో॥ అజా హిఙ్కారోఽవయః ప్రస్తావో గావ ఉద్గీథోఽశ్వాః ప్రతిహారః పురుషో నిధన మేత ద్రేవత్యః పశుషు ప్రోతాః॥ [1] స య ఏవ మేతా రేవత్యః పశుషు ప్రోతా వేద పశుమాన్ భవతి సర్వ మాయు రేతి జ్యోగ్జీవతి మహా న్ప్రజయా పశుభి ర్భవతి మహాన్కీర్త్యా పశూన్న నిన్దే త్తద్ వ్రతమ్॥ [2]

తా:- మేకలు, హింకారము, గొఱ్ఱెలు ప్రస్తావము, గోవులు ఉద్గీథము, అశ్వములు ప్రతిహారము, మానవులు నిధనము. పశువులకు సంబంధించిన నియ్యది రేవతీ సామగానము — ఎవరు పశుసంతతికి సంబంధించిన ఈ రేవతీ సామమును గానముచేయుచున్నారో వారు, పశుసంతతిని కలిగియుందురు. పూర్ణాయుర్దాయముతో జీవింతురు: సుసంతానముతో. పశుసంతతితో గొప్ప కీర్తి కలిగియుందురు. పశువులలో దోషము లెంచకయుండుటయే వారి వ్రతము.

ద్వితీయః ప్రపాఠకః — ఏకోనవింశః ఖండః

మం. శ్లో॥ లోమ హిఙ్కార స్త్వక్ ప్రస్తావో మాంసముద్గీథోఽస్థి ప్రతిహారో మజ్జా నిధన మేత ద్యజ్ఞాయజ్ఞీయ మఙ్గేషు ప్రోతమ్। [1] స య ఏవ మేత ద్యజ్ఞా యజ్ఞీయమఙ్గేషు ప్రోతం వేదాఙ్గీభవతి నాఙ్గేన విహూర్ఛతి సర్వ మాయు రేతి జ్యోగ్జీవతి మహా న్ప్రజయా పశుభి ర్భవతి మహాన్కీర్త్యా సంవత్సరం మజ్జ్ఞో నాశ్నీయా త్తద్వ్రతం మజ్జ్ఞో నా శ్నీయా దితి వా॥ [2]

తా:- లోమములు (వెండ్రుకలు) హింకారము, చర్మము ప్రస్తావము, మాంసము ఉద్గీథము, ఎముకలు ప్రతిహారము, మజ్జ నిధనము. శరీరావయవములకు సంబంధించిన నియ్యది యజ్ఞాయజ్ఞీయ సామగానము — శరీరావయవములకు సంబంధించిన ఈ యజ్ఞా యజ్ఞీయ సామగానమును ఎవరు తెలిసికొనుచున్నారో. వారు మంచి దేహేంద్రియబలము కలిగియుండెదరు. పూర్ణాయుర్దాయముతో జీవించెదరు. సుసంతానముతో, పశుసంపదలలో కీర్తి కలిగి జీవించెదరు. ఒక సంవత్సరముగాని, జీవితాంతముపరకుగాని మత్స్యమాంసములను భుజించకయుండుటయే వారి వ్రతము.

ద్వితీయః ప్రపాఠకః — వింశః ఖండః

మం. శ్లో॥ అగ్ని ర్హిఙ్కారో వాయుః ప్రస్తావ ఆదిత్య ఉద్గీథో నక్షత్రాణి ప్రతిహార శ్చన్ద్రమా నిధన మేత ద్రాజనం దేవతాసు ప్రోతమ్। [1] స య ఏవ మేత ద్రాజనం దేవతాసు ప్రోతం వేదైతాసా మేవ దేవతానాం స లోకతాం సార్ష్టితాం సాయుజ్యం గచ్ఛతి సర్వ మాయు రేతి జ్యోగ్జీవతి మహాన్ప్రజయా పశుభి ర్భవతి మహాన్కీర్త్యా బ్రాహ్మణాన్న నిన్దేత్తద్వ్రతమ్॥ [2]

తా:- అగ్ని హింకారము, వాయువు ప్రస్తావము, సూర్యుడు ఉద్గీథము, నక్షత్రములు ప్రతిహారము, చంద్రుడు నిధనము. దేవతలకు సంబంధించిన నియ్యది రాజన సామగానము - దేవతలకు సంబంధించిన ఈ రాజన సామగానమును ఎవరు తెలిసికొనుచున్నారో వారు ఈ లోకములోనే నివసించెదరు. లేదా ఈ దేవతలవలెనే భోగముల ననుభవించెదరు. లేదా ఆ దేవతాత్మలలో లీనమయ్యెదరు; పూర్ణాయుర్దాయముతో జీవించెదరు; సుసంతానముతో పశుసంతతితో కీర్తి కలిగి జీవించెదరు. బ్రాహ్మణులలో దోషము లెంచకయుండుటయే వీరి వ్రతము.

ద్వితీయః ప్రపాఠకః — ఏకవింశః ఖండః

మం. శ్లో॥ త్రయీ విద్యా హింకార స్త్రయ ఇమే లోకా స్సప్రస్తావోఽగ్ని ర్వాయు రాదిత్య స్సఉద్గీథో నక్షత్రాణి వయాంసి మరీచయ స్స ప్రతిహార స్సర్పా గన్ధర్వాః పితర స్తన్నిధన మేత త్సామ సర్వస్మిన్ ప్రోతమ్॥ [1] స య ఏవ మేత త్సామ సర్వస్మిన్ ప్రోతం వేద సర్వం హ భవతి । [2] త దేష శ్లోకః, యాని పఞ్చధా త్రీణి త్రీణి తేభ్యో న జ్యాయః పర మన్య దస్తి । [3] య స్తద్వేద సవేద సర్వం సర్వా దిశో బలి మస్మై హరన్తి, సర్వ మస్మీ త్యుపాసీత తద్ వ్రతం తద్ వ్రతం॥

తా:- మూడు వేదములు హింకారము; మూడు లోకములు ప్రస్తావము: అగ్ని వాయువు సూర్యుడు ఉద్గీథము; నక్షత్రములు పక్షులు సూర్యకిరణములు ప్రతిహారము: నాగులు గన్ధర్వులు పితరులు నిధనము. ఇదిసర్వులకు సంబంధించిన సామగానము — సర్వ వస్తువులకు సంబంధించిన ఈ సామగానము నెవరు చేయుచున్నారో, వారికి సర్వసంపదలు కలుగును – ఈ గానము వీటికి సంబంధించిన మంత్రము. ఇది 5 విధములుగా 3 భాగములుగా నున్నది. ఈ 15 రకముల సామగానమునకు మించిన గానము మరియొకటిలేదు - ఈ వివరములు తెలిసినవారు సర్వజ్ఞులు. అన్ని దిక్కులు వీరికి సహాయము చేయును, "సర్వము నేనుగానున్నాను" అని ధ్యానము చేయుటయే వీరి వ్రతము. (వేదములు 3, లోకములు 3, దేవతలు ముగ్గురు, నక్షత్ర ఖగకిరణములు, సర్పగంధర్వ పితరులు, ఇవన్నియు త్రికములు.)

ద్వితీయః ప్రపాఠకః — ద్వావింశః ఖండః

మం. శ్లో॥ వినర్ది సామ్నో వృణే పశవ్య మి త్యగ్నే రుద్గీథోఽనిరుక్తః ప్రజాపతే ర్నిరుక్త స్సోమస్య మృదుశ్లక్ష్ణం వాయో శ్శ్లక్ష్ణం బలవ దిన్ద్రస్య క్రౌఞ్చం బృహస్పతే రపధ్వాన్తం వరుణస్య తా న్సర్వానేవోపసేవేత వారుణం త్వేవ వర్జయేత్ । [1] అమృతత్వం దేవేభ్య ఆగాయా నీ త్యాగాయేత్ స్వధాం పితృభ్య ఆశాం మనుష్యేభ్య స్తృణోదకం పశుభ్యః స్వర్గం లోకం యజమానాయాన్న మాత్మన ఆగాయా నీత్యేతాని మనసా ధ్యాయ న్నప్రమత్తః స్తువీత। [2]

తా:- సామగానములలో కొందరు భావించిన రీతిగా, పశుసంతతి నిమిత్తము ఈ క్రింద తెలిపినవి గానము చేయవలెను. అగ్ని కొరకు ఉద్గీథము, ప్రజాపతి కొరకు అనిరుక్తము. చంద్రుని కొరకు నిరుక్తను వాయువుకొరకు మృదువుగా కఠినముగాగూడ, ఇంద్రుని కొరకు మృదువుగా బలముగాగూడ, బృహస్పతికొరకు క్రౌంచమువలె, వరుణ దేవుని కొరకు హీన శబ్దముతో, సామములను గానముచేయవలెను. పైన తెలిపినవన్నియు సాధనచేయవలెను. వరుణదేవుని నిమిత్తమైన గానమును సాధన చేయనక్కరలేదు - "ఈ దేవతలను గానము చేసినందువలన నాకు అమరత్వము రావలెను." అని భావించుచు సామగానమును చేయవలెను. "ఈ సామగానమువలన దేవతలకు అమృతత్వమును, పితరులకు తృప్తిభోజనము, మానవులకు వాంఛితములు, పశుసంతతికి మంచి గడ్డి జలము, యజమానికి స్వర్గలోకము. నాకు మంచి ఆహారము రావలెను, "- అని భావించుచుస్తోత్రములను శ్రద్ధగా గానము చేయవలెను.

మం. శ్లో॥ సర్వే స్వరా ఇన్ద్ర స్యాత్మానః సర్వ ఊష్మాణః ప్రజాపతే రాత్మానః సర్వే స్పర్శా మృత్యో రాత్మానస్తం యది స్వరేషూపాలభే తేన్ద్రం శరణం ప్రపన్నోఽ భూవం సత్వా ప్రతివక్ష్యతీత్యేనం బ్రూయాత్। [3] అథ యద్యేన మూష్మ సూపాలభేత ప్రజాపతిం శరణం ప్రపన్నోఽభూవం స త్వాప్రతిపేక్ష్యతీ త్యేనం బ్రూయాదథ యద్యేనం స్పర్శేషూపాలభేత మృత్యుం శరణం ప్రపన్నోఽ భూవం స త్వా ప్రతిధక్ష్యతీత్యేనం బ్రూయాత్ । [4] సర్వే స్వరా ఘోషవన్తో బలవన్తో వక్తవ్యా ఇన్ద్రేబలం దదా నీతి సర్వ ఊష్మాణోఽగ్రస్తా అనిరస్తా వివృతా వక్తవ్యాః ప్రజాపతేరాత్మానం పరిదదానీతి సర్వే స్పర్శా లేశేనానభినిహితా వక్తవ్యాః మృత్యో రాత్మానం పరిహరాణీతి॥ [5]

తా:- అన్ని స్వరములు దేవేంద్రుని రూపములు. అన్ని ఊష్మములు ప్రజాపతి రూపములు. అన్ని స్పర్శలు మృత్యుదేవతయొక్క రూపములు. స్వరగానములలో ఎవరైన దోషములను గుర్తించి చెప్పినచో "ఇంద్రుని శరణువేడి గానము చేసితిని. ఇంద్రుడే సమాధానము చెప్పునుగాక." అని చెప్పవలెను—ఊష్మాణములలోఎవరైన దోషములు తెలిసినచో, "నేను ప్రజాపతిని శరణుజొచ్చియుంటిని. ఆ ప్రజాపతియే బుద్ధిచెప్పగలరు." అని చెప్పవలెను. స్పర్శలలో ఎవరైన దోషములను తెలిపినచో, "నేను మృత్యు దేవతను శరణుజొచ్చియుంటిని. మృత్యువు నిన్ను దహించును," అని చెప్పవలెను. - సమస్త స్వరములను బలముగా సుశబ్దముతో భావనచేసి గానముచేయవలెను. "ఇంద్రుడు నను మంచిశక్తి కలుగునుగాక!" అన్ని ఊష్మాణములు అగ్రస్తములుగా, అనిరస్తములుగా, వివృతములుగా భావనచేసి పలుకవలెను. ప్రజాపతికి (విరాట్టుకు) ఆత్మ సమర్పణము చేయుచున్నాను. అన్ని స్పర్శలను నిదానముగా, అక్షరములు ఒకదితో నొకటి కలిసిపోకుండ భావనచేసి గానము చేయవలెను. "మృత్యువునుండి నేను రక్షింపబడవలెను," అని భావించుచు ఉచ్చరించవలెను.

ద్వితీయః ప్రపాఠకః — త్రయోవింశః ఖండః

మం. శ్లో॥ త్రయో ధర్మ స్కన్ధా యజ్ఞోఽధ్యయనం దాన మితి ప్రథమ స్తప ఏవ ద్వితీయో బ్రహ్మచార్యా చార్యకులవాసీ తృతీయోఽత్యన్త మాత్మాన మాచార్యకులేఽ వసాదయ న్సర్వ ఏతే పుణ్యలోకా భవన్తి బ్రహ్మసంస్థోఽ మృతత్వ మేతి। [1] ప్రజాపతిర్లోకా నభ్యతపత్తేభ్యోఽభితప్తేభ్య స్త్రయీ విద్యా సమ్ప్రాస్రవత్తా మభ్యతపత్తస్యా అభి తప్తాయా ఏతా న్యక్షరాణి సమ్ప్రాస్రవన్త భూర్భువస్స్వరితి। [2] తా న్యభ్యతప త్తేభ్యోఽ భితప్తేభ్య ఓఙ్కారస్సమ్ప్రాస్రవత్త ద్యథాశంకునా సర్వాణి పర్ణాని సన్తృణ్ణాన్యేవ మోంకారేణ సర్వావాక్ స న్తృణ్ణా ఓంకార ఏ వేదం సర్వమోంకార ఏ వేదం సర్వమ్॥ [3]

తా:- యజ్ఞ ధర్మములు 3 రూపములుగాసున్నవి, (1) యజ్ఞము, (2) అధ్యయనము, (3)దానము. వీటిని ముందుగా చేయవలెను. రెండవ ధర్మము బ్రహ్మచర్యము: మూడవధర్మము గురుకులవాసము, ఆచార్య సేవనము. వీటిని ఆచరించుటవలన పుణ్యలోక ప్రాప్తి, బ్రహ్మ సన్నిధానములో అమృతపదవి లభించును.—ప్రజాపతిలోకములను సృష్టించెను. ఆ లోకములనుండి త్రయీ విద్యలగు వేదములను సృష్టించెను, ఆ వేదములనుండి భూః, భువః, సువః అను అక్షరములను సృష్టించెను. - ప్రజాపతి ఆ యక్షరములనుండి భావించెను, వాటినుండి సారవంతమగు "ఓం" అను ప్రణవము పుట్టెను. పర్ణముయొక్క జీవకణములు పర్ణమునంతయు వ్యాపించియున్నట్లు, అన్ని అక్షరములలోను ఓంకారము వ్యాపించియున్నది. అందువలన ఈ సర్వస్వము ఓంకారమే అయియున్నది.

ద్వితీయః ప్రపాఠకః — చతుర్వింశః ఖండః

మం. శ్లో॥ బ్రహ్మవాదినో వదన్తి య ద్వసూనాం ప్రాతస్సవనం రుద్రాణాం మాధ్యన్దినం సవన మాదిత్యానాం చ విశ్వేషాం చ దేవానాం తృతీయసవనమ్।[1] క్వత్తర్హి యజమానస్య లోకఇతి స య స్తన్న విద్యాత్కథం కుర్యా దథ విద్వా న్కుర్యాత్। [2] పురా ప్రాత రను వాక స్యోపాకరణా జ్జఘనేన గార్హపత్యస్యోదఙ్ముఖ ఉపవిశ్య స వాసవం సామాభిగాయతి। [3] లో3కద్వారమ పావా 3 ర్ణూ 3-3- పశ్యేమత్వా వయంరా 3-3-3-3-3 హుం 3 ఆ3-జ్యా3యో3 ఆ 3-2-1-1-1 ఇతి। [4] అథ జుహోతి నమోఽగ్న యే పృథివీక్షితే లోకక్షితే లోకం మే యజమానాయ విన్దైష వై యజ మానస్య లోక ఏతాస్మి॥ [5]

తా:- ఉదయసవనము వసువుల నిమిత్తము, మధ్యాహ్న సవనము రుద్రుల నిమిత్తము. మరియు మూడవ సవనము ఆదిత్యుల నిమిత్తము. విశ్వదేవతల నిమిత్తము చేయవలెనని బ్రహ్మవాదులు చెప్పుచున్నారు. యజమానుని

లోకమెక్కడనున్నది ? ఈ యజ్ఞవిధులు తెలియనివారు యజ్ఞము నెట్లు చేయవలెను? యజ్ఞవిధులను సరిగా తెలిసికొనిన పిమ్మటనే యజమాని యీ యజ్ఞమును చేయవలెను. ఉదయ సవనము ప్రారంభించుటకు ముందుగా యజమాని, గార్హపత్యాగ్నికి ప్రక్కగా ఉత్తర దిక్కును చూచుచు కూర్చొని వసువులనుగురించి సామగానము చేయును. "ఓ అగ్ని దేవా! ఈ లోకమునకు ద్వారము తెరువుము. భూలోకరాజ్యమును పొందుటకు నీ దర్శనము చేయవలెను."- పిమ్మట మంత్రములతో ఆహుతుల నొసంగును. "భూలోకములో నివసించుచున్న అగ్ని దేవునకు నమస్కారములు. యజమానిగానున్న నాకు నీ దర్శనమునిమ్ము. ఈ స్థానమును యజమాని పొందవలెను. ఈ జీవితాంతము పిమ్మటగూడ యజమానినగు నేను ఇచ్చటకు రావలెను స్వాహా." (సామాది ఉపాయములను బాగుగా గ్రహించి యజ్ఞకర్మలను చేయవలెను.)

మం. శ్లో॥ అత్ర యజమానః పరస్తా దాయుష స్స్వాహా ఽపజహి పరిఘ మి త్యుక్త్వోత్తిష్ఠతి తస్మై
వసవః ప్రాతస్సవనం సంప్రయచ్ఛన్తి । [6] పురా మాధ్యన్దినస్య సవన
స్యోపాకరణా జ్జఘనే నాగ్నీధ్రీయ స్యోదఙ్ముఖ ఉపవిశ్య స రౌద్రం సామాభి
గాయతి । [7] లో 3 క ద్వారమపా వా 3 ర్ణూ 3-3 పశ్యేమ త్వావయం వై రా 3-3-
3-3-3 హుం 3- ఆ 33 జ్యా 3 యో 3 ఆ 3-3-1-1-1 ఇతి। [8] అథ జుహోతి నమో వాయవే ఽ
న్తరిక్షక్షితే లోకక్షితే లోకం మే యజమానాయ విన్దైష వై యజమానస్య లోక ఏతాస్మి॥ [9]

తా:- "ఈ స్థానముయొక్క ద్వారములోనే" అని చెప్పుచు యజమాని మేల్కొనును. అందుచేతనే వసువులు ఉదయ సవనములో వాంఛలను తీర్చుచున్నారు - మధ్యాహ్న సవనము ప్రారంభించుటకు ముందుగా యజమాని అగ్నీధ్రియాగ్నికి ప్రక్కగా కూర్చుని ఉత్తర దిక్కును చూచుచు రుద్రులను గురించిన సామగానము చేయును. "అగ్నిదేవా ! ఆకాశమునకు సంబంధించిన స్థానముయొక్క ద్వారమును తెరువుము. మేము నిన్ను దర్శించవలెను. ఆకాశ సౌందర్యమును చూడవలెను."-అప్పుడు మంత్రములతో హవిస్సులను ఆహుతి చేయును. "ఆకాశములో నివసించు వాయుదేవునకు నమస్కారములు, నాకు నీ స్థానమును ప్రసాదించుము. యజమానినగు నేను నీ స్థానమును చేరుకొనవలెను. ఈ జీవితాంతమునగూడ నేనిక్కడకు రావలెనని కోరిక! స్వాహా"- (మంత్రములో "హుమ్" అనునది స్తోభాక్షరము. అంకెలన్నియు ఆలాపనకు తీసికొనవలసిన సమయమును తెలియజేయును.)

మం. శ్లో॥ అత్ర యజమానః పరస్తా దాయుషః స్వాహా అపజహి పరిఘ మిత్యుక్త్వోత్తిష్ఠతి తస్మై
రుద్రా మాధ్యన్దినం సవనం సమ్ప్రయచ్ఛన్తి । [10] పురా తృతీయ సవన
స్యోపాకరణా జ్జఘనే నాహవనీయస్యోదఙ్ముఖ ఉపవిశ్య స ఆదిత్యం స వైశ్వదేవం
సామాభిగాయతి । [11] లో 3 కద్వారమపావా 3 ర్ణూ 3-3 పశ్యేమ త్వావయగ్ం
స్వారా 3-3-3-3-3 హుం 3 ఆ 3-3 జ్యా 3 యో 3 ఆ 3-2-1-1-1 ఇతి॥ ఆదిత్యమ్ (12)
అథ వైశ్వదేవం లో 3 ద్వార మపా వా 3 ర్ణూ-3-3 పశ్యేమత్వావయగ్ం సామ్రా 3-3-3-3-3
హుం 3 ఆ జ్యా 3 యో 3 ఆ 3-2-1-1-1 ఇతి॥ [13]

తా:- "ఈ స్థానమునకు ద్వారము" అని పలుకుచు యజమాని నిద్రనుండి లేచును. అందువలన రుద్రులు మధ్యాహ్న సౌకర్యములను ప్రసాదించెదరు—మూడవ యజ్ఞము ప్రారంభించుటకుముందు యజమాని ఆహవనీయాగ్నికి ప్రక్కలో ఉత్తర దిక్కు ముఖముగా కూర్చుండి, ఆదిత్యులను గురించి, విశ్వదేవతలను గురించి సామగానము

చేయును. "ఓ అగ్నిదేవా ! స్వర్గతలముయొక్క తలుపులను తెరువుము. దేవలోక సౌఖ్యములను పొందుటకుగా మేము నిన్ను దర్శించవలెను."- ఆదిత్యులకు సంబంధించిన సామగానమిదియే. "అగ్నిదేవా ! స్వర్గభూముల ద్వారములను తెరువుము. దేవలోక భాగ్యముల నిమిత్తమే మేము నిన్ను దర్శించవలెను."

మం. శ్లో॥ అథ జుహోతి నమ ఆదిత్యేభ్యశ్చ విశ్వేభ్యశ్చ దేవేభ్యో దివిక్షిద్భ్యో లోకక్షిద్భ్యో లోకం మే యజమానాయ విన్దత । [14] ఏషవై యాజమానస్య లోక ఏతా స్మ్యత్ర యజమాన్య పరస్తా దాయుషః స్వాహా అపహత పరిఘ మిత్యుక్త్వో త్తిష్ఠతి। [15] తస్మా ఆదిత్యాశ్చ విశ్వేచ దేవా స్తృతీయ సవనం, సమ్ప్రయచ్ఛన్త్యేష హ వై యజ్ఞస్య మాత్రాం వేద య ఏవం వేద య ఏవం వేద॥ [16]

తా:- పిమ్మట యజమాని మంత్రములతో అహుతుల నొసంగును. "స్వర్గభూములలో నివసించు ఆదిత్యులకు విశ్వదేవతలకు నమస్కారములు. యజమానినగు నాకు స్వర్గలోక ప్రాప్తిని కలుగజేయుడు ! ఈ స్థానము యజమానిచే తప్పక పొందవలసియున్నది. జీవితాంతము పిమ్మట స్వర్గలోకమునకు వెళ్ళవలెనను కోరిక కలదు. స్వాహా."- "ఇదియే స్వర్గద్వారము" అని పలుకుచు యజమాని లేచును - ఆదిత్యులు, విశ్వేదేవతలు మూడవ యజ్ఞమునకు సంబంధించిన భాగ్యములను ప్రసాదించెదరు. ఈ యజ్ఞమునకు సంబంధించిన ప్రవర్తనలన్నియు. యజమాని పూర్ణముగా తెలిసియుండును.

తృతీయః ప్రపాఠకః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓమ్. అసౌ వా ఆదిత్యో దేవ మధుతస్య ద్యౌ రేవ తిరశ్చీన వంశో ఽన్తరిక్ష మపూపో మరీచయః పుత్రాః। [1] తస్య యే ప్రాఞ్చో రశ్మయ స్తా ఏవాస్య ప్రాచ్యో మధునాడ్యః ఋచ[1] ఏవ మధుకృత ఋగ్వేద ఏవ పుష్పం తా అమృతా ఆపః। తా వా ఏతా ఋచః [2] ఏత మృగ్వేద మభ్యతపం స్తస్యాభితప్తస్య యశ స్తేజ ఇన్ద్రియం వీర్య మన్నాద్యం రసో ఽజాయత ' [3] తద్వ్యక్షర త్తదాదిత్య మభితో ఽశ్రయత్తద్వా ఏత ద్యదేత దాదిత్యస్య రోహితం రూపమ్॥ [4]

తా:- (ఆదిత్యునియందు మధువును ఆరోపించి) ప్రకాశించు సూర్యుడే దేవతలకు మధువు. ఆ మధువుతో స్వర్గమును చేరవచ్చును: ఆకాశమే మధువునకు ఆధారము, సూర్యకిరణములు మధుపుత్రులు. - సూర్యునియొక్క తూర్పు కిరణములు తూర్పులోనున్న మనాదులు, ఋక్కులు మధుపములు, ఋగ్వేద యజ్ఞము పుష్పము, అందలి జలములే అమృతము. ఆ తేనెటీగలు (ఋక్కులు) ఋగ్వేదమును పలుకును, అట్లు పలుకగా ఆ మధుపములనుండి రసము, కీర్తి, ప్రకాశము, ఇంద్రియ బలము, భుజించుటకు ఆహారము లభించును- ఆ రసము పొంగిపోవును; సూర్యుని కంతటను వదియుండును సూర్యుని చుట్టునున్న ఆ రసము ఆదిత్యుని అరుణ రూపమువలె కనిపించును. (అమృతమనగా హోమము చేయుటవలన జనించిన, కనిపించని ఫలితము. ఆ అదృష్ట ఫలితము క్రమముగా మోక్షమునకు కారణమగుచున్నది.)

---

1. ఏషమధు....ఏష పుష్పం.

తృతీయః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ అథ యేఽస్య దక్షిణా రశ్మయ స్తా ఏవాస్య దక్షిణా మధునాడ్యో యజూంష్యేవ మధుకృతో యజుర్వేద ఏవ పుష్పంతా అమృతా ఆపః। [1] తాని వా ఏతాని యజూం ష్యేతం యజుర్వేద మభ్యతపం స్తస్యాభితప్తస్య యశస్తేజ ఇన్ద్రియం వీర్య మన్నాద్యం రసోఽ జాయత [2] తద్వ్యక్షర త్తదాదిత్య మభితోఽ శ్రయ త్తద్వా ఏతద్య దేత దాదిత్యస్య శుక్లం రూపమ్॥ [3]

తా:– సూర్యదేవుని దక్షిణ కిరణములు దక్షిణ మధునాడులు. యజుస్సులే తుమ్మెదలు. యజుర్వేదమే పుష్పము, అక్కడనున్న జలములే అమృతము. - యజుస్సుల గీతములు యజుర్వేదమును ఆలింగనముచేయుచున్నవి. ఆ యాలింగనమువలన రసము, కీర్తి, వైభవము, ఇంద్రియబలము, ఉత్సాహము, భుజించుటకు అన్నము లభించుచున్నవి. - ఈ యజుస్సుల గీతములు పొంగిపొరలుచు సూర్యుని చుట్టుపడుచున్నవి. ఆ దృశ్యము ఆదిత్యుని తెల్లని రూపముగా కనిపించుచున్నది.

తృతీయః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం. శ్లో॥ అథ యేఽస్య ప్రత్యఞ్చో రశ్మయస్తా ఏవాస్య ప్రతీచ్యో మధునాడ్య స్సామాన్యేవ మధుకృతః సామవేద ఏవ పుష్పం తా అమృతా ఆపః। [1] తాని వా ఏతాని సామాన్యేతం సామవేద మభ్యతపం స్తస్యాభితప్తస్య యశ స్తేజ ఇన్ద్రియం వీర్య మన్నాద్యం రసోఽజాయత [2] తద్వ్యక్షర త్తదాదిత్య మభితోఽశ్రయ త్తద్వా ఏతద్యదేత దాదిత్యస్య కృష్ణం రూపమ్॥ [3]

తా:- సూర్యుని పశ్చిమ దిక్ కిరణములు పడమటి మధునాడులు. సామములే తుమ్మెదలు. సామవేదమే పుష్పము. అక్కడనున్న జలములే అమృతము. - ఆ సామములు సామవేదము నాలింగనము చేయుచున్నవి. ఆ యాలింగనమునుండి రసము, కీర్తి, అవయవ సౌందర్యము, ఇంద్రియముల ఉత్సాహము, వీర్యము భుజించుటకుఅన్నము కలుగుచున్నవి.- ఆ మధువు పొంగిపొరలుచు సూర్యునిచుట్టు పడినది. ఆ దృశ్యము ఆదిత్యుని నల్లని రూపముగా కనిపించుచున్నది.

---

1. పరం కృష్ణగ్

తృతీయః ప్రపాఠకః — చతుర్థః ఖండః

మం. శ్లో॥ అథ యేఽస్యోదఞ్చో రశ్మయ స్తా ఏవాస్యోదీచ్యో మధునాడ్యోఽథర్వాఙ్గిరస ఏవ మధుకృత ఇతిహాస పురాణం పుష్పం తా అమృతా అపః [1] తేవా ఏతేఽథర్వాఙ్గిరస ఏత దితిహాసపురాణ మభ్యతపం స్తస్యాభిత ప్తస్య యశస్తేజ ఇన్ద్రియం వీర్య మన్నాద్యం రసోఽజాయత [2] త ద్వ్యక్షరత్ తదాదిత్యమభితోఽ శ్రయత్తద్వా ఏత ద్యదేత దాదిత్యస్య పరం కృష్ణం రూపమ్॥ [3]

తా:- సూర్యుని ఉత్తరదిక్కుయొక్క కిరణములు ఉదీచీమధునాడులు. అథర్వ వేదముయొక్క మంత్రములే తుమ్మెదలు. ఇతిహాసములు పురాణములు పుష్పము. అక్కడ జలములు అమృతము - అథర్వవేద మంత్రములు, ఇతిహాస పురాణములను ఆలింగనముచేసికొనినవి. ఆ యాలింగనమువలన రసము, కీర్తి, అవయవ సౌందర్యము, ఇంద్రియముల ఉత్సాహము, వీర్యము, భుజించుటకు అన్నము లభించుచున్నవి - ఆమధువు పొంగి పొరలినది, సూర్యునిచుట్టు పడినది. ఆ దృశ్యము సూర్యదేవుని నల్లని నీలరూపమువలె కనిపించుచున్నది.- (ఆ మధు రసము సూర్యుని ఉత్తరదిశయందు చేరినట్లు వర్ణించబడినది.)

తృతీయః ప్రపాఠకః — పఞ్చమః ఖండః

మం. శ్లో॥ అథ యేఽస్యోర్ధ్వా రశ్మయ స్తా ఏవాస్యోర్ధ్వా మధునాడ్యో గుహ్య ఏవాదేశామధుకృతో బ్రహ్మైవ పుష్పం తా అమృతా అపః [1] తే వా ఏతే గుహ్య ఆ దేశా ఏత ద్బ్రహ్మాభ్యతపం స్తస్యాభిత ప్తస్య యశస్తేజ ఇన్ద్రియం వీర్య మన్నాద్యం రసోఽజాయత [2] త ద్వ్యక్షర త్తదాదిత్యమభితోఽశ్రయత్తద్వా ఏతద్యదేత దాదిత్యస్య మధ్యే క్షోభత ఇవ [3] తేవా ఏతే రసానాం రసా వేదా హి రసా స్తేషా మేతే రసా స్తాని వా ఏతా న్యమృతానా మమృతాని వేదా హ్యమృతా స్తేషా మేతా న్యమృతాని॥ [4]

తా:- సూర్యదేవుని ఊర్ధ్వకిరణములే, పైనున్న మధునాడులు (తేనెతుట్టెలు), రహస్య బోధలు తుమ్మెదలు, ప్రణవము (బ్రహ్మము) పుష్పము. ఆ జలములు (ప్రణవగాన ఫలితములు) అమృతము.-ఆ రహస్యబోధలు ప్రణవమును ఆలింగనముచేయుచున్నవి. ఆ యాలింగనమువలన రసము, కీర్తి, అవయవ సౌందర్యము, ఇంద్రియముల ఉత్సాహము, వీర్యము, భుజించుటకు ఆహారము కలుగుచున్నవి- ఆ మధువు పొంగిపొరలి సూర్యునిచుట్టుపడియున్నది. ఆ మధువు సూర్యుని మధ్య భాగములో క్షోభించుచున్నట్లు కనిపించుచున్నది.- ఆ మధునాడులే రసములు, వేదములే రసములు. ఇవి యన్నియు వేదామృతములు. ఈ మధునాడులన్నియు, మధువులయొక్క అమృతము.వేదములన్నియు ఆ మధువుయొక్క అమృతము. (ఇంతకు ముందు చెప్పిన లోహితాది రూపములే రసములకు రసము. లోకములకు సారభూతమైనందున వేదములు రసములు.)

తృతీయః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ తద్య త్ప్రథమ మమృతం తద్వసవ ఉపజీవన్త్యగ్నినా ముఖేన నవై దేవా అశ్నన్తి న పిబన్త్యేతదేవామృతం దృష్ట్వా తృప్యన్తి [1] త ఏత దేవ రూప మభిసంవిశన్త్యేతస్మా ద్రూపా దుద్యన్తి [2] స య ఏత దేవ మమృతం వేద వసూనా మేవైకో భూత్వాఽగ్నినైవ ముఖే నైతదేవామృతం దృష్ట్వా తృప్యతి స ఏతదేవ రూప మభిసంవిశత్యేతస్మా ద్రూపా దుదేతి [3] స యావదాదిత్యః పురస్తా దుదేతా పశ్చా దస్త మేతా వసూనామేవ తావ దాధిపత్యం స్వారాజ్యం పర్యేతా. [4]

తా:- అరుణ రూపములోనున్నది మొదటి అమృతము. అగ్నిదేవుడు నాయకుడుగా, ఆయమృతమును వసువులు అనుభవించుచున్నారు. దేవతలు ఈ యమృత పానమును చూచి ఆనందించుచున్నారు. దేవతలు అమృతమును భుజించుటలేదు. పానముచేయుటలేదు - వారు ఈ రూపములో లీనమగుచున్నారు ఆ రూపములోనే మునిగి తృప్తి చెందుచున్నారు - ఎవరు ఈ విషయమును తెలిసికొనుచున్నారో, వారు వసువుల రూపమును పొందుచున్నారు. అగ్ని దేవుడు నాయకుడుగా తెలిసికొని, అమృతపానమును చూచి తృప్తిని చెందుచున్నారు. అతడు ఆ రూపములో లీనమై ఆ రూపమునే పొందుచున్నాడు. - ఎంతకాలము సూర్యభగవానుడు తూర్పుదిక్కున ఉదయించుచు, పడమటదిక్కున అస్తమించుచున్నాడో, అంతకాలము వసువుల ఐశ్వర్యమువలె, ఆధిపత్యమును స్వారాజ్యమును ఆ విద్వాంసుడు అనుభవించు చున్నాడు. (దేవతలకు ఆకలి దప్పికలులేవు. వారు ఇంద్రియములతో అనుభవించి తృప్తిపడెదరు.)

తృతీయః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ అథ యద్ద్వితీయ మమృతం తద్రుద్రా ఉపజీవన్తీన్ద్రేణ ముఖేన న వై దేవా అశ్నన్తిన [1] పిబన్త్యేతదేవామృతం దృష్ట్వా తృప్యన్తి [1] త ఏత దేవ రూప మభిసంవిశన్త్యేతస్మా ద్రూపా దుద్యన్తి [2] స య ఏతదేవ మమృతం వేదరుద్రాణా మేవైకో భూత్వేన్ద్రేణైవ ముఖేనై తదేవామృతం దృష్ట్వా తృప్యతి స ఏతదేవ రూప మభిసం విశ త్యేతస్మా ద్రూపా దుదేతి [3] స యావదాదిత్యః పురస్తా దుదేతా పశ్చా దస్త మేతా ద్విస్తావ ద్దక్షిణత ఉదేతో త్తరతోఽ స్తమేతా రుద్రాణా [2] మేవ తావ దాధిపత్యం స్వారాజ్యం పర్యేతా॥ [4]

తా:- సూర్యునియొక్క తెల్లని రూపము రెండవ అమృతము. ఇంద్రుడు నాయకుడుగా ఆ యమృతమును రుద్రులు అనుభవించుచున్నారు, దేవతలు ఆ యమృతమును భుజించుటలేదు. పానము చేయుటలేదు; చూచుచు తృప్తిని చెందుచున్నారు. - వారు ఈ రూపములో లీనమై యీ రూపమునే పొందుచున్నారు - ఎవరు ఈ విషయమును తెలిసికొనుచున్నారో. వారు రుద్రులలో నొకరగుదురు. ఇంద్రుడు వారి నాయకుడుకాగా, ఆ యమృతపానమును చూచినంత మాత్రముతోనే తృప్తినిచెందుచున్నారు. ఆతడు ఈ రూపములోలీనమై యీ రూపమునే పొందుచున్నాడు - ఎంత కాలము సూర్యదేవుడు తూర్పుదిక్కున ఉదయించుచు పడమట దిక్కున అస్తమించుచున్నాడో, అంతకాలము లేదా రెట్టింపుకాలము, దక్షిణదిక్కున ఉదయించి ఉత్తరదిక్కున అస్తమించుకాలము రుద్రులయొక్క దేవరాజ్యమువలె విద్వాంసుడు ఐశ్వర్యభోగముల ననుభవించును.

---

1. పిబేన్తే 2. మే తావ

ప్రజాపతయ ఉవాచ ప్రజాపతి ర్మనవే మనుః ప్రజాభ్య స్తద్దైతదుద్దాలకాయారుణయే జ్యేష్ఠాయ పుత్రాయ పితా బ్రహ్మ ప్రోవాచ [4] ఇదం వా వ తజ్జ్యేష్ఠాయ పుత్రాయ పితా బ్రహ్మ ప్రబ్రూయాత్ ప్రాణాయ్యాయ వాఽన్తే వాసినే [5] నాన్యస్మైకస్మైచన య ద్యప్యస్మా ఇమా మద్భిః పరిగ్రహీతాం ధనస్య పూర్ణాం దద్యా దేత దేవ తతో భూయ ఇత్యేత దేవ తతో భూయ ఇతి॥ [6]

తా:- పిమ్మట ఊర్ధ్వముగా సుదూరముగావెళ్ళి అచ్చట ఉదయించకుండ అస్తమించకుండ ప్రకాశించుచున్నాడు. ఆ పైన మధ్యభాగములో అచ్చటనే నివసించుచున్నాడు. దానిని ఈ మంత్రము తెలుపును. - "సూర్యుడు అచ్చటనేమియుచేయడు; అచ్చట ఉదయించుట అస్తమించుట అను కార్యములులేవు. ఓ దేవతలారా! నేనీ యథార్థమును చెప్పినందువలన బ్రహ్మనునుండి క్రిందికి రాకయుందునుగాక!"ఆతని కొరకు సూర్యుడుదయించుటలేదు. అస్తమించుట లేదు. ఈ వేద రహస్యము నెవరు తెలిసికొనుచున్నారో, అతనికి రోజంతయు ప్రకాశమే. — ఈ మధువుయొక్క సిద్ధాన్తమును హిరణ్యగర్భుడు ప్రజాపతికి బోధించెను. ప్రజాపతి మనువునకు బోధించెను. మనువు ప్రజలకు (శిష్యులకు) బోధించెను. ఈ బ్రహ్మజ్ఞానమును, బ్రహ్మ తన ప్రథమ పుత్రుడగు ఉద్దాలక ఆరుణికి బోధించెను. — ఈ మధు విజ్ఞానమును తండ్రి, తన ప్రథమ పుత్రునకుగాని, ముఖ్య శిష్యునకుగాని బోధించవచ్చును.— సముద్రము చుట్టునున్న రాజ్యము నిచ్చినను, అనంత ధనమునిచ్చినను ఇతరులకు ఈ మధు విజ్ఞానమును బోధించరాదు.

తృతీయః ప్రపాఠకః — ద్వాదశః ఖండః

మం. శ్లో॥ గాయత్రీ వా ఇదంసర్వం భూతం య దిదం కిఞ్చ వాగ్వైగాయత్రీ వాగ్వా ఇదం సర్వం భూతం గాయతి చ త్రాయతే చ [1] యా వై సా గాయత్రీ యం వా వ సా యేయం పృథివ్యస్యాం హీదం సర్వం భూతం ప్రతిష్ఠిత మేతామేవ నాతిశీయతే [2] యా వై సా పృథివీ యం వా వ సా య దిదమస్మి న్పురుషే శరీర మస్మిన్ హీమే ప్రాణాః ప్రతిష్ఠితాః ఏతదేవ నాతిశీయన్తే [3] యద్వై తత్పురుషే శరీర మిదం వావ త ద్యదిద మస్మిన్నన్తః పురుషే హృదయ మస్మిన్హీమే ప్రాణాః ప్రతిష్ఠితా ఏతదేవ నాతిశీయన్తే [4] సైషా చతుష్పదా షడ్విధా గాయత్రీతదేత దృచాభ్యనూక్తమ్ [5] తావా నస్య మహిమా తతో జ్యాయాంశ్చ పూరుషః, పాదోఽస్య సర్వా భూతాని త్రిపాదస్యాఽ మృతం దివీతి॥ [6]

తా:- మనము తెలిసికొనిన ఈ సర్వము గాయత్రియే. వాక్కుగాయత్రి; అన్నిరకములైన భయములను తొలగించి వాక్కు గానము చేయుచున్నది. — ఈ పృథివి అంతయు గాయత్రియే: ఈ భూమిపైననే సర్వజీవులూ నివ

సించుచున్నవి. మరెక్కడకు పోవుటలేదు - ఈ పృథివి సర్వము గాయత్రియే, ఈ దేహము గాయత్రి. ఈ దేహములో నున్న యింద్రియములు పృథివికి సంబంధించినవే. మరెక్కడకు పోలేవు. - ఈ దేహములోనున్న హృదయము, ప్రాణము, ఇంద్రియములు అన్నియు గాయత్రియే. అవి మరి యెచ్చటకు పోలేవు - ఈ ప్రశస్తమైన గాయత్రి నాలుగు పాదములుగాను, ఆరు పాదములుగాను నున్నది. ఈ గాయత్రీ బ్రహ్మము ఈ క్రింది ఋక్కులో విపులముగా తెలుపబడియున్నది - గాయత్రీ బ్రహ్మ యింత గొప్ప మహిమకలది. పురుషుకు ఇంతకంటె మహిమ కలవాడు. ఈ సమస్త జగత్తు ఆ దేవదేవుని (పురుషుని)లో నాల్గవ వంతుగా నున్నది. మిగతా మూడు భాగములు ఆ దేవదేవుని లోకములో అమృతమయముగా నున్నది. (గాయత్రీ చందస్సులో 24 అక్షరములు. పాదమునకు 6 అక్షరముల వంతున 4 పాదములు. గాయత్రి అన్ని మంత్రములకంటె ఉత్తమమైనదని భావము. గాయత్రి ద్వారా బ్రహ్మోపాసనమును చెప్పుచున్నారు.)

మం. శ్లో॥ యద్వై తద్బ్రహ్మేతీదం వావ తద్యోఽయం బహిర్ధా పురుషా దాకాశో యోవై సబహిర్ధా పురుషాదాకాశః [7] అయం వావ స యోఽయ మన్తః పురుష ఆకాశో యోవై సోఽన్తః పురుష ఆకాశః [8] అయం వావ స యోయ మన్తర్హృదయ ఆకాశ స్తదేత త్పూర్ణ మప్రవర్తి పూర్ణా మప్రవర్తినీం శ్రియం లభతే య ఏవం వేద॥ [9]

తా:- ఆ పరబ్రహ్మమే. యీ శరీరము చుట్టూ వ్యాపించియున్న ఆకాశముగా నున్నది. బ్రహ్మరూపములో నున్న ఆకాశము శరీరము లోపలగూడ వ్యాపించియున్నది. శరీరము లోపల వ్యాపించియున్న బ్రహ్మాకాశమే, హృదయములో గూడ నివసించుచున్నది. ఈ బ్రహ్మము అంతటా నిండియున్నది: ఏ మార్పులేకయున్నది. ఈ రీతిగా పరబ్రహ్మము నెవరు తెలిసికొనుచున్నారో, వారు అంతటా నిండియున్న ,మార్పులేనియట్టి,పరమభాగ్యమునుపొందుచున్నారు.

తృతీయః ప్రపాఠకః - త్రయోదశః ఖండః

మం. శ్లో॥ తస్య హ వా ఏతస్య హృదయస్య పఞ్చ దేవసుషయః స యోఽస్య ప్రాఙ్సుషిః సప్రాణస్త చ్చక్షు స్సఆదిత్య స్త దేతత్తేజోఽన్నా ద్యమిత్యుపాసీత తేజస్వ్యన్నాదో భవతి య ఏవం వేద। [1] అథయోఽస్య దక్షిణ స్సుషిః స వ్యాన స్తచ్ఛ్రోత్రం స చన్ద్రమా స్తదేత చ్ఛ్రీశ్చ యశ శ్చే త్యుపాసీత శ్రీమా న్యశస్వీ భవతి య ఏవం వేద॥ [2]

తా:- ఇప్పుడు చెప్పిన ఆ హృదయమునకు, దేవతలతో రక్షింపబడిన అయిదు ద్వారములున్నవి. ఆ ద్వారములలో తూర్పు ద్వారములో నివసించువాడు ప్రాణము. అతడే నేత్రము, అతడే సూర్యుడు. ఈ ప్రాణ బ్రహ్మమును ప్రకాశముగా ధ్యానించవలెను. ఆహారదాతగా ధ్యానించవలెను. ఎవరు ఈ విధముగా తెలిసికొని ధ్యానము చేయుచున్నారో. అతడు తేజోవంతుడగును. మరియు అన్నము తృప్తిగా తినగలవాడగును. — హృదయముయొక్క దక్షిణ ద్వారములో నివసించువాడు వ్యానము, అతడే చెవి, మరియు చంద్రుడు. ఈ వ్యానబ్రహ్మమును ఐశ్వర్యముగా కీర్తి ప్రదాతగా ధ్యానించవలెను. ఈ విధముగా ధ్యానించినవాడు సంపదకలవాడగును. కీర్తికలవాడగును.

మం. శ్లో॥ అథ యోఽస్య ప్రత్యఙ్సుషిః సోఽపానః సా వాక్సోఽగ్ని స్తదేత ద్బ్రహ్మ వర్చస
మన్నాద్య మిత్యుపాసీత బ్రహ్మవర్చ స్యన్నాదో భవతి య ఏవం వేద [3]
అథ యోఽస్యోద ఙ్సుషిః ససమాన స్తన్మనః సపర్జన్య స్తదేత త్కీర్తిశ్చ వ్యుష్టి శ్చేత్యు
పాసీత కీర్తిమా న్వ్యుష్టిమా న్భవతి య ఏవం వేద [4] అథ యోఽస్యోర్ధ్వస్సుషిః
స ఉదానః స వాయు స్స ఆకాశ స్తదేతదోజశ్చ మహశ్చేత్యుపాసీత ఓజస్వీ మహస్వా
న్భవతి య ఏవం వేద [5] తేవా ఏతే పఞ్చ బ్రహ్మపురుషాః స్వర్గస్య లోకస్య
ద్వారపాః స య ఏతా నేవం పఞ్చ బ్రహ్మపురుషా న్స్వర్గస్య లోకస్య ద్వారపా[1] న్వే
దాస్యకులే వీరో జాయతే ప్రతిపద్యతే స్వర్గం లోకం య ఏతా నేవం పఞ్చ బ్రహ్మపురు
షాన్ స్వర్గస్య లోకస్య ద్వారపా న్వేద॥ [6]

తా:- హృదయముయొక్క పశ్చిమ ద్వారములో నివసించువాడు అపానము, ఈతడే వాక్కు ఈతడే అగ్ని. ఈ అపాన బ్రహ్మమును వర్చస్సుగాను, అన్నదాతగాను ధ్యానించవలెను. ఎవడు ఈ విధముగా ధ్యానించునో, అతడు బ్రహ్మ వర్చస్సు కలవాడగును. అన్నమును సంతృప్తిగా భుజించగలవాడగును. —హృదయముయొక్క ఉత్తర ద్వారములో నివసించువాడు సమానము. ఈతడే మనస్సు మరియు పర్జన్యుడు. సమాన బ్రహ్మమును కీర్తిగాను, అనుగ్రహముగాను ధ్యానించవలెను. ఎవడు ఈ విధముగా ధ్యానించునో, అతడు కీర్తికలవాడగును, అనుగ్రహము కలవాడగును. హృదయముయొక్క ఊర్ధ్వ ద్వారములో నివసించువాడు ఉదానము. ఈతడే వాయువు మరియు ఆకాశము. ఈ యుదాన బ్రహ్మమును బలముగాను, వినయమునుగాను ఉపాసించవలెను. ఈ విధముగా ధ్యానించువాడు బలవంతుడగును, వినయవంతుడగును. - ఈ అయిదుగుడు బ్రహ్మపురుషులు, స్వర్గలోక ద్వారపాలకులు. ఎవడు ఈ బ్రహ్మ పురుషులను భక్తితో ప్రార్థించునో, వాని వంశములో వీర్యవంతుడు జన్మించును. ఎవడు ఈ బ్రహ్మపురుషులను ధ్యానించుచున్నాడో ఆతడు స్వర్గలోకము చేరును.

మం. శ్లో॥ అథ య దతః పరో దివో జ్యోతి ర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠే ష్వనుత్తమే
షూత్తమేషు లోకే ష్విదం వావతద్యదిద మస్మి న్నన్తః పురుషే జ్యోతిః [7] తస్యైషా
దృష్టిర్య త్రైత దస్మిన్ఛరీరే సంస్పర్శే నోష్ణిమానం విజానాతి తస్యైషా శ్రుతిర్యత్రైత
త్కర్ణావపి గృహ్య నినద మివ నదథు రివాగ్నే రివ జ్వలత ఉపశృణోతి త దేత
ద్దృష్టం చ శ్రుతం చే త్యుపాసీత చక్షుష్యః శ్రుతో భవతి య ఏవం వేద య
ఏవం వేద॥ [8]

1. న్వే

తా:- ఏ బ్రహ్మముయొక్క జ్యోతి, స్వర్గమునకు పైనను; అన్నిందికంటె పైనను; విశ్వమునకు పైనను ఉత్తమ లోకములోను, అనుత్తమ లోకములలోను అంతటను ప్రకాశించుచున్నదో, ఆ జ్యోతియే మానవ శరీరములోపల గూడ ప్రకాశించుచున్నది; ఈ శరీరమును మరొకరు స్పృశించినప్పుడు ఆ ప్రకాశము గుర్తింపబడుచున్నది. ఈ ప్రకాశము చెవులు మూసికొనినప్పుడుగూడ లోపల సునాదము ద్వారా వినబడుచున్నది; లేదా అగ్ని జ్వాల శబ్దమువలె వినబడును. మానవుడు లోపల చూచిన విధముగా, విన్న విధముగా ధ్యానముచేయ వలెను. ఎవరు ఈ విధముగా ధ్యానము చేయుచున్నారో, వారు సౌందర్యముగా ప్రకాశవంతముగా నుందురు.

తృతీయః ప్రపాఠకః — చతుర్దశః ఖండః

మం. శ్లో॥ సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీత అథ ఖలు క్రతుమయః పురుషోయథా క్రతు రస్మింల్లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి స క్రతుం కుర్వీత [1] మనోమయః ప్రాణశరీరో భారూప స్సత్యసఙ్కల్ప ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామ స్సర్వగన్ధ స్సర్వరస స్సర్వ మిద మభ్యాత్తోఽవాక్యనాదరః [2]

తా:- నామరూపాత్మకమగు నీ జగత్తు అంతయు పరబ్రహ్మయే అయియున్నది. సృష్టి స్థితిలయములు బ్రహ్మమునందే కలుగుచున్నవి. కావున శాన్తముతో బ్రహ్మమునుపాసించవలెను. పరమాత్మ యజ్ఞమయుడు. ఈ లోకములో మానవుడు ఎట్టి పుణ్యకర్మలు చేయునో, అందుకు తగిన పుణ్యలోకములను మరణానంతరము పొందుచున్నాడు. ఆ బ్రహ్మము మనోమయుడు: ప్రాణ శరీరుడు; మహాకాంతి కలవాడు; సత్యసంకల్పుడు;ఆకాశమే ఆత్మగా కలవాడు. సర్వకర్మలు, సర్వకామములు శబ్ద, స్పర్శ, రూప, రసగంధములు బ్రహ్మమే. సర్వవ్యాపకుడు; వాగాది ఇంద్రియములు లేకయుండియు సర్వేంద్రియ కార్యములు చేయగలవాడు.

మం. శ్లో॥ ఏష మ ఆత్మాఽన్తర్హృదయేఽణీయాన్ వ్రీహేర్వా యవాద్వా సర్షపాద్వా శ్యామాకాద్వా శ్యామాక తణ్డులా ద్వైష మ ఆత్మాఽన్తర్హృదయే జ్యాయాన్ పృథివ్యా జ్యాయానన్తరిక్షా జ్జ్యాయాన్దివో జ్యాయానేభ్యో లోకేభ్యః [3] సర్వకర్మా సర్వకామ స్సర్వగన్ధ స్సర్వరస స్సర్వమిద మభ్యాత్తోఽవాక్య నాదర ఏష మ ఆత్మాన్తర్హృదయ ఏత ద్బ్రహ్మైత మితః ప్రేత్యాభిసమ్భవితాఽస్మీతి యస్య స్యాదద్ధాన విచికిత్సాస్తీతి హ స్మాహ శాండిల్యః శాండిల్యః [4]

తా:- అంతర హృదయములో నివసించు నీ యాత్మ వ్రీహి శూకములకంటె వడ్లగింజమొనకంటె ఆవాలు గింజలోనున్న విత్తనముకంటె అత్యంత సూక్ష్మముగానున్నది. నా హృదయకమలములో నివసించు నీయాత్మ

భూలోకముకంటె పెద్దది; ఆకాశముకంటె పెద్దది; దేవలోకముకంటె పెద్దది. అన్ని లోకములకంటె పెద్దది. నా హృదయ కమలములో నివసించు బ్రహ్మమే సృష్టికర్త; సర్వకామములు, సర్వగంధములు, సర్వరసములు స్వరూపముగా కలవాడు. అతడే పరబ్రహ్మము. ఈ సత్యమైన శ్రద్ధను ఎవరు కలిగియుందురో, వారికే నిశ్చయమైన సందేహములు లేవు. శాండిల్యమహాముని యీ విధముగా ప్రకటించెను.

తృతీయః ప్రపాఠకః — పఞ్చదశః ఖండః

మం. శ్లో॥ అన్తరిక్షోదరః కోశో భూమిబుధ్నో న జీర్యతి దిశో హ్యస్య స్రక్తయో ద్యౌరస్యోత్తరం బిలం స ఏష కోశో వసుధా నస్తస్మిన్ విశ్వ మిదం శ్రితమ్ [1] తస్య ప్రాచీ దిగ్జుహూ ర్నామ సహమానా నామ దక్షిణా రాజ్ఞీ నామ ప్రతీచీ సుభూతా నామోదీచీ తాసాం వాయు ర్వత్సః సయ ఏత మేవం వాయుం దిశాం వత్సం వేద న పుత్రరోదం రోదితి సోఽహ మేతమేవం వాయుం దిశాం వత్సంవేద మా పుత్ర రోదం రుదమ్ [2] అరిష్టం కోశం ప్రపద్యేఽమునాఽమునాఽమునా ప్రాణం ప్రపద్యేఽమునాఽమునాఽమునా భూః ప్రపద్యేఽమునాఽమునాఽమునా భువః ప్రపద్యేఽమునాఽమునాఽమునా సువః ప్రపద్యేఽమునాఽమునాఽమునా [3]

తా:- ఆకాశము ఉదరముగా, భూమి పీఠముగానున్న యీ విశ్వము ఎన్నడు నశించదు. ఈ విశ్వమునకు దిక్కులు మూలలు, స్వర్గము పై భాగము ఈ రీతిగా తెలియబడిన విశ్వము సర్వసంపదలకు ఆధారము, అన్ని భూతములు విశ్వములో విశ్రమించుచున్నవి — ఈ విశ్వముయొక్క తూర్పుదిక్కు పేరు జుహూ, దక్షిణదిక్కు పేరు సహమాన. పడమటదిక్కు పేరు రాజ్ఞీ, ఉత్తరదిక్కు పేరు సుభూత, వాయువు వత్సము. దిక్కులయొక్క (దూడ) వత్సమగు వాయువును అమరముగా నెవరు తెలిసికొనుచున్నారో, వారు పుత్రుని క్షేమముకొరకై దిగులుపడరు. నా పుత్రునియొక్క అయుర్దాయము కోరినవాడనై, దిక్కులయొక్క వత్సమైన వాయుదేవుని ఆరాధించుచున్నాను. నా పుత్రునియొక్క క్షేమముకొరకై నేను దుఃఖించనక్కరలేదు..నాకు అవసరమైన అన్ని వాంఛల నిమిత్తము అమరముగానున్న యీ విశ్వమును శరణుచెందెదను. నా అన్ని కోరికలకొరకై ప్రాణదేవతను శరణుచెందెదను. నా అభీప్సితముల నిమిత్తము భూలోకమును శరణుచెందెదను. నా అవసరముల కొరకు భువర్లోకమును శరణుచెందెదను. నా వాంఛల కొరకు స్వర్గలోకమును శరణుచెందెదను. (18 వ ఖండములో వీరపుత్రుని జన్మను గురించి చెప్పబడినది. తండ్రికి పుణ్యలోక ప్రాప్తికలిగించుటకు వీరుడగు పుత్రుడు సమర్థుడు కాదని, జ్ఞానవంతుడగు పుత్రునివలన పుణ్యలోకములు లభించు అవకాశమున్నదని శ్రుతులు చెప్పుచున్నవి. ఈ ఖండములో తండ్రికి పుణ్యలోకములు ప్రాప్తించుటకు, తాను దీర్ఘ జీవి అగుటకు ఉపాసనలను విపులముగా చెప్పుచున్నారు.)

మం. శ్లో॥ స య దవోచం ప్రాణం ప్రపద్య ఇతిప్రాణో వా ఇదం సర్వం భూతం య దిదం కిఞ్చ త మేవ తత్ప్రాపత్సి [4] అథ య దవోచం భూః ప్రపద్య ఇతి పృథివీం ప్రపద్యేఽ న్తరిక్షం ప్రపద్యేదివం ప్రపద్యే ఇత్యేవ తదవోచమ్[5]అథ య దవోచంభువః ప్రపద్య ఇత్యగ్నిం ప్రపద్యే వాయుం ప్రపద్య ఆదిత్యం ప్రపద్య ఇత్యేవతదవోచమ్[6] అథ య దవోచం సువః ప్రపద్య ఇతి ఋగ్వేదం ప్రపద్యే యజుర్వేదం ప్రపద్యే సామ వేదం ప్రపద్య ఇత్యేవ తదవోచం తదవోచమ్ [7]

తా:- సృష్టిలో కనిపించు అన్ని ప్రాణులును ప్రాణమే, అందువలననే ప్రాణమునే శరణుచెందితిని అని చెప్పితిని. ప్రాణమును మాత్రమే శరణుచెందుచున్నాను - భూలోకమును శరణుచెందితిని అని చెప్పియుంటిని. భూలోకమును, ఆకాశమును, స్వర్గమును శరణుచెందితిని. అని మాత్రమే చెప్పితిని. - భువర్లోకమునుగూడ శరణు చెందితిని అని చెప్పియుంటిని.అగ్నిని, వాయువును, సూర్యుని, మాత్రమే శరణుచెందితిని అనిచెప్పితిని - స్వర్గమును గూడ శరణుచెందియుంటిని అని చెప్పితిని. ఋగ్వేదమును, యజుర్వేదమును, సామవేదమును మాత్రము శరణుచెందితిని అని మాత్రము చెప్పియుంటిని.

తృతీయః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ పురుషో వావ య జ్ఞస్తస్య యాని చతుర్వింశతి వర్షాణి త త్ప్రాత స్సవనం చతుర్వింశత్యక్షరా గాయత్రీ గాయత్రం ప్రాతస్సవనం తదస్య వసవోఽన్వాయత్తాః ప్రాణా వావ వసవ ఏతే హీదం సర్వం వాసయన్తి [1] తం చేదేతస్మి న్వయసి కించి దుపతపే త్స బ్రూయా త్ప్రాణా వసవ ఇదంమే ప్రాత స్సవనం మాధ్యన్దినం సవన మనుస న్తనుతేతి మాహం ప్రాణానాం వసూనాం మధ్యే యజ్ఞో విలో ప్సీయేత్యుద్ధైవ తత ఏత్యగదో హ భవతి [2]

తా:- పురుషుడే యజ్ఞముగా నున్నాడు. తాను గడిపియున్న 24 సంవత్సరములు ప్రాతఃకాలయజ్ఞము. అందువలననే గాయత్రీ మంత్రమునకు 24 అక్షరములున్నవి. ఉదయ సవనము గాయత్రీమంత్రమునకు సంబంధించి నది- ఈ మంత్రముతో వసువులకు సంబంధమున్నది. అంతటా వ్యాపించి యుండును గాన ప్రాణములే వసువులు - ఉదయ సమయములోనేదైన వ్యాధివలన బాధకలిగినచో ఈ రీతిగా ప్రార్థింపవలెను. "వసురూపములోనున్న ప్రాణ దేవతలారా ! ఈ ఉదయ సవనమును, మధ్యాహ్న యజ్ఞముతో కలిసి నాతో చేయించుడి! నేనే యజ్ఞమును, మీమధ్యలో నేను నశించగూడదు" అని. అతడు తప్పక ఆ వ్యాధినుండి కోలుకొని ఆరోగ్యవంతుడగును.

మం. శ్లో॥ అథ యాని చతుశ్చత్వారింశద్వర్షాణి తన్మాధ్యన్దినం సవనం చతుశ్చత్వారింశ దక్షరా త్రిష్టుప్ త్రైష్టుభం మాధ్యన్దినం సవనం తదస్య రుద్రా అన్వాయత్తాః ప్రాణావావ

రుద్రా ఏతే హీదగ్ం సర్వగ్ం రోదయన్తి [3] తం చేదేతస్మిన్వయసి కిఞ్చిదుపత పేత్ స బ్రూయాత్ప్రాణా రుద్రా ఇదం మే మాధ్యన్దినగ్ం సవనం తృతీయసవన మనుసన్తనుతేతి మాఽహం ప్రాణానాం రుద్రాణాం మధ్యే యజ్ఞో విలోప్సీ యేత్యుద్ధైవ తత ఏత్యగదో హ భవతి [4] అథ యా న్యష్టాచత్వారింశ ద్వర్షాణి తత్తృతీయసవన మష్టాచత్వారింశదక్షరా జగతీ జాగతం తృతీయసవనం త దస్యా దిత్యా అన్వాయత్తాః ప్రాణా వావాదిత్యా ఏతే హీదం సర్వ మాదదతే [5]

తా:- అతనికి, ఆ తరువాత 44 సంవత్సరములు మాధ్యందిన సవనము, అందుననే త్రిష్టుప్ ఛందస్సు 44 అక్షరములతో కూర్చబడినది. మాధ్యందిన సవనము త్రిష్టుప్ ఛందస్సునకు సంబంధించియున్నది. త్రిష్టుప్ ఛందస్సులు రుద్రులకు సంబంధించినవి. ఈ విశ్వమునకు రోదనము కలిగించగలవి గావున ప్రాణములే రుద్రులు - ఈ జీవితములో వ్యాధులు, బాధలు సంభవించినప్పుడు ఈవిధముగా ప్రార్థించవలెను. "ప్రాణ దేవతలారా! రుద్రులారా! ఈ మధ్యాహ్న యజ్ఞమును మూడవ యజ్ఞముగా స్వీకరించండి! యజ్ఞముగానున్న నేను ప్రాణ దేవతలైన రుద్రుల మధ్యలో నశించకయుందునుగాక !" అతడు తప్పక ఆ బాధనుండి విముక్తినిపొంది ఆరోగ్యవంతు డగును - ఆతనికి ఆ తరువాత 48 సంవత్సరములు 3 వ యజ్ఞము జగతీ ఛందస్సునకు 48 అక్షరములు. ఈ మూడవ యజ్ఞము జగతీ ఛందస్సునకు సంబంధించియున్నది. ఈ జగతీ ఛందస్సు ఆదిత్యులకు సంబంధించినది. సర్వమును గ్రహించుచుందురు గావున ప్రాణదేవతలే ఆదిత్యులు,

మం. శ్లో॥ తం చే దేతస్మి న్వయసి కిఞ్చి దుపతపే త్స బ్రూయాత్ ప్రాణా ఆదిత్యా ఇదం మే తృతీయసవన మాయు రనుసన్తనుతేతి మాఽహం ప్రాణానా మాదిత్యానాం మధ్యే యజ్ఞో విలోప్సీయే త్యుద్ధైవ తత ఏ త్యగదో హైవ భవతి [6] ఏత ద్ధస్మవై తద్వి ద్వా నాహ మహిదాస ఐతరేయః స కిం మ ఏత దుపతపసి యోఽహ మనేన న ప్రేష్యా మీతి స హ షోడశం వర్షశత మజీవ త్ప్ర హ షోడశం వర్షశతం జీవతి య ఏవం వేద య ఏవం వేద [7]

తా:- ఈ 48 సంవత్సరములలో ఏవైన బాధలు వచ్చినపుడు ఈ రీతిగా ప్రార్థించవలెను. "ఓ ప్రాణము లారా ! ఆదిత్యులారా ! ఈ 3 వ యజ్ఞము పూర్తిగా జీవితమువరకు నుంచండి ! యజ్ఞముగానున్న నేను, ప్రాణరూప ఆదిత్యుల మధ్యలో నశించకయుందునుగాక!" ఆతడు బాధలనుండి విముక్తుడై ఆరోగ్యవంతుడగును - ఈ యజ్ఞ సిద్ధాన్తమును పూర్తిగా గ్రహించి ఐతరేయ మహిదాసముని యీ రీతిగా చెప్పెను, "మరణించకుండ ఇన్నాళ్ళు జీవించి నందుకు నన్నెందుకు ప్రశ్నించెదరు? అని. ఆ ఋషి 116 సంవత్సరములు జీవించియుండెను. ఈ సిద్ధాన్తమును ఎవరు తెలిసికొనుచున్నారో, వారు గూడ 116 సంత్సరములు మంచి శక్తితో జీవించగలరు.

తృతీయః ప్రపాఠకః — సప్తదశః ఖండః

మం. శ్లో॥ స య దశిశిషతి య త్పిపాసతి య న్న రమతే తా అస్య దీక్షాః [1] అథ య దశ్నాతి య త్పిబతి య ద్రమతే త దుపసదై 1 రేతి [2] అథ య ద్ధసతి య జ్జక్షతి య న్మైథునం చరతి స్తుత 2 శస్త్రైరేవ తదేతి [3] అథ యత్తపో దాన మార్జవమహింసా సత్యవచన మితి తా అస్యదక్షిణాః [4] తస్మాదాహుః సోష్యత్య సోష్టేతి పున రుత్పాదన మే వాస్య తన్మరణ మే 3 వావభృథః [5] తద్ధైత ద్ఘోర ఆఙ్గిరసః కృష్ణాయ దేవకీపుత్రా యోక్త్వోవాచా పిపాస ఏవ స బభూవ సోఽన్తవేళాయా మేత త్త్రయం ప్రతి పద్యేతాక్షితమస్యచ్యుతమసి ప్రాణసం శిత మసీతి తత్రైతే ద్వేఋచౌ భవతః [6] ఆదిత్ప్రత్నస్య రేతసః ఉద్వయం తమస స్పరి జ్యోతిః పశ్యన్త ఉత్తరం స్వః పశ్యన్త ఉత్తరం దేవం దేవ త్రా సూర్యమగన్మ జ్యోతిరుత్తమ మితి జ్యోతిరుత్తమ మితి [7]
(జ్యోతిః పశ్యన్తి వాసరమ్ । పరోయదిధ్యతే దివి.)

తా:- అతడు ఆకలి ననుభవించును. దప్పిక కలిగియుండును. రమించుటకు వీలుండదు. ఇవన్నియు యజ్ఞదీక్షలు - అతడు భుజించును. నీరు త్రాగును, రమించును. ఇవన్నియు ఉపసదములు - అతడు నవ్వును. భుజించుచు, మైధునము చేయును, అవన్నియు స్తోత్రములు, శస్త్రములు- అతని తపస్సులు. దానములు. ఆర్జవములు. అహింసావ్రతములు సత్యవచనములు, ఇవన్నియు యజ్ఞదక్షిణలు- అందువలన ప్రజలు ఇట్లు పలుకుదురు. "ఫలించును ఫలించినవి" అని. ఇదంతయు యజ్ఞముయొక్క సత్ఫలితము, వానికి మరణమే అవభృధస్నానము- ఘోర ఆంగిరస ముని ఈ యజ్ఞ విధానమును దేవకీ పుత్రుడగు శ్రీకృష్ణునకు బోధించెను. మరియు ఈ విధముగా ప్రార్థించెను."నీవు చ్యుతిలేనివాడవు. నీవు మార్పులేనివాడవు. నీవు ప్రాణముయొక్క సూక్ష్మాత్మవు," ఆ ప్రార్థన విని అతడు దప్పికలేని వాడయ్యెను. ఈ రెండు ఋక్కులు ఈ యజ్ఞమునకు సంబంధించినవి-జితేంద్రియులై బ్రహ్మచర్యమును శీలించిన బ్రహ్మ జ్ఞానులు, పురాతనుడును, విశ్వబీజమును, మహా ప్రకాశమును అగు పరబ్రహ్మమును సర్వత్రా దర్శించెదరు. ఈజ్ఞాన మువార్జించి మేముగూడ. అజ్ఞానాంధకారమును పోగొట్టునట్టి ఆ మహాప్రకాశమును చేరుకొనెదము. ఆ మహా ప్రకాశమును హృదయములోనే దర్శించి ప్రాణములో ప్రకాశించునదియు, సర్వదేవతలలో ప్రకాశించునదియు అజ్ఞానాంధకారమును పోగొట్టునదియునగు ఆ మహా ప్రకాశమును చేరుకొనెదము.

1. వేతి 2. శస్త్రైరేవ 3. స్యావభృథః

తృతీయః ప్రపాఠకః — అష్టాదశః ఖండః

మం. శ్లో॥ మనో బ్రహ్మే త్యుపాసీతే త్యధ్యాత్మ మ థాధిదైవతమా కాశో బ్రహ్మే త్యుభయ మాదిష్టం భవత్యధ్యాత్మం చాధిదైవతంచ [1] త దేత చ్చతుష్పాద్బ్రహ్మ వాక్పాదః ప్రాణః పాద శ్చక్షుః పాద శ్శ్రోత్రం పాద ఇ త్యధ్యాత్మ మథాధిదైవత మగ్నిః పాదో వాయుః పాద ఆదిత్యః పాదో దిశః పాద ఇత్యుభయమేవాదిష్టం భవత్యధ్యాత్మం చైవాధిదైవతం చ [2] వాగేవ బ్రహ్మణ శ్చతుర్థః పాదః సోఽగ్నినా జ్యోతిషా భాతి చ తపతి చ భాతిచ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేద [3]

తా:- మనస్సే బ్రహ్మము, అందువలన దేహములోనున్న మనస్సునే ధ్యానించవలెను. ఆ పిమ్మట దేవతలను గురించిన ధ్యానము, దేవతలు సంతోషపడు రీతిగా, దేవతలను దేహమునుగూడ ధ్యానము చేయవలెను. — ఈ బ్రహ్మమునకు నాలుగు పాదములు కలవు. వాగింద్రియ మొకపాదము, ప్రాణము ఒక పాదము, నేత్రము ఒకపాదము, మరియు శ్రోత్రమొక పాదము. ఇవి దేహమునకు సంబంధించినవి. దేవతలకు సంబంధించినవి_అగ్ని ఒక పాదము. వాయువు ఒక పాదము, ఆదిత్యుడు ఒక పాదము మరియు దిక్కులు ఒక పాదము. ఈవిధముగా దేహమునకు సంబంధించిన ధ్యానము. దేవతలకు సంబంధించిన ధ్యానము రెండు ధ్యానములు జరుగుచున్నవి - వాగింద్రియము బ్రహ్మ యొక్క నాలుగు పాదములలో ఒక పాదముగానున్నది. అగ్ని తన ప్రకాశముతో వెలుగును. వేడిని ఇచ్చుచున్నది ఎవరు ఈ విధముగా తెలిసికొనుచున్నారో, వారు బ్రహ్మవర్చస్సుతో కీర్తితో జీవించుచున్నారు.

మం. శ్లో॥ ప్రాణ ఏవ బ్రహ్మణ శ్చతుర్థః పాదః స వాయునా జ్యోతిషా భాతిచ తపతి చ భాతిచ తపతిచ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన యఏవం వేద [4] చక్షురేవ బ్రహ్మణశ్చతుర్థః పాదః స ఆదిత్యేన జ్యోతిషా భాతిచ తపతి చ భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేద [5] శ్రోత్రమేవ బ్రహ్మణ శ్చతుర్థః పాదః స దిగ్భిర్జ్యోతిషా భాతి చ తపతి చ భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏం వేద య ఏవం వేద [6]

తా:- బ్రహ్మయొక్క నాలుగు పాదములలో ప్రాణము ఒక పాదముగా నున్నది. ఆ ప్రాణము, వాయువు యొక్క చైతన్యముతో కాంతిని వేడిని కలిగియున్నది. ఎవరు ఈ వివరములను తెలిసికొనుచున్నారో, వారు కీర్తితోను యశస్సుతోను, బ్రహ్మవర్చస్సుతోను జీవించెదరు - బ్రహ్మయొక్క నాలుగు పాదములలో నేత్రమొక పాదము సూర్యునియొక్క తేజస్సుతో నేత్రము ప్రకాశమును, చైతన్యమును, కలిగియున్నది. ఎవరు ఈ విధముగా తెలిసికొను.

చున్నారో, వారు కీర్తితో యశస్సుతో బ్రహ్మవర్చస్సుతో జీవించుచున్నారు - బ్రహ్మయొక్క నాలుగు పాదములలో శ్రోత్రమొక పాదము,దిక్కులయొక్క చైతన్యముతో శ్రోత్రము ప్రకాశముకలిగి పని చేయుచున్నది. ఎవరు ఈరీతిగా తెలిసికొనుచున్నారో, వారు కీర్తితో యశస్సుతో బ్రహ్మవర్చస్సుతో జీవించుచున్నారు.

తృతీయః ప్రపాఠకః — ఏకోనవింశః ఖండః

మం. శ్లో॥ ఆదిత్యో బ్రహ్మేత్యాదేశ స్తస్యోపవ్యాఖ్యాన మసదేవేదమగ్ర ఆసీత్, తత్సదాసీ త్తత్సమభవ త్తదాణ్డం నిరవ ర్తత తత్సంవత్సరస్య మాత్రా మశయత తన్నిరభిద్యతతే ఆణ్డకపాలే రజతం చ సువర్ణం చా భవతామ్ [1] త ద్యద్రజతం సేయం పృథివీ యత్సువర్ణం సాద్యౌర్యజ్జరాయుతే పర్వతా యదుల్బం స మేఘో నీహారోయా [1]ధమనయ స్తానద్యోయద్వాస్తేయ ముదకం స సముద్రః [2] అథ య త్తదజాయత సోఽసావా దిత్య స్తంజాయమానం ఘోషా ఉలూలవోఽనూ దతిష్ఠన్ సర్వాణి చ భూతాని సర్వే చ కామా స్తస్మా త్తస్యోదయం ప్రతి ప్రత్యాయనం ప్రతి ఘోషా ఉలూలవోఽ నూత్తిష్ఠన్తి సర్వాణిచ భూతాని సర్వేచ కామాః [3] సయ ఏత మేవం విద్వానాదిత్యం బ్రహ్మేత్యు పాస్తేఽభ్యాశో హ యదేనం సాధవో ఘోషా ఆ చ గచ్ఛేయు రుప చ నిమ్రేడేరన్ని మ్రేడేరన్. [4]

తా:- సూర్యుడే బ్రహ్మము. ఇదియే ఆ దేశము. మిగతా వివరములన్నియు వ్యాఖ్యానములు మాత్రమే ఈ సృష్టికిముందు ఈ భూమి అంతయు అవ్యక్తముగానున్నది. ఆ పిమ్మట వ్యక్తమై వెలసినది. ఈభూమి పెరిగినది. అండాకారముగా నయినది, అండముగనే ఒక సంవత్సరముండినది, పిమ్మట అండము పగిలినది. అండములోనున్న రెండు ఒరలు (భాగములు) ఒకటి వెండితోను మరియొకటి బంగారముతోను కనిపించినవి - రజితముగానున్న భాగమే యీ భూమి. స్వర్ణముగానున్న భాగమే స్వర్గము. బాహ్యముగానున్న భాగముచే పర్వతములు, మధ్యభాగములోవ్యాపించి యుండునవే మేఘములు. ఆ యండములో నరములుగానున్న భాగములన్నియు నదులు. అడుగు భాగములన్నియు సముద్రములు - సూర్యభగవానుడు ఆ యండముసుండియే జన్మించెను. సూర్యుడు జన్మించిన పిమ్మట, శబ్ద ఘోషలు పెద్దవిగా వినిపించినవి. సర్వజీవులు సర్వ విషయములుగూడ పుట్టినవి. అందువలననే సూర్యుని ఉదయకాలములోను, అస్తమయకాలములోను, సర్వ విధములైన పెద్ద శబ్దములు వినిపించుచున్నవి. సర్వజీవులు విషయములు ప్రకాశించు చున్నవి. - ఎవరు ఈ విధముగా తెలిసికొని సూర్యుని పరబ్రహ్మముగా ధ్యానించుచున్నారో, వారికి సు శబ్దములు (వేదఘోషలు) ఆనందమును కలిగించును, సర్వదా ఆనందమును కలిగించును.

---

1. ధనసనయ స్తాన

చతుర్థః ప్రపాఠకః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓమ్. జానశ్రుతిర్హ పౌత్రాయణః శ్రద్ధాదేయో బహుదాయీ బహుపాక్య ఆస
స హ సర్వత ఆవసథాన్మాపయాఞ్చక్రే సర్వత ఏవ [1] మేఽన్న మత్స్యన్తీతి [1]
అథ హ హంసా నిశాయా మతి పేతు స్తద్దైవం హంసో హంస మభ్యువాద హో
హోఽయి భల్లాక్ష భల్లాక్ష జానశ్రుతేః పౌత్రాయణస్య సమందివా జ్యోతి రాతతం తన్మా
ప్రసాంక్షీ స్తత్త్వా మా ప్రధాక్షీ రితి [2] త ము హ పరః ప్రత్యువాచ [2] కమ్వర ఏన మేత
త్సన్తం సయుగ్వాన మివ రైక్వం మాత్థేతి యోను కథం సయుగ్వా రైక్వ ఇతి [3]

తా:- జానశ్రుతి పౌత్రాయణుడు, మిసుమడు గొప్ప శ్రద్ధచే దాన మొనర్చు అన్నదాతయై యుండెను. తాను దానము చేసిన అన్నమునే జనులు సర్వత్ర భుజింతురుగాక ! యను సద్భావనచే, ఆతడెప్పుడు ధర్మశాలలను అన్న సత్రములను గట్టించెను - ఒక రోజు రాత్రి రెండు హంసపక్షులు అతని ముంగిట ఎగిరిపోవుచుండెను. అప్పుడందులో ఒక పక్షి రెండవ పక్షిని గురించి ఇట్లనెను. ఓ భల్లాక్షుడా! లోపించిన దృష్టి గలవాడా ! ద్యులోక జ్యోతి వలె జానశ్రుతి పౌత్రాయణుని తేజస్సు వ్యాపించియున్నది. దానిని తాక వలదు. అది నిన్ను కాల్చగలదు. హెచ్చరిక ! - వెంటనే రెండవ హంస యిట్లు చెప్పెను. ఓ అజ్ఞానీ ! ఈతనిలో ఘనతయేమున్నది ? ఈ స్వల్పుని గురించి యెందుకు చెప్పెదవు. ఆ మహాత్ముడు బండి రైక్వుని కీర్తించునట్లు కీర్తించుచున్నావేమి ? అప్పుడా మొదటి హంస అయ్యా ! ఆ రైక్వుడెవరు ? ఎట్టి కీర్తిగలవాడు ? వివరముగా చెప్పుమని కోరెను.

మం. శ్లో॥ యథా కృతాయ విజితాయాధరేఽయాః సంయన్త్యేవ మేనం సర్వం తదభిసమైతి యత్కించ
ప్రజాః సాధు కుర్వన్తి యస్తద్వేద యత్స వేద స మయైత దుక్త ఇతి [4] [3] తదు
హ జానశ్రుతిః పౌత్రాయణ ఉపశుశ్రావ సహ సంజిహాన ఏవ క్షత్తార మువాచాఙ్గారే
హ సయుగ్వాన మివ రైక్వ మాత్థేతి యోను కథం సయుగ్వా రైక్వ ఇతి [5] యథా
కృతాయ విజితాయాధరేఽయాః సంయన్త్యేవ మేనం సర్వం తదభిసమైతి
యత్కించ ప్రజాః సాధు కుర్వన్తి యస్తద్వేద యత్స వేద స మయైత
దుక్త ఇతి [6] స హ క్షత్తాఽన్విష్య నావిద మితి ప్రత్యేయాయ తం హోవాచ
యత్రారే బ్రాహ్మణ స్యాన్వేషణా తదేన [4] మర్చ్ఛేతి [7] సోఽధస్తా

---

1. మేఽన్స్యన్తీతి 2. కమ్వర 3. యదుహ 4. మార్చ్ఛేతి

చ్ఛకటస్య పామానం కషమాణ ముపోపవివేశ తం హాభ్యువాద త్వం ను భగవ
స్సయుగ్వా రైక్వ ఇత్యహం హ్యరాశి ఇతి హ ప్రతిజజ్ఞే స హ క్షత్తాఽవిద మితి
ప్రత్యేయాయ [8]

తా:— జూదములో 'కృతాయమ'ను ఆటను గెలిచినవాడు. మిగతావారందరు గెలిచిన అన్ని ఆటలను గెలిచినట్లే అగును. జనులందరు చేయుచున్న అన్ని పుణ్యములు ఆరైక్వుని చేరుచున్నవి. రైక్వుని కుండిన ఆత్మజ్ఞాన మెవరికి కలదో, అతడు నిజమైన ఆత్మజ్ఞాని. ఈ రీతిగా మాట్లాడుకొనుచున్న హంసల సంభాషణమును జానశ్రుతి వినెను. - ఈ హంసల సంభాషణను జానశ్రుతి విని, నిజసారథిని పిలిపించి యిట్లు చెప్పెను. "ఓ సారథీ! రైక్వుని పిలుచుకొనిరమ్ము!" ఆ రైక్వు డెవరు? రాజా! అని సారథి ప్రశ్నించెను. - జూదమునందు కృత యను ఆయమును (పాచికను) గెలిచినవాడు మిగిలిన పాచికల నెల్ల గెలిచినట్లు, ఎల్ల ప్రజలు చేయు పుణ్యమెల్ల ఆ రైక్వునే చెందును. అతని కుండిన జ్ఞాన మెవరికి గలదో అతడే జ్ఞాని యనిపించుకొనును. అందఱికంటెను సుకృతాత్ముడును జ్ఞానవంతుడు నయి యున్నాడు. అతనిని దోడ్కొని రమ్మని చెప్పెను. - రాజాజ్ఞ మేరకా సేవకుడు రైక్వుని వెదకి చూడ ఎచ్చటను కనిపించనందున మఱలివచ్చి అయ్యా! నా కతడు దొరకలేదని తెలిపెను. అప్పుడు మరల రాజు బ్రాహ్మణుని లేక బ్రహ్మజ్ఞానులగు పెద్దలను ఎచ్చట వెదక వలయునో ఆ స్థానమునకు వెళ్ళి వెదకుము అని చెప్పెను. - బండిక్రింద మూగ గజ్జిని రుద్దుకొనుచు కూర్చుండి యుండిన రైక్వుని కడకు వెళ్ళి, సేవకుడు భగవన్! సయుగ్వ రైక్వు లనువారు తామేనా! యని అడిగెను. అందులకు అవును నేనే. ఎందుకని అతడడుగ, సారథి గ్రహించి వెంటనే రాజుకడకు వచ్చి విషయమును దెలిపెను. (ఆ రైక్వుని జాడ తెలిసికున్నా నను ఆనందము సారథి కలిగియుండెను.)

చతుర్థః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ తదు హ జానశ్రుతిః పౌత్రాయణః షట్శతాని గవాం నిష్కమశ్వతరీరథం తదాదాయ
ప్రతిచక్రమే తం హాభ్యువాద [1] రైక్వేమాని షట్శతాని గవామయం నిష్కోఽయ
మశ్వతరీరథోఽను మ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతా ముపాస్స ఇతి [2]
తముహ పరః ప్రత్యువాచాహ హారేత్వా శూద్ర తవైవ సహ గోభి రస్త్వితి తదు హ
పునరేవ జానశ్రుతిః పౌత్రాయణ స్సహస్రం గవాం నిష్క మశ్వతరీ రథం దుహితరం
తదా దాయ ప్రతిచక్రమే [3] తం హాభ్యువాద రైక్వేదం సహస్రం గవామయం
నిష్కోఽయ మశ్వతరీరథ ఇయం జాయాఽయం గ్రామోయస్మి న్నాస్సేఽన్వేవ మా
భగవ శ్శాధీతి [4] తస్యా హ ముఖ ముపోద్గృహ్ణన్ను వాచా జహారేమా శ్శూ
ద్రాఽనేనైవ ముఖేనాలాపయిష్యథా ఇతి తే హైతే రైక్వపర్ణా నామ మహావృషేషు
యత్రాస్మా ఉవాస స తస్మై హోవాచ [5]

తా:- జానశ్రుతి సారధి చెప్పిన ఆ మాటలను విని, 600 గోవులను, భూషణములను, రథమును దీసుకొని భాగ్యవంతుడై, రైక్వుని దగ్గరకు వెళ్ళి యిట్లు విన్నవించెను. - ఓ మహానుభావా! రైక్వా! ఈ 600 గోవులను, కంఠభూషణమును, రథమును స్వీకరించి, నీవు ఏ దేవతోపాసన చేయుచున్నావో, ఆ దివ్యజ్ఞానమును నాకు బోధించుము అని అడిగెను. - రైక్వుడు:- ఓరీ శూద్రా! ఈ గోవులు మున్నగు ఐశ్వర్యములు నీ వద్దనే యుంచుకొనుము. అప్పుడు జానశ్రుతి మరల వెయ్యి గోవులను, కంఠభూషణమును, రథాశ్వములను, తన పుత్రికను తీసికొని సమర్పించుటకు సిద్ధమై వెళ్ళెను. - ఓ రైక్వమహాత్మా! ఈ వెయ్యి గోవులు, కంఠాభరణము, రథము, నా భార్య, పుత్రిక, నీవు నివసించు నీ గ్రామము ఈ సర్వము సమర్పించుచున్నాను. నన్ను కరుణించి నాకు బ్రహ్మజ్ఞానము బోధించుము. అని కోరెను. - అప్పుడు రైక్వుడు జానశ్రుతియొక్క పుత్రిక నిర్మల ముఖమును చూచి, యిది విద్యాముఖమని గ్రహించి సంతోషించి జానశ్రుతికి బ్రహ్మవిద్యా దానము చేయుటకు అంగీకరించెను. ఆనాటినుండి మహావృషలదేశమునందలి ఆ గ్రామమునకు 'రైక్వపర్ణ' అను పేరు వచ్చెను; ఇక్కడనే రైక్వుడు నివసించుచుండెను. ఈ క్రింది రీతిగా రైక్వుడు బోధించెను.

చతుర్థః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం. శ్లో॥ వాయు ర్వావ సంవర్గో యదా వా అగ్ని రుద్వాయతి వాయుమే వాప్యేతి యదా సూర్యోఽస్తమేతి వాయు మేవాప్యేతి యదా చంద్రోఽస్తమేతి వాయు మేవాప్యేతి [1]యదాప ఉచ్ఛుష్యన్తి వాయు మేవాపియన్తి వాయుర్హ్యే వైతాన్ సర్వాన్సంవృఙ్క్త ఇత్యధిదైవతమ్ [2] అథాఽధ్యాత్మం ప్రాణో వావ సంవర్గః స యదా స్వపితి ప్రాణమేవ వాగప్యేతి ప్రాణం చక్షుః ప్రాణం శ్రోత్రం ప్రాణం మనః ప్రాణో హ్యేవైతా న్సర్వా న్సంవృఙ్క్త ఇతి [3]

తా:- వాయువే సంవర్గము అనగా చివరి ఆశ్రయము. అగ్ని చల్లబడె ననిన వాయువునే ఆశ్రయించును. సూర్యుడస్తమించిన వాయువునందే చేరును. చంద్రుడస్తమించిన వాయువునందే లీనమగును. జలమింకెననిన వాయువు నాశ్రయించును. వాయువే ఈ సమస్తమును మ్రింగును. ఇది అధిదైవతము. ఈ విషయము విశ్వమునందలి శక్తులను గుణించినదని అర్థము. - ఇక అధ్యాత్మము అనగా శరీరస్థమైన శక్తుల గుణించిన విషయము. ప్రాణమే సంవర్గము. మనుష్యుడు పరుండెననిన అతని వాక్కు, నేత్ర, శ్రోత్ర మానసాది సర్వేంద్రియములు ప్రాణములో చేరు చేరుచున్నవి. ఈ ప్రాణమే సర్వమును భుజించుచున్నది. (సంవర్గ విద్యోపదేశము. సంవర్గము అనగా విలీనము చేసికొనుట.)

మం. శ్లో తౌ వా ఏతౌ ద్వౌ సంవర్గౌ వాయు రేవ దేవేషు ప్రాణః ప్రాణేషు [4] అథ హ శౌనకం చ కాపేయ మభిప్రతారిణం చ కాక్షసేనిం పరివిష్యమాణౌ బ్రహ్మచారీ బిభిక్షే తస్మా ఉ హ న దదతుః [5] స హోవాచ మహాత్మనశ్చతురో దేవ ఏకః కస్స జగార భువనస్య గోపాః తం కాపేయ నాభి పశ్యన్తి మర్త్యా అభిప్రతారిన్ బహుధా వసన్తమ్, యస్మై వా ఏత దన్నం తస్మా ఏతన్న దత్తమితి [6]

తా.. దేవతలయందు వాయువు జీవులయందు ప్రాణము సంవర్గములు — పూర్వము ఒకప్పుడు కపి గోత్రీయుడగు శౌనకుడు కక్షసేనాత్మజుడగు అభిప్రతారియు భోజనము చేయుచుండగా వంటవాడు వడ్డించుచుండెను ఆ సమయములో నొక బ్రహ్మచారి వచ్చి భిక్షను అర్థించెను వారాతనికి భిక్ష పెట్టలేదు . ఆ బ్రహ్మచారి యిట్లు చెప్పెను ఓ శౌనకమునీ అగ్న్యాది నలుగురు దేవతలను మ్రింగియున్న భువన రక్షకుని ప్రజాపతిని మానవులగు మీరు గుర్తించలేక యున్నారు ఓ యభిప్రతారీ అనంత రూపములతోనున్న ప్రజపతికి నిరంతరము యజ్ఞాదులలో అన్నము తృప్తిగా పెట్టబడుచున్నది అట్టివానికి మీరిప్పుడు అన్నము పెట్టలేదు ఈ అన్నమంతయు వాని ప్రసాదము వానికే లేదనుచున్నారు

మం. శ్లో త దు హ శౌనకః కాపేయః ప్రతిమన్వానః ప్రత్యేయాయ ఆత్మా దేవానాం జనితా ప్రజానాం హిరణ్యదంష్ట్రో, బభసోఽనసూరిః మహాన్త మస్య మహిమాన మాహు రనద్యమానో య దనన్న మత్తీతి వై వయం బ్రహ్మచారి న్నేద ముపాస్మహే దత్తాస్మై భిక్షా మితి [7] తస్మా ఉ హ దదు స్తే వా [1] ఏతే పఞ్చాన్యే పఞ్చాన్యే దశ సన్త స్తత్కృతం తస్మా త్సర్వాసు దిక్ష్వ న్న మేవ దశ కృతం సైషా విరాడన్నాదీ తయేదం సర్వం దృష్టం సర్వ మస్యేదం దృష్టం భవత్యన్నాదో భవతి య ఏవం వేద య ఏవం వేద [8]

తా. ఆ పిదప శౌనకుడు విచారించి బ్రహ్మచారికడ కేగి ఇట్లనెను — అతడు ఆ ప్రజాపతి దేవతల ఆత్మ ప్రజలను బుట్టించువాడు బంగారు దంతములు గలవాడు సర్వమును భుజించు సామర్థ్యము గలవాడు మహా మేధాసంపన్నుడని యతని మాహాత్మ్యమును చెప్పుదురు అతనిని ఎవరును భక్షింపలేరు. అతడు అన్నమును మాత్రమే గాక అన్నముగాని అన్నింటిని కూడ భక్షింపగలడు ఓ బ్రహ్మచారీ మేమును అతనినే ఉపాసించెద మని పలుకుచు బ్రహ్మచారికి భిక్ష పెట్టుటకు సిద్ధపడిరి — ఆ పిదప అతనికి భిక్షపెట్టిరి ఈ ఐదును అన్నా భుజించునట్టి వాయు వొకటి అన్నములైన అగ్ని సూర్యుడు చంద్రుడు జలము అనునవి నాలుగు మొత్తము చేరి ఐదు. తక్కినవి ఐదును అన్నము తినునట్టి ప్రాణ మొకటి వాక్కు నేత్రము చెవి మనసు అనునవి నాలుగు ఈ విధముగా మొత్తము పది ఇవన్నియు ప్రజాపతి అన్నములని అర్థము ఈ అన్నమే 'కృతమై యున్నది ఈ విరాట్ ప్రజాపతియే అన్న భక్షకుడై సమస్తమును చూచువాడై యున్నాడు ఇట్లెరిగిన వాడు చక్కగా అన్నమును జీర్ణింప జేయువాడును అన్నాదుడు నగును

---

1 తేతా

చతుర్థః ప్రపాఠకః — చతుర్థః ఖండః

మం. శ్లో॥ సత్యకామో హ జాబాలో జబాలాం మాతర మామన్త్రయాఞ్చక్రే బ్రహ్మచర్యం భవతి వివత్స్యామి కి ఙ్గోత్రోఽన్వహ మస్మీతి [1] సా హైన ముపాచ నాహ మేత ద్వేద తాత య ద్గోత్ర స్త్వమసి బ హ్వహం చర న్తీ పరిచారిణీ యౌవనే త్వా మలభే సాహ మేతన్న వేద యద్గోత్ర స్త్వమసి జబాలా తు నామాహ మస్మి సత్యకామో నామ త్వమసి స సత్యకామ ఏవ జాబాలో బ్రువీథా ఇతి [2] స హ హారిద్రుమతం గౌతమ మే త్యోవాచ బ్రహ్మచర్యం భగవతి వత్స్యామ్యుపేయాం భగవన్త మితి [3]

తా:– సత్యకామ జాబాలుడు విద్యాభ్యాసము చేయనెంచి, తన తల్లియగు జబాలయొక్క అనుమతి నర్థించెను, అమ్మా! బ్రహ్మచర్య దీక్షతో గురుకులవాసముచేసి విద్య నార్జించవలెనను ఆశ కలదు, నా గోత్రమేది? అని అడిగెను. తల్లి పుత్రున కిట్లు చెప్పెను:- నీవు ఏ గోత్రమునకు చెందినవాడవో నాకు తెలియదు. యవ్వనములోనున్నపుడు దాసీ వృత్తి చేయుచుండగా నీవు నాకు జన్మించితివి. అనేక స్థలములలో తిరిగితిని, నా పేరు జబాల, నీ పేరు సత్యకాముడు. ఇంతవరకే నాకు తెలియును. – అప్పుడు సత్యకాముడు హారిద్రుమత గౌతముని దగ్గరకు వెళ్ళి, "భగవంతా: బ్రహ్మచర్య వ్రతముతో గురుకులవాసము చేయుటకు వచ్చితిని. తమ శిష్యుడుగా విద్యాభ్యాసము చేసెదను" అని ప్రార్థించెను.

మం. శ్లో॥ తం హోవాచ కిఙ్గోత్రో ను సోమ్యాసీతి సహోవాచ నాహ మేత ద్వేద భో యద్గోత్రోఽహమ స్మ్యపృచ్ఛం మాతరం సా మా ప్రత్యబ్రవీ ద్బహ్వహం చర న్తీ పరిచారిణీ యౌవనే త్వా మలభే సాహ మేత న్న వేద యద్గోత్ర స్త్వమసి జబాలాతు నామాహ మస్మి సత్యకామో నామ త్వమసీతి సోఽహం సత్యకామో జాబాలోఽస్మి భో ఇతి [4] తగ్ం హోవాచ నైతదబ్రాహ్మణో వివక్తు మర్హతి సమిధం సోమ్యాహరోప త్వా నేష్యే న సత్యా దగా ఇతి త ముపనీయ కృశానా మబలానాం చతుశ్శతా గా నిరాకృత్యో వాచేమాః సోమ్యాను సంవ్రజేతి తా అభిప్రస్థాపయ న్నువాచ నా సహస్రేణా వర్తయేతి స హ వర్షగణం ప్రోవాస తా యదా సహస్రం సమ్పేదుః [5]

తా:-బాబూ! నీ గోత్రము తెలుపుము అని గౌతమముని అడిగెను. నాగోత్రము నాకు తెలియదు అని సత్యకాముడు చెప్పెను, ఈ విషయములో నా తల్లి యీరీతిగా చెప్పెను. "బాబూ! యవ్వన సమయములో పలుచోట్ల నేను పరిచర్య చేసియుంటిని. అప్పుడు నీవు జన్మించితివి. నీ గోత్రము తెలియదు. నాపేరు జబాల నీపేరు మాత్రము సత్యకాముడు" అందువలన నేను సత్యకామజాబాలుడను, గౌతముడు ఈ మాటలను విని బ్రాహ్మణుడ దప్ప ఇతరులు ఇట్లు చెప్పజాలరు.

సత్యమును చెప్పుటవలన ఇతడు బ్రాహ్మణుడే అయి యుండునని గౌతముడు తెలిసికొనెను. సమిధలను తెమ్ము. నీకు నేను ఉపనయనమును జేయుదును; నీవు సత్యమునుండి జారలేదని చెప్పి ఆతనిని ఉపవీతు నొనర్చెను. అనంతరము దుర్బలములగు నాలుగు వందల గోవుల నేరి వీటిని చక్కగా మేపుకొని వేయి గోవులయినపిదప రమ్మని ఆజ్ఞాపించెను. ఎన్నో సంవత్సరము లరణ్యమునందున్న పిదప గోవులు వెయ్యి సంఖ్య అయ్యెను.

చతుర్థః ప్రపాఠకః — పఞ్చమః ఖండః

మం. శ్లో॥ అథ హైన మృషభోఽభ్యువాద సత్యకామా 3 ఇతి భగవ ఇతి హ ప్రతిశుశ్రావ ప్రాప్తాః స్సోమ్య సహస్రం స్మః ప్రాపయ న ఆచార్యకులమ్ [1] బ్రహ్మణశ్చ తే పాదం [1] బ్రువాణీతి బ్రవీతు మే భగవా నితి తస్మై హోవాచ ప్రాచీ దిక్కలా ప్రతీచీ దిక్కలా దక్షిణా దిక్కలోదీచీ దిక్కలైష వై సోమ్య చతుష్కలః పాదో బ్రహ్మణః ప్రకాశవాన్నామ [2] స య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణః ప్రకాశవానిత్యు పాస్తే ప్రకాశవా నస్మింల్లోకే భవతి ప్రకాశవతోహ లోకా ఞ్జయతి య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణః ప్రకాశవానిత్యుపాస్తే [3]

తా:— ఇట్లు సత్యకాముడు అడవులయందుండ ఆ పశువుల సమూహమునందలి వృషభ మొకటి అతనిని గురించి ఓ సత్యకామా! యని సంబోధించెను. భగవన్ ఏమి? యని సత్యకాము డడుగ, అయ్యా! మేము ఒక వేయి అయి యున్నాము. మమ్ము గురుకులమునకు ఆచార్యుల సన్నిధికి దోలుకొని పొమ్మనెను. — ఆ వృషము ఈ రీతిగా చెప్పెను. — "నేను పరబ్రహ్మ పాదమును గురించి తెలిపెదను." సత్యకాముడు వినయముతో వినుచుండెను. తూర్పు, పడమర, దక్షిణము, ఉత్తరము - ఈ నాలుగు దిక్కులు నాలుగు కళలు. ఈ నాలుగు కళలుచేరి పరమాత్మకు ఒక పాదము, అని చెప్పి, వృషభము ప్రకాశవాన్ అని యీ పాదము పేరు చెప్పెను. — ఈ విధముగా గ్రహించి బ్రహ్మోపాసన చేయువాడు, బ్రహ్మలోకమునకేగి అక్కడ ప్రకాశముతోనుండి, ప్రకాశపూర్ణమగు ఇతర లోకములకు గూడ వెళ్ళగలుగును. (కళ = భాగము)

చతుర్థః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ అగ్నిష్టే పాదం వక్తేతి సహ శ్వో భూతే గా అభిప్రస్థాపయాఞ్చకార తా యత్రాభి సాయం బభూవు స్తత్రాగ్ని ముపసమాధాయ గా ఉపరుధ్య సమిధ మాధాయ పశ్చా దగ్నేః ప్రాఙుపోపవివేశ [1] త మగ్ని రభ్యువాద సత్యకామా-3-ఇతి భగవ ఇతి హ ప్రతిశుశ్రావ [2] బ్రహ్మణః సోమ్య తే పాదం [2] బ్రువాణీతి బ్రవీతు మే భగవానితి

1. బ్రవాణీతి 2. బ్రవాణీతి

తస్మైహోవాచ పృథివీ కలాఽన్తరిక్షం కలా ద్యౌః కలా సముద్రః కలైష వై సోమ్య చతుష్కలః పాదో బ్రహ్మణోఽనన్తవాన్నామ [3] స య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణోఽనన్త వా నిత్యుపాస్తేఽనన్తవా నస్మింల్లోకే భవత్య నన్తవతో హ లోకాన్ జయతి య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణోఽనన్తవా నిత్యుపాస్తే [4]

తా:— ఒక పాదము అగ్నిదేవుడు బోధించును అని వృషభము చెప్పెను. సత్యకాముడు ఆ మరునాడు గోవులను మరలించుకొని గురువుగారి ఆశ్రమమునకు బయలుదేరెను, సాయంత్రము కాగానే, గోవులను ఒకచోట నిలిపి, ఎండుపుల్లలను చేర్చి అగ్నిని వెలిగించి తూర్పుముఖముగా నొకచోట కూర్చుండెను. - ఓ సత్యకామా! అని అగ్ని సంబోధించెను. భగవంతా! అని సత్యకాముడు జవాబు పలికెను. - బ్రహ్మపాదమును (నేను) నీకు దెలిపెదను. పృథివి, అంతరిక్షము, ద్యులోకము, సముద్రము ఇవి నాలుగు కళలు. ఈ నాలుగు కళలు చేరి రెండవ పాదము. దీనికి అనంతవాన్ అని పేరు. ఇది బ్రహ్మముయొక్క రెండవ పాదము. - బ్రహ్మము నాలుగు కళలచే నొప్పు అనంతవాన్ అని ఎవడెఱిగి యుపాసించునో అతడనంత లోకములను జయించును. (అనంత గుణసంపన్నుడగును.)

చతుర్థః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ హంస స్తే పాదం వక్తేతి స హ శ్వోభూతే గా అభిప్రస్థాపయా ఞ్చకార తా యత్రాభి సాయం బభూవు స్తత్రాగ్ని ముపసమాధాయ గా ఉపరుధ్య సమిధ మాధాయ పశ్చా దగ్నేః ప్రాఙుపోపవివేశ [1] తంహంస ఉపనిపత్యా భ్యువాద సత్యకామా-3-ఇతి భగవ ఇతి హ ప్రతిశుశ్రావ [2] బ్రహ్మణ స్సోమ్య తే పాదం [1] బ్రువాణీతి బ్రవీతు మే భగవానితి తస్మై హోవా చాగ్నిః కలా సూర్యః కలా చన్ద్రః కలా విద్యుత్క లైష వై సోమ్య చతుష్కలః పాదో బ్రహ్మణో జ్యోతిష్మా న్నామ [3] స య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణో జ్యోతిష్మా నిత్యుపాస్తే జ్యోతిష్మా నస్మిం ల్లోకే భవతి జ్యోతిష్మతో హ లోకాన్ జయతి య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణో జ్యోతిష్మా నిత్యుపాస్తే [4]

తా:— వేఱొక భాగమును హంస నీకు తెలుపునని అగ్నిదేవుడు పల్కి యూరకుండెను. మఱునాడు సత్యకాముడు ఆవులను ఎప్పటివలె ముందుకు సాగించెను. సాయంకాలమున ఒకచోట నాపి అగ్ని వెలిగించి సమిధలు వేసి పూర్వాభిముఖుడై కూర్చుండెను. - హంస యొకటి అతనియొద్దకు వచ్చి సత్యకామా! యని సంబోధింప ఏమి? యనెను. - నీకు పరబ్రహ్మముయొక్క ఒక పాదమును బోధించెదను వినుమనెను. అగ్ని, సూర్యుడు, చంద్రుడు, విద్యుత్తు, ఈ నాలుగు కళలు చేరి బ్రహ్మమునకు ఒక పాదము. జ్యోతిష్మాన్ అని పిలువబడు నియ్యది మూడవపాదము. ఈ రీతిగా నాలుగు పాదముల గురించి, కళలను గురించి తెలిసికొని ఎవరు బ్రహ్మము నుపాసించుచున్నారో, వారు జ్యోతిష్మాన్ లోకములను జయించును. (తేజోవంతమైన లోకములకు వెళ్లును.)

---

1. బ్రువాణీతి

చతుర్థః ప్రపాఠకః - అష్టమః ఖండః

మం. శ్లో॥ మద్గుష్టే పాదం వక్తేతి స హ శ్వోభూతే గా అభిప్రస్థాపయాఞ్చకార తా యత్రాభి సాయం బభూవు స్తత్రాగ్ని ముపసమాధాయ గా ఉపరుధ్య సమిధ మాధాయ పశ్చా దగ్నేః ప్రాఙుపోపవివేశ [1] తం మద్గురుపనిపత్యాభ్యువాద సత్యకామ 3 ఇతి భగవ ఇతిహ ప్రతి శుశ్రావ [2] బ్రహ్మణ స్సోమ్యతే పాదం [1] బ్రువాణీతి బ్రవీతు మే భగవానితి తస్మైహోవాచ ప్రాణః కలాచక్షుః కలా శ్రోత్రం కలా మనః కలైషవై సోమ్య చతుష్కలః పాదో బ్రహ్మణ ఆయతనవా న్నామ [3] స య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణ ఆయతనవా ని త్యుపాస్త ఆయతనవా నస్మిం ల్లోకే భవత్యాయతన వతో హ లోకా ఞ్జయతి య ఏత మేవం విద్వాం శ్చతుష్కలం పాదం బ్రహ్మణ ఆయతనవా ని త్యుపాస్తే [4]

తా:— మద్గు యను జలచర పక్షి యొకటి నీకు బ్రహ్మపాద విషయకమగు జ్ఞానమును దెలుపునని చెప్పి హంస మిన్నకుండెను. (మిగత విషయముపై మంత్రములవలె.) ఇక జలచరమగు ఆ నీటికోడి చెప్పిన దేమనిన, ప్రాణము, చక్షుస్సు, శ్రోత్రము, మనస్సు ఇవి నాలుగు కళలు. ఈ నాలుగు చేరి ఒక పాదము. ఇది ఆయతనవాన్ అనగా ఆశ్రయము గలదని చెప్పబడు బ్రహ్మముయొక్క నాలుగవ పాదము. ఈ విధముగ నెరిగి ఎవడు ఉపాసించునో అతడీ లోకమున సర్వాశ్రయములు గలవాడగును, ఆయతనవాన్ లోకములను జయించును. (వృషభము = వాయువు; హంస = ఆదిత్యుడు; మద్గుపక్షి = ప్రాణము.) (దేవతలు బ్రహ్మవిద్యను బోధించిరని తాత్పర్యము.)

చతుర్థః ప్రపాఠకః — నవమః ఖండః

మం. శ్లో॥ ప్రాప హాచార్యకులం త మాచార్యోఽభ్యువాద సత్యకామా-3-ఇతి భగవ ఇతి హ ప్రతిశుశ్రావ [1] బ్రహ్మవిదివ వై సోమ్య భాసి కో ను త్వాఽనుశశా సే త్యన్యే మనుష్యేభ్య ఇతిహ ప్రతిజజ్ఞే భగవాం స్త్వేవ [2] మేకామే బ్రూయాత్ [2] శ్రుతం హ్యేవమే భగవ దృశేభ్య ఆచార్యాద్ధైవ విద్యావిదితా సాధిష్ఠం [3] ప్రాపతీతి తస్మై హైత దేవోవా చాత్ర హ స కించ న వీయాయేతి వీయాయేతి [3]

తా:— సత్యకాముడు గురుకులమును చేరెను. అక్కడ ఆ యాచార్యులతనిని జూచి, - సత్యకామా! నీవు బ్రహ్మము నెఱిగిన వానివలె నగపడుచున్నావు. నీకెవరు జెప్పిరని యడిగెను. గురుదేవా! మనుష్యేతరులీ జ్ఞానమును నాకు

1. బ్రవాణీతి 2 మే కామం బ్రూయాత్ 8. ప్రాపయ తీతి

దెలిపిరి. అయిన నేమి? మీరు నాకుపదేశించి ధన్యుని జేయవలయునని నా ప్రార్థన. - మీవంటి ఆచార్యులవలన గురుముఖముగా అభ్యసించిన విద్య అత్యుత్తమమైనది, అని సత్యకాముడు పలుకగా, అదే బ్రహ్మవిద్యను మరల ఆచార్యుడు బోధించెను. సద్గురువు షోడశకళా విద్యలను చక్కగా బోధించినపుడే సాధుత్వమును పొందును. సమర్థమైన బ్రహ్మజ్ఞానమగును. (ఈ రీతిగా సత్యకాముని విద్యాభ్యాసము పూర్ణత్వమును పొందెను.)

చతుర్థః ప్రపాఠకః — దశమః ఖండః

మం. శ్లో॥ ఉపకోసలో హ వై కామలాయన స్సత్యకామే జాబాలే బ్రహ్మచర్య మువాస తస్య హ ద్వాదశ వర్షాణ్యగ్నీన్ పరిచచార స హ స్మాన్యా నన్తేవాసిన స్సమావర్తయం స్తం హ స్మైవ న సమావర్తయతి [1] తం జాయోవాచ తప్తో బ్రహ్మచారీ కుశల మగ్నీన్ పరిచచారీ న్మా త్వాఽగ్నయః పరిప్రవోచ న్ప్రబ్రూ హ్యస్మా ఇతి తస్మై హాప్రోచ్యైవ ప్రవాసాఞ్చక్రే [2]

తా॥— పూర్వము ఒకప్పుడు ఉపకోసల కామలాయనుడను ముని, సత్యకామ జాబాలి సన్నిధిలో బ్రహ్మచర్య వ్రతములో నుండెను. పన్నెండు సంవత్సరములు ఆతడు ఈ రీతిగా అగ్ని కార్యములను చేసెను. 12 సంవత్సరములు గడచిన పిమ్మట సత్యకామ జాబాలి శిష్యులందరికి వీడ్కోలు ఆశీర్వాద సభ యేర్పాటుచేసెను. కాని ఉపకోసలుని మాత్రము వీడ్కోలుసభలో చేర్చలేదు. - సత్యకాముని భార్య భర్తతో ఈ రీతిగా చెప్పెను. "మీరు ఉపకోసలునికి వీడ్కోలు ఉపదేశము చేయలేదు. ఉపకోసలుడు అందరికంటే యెక్కువ గురుభక్తితో సేవలు చేసియున్నాడు. బ్రహ్మచర్యమును దీక్షగా శీలించినాడు. మీరు ఉపకోసలునికి గూడ వీడ్కోలు ఉపదేశము చేయవలెను. నిత్యాగ్ని దేవత, మిమ్ములను ఆక్షేపించునేమో", అని చెప్పెను. కాని సత్యకాముడు ఉపదేశము చేయకుండ, యే విషయాలూ చెప్పకుండ, ఆశ్రమము విడిచి సంచారమునకు వెళ్ళెను.

మం. శ్లో॥ స హ వ్యాధినాఽనశితుం దధ్రే త మాచార్య జా యోవాచ బ్రహ్మచారి న్నశాన కిం ను నాశ్నాసీతి స హోవాచ బహవ ఇమేఽస్మి న్పురుషే కామా నానాత్యయా వ్యాధిభిః ప్రతిపూర్ణోఽస్మి నాశిష్యామీతి [3] అథ హాగ్నయ స్సమూదిరే తప్తో బ్రహ్మచారీ కుశలం నః పర్యచారీత్ హన్తాస్మై ప్ర బ్రవా మేతి తస్మై హోచుః ప్రాణో బ్రహ్మ కం బ్రహ్మ ఖం బ్రహ్మేతి [4] స హోవాచ విజానామ్యహం యత్ప్రాణో బ్రహ్మ కం చ తు ఖం చ న విజానా మీతి తే హోచు ర్య ద్వావ కం త దేవ ఖం యదేవ ఖం తదేవ క మితి ప్రాణం చ హాస్మై త దాకాశం చోచుః [5]

తా:- మానసిక బాధతో ఉపకోసలుడు ఉపవాసము చేయుట ప్రారంభించెను. గురువుగారి సతీమణి:- ఓ బ్రహ్మచారీ! భుజించుము. ఉపవాసము చేయుచున్నా వెందుకు? ఉపకోసలుడు:- నిరాశను పొందుచున్న నాలో చాలా కోరికలు వివిధ రీతులుగా తలెత్తుచున్నవి. నా మనస్సులో చాలా బాధలున్నవి. అందువలన నేను ఆహారమును భుజించను. - అక్కడున్న యజ్ఞాగ్నులు తమలోతాము ఇట్లు చెప్పుకున్నవి, "ఈ బ్రహ్మచారి తీవ్రతపస్సులుచేసి మనలనుగూడ సేవలతో తృప్తిచేసియున్నాడు. మనమిపుడు ఉపదేశించవలెను." ఆ యజ్ఞాగ్నులు ఉపకోసలునితో నిట్లు బోధించెను. "ప్రాణము బ్రహ్మము. కం అనగా బ్రహ్మము, ఖం అనగా బ్రహ్మము." - ఉపకోసలుడు:- ప్రాణము బ్రహ్మమని నాకు తెలియును. కం ను గురించి ఖం ను గురించి నాకు తెలియుటలేదు. ప్రాణము, ఆకాశము హృదయములోనే ఉన్నవని అగ్నులు బోధించెను. (క, ఖ - ఈ రెండు అక్షరములు ఒక్కటే. క=సుఖము, ఆనందము, ఖ=ఆకాశము, హృదయాకాశము. ప్రాణము, ప్రాణమున కాశ్రయమగు ఆకాశము వీనిని గురించి ఉపదేశము జరిగినది.)

చతుర్థః ప్రపాఠకః — ఏకాదశః ఖండః

మం. శ్లో॥ అథ హైనం గార్హపత్యోఽనుశశాస పృథివ్యగ్ని రన్న మాదిత్య ఇతి య ఏష ఆదిత్యే పురుషో దృశ్యతే సోఽహ మస్మి స ఏ వాహ మస్మీతి [1] స య ఏతమేవం విద్వా నుపాస్తేఽపహతే పాపకృత్యాం లోకీ భవతి సర్వమాయు రేతి జ్యోగ్జీవతి నా స్యావర పురుషాః క్షీయన్త ఉప వయన్తం భుఞ్జామోఽస్మింశ్చ లోకేఽముష్మింశ్చ య ఏత మేవం విద్వా నుపాస్తే [2]

తా:- అప్పుడు గార్హపత్యాగ్ని యిట్లు బోధించెను. "భూమి, అగ్ని, ఆహారము, సూర్యుడు నా రూపములే. సూర్యునిలోనున్న పురుషుడు నేనే. నేనే. ఇది నిజము." — ఈ వివరములను తెలిసికొని ధ్యానించువారికి, పాపములు నశించును. యజ్ఞ భాగ్యము లభించును, పూర్ణాయుర్దాయము కలుగును. ప్రకాశవంతమగు జీవనము కలుగును. సంతానము నశించదు. ఈ ధ్యానము చేయువారిని ఈ లోకములో కాపాడెదము. పుణ్యలోకములలో గూడ కాపాడెదము. (పృథివి, అన్నము ఇవి రెండు అనుభవింపబడునవి. అగ్ని, ఆదిత్యుడు ఈ యిరువురు అనుభవించువారు. భోక్తలు.)

చతుర్థః ప్రపాఠకః — ద్వాదశః ఖండః

మం. శ్లో॥ అథ హైన మన్వాహార్యపచనోఽను శశాసాపో దిశో నక్షత్రాణి చన్ద్రమా ఇతి య ఏష చన్ద్రమసి పురుషో దృశ్యతే సోఽహమస్మి స ఏవాహ మస్మీతి [1] స య ఏత మేవం విద్వా నుపాస్తేఽపహతే పాపకృత్యాం లోకీ భవతి సర్వ మాయు రేతి జ్యోగ్జీవతి నాస్యావరపురుషాః క్షీయన్త ఉప వయం తం భుఞ్జామో ఽస్మింశ్చ లోకేఽముష్మింశ్చ య ఏత మేవం విద్వా నుపాస్తే [2]

తా:–పిమ్మట అన్వాహార్య పచనాగ్ని (దక్షిణాగ్ని) యిట్లు బోధించెను. "జలము, దిక్కులు, నక్షత్రములు, చంద్రుడు నా రూపములే. చంద్రునిలోనున్న పురుషుడు నేనే, నేనే, యిది నిజము." - ఈ వివరములు తెలిసికొని యెవరు ధ్యానించుచున్నారో వారికి పాపములు నశించును. యజ్ఞరాజ్యము లభించును. పూర్ణాయుర్దాయము కలుగును, ప్రకాశజీవనము కలుగును. సంతతి వారెప్పుడును నశించరు. వారిని ఈ లోకములోను పైలోకములలోను మేము కాపాడెదము. (చంద్రునికి దక్షిణ దిక్కుతో సంబంధమున్నది. నక్షత్రములు చంద్రునికి అన్నము అని ప్రసిద్ధము.)

చతుర్థః ప్రపాఠకః — త్రయోదశః ఖండః

మం. శ్లో॥ అథ హైన మాహవనీయోఽనుశశాస ప్రాణ ఆకాశో ద్యౌ ర్విద్యుదితి య ఏష విద్యుతి పురుషో దృశ్యతే సోఽహ మస్మి సఏవాహ మస్మీతి [1] స య ఏతమేవం విద్వా నుపాస్తేఽపహతే పాపకృత్యాం లోకీ భవతి సర్వమాయురేతి జ్యోగ్జీవతి నాస్యావర పురుషాః క్షీయన్తే ఉప వయం తం భుఞ్జామోఽస్మింశ్చ లోకేఽముష్మింశ్చ య ఏత మేవం విద్వా నుపాస్తే [2]

తా:- పిమ్మట ఆహవనీయాగ్ని యిట్లు చెప్పెను. "ప్రాణము, ఆకాశము, స్వర్గము, విద్యుత్తు నా రూపములు. విద్యుత్తులో వెలుగుచున్న పురుషుడను నేనే, నేనే." యిది నిజము. - ఈ వివరములు తెలిసికొని ధ్యానించువారు, పాపములను పోగొట్టుకొనుచున్నారు, పూర్తి జీవితము ననుభవించుచున్నారు, ప్రకాశముగా జీవించుచున్నారు. వారి బంధువులు సంతతి నశించరు. ఈ ధ్యానము చేయువారిని, ఈ లోకములోను, ఇతర పుణ్యలోకములలోను మేము కాపాడుచుందుము, అట్టివాడు విశుద్ధజీవనుడు అగును.

చతుర్థః ప్రపాఠకః – చతుర్దశః ఖండః

మం. శ్లో॥ తే హోచు రుపకోసలైషా సోమ్య తేఽస్మద్విద్యాత్మవిద్యా చాచార్యస్తు తే గతిం వక్తే త్యాజగామ హా స్యాచార్య స్త మాచార్యో ఽభ్యువాదోపకోసల-3-ఇతి [1] భగవ ఇతి హ ప్రతిశుశ్రావ బ్రహ్మవిద ఇవ సోమ్యతే ముఖం భాతి కో నుత్వాఽనుశశాసేతి కోను మాను శిష్యా ద్భో ఇతీ హాపేవ నిహ్నుతే ఇమేనూన మీదృశా అన్యాదృశా ఇతీ హాగ్నీ నభ్యూదే కిం ను సోమ్య కిల తేఽవోచ న్నితి [2] ఇద మితి హ ప్రతిజజ్ఞే లోకా న్వావ కిల సోమ్య తేఽవోచ న్నహంతు తే తద్వ క్ష్యామి యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్త ఏవమేవం విది పాపం కర్మ నశ్లిష్యత ఇతి బ్రవీతు మే భగవా నితి తస్మై హోవాచ [8]

తా:- ఆ యగ్నులిట్లు చెప్పెను, "ఓ ఉపకోసలా! ప్రియసాధకా! ఈ యజ్ఞ విజ్ఞానము, ఆత్మజ్ఞానము నీకు మాచే బోధింపబడినది. సరియైన మార్గమును మీ గురువు ఉపదేశించగలడు." గురువుగారు సంచారమునుండి తిరిగి

యింటికి చేరెను. వెంటనే 'ఉపకోసలా' అని సంబోధించెను — ఉపకోసలుడు వినయముతో నమస్కరించెను. "బిడ్డా! వారందరు నీకు సాధన విజ్ఞానమును బోధించిరి. నీ మనసులోనున్న కోరిక, బ్రహ్మజ్ఞానమును గురించి, నేను నీకు బోధించెదను. పద్మముపైనున్న జలబిందువులు పద్మమునంటుకొననియట్లు బ్రహ్మజ్ఞానిని పాపములు స్పృశింపవు." అని గురువు బోధించెను. "గురుదేవా ! ఇంకను పూర్తిగా జ్ఞానమును బోధచేయుము." అని ఉపకోసలుడు ప్రార్థించెను. గురుదేవులు చెప్పుచున్నారు.

చతుర్థః ప్రపాఠకః — పఞ్చదశః ఖండః

మం. శ్లో॥ య ఏషోఽక్షిణి పురుషో దృశ్యత ఏష ఆత్మేతి హోవా చైత దమృత మభయ మేత
ద్బ్రహ్మేతి తద్యద్యప్యస్మిన్ సర్పిర్వోదకం వాసిఞ్చతి వర్త్మనీ, ఏవ గచ్ఛతి [1] ఏతం
సంయద్వామ ఇత్యాచక్షత ఏతం హి సర్వాణి వామా న్యభిసంయన్తి సర్వాణ్యేనం
వామా న్యభిసంయన్తి య ఏవం వేద [2] ఏష ఉఏవ వామనీ రేషహి సర్వాణివామాని
నయతి సర్వాణి వామాని నయతి య ఏవం వేద [3] ఏష ఉ ఏవ భామనీ రేషహి
సర్వేషు లోకేషు భాతి, సర్వేషు లోకేషు భాతి య ఏవం వేద [4]

తా:- నేత్రములో నివసించు పురుషుడే ఆత్మ, ఈ యాత్మ అమరము, భయరహితము, పరబ్రహ్మ, అందు వలననే స్వచ్ఛమైన నెయ్యిగాని, జలముగాని నేత్రములపై చల్లినచో, అవి లోపలికిపోవు, బయటకే వచ్చును.— బ్రహ్మజ్ఞానిని ఆశీర్వాద నిధిగా గుర్తింపవలెను; అన్ని అభినందనలు అతనిలో నున్నవి. అన్ని ఆశీర్వాదములు బ్రహ్మజ్ఞానిలో నున్నవి;— బ్రహ్మజ్ఞాని ఆశీర్వాద భాగ్యముల నీయగల మనిషి, దీనిని తెలిసికొనినవారు సర్వ ఆశీర్వాదములను పొంద గలరు.- బ్రహ్మజ్ఞాని కాంతికి నిధానము, ఈతడు అన్ని వస్తువులలోను ప్రకాశించును. ఈ విషయము తెలిసినవారు అన్ని పరిస్థితులలోను ప్రకాశించెదరు.

మం. శ్లో॥ అథ య దు చైవాస్మి ఞ్ఛవ్యం కుర్వన్తి యదిచ నార్చిష మేవాభిసమ్భ వన్త్యర్చిషోఽ
హరహ్న ఆపూర్యమాణ పక్షమాపూర్యమాణ పక్షా ద్యాన్ షడుదఙ్జేతి మాసాం స్తా
న్మాసేభ్య స్సంవత్సరం సంవత్సరా దాదిత్య మాదిత్యా చ్చన్ద్రమసం చన్ద్రమసో
విద్యుతం తత్పురుషోఽమానవః। సఏనాం బ్రహ్మ గమయ త్యేష దేవపథో బ్రహ్మపథ
ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవ మావర్తం నావర్తన్తే నావర్తన్తే [5]

తా:- పైన తెలిపిన జ్ఞానులు (అంత్యక్రియలు సరిగా జరిగినను, జరుగకున్నను) మరణానంతరము అర్చిస్సులకు చేరెదరు, అర్చిస్సులనుండి పగటికాంతిలో ప్రయాణము చేసెదరు, అక్కడనుండి శుక్లపక్షములో ప్రయాణము చేసెదరు. శుక్లపక్షమునుండి ఉత్తరాయణమునకు చేరెదరు, అక్కడనుండి సంవత్సర దేవతను చేసెదరు. అక్కడ

నుండి సూర్యుని చేరెదరు. సూర్యదేవునినుండి చంద్రుని చేరెదరు. చంద్రునినుండి విద్యుత్తును చేరెదరు. అక్కడ బ్రహ్మ లోకమునుండి వచ్చిన దేవత వారికి బ్రహ్మజ్ఞానమును బోధించును. ఇదియే దేవతలకు మార్గము, బ్రహ్మలోకమునకు మార్గము. ఈ అర్చిరాది మార్గములో ప్రయాణము చేసినవారు, తిరిగి మానవలోకములో జన్మించరు. వారికి జన్మ రాహిత్యము కలుగును.— (ఉత్తమ లోకప్రాప్తికి అంత్యక్రియలకంటె బ్రహ్మజ్ఞానమే ఉత్తమమైనదని తెలుపబడినది.)

చతుర్థః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ ఏష హవై యజ్ఞో యోఽయం పవత ఏషహ యన్నిదం సర్వం పునాతి యదేష
హ యన్నిదం సర్వం పునాతి తస్మా దేష ఏవ యజ్ఞ స్తస్య మనశ్చ వాక్చ
వర్తనీ [1] తయో రన్యతరాం మనసా సంస్కరోతి బ్రహ్మవాచా హోతాఽధ్వర్యు
రుద్గాతాఽన్య తరాం స యత్రోపాకృతే ప్రాతరనువాకే పురా పరిధానీయాయా
బ్రహ్మ వ్యవ వదతి [2]

తా:— ఎవరు ఈ యజ్ఞమును జ్వలింపచేసెదరో, వారు ఇచ్చట సర్వమును పవిత్రము చేయుచున్నారు. అతడిచ్చట సంచరించుచు సర్వము పవిత్రము చేయుచున్నాడు గావున అతడే యజ్ఞముగా చెప్పబడును. ఈ యజ్ఞము నిర్వహించుటకు, మనస్సు వాక్కు ఈ రెండు ప్రధానములు.— ఈ రెండు మార్గములలో నొకమార్గము బ్రాహ్మణుడగు ఋత్విక్కు మనస్సుతో సంస్కరించును. అధ్వర్యుడగు హోత, ఉద్గాతయగు ఋత్విక్కు వాక్కులతో నిర్వహించెదరు. ప్రాతరనువాకము పిమ్మట యజ్ఞము మొదలగును. పరిధానీయమునకు ముందుగా ఋక్కులయొక్క గానము మొదలగును. బ్రాహ్మణ ఋత్విక్కు మౌనమువదలి పలుకగనే ఒక్క విధానము ప్రారంభమగును. రెండవ మార్గమును నిలిపెదరు. (ఇయ్యది యజ్ఞోపాసనను గురించిన వివరణ.)

మం. శ్లో॥ అన్య తరా మేవవర్తనీం సంస్కరోతి హీయతేఽన్యతరా స యథైకపా ద్వ్రజ న్రథో
వైకేన చక్రేణ వర్తమానోరిష్యత్యేవ మస్య యజ్ఞో రిష్యతి యజ్ఞం రిష్యన్తం
యజమానోఽనురిష్యతి న [1] ఇష్ట్వా పాపీయాన్ భవతి [3]. [2] అథయత్రోపాకృతే
ప్రాత రనువాకేన పురా పరిధానీయా యా బ్రహ్మ వ్యవవద త్యుభే ఏవ వర్తనీ
సంస్కుర్వన్తి న హీయతేఽన్యతరా [4] స యథోభయ పా ద్వ్రజ న్రథో
వోభాభ్యాం చక్రాభ్యాం వర్తమానః ప్రతితిష్ఠత్యేవమస్య యజ్ఞః ప్రతితిష్ఠతి యజ్ఞం
ప్రతితిష్ఠన్తం యజమానోఽను ప్రతితిష్ఠతి స ఇష్ట్వా శ్రేయాన్ భవతి [5]

తా:- మనుష్యుడు ఒక్క కాలితో నడచినట్లుగా, రథము ఒక్క చక్రములో నడచునట్లుగా, ఈ యజ్ఞము గూడ కొంత బాధాకరముగా సాగును. యజ్ఞ నిర్వహణ కుంటుపడినప్పుడు యజమానికూడ బాధననుభవించును. ఈ రీతిగా యజ్ఞమును పూర్తిచేసినపుడు, యజమాని పాపియగును: ప్రాతరనువాకము పిమ్మట, పరిధానీయ ఋక్కులు పఠించుటకు ముందు, బ్రాహ్మణ ఋత్విక్కు మౌనము వదలకుండ నున్నచో, రెండు మార్గములు ప్రకాశవంతముగా నుండును: ఏ విధానముగూడ లోపభూయిష్టముకాదు.— మానవుడు రెండు కాళ్ళతో నడచురీతిగా, రెండు చక్రములుగల బండి నడచు విధముగా, ఈ యజ్ఞము సంతృప్తికరముగా జరుగును. యజ్ఞము తృప్తికరముగా జరుగుచున్నపుడు యజమాని గూడ అన్ని విధముల క్షేమముగానుండును. ఇట్టి యజ్ఞము చేయుటవలన యజమాని గొప్పవాడగును.

---

1. దృష్ట్వా 2. అథ చక్రా భ్యాం యత్రోపా

చతుర్థః ప్రపాఠకః — సప్తదశః ఖండః

మం. శ్లో॥ ప్రజాపతి ర్లోకా న భ్యతప త్తేషాం తప్యమానానాం రసాన్ [1] ప్రాబృహ దగ్నిం పృథివ్యా వాయు మన్తరిక్షా దాదిత్యం దివః [1] స ఏతా స్తిస్రో దేవతా అభ్య తపత్తాసాం తప్యమానానాం రసాన్ ప్రాబృహ దగ్నేః ఋచో వాయో ర్యజూంషి సామాన్యాదిత్యాత్ [2] స ఏతాం త్రయీం విద్యా మభ్యతప త్తస్యా స్తప్యమానాయా రసాన్ ప్రాబృహ ద్భూరి త్యృగ్భ్యో భువ రితి యజుర్భ్యః [2] స్సువ రితి సామభ్యః [3] [3] త ద్యదృక్తో రిష్యేద్భూః స్వాహేతి గార్హపత్యే జుహుయా దృచా మేవ తద్ర సేన ర్చాం వీర్యేణా ర్చాం యజ్ఞస్య విరిష్టం సందధాతి [4]

తా:. ప్రజాపతి లోకములను సృష్టించెను. ఆ లోకములనుండి సారభూతములైన మహా వస్తువులనుగూడ సృష్టించెను. భూమినుండి అగ్నిని, ఆకాశమునుండి వాయువును, స్వర్గమునుండి సూర్యునిగూడ సృష్టించెను.— ఈ ముగ్గురు దేవతలను సృష్టించెను. ఆ దేవతల వలన సారభూతములైన వానిని సృష్టించెను. అగ్నినుండి ఋక్కులను, వాయువునుండి యజుస్సుల మంత్రములను, సూర్యునినుండి సామములను సృష్టించెను. మూడు వేదములను సృష్టించెను. ఆ వేదములనుండి వేదసారములను సృష్టించెను. ఋక్కులనుండి భూలోకమును, యజుర్వేద మంత్రములనుండి భువర్లోకమును సామవేదమునుండి స్వర్గమును సృష్టించెను. - యజ్ఞములో వేదఋక్కుల వలన ఏవైన దోషములు కనిపించినప్పుడు బ్రాహ్మణ ఋత్విక్కు "భూ:, సువః" అను మంత్రములతో గార్హపత్యాగ్నిలో హవిస్సులను వ్రేల్చవలెను. ఈ విధముగా చేసినచో ఈ మంత్రముల శక్తివలన, యజ్ఞదోషములు తొలగిపోవును.

మం. శ్లో॥ అథ యది యజుష్టో రిష్యే ద్భువస్స్వాహేతి దక్షిణాగ్నౌ జుహుయా ద్యజుషామేవ తద్రసేన యజుషాం వీర్యేణ యజుషాం యజ్ఞస్య విరిష్టం సందధాతి [5] అథ యది సామతో రిష్యే త్సువ స్స్వా హే త్యాహవనీయే జుహుయా త్సామ్నా మేవ తద్రసేన సామ్నాం వీర్యేణ సామ్నాం యజ్ఞస్య విరిష్టం సందధాతి [6] త ద్యథా లవణేన సువర్ణం సందధ్యా త్సువర్ణేన రజతం రజతేన త్రపు త్రపుణా సీసం సీసేన లోహం లోహేన దారు దారు చర్మణా [7] ఏవ మేషాం లోకానా మాసాం దేవతానా మస్యా స్త్రయ్యా విద్యాయా వీర్యేణ యజ్ఞస్య విరిష్టం సందధాతి భేషజకృతోహ వా ఏషయజ్ఞో య త్రైవంవిద్బ్రహ్మా భవతి [8]

---

1. ప్రాపృహ దగ్నిం.... ప్రావృహ దగ్నేః.... ప్రావృహ ద్భూరి 2. స్వ్వరితి 3. ఏతద్ధ్యృక్తో

తా:- యజుర్వేద మంత్రములవలన యజ్ఞములో దోషములు కనిపించినచో, దక్షిణాగ్నిలో "భువస్స్వాహా" అనుమంత్రములతో హవిస్సును వ్రేల్చవలెను. ఈ యజుర్వేద మంత్రముల శక్తివలన యజ్ఞదోషములు ఉపశమించును. సామవేద మంత్రములవలన యజ్ఞములో దోషములు కలిగినచో, "సువః, స్వాహా" అను మంత్రములతో ఆహవనీయాగ్నిలో హవిస్సులను వ్రేల్చవలెను. అప్పుడు ఆ సామమంత్రములవలన కలిగిన దోషములు తొలగి యజ్ఞము వీర్యవంతమగును.— బంగారమును ఉప్పుతో చేర్చినట్లు, వెండిని బంగారముతో చేర్చినట్లు, తగరమునువెండితో చేర్చినట్లు, సీసమును తగరముతో చేర్చినట్లు, ఇనుమును సీసముతో చేర్చినట్లు, కొయ్యను ఇనుముతో చేర్చినట్లు, దారువును చర్మముతో చేర్చినట్లు, బ్రాహ్మణ ఋత్విక్కు, 3 వేదములయొక్క దేవతలయొక్క అనుగ్రహముతో యజ్ఞదోషములను నివారించును. బ్రాహ్మణ ఋత్విక్కు యజ్ఞమును ప్రకాశవంతము చేయును. (మౌనశీలుడగు ఋత్విక్కే బ్రహ్మగానుండును.)

మం. శ్లో॥ ఏష హ వా ఉదక్ప్రవణో యజ్ఞో యత్రైవం విద్బ్రహ్మా భవత్యేవం విదం
హవా ఏషా బ్రహ్మాణ మనుగాథా యతో యత ఆవర్తతే తత్తద్గచ్ఛతి [9] మానవో
బ్రహ్మైవైక ఋత్విక్కురూ నశ్వాభిరక్షత్యేవం విద్ధవై బ్రహ్మాయజ్ఞం యజమానం
సర్వాంశ్చర్త్విజోఽభి రక్షతి తస్మా దేవం విద మేవ బ్రహ్మాణం కుర్వీత నానేవం విదం
నానేవం విదమ్ [10]

తా:- బ్రాహ్మణ ఋత్విక్కు తెలిసి నిర్వహించినప్పుడు ఆ యజ్ఞము ఉత్తర దిక్కును పావనము చేయుచున్నది. ఈ క్రింద తెలిపిన రీతిగా బ్రాహ్మణ ఋత్విక్కు వేదగానము చేయుచున్నాడు. "యతో యత ఆవర్తతే తత్తద్గచ్ఛతి." (యజ్ఞనిర్వహణలో ఎక్కడ కష్టము కలిగినను బ్రాహ్మణ ఋత్విక్కు వెళ్ళును)— అశ్వము రౌతును రక్షించు విధముగా, బ్రాహ్మణ ఋత్విక్కు మాత్రమే యజ్ఞములో ఋత్విక్కులందరినీ కాపాడుచుండును. యజ్ఞమును, యజమానిని అందరిని బ్రాహ్మణ ఋత్విక్కు కాపాడుచుండును. అందువలన వేదవిజ్ఞానము, యజ్ఞ విజ్ఞానము బాగుగా తెలిసిన పండితుని మాత్రమే బ్రాహ్మణ ఋత్విక్కుగా నియమించవలెను.

పఞ్చమః ప్రపాఠకః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓమ్. యోహవై జ్యేష్ఠం చ శ్రేష్ఠంచ వేద జ్యేష్ఠశ్చ హవై శ్రేష్ఠశ్చభవతి ప్రాణో వావ
జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ [1]యోహవై వసిష్ఠం వేద వసిష్ఠో హ స్వానాం భవతి వాగ్వావ
వసిష్ఠః [2] యో హ వై ప్రతిష్ఠాం వేద ప్రతిహ తిష్ఠ త్యస్మింశ్చ లోకేఽ ముష్మింశ్చ
చక్షుర్వావ ప్రతిష్ఠా [3]యోహవై సమ్పదం వేద సంహాస్మై కామాః పద్యన్తే [1] దైవా
శ్చ మానుషాశ్చ శ్రోత్రం వావ సమ్పత్ [4] యో హ వా ఆయతనం వేదాయత
నం హ స్వానాం భవతి మనో హ వా ఆయతనమ్ [5] అథ హ ప్రాణా అహం
శ్రేయసి వ్యూదిరేఽహం శ్రేయా నస్మ్యహం శ్రేయానస్మీతి [6] తేహ ప్రాణాః
ప్రజాపతిం పితర మేత్యోచుర్భగవన్ కో నశ్శ్రేష్ఠ ఇతి

---

1. దేవాశ్చ

తా:- ఎవడు జ్యేష్ఠమును, శ్రేష్ఠమునునగు దానిని తెలిసికొనునో, అతడు జ్యేష్ఠుడు శ్రేష్ఠుడునగుచున్నాడు. ప్రాణము జ్యేష్ఠముగా శ్రేష్ఠముగా నున్నది.— వసిష్ఠమహర్షిని తెలిసికొనినవాడు తమ బృందములో, వసిష్ఠుడే అగుచున్నాడు, వాక్కే వసిష్ఠుడు.-ప్రతిష్ఠ నొందియుండిన దానిని తెలిసినవాడు ఇహ పర లోకములందు ప్రతిష్ఠితుడగును. నేత్రమే ప్రతిష్ఠ కలది.- సంపదగల దానిని, (శ్రోత్రముచే వేదశ్రవణము పిదప కర్మానుష్ఠానము, తత్ఫలము నొందుట ఇత్యాదిసంపద) నెవడు తెలిసికొనుచున్నాడో, దేవతలును మనుజులును అతని కోర్కెలు తీరునట్లు చేయుదురు. కాబట్టి శ్రోత్రమే సంపద.— ఆయతనము నెఱిగినవాడు తన బంధువులకు ఆశ్రయమగును; లేక తనతో చేరిన వారికిఆశ్రయస్థానమై యుండును. మనస్సే ఆయతనము. – అంత ప్రాణములు (ఇంద్రియములు) నేను శ్రేష్ఠుడను నేనుశ్రేష్ఠుడనని వాదము జేయ నారంభించెను.—(అప్పుడు) ఇంద్రియములు తమ తండ్రియగు ప్రజాపతి కడకువెళ్ళి భగవన్!మాయందెవరు శ్రేష్ఠులని యడిగెను.

మం. శ్లో॥ తాన్ హోవాచ యస్మిన్ వ ఉత్క్రాన్తే శరీరం పాపిష్ఠతర మివ దృశ్యేత స వశ్శ్రేష్ఠ ఇతి [7] సాహ వాగుచ్చక్రామ సా సంవత్సరం ప్రోష్య పర్యేత్యోవాచ కథమశకతర్తే మజ్జీవితు మితి యథా కలా అవదన్తః ప్రాణన్తః ప్రాణేన పశ్యన్త శ్చక్షుషా శృణ్వన్త శ్శ్రోత్రేణ ధ్యాయన్తో మనసైవ మితి ప్రవివేశ హ వాక్ [8] చక్షుర్హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్య పర్యే త్యోవాచ కథ మశ కతర్తే మ జ్జీవితు మితి యథాఽన్ధా అపశ్యన్తః ప్రాణన్తః ప్రాణేన వదన్తో వాచా శృణ్వన్త శ్శ్రోత్రేణ ధ్యాయన్తో మనసైవ మితి ప్రవివేశ హ చక్షుః [9] శ్రోత్రం హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్య పర్యేత్యోవాచ కథ మశకతర్తే మ జ్జీవితు మితి యథా బధిరా అశృణ్వన్తః ప్రాణన్తః ప్రాణేన వదన్తో వాచా పశ్యన్త శ్చక్షుషా ధ్యాయన్తో మనసైవ మితి ప్రవివేశ హ శ్రోత్రమ్ [10]

తా:- మీలో ఎవరు వెడలిపోయిన శరీరము అత్యంత మలినమై పాప భూయిష్ఠమగునో అతడే శ్రేష్ఠుడని ప్రజాపతి చెప్పెను. - వాగింద్రియము అప్పుడు దేహమునుండి బయటకువెళ్ళి, ఒక సంవత్సరము బయటనేఉండి తిరిగి వచ్చి దేహములో చేరెను. నేను లేనప్పుడు ఈ దేహము జీవించియున్నదా ? అని అడిగెను. ప్రాణము కలిగి మూగవాని వలె వినుచు, చూచుచు, మనస్సుతో ఆలోచించుచు ఈ దేహము జీవించియేయున్నది. అని సమాధానము చెప్పగా, వాగింద్రియము ఏమీ అనలేక మామూలుగా దేహములోనికి చేరియుండెను.- ఆ పిమ్మట నేత్రేంద్రియముగూడ బయటకు పోయి, ఒక సంవత్సరము బయటనేఉండి తిరిగివచ్చి దేహములో చేరెను. నేను లేని సమయములో మీరు ఏ రీతిగా ఉన్నారు ? అని అడుగగా, అంధుడు ఉన్నట్లు జీవించియే యుంటిమి అని చెప్పగా ఆ నేత్రము విని మామూలుగా శరీరములో చేరెను. - అదే రీతిగా శ్రోత్రేంద్రియముగూడ బయటకు పోయెను. ఒక సంవత్సరకాలము బయటనే ఉండివచ్చి అడిగెను. మేము చెవిటివానివలె జీవించియేయున్నామని జవాబు చెప్పగా, ఆ శ్రోత్రము తిరిగి దేహములో ప్రవేశించి మామూలుగా నుండెను.

మం. శ్లో॥ మనో హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్య పర్యేత్యోవాచ కథమశకతర్తే మజ్జీవితు
మితి యథా బాలా అమనసః ప్రాణన్తః ప్రాణేన వదన్తో వాచా పశ్యన్తశ్చక్షుషా
శృణ్వన్తశ్శ్రోత్రేణైవ మితి ప్రవివేశ హ మనః [11] అథ హ ప్రాణ ఉచ్చి
క్రమిషన్ స యథా సుహయః పడ్వీశశఙ్కూన్ సఙ్ఖిదే దేవ మితరాన్ ప్రాణాన్
సమఖిదత్తం హాభి సమేత్యోచు ర్భగవ న్నేధి త్వం నశ్శ్రేష్ఠోఽసి మోత్క్రమీ
రితి [12] అథ హైనం వాగువాచ యదహం వసిష్ఠాస్మి త్వం త ద్వసిష్ఠోఽసీత్యథ
హైనం చక్షురువాచ య దహం ప్రతిష్ఠాస్మి త్వం త త్ప్రతిష్ఠాసీతి [13] అథ హైనం
శ్రోత్రమువాచ య ద్దహం సంపదస్మి త్వం తత్సమ్పదసీ త్యథ హైనం మన ఉవాచ
యదహ మాయతన మస్మి త్వం త దాయతన మసీతి [14] నవై వాచో
నచక్షూంషి నశ్రోత్రాణి న మనాంసీత్యాచక్షతే ప్రాణా ఇత్యేవాచక్షతే ప్రాణో
హ్యేవైతాని సర్వాణి [1] భవతి [15]

తా:- ఆ పిమ్మట మనస్సు బయటకుపోయి ఒక సంవత్సరకాలముండి మరల వచ్చి, నేను లేనిది మీరెట్లుంటిరని యడుగ, మనస్సు లేనివానివలె నుంటిమని జవాబు చెప్పగా మరల మనస్సు శరీరమున ప్రవేశించెను. - తదుపరి ప్రాణము బయలుదేర నాయత్త మయ్యెను. కాని ఉత్తమాశ్వము తనను కట్టివేసిన గుంజనూడ బెఱుకునట్లు (ప్రాణము) వెలుపలకు వెళ్ళుట కుద్యమించిన వెంటనే, ముఖ్య ప్రాణము తక్కిన యావచ్ఛక్తులను శరీరమునుండి పెకలించి వైచెను. అపుడా శక్తులెల్ల ముఖ్యప్రాణము కడకువచ్చి హేభగవన్! నీవే మా స్వామి వగుము. నీవే మాయందు శ్రేష్ఠుడవు. నీవు వెడలిపోవలదని విన్నవించుకొనెను.-అప్పుడు వాక్కు ముఖ్యప్రాణమును గుఱించి నేను వశిష్ఠుడనై యుండినది (పెద్దవాడనై యుండినది) నిజముగా నీవు ప్రతిష్ఠితుడవై యున్నందు వలననేయని పలికెను.- నేను భాగ్యవంతుడనై యుండినది నీవు నిజమైన సంపద్యుక్తుడవై యుండినందు వలననేయని శ్రోత్రముచెప్పెను. అటులనే మనస్సుగూడ నేను ఆశ్రయస్థానమైయుండినది, నిజముగా నీవు ఆశ్రయమైయుండినందువలననే యని చెప్పెను. వాగింద్రియము, నేత్రేంద్రియము, శ్రోత్రేంద్రియము, మనస్సు ఇవన్నియు ప్రత్యేకముగా చైతన్యము కలిగియుండలేదు. వీటన్నిటిని ప్రాణములని ప్రజలు పిలిచెదరు. ఈ ఇంద్రియములన్నియు ప్రాణమేగాని, వేరుగాదు.

పంచమః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ సహోవాచ కిం మేఽన్నం భవిష్యతీతి య త్కించి దిద మా శ్వభ్య ఆ శకునిభ్య ఇతి
హోచు స్తద్వా ఏత దనస్యాన్న మనో హ వై నామ ప్రత్యక్షం న హ వా ఏవం విది
కిఞ్చ నానన్నం భవతీతి [1] స హోవాచ కిం మేవాసో భవిష్యతీత్యాప ఇతి హోచు

1. భవన్తి

స్తస్మాద్వా ఏత దశిష్యన్తః పురస్తా చ్చోపరిష్టా చ్చాద్భిః పరిదధతి లమ్భుకో హ వాసో భవ త్యనగ్నో హ భవతి [2] తద్దైతత్సత్యకామో జాబాలో గోశ్రుతయే వైయాఘ్రపద్యాయోక్త్వోవాచ య ద్యప్యే న చ్ఛుష్కాయ స్థాణవే బ్రూయాజ్జాయేరన్నే వాస్మిఞ్ఛాఖాః ప్రరోహేయుః పలాశానీతి [3]

తా:- ఆ ముఖ్య ప్రాణము నాకు అన్నమెక్కడనున్నది అని అడిగెను. అశ్వముమొదలుకొని పశువులవరకు సర్వప్రాణులు ఏ అన్నమును భుజించుచున్నవో,ఆ యన్నమంతయు నీదేకదా, అని ఇతర ప్రాణములు (చక్షురాదులు) చెప్పెను. ప్రత్యక్షమగు ప్రాణముపేరే అన్నము. ఈ విషయము తెలిసినవారికి సర్వము అన్నరూపమే; అనన్నము ఏదియూకాదు.- అతడు (ప్రాణము)మరల నాకు వస్త్రమెక్కడనున్నది? అని అడిగెను. జలముచే వస్త్రమని ప్రాణాదులు చెప్పిరి. అందుచేతనే భుజించువారు, మొట్టమొదట భుజించిన పిమ్మట జలముతో అన్నమును ఆచ్ఛాదించుచున్నారు. ఆ యాచమనమే వస్త్రమని తెలిసినవారికి వస్త్రములు అక్షయముగ లభించును. అతడు నగ్నముగా నెప్పుడు ఉండడు. ఈ విద్యను సత్యకామ జాబాలుడు వైయాఘ్రపద్య గోశ్రుతికి బోధించుచు అనిన దేమన,"దీనిని ఎండిన చెట్టుమ్రానుకు చెప్పినను, ఆ చెట్టు మరల చిగుర్చును"; అని.

మం. శ్లో॥ అథ యది మహ జ్జిగమిషే దమావాస్యాయాం దీక్షిత్వా పౌర్ణమాస్యాం రాత్రౌ సర్వౌషధస్య మన్థం దధి మధునో రుపమథ్య జ్యేష్ఠాయ శ్రేష్ఠాయ స్వా హేత్యగ్నా వాజ్యస్య హుత్వా మన్థే సమ్పాత మవనయేత్ [4] వసిష్ఠాయ స్వాహే త్యగ్నా వాజ్యస్య హుత్వా మన్థే సమ్పాత మవనయే త్ప్రతిష్ఠాయై స్వాహేత్యగ్నా వాజ్యస్య హుత్వా మన్థే సంపాత మవనయే త్సమ్పదే స్వాహేత్యగ్నా వాజ్యస్య హుత్వా మన్థే సమ్పాతమవనయే దాయతనాయ స్వాహేత్యగ్నా వాజ్యస్య హుత్వామన్థే సమ్పాత మవనయేత్ [5] అథ ప్రతిసృప్యాఞ్జలౌ మన్థమాధాయ జపత్యమో నామాస్యమా హి తే సర్వమిదం సహి జ్యేష్ఠః శ్రేష్ఠో రాజాఽధిపతిః సమా జ్యైష్ఠ్యం శ్రైష్ఠ్యం రాజ్యమాధిపత్యం గమయ త్వహమేవేదం సర్వమసానీతి [6]

తా:- (ఈ మంత్రములన్నియు మహత్వ సిద్ధుల నిమిత్తము ఉచ్చరించును. మంథనమను యజ్ఞము చేయుటకు విధానములు తెలుపబడినవి) ప్రాణవిజ్ఞానము తెలిసినవారు మహత్వ సిద్ధుల నిమిత్తము ఈ యజ్ఞ విధానములను తెలిసికొని ఆచరించవలెను, అమావాస్య గడచిన వెంటనే యాగదీక్ష ప్రారంభించవలెను. పౌర్ణమీ రోజున పూర్తి చేయవలెను. పౌర్ణమీదినమున ఒక పాత్రలో పెరుగు, తేనె, సర్వ మూలికలువేసి కలిపి దానిని హవిస్సుగా యజ్ఞాగ్నిలో సమర్పించవలెను. "జ్యేష్ఠాయ, శ్రేష్ఠాయస్వాహా" అను మంత్రములనుచెప్పి హవిస్సును వ్రేల్చవలెను. మిగిలిన

సర్మాల్యమును చెత్తకుప్పలో, విడిగా వేయవలెను - "వసిష్ఠాయస్వాహా" అను మంత్రములతో మరల హవిస్సులను చెమర్పించవలెను. మిగిలిపోయినవన్నియు ఒక మూలగా పారవేయవలెను. ఆజ్యధారలతో "స్వాహా" అనుమంత్రములు ప్పుచు ప్రత్యేకముగా ఏర్పరచిన అగ్నిలో హవిస్సులను సమర్పించవలెను. ఐశ్వర్యపు నిమిత్తము ప్రత్యేకముగా హవిస్సులను పైన తెలిపిన విధానములో సమర్పించవలెను. అదే విధానములో గృహముల నిమిత్తముగూడ హవిస్సులను ఆజ్యధారలతో సమర్పించవలెను - హవిస్సులుగల కుండ చేతిలో పట్టుకొని మంత్రములు పఠించవలెను. "ఇదం సహి జ్యేష్ఠః, శ్రేష్ఠః, రాజాధిపతిః" అను మంత్రిముసు చదువవలెను. ఈ ప్రాణదేవత, సకల సంపదలను, ఆయురారోగ్య భాగ్యములను ప్రసాదించవలెనని ప్రార్థించవలెను.

మం. శ్లో॥ అథ ఖల్వేత యర్చా [1] పచ్ఛ ఆచామతి తత్సవితు ర్వృణీమహ ఇత్యాచామతి వయం దేవస్య భోజన మి త్యాచామతి శ్రేష్ఠం సర్వధాతమ మి త్యాచామతి తురం భగస్య ధీమహీతి సర్వం పిబతి, నిర్ణిజ్య కంసం చమసం వా పశ్చా దగ్నేః సంవిశతి చర్మణి వా స్థణ్డిలే వా వాచం యమోఽప్రసాహః సయది స్త్రియం పశ్యే త్సమృద్ధం కర్మేతి విద్యాత్ [7] త దేషశ్లోకః. యదా కర్మసు కామ్యేషు స్త్రియం స్వప్నేషు పశ్యతి, సమృద్ధిం తత్ర జానీయా త్తస్మిన్ స్వప్న నిదర్శనే తస్మిం స్వప్న నిదర్శనే [8]

తా:- పిమ్మట యీ ఋక్కు మంత్రమును పఠించుచు ప్రతి అడుగులోను ఆచమనము చేయవలెను. పఠించవలసిన మంత్రము, "తత్సవితుర్వృణీ మహే, వయం దేవస్యభోజనం, శ్రేష్ఠం సర్వథా తమమ్, తురంభగస్య ధీమహి." ఆచమనములన్ని చేసిన పిమ్మట కాంస్యపాత్రను శుభ్రముచేసి, జలము త్రాగవలెను. తృప్తిగా అన్నమును భక్షించవలెను. ఆ పిమ్మట అగ్ని కుండమునకు ప్రక్కనే, జింకచర్మముపైనగాని, నేలమీదగాని పరుండవలెను. వాక్కును మనస్సును నియమములో నుంచుకొనవలెను. స్వప్నములో స్త్రీ కనిపించినచో, ఈ యజ్ఞము సఫలమైనట్లుగా భావించవలెను.—

పంచమః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం. శ్లో॥ శ్వేతకేతు ర్హారుణేయః పఞ్చాలానాం సమితి మేయాయ తం హ ప్రవాహణో జైబలి రువాచ కుమారా ను త్వాశిషత్పితేత్యను హి భగవ ఇతి [1] వేత్థ యదితోఽధి ప్రజాః ప్రయన్తీతి న భగవ ఇతి వేత్థ యథా పునరావర్తన్త - 3- ఇతి న భగవ ఇతి వేత్థ పథో ర్దేవయానస్య పితృయాణస్యచ వ్యావర్తనా-3-ఇతి న భగవ ఇతి [2] వేత్థ యథాఽసౌ లోకో న సమ్పూర్యత ?- ఇతి న భగవ ఇతివేత్థ యథా పఞ్చమ్యా మాహుతా వాపః పురుషవచసో భవన్తీతి నైవ భగవ ఇతి [3]

తా:- ఆరుణ ముని పౌత్రుడగు శ్వేతకేతువు, ఒకప్పుడు పాంచాలరాజ్య భవనమునకు వచ్చెను. జీబలి పుత్రుడగు ప్రవాహణుడు అను రాజు శ్వేతకేతువును చూచి యిట్లు ప్రశ్నించెను. "వత్సా ! మీ తండ్రి, అన్ని విద్యలను బోధించియున్నాడు గదా !" "స్వామీ మా నాన్నగారు అన్నియు బోధించియున్నారు" అని జవాబు చెప్పెను. ప్రవాహణుడు:- సృష్టింపబడిన జీవులందరు ఇక్కడనుండి యెక్కడకు వెళ్ళుచున్నారో నీకు తెలియునా? శ్వేతకేతువు:- స్వామీ ! నాకు తెలియదు. ప్రవాహణ:- దేవయాన మార్గమును గురించి పితృయానమార్గమును గురించి అన్ని వివరములు నీకు తెలియునా ? శ్వేత :- గురుదేవా ! నాకు తెలియదు. ప్రవాహణ :- ఇతర లోకములు ఎందుకు ఇక్కడ

1. పృచ్ఛ్య

నుండి వెళ్ళిన జనులచే సంపూర్ణము కావో నీకు తెలియునా ? శ్వేత :- రాజా ! నాకు తెలియదు. ప్రవాహణ:- పంచమ హవిస్సు, జలము, పురుషుడు అను సంజ్ఞ నెట్లు పొందునో నీకు తెలియునా ? శ్వేత :- స్వామీ నాకు తెలియదు.

మం. శ్లో॥ [1] అథను కిమనుశిష్టోఽవోచథా యోహీమాని నవిద్యాత్కథం సోఽనుశిష్టో [2] బ్రవీ
తేతి స హాయస్తః పితు రర్ధ మేయాయ తం హోవాచానను శిష్య వావ కిల మా
భగవా నబ్రవీ దను త్వాఽశిషమితి [4] పఞ్చ మా రాజన్య బన్ధుః ప్రశ్నా నప్రాక్షీ
త్తేషాం నైకఞ్చ నాశకం వివక్తు మితి స హో వాచ యథా మా త్వం తదైతా నవదో
యథాహ మేషాం నైకఞ్చ న వేద యద్యహ మిమా న వేదిష్యం కథం తే
నావక్ష్య మితి [5]

తా:- నీవు సరిగా నేర్చుకొనలేదు గదా ! నేను విద్యను నేర్పియున్నానని నీ వెంమలకు చెప్పియుంటివి? ఈ ప్రశ్నలకు తగు ఉత్తరములను దెలియని నీవు తెలిసినవాడనని ఎట్లు చెప్పితివని ప్రవాహణు డడిగెను. శ్వేతకేతువు మనస్సున నొచ్చుకొని తండ్రికడకు వచ్చి నాకు విద్యను పూర్తిగా నేర్పితినని ఎందులకు జెప్పితిరని తండ్రి నడిగెను.- రాజర్షియగు ఆ ప్రవాహణుడు నన్ను ఐదు ప్రశ్నలడిగెను. ఆ ప్రశ్నలయందొక్క ప్రశ్నకైనను నేను ఉత్తరము జెప్ప శక్తుడను కాలేదని ఆ ప్రశ్నలను తండ్రికి వినిపించెను. అందులకు తండ్రి, ఇప్పుడు నీవు నన్నడిగిన ప్రశ్నలను నేనును ఇప్పుడే వినుచున్నాను. ఇందులో నేదిగూడ నాకు తెలియదు. ఈ సమాధానములు నాకు దెలిసియుండిన నేను నీకెందులకు చెప్పకుందును ? అని జవాబు చెప్పెను.

మం. శ్లో॥ సహ గౌతమో రాజ్ఞోఽర్ధ మేయాయ తస్మైహ ప్రాప్తాయార్హాంచకార స హ ప్రాత
స్సభాగ ఉదేయాయ తం హోవాచ మానుషస్య భగవన్గౌతమ విత్తస్య వరం
వృణీథా ఇతి స హోవాచ తవైవ రాజన్ మానుషం విత్తం యా మేవ కుమార
స్యాన్తే వాచ మభాషథా స్తా మేవమే బ్రూహీతి [6] సహ కృచ్ఛ్రీ బభూవతంహ
చిరం వసేత్యాజ్ఞాపయాఞ్చకార తం హోవాచ యథా మా త్వం గౌతమా వదో
యథేయం న ప్రా క్త్వత్తః పురా విద్యా బ్రాహ్మణా న్గచ్ఛతి తస్మాదు సర్వేషు లోకేషు
క్షత్ర స్యైవ ప్రశాసన మభూదితి తస్మై హోవాచ [7]

తా:- ఆ మాటలు విని తండ్రియగు గౌతముడు రాజగు ప్రవాహణునిపద్దకు వెళ్ళెను. రాజతనికి యోగ్యమగు సత్కార మొనర్చెను. (మరల) గౌతమునుని మరుసటి దిన ముదయమునసే రాజుకడకు వెళ్లెను. ఆ రాజర్షి ఓ గౌతమా ! మనుష్యులకు గావలసిన సమస్త సంపదలను నీవు అడుగవచ్చు ననెను. అంత గౌతముడు మహారాజా !

---

1. అధాను 2. బ్రూహీతేతి

ఆ సంపద నీయొద్దనే యుండనిండు. నా పుత్రు నడిగిన ప్రశ్నలకు త్తరమగు తత్వమునే నాకు బోధింపుమనెను. అందులకు ప్రవాహణుడు కొంచెము అలోచనచేసి. నీ విచ్చట బహుకాలము బ్రహ్మచర్యవ్రతముతో నివసించవలెను. అని ఆజ్ఞాపించెను. కొంతకాలము జరిగిన పిమ్మట ఓ గౌతమమునీ, ఇప్పుడు నీకు నేను బోధించు విద్యను శ్రవణముచేయుము. పూర్వము ఈ విద్య బ్రాహ్మణులకు బోధించియుండలేదని, పరంపరగా రాజులకు మాత్రమే ఉపదేశింపబడుచున్నదని అర్థమగుచున్నది. అందువలన క్షత్రియులయొక్క ప్రకాశమే సర్వవ్యాప్తమైయుండెను: బోధింపుమని కోరినందువలన ఈ విధముగా బోధించెను. (ఇంతవరకు పంచాగ్నివిద్య క్షత్రియుల అధీనములోనే ఉంచెను. క్షత్రియ పరంపరగానున్న విద్యను ఇప్పుడే బ్రాహ్మణునకు బోధింపబడెను.)

పంచమః ప్రపాఠకః - చతుర్థః ఖండః

మం. శ్లో॥ అసౌ వావ లోకో గౌతమాగ్ని స్తస్యాదిత్య ఏవ సమి ద్రశ్మయో ధూమోఽహ
రర్చి శ్చన్ద్రమా అఙ్గారా నక్షత్రాణి విస్ఫులిఙ్గాః [1] తస్మి న్నే తస్మి న్నగ్నౌ
దేవా శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుతే స్సోమో రాజా సమ్భవతి [2]

తా:- ఓ గౌతమ ఋషి ! ఈ లోకమే అగ్నిగా నున్నది. ఆదిత్య భగవానుడే సమిధ. కిరణములే ధూమను: పగలే జ్వాల. చంద్రుడు అగ్ని, నక్షత్రములన్నియు కిరణములు: ఇంద్రియాభిమాన దేవతలు ఈయగ్నిలో శ్రద్ధ అను ఆహుతి నొసంగుచున్నారు. ఆ హవిస్సుల వలన సోమరాజు జన్మించును.

పంచమః ప్రపాఠకః — పఞ్చమః ఖండః

మం. శ్లో॥ పర్జన్యో వావ గౌతమాగ్ని స్తస్య వాయురేవ సమిదభ్రం ధూమో విద్యు
దర్చి రశని రఙ్గారా హ్రాదనయో విస్ఫులిఙ్గాః [1] తస్మిన్నేతస్మిన్న గ్నౌ
దేవా స్సోమం రాజానం జుహ్వతి తస్యా ఆహుతేర్వర్షం సమ్భవతి [2]

తా:- ఓ గౌతమా ! పర్జన్యుడే (వర్షదేవతయే) లేక ఇంద్రుడే అగ్ని వాయువే సమిత్తు; మేఘములే పొగ. మెఱుపే జ్వాల (ప్రకాశము), పిడుగే అగ్ని. గడగడయను శబ్దమే అగ్నికిరణములు. - ఈ అగ్నియందు దేవతలు సోమరాజునకు ఆహుతి నొసగుదురు. ఆ యాహుతినుండి వర్షము కురియుచున్నది.

పంచమః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ పృథివీ వావ గౌతమాగ్ని స్తస్యా స్సంవత్సర ఏవ సమిదాకాశో ధూమో
రాత్రి రర్చి ర్దిశోఽఙ్గారా అవాన్తర దిశో విస్ఫులిఙ్గాః [1] తస్మి న్నేతస్మి
న్నగ్నౌ దేవా వర్షం జుహ్వతి తస్యా ఆహుతే రన్నం సమ్భవతి [2]

తా:— పృథివియే అగ్ని, సంవత్సరములే సమిత్తులు, ఆకాశమే ధూమము. రాత్రియే జ్వాల. దిక్కులే అగ్ని. విదిక్కులే (దిక్కుల మూలలు) కిరణములు — ఈ అగ్నియందు దేవతలు వర్షమును హవన మొనర్తురు. ఆ యాహుతులచే అన్నము పుట్టును.

పంచమః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ పురుషో వావ గౌతమాగ్ని స్తస్య వాగేవ సమిత్ప్రాణో ధూమో జిహ్వాఽర్చి శ్చక్షు రఙ్గారా శ్శ్రోత్రం విస్ఫులిఙ్గాః [1] తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాఅన్నం జుహ్వతి తస్యా ఆహుతే రేతస్సమ్భవతి [2]

తా:- ఓ గౌతమా! ఈ పురుషుడే అగ్ని. వాక్కు సమిధ. ప్రాణమే పొగ. జిహ్వయే జ్వాల. నేత్రములే అగ్ని. శ్రోత్రములే అగ్ని కిరణములు.— ఈ ఆయగ్నిలో దేవతలు అన్నమును హోమము చేయుచున్నారు. ఆ యాహుతుల వలన రేతస్సు పుట్టుచున్నది.

పంచమః ప్రపాఠకః — అష్టమః ఖండః

మం. శ్లో॥ యోషా వావ గౌతమాగ్ని స్తస్యా ఉపస్థ ఏవ సమి ద్య దుప మన్త్రయతే స ధూమో యోని రర్చి ర్యదన్తః కరోతి తేఽ ఙ్గారా అభి నన్దా విస్ఫులిఙ్గాః [1] తస్మి న్నే తస్మిన్నగ్నౌ దేవా రేతో జుహ్వతి తస్యాః ఆహుతేర్గర్భ స్సమ్భవతి. [2]

తా:- ఓ గౌతమా ! యువతియే అగ్ని. ఉపస్థయే సమిధ. సంకేతమే పొగ. యోనియే జ్వాల. మైథునమే అగ్ని. రతి సుఖమే కిరణములు. —ఈ యగ్నిలో ఇంద్రియాధిదేవతలు రేతస్సును హోమము చేసెదరు. ఆ యాహుతి నుండి గర్భము పుట్టుచున్నది.

(ఈ రీతిగా శ్రద్ధ, సోముడు, వర్షము, అన్నము, వీర్యము — ఈ జలాహుతులను క్రమముగా ద్యులోక, పర్జన్య, పృథివి, పురుష, యోషాగ్నులలో హోమము చేయుటవలన పురుషుడు జన్మించుచున్నాడు. 5వ ఆహుతివలన జలము ఈ రీతిగా పురుష (జీవ) సంజ్ఞను పొందుచున్నది.)

పంచమః ప్రపాఠకః—నవమః ఖండః

మం. శ్లో॥ ఇతితు పఞ్చమ్యా మాహుతా వాపః పురుషవచసో భవన్తీతి స ఉల్బావృతో గర్భో దశ వా నవవా మాసా నన్త శ్శయిత్వా యావద్వాఽథ జాయతే [1] స జాతో యావదా యుషం జీవతి తం ప్రేతం దిష్ట మితోఽగ్నయ ఏవ హరన్తి యత ఏవేతో యత స్సమ్భూతో భవతి [2]

తా:- ఈ రీతిగా జలమే పురుషుడను సంజ్ఞకలవాడగును. జరాయువను పలుచని సంచితో చుట్టబడిన ఆ శిశువు (గర్భము) తొమ్మిది లేక పది నెలలు మాతృగర్భములో పరుండి ఆ పిమ్మట జన్మించును.— పుట్టినవాడు ఆయుస్సున్నంత కాలము బ్రతుకును. చచ్చినవాని నిచ్చటనుండి ఆ యా అగ్నులు వాని వాని కర్మానుసారము తత్ లోకములను గొంపోవును. అతడు ఏ అగ్ని నుండి వచ్చియున్నాడో ఏ అగ్నులచే పుట్టియున్నాడో ఆ యగ్నులే వానిని దీసికొనిపోవును. (ఈ వివరములన్నియు ప్రథమ ప్రశ్నకు సమాధాన భూమికగా తెలుపబడియున్నవి.)

పంచమః ప్రపాఠకః — దశమః ఖండః

మం. శ్లో॥ తద్య ఇత్థం విదుః యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేఽర్చిష మభి
సమ్భవ న్త్యర్చిషోఽహ రహ్న ఆపూర్యమాణపక్ష మాపూర్యమాణపక్షాద్యాన్ షడుద
జ్ఙేతి మాసాం స్తాన్ [1] మాసే భ్యస్సంవత్సరం సంవత్సరా దాదిత్య మాదిత్యా
చ్చన్ద్రమసం చన్ద్రమసో విద్యుతం తత్పురుషోఽమానవస్స ఏనా న్బ్రహ్మ
గమయత్యేష దేవయానః పన్థా ఇతి [2]

తా:- ఈ పైన చెప్పియున్న జ్ఞానము నొందినవారు మఱియు అరణ్యమునందు శ్రద్ధచే తప మాచరించు వారు, అర్చి రాది (కాంతి పంతమగు) లోకములను పొందుదురు. అచ్చటినుండి అహర్లోక శుక్లపక్ష ఉత్తరాయణ ములు,-సంవత్సరము, ఆదిత్యుడు, చంద్రుడు, విద్యుత్తు, ఈ మార్గమున వెళ్ళుదురు. అచ్చట అమానుషుడగు పురుష డుండును. అతడు వానిని బ్రహ్మలోకమును చేర్చును. ఇది దేవయాన మార్గము.

మం. శ్లో॥ అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్త మి త్యుపాసతే తే ధూమ మభిసమ్భవన్తి,ధూమా
ద్రాత్రిం రాత్రే రపరపక్ష మపరపక్షాద్యాన్ షడ్దక్షిణైతి మాసాం స్తాన్నైతే సంవత్సర
మభిప్రాప్నువన్తి [3] మాసేభ్యః పితృలోకం పితృలోకా దాకాశ మాకాశా చ్చన్ద్ర
మస మేష సోమో రాజా తద్దేవానా మన్నం తం దేవా భక్షయన్తి [4]

తా:- ఈ ప్రదేశములోనేయుండి ఇష్టాపూర్తములగు పుణ్యకర్మలను చేయుచు, దాన ధర్మములను చేయు చుండువారు ధూమమయలోకములకు వెళ్ళుదురు. అచ్చటనుండి, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనము — ఆ పిమ్మట పితృలోకము, గగనమార్గము, చంద్రమార్గము చేరెదరు. (అనగా ఆయా అభిమాన దేవతలను చేరెదరు). చంద్రుడే సోమరాజు, అతడు దేవతలకు భోజనము. దేవతలు అతనిని భుజించెదరు. ఇంద్రియభోగముల ననుభవించువారు, ఆ దేవతలు ఇచ్చినవానినే అనుభవించవలెను.

మం. శ్లో॥ తస్మి న్యావత్సమ్పాత ముషిత్వాఽథైత మేవాధ్వానం పునర్నివర్తన్తే యథేత
మాకాశమా కాశా ద్వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి ధూమోభూత్వాఽభ్రం
భవతి [5] అభ్రం భూత్వా మేఘో భవతి మేఘో భూత్వా ప్రవర్షతి త ఇహ వ్రీహి

యవా ఓషధివనస్పతయ స్తిలమాషా ఇతి జాయన్తేఽతో వై ఖలు దుర్నిష్ప్రపతరం యోయో హ్యన్న మత్తి యో రేత స్సించతి తద్భూయ ఏవ భవతి [6] త ద్య ఇహ రమణీయ చరణా అభ్యాశో హ యత్తే రమణీయాం యోని మాపద్యేరన్ బ్రాహ్మణ యోనిం వా క్షత్రియయోనిం వా వైశ్యయోనిం వాఽథ య ఇహ కపూయచరణా అభ్యాశో హ యత్తే కపూయాం యోని మాపద్యేరన్ శ్వయోనిం వా సూకరయోనిం వా చణ్డాల యోనిం వా [7]

తా:- ఆ పిమ్మట కర్మక్షయమగునంతవరకు అచ్చటనేఉండి, తిరిగి యీ క్రింది తెలిపిన మార్గములో వచ్చెదరు: ఆకాశము, వాయువు, ధూమము, మేఘము.- పిమ్మట ఆ మేఘమునుండి వర్షముగానగును. తరువాత, వడ్లు గోధుమలు, ఓషధులు, వనస్పతులు, మొదలగునవి ఉద్భవించును. అక్కడనుండి ఆయా పదార్థముల రూపములలో జీవులు మరల బయటకు వచ్చుటకు చాలా కష్టముననుభవించుదురు. మానవులు ఏయే ఆహారమును భుజించెదరో, మరల ఆ రేతస్సేచన మూలముగా స్త్రీలనుండి అన్న గత ప్రాణులుగా జీవులు పుట్టును.- మఱియు ఈ ధాన్యాది రూపముతో నుండిన జీవులు. ఎవరు పూర్వము మంచి యాచరణ శీలురైయున్నారో, వారుత్తమ యోనులందు తిరిగి జన్మింతురు. అనగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులై పుట్టుదురు. ఎవరు దురాచారులై యుండిరో, వారు వెనువెంటనే నీచయోనులలో పుట్టుదురు. కుక్క, పంది లేక చండాలాదులై పుట్టుదురని భావము.

మం. శ్లో॥ అ థైతయోః పథోర్న కతరేణ చ న తా నీమాని క్షుద్రాణ్య సకృదావర్తీని భూతాని భవ న్తి జాయస్వ మ్రియస్వేత్యేత త్తృతీయం స్థానం తేనాసౌ లోకో న సంపూర్యతే తస్మా జ్జుగుప్సేత తదేషశ్లోకః [8] స్తేనో హిరణ్యస్య సురాం పిబంశ్చ గురో స్తల్ప మావసన్ బ్రహ్మహాచ, ఏతే పత న్తి చత్వారః పంచమశ్చాచరం స్తైరితి [9] అథ హ య ఏతానేవం పఞ్చాగ్నీన్ వేద న సహతై[1] రథాచరన్ పాప్మనా లిప్యతే శుద్ధః పూతః పుణ్యలోకో భవతి య ఏవం వేద య ఏవం వేద [10]

తా:- ఎవరీ ధర్మ కర్మములను చేయరో, వారీ రెండు మార్గములయందు నొక దానితోను చేరక, సారె సారెకు జనన మరణములను నీ మూడవ గతినే పొందుదురు. అందుచేత పరలోకము సంపూర్ణముగాదు. అందువల్లనే నిషిద్ధ కర్మలను పూర్తిగా వదలవలయునను నిది విధి. ఈ విషయములో శ్లోకమున్నది.- సువర్ణము దొంగిలించుట, సురాపానము చేయుట, గురుపత్నీ సంగమము, బ్రహ్మహత్య, ఈ దుష్కర్మలను ఆచరించు వారును. ఈ 4 పాపములు చేయువారికి సహాయ మొనర్చువారును మహాపాపులై పతితులగుదురు. ఇవే పంచ మహాపాతకములు: ఇట్లున్నను పంచాగ్ని జ్ఞానముగలవాడు (ఒకప్పుడు) అట్టివారితో వ్యవహరించినను అతడు పాపముచే నంటబడడు. ఈ విధానములు తెలిసినవాడు పరిశుద్ధుడై, పవిత్రుడై పుణ్యలోకములను పొందును. (పంచాగ్ని జ్ఞానము మహోన్నతమైనదని తెలియ వలెను.)

---

1. రహ్యాచరన్

పంచమః ప్రపాఠకః — ఏకాదశః ఖండః

మం. శ్లో॥ ప్రాచీనశాల ఔపమన్యవః సత్యయజ్ఞః పౌలుషి రిన్ద్రద్యుమ్నో భాల్లవేయో జన శ్శార్కరాక్ష్యో బుడిల అశ్వతరాశ్విస్తే హైతే మహాశాలా మహాశ్రోత్రియాః సమేత్య మీమాంసాం చక్రుః కో న ఆత్మా కిం బ్రహ్మేతి [1] తే హ సంపాదయాంచక్రు రుద్దాలకో వై భగవన్తోఽయ మారుణిః సంప్రతి మమాత్మానం వైశ్వానర మధ్యేతి తం హన్తా భ్యాగచ్ఛా మేతితం హాభ్యాజగ్ముః [2] స హ సమ్పాదయాం చకార ప్రక్ష్యన్తి మామిమే మహాశాలా మహాశ్రోత్రియా స్తేభ్యో న సర్వ మివ ప్రతి పత్స్యే హన్తాహ మన్య మభ్యనుశాసా నీతి [3] తాన్హో వాచాశ్వపతి ర్వై భగవన్తోఽయం కైకేయ స్సమ్ప్రతి మమాత్మానం వైశ్వానర మధ్యేతి తం హన్తా భ్యాగచ్ఛా మేతి తం హా భ్యాజగ్ముః [4]

తా:— (వైశ్వానరాత్మను గురించి) ఉపమన్యు పుత్రుడు ప్రాచీన శాలుడును, పులుషముని కుమారుడు సత్యయజ్ఞుడును, భాల్లవిఋషి పుత్రుడు ఇంద్రద్యుమ్నుడును, శర్కరాక్ష్యుని పుత్రుడు జనుడును, అశ్వతరాశ్వముని కుమారుడు బుడిలుడు అను నీ మహా గృహస్థులు, వేదవిజ్ఞానమును తెలిసినవారు. వీరందరును ఒకచోట సమావేశమై ఆత్మయనగా ఎవరు ? పరబ్రహ్మము ఎవరు? అని సమాలోచించి.. ఉత్తమమునులగు నీ ఐదుగురును సద్గురువునుచేరవలె నని సంకల్పించినవారై అరుణముని పుత్రుడు ఉద్దాలక మహర్షి వైశ్వానరాత్మ విద్యను తెలిసినవాడని విని, వారి వద్దకు వెళ్ళుటకు నిశ్చయించుకొనిరి. వెంటనే ఉద్దాలక మహర్షిసన్నిధికి వెళ్ళిరి.. అప్పుడా యుద్దాలకముని ఈ రీతిగా ఆలోచించెను. "మహావేదవిదులగు నీ గృహస్థులు బ్రహ్మవిద్యను తెలిసికొనుటకై నా వద్దకు వచ్చియున్నారు. బ్రహ్మ విద్యను సమగ్రముగా బోధించుటకు నేను సమర్థుడనుకాను; మరియొక ఆచార్యుని యొద్దకు పంపించుట మంచిది.". ఉద్దాలకుడు వచ్చిన వారిని జూచి "పూజ్యులగు బ్రాహ్మణులారా ! కేకయ పుత్రుడగు అశ్వపతియను రాజు వైశ్వానరాత్మను చక్కగా దెలిసికొనియున్నాడు, అతనికడకు వెళ్ళుదుముగాక" యని చెప్పి అందఱు గలసి యా రాజుకడకు వెడలిరి.

మం. శ్లో॥ తేభ్యో హ ప్రాప్తేభ్యః పృథగర్హాణి కారయాంచకార స హ ప్రాతః సంజిహాన ఉవాచ న మే స్తేనో జనపదే న కదర్యో న మద్యపో నానాహితాగ్ని ర్నావిద్వా న్న స్వైరీ స్వైరిణీ కుతో యక్ష్యమాణో వైభగవన్తోఽహ మస్మి యావ దేకైకస్మా ఋత్విజే ధనం దాస్యామి తావ ద్భగవద్భ్యో దాస్యామి వసన్తు భగవన్త ఇతి [5] తే హోచుర్యేనహైవార్థేన పురుషశ్చరేత్తం హైవ వదే దాత్మాన మేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి త మేవ నో బ్రూహీతి [6] తాన్ హోవాచ ప్రాత ర్వః ప్రతివక్తాస్మీతి తే హ సమిత్పాణయః పూర్వాహ్ణే ప్రతిచక్రమిరే తాన్ హానుపనీయై వైతదువాచ [7]

తా:- అక్కడకు వచ్చిన యా గృహస్థులకు రాజు చక్కని స్వాగతమిచ్చి సత్కరించెను. మఱునటి దినము ప్రాతఃకాలమున రాజు ఆ ఋషులకు కావలసినంత ధన మొసంగ బోయెను. అతిథులు దానికి సమ్మతింపనందున అయ్యా! నా రాజ్యమున దొంగలులేరు, లుబ్ధులులేరు. అందులులేరు. అగ్నిహోత్రము చేయనివారులేరు. బుద్ధిహీనులగు వారులేరు. శత్రువులులేడు. నాకు వైరభావము లేదు. నేను ఈ మహాయజ్ఞమును చేయువాడనైయున్నాను. ఒక్కొక్క ఋత్విజునకు ఎంత ధన మిచ్చెదనో తమకును ఒక్కొక్కరికి అంతే ధనము నిచ్చెదను. కావున తామిచ్చటనేయుండి నా యజ్ఞమును పూర్ణము గావించి, నాచే నీయబడు ధనమును స్వీకరింపవలెనని ప్రార్థించుచున్నాను. - ఆ గృహస్థులకు ముని ఈరీతిగా బదులు పలికిరి. దేని నడుగు నుద్దేశ్యమున మనుష్యుడు తన కడకువచ్చి యుండునో, అద్దానినే అతనికివ్వవలెను. వైశ్వానరాత్మవిద్యను నీవు చక్కగా దెలిసిన వాడవై యున్నావు. ఆ విద్యను మాకు బోధించవలెను. ధన వాంఛతో మేమిచ్చటకు రాలేదు. విద్యార్థులమై వచ్చియున్నాము. అని చెప్పిరి.- మీకా విద్య కావలసినచో, ఉదయముననే మీర లిక్కడకు రావలెను. అని రాజు కోరెను. మరునటిరోజు ప్రాతఃకాలమున వారందరు సమిత్పాణులై రాజుగారి భవనమునకు వెళ్ళిరి. అప్పుడు రాజు ఈ రీతిగా బోధించుటకు ప్రారంభించెను. రాజు తాను ఉపనయనదీక్ష వారలకు చేసియుండకపోయినను బోధించుటకు నిశ్చయించుకొనెను.

పంచమః ప్రపాఠకః — ద్వాదశః ఖండః

మం. శ్లో॥ ఔపమన్యవ కం త్వ మాత్మాన ముపాస్స ఇతి దివమేవ భగవోరాజ న్నితి హోవా
చైష వై సుతేజా ఆత్మా వైశ్వానరోఽ యం త్వమాత్మాన ముపాస్సే తస్మా త్తవ
సుతం ప్రసుత మాసుతం కులే దృశ్యతే [1] అత్స్యన్నం పశ్యసి ప్రియ మత్త్యన్నం
పశ్యతి ప్రియం భవ త్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏత మేవమాత్మానం వైశ్వానర
ముపాస్తే మూర్ధా త్వేష ఆత్మన ఇతి హోవాచ మూర్ధా తే వ్యపతిష్యద్యన్మాం నాగమిష్య
ఇతి [2]

తా:- ఔపమన్యూ! ఆత్మను నీవు ఏ రీతిగా ఉపాసించితివో చెప్పుము ? అని రాజు ప్రశ్నించెను. ఔప:- మహారాజా ! వైశ్వానరాత్మను ద్యులోకముగా ఉపాసించుచున్నాను. అశ్వపతిరాజు:- నీవుపాసించు ద్యులోకము సుతేజము అను వైశ్వానరాత్మ, అది పూర్ణాత్మకాదు. అందువలన నీ వంశములో సుత, ప్రసుత, అసుత అను సోమరసము యజ్ఞములో కనిపించును. ప్రియపదార్థములను చూచెదవు. నీ వంశములోనివారు సత్కర్మానుష్ఠానపరులగుదురు. అంత వరకే.- అన్నమును నీవు తృప్తిగా భుజించెదవు. అవసరమైనంత అన్నమును వంట చేయగలవు. ప్రియమైన దానిని పొందుదువు. ఈ సుతేజమను వైశ్వానరాత్మ నుపాసించువాడు అన్నమును భుజించును. ప్రియమును బడయును. అతని కాలమందు బ్రహ్మవర్చ స్సగపడును. ఇది పూర్ణాత్మయొక్క శిరస్సు (మాత్రమే), నీవు నా దగ్గరకు రాకయుండినచో నీ తల క్రింద పడిపోయియుండెడిదని రాజు చెప్పెను. ("సుత" అనగా ఒకే రోజు చేయునట్టి యాగము నిమిత్తము పిండిన సోమరసము. "ప్రస్తుత" అనగా జ్యోతిష్టోమాది యాగముల నిమిత్తము పిండిన సోమరసము. "అసుత" అనగా చాలా రోజులు జరుపునట్టి సత్రయాగాదుల నిమిత్తము పిండునట్టి సోమరసము.)

పంచమః ప్రపాఠకః — త్రయోదశః ఖండః

మం. శ్లో॥ అథ హోవాచ సత్యయజ్ఞం పౌలుషిం ప్రాచీనయోగ్య కం త్వ మాత్మాన ముపాస్స ఇత్యాదిత్య మేవ భగవో రాజన్నితి హోవాచైష వై విశ్వరూప ఆత్మా వైశ్వానరోఽయం త్వ మాత్మాన ముపాస్సే తస్మాత్తవ బహు విశ్వరూపం కులే దృశ్యతే [1] ప్రవృత్తోఽశ్వతరీరథో దాసీ నిష్కోఽత్స్యన్నం పశ్యసి ప్రియ మత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏత మేవ మాత్మానం వైశ్వానర ముపాస్తే చక్షుష్ట్వేత దాత్మన ఇతి హోవాచాన్ధో ఽభవిష్యో యన్మాం నాగమిష్యఇతి [2]

తా:- అశ్వపతిరాజు సత్యయజ్ఞు నడిగెను. ఓ ప్రాచీన యోగ్యుడా ! నీవు దేనిని ఆత్మయని ఉపాసింతువు ?. మహారాజా ! నేను సూర్యునుపాసింతును. నీవు పూర్ణాత్మయని ఉపాసించునది విశ్వరూపమను వైశ్వానరాత్మను మాత్రమే. అందువలన నీ కులమునందు సాధనసంపత్తి సమగ్రముగా లభించును.- అశ్వములు, రథములు, దాస దాసీ జనులు, వెండి బంగారము, నీకు ప్రాప్తమగును. నీవు సమస్త భోగముల ననుభవింతువు. నీని వంశమునందు బ్రహ్మవర్చస్సుగపడును. కాని ఇది విశ్వరూపాత్మయొక్క కన్ను మాత్రమే. నా కడకు రాకుండినచో నీవు అంధుడవై పోవువాడవని రాజు చెప్పెను.

పంచమః ప్రపాఠకః — చతుర్దశః ఖండః

మం. శ్లో॥ అథ హోవాచేన్ద్రద్యుమ్నం భాల్లవేయం వైయాఘ్రపద్య కం త్వమాత్మానముపాస్స ఇతి వాయుమేవ భగవో రాజన్నితి హోవాచైష వై [1] పృథగ్వర్త్మా వైశ్వానరో యం త్వ మాత్మాన ముపాస్సే తస్మాత్త్వాం పృథగ్బలయ [2] ఆయన్తి పృథగ్రథశ్రేణ యోఽనుయన్తి [1] అత్స్యన్నం పశ్యసి ప్రియ మత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏత మేవ మాత్మానం వైశ్వానర ముపాస్తే ప్రాణ స్త్వేష ఆత్మన ఇతి హోవాచ ప్రాణ స్త ఉదక్రమిష్యద్య న్మాం నాగమిష్య ఇతి [2]

తా:- ఆ పిమ్మట అశ్వపతిరాజు ఇంద్రద్యుమ్నుని ప్రశ్నించెను. వైయాఘ్రపద్యా ! నీవు ఎట్టి ఆత్మను ఉపాసించుచున్నావు? ఇంద్ర:- అశ్వపతిరాజా! నేను వాయుదేవుని ఉపాసించుచున్నాను. రాజు:- నీవు ఉపాసన చేయునది పృథగ్వర్త్మ అను వైశ్వానరాత్మ. నానాగతి గలది. అందుచేత నీ వద్దకు అనేక దిక్కులనుండి బలిదానములువచ్చుచుండును. రథములు అధిక సంఖ్యలో నీ వెనుకనే వచ్చి నడచును.- నీవు అన్నభోక్తవుగా నుందువు. పలువురకు ప్రీతిపాత్రుడవగుదువు. నీవు ఉపాసన చేయునది పరమాత్మయొక్క ప్రాణమును మాత్రమే. నీవు ఇక్కడకురాకుండ ఆయుపాసన చేయుచున్నచో, నీ ప్రాణముపోయి యుండెడిది అని అశ్వపతిరాజు చెప్పెను.

---

1 పృథగ్వత్మా వైశ్వా 2. ఆయన్తి

పంచమః ప్రపాఠకః — పఞ్చదశః ఖండః

మం. శ్లో॥ అథ హోవాచ జనంశార్కరాక్ష్యం శార్కరాక్ష్యకం త్వ మాత్మాన ముపాస్స ఇత్యాకాశమేవ భగవో రాజన్నితి హోవాచైష వై బహుల ఆత్మా వైశ్వానరో యం త్వ మాత్మాన ముపాస్సే తస్మాత్త్వం బహులోఽసి ప్రజయా చ ధనేన చ [1] అత్స్యన్నం పశ్యసి ప్రియ మత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏత మేవ మాత్మానం వైశ్వానర ముపాస్తే సన్దేహ స్త్వేష ఆత్మన ఇతి హోవాచ సన్దేహస్తే వ్యశీర్య ద్యన్మాం నాగమిష్య ఇతి [2]

తా:- ఆ పిమ్మట శర్కరాక్ష్యా ! నీ వేయాత్మ నుపాసింతువు? మహారాజా! నే నాకాశము నుపాసింతును. నీవు ఆత్మయని ఉపాసించునది "బహుళ" యను వైశ్వానరాత్మను మాత్రమే. అందుచేత నీవు ధనమును అధికముగా పొందుదువు.- అన్నమును తృప్తిగా భుజించువాడవగుదువు. ప్రియమును పొందుదువు. ఈ వైశ్వానరాత్మ నుపాసించువాడు అన్నమును ప్రియమును పొందును, అతని కులమునందు బ్రహ్మవర్చస్సు ప్రకాశించును. ఇది ఆత్మశరీర మధ్య భాగము మాత్రమే. నీవు నా కడకు రాకుండిన నీ శరీర మధ్యభాగము నశించిపోయి యుండెడిదని అశ్వపతిరాజుచెప్పెను.

పంచమః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ అథ హోవాచ బుడిల మాశ్వతరాశ్విం వైయాఘ్రపద్య, కం త్వ మాత్మాన ముపాస్స ఇత్యప ఏవ భగవో రాజన్నితి హోవాచైష వై రయి రాత్మా వైశ్వానరో యం త్వ మాత్మాన ముపాస్సే తస్మాత్త్వం రయిమాన్ పుష్టిమానసి [1] అత్స్యన్నం పశ్యసి ప్రియ మత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏత మేవ మాత్మానం వైశ్వానర ముపాస్తే వస్తిస్త్వేష ఆత్మన ఇతి హోవాచ వస్తిస్తే వ్యభేత్స్యద్యన్మాం నాగమిష్య ఇతి [2]

తా:- ఆ పిమ్మట బుడిలు నడిగెను. ఓ వైయాఘ్రపద్యుడా! నీ వేయాత్మ నుపాసింతువు? మహారాజా ! నేను జలము నుపాసింతునని చెప్పెను. నీ ఉపాసించు ఆత్మ "రయి" యను వైశ్వానరాత్మయే. అందుచేత నీవు ధనము గలవాడవును బలముగలవాడవునై ఉండెదవు.— నీవు అన్నమును తృప్తిగా భుజించెదవు. ప్రీతిని బహుళముగా పొందెదవు. ఈ వైశ్వానరాత్మను ఉపాసించువాడు అన్నమును, ప్రీతిని, తృప్తిగా పొందగలడు. అతని వంశములో బ్రహ్మవర్చస్సు ప్రకాశించును. ఇది ఆత్మయొక్క మూత్రపిండము(వస్తి) మాత్రమే. నా దగ్గరకు నీ విప్పుడురాని పక్షములో. నీ మూత్రపిండము పగిలిపోయియుండెడిది, అని రాజు చెప్పెను.

పంచమః ప్రపాఠకః — సప్తదశః ఖండః

మం శ్లో॥ అథ హోవాచోద్దాలకమారుణిం గౌతమ కం త్వ మాత్మాన ముపాస్స ఇతి, పృథివీ
మేవ భగవో రాజ న్నితి హోవా చైషః వై ప్రతిష్ఠాత్మా వైశ్వానరో యం త్వ
మాత్మాన ముపాస్సే తస్మా త్త్వం ప్రతిష్ఠితోఽసి ప్రజయాచ పశుభిశ్చ [1] అత్స్యన్నం
పశ్యసి ప్రియ మత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏత
మేవ మాత్మానం వైశ్వానర ముపాస్తే పాదౌ త్వేతా వాత్మన ఇతి హోవా చ పాదౌ తే
వ్యమ్లాస్యేతాం యన్మాం నాగమిష్య ఇతి [2]

తా:- ఆ పిమ్మట అశ్వపతిరాజు ఉద్దాలక ఆరుణి అను మునిని ప్రశ్నించెను. ఓ గౌతమమునీ! నీవు దేనిని ఆత్మగా భావించి ఉపాసించుచున్నావు? ఓ రాజా ! నేను భూమిని ఆత్మగా భావించి ఉపాసించుచున్నాను. అనిచెప్పెను. గౌతమా! నీవు ఉపాసించునది "ప్రతిష్ఠా" అను వైశ్వానరాత్మ. అందువలన నీవు పశుసంపదతోను, ప్రజలతోను ప్రతిష్ఠ కలిగియుందువు.. నీవు అన్నమును తృప్తిగా భుజించగలవు. ప్రీతిని పొందుచున్నావు. వైశ్వానరాత్మను ఈ రీతిగా ఉపాసించువారు అన్నమును, ప్రీతిని, కలిగియుందురు. ఆతని వంశములో బ్రహ్మవర్చస్సు కనిపించును. ఇయ్యది బ్రహ్మముయొక్క ఒక్క పాదము. నీవు నా దగ్గరకు రాకుండ ఈ రీతిగా ఉపాసన చేయుచున్నచో నీ పాదములు శిథిలమైపోయియుండెడివి, అని అశ్వపతిరాజు చెప్పెను.

పంచమః ప్రపాఠకః — అష్టాదశః ఖండః

మం. శ్లో॥ తాన్ హోవాచైతే వై ఖలు యూయం పృథగి వేమ మాత్మానం వైశ్వానరం
విద్వాం సోఽన్న మత్థ యస్త్వేత మేవం ప్రాదేశ మాత్ర మభివిమాన మాత్మానం
వైశ్వానర ముపాస్తే స సర్వేషు లోకేషుసర్వేషుభూతేషు సర్వే ష్వాత్మ స్వన్న మత్తి [1]
తస్య హవా ఏత స్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజా శ్చక్షు ర్విశ్వరూపః ప్రాణ
పృథ గ్వర్త్మా త్మా సన్దేహో బహులో వస్తి రేవ రయిః పృథివ్యేవ పాదౌ ఉర ఏవ వేది
ర్లోమాని బర్హిర్హృదయం గార్హపత్యో మనో ఽన్వాహార్యపచన ఆస్యమా హవనీయః [2]

తా:- అక్కడకు వచ్చిన వీరందరిని గురించి ఆ రాజు అయ్యా ! మీరి వైశ్వానరాత్మను వేఱు వేఱుగా దేశియున్నారు. అందుచేత తృప్తిగా, ఇచ్చట అన్నమును భుజింతురు: కాని సర్వవ్యాపియగు వైశ్వానరాత్మ నెఱిగిన వాడు సర్వలోకముల యందును సర్వభూతములయందును అందరి ఆత్మలయందును అన్నమును నుపభోగించును.. ఈ వైశ్వానరాత్మయొక్క శిరస్సే సుతేజము, ద్యులోకము. నేత్రములే విశ్వరూపము. ఆదిత్యుడు. పృథగ్వర్త్మ

వాయువు ప్రాణము. శరీర మధ్యభాగము, ఆకాశము, వస్తి-రయి, (మూత్రకోశము) జలము. పాదములు పృథివి. ఊరువులు వేది. రోమనులు దర్భలు. హృదయపు గార్హపత్యాగ్ని. మనస్సు (దక్షిణాగ్ని) అన్వాహార్యపచనము. నోరు (వాయుము) ఆహవనీయము.

పంచమః ప్రపాఠకః — ఏకోనవింశః ఖండః

మం. శ్లో॥ తద్యద్భక్తం ప్రథమ మాగచ్ఛేత్తద్ధోమీయం సయాం ప్రథమా మాహుతిం జుహుయాత్తాం జుహుయాత్ప్రాణాయ స్వాహేతి ప్రాణస్తృప్యతి [1] ప్రాణే తృప్యతి చక్షుస్తృప్యతి చక్షుషి తృప్యత్యాదిత్య స్తృప్యత్యాదిత్యే తృప్యతి ద్యౌస్తృప్యతి దివితృప్యన్త్యాం యత్కించ ద్యౌ శ్చాదిత్య శ్చాధితిష్ఠత స్తత్తృప్యతి తస్యాను తృప్తిం తృప్యత ప్రజయా పశుభి రన్నా ద్యేన తేజసా బ్రహ్మవర్చసే నేతి [2]

తా:- అందువలన ముందు లభించిన అన్నమును భుజించవలెను. ప్రథమములో "ప్రాణాయ స్వాహా" అని హోమమును సలుపవలెను. అప్పుడు ప్రాణమునకు సంతృప్తి యగుచున్నది. - ప్రాణ తృప్తివలన నేత్రేంద్రియము, నేత్ర తృప్తితో ఆదిత్యుడును, ఆదిత్య తృప్తివలన ద్యులోకము, ఆదిత్య భగవానునితో ఆధారములగు సర్వమునుతృప్తి చెందుచున్నవి. ఈ రీతిగా సకలము తృప్తిజెందుటవలన, తక్షణమే ఉపాసకుడు, పశుసంపదలతో ప్రజలతో, అన్నాదులతో బ్రహ్మతేజస్సుగలవాడై సంతృప్తుడగుచున్నాడు.

పంచమః ప్రపాఠకః — వింశః ఖండః

మం. శ్లో॥ అథ యాం ద్వితీయాం జుహుయాత్తాం జుహుయా ద్వ్యానా య స్వాహేతి వ్యాన స్తృప్యతి [1] వ్యానే తృప్యతి శ్రోత్రం తృప్యతి శ్రోత్రే తృప్యతి చన్ద్రమా స్తృప్యతి చన్ద్రమసి తృప్యతి దిశ స్తృప్యన్తి దిక్షు తృప్యన్తీషు యత్కించ దిశశ్చ చన్ద్రమాశ్చాధి తిష్ఠన్తి తత్తృప్యతి తస్యానుతృప్తిం తృప్యతి ప్రజయా పశుభి రన్నా ద్యేన తేజసా బ్రహ్మవర్చసే నేతి [2]

తా:- ఆ పిమ్మట రెండవ ఆహుతిని "వ్యానాయస్వాహా" అని హోమమును సలుపవలెను. ఈరీతిగాచేయుట వలన వ్యానవాయువు సంతృప్తిచెందును.- వ్యానవాయువు తృప్తివలన శ్రోత్రేంద్రియమువలన చంద్రుడు, చంద్రుని వలన దిక్కులు, చంద్రుడు ఆధారముగానున్న సమస్తమును సంతృప్తిచెందుచున్నవి. ఈ రీతిగా సర్వము తృప్తి చెందిన తత్క్షణమే ఉపాసకుడు పశుసంపదలతో, ప్రజలతో, పవిత్రమగు అన్నముతో బ్రహ్మతేజస్సు కలిగి భాగ్యవంతుడై సంతుష్టుడగును.

పంచమః ప్రపాఠకః - ఏకవింశః ఖండః

మం. శ్లో॥ అథ యాం తృతీయాం జుహుయాత్తాం జుహుయా దపానాయ స్వాహే త్యపాన స్తృప్యతి [1] అపానే తృప్యతి వా క్తృప్యతి వాచి తృప్యన్త్యామగ్ని స్తృప్యత్యగ్నౌ తృప్యతి పృథివీ తృప్యతి పృథివ్యాం తృప్యన్త్యాం య త్కించపృథివీ చాగ్నిశ్చాధి తిష్ఠత స్త త్తృప్యతి త స్యాను తృప్తిం తృప్యతి ప్రజయా పశుభి రన్నా ద్యేన తేజసా బ్రహ్మవర్చ సేనేతి [2]

తా:- పిమ్మట మూడవ ఆహుతిని "అపానాయ స్వాహా"యని హోమము చేయవలయును. అప్పు డపానము సంతుష్టమగును.. అపానవాయువునకు తృప్తియైన వాక్కుగూడ తృప్తి నొందును. అందుచే అగ్నియు, తద్వారా పృథివియు, అగ్నియం దధిష్ఠితమైయుండు సర్వము, తృప్తినొందును. ఇట్లన్నియు తృప్తినొందిన వెంటనే ఉపాసకుడు పశువులు, ప్రజ, యోగ్యమైన అన్నము, బ్రహ్మవర్చస్సు వీనిచే సంతృప్తుడగుచున్నాడు.

పంచమః ప్రపాఠకః — ద్వావింశః ఖండః

మం. శ్లో॥ అథ యాం చతుర్థీం జుహుయాత్తాం జుహుయా త్సమా నాయ స్వాహేతి సమాన స్తృప్యతి[1] సమానే తృప్యతి మన స్తృప్యతి మనసి తృప్యతి పర్జన్య స్తృప్యతి పర్జన్యే తృప్యతి విద్యు త్తృప్యతి విద్యుతి తృప్యన్త్యాం య త్కించ విద్యు చ్చ పర్జన్య శ్చాధితిష్ఠత స్త త్తృప్యతి తస్యానుతృప్తిం తృప్యతి ప్రజయా పశుభిరన్నా ద్యేన తేజసా బ్రహ్మవర్చ సేనేతి [2]

తా:- ఆ పిమ్మట నాలుగవ యాహుతిని "సమానాయ స్వాహా" యని హోమము చేయవలెను. అందుచే సమాన వాయువు సంతృప్తిచెందును.— సమానవాయువుయొక్క తృప్తివలన మనస్సునకు సంతృప్తియగును. అందు వలన పర్జన్యుడు, తద్వారా విద్యుత్తు, ఆ పిదప పర్జన్యునియం దధిష్ఠితమైయుండు సర్వము తృప్తిచెందుచున్నవి. ఈ సమస్తము సంతుష్టిచెందిన తక్షణమే ఉపాసకుడు పశుసంపదతో, ప్రజలతో, పవిత్రమగు అన్నముతో బ్రహ్మతేజస్సు గలవాడై సంతృప్తుడగుచున్నాడు.

పంచమః ప్రపాఠకః — త్రయోవింశః ఖండః

మం. శ్లో॥ అథ యాం పంచమీం జుహుయాత్తాం జుహుయా దుదా నాయ స్వాహే త్యుదాన స్తృప్యతి[1]ఉదానే తృప్యతి త్వ క్తృప్యతి త్వచి తృప్యన్త్యాం వాయు స్తృప్యతి వాయౌ

తృప్యత్యాకాశ స్తృప్యత్యాకాశే తృప్యతి య త్కించ వాయు శ్చాకాశ శ్చాధితిష్ఠత స్తత్తృప్యతి తస్యానుతృప్తిం తృప్యతి ప్రజయా పశుభి రన్నాద్యేన తేజసా బ్రహ్మ వర్చసేనేతి [2]

తా:- ఆ పిమ్మట అయిదవ ఆహుతిని "ఉదానాయస్వాహా" అని హోమము చేయవలెను. అప్పుడు ఉదాన వాయువు సంతృప్తిని చెందును.- ఉదానవాయువు తృప్తిచెందినందున త్వగింద్రియము అద్దానిచే వాయువు, దానితో ఆకాశము, దానివలన వాయువు, గగనభాగములో ప్రతిష్ఠగలిగియున్న సమస్తమును సంతృప్తినిచెందును. సమస్తమును సంతృప్తిని పొందిన తత్క్షణమే ఉపాసకుడు ప్రజలతోను, పశుసంతతితోను, పవిత్రమైన అన్నముతోను తృప్తిచెందిన వాడై బ్రహ్మవర్చస్సుతో ప్రకాశించును.

పంచమః ప్రపాఠకః — చతుర్వింశః ఖండః

మం. శ్లో॥ స య ఇద మవిద్వా న గ్నిహోత్రం జుహోతి యథాఙ్గారా నపోహ్య భస్మని జుహుయా త్తాదృ క్తత్స్యాత్ [1] అథ య ఏత దేవం విద్వా నగ్నిహోత్రం జుహోతి తస్య సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వే ష్వాత్మసు హుతం భవతి [2] త ద్య థేషీకాతూల మ గ్నౌ ప్రోతం ప్రదూయే తైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే య ఏతదేవం విద్వా నగ్నిహోత్రం జుహోతి [3] తస్మా దుహైవం విద్యద్య పి చణ్డాలా యోచ్ఛిష్టం ప్రయచ్ఛే దాత్మని హైవాస్య తద్వైశ్వానరే హుతం స్యాదితి తదేషశ్లోకః [4] య థేహ క్షుధితా బాలా మాతరం పర్యుపాసతే, ఏవం సర్వాణి భూతాన్యగ్నిహోత్రి ముపాసత ఇత్యగ్నిహోత్రముపాసత ఇతి [5]

తా:- ఈ రీతిగా వైశ్వానరాత్మయొక్క విజ్ఞానమును అభ్యసించకయే, అగ్నిహోత్రమునుచేసి యజ్ఞమును చేయువాని హోమము, నిప్పులేని బూడిదలో హోమముచేసిన విధముగా వ్యర్థమగుచున్నది. వైశ్వానరాత్మ పరిజ్ఞానము కలిగి అగ్నిహోత్రము చేయువాని హోమము సర్వలోకములలోను, సర్వాత్మలలోను హోమముచేసి నట్లగుచున్నది.- ఈ రీతిగా దెలిసి అగ్నిహోత్రహోమము చేయువాని పాపములు, అగ్నియందువేయబడిన ముంజగడ్డిదూది తక్షణముకాలిపోవు నట్లు భస్మమైపోవును. - ఈవైశ్వానర విద్యనెఱిగినవాడు చండాలునకు ఉచ్ఛిష్ట మొసగినను, అదివైశ్వానరాత్మ యందు హోమము చేసినట్లే యగును. అనగా శ్రేష్ఠమగు ఫలము వచ్చునని భావము. ఈవిషయమున మంత్రముగలదు. అందుచేత ఆకలియగుచున్న శిశువులు తల్లిని ఉపాసించు రీతిగా, జీవులందరు అగ్నిహోత్రోపాసన చేయవలసియున్నది. (వైశ్వానరాగ్ని విద్యయొక్క విధానములు చెప్పబడినవి.)

షష్ఠః ప్రపాఠకః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓమ్. శ్వేతకేతు ర్హారుణేయ ఆస తంహ పితో వాచ శ్వేతకేతోవస బ్రహ్మచర్యం న వై సోమ్యా స్మత్కులీనో౽ననూచ్య బ్రహ్మబంధురివ భవతీతి [1] స హ ద్వాదశవర్ష ఉపేత్య చతుర్వింశతవర్షః సర్వా న్వేదా నధీత్య మహామనా అనూచానమానీ స్తబ్ధ ఏయాయ తంహ పితోవాచ [2]శ్వేతకేతో య న్ను సో మ్యేదం మహమనా అనూచానమానీ స్తబ్ధో౽ స్యుత త మాదేశ మప్రాక్ష్యోయేనాశ్రుతం శ్రుతం భవత్య మతం మత మవిజ్ఞాతం విజ్ఞాత మితి కథం ను భగవ స్స ఆదేశో భవతీతి [3]

తా:- అరుణుని పౌత్రుడు ఆరుణమునియొక్క కుమారుడునగు శ్వేతకేతు వనువాడొక డుండెను. అతనిని గురించి తండ్రియగు (ఆరుణి) ఉద్దాలకుడు ఓ శ్వేతకేతూ ! నీవు సద్గురువు నాశ్రయించి, బ్రహ్మచర్యము ననుష్ఠించుచు అధ్యయన మొనర్చుము. మన వంశములో వేదాధ్యయనము చేయకుండ, నామమాత్ర బ్రాహ్మణులుగా ఎవ్వరూలేరు, అని బోధించెను.- 12 సంవత్సరముల వయస్సుగల శ్వేతకేతువు గురుకులాశ్రమములోచేరి 24 వత్సరముల వయస్సు వరకు వేదవిద్యాభ్యాసమును చేసెను. 24 వత్సరముల వయస్సులో విద్యాభ్యాసమును పూర్తిచేసికొని విద్యాగర్వము కలవాడై అభిమానముతో గృహమునకు వచ్చెను. శ్వేతకేతువును జూచి తండ్రి "సౌమ్యా ! నీ ముఖమును చూడగా నీవు చాలా గొప్పవాడవని, విద్యావంతుడవని భావించుచున్నట్లు కన్పించుచున్నావు. కానిమ్ము. బ్రహ్మవిద్యోపదేశమును పొందియున్నావా?" అని అడిగెను.- ఏ జ్ఞానముతో సర్వాంతర్యామి వినబడుచున్నదో, తర్కించుటకు వీలుకానిది తర్కము చేయబడుచున్నదో, ఏది తెలిసిన సర్వము తెలియబడుచున్నదో, ఏది తెలిసిన పిదప ఇంక ఏమియు తెలిసికొన నవసరములేదో, అట్టి జ్ఞానము (తత్త్వము) మీ గురుదేవులవలన అభ్యసించియున్నావా ? అని అడిగెను. "తండ్రీ! అట్టి జ్ఞానోపదేశమేదియో నాకు తెలియదు" అని శ్వేతకేతువు చెప్పెను.

మం. శ్లో॥ యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యా ద్వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికే త్యేవ సత్యమ్ [4] యథా సోమ్యైకేన లోహమణినా సర్వం లోహమయం విజ్ఞాతం స్యా ద్వాచారమ్భణం వికారో నామధేయం లోహమిత్యేవ సత్యమ్ [5] యథా సోమ్యైకేన నఖనికృంతనేన సర్వం కార్ష్ణాయసం విజ్ఞాతం స్యా ద్వాచారమ్భణం వికారో నామధేయం కృష్ణాయస మిత్యేవ సత్యం ఏవం సోమ్య స ఆదేశో భవతీతి [6] న వై నూనం భగవన్త స్త ఏత దవేదిషు ర్యద్ధ్యేత దవేదిష్యన్ కథం మే నావక్ష్య న్నితి భగవాం స్త్వేవ మే త ద్బ్రవీ త్వితి తథా సోమ్యేతి హో వాచ [7]

తా:— (ఉద్దాలకుడు) ఓ శ్వేతకేతూ! సౌమ్యా! మృణ్మయములైన కుండలు మున్నగునవన్నియు మృత్తికయే. నామరూపములు వేరుగానున్నవి, మృత్తిక మాత్రము సత్యము. సౌమ్యా! లోకములో లోహముయొక్క జ్ఞానముతో అన్ని లోహపదార్థముల జ్ఞానము ఎట్లు కలుగుచున్నదో, అదే రీతిగా ఇవన్నియు వాచారంభణము మాత్రమే. వికారములగు నామరూపములన్నియు అసత్యములు. లోహము (బంగారము) ఒక్కటే సత్యము. బిడ్డా! ఒక్క చిన్న యినుపకత్తి జ్ఞానముతో, అన్ని యినుప వస్తువుల జ్ఞానము ఎట్లు కలుగుచున్నదో, అట్లే పరమార్థములోగూడ, ఇనుముతో చేసిన వస్తువులన్నియు వికారములు, నామమాత్రములు. ఇనుము మాత్రమే సత్యము. అప్పుడు శ్వేతకేతువు "తండ్రీ! సత్యముగా ఈ జ్ఞానము మా గురువులకు తెలియదు. తెలిసియుండిన, వారు నాకు చెప్పియుండెడివారు. ఈ జ్ఞానమును మీరే బోధచేయండి!" అని తండ్రిని అడిగెను.

షష్ఠః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ స దేవ సోమ్యేదమగ్ర ఆసీదేక మేవాద్వితీయం। తద్ధైక ఆహు రసదేవేదమగ్ర ఆసీ దేకమేవా ద్వితీయం తస్మా దసత స్సజ్జాయత [1] కుత స్తు ఖలు సోమ్యైవం స్యా దితి హోవాచ కథ మసత స్సజ్జాయేతేతి స త్త్వేవ సోమ్యేద మగ్ర ఆసీ దేక మేవా ద్వితీయమ్ [2] త దైక్షత బహుస్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత తత్తేజ ఐక్షత బహుస్యాం ప్రజాయే యేతి త దపోఽసృజత। తస్మా ద్యత్ర క్వచ శోచతి స్వేదతే వా పురుష స్తేజస ఏవ తదధ్యాపో జాయన్తే [3] తా ఆప ఐక్షంత బహ్వ్య స్స్యామ ప్రజాయేమహీతి తా అన్న మసృజన్త తస్మా ద్యత్ర క్వచ వర్షతి తదేవ భూయిష్ఠ మన్నం భవ త్యద్భ్య ఏవ త దధ్యన్నాద్యం జాయతే [4]

తా:— నామరూపములతో నిండిన ఈ సృష్టి పుట్టుటకు పూర్వము సత్తుగా ఏకమై అద్వితీయమై యుండినది. అసత్తుగూడ ఉన్నదని కొందరు చెప్పినారు. - కాని అదెట్లు పొసగును? అసత్తునుండి సత్తు ఏ రీతిగా పుట్టును? అట్లు జన్మించుట అసంభవమేయగును. కావున సత్తుగానున్న పరబ్రహ్మమే మొట్టమొదట ఉండెను. రెండవ వస్తువే లేదని తెలిసికొనుము. — ఆ సద్రూప పరబ్రహ్మము నేను బహురూపముల ధరించెదనని మొదట సంకల్పించెను. అప్పుడు ముందుగా తేజస్సును ఉత్పత్తి చేసెను. పిమ్మట జలమును ఉత్పత్తి చేసెను. అందువలననే, పురుషుడు తప్తుడైనపుడు స్వేదము వచ్చును. అగ్నినుండియే నీరు పుట్టుచున్నది. — ఆ జలము అనేక రూపములు ధరించవలెనని ఆలోచించి, ఆ జలమునుండి అన్నమును పుట్టింపజేసెను. అందుచేతనే యెచ్చట యెప్పుడు వర్షము కురిసినను అచ్చట సమృద్ధిగా అన్నము అభివృద్ధి యగుచున్నది. జలమునుండియే పుష్టికరమగు అన్నము పుట్టుచున్నది.

షష్ఠః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం శ్లో॥ తేషాం ఖల్వేషాం భూతానాం త్రీణ్యేవ బీజాని భవ న్త్యాండజం జీవజ ముద్భిజ్జ మితి [1] సేయం దేవతైక్షత హన్తాహ మిమా స్తిస్రో దేవతా అనేన జీవే నాత్మనా నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి [2] తాసాం త్రివృతం త్రివృత మేకైకా మ్కరవాణీతి సేయం దేవ తేమా స్తిస్రో దేవతా అనేనైవ జీవే నాత్మ నానుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్ [3] తాసాం త్రివృతం త్రివృత మేకైకా మకరో ద్యథా తు ఖలు సోమ్యేమా స్తిస్రో దేవతా స్త్రివృ త్త్రివృ దేకైకా భవతి త న్మే విజానీహీతి[4]

తా— ఈ భూతములు అండజ జరాయుజ ఉద్భిజ్జములని మూడు విధములుగా నున్నవి స్వేదజము లనునవి పై మూడింటియందంతర్గతములుగా నున్నవి — సత్తుగానున్న ఈ దేవతను నేనిక జీవాత్మ రూపములో ఈ ముగ్గురు దేవతలయందు అనగా అగ్ని జలాన్నములయందు ప్రవేశింపజేసి నామరూపములను వ్యక్తపఱచవలెనని ఆలోచించెను అనేక నామరూపములచే సృష్టించవలెనని సంకల్పించెదను — ఇంకను నేనీ దేవతల త్రివృత్కరణము చేయవలయునని సంకల్పించితిని సత్తనునీ దేవత జీవాత్మరూపముతో ఈ ముగ్గురు దేవతలయందు (భూతములందు) ప్రవేశించి నామరూపములను కల్పించెను (త్రివృత్కరణ మనగా అగ్ని జలము పృథివి ఈ మూడు భూతముల సమ్మిశ్రణముచే ఏర్పడిన సృష్టి విధానము) ఇచ్చట శ్రుతికి తాత్పర్యము సృష్టివర్ణనయందులేదు బ్రహ్మత్వమును దెలుపుటయందే యని ముముక్షువులు తెలియవలయును — సద్దేవత ఆ ముగ్గురు దేవతల నొక్కొక్క దానిని త్రివృత్కరణము చేసెను సదాధారమున సృష్టి కల్పింపబడెను ఓ సౌమ్యా ముగ్గురు దేవతల త్రివృత్కరణమే ప్రకారమనునది ఇంకను వినుము (స్వేదజములు ఊష్మజములు - ఈ జీవులను ప్రత్యేకముగా చెప్పలేదు)

షష్ఠః ప్రపాఠకః — చతుర్థః ఖండః

మం. శ్లో॥ యదగ్నే రోహితం రూపం తేజస స్తద్రూపం యచ్ఛుక్లం తదపాం య త్కృష్ణం తదన్న స్యాపాగా దగ్నే రగ్నిత్వం వాచారమ్భణం వికారో నామధేయం త్రీణి రూపాణీత్యేవ సత్యమ్ [1] య దాదిత్యస్య రోహితం రూపం తేజస స్తద్రూపం య చ్ఛుక్లం త దపాం యత్కృష్ణం తదన్న స్యాపాగాదాదిత్యాదిత్యత్వం వాచారమ్భణం వికారో నామధేయం త్రీణి రూపా ణీత్యేవ సత్యమ్ [2]

తా— అగ్నియొక్క రక్తవర్ణము తేజస్సు శ్వేతవర్ణము జలము నల్లని రూపము పృథివి (అన్నము) ఈ వర్ణోత్పత్తులను విడిచినచో అగ్నిలోనున్న అగ్నితత్వములేదు మిగిలినదంతయు వాచారంభణము వికారములన్నియు

నామమాత్రములే. మూడు రకములుగానున్న ఆ రూపములు మాత్రమే సత్యము. - ఆదిత్యుని రక్తవర్ణమే తేజస్సు, శ్వేతవర్ణమే జలము; నల్లని రూపమే భూమి (అన్నము). ఈ తత్త్వములను విడిచిపెట్టినచో, సూర్యునకు సూర్యత్వమేలేదు. తక్కినదంతయు వాచారంభణము. వికారములన్నియు నామమాత్రములే. ఆ మూడు రూపములు మాత్రమే సత్యము.

మం. శ్లో॥ యచ్చన్ద్రమసో రోహితం రూపం తేజసస్తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్యాపాగాచ్చన్ద్రాచ్చన్ద్రత్వం వాచారమ్భణం వికారో నామధేయం త్రీణి రూపాణీత్యేవ సత్యమ్ [3] యద్విద్యుతో రోహితం రూపం తేజసస్తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్యాపాగాద్విద్యుతో విద్యుత్త్వం వాచారమ్భణం వికారో నామధేయం త్రీణి రూపాణీత్యేవ సత్యం [4] ఏతద్ధస్మ వై తద్విద్వాగ్ంస ఆహుః పూర్వే మహాశాలా మహాశ్రోత్రియా న నోఽద్య కశ్చ నాశ్రుతమమత మవిజ్ఞాత ముదాహరిష్యతీతి హ్యేభ్యో విదాంచక్రుః [5]

తా:— చంద్రునిలోని శ్వేతవర్ణమే తేజస్సు: తెల్లటి రూపమే జలము: నల్లటి రూపమే భూమి (అన్నము). వీటిని వదలిపెట్టినచో, చంద్రునిలోని చంద్ర తత్త్వము లేకపోవును. మిగిలినదంతయు వాచారంభణము. వికారములన్నియు నామమాత్రములు. ఈ మూడు రూపములు మాత్రమే సత్యము. - విద్యుత్తుయొక్క రక్తవర్ణమే తేజస్సు, తెల్లని రూపమే జలము: నల్లని రూపమే భూమి (అన్నము). వీటిని వదలిపెట్టినచో, విద్యుత్తు తన రూపమును పోగొట్టుకొనును. తక్కిన వన్నియు వాచారంభణము. వికారములన్నియు నామ మాత్రములు. ఈ మూడు రూపములే సత్యము. మహా శ్రోత్రియులు, ఉత్తమ గృహస్థులు సద్వస్తువుయొక్క తత్త్వమును యథార్థముగా తెలిసియున్నందున, మన వంశములోగూడ పూర్వులందరు బ్రహ్మతత్త్వమును బాగుగా విచారించి, బ్రహ్మవేత్తలై యున్నారు.

మం. శ్లో॥ యదు రోహిత మివాభూ దితి తేజసస్తద్రూపమితి తద్విదాఞ్చక్రుర్య దు శుక్ల మివాభూ దిత్యపాం రూప మితి తద్విదాఞ్చక్రు ర్యదు కృష్ణ మివాభూ దిత్యన్నస్య రూపమితి తద్విదాం చక్రుః [6] [1] యద్వవిజ్ఞాత మి వాభూ దిత్యేతాసామేవ దేవతానాం సమాస ఇతి తద్విదాంచక్రుర్యథాను ఖలు సోమ్యేమా స్తిస్రో దేవతాః పురుషం ప్రాప్య త్రివృత్త్రివృ దేకైకా భవతి తన్మే విజానీహీతి [7]

తా:- ఎఱుపురంగు తేజస్సనియు తెలుపురంగు జలస్వరూపమనియు నలుపు అన్నమునయొక్క రూపమనియు వారు తెలిసికొని సర్వజ్ఞులై ప్రకాశించిరి. — ఆ రీతిగా తెలియకుండినచో, రూపము ఈ దేవతల (అగ్న్యాది భూతముల) సంయోగముచేత నయినదని వారు తెలిసికొనిరి. మఱియు ఓ శ్వేతకేతూ! ఈ ముప్పుద దేవతలు పురుషుని యందు జేరి ఎట్లు త్రివృద్రూపము నొందుదు రనునది చెప్పెదను. శ్రద్ధగా శ్రవణము చేయుము.

---

1. యద్వ విజ్ఞాతం

షష్ఠః ప్రపాఠకః — పఞ్చమః ఖండః

మం. శ్లో॥ అన్న మశిత స్త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో ధాతు స్తత్పురీషం భవతి, యో మధ్యమ స్తన్మాంసం యోఽణిష్ఠ స్తన్మనః [1] ఆపః పీతా స్త్రేధా విధీయన్తే తాసాం యః స్థవిష్ఠో ధాతు స్తన్మూత్రం భవతియో మధ్యమ స్తల్లోహితం యోఽణిష్ఠ స్సప్రాణః [2] తేజోఽశితం త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో ధాతు స్తదస్థి భవతి యో మధ్యమ స్స మజ్జా యోఽణిష్ఠః సా వాక్ [3] అన్నమయం హి సోమ్య మన ఆపోమయః ప్రాణ స్తేజోమయీ వాగితి భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయ త్వితి తథా సోమ్యేతి హోవాచ [4]

తా:— భుజించిన అన్నము మూడు భాగములుగా నగుచున్నది, ఆహారముయొక్క ముఖ్యస్థూల భాగము మలముగా నగుచున్నది. మధ్యమ భాగము మాంసముగా తయారగుచున్నది. అత్యంత సూక్ష్మభాగము మనస్సుగా మారును. - పానముచేసిన జలముగూడ మూడు భాగములగుచున్నది. జలముయొక్క అత్యంత స్థూలభాగము మూత్ర మగును. మధ్యమభాగము నెత్తురుగా తయారగును. అత్యంత సూక్ష్మభాగము ప్రాణమగుచున్నది. - భుజించిన తైలము (నెయ్యి)గూడ మూడు భాగములగుచున్నవి. తైలముయొక్క అత్యంత స్థూలభాగము ఎముకలుగా తయారగును. మధ్య భాగము మజ్జ (జిగురుపదార్థము) యగును. అత్యంత సూక్ష్మభాగము వాగింద్రియమగును. — సౌమ్యా! మనస్సు అన్నమయము, ప్రాణము జలమయము; వాగింద్రియము తేజోమయమని తెలియుము. అప్పుడు శ్వేతకేతువు ఇంకా విపులముగా జ్ఞానబోధ చేయుమని తండ్రిని కోరెను. తండ్రి చెప్పుటకు ప్రారంభించెను.

షష్ఠః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ దధ్నస్సోమ్య మథ్యమానస్య యోఽణిమా స ఊర్ధ్వ స్సముదీషతి తత్సర్పిర్భవతి [1] ఏవ మేవ ఖలు సోమ్యాన్న స్యాశ్యమానస్య యోఽణిమా స ఊర్ధ్వస్సముదీషతి త న్మనో భవతి [2] అపాగ్ం సోమ్య పీయమానానాం యోఽణిమా స ఊర్ధ్వ స్సముదీషతి సప్రాణో భవతి [3] తేజస స్సోమ్యాశ్యమానస్య యోఽణిమా స ఊర్ధ్వ స్సముదీషతి సావా గ్భవతి [4] అన్నమయంహి సోమ్య మన ఆపోమయః ప్రాణ స్తేజోమయీ వాగితి భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయ త్వితి తథా సోమ్యేతి హోవాచ [5]

తా:— సౌమ్యా! పెరుగు చిలికిన మజ్జిగలో సూక్ష్మభాగము మీగడవలె పైకివచ్చి తేలును. అదే నెయ్యి అగుచున్నది. - ఓ సౌమ్యా! అదే విధముగ భుజింపబడిన అన్నముయొక్క అత్యంత సూక్ష్మభాగము పైకి దేలియాడుచు

వచ్చును. అదే మనస్సుగా మారుచున్నది.- త్రాగబడిన జలముయొక్క సూక్ష్మ భాగము పైకివచ్చును. అదే ప్రాణ మగుచున్నది.- సౌమ్యా ! భుజింపబడు తేజఃపదార్థము (నూనె, వెన్న, నేయి, మొ॥) యొక్క సూక్ష్మ భాగముపైకి తేలివచ్చును. అదే వాక్కగుచున్నది.- బిడ్డా! మనస్సు అన్నమయము. ప్రాణము జలమయము. వాక్కు అగ్నిమయము. హే భగవన్ ! నాకింకను అధికముగ జ్ఞాన విషయక మగు బోధ చేయవలయునని యడుగగా ఉద్దాలకు డంగీకరించి చెప్పుటకు పూనుకొనెను.

షష్ఠః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ షోడశకల స్సోమ్యపురుషః పంచదశాహాని, మాశీః కామ మపః పిబాపోమయః ప్రాణో న పిబతో విచ్ఛేత్స్యత ఇతి [1] స హ పఞ్చదశాహాని నాశాథ హైన ముపససాద కిం బ్రవీమి భో ఇత్యృచ స్సోమ్య యజూంషి సామానీతి స హోవాచ న వై మా ప్రతిభాన్తి భో ఇతి. [2] తంహోవాచ యథా సోమ్య మహతోఽభ్యాహితస్యైకోఽఙ్గారః ఖద్యోత మాత్రః పరిశిష్ట స్స్యాత్తేన తతోఽపి న బహు దహేదేవం సోమ్య తే షోడశానాం కలానా మేకా కలాఽతిశిష్టా స్యాత్తయైతర్హి వేదాన్నాను [1] భవస్య శానాథ మే విజ్ఞాస్యసీతి [3]

తా:- సౌమ్యా ! పురుషునకు పదునారు కళలున్నవి. 15 రోజులు నీవు ఏమియు భుజించక ఉపవాస ముండుము. జలము మాత్రము కావలసినంత త్రాగుచుండుము. ప్రాణము జలమయము కావున, జలపానము చేయకున్నచో ప్రాణము పోవును.- పుత్రుడగు శ్వేతకేతువు 15 రోజులు ఉపవాసముచేసెను. ఆపిమ్మట తండ్రిగారి దగ్గరకు వెళ్ళి నాన్నా ! నన్ను ఏమి చెప్పమనెదరు? అని ప్రశ్నించెను. అప్పుడు తండ్రి ఋగ్యజు స్సామములను చెప్పుమని అడిగెను. తండ్రీ ! అవి నాకు జ్ఞాపకమునకు రాకున్నవి అని శ్వేత కేతువు చెప్పెను. — సౌమ్యా ! జ్వలించుచున్న అగ్ని పూర్తిగా చల్లబడిన పిమ్మట, మిగిలిన చిన్న నిప్పురవ్వలు ఒక్కొక్కటి యే రీతిగా కాల్చలేవో, అదే రీతిగా నీ 16 కళలలో ఒక్క జీవకళ మాత్రమే మిగిలియున్నందువలన వేదములు నీకు జ్ఞాపకమునకు రాలేదు. అందువలన ఇప్పుడు భోజనము చేయుము. మరల అన్నియు జ్ఞప్తికి వచ్చును అని ఉద్దాలకుడు చెప్పెను. (16 కళలను గురించి విపులముగా ప్రశ్నోపనిషత్తులో చెప్పబడియున్నది.)

మం శ్లో॥ స హాశాథ హైన ముపససాద తంహ యత్కించ పప్రచ్ఛ సర్వంహ ప్రతిపేదే తం హోవాచ [4] యథా సోమ్య మహతోఽభ్యాహితస్యైక మఙ్గార ఖద్యోత మాత్ర మ్పరిశిష్టన్తం తృణై రుపసమాధాయ ప్రజ్వాలయే త్తేన తతోఽపి బహు దహేత్ [5] ఏవం సోమ్య తే షోడశానాం కలానా మేకా కలాతిశిష్టాభూత్సాఽన్నే

1. భవత్యా

నోపసమాహితా ప్రాజ్వాలీత్తైస్త్వర్హి వేదాననుభవ స్యన్నమయం హి సోమ్య మన
ఆపోమయః ప్రాణస్తేజోమయీ వా గితి తద్ధాస్య విజజ్ఞావితి విజజ్ఞావితి [6]

తా:- శ్వేతకేతువు భుజించిన పిమ్మట తండ్రి దగ్గరకువచ్చి, తాను పఠించినవన్ని చెప్పుటకు శక్తికల వాడయ్యెను.- సౌమ్యా! ప్రజ్వరించుచున్న అగ్ని చల్లారిన పిమ్మట మిగిలియున్న చిన్న నిప్పురవ్వ, గడ్డివేసినపిమ్మట మరల మంటలుగా మారినట్లు, - శిష్యా ! పదునారు కళలయందు మిగిలియున్న ఒక్క కళను నీవు మరల అన్నము తినుటచే విశేష మొనర్చి పెంచియున్నావు. వెలిగించియున్నావు. అందుచేత ఇప్పుడు వేదములను జెప్ప శక్తుడ వైతివి. మనస్సు అన్నమయము. ప్రాణము జలమయము. వాక్కు అగ్నిమయమని ఇట్లు చెప్పగా శ్వేతకేతువునకు విషయ మర్థ మాయెను.

షష్ఠః ప్రపాఠకః — అష్టమః ఖండః

మం. శ్లో॥ ఉద్దాలకో హారుణి శ్వేతకేతుం పుత్ర మువాచ స్వప్నాన్తం మే సోమ్య విజానీహీతి యత్రైతత్పురుష స్స్వపితి నామ సతాసోమ్య తదా సంపన్నో భవతి స్వమపీతో భవతి తస్మాదేనం స్వపితీ త్యాచక్షతే స్వం హ్యపీతో భవతి [1] స యథా శకుని స్సూత్రేణ ప్రబద్ధో దిశ న్దిశ మ్పతిత్వాఽన్యత్రాయతన మలబ్ధ్వా బన్ధన మేవో పశ్రయత ఏవ మేవ ఖలు సోమ్య తన్మనో దిశన్దిశ మ్పతిత్వాఽన్య త్రాయతన మలబ్ధ్వా ప్రాణమే వోపశ్రయతే ప్రాణబన్ధనం హి సోమ్య మన ఇతి [2]

తా:- ఆరుణి యగు ఉద్దాలకుడు తన పుత్రుడగు శ్వేతకేతువు నుద్దేశించి ఓ సౌమ్యా ! నిద్రయొక్క స్వరూపమును చక్కగా నా నుండి వినుము! ఈ పురుషుడు నిద్రించినపుడు సద్రూపాత్మతో అభేదము నొందుచున్నాడు. తనయందు (ఆత్మయందు) లయమొందుచున్నాడు. అందువలన నిద్రించుచున్నాడని చెప్పుదురు. ఎందుకనగా (స్వం అపీతః) ఇతడు తనయందు తా నొకటియైయున్నాడని అర్థము - త్రాడితో కట్టబడియున్న పక్షి,ఎచ్చట తిరిగినను తగిన ఆశ్రయము లభించక,తిరిగి పంజరమునకే చేరు విధముగా, మనస్సుగూడ ప్రాణముతో బంధింపబడియున్నందున ఎక్కడకు వెళ్ళినను తిరిగి తిరిగి ప్రాణమునే ఆశ్రయించుచున్నది.

మం. శ్లో॥ అశనాపిపాసే మే సోమ్య విజానీహీతి యత్రైతత్పురుషోఽశిశిషతి నామాప ఏవతదశితం నయన్తే తద్యథా గోనాయోఽశ్వనాయః పురుషనాయ ఇత్యేవ న్త దప ఆచక్షతేఽశ నా యేతి తత్రైతచ్ఛుఙ్గ ముత్పతితం సోమ్య విజానీహి నేద మమూల మ్భవిష్య తీతి [3] తస్య క్వ మూలం స్యా దన్య త్రాన్నా దేవ మేవ ఖలు సోమ్యాన్నే న శుంగేనాపోమూల మన్విచ్ఛాద్భి స్సోమ్య శుంగేన తేజోమూల మన్విచ్ఛ తేజసా

సోమ్య శుంగేన సన్మూల మన్విచ్ఛ సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః [4] అథ యత్రైతత్పురుషః పిపాసతి నామ తేజ ఏవ తత్పీతం నయతే తద్యథా గోనాయోఽశ్వనాయః పురుషనాయ ఇత్యేవం తత్తేజ ఆచష్ట ఉదన్యేతి తత్రైతదేవ శుఙ్గ ముత్పతితం సోమ్య విజానీహి నేద మమూల మ్భవిష్యతీతి [5]

తా:- సౌమ్యా ! ఆకలిదప్పులయొక్క స్వభావమును వివరించి చెప్పెదను, వినుము. పురుషుడు ఆకలితో నున్నప్పుడు, తినిన అన్నమును వ్యవస్థాబద్ధముగ, ఆ జలము అన్ని భాగములకు తీసికొనిపోవును. గోవులను, అశ్వములను, మనుష్యులను తీసికొనిపోవువారు క్రమముగా, గోనాయ, అశ్వనాయ, పురుషనాయ అని చెప్పబడెదరు. అదే విధముగా జలమును ఆశనాయ అని చెప్పబడును. శ్వేతకేతూ వేరు లేకుండ అంకురమురాదు. ఈ దేహము జలముతో వృద్ధిపొందుచున్నది.- సౌమ్యా ! దేహముయొక్క మూలము అన్నమే సుమా ! అదే రీతిగా అన్నమునకు మూలము (వేరు) జలము, జలమునకు మూలము తేజస్సు, తేజస్సునకు మూలము సత్తు. ఈ సకల ప్రజలు సత్తు అనువేరు కలిగియున్నారు. సమస్త జనులకు సత్తు ఆధారముగా, ఆశ్రయముగా నున్నది.- ఇక పురుషుడు దప్పిగొనెనని త్రాగబడిన నీటిని తేజము గొంపోవును. ఎట్లు గోనాయ, అశ్వనాయ, పురుషనాయ, యను నామములుగలవో అదే విధముగ తేజస్సునకు "ఉదన్య," నీటిని గొంపోవునదని పేరు గలదు. అందుకే ఓ సౌమ్యా! ఈ యంకురము (అనగా దేహము) ఉత్పన్నమై యున్నది. మూలములేక ఇది యుండజాలదని తెలిసికొనుము.

మం. శ్లో॥ తస్యక్వమూలం స్యా దన్యత్రాద్భ్యోఽద్భి స్సోమ్య శుంగేన తేజో మూల మన్విచ్ఛ తేజసా సోమ్య శుంగేన సన్మూల మన్విచ్ఛ సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠా యథాను ఖలు సోమ్యేమా స్తిస్రో దేవతాః పురుషం ప్రాప్య త్రివృత్త్రివృ దేకైకా భవతి తదుక్తం పురస్తాదేవ భవ త్యస్య సోమ్య పురుషస్య ప్రయతో వాఙ్మనసి సమ్పద్యతే మనః ప్రాణే ప్రాణ స్తేజసి తేజః పరస్యాం దేవతాయాం స య ఏషోఽణిమా [6] ఐతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయ త్వితి తథా సోమ్యేతి హోవాచ [7]

తా:- బిడ్డా ! జలముతప్ప ఈ దేహముయొక్క మూలము మరేమియున్నది ? జలమును అంకురముచే తేజస్సును వేరును. తేజస్సును అంకురముచే సత్తను మూలమును తెలిసికొనుము. సౌమ్యా! సర్వ ప్రజలు సత్తను వేరు గలవారై యున్నారు. "సత్" ఇదే వారి సర్వాశ్రయము, ఆధారము. పుత్రా ! ఈ ముగ్గురు(తేజోజలాన్నములను) దేవతలు పురుషునియందు త్రివృత్కరణములై ఎట్లున్నారనునది నేను నీకు జెప్పియున్నాను. ఇక ఆ విధముగనే మరణించు మనుష్యునియొక్క వాక్కు మనస్సునందు, మనస్సు ప్రాణమునందు, ప్రాణము తేజస్సునందు, తేజస్సుపరమగు ఆత్మ

యందు లయమునొందుచున్నవి.- అయ్యది పరమాత్మతత్త్వము, మిక్కిలి సూక్ష్మముగానుండును. ఈ సర్వస్వము పరబ్రహ్మ స్వరూపముగా తెలియుము. ఇదే బ్రహ్మము. ఈ బ్రహ్మము నీవే అయియున్నావు(తత్త్వమసి), ఆ విమ్మట ఇంకనూ విపులముగా బోధించుమని శ్వేతకేతువు కోరెను. ఉద్దాలకుడు అంగీకరించెను.

షష్ఠః ప్రపాఠకః — నవమః ఖండః

మం. శ్లో॥ యథా సోమ్య మధు మధుకృతో నిస్తిష్ఠన్తి నానాత్యయానాం వృక్షాణాం రసాన్ సమవహార మేకతాం రసం గమయన్తి [1] తేయథా తత్ర న వివేకం లభ న్తేఽముష్యాహం వృక్షస్య రసోఽస్మ్యముష్యాహం వృక్షస్య రసోఽస్మీత్యేవ మేవ ఖలు సోమ్యేమాః సర్వాః ప్రజాస్సతి సంపద్య న విదుస్సతి సమ్పద్యామహ ఇతి [2]

తా:- సౌమ్యా ! తేనెటీగలు అనేక దిక్కులనుండి అనేక పుష్పములనుండి మధురసమును సేకరించి తెచ్చి ఒకే చోటకు చేర్చుచున్నవి. అందులోని ఒకమధుబిందువును తీసుకొని ఏ పుష్పమునుండి తెచ్చినది చెప్పుటకు వీలుకాదు. అదే రీతిగా సమస్త ప్రజలు (సుషుప్తిలో, సత్తులో లీనమగుచున్నారు. లీనమగు సంగతి తెలియలేకయున్నారు.

మం. శ్లో॥ త ఇహవ్యాఘ్రోవా, సింహోవా, వృకో వా, వరాహోవా, కీటో వా పతంగో వా' దంశో వా, మశకో వా, యద్యద్భవన్తి తదాభవన్తి [3] సయ ఏషోఽణి మైత దాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వ మసి శ్వేతకేతో ఇతి భూయఏవ మా భగవాన్ విజ్ఞాపయుత్వితి తథా సోమ్యేతి హోవాచ [4]

తా:- ఆ జీవులు జాగ్రదవస్థలో మొదట యే సంస్కారములో నుందురో, ఆ రీతిగా ఆ రూపములలో పులి, సింహము, తోడేలు, వరాహము, కీటకము, మశకము, పతంగము— వీటిలో ఏదో ఒక (దేహమును) రూపమును ధరించుచుండును.. ఓశ్వేతకేతూ ! ఈ సమస్త ప్రపంచము పరమాత్మచే పరిపూర్ణమైయున్నది. ఈ పరమాత్మయే సత్యము, అదియే ఆత్మ. అదియే నీవైయున్నావు. కొన్ని వేలయుగములు గడచినప్పటికి అజ్ఞానజీవులకు పూర్వ వాసనలుపోవు పూర్వజన్మలయొక్క వాసనలకు అనుగుణ్యముగా జన్మలను పొందుచుందురు.)

షష్ఠః ప్రపాఠకః — దశమః ఖండః

మం, శ్లో॥ ఇమా స్సోమ్య నద్యః పురస్తా త్ప్రాచ్యః స్యందన్తే పశ్చా త్ప్రతీచ్యస్తాస్సముద్రా త్సముద్ర మే వా పి యన్తి సముద్ర ఏవ భవతి తా యథా తత్ర న విదు రియ మహ మస్మీయి మహ మస్మీతి [1] ఏవ మేవ ఖలు సోమ్యేమాః సర్వాః ప్రజా స్సత [1] ఆగమ్య న విదుః స్సత ఆగచ్ఛామహ ఇతి త ఇహ వ్యాఘ్రోవా సింహోవా

1. ఆగత్య

వృకోవా వరాహోవా కీటోవా పతంగోవా దగ్ంశోవా మశకోవా యద్యద్భవన్తి తదా భవన్తి [2] స య ఏషోఽణిమైతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయత్వితి తథా సోమ్యేతి హోవాచ [3]

తా:- సౌమ్యా! నదులలో కొన్ని పూర్వ వాహినులు, మరికొన్ని పశ్చిమ వాహినులు అన్నియు వివిధ రీతులుగా ప్రవహించి తిరిగి సముద్రములో చేరుచున్నవి. ఇట్లు సముద్రమునందు చేరిన యా నదులు, నేను ఈ యా నదియని ఎట్లు తెలియజాలక విడి విడిగా తమ తమ నామరూప మహిమలనువీడి, సముద్ర రూపమే యగునో, – అదే రీతిగా ఈ ప్రజలు సద్రూప బ్రహ్మమునుండియే పుట్టి, సద్రూప బ్రహ్మమునే పొందుచున్నామని తెలియుటలేదు. పులి సింహము, తోడేలు, వరాహ, కీట, పతంగాది ప్రాణులు మరల మొదట తాము ఏ యే నామరూపములచే నుండెనో ఆ యా నామరూపములనే పొందుచున్నవి. — సద్రూపముగానున్న ఆ పరబ్రహ్మతత్త్వము అత్యంత సూక్ష్మము. ఈ సర్వస్వమూ ఆ పరమాత్మ స్వరూపముగానున్నది. ఇది సత్యము, ఇదే ఆత్మ. శ్వేతకేతూ! నీవు ఆ యాత్మవుగా నున్నావు (తత్త్వమసి). ఈ విషయములు విన్న పిమ్మట శ్వేతకేతువు ఇంకను విపులముగా చెప్పుమని ప్రార్థించెను. తండ్రి ఉద్దాలకుడు ఈ రీతిగా చెప్పెను. (నిద్రనుండి వలెనే, మృత్యువు పిమ్మట గూడ ఇదేవిధమగు నామరూపములుగల జన్మను జీవుడు పొందుచున్నాడు.)

షష్ఠః ప్రపాఠకః — ఏకాదశః ఖండః

మం. శ్లో॥ అస్య సోమ్య మహతో వృక్షస్య యో మూలేఽభ్యాహన్యా జ్జీవన్ స్రవే ద్యో మధ్యేఽభ్యాహన్యా జ్జీవన్ స్రవే ద్యోఽగ్రేఽభ్యాహన్యా జ్జీవన్ స్రవేత్స ఏష జీవే నాత్మ నానుప్రభూతః పేపీయమానో మోదమాన స్తిష్ఠతి [1] [1] తస్య య దేకాం శాఖాం జీవో జహా త్యథ సా శుష్యతి ద్వితీయాం జహా త్యథ సా శుష్యతి తృతీయాం జహా త్యథ సా శుష్యతి సర్వం జహాతి సర్వ శ్శుష్యత్యేవ మేవ ఖలు సోమ్య విద్ధీతి హోవాచ [2] జీవాపేతం వావ కిలేదం మ్రియతే న జీవో మ్రియత ఇతి స య ఏషోఽణిమైతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయత్వితి తథా సోమ్యేతి హోవాచ [3]

తా:- సౌమ్యా! ఈ మహా వృక్షముయొక్క ఒక కొమ్మను కత్తితో నరకినను, అది రసమును స్రవించి, జీవించుచున్నది. అదే రీతిగా ఏ భాగమును నరకినను ఆ వృక్షము జీవించుచున్నది. ఈ వృక్షము జీవించుచు ఆత్మ చైతన్యముతో వ్యాప్తమైయుండును. ఆ చెట్టు జలపానముచేయుచు ఆనందముగా నిలచుచున్నది. - జీవుడు ఆ వృక్షము యొక్క శాఖను వదలిపెట్టివెళ్ళినప్పుడు, ఆ కొమ్మ శుష్కించిపోవుచున్నది. రెండవ కొమ్మను విడిచిన ఆ కొమ్మయును శుష్కించిపోవును. మూడవ కొమ్మను విడిచిన అదియును ఎండిపోవును. మొత్తము చెట్టునంతయు విడిచిపోయినట్టియిన చెట్లెల్ల ఎండిపోవును. సౌమ్యా! ఇదే రీతిగా - జీవుడు విడిచి వెళ్ళినచో ఈ శరీరము మరణించును. కాని జీవుడు చచ్చువాడు కాడు. జీవత్వబుద్ధి బాధింపబడిన సద్రూప బ్రహ్మమే అగుచున్నాడు. అది అత్యంత సూక్ష్మము. ఇదంతయు పరబ్రహ్మమయము అదే సత్యము. అదే ఆత్మ. శ్వేతకేతూ! నీవు ఆ యాత్మవై యున్నావు. భగవాన్! నాకింకను జ్ఞానమును గురించి బోధింపవలెనని శ్వేతకేతువు ప్రార్థించెను. ఉద్దాలకుడు ఇంకనూ చెప్పుటకు ప్రారంభించెను.

---

1. అస్య

షష్ఠః ప్రపాఠకః — ద్వాదశః ఖండః

మం. శ్లో॥ న్యగ్రోధఫల మత ఆహ రే తీద మ్భగవ ఇతి భిన్ధీతి భిన్నం భగవ ఇతి కిమత్ర పశ్యసీ త్యణ్వ్య ఇవేమా ధానా భగవ ఇత్యాసా మఙ్గైకా మ్భిన్ధీతి భిన్నా భగవ ఇతి కి మత్ర పశ్యసీతి న కిఞ్చన భగవ ఇతి [1] తం హోవాచ యం వై సోమ్యైతమణిమానం న నిభాలయస ఏతస్య వై కిల సో మ్యైషోఽణిమ్న ఏవం మహా న్న్యగ్రోధ స్తిష్ఠతి[2] శ్రద్ధత్స్వ సోమ్యేతి స య ఏషోఽణి మైతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయ త్వితి తథా సో మ్యేతి హోవాచ [3]

తా:- బాబూ! ఒక మఱ్ఱిపండును తెమ్ము! తండ్రీ! ఇదో తెచ్చితిని. దానిని చీల్చుము. ఇదో చీల్చినాడను. అందేమి కనిపించున్నది? అత్యంత సూక్ష్మమగు బీజము లగపడుచున్నవి. అందులో ఒక దానిని చీల్చుము. చీల్చితిని. అందేమగపడుచు? భగవన్! ఏమియు కనిపించుటలేదు. - సౌమ్యా! వటవృక్ష బీజముయొక్క అత్యంత సూక్ష్మభాగము నీకు కనిపించుటలేదు, కాని ఆ కనిపించని సూక్ష్మభాగముపుండియే యింత పెద్ద వటవృక్షము పుట్టుచున్నది. ఈ సత్యమునందు నీవు విశ్వాసముంచుము. - ఇది అత్యంత సూక్ష్మము, ఈ సర్వము పరబ్రహ్మ స్వరూపము. ఇదే సత్యమయినది. ఇదే పరమాత్మ. శ్వేతకేతూ! ఆ యాత్మవు నీవే అయియున్నావు, (తత్త్వమసి) అని బోధించెను. భగవాన్! ఆ పరబ్రహ్మము ఈ సమస్త సృష్టికి ఆధారముగా నున్నదిగదా! మరి నాకు కనిపించుటలేదేమి? ఈ జ్ఞానమును గురించి నాకింకను విపులముగా చెప్పవలెను, అని కోరగా, తండ్రి యీ రీతిగా చెప్పుచున్నాడు.

షష్ఠః ప్రపాఠకః — త్రయోదశః ఖండః

మం. శ్లో॥ లవణ మేతదుదకేఽ వధాయాథ మా ప్రాత రుప సీదథా ఇతి స హ తథా చకార తం హోవాచ య ద్దోషా లవణ ముద కేఽ [1] వాథా అఙ్గ తదాహ రేతి త ద్ధావ మృశ్య న వివేద యథా విలీన మేవాఙ్గ [1] అస్యాన్తా దాచామేతి కథ మితి లవణ మితి మధ్యా దాచా మేతి కథమితి లవణ మిత్యంతా దాచామేతి కథ మితి లవణమిత్యభి ప్రాశ్యైత దథ మోపసీదథా ఇతి తద్ధ తథా చకార తచ్ఛశ్వ త్సంవర్తతే తం హోవా చాత్రవావ కిల స త్సోమ్య న నిభాలయ సేఽత్రైవ కిలేతి [2] స య ఏషోఽణి మైతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి భూయ ఏవ మాభగవాన్ విజ్ఞాపయ త్వితి తథా సో మ్యేతి హోవాచ [3]

---

1. బాథా

తా:- ఈ యుప్పుగల్లును జలములోనుంచి, రేపు ఉదయము బయటకు తీసి నా దగ్గరకు తీసికొనిరమ్ము. శ్వేతకేతువు అటులనే చేసెను. పుత్రా! రాత్రి నీవు నీటిలో నుంచిన ఉప్పుగల్లునే తెమ్ము అని అడిగెను. శ్వేతకేతువునకు అది కనిపించలేదు. - సౌమ్యా! అది జలములో గలసిపోయినది. పోనిమ్ము అది ఎట్లున్నదో, నీటిపై భాగమును రుచి చూడుము. ఉప్పగా నున్నదనెను. తరువాత మధ్యభాగము, అడుగుభాగమును చూడుమని చెప్పగా శ్వేతకేతువు పరీక్షించి చూచి ఉప్పగనే యున్నదనెను. ఈ జలమును పారబోసి నా దగ్గరకు రమ్ము. ఇట్లు సంవాదమైన పిదప ఉప్పు నీటియందెల్లడల వ్యాపించియున్నదని కుమారుడు గ్రహించెను. ఓ సౌమ్యా! ఉప్పు నీటియందుండినను నీవే విధముగా చూడలేకపోతివో, అదే ప్రకారము ఆ సద్రూపమగు బ్రహ్మము (చూడలేక యున్నావు) సర్వత్రగలదు. ఇది స్థూలమగు ప్రత్యక్షాది ప్రమాణ వేద్యము గాదని తెలియవలెను. - ఇది అత్యంత సూక్ష్మము. ఇదంతయు పరబ్రహ్మస్వరూపము. ఇదే సత్యము. ఇదే ఆత్మ. శ్వేతకేతూ! అదే నీవై యున్నావు (తత్త్వమసి). ఈ విధముగ విని (మరల) భగవన్! నాకింకను పరమ జ్ఞానమును బోధింపవలెనని యడుగగా మంచిదని తండ్రి చెప్పుచున్నాడు.

షష్ఠః ప్రపాఠకః — చతుర్దశః ఖండః

మం. శ్లో॥ యథా సోమ్య పురుషం గన్ధారేభ్యోఽభినద్ధాక్ష మానీయ తం తతోఽతిజనే విసృజేత్స
యథా తత్ర ప్రాఙ్వోదఙ్వాఽధరాఙ్వా ప్రత్యఙ్వా ప్రధ్మాయీతాభినద్ధాక్ష ఆనీతోఽ
భినద్ధాక్షో విసృష్టః [1] తస్య యథాభినహనం ప్రముచ్య ప్రబ్రూయాదేతాం దిశం
గన్ధారా ఏతాం దిశం వ్రజేతి స గ్రామాద్గ్రామం పృచ్ఛన్ పణ్డితో మేధావీ గన్ధారా నే
వోపసంపద్యేతైవమే వేహాచార్యవాన్ పురుషో వేద తస్య తావ దేవ చిరం యావ
న్న విమోక్ష్యేఽథ సంపత్స్య ఇతి [2] స య ఏషోఽణి మైతదాత్మ్య మిదం సర్వం
త త్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి భూయ ఏవ మా భగవాన్విజ్ఞాపయ
త్వితి తథా సోమ్యేతి హోవాచ [3]

తా:- ఓ సౌమ్యా! ఒకానొక పురుషుని నేత్రములకు గంతకట్టి వానిని గాంధారదేశమునుండి తీసికొనివచ్చి, మహారణ్యములో విడిచిన అతడు నాలుగు దిక్కులయందు తిరుగుచు అయ్యా! నా కన్నులకు గంతకట్టి తెచ్చి యిచ్చట విడిచియున్నారని యేడ్చుచుండగా - బాటసారులెవరైనా అతని రోదనధ్వని విని, అతని కన్నులకు గట్టిన గంతనువిప్పి ఈ దిక్కులో గాంధారదేశముకలదు; ఈ వైపుగా వెడలుమని చెప్పినచో, వివేకియగు నతడు అడుగుచూ అడుగుచూ ఆయా గ్రామములనుండి నడచి నడచి గాంధారదేశమునకు చేరువిధముగా, ఆచార్యులను దర్శించిన పురుషుడు సత్యము నెరిగి ముక్తియను స్వస్థానము చేరును. ఆత్మ పరమసూక్ష్మము ఇదంతయు పరమాత్మరూపమే. అదే సత్యము. అదే ఆత్మ. శ్వేతకేతూ! ఆ యాత్మ నీవే అయియున్నావు. ఈ రీతిగా విని ఆ జ్ఞానమును మరల బోధింపుమని శ్వేతకేతువు కోరెను. అతడంగీకరించెను.

షష్ఠః ప్రపాఠకః — పఞ్చదశః ఖండః

మం. శ్లో॥ పురుషం [1] సోమ్యోపతాపినం జ్ఞాతయః పర్యుపాసతే జానాసి మాం జానాసి మా మితి తస్య యావ న్న వాఙ్మనసి సంపద్యతే మనః ప్రాణే ప్రాణ స్తేజసి తేజః పరస్యాం దేవతాయాం తా వ జ్జానాతి [1] అథ యదాఽస్య వాఙ్మనసి సంపద్యతే మనః ప్రాణే ప్రాణ స్తేజసి తేజః పరస్యాం దేవతాయా మథ నజానాతి [2] స య ఏషోణిమైత దాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి భూయఏవ మా భగవా న్విజ్ఞాపయ త్వితి తథా సోమ్యేతి హోవాచ [3]

తా:- సౌమ్యా! వ్యాధిచే పీడితుడై మరణశయ్యయందుండిన పురుషుని చుట్టుప్రక్కల నతిని బంధు బాంధవు లెల్లరు గూర్చుండి నన్ను గుఱుతించితివా? నా గుఱుతు నీకు కలదాయను నిత్యాది వాక్కులచే అతని నడుగుదురు, అతని వాక్కు మనస్సునందును, మనస్సు ప్రాణమునందును, ప్రాణము అగ్నియందును, అగ్ని పరదేవతయందును లీనమగునంతకాల మతడు వారిని గుర్తుపట్టును. అతని వాక్కు మనస్సునందును, మనస్సు ప్రాణమునందును, ప్రాణము తేజస్సునందును, తేజస్సు పరదేవతయందును లీనమైనపుడు అతడింకెవరిని గుర్తుపట్టలేడు. - ఇది అత్యంత సూక్ష్మము. ఈ తేజస్సునకు, ప్రాణమునకు, వాక్కునకు, దేహమునకు, కారణముగానున్న ఆ సూక్ష్మతత్త్వమే పరమాత్మ. ఇదంతయు పరబ్రహ్మస్వరూపము. ఇదే సత్యము. అదే ఆత్మ, శ్వేతకేతూ! ఆ యాత్మ నీవయి యున్నావు. (తత్త్వమసి). భగవన్! నాకింకను ఆ జ్ఞానమును బోధింపవలెనని కోరగా, తండ్రి యింకను చెప్పుచున్నాడు.

షష్ఠః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ పురుషం సోమ్యోత హస్తగృహీత మానయ న్త్యపహార్షీత్ స్తేయ మకార్షీ త్పరశుమస్మై తపతేతి స యది తస్య కర్తా భవతి తత ఏవానృత మాత్మానం కురుతే సోఽనృతాభి సన్ధోఽనృతే నాత్మాన మన్తర్ధాయ పరశుం తప్తం ప్రతిగృహ్ణాతి స దహ్యతేఽథ హన్యతే [1] అథ యది తస్యా కర్తా భవతి తత ఏవ సత్య మాత్మానం కురుతే సః సత్యాభి సన్ధ స్సత్యే నాత్మాన మన్తర్ధాయ పరశుం తప్తం ప్రతిగృహ్ణాతి స న దహ్యతేఽథ ముచ్యతే [2] స యథా తత్ర నాదా హ్యేతైత దాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో ఇతి త ద్ధాస్య విజజ్ఞావితి విజజ్ఞావితి [3]

తా:- సౌమ్యా! దొంగతనము చేసినవానిని చేతులు కట్టితెచ్చి బాగుగా కాలిన ఇనుపగొడ్డలిని పట్టుకొనుమని చెప్పెదరు. కాలిన యినుపగొడ్డలిని పట్టుకున్నపుడు అది కాలును. (అబద్ధము చెప్పినవానిని మాత్రమే కాల్చును).

1. సోమ్యో తోపతాపినం

హస్తములు కాలినప్పుడు అతడు దొంగయని నిర్ణయించి శిక్ష వేసెదరు. (వేదకాలమునాటి శిక్ష లిట్లుండును) అతడు దొంగతనము చేయకున్నచో, చేయలేదని నిజము చెప్పినపుడు కాలిన ఇనుపగుండు అతని చేతులను కాల్చదు. అప్పుడాతడు నిర్దోషియని విడిచిపెట్టెదరు.- అదే రీతిగా సత్యస్వరూపమగు ఆత్మయే నేనని గుర్తించిన ఆత్మవిదుడు సర్వ దుఃఖములవలనను సంతప్తుడుకాడు. శ్వేతకేతూ ! ఆ యాత్మ నీవే అయియున్నావు. (తత్త్వమసి). ఈ రీతిగా బోధించగా ఉద్దాలకుని బోధతో శ్వేతకేతువు పూర్ణతత్త్వజ్ఞానము కలవాడయ్యెను.

సప్తమః ప్రపాఠకః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓం. అధీహి భగవ ఇతి హోపససాద సనత్కుమారం నారద స్తం హోవాచ యద్వేత్థ
తేన మోపసీద తతస్త ఊర్ధ్వం వక్ష్యామీతి [1] స హోవాచ ర్గ్వేదం భగవోఽధ్యేమి
యజుర్వేదం సామవేద మాథర్వణం చతుర్థ మితిహాసపురాణం పఞ్చమం వేదానాం
వేదంపిత్ర్యం రాశిం దైవం నిధిం వాకోవాక్యమేకాయనం దేవవిద్యాం బ్రహ్మవిద్యాం
భూతవిద్యాం క్షత్రవిద్యాం నక్షత్రవిద్యాం సర్ప దేవ జన విద్యా మేత ద్భగవోఽ
ధ్యేమి [2] సోఽహం భగవో మన్త్రవిదేవాస్మి నాత్మవిత్ శ్రుతం హ్యేవ మే భగవ
ద్దృశేభ్య స్తరతి శోకమాత్మవిదితి సోఽహం భగవ శ్శోచామి తంమా భగవాన్ శోకస్య
పారం తారయ త్వితి తం హోవాచ యద్వై కిం చైత దధ్యగీష్ఠా నామైవైతత్. [3]

తా:- (నారదుడు సనత్కుమారునితో) నాకు జ్ఞానోపదేశమును చేయుమని ప్రార్థించుచున్నాను. అనగా నీకు తెలిసినదంతయు చెప్పుము. పిమ్మట జ్ఞానముపదేశించెదనని సనత్కుమారుడు చెప్పెను. అంత నారదుడు భగవన్ ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము, ఐదవ వేదమని చెప్పబడు ఇతిహాస పురాణములు, మరియు వ్యాకరణము, శ్రాద్ధకల్పము, గణితశాస్త్రము, సిద్ధాంతము, ధూమకేతూత్పాతములను చెప్పు శాస్త్రము, తర్కము, ఏకాయనము, నీతిశాస్త్రము, వేదవిద్య, శిక్షాకల్పాదులు, భూతవిద్య, ధనుర్వేదము, జ్యోతిషము, సర్పవిద్య, నృత్యగీతాది లలితకళలు మున్నగు విద్యలన్నియు నాకు తెలియును. అని చెప్పెను.- మరియు మహాత్మా ! నేను మంత్రవేత్తగా నున్నాను. ఆత్మవేత్త కాలేదు, ఆత్మవేత్తయే శోకమునుండి విడివడి ముక్తుడగునని పెద్దలవలన వినియున్నాను. నేను శోకము నొందియున్నాను. నన్ను శోకసముద్రమునుండి దరిజేర్ప ప్రార్థన, అని నారదుడు సనత్కుమారుని అర్థించెను.

మం. శ్లో॥ నామ వా ఋగ్వేదో యజుర్వేద స్సామవేద ఆథర్వణ శ్చతుర్థ ఇతిహాసపురాణః
పఞ్చమో వేదానాం వేదః పిత్ర్యోరాశి ర్దైవో నిధి ర్వాకో వాక్య మేకాయనం
దేవవిద్యా బ్రహ్మవిద్యా భూతవిద్యా క్షత్రవిద్యా నక్షత్రవిద్యా సర్ప దేవ జనవిద్యా నా

మైవైత న్నా మోపా స్స్వేతి[4] స యో నామ బ్రహ్మే త్యుపాస్తే యావ న్నామ్నో గతం తత్రాస్య యథాకామచారో భవతి యో నామ బ్రహ్మేత్యుపాస్తేఽస్తి భగవో నామ్నో భూయ ఇతి నామ్నో వావ భూయోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీత్వితి [5]

తా:- ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము, అయిదవదైన ఇతిహాస పురాణాదులు, వ్యాకరణము, శ్రాద్ధకల్పము, గణితము, సిద్ధాన్తము, నీతిశాస్త్రము, తర్కశాస్త్రము, నిరుక్తము, శిక్ష, కల్పము, భూత తంత్రము, ధనుర్వేదము, జ్యోతిషము మొదలగునవన్నియు భౌతికనములు మాత్రమే. కావున నామములో బ్రహ్మ బుద్ధినుంచి, ఈ నామమును బ్రహ్మముగా ఉపాసన చేయుము.- నామను బ్రహ్మమని ఉపాసించువాడు నామ విషయక మగుజ్ఞానమును బడసి దానియందు యథేచ్ఛగా విహరించుచు, నామమెంతవరకు వ్యాప్తిగలదో, అంతవఱకు వ్యాప్తి గలవాడై పూర్ణఫలమును పొందును. భగవాన్! నామముకంటెను గొప్పదగు జ్ఞానముగలదాయని నారదుడడిగెను. ఔను దానికంటెను గొప్పది వాక్కుగలదని సనత్కుమారుడు పలికెను. నారదుడు ఆ వాక్కును బోధింపవలెనని ప్రార్థించెను

సప్తమః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ వాగ్వావ నామ్నో భూయసీ వాగ్వా ఋగ్వేదం విజ్ఞాపయతి యజుర్వేదం సామవేద మాథర్వణం చతుర్థ మితిహాసపురాణం పఞ్చమం వేదానాం వేదం పిత్ర్యం రాశిం దైవం నిధిం వాకో వాక్య మేకాయనం దేవ విద్యాం బ్రహ్మవిద్యాం భూతవిద్యాం క్షత్రవిద్యాం నక్షత్రవిద్యాం సర్పదేవజనవిద్యాం దివం చ పృథివీం చ వాయుఞ్చాకాశ ఞ్చాపశ్చ తేజశ్చ దేవాంశ్చ మనుష్యాంశ్చ పశూం శ్చ వయాంసి చ తృణవనస్పతీంచ శ్వాపదాన్యాకీటపతంగ పిపీలికం ధర్మ ఞ్చాధర్మఞ్చ సత్య ఞ్చానృతం చ సాధుచా సాధు చ హృదయజ్ఞ ఞ్చాహృదయజ్ఞంచ యద్వైవా ఙ్నాభవిష్య న్న ధర్మో నాధర్మో వ్యజ్ఞాపిష్య న్న సత్యం నానృతం న సాధు నాసాధు న హృదయజ్ఞో నాహృదయజ్ఞో వా గేవై తత్సర్వం విజ్ఞాపయతి వాచ ముపాస్స్వేతి[1]స యో వాచం బ్రహ్మేత్యుపాస్తే యావ ద్వాచో గతం త త్రాస్య యథా కామచారో భవతి యో వాచం బ్రహ్మే త్యుపాస్తేఽస్తి భగవో వాచో భూయ ఇతి వాచో వావ భూయోఽస్తీతి తన్మే భగ వాన్ బ్రవీ త్వితి [2]

తా:- వాక్కు నామమున కంటెను గొప్పది. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము, పంచమవేద మనబడెడి ఇతిహాస పురాణములు, మఱియు వ్యాకరణ, శ్రాద్ధ, కల్ప, గణితశాస్త్రములు, దైవజ్ఞానము, నిధిశాస్త్రజ్ఞానము, తర్కము, నీతిశాస్త్రము, నిరుక్తము, కల్పము, శిక్ష, భూత తంత్రవిద్య, ధనుర్వేదము, జ్యోతిషము,

గారుడవిద్య, దేవజనవిద్య, ద్యులోకము, భూలోకము, వాయుభూతము, ఆకాశము, నీరు, అగ్ని, దేవతలు, మానవులు, పశుపక్ష్యాదులు, తృణములు, వనస్పతులు, క్రిమి కీటకములు, ధర్మాధర్మములు, సత్యాసత్యములు, ప్రియాప్రియములు, ఈ సమస్త ప్రకృతిని వాక్కు తెలియజేయుచున్నది. వాక్కులేనిచో ధర్మాధర్మములను, సత్యాసత్యములను, మంచిచెడ్డలను, ప్రియా ప్రియములను తెలుపుటకు వీలుకాదు. ఈ సర్వమును వాక్కు తెలియజేయుచున్నది. వాక్కును బ్రహ్మముగా ఉపాసించవలెను.- వాక్కును పరబ్రహ్మముగా ఉపాసించువాడు, వాక్కుయొక్క పూర్ణజ్ఞానమును పొంది వాక్కు ఎంతగా వ్యాప్తిచెందియున్నదో అంతవరకు స్వేచ్ఛగా విహరించును. అని చెప్పెను. భగవన్ వాక్కుకంటె అధికమగు జ్ఞానమేదైన ఉన్నదా ? అని నారదుడడుగగా, ఉన్నదని సనత్కుమారుడు చెప్పెను. అది నాకు చెప్పుమని నారదుడడిగెను.

సప్తమః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం. శ్లో॥ మనో వావ వాచో భూయో యథా వై ద్వేవామలకే ద్వే వాకోలే ద్వౌవాక్షౌ ముష్టి రనుభవత్యేవం వాచం చ నామ చ మనోఽనుభవతి స యదా మనసా మన స్యతి మంత్రా నధీయీయే త్యథాధీతే కర్మాణి కుర్వీయే త్యథ కురుతే పుత్రాంశ్చ పశూంశ్చే చ్ఛేయే త్య థేచ్ఛ త ఇమం చ లోక మముఞ్చేచ్ఛేయేత్యథేచ్ఛతే మనో హ్యాత్మా మనోహి లోకో మనోహి బ్రహ్మ మన ఉపాస్స్వేతి [1] స యో మనో బ్రహ్మేత్యుపాస్తే యావన్మనసో గతం తత్రాస్య యథా కామచారో భవతి యోమనో బ్రహ్మేత్యుపాస్తేఽ స్తి భగవో మనసో భూయ ఇతి మనసో వావ భూయోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి [2]

తా:- మనస్సు వాక్కుకంటెను గొప్పది. రెండు ఉసిరికకాయలు లేదా రెండు రేగుకాయలు లేదా రెండు తాడికాయలు. ఒకే పిడికిటియందిమిడ్చుకొనబడినట్లు, మనస్సునందు నామము, మఱియు వాక్కు ఇమిడ్చుకొనబడియున్నది. (మనస్సులో అంతర్భూతములైయున్నవి.) మంత్రములను ఉచ్చరింపవలెనని మనుష్యుడు మనస్సునందు ఎపుడు కోరుకొనునో అప్పుడతడు మంత్రముల నుచ్చరించును. కర్మల నాచరించవలెనని ఎపుడు సంకల్పించునో, అప్పుడా కర్మల నాచరించును. పశు పుత్రాదులను పొందవలెనని ఎపుడు కోరునో అపుడు వాటిని పొందును. ఈ లోక పరలోకముల నెపుడిచ్ఛయించునో అపుడు వానిని పొందగలుగును. మనస్సే ఆత్మ, మనస్సే లోకము. మనస్సే బ్రహ్మము, మనస్సును పరబ్రహ్మముగా నుపాసింపుము.- మనస్సు పరమాత్మ అని ఉపాసించువాడుమనస్సు ఎంతవఱకు వ్యాప్తి గలదో, అంతవఱకు యథేచ్ఛగా విహరించును. భగవన్! మనస్సుకంటెను గొప్పదేమైనా నున్నదా? యని మరల అడుగగా, ఉన్నదనగా దానిని చెప్పుమనగా సనత్కుమారుడు చెప్పుచున్నాడు.

సప్తమః ప్రపాఠకః — చతుర్థః ఖండః

మం. శ్లో॥ సఙ్కల్పో వావ మనసో భూయాన్యదా వైసఙ్కల్పయతేఽథ [1] మన స్యత్యథ వాచ మీరయతి తామునామ్నీరయతి నామ్ని మన్త్రా ఏక మ్భవన్తి మన్త్రేషు

---

1. మనస్యథ

కర్మాణి [1] తాని హవా ఏతాని సఙ్కల్పైకాయనాని సఙ్కల్పాత్మకాని సఙ్కల్పే ప్రతిష్ఠితానిసమక్లపతాంద్యావాపృథివీ సమకల్పేతాం వాయు శ్చాకాశం చ సమకల్పంతా పశ్చ తేజశ్చ తేషాం సంక్లృప్త్యై వర్షం సఙ్కల్పతే వర్షస్య సంక్లృప్త్యా అన్నం సఙ్కల్పతేఽన్నస్య సంక్లృప్తై ప్రాణాస్సఙ్కల్పన్తే ప్రాణానాం సంక్లృప్త్యై మన్త్రా స్సఙ్కల్పన్తే మన్త్రాణాగ్ం సంక్లృప్త్యై కర్మాణి సఙ్కల్పన్తే కర్మాణాం సంక్లృప్త్యైలోకః సఙ్కల్పతే లోకస్య సంక్లృప్త్యై సర్వం సఙ్కల్పతే స ఏష సఙ్కల్ప స్సఙ్కల్ప ముపాస్స్వేతి [2]

తా:- సంకల్పము మనస్సుకంటె చాలా పెద్దది. మానవుడు సంకల్పము చేయునపుడు, మనస్సుతోనే కోరుచుండును. మనస్సు వాక్కును ప్రేరేపించుచున్నది. వాక్కులో నామము చేరియున్నది. నామము మంత్రములోను మంత్రము కర్మలలోను చేరియున్నవి.. నామములు, మనస్సు మొదలగునవన్నింటికి సంకల్పమే ఆశ్రయము. అన్నింటికి మూలము సంకల్పమే. సంకల్పముయొక్క ఆధారముతోనే,నామాదులు మనస్సు ఉనికిగలవైయున్నవి. స్వర్గము,భూమి, వాయువు, ఆకాశము, తేజస్సు, అన్నము,ప్రాణము, మంత్రము, కర్మఫలము, మొదలగునవన్నియు సంకల్పమువలననే కలుగుచున్నవి. సమస్త సృష్టి సంకల్పమయము. సంకల్పమునే పరబ్రహ్మముగా నుపాసించుము.

మం. శ్లో॥ సయ స్సఙ్కల్పం బ్రహ్మే త్యుపాస్తే [1] సంక్లృప్తాన్వై స లోకాన్ ధ్రువాన్ ధ్రువః ప్రతిష్ఠి తాన్ ప్రతిష్ఠితోఽవ్యథమా నా నవ్యథమానోఽ భిసిధ్యతి యావ త్సఙ్కల్పస్య గతం తత్రాస్య యథా కామచారో భవతి య స్సఙ్కల్పం బ్రహ్మే త్యుపాస్తేఽస్తి భగవ స్సంకల్పా ద్భూయ ఇతి సంకల్పా ద్వావ భూయోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీత్వితి[3]

తా:- సంకల్పమే పరబ్రహ్మముగా ఉపాసించువాడు, సృష్టింపబడిన ధ్రువలోకమునకు, తానేధ్రువుడై, ప్రతిష్ఠచేయబడిన లోకములకు తానే ప్రతిష్ఠితుడై, దుఃఖములు లేని లోకములకు తాను దుఃఖరహితుడైయుండును. సంకల్పము ఎంత దూరము వ్యాప్తమైయున్నదో అంతదూరము, అంతటా స్వేచ్ఛగా నాతడు సంచరించును. భగవన్ ! ఈ (నిశ్చయాత్మకబుద్ధి) సంకల్పముకంటె గూడ ఏదైన గొప్పది కలదా ? అని నారదుడు ప్రశ్నించగా, ఉన్న దనగా దానిని చెప్పుమనగా సనత్కుమారుడు చెప్పుచున్నాడు.

సప్తమః ప్రపాఠకః — పఞ్చమః ఖండః

మం. శ్లో॥ చిత్తం వావ సఙ్కల్పా ద్భూయో యదావై చేతయతేఽథ సఙ్కల్పయతేఽథ మన స్యత్యథ వాచ మీరయతి తాము నామ్నీరయతి నామ్ని మన్త్రా ఏకం భవన్తి మన్త్రేషు కర్మాణి [1] తాని హ వా ఏతాని చిత్తైకాయనాని చిత్తాత్మాని చిత్తే ప్రతిష్ఠితాని తస్మా ద్యద్యపి బహువిదచిత్తో భవతి నాయ మస్తీత్యేవైన మాహు ర్యదయం వేద యద్వాఽయం విద్వాన్నేత్థమ [2] చిత్తః స్యాదిత్యథ య ద్యల్పవి చ్చిత్తవాన్ భవతి

1. సంక్లప్తా 2. చిత్తః సా

తస్మాదివోత శుశ్రూషన్తే చిత్తం హ్యేవైషా మేకాయనం చిత్త మాత్మా చిత్తం ప్రతిష్ఠా చిత్తముపాస్స్వేతి [2]

తా:- చిత్తము సంకల్పమునకంటెను గొప్పది. మనుష్యుడు చిత్తముతోనిండి యున్నపుడే సంకల్పము చేయును, వాంఛించును. వాగింద్రియమును ప్రేరణ మొనర్చును. వాక్కు నామమునందు ప్రేరణయగును. నామము నందు మంత్రము లేకమగుచున్నవి. మంత్రములయందు కర్మ లేకమగుచున్నవి. - ఆ నామాది సర్వమునకు చిత్తమే చిట్టచివరి ఆశ్రయము. చిత్తమే వాటి యాత్మ. అవన్నియు చిత్తమునందు ప్రతిష్ఠింపబడియున్నవి. అందువలననే, ఎక్కువగా దెలిసినవాడు కూడ, చిత్తములేనప్పుడు ఏకాగ్రతలేనివాడైన యెడల, ఆతడు తెలిసినవాడని ఎవరును చెప్పరు. ఇతడు తెలిసినవాడై విద్వాంసుడై యుండిన యెడల ఈ విధముగ అజ్ఞుడై అచిత్తుడై యుండడని యందురు. కొంత తెలిసినవాడై యుండినను, జనులతని మాటను వినుటకు ఇష్టపడెదరు. అందుచేత చిత్తమే అన్నిటియొక్క చివరి ఆశ్రయము. చిత్తమే ఆత్మ. చిత్తమే ఆధారము. చిత్తమును పరబ్రహ్మముగా నుపాసించుము.

మం. శ్లో॥ సయశ్చిత్తం బ్రహ్మేత్యుపాస్తే చిత్తాన్వై స లోకాన్ ధ్రువాన్ ధ్రువః ప్రతిష్ఠితాన్ ప్రతిష్ఠితోఽవ్యథమానా నవ్యథమా నోఽభిసిద్ధ్యతి యావ చ్చిత్తస్య గతం తత్రాస్య యథా కామచారో భవతి యశ్చిత్తం బ్రహ్మేత్యుపాస్తేఽస్తి భగవశ్చిత్తా ద్భూయఇతి చిత్తాద్వావ భూ యోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి [3]

తా:- ఈ రీతిగా చిత్తమును ఉపాసించువాడు, దృఢచిత్తుడగును. ఈతడు సర్వాత్మకుడై సర్వలోకములకు ప్రతిష్ఠితుడగును. బుద్ధిని బ్రహ్మముగా నుపాసించిన ఈతడు సర్వభావములకు స్వతంత్రుడై సర్వలోకములలో ప్రతిష్ఠగలవాడగును. స్వామీ! ఈ చిత్తముకంటె అధికమైనదేదైన ఉన్నదా? అని నారదుడు ప్రశ్నించగా, ఉన్న దనగా దానిని చెప్పుమని నారదుడడుగగా సనత్కుమారుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ ధ్యానం వావ చిత్తా ద్భూయో ధ్యాయతీవ పృథివీ ధ్యాయతీ వాన్తరిక్షం ధ్యాయ తీవ ద్యౌర్ధ్యాయన్తీ వా పోధ్యాయన్తీవ పర్వతా ధ్యాయన్తీవ దేవమనుష్యా స్తస్మా ద్య ఇహ మనుష్యాణాం మహత్తాం ప్రాప్నువన్తి ధ్యానాపాదాంశా ఇవైవ తే భవం త్యథ యేఽల్పాః కలహినః పిశునా ఉపవాదిన స్తేఽథ యే ప్రభవో ధ్యానాపాదాంశా ఇవైవ తే భవంతి ధ్యానముపాస్స్వేతి [1] సయో ధ్యానం బ్రహ్మేత్యుపాస్తే యావ

ధ్యానస్య గతం తత్రాస్య యథా కామచారో భవతి యో ధ్యానం బ్రహ్మేత్యుపాస్తేఽస్తి భగవో ధ్యానా ద్భూయ ఇతి ధ్యానాద్వావ భూయోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి[2]

తా:- చిత్త భూమిక కంటె ధ్యానసిద్ధి గొప్పది. అంతరిక్షము, ద్యులోకము, నీరు, కొండలు, దేవతలు, మానవులు, ఈ సర్వస్వము ధ్యానము చేయుచున్న వానివలె కనిపించుచున్నవి. అందువలన ధ్యానసిద్ధివలననే మానవులు ఔన్నత్యమును పొందుచున్నారు. ధ్యానము చేయలేనివారు క్షుద్రులుగా, కలహప్రియులుగా, ఇతరుల తప్పులను చెప్పువారుగా నగుచున్నారు. పరోపకారములయందు అనురక్తి గలవారు, ప్రకాశవంతులు, ధ్యానముయొక్క భాగ్యము ననుభవించెదరు. ధ్యానమును పరబ్రహ్మముగా నుపాసించవలెను. - ఫలము పైన, మంత్రములయందువలెనని గ్రహింపవలెను, హే భగవన్! ధ్యానముకంటెను గొప్పది మఱేమైనను గలదా! యని నారదుడడుగగా సనత్కుమారుడు ఉన్న దనగా అది చెప్పుమన్న నారదునకు సనత్కుమారుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ విజ్ఞానం వావ ధ్యానా ద్భూయో విజ్ఞానేన వా ఋగ్వేదం విజానాతి యజుర్వేదం సామవేద మాథర్వణం చతుర్థ మితిహాసపురాణం పఞ్చమం వేదానాం వేదం పిత్ర్యం రాశిం దైవం నిధిం వాకో వాక్య మేకాయనం దేవవిద్యాం బ్రహ్మవిద్యాం భూత విద్యాం క్షత్త్రవిద్యాం నక్షత్రవిద్యాం సర్పదేవజనవిద్యాం దివం చ పృథివీం చ వాయుం చాకాశం చాపశ్చ తేజ శ్చ దేవాంశ్చ మనుష్యాంశ్చ పశూంశ్చ వయాంసి చ తృణవనస్పతీన్ శ్వాపదాన్యాకీటపతఙ్గపిపీలికం ధర్మం చా ధర్మంచ సత్యం చానృతంచ సాధుచా సాధుచ హృదయజ్ఞ ఞ్చాహృదయజ్ఞ ఞ్చాన్నంచ రసంచేమం చ లోకమముం చ విజ్ఞానేనైవ విజానాతి విజ్ఞాన ముపాస్స్వేతి [1]

తా:- ధ్యానముకంటె విజ్ఞానము మిక్కిలి గొప్పది. విజ్ఞానమువలననే ఋగ్యజు స్సామాథర్వణవేదములు, పంచమవేదమగు ఇతిహాస పురాణములు, మఱియు వ్యాకరణ, శ్రాద్ధ, కల్ప, గణితశాస్త్రములు, సిద్ధాన్తము, నిధి శాస్త్రము, తర్కశాస్త్రము, నీతిశాస్త్రము, భూత తంత్రవిద్య, క్షుద్రవిద్య, నక్షత్రవిద్య, సర్వదేవ జనవిద్యలు, భూమి, వాయువు, ఆకాశము, జలము, తేజస్సు, దేవతలు, మనుష్యులు, పశువులు, పక్షులు, తృణములు, వనస్పతులు, క్రిమి కీటములు, పతంగములు, ధర్మము, అధర్మము, సత్యాసత్యములు, మంచిచెడ్డలు, ప్రియాప్రియములు ఈ సర్వస్వము విజ్ఞానమయమైయున్నవి. విజ్ఞానమువలననే తెలియుచున్నవి. కావున విజ్ఞానమునే బ్రహ్మముగా ఉపాసించవలెను.

మం. శ్లో॥ స యో విజ్ఞానం బ్రహ్మే త్యుపాస్తే విజ్ఞానవతో వై స లోకాన్ జ్ఞానవతోఽభిసిధ్యతి యావ ద్విజ్ఞానస్య గతం తత్రాస్య యథా కామచారో భవతి యోవిజ్ఞానం బ్రహ్మేత్యుపాస్తేఽస్తి భగవో విజ్ఞానా ద్భూయ ఇతి విజ్ఞానాద్వావ భూయోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి [2]

తా:- విజ్ఞానమునే బ్రహ్మముగా నుపాసించువాడు, విజ్ఞానమయమగు లోకములను పొందుచున్నాడు. విజ్ఞానమునకు ఎంతవరకు వ్యాప్తికలదో, అనగా విజ్ఞానము ప్రవేశించువరకు ఉపాసకుడు స్వేచ్ఛగా సంచరించగలుగు చున్నాడు. అందువలన విజ్ఞానమే సర్వస్వమైయున్నది. భగవంతా! విజ్ఞానముకంటె గొప్పదియేదైన ఉన్నదా! అని అడుగగా ఉన్నదనగా దానిని చెప్పుమనగా సనత్కుమారుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః - అష్టమః ఖండః

మం. శ్లో॥ బలం వావ విజ్ఞానా ద్భూయోఽపి హ శతం విజ్ఞానవతా మేకో బలవా నాకంపయతే స యదా బలీ భవత్యథోత్థాతా భవత్యు త్తిష్ఠన్ పరిచరితా భవతి పరిచర న్నుపసత్తా భవత్యుపసీదన్ద్రష్టా భవతి శ్రోతా భవతి మన్తా భవతి బోద్ధా భవతి కర్తా భవతి విజ్ఞాతా భవతి బలేన వై పృథివీ తిష్ఠతి బలేనాంతరిక్షం బలేన ద్యౌర్బలేన పర్వతా బలేన దేవమనుష్యాబలేన పశవశ్చ వయాంసి చ తృణవనస్పతయః శ్వాపదా న్యాకీటపతఙ్గ పిపీలికం బలేన లోక స్తిష్ఠతి బల ముపాస్స్వేతి [1] స యో బలం బ్రహ్మే త్యుపాస్తే యావ ద్బలస్య గతం తత్రాస్య యథాకామచారో భవతి యో బలం బ్రహ్మే త్యుపాస్తేఽస్తి భగవో బలా ద్భూ య ఇతి బలాద్వావ భూయోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి [2]

తా:- విజ్ఞానముకంటె బలము గొప్పది. బలముగల వ్యక్తి నూరుమంది పండితులను ఒక్కసారిగా భయపెట్టును. మానవుడు బలవంతుడైనచో ధైర్యముగా నిలచును. ధైర్యముగా నిలువగలవాడు సద్గురువుసన్నిధిలో పరిచయమును పొందగలడు. పరిచయముగలవాడు సద్గురువు సన్నిధికి చేరును. సద్గురువు సన్నిధిలో ఆత్మజ్ఞాన తత్త్వము తెలిసికొనును. బాగుగా శ్రవణము చేయును. యోగ్యబుద్ధితో సత్కర్మలు చేయగలుగును. విజ్ఞానము నార్జించును. పృథివి, ఆకాశము, ద్యులోకము, దేవతలు, కొండలు, మనుష్యులు, పశువులు, పక్షులు, క్షీరములు, వనస్పతులు, క్రిమికీటకాది సర్వ ప్రాణులు, సర్వలోకములు, బలముయొక్క ఆధారముతో నిలిచియున్నవి. కావున బలమును బ్రహ్మముగ నుపాసింపుము. - బలమును బ్రహ్మమని ఉపాసించువాడు గొప్ప బలముగలవాడగును. ఫలము వెనుక మంత్రములయందువలె, బలముకంటెను శ్రేష్ఠమైన దేదైనను గలదా? యని నారదుడడుగగా, సనత్కుమారుడు కలదనగా దానిని చెప్పుమనగా సనత్కుమారు డిట్లు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — నవమః ఖండః

మం. శ్లో॥ అన్నం వావ బలా ద్భూయ స్తస్మా ద్యద్యపి దశరాత్రీ ర్నాశ్నీ యా ద్యద్యుహ జీవే దథ వాఽద్రష్టాఽశ్రోతాఽమన్తాఽబోద్ధాఽకర్తాఽవిజ్ఞాతా భవత్యథాన్నస్యాయై ద్రష్టా భవతి శ్రోతా భవతి మన్తా భవతి బోద్ధా భవతి కర్తాభవతి విజ్ఞాతా భవత్యన్న

ముపాస్స్వేతి [1] స యోఽన్నం బ్రహ్మేత్యుపాస్తేఽన్నవతో వై స లోకాన్ పానవతో ఽభిసిధ్యతి యావదన్నస్య గతం తత్రాస్య యథా కామచారోభవతి యోఽన్నం బ్రహ్మే త్యుపాస్తేఽ స్తి భగవోఽన్నాద్భూయ ఇత్యన్నాద్వావ భూయోస్తీతి తన్మే భగవా న్బ్రవీ త్వితి [2]

తా:- అన్నము బలముకంటెను గొప్పది. అందుచేత పదిరోజు లన్నము విడిచి యుండినచో, అట్టివాడు బలహీనుడై మరణించును; లేక బ్రతికినను చూచుటయందును, వినుటయందును, విచారించుటయందును, బుద్ధి నుపయోగించుటయందును, కర్మచేయుటయందును అశక్తుడై యుండును. అన్నము భుజించినచో, అట్టివాడు వినగలుగును, చూడగలుగును, విచారింపగలుగును, బుద్ధిచే నిశ్చయించును, కర్మ చేయగలుగును, విజ్ఞానము గలవా డగును. కాబట్టి అన్నమును పరబ్రహ్మముగా నుపాసించుము. — అన్నమును బ్రహ్మముగా నుపాసించువాడు, అన్నోదకములను తృప్తిగా పొందును. అన్నము సర్వమునకు ఆధారమైయున్నది. అన్నముగలవాడు అన్ని విధముల భాగ్యవంతుడు. అన్నముకంటె గొప్పది మరియేదైన ఉన్నదా? అని నారదుడు అడుగగా ఉన్నదనగా దానిని నాకు చెప్పుమనగా సనత్కుమారుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — దశమః ఖండః

మం. శ్లో॥ ఆపో వా వా అన్నా ద్భూయస్య స్తస్మా ద్యదా సువృష్టి ర్న భవతి వ్యాధీయన్తే ప్రాణా అన్నం కనీయో భవిష్యతీ త్యథ యదా సువృష్టి ర్భవత్యానందినః ప్రాణా భవ న్త్యన్నం బహు భవిష్యతీ త్యాప ఏ వేమా మూర్తా యేయం పృథివీ యదంతరిక్షం యద్ద్యౌర్యత్పర్వతా యిద్దేవమనుష్యా యత్పశవశ్చ వయాంసి చ తృణవనస్పతయ శ్శ్వాపదా న్యా కీటు పతంగ పిపీలిక మాప ఏవేమా మూర్తా అప ఉపాస్స్వేతి [1]

తా:- అన్నముకంటే జలము గొప్పది, అందువలన వానలు తక్కువైనపుడు, అన్నము సరిగా లభించక జీవులు దుఃఖమును పొందుచున్నారు. వర్షపాతములు సమృద్ధిగా నున్నప్పుడు అన్నము సమృద్ధిగా లభించునని జీవులు ఆనందించుచున్నారు. రూపముగల సర్వపదార్థములలోను జలమే నిండుగానున్నది. పదార్థములన్నిటికి జలమే ఆధారము. ఈ భూమి, అంతరిక్షము, ద్యులోకము, కొండలు, దేవతలు, మానవులు, పశులు, క్రిమికీటకాదులు సమస్తము జలమయముగా నున్నవి. జలమును బ్రహ్మముగా నుపాసించవలెను.

మం. శ్లో॥ స యోఽపోబ్రహ్మే త్యుపాస్త ఆప్నోతి సర్వాన్కామాం స్తృప్తిమాన్ భవతి యావ దపాం గతం తత్రాస్య యథా కామచారో భవతి యోఽపో బ్రహ్మే త్యుపాస్తేఽస్తి భగవోఽద్భ్యో భూయ ఇ త్యద్భ్యోవావ భూయోస్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి [2]

తా:- జలమును బ్రహ్మమని ఉపాసించువానికి సర్వ వాంఛితములు లభించును. పూర్ణ తృప్తుడగును. తక్కినది పై మంత్రములవలె. ఈ జలమున కంటెను గొప్పదేమైన గలదా: యని అడుగగా సనత్కుమారుడు కలదనగా దానిని నాకు చెప్పుమనగా చెప్పుచున్నాడు.

సప్తమః ప్రపాఠకః — ఏకాదశః ఖండః

మం. శ్లో॥ తేజో వా వాద్భ్యో భూయ స్తద్వా ఏతద్వాయు మాగృహ్యాకాశ మభితపతి తదాహు ర్నిశోచతి నితపతి వర్షిష్యతి వా ఇతి తేజ ఏవ తత్పూర్వం దర్శయిత్వాఽథాపః సృజతే తదేతదూర్ధ్వాభిశ్చ తిరశ్చీభిశ్చ విద్యుద్భి రాహ్రాదా శ్చరన్తి తస్మా దాహు ర్విద్యోతతే స్తనయతి వర్షిష్యతి వా ఇతి తేజ ఏవ తత్పూర్వం దర్శయిత్వాఽథాపః సృజతే తేజ ఉపాస్స్వేతి [1] స య స్తేజో బ్రహ్మేత్యుపాస్తే తేజస్వీ వై స తేజస్వతో లోకాన్ భాస్వతోఽపహత తమస్కానభిసిధ్యతి యావ త్తేజసో గతం తత్రాస్య యథా కామచారో భవతి యస్తేజో బ్రహ్మే త్యుపాస్తేఽస్తి భగవ స్తేజసో భూయ ఇతి తేజసో వావ భూయో స్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి [2]

తా:- తేజస్సు జలముకంటెను గొప్పది. ఆ తేజస్సు వాయువును స్వీకరించి నిశ్చలముగజేసి ఆకాశమున వ్యాపించి వేడి గలుగజేసినచో, అప్పుడు ఉక్కబోయును. ఉష్ణమెక్కువయైన వర్షమువచ్చునని జనులందురు. తేజస్సు మొదట దృగ్గోచరమై జలమును పుట్టించును. ఊర్ధ్వగామి, మఱియు ఊర్ధ్వమున తిర్యగ్గామియై మెఱుపుతో గలసి గడ గడయని చుట్ట జుట్టును. అందుచేతనే మెఱయుచున్నది. ఉఱుముచున్నది. వర్షము వచ్చుచున్నదని యందురు. ఇట్లు తేజస్సే మొదట కనిపించి జలమును కలిగించును. అందువలన తేజస్సును బ్రహ్మముగ నుపాసింపుము.— తేజస్సును బ్రహ్మముగా నుపాసించువాడు తేజోవంతుడై తేజస్సుతో ప్రకాశించు లోకములకు కాంతినిచ్చువాడై, తమస్సులేని లోకములకు వెళ్ళును. మిగిలినది పూర్వమంత్రములవలె.

సప్తమః ప్రపాఠకః — ద్వాదశః ఖండః

మం. శ్లో॥ ఆకాశో వావ తేజసో భూయా నాకాశే వై సూర్యాచన్ద్రమసా వుభౌ విద్యున్నక్షత్రా ణ్యగ్ని రాకాశే నాహ్వయ త్యాకాశేన శృణో త్యాకాశేన ప్రతిశృణోత్యాకాశే రమత ఆకాశే న రమత ఆకాశే జాయత ఆకాశ మభిజాయత ఆకాశ ముపాస్స్వేతి[1]స య ఆకాశం బ్రహ్మేత్యుపాస్తే ఆకాశవతో వై స లోకాన్ ప్రకాశవతోఽసంబాధానురు గాయవతోఽభిసిధ్యతి యావదాకాశస్య గతం తత్రాస్య యథాకామచారో భవతి య ఆకాశం బ్రహ్మే త్యుపాస్తేఽస్తి భగవ ఆకాశా ద్భూయ ఇత్యాకాశా ద్వావభూయోఽ స్తీతి త న్మే భగవాన్ బ్రవీ త్వితి [2]

తా:- ఆకాశము తేజస్సుకంటె మిక్కిలి గొప్పది. ఆకాశమధ్యములోనే, భానుడు, చంద్రుడు, విద్యుత్తు, నక్షత్రములు, అగ్ని మొదలైనవన్నియు నున్నవి. మానవుడు ఆకాశముయొక్క సహకారముతోనే పలుకుచున్నాడు, వినుచున్నాడు. ఆకాశమువలననే మాటలను మరల వినగలుగుచున్నాడు. మనుష్యుడు ఆకాశములోనే సర్వకార్యములను చేయును. మరియు చేయకయుండును. ఆకాశములోనే జన్మించును. అందువలన ఆకాశమును బ్రహ్మముగా నుపాసించుము. - ఆకాశము పరబ్రహ్మమని ఉపాసించువాడు ఆకాశవంతుడై, ఆకాశములో ప్రకాశించుచున్నాడు. ఆనంద మయమగు విశాల లోకములను చేరుచున్నాడు. మిగిలిన అర్థములు వెనుకటి మంత్రములలో వలె.

సప్తమః ప్రపాఠకః — త్రయోదశః ఖండః

మం. శ్లో॥ స్మరో వావాకాశా ద్భూయ స్తస్మా ద్యద్యపి బహవ ఆసీర న్న స్మరన్తో నైవ తే కంచన శృణుయు ర్న మన్వీర న్న విజానీరన్ యదా వావ తే స్మరేయు రథశృణుయు రథ మన్వీరన్నథ విజానీరన్ స్మరేణ వై పుత్రా న్విజానాతి స్మరేణ పశూన్ స్మర ముపాస్స్వేతి [1] స యస్స్మరం బ్రహ్మేత్యుపాస్తే యావత్స్మరస్య గతం తత్రాస్య యథా కామచారో భవతి య స్స్మరం బ్రహ్మే త్యుపాస్తేఽ స్తి భగవ స్స్మరా ద్భూయ ఇతి స్మరాద్వావ భూయోఽస్తీతి తన్మే భగవాన్ బ్రవీత్వితి [2]

తా:- అంతఃకరణ ధర్మమగు జ్ఞాపకశక్తి ఆకాశమునకంటెను గొప్పది. అందుచేతనే బహు జనులుండినను స్మరణ చేయకుండిన వారు ఏమియును వినలేరు. ఆలోచించలేరు. తెలిసికొనజాలరు. వారు స్మరించుట కారంభించినచో, మరల వినగలరు. విచారింపగలుగుదురు. తెలిసికొనగలిగెదరు. స్మరణచేతనే జనకుడు తన పుత్రుని గుర్తించును పశువులను గుర్తుపట్టును. స్మరణశక్తిని పరబ్రహ్మముగ నుపాసింపుము.- స్మరణశక్తి బ్రహ్మమని యుపాసించువాడు మహాఫలము నొందును. మిగిలిన అర్థములు వెనుక మంత్రములవలె.

సప్తమః ప్రపాఠకః — చతుర్దశః ఖండః

మం. శ్లో॥ ఆశా వావస్మరా ద్భూయస్యా శే ద్ధో వై స్మరో మన్త్రా నధీతే కర్మాణి కురుతే పుత్రాంశ్చ పశూం శ్చేచ్ఛత ఇమం చ లోక మముంచేచ్ఛత ఆశా ముపాస్స్వేతి [1] స య ఆశాం బ్రహ్మే త్యుపాస్తే ఆశయాస్య సర్వే కామా స్సమృధ్యంత్యమోఘా హా స్యాశిషో భవన్తి యావదాశాయా గతం తత్రాస్య యథా కామచారో భవతి య ఆశాం బ్రహ్మేత్యుపాస్తేఽస్తి భగవ ఆశాయా భూయ ఇత్యాశాయా వావ భూయోఽ స్తీతి తన్మే భగవాన్ బ్రవీ త్వితి [2]

తా:- ఆశ స్మరణశక్తి కంటెను గొప్పది. ఆశచే ప్రేరేపింపబడిన స్మరణశక్తియే, మంత్రములను అభ్య సించును. కర్మలనుగూడ చేయును. స్మరణశక్తివలన పశువులను, సంతతిని, ఇహపరలోకములను వాంఛించును. ఆశను పరబ్రహ్మగా నుపాసించుము.- ఆశను పరబ్రహ్మగా నుపాసించువాడు సమస్త వాంఛితార్థములను పూర్ణముగాపొందును. అతని ప్రార్థనలన్నియు ఫలించును. ఆశను పరబ్రహ్మముగా నుపాసించును. మిగిలిన అర్థములు పూర్వ మంత్రముల వలె అన్వయించుకొనవలెను.

సప్తమః ప్రపాఠకః — పఞ్చదశః ఖండః

మం. శ్లో॥ ప్రాణోవా ఆశాయా [1] భూయా న్యథా వా అరా నాభౌ సమర్పితా ఏవ మస్మిన్ ప్రాణే సర్వం సమర్పితం ప్రాణః ప్రాణేన యాతి ప్రాణః [2] ప్రాణం దదాతి ప్రాణో హ పితా ప్రాణో మాతా ప్రాణో భ్రాతా ప్రాణ స్స్వసా ప్రాణ ఆచార్యః ప్రాణో బ్రాహ్మణః[1]స యది పితరంవా మాతరంవా భ్రాతరం వా స్వసారం వాచార్యం వా బ్రాహ్మణం వా కిఞ్చిద్భృశమివ ప్రత్యాహ ధిక్త్వాస్త్విత్యేవైన మాహుః పితృహా వై త్వమసి మాతృహా వై త్వమసి భ్రాతృహా వై త్వమసి స్వసృహా వై త్వమస్యా చార్యహా వై త్వమసి బ్రాహ్మణహా వై త్వమసి [2]

తా:- ప్రాణశక్తి ఆశకంటె గూడ గొప్పది. చక్రమయొక్క నాభి (కుండ) యందు, దాని ఆకులు బిగించియున్న రీతిగా ఈ ప్రాణమునందు సమస్తము బంధించబడియున్నవి. సర్వ సమర్పణముగా నున్నవి. ప్రాణము ప్రాణశక్తి వలననే పనిచేయుచున్నది. ప్రాణమే ప్రాణమునకు ప్రాణము నొసంగుచున్నది. ప్రాణమే, తండ్రి, తల్లి, సోదరుడు, సోదరి, ఆచార్యుడు, బ్రాహ్మణుడు.- ఎవరైనను తల్లి, తండ్రి, అన్న, అక్క, ఆచార్యుడు బ్రాహ్మణుడు అనెడి వీరితో అయోగ్యముగా బాధాకరముగా మాట్లాడినచో నిన్ను దూషించెదరు. నీవు పితృమాతకుడవు, ఆచార్య ఘాతకుడవు. బ్రాహ్మణ ఘాతకుడవు, అని పలుకుదురు.

మం. శ్లో॥ అథ యద్యప్యేనానుత్క్రాన్త ప్రాణాన్ శూలేన సమాసం [3] వ్యతి సందహేన్నైవైనం బ్రూయుః పితృహాసీతి న మాతృహాసీతి న భ్రాతృహాసీతి న స్వసృహాసీతి నాఽఽ చార్య హాసీతి న బ్రాహ్మణహాసీతి [3] ప్రాణో హ్యేవైతాని సర్వాణి భవతి స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వాన ఏవం విజాన న్నతివాదీ భవతి తంచే ద్బ్రూయు రతివా ద్యసీత్యతివా ద్యస్మీతి బ్రూయా న్నాపహ్నువీత [4]

---

1. భూతా 2. ప్రాణం దదాతి ప్రాణాయ దదాతి 3. వ్యతిషంద హేన్నై

తా:- వారి ప్రాణములు పోయిన పిదప శూలముచే పొడిచి అన్నిటి నొకచోటగాజేర్చి (లేదా ఒక్కొక్కటిగా అవయవములను కాల్చినను) నీవు పితృఘాతకుడవు, మాతృఘాతకుడవు, భ్రాతృ ఘాతకుడవు, స్వసృ ఘాతకుడవు, ఆచార్యఘాతకుడవు, బ్రాహ్మణ ఘాతకుడవై యున్నావని ఎవరును అనుటలేదు. తాత్పర్యమేమనగా, ప్రాణముపోయిన పిమ్మట తండ్రి తల్లి మొదలగువారి దహనాది కార్యములు చేసినను అకార్యములు పితృహత్యాది పాపకార్యములుకావు. ఎందువల్లననగా, ప్రాణము అప్పుడులేనందువల్ల, కాబట్టి ప్రాణమే సర్వాధారమైయున్నది.- తండ్రి, తల్లి మున్నగు ఈ సర్వమును ప్రాణమే యై యున్నది. ఈ ప్రాణమే ఈసమస్తమని చూచువాడును, విచారించువాడును, తెలిసికొనువాడును అతివాదియగును. అనగా నామాదుల కతీతమైయుండు ప్రాణశక్తిని గురించి చెప్పగలవాడగును. నీవు అధిక ప్రసంగివి అని ఇతరులు చెప్పినప్పుడు ఆక్షేపించగూడదు. (ఈ చరాచర జగత్తంతయు ప్రాణమయము. అన్నింటికంటె విలువైనది ప్రాణము.)

సప్తమః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ ఏషతు వా అతివదతి యస్సత్యేనాతివదతి సోఽహం భగవ స్సత్యేనాతివదానీతి సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్య మితి సత్యం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- సత్యజ్ఞానములను అధికముగా చెప్పువాడు యథార్థమగు అతివాది అని సనత్కుమారుడు పలికెను. భగవన్ ! నేను సత్యజ్ఞానములతో అధిక ప్రసంగములను చేయుచుందును. అని తన వాంఛను నారదుడు చెప్పెను. సనత్కుమారుడు:- నారదా ! సత్యమును తెలియజేయుటకే అభిలాష చూపించుము. నారదుడు:- భగవన్ ! నేను సత్యాన్వేషణమునకు మాత్రమే ఇష్టపడుదును.

సప్తమః ప్రపాఠకః — సప్తదశః ఖండః

మం. శ్లో॥ యదావై విజానా త్యథ సత్యం వదతి నా విజానన్ సత్యం వదతి విజానన్నేవ సత్యం వదతి విజ్ఞాన న్త్వేవ విజిజ్ఞాసితవ్య మితి విజ్ఞానం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవుడు తెలిసికొన్నప్పుడు మాత్రమే సత్యమును వచించగలడు. తెలియనివాడు సత్యసంభాషణమును చేయలేడు. సత్య దర్శనుడు మాత్రమే సత్యమును వచించును. అందువలన విజ్ఞానమును గ్రహించుటకు వాంఛించవలెను. అని సనత్కుమారుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — అష్టాదశః ఖండః

మం. శ్లో॥ యదావై మనుతేఽథ విజానాతి నామ త్వా విజానాతి మత్వైవ విజానాతి మతి స్త్వేవ విజిజ్ఞాసితవ్యేతి మతిం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మనుష్యుడు మననముచేసి తెలిసికొనును. మననము చేయకయే తెలిసికొనజాలడు. మననశక్తియే తెలిసికొన దగినదని సనత్కుమారు డనెను. భగవన్! ఆ మననశక్తిని దెలిసికొనవలెనని వాంఛగలదని నారదుడు పలికెను.

సప్తమః ప్రపాఠకః — ఏకోనవింశః ఖండః

మం. శ్లో॥ యదావై శ్రద్ధధా త్యథ మనుతే నా శ్రద్దధ న్మనుతే శ్రద్దధ దేవ
మనుతే శ్రద్ధా త్వేవ విజిజ్ఞాసితవ్యేతి శ్రద్ధాం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మనుష్యుడు శ్రద్ధాయుక్తుడై నచో మననము చేయగలుగును. శ్రద్ధ లేనియెడల మననము చేయలేడు. శ్రద్ధను గురించి తెలిసికొనవలెను అని సనత్కుమారుడు చెప్పెను. భగవంతుడా! నేను శ్రద్ధను తెలియ వాంఛించు చున్నానని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — వింశః ఖండః

మం. శ్లో॥ యదావై నిస్తిష్ఠ త్యథ శ్రద్ధధాతి నానిస్తిష్ఠ చ్ఛ్రద్దధాతి నిస్తిష్ఠ న్నేవ
శ్రద్దధాతి నిష్ఠాత్వేవ విజిజ్ఞాసితవ్యేతి నిష్ఠాం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవునకు గురు శుశ్రూషాది నిష్ఠయుండిన నతడు శ్రద్ధాయుక్తుడగును. నిష్ఠ లేకుండిన శ్రద్ధ గలుగదు. నిష్ఠను దెలియవలెనని సనత్కుమారుడు చెప్పెను. భగవంతుడా! నేను నిష్ఠను దెలియవలెనని కోరుచున్నాను అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — ఏకవింశః ఖండః

మం. శ్లో॥ యదా వై కరో త్యథ నిస్తిష్ఠతి నాకృత్వా నిస్తిష్ఠతి కృత్వైవ
నిస్తిష్ఠతి కృతి స్త్వేవ విజిజ్ఞాసితవ్యేతి కృతిం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవుడు కర్మానుష్ఠాన సమయములో నిష్ఠగలవాడగును. సత్కర్మను చేయలేనప్పుడు నిష్ఠలేని వాడగును. సత్కర్మను గురించి తెలిసికొనవలెను అని సనత్కుమారుడు చెప్పెను. భగవన్! నేను కర్మను గురించి తెలిసికొనవలెనను కోరికగలదు అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — ద్వావింశః ఖండః

మం. శ్లో॥ యదా వై సుఖం లభతేఽథ కరోతి నాసుఖం లబ్ధ్వా కరోతి సుఖమేవ లబ్ధ్వా కరోతి
సుఖం త్వేవ విజిజ్ఞాసితవ్య మితి సుఖం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- వారి ప్రాణములు పోయిన పిదప శూలముచే పొడిచి అన్నిటి నొకటిగాజేర్చి (లేదా ఒక్కొక్కటిగా అవయవములను కాల్చినను) నీవు పితృఘాతకుడవు, మాతృఘాతకుడవు, భ్రాతృ ఘాతకుడవు, స్వసృ ఘాతకుడవు, ఆచార్యఘాతకుడవు, బ్రాహ్మణ ఘాతకుడవై యున్నావని ఎవరును అనుటలేదు. తాత్పర్యమేమనగా, ప్రాణముపోయిన పిమ్మట తండ్రి తల్లి మొదలగువారి దహనాది కార్యములు చేసినను ఆకార్యములు పితృహత్యాది పాపకార్యములుకావు. ఎందువల్లననగా, ప్రాణము అప్పుడులేనందువల్ల, కాబట్టి ప్రాణమే సర్వాధారమైయున్నది.- తండ్రి, తల్లి మున్నగు ఈ సర్వమును ప్రాణమే యై యున్నది. ఈ ప్రాణమే ఈసమస్తమని చూచువాడును, విచారించువాడును, తెలిసికొనువాడును అతివాదియగును. అనగా నామాదుల కతీతమైయుండు ప్రాణశక్తిని గురించి చెప్పగలవాడగును. నీవు అధిక ప్రసంగివి అని ఇతరులు చెప్పినప్పుడు ఆక్షేపించగూడదు. (ఈ చరాచర జగత్తంతయు ప్రాణమయము. అన్నిండికంటె విలువైనది ప్రాణము.)

సప్తమః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ ఏషతు వా అతివదతి యస్సత్యేనాతివదతి సోఽహం భగవ స్సత్యేనాతివదానీతి సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్య మితి సత్యం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- సత్యజ్ఞానములను అధికముగా చెప్పువాడు యథార్థమగు అతివాది అని సనత్కుమారుడు పలికెను. భగవన్ ! నేను సత్యజ్ఞానములతో అధిక ప్రసంగములను చేయుచుందును. అని తన వాంఛను నారదుడు చెప్పెను. సనత్కుమారుడు:- నారదా ! సత్యమును తెలియజేయుటకే అభిలాష చూపించుము. నారదుడు:- భగవన్ ! నేను సత్యాన్వేషణమునకు మాత్రమే ఇష్టపడుదును.

సప్తమః ప్రపాఠకః — సప్తదశః ఖండః

మం. శ్లో॥ యదావై విజానా త్యథ సత్యం వదతి నా విజానన్ సత్యం వదతి విజానన్నేవ సత్యం వదతి విజ్ఞాన న్త్వేవ విజిజ్ఞాసితవ్య మితి విజ్ఞానం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవుడు తెలిసికొన్నప్పుడు మాత్రమే సత్యమును వచించగలడు. తెలియనివాడు సత్యసంభాషణమును చేయలేడు. సత్య దర్శనుడు మాత్రమే సత్యమును వచించును. అందువలన విజ్ఞానమును గ్రహించుటకు వాంఛించవలెను. అని సనత్కుమారుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — అష్టాదశః ఖండః

మం. శ్లో॥ యదావై మనుతేఽథ విజానాతి నామ త్వా విజానాతి మత్వైవ విజానాతి మతి స్త్వేవ విజిజ్ఞాసితవ్యేతి మతిం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మనుష్యుడు మననముచేసి తెలిసికొనును. మననము చేయకయే తెలిసికొనజాలడు. మననశక్తియే తెలిసికొన దగినదని సనత్కుమారు డనెను. భగవన్! ఆ మననశక్తిని దెలిసికొనవలెనని వాంఛగలదని నారదుడు పలికెను.

సప్తమః ప్రపాఠకః — ఏకోనవింశః ఖండః

మం. శ్లో॥ యదావై శ్రద్ధధా త్యథ మనుతే నా శ్రద్ధధ న్మనుతే శ్రద్ధధ దేవ మనుతే శ్రద్ధా త్వేవ విజిజ్ఞాసితవ్యేతి శ్రద్ధాం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మనుష్యుడు శ్రద్ధాయుక్తుడై నచో మననము చేయగలుగును. శ్రద్ధ లేనియెడల మననము చేయలేడు. శ్రద్ధను గురించి తెలిసికొనవలెను అని సనత్కుమారుడు చెప్పెను. భగవంతుడా! నేను శ్రద్ధను తెలియ వాంఛించు చున్నా నని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — వింశః ఖండః

మం. శ్లో॥ యదావై నిస్తిష్ఠ త్యథ శ్రద్ధధాతి నానిస్తిష్ఠ చ్ఛ్రద్దధాతి నిస్తిష్ఠ న్నేవ శ్రద్దధాతి నిష్ఠాత్వేవ విజిజ్ఞాసితవ్యేతి నిష్ఠాం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవునకు గురు శుశ్రూషాది నిష్ఠయుండిన నతడు శ్రద్ధాయుక్తుడగును. నిష్ఠ లేకుండిన శ్రద్ధ గలుగదు. నిష్ఠను దెలియవలెనని సనత్కుమారుడు చెప్పెను. భగవంతుడా! నేను నిష్ఠను దెలియవలెనని కోరుచున్నాను అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — ఏకవింశః ఖండః

మం. శ్లో॥ యదా వై కరో త్యథ నిస్తిష్ఠతి నాకృత్వా నిస్తిష్ఠతి కృత్వైవ నిస్తిష్ఠతి కృతి స్త్వేవ విజిజ్ఞాసితవ్యేతి కృతిం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవుడు కర్మానుష్ఠాన సమయములో నిష్ఠగలవాడగును. సత్కర్మను చేయలేనప్పుడు నిష్ఠలేని వాడగును. సత్కర్మను గురించి తెలిసికొనవలెను అని సనత్కుమారుడు చెప్పెను. భగవన్! నేను కర్మను గురించి తెలిసికొనవలెనను కోరికగలదు అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — ద్వావింశః ఖండః

మం. శ్లో॥ యదా వై సుఖం లభతేఽథ కరోతి నాసుఖం లబ్ధ్వా కరోతి సుఖమేవ లబ్ధ్వా కరోతి సుఖం త్వేవ విజిజ్ఞాసితవ్య మితి సుఖం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:— వారి ప్రాణములు పోయిన పిదప శూలముచే పొడిచి అన్నిటి నొకటిగాజేర్చి (లేదా ఒక్కొక్కటిగా అవయవములను కాల్చినను) నీవు పితృఘాతకుడవు, మాతృఘాతకుడవు, భ్రాతృ ఘాతకుడవు, స్వసృ ఘాతకుడవు, ఆచార్యఘాతకుడవు, బ్రాహ్మణ ఘాతకుడవై యున్నావని ఎవరును అనుటలేదు. తాత్పర్యమేమనగా, ప్రాణముపోయిన పిమ్మట తండ్రి తల్లి మొదలగువారి దహనాది కార్యములు చేసినను ఆకార్యములు పితృహత్యాది పాపకార్యములుకావు. ఎందువల్లననగా, ప్రాణము అప్పుడులేనందువల్ల, కాబట్టి ప్రాణమే సర్వాధారమైయున్నది.- తండ్రి, తల్లి మున్నగు ఈ సర్వమును ప్రాణమే యై యున్నది. ఈ ప్రాణమే ఈసమస్తమని చూచువాడును, విచారించువాడును, తెలిసికొనువాడును అతివాదియగును. అనగా నామాదుల కతీతమైయుండు ప్రాణశక్తిని గురించి చెప్పగలవాడగును. నీవు అధిక ప్రసంగివి అని ఇతరులు చెప్పినప్పుడు ఆక్షేపించగూడదు. (ఈ చరాచర జగత్తంతయు ప్రాణమయము. అన్నిటికంటె విలువైనది ప్రాణము.)

సప్తమః ప్రపాఠకః — షోడశః ఖండః

మం. శ్లో॥ ఏషతు వా అతివదతి యస్సత్యేనాతివదతి సోఽహం భగవ స్సత్యేనాతివదానీతి సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్య మితి సత్యం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:— సత్యజ్ఞానములను అధికముగా చెప్పువాడు యథార్థమగు అతివాది అని సనత్కుమారుడు పలికెను. భగవన్ ! నేను సత్యజ్ఞానములతో అధిక ప్రసంగములను చేయుచుందును. అని తన వాంఛను నారదుడు చెప్పెను. సనత్కుమారుడు:- నారదా ! సత్యమును తెలియజేయుటకే అభిలాష చూపించుము. నారదుడు:- భగవన్ ! నేను సత్యాన్వేషణమునకు మాత్రమే ఇష్టపడుదును.

సప్తమః ప్రపాఠకః — సప్తదశః ఖండః

మం. శ్లో॥ యదావై విజానా త్యథ సత్యం వదతి నా విజానన్ సత్యం వదతి విజానన్నేవ సత్యం వదతి విజ్ఞాన న్త్వేవ విజిజ్ఞాసితవ్య మితి విజ్ఞానం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవుడు తెలిసికొన్నప్పుడు మాత్రమే సత్యమును వచించగలడు. తెలియనివాడు సత్యసంభాషణమును చేయలేడు. సత్య వర్తనుడు మాత్రమే సత్యమును వచించును. అందువలన విజ్ఞానమును గ్రహించుటకు వాంఛించవలెను. అని సనత్కుమారుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — అష్టాదశః ఖండః

మం. శ్లో॥ యదావై మనుతేఽథ విజానాతి నామ త్వా విజానాతి మత్వైవ విజానాతి మతి న్త్వేవ విజిజ్ఞాసితవ్యేతి మతిం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మనుష్యుడు మననముచేసి తెలిసికొనును. మననము చేయకయే తెలిసికొనజాలడు. మననశక్తియే తెలిసికొన దగినదని సనత్కుమారు డనెను. భగవన్! ఆ మననశక్తిని దెలిసికొనవలెనని వాంఛగలదని నారదుడు పలికెను.

సప్తమః ప్రపాఠకః — ఏకోనవింశః ఖండః

మం. శ్లో॥ యదావై శ్రద్ధధా త్యథ మనుతే నా శ్రద్ధధ న్మనుతే శ్రద్ధధ దేవ
మనుతే శ్రద్ధా త్వేవ విజిజ్ఞాసితవ్యేతి శ్రద్ధాం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మనుష్యుడు శ్రద్ధాయుక్తుడైనచో మననము చేయగలుగును. శ్రద్ధ లేనియెడల మననము చేయలేడు. శ్రద్ధను గురించి తెలిసికొనవలెను అని సనత్కుమారుడు చెప్పెను. భగవంతుడా! నేను శ్రద్ధను తెలియ వాంఛించుచున్నానని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — వింశః ఖండః

మం. శ్లో॥ యదావై నిస్తిష్ఠ త్యథ శ్రద్ధధాతి నానిస్తిష్ఠ ఞ్ఛ్రద్దధాతి నిస్తిష్ఠ న్నేవ
శ్రద్దధాతి నిష్ఠాత్వేవ విజిజ్ఞాసితవ్యేతి నిష్ఠాం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవునకు గురు శుశ్రూషాది నిష్ఠయుండిన నతడు శ్రద్ధాయుక్తుడగును. నిష్ఠ లేకుండిన శ్రద్ధ గలుగదు. నిష్ఠను దెలియవలెనని సనత్కుమారుడు చెప్పెను. భగవంతుడా! నేను నిష్ఠను దెలియవలెనని కోరుచున్నాను అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — ఏకవింశః ఖండః

మం. శ్లో॥ యదా వై కరో త్యథ నిస్తిష్ఠతి నాకృత్వా నిస్తిష్ఠతి కృత్వైవ
నిస్తిష్ఠతి కృతి స్త్వేవ విజిజ్ఞాసితవ్యేతి కృతిం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:- మానవుడు కర్మానుష్ఠాన సమయములో నిష్ఠగలవాడగును. సత్కర్మను చేయలేనప్పుడు నిష్ఠలేనివాడగును. సత్కర్మను గురించి తెలిసికొనవలెను అని సనత్కుమారుడు చెప్పెను. భగవన్! నేను కర్మను గురించి తెలిసికొనవలెనను కోరికగలదు అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — ద్వావింశః ఖండః

మం. శ్లో॥ యదా వై సుఖం లభతేఽథ కరోతి నాసుఖం లబ్ధ్వా కరోతి సుఖమేవ లబ్ధ్వా కరోతి
సుఖం త్వేవ విజిజ్ఞాసితవ్య మితి సుఖం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:— సుఖము లభించి తన కోరికలు నెరవేరుచున్నప్పుడు మానవుడు కర్మను చేయుచున్నాడు. సుఖము లభించనియప్పుడు కర్మ చేయుటలేదు. సుఖమును గురించి తెలిసికొనవలెనని సనత్కుమారుడు చెప్పెను. సుఖమును గురించి తెలిసికొనవలెనని వాంఛించుచున్నాను, అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — త్రయోవింశః ఖండః

మం. శ్లో॥ యోవై భూమా తత్సుఖం నాల్పే సుఖ మస్తి భూమైవ సుఖం
భూమాత్వేవ విజిజ్ఞాసితవ్య ఇతి భూమానం భగవో విజిజ్ఞాస ఇతి [1]

తా:— సనత్కుమారుడు:- భూమ (గొప్పది, బ్రహ్మము, ఆత్మ) అనునదియే సుఖము - అల్పమైన దాని యందు సుఖము ఉండదు. కావున గొప్పదియే సుఖము. ఆ గొప్పదియగు ఆత్మనే తెలిసికొనవలయును. ఆ భూమ తత్త్వమును గూడ తెలిసికొనవలెనని కోరిక గలదు. అని నారదుడు చెప్పెను.

సప్తమః ప్రపాఠకః — చతుర్వింశః ఖండః

మం. శ్లో॥ యత్ర నాన్య త్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమాఽథ యత్రాన్య త్పశ్య త్యన్య చ్ఛృణో త్యన్యద్విజానాతి తదల్పం యోవై భూమా తదమృత మథ యదల్పం తన్మర్త్యం స భగవః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి స్వే మహిమ్ని యది వా న మహిమ్నీతి [1] గో అశ్వ మిహ మహిమే త్యాచక్షతే హస్తి హిరణ్యం దాస భార్యం క్షేత్రా ణ్యాయతనానీతి నాహ మేవం బ్రవీమి బ్రవీమీతి హోవా చాన్యో హ్యన్యస్మిన్ ప్రతిష్ఠిత ఇతి [2]

తా:— సనత్కుమారుడు:- ఏ ఆత్మయందు, ఆత్మకంటె వేరైనది కనిపించుటలేదో, వినిపించుటలేదో, తెలియబడుటలేదో, అదియే భూమ. దీనికంటె వేరైనదంతయు అల్పము. భూమా స్వరూపమగు ఆత్మ (బ్రహ్మము) నాశరహితమైనది. అల్పమైనదానికి నాశనము కలదు. ఓ భగవన్! ఆ భూమ యనునది దేనియందు ప్రతిష్ఠితమై యున్నది? అని నారదు డడిగెను. సనత్కుమారుడు:- తన మహిమయందే తాను ప్రతిష్ఠితమైయున్నది. అది నిరాలంబము. గోవు, అశ్వము, గజము, సువర్ణము, సేవకులు, భార్య, భూములు గృహారామ క్షేత్రవిత్త పశు దాసదాసీ జనులాదిగా గల అన్నింటియందు సుఖముగలదని జనులందురు. కాని నేను అట్లు చెప్పను. ఆత్మయొక్క మహిమ అన్యపదార్థము నుండి కలుగుటలేదు. ఆత్మవల్లనే అన్యపదార్థములన్నియు మహిమనొందుచున్నవి; సుఖవంతములై భాసించుచున్నవి.

సప్తమః ప్రపాఠకః — పఞ్చవింశః ఖండః

మం. శ్లో॥ స ఏవాధస్తాత్స ఉపరిష్టా త్స పశ్చా త్స పురస్తా త్స దక్షిణత స్స ఉత్తరత స్స ఏవేదం సర్వ మిత్యథాతోఽహఙ్కా రాదేశ ఏ వాహ మేవాధస్తా దహ ముపరిష్టా

దహం, పశ్చాదహం, పురస్తా దహం, దక్షిణతోఽహ ముత్తరతోఽహ మేవేదం సర్వ మితి [1]

తా:— ఆ యాత్మ (భూమ) క్రింద, పైన, వెనుక, ముందు, ప్రక్కల అంతటను నిండియున్నది. ఈ కనిపించు జగత్తు అంతయూ ఆత్మయే. అదియే నేను. నేనే క్రింద, పైన అంతట ఉన్నాను. అంతయు నేనుగా నున్నాను. (అనంత తత్వమే భూమ)

మం. శ్లో॥ అథాత ఆత్మా దేశ ఏ వాత్మైవా ధస్తా దాత్మోపరిష్టా దాత్మా పశ్చా దాత్మా పురస్తా దాత్మా దక్షిణత ఆత్మోత్తరత ఆత్మై వేదం సర్వమితి సవా ఏష ఏవం పశ్య న్నేవం మన్వాన ఏవం విజాన న్నాత్మరతి రాత్మక్రీడ ఆత్మమిథున ఆత్మానంద స్స స్వరా డ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి, అథ యేఽన్యథాతో విదు రన్యరా జాన స్తేఽక్షయ్యలోకా భవన్తి తేషాం సర్వేషు లోకే ష్వ కామచారో భవతి [2]

తా:— క్రింద, పైన, అన్ని చోట్లను ఆత్మయే నిండియున్నది. ఈ సర్వమూ ఆత్మయే. ఈ విధముగ చూచియు, తలంచియు, గ్రహించినవాడు ఆత్మయందే క్రీడించుచుండును. ఆత్మ తనయందే ఉన్నదని బ్రహ్మానంద మొందుచుండును, తానే రాజైయుండును. సమస్త లోకములందును తన యిష్టప్రకారము ప్రవర్తించుచుండును. ఎవడు ఆత్మను వేరొక రీతిగ ఎరుగునో, అట్టి అజ్ఞాని ఇతర రాజుకు లోబడియుండును. వినాశనముకల లోకములను పొందును. లోకము లన్నిటియందును తన యిష్టప్రకారము సంచరించుటకు అతనికి ఎంతమాత్రము సాధ్యముకాదు.

సప్తమః ప్రపాఠకః — షడ్వింశః ఖండః

మం. శ్లో॥ తస్య హవా ఏత స్యైవం పశ్యత ఏవం మన్వాన స్యైవం విజానత ఆత్మతః ప్రాణ ఆత్మత ఆశాఽఽత్మత స్స్మర ఆత్మత ఆకాశ ఆత్మత స్తేజ ఆత్మత ఆప ఆత్మత ఆవిర్భావ తిరోభావా వాత్మతోఽన్న మాత్మతో బల మాత్మతో విజ్ఞాన మాత్మతో ధ్యాన మాత్మత శ్చిత్త మాత్మతస్సంకల్ప ఆత్మతో మన ఆత్మతో వా గాత్మతో నామాత్మతో మంత్రా ఆత్మతః కర్మాణ్యాత్మత ఏవేదం సర్వమితి [1]

తా:- ఇట్లు పై రీతిగా సర్వాత్మ భావనచే చూచువాని, మనన మొనర్చువాని, తెలియువాని ఆత్మాధారముననే (ఆ యాత్మనుండియే) ప్రాణము, ఆశ, స్మరణ, ఆకాశము, తేజస్సు, జలము, ఆవిర్భావ తిరోభావములు, అన్నము, బలము, విజ్ఞానము, ధ్యానము, చిత్తము, సంకల్పము, మనస్సు, వాక్కు, నామము, మంత్రము, కర్మ - ఈ సమస్తము యొక్క యుత్పత్తియై యున్నది. ఆత్మనుండియే ఈ సర్వమును కలిగినవని గ్రహించవలయును.

మం శ్లో॥ తదేషశ్లోకః. న పశ్యో మృత్యుం పశ్యతి, న రోగం నోత దుఃఖతామ్, సర్వం హ పశ్యః పశ్యతి సర్వ మాప్నోతి, సర్వశ ఇతి, స ఏకధా భవతి త్రిధా భవతి పంచధా సప్తధా

నవధా చైవ పునశ్చైకాదశః స్మృతః, శతంచ దశ చైకశ్చ సహస్రాణి చ వింశతిః, ఆహార శుద్ధౌ సత్త్వశుద్ధి స్సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః, స్మృతి లమ్భే సర్వగ్రన్థీనాం విప్రమోక్షః తస్మై మృదిత కషాయాయ తమసః పారం దర్శయతి భగవాన్ సనత్కుమార స్తం స్కంద ఇత్యాచక్షతే తం స్కంద ఇత్యాచక్షతే [2]

తా:— ఈ రీతిగా ఆత్మ నెరింగినవాడు మృత్యువును చూడడు. వ్యాధిని పొందడు, శోకమును నొందడు. సర్వమును ఆత్మమయముగా దర్శించును. సమస్తమును సర్వవిధములుగా అగుచున్నాడు. సృష్టికి పూర్వము బ్రహ్మమే యున్నది. పిమ్మట ఆ బ్రహ్మమే మూడై, ఆయిదై, ఏడై, తొమ్మిదై, పదునొకండై అనేకమైయున్నది. వందలాదిగా, వేలు, అసంఖ్యాకముగా నగును. కుంచు ఆహారము పరిశుద్ధముగా నుండవలెను. ఆహారముతో అంతఃకరణము శుద్ధియగును. దానిచే జ్ఞాపకశక్తి కలుగును. దానిచే అజ్ఞానగ్రంథులన్నియు తెగిపోవును. అప్పుడు దోషములన్నియు నశించును. మానవుడు తమస్సును పోగొట్టుకొనును. — అని భగవంతుడగు సనత్కుమారుడు భూమవిద్యను బోధించెను. ఈ సనత్కుమారునికే స్కందుడని పేరు. స్కందుడనగా బాగుగా చీల్చి దాటి వెళ్ళువాడని అర్థము. (దుర్గాదేవి పుత్రునకు గూడ స్కందుడని పేరు కలదు.)

అష్టమః ప్రపాఠకః — ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓమ్. అథ య దిద మస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ దహరోఽస్మి న్నంత రాకాశ స్తస్మి న్యదన్త స్తదన్వేష్టవ్యం తద్వావ విజిజ్ఞాసితవ్యమితి [1] తంచే ద్బ్రూయు ర్య దిద మస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మదహరోఽస్మి న్నంత రాకాశః కిం తదత్ర విద్యతే య దన్వేష్టవ్యం యద్వావ విజిజ్ఞాసితవ్య మితి [2]

తా:— ఈ బ్రహ్మపురము (మానవదేహము) నందు, హృదయ గుహలో చిన్న పద్మము కలదు. ఆపద్మములో సూక్ష్మమగు అంతరాకాశము కలదు. ఆ లోపలి వస్తువును విచారించవలెను. — ఈ బ్రహ్మపురములోనున్న చిన్న పద్మములోగల సూక్ష్మాకాశములో ఏమున్నదో దానిని పరిశోధన చేయవలెను. ఏమి తెలిసికొనవలెను ? అని ప్రజలు (శిష్యులు) అడిగినప్పుడు సద్గురువు ఏమి చెప్పవలెననగా-

మం. శ్లో॥ స బ్రూయా ద్యావా న్వా అయ మాకాశ స్తావా నేషోఽన్తర్హృదయ ఆకాశ ఉభే అస్మిన్ ద్యావాపృథివీ అన్తరేవ సమాహితే ఉభా వగ్నిశ్చ వాయుశ్చ సూర్యాచన్ద్రమసా వుభౌ. విద్యున్నక్షత్రాణి యచ్చాస్యే హా స్తి యచ్చ నాస్తి సర్వం త దస్మిన్ సమాహిత మితి [3] తం చేద్బ్రూయు రస్మిం శ్చే దిదం బ్రహ్మపురే సర్వం సమాహితం సర్వాణి చ భూతాని సర్వేచ కామా యదైత జ్జరావాప్నోతి ప్రధ్వంసతే వా కిం తతోఽతి శిష్యత ఇతి [4]

తా:- బయలులోనున్న ఆకాశము ఎంత అనంతమైయున్నదో, అంతే హృదయమునందలి ఆకాశమును గలదు. ద్యులోకము, పృథివి ఇవి లోపలనేయున్నవి. అగ్ని, వాయువు, సూర్యుడు, చంద్రుడు, విద్యుత్తు, నక్షత్రములు (ఇచ్చట ఉంనినవియు లేనివియు)సర్వము హృదయాకాశములో స్థితమైయున్నవి. నిరుపాధికమగు బ్రహ్మోపాసనార్థమైన హృదయాకాశమందు సర్వజగత్ కల్పనయని ఇందలి తాత్పర్యము.- ఈ బ్రహ్మపురమునందు ఇదంతయును ఈఅన్ని భూతములును సమస్త కామములును అంతర్భూతమై యున్నచో, ఈ శరీరమునకు వార్థక్యము గలిగిన, మరణ మేర్పడి నప్పుడు ఇందుండు భూతములు ఏమగుననిన, ఘట నాశానంతరము అందలి ఆకాశము నశించనట్లు, హృదయాకాశము నందలి యివి నశించవని చెప్పుచున్నారు.

మం. శ్లో॥ స బ్రూయా న్నాస్య జర యైత జ్జీర్యతి న వధే నాఽస్య హన్యత ఏత త్సత్యం బ్రహ్మ పుర మస్మిన్ కామా స్సమాహితా ఏష ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యు ర్విశోకో విజిఘత్సోఽపిపాస స్సత్యకామ స్సత్యసఙ్కల్పో యథా హ్యేవేహ ప్రజా అన్వావిశంతి యథానుశాసనం యం యమ న్తమభి కామా భవ న్తి యం జనపదం యం క్షేత్రభాగం తం తమే వోపజీవంతి [5] తద్యథేహ [1] కర్మజితో లోకః క్షీయత ఏప మే వాముత్ర పుణ్యజితో లోకః క్షీయతే త ద్య ఇహాత్మాన మనను విద్య వ్రజం త్యేతాంశ్చ సత్యా న్కామాం స్తేషాం సర్వేషు లోకేష్వ కామచారో భవ త్యథ య ఇహాత్మాన మనువిద్య వ్రజ న్త్యేతాంశ్చ సత్యా న్కామాం స్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి [6]

తా:- ఈ శరీరమునకు ముసలితనము వచ్చినను, బ్రహ్మమునకు అట్టి వృద్ధాప్యమురాదు. దేహమునకు దెబ్బ తగిలినను ఆత్మకు తగులదు. ఈ బ్రహ్మము సత్యమైనది. శరీరము సత్యముకాదు. బ్రహ్మమునందు సద్గుణములు ఆశ్రయించియున్నవి. ఈ బ్రహ్మము పాపరహితమైనది. పరబ్రహ్మమునకు ముసలితనము, మరణము, దుఃఖము,ఆకలి, దప్పిక- ఇవి ఏమియులేవు. ఆత్మ సత్యకామమైయున్నది. (అది తలంచిన ప్రకారము జరుగును.) సత్యసంకల్పమై యున్నది. ఇట్టి ఆత్మను తెలిసికొనవలయును. దానిని తెలిసికొనలేనిచో ఈ లోకమున రాజుయొక్క ఆజ్ఞానువర్తులై అనుసరించువారు ఏ యే ఫలమును, ఏ యే ప్రదేశమును కోరుదురో, దానినే పొందుదురు. కాని సమస్తమును పొందనట్లు, సమస్తమును స్వేచ్ఛగా పొందలేరు. ఈ లోకములో కర్మవలన లభించు ఫలము క్షయమగునట్లు పరలోకములోగూడ పుణ్యమువలన ప్రాప్తించు ఫలమును నాశనమగును. అందువలన ఈ లోకములో ఆత్మ తత్వమును, సత్యకామములను తెలిసికొనకుండ పరలోకములకు పోయినవారు ఆ లోకములో అపజయము నందుదురు. ఇక్కడనే ఆత్మ తత్వమును. సత్యకామములను తెలిసినవారు సర్వలోకములలోను, చక్రవర్తివలె స్వతంత్రముగా సంచరించెదరు.

1. కర్మచితో

అష్టమః ప్రపాఠకః — ద్వితీయః ఖండః

మం. శ్లో॥ స యది పితృలోకకామో భవతి సఙ్కల్పాదే వాస్య పితర స్సముత్తిష్ఠన్తి తేన పితృలోకేన సంపన్నో మహీయతే [1] అథ యది మాతృలోకకామో భవతి సఙ్కల్పాదేవాస్య మాతర స్సముత్తిష్ఠన్తి తేన మాతృలోకేన సంపన్నో మహీయతే [2] అథ యది భ్రాతృ లోకకామో భవతి సఙ్కల్పాదేవాస్య భ్రాతర స్సముత్తిష్ఠన్తి తేన భ్రాతృలోకేన సంపన్నో మహీయతే [3] అథ యది స్వసృలోకకామో భవతి సఙ్కల్పాదేవాస్య స్వసార స్సముత్తిష్ఠన్తి తేన స్వసృలోకేన సంపన్నో మహీయతే [4] అథ యది సఖిలోకకామో భవతి సఙ్కల్పా దేవాస్య సఖాయ స్సముత్తిష్ఠన్తి తేన సఖిలోకేన సంపన్నో మహీయతే [5]

తా:- జ్ఞాని పితృలోకములోనివారిని కోరినచో అతని సంకల్ప మాత్రముచే, పితరు లతని దగ్గరకు వచ్చెదరు. అతడు పితృలోకమును పొంది సంపద గలవాడగును.- ఇక అతడు మాతృలోకమువారిని కోరినచో సంకల్ప మాత్రముచే మాతృదేవతలు అతని దగ్గరకు వచ్చెదరు. అతడు మాతృలోకమును బడసి సంపద గలవాడగును-అతడు భ్రాతృలోకమును అన్నదమ్ములను కోరినచో సంకల్పమాత్రమున భ్రాతృలోకవాసు లతనికడకు వచ్చెదరు - అతడు భ్రాతృలోకమును బొంది భాగ్యము గలవాడగును-అతడు స్వసృలోకమువారిని అనగా అక్క-చెల్లెండ్రను ఇచ్ఛయించిన సంకల్పమాత్రమున వారతని కడకు వచ్చెదరు. అతడు స్వసృలోకమునకువెళ్ళి మహిమగలవాడగును. - అతడు సఖుల లోకమును స్నేహితులను కోరినచో సంకల్పమాత్రమున స్నేహితులతని కడకు వచ్చెదరు. ఆ లోకమునకు వెళ్ళి అక్కడ అతడు భాగ్యవంతుడగును.

మం. శ్లో॥ అథ యది గన్ధమాల్యలోక కామో భవతి సఙ్కల్పాదేవాస్య గన్ధ మాల్యే సముత్తిష్ఠత స్తేన గన్ధమాల్యలోకేన సంపన్నో మహీయతే [6] అథ యద్యన్నపానలోకకామో భవతి సఙ్కల్పాదేవాస్యాన్నపానే సముత్తిష్ఠత స్తేనాన్నపానలోకేన సంపన్నో మహీయతే [7] అథ యది గీతవాది[1] త్ర లోకకామో భవతి సఙ్కల్పా దే వాస్య గీతవాది[2] త్రే సముత్తిష్ఠతస్తేన గీతవాది[3] త్ర లోకేన సమ్పన్నో మహీయతే [8] అథ యది స్త్రీలోకకామో భవతి సఙ్కల్పాదే వాస్య స్త్రియ స్సముత్తిష్ఠన్తి తేన స్త్రీలోకేన సంపన్నో మహీయతే [9] యం య మన్త మభికామో భవతి యం కామం కామయతే సోఽస్య సంకల్పా దేవ సముత్తిష్ఠతి తేన సంపన్నో మహీయతే [10]

---

1. తలోక 2. తేసము 3. తలోకేన

తా:- అతడు గంధమాల్యాదులను కోరినచో, సంకల్పించిన వెంటనే ఆ గంధమాల్యాదులు అతని దగ్గరకు చేరును. ఆ గంధమాల్యాది లోకములకుపోయి అక్కడ మహిమను పొందును - అతడు అన్నపానాదులను కోరినచో సంకల్పమాత్రముతో అన్నపానాదులు అతని దగ్గరకు చేరును. అతడు అన్నపానాది లోకములకు పోయి అక్కడ మహిమగలవాడగును.- అతడు సంగీత వాద్యాదులను కోరినచో, అవన్నియు సంకల్పించినంతనే అతని దగ్గరకుచేరును. అతడా సంగీత వాద్యాది లోకమునకు పోయి అచ్చట భాగ్యముల ననుభవించును. - అతడు స్త్రీలను కోరినచో, సంకల్ప మాత్రములో కోరిన స్త్రీలందరు అతనిని చేరెదరు. అతడా స్త్రీ లోకమునకు పోయి మహిమ గలవాడగును. - ఏయే లోకములను అతడు కోరుకొనునో, ఏయే భోగముల ననుభవించవలెనని సంకల్పించునో అవన్నియు వాని సంకల్ప మాత్రముతో అతనికి ప్రాప్తించును. ఆ భోగముల నన్నిందిని పొంది అతడు మహిమగలవాడగును.

అష్టమః ప్రపాఠకః — తృతీయః ఖండః

మం. శ్లో॥ త ఇమే సత్యాః కామా అనృతాపిధానా స్తేషాం సత్యానాం సతా మనృత మపి
ధానం యోయో హ్యస్యేతః ప్రైతి న తమిహ దర్శనాయ లభతే [1] అథ యే
చాస్యేహ జీవా యే చ ప్రేతా యచ్చాన్య దిచ్ఛన్న లభతే సర్వం తదత్ర గత్వా
విందతేఽత్ర హ్యస్యైతే సత్యాః కామా అనృతాపిధానా స్తద్యథాపి హిరణ్యనిధిం
నిహిత మక్షేత్రజ్ఞా ఉపర్యుపరి సంచరన్తోన విన్దేయు రేవ మే వేమా స్సర్వాః ప్రజా
అహరహ ర్గచ్ఛన్త్య ఏతం బ్రహ్మలోకం నవిన్ద న్త్యనృతేన హి ప్రత్యూఢాః [2]

తా:- ఆత్మయొక్క సత్యకామములు అసత్యముచే కప్పబడియున్నవి. అనగా స్వరూప భూతమగు నిరాలంబమైన ఆనందము విషయ వాంఛలచే మూయబడియున్నది. ఆ ఆత్మకామములు సత్యమైయుండినను అసత్యముగ, లౌకిక ప్రజ్ఞచే ఆవరింపబడియున్నవి. ఇచ్చటనుండి వెడలిపోయిన వాని పునర్దర్శనము మరల ఈ లోకమునందు ఉండదు. ఈ లోకములో బ్రతికియున్న వారిని, మఱియు చచ్చిపోయిన వారిని, బంధువులను, అతడిచ్చట కోరుకొనినను దొరకక యుండిన అన్ని పదార్థములును అతని కచ్చట (బ్రహ్మలోకమున) లభించును. అతని ఈ సత్యకామములెల్ల అసత్యముచే ఆవరింపబడియున్నవి. ఎట్లు భూగతమైయుండు ధనమునెఱుగని వారు అనుదినము దానిపై తిరుగుచుండినను ఆ ధనము నెట్లు పొందజాలరో, అదే రీతిగ ఈ జీవులందరు ప్రతినిత్యము సుషుప్తి దశకు (బ్రహ్మలోకమునకు) పోవుచుండినను, అసత్య మోహితులై యున్నందువలన ఆ సత్యకామములను పొందలేకయున్నారు.

మం. శ్లో॥ స వా ఏష ఆత్మా హృది తస్యైతదేవ నిరుక్తం హృద్యయ మితి తస్మాద్ధృదయ
మహరహ ర్వా ఏవంవిత్స్వర్గం లోకమేతి [3] అథ య ఏష సంప్రసాదోఽస్మా
చ్ఛరీరా త్సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత ఏష ఆత్మేతి
హోవా చైత దమృత మభయ మేత ద్బ్రహ్మేతి తస్య హవా ఏతస్య బ్రహ్మణో

నామ సత్యమితి [4] తాని హ వా ఏతాని త్రీణ్యక్షరాణి సతీయ మితి త ద్య త్సత్తద మృత మథ యత్తి తన్మర్త్య మథ యద్యం తే నోభే యచ్ఛతి య దనే నోభే యచ్ఛతి తస్మాద్య మహరహర్వా ఏవం వి త్స్వర్గం లోకమేతి [5]

తా:- ఈ ఆత్మ హృదయమునందే కలదు. దానికి ఇదే శబ్దార్థము హృది=హృదయమందు, అయమ్=ఈ ఆత్మ. ఈ ప్రకారము తెలిసికొనినవాడు ప్రతిదినము స్వర్గమును (బ్రహ్మమును) పొందును. ఈప్రకార మెఱిగినవాడు సంప్రసాదుడనబడును. అట్టివాడు (బ్రహ్మానుగ్రహము నొందినవాడు) దేహాత్మ భావాది అజ్ఞానమునుండి తొలగి పరం జ్యోతి స్వరూపమును (ఆత్మను) ఆశ్రయించి దానితో ఐక్యమొందుచున్నాడు. కనుక జీవునకు ఆత్మయనెడి పేరు ఏర్పడినది. (జీవాత్మ అని)ఆ ఆత్మ అమృతమై,అభయమై, బ్రహ్మమైయున్నది. ఆ బ్రహ్మమునకు సత్యమని పేరు. "సత్యమ్" అను మూడుక్షరములకు అర్థము చెప్పబడుచున్నది. "స" — అనగా అమృతము. "తి"—అనగా మర్త్యము. "యమ్"—అనగా ఆ రెండింటిని ఏకముచేయునది. ఈ రీతిగా గ్రహించినవాడు ప్రతిదినము స్వర్గరూపమగు ఆత్మను అనుభవించుచున్నాడు.

అష్టమః ప్రపాఠకః - చతుర్థః ఖండః

మం. శ్లో॥ అథ య ఆత్మా స సేతు ర్విధృతి రేషాం లోకానా మసమ్భేదాయ నైతం సేతు మహోరాత్రే తరతో న జరా న మృత్యు ర్న శోకో న సుకృతం న దుష్కృతం సర్వే పాప్మానోఽతో నివర్తన్తేఽపహత పాప్మా హ్యేష బ్రహ్మలోకః [1] తస్మా ద్వా ఏతం సేతుం తీర్త్వాఽన్ధ స్స న్ననన్ధో భవతి విద్ధస్స న్నవిద్ధో భవత్యుపతాపీ స న్ననుపతాపీ భవతి తస్మా ద్వా ఏతం సేతుం తీర్త్వాఽపి నక్త మహరేవాభినిష్పద్యతే సకృ ద్విభాతో హ్యేవైష బ్రహ్మలోకః [2] త ద్య ఏవైతం బ్రహ్మలోకం బ్రహ్మ చర్యేణానువిన్దన్తి తేషామేవైష బ్రహ్మలోక స్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి [3]

తా:- ఈ పరమాత్మ సేతువువంటిది. సమస్తమును భరించియున్నది. ఈఆత్మ కాలాతీతమైయున్నది. దీనికి వృద్ధాప్యము, మృత్యువు, దుఃఖము, సుకృత దుష్కృతములు లేవు. అందువలన ఆత్మలో అన్ని పాపములు నశించిపోవుచున్నవి. పరబ్రహ్మలోకము పాపసంబంధములేనిది. కావున సర్వదా పరబ్రహ్మమును ఈ రీతిగా ఉపాసించువాడు (స్వర్గమును) బ్రహ్మపదమును పొందుచున్నాడు— ఈ ఆత్మను తెలిసికొనినచో అజ్ఞానాంధుడు అంధత్వము లేనివాడగును. శరీరమున్నపుడే అజ్ఞాని జ్ఞానియగును. ఈ దేహమున్నపుడు, తచ్ఛరీరకార్యములచే దుఃఖమొందిన వాడు సుఖమొందును. సంకటము నొందినవాడు సంకటము లేనివాడగును. ఆత్మను పొందిన వానికి రాత్రి పగలగుచున్నది. అతడు ఎల్లప్పుడు (జ్ఞాన) ప్రకాశముకలవాడై ఆత్మైక్యము నొందును. — ఈపరబ్రహ్మలోకము నెవరు బ్రహ్మచర్యముతో పొందుదురో వారిదే యీ బ్రహ్మలోకము. కామవాంఛాది విషయ చింతనలేనట్టి వారిది. అట్టివారు సర్వలోకములయందు స్వతంత్రులై సంచరించువారగుదురు.

అష్టమః ప్రపాఠకః — పఞ్చమః ఖండః

మం. శ్లో॥ అథ య ద్యజ్ఞ ఇత్యాచక్షతే బ్రహ్మచర్యమేవ తద్బ్రహ్మచర్యేణ హ్యేవ యో జ్ఞాతాతం విన్దతేఽథ యదిష్ట మిత్యాచక్షతే బ్రహ్మచర్య మేవ తద్బ్రహ్మచర్యేణ హ్యే[1] వేష్ట్వా త్మాన మనువిన్దతే [1] అథ య త్సత్త్రాయణమిత్యాచక్షతే బ్రహ్మచర్య మేవ తద్బ్రహ్మచర్యేణ హ్యేవ సత ఆత్మన స్త్రాణం విన్దతేఽథ యన్మౌన మిత్యాచక్షతే బ్రహ్మచర్య మేవ తద్బ్రహ్మచర్యేణ హ్యే వాత్మాన మనువిద్య మనుతే [2]

తా:— యజ్ఞ మనగా బ్రహ్మచర్యమే. జ్ఞానియగువాడు బ్రహ్మచర్యము వలన యజ్ఞఫలమును పొందుచున్నాడు. దేవపూజాదులు గూడ బ్రహ్మచర్యమే. బ్రహ్మచర్యముచే మానవుడు ఆత్మను పొందుచున్నాడు. - మానవులు దేనిని సత్రాయణమని చెప్పెదరో, అట్టి యజ్ఞ పరంపరగూడ బ్రహ్మచర్యమే. మానవుడు బ్రహ్మచర్యము ద్వారా సద్రూపాత్మనుండి ప్రాణమును పొందును. మౌనమనునది గూడ బ్రహ్మచర్యమే. బ్రహ్మచర్యము వలననే పరబ్రహ్మ తత్త్వమును గ్రహించి మనుష్యుడు మననము చేయును.

మం. శ్లో॥ అథ యదనాశకాయనమిత్యాచక్షతే బ్రహ్మచర్యమేవ తదేష హ్యాత్మా న నశ్యతి యం బ్రహ్మచర్యేణానువిన్దతేఽథ యదరణ్యాయన మిత్యాచక్షతే బ్రహ్మచర్య మేవ తదరశ్చ హ వై ణ్యశ్చార్ణవౌ బ్రహ్మలోకే తృతీయస్యా మితో దివి తదైరం మదీయం సర స్తదశ్వత్థ స్సోమ సవన స్తద పరాజితా పూ ర్బ్రహ్మణః ప్రభువి మితం హిరణ్మయమ్ [3] త ద్య ఏవై తా వరం చ ణ్యం చార్ణవౌ బ్రహ్మలోకే బ్రహ్మచర్యే ణానువిన్దన్తి తేషా మే వైష బ్రహ్మలోక స్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి[4]

తా:— మనుష్యులు అనాశకాయనము = అశనము లేకుండ ఉపవాసము చేయుచుండుట (అమృత పదము) అని దేనిని చెప్పుచున్నారో, అదిగూడ బ్రహ్మచర్యమే. బ్రహ్మచర్యముచే పొందబడిన ఆత్మతత్త్వమునకు వినాశము లేదు. అరణ్యాయన మనగా సన్న్యాసము; అదిగూడ బ్రహ్మచర్యమే. ఇచ్చటనుండి మూడవది యగు ద్యులోకము నందుండు బ్రహ్మలోకమునందు "అర" మఱియు "ణ్య" యను రెండు సాగరములు గలవు. అచ్చట "ఐరంమదీయ" మను సరోవరమును, సోమరసమను అశ్వత్థము, అపరాజితమను బ్రహ్మపురము, సువర్ణమయమగు హిరణ్యగర్భ ప్రభు నిర్మిత సభామంటపమును ఉన్నవి. - బ్రహ్మలోకమునందుండు "అర" మఱియు "ణ్య" అను సముద్రములను పొందువారే బ్రహ్మలోకముయొక్క యజమానులు. వారికి సర్వలోకములయందు స్వతంత్రముగ సంచరించు శక్తి గలదు.

---

1. వేష్టా త్మాన

అష్టమః ప్రపాఠకః — షష్ఠః ఖండః

మం. శ్లో॥ అథ యా ఏతా హృదయస్య నాడ్యస్తాః పిఙ్గళస్యాణిమ్న స్తిష్ఠన్తి శుక్లస్య నీలస్య పీతస్య లోహిత స్యే త్యసౌ వా ఆదిత్యః పిఙ్గళ ఏష శుక్ల ఏష నీల ఏష పీత ఏష లోహితః [1] త ద్యథా మహాపథ ఆతత ఉభౌ గ్రామౌ గచ్ఛ తీమఞ్చా ముఞ్చైవ మే వైతా ఆదిత్యస్య రశ్మయ ఉభౌ లోకౌ గచ్ఛ న్తీమ ఞ్చాము ఞ్చాముష్మా దాదిత్యాత్ప్ర తాయంతే తా ఆసు నాడీషు సృప్తా ఆభ్యో నాడీభ్యః ప్రతాయన్తే తేఽముష్మి న్నాదిత్యే సృప్తాః [2] త ద్యత్రైత త్సుప్త స్సమ స్తస్సంప్రసన్నః స్వప్నం న వి జానాత్యాసు తదా నాడీషు సృప్తో భవతి త న్న కశ్చన పాప్మా స్పృశతి తేజసా హి తదా సంపన్నో భవతి [3]

తా:— సూర్యునియందు పింగళ, శుక్ల, నీల, పీత, లోహిత వర్ణములు వివిధకిరణములచే కనిపించునట్లు ఈ హృదయమునుండి వెలువడిన నాడులు పింగళ, శుక్ల, నీల, పీత, లోహితమను వర్ణములుగల సూక్ష్మ రసముచే నిండి ఆ యా వన్నెలు గలవై భాసించుచున్నవి. — ఒక పెద్ద రాజమార్గము (దారి) సమీపములోనున్న గ్రామమునకు వెళ్ళును. మరియు సుదూరములోనున్న గ్రామమునకు గూడ ఆ రాజమార్గమే పోవుచున్నది. అదే రీతిగా సూర్యకిరణములు ఇహపరములను రెండు లోకములకు వెళ్ళుచున్నవి. ఆ సూర్యునినుండి బహిర్గతములైన కిరణములు ఈ నాడుల యందు చేరుచున్నవి. ఈ నాడులనుండి ప్రసరించు కిరణములు ఆ సూర్యుని చేరుచున్నవి. — మానవుడు గాఢనిద్రలో నున్నపుడు, జాగ్రదవస్థలో నున్నపుడు, స్వప్నములను చూచుటలేదు. ఆ సమయములలో జీవుడు ఈ నాడులలో చేరి గుప్తనుగా నుండును. అప్పుడి జీవునకు ఎట్టి పాపము అంటుటలేదు. ఎందువలన ననగా ఆ జీవుడు తేజోవంతుడై యుండును.

మం. శ్లో॥ అథ య త్రైత దబలిమానం నీతో భవతి తమభిత ఆసీనా ఆహు ర్జానాసి మాం జానాసి మా మితి స యావ దస్మా చ్ఛరీరా దనుత్క్రాన్తో భవతి తావ జ్జానాతి [4] అథ యత్రైత దస్మా చ్ఛరీరా దుత్క్రామ త్య థైతై రేవ రశ్మిభిరూర్ధ్వ మాక్రమతే స ఓమితి వా హోద్వా మీయతే స యావత్క్షి ప్యే న్మన స్తావ దాదిత్య గ్గచ్ఛ త్యేతద్వైం ఖలు లోకద్వారం విదుషాం ప్రపదనం నిరోధోఽవిదుషామ్ [5] త దేషశ్లోకః, శతం చైకాచ హృదయస్య నాడ్య స్తాసాం మూర్ధాన మభినిస్సృతై కా, త యోర్ధ్వ మాయ న్నమృతత్వ మేతి విష్వ ఙ్ఙన్యా ఉత్క్రమణే భవ న్త్యుత్క్రమణే భవన్తి [6]

తా:— మానవుడు కేవలము దుర్బలుడై మరణాసన్నుడైనపుడు వాని చుట్టుప్రక్కలనుండువారు నేనెవరు? నేనెవరు? అని అడుగుదురు. దేహమునందు జీవుడున్నంతవరకు, అతడు వారిని గుర్తించును. — ఈ దేహమును వదలి

పోవునపుడు ఆతడే కిరణములద్వారా పైకిపోవును. ఓం అని పలుకుచు పైకి పోవును. ఎంతవరకు మనస్సు వెళ్ళునో, అంతవరకు ఆతడు ఆదిత్యలోకమునకు పోవును. ఇదియే ఆదిత్యలోకమునకు ద్వారము. జ్ఞానులు ఆ ద్వారముసుదాటి వెళ్ళుదురు. అజ్ఞానులు అచ్చటనే ఆపబడి నిలిచిపోవుదురు. - ఈ విషయములో మంత్రము గలదు. హృదయమునుండి 101 నాడులు వెలువడుచున్నవి. వానిలో ఒక్కనాడి (సుషుమ్న) మూర్ధమునకు పోవుచున్నది. ఆ ద్వారములో పోవువాడు అమృత స్వరూపుడగును. తక్కిన నాడులు పలుదిక్కులకు తీసికొనిపోవును.

అష్టమః ప్రపాఠకః — సప్తమః ఖండః

మం. శ్లో॥ య ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యు ర్విశోకో విజిఘత్సోఽపిపాస స్సత్యకామ
స్సత్యసఙ్కల్ప స్సోఽన్వేష్టవ్య స్స విజిజ్ఞాసితవ్య స్స సర్వాంశ్చ లోకా నాప్నోతి
సర్వాంశ్చ కామా న్యస్తమాత్మాన మనువిద్య విజానాతీతి హ ప్రజాపతి రువాచ [1]
తద్ధోభయే దేవాసురా అనుబుబుధిరే తే హోచు ర్హంత త మాత్మాన మన్విచ్ఛా
మో యమాత్మాన మన్విష్య సర్వాంశ్చ లో కా నాప్నోతి సర్వాంశ్చ కామా నితీన్ద్రో
హైవ దేవానా మభి ప్రవవ్రాజ విరోచనోఽసురా ణా న్తౌ హా సం విదానావేవ
సమిత్పాణీ ప్రజాపతి సకాశ మాజగ్మతుః [2]

తా:— ఆత్మ పాపరహితమైనది, ముసలితనము లేనిది, మరణములేనిది, దుఃఖము లేనిది, ఆకలి దప్పికలు లేనిది. ఆ యాత్మ సత్యకామమును, సత్యసంకల్పమును అయియున్నది. ఇట్టి ఆత్మను శ్రద్ధగా వెదకి తెలిసికొనవలెను, ఈ రీతిగా తెలిసికొన్నవాడు, అన్ని లోకములను, అన్ని కోరికలను పొందుచున్నాడని ప్రజాపతి చెప్పెను. - దేవతలు. రాక్షసులు ఉభయులు విన్నవారై "అన్ని కోరికలను, అన్ని లోకములను పొందగల ఆ బ్రహ్మమును తెలిసికొనుటకు ప్రయత్నించెదము" అని తెలిపిరి. దేవతల పక్షమున ఇంద్రుడును, రాక్షసుల పక్షమున విరోచనుడును వెళ్ళిరి. ఒకరికి తెలియకుండ ఒకరు సమిత్పాణులై, దేవేంద్రుడు, విరోచనుడు ఇద్దరును ప్రజాపతి బ్రహ్మను సమీపించిరి.

మం. శ్లో॥ తౌ హ ద్వాత్రింశతం వర్షాణి బ్రహ్మచర్య మూషతు స్తౌ హ ప్రజాపతి రువాచ కి
మిచ్ఛన్తా వవా స్త మితి తౌ హోచతుర్య ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యు
ర్విశోకో విజిఘత్సో ఽపిపా స స్సత్యకామ స్సత్యసఙ్కల్ప స్సోఽన్వేష్టవ్య
స్సవిజిజ్ఞాసితవ్య స్స సర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్ య స్త మాత్మాన
మనువిద్య విజానాతీతి భగవతో వచో వేదయన్తే త మిచ్ఛన్తా వవా స్త మితి [3] తౌహ
ప్రజాపతి రువాచ య ఏషోఽక్షిణి పురుషో దృశ్యత ఏష ఆత్మేతి హోవా చైత దమృత
మభయ మేత ద్బ్రహ్మే త్యథ యోఽయం భగవోఽప్సు పరిఖ్యాయతే య శ్చాయ
మాదర్శే కతమ ఏష ఇత్యేష ఉ ఏవైషు సర్వే [1] ష్వన్తేషు పరిఖ్యాయత ఇతి హోవాచ [4]

1. ష్వేతేషు

కానబడుచుండినపుడు అటువలెనే వికారముగా తోచును శరీరము కుంటిదై యుండిన కుంటిదిగా అంగహీనముగ కనిపించును ఈ శరీరము నాశనమైన వెంటనే అదియు మరణించును గదా? ఇది ఆత్మ అగుటకు వీలున్నదా?

మం. శ్లో॥ స సమిత్పాణిః పునరేయాయ తం హ ప్రజాపతి రువాచ మఘవ న్యచ్ఛాంత హృదయః ప్రావ్రాజీ స్సార్థం విరోచనేన కిమిచ్ఛ న్పునరాగమ ఇతి స హోవాచ యథైవ ఖ ల్వయం భగవోఽస్మి చ్ఛరీరే సాధ్వలంకృతే సాధ్వలంకృతో భవతి సువసనే సువసనః పరిష్కృతే పరిష్కృత ఏవ మే వాయ మ స్మిన్న న్ధేఽన్ధో భవతి స్రామే స్రామః పరివృక్ణే పరివృక్ణోఽస్యైవ శరీరస్య నాశ మన్వేష నశ్యతి నాహ మత్ర భోగ్యం పశ్యామీతి [2] ఏవ మే వైష మఘవన్నితి హోవా చైత న్త్వేవ తే భూయోఽను వ్యాఖ్యాస్యామి వసాపరాణి ద్వాత్రిం శతం వర్షాణీతి స హాపరాణి ద్వాత్రిం శతం వర్షా ణ్యువాస తస్మై హోవాచ [3]

తా — అందువలన దేవేంద్రుడు నేను యథార్థమును సత్యమును గుర్తించుటలేదు ఇది ఆత్మ అగుటకు వీలులేదు అని సందేహించి సమిత్పాణియై మరల ప్రజాపతి బ్రహ్మదగ్గరకు వెళ్ళెను అప్పుడు ప్రజాపతి విరోచనునితో గూడ సమాధానపడి వెళ్ళిన నీవు ఇప్పుడు తిరిగి యెందుకు వచ్చితివి? అని అడిగెను దేవేంద్రుడు.. భగవన్ ఈ దేహమును సుందరముగా అలంకరించినప్పుడు ఛాయాత్మగూడ సుందరముగా కనిపించుచున్నది అలంకారము చేయని యప్పుడు ఈ ఛాయగూడ వికారముగా కనిపించుచున్నది వేయేల? సమస్త పరిణామములు దేహము నశించినప్పుడు అన్నియు నశించుచున్నవి అందువలన నేను శుభమును చూడలేకపోవుచుంటిని . దేవేంద్రా ఇది నిజమే ఈ విధము గానే యుండును ఈ విషయమును నీకు మరల బోధించెదను మరల 32 సంవత్సరములు బ్రహ్మచర్యదీక్షతో తపస్సు చేయుము. అని ప్రజాపతి చెప్పెను దేవేంద్రుడా రీతిగా వ్రతము నాచరించెను

అష్టమః ప్రపాఠకః — దశమః ఖండః

మం శ్లో॥ య ఏష స్వప్నే మహీయమాన శ్చరత్యేష ఆత్మేతి హోవాచై తదమృత మభయ మేతద్బ్రహ్మేతి స హ శాంతహృదయః ప్రవవ్రాజ స హాప్రాప్యైవ దేవా నేతద్భయం దదర్శ తద్య ద్యపీదం శరీర మన్ధం భవత్యనన్ధ స్సభవతి యది స్రామ మస్రామో [1] నవై షోఽస్యదోషేణ దుష్యతి [1] న వధే నాస్య హన్యతే నాస్రా స్రామ్యేణ స్రామా ఘ్నంత త్వేవైనం విచ్ఛాదయన్తీవా ప్రియవేత్తేవ భవ త్యపి రోదితీవ నాహ మత్రభోగ్యం పశ్యామీతి [2] స సమిత్పాణిః పునరేయాయ తం హ

1 నై వైషో

ప్రజాపతి రువాచ మఘవ న్యచ్ఛాన్తహృదయః ప్రావ్రాజీః కిమిచ్ఛ న్పునరాగమ ఇతి స హోవాచ తద్యద్యపీదం భగవ శ్శరీర మంధం భవత్యనంధ స్సభవతి యది స్రామ మస్రామో నైవైషోఽస్య దోషేణ దుష్యతి [3]

తా:- స్వప్నములో ఆధిక్యమును పొంది విహరించునదే ఆత్మ. అదే అమృతము, అభయము, బ్రహ్మ మని చెప్పెను. (ఇచ్చట స్వప్నమునందుండు ఆత్మయనిన తైజసుడగు జీవుడని మాత్ర మర్థము) ఈ విషయము నాలకించి సమాధానమొంది ఇంద్రుడు వెడలిపోయెను. కాని దేవతల దగ్గరకువెళ్ళి వారిని చేరునంతలోపల మరల సంశయముచే భయపడెను. ఈ శరీరము గ్రుడ్డిదైనపుడు ఆ స్వప్నమునందలి ఆత్మయు గ్రుడ్డిదగును. శరీరమునందు నేత్రాది ద్వారములనుండి హేయము కారుచుండినను తద్ద్వారా ఏమియును స్రవించదు. కాబట్టి అదియును దేహదోషముచే దూషితమగుచున్నది. - దేహము వధింపబడినను అది వధింపబడదు. శరీరముయొక్క రోతచే అది రోత నొందదు. ఇట్లుండియు స్వప్నమునందు ఆ స్వప్నాత్మను చంపినట్లుగను పరుగెత్త జేసినట్లుగను, దుఃఖము కలిగినట్లుగను, ఏడ్చి నట్లుగను కనుపించును. కావున ఇందు నేను ఏ పవిత్ర సత్యమును గాంచుటలేదు. ఈ స్వప్నాత్మ ఆత్మకాదని సందేహము కలిగెను. - ఇట్టి సందేహ నివృత్త్యర్థమై మరల చేతులుజోడించుకొని ప్రజాపతి దగ్గరకేగెను. ఓదేవేంద్రా! సమాధానము నొంది వెళ్ళియుంటివే! మరల వచ్చితి వేల? యని ప్రజాపతి ప్రశ్నించెను. భగవన్! ఈ దేహము గ్రుడ్డిదైనపుడు స్వప్నాత్మ గ్రుడ్డిదగుటలేదు. దేహేంద్రియములనుండి మలము స్రవించునప్పుడు, స్వప్నాత్మ మలవంతమగుటలేదు. ఈ స్వప్నాత్మ దేహేంద్రియ దోషములతో దూషితమగుటలేదు.

మం. శ్లో॥ నవధే నాస్య హన్యతే నాస్య స్రామ్యేణ స్రామో ఘ్నన్తి త్వేవైనం విచ్ఛాదయంతి వా ప్రియవే త్తేవ భవత్యపి రోదితీవ నాహమత్ర భోగ్యం పశ్యా మీ త్యేవ మేవైష మఘవ న్నితి హోవా చైతం త్వేవ తే భూయోఽను వ్యాఖ్యాస్యామి వసాపరాణి ద్వా త్రిం శతం వర్షాణీతి సహాఽపరాణి ద్వాత్రిం శతం వర్షా ణ్యువాస తస్మై హోవాచ [4]

తా:— ఈ దేహము వధింపబడినను ఇయ్యది వధింపబడుటలేదు. దేహముయొక్క మాలిన్యముతో అది మలినమును చెందదు. అయినను స్వప్నములో అది వధింపబడినట్లు, దుఃఖము చెందినట్లు, పరుగెత్తినట్లు, కనిపించు చున్నది. అందువలన నేను శ్రేయస్సును పొందుటలేదు. ప్రజాపతి:- ఇయ్యది సత్యమే. మరల 32 సంవత్సరములు బ్రహ్మచర్యముతో నిక్కడ తపస్సు చేయుము. తత్త్వమును విపులముగా బోధించెదను.

అష్టమః ప్రపాఠకః — ఏకాదశః ఖండః

మం. శ్లో॥ తద్య త్రైతత్ సుప్త స్సమస్త స్సంప్రపన్న స్స్వప్నం న విజానా త్యేష ఆత్మేతి హోవా చైత దమృత మభయ మేతద్బ్రహ్మేతి స హ శాన్తహృదయః ప్రవవ్రాజ స హాప్రా ప్యైవ దేవా నేత ద్భయం దదర్శనాహ ఖల్వయ మేవం సంప్ర త్యాత్మానం

జ్ఞానాత్యయ మహ మస్మీతి నో ఏవేమాని భూతాని వినాశమే వా పీతో భవతి నాహమత్ర భోగ్యం పశ్యామితి [1]

తా:— ఎయ్యది సంపూర్ణ ప్రసన్నతచే నిద్రించియున్నదో, ఏది స్వప్నమును గాంచదో, అదే ఆత్మ. అదే అమృతము. అదే అభయము. అదే బ్రహ్మమని చెప్పెను, ఇంద్రుడందులకు సమాధానమొంది వెడలిపోయెను. దేవతలదగ్గరకు పోయి చేరునంతలో మరల నింద్రునకీరీతిగా సంశయము గలిగి భయము పుట్టెను. ఇది ఈ సుషుప్త్యాత్మ, ఇప్పుడే నిద్రయందు నేనిట్టివాడననునది చక్కగా తెలియుటలేదు. ఎట్టి భూతములను తెలిసికొనుటలేదు, ఇది నాశమొందిన దానివలెనున్నది. ఇందు నేను శుభమేమియును గాంచుటలేదని భావించెను.

మం. శ్లో॥ స సమిత్పాణిః పునరేయాయ తంహ ప్రజాపతి రువాచ మఘవన్యచ్ఛాన్తహృదయః ప్రావ్రాజీః [1] కమిచ్ఛ న్పునరాగమ ఇతి స హోవాచ [2] నాహ ఖల్వయం భగవ ఏవం సంప్ర త్యాత్మానం జ్ఞానా త్యయ మహ మస్మీతి నో ఏవే మాని భూతాని వినాశ మే వాపీతో భవతి నాహ మత్ర భోగ్యం పశ్యామితి [2] ఏవ మేవైష మఘవ న్నితి హోవాచ ఏతం త్వేవ తే భూయోఽనువ్యాఖ్యాస్యామి నో ఏ వాన్య త్రైతస్మా ద్వసాపరాణి పఞ్చవర్షాణీతి సహాపరాణి పఞ్చవర్షాణ్యువాస తాన్యేకశతం సంపేదు రేతత్తద్యదాహు రేకశతం హ వై వర్షాణి మఘవా న్ప్రజాపతౌ బ్రహ్మచర్య మువాస తస్మై హోవాచ [3]

తా:— మరల ఈ సందేహమును తీర్చుకొనుటకు సమిత్పాణియై ప్రజాపతి దగ్గరకు వెళ్ళెను. ఓ ఇంద్రుడా! శాంతమగు మనస్సుచే వెళ్ళిన నీవు మరల నాకడకు వచ్చితివేమి? యని అడిగెను. భగవన్! నన్ను నే నిట్టివాడనేయని ఈ సుషుప్తి స్థితియందు చక్కగా తెలియుటలేదు. ఇతరమగు ఏ భూతములను దెలిసికొనుటలేదు. ఇవి వినాశమొందిన వానివలె నున్నవి. ఇందు నే నేలాటి శుభమును జూచుటలేదు, అని చెప్పెను. - ఇయ్యది సత్యమే అని ప్రజాపతి చెప్పి, యీ విషయమును నీకు బోధించెదను అని పలికెను. దీనికి, వేరుగా ఎక్కడా ఏదియు మరియొక ఆత్మలేదు, ఇప్పుడు మరల 5 సంవత్సరములు మాత్రము బ్రహ్మచర్యముతో తపస్సు చేయుము అని ప్రజాపతి చెప్పెను. అదే రీతిగా దేవేంద్రుడు తపస్సు చేసెను. ఈ రీతిగా మొత్తము 101 సంవత్సరములు దేవేంద్రుడు ప్రజాపతి దగ్గర తపస్సుచేసెను. (దేవేంద్రుడు సకలభోగములను విడిచిపెట్టి 101 సంవత్సరములు బ్రహ్మదేవుని దగ్గర కఠోర తపస్సును చేసియుండెను. ఆత్మజ్ఞానముకొరకు ఎన్ని కష్టములకైన భరింపవలెనని తెలియుచున్నది.)

అష్టమః ప్రపాఠకః — ద్వాదశః ఖండః

మం. శ్లో॥ మఘవ న్మర్త్యంవా ఇదం శరీర మాత్తం మృత్యునా తదస్యా మృతస్యాశరీర స్యాత్మనోఽధిష్ఠాన మాత్తో వై స శరీరః ప్రియాప్రియాభ్యాం న వై స శరీరస్య సతః ప్రియాప్రియయో రపహతి ర స్త్యశరీరం వావ సన్తం న ప్రియాప్రియే స్పృశతః [1]

1. కిమిచ్ఛ 2. నాహం

అశరీరో వాయు ర(భం విద్యుత్ స్తనయిత్ను రశరీరాణ్యేతాని త ద్యథై తాన్యముష్మా దాకాశా త్సముత్థాయ పరంజ్యోతి రుపసమ్పద్య స్వేన రూపేణాభినిష్పద్యన్తే ఏవ మేవైష సమ్ప్రసాదోఽస్మా చ్ఛరీరా త్సముత్థాయ పరంజ్యోతి రుపసమ్పద్య స్వేన రూపేణాభినిష్పద్యతే [2]

తా:— ఇంద్రా! ఈ దేహము మరణించు స్వభావము గలది; మృత్యుముఖములోనున్నది. ఈ దేహము అమృతము అశరీరమునగు ఆ ఆత్మకు ఉపాధిగానున్నది. ఆ ఆత్మ దేహముతో నున్నపుడు, అహంభావముతో ఇష్టానిష్టములతో కూడియుండును. దేహాత్మబుద్ధి ఉన్నంతకాలము రాగద్వేషములు నశించవు. అశరీరి అయిన ఆత్మకు రాగద్వేషములు లేవు. - వాయువునకు శరీరములేదు. అదేరీతిగా, ఆకాశము, విద్యుత్తు, పిడుగు, వీటన్నింటికి ఉపాధి లేదు. ఇవన్నియు ఆకాశమునకు అవ్వలగా వెళ్ళి, పరంజ్యోతిలో లీనమై, అచ్చట స్వస్వరూపముతో ప్రకాశించు రీతిగా.

మం. శ్లో॥ స ఉత్తమః పురుషః స తత్ర పర్యేతి జక్షత్క్రీడ న్రమమాణః స్త్రీభి ర్వా యానై ర్వా జ్ఞాతిభి ర్వా నోపజనం స్మరన్నిదం శరీరం స యథా ప్రయోగ్య ఆచరణే యుక్త ఏవ మేవాయ మస్మి ఞ్ఛరీరే ప్రాణో యుక్తః [3] అథ య త్రైతదాకాశ మనువిషణ్ణం చక్షు స్స చాక్షుషః పురుషో దర్శనాయ చక్షు రథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా గన్ధాయ ఘ్రాణ మథ యో వేదే ద మభివ్యాహరా ణీతి స ఆత్మాఽభి వ్యాహారాయ వా గథ యో వేదేదం శృ [1] ణ్వా నీతి స ఆత్మా శ్రవణాయ శ్రోత్రమ్ [4]

తా:— ప్రత్యగాత్మ ఈ శరీరమునుండి వెడలి, పరమ జ్యోతియందు చేరినదియై, స్వస్వరూపమున ప్రకాశించును, అతడే ఉత్తమ పురుషుడు. అచ్చట నతడు తాను బుట్టిన శరీరమును జ్ఞప్తికి తెచ్చుకొనక, స్త్రీలతోడను వాహనములతోడను సంబంధికులతోడను నవ్వుచు, ఆడుచు, ఆనందించుచు విహరించును. రథమునకు అశ్వము పూన్చబడి యున్నది. అనగా వాహనమై కట్టబడియున్నది. - ఎచ్చట ఈ నేత్రము ఆకాశమునందు చేరియున్నదో, అదే చాక్షుష పురుషుని స్థానము (కంటియందలి ఆకాశము). అతనికి రూపగ్రహణార్థమైయే ఈ కన్ను గలదు. నేనాఘ్రాణించి చూడవలెనను జ్ఞానముగలది ఆ ఆత్మయే. అది ఆఘ్రాణించుట కొఱకు ఘ్రాణమున్నది. నేను మాటలాడవలయునను జ్ఞానము గలదే ఆత్మ, అది మాటలాడుట కొఱకై వాక్కున్నది; నేను వినవలెనను జ్ఞానముగలదే ఆత్మ, అది వినుటకైయే శ్రోత్రేంద్రియమున్నది. (పైన చెప్పిన ఈ సంప్రసాదస్వరూపుడు - జీవాత్మ - దేహమునుండి (మేఘమువలె) పైకిపోయి పరమజ్యోతిని పొందును. దేహభావన పోవును.)

మం. శ్లో॥ అథ యో వేదేదం మన్వా [2] నీతి స ఆత్మా మనోఽస్యదైవం చక్షుః స వా ఏష ఏతేన దైవేన చక్షుషా మన సైతా న్కామా న్పశ్యన్ రమతే [5] య ఏతే బ్రహ్మలోకే తం

1. శృణవా 2. తే తిస

వా ఏతం దేవా ఆత్మాన ముపాసతే తస్మా త్తేషాం సర్వే చ లోకా ఆత్తా స్సర్వేచ కామా స్ససర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్య స్తమాత్మాన మనువిద్య విజానాతీతి హ ప్రజాపతి రువాచ ప్రజాపతి రువాచ [6]

తా:— నేను మననము చేయవలయునను జ్ఞానముకలదే ఆత్మ. మనస్సు దాని దైవమయమగు నేత్రమై యున్నది. దైవికమగు నేత్రమైయున్నది. దైవికమగు నేత్రమయిన మనస్సుచే, కామ్యపదార్థముల తెలిసికొని ఆనందించును. - బ్రిహ్మలోకములో నివసించువారు, దేవతలు, ఈ ఆత్మను గురించి ఉపాసన చేయుచున్నారు. అందువలన వారందరు అన్ని లోకములను, అన్ని వాంఛలను పొందగలుగుచున్నారు. ఈ ఆత్మ తత్త్వముసు తెలిసికొని సర్వ వాంఛలను, సర్వలోకములను పొందుచున్నారని ప్రజాపతి బోధించెను.

అష్టమః ప్రపాఠకః — త్రయోదశః ఖండః

మం. శ్లో॥ శ్యామా చ్ఛబళం ప్రపద్యే శబళా చ్ఛ్యామం ప్రపద్యే అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్రఇవ రాహో ర్ముఖాత్ ప్రముచ్య ధూత్వా శరీర మకృతం కృతాత్మా బ్రహ్మలోక మభిసంభవామీత్యభి సంభవామీతి [1]

తా:— నీలమునుండి (తెలియబడనిదై) నీలవర్ణమువలె గంభీరమై దురవగాహమైయున్న హృదయస్థమగు బ్రిహ్మమునుండి కామ మిశ్రిమమగుటచే, అరణ్యమువలె శబలమైన బ్రిహ్మలోకమును పొందుచున్నాను. మరల నా శబల బ్రిహ్మమునుండి శ్యామవర్ణమునకు వెళ్ళెదను. (హృదయరూపుడ నగుచున్నాను.) అశ్వము తన వెంట్రుకలను విదళించు రీతిగా పాపముల నెల్ల విదలించి, రాహుగ్రహమునుండి విముక్తుడైన చంద్రునివలె, దేహమును విడిచి సఫలీకృతుడనై స్వయం భువమగు బ్రిహ్మలోకమునకు వెళ్ళెదను. (శ్యామాచ్ఛబళం - అను మంత్రము శుద్ధికొరకు, జపమునిమిత్తము ఉద్దేశించబడినది,)

అష్టమః ప్రపాఠకః — చతుర్దశః ఖండః

మం. శ్లో॥ ఆకాశో వై నామ నామరూపయో ర్నిర్వహితా తే య దన్తరా తద్బ్రిహ్మ తదమృతం స ఆత్మా ప్రజాపతే స్సభాం వేశ్మ ప్రపద్యే యశోఽహం భవామి బ్రాహ్మణానాం యశో రాజ్ఞాం యశో విశాం యశోఽహ మనుప్రాపత్సి స హాహం యశసాం యశః శ్యేత మదత్క మదత్కం శ్యేతం లిన్దు మాభిగామ్ లిన్దుమాభిగామ్ [1]

తా:— దహరాకాశ మనునది నామ రూపములను వ్యక్తముచేయును. ఈ నామ రూపములు ఏ ఆత్మ యందున్నవో అదియే బ్రహ్మము, అమృతము, ఆత్మ, నేను ప్రజాపతి సభాంగణమును (గృహమును) చేరితిని. నేను బ్రాహ్మణుల యశస్సు, క్షత్రియుల యశస్సు, వైశ్యుల యశస్సు అగుదునుగాక! అట్టి యశస్సునే వాంఛింతును. నేనా యశస్సుల యశస్సైయున్నాను, నేను ఎప్పటికిని ఆ ఎఱ్ఱనివర్ణము గలిగి, దంతవిహీనమైనను సర్వ భక్షకమై, జాటి పడిపోవుట కనువై, గోతివలెనుండు (స్త్రీ, యోని) మోహమున బడకుందును గాక!

అష్టమః ప్రపాఠకః — పఞ్చదశః ఖండః

మం. శ్లో॥ తద్ధైత ద్బ్రహ్మ ప్రజాపతయ ఉవాచ ప్రజాపతి ర్మనవే మనుః ప్రజాభ్యః ఆచార్యకులా
ద్వేద మధీత్య యథావిధానం గురోః కర్మాతి శేషేణాభిసమావృత్య కుటుమ్బే శుచౌ
దేశే స్వాధ్యాయ మధీయానో ధార్మికా న్విదధ దాత్మని సర్వేన్ద్రియాణి సంప్రతిష్ఠా
ప్యాహింసం త్సర్వభూతా న్యన్యత్ర తీర్థేభ్య స్స ఖల్వేవం వర్తయ న్యావదాయుషం
బ్రహ్మలోక మభిసమ్పద్యతే నచ పునరావర్తతే నచ పున రా వర్తతే [1]

తా:— ఈ ఆత్మజ్ఞానమును బ్రహ్మ ప్రజాపతికి బోధించెను, ప్రజాపతి మనువునకు, మనువు ప్రజలకు బోధించెను. గురు శుశ్రూషచేసి, యధావిధి వేదాధ్యయనము చేసి, పూర్ణ ప్రజ్ఞకలవారై, సద్గురువుల ఆజ్ఞతో గృహస్థాశ్రమము ననుభవించి, అధ్యయన సంపన్నులగు సంతానమును, శిష్యులనుబడసి, శాస్త్రవిహితమగు సత్కర్మలనుచేసి, దేశకాల ప్రవృత్తిననుసరించి, అహింసావ్రతులై యావజ్జీవితమును జీవితయాత్ర సాగించు మానవుడు బ్రహ్మలోకమును పొందును. ఆతనికి జన్మరాహిత్యము కలుగును. ఓం.

మం. శ్లో॥ ఓం. ఆప్యాయన్తు మమాంగాని వా క్ప్రాణ శ్చక్షు శ్శ్రోత్ర మథో బలమిన్ద్రియాణి చ
సర్వాణి; సర్వం బ్రహ్మౌ పనిషదం; మాఽహ మ్బ్రహ్మ నిరాకుర్యాం; మామా బ్రహ్మ
నిరాకరో, దనిరాకరణ మ స్త్వ నిరాకరణం మేఽస్తు; తదాత్మని; నిరతే య ఉపనిషత్సు
ధర్మా స్తే మయిసన్తు తేమయి సన్తు [2] (తాత్పర్యము 13, 14 పేజీలలో కలదు)

(ఛాన్దోగ్యోపనిష త్సమాప్తా)

(ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. —గట్టి సత్యనారాయణ గుప్త)

బృహదారణ్యకోపనిషత్-10

(శుక్ల యజుర్వేదాంతర్గతము) (శుక్ల యజుర్వేద శాంతి పాఠము/మంత్రము పేజీ 12 చూడుము.)

(బృహదారణ్యకోపనిషత్తు చాలా పెద్దది. 8 అధ్యాయముల గ్రంథము. 1, 2 అధ్యాయములు కర్మాంగములైన ప్రవర్గ్యోపనిషత్తులను ప్రతిపాదించుచున్నవైనందున, ఇంతవరకు ఈ యుపనిషత్తును ప్రచురించిన వారందరును మొదటి రెండు అధ్యాయములను గ్రంథములో చేర్చలేదు. బ్రహ్మవిద్యకు సంబంధించిన 6 అధ్యాయములను మాత్రమే ప్రచురించియున్నారు. మేముగూడ ఈ పద్ధతినే అనుసరించితిమి.)

తృతీయాధ్యాయః — ప్రథమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓమ్. ఉషా వా అశ్వస్య మేధ్యస్య శిరః, సూర్య శ్చక్షు ర్వాతః ప్రాణో వ్యాత్తమగ్ని ర్వైశ్వానర స్సంవత్సర ఆత్మాశ్వస్య మేధ్యస్య ద్యౌః పృష్ఠ మన్తరిక్ష ముదరం పృథివీ పాజస్యమ్, దిశః పార్శ్వే అవాన్తరదిశః పర్శవ ఋతవోఽఙ్గాని మాసా శ్చార్ధమాసాశ్చ పర్వాణ్యహోరాత్రాణి ప్రతిష్ఠా నక్షత్రాణ్యస్థీని నభోమాంసాని ఊవధ్యగ్ం సికతాః సిన్ధవో గుదా యకృచ్చక్లోమా నశ్చపర్వతా ఓషధయశ్చ వనస్పతయశ్చ లో మాని ఉద్య న్పూర్వార్ధో నిమ్లోచన్ జఘనార్ధో య ద్విజృంభతే తద్విద్యోతతే యద్విధూనుతే తత్ స్తనయతి యన్మే హతి త ద్వర్ష తి వాగేవాస్య వాక్ [1]

రా:— (అశ్వమేధయాగమును గురించి) యజ్ఞాశ్వముయొక్క శిరస్సు బ్రాహ్మముహూర్తము; నేత్రము సూర్యుడు. ప్రాణము వాయువు: తెఱవబడిన ముఖము వైశ్వానరాగ్ని; దేహము సంవత్సరము: వీపు ద్యులోకము; ఉదరము ఆకాశము; పాదానస్థానము భూమి: పార్శ్వములు దిక్కులు: ప్రక్కలలోనున్న యెముకలు ఈశాన్యాది విదిక్కులు: అవయవములే 6 ఋతువులు: సంధులు మాసములు: పక్షములు పాదములు; అహోరాత్రములు ఎముకలు, ప్రతిష్ఠ నక్షత్రములు; మాంసములు ఆకాశములోని మేఘములు; కడుపులోనున్న అశనము ఇసుక; నాడులు నదులు; హృదయమునకు దక్షిణోత్తర భాగములలోనుండు మాంసపిండములు పర్వతములు; వెండ్రుకలు, ఓషధులు మరియు వనస్పతులు. ఇంకను అశ్వముయొక్క పూర్వభాగము మధ్యాహ్నమువరకు ప్రకాశించు సూర్యుడు, ఉత్తరభాగము సాయంత్రమువరకు ప్రకాశించు సూర్యుడు. అంగములను విస్తరింపచేయుటయే విద్యుత్తులు, అంగములను కంపింప జేయుటయే ఉఱుములు. మూత్రమును విడుచుటయే వర్షము; శబ్దము చేయుటయే వాక్కు. (ప్రజాపతి వర్ణించి చెప్పెను.)

మం. శ్లో॥ అహర్వా అశ్వం పురస్తాన్మహిమాన్వజాయత తస్య పూర్వే సముద్రే యోనిరాత్రి రేనం పశ్చాన్మహిమాన్వజాయత తస్యాపరే సముద్రే యోని రేతౌ వా అశ్వం మహిమా నావభితస్సంబభూవతుః హయో భూత్వా దేవానవహ ద్వాజీ గన్ధర్వానర్వాఽసు రానశ్వో మనుష్యాన్ సముద్ర ఏవాస్యబన్ధుః సముద్రో యోనిః [2]

రా:— ఈ అశ్వమునకు ముందువెనుక భాగములయందుంచెడి స్వర్ణరజత పాత్రములను, అహోరాత్రములనుగాను, ఆ పాత్రములను పెట్టునట్టి స్థానములను పూర్వపశ్చిమ సముద్రములనుగాను, ధ్యానించవలయును. ఇట్లు ప్రజాపత్యంగ సదృశముగా ధ్యానింపబడిన అవయవములు గల అశ్వమునకు సముద్ర ముత్పత్తి స్థానమగుటవలన సముద్రమును బంధువునుగా ధ్యానించవలయును.

తృతీయాధ్యాయః — ద్వితీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓమ్. నై వేహ కించనాగ్ర ఆసీన్మృత్యునై వేదమావృత మాసీత్। అశనాయయాఽ శనాయా హి మృత్యు స్తన్మనోఽకురు తాత్మన్వీ స్యామితి। సోఽర్చన్న చరత్తస్యార్చత ఆపోజాయన్తార్చతే వై మే క మభూదితి తదేవార్క స్యార్కత్వం। కగ్ంహవా అస్మై భవతి య ఏవ మేత దర్కస్యార్కత్వం వేద. [1]

తా:— ఈ అనంత సంసార చక్రమునందు సృష్టికిపూర్వము కొంచెమున్ను (నామరూపములచేత వేఱు పఱచబడినది) లేనేలేదు. భక్షించుటకు కోరుచున్న హిరణ్యగర్భునిచేతనే, ఈ కార్యజాతమగు సమస్త జగత్తు ఆవరింపబడినదై ఉండెను, భక్షించుటకు వాంఛించుట మృత్యువుగదా? నేనే మనస్సుగలవాడను అగుదునుగాకయని, ఆ మనస్సును నిర్మించెను. ఆ హిరణ్యగర్భుడు, (ఆత్మానమేవ=తన్నునే) పూజించుకొనువాడై ధన్యుడనని తలంచెను. పూజించుచున్న ఆ హిరణ్యగర్భునకు ఉదకములు పుట్టినవి; పూజలు చేయుచున్న నా కొఱకు ఉదకము కలిగెనని తలంచెను. ఆకారణము వలననే అశ్వమేధయాగమున నుపయోగమైన అగ్నికి. అర్కత్వము ఈ ప్రకారము. ఎవడు అశ్వమేధాగ్నికి ఈ అర్కత్వమును తెలిసికొనుచున్నాడో, వీని కొఱకు, ఉదకమే, సుఖరూపముగా కలుగుచున్నది.

మం. శ్లో॥ ఆపోవా అర్క స్తద్యదపాగ్ం శర ఆసీత్తత్సమహన్యత। సాపృథివ్య భవత్తస్యామ శ్రామ్యత్ తస్య శ్రాన్తస్య తప్తస్య తేజోరసో నిరవర్తతాగ్నిః [2]

తా:— ఉదకములు అర్కస్వరూపము. (అగ్నియే) ఆ నీటియందు ఏది నీటియొక్క మీగడవంటి రూపముండెనో, అదియే కూడుకొనెను. అది భూమిగా ఆయెను. ఆ భూమియందు హిరణ్యగర్భుడు శ్రమను పొందినవాడై యుండెను. సంతాపమును పొందినవాడును, బడలికను పొందినవాడునగు ఆ హిరణ్యగర్భునియొక్క తేజస్సే సారముగాగల అగ్ని ఉత్పన్నమాయెను.

మం. శ్లో॥ స త్రేధాత్మానం వ్యకురుతాదిత్యం తృతీయం వాయుం తృతీయగ్ం స ఏష ప్రాణస్త్రేధా విహితః తస్య ప్రాచీదిక్ఛిరోఽసౌ చాసౌ చేర్మౌ। అథాస్య ప్రతీచీదిక్పుచ్ఛమసౌ చాసౌ చ సక్థ్యౌ దక్షిణా చోదీచీ చ పార్శ్వే ద్యౌః పృష్ఠమన్తరిక్ష ముదరమియమురస్సఏషోఽప్సు ప్రతిష్ఠితో యత్ర క్వచైతి తదేవ ప్రతితిష్ఠత్యేవం విద్వాన్ [3]

తా:— హిరణ్యగర్భ పరమాత్మచేత తన స్వరూపము అగ్న్యాదిత్యవాయురూపములతో మూడువిధములుగా వేరుపఱచబడెను. ఇట్లు వేరుపఱచబడిన పరమాత్మ స్వరూపమైన ఆ అగ్నికి తూర్పుదిక్కు శిరస్సును, ఈశాన్యాగ్నేయములు రెండును బాహువులును. పశ్చిమదిక్కు దేహముయొక్క క్రింది భాగమును, వాయవ్య నైరృతులు రెండును తొడలును, దక్షిణోత్తరములు రెండును పార్శ్వములును, ద్యులోకము వీపును, ఆకాశము కడుపును, భూమి వక్షస్థలమును అయియున్నవి. ఆ పరమాత్మ స్వరూపమగు ఈ అగ్ని ఉదకములయందుంచబడియున్నది. ఇట్లు అగ్నిస్థితిని తెలిసికొని ఉపాసించువాడు ఎక్కడెక్కడనుండునో, అక్కడక్కడనే అగ్నియొక్క ఉపాసనా ఫలమును అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ సోఽకామయత ద్వితీయో మ ఆత్మాజాయేతేతి స మనసా వాచం మిథునగ్ం సమభవత్ అశనాయామృత్యుస్తద్యద్రేత ఆసీత్స సంవత్సరోఽభవత్। న హ పురా తతస్సంవత్సర ఆస తమేతావన్తం కాల మబిభః। యావాన్ సంవత్సర స్తమేతావతః కాలస్య పరస్తాదసృజత। తం జాతమభివ్యాదదాత్ స భాణకరోత్సైవ వా గభవత్ [4]

తా — ఆ హిరణ్యగర్భుడు తనకు రెండవ శరీరము కలుగునుగాక యని కోరి, వేదవాక్కును మిధునమునుగా భావించెను. ఇట్లు ఆలోచించగా జ్ఞానకర్మరూపమగు రేతస్సు కలిగెను. పిమ్మట సృజింపబడిన ఉదకములయందు ఆ రేతస్సులో ప్రవేశించి, అండరూపముతో గర్భముగలవాడై సంవత్సరాత్మక ప్రజాపతి ఆయెను. అంతకుపూర్వము సంవత్సరకాలము ఆగర్భమును ధరించెను. ఇట్లు ధరించి సంవత్సరకాలమైన తరువాత తేజోరూపమైన అగ్నిని సృజించెను (అండమును భేదించెను). ఇట్లు ఆ ప్రజాపతి సృజించి ఆ పుట్టిన పుత్రుని భక్షించుటకు నోరు తెరచెను. ఆ పుత్రుడు స్వాభావికమైన అవిద్యతోగూడుకొనినవాడై భయముతో భాణయని శబ్దము చేసెను. అదియే భూరాదివ్యాహృతి రూపమైన వాక్కుగా పరిణమించెను.

మం. శ్లో॥ స ఐక్షత యది వా ఇమమభిమగ్ంస్యే కనీయోన్నం కరిష్య ఇతి స తయా వాచా తేనాత్మ నేదగ్ం సర్వమసృజత యదిదంకిఞ్చర్చో యజూగ్ంషి సామాని ఛన్దాగ్ంసి యజ్ఞాన్ ప్రజాః పశూన్। సయద్య దేవాసృజత తత్తదత్తుమధ్రియత సర్వంవా అత్తీతి తదదితే రదితిత్వగ్ం సర్వస్యై తస్యాత్తా భవతి సర్వమస్యాన్నం భవతి య ఏవ మేత దదితే రదితిత్వం వేద [5]

తా:— ఆ పరమాత్మ, ఈ రోదనమును చేయుచున్న పుత్రుని, ఎప్పుడైనను భక్షించగలను, అల్పమగు అన్నమును జేసెదనని భావించెను. ఆ పరమాత్మ, ఆ పూర్వోక్తమైన వాక్కుతోడను, మనస్సుతోడను, మిధున భావమును వహించి సమస్తమును సృజించెను. అనగా ఋగ్వేద మంత్రములను. యజుర్మంత్రములను, సామమంత్రములను, గాయత్ర్యాది ఛందస్సులను, యజ్ఞములను, ప్రజలను, పశువులను సృష్టించెను. ఇంకా సమస్తములైన క్రియలను క్రియాఫలములనుగూడ సృజించెను. ఇట్లు ఆ పరమాత్మ దేని దేనిని సృజించెనో దాని దానినంతయు తినుటకు తలంచెను. ఇట్లు తలంచుటవలననే ఆ పరమాత్మకు నదితిత్వము కలిగెను. కనుక ఈ సృష్టింపబడిన సమస్తజగత్తునకా పరమాత్మ భక్షకుండాయెను. ఆ పరమాత్మకు సమస్త జగత్తును అన్నమాయెను. ఇట్లు పరమాత్మకు సర్వాత్మ భావముతో గలిగిన అదితి భావమును గ్రహించినవాడు, ఈ పరమాత్మకు వచ్చిన ఫలమును, తాను సర్వాత్మకుడై అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ సోఽకామయత భూయసా యజ్ఞేన భూయో యజేయేతి। సోఽశ్రామ్యత్స తపోఽతప్యత తస్య శ్రాన్తస్య తప్తస్య యశో వీర్య ముదక్రామత్। ప్రాణా వై యశో వీర్యం తత్ప్రాణేషూత్క్రాన్తేషు శరీరగ్ం శ్వయితు మధ్రియత తస్య శరీర ఏవ మన ఆసీత్ [6]

తా:— ఆ ప్రజాపతి గొప్ప అశ్వమేధయజ్ఞము చేయవలెనని సంకల్పించెను. ఇట్లు శ్రమతో తపస్సుచేయునట్టి ఆ హిరణ్యగర్భునకు చక్షురాది ఇంద్రియ సాధ్యములగు కీర్తిబలములు బహిర్గతమాయెను. ఆ యశో వీర్యములు ప్రాణ స్వరూపములగు జ్ఞానేంద్రియములుగానే ఉండెను. ప్రాణస్వరూపములైన ఇంద్రియములన్నియు బహిర్గతముకాగా,

ఆ హిరణ్యగర్భుని శరీరము అపవిత్రమై బలహీనమయ్యెను. అప్పుడు ఆయన మనస్సు తన శరీరమునందే ప్రీతికలదిగా నుండెను.

మం. శ్లో॥ సోఽకామయత మేధ్యం మ ఇదగ్ంస్యాదాత్మ న్వ్యనేనస్యామితి। తతోఽశ్వస్సమభవ ద్యదశ్వత్తన్మేధ్యమభూదితి త దేవాశ్వమేధ స్యాశ్వమేధత్వం। ఏష హ వా అశ్వమేధం వేద య ఏనమేవం వేద। తమనవరుధ్యైవా మన్యత। తగ్ం సంవత్సరస్య పరస్తాదాత్మన ఆలభత। పశూన్ దేవతాభ్యః ప్రత్యౌహత్। త స్మాత్సర్వ దైవత్యం ప్రోక్షితం ప్రాజాపత్యమాలభన్తే। ఏషహ వా అశ్వమేధో యఏష తపతి తస్య సంవత్సర ఆత్మా అయ మగ్నిరర్కస్తస్యే మే లోకా ఆత్మానస్తావే తావర్కాశ్వమేధౌ సో పున రేకైవ దేవతా భవతి మృత్యురేవ అప పునర్మృత్యుం జయతి నైనం మృత్యురాప్నోతి మృత్యురస్యాత్మా భవతి ఏతాసాం దేవతానామేకో భవతి [7]

తా:— ఆ ప్రజాపతి నాయొక్క శరీరము, యజ్ఞసంబంధమైనదిగా అగునుగాకయని ఆకాంక్షించెను. ఎందువలన అపవిత్రమాయెనో, అందువలన నేను ఈ శరీరముచేతనే శరీరముగలవాడను అగుదునుగాకయని ఈ దేహమును ప్రవేశించెను. అందువలన అశ్వము పుట్టెను. ఆ శరీరము ఈ ప్రకారము యజ్ఞ సంబంధమైనదిగా ఆయెను. ఆకారణమునుండియే, అశ్వమేధమనుయాగమునకు, అశ్వమేధమను పేరు వచ్చెను. ఎవడు ఈ పూర్తి వివరములను తెలిసికొనుచున్నాడో ఆతడే అశ్వమేధయాగమును తెలిసినవాడు. ఆ ప్రజాపతి ఈ అశ్వముచేతనే యాగమును చేయుదునని తలంచి ఒక సంవత్సరమైనతరువాత అశ్వమును తనకొఱకు ఛేదించెను. పిమ్మట అగ్నీంద్రాది దేవతల కొఱకు ఇతరములగు గ్రామీణారణ్య పశువులను విభజించి పొందించెను. ప్రజాపతి ఇట్లు భావించుటచేతనే, ఇప్పటి యాజ్ఞికులును సమస్త దేవతాస్వరూపమును, పర్యగ్ని కరణాదులచే సంస్కారము చేయబడినదియును, ప్రజాపతి దేవతాకమునగు అశ్వమును ఛేదించుచున్నారు. ఇట్లు అశ్వమే సాధనముగాగల యాగస్వరూపమే ఈ లోకములను ప్రకాశింపజేయునట్టి ఈ సూర్యుడు. ఇట్టి సూర్యునకు కాల విరూపమగు సంవత్సరమే శరీరము. ఈ యజ్ఞ సాధనమైన అగ్ని పూర్వము చెప్పియుండెడి అర్కమను పేరుగలది. దీనికి ఈ స్వర్గమర్త్యపాతాళములను మూడు లోకములు దేహములు. ఈ రీతిగా సాధ్య సాధనములగు అగ్న్యాదిత్యులిద్దఱును అర్కాశ్వ మేధములనబడుదురు. ఈ ప్రకారము ఉభయాత్మకమగు దేవత ఒక్కటియై ప్రజాపతియే యగుచున్నది. ఈ రీతిగా అనేక దేవతాస్వరూపమైన అశ్వమేధమును ప్రజాపతి స్వరూపముగా దెలిసికొనువాడు మరణము పొంది తిరిగి జన్మించడు. ఇట్టివానికి పరబ్రహ్మము ఆత్మస్వరూపమగుచున్నాడు. ఇట్లు పరమాత్మ స్వరూపుడగుటయేగాక, వాని యభీష్టప్రకారము ఇంద్రాది దేవతలలో నొక్క దేవరగా వీనికి జన్మవచ్చును.

తృతీయాధ్యాయః — తృతీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ద్వయా హ ప్రాజాపత్యాః దేవాశ్చాసురాశ్చ। తతః కానీయసా ఏవ దేవా। జ్యాయసా అసురాః త ఏషు లోకేష్వస్పర్ధన్త తే హ దేవా ఊచుర్హన్తాసు రాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయా మేతి [1]

తా:— రెండు విధములుగానున్న దేవతలున్ను, అసురులున్ను, ప్రజాపతికి సంబంధించినవారే. అందువలన, దేవతలు స్వల్ప సంఖ్యలోను, రాక్షసులు అధికమైనవారుగా అయిరి. ఆ దేవాసురులు, ఈ లోకముల విషయమై కలహించుకొనిరి. ఆ దేవతలు ఇప్పుడు, యజ్ఞమునందు ముఖ్య ప్రాణమును స్తోత్రముచేయుటచేత, రాక్షసులను అతిక్రమించెదమని చెప్పిరి. (జ్యోతిష్టోమము అను యజ్ఞములో పఠించు మంత్రములను ఉద్గీథము అని, పఠించువానిని ఉద్గాత అని అనెదరు. ఉద్గీథమును ముఖ్యప్రాణముగా భావించి ఉపాసనచేయుట విపులముగా తెలుపబడినది.)

మం. శ్లో॥ తే హ వాచమూచుస్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యో వాగుదగాయత్। యో వాచి
భోగస్తం దేవేభ్య ఆగాయత్ యత్కల్యాణం వదతి తదాత్మనే। తే విదురనేన వై న
ఉద్గాత్రాఽత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనాఽవిధ్యన్ స యస్స పాప్మా యదే
వేదమప్రతిరూపం వదతి స ఏవ స పాప్మా [2]

తా:- ఆ దేవతలే వాగభిమాన దేవతనుగూర్చి నీవు మాకొఱకు నీ యజ్ఞమునందు ఔద్గాత్రకర్మను సల్పుమని చెప్పిరి. ఆవాగభిమాన దేవత అదేరీతిగా చేసెదనని పలికి, దేవతలకొఱకును, తనకొరకును వేదగానము చేసెను. ఇట్లు వేదగానము చేయగా, నా రాక్షసులు ఈర్ష్యతో ఆ ఉద్గాతనుగూర్చి శీఘ్రమునుగాబోయి పాపసంకల్పముతో హతము చేసిరి. శాస్త్రనిషిద్ధమైన ఏ పాపముతో నా కర్మను అసురులు హతముచేసిరో, అట్టి శాస్త్రనిషిద్ధ పాపము, ఆ ప్రజాపతి కార్యభూతములైన ప్రజలయొక్క వాక్కునందు చేరి బీభత్సానృతాది రూపములతో వ్యాపించియున్నది.

మం. శ్లో॥ అథ హ ప్రాణమూచుస్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యః ప్రాణ ఉదగాయద్యః ప్రాణే
భోగస్తం దేవేభ్య ఆగాయత్ యత్కల్యాణం జిఘ్రతి తదాత్మనే। తే విదుర నేన వై న
ఉద్గాత్రా త్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనావిధ్యన్ స యస్స పాప్మా యదేవేదమ
ప్రతిరూపం జిఘ్రతి స ఏవ స పాప్మా [3]

తా:— అనంతరము మా కొఱకై ఉద్గానము చేయుమని దేవతలు ప్రాణమునకు (ఘ్రాణేంద్రియమునకు) చెప్పుకొనిరి. మంచిదని ప్రాణము వారికొఱకై ఉద్గానగానము జేసెను. ఓగతవిషయము పై మంత్రములో వలె. రాక్షసులు దానిని పాపముచే తిసగగొట్టిరి. అదేమన, దుర్గంధ సుగంధములను ఆఘ్రాణించుటయే దీనియొక్క పాపము. ఈ పాపముచే ఘ్రాణము బాధననుభవించెను.

మం. శ్లో॥ అథ హ చక్షురూచుస్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యశ్చక్షురుదగాయత్। యశ్చక్షుషి
భోగస్తం దేవేభ్య ఆగాయద్యత్కల్యాణం పశ్యతి తదాత్మనే। తే విదురనేన వై న
ఉద్గాత్రాఽత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనాఽవిధ్యన్ స యస్సపాప్మా యదేవేదమ
ప్రతిరూపం పశ్యతి స ఏవ స పాప్మా [4]

తా:— ఆ పిమ్మట పైనతెలిపిన విధముగ చక్షురింద్రియమును దేవతలకొఱకై ఉద్గానగాన మొనర్పజేసి పోరాడిరి, కాని దానినిగూడ పాపముచే రాక్షసులు త్రిప్పిగొట్టిరి. చక్షువు దేనిమూలమున అయోగ్యమగు రూపములను చూచునో అదే చక్షురింద్రియముయొక్క పాపమైయున్నది.

మం. శ్లో॥ అథ హ శ్రోత్రమూచుస్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యః శ్రోత్ర ముదగాయత్ యశ్శ్రోత్రే భోగస్తం దేవేభ్య ఆగాయద్యత్కల్యాణగ్ం శృణోతి తదాత్మనే। తే విదు రనేన వై న ఉద్గాత్రాత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనాఽవిధ్యన్ స యస్సపాప్మాయ దేవేద మప్రతిరూపగ్ం శృణోతి స ఏవ స పాప్మా [5]

తా:— ఆ పిమ్మట దేవతలు శ్రోత్రమునుగూర్చి నీవు మా కొఱకు ఉద్గాత్ర గానము చేయుమాయని కోరిరి. ఆ శ్రోత్రము సరేయని గానముచేసెను. శ్రోత్రమునందు ఏది భోగమో దానినిగూర్చి దేవతలకొఱకు గానము చేసెను. శ్రోత్ర నిమిత్తమైన సుఖానుభవము నుద్దేశించి, దేవతలకొఱకును, తనకొఱకును గానము చేసెను. ఇట్లు చేయగా ఆ రాక్షసులు ఈ యౌద్గాత్ర కర్మచేత దేవతలు అతిక్రమించగలరని భావించి, అసురసంబంధమగు పాపముతో నాశ్రోత్రమును అపరిశుద్ధము చేసిరి. ఆ శాస్త్రనిషిద్ధమును అసురసంబంధములైన శ్రోత్రకర్మ యేదియో అదియే ఆ పాపముగానున్నది.

మం. శ్లో॥ అథ హ మన ఊచుస్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్యో మన ఉదగాయత్ యో మనసి భోగస్తం దేవేభ్య ఆగాయద్యత్కల్యాణగ్ం సఙ్కల్పయతి తదాత్మనే। తే విదు రనేన వై న ఉద్గాత్రాత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనాఽవిధ్యన్ స యస్సపాప్మా యదే వేదమప్రతిరూపగ్ం సఙ్కల్పయతి స ఏవ స పాప్మైవము ఖల్వేతా దేవతాః పాప్మభి రుపాస్సృజన్నేవమేనాః పాప్మనావిధ్యన్ [6]

తా:— ఆ పిమ్మట అసురులు శ్రోత్రమును దుర్విషయముతోగూర్చగా, దేవతలప్పుడు మనోధిష్ఠాన దేవతనుగూర్చి పోయి నీవు మాకొఱకు నౌద్గాత్రకర్మను చేయుమాయని కోరగా నదేవిధముగా జేసెను. మనస్సు దేవతల కొఱకు గానముచేసెను. ఇట్లు చేయగా ఆ అసురులు ఈ ఔద్గాత్రకర్మచేత దేవతలు మననతిక్రమించగలరని మనోధిష్ఠాన దేవతను గూర్చిపోయి అసురసంబంధమగు పాపముతో నామనస్సును అపరిశుద్ధము చేసిరి. శాస్త్రనిషిద్ధమును అసుర సంబంధమునైన మనోవ్యాపార మేదియో అదియే ఆ పాపము. ఇదే ప్రకారము సర్వేంద్రియములను దేవతలు ప్రార్థించగా, నాయా యింద్రియముల నన్నింటిని రాక్షసులు పాపముతో చేర్చిరి. (ఉద్గానములో 3 మంత్రములు యజమానునికొఱకు; ఈ మంత్రములను పవమానమనెదరు. మిగతా 9 మంత్రములు ఉద్గాతగామియైన మంత్రములు. మొత్తము 12 మంత్రములని జ్ఞప్తియందుంచుకొనవలెను.)

మం. శ్లో॥ అథ హేమమాసన్యం ప్రాణమూచుస్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్య ఏష ప్రాణ ఉదగాయత్తే విదు రనేన వై న ఉద్గాత్రాత్యేష్యన్తీతి తమభిద్రుత్య పాప్మనావిధ్యన్ స యథాశ్మాన మృత్వా లోష్టో విధ్వగ్ం సేతైవగ్ం హైవ విధ్వగ్ం సమానా విష్వఞ్చో వినేశుస్తతో దేవా అభవన్ పరాసురాః భవత్యాత్మనా పరాస్య ద్విషన్ పాప్మా భ్రాతృవ్యో భవతే య ఏవం వేద [7]

తా:— రాక్షసులు మనస్సును శాస్త్ర నిషిద్ధమైన పాపముతో అపరిశుద్ధముచేసిరి. ఇదే ప్రకారము ఇంద్రియముల నన్నింటిని అపరిశుద్ధముచేయగా, దేవతలప్పుడు వదనగుహయందుండెడి ప్రాణమును చేరి ఓ ప్రాణమా! నీవు మా కొఱకు నీ యజ్ఞమునందు ఔద్గాత్రకర్మను చేయుమూయని ప్రార్థించిరి. ఆ ప్రాణమట్లు చేసెదనని చెప్పి గానముచేయగా, నాయసురులు ఆ ప్రాణమును తమ సంబంధమైన పాపముతో గొట్టనిచ్ఛయించిరి. పూర్వపు వాడుక ప్రకారము వాగాదులయందు నానావిధములైన గతులు గలవారలై, బండరాతిని కొట్టవలయుననసి వేయబడిన మట్టిపెళ్ళ ఆ పాషాణమును కొట్టలేక ఏ రీతిగా నశించునో, ఆ విధముగానే అసురులు శిథిలమైపోయిరి. ఆ అసురులు నశించుటతోడనే వాగాదీంద్రియములు పిండమాత్రమైన దేహమునందలి ఇంద్రియగోళములయందు, దేవత్వమును పొందినవి. ఈ ప్రకారము దేవతలు జయించిరి. అసురులు అపజయమును పొందిరి. ఈ రీతిగా యజ్ఞము చేయువాడు దేహాభిమానము విడిచి ప్రజాపతిత్వమును పొందుచున్నాడు. ఇట్లు తెలిసికొనువాడు పూర్ణఫలమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ తే హోచుః క్వను సోఽభూద్యో న ఇత్థమసక్తేత్యయమాస్యే-
న్తరితి సోఽయాస్య ఆఙ్గిరసోఙ్గానాగ్ం హి రసః [8]

తా:— ఏ ప్రాణము మనలను ఈ ప్రకారము దేవభావమును పొందించెనో, ఆ ప్రాణము ఎక్కడ ఉండెను? అని ఆ దేవతలు ప్రశ్నించిరి. ప్రత్యక్షముగా ముఖమధ్యమునందున్న ప్రాణమును పొందిరి. ఇందువలననే ఆ ప్రాణము అయాస్యమనియును, కార్యకారణములకు సర్వావయవములలో శ్రేష్ఠమగు నాత్మయగుటవలన ఆఙ్గిరసమనియును, ప్రసిద్ధి చెందెను. (అంగిరసము=దేహావయవములకు సారభూతమైనది.)

మం. శ్లో॥ సా వా ఏషా దేవతా దూర్నామ దూరగ్ం హ్యస్యా మృత్యుర్దూ
రగ్ం హ వా అస్మాన్మృత్యుర్భవతి య ఏవం వేద [9]

తా:— ఆ దేవత "దూర్" అను పేరుగలవాడు. ఎందుకనగా మృత్యువలనికి దూరముగా ఉండును. ఈ విధముగ తెలిసిన వానికి మృత్యువు దూరము అగుచున్నది.

మం. శ్లో॥ సా వా ఏషా దేవతైతాసాం దేవతానాం పాప్మానం మృత్యుమపహత్య యత్రాసాం
దిశా మన్తస్తద్గమయాఞ్చకార తదాసాం పాప్మనో విన్యదధాత్తస్మాన్న జనమి
యాన్నాన్తమియాన్నేత్పాప్మానం మృత్యుమన్వవాయానీతి [10]

తా:— ఈ ప్రాణదేవత అన్యదేవతలయొక్క (ఇంద్రియవిషయ సంసర్గమువలన బుట్టిన) పాపమును పోగొట్టి ఆ దేవతలను ప్రాగాది దిగ్భేదములులేని ప్రదేశమునకు నెట్టివేసెను. కనుక మృత్యుస్వరూపమగు పాపము, నా ప్రాణోపాసకుని చేరలేదు, అతడుండెడి ప్రదేశమునుగూడ ఈ పాపము చేరదు.

మం. శ్లో॥ సా వా ఏషాదేవతైతాసాం దేవతానాం పాప్మానం మృత్యు
మపహత్యాథైనా మృత్యుమత్యవహత్ [11]

తా:— ఆ ప్రాణదేవత (ప్రాణము) ఈ మిగిలిన దేవతల పాపరూప మృత్యువును దూరముచేసి వారిని మృత్యువునుండి బహిర్గతము చేసెను.

మం. శ్లో॥ స వై వాచమేవ ప్రథమామత్యవహత్సా యదా మృత్యుమత్య ముచ్యత
సోఽగ్నిర భవత్సోఽయమగ్నిః పరేణ మృత్యు మతిక్రాన్తో దీప్యతే[12]

తా:— ఆ ప్రాణము ఉద్గీథకర్మయందు ప్రధానమైన వాక్కును మృత్యువుకంటె మిన్నగా చేసెను. ఆ వాక్కు మృత్యువు నతిక్రమించుటవలన అగ్నిగా మారెను. అప్పుడాయగ్ని మృత్యువులేకుండానే ప్రకాశించెను. వాక్కు తన స్వరూపమైన అగ్నిగా ప్రకాశించెను.

మం. శ్లో॥ అథ ప్రాణమత్యవహత్స యదా మృత్యుమత్యముచ్యత స వాయు
రభవత్సోఽయం వాయుః పరేణ మృత్యుమతిక్రాన్తః పవతే [13]

తా:— ప్రాణవాయువు, ఆ ప్రాణదేవతతో పాసనవలన, మృత్యుస్వరూపమును విడిచి, వాయుస్వరూపమై మృత్యువులేకయే, వీచుచున్నది.

మం. శ్లో॥ అథ చక్షురత్యవహత్తద్యదా మృత్యుమత్యముచ్యత స
ఆదిత్యోఽభవత్సోఽసావాదిత్యః పరేణమృత్యుమతిక్రాన్తస్తపతి [14]

తా:— నేత్రేంద్రియము ఆ ప్రాణదేవతతో పాసనవలన, మృత్యుస్వరూపమును విడిచి, సూర్యస్వరూపమై మృత్యువు లేకుండానే ప్రకాశించుచున్నది.

మం. శ్లో॥ అథ శ్రోత్రమత్యవహత్తద్యదా మృత్యుమత్యముచ్యత తా
దిశోఽభవగ్ంస్తా ఇమా దిశః పరేణ మృత్యుమతిక్రాన్తాః [15]

తా:— శ్రోత్రేంద్రియము ఆ ప్రాణదేవతతో పాసనవలన, మృత్యుస్వరూపమును విడిచి, దిగ్దేవతా స్వరూపమై, మృత్యువులేకయే ప్రకాశించెను.

మం. శ్లో॥ అథ మనోత్యవహత్తద్యదా మృత్యుమత్యముచ్యత స చన్ద్రమా
అభవత్సోఽసౌ చంద్రః పరేణ మృత్యుమతిక్రాన్తో భాత్యేవగ్ం
హ వా ఏనమేషాదేవతా మృత్యుమతివహతి య ఏవం వేద [16]

తా:— పిమ్మట మనస్సు ఆ ప్రాణదేవతతో పాసనవలన, మృత్యుస్వరూపమును విడిచి, చంద్రస్వరూపమై, మృత్యువు లేకయే ప్రకాశించుచున్నది. ఇట్లు తెలిసికొని యుపాసించెడి యజమానుని, ఈ ప్రాణదేవత మృత్యువునుండి రక్షించుచున్నది. (వాక్కు, ఘ్రాణము, చక్షుస్సు, శ్రోత్రము, మనస్సు - వీటికి అధిదైవికరూపములు క్రమముగా అగ్ని, వాయువు, ఆదిత్యుడు, దిక్కులు, చందురుడు.)

మం. శ్లో॥ అథాత్మనేఽన్నాద్య మాగాయద్యద్ధి కిఞ్చాన్న మద్యతేఽ
నేనైవ తదద్యత ఇహ ప్రతితిష్ఠతి [17]

తా:— ఆ పిమ్మట ప్రాణము తనకొఱకు భక్షణార్హమైన శరీరమునుగూర్చి గానముచేసెను. ఎందుచేత సామాన్యమగు అన్నము భక్షింపబడుచున్నదో, ఆ అన్నము ప్రాణముచేతనే భక్షింపబడుచున్నది. ప్రాణము శరీరాకారముగా పరిణమించిన ఈ అన్నాద్యమునందుండియే గానము చేసెను.

మం. శ్లో॥ తే దేవా అబ్రువన్నే తావద్వా ఇదగ్ంసర్వం యదన్నం తదాత్మన ఆగాసీరను
నోఽస్మిన్నన్న ఆభజస్వేతితే వై మాఽభిసంవిశ తేతి తథేతి తగ్ం సమన్తం పరిణ్య
విశన్త। తస్మాద్యదనేనాన్నమత్తితేనై తాస్తృప్యన్త్యేవగ్ం హ వా ఏనగ్ం స్వా
అభిసంవిశన్తి భర్తా స్వానాగ్ం శ్రేష్ఠః పుర ఏతా భవత్యన్నాదోఽధిపతిర్య ఏవం వేద
య ఉ హైవం విదగ్ం స్వేషు ప్రతిప్రతిర్బుభూషతి నహైవాలం భార్యేభ్యో భవత్యథ
య ఏవైత మను భవతి యో వైత మనుభార్యాన్ బుభూషతి సహైవాలం భార్యేభ్యో
భవతి [18]

తా:— ఆ పిమ్మట అన్నమునుగూర్చి గానము చేయుచున్న ప్రాణమునుగురించి వాగింద్రియము మొదలైన దేవతలు ఓ ప్రాణమా! నీవు అన్నమును గొప్పగా గానముచేసి స్వాధీనపఱచుకొంటివి. గనుక తరువాత మమ్ములను గూడ ఈ అన్నమునందు చేర్చుకొనుమా అని కోరిరి. ప్రాణము ఈ రీతిగా చెప్పెను. ఓ దేవతలారా! మీరును అన్నమును కోరితిరేని నన్ను అంతటను అభిముఖముగా ప్రవేశించుడని చెప్పెను. అప్పుడు వాగాది దేవతలు ఆ ప్రాణమును అంతటను నిశ్చయముగా ప్రవేశించిరి. ఆ వాగాదీంద్రియ దేవతలకు ఆ అన్నము ప్రాణమునకు స్థితిని కలుగజేయుచు, ప్రాణాజ్ఞచేత తృప్తిని చేయుచున్నది. అందువలన ఈ వాగాదిదేవతలు ఆ ప్రాణముచే తృప్తిని పొందుచున్నారు. ఈ ప్రకారము ప్రాణస్వరూపమును తెలిసికొనిన, తన సంబంధులైన జ్ఞాతులుగూడ తృప్తిని పొందుచున్నారు. వాడు తన జ్ఞాతులకు తన సంబంధమగు అన్నముచేత భరించువాడును. శ్రేష్ఠుడును. ముందునడుచువాడును, వ్యాధిలేనివాడును. పరిపాలకుడును, అగుచున్నాడు. ఇట్లు ప్రాణమును తెలిసికొనినవాడు, జ్ఞాతులలో అనుకూలుడైనవాడు తాను భరించదగినవారలను భరించుచున్నాడు.

మం. శ్లో॥ సోఽ యాస్య ఆఙ్గిరసోఙ్గానాగ్ం హి రసః ప్రాణో వా అఙ్గానాగ్ం
రసః ప్రాణో హి వాఅఙ్గానాగ్ం రసస్తస్మాద్యస్మాత్కస్మాచ్చాఙ్గాత్ప్రాణ
ఉత్క్రామతి త దేవ తచ్ఛుష్యత్యేష హి వా అఙ్గానాగ్ం రసః [19]

తా:— ఈ దేహములోనున్న ఆ ప్రాణము అవయవములకు రసరూపమైనదిగనుకనే, ఆఙ్గిరసము ప్రాణము అన్ని అవయవములయొక్క రసస్వరూపమగుట ప్రసిద్ధము. ఏ అవయవమునుండి ప్రాణము పోవుచున్నదో

అక్కడనే ఆ అంగము ఎండిపోవుచున్నది. అందువలన ఈ ప్రసిద్ధమగు ప్రాణమే అవయవములకు రసస్వరూపముగా నున్నది. (ప్రాణము అన్ని అవయవములలోను వ్యాపించి యుండును.)

మం. శ్లో॥ ఏష ఉ ఏవ బృహస్పతి ర్వాగ్వై బృహతీ తస్యా
ఏష పతి స్తస్మాదు బృహస్పతిః [20]

తా:— ఈ ప్రాణమే బృహస్పతిరూపమైన ఋగ్వేదమునకు పతి. వాక్కే బృహతీఛన్దస్సు, ఆ బృహతీ ఛందోరూపమైన ఋగ్వేదమునకు ఈ ప్రాణము ప్రభువు. అందువలన బృహస్పతి అగుచున్నది.

మం. శ్లో॥ ఏష ఉ ఏవ బ్రహ్మణస్పతి ర్వాగ్వై బ్రహ్మతస్యా
ఏష పతి స్తస్మా దు బ్రహ్మణస్పతిః [21]

తా:— ఈ ప్రాణమే వాగ్రూపమయిన యజుర్వేదమున కధిపతి; బ్రహ్మస్వరూపమగుచున్నది. (ప్రాణము వాక్కునకు పతి అని అభివర్ణింపబడినది.)

మం. శ్లో॥ ఏష ఉ ఏవ సామ వాగ్వై సామ ఏష సా చామశ్చేతి తత్సామ్నస్సామత్వమ్।
యద్వేవ సమః ప్లుషిణా సమో మశకేన సమో నాగేన సమ ఏభిస్త్రిభిర్లోకైస్సమోఽనేన
సర్వేణ తస్మాద్వేవ సామాఽశ్నుతే సామ్నస్సాయుజ్యగ్ం సలోకతాం జయతి య
ఏవ మే తత్సామ వేద [22]

తా:— ఈ ప్రాణమే సామము. వాక్కే సామము, అది "సా" మఱియు "అమ" అను వాటియొక్క కలయికయై యున్నది. ఇదే సామముయొక్క సమరసత్వము. ఈతడు ఒక విధమగు మధుపమునకు, మూషికమునకు, ఏనుగునకు, ఈ మూడు లోకములకు, ఈ సర్వస్వమునందును అణువు అధికమనునది లేక సమానముగానున్నందువలన, అతడు సామమనిపించుకొనును. ఈ సామమును దెలిసినవాడు (సామముయొక్క) ప్రాణసాయుజ్యమును సాలోక్య ఫలమును పొందుచున్నాడు. (వాక్కే సామము, వాక్కే ఋక్కు, వాక్కే యజుస్సు.)

మం. శ్లో॥ ఏష ఉ వా ఉద్గీథః ప్రాణో వా ఉత్ప్రాణేన హీదగ్ం సర్వముత్త
బ్ధం వాగేవ గీథోచ్చ గీథా చేతి స ఉద్గీథః [23]

తా:— వాక్ ప్రాణ సముదాయమే ఉద్గీథము. ప్రాణమే "ఉత్". ప్రాణము వలననే ఈ సర్వము ధరింప బడుచున్నది. వాక్కే గీథము. అందుచేత "ఉత్" మఱియు "గీథము" కూడి ఉద్గీథమగుచున్నది. (ఉద్గీథమనునది సామములో ఒక భాగము, ఉద్గానమని భ్రమపడ గూడదు.)

మం. శ్లో॥ తద్ధాపి బ్రహ్మదత్తశ్చైకితానేయో రాజానం భక్షయన్నువాచాయం త్యస్య రాజా
మూర్ధానం విపాతయతాద్యదితోఽయాస్య ఆఙ్గిరసోఽన్యేనోదగాయ దితి వాచా చ
హ్యేవ స ప్రాణేనచోదగా యదితి [24]

తా — ఈ యర్థములో నొక కథ వినబడుచున్నది చైకితానేయ బ్రహ్మదత్తుడు సోమమును భుజించు నపుడు ఈ ఆయాస్య ఆంగిరసుడు వాక్కు మఱియు ప్రాణము నీదేవతల సహాయము లేనిదే ఉద్గానము చేసియుండిన ఈ సోమరాజు నాతల కత్తిరింపనుగాక యని శపథముచేసి చెప్పెను

మం శ్లో తస్య హైతస్య సామ్నో యః స్వం వేద భవతి హాస్య స్వం తస్య వై స్వర ఏవ స్వం తస్మా దార్త్విజ్యం కరిష్యన్వాచి స్వరమిచ్ఛేత తయా వాచా స్వరసమ్పన్న యార్త్విజ్యం కుర్యాత్తస్మాద్యజ్ఞే స్వరవన్తం దిదృక్షన్త ఏవ అథో యస్య స్వం భవతి భవతి హాస్య స్వం య ఏవ మేత త్సామ్నః స్వం వేద [25]

తా — ఉద్గీథారూపమైన ప్రాణస్వరూపమగు సామమునకు మాధుర్యధ్వనియే ధనముగనుక ఋత్విక్కర్మ యగు ఉద్గానమును చేయనిశ్చయించెడివాడు వాక్కునందు మధురస్వర రూపధనమును కోరవలయును ఇట్టి స్వర సంపద గలిగి యజ్ఞమునందు గానముచేయువానిని ప్రజలు లోకమునందు సంపదగలవానిని వలెనే గొప్ప యాదరణతో చూచుచున్నారు ఈ ప్రకారము సామమునకు మధుర స్వరమే ధనముగా దెలిసికొనువానికి ప్రసిద్ధముగ సంపద కలుగు చున్నది

మం. శ్లో తస్య హైతస్య సామ్నో యస్సువర్ణం వేద భవతి హాస్య సువర్ణం తస్య వై స్వర ఏవ సువర్ణం భవతి హాస్య సువర్ణం య ఏవమేత త్సామ్నస్సువర్ణం వేద [26]

తా — సామశబ్దవాచ్యమైన ఆ ప్రాణముయొక్క సువర్ణమును ఎవడు తెలిసికొనుచున్నాడో అట్టి వీనికి సువర్ణము ప్రసిద్ధముగ కలుగుచున్నది ఆ ప్రాణమునకు స్వరమే భూషణము ఎవడు ఈ ప్రకారము సామశబ్దవాచ్య మైన ప్రాణముయొక్క (ఉద్గీథముయొక్క) సువర్ణమును తెలిసికొనుచున్నాడో అట్టి వీనికి సువర్ణభూషణము ప్రసిద్ధ ముగ కలుగుచున్నది

మం శ్లో తస్య హైతస్య సామ్నో యః ప్రతిష్ఠాం వేద ప్రతి హ తిష్ఠతి తస్య వై వాగేవ ప్రతిష్ఠా వాచి హి ఖల్వేష ఏతత్ప్రాణః ప్రతిష్ఠితో గీయ తేఽన్న ఇత్యుహైకఆహుః [27]

తా— ఆసామశబ్దవాచ్యమైన ప్రాణమునకు వక్షస్థలమును కంఠమును శిరస్సును జిహ్వామూలమును దంతములును ముక్కును పెదవులును దవుడలును ఈ ఎనిమిది స్వరూపముగాగల వాక్కే స్థానముగుచున్నది అట్టి వాక్కునందు ఈ ముఖ్యప్రాణము సామగానమును చేయుచున్నది కొందఱు ఈ ప్రాణము అన్నపరిణామమగు శరీరము నందుండి సామగానమును చేయుచున్నదని చెప్పిరి ఈ రీతిగా ముఖ్య ప్రాణముయొక్క స్థానమును తెలిసికొనినవాడు ప్రాణతేజస్సును పొందినవాడగుచున్నాడు

మం. శ్లో॥ అథాతః పవమానానా మేవాభ్యారోహః స వై ఖలు ప్రస్తోతా సామ ప్రస్తౌతి స యత్ర ప్రస్తుయా త్తదేతాని జపేత్ అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మాఽమృతం గమయేతి స యదా హా సతో మా సద్గమయేతి మృత్యుర్వా

అసత్సదమృతం మృత్యోర్మామృతం గమయామృతం మా కుర్వి త్యేవైతదాహ తమసో మా జ్యోతిర్గమయేతి మృత్యుర్వై తమో జ్యోతిరమృతం మృత్యోర్మామృతం గమయామృతం మా కుర్విత్యేవై తదాహ మృత్యోర్మామృతం గమయేతి నాత్ర తిరోహితమివాస్తి। అథ యానీతరాణి స్తోత్రాణి తేష్వాత్మనేఽన్నాద్యమాగాయేత్త స్మాదు తేషు వరం వృణీత యం కామం కామయేత తగ్ం స ఏష ఏవం విదుద్గాతాత్మనే వా యజమానాయ వా యం కామం కామయతే తమాగాయతి తద్ధైతల్లోకజిదేవ న హైవాలోక్యతాయా ఆశాఽస్తి య ఏవ మేతత్సామ వేద [28]

తా:— ఇప్పుడు పవమానము పేరుగల మంత్రములయొక్క గానరీతులు చెప్పబడుచున్నవి. ప్రాణ విజ్ఞానముగల వానికి జపకర్మ చెప్పబడుచున్నది. "అసతో మా సద్గమయ" "తమసో మా జ్యోతిర్గమయ" "మృత్యోర్మా అమృతం గమయ" ఇవే ఆ మంత్రములు. వీటి అర్థమేమనగా మృత్యువే అసత్తు. సత్తే అమృతము. మృత్యువును దాటించి నాకు అమృతత్వము నిమ్మని ఆ మంత్రముయొక్క అర్థము. "మృత్యోర్మా అమృతం గమయ" - ఈ అర్థము విస్పష్టమైయున్నది. తక్కిన స్తోత్రముల ముఖమున తన కొఱకై భుజించుటకు యోగ్యమైన అన్నమును గురించి అప్పుడప్పుడు స్తోత్రములను చేయవలెను. ఏ పక్షమునందు ఉద్గాత తనకొఱకై (యజమానుని ఇష్టము ననుసరించి) గానముచేయునో, ఆ పక్షమునందు ఆ కాలమునకు యజమానుడు తాను కోరిన వస్తువును ప్రార్థన చేయవలెను. ఈ విద్య లోక ప్రాప్తి సాధన మాత్రమైయున్నది. ఎవడు ఈ విధానమును పూర్తిగ దెలిసియున్నాడో, ఈ సామగానము నెఱిగినవాడో, అతనికి లోకములను దాటిపోవలసిన (అమృతత్వముయొక్క) ఆశలేదు. కాని పుణ్య లోకములకు మాత్రమతడు వెళ్ళుచునే యున్నాడు. ఇట్లు ఆ ప్రాణమును తెలిసికొని యుపాసించువానికి బ్రహ్మ స్వరూపావాప్తికి అన్యముగ ప్రార్థించుటయే కలుగదు. (బ్రహ్మ స్వరూపియగుచున్నాడు.)

తృతీయాధ్యాయః — చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓమ్. ఆత్మై వేదమగ్ర ఆసీత్ పురుషవిధః సోఽనువీక్ష్య నాన్యదాత్మనోఽపశ్యత్ సోఽహమస్మీత్యగ్రే వ్యాహరత్తతోఽహన్నా మాభవత్ తస్మాదప్యేతర్హ్యామన్త్రితోఽహమయమి త్యేవాగ్ర ఉక్త్వాఽథాన్యన్నామ ప్రబ్రూతే యదస్య భవతి స యత్పూర్వోఽస్మాత్సర్వస్మాత్సర్వాన్ పాప్మన ఔషత్తస్మాత్పురుషః ఓషతి హ వై స తం యోఽస్మాత్పూర్వో బుభూషతి య ఏవం వేద [1]

తా:— ఈ శరీర భేదజాతమంతయు శరీరోత్పత్తికంటె పూర్వము ఆత్మ స్వరూపముగానే ఉండెను. అటు వంటి పురుషరూప లక్షణములుగల విరాట్టు నేను ఎవరు? ఎట్టి లక్షణముగలవాడను అని ఆలోచించి తనకంటె వేరొక

వస్తువును చూడలేకపోయెను. (తన్నే సర్వస్వరూపమునుగా జూచెను) నేను ఆ ప్రజాపతిస్వరూపుడను అయితినని పలికెను. అందువలన అహమను పేరు కలిగెను. ఈ కాలమునందు నీ వెవరవని ఒకానొక పురుషునిచేత అడుగఁబడిన వాడై నేను ఈ ప్రజాపతి స్వరూపమేయని ముందుగా పలికెను. పిమ్మట ఇతరమగు పేరును చెప్పుచున్నాడు. అజ్ఞా. కృతియైన ప్రజాపతికి, ఏ నామము అగుచున్నదో, దానిని చెప్పుచున్నాడు. ఆ ప్రజాపతి మొదటివాడై ఈ సమస్తము నుండి, సమస్తములైన పాపములను దహింపజేసెను. అందువలన పురుషుడుగా ఆయెను. ఎవడు ఈ ప్రకారము, తెలిసికొనుచున్నాడో వాడు మహాజ్ఞాని యగుచున్నాడు. మరియు ఈ ప్రజాపతిజ్ఞానమునభిలషించువానిని తిరస్కరించు చున్నాడు. (తానే ప్రజాపతి అగుచున్నాడు అని భావము.)

మం. శ్లో॥ సోఽబిభేత్తస్మాదేకాకీ బిభేతి సహాయమీక్షాఞ్చక్రే యన్మదన్యన్నాస్తి కస్మాన్ను
బిభేమీతి తత ఏవాస్య భయం వీయాయ కస్మాద్ధ్యభేష్యత్ ద్వితీయాద్వై భయం
భవతి [2]

తా:— ఆ ప్రజాపతి భయపడెను. అందువలన ఏకాకియైనవాడు భయపడుచున్నాడు, అని ఈ ప్రజాపతి ఆలోచించెను. ఏ కారణమువలన నాకంటె వేరైనది లేదో, అందువలన భయపడుచున్నానని ఆలోచించెను. వెంటనే ఈ ప్రజాపతికి భయము స్పష్టముగపోయెను. ఎందువలన నేను భయపడుదును? రెండవదియుండుటవలననే భయము కలుగుచున్నది.

మం. శ్లో॥ స వై నైవ రేమే తస్మాదేకాకీ న రమతే స ద్వితీయమైచ్ఛత్। స హైతావానాస
యథా స్త్రీపుమాగ్ంసౌ సంపరిష్వక్తౌ స ఇమ మేవాత్మానం ద్వేధాపాతయత్తతః
పతిశ్చ పత్నీ చాభవతాం తస్మాదిదమర్ధబృగలమివ స్వ ఇతి హ స్మాహ యాజ్ఞ
వల్క్యస్తస్మాదయమాకాశః। స్త్రియా పూర్యత ఏవ తాగ్ం సమభవత్తతో మనుష్యా
అజాయన్త [3]

తా:— ఆ ప్రజాపతి ఒంటరిగా ఉన్నందువ తృప్తి నొందలేదు. అందువలన ఒక్కడుగా నుండువాడు ఆనందించుట లేదు. అతడు రెండవ దానిని కోరెదు. అప్పుడతడు స్త్రీపురుష లిరువుర జంట ఎట్లుండునో ఆరీతిగా ఉండెను. అనగా తన్ను రెండుభాగములుగా చేసికొనెను. అప్పుడతడే సతి, పతి యని ఇద్దఱు వ్యక్తులుగ మారెను. కాబట్టియే మనుష్యుడు చీల్చిన వెదురుబొంగువలె నున్నాడని యాజ్ఞవల్క్యఋషి చెప్పియున్నాడు. అందుచేత పురుషుని యందుండిన ఈ అర్ధభాగము స్త్రీచే పూర్ణము చేయబడును. అట్టి యా స్త్రీ పురుషులిరువురివలన మనుష్యులు జన్మించిరి.

మం. శ్లో॥ సో హేయ మీక్షాఞ్చక్రే కథం ను మాత్మన ఏవ జనయిత్వా సమ్భవతి హన్త
తిరోఽసానీతి సా గౌరభవదృషభ ఇతరస్తాగ్ం సమేవా భవత్తతో గావోఽజాయన్త
బడ బేత రాభవదశ్వవృష ఇతరోగర్దభీతరా గర్దభ ఇతరస్తాగ్ం సమేవా భవత్తత ఏక
శఫమజాయతాఽజేతరాభవద్బస్త ఇతరోఽవిరితరామేష ఇతరస్తాగ్ం సమేవాభవత్త

తోఽజావయోఽజాయ న్తైవ మేవ యదిదం కించ మిథునమా పిపీలి కాభ్యస్త త్సర్వ మసృజత [4]

తా:– ఆ ప్రసిద్ధురాలైన శతరూపయను స్త్రీ ఆలోచించెను. తన నుండియే నన్ను పుట్టించి ఇతడు నాతోనే భోగించుచున్నాడుగదా! ఇక నేను అంతర్ధాన మొందవలయునని గోరూపిణి యయ్యెను. అప్పుడతడు వృషభమై ఆమెతో భోగించెను. ఆ సంయోగముచే ఎద్దులు ఆవులు పుట్టెను. ఆమె ఆడుగుఱ్ఱమాయెను. అతడు మగగుఱ్ఱమాయెను. ఆమె ఆడుగాడిద యాయెను. అతడు మగ గార్దభమై దానితో భోగించెను. ఆమె మేకయయ్యెను. అతడు మేకపోతాయెను. ఆ మనువు తానును అదే ప్రకారము ఆ యారూపములను పొంది పిపీలికముల పర్యంతము సృష్టిచేసెను.

మం. శ్లో॥ సోఽవేదహం వావసృష్టిరస్మ్యహగ్ం హీదగ్ం సర్వమసృక్షీతి తతః సృష్టిరభవత్సృష్ట్యాగ్ం హాస్యైతస్యాం భవతి య ఏవం వేద [5]

తా:— ఆ ప్రజాపతి ఈ సమస్తజగత్తును సృజించి రక్షించెను. ఎట్లనగా, నాచేత సృజింపబడిన ఈ జగత్తు నాకు వేరుకానిదగుటవలన నేనే అగుచున్నాను. ఈ ప్రకారము ప్రజాపతి జగత్తు తానేయని చెప్పెను. అందువల్లనే సృష్టి జరుగుచున్నది. ఈ రీతిగా తెలిసికొనినవాడు ప్రజాపతివలెనే ఈ జగత్తునందు సృష్టికర్తయగును.

మం. శ్లో॥ అథేత్యభ్యమన్థత్స ముఖాచ్చ యోనే ర్హస్తాభ్యాం చాగ్ని మసృజత తస్మాదేతదుభయ మలోమకమన్తరతోఽలోమకా హి యోనిరన్తరతః। తద్యదిదమాహురముం యజాముం యజేత్యేకైకం దేవ మేత స్యైవ సా విసృష్టి రేష ఉ హ్యేవ సర్వే దేవాః। అథ యత్కించేదమార్ద్రం తద్రేతసోఽసృజత తదు సోమ ఏతావద్వా ఇదగ్ం సర్వమన్నం చైవా న్నాదశ్చ సోమ ఏవాన్న మగ్నిరన్నాదః సైషా బ్రహ్మణోఽతిసృష్టిః। యచ్ఛ్రేయసో దేవాన సృజతాథ యన్మర్త్యస్సన్న మృతానసృజత తస్మాదతిసృష్టి రతిసృష్ట్యాగ్ం హాస్యై తస్యాం భవతి య ఏవం వేద [6]

తా:— ఆ పిమ్మట ఆ ప్రజాపతి, ఈ రీతిగా మథించెను. ముఖమనెడి యోనినుండి, చేతులనుండి, అగ్నిని సృష్టించెను. అందువలన, ఈ ముఖహస్తములు రెండును, లోపల వెంట్రుకలులేనివి. భగము లోపలగూడ వెంట్రుకలు లేవుగదా! యాజ్ఞికులు యజ్ఞకర్మయందు యజమానునిగూర్చి ఈ అగ్నిని పూజించుమా! ఈ ఇంద్రుని పూజించుమా! యని ఏ వాక్యములను పలికిరో వానిని అగ్నీంద్రాత్మకముగా తెలిసికొనవలెను. సమస్త దేవతారూపమైన విశేషసృష్టి యంతయు ఈ ప్రజాపతియేయని గ్రహించవలయును. ఒక్కడగు ప్రజాపతికే ఈ వివక్షచేయబడినది. అదియెట్లనగా, ద్రవస్వరూపమైనదంతయు ఆ ప్రజాపతియొక్క రేతస్సు; దానివలన సృజింపబడిన ఈ సమస్తమయిన అన్నము

చంద్రుడు; ఈ అన్నమును భక్షించువాడు అగ్ని. ఈ రీతిగా అగ్నీషోమాత్మకమయిన జగత్తును ఆత్మస్వరూపముగా జూచువాడు ఏదోషమును అంటక ప్రజాపతి స్వరూపుడగుచున్నాడు. ఈ సృష్టి అతిశయమైనది. అట్టి అతిశయమగు ప్రజాపతియొక్క సృష్టిని ఆత్మస్వరూపమైన దానినిగా దెలిసికొనువాడు ఈ ప్రజాపతి సంబంధమైన సమస్త సృష్టి యందు ప్రజాపతివలెనే సృష్టికర్తయగుచున్నాడు.

మం. శ్లో॥ తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్ తన్నామరూపాభ్యామేవ వ్యాక్రియాతాసౌనా మాయ
మిదగ్ం రూపం ఇతి తదిదమప్యే తర్హి నామరూపాభ్యామేవ వ్యాక్రియతేఽసౌనా
మాయమిదగ్ం రూపం ఇతి స ఏష ఇహ ప్రవిష్టః। ఆనఖాగ్రేభ్యో యథా క్షురః క్షుర
ధానేఽవహితః స్యాద్విశ్వంభరో వా విశ్వంభరకులాయే తన్న పశ్యన్త్య కృత్స్నో
హి స ప్రాణన్నేవ ప్రాణో నామ భవతి। వదన్వాక్పశ్యగ్ంశ్చక్షుః శృణ్వన్ శ్రోత్రం
మన్వానో మనస్తాన్యస్యైతాని కర్మనామాన్యేవ। స యోఽత ఏకైకముపాస్తే న స
వేదాకృత్స్నో హ్యేషోఽత ఏకైకేన భవత్యాత్మేత్యేవోపాసీతాత్ర హ్యేతే సర్వ ఏకం
భవన్తి। తదేతత్పదనీయమస్య సర్వస్య యదయమాత్మానేన హ్యేతత్సర్వం వేద।
యథా హ వై పదేనానువిన్దేదేవం కీర్తిం శ్లోకం విన్దతే య ఏవం వేద [7]

తా:— ఈ సమస్త సృష్టి మొదట అవ్యక్తముగా నుండెను. అది నామరూపముల మూలమున వ్యక్తమాయెను. దీని నామ మిదియనియు దీని రూపమిదియనియు వ్యక్తమాయెను. అందువల్లనే ఇప్పుడు వస్తువులయొక్క నామరూపముల చేతనే దీని పేరిది; దీని రూపమిదియని వ్యక్తమగుచున్నవి. ఆ సృష్టికర్తయే ఈ సృష్టియందంతటను ప్రవేశించియున్నాడు. ఆమూలాగ్రము నఖశిఖ పర్యంతము ఈ దేహమునందు ప్రవేశించియున్నాడు; వ్యాపించియున్నాడు. కత్తి ఒరయందు గానబడ కుండినట్లు, విశ్వంభర మూర్తియగు పరమాత్మ ఒరవలెనున్న ఈ జగద్వస్తువుల యందంతటను నిండియున్నాడు. జనులతనిని గానరు. ఎందుకనగా, అతడు సృష్టియందు పూర్ణముగ కనిపించడు. అవ్యక్తమగు ఆ పరమాత్మయే దేహములయందు ప్రవేశించి, ప్రాణవాయువుయొక్క గమనాది వ్యాపారముచేయుచు ప్రాణమను పేరుగలవాడును, వాగ్వ్యాపారమును చేయుచు వాక్కను పేరుగలవాడును, ఈక్షణవ్యాపారమును చేయుచు నేత్రమను పేరుగలవాడును. శ్రవణవ్యాపారమును చేయుచు శ్రోత్రమను పేరుగలవాడును, మనోవ్యాపారమును చేయుచు మనస్సను పేరుగలవాడును అగుచున్నాడు. ఈ పేర్లు అన్నియు దేహములయందు ప్రవేశించియున్న ఈ ఆత్మకు, ఆయా కర్మలవలన పుట్టుచున్నవి.

ఈ రీతిగా వ్యక్తమైన నామరూపములుగల జీవాత్మ, ఒక్కొకదానిని వేఱుగా నుపాసించుచు, పరబ్రహ్మము తెలిసికొనలేడు. అసంపూర్ణుడగు ఈజీవుడెంతవరకు ఒక్కొకటియగు ప్రాణము నేత్రము మొదలైన విశేషములతో గూడుకొని, నేను శ్వాసనాడించుచున్నాను, చూచుచున్నాను, వినుచున్నాను, తాకుచున్నాను అనునట్టి ప్రవృత్తితో తెలిసికొనుచున్నాడో, అంతవరకు సంపూర్ణమగు ఆత్మను తెలిసికొనలేడు. ఎప్పుడా జీవాత్మ, స్వభావప్రవృత్తితో సర్వ వ్యాపారములను విడిచి, తన్ను ఆత్మస్వరూపమునుగానే చూచుచున్నాడో, అప్పుడు సంపూర్ణాత్మ యగుచున్నాడు. కనుక, సర్వము ఆత్మస్వరూపమేయని యుపాసించవలయును. ఇట్లుపాసించుటవలన నామములన్నియు పరబ్రహ్మైక్య

మును పొందుచున్నవి. అటుపంటి ఈ ఆత్మయే పొందదగినది. ఇదియే సర్వమునకు ఆత్మయైయున్నది. గనుక ఈ యాత్మచేతనే నామరూపాత్మకమైన సమస్తము తెలియుచున్నది. గవాదిపాదములతో చిహ్నితమైన మార్గప్రదేశము ద్వారా అపహరింపబడిన ఆ గవాదులను తెలిసికొనినట్లు, అసంపూర్ణమగు జీవాత్మద్వారా, పరమాత్మ పొందబడు చున్నది. ఇట్లు తెలిసికొనువాడు ఖ్యాతిని, పరమాత్మైక్యజ్ఞానమును, మోక్షమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ తదేత త్ప్రేయః పుత్రాత్ప్రేయో విత్తాత్ప్రేయోఽన్యస్మాత్సర్వ స్మాద న్తరతరం యదయమాత్మా స యోఽన్యమాత్మనః ప్రియం బ్రువాణం బ్రూయాత్ ప్రియగ్ం రోత్స్యతీతీశ్వరో హ తథైవ స్యాదా త్మానమేవ ప్రియముపాసీత స య ఆత్మానమేవ ప్రియముపాస్తే న హాస్య ప్రియం ప్రమాయుకం భవతి [8]

తా:— ఈ ఆత్మ ఎక్కుడి ప్రియమైనది. పుత్రునికంటెను, ధనముకంటెను ఆత్మయే ప్రియతమమైనది. ఇంకను ఏయే పదార్థములు శ్రేష్ఠములైనవి కలవో వానికంటెను ఆత్మ ప్రియతమమైనది. ఆత్మ మన సమీపముందే మన స్వరూపమైయే యున్నది. అనాత్మను ప్రియమని చెప్పు మనుష్యునకు, ఆత్మజ్ఞాని "అయ్యా! మీరు ప్రియమనిభావించు సమస్తమును నశించునవి కదా!" అని చెప్పును. ఈ సత్యమును తెలుపుటకు జ్ఞాని యొకడే సమర్థుడు. అనాత్మ రూపమైనదానికి అస్తిత్వములేదు. అవిద్యచే ఉన్నట్లు కనిపించును. కావున ఆత్మయను ప్రియపదార్థమునే ఉపాసించు చున్నాడు. బ్రహ్మవేత్తయొక్క ప్రేమ, ఆనందము శాశ్వతమైనది.

మం. శ్లో॥ తదాహుర్యద్బ్రహ్మవిద్యయా సర్వం భవిష్యన్తో మనుష్యా మన్యన్తే కిము తద్బ్రహ్మా వై [వే] ద్యస్మా త్తత్సర్వ మభవ దితి [9]

తా:— మనుష్యులు, బ్రహ్మవిద్యా మహిమచే మేమీ సర్వమును నయ్యెదమని పలికెదరు. బ్రహ్మమనగానేమి? దేనిచే సమస్తము నయ్యెనో అట్టి పరబ్రహ్మము నేది తెలిసికొనెనని జిజ్ఞాసువులు ప్రశ్నను వేసిరి.

మం. శ్లో॥ బ్రహ్మ వా ఇద మగ్ర ఆసీత్త దాత్మానమేవావై (వే)త్, అహం బ్రహ్మాస్మీతి, తస్మా త్తత్సర్వ మభవత్ తద్యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తదభవ త్తథా ఋషీణాం తథా మనుష్యాణాం తద్ధై తత్పశ్యన్నృషి ర్వామ దేవః ప్రతిపేదేఽహం మనుర భవగ్ం సూర్యశ్చేతి, తదిదమప్యేతర్హి య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి స ఇదగ్ం సర్వం భవతి తస్య హ న దేవాశ్చ నాభూత్యా ఈశతే ఆత్మా హ్యేషాగ్ం స భవతి అథ యోఽన్యాం దేవతాముపాస్తేఽ న్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద యథా పశురేవగ్ం స దేవానాం, యథా హ వై బహవః పశవో మనుష్యం భుఞ్జ్యు రేవ మేకైకః పురుషో దేవాన్ భునక్త్యేకస్మిన్నేవ పశావాదీయమానేఽ ప్రియం భవతి కిము బహుషు తస్మాదేషాం తన్న ప్రియం యదేతన్మనుష్యా విద్యుః [10]

తా:— ఈ సమస్త ప్రపంచము పరబ్రహ్మజ్ఞానముకంటె (సృష్టికి) పూర్వము పరబ్రహ్మముగానే ఉండెను. ఆ పరబ్రహ్మము నేను, పరబ్రహ్మమైతినని, తన్నే తాను తెలిసికొనెను. ఈరీతిగా తెలిసికొనుటవలన, ఆ పరబ్రహ్మము, సర్వస్వరూపముగా, ఆయెను; దేవతలలోపల ఎవడెవడు ఆ పరబ్రహ్మమును, తెలిసికొనెనో వాడే ఆ పరబ్రహ్మముగా ఆయెను. మహర్షులలోగూడ ఆప్రకారమే, మనుష్యులలోపలను ఆప్రకారమే. వామదేవుడను ఋషి, ఈ పరబ్రహ్మస్వరూపమునే, చూచుచు, నేను మనువునయితిని, సూర్యుడనయితిని, అని భావించి సర్వస్వరూపమును పొందెను. అటువంటి ఈ పరబ్రహ్మమును ఈ వర్తకాలమునందు, ఎవడు ఈ ప్రకారము, నేను పరబ్రహ్మమైతినని తెలిసికొనుచున్నాడో, అతడు ఈ సమస్తము నగుచున్నాడు; అట్టి పరబ్రహ్మవేత్తకు దేవతలును విరోధముచేయుటకు సమర్థులుకారు. ఆ పరబ్రహ్మవేత్త యీ దేవతలకు ఆత్మస్వరూపముగా నగుచున్నాడు గదా! బ్రహ్మవేత్తకాని పురుషుడు, ఉపాసన చేయబడెడి యీ దైవము, ఉపాసించెడి నాకంటె వేఱుగా నున్నానని భావించును. ఉపాస్య దేవతను, ఉపాసించెడి తనకంటే వేరుగా నెవడు ఉపాసించుచున్నాడో, అట్టి అజ్ఞాని, పరబ్రహ్మతత్త్వమును తెలిసి కొనలేడు.

ఈరీతిగా కర్మలో చిక్కుకున్న ఈతడు మనుష్యత్వము మొదలుకొని బ్రహ్మాస్తముపరకుత్కర్ష గలవాడును, శాస్త్రకర్మలేనివాడై, మనుష్యత్వము మొదలుకొని స్థావరాంతముపర కపకర్షగలవాడుగా నగుచున్నాడు. జ్ఞానియైన పురుషుడు, లోకములో గవాశ్వాది పశువులు తమ పరిపాలకుడగు మనుజుని క్షీరప్రదానవాహనాదులతో సేవించునట్లు, ఇంద్రాదిదేవతలు నాకు ప్రభువులు వీరికి నేను భృత్యునివలెనే పూజాదులచేత ఆరాధనచేసి అభ్యుదయ నిశ్రేయస రూపములైన ఫలములను పొందగలనని అపేక్షగలవాడై ఆ దేవతలను పోషించుచున్నాడు. ఇట్టి పురుషుడు విజ్ఞాన సంపదగలవాడై కర్మను విడిచినచో నట్టి కార్యము, పశువులుగలవానికి ఒక పశువు క్రూరజంతువులచేత అపహరింప బడుచుండగా ప్రియము కానియట్లు, దేవతల కప్రియమగుచున్నది. కనుకనే మనుష్యులు పరబ్రహ్మతత్త్వమును తెలిసి కొనుటకు, దేవతలు అభిలాష చూపించుటలేదు.

మం. శ్లో॥ బ్రహ్మవా ఇదమగ్ర ఆసీదేక మేవ తదేకగ్ంం సన్న వ్యభవత్। తచ్ఛ్రేయోరూపమత్య
సృజత క్షత్రం యాన్యేతాని దేవత్రా క్షత్రాణీన్ద్రో వరుణః సోమో రుద్రః పర్జన్యో
యమో మృత్యురీశాన ఇతి। తస్మాత్క్షత్రాత్పరం నాస్తి తస్మాద్బ్రాహ్మణః క్షత్రియ
మధ స్తాదుపాస్తే రాజసూయే క్షత్ర ఏవ తద్యశో దధాతి సైషా క్షత్రస్య యోనిర్య
ద్బ్రహ్మ। తస్మాద్యద్యపి రాజా పరమతాం గచ్ఛతి బ్రహ్మైవాన్తత ఉపనిశ్రయతి
స్వాం యోనిం య ఉ ఏనగ్ంం హినస్తిస్వాగ్ంం స యోనిమృచ్ఛతి స పాపీయాన్
భవతి యథా శ్రేయాగ్ంం సగ్ంం హిగ్ంసిత్వా [11]

తా:— ఈ క్షత్రాదిజాతను, పూర్వము అభిన్నముగా అగ్నిస్వరూపమును పొందియున్న బ్రహ్మముగానే ఉండెను. ఆ బ్రహ్మను ఒక్కడిగా నున్నందున కర్మలు చేయుటకొరకు సమర్థము కాకపోయెను. అప్పుడు బ్రహ్మ క్షత్రమను ప్రశస్త రూపమును ఉత్పన్నము జేసెను. దేవతలయందు ఇంద్ర, వరుణ, సోమ, రుద్ర, పర్జన్య, ఋతు, మృత్యు; ఈశాన ఇత్యాది క్షత్రియులను ఉత్పన్నము జేసెను. అందువల్లనే క్షత్రియునికంటెను ఎక్కువయిన దేమి యునులేదు. కాబట్టి రాజసూయమునందు బ్రాహ్మణులు క్రింద నిలిచి క్షత్రియుని ఉపాసన జేతురు. అతడు అనగా

బ్రహ్మము తన యశస్సును క్షత్రియునియందు స్థాపించును. బ్రహ్మమే క్షత్రియునకుయోని కాబట్టి రాజు శ్రేష్ఠత్వమును పొందినను చివరకు బ్రహ్మము నాశ్రయించును. అది అతని ఉత్పత్తిస్థానము. కర్మ సమాప్తియందు తనదియగు నుత్పత్తిస్థానమైన, బ్రాహ్మణునే ఆశ్రయించుచున్నాడు. ఎవడైతే, ఈ బ్రాహ్మణుని తిరస్కారభావముతో జూచుచున్నాడో, అతడు తన సంబంధమగు ఉత్పత్తి స్థానమును నశింపజేయుచున్నాడు. వాడు ఈ లోకమునందు మిక్కిలి ప్రశస్తమైనవానిని హింసించి పాపాత్ముడు అగుచున్నాడు.

మం. శ్లో॥ స నైవ వ్యభవత్ స విశమసృజత యాన్యేతాని దేవజాతాని గణశ ఆఖ్యాయన్తే వసవో రుద్రా ఆదిత్యా విశ్వే దేవా మరుత ఇతి [12]

తా:- ఆ పురుషుడు క్షత్రియులను కలుగజేసినను, వివిధ కర్మలు చేయ బ్రహ్మము శక్తివంతము కాలేదు. అందువలన నతడు వైశ్యుని సృష్టించెను. గణశః లేక గణములని చెప్పబడు దేవతలందు వసు, రుద్ర, ఆదిత్య విశ్వ దేవాది దేవతలను అనగా వైశ్య దేవతలను సృష్టిచేసెను.

మం. శ్లో॥ స నైవ వ్యభవత్ స శౌద్రం వర్ణ మసృజత పూషణమియం వై పూషేయగ్ం హీదగ్ం సర్వం పుష్యతి యదిదం కించ [13]

తా:- ఆ పురుషుడు అన్ని పనులుచేయుటకు శక్తుడు గాలేదు. అందువలన నప్పుడు శూద్ర వర్ణమును సృష్టించెను. పురుషుడేశూద్రుడు, అనగా ఈ పృథివి అంతయు పూషయని చెప్పబడును. ఎందుకనగా, భూమియే సర్వమును పోషించునదైయున్నది.

మం. శ్లో॥ స నైవ వ్యభవత్తచ్ఛ్రేయో రూపమత్యసృజత ధర్మం త దేతత్క్షత్రస్య క్షత్రం యద్ధర్మ స్తస్మాద్ధర్మాత్పరం నాస్త్యథో అబలీయాన్ బలీయాగ్ం స మాశగ్ం సతే ధర్మేణ యథా రాజ్ఞైవం యో వై స ధర్మః సత్యం వై త త్తస్మాత్సత్యం వద న్తమాహుర్ధర్మం వదతీతి ధర్మం వా వద న్తగ్ం సత్యం వదతీ త్యేతద్ధ్యే వై త దుభయం భవతి [14]

తా:— అతడు ఈరీతిగా బ్రాహ్మణాది నాలుగు వర్ణములను సృజించియును, ఉగ్రమైన క్షత్రియజాతి నియామకమగు విధులులేకపోవుటచేత, కర్మచేయుట కసమర్థుడై, ప్రశస్తమగు ధర్మమును సృజించెను. ఇట్టి ధర్మము కంటె శ్రేష్ఠమైనదిలేదు. గృహస్థుడగు జనుడు బలవంతునిచే భార్యాదుల నపహరింపబడినపుడు, ప్రభుత్వబలముచే నెట్లు జయించునో, ఆ ప్రకారము బలహీనుడును బలవంతుని ధర్మబలముచే జయించగలుగుచున్నాడు. ఇట్టి ధర్మమే శాస్త్రీయమైన సత్యము. అందుచేతనే లోకములో సత్యధర్మములను రెంటిని తెలిసికొని ప్రవర్తించువారు, సత్యమును చెప్పెడి వానిని ధర్మము చెప్పువాడనియును, ధర్మమును చెప్పెడివానిని సత్యము చెప్పువాడనియు చెప్పుచున్నారు. సత్య ధర్మములను రెంటినీ కలిపి పరమాత్మ సృజించెను. క్షత్రియజాతిని నియమించునట్టి ధర్మము ఇదియే.

మం. శ్లో॥ తదేతద్బ్రహ్మ క్షత్రం విట్ఛూద్ర స్తదగ్నినైవ దేవేషు బ్రహ్మాఽభవద్బ్రాహ్మణో మనుష్యేషు క్షత్రియేణ క్షత్రియో వైశ్యేన వైశ్యః శూద్రేణ శూద్రస్తస్మాదగ్నా వేవ దేవేషు లోకమిచ్ఛన్తే బ్రాహ్మణే మనుష్యే ష్వేతాభ్యాగ్ం హి రూపాభ్యాం బ్రహ్మాఽభవత్। అథ యోహ వా అస్మాల్లోకాత్స్వం లోకమదృష్ట్వా ప్రైతి స ఏనమవిదితో న భునక్తి యథా వేదో వాఽనను క్తోన్యద్వా కర్మాఽకృతం యదిహ వా అప్యనేవం విన్మహత్పుణ్యం కర్మ కరోతి తద్ధాస్యాన్తతః క్షీయత ఏవాత్మానమేవ లోకముపాసీత స య ఆత్మానమేవ లోకముపాస్తే న హాఽస్య కర్మక్షీయతే। అస్మాద్ధ్యేవాత్మనో యద్యత్కామయతే తత్తత్సృజతే [15]

తా:— ఈ బ్రాహ్మణజాతియును, క్షత్రియజాతియును, వైశ్యజాతియును, శూద్రజాతియును, (నాలుగు జాతులును)ఆ పరబ్రహ్మమే. ఆ పరబ్రహ్మము, దేవతలమధ్యమునందు, అగ్ని స్వరూపముతోనే బ్రాహ్మణజాతి ఆయెను. మనుష్యులయందు, బ్రాహ్మణస్వరూపముతో బ్రాహ్మణజాతిగాను, క్షత్రియ స్వరూపముతో క్షత్రియజాతిగాను, వైశ్య స్వరూపముతో వైశ్యజాతిగాను, శూద్రస్వరూపముతో శూద్రజాతిగానూ, తానే ఆయెను. అందువలన, దేవతలనిమిత్తమై అగ్నియందు కర్మచేసి కర్మఫలమును కోరుచున్నారు. ఈ బ్రాహ్మణాగ్ని రూపములతోనే పరబ్రహ్మము దర్శన మిచ్చును. మఱియును ఎవడు ఈ లోకమునుండి, బ్రహ్మమును చూడకయే, మరణమును పొందునో, వానిని ఆత్మ రక్షించదు. ఆ ఆత్మ అధ్యయనము చేయబడని వేదము మనుజుని రక్షింపనట్లు, అతనిని రక్షింపదు. కాబట్టి ఆత్మ నెఱుగని వాడెట్టి మహత్తర పుణ్య మాచరించినప్పటికిని అది ఫలానుభోగాంతమున నశించిపోవును. కావున ఆత్మను తన ప్రపంచమని ఉపాసించవలయును. అట్టి వానికి కర్మము అంటదు. అట్టి ఆత్మజ్ఞాని ఏదేది ఇచ్ఛగించునో, అదంతయు ఆత్మచే ప్రాప్తమగును. అనగా ఆత్మజ్ఞానమువలన అన్ని ప్రయోజనములు ప్రాప్తించును.

మం. శ్లో॥ అథో అయం వా ఆత్మా సర్వేషాం భూతానాం లోకః స యజ్జుహోతి యద్యజతే తేన దేవానాం లోకోఽథ యదనుబ్రూతే తేన ఋషీణామథ యత్పితృభ్యో నిపృణాతి యత్ప్రజామిచ్ఛతే తేన పితౄణామథ యన్మనుష్యా న్వాసయతే యదేభ్యోఽశనం దదాతి తేన మనుష్యాణాం అథయత్పశుభ్య స్తృణోదకం విన్దతి తేన పశూనాం యదస్య గృహేషు శ్వాపదా వయాగ్ం స్యా పిపీలికాభ్య ఉపజీవన్తి తేన తేషాం లోకో యథా హవై స్వాయ లోకాయారిష్టిమిచ్ఛే దేవగ్ం హైవంవిదే సర్వాణి భూతాన్యరిష్టిమిచ్ఛన్తి తద్వా ఏతద్విదితం మీమాంసితమ్ [16]

తా:— ఈ జీవాత్మయే సమస్త భూతములకు అనుభవించదగిన ఆత్మగా నున్నడు. గృహస్థగు ఆ జీవుడు కర్మ విశేషములచేత సర్వ భూతవిశేషములకుపకారమును చేయుచున్నాడు. ఎట్లనగా యజ్ఞకర్మచేత దేవతలకును,

స్వాధ్యాయాధ్యయన కర్మలతో ఋషులకును, పిండోదకాదులను ఇచ్చుటచేత పితృ దేవతలకును గృహమునందతిథులగు వారలకు వసతిని అన్నమును ఇచ్చుటచేత మనుష్యులకును, గడ్డిని ఉదకమును ఇచ్చుటచేత పశువులకును, బలియు భాండక్షాళనము మొదలైన కర్మలచేత పిపీలికములతోగూడ శ్వానములు మొదలైన జీవులకు, కాకాది పక్షులు మొదలైన వానికిని, అజ్ఞానియై కర్మయం దధికృతుడైన జీవుడుపకారమును చేయుచున్నాడు. ఈ ప్రకారము ఋణముగలవాడు వలెనే ప్రత్యుపకారము చేయవలయునని, గృహస్థుగు ఈ జీవుని, సమస్తభూతములును, రక్షించుచున్నవి. మనుష్యులు జ్ఞానులై కర్మత్యాగమును చేయుట దేవతల కిష్టములేదని చెప్పబడినది. దీనినే దేవ ఋషి పితృమనుష్యభూతములను పంచయజ్ఞముల ప్రకరణమునందు తెలియజేయబడుచున్నది. ఇదియే అగ్నియందు హోమము చేయుచున్నాడు, అనునది విచారింపబడినది. (ఒక్కొక్కప్పుడు ఆత్మజ్ఞానాభ్యాసమునకు దేవతలు విఘ్నము చేయుచుందురు.)

మం. శ్లో॥ ఆత్మై వేదమగ్ర ఆసీదేక ఏవ సోఽకామయత జాయామే స్యాదథ ప్రజాయేయాథ విత్తం మే స్యాదథ కర్మకుర్వీయే త్యేతావాన్ వై కామో నేచ్ఛగ్ంశ్చనాతో భూయో విన్దేత్తస్మాద ప్యేతర్హ్యేకాకీ కామయతే జాయా మే స్యాదథ ప్రజాయేయాథ విత్తం మే స్యాదథ కర్మ కుర్వీయేతి స యావద ప్యేతేషా మేకైకం న ప్రాప్నోత్యకృత్స్న ఏవ తావన్మన్యతే తస్యో కృత్స్నతా మన ఏవాస్యాత్మా వాగ్జాయా । ప్రాణః ప్రజా చక్షుర్మానుషం విత్తం చక్షుషా హి తద్విన్దతే శ్రోత్రం దైవగ్ం శ్రోత్రేణ హి తచ్ఛృణోత్యాత్మైవాస్య కర్మాత్మనా హి కర్మ కరోతి స ఏష పాఙ్క్తో యజ్ఞః పాఙ్క్తః పశుః పాఙ్క్తః పురుషః పాఙ్క్త మిదగ్ం సర్వం యదిదం కించ తదిదగ్ం సర్వమాప్నోతి య ఏవం వేద [17]

తా:— ఈ సృష్టికి పూర్వము పరమాత్మ ఒక్కటిగా నుండెను. ఆయాత్మ నాకు భార్య కావలెనని ఇచ్ఛగించెను. ప్రజలు, సంతానోత్పత్తియు, ధనమును అవసరమున్నది, నేను కర్మ చేయవలయునను భావము ఆయాత్మకు కలిగెను. ఇవి వానియొక్క కోరికలు. ఇంతకంటెను అధికముగ వాంఛించువాడు అధికమును పొందజాలడు. అందువలన ఒక్కడుగ నుండువాడు, ధనము, స్త్రీలు పుత్రాదులు గావలయునని, నేను కర్మ చేయవలయునని వాంఛించును. వీని యందొక్కటి ప్రాప్తమగునంత వఱకు వాని మనస్సే వానికి ఆత్మగా నుండును. వాక్కే భార్య; ప్రాణమే పుత్రుడు; నేత్రములే మానుషమగు ధనము. ఎందుకనగా, కంటిచేతనే ధనమును దెలిసికొనును. శ్రోత్రేంద్రియమే దైవము. ఆత్మయే కర్మ. ఆత్మనుండియే దేహేంద్రియములచే కర్మయగునని అర్థము. ఇదియే పాంక్తయజ్ఞము ఐదుగురిచేనయిన దని అర్థము. యజ్ఞము, పశువు పాంక్తము. పురుషుడు పాంక్తమే. సర్వమును పాంక్తమే. ఇట్లు సర్వమును పాఙ్క్త స్వరూపమయిన యజ్ఞముగా తెలిసికొని యుపాసించెడివాడు జగత్తుయొక్క స్వరూపముతో ఈ సమస్తమును పొందుచున్నాడు.

తృతీయాధ్యాయః — పంచమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ యత్సప్తాన్నాని మేధయా తపసాజనయత్పితా । ఏకమస్య సాధారణం ద్వే దేవానభాజయత్త్రీణ్యాత్మనేఽకురుత పశుభ్య ఏకం ప్రాయచ్ఛత్తస్మిన్సర్వం ప్రతిష్ఠితం

యచ్చ ప్రాణితి యచ్చ న। కస్మాత్తాని న క్షీయన్తేఽద్యమానాని సర్వదా। యో వై తామక్షితిం వేద సోఽన్నమత్తి ప్రతీకేన। స దేవానపి గచ్ఛతి స ఊర్జ ముపజీవతీతి శ్లోకాః [1]

తా:— హిరణ్యగర్భుడు (ప్రజాపతి) మేధ మఱియు తపస్సు వీని సహాయముచే ఏ సప్తాన్నములను ఉత్పన్నము జేసెనో అవేవి? యనిన; ఒకటి అందఱికి సామాన్యమైయుండి భుజింపబడు అన్నము, దేవతలనుగూర్చి రెండైన హుతప్రహుతులనెడియన్నములను సృజించెను. మూడైన మనోవాక్ప్రాణములను అన్నములను, తన కొఱకును చేసెను. పశువులకొఱకు, క్షీరమును సృజించెను. ఏది ప్రాణము గలదియో, ఏది ప్రాణము లేనిదియో, ఆ సమస్త జగత్తును(పశువులయొక్క అన్నమగు)పయస్సునందు ఉంచబడినది, ఆ యన్నములు ఎల్లప్పుడు భక్షింపబడినవయ్యును, క్షీణింపవు. ఎవడైతే, ఈ అక్షయమును తెలిసికొనుచున్నాడో, వాడు, ముఖముచేత అన్నమును భక్షించుచున్నాడు. వాడు, దేవతలను సయిుతము పొందుచున్నాడు. అమృతమును (మోక్షమును) అనుభవించుచున్నాడు. ఈ ప్రకారముగా మంత్రములు కలవు.

మం. శ్లో॥ యత్సప్తాన్నాని మేధయా తపసాఽజనయత్పితేతి మేధయా హి తపసాఽజనయత్పితైక మస్యసాధారణమితీదమేవాస్య తత్సాధారణ మన్నం యదిదమద్యతే। స య ఏతదుపాస్తే న స పాప్మనో వ్యావర్తతే మిశ్రగ్ం హ్యేతత్। ద్వే దేవానభాజయదితి హుతం చ ప్రహుతం చ తస్మాద్దేవేభ్యో జుహ్వతి ప్ర చ జుహ్వత్యథో ఆహుర్దర్శపౌర్ణమాసావితి తస్మాన్నేష్టియాజుకః స్యాత్పశుభ్య ఏకం ప్రాయచ్ఛదితి తత్పయః, పయో హ్యేవాగ్రే మనుష్యాశ్చ పశవ శ్చోపజీవన్తి తస్మాత్కుమారం జాతం ఘృతం వై వాగ్రే ప్రతి లేహయన్తి స్తనం వానుధాపయన్త్యథవత్సంజాత మాహురతృణాద ఇతి తస్మిన్సర్వం ప్రతిష్ఠితం. యచ్చ ప్రాణితి యచ్చ నేతి పయసి హీదగ్ం సర్వం ప్రతిష్ఠితం యచ్చ ప్రాణితి యచ్చ న। తద్యదిదమాహుః సంవత్సరం పయసా జుహ్వదప పునర్మృత్యుం జయతీతి న తథా విద్యాద్యదహరేవ జుహోతి తదహః పునర్మృత్యుమపజయ త్యేవం విద్వాన్సర్వగ్ం హి దేవేభ్యో ఽన్నాద్యం ప్రయచ్ఛతి కస్మాత్తాని న క్షీయన్తేఽద్యమానాని సర్వదేతి పురుషో వా అక్షితిః స హీద మన్నం పునః పునర్జనయతే। యో వై తామక్షితిం వేదేతి పురుషో వా అక్షితిః స హీదమన్నం ధియా ధియా జనయతే కర్మభిర్యద్ధైతన్న కుర్యాత్క్షీయేత హ సోఽన్నమత్తి ప్రతీకేనేతి ముఖం ప్రతీకం ముఖేనేత్యేతత్స దేవానపిగచ్ఛతి స ఊర్జముపజీవతీతి ప్రశగ్ంసా [2]

తా:- అన్నములే ఈ బ్రాహ్మణ వాక్యమునందు చెప్పబడుచున్నవి. సాధారణముగా జీవులచేత భక్షింపబడెడి ఒక్కటిగానున్న అన్నమును, జీవులయొక్క సమూదాయమునకు పరమాత్మ సృజించెను. అట్టి అన్నము ధర్మా ధర్మములతో మిశ్రమమైనది గనుక అన్నమును భగవదారాధనకుపయోగింపక కేవలము తన దేహధారణ కొఱకుపయోగించెడి జనుడు పాపములను పొందును. ఆ పరమాత్మ దేవతలకు హుత ప్రహుతములను హోమ బలి హరణరూపములైన అన్నములను రెండిని సృష్టించెను. అందువలననే దేవతలను గూర్చి హోమములను, బలిహరణములను చేయుచున్నారు. ఇంక కొందఱు ఈ హుత ప్రహుతములనే, దర్శపూర్ణ మాసములనుగా చెప్పుచున్నారు. కనుకనే కొందరు నిష్కామముగా దర్శపూర్ణమాసములయందే దేవతలనుగూర్చి హుత ప్రహుతములను చేయుచున్నారు. ఆ పరమాత్మ పశువులకు పయస్స్వరూపమైన అన్నమును సృజించెను. క్షీరము సర్వమునకు నాధారము గనుక దీనిని ముందుగా మనుజులు ఉపయోగించెదరు. పశువులును క్షీరమును ఉపయోగించును. ఇందువలననే మనుజులు జాతకర్మ సమయములో బాలునికి ఈ పయోరూపమగునేతిని ముందుగా త్రాగించెదరు. చను బాలనైనను కుడిపెదరు. ఇట్లు మనుజులు పశ్వన్నమగు క్షీరము నుపయోగించుటవలననే లోకులు ఒక శిశువునుగూర్చి వాని పరిమితిని ప్రశ్నచేయునపుడు బాల్యమును తెలియజేయుటకు బదులుగా అతృణాదుడు అని చెప్పెదరు. క్షీరము లోనే జంగమస్థావరాత్మకమైన సమస్త ప్రపంచము కలదు. అట్టి సర్వాధారకమైన పాలను దేవతల నిమిత్తము ఒక సంవత్సరము హోమముచేసి మరణముపొందిన పిమ్మట దేవతలయందు పుట్టగలడు.

అగ్ని రూపప్రజాపతిని పొంది పునర్మరణమును పొందగలడు, అని బోధించు బ్రాహ్మణవాదుల వాక్యము ఆ విధముగానే తెలిసికొనగూడదు. ఆ పాలను ఒక దినము హోమము చేయుటచేతనే సర్వము ఆ పయోరూపమైన ఆహుతియొక్క విపరిణామాత్మకమగుటవలన జగదాత్మత్వమును పొందుచున్నాడు. ఈ రీతిగా తెలిసికొనిన పండితుడు క్షీరమును సాయంప్రాతఃకాలములయందు ఆహుతప్రక్షేపణముతో హోమముచేసి సర్వదేవతా స్వరూపుడగుచున్నాడు. ఈ సృజింపబడిన సప్తాన్నములను వేరు వేరు భోక్తలు సర్వదా భక్షించినను నశించుటలేదు. ఈ అన్నములను సృష్టించిన పరమాత్మ అన్నములకు సృష్టికర్తయై, తండ్రిగాను పాఙ్క్త స్వరూపకర్మచేత భోక్తగానుండి అనుభవించుచున్నాడు. ఆ అక్షయకారణుడగు పరమాత్మ, సప్తవిధములయిన అన్నములను ఆయా కాలములయందలి ప్రజ్ఞతో సంకల్పించుచు. వాఙ్మనఃకాయములతో మరల మరల సృష్టించుచున్నాడు. ఆ రీతిగా సృజింపడేని సర్వమును వశించును. పరమాత్మ సర్వదా జ్ఞానకర్మల నిధి ప్రకారము సృజించుటవలన సప్తాన్నములు క్షీణింపనివైయున్నవి. ఇట్లు తెలిసికొనెడి ఆ పురుషుడే, ముఖముతో అన్నమును భక్షించుచున్నాడు. ఆ పురుషుడే దేవాత్మ భావమునుపొంది సర్వ దేవతా స్వరూపుడగుచున్నాడు. మోక్షమును పొందుచున్నాడు. ఇట్లు చెప్పుట స్తుతికొఱకు చెప్పబడినదియేగాని పూర్వములేనిది, యిప్పుడేదియును లేనేలేదు. ఆ పురుషుడు సర్వదాముక్తుడై పరమాత్మగానే ప్రకాశించుచున్నాడు. (ఇంతవరకు 4 విధములైన అన్నములను గురించి చెప్పిరి.)

మం. శ్లో॥ త్రీణ్యాత్మనేఽకురుతేతి మనో వాచం ప్రాణం తాన్యాత్మనే ఽ కురుతాన్యత్రమనా అభూవం నాదర్శమన్యత్రమనా అభూవం నాశ్రౌషమితి మనసా హ్యేవ పశ్యతి మనసా శృణోతి । కామస్సంకల్పో విచికిత్సాశ్రద్ధాఽ శ్రద్ధా ధృతిరధృతిర్హ్రీర్ధీర్భీ రిత్యే తత్సర్వం

మన ఏవ తస్మాదపి పృష్ఠత ఉపస్పృష్టో మనసా విజానాతి యః కశ్చ శబ్దోవాగేవ సా ఏషాహ్యన్తమాయత్తైషా హి న ప్రాణోఽపానో వ్యాన ఉదానస్సమానోఽన ఇత్యేత త్సర్వం ప్రాణ ఏవైతన్మయో వా అయమాత్మా వాఙ్మయో మనోమయః ప్రాణమయః॥ [3]

తా:— ఆపరమపితయైన ప్రజాపతి మూడు రకములైన అన్నములను తనకొఱకు చేసెను. అవియే మనస్సును వాక్కును ప్రాణమును అనెడు అన్నములు. ఆ అన్నములను తన కొఱకు చేసెను. నేను వేఱొకచోట మనస్సు గలవాడను అయితిని. మనస్సు చేతనే చూచుచున్నాడు. మనస్సుచేత వినుచున్నాడు. వాంఛించుట సంకల్పము. సంశయ జ్ఞానము, ఆస్తిక్యబుద్ధి, అశ్రద్ధ, ధారణము, అధృతి, లజ్జ, ప్రజ్ఞయు, భయము, ఈ సమస్తమును మనస్సే అందువలన వీపునందు తాకినను, మనస్సుచేత తెలిసికొనుచున్నాడు. సర్వశబ్దములు ఆ వాక్కే, ఈ వాక్కు వస్తు నిర్ణయమును అనుసరించి పొందుచున్నది. ఈ వాక్కు స్వయముగా పేరుగలవస్తువలెనే ప్రకాశింపదగినదికాదు. (వస్తువును ప్రకాశింపజేయునవి యగుచున్నది.) ప్రాణమును, అపానమును, వ్యానమును, ఉదానమును, సమానమును అనమను దేహచేష్టాసంబధమగు వృత్తియు ఈ సమస్తమును, ప్రాణమేయగును. ఈ మనోవాక్ప్రాణములను పేరుగల అన్నములయొక్క వికారమగు ఈ దేహమే, వాగ్వికారమైనదియును మనోవికారమైనదియును, ప్రాణవికారమైనదియును, అగుచున్నది.

మం. శ్లో॥ త్రయోలోకా ఏత ఏవ వాగేవాయం లోకో
మనోఽన్తరిక్షలోకః ప్రాణోఽసౌ లోకః [4]

తా:— భూలోక భువర్లోక సువర్లోకములు మూడును వాఙ్మనః ప్రాణములే. ఈ భూలోకమే వాక్కు, భువర్లోకమే మనస్సు, సువర్లోకమే ప్రాణము.

మం. శ్లో॥ త్రయో వేదా ఏత ఏవ వాగేవర్గ్వేదో మనో
యజుర్వేదః ప్రాణ స్సామవేదః [5]

తా:— ఋగ్యజుస్సామములను మూడువేదములను ఈ వాఙ్మనః ప్రాణములే అయియున్నవి. ఈ వాక్కే ఋగ్వేదము: మనస్సు యజుర్వేదము; ప్రాణము సామవేదను.

మం. శ్లో॥ దేవాః పితరో మనుష్యా ఏత ఏవ వాగేవ దేవా
మనః పితరః ప్రాణో మనుష్యాః [6]

తా:- దేవతలును, పితృదేవతలును, మనుష్యులును, వాఙ్మనః ప్రాణములే. (వానిలో) వాక్కే దేవతలు మనస్సే పితృదేవతలు, ప్రాణమే మనుష్యులు.

మం. శ్లో॥ పితా మాతా ప్రజైత ఏవ మన ఏవ పితా వాఙ్మాతా ప్రాణః ప్రజా [7]

తా:— మాతాపితరులును సంతానమును, ఈ మనోవాక్ప్రాణములే. అందులో మనస్సే తండ్రియును వాక్కే తల్లియును, ప్రాణమే సంతతి యగుచున్నది.

౧౦. శ్లో॥ విజ్ఞాతం విజిజ్ఞాస్యమవిజ్ఞాత మేత ఏవ యత్కించ విజ్ఞాతం వాచస్త ద్రూపం వాగ్ఘి విజ్ఞాతా వాగేనం తద్భూత్వాఽవతి [8] యత్కించ విజిజ్ఞాస్యం మనస స్త ద్రూపం మనో హి విజిజ్ఞాస్యం మన ఏనం తద్భూత్వాఽవతి [9] యత్కించావిజ్ఞాతం ప్రాణస్య తద్రూపం ప్రాణో హ్యవిజ్ఞాతః ప్రాణ ఏనం తద్భూత్వాఽవతి [10]

తా:— స్పష్టముగా తెలిసికొను జ్ఞానమును, తెలిసికొనుటకు ఇష్టపడు ప్రేమయును, ఇంద్రియగోచరములును, ఈ వాఙ్మనఃప్రాణములే. అందు విజ్ఞానస్వరూపమే వాక్స్వరూపము. వాక్కే విజ్ఞానస్వరూపము. వాక్కు విజ్ఞాన స్వరూపమై ఈవాగ్విభూతి తెలిసినవానిని రక్షించుచున్నది. తెలిసికొనుటకు ఇష్టపడునట్టి ప్రేమయే మనఃస్వరూపము. మనస్సే తెలిసికొనుట కిష్టపడు ప్రేమ, ఆ మనస్సు ప్రేమరూపమై ఈమనోవిభూతిని తెలిసినవానిని రక్షించుచున్నది. ఇంద్రియాగోచర స్వరూపమైన అజ్ఞానమే ప్రాణస్వరూపమనుగానున్నది. ప్రాణమిట్లు ఇంద్రియా గోచరస్వరూపమై ఈ ప్రాణమాహత్మ్యము తెలిసిన వానిని కాపాడుచున్నది.

౧౧. శ్లో॥ తస్యైవాచః పృథివీ శరీరం జ్యోతీ రూపమయమగ్ని స్త ద్యావ త్యేవ వాక్తావతీ పృథివీ తావానయమగ్నిః [11]

తా:— ఆ వాక్కునకు పృథివి దేహము; జ్యోతీరూపమే యింద్రియము; పృథివి అగ్ని ఈ రెంటియొక్క స్వరూపమునందు వాక్కు ఎంత పరిమాణము గలదగుచున్నదో; భూమిగూడ అంతపరిమాణముగలది అగుచున్నది. ఈ అగ్నిగూడ అంత పరిమాణము గలది అగుచున్నది.

౧౨. శ్లో॥ అథైతస్య మనసో ద్యౌశ్శరీరం జ్యోతీ రూపమసా వాదిత్య స్త ద్యావదేవ మనస్తావతీ ద్యౌస్తావానసావాదిత్యస్తౌమిథునగ్ం సమైతాం తతః ప్రాణోఽజాయత స ఇన్ద్రః స ఏషోఽసపత్నో ఽద్వితీయో వై సపత్నో నాస్య సపత్నో భవతి య ఏవం వేద [12]

తా:- మనోవిభూతి చెప్పబడుచున్నది. అన్నముగా జెప్పబడిన మనస్సునకు శరీరము ద్యులోకము. ఆధేయమగు కరణము సూర్యుడు. ద్యులోకాదిత్య స్వరూపమునందు, అధ్యాత్మముగాను, అధిభూతముగానుండెడి మనస్సు ఎంతపరిమాణము గలదియో, మనస్సునకు ఆధారముగా నుండెడి ద్యులోకముగూడ అంతే పరిమాణముగలది యగుచున్నది. సూర్యుడుగూడ అంతే పరిమాణముగలవాడగుచున్నాడు. ఇట్లు వాఙ్మనస్సులైన ఆధిదైవికములగు తల్లిదండ్రు లిద్దరిలో తండ్రియగు సూర్యుడును తల్లియగు అగ్నియును రెండును సంగమమునుపొందెను. ఈప్రకారము తల్లిదండ్రు లగు అగ్న్యాదిత్యుల సంగమమువలన చలనాత్మకమైన కర్మ కొఱకు వాయువు పుట్టెను. ఇట్లు పుట్టిన వాయువే పరమేశ్వరుడు, ఆ పరమేశ్వరుడు తనకు సమానుడు లేకపోవుటవలన శత్రువులేని వాడాయెను. లోకమునందు శత్రు

వనగా నెవడనిన తనకు ప్రతిపక్షముగా పొందిన రెండవవాడే శత్రువు. ఇట్టి శత్రువులేని వాయువును తెలిసికొనువానికి శత్రువులుండరు. (ఉపాసన నిమిత్తము ఈ రీతిగా చెప్పిరి.)

మం. శ్లో॥ అథైతస్య ప్రాణస్యాపశ్శరీరం జ్యోతిరూపమసౌ చన్ద్రస్తద్యావా నేవ ప్రాణస్తావత్య
ఆపస్తావానసౌ చన్ద్రస్త ఏతే సర్వఏవసమాస్సర్వేఽనన్తాః స యో హైతాన న్తవత
ఉపాస్తేఽన్తవ న్తగ్ం స లోకం జయత్యథ యోహైతా ననన్తానుపాస్తేఽనన్తగ్ం
సలోకం జయతి [13]

తా:- ఈ ప్రాణమునకు ఉదకములు దేహము; ప్రకాశరూపమైన కరణము చంద్రుడు: జలచంద్రస్వరూపమైన దానియందు ప్రాణము ఎంత పరిమితి గలదో, ఉదకములుగూడ అంత పరిమితిగలవి; చంద్రుడుగూడ అంతే పరిమాణముగలవాడు: ఈ వాఙ్మనః ప్రాణములు అన్నియును సమానములైనవిగానున్నవి. అవి అన్నియును అంతములేనివిగా నున్నవి. వీనిని ఎవడైతే పరిమితిగలవానినిగా ఉపాసన చేయుచున్నాడో, వాడు అంతముగల లోకమును పొందుచున్నాడు (భిన్నుడయ్యే పుట్టుచున్నాడు). మరల ఎవడైతే వీనిని పరిమితిలేని వానినిగా ఉపాసనచేయుచున్నాడో, వాడు పరిమితిలేని లోకమును జయించుచున్నాడు. (ఆత్మ స్వరూపుడే యగుచున్నాడు.)

మం. శ్లో॥ స ఏష సంవత్సరః ప్రజాపతిః షోడశకల స్తస్యరాత్రయఏవపఞ్చదశ కలాధ్రువైవాస్య షోడశీ కలా స రాత్రిభిరేవాఽ వ పూర్యతేఽప చ క్షీయతే సోఽమా వాస్యాగ్ం
రాత్రిమేతయా షోడశ్యా కలయా సర్వమిదం ప్రాణభృదను ప్రవిశ్య తతః ప్రాత
ర్జాయతే తస్మాదేతాగ్ం రాత్రిం ప్రాణభృతః ప్రాణంన విచ్ఛింద్యా దపి కృకలా
సస్యైతస్యా ఏవ దేవతాయా అపచిత్యై॥ [14]

తా:- షోడశకళలే అవయవములుగా కలిగి, త్రివిధరూపములైన వాఙ్మనః ప్రాణములను అన్నములే స్వరూపముగాగల ఆ ప్రజాపతి, సంవత్సర స్వరూపుడు(కాలస్వరూపుడు)గా నున్నాడు. ఆ ప్రజాపతికి 15తిథులను పదునైదు కళలు. అమావాస్యయందు శేషించియుండెడి యొక కళయే శాశ్వతమైనది. శాశ్వతమై శేషించియుండెడి పదియారవ కళచేత ఆ ప్రజాపతి జలమును పానముజేయుచు, ఓషధులను రక్షించుచు, సమస్తమును వ్యాపించి, యమావాస్య తిథియందుండి, ఆ మరునాడు ప్రాతఃకాలమున, రెండవ కళతో గూడుకొని జన్మించుచున్నాడు. ఈరీతిగా ప్రజాపతి శుక్లపక్షమునందు ప్రతినిత్యమును ఒక్కొక్క కళతో వృద్ధిపొందినవాడై, పౌర్ణమాసియందు షోడశకలా పరిపూర్ణుడగుచున్నాడు. తిరిగి కృష్ణపక్షమునందు ప్రతి దినమునను ఒక్కొక కళతో క్షీణించినవాడై యమావాస్యతిథియందు శాశ్వతమైన ఏకకళతో శేషించినవాడగుచున్నాడు. చంద్రమస్సంబంధములైన తిథులనెడి కళలే విత్తముగాను, కాలావయవములగు ఆ కళలయొక్క జగత్పరిణామహేతుత్వమే కర్మముగాను వర్ణింపబడుచున్నది. ఈ విధముగా ఈ ప్రజాపతి, నాకు భార్య కలుగునుగాక! సంతానము కలుగునుగాక! ధనము కలుగునుగాక! కర్మ చేయుదునుగాక! యనెడి వాంఛలకు అనురూపముగా పాఙ్క్త కర్మయొక్క ఫలస్వరూపుడై యుండెను. ఎందువలన చంద్రుడు ఈ అమావాస్య తిథి

యందు శాశ్వతమైన కళతో ప్రాణిసమూహమును అనుసరించి ప్రవేశించియున్నాడో, అందువలననే ఈ అమావాస్య తిథి యందు జీవులు పాపాత్ముని ప్రాణమునుగూడ హింసింపగూడదు, అని చెప్పబడుచున్నది. ఈ యమావాస్యయందు పూర్తిగా జీవహింసయే కూడదని నిషేధించుట, ప్రజాపతి స్వరూపమగు ఈ చంద్రదేవతయొక్క అర్చన కొరకని తెలియవలెను. (అమావాస్య రోజున తొండనుగూడ చంపగూడదని నిషేధించినారు.)

మం. శ్లో॥ యో వై స సంవత్సరః ప్రజాపతిః షోడశకలోఽయమేవ స యోఽయమేవం
విత్పురుషస్తస్య విత్తమేవ పఞ్చదశకలా ఆత్మైవాస్య షోడశీ కలా స విత్తేనైవా
చ పూర్యతేఽప చ క్షీయతే తదేతన్నభ్యం యదయమాత్మా ప్రధిర్విత్తం తస్మాద్యద్యపి
సర్వజ్యానం జీయత ఆత్మనా చేజ్జీవతి ప్రధినాగాదిత్యేవాహుః [15]

తా:— పదియారు కళలుగలవాడును, సంవత్సర స్వరూపుడునగు ప్రజాపతి ఈతడే. ఈ రీతిగా తెలిసి కొనిన పురుషుడే ప్రజాపతి యగుచున్నాడు. ఆ ప్రజాపతికి, ధనమే, (గోవులు మొదలైన ధనమే) పదునైదు కళలు: ఆత్మస్వరూపమే పదియారవకళ ; ఆ ప్రజాపతి ధనముచేతనే పరిపూర్ణుడగుచున్నాడు. మరియు క్షీణించుచున్నాడు గూడ, అయ్యది నాభిస్థానార్హమైనది. అదియే ఆత్మస్వరూపము. ఈ పురుషుడను (పిణ్ణము) ప్రజాపతి,గోవులు మొదలైన విత్తముచేతనే పదునైదు తిథులనెడి కళలచేత చంద్రునివలెనే వృద్ధిక్షయములను పొందుచున్నాడు. ఆత్మస్వరూపమే శాశ్వతమైన కళగా చెప్పబడినది. దానినే రథముయొక్క చక్రదృష్టాంతముతో స్పష్టముగా తెలియజేయుచున్నాడు. ఎట్లనగా, ఈ యాత్మ స్వరూపమేదియో అది (దేహము)బండిచక్రమునకు ఆకులు పట్టా మొదలైన వానివలెనే వెలుపల నుండెడి పరివారముగా నున్న ధనమువంటిది. కనుక పురుషుడు బాహ్యమునందలి దేహమును విత్తమునందు అలసి పోయినవారైనను, చక్రమువంటిదగు ఆత్మస్వరూపముతో జీవించియుండిన యెడల, బాహ్యమునందలి దేహమును విత్తముతో నశించినను, బండిచక్రము వెలుపలనుండెడి ఆకులు పట్టా మొదలైనవానితో గూడుకొని వృద్ధిపొందినట్లు, ఈ పురుషుడును వృద్ధిపొందును.

మం. శ్లో॥ అథ త్రయో వావ లోకా మనుష్యలోకః పితృలోకో దేవలోక ఇతి సోఽయం
మనుష్యలోకః పుత్రేణైవ జయ్యో నాన్యేన కర్మణా కర్మణా పితృలోకో విద్యయా
దేవలోకో దేవ లోకో వై లోకానాగ్ం శ్రేష్ఠస్తస్మాద్విద్యాం ప్రశగ్ంసన్తి [16]

తా:- మనుష్యలోక పితృలోక దేవలోకములని లోకములుమూడే కలవు. వానిలో ఈ ప్రసిద్ధమగు మనుష్య లోకము పుత్రుడను సాధనముతో జయింపదగినది. ఇతరములగు కర్మవిద్యలచేత జయింప వీలుకాదు. అగ్నిహోత్రాదిక మగు కేవల కర్మచేతనే, పితృలోకము జయింపదగినది. అన్యములగు వానిచేత జయింపదగినదికాదు. దేవలోకము అపర విద్యచేతనే సాధింపదగినది. ఇతరములగు పుత్రకర్మచేతను ఇతర కర్మలచేతను జయింపదగినదికాదు. ఈ సమస్త

లోకములలో దేవలోకమే మిక్కిలి ఉత్తమమైనది. అట్టి దేవలోకసాధనమగుటవలన ఆత్మవిద్యను జ్ఞానులు కీర్తించుచున్నారు.

మం. శ్లో॥ అథాతః సమ్ప్రత్తిర్యదా ప్రైష్యన్మన్యతేఽథ పుత్రమాహ త్వం బ్రహ్మ త్వం యజ్ఞస్త్వం లోక ఇతి స పుత్రః ప్రత్యాహాహం బ్రహ్మాహం యజ్ఞోఽహం లోక ఇతి యద్వైకించానూక్తం తస్యసర్వస్య బ్రహ్మేత్యేకతా। యే వై కేచ యజ్ఞాస్తేషాగ్ం సర్వేషాం యజ్ఞ ఇత్యేకతా యే వై కేచ లోకాస్తేషాగ్ం సర్వేషాం లోక ఇత్యేకతైతావద్వా ఇదగ్ం సర్వమేతన్మా సర్వగ్ం సన్న యమితోఽభునజదితి తస్మాత్ పుత్రమనుశిష్టం లోక్యమాహుస్తస్మా దేనమనుశాసతి స యదైవం విదస్మాల్లోకాత్ప్రైత్యథైభి రేవ ప్రాణైస్సహ పుత్రమావిశతి। స యద్యనేన కించిదక్ష్ణయాఽకృతం భవతి తస్మాదేనగ్ం సర్వస్మాత్పుత్రో ముఞ్చతి తస్మాత్పుత్రోనామ స పుత్రేణైవాఽస్మిల్లోకే ప్రతితిష్ఠత్యథైనమేతే దైవాః ప్రాణా అమృతా ఆవిశన్తి [17]

తా:- ఆ కారణమువలన సంప్రదానమనుకర్మ చేయదగినది. మరణమునుపొందుచున్నానని భావము కలిగినప్పుడు కుమారుని పిలిపించి ఈ విధముగా చెప్పెను. నీవు బ్రహ్మవు. నీవు యజ్ఞస్వరూపుడవు, నీవు లోకస్వరూపుడవు, అని పలికెను. ఆ కుమారుడుగూడ నేను బ్రహ్మను నేను యజ్ఞస్వరూపుడను. నేను లోకస్వరూపుడను అని బదులు పలికెను. ఎయ్యది చెప్పలేదో ఆ సమస్తమునకు బ్రహ్మయను ఈ పదమునందు ఏకత్వము కలదు. ఏయే యజ్ఞములు చేయబడినవియును చేయబడనివియునై ఉన్నవో, వానికన్నిటికిని, యజ్ఞమను ఈ పదమునందు ఏకత్వముకలదు. ఏయే లోకములు జయింపబడినవియును, జయింపబడనివియు ఉన్నవో వానికన్నిటికిని, లోకమను ఈ పదమునందు ఏకత్వము కలదు. ఇంతే పరిమాణముగలదై యున్నది.

ఇంతకు పూర్వము అధ్యయనము చేయదగిన వేదములకొఱకును, చేయదగిన యజ్ఞములకొఱకును, జయింపదగిన మనుష్యాదిలోకములకొఱకును, నేను చేయదగిన యజ్ఞమునుండి నేను ముక్తుడనైతిని. ఇక మీదట ఈ భారమునంతయు ఆ పుత్రుడే తనయందుంచుకొని నన్ను ఈలోకమునుండి పరిపాలించగలడని తండ్రి పలికెను. ఈయభిప్రాయమును తలంచుచు శ్రుతి ఇట్లు పలికెను. ఆ కారణమునుండి బ్రహ్మవేత్తలు అనుసరించి, శిక్షింపబడిన పుత్రుని శ్లాఘింపదగినవానినిగా చెప్పిరి. అందువలన ఈ కుమారునిగూర్చి (తండ్రులు) ఆజ్ఞాపించుచున్నారు. ఇట్లు తెలిసియున్న ఆ తండ్రి, ఎప్పుడు ఈ లోకమునుండి మరణమును పొందుచున్నాడో అప్పుడు ఈ వాఙ్మనః ప్రాణములతోపుత్రుని పొందుచున్నాడు. ఈ రీతిగా తండ్రి పుత్రుని వలన ఈ మనుష్యలోకమును జయించుచున్నాడు. విద్యాకర్మలచే దేవలోక పితృలోకములు జయింపబడినవికావు. విద్యాకర్మలు స్వరూప లోకమునకు వేరుగా, పుత్రునివలెనే, లోకజయకారణత్వమును పొందవు. సమ్ప్రత్తియను కర్మచేసిన ఈ తండ్రిని హిరణ్యగర్భుని సంబంధమునైన మరణధర్మము లేనివగు వాగాది ప్రాణములు పొందుచున్నవి. పై మంత్రము ఇంకను చెప్పగలదు.

మం. శ్లో॥ పృథివ్యైచైనమగ్నేశ్చ దైవీవాగావిశతి
సావై దైవీ వాగ్యయా యద్యదేవ వదతి తత్తద్భవతి [18]

తా:- ఆధిదైవాత్మికమగు ఆ వాక్కు, భూమివలన, అగ్నివలన సంప్రత్తికర్మను చేసిన పండితుని పొందుచున్నది. ఆ విద్వాంసుడు ఏ వాక్కుచేత (తనకొఱకుగాని, ఇతరుని కొఱకుగాని) ఎయ్యది పలుకుచున్నాడో, ఆ కార్యము జరుగుచున్నది. అదియే, దైవసంబంధమైన, అనృతాదిదోషరహితమైన పరిశుద్ధవాక్కు.

మం. శ్లో॥ దివశ్చైనమాదిత్యాచ్చ దైవం మన ఆవిశతి
తద్వై దైవం మనో యేనానన్ద్యేవ భవత్యథో న శోచతి [19]

తా:- ఈ సమ్ప్రత్తి కర్మచేసినవానియొక్క అధిదైవికమగు పరిశుద్ధమనస్సు, తనకధిష్ఠానములగు గగన సూర్యులనుండి ఐలపడుచున్నది విద్వాంసుడు ఏ మనస్సుతో దుఃఖరహితుడై యానందమును పొందునో అదియే ఆ దైవికమగు నిర్మల మనస్సు.

మః. శ్లో॥ అద్భ్యశ్చైనం చన్ద్రమసశ్చ దైవః ప్రాణ ఆవిశతి స వై దైవః ప్రాణో యస్సఞ్చరగ్ంశ్చా సఞ్చరగ్ంశ్చ న వ్యథతేఽథో నరిష్యతి స ఏవం విత్సర్వేషాం భూతానామాత్మా భవతి యథైషా దేవతైవగ్ం సః యథైతాం దేవతాగ్ం సర్వాణి భూతా న్యవన్త్యేవగ్ం హైవం విదగ్ం సర్వాణి భూతాన్యవన్తి। యదు కించేమాః ప్రజాః శోచన్త్యమైవాసాం తద్భవతి పుణ్యమేవాముం గచ్ఛతి న హ వై దేవాన్పాపం గచ్ఛతి [20]

తా:— ఆ రీతిగా దేవసంబంధమగు ప్రాణమును ఈ సమ్ప్రత్తికర్మ చేసినవానిని, (ఉదకముల నుండియు చంద్రుని నుండియు) చేరుచున్నది. ఆ ప్రాణము జంగమ భూతములయందు తిరుగుచు, స్థావరములయందు తిరుగనిదియునై, దుఃఖభయమును పొందక, నశింపనిదిగానున్నది. ఇట్టి ప్రాణమును తెలిసికొనిన పురుషుడు సమస్తభూతముల కాత్మస్వరూపుడును, వాఙ్మనః ప్రాణస్వరూపుడునై హిరణ్యగర్భాత్మకమైన దేవతవలెనే సర్వజ్ఞుడగుచున్నాడు. సమస్త భూతములును అట్టి పురుషుని పూజించుచున్నవి. ఇట్లు సర్వభూతాత్మకుడై ఈశ్వర స్వరూపుడైన ఆపురుషునికి దుఃఖములులేవు. దేవతలను పాపఫలమగు దుఃఖము చేరదు. పరిచ్ఛిన్నులగు ఆ ప్రజలకే దుఃఖము కలుగునుగాని, సమ్ప్రత్తి కర్మచేసి పరలోకగతుడైన ఈ పురుషునికి దుఃఖములు గలుగవు. అంతటా సుఖములే కలుగును.

మం. శ్లో॥ అథాతో వ్రతమీమాగ్ంసా ప్రజాపతిర్హ కర్మాణి ససృజే తాని సృష్టాన్యన్యోన్యేనాస్పర్ధన్త వదిష్యామ్యేవాహమితి వాగ్దధ్రే ఈ (ద్ర) క్ష్యామ్యహమితి చక్షుః శ్రోష్యామ్యహమితి శ్రోత్రమేవ మన్యాని కర్మాణి యథా కర్మ తాని మృత్యుః శ్రమో భూత్వోపయేమే తాన్యాప్నోత్తాన్యాప్త్వా మృత్యురవారున్ధత్తస్మా చ్ఛ్రామ్యత్యేవ వాక్ శ్రామ్యతి చక్షుః శ్రామ్యతి శ్రోత్రమ థేమ మేవ నాప్నోద్యోఽయం మధ్యమః ప్రాణస్తాని జ్ఞాతుం దధ్రిరే। అయం వై నః శ్రేష్ఠో యస్సఞ్చరగ్ం శ్చాసఞ్చరగ్ంశ్చ న

వ్యథతే (ఽథో) నరిష్యతి హన్తాస్యైవ సర్వే రూపమసామేతి త ఏత స్యైవ సర్వే రూపమభవగ్ం స్తస్మాదేత ఏతేనాఖ్యాయన్తే ప్రాణా ఇతి తేన హ వావ తత్కులమాచక్ష తే యస్మిన్కులే భవతి య ఏవం వేద య ఉహైవంవిదా స్పర్ధతేఽనుశుష్య (తిను శుష్య) హైవాన్తతో మ్రియత ఇత్యధ్యాత్మమ్ [21]

తా:- ఇప్పుడు ఉపాసనా వివరములు చెప్పిన పిమ్మట, వ్రతములను (కర్మలను) చెప్పుచున్నారు. ప్రజాపతి ప్రజలను సృష్టించి వాగాది ఇంద్రియములను సృజించెను; ఇట్లు సృజింపబడిన ఆ ఇంద్రియములు పరస్పరము కలహించినవి. వానిలో వాగింద్రియము నాకు సమానమైన (నా పనిని చేయుటకు) శక్తి యెవరికి లేదని పలుకుట కారంభించెను. ఇతరములగు చక్షుశ్శ్రోత్రాదీంద్రియము లన్నియు గూడ అదే రీతిగా నేనే శ్రేష్ఠమని అహంకరించి, తమ తమ పనులను చేయుచుండెను. అప్పుడు మృత్యువు శ్రమరూపుడై ఆ వాగాదీంద్రియములను పొంది వాని వాని కార్యములను నిరోధించెను. ఇట్లు నిరోధించగనే ఆ ఇంద్రియములు తమ పనులను చేయుటకు శక్తిలేకపడియుండెను. పిమ్మట మృత్యువు శరీరమధ్యమందున్న ముఖ్యప్రాణమును మాత్రము గ్రహించలేకపోయెను. మృత్యువుచేత చిక్కక సంచరించుచున్న ప్రాణము దుఃఖమును పొందకయు నశింపకయు నుండెను. ఆ ప్రాణమే మనలో శ్రేష్ఠమైనది. అప్పుడు ఆ ప్రాణ స్వరూపమునే పొందుదమని నిశ్చయించుకొని, ఆ వాగాదీంద్రియము లన్నియు ప్రాణరూపమునే ఆత్మనుగా పొందినవి. అందువల్లనే ఇంద్రియములన్నియు ప్రాణములని చెప్పబడుచున్నవి. అన్ని ఇంద్రియములకు ముఖ్యప్రాణాత్మను తెలిసికొనినవాడు తన వంశమునకు యశస్సును కలిగించుచున్నాడు. ఎవడైనను ఇట్లు తెలిసిన విద్వాంసునితో ద్వేషించినచో అతడు శీఘ్రముగా ఉపద్రవమును పొంది, ఈ దేహమునందే మూర్ఛను పొంది, పిమ్మట మరణమును చెందుచున్నాడు. కాబట్టి ఎవరును ప్రాణాత్మను చూచెడివానితో ద్వేషింపగూడదు. ఈ రీతిగా ప్రాణాత్మ దర్శనమును తెలిపియుండిరి.

మం. శ్లో॥ అథాధిదైవతం జ్వలిష్యామ్యేవ హమిత్యగ్ని ర్దధ్రే తప్స్యామ్యహమిత్యాదిత్యో భాస్యామ్యహమితి చన్ద్రమా ఏవమన్యా దేవతా యథాదైవతగ్ం స యథైషాం ప్రాణానాం మధ్యమః ప్రాణ ఏవ మేతాసాం దేవతానాం వాయుః మ్లోచన్తిహ్యన్యా దేవతా న వాయుః సైషాఽనస్తమితా దేవతా యద్వాయుః [22]

తా:- ఆ పిమ్మట అధిదేవతాదర్శనము చెప్పబడుచున్నది. అగ్ని నేనే జ్వలింపగలనని పలికి మనస్సును ధరించెను. సూర్యుడుగూడ నేనే తపింపజేయగలనని చెప్పెను. చంద్రుడును నేనే ప్రకాశింపగలనని మనస్సును ధరించెను. ఈ రీతిగానే, అన్యములగు దేవతలందరును, అహంకారముతో వారి వారి పనులను ఎడతెగక చేయనారంభించిరి. ఈ వాక్కు మొదలయిన ఇంద్రియములలో, మధ్యలో నుండెడి ముఖ్యప్రాణమువలెనే వాయుదేవత మాత్రము తన వ్యాపారమును ఎడతెగక చేయుచుండెను. అందువలన వాయువు అధిదైవతము. ఇట్లు అధ్యాత్మము, అధిదైవతము ఈ రెండును మీమాంసచేసి వాయుస్వరూపముయొక్క వ్రతమే భంగము కానిదియని నిర్ణయింపబడినది. (వాయుదేవత అస్తమించని దేవతగా వర్ణించినారు.)

మం. శ్లో॥ అథైషశ్లోకో భవతి యత శ్చోదేతి సూర్యోఽస్తం యత్ర చ గచ్ఛతీతి ప్రాణాద్వా ఏష ఉదేతి ప్రాణేఽస్తమేతి తం దేవాశ్చక్రిరే ధర్మగ్ం స ఏవాద్య స ఉ శ్వ ఇతి యద్వా ఏతేఽముర్హ్యధ్రియన్త త దేవాప్యద్య కుర్వన్తి। తస్మాదేకమేవ వ్రతం చరేత్ప్రాణ్యాచ్చై వాపాన్యాచ్చ నేన్మా పాప్మా మృత్యురాప్నువదితి యద్యు చరేత్స మాపిపయిషేత్తేనో, ఏతస్యై దేవతాయై సాయుజ్యగ్ం సలోకతాం జయతి [23]

తా:— ఆ పిమ్మట ఈ మంత్రము వచ్చినది. ఈ సూర్యుడు అధి దైవతస్వరూపముతో వాయువునుండి ఉదయించుచు, వాయువునందే అస్తమించుచున్నాడు. అధ్యాత్మస్వరూపుడై నేత్రరూపములో ప్రాణమునుండి ఉదయించుచు, ప్రాణమునందే అస్తమయమును పొందుచున్నాడు; అందుచేత అధ్యాత్మ స్వరూపములైన వాగాదింద్రియములు ప్రాణవ్రతమును, అధి దైవతస్వరూపములైన అగ్న్యాది దేవతలు వాయు దేవతా వ్రతమును సలుపుచున్నారు. ఆవ్రతమే ఇప్పుడనుసరించునదియును, ముందు అనుసరింపవలసినదియునై యున్న దని దేవతలు వ్రతమునే ధరించిరి. కావున ఇతరులుగూడ మృత్యువు తన్ను పొందదని నిశ్చయించుకొని, ఇంద్రియములయొక్క వ్యాపారములను వదలి, అభగ్నమగు ప్రాణవ్రతమును ఆచరింపవలయును. ఈ ప్రాణవ్రతము నారంభించువాడు ఆ వ్రతమును తృప్తిగా సమాప్తి చేయవలయును. అట్లు నమాప్తి పొందింపడేని ప్రాణము తిరస్కృతమగును. కనుక మానవుడు అట్టి ప్రాణవ్రతమును ఆచరించుటచేత ప్రాణదేవతయొక్క సాయుజ్య సాలోక్య సౌఖ్యముల ననుభవించుచున్నాడు. (ప్రాణదేవత అనగా హిరణ్యగర్భుడు.)

తృతీయాధ్యాయః — షష్ఠం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ త్రయం వా ఇదం నామ రూపం కర్మ తేషాం నామ్నాం వాగిత్యే త దేషాముక్థమతో హి సర్వాణి నామాన్యుత్తిష్ఠన్తి ఏత దేషాగ్ం సామైతద్ధి సర్వైర్నామభిస్సమమతదేషాం బ్రహ్మైతద్ధి సర్వాణి నామాని బిభర్తి [1]

తా:- ఈ సృష్టి అంతయు నామరూపకర్మలతో నిండియున్నది. ఆ నామరూప కర్మములలో, నామములకు వాక్కునియే చెప్పెదరు. ఈ వాక్కు, ఈ నామములకు కారణము. ఈ వాక్కునుండియే, సమస్త నామములు పుట్టుచున్నవి. ఈ వాక్కు, ఈ నామములకు సామాన్యముగా నున్నది. ఈ వాక్కే సమస్తములైన నామములతో సమానమైనది; ఈ వాక్కే సమస్త నామములను ధరించుచున్నది. ఈ వాక్కు, సర్వ నామములకు బ్రహ్మస్వరూపముగా నున్నది. (నామమునకు ఉపాదానకారణము వాక్కు.)

మం. శ్లో॥ అథ రూపాణాం చక్షురిత్యేత దేషాముక్థమతో హి సర్వాణి రూపాణ్యుత్తిష్ఠన్త్యే తదేషాగ్ం సామైతద్ధి సర్వై రూపై స్సమమేత దేషాం బ్రహ్మైతద్ధి సర్వాణి రూపాణి బిభర్తి [2]

తా:_ ఆ నామరూపకర్మములు మూటింటిలో తెలుపు నలుపు మున్నగు రూపములు తేజోరూపమైన నేత్రేంద్రియముచేత తెలియదగినవి గనుక నేత్రేంద్రియమని చెప్పబడుచున్నవి ఈచక్షురింద్రియమే ఈసమస్తరూపములకు కారణముగానున్నది సమస్తరూపములు ఈ చక్షురింద్రియమునుండియే జన్మించుచున్నవి ఈ చక్షురింద్రియము సకల రూపములకు సమానమై సర్వరూపములతో సమానముగానున్నది చక్షురింద్రియములకు వేరుకానిదై సమస్త రూపములను ధరించుటవలన నిది బ్రహ్మస్వరూపముగా నున్నది

మం శ్లో అథ కర్మణామాత్మే త్యేత దేషాముక్థమతో హి సర్వాణి కర్మాణ్యుత్తిష్ఠన్త్యేత దేషాగ్ం సామైతద్ధి సర్వైః కర్మభిః సమమేతదేషాం బ్రహ్మైతద్ధి సర్వాణి కర్మాణి బిభర్తి త దేత త్త్రియం సదేకమయ మాత్మాత్మో ఏకస్సన్నేత త్త్రియం తదేతదమృతగ్ం సత్యేన చ్ఛన్నం ప్రాణో వా అమృతం నామరూపే సత్యం తాభ్యామయం ప్రాణశ్ఛన్నః [3]

తా.. తదుపరి సర్వకర్మలకు దేహమే కారణమని చెప్పబడుచున్నది ఈ శరీరము అన్ని కర్మలకుకారణము. ఈ శరీరమునుండియే సర్వకర్మలు పుట్టుచున్నవి ఈ శరీరమే కర్మలకు సామ్యమైయున్నది ఈ శరీరమే అన్ని కర్మలను ధరించుచున్నది అందువలన ఈ శరీరము ఈ కర్మలన్నిటికి ఆత్మస్వరూపముగా నున్నది ఈ నామ రూప కర్మలు మూడును ఒక్కటియై దేహముగా అగుచున్నవి ఈ నామ రూప కర్మలు మూడును శరీరమే ఈ అమృత స్వరూపము సత్యముచేత కప్పబడినది ప్రాణమే అమృతస్వరూపము ఇంద్రియరూపమును ఆత్మరూపమునైన ప్రాణము నశింపనిది నామరూపములు రెండును సత్యస్వరూపములు ఆ నామరూపములచేత ప్రాణము గుప్తముగా మూయబడి యున్నది (ఇంతవరకు అవిద్యా విషయమగు ప్రపంచమును గురించి చెప్పిరి ఇంకనుండి విద్యావిషయమగు ఆత్మ తత్వమును చెప్పబోవుచున్నారు)

చతుర్థాధ్యాయః—ప్రథమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓమ్ దృప్తబాలాకిర్హానూచానో గార్గ్య ఆస స హోవాచా జాతశత్రుం కాశ్యం బ్రహ్మ తే బ్రవాణీతి స హోవాచాజాతశత్రుం సహస్రమేతస్యాం వాచి దద్మో జనకో జనక ఇతి వై జనా ధావన్తీతి [1]

తా. పూర్వము, గర్వముతోనైన బాలాకియను (బలాక పుత్రుడు) గార్గ్యుడను పేరుగల ముని ఉండెను ఆ గార్గ్యుడే అజాతశత్రువను పేరుగల కాశీరాజును చేరి నీకు పరబ్రహ్మను గురించి చెప్పగలనని పలికెను అజాత శత్రువను పేరుగల ఆ కాశీరాజు 'పూర్వము బ్రహ్మవేత్తలగు జనులందరును జనక మహారాజే మహాదాతయని జనక మహారాజే శ్రోతయనిపోవుచున్నారు ఓగార్గ్యా ఇప్పుడు నీవు ఆ సమస్తమును నాయందే భావించి నీకొఱకు బ్రహ్మ స్వరూపమును చెప్పగలనని పలికితివి ఈ వాక్కు నిమిత్తము నీకు వేయి గోవులను ఇచ్చుచున్నానని ఆ రాజు దానమును ప్రకటించెను

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాసావాదిత్యే పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా అతిష్ఠాః సర్వేషాం భూతానాం మూర్ధా రాజేతి వా అహమేతముపాస ఇతి స య ఏత మేవముపాస్తేఽతిష్ఠాః సర్వేషాం భూతానాం మూర్ధా రాజా భవతి [2]

తా:- సూర్యునియందు పరిపూర్ణుడగు పరబ్రహ్మస్వరూపుడు ఎవరో వినినే నేను ఈశరీరేంద్రియ సముదాయములో పరబ్రహ్మమునుగా ఉపాసన చేయుచున్నానని ఆ గార్గ్యుడు పలికెను. ఆ అజాతశత్రువను కాశీరాజు ఆవాక్యమును ఖండించి యిట్లు చెప్పెను. గార్గ్యా! సమస్తభూతముల నతిక్రమించెడి వాడును, అన్ని భూతములకు శిరస్సుగాను రాజుగాను నున్న ఈ పురుషుని పరబ్రహ్మగా నేను ఉపాసించుచున్నాను. ఈ పరబ్రహ్మ విషయమునందు సంవాదమును చేయవద్దు. అని రాజు పలికెను. ఎవడు ఈ పురుషస్వరూపుని ఈ పూర్వముచెప్పిన ప్రకారము, ఉపాసించుచున్నాడో వాడు భూతముల నతిక్రమించినవాడును, అన్ని భూతములకు ప్రధానుడుగాను అగుచున్నాడు. అని నాకు తెలిసియే యున్నది. (ఏ గుణములు కలవానిని ఉపాసించుచున్నామో అట్టి ఫలితములు లభించునని భావము.)

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాసౌ చన్ద్రే పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రు ర్మా మైతస్మిన్ సంవదిష్ఠా బృహన్పాణ్డరవాసాః సోమో రాజేతి వా అహమేతముపాస ఇతి స య ఏత మేవముపాస్తేఽహరహర్హ సుతః ప్రసుతో భవతి నాస్యాన్నం క్షీయతే [3]

తా:- ఆ గార్గ్యుడు, చంద్రునియందుగల పురుషుని నేను పరబ్రహ్మముగా ఉపాసించుచున్నానని పలికెను. అప్పుడు అజాత శత్రువను కాశీరాజు, గార్గ్యుడా! నీవు అధికుడును, తెల్లనివస్త్రముగలవాడునగు చంద్రుని బ్రహ్మముగా ఉపాసించుచున్నానని పలికితివి, ఈ రీతిగా నీవు సంవాదమును చేయవద్దు: ఈ పూర్వము చెప్పిన ప్రకారము ఉపాసించు వారికి చంద్రమండలాభిమానియగు ఆ పురుషుడు ప్రతిదినమును యజ్ఞమునందు ప్రకృతిరూపుడును, వికృతిస్వరూపుడును అగుచున్నాడు; ఈ ఉపాసకునికి అన్నము క్షీణింపదు: తృప్తిగా లభించును. (సోమరసము పుష్కలముగా లభించునని భావము.)

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాసౌ విద్యుతి పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాత శత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా స్తేజస్వీతి వా అహమేతముపాస ఇతి స య ఏత మేవముపాస్తే తేజస్వీ హ భవతి తేజస్వినీ హాస్య ప్రజా భవతి [4]

తా:— ఈ రీతిగా చేయు సంవాదముతో కాశీరాజు చంద్రస్వరూపమైన పరబ్రహ్మమును తిరస్కరించెను గార్గ్యుడు వేరొక పరబ్రహ్మమునుపొంది ఓ రాజా మెఱుపునందును, త్వక్కునందును, హృదయమునందును అభిమానియై ను కర్తను భోక్తను అని తలంచెడి ప్రాణస్వరూపుడైన పురుషుడొక్కడే. వినినే నేను దేహేంద్రియ సముదాయము

నంద స్వరబ్రహ్మమునుగా నుపాసించుచున్నాను. ఇప్పుడు ఆ పురుషస్వరూపమగు బ్రహ్మమును నీ కొఱకు చెప్పు చున్నాను. నీవు దానిని ఉపసించుమాయని చెప్పెను. అప్పుడా కాశీరాజు ఓ గార్గ్యుడా ! నీవు మెఱుపునందును, త్వక్కు నందును, హృదయమునందును అభిమానియగు ఒక్కడైన ప్రాణస్వరూపుడగు పురుషుని తేజోవంతుడుగా పర బ్రహ్మమునుగా ఉపాసించుచున్నావు. ఆ పురుషుని ఉపాసించుమాయని నాకు చెప్పకుము. నీవు ఉపదేశించినది నాకు తెలి యును. ఈ పూర్వము చెప్పిన ప్రకారవిశేషముతో గూడుకొనిన మెరుపు మొదలైన వాటియందభిమానియు ప్రాణరూపుడు నగు పురుషుని ధ్యానించెడివాడు తేజోవంతుడగుచున్నాడు. వాని పుత్రులు మొదలైన వారును తేజోవంతులగుచున్నారు. ఈ విషయము నాకు తెలియును.

మం. శ్లో॥ స హోచ గార్గ్యో య ఏవాయమాకాశే పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠాః పూర్ణ మప్రవర్తీతి వా అహమేత ముపాస ఇతి స య ఏత మేవముపాస్తే పూర్యతే(హ) ప్రజయా పశుభిర్నా స్యాస్మాల్లో కాత్ప్రజోద్వర్తతే [5]

తా:- ఆ గార్గ్యుడు ఆకాశమునందుగల ఈ ప్రాణస్వరూపమైన పురుషునే, శరీరేంద్రియ సముదాయము నందు పరబ్రహ్మమునుగా నేను ఉపాసించుచున్నానని పలికెను. అప్పుడు అజాతశత్రువను కాశీరాజు, ఓ గార్గ్యుడా ! నీవు పరి పూర్ణుడును, క్రియారహితుడునునగు ఈ ప్రాణ స్వరూపుడగు పురుషుని, పరబ్రహ్మముగా ఉపాసించు చున్నానని సంవాదమును చేయవద్దు. పూర్ణత్వాదివిశేషణములతోనున్న ఈ పురుషుని, ఈ పూర్వోక్త ప్రకారము ఉపా సించువానికి సంతానమును, పశు సంపదలును నిండింపబడుచున్నవి. ఈ ఉపాసకునియొక్క సంతానము ఈలోకము నుండి మరియొక లోకమును పొందదు, (సంతాన వినాశనము కలుగదు) అని నాకు తెలియును.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం వాయౌ పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా ఇన్ద్రో వైకుణ్ఠోఽపరాజితా సేనేతి వా అహమేతముపాస ఇతి స య ఏతమేవముపాస్తే జిష్ణుర్హాపరాజిష్ణుర్భవత్యన్యత స్త్యజాయీ [6]

తా:— అప్పుడా గార్గ్యుడు వాయువునందున్న ఈ ప్రాణరూపమైన పురుషుడే, ఈ శరీరేంద్రియ సము దాయమునందు నేను పరబ్రహ్మముగా ఉపాసించుచున్నానని పలికెను. అజాత శత్రువను కాశీరాజు, గార్గ్యుడా ! పర మేశ్వరుడును. వైకుణ్ఠనాముడును పరాజయమును పొందనివాడునునగు ప్రాణరూప పురుషుని, ఉపాసించుచున్నానని సంవాదమును చేయవద్దు; ఆ పురుషుని పూర్వోక్త ప్రకారము ఉపాసించువాడుజయశీలుడును, పరాజయములేనివాడును, శత్రువులను జయించు స్వభావము కలవాడును అగుచున్నాడు.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయమగ్నౌ పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠాః విషాసహిరితి వా అహమేతముపాస ఇతి సయ ఏత మేవ ముపాస్తే విషాసహిర్హ భవతి విషాసహిర్హాస్య ప్రజా భవతి [7]

తా:— ఆ కాశీరాజు సంవాదములో వాయు పురుషరూపమును తిరస్కరింపగా, గార్గ్యుడు వేరొక పర బ్రహ్మమును తెలిపెను. ఓ రాజా! అగ్నియందును, వాక్కునందును, హృదయమునందును అభిమానియై నేను కర్తను భోక్తను అను తలంచెడి పురుషుడొక్కడే. వానినే నేను దేహేంద్రియాది సముదాయములో పరబ్రహ్మగా ఉపాసించు చున్నాను. కనుక నేను ఆ ప్రాణరూప పురుషుని నీ నిమిత్తము చెప్పుచున్నాను. నీవుగూడ ఆ పురుషునే ఉపాసింపుమా యని పలికెను. కాశీరాజు ఓ గార్గ్యుడా! ప్రాణస్వరూపుడగు పురుషుని విషయమై నీవు ఉపాసింపుమాయని నాకు చెప వద్దు. ఇట్లు నీవు ఉపదేశించినది నాకు తెలియును; ఈ పూర్వము చెప్పిన ప్రకారము అగ్ని వాక్కు హృదయము లీనియందభిమానియైన వాడును, ప్రాణరూపుడునగు పురుషుని ధ్యానించువాడు శత్రువులకు సహింపనశక్యుడు అగు చున్నాడు. అట్టి యుపాసకునియొక్క పుత్రుడుగూడ శత్రువులచే నోర్వశక్యుడుగాక యుండును. ప్రేల్చబడిన హవిస్సునంతయు అగ్ని భస్మము చేయునట్లు అతడు శత్రువుల నందరిని జయించుచున్నాడు.

మ౯. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయమప్సు పురుష ఏతమే వాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠాః ప్రతిరూప ఇతి వా అహమేతముపాస ఇతి స య ఏత మేవ ముపాస్తే ప్రతిరూపగ్ం హైవైనముపగచ్ఛతి నా ప్రతిరూప మథో ప్రతిరూపోఽస్మాజ్జాయతే [8]

తా:— అప్పుడా గార్గ్యుడు ఉదకములయందున్న ఈ ప్రాణరూపుడైన పురుషునే, దేహేంద్రియాదుల యందు పరబ్రహ్మముగా ఉపాసించుచున్నానని పలికెను. అజాతశత్రువను కాశీరాజు, గార్గ్యుడా! నీవు ఈ యుదక ముల యందలి ప్రాణరూపుడైన పురుషుని ఉపాసించునాన్నానని నాతో సంవాదమును చేయవద్దు; జలములయందున్న పురుషుని ఉపాసించువాడు, శ్రుతిస్మృతి శాసనమునకు అనుకూలమైన ఫలమునే పొందుచున్నాడు. ఈ ఉపాసకునికి ప్రతికూలఫలము చేరదు. ఈ ఉపాసకునికి ప్రతిబింబరూపుడగు పుత్రుడు (సమానరూపముగల పుత్రుడు) పుట్టుచు న్నాడు. ఈ విషయములు నాకు తెలియును.

మ౦. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయ మాదర్శే పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మా మైతస్మిన్సంవదిష్ఠా రోచిష్ణురితి వా అహమేతముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే రోచిష్ణుర్హ భవతి రోచిష్ణుర్హాస్య ప్రజా భవత్యథోయైస్సన్ని గచ్ఛతి సర్వాగ్ం స్తానతిరోచతే [9]

తా:— ఆ గార్గ్యుడు వేరొక బ్రహ్మోపాసనను పొంది ఓ రాజా! నిర్మలమగు అద్దమునందును ఇతరమగు ఖడ్గము మొదలైనదానియందును, ప్రతిబింబించి అభిమానియై నేను కర్తను భోక్తను అని భావించెడి పురుషుడొక్క డున్నాడు. నేను దేహేంద్రియాది సముదాయమునందు పరబ్రహ్మముగా వానిని ఉపాసించుచున్నాను. ఓ రాజా! ఆ ప్రాణస్వరూపమగు పురుషుని నీ కొఱకు చెప్పుచున్నాను. నీవు వానిని ఉపాసించుమా యని పలికెను. అప్పుడా కాశీరాజు ఓ గార్గ్యుడా! ఆదర్శాదులయందు ప్రతిఫలనాత్మకమైన ఆ ప్రాణస్వరూప పురుషుని విషయమై నాకు చెప్పవద్దు. ఇట్లు

నీవు ఉపదేశించినది నాకు పూర్వమే తెలియును. నిర్మలములగు ఆదర్శాదులయందు ప్రతిఫలించి యభిమానియైనవాడును ప్రాణస్వరూపుడునగు పురుషుని ధ్యానించువాడు ప్రకాశస్వభావమును పొందుచున్నాడు. ఈ ఉపాసకునియొక్క పుత్రుడును తేజోవంతుడగుచున్నాడు. మఱియు నా ఉపాసకుడు సమానులందరిని అతిక్రమించి ప్రకాశించుచున్నాడని ఆ రాజు చెప్పెను.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం యన్తం పశ్చాచ్ఛబ్దోఽ నూదేత్యేత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాత శత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా అసురితి వా అహమేత ముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే సర్వగ్ం హైవాస్మిగ్ంల్లోక ఆయు రేతి నైనం పురాకాలాత్ప్రాణో జహాతి [10]

తా:— అప్పుడా గార్గ్యుడు నడచిపోవువానిగూర్చి వెనుకభాగములో అనుసరించి పుట్టుచున్న శబ్దమునే దేహేంద్రియాది సముదాయమందు నేను పరబ్రహ్మముగా ఉపాసించుచున్నాను, అని పలికెను. అప్పుడా కాశీరాజు ఓ గార్గ్యుడా! నీవు ఈ శబ్దమును ఉపాసించుచున్నానని, నాతో సంవాదమును చేయవద్దు; ఇయ్యది నాకు తెలియును. ఈ పూర్వోక్త ప్రకారము ఉపాసించుచున్నవాడు ఈ లోకమునందు సమస్తమైన ఆయుస్సును పొందుచున్నాడు. ప్రాణము కర్మఫల పరిచ్ఛిన్న కాలమునకంటె ముందుగా అపమృత్యువును పొందదు.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం దిక్షు పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హో వాచాజాత శత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా ద్వితీయోఽనపగ ఇతి వా అహ మేతముపాస ఇతి స య ఏత మేవముపాస్తే ద్వితీయవాన్ హ భవతి నాస్మా ద్గణశ్ఛిద్యతే [11]

తా:— మరల ఆ గార్గ్యుడు వేరొక బ్రహ్మోపాసనను చెప్పెను. ఓ రాజా! అశ్వినీ దేవతలే స్వరూపము గాగల దిక్కులలోను, శ్రోత్రములయందును, హృదయమందును అభిమానియై, నేను కర్తను భోక్తను అని తలంచెడి పురుష డొక్కడే. ఆ పురుషుని నేను దేహేంద్రియాది సమూహములో పరబ్రహ్మమునుగా ఉపాసించుచున్నాను. కనుక నేను ఆ ప్రాణస్వరూప పురుషుని నీ నిమిత్తము చెప్పుచున్నాను. నీవు వానిని ఉపాసించుమాయని కోరెను, అప్పుడు కాశిరాజు ఓ గార్గ్యుడా! ఈదిక్ శ్రోత్ర హృదయములయందభిమానియగు ప్రాణస్వరూపుడైన ఈ పురుషుని, ఆ యశ్వినీ దేవతల సంబంధమైన ధర్మము కలవాడే పరబ్రహ్మమనియు నాకు తెలియును. నన్ను ఉపాసించుమని నాకు చెప్పవద్దు. ప్రాణస్వరూపుడగు పురుషుని ధ్యానించెడివాడు సాధువులగు భృత్యులతో, సహాయసంపదలతో నిండియుండును. ఇట్టి యుపాసకునికి భృత్యగణము వృద్ధియగుచుండును. (అశ్వినీదేవతల జంట దిక్కులయందు నివసించెదరు.)

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం ఛాయామయః పురుష ఏత మేవాహం బ్రహ్మో పాస ఇతి స హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సంవదిష్ఠా మృత్యురితి వా అహమేత

ముపాస ఇతి స య ఏత మేవముపాస్తే సర్వగ్ం హైవాస్మిల్లోక ఆయు రేతి నైనం
పురా కాలాన్మృత్యురాగచ్ఛతి [12]

తా:— అప్పుడా గార్గ్యుడు ఈ ఛాయాస్వరూపుడైన పురుషుని, దేహేంద్రియాది సముదాయమునందు పరబ్రహ్మమునుగా నేను ఉపాసించుచున్నానని చెప్పెను. అంతనా అజాతశత్రువను కాశీరాజు, ఈ పురుషుని విషయమైగూడ నాకు తెలియును. నాతో ఈ విషయమై వాదించనక్కరలేదు. ఈ పురుషుని ఈ పూర్వోక్తప్రకారము ఉపాసించువాడు, ఈ లోకమునందు సమస్తమైన ఆయుర్దాయమును పొందుచున్నాడు. మృత్యువు, అవసానకాలముకంటె ముందుగా ఈ ఉపాసకుని చేరదు. అని ఆ రాజు వివరించెను.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయమాత్మని పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స
హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సంవదిష్ఠా ఆత్మన్వీతి వా అహమేతముపాస ఇతి స
య ఏతమేవముపాస్తే ఆత్మన్వీ హ భవత్యాత్మన్వినీ హాస్య ప్రజా భవతి స హ
తూష్ణీమాస గార్గ్యః [13]

తా:- ఆ గార్గ్యుడు బుద్ధిస్వరూపమైన ప్రజాపతియందుగల పురుషుని, ఈదేహేంద్రియ సముదాయములో పరబ్రహ్మమునుగా నేను ఉపాసించుచున్నానని చెప్పెను. అప్పుడు అజాతశత్రువను కాశీరాజు, గార్గ్యుడా! అధిక బుద్ధిగల వాడనియే ఈ పురుషుని ఉపాసించుచున్నానని నీవు సంవాదమును చేయవద్దు. ఈ పూర్వోక్తప్రకారము, ఉపాసించువాడు అధికబుద్ధికలవాడు అగుచున్నాడు. ఈ ఉపాసకునియొక్క సంతానము, అధికబుద్ధిగలదిగా నగుచున్నది. అప్పుడా గార్గ్యుడు, జవాబులు చెప్పలేక తూష్ణీంభావమును వహించియుండెను.

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రు రేతావన్నూ ఇత్యేతావద్ధీతి నైతావతా విది
తం భవతీతి స హోవాచ గార్గ్య ఉప త్వా యానీతి [14]

తా:- ఆ అజాతశత్రువను కాశీరాజు, ఇంతేనాయని పలికెను. ఆ గార్గ్యుడు ఇంతేయని యున్నవుండెను. అజాతశత్రువను కాశీరాజు ఇంత మాత్రము తెలిసికొనుటచేత పరబ్రహ్మము విదితముకాదని చెప్పెను. అప్పుడాగార్గ్యుడు రాజా ! నిన్ను గురువుగా అర్థించుచున్నాను. నన్ను శిష్యునిగా అంగీకరింపుము అని కోరెను. (గార్గ్యునికి సోపాధిక. బ్రహ్మజ్ఞానము మాత్రమే తెలిసియుండెను.)

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రుః ప్రతిలోమం (చై) వైతద్యద్బ్రాహ్మణః క్షత్రియముపేయా
ద్బ్రహ్మ మే వక్ష్యతీతి వ్యేవ త్వా జ్ఞపయిష్యా మీతి తం పాణావాదా యోత్తస్థౌ తౌ
హ పురుషగ్ం సుప్తమా జగ్మతుస్తమేతై ర్నామభి రామన్త్రయాఞ్చక్రే బృహన్పాణ్డర
వాసః సోమరాజన్నితి స నోత్తస్థౌ తం పాణినాపేషం బోధయాఞ్చకార సహోత్తస్థౌ [15]

నీవు ఉపదేశించినది నాకు పూర్వమే తెలియును. నిర్మలములగు అదర్శాదులయందు ప్రతిఫలించి యభిమానియైనవాడును ప్రాణస్వరూపుడునగు పురుషుని ధ్యానించువాడు ప్రకాశస్వభావమును పొందుచున్నాడు. ఈ ఉపాసకునియొక్క పుత్రుడును తేజోవంతుడగుచున్నాడు. మఱియు నా ఉపాసకుడు సమానులందరిని అతిక్రమించి ప్రకాశించుచున్నాడని ఆ రాజు చెప్పెను.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యోయ ఏవాయం యన్తం పశ్చాచ్ఛబ్దోఽ నూదేత్యేత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాత శత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా అసురితి వా అహమేత ముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే సర్వగ్ం హైవాస్మిగ్ంల్లోక ఆయు రేతి నైనం పురాకాలాత్ప్రాణో జహాతి [10]

తా:— అప్పుడా గార్గ్యుడు నడచిపోవువానిగూర్చి వెనుకభాగములో అనుసరించి పుట్టుచున్న శబ్దమునే దేహేంద్రియాది సముదాయమందు నేను పరబ్రహ్మముగా ఉపాసించుచున్నాను, అని పలికెను. అప్పుడా కాశీరాజు ఓ గార్గ్యుడా! నీవు ఈ శబ్దమును ఉపాసించుచున్నానని, నాతో సంవాదమును చేయవద్దు; ఇయ్యది నాకు తెలియును. ఈ పూర్వోక్త ప్రకారము ఉపాసించుచున్నవాడు ఈ లోకమునందు సమస్తమైన ఆయుస్సును పొందుచున్నాడు. ప్రాణము కర్మఫల పరిచ్ఛిన్న కాలమునకంటె ముందుగా అపమృత్యువును పొందదు.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం దిక్షు పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హో వాచాజాత శత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా ద్వితీయోఽనపగ ఇతి వా అహ మేతముపాస ఇతి స య ఏత మేవముపాస్తే ద్వితీయవాన్ హ భవతి నాస్మా ద్గణశ్ఛిద్యతే [11]

తా:— మరల ఆ గార్గ్యుడు వేరొక బ్రహ్మోపాసనను చెప్పెను. ఓ రాజా! అశ్వినీ దేవతలే స్వరూపము గాగల దిక్కులలోను, శ్రోత్రములయందును, హృదయమందును అభిమానియై, నేను కర్తను భోక్తను అని తలంచెడి పురుష డొక్కడే. ఆ పురుషుని నేను దేహేంద్రియాది సమూహములో పరబ్రహ్మమునుగా ఉపాసించుచున్నాను. కనుక నేను ఆ ప్రాణస్వరూప పురుషుని నీ నిమిత్తము చెప్పుచున్నాను. నీవు వానిని ఉపాసించుమాయని కోరెను, అప్పుడు కాశిరాజు ఓ గార్గ్యుడా! ఈదిక్ఛ్రోత్ర హృదయములయందభిమానియగు ప్రాణస్వరూపుడైన ఈ పురుషుని, ఆ యశ్వినీ దేవతల సంబంధమైన ధర్మము కలవాడే పరబ్రహ్మమనియు నాకు తెలియును. నన్ను ఉపాసించుమని నాకు చెప్పవద్దు. ప్రాణస్వరూపుడగు పురుషుని ధ్యానించెడివాడు సాధువులగు భృత్యులతో, సహాయసంపదలతో నిండియుండును. ఇట్టి యుపాసకునికి భృత్యగణము వృద్ధియగుచుండును. (అశ్వినీదేవతల జంట దిక్కులయందు నివసించెదరు.)

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం ఛాయామయః పురుష ఏత మేవాహం బ్రహ్మో పాస ఇతి స హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సంవదిష్ఠా మృత్యురితి వా అహమేత

ముపాస ఇతి స య ఏత మేవముపాస్తే సర్వగ్ం హైవాస్మిల్లోక ఆయు రేతి నైనం పురా కాలాన్మృత్యురాగచ్ఛతి [12]

తా:— అప్పుడా గార్గ్యుడు ఈ ఛాయాస్వరూపుడైన పురుషుని, దేహేంద్రియాది సముదాయమునందు పరబ్రహ్మమునుగా నేను ఉపాసించుచున్నానని చెప్పెను. అంతనా అజాతశత్రువను కాశీరాజు, ఈ పురుషుని విషయమై గూడ నాకు తెలియును. నాతో ఈ విషయమై వాదించనక్కరలేదు. ఈ పురుషుని ఈ పూర్వోక్తప్రకారము ఉపాసించువాడు, ఈ లోకమునందు సమస్తమైన ఆయుర్దాయమును పొందుచున్నాడు. మృత్యువు, అవసానకాలముకంటె ముందుగా ఈ ఉపాసకుని చేరదు. అని ఆ రాజు వివరించెను.

మం. శ్లో॥ స హోచ గార్గ్యో య ఏవాయమాత్మని పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సంవదిష్ఠా ఆత్మన్వీతి వా అహమేతముపాస ఇతి స య ఏతమేవముపాస్తే ఆత్మన్వీ హ భవత్యాత్మన్వినీ హాస్య ప్రజా భవతి స హ తూష్ణీమాస గార్గ్యః [13]

తా:- ఆ గార్గ్యుడు బుద్ధిస్వరూపమైన ప్రజాపతియందుగల పురుషుని, ఈదేహేంద్రియ సముదాయములో పరబ్రహ్మమునుగా నేను ఉపాసించుచున్నానని చెప్పెను. అప్పుడు అజాతశత్రువను కాశీరాజు, గార్గ్యుడా! అధిక బుద్ధిగల వాడనియే ఈ పురుషుని ఉపాసించుచున్నానని నీవు సంవాదమును చేయవద్దు. ఈ పూర్వోక్తప్రకారము, ఉపాసించువాడు అధికబుద్ధికలవాడు అగుచున్నాడు. ఈ ఉపాసకునియొక్క సంతానము, అధికబుద్ధిగలదిగా నగుచున్నది. అప్పుడా గార్గ్యుడు, జవాబులు చెప్పలేక తూష్ణీంభావమును వహించియుండెను.

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రు రేతావన్నూ ఇత్యేతావద్ధీతి నైతావతా విదితం భవతీతి స హోవాచ గార్గ్య ఉప త్వా యానీతి [14]

తా:- ఆ అజాతశత్రువను కాశీరాజు, ఇంతేనాయని పలికెను. ఆ గార్గ్యుడు ఇంతేయని ఊన్నకుండెను. అజాతశత్రువను కాశీరాజు ఇంత మాత్రము తెలిసికొనుటచేత పరబ్రహ్మము విదితముకాదని చెప్పెను. అప్పుడాగార్గ్యుడు రాజా ! నిన్ను గురువుగా అర్థించుచున్నాను. నన్ను శిష్యునిగా అంగీకరింపుము అని కోరెను. (గార్గ్యునికి సోపాధిక. బ్రహ్మజ్ఞానము మాత్రమే తెలిసియుండెను.)

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రుః ప్రతిలోమం (చై) వైతద్యద్బ్రాహ్మణః క్షత్రియముపేయాద్బ్రహ్మ మే వక్ష్యతీతి వ్యేవ త్వా జ్ఞాపయిష్యామీతి తం పాణావాదా యోత్తస్థౌ తౌ హ పురుషగ్ం సుప్తమా జగ్మతుస్తమేతై ర్నామభి రామన్త్రయాఞ్చక్రే బృహన్పాణ్డరవాసః సోమరాజన్నితి స నోత్తస్థౌ తం పాణినాపేషం బోధయాఞ్చకార సహోత్తస్థౌ [15]

నీవు ఉపదేశించినది నాకు పూర్వమే తెలియును. నిర్మలములగు ఆదర్శాదులయందు ప్రతిఫలించి యభిమానియైనవాడును ప్రాణస్వరూపుడునగు పురుషుని ధ్యానించువాడు ప్రకాశస్వభావమును పొందుచున్నాడు. ఈ ఉపాసకునియొక్క పుత్రుడును తేజోవంతుడగుచున్నాడు. మఱియు నా ఉపాసకుడు సమానులందరిని అతిక్రమించి ప్రకాశించుచున్నాడని ఆ రాజు చెప్పెను.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యోయ ఏవాయం యన్తం పశ్చాచ్ఛబ్దోఽ నూదేత్యేత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాత శత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా అసురితి వా అహమేత ముపాస ఇతి స య ఏతమేవ ముపాస్తే సర్వగ్ంం హైవాస్మిగ్ంల్లోక ఆయురేతి నైనం పురాకాలాత్ప్రాణో జహాతి [10]

తా:— అప్పుడా గార్గ్యుడు నడచిపోవువానిగూర్చి వెనుకభాగములో అనుసరించి పుట్టుచున్న శబ్దమునే దేహేంద్రియాది సముదాయమందు నేను పరబ్రహ్మముగా ఉపాసించుచున్నాను, అని పలికెను. అప్పుడా కాశీరాజు ఓ గార్గ్యుడా! నీవు ఈ శబ్దమును ఉపాసించుచున్నానని, నాతో సంవాదమును చేయవద్దు; ఇయ్యది నాకు తెలియును. ఈ పూర్వోక్త ప్రకారము ఉపాసించుచున్నవాడు ఈ లోకమునందు సమస్తమైన ఆయుస్సును పొందుచున్నాడు. ప్రాణము కర్మవల పరిచ్ఛిన్నకాలముకంటె ముందుగా అపమృత్యువును పొందదు.

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం దిక్షు పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హో వాచాజాత శత్రుర్మా మైతస్మిన్ సంవదిష్ఠా ద్వితీయోఽనపగ ఇతి వా అహ మేతముపాస ఇతి స య ఏత మేవముపాస్తే ద్వితీయవాన్ హ భవతి నాస్మా ద్గణశ్ఛిద్యతే [11]

తా:— మరల ఆ గార్గ్యుడు వేరొక బ్రహ్మోపాసనను చెప్పెను. ఓ రాజా! అశ్వినీ దేవతలే స్వరూపము గాగల దిక్కులలోను, శ్రోత్రములయందును, హృదయమందును అభిమానియై, నేను కర్తను భోక్తను అని తలంచెడి పురుష డొక్కడే. ఆ పురుషుని నేను దేహేంద్రియాది సమూహములో పరబ్రహ్మముగా ఉపాసించుచున్నాను. కనుక నేను ఆ ప్రాణస్వరూప పురుషుని నీ నిమిత్తము చెప్పుచున్నాను. నీవు వానిని ఉపాసింపుమని కోరెను, అప్పుడు కాశీరాజు ఓ గార్గ్యుడా! ఈదిక్శ్రోత్ర హృదయములయందభిమానియగు ప్రాణస్వరూపుడైన ఈ పురుషుని, ఆ యశ్వినీ దేవతల సంబంధమైన ధర్మము కలవాడే పరబ్రహ్మమనియు నాకు తెలియును. నన్ను ఉపాసింపుమని నాకు చెప్పవద్దు. ప్రాణస్వరూపుడగు పురుషుని ధ్యానించెడివాడు సాధువులగు భృత్యులతో, సహాయసంపదలతో నిండియుండును. ఇట్టి యుపాసకునికి భృత్యగణము వృద్ధియగుచుండును. (అశ్వనీదేవతల జంట దిక్కులయందు నివసించెదరు.)

మం. శ్లో॥ స హోవాచ గార్గ్యో య ఏవాయం ఛాయామయః పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సంవదిష్ఠా మృత్యురితి వా అహమేత

ముపాస ఇతి స య ఏత మేవముపాస్తే సర్వగ్ం హైవాస్మిల్లోక ఆయు రేతి నైనం పురా కాలాన్మృత్యురాగచ్ఛతి [12]

తా:— అప్పుడా గార్గ్యుడు ఈ ఛాయాస్వరూపుడైన పురుషుని, దేహేంద్రియాది సముదాయమునందు పరబ్రహ్మముగా నేను ఉపాసించుచున్నానని చెప్పెను. అంతనా అజాతశత్రువను కాశీరాజు, ఈ పురుషుని విషయమై గూడ నాకు తెలియును. నాతో ఈ విషయమై వాదించనక్కరలేదు. ఈ పురుషుని ఈ పూర్వోక్తప్రకారము ఉపాసించువాడు, ఈ లోకమునందు సమస్తమైన ఆయుర్దాయమును పొందుచున్నాడు. మృత్యువు, అవసానకాలముకంటె ముందుగా ఈ ఉపాసకుని చేరదు. అని ఆ రాజు వివరించెను.

మం. శ్లో॥ న హోచ గార్గ్యో య ఏవాయమాత్మని పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి స హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సంవదిష్ఠా ఆత్మన్వీతి వా అహమేతముపాస ఇతి స య ఏతమేవముపాస్తే ఆత్మన్వీ హ భవత్యాత్మన్వినీ హాస్య ప్రజా భవతి స హ తూష్ణీమాస గార్గ్యః [18]

తా:- ఆ గార్గ్యుడు బుద్ధిస్వరూపమైన ప్రజాపతియందుగల పురుషుని, ఈదేహేంద్రియ సముదాయములో పరబ్రహ్మముగా నేను ఉపాసించుచున్నానని చెప్పెను. అప్పుడు అజాతశత్రువను కాశీరాజు, గార్గ్యుడా! అధిక బుద్ధిగల వాడనియే ఈ పురుషుని ఉపాసించుచున్నానని నీవు సంవాదమును చేయవద్దు. ఈ పూర్వోక్తప్రకారము, ఉపాసించువాడు అధికబుద్ధికలవాడు అగుచున్నాడు. ఈ ఉపాసకునియొక్క సంతానము, అధికబుద్ధిగలదిగా నగుచున్నది. అప్పుడా గార్గ్యుడు, జవాబులు చెప్పలేక తూష్ణీంభావమును వహించియుండెను.

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రు రేతావన్నూ ఇత్యేతావద్ధీతి నైతావతా విదితం భవతీతి స హోవాచ గార్గ్య ఉప త్వా యానీతి [14]

తా:- ఆ అజాతశత్రువను కాశీరాజు, ఇంతేనాయని పలికెను. ఆ గార్గ్యుడు ఇంతేయని యున్నకుండెను. అజాతశత్రువను కాశీరాజు ఇంత మాత్రము తెలిసికొనుటచేత పరబ్రహ్మము విదితముకాదని చెప్పెను. అప్పుడాగార్గ్యుడు రాజా ! నిన్ను గురువుగా అర్థించుచున్నాను. నన్ను శిష్యునిగా అంగీకరింపుము అని కోరెను. (గార్గ్యునికి సోపాధిక. బ్రహ్మజ్ఞానము మాత్రమే తెలిసియుండెను.)

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రుః ప్రతిలోమం (చై) వైతద్యద్బ్రాహ్మణః క్షత్రియముపేయాద్బ్రహ్మ మే వక్ష్యతీతి వ్యేవ త్వా జ్ఞాపయిష్యా మీతి తం పాణావాదాయోత్తస్థౌ తౌ హ పురుషగ్ం సుప్తమా జగ్మతుస్తమేతై ర్నామభి రామన్త్రయాఞ్చక్రే బృహన్పాణ్డర వాసః సోమరాజన్నితి స నోత్తస్థౌ తం పాణినాపేషం బోధయాఞ్చకార సహోత్తస్థౌ [15]

తా:- అజాతశత్రువను కాశీరాజు ఈ రీతిగా పలికెను. "బ్రహ్మజ్ఞానమును ఉపదేశించుమని బ్రాహ్మణుడు క్షత్రియుని అర్థించుట లోకమున సంప్రదాయ విరుద్ధమై యున్నది. అయినను నీకు బ్రహ్మజ్ఞానమును బోధించెదను" అని ఆ గార్గ్యుని చేయిపట్టుకొని ఒక చోటికి నిద్రపోవుచున్న ఒక పురుషుని వద్దకు వెళ్లెను. ఓ సోమరాజా! తెల్లని వస్త్రములను ధరించినవాడా! అని అతనిని ఆ నామములచే పిలిచెను. నిద్రించినవాడు లేవలేదు. అప్పుడు రాజు వానిని చేతితోపట్టి కదలించెను. అప్పుడతడు నిద్రనుండి మేల్కొనెను. ప్రాణోపాధికమగు బ్రహ్మమే కాదని బ్రహ్మోపాసకునకు తెలియవలసిన పరబ్రహ్మము ప్రతిపాదించవలెనని కాశీరాజు గార్గ్యునికి చెప్పెను.

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రుర్యత్రైష ఏతత్సుప్తోఽభూద్య ఏష విజ్ఞానమయః పురుషః క్వైష తదాభూత్కుత ఏతదాగాదితి తదు హ న మేనే గార్గ్యః [16]

తా:- కాశీరాజగు అజాతశత్రువు :- ఓ గార్గ్యుగా! ఈ విజ్ఞానమయుడు పురుషుడు నిద్రించినపుడు ఎచ్చోటి యుండెను? అతడు ఎక్కడనుండి వచ్చెను? ఇప్పుడు ఎక్కడనుండి వచ్చెను? గార్గ్యుడు నా కావిషయము పూర్తిగా తెలియకున్నది.

మం. శ్లో॥ స హోవాచాజాతశత్రుర్యత్రైష ఏతత్సుప్తోఽభూద్య ఏష విజ్ఞానమయః పురుష స్తదేషాం ప్రాణానాం విజ్ఞానేన విజ్ఞానమాదాయ య ఏషోఽన్తర్హృదయ ఆకాశ స్తస్మిఞ్ఛేతే తాని యదా గృహ్ణాత్యథ హైతత్పురుషః స్వపితి నామ తద్గృహీత ఏవ ప్రాణో భవతి గృహీతా వాక్ గృహీతం చక్షుర్గృహీతం శ్రోత్రం గృహీతం మనః [17]

తా:- కాశీరాజు:- అతడు నిద్రించిన సమయమున ఈ విజ్ఞానమయపురుషుడు, ఈ ప్రాణముల విజ్ఞానముతో సహ సంవేదన సామర్థ్యమును (తెలియుశక్తిని గ్రహించి) హృదయాంతర్గతమైయుండు ఆకాశమున విశ్రమించి యుండును. పురుషుని జ్ఞాన సామర్థ్యములన్ని తారతమ్యాకారముగ ఘనీభవించి ఏకమైయుండునపుడు పురుషుడు నిద్రించి యున్నవాడనియందురు. అప్పుడు ప్రాణము లోపలకు గ్రహింపబడియున్నది. వాక్కు, చక్షువు, శ్రోత్రము, మనస్సు ఇత్యాది విజ్ఞాన సామర్థ్యముగల ఇంద్రియములన్నియు గ్రహింపబడియున్నవి. ఈరీతిగా విజ్ఞానాత్మ, నిద్రాసమయమునందు సర్వేంద్రియోపరతియగుటచే, సూక్ష్మదేహసంబంధముచేత, విశేషాత్మస్వరూపమును విడిచి, అవిశేషమైన స్వాభావికమగు కేవలాత్మలోనున్నది.

మం. శ్లో॥ స యత్రైతత్ స్వప్న్యయా చరతి తే హాస్య లోకాస్తదుతేవ మహారాజో భవత్యుతేవ మహాబ్రాహ్మణ ఉతేవోచ్చావచం నిగచ్ఛతి స యథా మహారాజో జానపదాన్ గృహీత్వా స్వే జనపదే యథాకామం పరివర్తేతైవమేవైష ఏతత్ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథాకామం పరివర్తతే [18]

తా:- విజ్ఞానమయ స్వరూపుడగు, ఈ జీవాత్మ స్వప్నమును పొందినప్పుడు స్వప్నకాలిక లోకములను (కర్మఫలములు) అనుభవించుచున్నది. అప్పుడు మహారాజువలెను, మహా బ్రాహ్మణునివలెను, అనేక విధములగు దేహములను పొందుచున్నది.

కనులపలెను అనుభవించుచున్నది. మహారాజువలెనే ఈ జీవుడు దేశమందలివారిని (భృత్యులను లేక ఇతరులను) పాలించుచు స్వేచ్ఛగా, తన ఇష్టప్రకారము ప్రవర్తించుచున్నాడు. ఈ ప్రకారముగానే, ఈ విజ్ఞానమయ ఆత్మయును, వాగాదీంద్రియములను గ్రహించి, (జాగ్రత్తులోని యింద్రియములను ఉపసంహరించి) తన దేహమునందు తన ఇష్ట ప్రకారము జాగ్రత్తునందనుభవింపబడిన వస్తువులకు సమానములైన స్మరణలను అనుభవించుచున్నది.

మం. శ్లో॥ అథ యదా సుషుప్తో భవతి యదా న కస్యచ న వేద హితా నామ నాడ్యో ద్వాసప్తతి
సహస్రాణి హృదయాత్పురీతతమభిప్రతిష్ఠన్తే తాభిః ప్రత్యవసృప్య పురీతతి శేతే స
యథా కుమారో వా మహారాజో వా మహాబ్రాహ్మణో వాతిఘ్నీ మానన్దస్య గత్వా
శయీతైవ మేవైష ఏతచ్ఛేతే [19]

తా:- (సుషుప్తియొక్క స్వభావము) ఇక నాతడు నిద్రపోవునపుడు, రెండవ వస్తు జ్ఞానము పూర్తిగా లేనపుడు, హృదయమునుండి వెడలి, సర్వ శరీరమును వ్యాపించు హితయను పేరుగల 72 వేల నాడులయందుచేరి,అతడు శరీరమునందు నిద్రించియున్నాడు. ఏ విషయ వాసనలును లేకయే బాలుడును, మహారాజును, మహాబ్రాహ్మణుడును అత్యంత ఆనంద స్థితియందు నిద్రించు రీతిగా నీతడు (విజ్ఞానమయ పురుషుడు) నిద్రించుచున్నాడు.

మం. శ్లో॥ స యథోర్ణ నాభిస్తన్తునోచ్చరే ద్యథాగ్నేః క్షుద్రా విస్ఫులిఙ్గా వ్యుచ్చరన్త్యేవమే వాస్మా
దాత్మనః సర్వేప్రాణా స్సర్వేలోకా స్సర్వే దేవా స్సర్వాణి భూతాని వ్యుచ్చరన్తి
తస్యోపనిషత్సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్ [20]

తా:- సాలెపురుగుదేహమునుండి తంతువులు బయటకువచ్చినట్లును, అగ్నినుండి మిణుగురులు బయల్వెడలు నట్లును, ఆత్మనుండి ప్రాణములు, సర్వలోకములు, సర్వదేవతలు,సమస్త భూతప్రాణిజాతము ఉద్భవించును.ఆయాత్మ జ్ఞానము సత్య సత్యమైయున్నది. ప్రాణులయొక్క పరమ సత్యమగు అస్తిత్వము ఆత్మయే: పరబ్రహ్మమే.

చతుర్థాధ్యాయః — ద్వితీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ యో హ వై శిశుగ్ం సాధానగ్ం సప్రత్యాధానగ్ం సస్థూణగ్ం సదామం వేద సప్త
హ ద్విషతో భ్రాతృవ్యానవరుణద్ధి । అయం వావ శిశుర్యోఽయం మధ్యమః ప్రాణస్త
స్యేద మేవాధానమిదం ప్రత్యాధానం — ప్రాణః—స్థూణాన్నం — దామ [1]

తా:- ఎవరు సావధానముతో ప్రత్యాధానముతో స్తంభముతో మొలత్రాడుతోనున్న ప్రాణమను శిశువును తెలిసికొనుచున్నాడో, అతడు ద్వేషించుచున్న సహోదరుని సప్త పుత్రులగు విషయరాగములను నశింపజేయగలుగు

చున్నాడు. ఈ శరీరము మధ్యమునందున్న ప్రాణమే శిశువు. ఆశిశువునకు ఈ శరీరమే ఆధారము. ఈ శరీరమునందు వానివాని స్వరూపమును పొందియున్న జ్ఞానేంద్రియములు ప్రత్యాధానము. ప్రాణశక్తియే స్తంభము. (ప్రాణమను శిశువు ఈ శరీరమునందు స్తంభము ఆధారముగాగల శిశువువలెనున్నది,) అన్నము పలుపు. (భక్షింపబడినయన్నము మూడు విధములుగా మారుచున్నది.) స్థూలమధ్యమ అణిష్ఠములను మూడు రసములలో స్థూలరసము, మూత్రపురీషములై బయలు వెడలుచున్నది. రెండవదియగు మధ్యమరసము రక్తముగాను, స్వకార్యములగు త్వక్కు, రక్తము, మాంసము, మేధస్సు, మజ్జ, ఎముక, రేతస్సు అను ఏడు రూపములుగాను పెరుగుచున్నది. మూడవదియగు సూక్ష్మ రసము, అమృతమని, ఊర్జమని, ప్రభాసమని చెప్పబడుచున్నది. అది నాభికి ఊర్ధ్వముగానున్న హృదయమునుండి బయలువెడలి, దేహమంతటా వ్యాపించియున్న డెబ్బదిరెండువేల నాడులయందు ప్రవేశించి, స్థూణమనుపేరుగల బలమును పుట్టించుచున్నది. అన్నము రెండు విధములుగా (పలుపువలెనే) ప్రాణశరీరములను బంధించుచున్నది.

మం. శ్లో॥ తమేతాః సప్తాక్షితయ ఉపతిష్ఠన్తే తద్యా ఇమా అక్షన్లోహిన్యో రాజయస్తాభి రేనగ్ం
రుద్రోఽన్వాయత్తోఽథ యా అక్షన్నాప స్తాభిః పర్జన్యోయా కనీనికా తయాదిత్యో
యత్కృష్ణం తేనాగ్నిర్యచ్ఛుక్లం తేనే న్ద్రోఽధరయైనం వర్తన్యా పృథివ్యన్వాయత్తా
ద్యౌరుత్తరయా నాస్యాన్నం క్షీయ తే య ఏవం వేద [2]

తా:- ఈ ప్రాణమను శిశువు, సుషుప్త్యవస్థనుండి జాగ్రదవస్థయందు నేత్రమును పొందియుండగా, ఆ ప్రాణమును రుద్రుడు నేత్రమునందలి రక్తరేఖలద్వారా పొందుచున్నాడు. పర్జన్యుడు నేత్రమునందు కలిగిన జలముల ద్వారా పొందుచున్నాడు. సూర్యుడు నేత్రములోని నల్లగుడ్డు ద్వారా పొందుచున్నాడు. అగ్ని నేత్రమునందలి నల్లని కాంతి ద్వారా పొందుచున్నాడు. ఇంద్రుడు నేత్రమునందలి తెల్లని కాంతి ద్వారా పొందుచున్నాడు. భూమి నేత్రము యొక్క క్రింది రెప్పద్వారా పొందుచున్నది. అంతరిక్షము నేత్రముయొక్క పై రెప్పద్వారా పొందుచున్నది. ఈరీతిగా అన్న స్వరూపులైన రుద్రాది దేవతలు ఏడుగురును. జాగ్రత్తయందు నేత్రమునందున్న ప్రాణమును పొందు వివరము లను తెలిసికొనిన వానికి అన్నము సమృద్ధిగా కలుగును.

మం. శ్లో॥ త దేషశ్లోకో భవతి అర్వాగ్బిలశ్చమస ఊర్ధ్వబుధ్నస్తస్మిన్యశో నిహితం విశ్వరూపం
తస్యాసత ఋషయస్సప్తతీరేవాగష్టమీ బ్రహ్మణా సంవిదానేతి అర్వాగ్బిలశ్చమస
ఊర్ధ్వబుధ్నస్తస్మిన్యశో నిహితం విశ్వరూపమితి ప్రాణా వై యశో నిహితం విశ్వ
రూపం ప్రాణానేత దాహ తస్యాసత ఋషయః సప్త తీర ఇతి ప్రాణా వా ఋషయః
ప్రాణానేతదాహ వాగష్టమీ బ్రహ్మణా సంవిదానేతి వాగ్ఘ్యష్టమీ బ్రహ్మణా
సంవిదత్తే [3]

తా:- ఆ భావములోనే క్రింద రంధ్రము కలిగి మీదలావుగానున్న చమసమునందు విశ్వరూపమైన యశస్సు ఉంచబడినది. ఆ పాత్రయొక్క సమీపమునందు, సప్తఋషులు ఉన్నారు. బ్రహ్మవేత్త సంవాదము చేయునట్టి వాక్కు

ఎనిమిదవది. ఇవియే ఈ మంత్రముగా నున్నది. (మంత్రార్థమును శ్రుతియే వివరించుచున్నది.) ఇవియే క్రింది బిలము కలిగి మీదలావుగా నున్న సోమపాన పాత్రయను శిరస్సు. (అనగా శిరస్సు, ఇది ముఖబిలముకలిగి, మీద లావుగా నుండుటవలన సోమపాన పాత్రయొక్క ఆకారము కలిగియున్నది.) ఆ పాత్రమునందు (ఆ శిరస్సునందు) నానారూపమైన యశస్సు ఉంచబడినది. ప్రాణములే, విశ్వరూపమైన యశస్సు. ఈ మంత్రము శ్రోత్రాదీన్ద్రియములను గూర్చి చెప్పెను. (శిరస్సునందలి శ్రోత్రము మొదలైన ఏడు వాయువులు ఏడు విధములుగా వ్యాపించియున్నవి. దీనినే యశస్సుగా మంత్రము చెప్పినది.) ఆ పాత్రముయొక్క (శిరస్సుయొక్క) సమీపమునందు ఏడుగురు ఋషులు ఉన్నారు. శ్రోత్రాదులయందు వ్యాపించియున్న ప్రాణవాయువులే ఈ మంత్రము. ఋషులు శ్రోత్రాదీంద్రియములను గూర్చి చెప్పిరి. బ్రహ్మ పలికిన వాక్కు ఎనిమిదవదియగుచున్నది. (ఆ వాగింద్రియమునకు తినుటచేత సప్తమత్వమును పలుకుటచేత అష్టమత్వమును కలుగుచున్నదని భావము.)

మం. శ్లో॥ ఇమావేవ గౌతమ భరద్వాజావయమేవ గౌతమోఽయం భరద్వాజ ఇమా వేవ
విశ్వామిత్రజమదగ్నీ అయమేవ విశ్వామిత్రోఽయం జమదగ్నిరిమావేవ వసిష్ఠ కశ్య
పావయ మేవ వసిష్ఠోఽయం కశ్యపో వాగేవాత్రి ర్వాచా హ్యన్నమద్యతేఽత్తిర్హవై
నామైతద్యదత్రిరితి సర్వస్యాత్తా భవతి సర్వమస్యాన్నం భవతి య ఏవం వేద [4]

తా:- సోమపాన పాత్రాకృతియగు శిరస్సుయొక్క సమీపమునందున్న ఏడుగురు ఋషులెవరనగా, దక్షిణపు చెవి గౌతమఋషి, ఉత్తరపుచెవి భరద్వాజఋషి, దక్షిణ నేత్రము విశ్వామిత్రఋషి, ఉత్తర నేత్రము జమదగ్ని ఋషి. దక్షిణ నాసాపుటము వసిష్ఠఋషి, ఉత్తర నాసాపుటము కశ్యపఋషి, వాక్కే అత్రిఋషి. ఈ రీతిగా అత్రి శబ్దముయొక్క నిశ్చయమును తెలిసికొన్నవాడు ప్రాణముయొక్క అన్నజాతమునకంతయు భోక్తయగుచున్నాడు. ఈ ప్రకారము శ్రోత్రాదీంద్రియములయొక్క నిజస్వరూపమును తెలిసికొనెడివాడు, ఆధాన ప్రత్యాధానములను పొంది, మధ్యను ప్రాణ స్వరూపుడై, అన్నముకంటె వేరైన భోక్తయగుచున్నాడు. వీనికి సమస్తమగు అన్నమును లభించుచున్నది.

చతుర్థాధ్యాయః — తృతీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తం చైవామూర్తం చ మర్త్యం
చామృతం చ స్థితం చ యచ్చ సచ్చ త్యచ్చ [1]

తా:— పరబ్రహ్మకు రెండే రూపములు. అవి యేవియనగా మరణధర్మముకలదియును, స్థితమైనదియును (అవధికలది) మూర్తత్వమర్త్యత్వ స్థితత్వములవలన విశేష్యమైనదై, సాధారణ ధర్మ విశేషము కలదియై యున్నది. ఆ మూర్తస్వరూపమే మరణ ధర్మములేనిదియును, అంతటను వ్యాపించి యవధి లేకయుండునదియును నగును. అదియే ప్రత్యక్షము కానిదగు అమూర్త స్వరూపముగూడ.

మం. శ్లో॥ తదేన్మూర్తం యదన్యద్వాయోశ్చాన్తరిక్షా చ్చైతన్మర్త్యమే తత్థ్సిత మేతత్స త్తస్యై తస్య మూర్తస్యైతస్య మర్త్యస్యైతస్య స్థితస్యైతస్య సత ఏష రసో య ఏష తపతి సతో హ్యేష రసః [2]

తా:- పరబ్రహ్మకు చెప్పిన మూర్తామూర్తస్వరూపముల రెండిలో, మూర్తస్వరూపము ఏదనగా వాయ్వాకాశములకంటె వేరగు భూమి, జలము, తేజస్సు ఈ మూడును. ఇది అవయవములతో గూడిన ఆకారముగనుక మరణధర్మముకలది మరియు అవధికలదియును, ప్రత్యక్షమైనదియును అగుచున్నది. ఈ ప్రకారము ఆకారముగలదియును, మరణధర్మముకలదియును, అవధికలదియును, ప్రత్యక్షమైనదియునగు పృథివ్యప్తేజస్సులయొక్క సారమే, ఈలోకమును తపింపజేయుచున్న సూర్యమండలము.

మం. శ్లో॥ అథాऽమూర్తం వాయుశ్చాన్తరిక్షంచైతదమృత మేతద్య దేతత్త్యత్తస్యైతస్యామూర్తస్యైతస్యామృతస్యైతస్య యత ఏతస్య త్యస్యైష రసోయ ఏష ఏతస్మిన్మండలే పురుషన్త్యస్య హ్యేష రస ఇత్యధిదైవతమ్ [3]

తా:- ఇప్పుడు చేతనాత్మకమగు అమూర్తస్వరూపము వివరింపబడుచున్నది. ఆ అమూర్తస్వరూపము ఏదనగా, ఇంతకుముందు చెప్పిన పృథివ్యప్తేజస్సులకంటె వేరగు వాయురాకాశములే; ఇవి ఆకారములేనివి గనుకనే మరణధర్మములేనివి; మరణధర్మములేనివిగనుకనే సర్వవ్యాపకమైనవి; వ్యాపకమైనవి గనుకనే అదృశ్యములుగానున్నవి. ఈ వాయురాకాశములను భూతద్వయముయొక్క సారమే, సూర్యమండలాంతర్గతమైన అధిదైవిక పురుషుడు.

మం. శ్లో॥ అథాధ్యాత్మమిద మేవ మూర్తం యదన్యత్ప్రాణాచ్చ యశ్చాయ మన్తరాత్మన్నాకాశ ఏతన్మర్త్య మేతత్థ్సిత మేతత్స త్తస్యై తస్య మూర్తస్యైతస్య మర్త్యస్యైతస్య స్థితస్యైతస్య సత ఏష రసో యచ్చక్షుః సతో హ్యేష రసః [4]

తా:- ఇప్పుడు అధ్యాత్మస్వరూపము వివరింపబడుచున్నది. ప్రాణవాయువుకంటెను, శరీరములోపలనున్న ఆకాశము ఇతరమైయున్నది. ఇదియే మూర్తస్వరూపము. ఇది పరిచ్ఛిన్నమైనది, మరియు ప్రత్యక్షమైనది. అట్టిమూర్తస్వరూపముగల, మరణధర్మముగల, పరిచ్ఛేదముగల, పృథివ్యప్తేజస్సులయొక్క సారములే యీ నేత్రములు. ఈస్థూలదేహమునందలి నేత్రము అధిదైవతమునందు పృథివ్యప్తేజస్సులయొక్క సారమైన సూర్యమండలమువలెనే, అధ్యాత్మమునందు భూతత్రయ సారముగానున్నది. (సూర్యమండలము అధిదైవతము.)

మం. శ్లో॥ అథామూర్తం ప్రాణశ్చ యశ్చాయ మన్తరాత్మ న్నాకాశ ఏతదమృత మేతద్యదేతత్త్యత్తస్యైతస్యా మూర్తస్యై తస్యామృతస్యై తస్య యత ఏతస్య త్యస్యైష రసో యోऽయం దక్షిణేऽక్షన్ పురుషస్తస్య హ్యేషరసః [5]

తా:- ఇప్పుడు అమూర్తస్వరూపము చెప్పబడుచున్నది. ఈ దేహములోని ప్రాణకాశములు రెండును అమూర్తస్వరూపము. ఇవి మరణధర్మములేనివి, వ్యాపకమైనవి. ప్రత్యక్షముకానిది అగుచున్నది. ఈరీతిగాఅమూర్తత్వాది

ధర్మములతో నిండిన వాయురాకాశములయొక్క సారమే ఈ లింగశరీరము. లింగశరీరముయొక్క దక్షిణనేత్రమునందలి పురుషుడు. వాయురాకాశములను భూతద్వయముయొక్క సారమై అధ్యాత్మ స్వరూపుడగుచున్నాడు.

మం. శ్లో॥ తస్య హైతస్య పురుషస్య రూపం యథా మాహారజనం వాసో యథా పాణ్డ్వావికం యథేన్ద్రగోపో యథాఽగ్న్యర్చిర్యథా పుణ్డరీకం యథాసకృద్విద్యుత్తగ్ం సకృద్విద్యుత్తేవ హ వా అస్య శ్రీర్భవతి య ఏవం వేదాథాత ఆదేశో నేతి నేతి న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్త్యథ నామధేయగ్ం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్ [6]

తా:- ఆ ప్రసిద్ధమైన లింగశరీరాత్మక పురుషునియొక్క స్వరూపము ఎఱ్ఱనైన వస్త్రమువలెను, తెల్లని కంబళివలెను, మిణుగురు పురుగువలెను, అగ్నిజ్వాలవలెను, శుక్లమువలెను, మెఱుపువలెను నున్నది. ఎవడు, ఈ ప్రకారముగా తెలిసికొనుచున్నాడో, అట్టివానియొక్క శోభ ప్రసిద్ధముగా సర్వత్ర ప్రకాశించుచున్నది. అనంతరము, నేతినేతియను ఈ నకారములరెండిచేతను, పరబ్రహ్మముయొక్క నిర్దేశము చెప్పబడినది. దీనికంటె నన్యమైనది లేనేలేదు. ఈ పూర్వము చెప్పినదే, పరబ్రహ్మయొక్క నిర్దేశము. పరబ్రహ్మమునకు సత్యస్య సత్యమనునది నామధేయము, శ్రోత్రాదీంద్రియములు సత్యస్వరూపము, ఆ ప్రాణములలోనున్న ఈ ప్రత్యగాత్మ విజ్ఞానాత్మ సత్య స్వరూపము.

చతుర్థాధ్యాయః — చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ మైత్రేయీతి హోవాచ యాజ్ఞవల్క్య ఉద్యాస్యన్వా అరేఽహమస్మాత్ స్థానాదస్మి హన్త తేఽనయా కాత్యాయన్యాఽన్తం కరవాణీతి [1]

తా:- యాజ్ఞవల్క్యమహాఋషి మైత్రేయిని పిలిచి, మైత్రేయి! నేను ఈగృహస్థాశ్రమమునుండి సన్న్యాసాశ్రమమును స్వీకరించదలచితిని. నీయొక్క అనుమతిని కోరుచున్నాను. నీకును, ఈ కాత్యాయనికిని, నా సంపదను విభజించి యిచ్చెదను, అని చెప్పెను.

మం. శ్లో॥ సా హోవాచ మైత్రేయీ యన్ను మ ఇయం భగోః సర్వా పృథివీ విత్తేన పూర్ణా స్యాత్కథం తేనామృతా స్యామితి నేతి హోవాచ యాజ్ఞవల్క్యో యథై వోపకరణవతాం జీవితం తథై వ తే జీవితగ్ం స్యాదమృతత్వస్య తు నాశాస్తి విత్తేనేతి [2]

తా:- ఈ రీతిగా యాజ్ఞవల్క్యమహాముని పలుకగా మైత్రేయి, ఓ యాజ్ఞవల్క్యమహాఋషీ ! సముద్రముతో చుట్టబడిన ఈ సమస్త భూమియు ధనముచేత నిండిన దగునా ? ఈ ధనముచేత నేను ముక్తురాలనగుదునా? యని

పలికెను. యాజ్ఞ:- లోకమునందు సమస్త సాధనములుగలవారలకు సుఖజీవనమేరీతిగా ప్రాప్తించునో, ఆ విధముగానే)కును ధనముచేత సుఖజీవనము కలుగును. కాని మోక్షము లభించదు.

మం. శ్లో॥ సా హోవాచ మైత్రేయీ యేనాహం నామృతా స్యాం కిమహం తేన కుర్యాం యదేవ భగవాన్వేద తదేవ మే బ్రూహీతి [3]

తా:- మైత్రేయి:- ఏ ధనముచేత నాకు మోక్షము లభించదో అటువంటి ధనముతో నాకేమి ప్రయోజనము ? పూజ్యుడవగు నీవు దేనిని ముక్తి సాధనముగా తెలిసికొంటివో, దానినే, నాకుగూడ ప్రసాదించుము.

మం. శ్లో॥ స హోవాచ యాజ్ఞవల్క్యః ప్రియా బతారే నః సతీ ప్రియం భాషస ఏహ్యాస్స్వ వ్యాఖ్యాస్యామి తే వ్యాచక్షాణస్య తు మే నిదిధ్యాసస్వేతి [4]

తా:- ఆ యాజ్ఞవల్క్యమహాఋషి సంతోషించినవాడై ఓ మైత్రేయి ! పూర్వము నాకు నీవు ఇష్టురాలవైతివి, ఆహా ఇప్పుడుగూడ ప్రియమనే పలుకుచున్నావు. రమ్ము కూర్చుండుము! నీకు ప్రియమును మోక్షసాధనమునగు బ్రహ్మజ్ఞానమును చెప్పెదను; నాయొక్క వాక్యములను అర్థముతో ధ్యానించుచు వాంఛించుము అని చెప్పెను.

మం. శ్లో॥ స హోవాచ న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియోభవత్యాత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి, న వా అరే జాయాయై కామాయ జాయా ప్రియా భవత్యాత్మనస్తు కామాయ జాయా ప్రియా భవతి, న వా అరే పుత్రాణాం కామాయ పుత్రాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ పుత్రాః ప్రియా భవన్తి, నవాఅరే విత్తస్య కామాయ విత్తం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ విత్తం ప్రియం భవతి, న వా అరే బ్రహ్మణః కామాయ బ్రహ్మ ప్రియం భవత్యాత్మనస్తు కామాయ బ్రహ్మ ప్రియం భవతి, న వా అరే క్షత్రస్య కామాయ క్షత్రం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ క్షత్రం ప్రియం భవతి, న వా అరే లోకానాం కామాయ లోకాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ లోకాః ప్రియా భవన్తి, న వా అరే దేవానాం కామాయ దేవాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ దేవాః ప్రియా భవంతి, న వా అరే భూతానాం కామాయ భూతాని ప్రియాణి భవన్త్యాత్మనస్తు కామాయభూతాని ప్రియాణి భవన్తి, న వా అరే సర్వస్య కామాయ సర్వం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి, ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యో మైత్రేయ్యాత్మనో వా అరే దర్శనేన శ్రవణేన మత్యా విజ్ఞానే నేదగ్ం సర్వం విదితమ్ [5]

తా:- యాజ్ఞవల్క్యుడు :- ఓ మైత్రేయీ ! భార్య తన భర్తయొక్క ప్రయోజనము కొఱకు ప్రియమై యుండుటలేదు. తన ఆత్మయొక్క ప్రయోజనము నిమిత్తమే ప్రియముగానున్నది. అదే రీతిగా భర్త తన భార్య యందును, తండ్రి కుమారుని యందును, ఒకడు ధనమందును, మఱియొకడు బ్రాహ్మణునియందును, ఒకడు క్షత్రియుని యందును, ఒకడు లోకులయందును, మఱియొకడు దేవతలయందును, ఒకడు ప్రాణులయందును, వేఱొకడు సమస్తము నందును ప్రీతి కలిగియున్నారు. సమస్తమును ఆత్మకొఱకే కాని అన్యముకాదు. ఆత్మయే దర్శించదగినది; ఆత్మయే వినదగినది: ఆత్మయే భావించదగినది; ఆత్మయే ధ్యానింపదగినది: ఆత్మయొక్క దర్శనముచేతను, శ్రవణముచేతను, స్మరణముచేతను, ధ్యానముచేతను సమస్తము అనుభవమునకు వచ్చును.

మం. శ్లో॥ బ్రహ్మ తం పరాదాద్యోఽన్యత్రాత్మనో బ్రహ్మ వేద క్షత్రం తం పరాదాద్యోఽన్య త్రాత్మనః క్షత్రం వేద లోకాస్తం పరా దుర్యోఽన్యత్రాత్మనో లోకాన్వేద దేవాస్తం పరాదుర్యోఽన్యత్రాత్మనో దేవాన్వేద భూతాని తం పరాదుర్యోఽన్యత్రాత్మనో భూతాని వేద సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనః సర్వం వేదేదం బ్రహ్మేదం క్షత్రమిమే లోకా ఇమే దేవా ఇమాని భూతానీదగ్ం సర్వం యదయమాత్మా॥ [6]

తా:- ఆత్మే సర్వస్వరూపము. ఎవడు ఈ బ్రాహ్మణజాతిని, క్షత్రియ జాతిని, లోకములను, దేవతలను, భూతము లను మరియు నీ సమస్తమును ఆత్మస్వరూపముకంటె వేరుగా చూచుచున్నాడో, వానిని ఈ బ్రాహ్మణాది సమస్తమును అన్యముగానే చేయుచున్నది. ఈ కనిపించు బ్రహ్మక్షత్రాది సమస్తమును సృష్టిసమయమునందాత్మవలన పుట్టి, లయ కాలమునందు ఆత్మయందే లీనమై, స్థితికాలమునం దాత్మ స్వరూపమైయున్నది. ఆత్మకంటె అన్యముగా ఏదియును తెలియబడదు; ఈ సర్వమును ఆత్మస్వరూపమయ్యేయున్నది. అందువలన ఈ పరమాత్మను పూర్తిగా తెలిసికొని ఆత్మయే తానగుటవలన, సర్వము నాతడే యగుచున్నాడు.

మం. శ్లో॥ స యథా దున్దుభేర్హన్యమానస్య న బాహ్యాఞ్ఛబ్దాన్ శక్నుయా ద్గ్రహణాయ దున్దుభేస్తు గ్రహణేన దున్దుభ్యాఘాతస్య వా శబ్దోగృహీతః[7]

తా:- లోకములో కర్రచేత భేర్యాదికమును కొట్టినప్పుడు, బాహ్యశబ్దములు ఆ భేరీ ధ్వనిని మించిపోలేవు, అదే రీతిగా ప్రజ్ఞానస్వరూపముకంటె వేరుగా నేదియు లేకపోవుటవలన. స్వప్న జాగరణములయందుగూడ ప్రజ్ఞానమే భాసించుచున్నది. కనుక ప్రజ్ఞాన స్వరూపమగు పరబ్రహ్మస్వరూపమును తెలిసికొనుట వలన దానికంటె వేరుగా ఏద్ది యునులేదు. సర్వము ఆత్మమాత్రమేయని స్పష్టమగుచున్నది.

మం. శ్లో॥ స యథా శఙ్ఖస్య ధ్మాయమానస్య న బాహ్యాఞ్ఛబ్దాన్ శక్ను యాద్గ్రహణాయ, శఙ్ఖస్య తు గ్రహణేన శఙ్ఖధ్మస్య వా శబ్దో గృహీతః [8]

తా:- శంఖము, పూరింపబడినప్పుడు బాహ్యశబ్దములను తెలిసికొనుటకు వీలుకాదు. శంఖముయొక్క శబ్దమే తెలియును. ఆ ప్రకారముగా ఆత్మ స్వరూపమును తెలిసికొనుటచే దానికంటె అన్యమగు విశేషమేదియును లేక పోవుటవలన సర్వము బ్రహ్మ స్వరూపమగుచున్నది.

మం. శ్లో॥ స యథా వీణాయై వాద్యమానాయై నబాహ్యాఞ్ఛబ్దాన్ శక్నుయాద్గ్రహణాయ వీణాయైతు గ్రహణేన వీణావాదస్య వా శబ్దో గృహీతః [9]

తా:- అది యెట్లనగా వీణ వాయించుచుండగా, బాహ్యశబ్దములను తెలిసికొనుటకు వీలుకాదు. వీణావాద్య ధ్వని మాత్రమే తెలియుచున్నది. ఆ ప్రకారముగానే స్థితికాలమునందు పరబ్రహ్మము, సామాన్య వస్తువులకు వేఱుకాక పోవుటవలన సర్వము పరబ్రహ్మమాత్రముగానే తెలిసికొనుటకు వీలగుచున్నది.

మం. శ్లో॥ స యథా ర్ద్రైధాగ్నే రభ్యాహితాత్పృథగ్ధూమా వినిశ్చరన్త్యేవం వా అరేఽస్య మహతో భూతస్య నిశ్వసిత మేతద్యదృ గ్వేదో యజుర్వేదః సామవేదోఽ థర్వాఙ్గిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదశ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానాన్యస్యై వైతాని సర్వాణి నిశ్వసితాని [10]

తా:- ఆ దృష్టాంతము స్వీకరించదగినది. తడికట్టెలుగల అగ్నివలన, ధూమములు వేరు వేరుగా బయలు వెడలుచున్నవి. ఈ ప్రకారముగానే, ఓ మైత్రేయి ! ఈ ఎడతెగని పరమార్థముయొక్క నిట్టూర్పువంటివే ఈ ముందు చెప్పునవి. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వ వేదము, ఇతిహాసము, పురాణమును, సకలవిద్యలును, ఉపనిషత్తులు, శ్లోకములు, సూత్రములు, మంత్రములయొక్క వివరములును, వ్యాఖ్యానములును, ఇవియన్నియును లోకమునందు పురుషునియొక్క నిశ్వాసములవలెనే, అప్రయత్నముగా పరమాత్మ యొక్క నిశ్వాసములవలన కలిగినవి ఈ సమస్తము పరబ్రహ్మమే.

మం. శ్లో॥ స యథా సర్వాసామపాగ్ం సముద్ర ఏకాయన మేవగ్ం సర్వేషాగ్ం స్పర్శానాం త్వగేకాయనమేవగ్ం సర్వేషాగ్ం రసానాం జిహ్వైకాయన మేవగ్ం సర్వేషాగ్ం గన్ధానాగ్ం నాసికే కాయన మేవగ్ం సర్వేషాగ్ం రూపాణాం చక్షు రేకాయన మేవగ్ం సర్వేషాగ్ం శబ్దానాగ్ం శ్రోత్రమేకాయనమేవగ్ం సర్వేషాగ్ం సఙ్కల్పానాగ్ం మన ఏకాయనమేవగ్ం సర్వాసాగ్ం విద్యానాగ్ం హృదయమేకాయన మేవగ్ం సర్వేషాగ్ం కర్మణాగ్ం హస్తావేకాయనమేవగ్ం సర్వేషామానన్దానాముపస్థ ఏకాయన మేవగ్ం సర్వేషాగ్ం విసర్గాణాగ్ం పాయు రేకాయన మేవగ్ం సర్వేషామధ్వనాగ్ం పాదావేకాయనమేవగ్ం సర్వేషాగ్ం వేదానాగ్ం వాగేకాయనమ్ [11]

తా:- ఏ ప్రకారముగా నదీ వాపీ తటాకాదులయందున్న సమస్త జలములకును సముద్రమే ఏకస్వరూప

ంగా నిలయమగుచున్న దో, ఈ రీతిగానే మృదు కఠినాది సమస్త స్పర్శలకు త్వక్కును, మధురామ్లాది సమస్తరసము కు జిహ్వయును, సమస్తగంధములకు నాసికయును, సమస్తరూపములకు నేత్రమును, అన్ని శబ్దములకు శ్రోత్ర ము. సంకల్పములన్నిటికి మనస్సును,విద్యలన్నిటికి హృదయమును, కర్మలన్నిటికి హస్తములును, ఆనందములన్నిటికి జననియును, విసర్గములన్నిటికి పాయువును, మార్గములన్నింటికి పాదములును, వేదములన్నిటికి వాక్కును, వేఱుకాక స్ఫుటవలన ఆ విషయములు తామేయగుచున్నవి. ఈ రీతిగా సర్వేంద్రియములును తమ విషయములన్నిటితోను క్రమ ముగా ప్రళయమును పొంది మనోమాత్రమగుచున్నవి. మనస్సు విజ్ఞాన మాత్రమగుచున్నది. ఆ విజ్ఞాన స్వరూపము నీయందున్న ఉప్పుగడ్డరీతిగా నిరుపాధిక మగుటవలన, ప్రజ్ఞాన ఘనస్వరూపమగు పరమాత్మయందు విలీనమగుచున్నది.

౧౦. శ్లో॥ స యథా సైన్ధవఖిల్య ఉదకే ప్రాస్త ఉదకమేవానువిలీయేత, న హాస్యోద్గ్రహణాయేవ స్యాత్, యతో యతస్త్వాదదీత లవణమేవై వం వా అర ఇదం మహద్భూత మనన్తమపారం విజ్ఞానఘన ఏవ । ఏతేభ్యో భూతేభ్యః సముత్థాయ తాన్యేవాను వినశ్యతి న ప్రేత్య సంజ్ఞాస్తీత్యరే బ్రవీమీతి హోవాచ యాజ్ఞవల్క్యః [12]

తా:- జలమువలన బుట్టిన ఉప్పుబాయిని ఆ జలమునందుంచబడి, తిరిగి తీయుటకు ఎంత గొప్పవారైనను సమర్థుడుగాడు. ఆ నీటిని రుచిచూచి ఉప్పుగా తెలిసికొనవచ్చును. ఈ ప్రకారముగానే గొప్ప పారమార్థిక స్వరూపము నందు విజ్ఞానఘనస్వరూపమైన ఈజీవాత్మనిండియున్నాడు. నీటివలన కలిగిన సూర్యచంద్రాది ప్రతిబింబమువలెను, స్వచ్ఛమగు స్ఫటికమునకు రక్తపీతాది భావమువలెను, దేహేంద్రియ విషయాకారములుగా పరిణమించిన భూతములనుండి అజ్ఞానముచే నామరూపములు పుట్టి మరల ఆత్మయందే లీనమగుచున్నవి. శాస్త్రాచార్యోపదేశమైన బ్రహ్మవిద్యచేత, సముద్రమునలో సలిల ఫేన బుద్బుదాదికములు లీనమగు రీతిగా, అజ్ఞానముచే వచ్చిన ఆ జీవభావము నశించుచున్నది. ఇట్లు అజ్ఞానము నశించిన పిమ్మట జీవాత్మ, బ్రహ్మజ్ఞానముచేత స్వచ్ఛమైనదియు ప్రజ్ఞాన ఘనస్వరూపమునగు పర మాత్మయే యగుచున్నాడు. ఓ మైత్రేయి ! దేహేంద్రియాది సముదాయముల వలన ముక్తినిపొంది పరమాత్మ స్వరూప మైన వానికి, నేను, వీడు, వీని పుత్రుడు, నాక్షేత్రము, నాధనము, నేను సుఖముగలవాడను, నేను దుఃఖముగలవాడను అనెడి భిన్నభావములేదని యాజ్ఞవల్క్యమహాఋషి భార్యయైన మైత్రేయి నిమిత్తము పరమార్థస్వరూపమును బోధించెను.

౧౧.శ్లో॥ సాహోవాచ మైత్రేయ్యత్రైవ మా భగవానమూముహన్న ప్రేత్య సంజ్ఞాస్తీతి సహోవాచ యాజ్ఞవల్క్యో న వా అరేఽహం మోహం బ్రవీమ్యలం వా అర ఇదం విజ్ఞానాయ]13]

తా:- ఆ మైత్రేయి యిట్లు చెప్పెను. పూజ్యుడవైన నీవు ఈ పరబ్రహ్మమునందే, నేను మరణమును పొందినప్పుడు భేదభావము (నేను, వీడు, అనెడి మున్నగు లక్షణముగల విశేషసంజ్ఞ) లేదని భ్రమపెట్టియున్నావు. యాజ్ఞవల్క్యఋషి:- ఓ మైత్రేయి ! నేను భ్రమను చెప్పలేదు. ఈ చెప్పబడిన విజ్ఞానఘనస్వరూపము, తెలిసికొనుటకు సమర్థమగుచున్నది.

మం. శ్లో॥ యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి తదితర ఇతరం జిఘ్రతి, తదితర ఇతరగ్ంం శృణోతి, తదితర ఇతర మభివదతి, తదితర ఇతరం మనుతే, తదితర ఇతరం విజానాతి, యత్ర వా అస్య సర్వమాత్మైవా భూత్తత్కేన కం జిఘ్రేత్తత్కేన కం పశ్యేత్తత్కేన కగ్ంం శృణుయాత్తత్కేన క మభివదేత్తత్కేన కం మన్వీత, తత్కేన కం విజానీయాత్, యేనేదగ్ం సర్వం విజానాతి తం కేన విజానీయాత్, విజ్ఞాతారమరే కేన విజానీయాదితి [14]

తా:— ఓ మైత్రేయి! ఇదియే బ్రహ్మజ్ఞానము. ఇప్పుడు, ఇంతకుముందు, విజ్ఞానఘనస్వరూపమని చెప్పిన కేవలాత్మకు, అజ్ఞానములేదు. నామరూపక్రియాత్మకమైన దేహేంద్రియాది సంబంధముచేత కలిగిన జీవభావములో నేను, నీవు, అనెడి ద్వైతజ్ఞానము కలుగుచున్నది. బ్రహ్మజ్ఞానముచేత దేహేంద్రియాది సంబంధమువల్లనైన జీవభావమునశించి నప్పుడు ఈద్వైతజ్ఞానమును నశించుచున్నది. అవిద్యచేత కల్పింపబడిన దేహేంద్రియసంఘాతోపాధివలనబుట్టిన జీవభావమునందు ఆత్మ సర్వమును ద్వైతమువలెనే కనిపించుచున్నది. అప్పుడుచూచుట, ఆఘ్రాణించుట, వినుట, పలుకుట, తలంచుట, తెలిసికొనుట, ఇత్యాది ద్వైతజ్ఞానము కలుగుచున్నది. ఎప్పుడు బ్రహ్మవేత్తకు బ్రహ్మజ్ఞానముచేత సర్వము ఆత్మమాత్రమగుచున్నదో, అప్పుడుదేనిచేత దేనిని చూచును ? దేనిచేత దేనిని ఆఘ్రాణించును ? దేనిచేత దేనిని పలుకును ? దేనిచేత దేనిని వినును? దేనిచేత దేనిని తలంచును ? దేనిచేత దేనిని తెలిసికొనును ? ఎవనిచేత సర్వమును తెలిసికొనబడుచున్నదో, వానిని దేనిచేత తెలిసికొనవచ్చును ? ఓ మైత్రేయి ! సర్వమును తెలిసికొనునది విజ్ఞానమయాత్మయే.

చతుర్థాధ్యాయః — పఞ్చమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఇయం పృథివీ సర్వేషాం భూతానాం మధ్వస్యై పృథివ్యై సర్వాణి భూతాని మధు యశ్చాయమస్యాం పృథివ్యాం తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ంం శారీరస్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ సయోఽయమాత్మే దమమృతమిదం బ్రహ్మేదగ్ంం సర్వమ్ [1]

తా:- ఈ పృథివి సమస్త భూతములయొక్క (జీవులయొక్క) మధుస్వరూపమైనది. పృథివ్యాది లక్షణమైన ఈజగత్తంతయును పరస్పరము కార్యకారణమగుటవలన, అదే ప్రకారమగుటకు తగియున్నది. ఈ అర్థమే ఈబ్రాహ్మణమునందు ప్రకాశింపజేయబడుచున్నది. ఎందువలననగా ఈ ప్రసిద్ధమగుభూమి, బ్రహ్మ మొదలుకొని స్తంబపర్యంతముండెడి సమస్త ప్రాణులయొక్క కార్యమైయున్నది. సమస్తభూతములును ఈ భూమియొక్క కార్యము. ఈ భూమియందలి తేజస్స్వరూపుడును, అమృతస్వరూపుడునగు ఈ పురుషుడు దేహేంద్రియ సముదాయకర్తయగుచున్నాడు. ఈ శరీరమునందలి తేజస్స్వరూపుడును అమృతస్వరూపుడునగు జీవుడు ఆ ఆత్మస్వరూపమే. ఆత్మస్వరూపమే మైత్రేయి కొరకు చెప్పబడిన అమృతత్వ సాధనరూపమైన ఆత్మవిజ్ఞానము. ఇదియే పరబ్రహ్మస్వరూపము.

మం. శ్లో॥ ఇమా ఆపస్సర్వేషాం భూతానాం మధ్వాసామపాగ్ం సర్వాణి భూతాని మధు యశ్చాయమాస్వప్సు తేజోమయోఽమృతమయః పురుషోయశ్చాయమధ్యాత్మగ్ం రై (రే)తస స్తేజోమయోఽ మృతమయః పురుషోఽయమేవ స యోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [2]

తా:- ఈ సుప్రసిద్ధములగు జలములు సమస్త ప్రాణులయొక్క కార్యభూత సారాంశము. ఈ జలముల యందలి తేజోమయుడును, అమృతస్వరూపుడునగు పురుషుడే, ఈదేహేంద్రియ సముదాయ కర్తయందున్న రేతస్సంబంధుడు. తేజోమయుండును, అమృతస్వరూపుడునగు పురుషుడు వీడే. ఈతడే ఆ అత్మ స్వరూపము. ఈ ఆత్మస్వరూపమేదియో ఇదియే అమృత స్వరూపము, ఇదియే పరబ్రహ్మస్వరూపము, ఇదియే సర్వముగానున్నది.

మం. శ్లో॥ అయమగ్ని స్సర్వేషాం భూతానాం మధ్వస్యాగ్నేః సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిన్నగ్నౌ తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయమధ్యాత్మంవాఙ్మయ స్తేజోమయోఽ మృతమయః పురుషోఽయమేవ స యోఽయమాత్మేదమమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [3]

తా:- ఈ యగ్నియే సమస్తములైన భూతములయొక్క మధుస్వరూపము. సమస్త భూతములును ఈ అగ్నియొక్క మధుస్వరూపము. ఈ అగ్ని యందలి తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, దేహేంద్రియ సంఘాత కర్తయందున్న వాఙ్మయుడును తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, ఈ ఇద్దరును ఒక్కడే. ఈతడే ఆ అత్మస్వరూపము. ఇదియే అమృతస్వరూపము, ఇదియే పరబ్రహ్మ స్వరూపము. ఇదియే సమస్తసృష్టియు నగుచున్నది.

మం. శ్లో॥ అయం వాయు స్సర్వేషాం భూతానాం మధ్వ స్య వాయోః సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిన్వాయౌ తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయమధ్యాత్మం ప్రాణస్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [4]

తా:- ఈ వాయువు సమస్త భూతములయొక్క సారాంశము. సమస్తభూతములును, ఈ వాయువుయొక్క సారాంశము. ఈ వాయువునందున్న తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, దేహేంద్రియ సంఘాతకర్త యందున్న ప్రాణరూపుడును తేజోరూపుడును అమృతరూపుడునగు పురుషుడును ఇద్దరును ఆ అత్మస్వరూపమే. ఈ ఆత్మస్వరూపమే అమృతస్వరూపమును పరబ్రహ్మ స్వరూపమును సర్వమునయియున్నది.

మం. శ్లో॥ అయ మాదిత్యస్సర్వేషాం భూతానాం మధ్వస్యాదిత్యస్య సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిన్నాదిత్యే తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం చాక్షుషస్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽయ మాత్మేదమమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [5]

తా:- ఈ సూర్యుడు సమస్తభూతములయొక్క సారాంశము, సమస్తభూతములును ఈ సూర్యునియొక్క సారాంశము. ఈ సూర్యునియందున్న తేజోరూపుడును అమృతరూపుడునగు పురుషుడును, దేహేంద్రియసంఘాతకర్త యందున్న నేత్రసంబంధుడును తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, ఇద్దరూ ఆత్మస్వరూపమే. ఈ ఆత్మస్వరూపమే అమృతస్వరూపమును పరబ్రహ్మస్వరూపమును సమస్తమునయియున్నది. (ఆదిత్యుడు నేత్రాభిమానదేవత.)

మం. శ్లో॥ ఇమా దిశస్సర్వేషాం భూతానాం మధ్వాసాం దిశాగ్ం సర్వాణి భూతాని మధు యశ్చాయమాసు దిక్షు తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ం శ్రౌత్రః ప్రాతిశ్రుత్క స్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽయ మాత్మే దమమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [6]

తా:- ఈ దిక్కులన్నియు సమస్తభూతములయొక్క సారాంశము. సర్వభూతములును ఈదిక్కులయొక్క సారాంశమే. ఈ దిక్కులయందలి తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, ఈ దేహేంద్రియ సంఘాతకర్తయందు శ్రోత్రసంబంధుడు, సర్వము శ్రవణముచేయు తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, వీరిద్దరూ ఆత్మస్వరూపమే. ఈ ఆత్మస్వరూపమే అమృతస్వరూపమును పరబ్రహ్మ స్వరూపమును సర్వమునగుచున్నది. (దిక్కులు శ్రోత్రములకు దేవతలు.)

మం. శ్లో॥ అయం చన్ద్రస్సర్వేషాం భూతానాం మధ్వస్య చన్ద్రస్య సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిగ్ంశ్చన్ద్రే తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం మానస స్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ సయోఽయమాత్మేద మమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [7]

తా:- ఈ చంద్రుడు సర్వభూతముల సారాంశము. సమస్తభూతములును ఈ చంద్రునియొక్క సారాంశమే. ఈ చంద్రునియందలి తేజోమయుడు అమృతమయుడునగు పురుషుడును, దేహేంద్రియసంఘాతకర్తయందు మనస్సంబంధుడు తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, ఈ యిద్దరును పరమాత్మ స్వరూపమే. ఈ ఆత్మస్వరూపమే, అమృతరూపమును పరబ్రహ్మమును సర్వము నయియున్నది. (చంద్రుడు మనస్సునకు అధిదేవత.)

మం. శ్లో॥ ఇయం విద్యుత్సర్వేషాం భూతానాం మధ్వస్యై విద్యుతః సర్వాణి భూతాని మధు యశ్చాయమస్యాం విద్యుతి తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మం

తై జసస్తేజోమయో౽మృతమయః పురుషో౽యమేవ స యో౽యమాత్మేదమమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [8]

తా:- ఈ విద్యుత్తు సర్వభూతముల సారాంశము. సమస్తభూతములును ఈ విద్యుత్తుయొక్క సారాంశము. ఈ విద్యుత్తులోని తేజోమయుడు అమృతమయుడునగు పురుషుడును, దేహేంద్రియ సంఘాతకర్తయందు చర్మసంబంధుడును తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును ఈ యిద్దరు ఆ ఆత్మస్వరూపమే. ఈ ఆత్మస్వరూపమే అమృత రూపమును పరబ్రహ్మమును సమస్తసృష్టియునై యున్నది. (చర్మగతకాంతియే అధ్యాత్మ తైజస పురుషుడు.)

మం. శ్లో॥ అయగ్ం స్తనయిత్నుః సర్వేషాం భూతానాం మధ్వస్య స్తనయిత్నోః సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిగ్ం స్తనయిత్నౌ తేజోమయో౽మృతమయః పురుషో యశ్చాయమధ్యాత్మగ్ం శాబ్దస్సౌవర స్తేజోమయో౽మృతమయః పురుషో౽యమేవ సయో౽యమాత్మేదమమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [9]

తా:- ఈ మేఘగర్జనము సర్వభూతములసారమైయున్నది. సమస్తభూతములు మేఘగర్జనముయొక్క సారము. ఈ మేఘగర్జనమునందలి తేజోరూపుడును అమృతరూపుడునగు పురుషుడును దేహేంద్రియ సంఘాతకర్తయందున్న శబ్దరూపుడు సర్వరూపుడు, తేజోమయుడు, అమృతమయుడునగు పురుషుడును వీరిద్దరును ఆ ఆత్మస్వరూపమే. ఇదియే అమృతస్వరూపమును, పరబ్రహ్మస్వరూపమును సమస్తము నగుచున్నది.

మం. శ్లో॥ అయమాకాశ స్సర్వేషాం భూతానాం మధ్వ స్యాకాశస్య సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిన్నాకాశే తేజోమయో౽ మృతమయః పురుషో యశ్చాయ మధ్యాత్మగ్ం హృద్యాకాశస్తేజోమయో౽ మృతమయః పురుషో౽యమేవ స యో౽యమాత్మే దమమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [10]

తా:- ఈ ఆకాశము, సమస్త భూతములయొక్క మధుస్వరూపము. సమస్త భూతములు, ఈ ఆకాశము యొక్క మధుస్వరూపము. ఈ ఆకాశమునందు తేజోరూపుడును అమృతస్వరూపుడునగు ఈపురుషుడును,దేహేంద్రియ సంఘాతకర్తయొక్క హృదయమునందు, ఆకాశస్వరూపుడుగా తేజోరూపుడుగా అమృతస్వరూపుడుగానున్న పురుషుడును, ఇద్దరూ ఒకే ఆత్మస్వరూపము. ఈ ఆత్మస్వరూపమే అమృతస్వరూపమును పరబ్రహ్మస్వరూపమును సర్వము నగుచున్నది.

మం. శ్లో॥ అయం ధర్మ స్సర్వేషాం భూతానాం మధ్వస్య ధర్మస్య సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిన్ ధర్మే తేజోమయో౽మృతమయః పురుషో యశ్చాయమధ్యాత్మం

ధార్మస్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽయమాత్మేదమమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్ [11]

తా:- అపూర్వమను పేరుగల ఈ ధర్మము సమస్తభూతముల సారము. సమస్తభూతములును ఈ ధర్మముయొక్క సారము. భూమ్యాది భూతములయందలి సామాన్యధర్మమునందు తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, దేహేంద్రియ సంఘాతకర్తయందలి తేజోమయుడును అమృతమయుడునునగుపురుషుడును,ఇద్దరునూ, ఆ ఆత్మస్వరూపమే. ఇదియే అమృతస్వరూపమును పరబ్రహ్మమును సర్వము నగుచున్నది.

మం. శ్లో॥ ఇదగ్ం సత్యగ్ం సర్వేషాం భూతానాం మధ్వస్య సత్యస్య సర్వాణి భూతాని మధుయశ్చాఽయమస్మిన్సత్యే తేజోమయోఽమృతమయః పురుషో యశ్చాఽయమధ్యాత్మగ్ం సాత్యస్తేజోమయోఽ మృతమయః పురుషోఽయమేవ స యోఽయమాత్మే దమమృత మిదం బహ్మేదగ్ం సర్వమ్ [12]

తా:- ఈ సుప్రసిద్ధ సత్యము సమస్తభూతములయొక్క సారము. సర్వభూతములును ఈ సత్యము యొక్క సారమైయున్నవి. భూమ్యాదిభూతములయందలి క్రియారూపసత్యమునందు తేజోమయుడును అమృతమయుడు నగు పురుషుడును, దేహేంద్రియ సంఘాతమునందున్న సత్యస్వరూపుడు తేజోమయుడు అమృతమయుడునగు పురుషుడును, ఇద్దరూ ఆ ఆత్మస్వరూపమే. ఇదియే అమృతస్వరూపమును, పరబ్రహ్మస్వరూపమును, సర్వమునైయున్నది.

మం. శ్లో॥ ఇదం మానుషగ్ం సర్వేషాం భూతానాం మధ్వస్య మానుషస్య సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిన్మానుషే తేజోమయోఽమృతమయః పురుషోఽయశ్చాయమధ్యాత్మం మానుషస్తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽయ మాత్మేద మమృతమిదం బ్రహ్మేదగ్ం సర్వం [13]

తా:- ఈ మానుషజాతి సమస్తభూతములయొక్క సారము. సమస్తభూతములు ఈ మనుష్యజాతియొక్క సారమైయున్నవి. ఈ అన్యమగు మనుష్యజాతియందలి తేజోరూపుడు అమృతరూపుడునగు పురుషుడును, నిర్దేశించువాని యొక్క తన దేహేంద్రియాది సముదాయమునందలి మనుష్యజాతి సంబంధుడగు తేజోమయుడును అమృతమయుడునగు పురుషుడును, వీరిద్దరును పరమాత్మ స్వరూపమే. ఇదియే అమృతస్వరూపమును పరబ్రహ్మస్వరూపమును సమస్తము నయియున్నది.

మం. శ్లో॥ అయమాత్మా సర్వేషాం భూతానాం మధ్వస్యాత్మనః సర్వాణి భూతాని మధు యశ్చాయమస్మిన్నాత్మని తేజోమయోఽమృతమయః పురుషోయశ్చాయమాత్మా తేజోమయోఽమృతమయః పురుషోఽయమేవ స యోఽ యమాత్మేదమమృతమిదం బ్రహ్మే దగ్ం సర్వమ్ [14]

తా:- మానుషాదిజాతియొక్క దేహేంద్రియాది సంఘాతమగు ఈ ఆత్మస్వరూపము సమస్త భూతముల యొక్క మధుస్వరూపము. సమస్తభూతములును ఈ ఆత్మస్వరూపముయొక్క మధుస్వరూపము. ఈ దేహేంద్రియ సంఘాతాత్మయందు తేజోరూపుడును అమృతరూపుడునగు పురుషుడును, విజ్ఞానమయుడు తేజోమయుడును, అమృత మయుడునగు పురుషుడును ఇద్దరునూ ఆ ఆత్మస్వరూపమే. ఇవియే అమృతస్వరూపమును పరబ్రహ్మస్వరూపమును సర్వము నయియున్నది.

మం. శ్లో॥ స వా అయమాత్మా సర్వేషాం భూతానామధిపతి సర్వేషాం భూతానాగ్ం రాజా తద్యథా రథనాభౌ చ రథనేమౌ చారాః సర్వే సమర్పితా ఏవమేవాస్మిన్నాత్మని సర్వే ప్రాణా స్సర్వేలోకా స్సర్వే దేవా స్సర్వాణి భూతాని సర్వ ఏత ఆత్మాన స్సమర్పితాః [15]

తా:- ఆ సుప్రసిద్ధమగు ఈ విజ్ఞానాత్మ సమస్త భూతములకు నధిపతియును రాజు నగుచున్నది. అట్టి ఆత్మస్వరూపమునందు సర్వప్రాణులును, సమస్తలోకములును, సర్వదేవతలును, సర్వభూతములును, ఈ సమస్త ఆత్మ లును ఇవియన్నియును రథచక్రమునందున్న ఆకులువలెనే మధ్యలో అమర్చబడియున్నవి.

మం. శ్లో॥ ఇదంవై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ త దేతదృషిః పశ్యన్నవోచత్ తద్వాం నరా సనయేదగ్ం స ఉగ్రమావిష్కృణోమి తన్యతుర్న వృష్టిం। దధ్యఙ్ హ యన్మధ్వాఽథర్వణో వామశ్వస్య శీర్ష్ణా ప్రయదీమువాచేతి [16]

తా:- ఈ సుప్రసిద్ధమగు మధుస్వరూపమును, అథర్వణపుత్రుడగు దధ్యంగుడు అనువాడు, అశ్వినీదేవతల కొఱకు చెప్పెను. దీనిని మంత్రముగాగూడ ఉపదేశించెను. ఓ అశ్వినీదేవతలారా! మీ లాభము నిమిత్తము ఈ ఉగ్రమైన దంసమను పేరుగల ఆ కర్మను, పర్జన్యుడు వర్షించిన రీతిగా ప్రకటనచేయుచున్నాను అని చెప్పెను. ఇంద్రుడు ఈ మధుబ్రాహ్మణముచేత చెప్పబడుటవలన మధువనుపేరుగల బ్రహ్మవిద్యను ఎవరికి చెప్పకూడదనియు, చెప్పినచో నీ శిరస్సును ఛేదించుచున్నానని ఉపదేశ సమయమున ప్రతిజ్ఞచేసి నాకు చెప్పెను. కాబట్టి మీకు చెప్పుటకు భయపడు చున్నాను. ఆ భయము మీచేత పోగొట్టబడినయెడల మీకు ఆ మధువను పేరుగల బ్రహ్మవిద్యను ఉపదేశించుచున్నానని పలికెను. అప్పుడశ్వినీదేవతలు ఓ అథర్వణా! నీకాభయమెంత మాత్రమునులేదు. మేమిప్పుడు నీ శిరస్సును ఛేదించి వేరొకచోటపెట్టి అశ్వశిరస్సుతో నిన్ను కూర్చుచున్నాము. ఆ శిరస్సుతో మాకుపదేశించుమా! అని చెప్పిరి. ఇంద్రుడు కోపించి ఆ శిరస్సు ఛేదించినయెడల తిరిగి నీ శిరస్సును యథాప్రకారము కూర్చుచున్నాము. అని ప్రతిజ్ఞచేసి చెప్పి ఆ ప్రకారముచేసి అశ్వినీదేవతలు అథర్వణుడను దధ్యఙ్ అనువానివలన మధువను బ్రహ్మవిద్యను పొందిరి. (మధు విద్య గొప్పతనము తెలుపుటయే ఈ కథకు ప్రయోజనము.)

మం. శ్లో॥ ఇదం వైతన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ । తదేతదృషిః పశ్యన్నవోచత్ । ఆథర్వణాయాశ్వినౌ దధీచేఽశ్వ్యగ్ం శిరః ప్రత్యైరయతం । స వాం మధు ప్రవోచదృ తాయన్ త్వాష్ట్రం యద్దస్రావ పి కక్ష్యంవామితి [17]

తా:- అథర్వణ పుత్రుడగు దధ్యఙ్ అనువాడు ఆ సుప్రసిద్ధ మధుస్వరూపమును దేవ వైద్యులగు అశ్వినీ దేవతలకు చెప్పెను. మంత్రసిద్ధితో ఓ అశ్వినీదేవతలారా ! మీచేత దధ్యఙ్ అను మునికి అశ్వశిరస్సు లభించినది ఆ దధ్యఙ్ అను ఋషి తాను ముందు మీకు ఉపదేశించెదనని చెప్పిన వాగ్దానమును తప్పక, సత్యపాలనమందిచ్చగల వాడై,ప్రవర్గ్య కర్మాంగభూతమైన శిరశ్ఛేదన శిరస్సంధానాదిరూపమగు విజ్ఞానమును,రహస్యమైనపరమాత్మసంబంధమైన విజ్ఞానమును, మీకు బోధించియుండెను అని చెప్పెను.

మం. శ్లో॥ ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ తదేతదృషిః పశ్యన్నవోచత్ ।
పురశ్చక్రే ద్విపదః పురశ్చక్రే చతుష్పదః। పురః స పక్షీ భూత్వా పురః పురుష ఆవిశ
దితి॥ స వా అయం పురుషః సర్వాసు పూర్షు పురిశయో నైనేనకించనా నావృతం
నైనేన కించనా సంవృతమ్ [18]

తా:- దధ్యఙ్ అనుపేరుగల అథర్వణపుత్రుడు ఈ ప్రసిద్ధ మధుస్వరూపమును, దేవవైద్యులగు అశ్వినీదేవతలకు బోధించెను. అది మంత్రసిద్ధిని పొందినదని పలికెను. రెండు పాదములుగల శరీరములను (మనుష్య శరీరములను) సృజించెను. (ఆ ప్రకారముగానే) నాలుగు పాదములుగల, (పశు శరీరములను) చేసెను. ఆ ఈశ్వరుడు ముందుగా లింగశరీరముగా మారి అన్ని శరీరములను జీవరూపుడుగా ప్రవేశించెను. ఆ ప్రసిద్ధుడైన ఈ పురుషుడే, సమస్తదేహములయందు,పురశబ్దవాచ్యమగు దేహములయందుండువాడై, అంతటను నిండియున్నాడు. పురుషస్వరూపుడైన ఈశ్వరునిచేత కప్పబడనిదియును లోపల ప్రవేశింపబడనిదియును కొంచెమైననులేదు. ఇట్లు బాహ్యాంతరమును నామ రూపాత్మకమునగు దేహేంద్రియరూపముతోనున్నట్టి ఈశ్వరునిచేత నిండియుండనిది కొంచెమైనను లేకపోవుటవలన నీతనిని పూర్ణుడనియును పురుషుడనియు చెప్పుచున్నారు.

మం. శ్లో॥ ఇదం వై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ తదేతదృషిః పశ్యన్నవోచత్ ।
రూపగ్ం రూపం ప్రతిరూపో బభూవ తదస్య రూపం ప్రతిచక్షణాయ। ఇన్ద్రోమాయాభిః
పురురూప ఈయతే యుక్తా హ్యస్య హరయః శతా దశేతి । అయం వై హరయోఽయం
వై దశ చ సహస్రాణి బహూని చానన్తాని చ తదేతద్బ్రహ్మా పూర్వమనపరమన
న్తరమబాహ్య మయమాత్మా బ్రహ్మ సర్వానుభూరిత్యను శాసనమ్ [19]

తా:- దధ్యఙ్ అను పేరుగల అథర్వణ పుత్రుడగు ముని ఈ ప్రసిద్ధమగు మధుస్వరూపమును, దైవ వైద్యులగు అశ్వినీదేవతలకు బోధించెను. దీనిని మంత్రముగా ఉపదేశించెను. ఆ పరమేశ్వరుడు ఈ ఆత్మస్వరూపమును బోధించుట కొఱకు సమానమైన మరొకరూపమును ధరించెను. పరమేశ్వరుడు మాయాప్రజ్ఞలచేత అనేక రూపములు కలవాడగుచున్నాడు. ఈ పరమేశ్వరునికిగల ఇంద్రియములు, పదిగాను నూర్లుగాను అగుచున్నవి. అందువలన ఈ పరమేశ్వరుడే, ఇంద్రియములు. ఈ పరమేశ్వరుడే పదిగాను వేలుగాను, అనేకములుగాను, అంతములు లేనివి గను, అగుచున్నాడు. ఈ ఆత్మ అపూర్వము; పరములేనిది, అనంతరము, బాహ్యములేనిది. ఇదియే ఆ పరబ్రహ్మము. సర్వస్వరూపముతో సమస్తమును అనుభవించుచున్న ఈ ఆత్మయే పరబ్రహ్మస్వరూపము. అని ఉపదేశము.

చతుర్థాధ్యాయః—షష్ఠం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ వగ్ంశః పౌతిమాష్యో గౌపవనాద్గౌపవనః పౌతిమాష్యాత్పౌతిమాష్యో గౌపవనాద్గౌపవనః కౌశికాత్కౌశికః కౌణ్డిన్యాత్కౌణ్డిన్యః శాణ్డిల్యాచ్ఛాణ్డిల్యః కౌశికాచ్చ గౌతమాచ్చ గౌతమః [1] అగ్నివేశ్యాదాగ్నివేశ్యః శాణ్డిల్యాచ్చానభిమ్లాతా చ్చానభిమ్లాత అనభిమ్లాతా దానభిమ్లాత ఆనభిమ్లాతా దానభిమ్లాతో గౌతమాద్గౌతమః సైతవ ప్రాచీనయోగ్యా భ్యాగ్ం సైతవ ప్రాచీనయోగ్యో పారాశర్యాత్పారాశర్యో భారద్వాజా ద్భారద్వాజో భారద్వాజాచ్చ గౌతమాచ్చ గౌతమో భారద్వాజాద్భారద్వాజః పారాశర్యాత్పారాశర్యో బైజవాపాయనా ద్బైజవాపాయనః కౌశికాయనేః కౌశికాయనిః[2]

ఘృతకౌశికా ద్ఘృతకౌశికః పారాశర్యాయణా త్పారాశర్యాయణః పారాశర్యా త్పారాశర్యో జాతూకర్ణ్యాజ్జాతూకర్ణ్య ఆసురాయణాచ్చ యాస్కాచ్చాసురాయణ స్త్రైవణే స్త్రైవణి రౌపజన్ధనే రౌపజన్ధనిరాసురే రాసురిర్భారద్వాజా ద్భారద్వాజ ఆత్రేయా దాత్రే యో మాణ్టేర్మాణ్టిర్గౌతమాద్గౌతమో గౌతమాద్గౌతమో వాత్స్యాద్వాత్స్యః శాణ్డిల్యా చ్ఛాణ్డిల్యః కైశోర్యాత్కాప్యాత్కైశోర్యః కాప్యః కుమార హారీతాత్ కుమార హారీతో గాలవాద్గాలవో విదర్భి కౌణ్డిన్యాద్విదర్భి కౌణ్డిన్యో వత్సనపాతో బాభ్రవాద్వత్సనపాద్బాభ్రవః పథస్సౌభ రాత్పన్థాసౌభరో ఽ యాస్యాదాఙ్గిర సాద యాస్య ఆఙ్గిరస ఆభూతే స్త్వాష్ట్రాదాభూతిస్త్వాష్ట్రో విశ్వరూపాత్త్వాష్ట్రాద్విశ్వరూప స్త్వాష్ట్రో ఽ శ్విభ్యామశ్వినౌదధీచ ఆథర్వణాద్దధ్యఙ్ఙాథర్వ ణో ఽథర్వణో దైవాదథర్వాదైవో మృత్యోః ప్రాధ్వగ్ం సనాన్మృత్యుః ప్రాధ్వగ్ం సనః ప్రధ్వగ్ం సనాత్ప్రధ్వగ్ంసన ఏకఋషే రేకఋషి ర్విప్రచిత్తేర్వి ప్రచిత్తిర్వ్యష్టేర్వ్యష్టిస్సనారోః సనారుస్సనాతనాత్స నాతనస్సనకాత్సనకః పరమేష్ఠినః పరమేష్ఠీ బ్రహ్మణో బ్రహ్మ స్వయమ్భు బ్రహ్మణే నమః [3]

తా:- ఇంతవరకు బోధించియున్న బ్రహ్మవిద్యకు ఆచార్య పరంపర, గురుశిష్య పరంపర, పౌతిమాష్యఋషి నుండి వేదమను పేరుగల బ్రహ్మ పర్యంతము చెప్పబడినది. గురుశిష్యవంశ పరంపరలలో ఆద్యంతములయందు చేయదగిన ప్రార్థన, మంగళమును తెలియజేయుటకు అంతమునందు పరబ్రహ్మమును గురించి నమస్కారమని చెప్పబడినది.

(ఈ మంత్రములలో ఆచార్య ఋషుల పేర్లు గురుశిష్యపరంపరలోని పేర్లు మాత్రము క్రమముగా చెప్పబడినవి. అందు వలన ప్రత్యేకముగా తాత్పర్యము వ్రాయలేదు.)

పఞ్చమాధ్యాయః – ప్రథమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ జనకో హ వైదేహో బహుదక్షిణేన యజ్ఞేనేజే తత్ర హ కురుపాఞ్చాలానాం బ్రాహ్మణా అభిసమేతా బభూవుస్తస్య హ జనకస్య వైదేహస్య విజిజ్ఞాసా బభూవ కస్స్విదేషాం బ్రాహ్మణా నామనూచానతమ? ఇతి స హ గవాగ్ం సహస్రమవరురోధ దశ దశ పాదా ఏకైకస్యాః శృఙ్గయో రాబద్ధా బభూవుః [1]

తా:- (ఈ 5, 6 అధ్యాయములను యాజ్ఞవల్క్యకాండ లేక మునికాండ అని చెప్పెదరు.) విదేహ దేశపు జనకమహారాజు బహుళ దక్షిణ లొసగి అశ్వమేధ యజ్ఞమును జేసెను. కురుపాంచాల దేశమునుండి అనేకమంది బ్రాహ్మణ సత్తములా యజ్ఞమునకు వచ్చియుండిరి. వారియందు ఎవరు వేదజ్ఞులో (బ్రహ్మజ్ఞులో) తెలియ నిశ్చయించి వేయి గోవులను ఒక్కొక్క గోవునకు పది పది బంగారు నాణెముల వంతున, బంగారపు తొడుగులను, గోశృంగములకు అలంకరింపజేసి సిద్ధముగానుంచెను. (ఒక్కొక్క గోశృంగమునకు 5 బంగారు నాణెముల వంతున కట్టిరి.)

మం. శ్లో॥ తాన్ హోవాచ బ్రాహ్మణా భగవన్తో! యో వో బ్రహ్మిష్ఠః స ఏతా గా ఉదజతామితి। తే హ బ్రాహ్మణా న దధృషురథ హ యాజ్ఞవల్క్యః స్వమేవ బ్రహ్మచారిణమువాచైతాః సోమ్యోదజ సామశ్రవ ఇతి తా హోదాచకార తే హ బ్రాహ్మణాశ్చుక్రుధుః కథం నో బ్రహ్మిష్ఠో బ్రువీతేత్యథ హ జనకస్య వైదేహస్య హోతాశ్వలో బభూవ స హైనం పప్రచ్ఛ త్వం ను ఖలు నో యాజ్ఞవల్క్య బ్రహ్మిష్ఠోఽసీ3 ఇతి స హోవాచ నమో వయం బ్రహ్మిష్ఠాయ కుర్మో గోకామా ఏవ వయగ్ం స్మ ఇతి తగ్ం హ తత ఏవ ప్రష్టుం దధ్రే హోతాఽశ్వలః [2]

తా:- ఓ బ్రాహ్మణోత్తములారా! మీ అందఱియందు ఎవరు బ్రహ్మనిష్ఠులో వారీ గోవులను తీసికొని పోవచ్చునని మహారాజు అందఱికిని తెలియజేసెను. అప్పుడా గోవులను దోలుకొని పోవుటకా బ్రాహ్మణుల యందెవరికిని శక్తి చాలదయ్యెను. ధైర్యములేకపోయెను. యాజ్ఞవల్క్య మహాముని తన శిష్యుడగు సామశ్రవుడను నొక బ్రహ్మచారిని రమ్మని పిలిచి ఓ సౌమ్యా! ఈ గోవులను మన ఆశ్రమమునకు దోలుకొనిపొమ్మని ఆజ్ఞ జేసెను. మంచిదని అతడు గురువులు చెప్పిన రీతిగా గోవులను తోలుకొనిపోయెను. అచ్చట గూడిన యా బ్రాహ్మణులు ఇందఱిలో తానొక్కడే గొప్ప బ్రహ్మనిష్ఠుడనునది ఈతడెట్లు చెప్పెనని కుపితులైరి. జనకమహారాజు కడ అశ్వలుడను నొక ఋత్విజుడుండెను. ఆ యశ్వలుడు యాజ్ఞవల్క్యుని చూచి ఓ యాజ్ఞవల్క్యా! నీవే మా అందరికంటె గొప్ప బ్రహ్మవేత్తవు ఎట్లు అయితివని అడిగెను. ఇట్లడుగగా ఆ యాజ్ఞవల్క్యుడు ఆ అశ్వలునిగూర్చి మేము బ్రహ్మవేత్తను నమస్కరించు

చున్నాము. మేము బ్రహ్మవేత్తృత్వమునకు పణముగానుంచిన గోవులను గోకాములమై, తోలుకొనిపోతిమి గాని బ్రహ్మవేత్తృత్వమునందభిమానముతో తీసికొని పోలేదు; గనుక మేము గోవులను కోరువారమే అగుచున్నామని పరిహాసముగా పలికెను. ఇట్లు బ్రహ్మిష్ఠి పణమును గ్రహించుటవలన ఋత్విక్కగు అశ్వలుడు ఆ యాజ్ఞవల్క్యుని ప్రశ్నించుటకు ప్రయత్నించెను. (యాజ్ఞవల్క్యుడు యజుశ్శాఖాధ్యాపకుడైనను 4 వేదములయందును పారంగతుడు.)

మం. శ్లో॥ యాజ్ఞ వల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం మృత్యునాప్తగ్ం సర్వం మృత్యునాభి పన్నం కేన యజమానో మృత్యోరాప్తి మతిముచ్యత ఇతి హోత్ర ర్త్విజాగ్నినా వాచా వాగ్వై యజ్ఞస్య హోతా తద్యేయం వాక్ సోఽయమగ్నిః స హోతా స ముక్తి స్సాతిముక్తిః [3]

తా:— అశ్వలుడు: ఓ యాజ్ఞవల్క్యా! అగ్ని మొదలగు నీ సర్వము కర్మలక్షణమైన మృత్యువు చేత వ్యాపించి మృత్యువు స్వాధీనమైయున్నది. యజమాని ఏ సాధనముచేత మృత్యువును అతిక్రమించగలడు? యాజ్ఞవల్క్యుడు: ఓ అశ్వలా! యజమానివాక్కే హోతగాను, ఈ వాక్కే ఆ అగ్ని గాను, ఈ అగ్నియే ఆ హోతగాను తెలిసికొని హోతాగ్నులు రెంటిని అధిదైవతమగు అగ్ని రూపముతో చూచుటయే ముక్తి. అధిదేవతాస్వరూపమైన అగ్నిభావన యొక్క ప్రాప్తి అతిముక్తి. ఇట్లు యజమాని కర్మసాధనములగు హోతాగ్నుల రెంటిని అగ్నిస్వరూపముగా దర్శించుట చేత మృత్యువును అతిక్రమించి ప్రకాశించుచున్నాడు.

మం. శ్లో॥ యాజ్ఞ వల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వ మహోరాత్రాభ్యా మాప్తగ్ం సర్వ మహోరాత్రాభ్యామభిపన్నం కేన యజమానోఽ హోరాత్రయోరాప్తిమతి ముచ్యత ఇత్య ధ్వర్యుణ ర్త్విజా చక్షుషాఽఽదిత్యేన చక్షుర్వై యజ్ఞస్యాధ్వర్యు స్తద్యదిదం చక్షుః సోఽసావాదిత్యః సోఽధ్వర్యుః స ముక్తిః సాతిముక్తిః [4]

తా:— అశ్వలముని: అయ్యా! ఈ సమస్తమును రాత్రింబవళ్ళచే వ్యాప్తమైయున్నది. రాత్రింబవళ్ళకు వశమైయున్నది. యజమానుడు ఏ సాధనలచేత ఈ అహోరాత్రములను గడిపి మోక్షమును పొందును? యాజ్ఞవల్క్యముని: అధ్వర్యువను ఋత్విజునిచేతను నేత్రరూపుడను ఆదిత్యునిచేతను; చక్షుస్సే యజ్ఞముయొక్క అధ్వర్యుడు. ఈ నేత్రమే ఆదిత్యుడు. అదే అధ్వర్యుడు ముక్తియు అతిముక్తియుగూడ. ఇట్లు అధ్యాత్మరూపమైన చక్షుస్సను కర్మసాధనములగు ఆదిత్యాధ్వర్యులను ఒక్క అధిదేవతారూపమైన సూర్యస్వరూపముతో చూచుటయే మోక్షము.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం పూర్వపక్షాపర పక్షాభ్యా మాప్తగ్ం సర్వం పూర్వపక్షాపరపక్షాభ్యా మభిపన్నం కేన యాజమానః పూర్వపక్షాపరపక్షయోరాప్తి మతి ముచ్యత ఇత్యుద్గాత్ర ర్త్విజా వాయునా ప్రాణేన ప్రాణో వై యజ్ఞస్యో ద్గాతా తద్యోఽయం ప్రాణస్స వాయుః స ఉద్గాతా స ముక్తిః సాతిముక్తిః [5]

తా:– అశ్వలుడు: ఓ యాజ్ఞవల్క్యా! ఇదంతయును పూర్వపక్షము, అపర పక్షము; అనగా శుక్ల కృష్ణ పక్షములచే వ్యాపించియున్నది. ఇయ్యది పూర్వ అపర పక్షముల వశమైయున్నది. యజమానుడు ఏ సాధనమువలన ఈ రెండు పక్షములను దాటి మోక్షమును పొందును? యాజ్ఞ:- ప్రాణశక్తిచేతను ఉద్గాతయను వాయువుచేతను అతిక్రమించ వచ్చును. ప్రాణమే ఈ యజ్ఞముయొక్క ఉద్గాత. ఈ ప్రాణమే వాయువు. ఇదే ఉద్గాత. ఈ ప్రకారము అభేదముగా తెలిసికొనినచో అదియే మోక్షము. అదియే అతిముక్తి.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదమన్తరిక్షమనారమ్బణమివ కేనాక్రమేణ యజమానః స్వర్గం లోకమాక్రమత ఇతి బ్రహ్మణర్త్విజా మనసా చన్ద్రేణ మనో వై యజ్ఞస్య బ్రహ్మా తద్యదిదం మనః సోఽసౌ చన్ద్రః స బ్రహ్మా స ముక్తిః సాతిముక్తిరిత్యతి మోక్షా అథ సమ్పదః [6]

తా:– ఓ యాజ్ఞవల్క్యా! ఈ అంతరిక్షము ఎట్టి ఆధారములేనిదై కనిపించుచున్నది. యజమాని దేని యాధారముతో కర్మఫలమగు స్వర్గమునకు వెళ్ళుచున్నాడు? అని ప్రశ్నచేసెను. ఇట్లు ప్రశ్నించగా యాజ్ఞవల్క్యుడు ఓ అశ్వలుడా! యజమాని బ్రహ్మయను ఋత్విక్స్వరూపుడును మనోరూపుడునగు చంద్రునిచేత కర్మఫలమగు స్వర్గ లోకమునకుపోయి అతిముక్తుడగుచున్నాడు. యజమానియొక్క మనస్సే బ్రహ్మయను ఋత్విక్కు, అధ్యాత్మ స్వరూప మగు ఆ యజమానిమనస్సే అధిదైవతమగు ఈ చంద్రుడు. ఆ చంద్రుడే బ్రహ్మయను ఋత్విక్కు. ఈరీతిగా అధ్యాత్మ రూపమైన మనస్సును, కర్మసాధనమగు బ్రహ్మయను ఋత్విక్కును, చంద్రుడును ఒక్కటియగు (అధిదైవతమగు) రూపముతో చూచుటయే ముక్తి. ఈ ప్రకారము అతిముక్తులనుచెప్పి ఇప్పుడు కర్మసాధనములగు ఆజ్యాద్యాహుతి సంపా దన రూపమైన సంపత్తులను వివరించుచున్నారు. (యాగపర్యవేక్షకుని బ్రహ్మ అనెదరు.)

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ కతిభిరయమద్యర్గ్భిర్హోతాస్మిన్యజ్ఞే కరిష్యతీతి తిసృభిరితి కతమాస్తాస్తిస్ర ఇతి పురోఽనువాక్యా చ యాజ్యా చ శస్యైవ చ తృతీయా కిం తాభిర్జయతీతి యత్కించేదం ప్రాణభృదితి [7]

తా:– ఆ అశ్వలుడు ఓ యాజ్ఞవల్క్యా! యని పిలిచెను. ఈ ఋత్విక్కు, ఇప్పుడు ఈ యజ్ఞమునందు ఎన్ని ఋఙ్మంత్రములచేత హోత్రమును చేయుచున్నాడని ప్రశ్నించెను. యాజ్ఞవల్క్యుడు మూడింటిచేత, అని చెప్పెను, ఆ మూడును ఏవి? అని అశ్వలుడు ప్రశ్నించెను. ఒకటి పురోనువాక్యయనునది. రెండవది యాజ్యయును, మూడవది శస్యయనునదియును నగుచున్నవి. ఈ రీతిగా యాజ్ఞవల్క్యుడుత్తరము చెప్పెను. వానిచేత యజమాని ఏమి జయించు చున్నాడు? అని, అశ్వలుడు తిరిగి ప్రశ్నించెను. ఈ సమస్తమగు ప్రాణి సముదాయమును జయించుచున్నాడు అని, యాజ్ఞవల్క్యుడు జవాబు చెప్పెను.

మం. శ్లో॥ యాజ్ఞ వల్క్యేతి హోవాచ కత్యయమద్యాధ్వర్యురస్మిన్యజ్ఞ ఆహుతీర్హోష్యతీతి తిస్ర ఇతి కతమాస్తాస్తిస్ర ఇతి యాహుతా ఉజ్వలన్తి యా హుతా అతినేదన్తే యాహుతా అధి శేరతే కిం తాభిర్జయతీతి యా హుతా ఉజ్వలన్తి దేవలోకమేవ తాభిర్జయతి దీప్యత ఇవ హి దేవలోకో యాహుతా అతినేదన్తే పితృలోక మేవ తాభిర్జయత్యతీవ హి పితృ లోకో యా హుతా అధి శేరతే మనుష్య లోకమేవ తాభిర్జయత్యధ ఇవ హి మనుష్యలోకః [8]

తా:- అశ్వలుడు: ఈ యజ్ఞమునందు అధ్వర్యుడు ఎన్ని ఆహుతులను హోమము చేయుచున్నాడు? యాజ్ఞ: మూడు ఆహుతులను. అశ్వలుడు: ఆ ఆహుతులు ఏవి? యాజ్ఞ: మంటవలె పై కెగ ప్రాకు ఆహుతులు, అనగా ప్రజ్వలించునవి. ఎక్కువ శబ్దముచేయు ఆహుతులు. క్రింది భాగమునకు పోవు ఆహుతులు, అశ్వలుడు: ఆయజమానునకు ఇందుచే ఏ విజయము కలుగును? యాజ్ఞ: పైకిబోవు ఆహుతులచే దేవలోకమును జయించును. ఎందుకనగా, దేవలోకము ప్రకాశవంతమై యున్నది. ఎక్కువగా చప్పుడు చేయు ఆహుతులచే పితృలోకమును జయించును. ఎందుకనగా పితృలోకము ఎక్కువ శబ్దముచే నిండియుండును. క్రిందకుపోవు ఆహుతులచే మనుష్యలోకము జయించును. ఎందుకనగా మనుష్యలోకము దేవలోకాదులకు క్రింది భాగములో నున్నది.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ కతిభిరయమద్య బ్రహ్మ యజ్ఞం దక్షిణతో దేవతాభిర్గోపాయతీత్యేక యేతి కతమా సైకేతి మన ఏవేత్యనన్తం వై మనోఽనన్తా విశ్వే దేవా అనన్తమేవ స తేన లోకం జయతి [9]

తా:- అశ్వలుడు: ఈ బ్రహ్మయను ఋత్విక్కు దక్షిణదిక్కు నుండి యజ్ఞమునందు ఎందరు దేవతలచేత రక్షింపబడుచున్నాడు? యాజ్ఞవల్క్య: ఒక్క దేవతచేత రక్షింపబడుచున్నాడు. అశ్వల: ఆ దేవత ఎవరు? మనస్సే అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. మనస్సు ప్రసిద్ధముగా అనన్తమైనది. సమస్త దేవతలు అనన్తమైనవారు. ఆ బ్రహ్మయను ఋత్విక్కు, మనస్సునందు విశ్వే దేవ దృష్టితో ధ్యానించుటచేత అనన్తమైన లోకమును జయించుచున్నాడు.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ కత్యయమద్యోద్గాతాఽస్మిన్యజ్ఞే స్తోత్రియాస్తోష్యతీతి తిస్ర ఇతి కతమాస్తాస్తిస్ర ఇతిపురోఽనువాక్యా చ యాజ్యా చ శస్యైవ చ తృతీయా కతమాస్తా యా అధ్యాత్మ మితి ప్రాణఏవ పురోనువాక్యాఽపానో యాజ్యా వ్యానశ్శస్యా కింతాభిర్జయతీతి పృథివీలోక మేవ పురోనువాక్యయా జయత్యన్తరిక్షలోకం యాజ్యయా ద్యులోకగ్ంం శస్యయా తతో హ హోతాఽఽశ్వల ఉపరరామ [10]

తా:- అశ్వలుడు: ఓ యాజ్ఞవల్క్యా! యజ్ఞమునందు ఉద్గాతయను ఋత్విక్కు ఎన్ని ఋఙ్మంత్రములతో స్తుతించుచున్నాడు. యాజ్ఞవల్క్యుడు: ఓ అశ్వలుడా! పురోనువాక్యా, యాజ్యా, శస్యలను ఈ మూడు మంత్రములతో స్తోత్రమును చేయుచున్నాడు. అశ్వలుడు: ఆపురోనువాక్యాదులు మూడును అధ్యాత్మస్వరూపమగు దేహేంద్రియ సముదాయ కర్తృయందు ఎట్లున్నవి? యాజ్ఞవల్క్యుడు: అధ్యాత్మయందు ప్రాణమే పురోనువాక్య, అపానమే యాజ్య,వ్యానమే శస్యయనునది. అశ్వలుడు: ఈ మూడిచేతను ఉద్గాతయను ఋత్విక్కు ఏమి జయించుచున్నాడు? యాజ్ఞవల్క్యుడు: ఉద్గాత, ప్రాణరూపమైన పురోనువాక్య యనుదానిచే భూలోకమును, అపానరూపమగు యాజ్యయనుదానిచేత అంతరిక్ష లోకమును వ్యాన రూపమైన శస్యయను దానిచేత ద్యులోకమును జయించుచున్నాడు. యాజ్ఞవల్క్యుడీరీతిగా తానడిగిన ప్రశ్నలన్నిటికిని సమాధానము చెప్పుటవలన అశ్వలుడు విని తృప్తిచెంది శాంతించెను.

పంచమాధ్యాయః — ద్వితీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ హైనం జారత్కారవ ఆర్తభాగః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ కతి గ్రహాః కత్యతిగ్రహా ఇతి అష్టౌ గ్రహా అష్టావతి గ్రహా ఇతి య ఏ తే ఽ ష్టౌగ్రహా అష్టావతి గ్రహాః కతమే త ఇతి [1]

తా:- అనన్తరము, జరత్కారువంశోద్భవుడు ఋతుభాగుని పుత్రుడు, ఆర్తభాగుడు ఈ యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్యా! జ్ఞానసాధనములు మఱియు వాటి సహాయకమగు సాధనలు ఎన్నిగలవు? అనగా గ్రహములెన్ని? అతిగ్రహములెన్ని? యాజ్ఞ: గ్రహములు సాధనములు, ఎనిమిది. అతిగ్రహములు, సహాయకములు ఎనిమిది. ఆర్తభాగుడు: ఆ ఎనిమిది సాధనములు, మఱియు సహాయకములగు సాధనలు ఎయ్యవి?

మం. శ్లో॥ ప్రాణో వై గ్రహః సో ఽ పానేనాతిగ్రాహేణ గృహీతో ఽపానేన హి గన్ధాన్ జిఘ్రతి [2]

తా:- ఘ్రాణమే (ఇక్కడ ప్రాణశబ్దమునకు ఘ్రాణేన్ద్రియ మర్థము) గంధమును గ్రహించునది. ఆ ఘ్రాణేంద్రియము (ప్రాణము) వెలుపలకుపోవు వాయువు. ఇది సాధనము. ఇది అపానవాయువుచే ఎక్కువ బలముగలది యగును. అపానవాయువు నుండియే గంధము గ్రహింపబడును. గంధశక్తి వలననే మానవుడు సమస్తమును వాసన చూచు చున్నాడు. ఘ్రాణము గ్రహము. గంధము అతిగ్రహమని అర్థము.

మం. శ్లో॥ వాగ్వై గ్రహః స నామ్నాతి గ్రాహేణ గృహీతో వాచా హి నామాన్యభివదతి [3]

తా:- వాక్కు సాధనము గ్రహము. వక్తవ్య విషయమే అతిగ్రహము, ఆ వాక్కు అను గ్రహము, అతిగ్రహమగు వక్తవ్య విషయముచేత గ్రహింపబడినదై వ్యాపించియున్న ది. ఆ వాక్కు చేతనే లోకములో నామములన్నియు చెప్పబడుచున్నవి.

మం. శ్లో॥ జిహ్వా వై గ్రహః స రసేనాతి గ్రాహేణ గృహీతో జిహ్వయా హి రసాన్విజానాతి [4]

తా:- జిహ్వయే గ్రహము, దీనికి విషయమైన రసమే అతిగ్రహము. ఈ నాలుకయను గ్రహము, అతి గ్రహమగు రసముచేత గ్రహింపబడి వ్యాపించుచున్నది. అట్టి నాలుకచేతనే లోకము రసములను గ్రహించుచున్నది. అందువలన రసము అతిగ్రహమైనది.

మం. శ్లో॥ చక్షుర్వై గ్రహః స రూపేణాతి గ్రాహేణ గృహీత శ్చక్షుషా హి—రూపాణి పశ్యతి [5]

తా:- నేత్రమే గ్రహము, ఆ నేత్రమను గ్రహము, అతిగ్రహమగు రూపముచేత గ్రహింపబడినది; అందువలన నేత్రము చేతనే లోకము రూపములను చూచుచున్నది.

మం. శ్లో॥ శ్రోత్రం వై గ్రహః స శబ్దేనాతి గ్రాహేణ గృహీతః శ్రోత్రేణ హి శబ్దాన్ శృణోతి [6]

తా:- సాధనమగు శ్రోత్రమే గ్రహము, ఆ శ్రోత్రమునకు విషయమైన శబ్దమే అతిగ్రహము. ఆ శ్రోత్రమను గ్రహము, అతిగ్రహమగు శబ్దముచేత గ్రహింపబడి వ్యాపించుచున్నది. అందువలన శ్రోత్రముచేతనే లోకము శబ్దములను వినుచున్నది.

మం. శ్లో॥ మనో వై గ్రహః స కామేనాతిగ్రాహేణ గృహీతో మనసా హి కామాన్కామయతే [7]

తా:- సాధనమగు మనస్సే గ్రహము. ఆ మనస్సను గ్రహము, అతిగ్రహమగు, కామముచేత గ్రహింపబడినది. మనస్సు చేతనే, లోకము కామములను కోరుచున్నది.

మం. శ్లో॥ హస్తౌ వై గ్రహః స కర్మణాతి గ్రాహేణ గృహీతో హస్తాభ్యాగ్ం హి కర్మ కరోతి [8]

తా:- హస్తములే సాధనము అనగా గ్రహము, ఆ హస్తములను అతి గ్రహమగు కర్మచేత గ్రహింపబడినది; హస్తములచేతనే కర్మ జరుగుచున్నది గదా!

మం. శ్లో॥ త్వగ్వై గ్రహః స స్పర్శేనాతిగ్రాహేణ గృహీతస్త్వచా హి స్పర్శాన్వేదయత ఇత్యేతేఽష్టౌ గ్రహా అష్టావతి గ్రహాః [9]

తా:- త్వగింద్రియమే సాధనము. ఆ త్వగింద్రియవిషయమైన స్పర్శమే అతిగ్రహము. ఆ త్వగింద్రియమను గ్రహము అతిగ్రహమగు స్పర్శముచేతను గ్రహింపబడినదై వ్యాపించుచున్నది. అట్టి త్వగింద్రియముచేతనే స్పర్శ తెలియబడుచున్నది. ఆర్తభాగుడా! ఇట్లు త్వగింద్రియపర్యంతము చెప్పిన ఈ 8 గ్రహములు, స్పర్శ పర్యంతము చెప్పిన ఈ 8 అతిగ్రహములు తెలియవలెను అని యాజ్ఞవల్క్యుడు గ్రహాతి గ్రహములను వివరించెను.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వం మృత్యోరన్నం కా స్విత్సా దేవతా యస్యా మృత్యురన్న మత్యగ్నిర్వై మృత్యుః సోఽపామన్న మప పునర్మృత్యుం జయతి [10]

తా:- ఆర్తభాగుడు: ఓ యాజ్ఞవల్క్యా! ఈ సమస్తమును, మృత్యువునకు భోజనము అగుచున్నది మృత్యువు ఏదేవత కన్నమగుచున్నదో ఆ దేవతఏది? యాజ్ఞవల్క్యుడు: ఓ ఆర్తభాగా! అగ్నియే మృత్యువు. ఆ అగ్నియే ఉదకములకు భోజనము. ఈ ఆత్మజ్ఞానమువల్లనే పురుషుడు మరణమైన పిమ్మట తిరిగి జన్మమెత్తి మరల మరణమును పొందడు అని చెప్పెను.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియత ఉదస్మాత్ప్రాణాః క్రామన్త్యాహో 3 నేతి నేతి హోవాచ యాజ్ఞ వల్క్య ఉ త్రైవ సమవనీయన్తే స ఉచ్ఛ్వయత్యాధ్మాయత్యా ధ్మాతో మృత శ్శేతే [11]

తా:- ఆర్తభాగుడు: ఓ యాజ్ఞవల్క్యా! పరబ్రహ్మ వేత్తయగు పురుషుడు మరణమును పొందినపుడు ఆ పురుషుని ప్రాణములు లేచిపోవుచున్నవా? లేదా? యాజ్ఞవల్క్యుడు: ఓ ఆర్తభాగా! ఈ పురుషునియొక్క ప్రాణములు ఆ పరబ్రహ్మతత్త్వమునందు లీనమగుచున్నవి. అనంతరము ఈ పురుషుడు నిద్రపొందినవానివలె బాహ్యవాయువుచేత నిండిన వాడై నిశ్చేష్టితుడై యుండును. బంధము నశించుటతోడనే, ముక్తుడగువాడు ఎక్కడికి పోక అంతటను నిండి పరిపూర్ణుడగు చున్నాడు.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియతే కిమేనం న జహాతీతి నామేత్యనన్తం హవై నామానన్తా విశ్వే దేవా అనన్తమేవ స తేన లోకం జయతి [12]

తా:- ఆర్తభాగుడు: యాజ్ఞవల్క్యా! ఈ పురుషుడు మరణమును పొందిన పిమ్మట ఏమి మిగులుచున్నది యాజ్ఞవల్క్యుడు: నామము అనన్తమైనది. విశ్వేదేవులు అనన్తమైనవారు. నామమే మిగులుచున్నది. నిత్యత్వమే నామమునకు అనన్త్యత్వము. ఆపురుషుడు అనన్తమగు లోకమునే జయించుచున్నాడు. అనగా బ్రహ్మైక్యమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ యాజ్ఞ వల్క్యేతి హోవాచ యత్రాస్య పురుషస్య మృతస్యాగ్నిం వాగప్యేతి వాతం ప్రాణశ్చక్షురాదిత్యం మనశ్చన్ద్రం దిశః శ్రోత్రం పృథివీగ్ం శరీరమాకాశమాత్మా

షధీర్లోమాని వనస్పతీన్కేశా అప్సు లోహితం చ రేతశ్చ నిధీయతే క్వాయం తదా పురుషో భవతీత్యాహర సోమ్య హస్తమార్తభాగావా మేవైతస్య వేదిష్యావో న నావేతత్ సజన ఇతితౌ హోత్క్రమ్య మన్త్రయాఞ్చక్రాతే తౌ హ యదూచతుః కర్మ హైవ తదూచతు రథ యత్ప్రశశగ్ంసతుః కర్మహైవ తత్ప్రశశగ్ంసతుః పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపే నేతి తతో హ జారత్కారవ ఆర్తభాగ ఉపరరామ (13)

తా:- ఆర్తభాగుడు: ఓ యాజ్ఞవల్క్యా! మరణమును పొందిన అజ్ఞాని పురుషునియొక్క వాగింద్రియము అగ్నిని పొందుచున్నది. ప్రాణము, వాయువును పొందుచున్నది. నేత్రము సూర్యుని పొందుచున్నది. మనస్సు చంద్రుని యందును, శ్రోత్రము దిక్కులందును, శరీరము భూమియందును, జీవుడు హృదయాకాశమునందును, శరీర రోమములు ఓషధులయందును, రేతో రక్తములు జలములయందును ఒకటియై చేరిపోవునుగదా! ఆ పిమ్మట ఈ పురుషుడు ఎక్కడ నుండును? ఏ ఆశ్రయములో నుండును? ఎట్లు కార్య కారణరూప సంఘాతమగు దేహమును మరల స్వీకరించును? అని ప్రశ్న చేసెను. యాజ్ఞ: నీ హస్తము నిమ్ము. రారమ్ము. ఈ సమాధానము మన ఇరువురకు మాత్రమే తెలియ వలసినదై యున్నది, ఈ ప్రశ్నను ఇక్కడున్న జనసమూహములో చెప్పుట తగదని చెప్పుచు వాని హస్తమును బట్టు కొనెను. ఇరువురును ఏకాంతమునకువెళ్ళి విచారించిరి. ఏమనగా ఇయ్యది కర్మ విషయక మగు ప్రశంసయని మాత్రము తేలినది. పుణ్యకర్మచే మనుష్యుడు పుణ్యవంతుడగును. పాపకర్మచే పాపి యగును. ఇదియే రహస్యము. ఈ ప్రకారముగ విని జరత్కారుడను ఆర్తభాగు డుపశమించి శాంతముగా నుండెను. (అగ్ని మృత్యువు, అగ్నికి జలము మృత్యువు అని వర్ణింపబడెను.)

పఞ్చమాధ్యాయః — తృతీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ హైనం భుజ్యుర్లాహ్యాయనిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ। మద్రేషు చరకాః పర్యవ్రజామ తేపతఞ్జ(ఞ్చ)లస్య కాప్యస్య గృహానైమ తస్యాసీద్దుహితా గన్ధర్వ గృహీతా తమపృచ్ఛామకోఽసీతి సోఽబ్రవీత్సుధన్వాఽఽఙ్గిరస ఇతి తం యదా లోకా నామన్తాన పృచ్ఛామాథైనమబ్రూమ క్వ పారిక్షితా అభవన్నితి క్వ పారిక్షితా అభవన్స త్వా పృచ్ఛామి యాజ్ఞవల్క్య క్వ పారిక్షితా అభవన్నితి [1]

తా:- అనంతరము, లహ్యాని పుత్రుడగు భుజ్యువు అను పేరుగల ముని ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్యా! వేదాధ్యయన వ్రతమును ఆచరించుచున్న మేము మద్రదేశములయందు తిరుగుచున్న రోజులలో కపిగోత్రజుడగు పతంచలుడనువాని గృహమునకు ఒకసారి పోతిమి. ఆ పతంజలుడనువానికి గన్ధర్వగ్రహముచేత గ్రహింపబడిన (గంధర్వ గ్రహావిష్టమైన) పుత్రిక ఉండెను: ఆవేశించియున్న ఆ గంధర్వుని, నీవు ఎవడవు అని మేము ప్రశ్నించితిమి.

ఆ గంధర్వుడు, నేను అంగిరసగోత్రమునందు పుట్టిన సుధన్వుడను పేరుగలవాడనని చెప్పెను. ఆ గంధర్వుని లోకము యొక్క అవసానములను గురించి అడిగితిమి, మరియు పారిక్షితులు (అశ్వమేధయాగము చేసినవారు) ఏలోకమునందు ఉందురని గూడ ఆ గంధర్వుని అడిగితిమి. ఆ గంధర్వుడు, పారిక్షితులు (పరిక్షిత్పుత్రులు) ఎక్కడ ఉండిరో, ఆ వివరములన్నియు మాకు చెప్పియున్నాడు. ఇప్పుడు ఆ ప్రశ్ననే నిన్ను నేను అడుగుచున్నాను. యాజ్ఞవల్క్యా! నీవు పూర్తి వివరములను మాకు చెప్పుము. (అని, భుజ్యువు అనువాడు ప్రశ్నించెను.)

మం. శ్లో॥ స హోవాచోవాచ వై సో ఽ గచ్ఛన్వైతే తద్యత్రాశ్వమేధయాజినో గచ్ఛన్తీతి
క్వన్వశ్వ మేధయాజినో గచ్ఛన్తీతి ద్వాత్రిగ్ంశతం వై దేవరథాహ్న్యన్యయం లోక
స్తగ్ం సమన్తం పృథివీ ద్విస్తావత్పర్యేతి తాగ్ం సమన్తం పృథివీం ద్విస్తావత్స
ముద్రః ప ర్యేతి తద్యావతీ క్షురస్య ధారా యావ ద్వా మక్షికాయాః పత్రం తావా
నన్తరేణాకాశస్తానిన్ద్రః సుపర్ణో భూత్వా వాయవే ప్రాయచ్ఛత్తా న్వాయురాత్మని
ధిత్వా తత్రాగమయద్యత్రాశ్వమేధ యాజినోఽభవ న్నిత్యేవమివ వైస వాయుమేవ
ప్రశశగ్ంస తస్మాద్వాయురేవ వ్యష్టిర్వాయు స్సమష్టిరప పునర్మృత్యుం జయతి య
ఏవం వేద తతో హ భుజ్యుర్లాహ్యాయని రుపరరామ [2]

తా:- యాజ్ఞ: అశ్వమేధయాగము చేసినవారు పోవుచోటునకే వీరుగూడ పోవుదురని ఆ గంధర్వుడు మీకు చెప్పియే యుండును. అంతమాత్రమే సరిపోవును. భుజ్యు: ఓ మునీ! ఆ అశ్వమేధ యాజులు ఎచ్చటికి వెళ్ళుదురు? యాజ్ఞ: అయ్యా! సూర్యుని రథము 32 రోజులకు ఎంత నడువగలుగునో అంత ఈ మానవ లోకము విస్తారము గలదై యున్నది. ఈ భూమి దానికి రెండింతలు ప్రమాణముచే లోకమును నిండియున్నది. ఈ భూమియొక్క చుట్టుప్రక్కలును దానికి రెండింతలు సముద్రము చుట్టియున్నది. అచ్చట కత్తియొక్క వాడికొనభాగమంత, లేక చిన్న ఈగ రెక్కయంత పలుచని ఆకాశము గలదు. దేవేంద్రుడు తాను పక్షియై ఆ పారిక్షితులను తీసికొని వెళ్ళి వాయువశమున స్వాధీనము చేయును. వాయువు తనయందు లీనము చేసికొని అశ్వమేధయాగము చేసినవారు పోవు చోటునకు వీరినిగూడ చేర్చును. ఈ విధముగ గంధర్వుడు వాయువును పొగడెను. అందువల్లనే వాయువు వ్యష్టియు మరియు సమష్టియునై యున్నది. దీనిని తెలిసినవాడు మృత్యువును జయించును. ఈ రీతిగా యాజ్ఞవల్క్యుడు తన ప్రశ్నలను నిర్ణయించి చెప్పుటవలన లహ్యుని పుత్రుడగు భుజ్యువనుముని శాంతించి మిన్నక యుండెను.

పంచమాధ్యాయః — చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ హైనముషస్తశ్చాక్రాయణః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్సాక్షాద
పరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరస్తం మే వ్యాచక్ష్వేత్యేష త ఆత్మా సర్వాన్తరః

కతమో యాజ్ఞవల్క్య సర్వాన్తరో యః ప్రాణేన ప్రాణితి స త ఆత్మా సర్వాన్తరో యో ఽ పానేనాపానితి స త ఆత్మా సర్వాన్తరో యో వ్యానేన వ్యానితి స త ఆత్మా సర్వాన్తరో య ఉదానే నో దానితి స త ఆత్మా సర్వాన్తర ఏష త ఆత్మా సర్వాన్తరః [1]

తా:- ఆపిమ్మట చక్రుని పుత్రుడగు ఉషస్తుడను ముని యాజ్ఞవల్క్యుని అడిగెను.ఓయాజ్ఞవల్క్యా! ద్రష్టయగు వానికి సమీపమైనదియును ప్రత్యక్షమైనదియునగు పరబ్రహ్మము, సమస్తమునకు అంతరమునందుండు ఆత్మ స్వరూపము; అట్టి ఆత్మస్వరూపమును, నాకు స్పష్టముగా చెప్పుమాయని కోరెను. దేహేంద్రియ సంఘాతమగు నీయొక్క ఆత్మ, సమస్తమునకు లోపలనుండునది. అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. ఓ యాజ్ఞవల్క్యా! సమస్తమునకు లోపల నున్న నాయొక్క ఆత్మ ఎక్కడనున్నది? అని ఉషస్తుడు మరల ప్రశ్నించెను. ఓ ఉషస్తుడా! దేనిచేత నీ ముఖము, నాసికా సంచారముగల ప్రాణవాయువు, ప్రాణవ్యాపారమును పొందింపబడుచున్నదో, అదియే నీ దేహేంద్రియాది సంఘాతమునకు విజ్ఞానమయమగు ఆత్మస్వరూపము. ఈ రీతిగానే, దేనిచేత నీయొక్క అపానవ్యానోదానములును, వాని వాని వ్యాపారములను పొందింపబడుచున్నవో, అదియే విజ్ఞానమయమగు నీ ఆత్మస్వరూపము. దేహేంద్రియాది విలక్షణమైన అట్టి విజ్ఞాన మయాత్మచే దేహేంద్రియ సంఘాతము, ప్రాణవ్యాపారమును పొందుచున్నది. కనుక ఈ దేహేంద్రియాది సముదాయమున కంటె వేరగు విజ్ఞానమయమగు ఆత్మయున్నది. ఇదియే సర్వాన్తరమగు నీయొక్క ఆత్మయని యాజ్ఞవల్క్యుడు బోధించెను.

మం. శ్లో॥ స హోవాచోషస్తశ్చాక్రాయణో యథా విబ్రూయాదసౌ గౌర సావశ్వ ఇత్యేవ మేవై తద్వ్యపదిష్టం భవతి య దేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తర స్తం మేవ్యాచక్ష్వేత్యేష త ఆత్మా సర్వాన్తరః కతమో యాజ్ఞవల్క్య సర్వాన్తరః న దృష్టేర్ద్రష్టారం పశ్యేర్న శ్రుతేః శ్రోతారగ్ం శృణుయాన్న మతేర్మన్తారం మన్వీథా న విజ్ఞాతేర్విజ్ఞాతారం విజానీయాః ఏష త ఆత్మా సర్వాన్తరో ఽ తో ఽన్యదార్తంతతో హోషస్తశ్చాక్రాయణ ఉపరరామ [2]

తా - ఉషస్తుడు: యాజ్ఞవల్క్యా! ఇది గోవు, ఇది అశ్వమని చెప్పునట్లు నీవు ఈ బ్రహ్మమును గురించి పర్ణించియున్నావు. సర్వసాక్షియు, అపరోక్షుడును, సర్వాంతర్యామియు, నగు ఆ బ్రహ్మమును గూర్చి నాకు మరల విపులముగా వివరించుము. యాజ్ఞ: నీ ఆత్మయే సర్వాంతరుడై యున్నాడు. సర్వాంతర్యామియే నీ ఆత్మ. సర్వమును చూచు దృగ్రూప మగు పరబ్రహ్మమును ఈ నీ చూపుచే చూడజాలవు. విను శక్తినే వినువానిని నీవు శ్రవణముచేయ జాలవు. విచారించు శక్తినే విచారించు వానిని విచారింపజాలవు. తెలిసికొను శక్తినే తెలియువానిని నీవు తెలియలేవు. ఈ నీయొక్క ఆత్మయే సర్వాంతరుడు. సర్వాంతమున నుండు వాడే ఆత్మ. ఈ పరమసత్యమును విడిచి తక్కినదెల్ల శుక్తి రజతమువలె మిథ్య; భ్రాంతి, లేక వినాశ శీలమని అర్థము. ఈ ప్రకారముగ విని ఉషస్తుడు (చాక్రాయణుడు) శాంతించి మిన్నక యుండెను.

పంచమాధ్యాయః - పంచమం బ్రాహ్మణమ్

మం: శ్లో॥ అథ హైనం కహోళః కౌషీతకేయః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ య దేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తర స్తం మే వ్యాచక్ష్వే త్యేష త ఆత్మా సర్వాన్తరః కతమో యాజ్ఞవల్క్య సర్వాన్తరో యోఽశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుమత్యేతి। ఏతం వైతమాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయ। అథభిక్షాచర్యం చరన్తి యా హ్యేవ పుత్రైషణా సా విత్తైషణా యా విత్తైషణా సా లోకైషణోభే హ్యేతే ఏషణే ఏవభవతః। తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిర మౌనం చ మౌనం చ నిర్విద్యాఽథ బ్రాహ్మణః స బ్రాహ్మణః కేన స్యాద్యేన స్యాత్తేనేదృశ ఏవాతోఽన్యదార్తం తతో హ కహోళః కౌషీత కేయ ఉపరరామ

తా:- కుషీతకముని పుత్రుడు కహోళుదనువాడు యాజ్ఞవల్క్యుని, ఓ యాజ్ఞవల్క్యా! యని పిలిచి, సన్నిహితమై ప్రత్యక్షముగా నుండు పరబ్రహ్మస్వరూపమును,సర్వాంతరమగు ప్రత్యగాత్మ స్వరూపమగు ఆ ఆత్మస్వరూపమును నాకు విస్పష్టముగా జెప్పుమా యని కోరెను. యాజ్ఞ: ఓ కహోళుడా! నీయొక్క ఈ ఆత్మరూపము సర్వాంతరమైనది. కహోళుడు: యాజ్ఞవల్క్యా! సర్వాంతరమగు నా ఆత్మస్వరూపము ఏది? యాజ్ఞ: ఓ కహోళుడా! ప్రాణ మనశ్శరీరములే అధికరణములుగాగల క్షుత్పిపాసలును, శోకమోహములును, జరామరణములును, ప్రాణులయందు అహోరాత్రములువలె, సముద్రతరంగములువలె నున్నవై సంసారమని చెప్పబడుచున్నవి. బ్రహ్మాది స్తంబపర్యంతముండెడి జీవులయొక్క క్షుత్పిపాసాదులచేత సమీపమును ప్రత్యక్షమును సర్వాస్తమునగు ఆత్మస్వరూపము. (మేఘముయొక్క మాలిన్యము ఆకాశము స్పృశింపలేని రీతిగా) మాలిన్యమును చెందుటలేదు.

ఇట్టి పరబ్రహ్మ స్వరూపమును తెలిసిన బ్రహ్మజ్ఞానులు ఈషణత్రయ విరక్తులై దేహపోషణార్థమై భిక్షాచరణమును మాత్రము చేయుచున్నారు. ఇట్లు బ్రహ్మజ్ఞానులు ఆత్మజ్ఞానమును తెలిసికొని కర్మను, కర్మసాధనమును, విడిచి, సన్యసించి, భిక్షాచరణమును చేయవలెను. బ్రహ్మవేత్త ఆత్మ విజ్ఞానమును ఆచార్యాగమములవలన నిశ్శేషముగా దెలిసికొని సమస్తమైన విషయములయొక్క దృష్టిని తిరస్కరించవలెను. ఈ రీతిగా ఆత్మవిజ్ఞానమును అనాత్మ జ్ఞానము దృష్టిని తిరస్కరించుటను, నిశ్శేషముగా దెలిసికొని జ్ఞాని కృతకృత్యుడగుచున్నాడు. స్వరూపముగాగల అమౌనమును (మునిభావమగు మౌనమును) నిశ్శేషముగాదెలిసికొని సమస్తము బ్రహ్మస్వరూపమే యనెడి జ్ఞానముగల బ్రాహ్మణుడగుచున్నాడు. అట్టి బ్రాహ్మణుడు ఈ పూర్వము చెప్పిన ఆచరణముచేతనే యగుచున్నాడు. ఈషణత్రయ లక్షణమగు వస్తువు, స్వప్న మాయా మరీచ్యుదకములకు సమానమై నశించుచున్నది. ఇట్లు యాజ్ఞవల్క్యుడు తాను చేసిన ప్రశ్నను నిర్ణయించి చెప్పుటవలన కౌషీతక పుత్రుడగు కహోళుడు వేరొక ప్రశ్నను వేయుటమాని శాంతించి మిన్నకయుండెను.

పంచమాధ్యాయః – షష్ఠం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ హైనం గార్గీవాచక్నవీ పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదగ్ం సర్వమప్స్వోతం చ ప్రోతం చ కస్మిన్ను ఖల్వాప ఓతాశ్చ ప్రోతాశ్చేతి। వాయౌ గార్గీతి కస్మిన్ను ఖలు వాయురోతశ్చ ప్రోతశ్చేత్యన్తరిక్షలోకేషు గార్గీతి కస్మిన్ను ఖల్వన్తరిక్షలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి గన్ధర్వలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు గన్ధర్వలోకా ఓతాశ్చ ప్రోతాశ్చే త్యాదిత్యలోకేషు గార్గీతి కస్మిన్ను ఖల్వాదిత్యలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి చన్ద్రలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు చన్ద్రలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి నక్షత్రలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు నక్షత్రలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి దేవలోకేషు గార్గీతి 'కస్మిన్ను ఖలు దేవలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతీన్ద్రలోకేషు గార్గీతి కస్మిన్ను ఖల్విన్ద్రలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి ప్రజాపతిలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు ప్రజాపతిలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి బ్రహ్మలోకేషు గార్గీతి కస్మిన్ను ఖలు బ్రహ్మలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి సహోవాచ గార్గి మాతిప్రాక్షీర్మాతేమూర్ధా వ్యపప్తదనతి ప్రశ్న్యాంవై దేవతా మతిపృచ్ఛసి గార్గి మాతిప్రాక్షీరితి తతో హ గార్గీ వాచక్నవ్యుపరరామ [1]

తా:- ఆ పిమ్మట వచక్నుని పుత్రికయగు గార్గి లేచి యాజ్ఞవల్క్యా! ఈ సమస్త వస్తు జాతము జలమునందు ఓత ప్రోతమైయున్నది గదా ! ఆ జలము దేనియందు ఓతప్రోతభావము నొందియున్నది? అనగా ఉదకములకు ఆధారమెయ్యది?యాజ్ఞవల్క్యుడు: అది వాయువునందు ఓత ప్రోతమైయున్నది. ఇచ్చట జలమునకు పిదప అగ్నియని చెప్పని కారణమేమనిన అగ్నికి భూజలముల సంబంధము లేక స్థితిలేదు. కావున అగ్ని ఈ రెండిటియందు అంతర్గతమని ఊహింపవలయును. గార్గి: ఆ వాయువు దేనియందు ఓతప్రోత భావము నొందియున్నది? (ఇట్లు ఒక్కొక్క భూతమును గురించి గార్గి ప్రశ్నించుచుండుటవలన ఇచ్చట మొత్తము అన్నిటికిని ఒకేసారిగా సమాధానము వ్రాయబడుచున్నది.) యాజ్ఞవల్క్యుడు: వాయువు అంతరిక్షమునందును, అంతరిక్షము గంధర్వలోకమునందును, గంధర్వలోకము ఆదిత్యుని లోకమునందును, ఆదిత్య లోకము చంద్రలోకమునందును,చంద్రలోకము నక్షత్ర లోకమునందును; నక్షత్రలోకము దేవలోకమునందును, దేవలోకము ఇంద్రలోకమునందును, ఇంద్రలోకము ప్రజాపతిలోకమునందును, ప్రజాపతిలోకము బ్రహ్మలోకమునందును, ఓత ప్రోతభావము నొందియున్నది. బ్రహ్మలోకముదేనియందు ఓత ప్రోతమైయున్నదని గార్గియడుగగా ఓ గార్గీ ! ఇక అడుగకుము. ఇంతవఱకు అడిగినది సబబు న్యాయము.సర్వమునకు అతీతమై బ్రహ్మవస్తువు మాత్రమే గలదు. అదే సర్వము. దానిని చెప్పుటకు సాధ్యము కాదు. తర్కించుటకు సర్వము

గానిదియు, ఆగమ ప్రమాణముచే దెలిసికొనదగినదియునగు దేవతా స్వరూపమును తెలిసికొనుటకు, పూర్వమువలెనే ప్రశ్నించగూడదు. ఓ గార్గి! ఇట్లు న్యాయము నతిక్రమించి ప్రశ్నము చేసితివేని నీ శిరస్సు పగిలి క్రిందపడును. అందువలన నీవు బ్రతికియుండుటకు కోరిక కలదానవైనచో ఈ ప్రశ్నమును చేయకుమాయని పలుకగా, వచక్నుని పుత్రికయగు గార్గి మరొక ప్రశ్నము చేయక మిన్నకయుండెను.

పంచమాధ్యాయః — సప్తమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ హైనముద్దాలక ఆరుణిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ మద్రే ష్వవసామ పతంచలస్య కాప్యస్య గృహేషు యజ్ఞమధీయానా స్తస్యాసీ ద్భార్యా గంధర్వ గృహీతా తమపృచ్ఛామకోఽసీతి సోఽబ్రవీత్ కబన్ధ ఆథర్వణ ఇతి సోఽబ్రవీత్పతఞ్జలం కాప్యం యాజ్ఞికాగ్ంశ్చ వేత్థ ను త్వం కాప్య తత్సూత్రం యేనాయం చ లోకః పరశ్చ లోకః సర్వాణి చ భూతాని సన్దృబ్ధాని భవన్తీతి సోఽబ్రవీత్పతంచలః కాప్యోనాహం తం భగవన్వే దేతి। సోఽబ్రవీత్పతఞ్జలం కాప్యం యాజ్ఞికాగ్ంశ్చ వేత్థ ను త్వం కాప్య తమన్తర్యామిణం య ఇమం చ లోకం పరం చ లోకగ్ం సర్వాణి చ భూతాని యోఽన్తరో యమయతీత సోఽబ్రవీత్పతంచలః కాప్యోనాహంతం భగవన్వేదేతి సోఽబ్రవీత్పతంచలం కాప్యం యాజ్ఞికాగ్ంశ్చ యో వై తత్కాప్య సూత్రం విద్యాత్తం చాన్తర్యామిణమితి స బ్రహ్మవిత్స లోకవిత్స దేవవిత్స వేదవిత్స భూతవిత్స ఆత్మవిత్స సర్వవిదితి తేభ్యోఽబ్రవీత్తదహం వేద తచ్చేత్త్వం యాజ్ఞవల్క్య సూత్రమవిద్వాగ్ం స్తంచాన్తర్యామిణం బ్రహ్మగవీ రుదజసేమూర్ధా తే విపతిష్యతీతి వేద వా అహం గౌతమ తత్సూత్రం తం చాన్తర్యామిణమితి యో వా ఇదం కశ్చిద్బ్రూయా ద్వేద వేదేతి యథా వేత్థ తథా బ్రూహీతి [1]

తా:— ఆ పిమ్మట అరుణిపుత్రుడగు ఉద్దాలకుడనుముని ఈ యాజ్ఞవల్క్యుని ప్రశ్నించెను. ఓ యాజ్ఞవల్క్యా! మేము ఒకప్పుడు మద్రదేశములయందు కపిగోత్రోత్పన్నుడైన పతంచలునియొక్క గృహమునందు, యజ్ఞశాస్త్రమును (కల్పసూత్రమును) అధ్యయనము చేయుటకై నివసించియుంటిమి. ఆ పతంచలుని భార్య యొడల మీద గంధర్వుడు ఆవేశమగుచుండెను. నీ వెవరని మేమడిగితిమి. నేను అథర్వణపుత్రుడగు కబంధుడనని ఆ గంధర్వుడు చెప్పెను. మఱియు నా గంధర్వుడు పతంచలుని, యాజ్ఞికులను చూచి ఇట్లడిగెను. ఓ కాప్యుడా! ఈలోకము పరలోకము మఱియు సర్వభూతములు ఏ సూత్రముచే కట్టుపడియున్నవో నీకు తెలియునా ? యని అడిగెను. అంత పతంచలుడు భగవన్ నాకు తెలియదని బదులు చెప్పెను. మరల గంధర్వుడు పతంచలుని చూచి ఎవడీ లోక పరలోకములను, మఱియు సమస్తభూతములకు అంతర్యామియై నియమనము చేయుచున్నాడో, ఆ అంతర్యామిని నీ వెఱుగుదువా ? యనెను.

పతంజలుడు ఓ భగవాన్ ! నాకు తెలియదని బదులుచెప్పెను. ఓ కాప్యుడా ! ఎవడు ఈ సూత్రమును మఱియు అంతర్యామిని తెలిసికొని యున్నాడో, అతడే బ్రహ్మమును లోకములను దేవతలను వేదములను భూతములను ఆత్మను సర్వమును తెలిసినవాడని గంధర్వుడు మరల జెప్పెను. ఈ జ్ఞానమును ప్రార్థనా పూర్వకముగ అతనినుండి తెలిసికొంటిమి. యాజ్ఞవల్క్యా! నీవు ఆ సూత్రముయొక్క మఱియు అంతర్యామియొక్క జ్ఞానములేకయే, జ్ఞానులకుమాత్రమే చెల్లదగిన గోవులను తీసికొనిపోయిన నీ శిరస్సు పగిలిపోవును. యాజ్ఞ : ఓ గౌతముడా ! ఆ సూత్రమును మఱియు అంతర్యామి తత్త్వమును నాకు పూర్తిగా తెలిసియున్నది. ఆరుణి: నాకు దెలియును నాకు దెలియును అని అందఱును చెప్పగలరు. అట్లైన - నీకు తెలిసియుండినదో - చెప్పుము, మేము చూడవలెను.

మం. శ్లో॥ స హోవాచ వాయుర్వై గౌతమ తత్సూత్రం వాయునా వై గౌతమ సూత్రేణాయం చ లోకః పరశ్చలోకః సర్వాణి చ భూతాని సన్దృబ్ధాని భవన్తి తస్మాద్వై గౌతమ పురుషం ప్రేత మాహుర్వ్యస్రగ్ంసిషతాస్యాఙ్గానీతి వాయునా హి గౌతమ సూత్రేణ సన్దృబ్ధాని భవన్తీత్యేవమేవై తద్యాజ్ఞవల్క్యాన్తర్యామిణం బ్రూహీతి [2]

తా:- యాజ్ఞవల్క్యుడు : ఓ ఉద్దాలకుడా ! ఈ సూత్రము వాయువే. సూత్రరూపమైన వాయువుచేతనే ఈ జన్మమును, పరజన్మమును, సమస్తభూతములును, కట్టుపడియున్నవి, ఈ కారణమువలన పురుషుని చచ్చినవానినిగా చెప్పిరి. ఈ పురుషునియొక్క అవయవములు జారిపోయినవి. అందుచేత ఓ గౌతముడా ! సూత్రరూపమైన వాయు స్వరూపముచేతనే అవయవములు కూర్చబడియున్నవి. ఉద్దాలక : ఈ సూత్రస్వరూపము, ఈ ప్రకారముగనే, ఓ యాజ్ఞవల్క్యా ! అంతర్యామిస్వరూపమును విపులముగా చెప్పుము.

మం. శ్లో॥ యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేదయస్య పృథివీశరీరం యః పృథివీమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [3]

తా:- ఎయ్యది భూమియందున్నదై, భూమికంటె అభ్యన్తరమైనదో, పృథివి దేనిని తెలిసికొనలేదో, భూమి ఎవనికి దేహమో, ఏది పృథివి లోపలనున్నదై నియమించుచున్నదో, అదియే నీయొక్క అంతర్యామి రూపమగు ఆత్మస్వరూపమైయున్నది.

మం. శ్లో॥ యోఽప్సుతిష్ఠన్నద్భ్యోఽన్తరో యమాపో న విదుర్యస్యాపశ్శరీరం యోఽపామన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [4]

తా:- ఎయ్యది ఉదకములయందున్నదై, ఉదకములకంటె లోపల వేరుగానున్నదో, ఉదకములు దేనిని తెలిసికొనలేవో, దేనికి ఉదకములు శరీరమో, ఎయ్యది ఉదకములను నియమించుచున్నదో, అదియే నీయొక్క అంతర్యామి రూపమైన ఆత్మస్వరూపము.

మం. శ్లో॥ యోఽగ్నౌతిష్ఠన్నగ్నేరన్తరో యమగ్నిర్న వేద యస్యాగ్నిః శరీరం యోఽగ్నిమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [5]

తా:- ఎవడు అగ్నియందుండి అగ్నిని నియమించుచున్నాడో, అగ్ని దేవతకు ఎవనిని గురించి తెలియుటకు శక్తిలేదో, అగ్ని ఎవని శరీరమో, అగ్నికి లోపలనుండి అగ్ని నెవడు నియమించునో, అతడే నీ ఆత్మ. అతడేనీవును నేనును. అదే అమృతము అంతర్యామి.

మం. శ్లో॥ యోఽన్తరిక్షే తిష్ఠన్నన్తరిక్షాదన్తరో యమన్తరిక్షం న వేద యస్యాన్తరిక్షగ్ం శరీరం యోన్తరిక్షమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [6]

తా:- ఎయ్యది అంతరిక్షమునుండి అంతరిక్షము నందంతట వ్యాపించియున్నదో, దేనిని అంతరిక్షము తెలియజాలదో, అంతరిక్షము దేని శరీరమో. లోపలనుండి దానిని ఎయ్యది నియమించునో, అదియే నీ ఆత్మ, అయ్యదియే అంతర్యామి. అతడే అమృతము.

మం. శ్లో॥ యో వాయౌ తిష్ఠన్వాయోరన్తరోయం వాయుర్న వేద యస్యవాయుః శరీరం యో వాయుమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [7]

తా:- ఎయ్యది వాయువునందుండి వాయువునకు లోపలనున్నదో, దేనిని వాయువు తెలియజాలదో, వాయువు దేని శరీరమో, లోపలనుండి ఎయ్యది వాయువును నియమించునో, అదియే నీ ఆత్మ అయ్యదియే అంతర్యామి అదే అమృతము.

మం. శ్లో॥ యో దివి తిష్ఠన్దివోఽన్తరో యం ద్యౌర్న వేద యస్య ద్యౌః శరీరం యో దివమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [8]

తా:- ఎయ్యది ద్యులోకమునకు లోపల వెలుపలనున్నదో, దేనిని ద్యులోకము తెలియజాలదో, ద్యులోకము దేనికి శరీరమో, ఏది ద్యులోకమును నియమించుచున్నదో, ఇదియే నీయొక్క, అమృతమయిమగు, అంతర్యామి స్వరూపమగు ఆత్మ.

మం. శ్లో॥ య ఆదిత్యే తిష్ఠన్నాదిత్యాదన్తరోయ మాదిత్యో న వేద యస్యాదిత్యః శరీరం య ఆదిత్య మన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [9]

తా:- ఎయ్యది సూర్యునియందు ఉన్నదై సూర్యునికంటె లోపలనున్నదియో, సూర్యుడు, దేనిని తెలిసికోనిలేదో, సూర్యుడు దేనికి దేహమో, ఏది సూర్యుని లోపలనున్నదై నియమించుచున్నదో, ఇదియే నీయొక్క అమృతమయమగు అంతర్యామిస్వరూపమగు ఆత్మ.

మం. శ్లో॥ యో దిక్షు తిష్ఠన్దిగ్భ్యోఽన్తరోయం దిశో న విదుర్యస్య దిశః శ్శరీరం యోదిశోఽన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [10]

తా:- ఎయ్యది దిక్కులయందు ఉన్నదై, దిక్కులకంటె లోపల వ్యాపించియున్నదో, దిక్కులు దేనిని తెలిసికొనలేవో, దిక్కులు దేనికి దేహమో, ఎయ్యది దిక్కులను లోపలనున్నదై నియమించుచున్నదో, ఇదియే నీయొక్క అమృతమయమగు అంతర్యామి స్వరూపమగు ఆత్మ.

మం. శ్లో॥ యశ్చన్ద్రతారకే తిష్ఠగ్ంశ్చన్ద్రతారకాదన్తరో యం చన్ద్రతారకం న వేద యస్య చన్ద్రతారకగ్ం శరీరం యశ్చన్ద్రతారకమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [11]

తా:- ఎయ్యది చంద్ర నక్షత్రములయందున్నదై చంద్రనక్షత్రములకంటె వ్యాపించి లోపల నున్నదో, దేనిని చంద్రనక్షత్రములు తెలిసికొనలేవో దేనికి చంద్రనక్షత్రములు శరీరమో, ఏది చంద్రనక్షత్రములను వ్యాపించి లోపలనున్నదై నియమించుచున్నదో, ఇదియే నీయొక్క, అమృతమయమగు అంతర్యామి స్వరూపమైన ఆత్మ.

మం. శ్లో॥ య ఆకాశే తిష్ఠన్నాకాశాదన్తరో యమాకాశో న వేద యస్యాకాశశ్శరీరం య ఆకాశమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [12]

తా:- ఎయ్యది ఆకాశమునకు వెలుపలను లోపలను ఉన్నదో, దేనిని ఆకాశము తెలియజాలదో, ఆకాశము ఎవని శరీరమో, అంతర్యామియైయుండి ఆకాశము నెవడు నియమించునో, అతడే నీఆత్మ, అదియే అంతర్యామి. అతడే అమృతము.

మం. శ్లో॥ యస్తమసి తిష్ఠగ్ంస్తమసోఽన్తరోయంతమో న వేద యస్య తమశ్శరీరం యస్తమోఽన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [13]

తా:- ఎవడు తమస్సు లోపలను బయటను ఉన్నాడో, ఎవనిని తమస్సు తెలియలేదో, తమస్సు ఎవని శరీరమో, ఎవడు అంతర్యామియై యుండి తమస్సును నియమించునో అతడే నీ ఆత్మ. అతడే అంతర్యామి. అతడే అమృతముగా నున్నాడు.

మం. శ్లో॥ యస్తేజసి తిష్ఠగ్ంస్తేజసోఽన్తరోఽయం తేజో న వేద యస్య తేజశ్శరీరం యస్తేజోఽన్తరో యమయ త్యేష త ఆత్మాన్తర్యామ్య మృతః ఇత్యధిదైవత మథాధిభూతమ్ [14]

తా:- ఎవడు తేజస్సునకు బయటను లోపలను ఉన్నాడో, ఎవనిని తేజస్సు తెలిసికొనలేదో, తేజస్సు ఎవని శరీరమో, ఎవడు అంతర్యామిగానుండి తేజస్సును నియమించునో, అతడే నీ ఆత్మ. అతడే అమృతమయమగు అంతర్యామి. అధిదైవత స్వరూపము. అది భూతస్వరూపమని చెప్పబడుచున్నది. (లోపల నివసించుచు నియమనము చేయువాడు అంతర్యామి పరమాత్మ.)

మం. శ్లో॥ యస్సర్వేషు భూతేషు తిష్ఠన్సర్వేభ్యో భూతేభ్యోఽన్తరోయగ్ం సర్వాణి భూతాని న విదు ర్యస్య సర్వాణి భూతాని శరీరం యస్సర్వాణి భూతాన్యన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృత ఇత్యధిభూత మథాధ్యాత్మం [15]

తా:- ఎయ్యది సకల భూతముల వెలుపలను లోపలను ఉన్నదో, దేనిని భూతములు తెలియలేవో, భూతములు ఎవని శరీరమో, ఎవడు అంతర్యామియై యుండి భూతములను నియమించునో, అతడే నీ ఆత్మ. అతడే అంతర్యామి. అతడే అమృతము. ఈ ప్రకారముగా అధిభూత స్వరూపమును అనంతరము అధ్యాత్మస్వరూపము చెప్పబడుచున్నది.

మం. శ్లో॥ యః ప్రాణే తిష్ఠన్ప్రాణాదన్తరోయం ప్రాణో న వేద యస్యప్రాణశ్శరీరం యః ప్రాణమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [16]

తా:- ఎయ్యది ప్రాణవాయువు (ఘ్రాణము) నందున్నదై ప్రాణముకంటె అన్తరమందున్నదో, ప్రాణము దేనిని తెలిసికొనలేదో, ప్రాణము దేనికి దేహమో, ఏది ప్రాణమును లోపలనున్నదై నియమించుచున్నదో, ఇది నీయొక్క, అమృతమయమైన అంతర్యామి స్వరూపమగు ఆత్మ.

మం. శ్లో॥ యో వాచి తిష్ఠన్వాచోఽన్తరోయం వాఙ్న వేద యస్య వాక్శరీరం యో వాచమన్తరో యమయ త్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [17]

తా:- ఎయ్యది వాక్కునందున్నదై, వాక్కుకంటే లోపల నున్నదో, వాక్కు దేనిని తెలిసికొనలేదో, దేనికి వాక్కు దేహమో, ఏది వాక్కును లోపలనున్నదై నియమించుచున్నదో, ఇది నీయొక్క, అమృతమయమగు అంతర్యామి రూపమగు ఆత్మస్వరూపము.

మం. శ్లో॥ యశ్చక్షుషి తిష్ఠగ్ంశ్చక్షుషోఽన్తరోయం చక్షుర్న వేద యస్య చక్షుశ్శరీరం యశ్చక్షురన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [18]

తా:- ఎయ్యది నేత్రమునందున్నదై నేత్రముకంటె లోపలనున్నదో, నేత్రము దేనిని తెలిసికొనలేదో, దేనికి నేత్రము దేహమో, ఏది నేత్రమును లోపలనున్నదై నియమించుచున్నదో, ఇది నీయొక్క అమృతమయమగు అంతర్యామి రూపమగు ఆత్మ.

మం. శ్లో॥ యశ్శ్రోత్రే తిష్ఠన్ శ్రోత్రాదన్తరో యగ్ం శ్రోత్రం న వేద యస్య శ్రోత్రగ్ం శరీరం యశ్శ్రోత్రమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [19]

తా:- ఎయ్యది శ్రోత్రమునందున్నదై శ్రోత్రముకంటె అభ్యంతరమైయున్నదో, శ్రోత్రము దేనిని తెలిసి

కొనలేదో, శ్రోత్రము దేనికి దేహమో, ఏది శ్రోత్రమును లోపలనుండి నియమించుచున్నదో, ఇది నీయొక్క అమృత మయమగు అంతర్యామి రూపమగు ఆత్మ.

మం. శ్లో॥ యో మనసి తిష్ఠన్మనసోఽన్తరో యం మనో న వేద యస్య మనః శరీరం యో మనోఽన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [20]

తా:- ఎవడు మనస్సులోపలను బయటను ఉన్నాడో, ఎవనిని మనస్సు తెలియలేదో, మనస్సు ఎవని శరీరమో, ఎవడు అంతర్యామియైయుండి మనస్సును నియమించునో, ఆతడే నీ ఆత్మ. ఆతడే అంతర్యామి. అతడే అమృతము.

మం. శ్లో॥ యస్త్వచి తిష్ఠగ్ంస్త్వచోఽన్తరో యం త్వఙ్న వేద యస్య త్వక్శరీరం యస్త్వచమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [21]

తా:- ఎవడు త్వగింద్రియముయొక్క లోపలను బయటను ఉన్నాడో, ఎవనిని త్వగింద్రియను తెలియజాలదో, త్వక్కు ఎవని శరీరమో, ఎవడు అంతర్యామియైయుండి త్వక్కును నియమించునో, ఆతడే నీ ఆత్మ అతడే అంతర్యామి అతడె అమృత స్వరూపము.

మం. శ్లో॥ యో విజ్ఞానే తిష్ఠన్విజ్ఞానాదన్తరో యం విజ్ఞానం న వేద యస్య విజ్ఞానగ్ం శరీరం యో విజ్ఞానమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః [22]

తా:- ఎవడు విజ్ఞానము (బుద్ధి) యొక్క లోపలను బయటను ఉన్నాడో, ఎవనిని విజ్ఞానము తెలియలేదో, విజ్ఞానము ఎవని శరీరమో, ఎవడు అంతర్యామియైయుండి విజ్ఞానమును నియమించునో, అతడే నీ ఆత్మ అతడే అంతర్యామి అతడే అమృత స్వరూపము.

మం. శ్లో॥ యో రేతసి తిష్ఠన్రేతసోఽన్తరోయగ్ం రేతో న వేద యస్య రేతశ్శరీరం యో రేతోఽన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతోఽదృష్టో ద్రష్టాఽశ్రుతః శ్రోతాఽమతోమన్తాఽవిజ్ఞాతో విజ్ఞాతా నాన్యోఽతోఽస్తి ద్రష్టా నాన్యోఽతోఽస్తి శ్రోతా నాన్యోఽతోఽస్తి మన్తా నాఽన్యోఽతోఽస్తి విజ్ఞాతైష త ఆత్మాన్తర్యామ్యమృతోఽతోఽన్యదార్తం తతో హోద్దాలక ఆరుణి రుపరరామ [23]

తా:- ఎయ్యది రేతస్సునందున్నదై రేతస్సుకంటె లోపల నుండునో, రేతస్సు దేనిని తెలిసికొనలేదో, రేతస్సు దేనికి దేహమో, ఏది రేతస్సును లోపలనుండి నియమించుచున్నదో, ఇది నీయొక్క, అమృతమగు అంతర్యామి స్వరూపమగు ఆత్మ. ఆ అంతర్యామి స్వరూపమైన ఆత్మ నేత్రముయొక్క దృష్టికి కనబడనిదై దృక్స్వరూపముగా

సున్నది. చెవికి వినబడనిదై, శ్రోత్రమును నడిపించుచున్నది. మనస్సంకల్పమునకు గోచరముకానిదై సంకల్పించుచున్నది. నిశ్చయమునకు విషయముకానిదై నిశ్చయించుచున్నది. ఈ అంతర్యామి స్వరూపముకంటె వేరైన, ద్రష్టలేదు; ఈ అంతర్యామికంటె వేరైన శ్రోతలేదు; ఈ అంతర్యామికంటె వేరైన సంకల్పించు శక్తిలేదు; ఈ అంతర్యామికంటె వేరైన తెలిసికొను శక్తిలేదు. అమృతమయమగు నిదియే నీయొక్క అన్తర్యామిరూపమైన ఆత్మ. ఈ పరమాత్మయగు అంతర్యామి స్వరూపముకంటె ఇతరమైనది నశించుచున్నది. ఈ ప్రకారము ప్రశ్నమును నిర్ణయించి చెప్పుటవలన అరుణ పుత్రుడగు ఉద్దాలకుడు వేఱు ప్రశ్నమును చేయక ఉన్నకయుండెను. (ఓటమిని అంగీకరించి మౌనమును వహించెను.)

పఞ్చమాధ్యాయః — అష్టమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ హ వాచక్నవ్యువాచ బ్రాహ్మణాభగవన్తో హన్తాహమిమం ద్వౌ ప్రశ్నౌ ప్రక్ష్యామి తౌ చేన్మేవక్ష్యతి న వై జాతు యుష్మాకమిమం కశ్చిద్బ్రహ్మోద్యం జేతేతి పృచ్ఛ గార్గీతి [1]

తా:- ఆ పిమ్మట వచక్నుని పుత్రికయగు గార్గి యిట్లు పలికెను. ఓ బ్రాహ్మణులారా! పూజావంతులైన మీరు నాకు అనుమతి యిచ్చినచో, ఈయాజ్ఞవల్క్యుని రెండు ప్రశ్నలను అడిగెదను; ఆ ప్రశ్నలకు నాకు సమాధానము చెప్పినయెడల, మీలోపల ఎవరును ఈ యాజ్ఞవల్క్యుని బ్రహ్మసంబంధవాదములో జయించువారులేరని నిర్ణయించెదము. అని పలుకగా అడుగుమాయని చెప్పి ఆ బ్రాహ్మణులందరు అంగీకరించిరి.

మం. శ్లో॥ సా హోవాచాహం వై త్వా యాజ్ఞవల్క్య యథా కాశ్యో వా వైదేహో వోగ్రపుత్ర ఉజ్జ్యం ధనురధిజ్యం కృత్వా ద్వౌ బాణవన్తౌ సపత్నాతి వ్యాధినౌ హస్తే కృత్వో పోత్తిష్ఠే దేవమే వాహం త్వాం ద్వాభ్యాం ప్రశ్నాభ్యా ముపోదస్థాంతౌ మే బ్రూహీతి పృచ్ఛ గార్గీతి [2]

తా:- గార్గి: ఓ యాజ్ఞవల్క్యా! వీరులైన కాశీదేశపు రాజుగాని, విదేహ చక్రవర్తిగాని తమ ధనుస్సునందు బాణములను సంధించి విడిచినప్పుడు ఆబాణము లెట్లు శత్రువులను బాధించునో, ఆ రీతిగా నేను నిన్ను రెండు ప్రశ్నముల నడుగుచున్నాను. జాగ్రత్తగా సమాధానము చెప్పుము. యాజ్ఞవల్క్యు డీమాటలను విని ఓ గార్గీ! ప్రశ్నను చేయుమాయని మరల పలికెను.

మం. శ్లో॥ సా హోవాచ యదూర్ధ్వం యాజ్ఞవల్క్య దివో యదవాక్పృథి వ్యా యదన్తరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చేత్యాక్షతే కస్మిగ్ం స్తదోతం చ ప్రోతం చేతి [3]

తా:- గార్గి: ఓ యాజ్ఞవల్క్యా! ద్యులోకమునకు మీదను; పృథివికి క్రిందను అనగా అకాశమునకు మీద

భూలోకమునకు క్రింద ఏవి గలదో: మఱియు భూతములో, వర్తమానములో, భవిష్యత్తులో సమస్తము దేనియందు ఓత ప్రోతమైయున్నదో దానిని వివరముగా చెప్పుము. (ఈ ద్వంద్వములకు సూత్రముగా నున్న దేదిః అని ప్రశ్న.)

మం. శ్లో॥ స హోవాచ - యదూర్ధ్వం గార్గి దివో యదవాక్పృథివ్యా యదన్తరా ద్యావాపృథివీ
ఇమే య ద్భూతం చ భవచ్చ భవిష్యచ్చేత్యాచక్షతే ఆకాశే తదోతం చ ప్రోతం చేతి [4]

తా:- ఆ యాజ్ఞవల్క్యుడు ఇట్లు చెప్పెను. ఓ గార్గి! ద్యులోకముకంటె మీదను, భూమికంటె క్రిందను, మధ్యమునందు, భూత వర్తమాన భవిష్యత్తులగు జగత్తంతయు రూపములేని అవ్యాకృతాకాశమునందు ఏకముగా గల్పింప బడియున్నదని యాజ్ఞవల్క్యుడు చెప్పెను.

మం. శ్లో॥ సా హోవాచ నమస్తేఽస్తు యాజ్ఞవల్క్య యో మ ఏతం
వ్యవోచోఽపరస్మై ధారయ స్వేతి పృచ్ఛ గార్గీతి [5]

తా:- ఓ యాజ్ఞవల్క్యా! నీవు నేను అడిగిన ప్రశ్నమును చక్కగా విచారించి చెప్పితివి. గనుక నీకు నమస్కరించుచున్నాను. ఇంకొక ప్రశ్నము అడుగుటకు అంగీకరించుము అని గార్గి పలుకగా, ఓ గార్గీ! నీవు ప్రశ్నమును అడుగుమా యని యాజ్ఞవల్క్యుడు బదులుచెప్పెను.

మం. శ్లో॥ సా హోవాచ - యదూర్ధ్వం యాజ్ఞవల్క్య దివో యదవాక్పృథి
వ్యా యదన్తరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్ఛ
భవిష్యచ్చే త్యాచక్షతే కస్మిగ్ం స్తదోతం చ ప్రోతం చేతి [6]

తా:- ఆగార్గి యిట్లు పలికెను: ఓ యాజ్ఞవల్క్యా! ద్యులోకముకంటె, మీదను భూమికంటె క్రిందుగాను, అండకపాలములయొక్క మధ్యమునందు, ఈ భూమ్యన్తరిక్షములు, మరియు భూతవర్తమాన భవిష్యత్తులును ఏదియో, ఆ సమస్తమును ఏ సూత్రమని చెప్పుచున్నారో, ఆ సూత్రము దేనియందు ఓతప్రోతమై యున్నదిః అని మరల ప్రశ్నించెను.

మం. శ్లో॥ స హోవాచ యదూర్ధ్వం గార్గి దివో యదవా క్పృథివ్యా యదన్తరా ద్యావాపృథివీ
ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చే త్యాచక్షతే ఆకాశ ఏవ తదోతం చ ప్రోతం
చేతి కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోత శ్చేతి [7]

తా:- యాజ్ఞ : ఓ గార్గి! బ్రహ్మాండముయొక్క ఊర్ధ్వాధోభాగములయందును, మధ్యభాగమునందును, భూత భవిష్యత్ వర్తమానకాలములగు ఈ సూత్రరూపమైన సమస్తమును దేనినిగా జెప్పుచున్నారో, ఆ సర్వమును అవ్యాకృత మగు ఆకాశమునందు పడుగుపేకలుగా కల్పింపబడియున్నది. గార్గి: అవ్యాకృతాకాశ స్వరూపము అవాచ్యము గనుక

అవాచ్యమైన దానిని చెప్పినచో అప్రతిపత్తి, విప్రతిపత్తి యని రెండు దోషములు కలుగుచున్నవి. ఓ యాజ్ఞవల్క్యా! ఆ అవ్యాకృతాకాశము దేనియందు పడుగుపేకవలెనే కల్పింపబడియున్నది?

మం. శ్లో॥ స హోవాచైతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్త్యస్థూల మనణ్వహ్రస్వ మదీర్ఘ మలోహిత మస్నేహ మచ్ఛాయ మతమోఽవాయ్వనాకాశ మసఙ్గ మరస మగన్ధ మచక్షుష్క మశ్రోత్ర మవాగమనోఽ తేజస్క మప్రాణ మముఖ మమాత్ర మనన్తర మబాహ్యం న తదశ్నాతి కించన న తదశ్నాతి కశ్చన [8]

తా:- యాజ్ఞ; ఓ గార్గీ! బ్రహ్మజ్ఞానులు దానిని అక్షరమునందని చెప్పుదురు. నాశ రహితమైన దానియందు ఓత ప్రోతమైయున్నదని పలికెదరు, అది స్థూలనుగాదు. సూక్ష్మముగాదు. అణువును గాదు. పొట్టిదియునుగాదు. పొడుగైనదియును గాదు. అలోహితము (రక్తములేనిది), అస్నేహము (చమురు, కొవ్వులేనిది), అచ్ఛాయము (నీడలేనిది), అతమము (తమస్సు అజ్ఞానము, చీకటి లేనిది) అవాయువు (అది వాయువుగాదు). అనాకాశము (అది ఆకాశము గాదు). అసంగము (సంగము లేనిది). అరసము (రసము లేనిది). అగంధము (గంధము లేనిది). అచక్షువు (కన్నులు లేనిది). అశ్రోత్రము (చెవులు లేనిది). అవాక్కు (మాటలు లేనిది). అమనస్సు (మనస్సు లేనిది). అతేజస్కము (తేజస్సు లేనిది). అప్రాణము (ప్రాణము లేనిది). అముఖము (నోరు లేనిది). అమాత్రము (పరిమాణము లేనిది). లోవెలి యనునవి లేనిది. అదే వున్నది. అది దేనిని తినుటలేదు. దానిని ఎవరునూ భుజించుటలేదు. అయ్యది దేనికిని భోక్తకాదు. దేనికిని భోజ్యమునుకాదు. అక్షరమగు వ్యాపకమైన స్వరూపము. అపూర్వమగు ఆ తత్త్వమును తెలియవలయును.

మం. శ్లో॥ ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావా పృథివ్యౌ విధృతే తిష్ఠతః ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి నిమేషా ముహూర్తా అహోరాత్రాణ్యర్ధ మాసా మాసా ఋతవః సంవత్సరా ఇతి విధృతా స్తిష్ఠ న్త్యేతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ప్రాచ్యోఽన్యా నద్యః స్యన్దన్తే శ్వేతేభ్యః పర్వతేభ్యః ప్రతీచ్యోఽన్యా యాం యాం చ దిశ మన్వే తస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి దదతో మనుష్యాః ప్రశగ్ంసన్తి యజమానం దేవా దర్వీం పిత రోఽన్వాయత్తాః [9]

తా:- ఓ గార్గీ! ఈ అక్షరునియొక్క ఆజ్ఞతో సూర్యచంద్రులు సంచరించుచున్నారు. ఈ అక్షరముయొక్క ఆజ్ఞవలననే భూమ్యంతరిక్షములు శక్తిగలవిగానున్నవి. ఓ గార్గీ! ఈ అక్షరముయొక్క ఆజ్ఞయందు నిమేషములును, ముహూర్తములును, అహోరాత్రములును, పక్షములును, మాసములును, ఋతువులును, సంవత్సరములును, అన్నియును ధరింపబడినవై శక్తిగా నిండియున్నవి. ఓ గార్గీ! ఈ అక్షరముయొక్క శాసనముతో హిమవంతము మొదలైన పర్వతముల నుండి, గంగాది నదులు ప్రాఙ్ముఖములుగాను, ఇతరములైన సింధునది మొదలైన నదులు పశ్చిమాభిముఖములు

గాను, ప్రవహించుచున్నవి. ఓ గార్గి! ఈ అక్షరముయొక్క ఆజ్ఞతో దానార్హములైన బంగారము మొదలైన వాడిని మనుష్యులు శ్లాఘించుచున్నారు. దేవతలు యజమానుని, పితృదేవతలు దర్వీహోమమును అనుసరించి ప్రవర్తించుచున్నారు. (అందరూ ఈ అక్షరుని ప్రశాసనమును అనుసరించుచున్నారు.)

మం. శ్లో॥ యో వా ఏతదక్షరం గార్గ్య విదిత్వాఽస్మిల్లోకే జుహోతి యజతే తపస్తప్యతే బహూని వర్ష సహస్రాణ్యన్తవదేవాస్య తద్భవతి। యోవా ఏ తదక్షరం గార్గ్యవిదిత్వా స్మాల్లోకా త్ప్రైతి స కృపణోఽథ య ఏ తదక్షరం గార్గి విదిత్వాఽస్మాల్లోకాత్ప్రైతి స బ్రాహ్మణః [10]

తా:- ఓ గార్గి! ఎవడు ఈ అక్షరపరబ్రహ్మమును తెలిసికొనక హోమమును చేయుచున్నాడో, యాగమును చేయుచున్నాడో, తపస్సును పెక్కు సంవత్సరములు చేయుచున్నాడో, అట్టివానియొక్క ఆ కర్మఫల మంతయు అంతము కలదే అగుచున్నది. ఎవడు ఈ అక్షర పరబ్రహ్మమును తెలిసికొనక ఈ లోకమునుండి మరణమును పొందుచున్నాడో, అతడు జనన మరణ రూపసంసార కష్టమును నిరంతరము పొందుచున్నాడు. ఎవడు ఈ అక్షరపర బ్రహ్మమును తెలిసికొని ఈ లోకము నుండి మరణము పొందుచున్నాడో, అతడు ఆ అక్షరపరబ్రహ్మ స్వరూపమే అగుచున్నాడు.

మం. శ్లో॥ తద్వా ఏతదక్షరం గార్గ్యదృష్టం ద్రష్టృఽశ్రుతగ్ం శ్రోతృఽమతం మన్తృఽవిజ్ఞాతం విజ్ఞాతృనాన్య దతోఽస్తి ద్రష్టృ నాన్య దతోఽస్తి శ్రోతృనాన్యదతోఽస్తి మన్తృ నాన్య దతోఽస్తి విజ్ఞాత్రేతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ ప్రోత శ్చేతి [11]

తా:- ఓ గార్గి ఈ అక్షరము (ఆత్మ) తానెవ్వరికి కనిపించక అందరిని చూచును. వినబడకుండి వినును. ఆలోచనార్హము గాకపోయినను విచారార్హమైయున్నది. తెలియబడదు, తెలిసికొనును. ఇది తప్ప మరెవ్వరూ చూచువారు లేరు. ఈ సత్యవస్తువుతప్ప యింకెవ్వరూ వినువారులేరు. దీనిని విడిచి విచారించువారులేరు. మఱియు తెలియువారును లేరు. ఓ గార్గి! ఈ అక్షరమునందే ఆకాశము ఓత ప్రోతమై కల్పింపబడి యున్నది.

మం. శ్లో॥ సా హోవాచ బ్రాహ్మణా భగవన్తస్తదేవ బహు మన్యేధ్వం యదస్మా న్నమస్కారేణ ముచ్యేధ్వం న వై జాతు యుష్మాక మిమం కశ్చిద్బ్రహ్మోద్యం జేతేతి తతోహ వాచక్నవ్యు పరరామ [12]

తా:- ఆ పిమ్మట గార్గి, ఓ పూజ్యులగు బ్రాహ్మణులారా! యాజ్ఞవల్క్య మహామునికి వందనము లాచరించి వారితో వాదనమునుండి మనము విరమించుట మంచిది. మీయందెవరును వీరిని బ్రహ్మవిద్యా చర్చయందు జయింపలేరని చెప్పి, వాచక్నవి యగు గార్గి శాంతించి ఊరకయుండెను.

పఞ్చమాధ్యాయః — నవమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథహైనం విదగ్ధః శాకల్యః పప్రచ్ఛ కతి దేవా యాజ్ఞవల్క్యేతి సహైతయైవ ని విదా ప్రతిపేదే, యావన్తో వైశ్వ దేవస్య నివిద్యుచ్యన్తే, త్రయశ్చ త్రీ చ శతాత్ర

యశ్చ త్రీ చ సహస్రేత్యోమితి హోవాచ కత్యేవ దేవా యాజ్ఞవల్క్యేతి త్రయస్త్రిగ్ంశదిత్యోమితి హోవాచ కత్యేవదేవా యాజ్ఞవల్క్యేతి షడిత్యోమితి హోవాచ కత్యేవదేవా యాజ్ఞవల్క్యేతి తయ ఇత్యోమితి హోవాచ కత్యేవదేవా యాజ్ఞవల్క్యేతి ద్వావిత్యోమితి హోవాచ కత్యేవ దేవా యాజ్ఞవల్క్య ఋద్యర్థ ఇత్యోమితి హోవాచ కత్యేవదేవా యాజ్ఞవల్క్యేతిత్యేక ఇత్యోమితి హోవాచ కతమేతే త్రయశ్చ త్రీ చ శతా త్రయచ్చ త్రీచ సహస్రేతి [1]

తా - శాకల్యుడు ఓ యాజ్ఞవల్క్యా దేవతలెందరు? యాజ్ఞ ఓ శాకల్యుడా వైశ్వదేవశస్త్రముయొక్క దేవతాసంఖ్యను తెలుపునట్టి నివిత్తను మంత్రముతో నెంతసంఖ్యగల దేవత లేర్పడుచున్నారో అందఱు దేవతలు శాకల్యుడు ఆ నివిత్తను మంత్రమునందు ఎంత సంఖ్య చెప్పుచున్నది? యాజ్ఞవల్క్యుడు మూడు వందల ముగ్గురు మూడువేల ముగ్గురు (303 + 3003=3306 గురు దేవతలు) అని చెప్పుచున్నది శాకల్యుడు ఓ యజ్ఞవల్క్యా ఆ దేవత లెందరు? యాజ్ఞ ముప్పయి ముగ్గురు శాకల్యుడు వారు మరల ఎందరు దేవతలు? యాజ్ఞ ఆరుగురు శాకల్యుడు మరల ఎందరు దేవతలు? యాజ్ఞ ముగ్గురు శాకల్యుడు మరల దేవతలెందరు? యాజ్ఞవల్క్యుడు ఇద్దరు శాకల్యుడు మరల ఎందరు దేవతలు? యాజ్ఞ ఒకటిన్నర దైవము శాకల్యుడు మరల దేవతలెందరు? యాజ్ఞవల్క్యుడు ఒక్కడే శాకల్యుడు సరేయని మూడువందల మూడు మూడువేల మూడు సంఖ్యగల ఆ దేవతలు ఎవరని ప్రశ్నించెను

మం శ్లో ॥ హోవాచ మహిమాన ఏవైషామేతే త్రయస్త్రిగ్ంశత్త్వేవ దేవా ఇతి కతమే తే త్రయస్త్రిగ్ంశదిత్యష్టౌ వసవ ఏకాదశరుద్రా ద్వాదశాదిత్యాస్త ఏకత్రిగ్ంశ దిన్ద్రశ్చైవ ప్రజాపతి శ్చ త్రయస్త్రిగ్ంశావితి [2]

తా - యాజ్ఞవల్క్యుడు ఈ ముప్పది ముగ్గురు దేవతలయొక్క విభూతులే ఈ పూర్వము చెప్పబడిన మూడువందల ముగ్గురు దేవతయు పరమార్థముగా ముప్పదిముగ్గురు దేవతలె. శాకల్య ఆ ముప్పదిముగ్గురు దేవతలు ఎవరు? యాజ్ఞ ఎనమండ్రుగురగు వసువులును పదునొకండ్రురగు రుద్రులును పండ్రెండ్రుగురు ఆదిత్యులును ఇంద్రుడును బ్రహ్మయును మొత్తము ముప్పదిముగ్గురు

మం. శ్లో॥ కతమే వసవ ఇత్యగ్నిశ్చ పృథివీచ వాయుశ్చాన్తరిక్షం చాదిత్యశ్చ ద్యౌశ్చ చన్ద్రమాశ్చ నక్షత్రాణిచైతే వసవ ఏతేషు హీదం వసు సర్వగ్ం హిత మితి తస్మా ద్వసవ ఇతి [3]

తా - శాకల్య అష్ట వసువు లెవరు? యాజ్ఞ అగ్ని పృథివి వాయువు అంతరిక్షము ఆదిత్యుడు ద్యులోకము చంద్రుడు నక్షత్రములు సర్వము ఈ వసువుల యందుంచబడినది అందుచే వారికి వసువులని నామధేయము

మం. శ్లో॥ కతమే రుద్రా ఇతి దశేమే పురుషే ప్రాణా ఆత్మైకాదశస్తే యదాస్మాచ్ఛరీరాన్మర్త్యా దుత్క్రామన్త్యథ రోదయన్తి తద్యద్రోదయన్తి తస్మాద్రుద్రా ఇతి [4]

తా:- శాకల్యః ఏకాదశ రుద్రులనగా నెవరు ? యాజ్ఞ : పురుషునియందుండు ప్రాణములు, మనస్సు, మఱియు జీవాత్మ; ఇవన్నియుచేరి ఒకటి. పంచ కర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు మొత్తము ఈ పదునొక్కరు రుద్రులు, ఆత్మయే పదునొకండవ వాడు. ఇది ఈ మర్త్య శరీరమును విడిచి వెళ్ళునని చెప్పుట మానవుని దుఃఖించునట్లు చేయును. అట్లు ఏడ్పించునవి యైనందువలననే "రోదయంతి" రుద్రులని వీటికి సార్థకనామములు.

మం. శ్లో॥ కతమ ఆదిత్యా ఇతి ద్వాదశ వై మాసాః సంవత్సరస్యైత ఆదిత్యా ఏతే హీదగ్ం సర్వమాదదానా యన్తి తే యదిదగ్ం సర్వ మాదదానా యన్తి తస్మాదాదిత్యా ఇతి[5]

తా:- శాకల్యః ద్వాదశాదిత్యులెవరు ? యాజ్ఞ: సంవత్సరముయొక్క పన్నెండు మాసములు, ఆదిత్య దేవతలు; వీరు ఆ యా సమయములయందు పరివర్తనము నొందుచు ప్రాణుల ఆయుస్సును కర్మఫలమును హరించుటచేత "ఆదదానః" ఆదిత్యులని చెప్పబడుచున్నారు.

మం. శ్లో॥ కతమ ఇన్ద్రః కతమః ప్రజాపతిరితి స్తనయిత్నురేవేన్ద్రో యజ్ఞః ప్రజాపతిరితి కతమస్స్తనయిత్ను రిత్యశనిరితి కతమో యజ్ఞ ఇతి పశవఇతి [6]

తా:- శాకల్యః ఓ యాజ్ఞవల్క్యా! ఇంద్రప్రజాపతులెవరు ? యాజ్ఞ: స్తనయిత్నువే ఇంద్రుడు, యజ్ఞమే ప్రజాపతి.శాకల్యుడు: స్తనయిత్నువు, యజ్ఞము అనగా ఏవి? యాజ్ఞ: వజ్రమే స్తనయిత్నువు. పశువే యజ్ఞము.

మం. శ్లో॥ కతమే షడిత్యగ్నిశ్చ పృథివీచ వాయుశ్చాన్తరిక్షం చాదిత్యశ్చ ద్యౌశ్చైతే షడేతే హీదగ్ం సర్వగ్ం షడితి [7]

తా:- శాకల్య : ఓ యాజ్ఞవల్క్యా! ఆఱుగురు దేవతలెవరు ? యాజ్ఞ: శాకల్యుడా! అగ్ని, భూమి,వాయువు, అన్తరిక్షము, సూర్యుడు, ద్యులోకము. ఆఱుగురు దేవతలు వీరే. ఇదివరకు చెప్పిన ముప్పదిముగ్గురు ఈసమస్తమును ఈ ఆఱుగురే అగుచున్నారు.

మం. శ్లో॥ కతమే తే త్రయో దేవా ఇతీ మ ఏవ త్రయో లోకా ఏషు హీమే సర్వే దేవా ఇతి కతమౌ తౌ ద్వౌ దేవావిత్యన్నంచైవ ప్రాణ శ్చేతి కతమోఽధ్యర్ధ ఇతి యోఽయం పవత ఇతి [8]

తా:- శాకల్య : ఆ పూర్వోక్తమైన ముగ్గురు దేవతలు ఎవరు ? యాజ్ఞ : ఈ మూడు లోకములే ముగ్గురు దేవతలు. సర్వదేవతలు వీరిలో అంతర్భావమును పొందియున్నారు. శాకల్య: పూర్వోక్తమైన ఇద్దఱగు దేవతలు ఎవరు? యాజ్ఞ : అన్నమును ప్రాణమును. శాకల్య: సగము అధికముగా గల ఒక దైవము ఎవరు? యాజ్ఞ: వీచుచున్న వాయువు.

మం. శ్లో॥ తదాహుర్యదయమేక ఇవైవ పవతేఽథ కథమధ్యర్ధ ఇతి యదస్మిన్నిదగ్ం సర్వ మధ్యార్ధ్నోత్తేనాధ్యర్ధ ఇతి కతమ ఏకో దేవ ఇతి ప్రాణ ఇతి స బ్రహ్మ త్యదిత్యాచక్షతే [9]

తా:- వాయువు అధ్యర్ధమని చెప్పినదాని విషయమై కొందరు ఒక్కటేయగు వాయువు వీచుచుండెను. అని చెప్పుదురు. ఒకటిన్నర అని ఎందుకు చెప్పవలెననగా, ఈ వాయువుచేతనే సమస్తము అభివృద్ధిపొందుటవలన దీనిని "అధ్యర్ధ" ఒకటిన్నరయని చెప్పెదరు. ఒక్క దేవుడెవరు ? ప్రాణము. ఈ ప్రాణమే సర్వదేవతాత్మకమగు బ్రహ్మము, దీనిని "త్యత్" అని యందురు. ఆ ప్రాణమే బృహత్స్వరూపమైన ఆ పరబ్రహ్మమని చెప్పబడుచున్నది. అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. (ప్రాణము బ్రహ్మము ఒక్కదేవత. ఈ ప్రాణదేవతయొక్క రూపములే 3306 మంది దేవతలు.)

మం. శ్లో॥ పృథివ్యేవ యస్యాయతన మగ్నిర్లోకో మనోజ్యోతి ర్యోవైతం పురుషం విద్యాత్సర్వ స్యాత్మనః పరాయణగ్ం స వై వేదితాస్యాత్। యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం య మాత్థ య ఏవాయగ్ం శారీరః పురుషః స ఏష వదైవ శాకల్య తస్యకా దేవతేత్య మృతమితి హోవాచ [10]

తా:- శాకల్య : యాజ్ఞవల్క్యా! భూమి ఏ పురుషుని అధిష్ఠానమో, అగ్ని ఎవని దర్శనశక్తియో, మనస్సు ఎవని జ్యోతియో, ఇట్టి పురుషుని ఎవడెఱుగునో, అతడు సర్వవస్తువుల అధిష్ఠానమగు ఆత్మను తెలిసికొనును. ఆ పురుషుని నీవెఱింగియున్నావా ? యాజ్ఞ : సర్వవస్తువులు ఏ ఆత్మాధిష్ఠానము నందున్నవని, ఎవనిని గుఱించి నీవు చెప్పితివో, ఆ యాత్మను నేను తెలిసియున్నాను. ఈ శరీరమునందుండు పురుషుడే అతడు. శాకల్యుడా ! మరియు ప్రశ్నించుము. శాకల్య: ఆ పురుషుడు ఎవరు? యాజ్ఞ : అతడమృత స్వరూపుడు.

మం. శ్లో॥ కామ ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనోజ్యోతి ర్యో వై తం పురుషం విద్యాత్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్। యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవా యం కామ మయః పురుషః స ఏషవదైవ శాకల్య తస్య కా దేవ తేతి స్త్రియ ఇతి హోవాచ [11]

తా:- శాకల్య: ఏ దేవునకు కామశరీరము స్థానమో, హృదయము లోకమో, మనస్సే జ్యోతిస్సో, ఈపురుషుని ఎవరైనను దేహేంద్రియాది సముదాయమునకు, స్థానమునుగా తెలిసికొనునో, అతడే ఆత్మను తెలిసినవాడు. ఓ యాజ్ఞ

వల్క్యా! దేహేంద్రియ సముదాయమునకు ఆశ్రయమైన ఆ పురుషుని గుఱింగి తెలిసికొనగలవా? యాజ్ఞ :కామరూపమైన ఈ పురుషుడే నీచేత అడుగబడిన ఆ పురుషుడు. ఓ శాకల్యుడా ! నీవు ఇంకను విశేషములడుగవలసియున్న యెడల అడుగుము ! శాకల్య : ఆ కామరూపుడైన పురుషునికి దేవత ఎవరు ? యాజ్ఞ : స్త్రీలు (స్త్రీలవలననే పైన తెలిపిన కామమునకు ఉద్దీపనము కలుగుచున్నది).

మం. శ్లో॥ రూపాణ్యేవ యస్యాయతనం చక్షుర్లోకో మనో జ్యోతిర్యో వై తం పురుషం విద్యా
త్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా అహం
తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవా సావాదిత్యే పురుషః
స ఏష వదైవ శాకల్య తస్య కా దేవ తేతి సత్యమితి హోవాచ [12]

తా:- యాజ్ఞ : ఓ శాకల్యుడా ! ఎవనికి రూపములే నివాసమును, నేత్రముచేతనే చూపును, మనస్సను జ్యోతిస్సుచేతనే సంకల్ప వికల్పములును, అగుచున్నవో ఇట్టి పురుషుని ఎవడు దేహేంద్రియాది సముదాయమునకు ఆశ్రయమునుగా తెలిసికొనునో, అతడే పండితుడగును. శాకల్య: ఓ యాజ్ఞవల్క్యా! నీవు గుఱెఱుంగుదునని చెప్పిన ఆ పురుషుని నేను గూడ గుఱెఱుంగుదును. వానిని చెప్పుమా! : యాజ్ఞవల్క్యుడు : ఓ శాకల్యుడా ! ఈ సూర్యుని యందున్న పురుషుడే ఈ దేహేంద్రియాది సముదాయమున కాశ్రయమైన పురుషుడు. ఇంకను నీ వడుగదగినదున్న యెడల అడుగుము ! శాకల్యుడు : ఓ యాజ్ఞవల్క్యా! ఆ పురుషునికి దేవత ఎవరు ? యాజ్ఞ : సత్యము. (సత్యమనగా పృథివ్యప్తేజస్సులు).

మం. శ్లో॥ ఆకాశ ఏవ యస్యాయతనగ్ం శ్రోత్రం లోకో మనోజ్యోతిర్యో వై తం పురుషం
విద్యాత్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా
అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయగ్ం శ్రౌత్రః
ప్రాతిశ్రుత్కః పురుషః స ఏషః వదైవ శాకల్య తస్య కా దేవతేతి దిశ ఇతిహోవాచ [13]

తా:- శాకల్య : యాజ్ఞవల్క్యా ! ఆకాశము ఏ పురుషుని అధిష్ఠానమో, శ్రోత్రము దర్శనస్థానమో, మనుస్సు జ్యోతియో, ఆ పురుషుని తెలిసికొన్నవాడు సర్వవస్తువుల అధిష్ఠానమగు ఆత్మను తెలిసికొనును. యాజ్ఞ: సర్వవస్తువుల ఆత్మయొక్క అధిష్ఠానమునందున్నవని ఏ యాత్మను గురించి నీవు మాటలాడెదవో, ఆయాత్మను నేను ఎఱిసియున్నాను. శబ్దవిషయకమగు చెవికి ఆశ్రయ స్థానమైన పురుషుడే అతడు. శాకల్య: ఆ పురుషుని దేవతఎవరు? యాజ్ఞ: దిక్కులు, (దిక్కులనుండి ఈ దేహములో ప్రాతిశ్రుత్కుడు జన్మించుచున్నాడు.)

మం. శ్లో॥ తమ ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనోజ్యోతి ర్యో వైతం పురుషం
విద్యాత్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితాస్యాత్ యాజ్ఞవల్క్య వేద వా

అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏ వాయం ఛాయా మయః పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి మృత్యురితి హోవాచ [14]

తా:- శాకల్య : ఓ యాజ్ఞవల్క్యా! తమస్సు ఏ పురుషుని అధిష్ఠానము ? మఱియు ఏ పురుషుని హృదయము దర్శనస్థానమో, మనస్సు జ్యోతియో, ఆపురుషుని తెలియువాడు సర్వవస్తువుల అధిష్ఠానమగు పరమాత్మను తెలిసినవాడగు చున్నాడు. ఓ యాజ్ఞవల్క్యా! నీవు గుర్తెఱుగుదునని చెప్పిన ఆ పురుషుని నేనుగూడ గుర్తెఱుగుదును. ఆ పురుషుని చెప్పుమా? యాజ్ఞవల్క్యుడు : ఓ శాకల్యుడా! ఆ జ్ఞాన స్వరూపుడైన ఈ పురుషుడే ఆ దేహేంద్రియాది సముదాయమున కాశ్రయుడైన ఆ పురుషుడు. ఇంకను నీవు అడుగదగినది యున్న యెడల అడుగుము? శాకల్యుడు: ఓ యాజ్ఞవల్క్యా! ఆ అజ్ఞానమయ పురుషునికేది దేవత ? యాజ్ఞవల్క్యుడు : మృత్యువు. (అవ్యాకృతుడగు ఈశ్వరుడే మృత్యువు).

మం. శ్లో॥ రూపాణ్యేవ యస్యాయతనం చక్షుర్లోకో మనోజ్యోతిర్యో వై తం పురుషం విద్యాత్సర్వ స్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేద వా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయ మాదర్శే పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేత్యసురితి హోవాచ [15]

తా:- యాజ్ఞ : ఓ శాకల్యుడా ! ఎవనికి రూపములే స్థానమును, నేత్రములచేత చూచుటయును, మనస్సుచేత తెలిసికొనుటయును నున్నవో, ఇట్టి పురుషుని సమస్తమైన దేహేంద్రియాది సముదాయమునకు ఆశ్రయునిగా దెలిసికొను వాడు జ్ఞాని. శాకల్య: ఓ యాజ్ఞవల్క్యా ! నీవు గుర్తెఱుగుదునని చెప్పిన ఆ పురుషుని నేను గుర్తెఱుగుదును. వానిని గురించి చెప్పుము? యాజ్ఞవల్క్యుడు: ఓ శాకల్యుడా! అద్దమందలి ప్రతిబింబముగానుండెడి ఆ పురుషుడే, ఈదేహేంద్రి యాది సముదాయమున కాశ్రయుడైన పురుషుడు. నీవు ఇంకను అడుగదగినదియున్న యెడల అడుగుము? శాకల్యుడు: ఓ యాజ్ఞవల్క్యా! ఆ ప్రతిబింబస్వరూపమైన పురుషునికి దేవత ఎవరు ? యాజ్ఞవల్క్యుడు: ఆ ప్రతిబింబరూపుడైన పురుషునికి ప్రతిబింబకారణమైన ప్రాణమే దేవత.

మం. శ్లో॥ ఆప ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనోజ్యోతిర్యో వై తం పురుషం విద్యాత్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యాత్ యాజ్ఞవల్క్య వేదవా అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవాయమప్సు పురుషః స ఏషవదైవశాకల్య తస్య కా దేవతేతి వరుణ ఇతి హోవాచ [16]

తా:- యాజ్ఞ : ఓ శాకల్యుడా ! ఎవనికి జలములే స్థానమును, హృదయముచేతనే చూచుటయును, మనస్సు చేతనే తెలిసికొనుటయును కలదో, అటువంటి పురుషుని సమస్తమైన దేహేంద్రియాది సముదాయమున కాశ్రయునిగా తెలిసికొనువాడు బ్రహ్మజ్ఞాని. శాకల్య: ఓ యాజ్ఞవల్క్యా! నీవుగుర్తెఱుగుదునని చెప్పిన ఆ పురుషుని నేను గుర్తెఱుంగు

దును. వానిని గురించి చెప్పుము? యాజ్ఞవల్క్యుడు: ఓ శాకల్యుడా! జలములయందలి ఈ పురుషుడే, దేహేంద్రియాది సముదాయమున ఆశ్రయుడైన ఆ పురుషుడు. ఇంకను నీవు అడుగదగినది యున్నయెడల అడుగుము? శాకల్యుడు: ఓ యాజ్ఞవల్క్యా! ఉదకములలోని ఈ పురుషునికి దేవత ఎవరు? యాజ్ఞ: ఉదకములయందైన ఈ పురుషునికి వరుణుడు దేవత.

మం. శ్లో॥ రేత ఏవ యస్యాయతనగ్ం హృదయం లోకో మనోజ్యోతిర్యో వై తం పురుషం
విద్యాత్సర్వస్యాత్మనః పరాయణగ్ం స వై వేదితా స్యా ద్యాజ్ఞవల్క్య వేద వా
అహం తం పురుషగ్ం సర్వస్యాత్మనః పరాయణం యమాత్థ య ఏవా యం పుత్ర
మయః పురుషః స ఏష వదైవ శాకల్య తస్య కా దేవతేతి ప్రజాపతి రితి హోవాచ[17]

తా:- శాకల్య: ఓ యాజ్ఞవల్క్యా! రేతస్సు ఏ పురుషుని అధిష్ఠానమో, హృదయము దర్శన స్థానమో, మనస్సు జ్యోతియో, ఆ పురుషుని తెలిసినవాడు సర్వాధిష్ఠానమగు ఆత్మను తెలియును యాజ్ఞ: సర్వవస్తువుల అధిష్ఠానమని ఏ ఆత్మను గురించి నీవు మాటలాడితివో, ఆ యాత్మను నేను ఎరుగుదును. పుత్రమయ పురుషుడే ఆతడు. శాకల్యుడా! ఇంకేమైనను మాటలాడదలచిన అడుగుము? శాకల్య: ఈ పురుషుని దేవత ఎవరు? యాజ్ఞ: ప్రజాపతి. (తండ్రి రూపములో నుండు ప్రజాపతి.)

మం, శ్లో॥ శాకల్యేతి హోవాచ యాజ్ఞవల్క్యస్త్వాగ్ం స్విదిమే బ్రాహ్మణా
అఙ్గారావక్షయణ మక్రతా 3 ఇతి [18]

తా:- యాజ్ఞ: ఓ శాకల్యుడా! ఈ బ్రాహ్మణులు నిన్ను పట్టుకారువలె పట్టుకొని ఆడించుచున్నారు. నీ ద్వారా నన్ను ఓడింప ప్రయత్నించుచున్నారు. ప్రశాంత మనస్కుడవై శాంతించుము శుభమగును.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్యేతి హోవాచ శాకల్యో యదిదం కురుపాఞ్చాలానాం
బ్రహ్మణా నత్యవాదీః కిం బ్రహ్మ విద్వానితి దిశో వేద సదేవా
స్స ప్రతిష్ఠా ఇతి యద్దిశో వేత్థ స దేవా స్స ప్రతిష్ఠాః [19]

తా:- శాకల్యుడు: ఓ యాజ్ఞవల్క్యా! కురుపాంచాల దేశములలోని బ్రాహ్మణులను అతిక్రమించి బ్రహ్మవాదమును చేసియున్నావు, నీవు బ్రహ్మవేత్తవా? యాజ్ఞ: నేను దేవతలతో గూడుకొన్న వియును, ప్రతిష్ఠలతో కూడుకొన్న ఏయునగు దిక్కులను గుర్తెఱుంగుదును. శాకల్య: ఓ యాజ్ఞవల్క్యా! నీవు అధిష్ఠాన దేవతలతోడను స్థితుల తోడను కూడుకున్న దిగ్విషయకమైన జ్ఞానమును తెలిసికొనియుండిచేని వివరముగా చెప్పుము? (ఉపాసనా వివరములను చెప్పుమని అడిగెను).

మం. శ్లో॥ కిందేవతోఽస్యాం ప్రాచ్యాందిశ్య సీత్యాదిత్య దేవత ఇతి స ఆదిత్యః కస్మిన్ ప్రతిష్ఠిత
ఇతి చక్షుషీతి కస్మిన్ను చక్షుః ప్రతిష్ఠితమితి రూపేష్వితి చక్షుషా హి రూపాణి పశ్యతి

కస్మిన్ను రూపాణి ప్రతిష్ఠితా నీతి హృదయ ఇతి హోవాచ యస్మాద్ధృదయేన హి రూపాణి సర్వో లోకో జనాతి తస్మాద్ధృదయే హ్యేవ రూపాణి ప్రతిష్ఠితాని భవన్తీ త్యేవ మేవైత ద్యాజ్ఞవల్క్య [20]

తా:-శాకల్యుడు: ఓయాజ్ఞవల్క్యా! ఈ ప్రాగ్దిక్కునందు నీవు ఏదేవతాస్వరూపుడవై తివి? యాజ్ఞవాల్క్యుడు: సూర్యదేవతా స్వరూపుడను. శాకల్య: ఆ సూర్యుడెక్కడ ఉంచబడెను? యాజ్ఞవాల్క్యుడు: నేత్రమునందు. శాకల్య: ఆ నేత్రమెక్కడ యుంచబడినది? యాజ్ఞవల్క్యుడు: నేత్రము ఆకారములయందుంచబడియున్నది. శాకల్య: ఆ రూపములు దేనియందుంచబడినవి? యాజ్ఞవల్క్యుడు: హృదయముచేతనే ఆకారములు తెలియబడుచున్నవి; కనుక రూపములు హృదయమునందే యుంచబడియున్నవి. శాకల్యుడు: ఓయాజ్ఞవల్క్యా! నీవు చెప్పినవన్నియు నేను అంగీకరించుచున్నాను.

మం. శ్లో॥ కిం దేవతోఽస్యాం దక్షిణాయాం దిశ్యసీతి యమ దేవత ఇతి స యమః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి యజ్ఞ ఇతి కస్మిన్ను యజ్ఞః ప్రతిష్ఠిత ఇతి దక్షిణాయామితి కస్మిన్ను దక్షిణా ప్రతిష్ఠితేతి శ్రద్ధాయా మితి యదా హ్యేవ శ్రద్ధత్తేఽథ దక్షిణాం దదాతి శ్రద్ధాయాగ్ం హ్యేవ దక్షిణా ప్రతిష్ఠితేతి కస్మిన్ను శ్రద్ధా ప్రతిష్ఠి తేతి హృదయ ఇతి హోవాచ హృదయేన హి శ్రద్ధాం జానాతి హృదయే హ్యేవ శ్రద్ధా ప్రతిష్ఠితా భవతీత్యేవమేవై తద్యాజ్ఞవల్క్య [21]

తా:- శాకల్య: దక్షిణ దిక్కునందు ఏ దేవత గలదు? యాజ్ఞ: యమ దేవత. శాకల్య. ఆ యముని ప్రతిష్ఠ ఏది? యాజ్ఞ: యజ్ఞము. శాకల్య: యజ్ఞము దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: దక్షిణ యొసగుటయందు. శాకల్య: దక్షిణలు దేనియందు ప్రతిష్ఠితములై యున్నవి? యాజ్ఞ: శ్రద్ధయందు. ఎందుకనగా శ్రద్ధ యుండునపుడే మనుష్యుడు దక్షిణ యొసగును, శ్రద్ధయందే దక్షిణ ప్రతిష్ఠింపబడి యున్నది. శాకల్య: శ్రద్ధ దేనియందు ప్రతిష్ఠింపబడియున్నది? యాజ్ఞ: హృదయమునందు. హృదయముచేతనే మనుష్యుడు శ్రద్ధను తెలిసికొనగలుగును. అందుచేత హృదయమే శ్రద్ధయొక్క ప్రతిష్ఠా స్థానమగుచున్నది. శాకల్యుడు: నీ సమాధానములను అంగీకరించితిని.

మం. శ్లో॥ కిం దేవతోఽస్యాం ప్రతీచ్యాం దిశ్యసీతి వరుణదేవత ఇతి స వరుణః కస్మిన్ప్రతిష్ఠిత ఇత్యప్స్వితి కస్మిన్న్వాపః ప్రతిష్ఠితా ఇతి రేతసీతి కస్మిన్ను రేతః ప్రతిష్ఠితమితి హృదయ ఇతి తస్మాదపి ప్రతిరూపం జాతమాహుర్హృదయాదివ సృప్తో హృదయాదివ నిర్మిత ఇతి హృదయే హ్యేవ రేతః ప్రతిష్ఠితం భవతీత్యేవమేవై తద్యాజ్ఞ వల్క్య [22]

తా:- శాకల్య: ఓ యాజ్ఞవల్క్యా! నీవు ఈ పశ్చిమదిక్కునందు ఏ దేవతా స్వరూపుడవైతివి? యాజ్ఞవల్క్యుడు: నేను వరుణ దేవతాస్వరూపుడను. శాకల్య: ఆ వరుణుడు ఎక్కడ నుంచదగియున్నాడు? యాజ్ఞ

వల్క్యుడు: ఉదకములయందుంచబడియున్నాడు. శాకల్యు: ఆ యుదకములు దేనియందుంచబడినవి? యాజ్ఞ: రేతస్సునందుంచబడియున్నవి. శాకల్యు: ఆ రేతస్సు దేనియందుంచబడియున్నది? యాజ్ఞవల్క్యుడు: పుత్రుడు హృదయమునుండియే జారుచున్నాడని చెప్పుదురు. లోకులు పుట్టిన కుమారుని తనకు సమానరూపునిగా జెప్పుచున్నారు గనుక రేతస్సు హృదయమునందే ఉంచబడియున్నది. శాకల్యుడు: ఓ యాజ్ఞవల్క్యా! ఈ ప్రకారముగానే నీవు చెప్పిన వన్నియు అంగీకరించితిని.

మం. శ్లో॥ కిం దేవతోఽస్యాముదీచ్యాం దిశ్యసీతి సోమ దేవత ఇతి స సోమః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి దీక్షాయామితి కస్మిన్ను దీక్షా ప్రతిష్ఠితేతి సత్య ఇతి తస్మాదపి దీక్షితమాహుః సత్యం వదేతి సత్యే హ్యేవ దీక్షా ప్రతిష్ఠితేతి కస్మిన్ను సత్యం ప్రతిష్ఠితమితి హృదయ ఇతి హోవాచ హృదయేన హి సత్యం జానాతి హృదయే హ్యేవ సత్యం ప్రతిష్ఠితం భవతీ త్యేవ మేవైత ద్యాజ్ఞవల్క్య [23]

తా:- శాకల్యు: ఉత్తర దిక్కునందు, నీవు ఏ దేవతా స్వరూపుడవు? యాజ్ఞ: నేను సోమదేవతాస్వరూపుడను. శాకల్యు: సోముడను దేవత దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: యజ్ఞదీక్షయందు. శాకల్యు: యజ్ఞదీక్ష దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: సత్యమునందు, శాకల్యు: ఆ సత్యము దేనియందుంచబడినది? యాజ్ఞవల్క్యుడు: సత్యము హృదయమునందే ఉంచబడియున్నది. శాకల్యుడు: ఓ యాజ్ఞవల్క్యా! ఈ ప్రకారముగానే నీవు చెప్పినవన్నియు అంగీకరించితిని.

మం. శ్లో॥ కిం దేవతోఽస్యాం ధ్రువాయాం దిశ్యసీత్యగ్ని దేవత ఇతిసోఽగ్నిః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి వాచీతి కస్మిన్ను వాక్ప్రతిష్ఠితేతి హృదయ ఇతి కస్మిన్ను హృదయం ప్రతిష్ఠితమితి [24]

తా:- శాకల్యుడు: ఈ ధ్రువ నక్షత్రాది దిక్కులయందు ఏ దేవత యున్నది? యాజ్ఞ: అగ్నిదేవత. శాకల్యుడు: అగ్నిదేవత దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: వాక్కునందు. శాకల్యుడు: వాక్కు దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞవల్క్యుడు: హృదయమునందు. శాకల్యుడు: హృదయము దేనియందు ప్రతిష్ఠితమై యున్నది? (ఇక్కడ హృదయమనగా విశ్వహృదయమని గ్రహించవలెను.)

మం. శ్లో॥ అహల్లి కేతి హోవాచ యాజ్ఞవల్క్యో యత్రైతదన్యత్రాస్మన్మన్యాసై యద్ధ్యేతదన్యత్రాస్మత్స్యాచ్ఛ్వానో వైనదద్యు ర్వయాగ్ంసి వై నద్విమథ్నీ రన్నితి [25]

తా:- యాజ్ఞవల్క్యుడు: ఓ అహల్లికా! అతిమూఢుడా! ఈ హృదయము మనలను విడిచి (నిన్ను విడిచి) వేఱొక దానియందు ప్రతిష్ఠింపబడియున్నదని నీవు తెలిసికొనినచో, రెండవ స్థానమునందు ప్రతిష్ఠింపబడినచో, దానిని కుక్కలు తినివేసియుండును. పక్షులుగూడ తినును. హృదయము నీకంటె వేఱుగా ప్రతిష్ఠితమైయుండదు. శరీరమునందే ఈ హృదయముంచబడి యున్నది.

మం. శ్లో॥ కస్మిన్ను త్వం చాత్మాచ ప్రతిష్ఠితౌ స్థ ఇతి ప్రాణ ఇతి కస్మిన్ను ప్రాణః ప్రతిష్ఠిత ఇత్యపాన ఇతి కస్మిన్న్వపానః ప్రతిష్ఠిత ఇతి వ్యాన ఇతి కస్మిన్ను వ్యానః ప్రతిష్ఠిత ఇత్యుదాన ఇతి కస్మిన్నుదానః ప్రతిష్ఠిత ఇతి సమాన ఇతి స ఏష నేతి నేతీత్యా త్మాఽగృహ్యో న హి గృహ్యతేఽశీర్యో న హి శీర్యతేఽసఙ్గో న హి సజ్యతేఽసితో న వ్యథతే నరిష్యతి। ఏతాన్యష్టావాయతనా న్యష్టౌ లోకా అష్టౌదేవా అష్టౌ పురుషాః స యస్తాన్పురుషాన్నిరూహ్య ప్రత్యుహ్యాత్య క్రామత్తన్త్వౌపనిషదం పురుషం పృచ్ఛామి తం చేన్మే న వివక్ష్యసి మూర్ధాతే విపతష్యతీతి। తగ్ంహ న మేనే శాకల్య స్తస్య హ మూర్ధా విపపాతాపి హాస్య పరిమోషిణోఽస్థీన్య పజహ్రురన్య న్మన్యమానాః [26]

తా॥ శాకల్యః: నీవును, (నీ శరీరమును) నీ హృదయమును దేనియందు, ప్రతిష్ఠింబబడి యున్నవి? యాజ్ఞ: ప్రాణవాయువునందు. శాకల్యః: ప్రాణవాయువు దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: అపానవాయువునందు. శాకల్యః: అపానవాయువు దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: వ్యానవాయువునందు, శాకల్యః: వ్యానవాయువు దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: ఉదానవాయువునందు. శాకల్యః: ఉదానవాయువు దేనియందు ప్రతిష్ఠితమైయున్నది? యాజ్ఞ: సమానవాయువునందు. శాకల్యా! శరీరమును హృదయమును ప్రాణాది వాయువులను సమూహముచేత ఒకదానియందొకటి ఉంచబడినవై, విజ్ఞానము కొరకుపయుక్తములై నియమితములుగా ప్రవర్తించుచున్నవి. ఈ సమస్తమును ఎవనిచేత నియమితమైనవియో, ఎవనియందు ఆకాశాంతమువరకు నున్న సమస్తమును, వస్త్రముయొక్క పడుగుపేకవలెనే ఉంచబడియున్నదో, అట్టి నిరుపాధికమగు పరబ్రహ్మయొక్క నిర్దేశము చేయవలెను: ఓ శాకల్యుడా! నేతి నేతి యను వాక్యముచేత సమస్తమును నిషేధించి ఏర్పరుపబడిన ఆత్మస్వరూపము, శరీర ధర్మముల నతిక్రమించియుండునది గ్రహింప శక్యముకానిది; అటువంటిది గనుకనే శిథిలము కానిదియును ఆకారము లేనిదియునగుచున్నది. ఈ ఆత్మ పృథివి మొదలగు ఎనిమిది స్థానములను, అగ్ని మొదలగు ఎనిమిది లోకములను, అమృతము మొదలైన ఎనమండ్రుగురు దేవతలను, శరీరము మొదలగు ఎనమండ్రుగురు పురుషులను, స్వస్వరూపముతో ఆత్మస్వరూపముతో, హృదయమునందుపాధిధర్మము నతిక్రమించియున్నది. ఉపనిషత్తులయందు తెలిసికొనదగిన అట్టి ఆత్మను నిన్ను అడుగుచున్నాను! దానిని నీవు చెప్పలేకపోతివేని నీ శిరస్సు పగిలిపోవును సుమా! అని యాజ్ఞవల్క్యుడు పలుకగా అప్పుడు శాకల్యుడు ఆత్మస్వరూపము తెలియని వాడుగావున ఆ శాకల్యుని శిరస్సు భిన్నమై పడిపోయెను. ఇట్లు బ్రాహ్మణ శాతహతుడైన శాకల్యునికి ఊర్ధ్వలోక క్రియలనుచేసి పుణ్యలోకావాప్తి కలుగజేయవలయునని శిష్యులు ఆయన అస్థులను తీసికొనిపోవుచుండగా మార్గమధ్యమునందు దొంగలు ఆ అస్థులను ధనమనితలంచి దొంగిలించుకొనిపోయిరి. అందువలన బ్రహ్మవేత్తను ద్వేషించువానికి ఇహ పర లోకములు రెండునులేవు. (అహంకారము కలిగియుండి బ్రహ్మజ్ఞానితో వాదించగూడదని ఈ యుదంతము తెలుపుచున్నది).

మం. శ్లో॥ అథ హోవాచ బ్రాహ్మణా భగవన్తో యోవః కామయతే స మా పృచ్ఛతు సర్వే వా

మా పృచ్ఛత యోవః కామయతే తం వః పృచ్ఛామి సర్వాన్వావః పృచ్ఛామీతి తేహ బ్రాహ్మణా న దధృషుః [27]

తా:- యాజ్ఞ: పూజ్యులగు ఓ బ్రాహ్మణులారా! మీలో ఎవరైనను సన్నే మైనను అడుగవచ్చును. నేనును మరల మీయందఱిని ప్రశ్నించెదను. అక్కడున్న ఆ బ్రాహ్మణులు ప్రశ్నించుటకు ధైర్యముకలవారు కాకపోయిరి.

మం. శ్లో॥ తాన్ హైతైః శ్లోకైః పప్రచ్ఛ। యథా వృక్షో వనస్పతిస్తథైవ పురుషోఽమృషా। తస్య లోమాని పర్ణాని త్వగస్యోత్పాటికా బహిః। త్వచ ఏవాస్య రుధిరం ప్రస్యన్ది త్వచ ఉత్పటః తస్మాత్తదాతృణ్ణాత్ప్రైతి రసో వృక్షాదివాహతాత్। మాగ్ంసాన్యస్య శకరాణి కినాటగ్ం స్నావ తత్స్థిరమ్। అస్థీన్యన్తరతో దారూణి మజ్జా మజ్జోపమా కృతా। యద్వృక్షో వృక్ణో రోహతి మూలాన్నవతరః పునః। మర్త్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మాన్మూలాత్ప్రరోహతి। రేతస ఇతి మాఽవోచత జీవతస్తత్ప్రజాయతే ధానారుహ ఇవ వై వృక్షోఽఞ్జసా ప్రేత్య సమ్భవః। యత్సమూలమావృహేయు ర్వృక్షం న పునరాభవేత్ మర్త్యః స్విన్మృత్యునా వృక్ణః కస్మాన్మూలాత్ప్రరోహతి। జాత ఏవ న జాయతే కో న్వేనం జనయేత్పునః। విజ్ఞానమానన్దం బ్రహ్మరాతిర్దాతుః పరాయణమ్ తిష్ఠమానస్య తద్విద ఇతి॥ [28]

తా:- బ్రాహ్మణులందరు బదులు చెప్పకయుండినను, యాజ్ఞవల్క్యుడు ఆ బ్రాహ్మణులను అడుగుచున్నాడు. ఓ బ్రాహ్మణులారా! శరీరాకృతిగల ఈ పురుషుడును, పుష్ప ఫలాదులుగల వృక్షమును సత్యమైనవి. త్వక్కు, చర్మము, రుధిరము, మాంసము, నరము, మజ్జ, ఎముకలను, శరీరమును పురుషునికి గలవు. ఆకులు, తొక్కు, రసము, బంక, నార, చేవ, కొయ్య వృక్షమునకు గలవు. పురుషుడు, వృక్షము రెండును సమానముగానున్నవి. అయినను ఛేదింపబడిన వృక్షము మొదలు నుండి తిరిగి చిక్కిలి నూతనమైనదై పుట్టుచున్నది. ఆ ప్రకారముగానే మృత్యువుచేత చంపబడిన ఈ శరీరమను పురుషుడు ఏ మొదలునుండి పుట్టుచున్నదని యాజ్ఞవల్క్యుడు ప్రశ్నముచేసెను. మరియు యాజ్ఞవల్క్యుడు చెప్పుచున్నాడు, ఈ శరీరము రేతస్సు నుండి జన్మించుచున్నదా? అట్లైనచో బ్రతికినవారికే రేతస్సు కలదు. మృతునినుండి పుట్టుటకు వీలులేదు. చెట్టు బీజమునుండి పుట్టుట కలుగును. వృక్షమును వేళ్ళతోకూడ పెఱికివేసినయెడల తిరిగి మూలమునుండి మొలచుటలేదు. కావున బ్రాహ్మణులారా! మిమ్మును సమస్తజగత్తునకు మూలమైనదానిని చెప్పుమని అడుగుచున్నాను. యాజ్ఞవల్క్యుడే చెప్పుచున్నాడు. ఓ బ్రాహ్మణులారా! పుట్టిన మనుష్యుడు తిరిగి పుట్టడని నిర్ణయముకాదు. పుట్టినవానికి చచ్చిన తరువాత జన్మము లేనియెడల ఈ మనుష్యునికి, చేసిన పుణ్యపాపఫలము నశించుటయును, జేయని పుణ్యపాపఫలము వచ్చుటయును కలుగునుగదా! మరణమును పొందినవాడు

తిరిగి జన్మించుచున్నాడు. మనుష్యుని విషయమై మృత్యువుచేత చంపబడిన పురుషుడు ఏమూలమునుండి కలుగుచున్నాడని నేను అడిగిన ప్రశ్నము సరియైనదియే. ఓ బ్రాహ్మణులారా! మరణమును పొందిన ఈ మనుష్యుని తిరిగి యెవడు పుట్టించును అని నేను అడుగుచున్నాను. ఆ జనకసభయందలి బ్రాహ్మణులు సమస్తమునకు కారణమైన పరబ్రహ్మమును తెలిసికొనకపోవుటవలన ప్రత్యుత్తరమును చెప్పలేకపోయిరి. అప్పుడు యాజ్ఞవల్క్యుడు ఆ బ్రాహ్మణులను జయించినవాడై ఆ గోవులను తోలుకొనిపోయెను. ఇట్లు యాజ్ఞవల్క్యుడు ప్రశ్నముచేసిన సమస్తమునకును మూలమైన ఆ పరబ్రహ్మ వస్తువు విజ్ఞానస్వరూపమును ఆనందస్వరూపమునగు పరబ్రహ్మము. ఆ పరబ్రహ్మమె కర్మచేయువానికి కర్మఫలమును ప్రసాదించుచున్న బ్రహ్మవేత్తయై తానుగానే నిలిచియున్నదిగూడ. శ్రుతియే యిట్లు స్వయముగాజెప్పియున్నది.

షష్ఠాధ్యాయః — ప్రథమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓం జనకో హ వైదేహ ఆసాఞ్చక్రేఽథ హ యాజ్ఞవల్క్య ఆవవ్రాజ। తగ్ం హోవాచ యాజ్ఞవల్క్య కిమర్థమచారీః పశూనిచ్ఛ న్నణ్వన్తానితి। ఉభయ మేవ సమ్రాడితి హోవాచ [1]

తా:- ఒకప్పుడు విదేహదేశ చక్రవర్తియగు జనకుడు సింహాసనారూఢుడైయున్న సమయములో అతనికడకు యాజ్ఞవల్క్యముని వచ్చెను. అప్పుడు జనకుడు ఓ మునీంద్రా! తమ ఆగమనముయొక్క ఉద్దేశ్యమేమి? గోవులు గావలయునా? లేక సూక్ష్మ ప్రశ్నలను నన్నడుగుటకు వచ్చితిరా? యని అడిగెను. ఓ జనకరాజా! ఆ రెంటిని వాంఛించి వచ్చితిని అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను.

మం. శ్లో॥ యత్తే కశ్చిద బ్రవీత్తచ్ఛృణవామేత్యబ్రవీన్మే జిత్వా శైలిని ర్వాగ్వై బ్రహ్మేతి యథా మాతృమాన్పితృమా నాచార్యవా న్బ్రూయాత్తథా తచ్ఛైలినోఽబ్రవీద్వాగ్వై బ్రహ్మేత్యవదతో హి కిగ్ం స్యాదిత్య బ్రవీత్తు తే తస్యాయతనం ప్రతిష్ఠాం న మేఽబ్రవీదిత్యేక పాద్వా ఏతత్సమ్రాడితి స వై నో బ్రూహి యాజ్ఞవల్క్య వాగేవాయతన మాకాశః ప్రతిష్ఠా ప్రజ్ఞేత్యేనదుపాసీత। కా ప్రజ్ఞతా యాజ్ఞవల్క్య। వాగేవ సమ్రాడితి హోవాచ। వాచా వై సమ్రాడ్బన్ధుః ప్రజ్ఞాయతే ఋగ్వేదో యజుర్వేద స్సామవేదోఽథర్వాఙ్గిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానానీష్టగ్ం హుతమాశితం పాయితమయం చ లోకః పరశ్చ లోకః సర్వాణి చ భూతాని వాచైవ సమ్రాట్ జ్ఞాయతే వాగ్వై సమ్రాట్పరమం బ్రహ్మనైనం వాగ్జహాతి సర్వాణ్యేనం భూతాన్యభిక్షరన్తి దేవో భూత్వాదేవానప్యేతి య ఏవం విద్వానేత దుపాస్తే। హస్త్యృషభగ్ం సహస్రం దదామీతి హోవాచ జనకో వైదేహః। సహోవాచ యాజ్ఞవల్క్యః పితా మేఽమన్యత నాననుశిష్య హరేతేతి [2]

తా:- యాజ్ఞ : ఏయే ఆచార్యుడు నీకు ఏమేమి బోధించెనో, వానిని వినుదునుగాక! జనక: శిలునిపుత్రుడు జిత్వయను ముని వచ్చి వాక్కే బ్రహ్మమని నాకు చెప్పెను. తల్లిదండ్రులచేతను, ఆచార్యునిచేతను, శిక్షితుడను వాడెట్లు ప్రమాణ వాక్యమును పలుకునో, ఆ ప్రకారముగానే, వాక్కు బ్రహ్మమని నాకు చెప్పెను. యాజ్ఞవల్క్యుడు: ఓ జనకుడా! ఆ శైలిని యనువాడు వాగ్రూపమైన బ్రహ్మమునకు శరీరము ఆశ్రయముగా చెప్పినాడా ? జనకుడు: ఆ రీతిగా నాకు చెప్పలేదు. యాజ్ఞవల్క్యుడు : ఓ జనకుడా ! ఇది యేక పాద స్వరూపమైన బ్రహ్మమని తెలియుము. జనక : ఓ యాజ్ఞవల్క్యా ! మాకు ఏకపాద స్వరూపమైన ఆ బ్రహ్మమును చెప్పుము ? యాజ్ఞవల్క్యుడు : ఓ జనకుడా ! ఈ వాగ్రూపమైన బ్రహ్మమునకు వాక్కే శరీరము. అవ్యాకృతాకాశమే ఆశ్రయము. ఇట్టి ఏక పాదస్వరూపమైన వాగ్రూప బ్రహ్మమును ప్రజ్ఞయని ఉపాసన చేయవలయును.

జనకుడు : యాజ్ఞవల్క్యా ! ప్రజ్ఞ ఏది ? యాజ్ఞవల్క్యుడు : ఓ జనకుడా ! వాక్కుచేత మనకు వీడు బంధువు అని తెలియుచున్నది. మఱియు ఋగ్వేద యజుర్వేద సామవేదాథర్వణ వేదములును, రామాయణాది ఇతిహాసములును, విష్ణ్వాదిపురాణములును, అఱువదినాలుగు విద్యలును, ఉపనిషత్తులును, మన్వాదిస్మృతులును, బ్రహ్మసూత్రములును, భాష్యములును, భాష్యవ్యాఖ్యానములును, యాగనిమిత్తమైన ధర్మమును, హోమనిమిత్తమైన ధర్మమును, భక్షణనిమిత్తమైన ధర్మమును, పాననిమిత్తమైన ధర్మమును, ఈజన్మమును, పరజన్మమున సమస్తభూతములును, వాక్కుచేతనే, తెలిసికొనబడుచున్నవి. కనుక వాక్కే ప్రజ్ఞ, వాక్కే పరబ్రహ్మము, ఇట్లు ఉపాసనచేసెడి వానిని వాక్కు ఎప్పటికిని విడిచివెళ్లదు. అట్టి ఉపాసకుడు అధ్యయనముచేసిన బ్రహ్మవిద్యను ఎన్నటికిని మఱచిపోడు. వానిని సమస్తభూతములును, గోవు లేగనువలె, ప్రేమించుచున్నవి. ఇట్లుతెలిసికొనిఉపాసించెడివాడు ఇక్కడనే దైవస్వరూపుడై దేహపాతానంతరము దేవతలను పొందుచున్నాడు. జనకమహారాజు: ఓ యాజ్ఞవల్క్యా! నీకు ఏనుగులతో సమానములగు వేయి వృషభములను ఇచ్చెదను. యాజ్ఞవల్క్యుడు : ఓ జనకుడా ! మా తండ్రి శిష్యుని కృతార్థునిచేయక శిష్యునివలన ధనమును గ్రహించగూడదని నాకు బోధచేసెను. నాకును అదియే అభిప్రాయమున్నది. నేను వానిని గ్రహించను.

మం. శ్లో॥ యదేవ తే కశ్చిదబ్రవీత్తచ్ఛృణవామేత్యబ్రవీన్మ ఉదఙ్కః శౌల్బాయనః ప్రాణో వై బ్రహ్మేతి యథా మాతృమాన్ పితృమానాచార్యవాన్ బ్రూయాత్తథా తచ్ఛౌల్బాయనోఽబ్రవీత్ప్రాణో వై బ్రహ్మేత్యప్రాణతో హి కిగ్ంస్యాదిత్యబ్రవీత్తు తే తస్యాయతనం ప్రతిష్ఠాం న మేఽబ్రవీదిత్యేకపాద్వా ఏతత్సమ్రాడితి స వై నో బ్రూహి యాజ్ఞవల్క్య ప్రాణ ఏవాయతనమాకాశః ప్రతిష్ఠా ప్రియమిత్యేనదుపాసీత కా ప్రియతా యాజ్ఞవల్క్య ప్రాణ ఏవ సమ్రాడితి హోవాచ ప్రాణస్య వై సమ్రాట్కామాయాయాజ్యం యాజయత్యప్రతిగృహ్యస్య ప్రతిగృహ్ణాత్యపి తత్ర వధాశఙ్కం భవతి యాం దిశమేతి ప్రాణస్యైవ సమ్రాట్కామాయ ప్రాణో వై సమ్రాట్పరమం బ్రహ్మ నైనం ప్రాణో జహాతి సర్వాణ్యేనం భూతాన్యభిక్షరన్తి దేవో భూత్వా దేవానప్యేతి య ఏవం విద్వానేతదుపాస్తే హస్త్యృషభగ్ం సహస్రం దదామీతి హోవాచ

జనకో వైదేహః స హోవాచ యాజ్ఞవల్క్యః పితా మేఽమన్యత నాననుశిష్య హరేతేతి [3]

తా:- యాజ్ఞ: ఓ జనకచక్రవర్తీ ! ఇంకను ఇతర ఆచార్యులు ఏమేమి బోధించిరో వానిని నేను వినవలయును, నాకు చెప్పుము? జనకమహారాజు: ఓ యాజ్ఞవల్క్యా! శుల్బపుత్రుడగు ఉదంకుడనుముని లోకములో మాతాపితృ, ఆచార్యులచే శిక్షితుడైనవాడెట్లు సత్యమును పలుకునో, ఆ ప్రకారముగానే (ప్రాణములేనివానికేమియు కలుగదు) ప్రాణమే బ్రహ్మస్వరూపమని సత్యముగా నాకు చెప్పెను. యాజ్ఞవల్క్యుడు: ఓ జనకుడా! ఉదంకుడు ఆ ప్రాణరూప పరబ్రహ్మమునకు శరీరమును ఆశ్రయమును నీకు చెప్పెనా ? జనకుడు : నాకు చెప్పలేదు. యాజ్ఞవల్క్యుడు : ఓ జనకుడా! ఈ ప్రాణబ్రహ్మము ఏక పాదస్వరూపమైన పరబ్రహ్మము. జనకుడు: ఓ యాజ్ఞవల్క్యా! దానిని విపులముగా 4 పాదములను చెప్పుము ? యాజ్ఞవల్క్యుడు : ఓ జనకా ! ఆ ప్రాణరూప పరబ్రహ్మమునకు ప్రాణమే శరీరము. అవ్యాకృతాకాశమే ఉత్పత్తిస్థితిలయకాలములయందు ఆశ్రయము. ఇట్టి పరబ్రహ్మముయొక్క ఏకపాదస్వరూపమగు ప్రాణరూప బ్రహ్మమును ప్రియమని ఉపాసనచేయవలయును. జనకుడు: ఓ యాజ్ఞవల్క్యా ! ప్రియమనునది ఎట్లుండును ? యాజ్ఞవల్క్యుడు : ఓ జనకుడా ! ప్రాణమే ప్రియమైనది. ఏలననగా, జనుడు ప్రాణమును కాపాడుకొనవలయునను ఇచ్ఛచేత ధనమును ఆర్జించుటకు, యాగము చేయుటకు అర్హతలేని పతితునిచేత యాగము చేయించున్నాడు. గ్రహించుటకలవిగాని తీక్ష్ణములయిన వస్తువులను గ్రహించుచున్నాడు. ప్రాణమును పోషించుకొనవలయుననెడి వాంఛతో సంహార నిమిత్తకమైన భయంకర దిక్కునుగూర్చి గూడ పోవుచున్నాడు; గనుక అన్నిటికంటె ప్రియమైనది ప్రాణమే. ఇది పరబ్రహ్మము. ఇట్లు ప్రాణము పరబ్రహ్మమని ఉపాసించెడివానిని ప్రాణము విడిచిపోదు. సమస్తభూతములును ప్రేమించుచున్నవి. ఇట్లు తెలిసికొని ప్రాణబ్రహ్మోపాసన చేసెడివాడు, ఇక్కడనే దైవస్వరూపుడై దేహపాతానంతరము దేవతలను పొందుచున్నాడు. జనక మహారాజు: ఓ యాజ్ఞవల్క్యుడా! నీకు ఏనుగులతో సమానములగు సహస్ర వృషభములను దానమిచ్చుచున్నాను. స్వీకరించుము. యాజ్ఞవల్క్యుడు :ఓ జనకుడా ! నా తండ్రి శిష్యుని కృతార్థునిచేయక శిష్యుని వలన ధనమునుతీసికొనగూడదని నాకు బోధించెను. నాకును అదే అభిప్రాయమున్నది. నీవిచ్చు బహుమానములను స్వీకరించలేను.

మం. శ్లో యదేవ తే కశ్చిదబ్రవీత్తచ్ఛృణవామేత్యబ్రవీన్మే బర్కుర్వార్ష్ణశ్చక్షుర్వై బ్రహ్మేతి యథా మాతృమాన్పితృమానాచార్యవాన్బ్రూయాత్తథా తద్వార్ష్ణోఽబ్రవీచ్చక్షుర్వై బ్రహ్మేత్యపశ్యతో హి కిగ్ంస్యాదిత్యబ్రవీత్తు తే తస్యాయతనం ప్రతిష్ఠాం న మేఽబ్రవీదిత్యేకపాద్వా ఏతత్సమ్రాడితి స వై నో బ్రూహి యాజ్ఞవల్క్య చక్షురేవాయతనమాకాశః ప్రతిష్ఠా సత్యమిత్యేనదుపాసీత కా సత్యతా యాజ్ఞవల్క్య చక్షురేవ సమ్రాడితి హోవాచ చక్షుషా వై సమ్రాట్ పశ్యన్తమాహురద్రాక్షీరితి స ఆహాద్రాక్షమితి తత్సత్యం భవతి చక్షుర్వై సమ్రాట్ పరమం బ్రహ్మ నైనం చక్షుర్జహాతి సర్వాణ్యేనం భూతాన్యభిక్షరన్తి దేవో భూత్వా దేవానప్యేతి య ఏవం విద్వానేత

దుపాస్తే హస్త్యృషభగ్ం సహస్రం దదామీతి హోవాచ జనకో వైదేహః స హోవాచ యాజ్ఞవల్క్యః పితా మేఽమన్యత నాననుశిష్య హరేతేతి [4]

తా:- యాజ్ఞ:- ఇంకను ఏయే ఆచార్యులు ఏమేమి చెప్పినారో తెలుపుము! జనక: నేత్రమే బ్రహ్మమని వర్కువార్ష్ణుడను ముని తెలిపెను. ఉత్తములగు తల్లి తండ్రి, గురువువలె నాకు వార్ష్ణుడు నేత్రము బ్రహ్మమని బోధించెను. కన్ను లేనివాడు ఏమి చేయలేడు గదా! యాజ్ఞ: బ్రహ్మముయొక్క ఆయతనమును ప్రతిష్ఠను నీకు తెలిపియున్నాడా? జనక: నా కతడు తెలుపలేదు. యాజ్ఞ: ఓ రాజా! ఇది బ్రహ్మముయొక్క ఒక పాదము మాత్రమే. జనక: నాకు మరల ఆ పూర్ణ తత్త్వమును బోధించుడు! యాజ్ఞ: నేత్రమే శరీరము. అవ్యాకృతాకాశము ఆశ్రమమైయున్నది. ఈనేత్రరూప బ్రహ్మమును సత్య స్వరూపమని ధ్యానించవలయును. జనక: ఓ యాజ్ఞవల్క్యా! సత్యస్వరూపతఏది? యాజ్ఞ: సార్వభౌముడవైన ఓ జనకుడా! నేత్రమే సత్యము. ఓ జనక మహారాజా! లోకులు చూచెడివానిని చూచితివా యని పలుకుదురు. వాడుగూడ చూచితినని చెప్పునుగదా! అది సత్యమైనది. నేత్రమే పరబ్రహ్మము. ఈ రీతిగా తెలిసికొని ఉపాసించెడివానిని నేత్రము విడిచిపోదు. ఈ ఉపాసకుని సమస్త భూతములును ప్రేమించుచున్నవి. ఎవడు ఈ ప్రకారము తెలిసికొని ఈ నేత్రరూప బ్రహ్మమును ధ్యానించుచున్నాడో, అతడు దేవుడై, దేహముపడిపోయిన తరువాత దేవతలను పొందుచున్నాడు. జనకమహారాజు: ఏనుగులతో సమానములగు ఎద్దులను వేయింటిని మీకు దానమిచ్చుచున్నాను. యాజ్ఞవల్క్యుడు: శిష్యుని కృతార్థుని చేయక శిష్యునివలన ధనమును తీసికొనగూడదని నాయొక్క తండ్రి నాకు బోధించెను. ఈ దానమును స్వీకరించను.

మం. శ్లో॥ యదేవ తే కశ్చి దబ్రవీత్తచ్ఛృణవామేత్య బ్రవీన్మే గర్దభీవిపీతో భారద్వాజః శ్రోత్రం వై బ్రహ్మేతి యథా మాతృమాన్పితృమానాచార్య వా బ్రూయాత్తథా తద్భారద్వాజోఽబ్రవీచ్ఛ్రోత్రం వై బ్రహ్మేత్యశృణ్వతో హి కిగ్ం స్యాదిత్యబ్రవీత్తు తే తస్యాయతనం ప్రతిష్ఠాం న మేఽబ్రవీదిత్యేకపాద్వా ఏతత్సమ్రాడితి స వై నో బ్రూహి యాజ్ఞవల్క్య శ్రోత్రమేవాయతనమాకాశః ప్రతిష్ఠానన్త ఇత్యేనదుపాసీత కాఽనన్తతా యాజ్ఞవల్క్య దిశ ఏవ సమ్రాడితి హోవాచ తస్మాద్వై సమ్రాడపి యాం కాం చ దిశం గచ్ఛతి నైవాస్యా అన్తం గచ్ఛత్యనన్తా హి దిశో దిశో వై సమ్రాట్ శ్రోత్రగ్ం శ్రోత్రం వై సమ్రాట్ పరమం బ్రహ్మ నైనగ్ం శ్రోత్రం జహాతి సర్వాణ్యేనం భూతాన్యభిక్షరన్తి దేవో భూత్వా దేవానప్యేతి య ఏవం విద్వానేతదుపాస్తే హస్త్యృషభగ్ం సహస్రం దదామీతి హోవాచ జనకో వైదేహః స హోవాచ యాజ్ఞవల్క్యః పితా మేఽమన్యత నాననుశిష్య హరేతేతి [5]

తా:- ఓ జనకమహారాజా! ఇంకను ఎవరెవరు ఏమేమి చెప్పెనో వానిని నేను వినవలయును చెప్పుము.

జనకుడు: ఓ యాజ్ఞవల్క్యా! భరద్వాజ పుత్రుడగు గర్దభీవిపీతుడను ముని మాతాపిత్రాచార్యులచేత శిక్షితుడైన వాడెట్లు సత్యమునే పలుకునో, ఆ విధముగానే సత్యముగా శ్రవణము లేకపోవుటవలన ఏమియు సిద్ధించదు. కావున శ్రవణమే బ్రహ్మమని సత్యముగా వారు చెప్పెను. యాజ్ఞవల్క్యుడు: ఓ జనకుడా! గర్దభీవిపీతుడను ముని శ్రోత్ర బ్రహ్మమునకు శరీరమును, ఆశ్రయమును, చెప్పినాడా? జనకుడు: ఆగర్దభీవిపీతుడు శ్రోత్రబ్రహ్మముయొక్క శరీరాశ్రయములను నాకు చెప్పలేదు. యాజ్ఞవల్క్యుడు: సార్వభౌమా! ఈ శ్రోత్రబ్రహ్మము పరబ్రహ్మములో నాలుగవ భాగము. జనకుడు: యాజ్ఞవల్క్యా! పరబ్రహ్మములో నాలుగవ భాగమగు ఆశ్రోత్రబ్రహ్మము మాకు చెప్పుము! యాజ్ఞవల్క్యుడు: ఓ జనకుడా! ఆశ్రోత్ర బ్రహ్మమునకు శ్రోత్రమే శరీరము. అవ్యాకృతాకాశము ఆ శ్రోత్రబ్రహ్మమునకుత్పత్తి స్థితి లయకాలముల యందాశ్రయమై యున్నది. పరబ్రహ్మముయొక్క నాలుగవ భాగమగు శ్రోత్ర బ్రహ్మమును అనన్తమునుగా ఉపాసించవలయును. జనకుడు: ఓ యాజ్ఞవల్క్యా! అనన్తమనగా ఏది? యాజ్ఞ: ఓ జనకుడా! దిక్కులే అనన్తమైనవి. ఏలననగా ఎవడైనను తూర్పు మొదలైన దిక్కులలో ఏ దిక్కును గూర్చిగాని పోయి ఆ దిక్కుయొక్క అంతమును పొందనేలేడు. గనుక దిక్కులు అనన్తములైనవి. ఓ జనకుడా! ఆ దిక్కులే శ్రోత్ర స్వరూపము. ఆ శ్రోత్రమే పరబ్రహ్మ స్వరూపము. శ్రోత్రబ్రహ్మము నుపాసించువానిని శ్రోత్రము విడిచి పోదు. వానిని సమస్త భూతములును, గోవు లేగనువలెనే, ప్రేమించుచున్నవి. ఈ శ్రోత్ర బ్రహ్మోపాసకుడు ఇక్కడనే దైవస్వరూపుడై, దేహపాతానంతరము, దేవతలను పొందుచున్నాడు. జనకమహారాజు: ఓ యాజ్ఞవల్క్యా! నీకు ఏనుగులతో సమానములైన వేయి యెద్దులను ఇచ్చెదను. యాజ్ఞవల్క్యుడు: ఓ జనకుడా! మా తండ్రి, శిష్యుని కృతార్థుని చేయక, శిష్యుని వలన ధనమును తీసికొనగూడదని నాకు బోధించెను. నాకును అదియే యభిప్రాయము. కాబట్టి నేను గోధనమును నీనుండి స్వీకరించను.

మం. శ్లో॥ య దేవ తే కశ్చిదబ్రవీత్తచ్ఛృణవామేత్యబ్రవీన్మే సత్యకామో జాబాలో మనో వై
బ్రహ్మేతి యథా మాతృమాన్పితృమానాచార్యవాన్బ్రూయా త్తథా తజ్జాబాలోఽ
బ్రవీన్మనో వై బ్రహ్మేత్యమనసో హి కిగ్ం స్యాదిత్యబ్రవీత్తు తే తస్యాయతనం
ప్రతిష్ఠాం నమేఽబ్రవీదిత్యేక పాద్వా ఏతత్సమ్రాడితి స వై నో బ్రూహి యాజ్ఞవల్క్య
మన ఏవాయతన మాకాశః ప్రతిష్ఠా ఽఽనన్ద ఇత్యేనదుపాసీత కా ఆనన్దతా
యాజ్ఞవల్క్య మన ఏవ సమ్రాడితి హోవాచ మనసా వై సమ్రాట్ స్త్రియ మభిహార్యతే
తస్యాం ప్రతిరూపః పుత్రో జాయతే స ఆనన్దో మనో వై సమ్రాట్ పరమం బ్రహ్మనైనం
మనో జహాతి సర్వాణ్యేనం భూతాన్యభిక్షరన్తి దేవో భూత్వా దేవాన ప్యేతి య ఏవం
విద్వా నేత దుపాస్తే హస్త్యృషభగ్ం సహస్రం దదామీతి హోవాచ జనకో వైదేహః
స హోవాచ యాజ్ఞవల్క్యః పితా మేఽ మన్యత నాననుశిష్య హరేతేతి [6]

తా:- యాజ్ఞ: నీకు ఇంకెవరు ఏమైనను దెలిపియుండిన వానిని గూడ తెలుపుము? జనక: మంచి తల్లి, తండ్రి, గురువు గల వానివలె, సత్యకామ జాబాలుడు మనస్సు బ్రహ్మమని నాకు బోధించియున్నాడు. ఎందుకనగా మనస్సులేనివాడు ఏమి చేయగలడు? యాజ్ఞ: బ్రహ్మముయొక్క శరీరమును ప్రతిష్ఠను అతడు నీకు దెలిపియున్నాడా?

(ఆయతనము = శరీరము, నివాసము. ప్రతిష్ఠ = ఆధారము.) తెలిపినచో నాకు తెలుపుము? జనక: తెలుపలేదు. యాజ్ఞ: ఓ రాజా! అది బ్రహ్మముయొక్క ఒక్క పాదము మాత్రమే! జనక; అపూర్ణ తత్త్వమును నాకు తెలుపుము. యాజ్ఞ: మనస్సే ఆనందము. మనస్సుచేతనే! మనుష్యుడు స్త్రీని వాంఛించును. ఆమెకు తనవంటి పుత్రుడు కలుగును. ఆ పుత్రుడు ఆనందరూపుడై యున్నాడు. కాబట్టి రాజా! మనస్సే బ్రహ్మము. ఈమనోబ్రహ్మో పాసకుని, మనస్సు విడిచిపోదు. వీనిని సమస్త భూతములును ప్రేమించుచున్నవి. ఎవడు ఈ ప్రకారము తెలిసికొనిన వాడై మనో బ్రహ్మమును ఉపాసనచేయుచున్నాడో, వాడు ఇక్కడ దేవుడై, దేవతలను పొందుచున్నాడు. జనకమహారాజు: ఏనుగులవంటి వృషభములను వేయింటిని ఇచ్చెదను. యాజ్ఞవల్క్యుడు: శిష్యుని కృతార్థునిచేయక శిష్యునివలన ధనమును తీసికొనగూడదని నా తండ్రి బోధించెను. కావున నేను స్వీకరించను.

మం. శ్లో॥ యదేవ తే కశ్చిద బ్రవీత్తచ్ఛృణవామేత్యబ్రవీన్మే విదగ్ధః శాకల్యో హృదయం వై బ్రహ్మేతి యథా మాతృమాన్పితృమా నాచార్యవాన్బ్రూయాత్తథా తచ్ఛాకల్యో బ్రవీద్ధృదయం వై బ్రహ్మేత్యహృదయస్య హి కిగ్ంస్యాదిత్య బ్రవీత్తు తే తస్యాయతనం ప్రతిష్ఠాం న మేఽబ్రవీదిత్యేకపాద్వా ఏతత్సమ్రాడితి స వై నో బ్రూహి యాజ్ఞవల్క్య హృదయమేవాయతనమాకాశః ప్రతిష్ఠా స్థితిరిత్యే నదుపాసీత కా స్థితతా యాజ్ఞవల్క్య హృదయమేవ సమ్రాడితి హోవాచ హృదయం వై సమ్రాట్ సర్వేషాం భూతానామాయతనగ్ం హృదయం వై సమ్రాట్ సర్వేషాం భూతానాం ప్రతిష్ఠా హృదయేహ్యేవ సమ్రాట్ సర్వాణి భూతాని ప్రతిష్ఠితాని భవన్తి హృదయం వై సమ్రాట్ పరమం బ్రహ్మనైనగ్ం హృదయం జహాతి సర్వాణ్యేనం భూతా న్యభిక్షరన్తి దేవో భూత్వా దేవాన ప్యేతి య ఏవం విద్వానేత దుపాస్తే హస్త్యృషభగ్ం సహస్రం దదామీతి హోవాచ జనకో వైదేహః స హోవాచ యాజ్ఞవల్క్యః పితా మేఽమన్యత నా ననుశిష్య హ రేతేతి [7]

తా:- యాజ్ఞ: ఇంకెవరైనను ఈ యాత్మతత్త్వమును తెలిపినచో దానిని తెలుపుము! జనక: శకల పుత్రుడగు విదగ్ధుడను ఋషి హృదయమే (బుద్ధియే) బ్రహ్మమని నాకు చెప్పెను. తల్లిగలవాడును తండ్రిగలవాడును, ఆచార్యుడు కలవాడును, ఏప్రకారము సత్యము పలుకునో, ఆప్రకారము శాకల్యుడు సత్యమునే చెప్పెను. హృదయములేని వానికి ఏమికలుగును? హృదయమే బ్రహ్మమని పలికెను. యాజ్ఞవల్క్యుడు: ఓ జనకుడా! ఆ హృదయ పరబ్రహ్మము యొక్క శరీరమును, ఆశ్రయమును చెప్పినాడా? జనక: నాకా విషయము చెప్పలేదు. గురుదేవా! నాకా పూర్ణతత్త్వమును తెలుపుము. యాజ్ఞ: హృదయమే ఆయతనము. ఆకాశమే ప్రతిష్ఠ, స్థితియని ఉపాసింపుము. జనక: స్థితి యనగానేమి? యాజ్ఞ: రాజా! హృదయమే స్థితి. హృదయమే సర్వ భూతముల కాశ్రయ స్థానము, సర్వభూతముల ప్రతిష్ఠ, ఆధారము. హృదయమునందే అన్ని భూతములు ప్రతిష్ఠితములై యున్నవి. రాజా! హృదయమే పరబ్రహ్మము. దీనిని తెలిసి ఉపాసించు వానికి బ్రహ్మము దూరముగాదు. అన్ని భూతములు ఇతని కడకుపోవును. అతడు దేవతయై దేవతల వద్దకు వెళ్ళును. జనక: ఏనుగువంటి బలమైన వేయి గోవులను నీకిచ్చెదను. యాజ్ఞ: నీవు పూర్ణ విద్యను గ్రహించనిదే నీ దానము స్వీకరించను. ఇది నా తండ్రి యాజ్ఞ: అని మరల పలికెను. ఈ బ్రాహ్మణములోని బోధలయొక్క సారాంశము :—

బోధించిన ఋషి పేరు	పరబ్రహ్మ స్వరూపము	ఆయతనము (నివాసము లేక శరీరము)	ప్రతిష్ట (ఆధారము)	ఉపాసనా రూపము
జిత్వా	వాక్	వాక్కు	ఆకాశము	ప్రజ్ఞత
ఉదంకుడు	ప్రాణము	ప్రాణము	ఆకాశము	ప్రియత్వము
బర్కుడు	నేత్రము	నేత్రము	ఆకాశము	సత్యత్వము
గర్దభీనిపీతుడు	శ్రోత్రము	శ్రోత్రము	ఆకాశము	అనంతత్వము
సత్యకాముడు	మనస్సు	మనస్సు	ఆకాశము	ఆనందము
శాకల్యుడు	హృదయము	హృదయము	ఆకాశము	స్థితి

షష్ఠాధ్యాయః — ద్వితీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ జనకో హ వైదేహః కూర్చాదుపావసర్పన్నువాచ నమస్తేఽస్తు యాజ్ఞవల్క్యాను మా శాధీతి స హోవాచ యథా వై సమ్రాణ్మహాన్త మధ్వానమేష్యన్ రథం వా నావం వా సమాదదీ తైవ మేవైతాభిరుపనిషద్భిః సమాహితాత్మాఽస్యేవం బృన్దారక ఆఢ్య స్సన్న ధీత వేద ఉక్తోపనిషత్క ఇతో విముచ్యమానః క్వ గమిష్యసీతి నాహం తద్భగవ న్వేద యత్ర గమిష్యామీత్యథ వై తేఽహం తద్వక్ష్యామి యత్ర గమిష్యసీతి బ్రవీతు భగవానితి [1]

తా:- విదేహదేశపు చక్రవర్తి జనక మహారాజు తన ఆసనమునుండిలేచి, యాజ్ఞవల్క్యుని పాదములకు నమస్కరించి, నాకు విద్యను చెప్పుమని ప్రార్థించెను. యాజ్ఞవల్క్యముని: ఓ రాజా! దూర దేశమునకు పోవలెననుకొన్న వాడు రథమునో, లేక నావనో, సిద్ధ మొనర్చునట్లు, నీవు బ్రహ్మజ్ఞానివి గావలెనని ఉపనిషత్తుల అభ్యాసముచేసిస్థిరచిత్తుడవై యున్నావు. పూజ్యుడవును, ఈశ్వరుడవును, వేదాధ్యయనముచేసినవాడవును, ఆచార్యులచేత సర్వోపనిషత్తులుపదేశింప బడినవాడవును నయియున్నావు. ఈ దేహమును విడిచి నీవు ఎక్కడికిపోగలవు?జనక: పూజ్యుడవగు ఓ యాజ్ఞవల్క్యా! నేను ఎక్కడికి పోగలనో, ఏ వస్తువును పొందగలనో, నాకు తెలియదు. యాజ్ఞవల్క్యుడు : ఓ జనకుడా! నీకు తెలియక పోయిన యెడల నేను నీవు పొందగల వస్తువును నీకు చెప్పెదను. జనకుడు: యాజ్ఞవల్క్యా! నన్ను అనుగ్రహించి బోధించుము.

మం. శ్లో॥ ఇన్ధో హ వై నామైష యోఽయం దక్షిణేఽక్షన్పురుష స్తం వా ఏత మిన్ధగ్ం సన్తమిన్ద్ర ఇత్యాచక్షతే పరోక్షే ణైవ పరోక్షప్రియా ఇవ హి దేవాః ప్రత్యక్షద్విషః [2]

తా:- ఓ జనకుడా ! దేవతలు అప్రత్యక్షముగా ప్రీతిగలవారును, ప్రత్యక్షముగా ద్వేషించువారునగు చున్నారు. ఈదక్షిణ నేత్రమునందు ప్రకాశించుచున్న పురుషుడును,ఈసూర్యమండలమునందు ప్రకాశించెడిపురుషుడును ఒక్కడేయై ప్రత్యక్షముగా ఇన్ధుడను పేరుగలవాడగుచున్నాడు. ఈ పురుషుడు అప్రత్యక్షముగా ఇన్ద్రుడని చెప్పబడు చున్నాడు. ఈతడే జాగ్రదవస్థయందు దక్షిణనేత్రమునందు ప్రకాశించుచున్న పురుషుడు, నీవు విశ్వుడను పేరుగల పురుషుడవు నగుచున్నావని యాజ్ఞవల్క్యుడు బోధించెను.

మం. శ్లో॥ అథై తద్వామేఽక్షిణి పురుషరూపమేషాస్య పత్నీ విరాట్ త యోరేష సగ్ం స్తావో య ఏషోఽన్తర్హృదయ ఆకాశోఽథైన యోరేతదన్నం య ఏషో ఽన్తర్హృదయే

లోహిత పిణ్డోఽథైన యోరేతత్ప్రావరణం యదేతద న్తర్హృదయే జాలకమివా థైన యోరేషాసృతిః సఞ్చరణీ యైషా హృదయాదూర్ధ్వా నాడ్యుచ్చరతి యథా కేశః సహస్రధా భిన్న ఏవమస్యైతా హితా నామ నాడ్యోఽ న్తర్హృదయే ప్రతిష్ఠితా భవన్త్యే తాభిర్వా ఏతదాస్రవదా స్రవతి తస్మాదేష ప్రవివిక్తాహారతర ఇవైవ భవత్యస్మాచ్ఛారీ రాదాత్మనః [3]

తా:- ఓ జనకమహారాజా! కుడినేత్రమునందలి ప్రకాశమానుడగు పురుషుడు భోక్తయను భర్తయనగు ఇంద్రుడును, ఎడమ నేత్రమునందలి పురుషరూపుడు భోగ్యమగు అన్నమును భార్యయు ఇంద్రాణియనగుచున్నారు. ఇవియే జాగ్రతయందు విశ్వుడను పేరుతో చెప్పదగిన కుడియెడమ నేత్రములయందైన స్త్రీ పురుషద్వంద్వము. ఈ స్త్రీపురుష ద్వంద్వమునకు హృదయమునందలి మాంసపిండముయొక్క మధ్యయందున్న చిదాకాశము సంభోగస్థానము. హృదయమునందలి పై భాగపు నాడి వారి మార్గము. అనగా స్వప్నముసుండి జాగ్రత్తుకు, జాగ్రత్తుసుండి స్వప్నమునకు పోవు మార్గము. సహస్రశః విభాగ మొనరింబడి, కేశమువలె సూక్ష్మమైన హితయను నామము గల నాడులు అంతర హృదయమునందు ప్రతిష్ఠింపబడియున్నవి. అన్నము ఈ నాడులద్వారమున వెడలును. అతడు ఈ శరీరాత్మ కంటెను సూక్ష్మతర ఆహారముగలవాడైయున్నాడు; ఆత్మాస్తిత్వ మత్యంత సూక్ష్మము.

మం. శ్లో॥ తస్య ప్రాచీ దిక్ ప్రాఞ్చః ప్రాణా దక్షిణా దిగ్దక్షిణే ప్రాణాః ప్రతీచీ దిక్ ప్రత్యఞ్చః ప్రాణా ఉదీచీ దిగుదఞ్చః ప్రాణా ఊర్ధ్వా దిగూర్ధ్వాః ప్రాణా అవాచీ దిగవాఞ్చః ప్రాణాః సర్వాదిశః సర్వే ప్రాణాస్స ఏష నేతినేత్యాత్మాఽ గృహ్యో న హి గృహ్య తేఽశీర్యో నహి శీర్యతేఽసఙ్గో న హి సజ్యతేఽ సితో న వ్యథతే న రిష్యత్యభయం వై జనక ప్రాప్తోఽసీతి హోవాచ యాజ్ఞవల్క్యః। స హోవాచ జనకో వైదేహోఽ భయంత్వా గచ్ఛతా ద్యాజ్ఞవల్క్య యోనో భగవన్నభయం వేదయసే నమస్తేఽ స్త్విమే విదేహా అయమహమస్మి 8 ఇతి [4]

తా:- తూర్పు దిక్కు వానికి తూర్పు ప్రాణములు, దక్షిణదిక్కు అతనికి దక్షిణ ప్రాణములు. పడమటిదిక్కు అతనికి పశ్చిమ ప్రాణములు. ఉత్తర దిక్కు అతనికి ఉత్తర ప్రాణములు. అన్ని దిక్కులు అన్ని ప్రాణములును అదే అయి యున్నది. ఆయాత్మ, నేతి నేతి, ఇది కాదు ఇది కాదని వర్ణింపబడినదై బంధించుటకు రానిదై యున్నది. ఎందుచేత ననగా అది అవినాశి. ఎవరును ఆత్మను నశింపజేయజాలరు. అది అసంగమైయున్నది. ఆత్మకు ఆసక్తిలేదు. అది బంధింపబడదు. దాని నెవరును వ్యథ పఱుపజాలరు. జనకరాజా! నీ కభయము ప్రాప్తమైయున్నది. అభయ స్వరూపుడవని ఈ విధముగ యాజ్ఞవల్క్యుడు చెప్పెను. అపుడు జనకుడు యాజ్ఞవల్క్యముని! నీవు భయరహితమైన

బ్రహ్మమును తెలియ జేసియుంటివి. నీకు నమస్కారము చేయుచున్నాను. విదేహ దేశములు నీ సంబంధమైనవన్నియు యథేష్టముగా నీవు అనుభవించుదువుగాక! ఈ నేనుగూడ నీవాడనే. (ఈ యుపదేశము అమూల్యమైనది.)

షష్ఠాధ్యాయః — తృతీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ జనకగ్ం హ వైదేహం యాజ్ఞవల్క్యో జగామ స మేనే న వదిష్య ఇత్యథ హ యజ్జనకశ్చ వైదేహో యాజ్ఞవల్క్యశ్చాగ్నిహోత్రే సముదాతే తస్మై హ యాజ్ఞవల్క్యో వరం దదౌ సహ కామ ప్రశ్న మేవ వవ్రేతగ్ం హాస్మైదదౌ తగ్ం హ సమ్రా డేవ పూర్వం పప్రచ్ఛ [1]

తా:- యాజ్ఞవల్క్యుడు జనకమహారాజును చూచుటకు వెళ్ళుచు మార్గమునందు రాజు సన్నిధిలో కొంచెమైనను పలుకక యుండవలయునని సంకల్పించెను. ఇట్లు నిర్ణయించియును యాజ్ఞవల్క్యుడు జనకమహారాజు అడిగినదానిని తృప్తిగా సమాధానము చెప్పుచుండెను. ఈ విధముగా సంకల్పమునకు విరోధముగా చేయుటకు కారణమేమనగా, పూర్వము జనక యాజ్ఞవల్క్యులిద్దరు అగ్నిహోత్ర విషయమై సంవాదము చేయునపుడు, అగ్నిహోత్రవిషయకమగు విజ్ఞానము పొంది సంతోషించినవారై జనకునకు ఒక వరమిచ్చెను. ఆ వరదాన సామర్థ్యముచేతనే జనకమహారాజు ఊరక యున్న యాజ్ఞవల్క్యుని ప్రశ్నలను అడిగెను.

మం. శ్లో॥ యాజ్ఞవల్క్య కిం జ్యోతిరయం పురుష ఇతి। ఆదిత్య జ్యోతిః సమ్రాడితి హోవాచ ఆదిత్యే నైవ జ్యోతిషాస్తే పల్యయతే కర్మకురుతేవిపల్యేతీత్యేవ మేవై తద్యాజ్ఞవల్క్య [2]

తా:- జనక: ఓ యాజ్ఞవల్క్యా! కరచరణాద్యవయవములు గల ఈ పురుషునికి గమనాది సాధనమగు తేజస్సు ఏది? యాజ్ఞ: ఓ జనకమహారాజా! ఈ ప్రాకృతుడగు పురుషుడు సూర్య తేజస్సుచేతనే నిండుగానున్నాడు. క్షేత్రారణ్యములనుగూర్చి పోవుచున్నాడు. తిరిగి వచ్చుచున్నాడు. లౌకికవైదిక కర్మలను చేయుచున్నాడు. గనుక సూర్యుడే తేజస్సని తెలియుము. జనకుడు: ఓ యాజ్ఞవల్క్యా! అంగీకరించుచున్నాను.

మం. శ్లో॥ అస్తమిత ఆదిత్యే యాజ్ఞవల్క్య కిం జ్యోతిరేవాయం పురుష ఇతి చన్ద్రమా ఏవాస్య జ్యోతిర్భవతీతి చన్ద్రమసైవాయం జ్యోతిషాస్తేపల్యయతే కర్మ కురుతే విపల్యేతీత్యేవ మేవై తద్యాజ్ఞవల్క్య [3]

తా:- జనక: యాజ్ఞవల్క్యా! భానుడస్తమించు నపుడీ పురుషుడు ఏ జ్యోతితో కూడియున్నాడు? యాజ్ఞ: చంద్రుడే అప్పుడతని జ్యోతి. చంద్రజ్యోతిచే అప్పుడతడు కూడియున్నాడు. చరించుచున్నాడు. కర్మ చేయుచున్నాడు తిరిగి వచ్చుచున్నాడు.

మం. శ్లో॥ అస్తమిత ఆదిత్యే యాజ్ఞవల్క్య చన్ద్రమస్యస్తమితే కింజ్యోతి రేవాయం పురుష ఇత్యగ్నిరే వాస్య జ్యోతిర్భవతీత్యగ్నినైవా యం జ్యోతిషాస్తే పల్యయతే కర్మ కురుతే విపల్యేతీ త్యేవ మేవైత ద్యాజ్ఞ వల్క్య [4]

తా:- జనక: యాజ్ఞవల్క్యా ! సూర్య చంద్రాదులుగూడ అస్తమించినపుడు ఈ పురుషునకు జ్యోతి ఏది ? యాజ్ఞ : అప్పుడు అగ్నియే అతనికి జ్యోతి, తద్వారా చరించుట, కర్మచేయుట ఇత్యాదులు జరుగుచున్నవి.

మం. శ్లో॥ అస్తమిత ఆదిత్యే యాజ్ఞవల్క్య చన్ద్రమస్యస్తమితే శాన్తేఽగ్నౌ కింజ్యోతిరేవాయం పురుష ఇతి వాగేవాస్య జ్యోతి ర్భవతీతి వాచైవాయం జ్యోతిషాస్తే పల్యయతే కర్మ కురుతే విపల్యేతీతి తస్మాద్వై సమ్రాడపి యత్రస్వః పాణిర్న వినిర్జ్ఞాయతేఽథ యత్ర వాగుచ్చరత్యుపైవ తత్ర న్యేతీత్యేవమేవైతద్యాజ్ఞవల్క్య [5]

తా:- జనక : యాజ్ఞవల్క్యా ! సూర్యుడు, చంద్రుడు, అగ్ని ఇవన్నియు అస్తమించినపుడు(లేనపుడు)ఈ పురుషునకు జ్యోతి ఏది ? యాజ్ఞ : వాక్కే అతని జ్యోతియైయున్నది. వాక్సహాయముచే అతడట్టిట్టు తిరుగువాడును, కర్మచేయువాడును, మరలి వచ్చువాడు నయియున్నాడు. ఓ రాజా ! తన హస్తముగూడ తనకు అగపడక యుండు అంధకారమునందును వాక్కు ఏ దిక్కునుండి వచ్చునో ఆ దిక్కునకు మనుష్యుడు వెళ్ళుచున్నాడు గదా !

మం. శ్లో॥ అస్తమిత ఆదిత్యే యాజ్ఞవల్క్య చన్ద్రమస్యస్తమితే శాన్తేఽగ్నౌ శాన్తాయాం వాచి కింజ్యోతిరేవాయం పురుష ఇత్యాత్మైవాస్య జ్యోతిర్భవతీత్యాత్మ నైవాయం జ్యోతిషాస్తే పల్యయతే కర్మకురుతే విపల్యేతీతి [6]

తా:- జనక : ఓ యాజ్ఞవల్క్యా ! ఈ పురుషుడు సూర్యచంద్రాగ్ని వాక్కులుగూడలేని సమయమున ఏ తేజస్సుగలవాడగుచున్నాడు ? యాజ్ఞ : ఓ జనకుడా! ఈ పురుషుడు ఆత్మ తేజస్సుచేతనే నిండియున్నాడు. క్షేత్రారామాదులనుగూర్చి పోవుచున్నాడు. తిరిగి వచ్చుచున్నాడు. లౌకిక వైదిక కర్మలను చేయుచున్నాడు. అందువలన, ఈ పురుషునికి సూర్యచంద్రాగ్ని వాక్కులు లేనప్పుడు, ఆత్మయే తేజస్సుగానున్నది.

మం. శ్లో॥ కతమ ఆత్మేతి యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః పురుషః స సమానస్సన్నుభౌ లోకావనుసఞ్చరతి ధ్యాయతీవ లేలాయతీవ । స హి స్వప్నో భూత్వేమం లోక మతి క్రామతి మృత్యోరూపాణి [7]

తా:- జనక: దేహేంద్రియప్రాణ మనస్సులయందు విజ్ఞానస్వరూపుడగు ఆత్మ ఎవ్వడు ? యాజ్ఞ : బుద్ధియందు లోపలనున్న తేజోరూపుడగు పురుషుడు ఆత్మ, మరియు ఆ విజ్ఞానస్వరూపమగు ఆత్మ, ధ్యానించుచున్న దివలెనే,

చరించుచున్న దానివలెనే, బుద్ధితో సమాన రూపముదాల్చి, ఇహపరలోకములను అనుసరించి తిరుగుచున్నది. ఆ ఆత్మయే, స్వప్న స్వరూపమై ఈ లోకమును, మృత్యువుయొక్క రూపములైన దేహేంద్రియములను అతిక్రమించియున్నది. పరిశుద్ధమైయున్నది.

మం. శ్లో॥ స వా అయం పురుషో జాయమానః శరీర మభిసమ్పద్యమానః పాప్మభిః సగ్ం సృజ్యతే స ఉత్క్రామన్మ్రియమాణః పాప్మనో విజహాతి [8]

తా:- యాజ్ఞ: అయాత్మస్వరూపమేయైన ఈ పురుషుడు, పుట్టినవాడై దేహమును పొందినవాడై పాపములతోకూడియున్నాడు. ఆ పురుషుడు వేఱొక శరీరమును పొందుచు (చనిపోయినప్పుడు) పాపరూపములైన దేహేంద్రియములను విడుచుచున్నాడు.

మం. శ్లో॥ తస్య వా ఏతస్య పురుషస్య ద్వే ఏవ స్థానే భవతః ఇదం చ పరలోక స్థానం చ సన్ధ్యం తృతీయగ్ం స్వప్న స్థానం తస్మిన్సన్ధ్యే స్థానే తిష్ఠన్నేతే ఉభే స్థానే పశ్యతీదం చ పరలోక స్థానం చ, అథ యథా క్రమోఽయం పరలోక స్థానే భవతి తమాక్రమమాక్రమ్యో భయాన్పాప్మన ఆనన్దాగ్ంశ్చ పశ్యతి స యత్ర ప్రస్వపిత్యస్య లోకస్య సర్వావతో మాత్రా మపాదాయ స్వయం విహత్య స్వయం నిర్మాయ స్వేన భాసా స్వేన జ్యోతిషా ప్రస్వపిత్యత్రాయం పురుషః స్వయంజ్యోతిర్భవతి [9]

తా:- యాజ్ఞ : ఈ లోకము మఱియు పరలోకమని రెండు స్థానములున్నవి. మూడవది స్వప్నస్థానమునది, ఈ రెండిటికి సంధిగానున్నది. ఈ పురుషుడు సంధియందు నిలిచి ఈ రెండు స్థానములవైపు చూచును. అతడు తన సాధనముల ననుసరించి పరలోకమున పాపము మఱియు ఆనందము ననుభవించును. నిద్రా సమయమున అతడు ఈ లోకముయొక్క సర్వవస్తువుల సూక్ష్మాంశములతో గూడి, ఈ దేహమును క్రింద పడవైచి (స్వప్న మునందు) వాసనా రూపముతో స్వయం ప్రకాశమానుడై యుండును. ఈ అవస్థయందు పురుషుడు స్వయంజ్యోతి యగుచున్నాడు. దృక్స్వరూపమగు ఆత్మజ్యోతి, ఒరనుంచి తీయబడిన కత్తివలె స్వకీయ రూపముతో ప్రకాశించుచున్నది. (స్వప్న ద్రష్టయగు పురుషుడు తైజసుడు.)

మం. శ్లో॥ న తత్ర రథా న రథ యోగా న పన్థానో భవన్త్యథ రథాన్ రథ యోగాన్పథస్సృజతే న తత్రానన్దా ముదః ప్రముదో భవన్త్యథానన్దాన్ముదః ప్రముదః సృజతే న తత్ర వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యో భవన్త్యథ వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యస్సృజతే స హి కర్తా [10]

తా:- యాజ్ఞ : అక్కడ స్వప్న మునందు, రథములుగాని, రథమునకుగూర్చు గుఱ్ఱములుగాని మార్గములుగానిలేవు. వాటినన్నిటిని ఆత్మప్రకాశముతో మనస్సే నిర్మించును. అచ్చట ప్రియము, మోదము, ప్రమోదమనున వేవియులేవు. వాటిని

గూడ అతడు నిర్మించును. ఆ స్వప్నమునందు, నీటి గుంటలును, చెఱువులును, నదులునులేవు. మఱియు, స్వప్నము నందు చిన్న నీటిగుంటలను, తటాకములను, నదులను సృజించుచున్నాడు. ఆయాత్మయే, సర్వకర్తయగుచున్నాడు.

మం. శ్లో॥ తదేతే శ్లోకా భవన్తి। స్వప్నేన శారీరమభిప్రహత్యాఽసుప్తః సుప్తానభిచాకశీతి। శుక్ర మాదాయ పున రేతి స్థానగ్ం హిరణ్మయః పురుష ఏక హగ్ంసః [11]

తా:- ఈ యర్థములో మంత్రములు గలవు. చైతన్యజ్యోతి స్వభావమును, జాగ్రత్ స్వప్నములను, ఇహ పరలోకములను పొందెడి ఒక్కడియునగు స్వయంజ్యోతి స్వరూపమైన ఈ యాత్మ, తాను నిద్రించనిదియై స్వప్నావస్థ చేత ఈ దేహమును నిశ్చేష్టతను పొందించి అంతఃకరణవృత్తి నాశ్రయించి జాగ్రద్వాసనతో పుట్టిన సమస్త భావము లను స్వప్నమునందుచూచుచు, తేజస్సుగల పరిశుద్ధమగు ఇంద్రియమాత్రరూపమును దీసికొని, మరల జాగరిత స్థానమును చేరుచున్నది.

మం. శ్లో॥ ప్రాణేన రక్షన్నవరం కులాయం బహిష్కులాయాదమృతశ్చరిత్వా। స ఈయతే అమృతో యత్ర కామగ్ం హిరణ్మయః పురుష ఏక హగ్ంసః [12]

తా:- ఆ ప్రసిద్ధుడును, అమృతమయుడును, తేజోమయుడును, ఒక్కడై జాగ్రత్స్వప్నములను ఇహ పర లోకములను పొందువాడునగు, పురుషుడు (ఆత్మ), ప్రాణవాయువు చేత నీచమగు గూడిని, (శరీరమును), కాపాడు కొనుచు, ఈ శరీరముకంటె బయట సంచరించి అమృతమయుడై, ఎక్కడ భోగ్యపదార్థము ఉన్నదో, అక్కడ ఆ భోగ్య పదార్థమును అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ స్వప్నాన్తే ఉచ్చావచమీయమానో రూపాణి దేవః కురుతే బహూని। ఉతేవస్త్రీభిః సహ మోదమానో జక్షదుతేవాపి భయాని పశ్యన్ [13]

తా:- ఇంతేకాదు. ఓ జనకా! స్వయంజ్యోతి స్వరూపమైన ఈ ఆత్మ స్వప్నస్థానము నందుచ్చనీచములగు దేవతిర్యగాది భావములను పొందుచు, అనేకములగు వాసనారూపములను చేయుచు, స్త్రీలతో సంతోషించువాడువలెను, స్నేహితులతో నవ్వుచున్నవాడువలెను, భయంకరములగు వాటిని చూచుచున్న వాడువలెను అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ ఆరామమస్య పశ్యన్తి న తం పశ్యతి కశ్చనేతి। తం నాయతం బోధయేదిత్యాహుః। దుర్భిషజ్యగ్ం హాస్మై భవతి యమేష న ప్రతిపద్యతే అథోఖల్వాహుర్జాగరిత దేశ ఏవాస్యైష ఇతి యాని హ్యేవ జాగ్రత్పశ్యతి తాని సుప్త ఇత్యత్రాయం పురుషః స్వయం జ్యోతిర్భవతి సో హం భగవతే సహస్రం దదామ్యత ఊర్ధ్వం విమోక్షాయ బ్రూహీతి [14]

తా:- అతని క్రీడా స్థానములను జనులు చూచుచున్నారు. కాని అతనిని ఎవరును చూడరు. అందువలననే నిద్రించిన వానిని ఒక్కపెట్టున వెంటనే లేపరాదని చెప్పుదురు. అతనికి ఈ శరీరమునందు తాను పోయి వచ్చెడి ద్వారము దొరకకుండిన అతని ఆత్మ (శరీరము) మెలకువ నొందుట కష్టమగును. జాగ్రదవస్థయే ఒక స్థానము. అచ్చటనే స్వప్నమును జూచునని కొందరు చెప్పుదురు. మెలకువ యుండినపుడు చూచిన దానినే, స్వప్నమునందుగూడ చూచును. అందువలన ఈ రెండవస్థలును ఒకటేయని అందురు. అయితే అది అట్లుగాదు. స్వప్నమునందతడు స్వయం జ్యోతియగును. యాజ్ఞవల్క్యుడు ఈ రీతిగా స్వయంజ్యోతి స్వరూపమును బోధించగా, ఆ జనకమహారాజు, ఓ యాజ్ఞవల్క్యా! నేను నీకు వేయి గోవులను ఇచ్చుచున్నాను. మోక్షముకొరకైన సాధనమును బోధించమని ప్రార్థించెను.

మం శ్లో॥ స వా ఏష ఏతస్మిన్ సమ్ప్రసాదే రత్వా చరిత్వా దృష్ట్వైవ పుణ్యం చ పాపం చ।

పునః ప్రతిన్యాయం ప్రతియోన్యాద్రవతి స్వప్నాయైవ సయత్తత్ర కించిత్పశ్యత్యనన్వాగతస్తేన భవత్యసఙ్గోహ్యయం పురుష ఇత్యేవమేవైత ద్యాజ్ఞవల్క్య సోఽహం భగవతే సహస్రం దదామ్యత ఊర్ధ్వం విమోక్షాయైవ బ్రూహీతి [15]

తా:- ఆ స్వయంజ్యోతి స్వరూపమైన, ఆత్మ ఈ పురుషుడు సుషుప్తియందు మునిగి రమించుచు విహరించి పుణ్య పాపములను జూచి మరల పోయిన మార్గమునే మొదటి స్థానమునకు అనగా స్వప్న స్థానమునకు వచ్చును. కొంత తడవు సుషుప్తియందుండును. తిరిగి, స్వప్నమునకే న్యాయప్రకారము వచ్చును. ఆ ఆత్మ, ఆ స్వప్న స్థానమునందు ఏ పుణ్యపాపఫలమును చూచుచున్నాడో, ఆ పుణ్యాపాపఫలములతో అనుసరించి పొందని వాడగుచున్నాడు. ఈ పురుషుడు (ఈ ఆత్మ), అసంగుడే, అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. ఆ జనకమహారాజు, ఓ యాజ్ఞవల్క్యా! నీవు చెప్పిన బోధలను అంగీకరించితిని. వేయి గోవులను స్వీకరించి మోక్షముకొరకే బ్రహ్మవిద్యను బోధించుము అని ప్రార్థించెను.

మం. శ్లో॥ స వా ఏష ఏతస్మిన్ స్వప్నే రత్వా చరిత్వా దృష్ట్వైవ పుణ్యంచ పాపం చ పున

ప్రతిన్యాయం ప్రతియోన్యాద్రవతి బుద్ధాన్తాయైవ సయత్తత్ర కించిత్ప శ్యత్యనన్వాగతస్తేన భవత్యసఙ్గోహ్యయం పురుష ఇత్యేవమేవైత ద్యాజ్ఞవల్క్య సోఽహం భగవతే సహస్రం దదామ్యత ఊర్ధ్వం విమోక్షాయైవ బ్రూహీతి [16]

తా:- ఆ స్వయంజ్యోతి స్వరూపమైన ఈ ఆత్మ ఈ స్వప్న స్థానమునందు అనురాగముపొంది సంచరించి, పుణ్యపాపఫలములను చూచియే మరల జాగరితస్థానమున న్యాయప్రకారము ప్రతిస్థానమును పొందుచున్నాడు. ఆ ఆత్మ ఆ స్వప్న స్థానమునందు, ఏయే పుణ్య పాపఫలములను చూచుచున్నాడో, ఆ పుణ్య పాపఫలములతో బద్ధుడగుటలేదు. ఆ పురుషుడు (ఈ ఆత్మ), అసంగమైనది. అని చెప్పగా ఆ జనకమహారాజు, హే యాజ్ఞవల్క్యా! నేను నీకు వేయి గోవులను ఇచ్చుచున్నాను. మోక్షము కొరకే యగు సాధనమును బోధించుమని కోరెను.

మం. శ్లో॥ స వా ఏష ఏతస్మిన్ బుద్ధాన్తే రత్వా చరిత్వా దృష్ట్వైవ పుణ్యం చ పాపం చ పునః

ప్రతి న్యాయం ప్రతియోన్యా ద్రవతి స్వప్నాన్తాయైవ [17]

తా:- ఓ జనకా! ఈ పురుషుడు స్వప్నమందువలెనే, ఈ జాగరిత స్థానమునందును, బంధు మిత్రాదులతో అనురాగమును అనుభవించి, నానా విధముగా క్రీడించి శ్రమను పొంది పుణ్యపాపఫలమును చూచియే, ఆ ఫలములచేత బద్ధుడు అగుటలేదు. అసంగుడై తిరిగి స్వప్నస్థానమునకు, యథాప్రకారము వెళ్ళుచున్నాడు. (అన్ని అవస్థలలోను ఆత్మ అసంగుడైయుండును.)

మం. శ్లో॥ తద్యథా మహామత్స్య ఉభే కూలే అను సఞ్చరతి పూర్వం చాపరం చైవ మేవాయం
పురుష ఏతావుభావన్తావను సఞ్చరతి స్వప్నాన్తం చ బుద్ధాన్తంచ [18]

తా:- ఇందులకు దృష్టాంతమేమనగా తిమింగలమైన గొప్పచేప, ఇవతల అవతలనుండెడి ఒడ్డులను అనుసరించి తిరుగుచున్నది. ఈ ప్రకారముగానే, ఈ పురుషుడు (ఈఆత్మ), స్వప్నస్థానమును, జాగరితస్థానమును, ఈ రెండు స్థానములను అనుసరించి తిరుగుచున్నాడు.

మం. శ్లో॥ తద్యథాస్మిన్నాకాశే శ్యేనో వా సుపర్ణోవా విపరిపత్య శ్రాన్తః స్సగ్ంహత్య పక్షౌ
సల్లయాయైవ ధ్రియత ఏవ మేవాయం పురుష ఏతస్మా అన్తాయ ధావతి యత్ర
సుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతి [19]

తా:- ఆకాశములో సంచరించి అలసిన డేగియను పక్షిగాని, గ్రద్దగాని, తన ఱెక్కలను ముడుచుకొని నేరుగా తన గూటికి వెళ్ళుచున్నట్లు, ఈ పురుషుడు తన స్థానమగు సుషుప్తికి వెళ్ళును. అచ్చట నిద్రించును. అచ్చట ఏ కామములను కామించడు. ఏ స్వప్నములను చూడకయుండును. (సుషుప్తిలో ప్రాజ్ఞుడుగా వ్యవహరించును.)

మం. శ్లో॥ తా వా అస్యైతా హితా నామ నాడ్యోయథా కేశః సహస్రధా భిన్నస్తావతాఽణిమ్నా
తిష్ఠన్తి శుక్లస్య నీలస్య పిఙ్గళస్య హరితస్య లోహితస్య పూర్ణా అథ యత్రైనం
ఘ్నన్తీవ జినన్తీవ హస్తీవ విచ్ఛాయయతి గర్తమివ పతతి । యదేవ జాగ్రద్భయం
పశ్యతి తదత్రాఽవిద్యయా మన్యతే అథ యత్ర దేవ ఇవ రా జేవాహమే వేదగ్ం
సర్వోఽస్మీతి మన్యతే సోఽస్య పరమో లోకః [20]

తా:- సహస్రాది విభాగములుగా చేయబడిన వెంట్రుక యంతటి అతి సూక్ష్మమగు హితయను పేరుగల నాడులు శుక్లవర్ణము, నీలవర్ణము, సస్యవర్ణము,మరియు ఆకుపచ్చ వన్నెగల రసములచే నిండియున్నవి. స్వప్నములో ఇతడు తన్ను కొట్టుచున్నాడు, పట్టుకొని వశమొనర్చుకొనుచున్నాడు, ఏనుగు తరుముచున్నది, నేను పల్లములయందు పడుచున్నానను నిత్యాదిగా అజ్ఞాన భావములను భావించును. మరల మేల్కాంచి ఎప్పుడు తన్ను తాను నేను దేవతను, నేను రాజును, నేనే ఈ సర్వమునయి యుంటినని తెలియునో, అప్పుడది ఆత్మకు పరలోకము, మోక్షము.

మం. శ్లో॥ తద్వా అస్యైతదతిచ్ఛన్దా అపహత పాప్మాఽభయగ్ం రూపం । తద్యథా ప్రియయా
స్త్రియా సమ్పరిష్వక్తో న బాహ్యం కించనవేద నాన్తరమేవ మేవాయం పురుషః ప్రాజ్ఞే

నాత్మనా సమ్పరిష్వక్తో న బాహ్యం కించన వేద నాన్తరం। తద్వా అస్యై తదాప్త
కామమాత్మ కామమకామగ్ం రూపగ్ం శోకా న్తరమ్ [21]

తా:- ఈ ఆత్మకు అదియే రూపము. కామరహితమైనదియును, ధర్మాధర్మవర్జితమైనదియును, భయరహితమైనదియునగు స్వరూపము అక్కడ ప్రియురాలగు స్త్రీతో ఆలింగనము చేసికొనినపుడు ఏకమైయున్నట్లుగా ఈపురుషుడు (ఈఆత్మ) స్వాభావికమగు పరమార్థస్వరూపమైన స్వకీయాత్మతో ఏకస్వరూపమైనదై వెలుపలనున్న దానిని లోపలనున్న దానిని తెలిసికొనదు. అదియే ఈ ఆత్మకు స్వరూపము. ఇది, ఆప్తకామము గలదియును, ఆత్మయే కామముగా గలదియును, కామము లేనిదియు , శోకశూన్యమైనదియునగు స్వరూపమును పొందుచున్నది.

మం. శ్లో॥ అత్ర పితాఽపితా భవతి మాతాఽమాతా లోకా అలోకా దేవా అదేవా వేదా అవేదాః।
అత్ర స్తేనోఽ స్తేనో భవతి భ్రూణహాఽ భ్రూణహా చాణ్డాలోఽ చాణ్డాలః
పౌల్కసోఽ పౌల్కసః శ్రమణోఽ శ్రమణ స్తాపసోఽ తాపసోఽన న్వాగతం పుణ్యేనా
నన్వాగతం పాపేన తీర్ణోహి తదా సర్వాఞ్ఛోకాన్ హృదయస్య భవతి [22]

తా:- ఆ సుషుప్తియందు ఆనందరూపమగు ఆత్మకు బాహ్యమునందలి పితా పుత్ర సంబంధ నిమిత్తమైన కర్మ విడిచిపోవుటవలన, తండ్రిలేదు, తల్లియునులేదు, పుత్రత్వమునులేదు. లోకములుగూడలేవు. కర్మాంగభూతులైన దేవతలునులేరు. ఆ కర్మ ప్రతిపాదకములగు వేదములును లేవు. ఈ రీతిగా ఆత్మసుషుప్తియందు శుభకర్మలను, అశుభకర్మలనుగూడ అతిక్రమించియున్నది. ఎట్లనగా, ఆత్మ సుషుప్తియందు సువర్ణమును హరించుటలేదు. భ్రూణహత్యచేయుటలేదు. చణ్డాలత్వమునులేదు పుల్కసత్వమునులేదు. కర్మసంబంధములేనందువలన సన్న్యాసాశ్రమ కర్మమునులేదు. వానప్రస్థత్వమునులేదు. ఆత్మ, శాస్త్రవిహితమైన పుణ్యకర్మమును అనుసరించియుండదు. శాస్త్రవిహితము కాని పాపకర్మమునుగూడ అనుసరించియుండదు. ఇట్లు సుషుప్తియందు స్వయం జ్యోతిస్స్వరూపమైన ఆత్మ సమస్తవాంఛలను అతిక్రమించినదై స్వస్వరూపములో నుండును.

మం. శ్లో॥ యద్వై తన్న పశ్యతి పశ్యన్వై తన్న పశ్యతి। న హి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపో
విద్యతేఽ వినాశిత్వాత్। న తు తద్ద్వితీయమస్తి తతోఽన్యద్విభక్తం యత్పశ్యేత్ [23]

తా:- ఆ పరిస్థితిలో అతడు చూచుట లేదనిన, అట్లును గాదు. చూడగల సామర్థ్యముండియు అతడేమియు చూచుటలేదు. ద్రష్టయొక్క దృష్టికి నష్టమెప్పుడును కలుగదు. ఎందుకనగా, అతడు అవినాశియై యున్నాడు. అతనికంటె వేఱుగ చూచుటకు వచ్చు దృష్టికి విషయమగు అన్యపదార్థమేదియు లేదు.

మం. శ్లో॥ యద్వై తన్న జిఘ్రతి జిఘ్రన్వై తన్న జిఘ్రతి న హి ఘ్రాతు ర్ఘ్రాతే ర్విపరిలో
పో విద్యతేఽవినాశిత్వాన్నతు తద్ద్వితీయమస్తి తతోఽన్య ద్విభక్తం యజ్జిఘ్రేత్ [24]

తా:- ఆ స్థితిలో నాతడు వాసన చూచుటలేదు. వాసన చూచుటలేదని ఎవరైనను అనిన అదియు అట్లు గాదు. వాసన జూచు సామర్థ్యము కలిగియున్నను అతడు దేనినిగూడ అఘ్రాణింపడు. అఘ్రాణించువాని ఘ్రాణశక్తికి లోపములేదు. ఎందుకనగా, అది అవినాశము. అతనిచే వేఱుగా వాసన చూచుటకు రెండవ పదార్థమే అప్పుడు అక్కడ లేదుగదా!

మం. శ్లో॥ యద్వై తన్న రసయతే రసయన్వై తన్న రసయతే న హి రసయితూ రసయతే ర్విపరి లోపో విద్యతేఽ వినాశిత్వా న్న తు తద్ద్వితీయమస్తి తతోఽన్యద్విభక్తం యద్రసయేత్ [25]

తా: ఆ పరిస్థితియందు రుచి చూచుటలేదని ఎవరైనను చెప్పిన, అది సరిగాదు. రుచి చూచు సామర్థ్యముండియు ఆతడు ఏ రుచిగూడ చూచుటలేదు. రుచి చూచువాని రుచించు సామర్థ్య లోపను కాలేదు. ఎందుకనిన, అది ఆత్మ, అవినాశియై యున్నది. రెండవ వస్తువులేదు. కాబట్టి వేఱుగా రుచించుటకు వీలులేదు.

మం. శ్లో॥ యద్వై తన్న వదతి వదన్వై తన్న వదతి న హి వక్తుర్వక్తేర్విపరిలోపో విద్యతేఽ వినాశిత్వాన్న తు తద్ద్వితీయమస్తి తతో ఽ న్యద్విభక్తం యద్వ దేత్ [26]

తా:- సుషుప్తిలోనున్న ఆ యాత్మకు మాట్లాడు శక్తికలదు కాని పలుకదు. పలుకుటకు సాధనమైన వాగింద్రియములేకపోవుటవలన నాశనములేనిదగుటవలన, పలికెడి వానియొక్క పలుకునకు నాశనము లేనేలేదు. ఆ పలికెడు ఆత్మకంటె, వేరుగా రెండవది (సుషుప్తియందు) లేనేలేదు.

మం. శ్లో॥ యద్వై తన్న శృణోతి శృణ్వన్వై తన్న శృణోతి న హి శ్రోతుః శ్రుతే ర్విపరి లోపో విద్యతే ఽ వినాశిత్వా న్న తు తద్ద్వితీయమస్తి తతో ఽ న్యద్విభక్తం యచ్ఛృణుయాత్ [27]

తా:- సుషుప్తిలోనున్న ఆయాత్మ వినదు, వినునట్టి శక్తి కలదు. శ్రవణేంద్రియము లేకపోవుటవలన నాశనము లేనిదగుటవలన వినెడి శక్తికి నాశనములేదు. ఆ వినునట్టి ఆత్మకంటె వేఱుగా రెండవది (సుషుప్తియందు) లేనేలేదు.

మం. శ్లో॥ యద్వైతన్న మనుతే మాన్వానో వై తన్న మనుతే నహి మన్తుర్మతే ర్విపరిలోపో విద్యతే ఽ వినాశిత్వాన్న తు తద్ద్వితీయమస్తి తతోఽన్యద్విభక్తం యన్మన్వీత [28]

తా:- ఆ సుషుప్తియందు తలంచునే తలంచుటలేదు. (మనస్సు లేకపోవుటవలన) నాశనము లేనిదగుట

వలన తలంచునట్టి ఆత్మయొక్క తలంపునకు నాశనము లేనేలేదు ఆ తలంచునట్టి ఆత్మకంటె వేఱుగా మరియొకటి రెండవది (సుషుప్తియందు) లేదు

మం శ్లో యద్వై తన్న స్పృశతి స్పృశన్వై తన్న స్పృశతి నహి స్ప్రష్టుః స్పృష్టే ర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాన్న తు తద్ద్వితీయమస్తి తతోఽన్యద్విభక్తం యత్ స్పృశేత్ [29]

తా - ఆ స్థితిలో స్పృశించు శక్తిలేదని చెప్పరాదు ఆ సుషుప్తియందు తాకుచునే తాకుటలేదు త్వగింద్రియము లేకపోవుటవలన నాశనము లేనిదగుటవలన ఆత్మకు నాశనము లేనేలేదు ఆ తాకునట్టి ఆత్మకంటె వేఱుగా విభజింపబడిన మరియొక వస్తువు రెండవది (సుషుప్తియందు) లేదు

మం శ్లో యద్వై తన్న విజానాతి విజానన్వై తన్న విజానాతి న హి విజ్ఞాతు ర్విజ్ఞాతే ర్విపరిలోపో విద్యతే ఽ వినాశిత్వాన్న తు తద్ద్వితీయమస్తి తతోఽన్యద్విభక్తం యద్విజానీయాత్ [30]

తా - ఆ స్థితియందతడు తెలియుటలేదు తెలియుటలేదని చెప్పుటకు వీలుకాదు తెలియు సామర్థ్యముండియు ఆత్మ దేనినిగూడ తెలియుటలేదు తెలియునట్టి వాని తెలియుసామర్థ్యమునకు (తెలివికి) నాశనములేదు ఎందుకనగ అది అవినాశియైయున్నది వేఱుగా దెలియుటకు రెండవ పదార్థములేదు అదియే ఆత్మ

మం శ్లో॥ యత్ర వా అన్యదివ స్యాత్తత్రాన్యో ఽ న్యత్పశ్యేదన్యో ఽ న్యజ్జిఘ్రేదన్యోఽన్యద్రస యేదన్యోఽన్యద్వదేదన్యోఽన్యచ్ఛృణుయా దన్యోఽన్యన్మన్వీతాన్యోఽన్యత్ స్పృశే దన్యోఽన్య ద్విజానీయాత్ [31]

తా - ఎట్టి పరిస్థితియందు ఈ ఆత్మకంటె వేఱగు వస్తువున్నదో అపుడు రెండవ వస్తువును చూడగలుగును ఒకటి ఇంకొకదానిని వాసనచూడగలదు రుచి చూడగలదు ఒకటి రెండవ దానిని మాటలాడించగలదు ఒకటి రెండవ దానిని వినగలదు ఒకటి రెండవ దానిని విచారింపగలదు ఒకటి రెండవ దానిని స్పృశింపగలదు ఒకటి మరియొకటిని తెలియగలదు ఒకే వస్తువుగానున్నపుడు ఎట్టి చలనము ఉండదు

మం శ్లో॥ సలిల ఏకో ద్రష్టాఽద్వైతో భవ త్యేష బ్రహ్మలోకః సమ్రాడితి హైన మనుశశాస యాజ్ఞవల్క్య ఏషాస్య పరమా గతి రేషాస్యపరమా సమ్పదేషో ఽ స్యపరమోలోక ఏషోఽస్య పరమ ఆనన్ద ఏతస్యైవా నన్ద స్యాన్యాని భూతాని మాత్రా ముపజీవన్తి [32]

తా - ఆత్మ స్వచ్ఛమైన ఉదకము ఉదకమునందు వలెనే సుషుప్తియందు రెండవ వస్తువులేనిది జనక మహారాజా దేహేంద్రియోపాధి భేదములేని ఈ ఆత్మ ఈ సుషుప్తికాలమునందు స్వకీయమైన ఆత్మ తేజస్సునందున్నది

ఈ ఆత్మ బ్రహ్మస్వరూపమైన లోకము. ఈ విధముగా యాజ్ఞవల్క్యఋషి ఈ జనక మహారాజునకు బోధించెను. ఈ విజ్ఞానమయాత్మకు, ఇది శ్రేష్ఠమైన స్థానము, మరియు శ్రేష్ఠమైన సంపత్తు. ఇదియే శ్రేష్ఠమైన లోకము. ఇదియే శ్రేష్ఠమైన ఆనన్దము (సంతోషము) ఇతర భూతములు (జంతువులు) ఈ ఆనన్దముయొక్క అంశమును అనుసరించి జీవించుచున్నవి.

మం. శ్లో॥ స యో మనుష్యాణాగ్ంం రాద్ధః సమృద్ధో భవత్యన్యేషా మధిపతి స్సర్వైర్మాను ష్యకై ర్భోగై స్సమ్పన్నతమః స మనుష్యాణాం పరమ ఆనన్దోఽథయే శతం మనుష్యాణా మానన్దాః సఏకః పితౄణాం జితలోకానామానన్దోఽథ యేశతం పితౄణాం జితలోకా నామానన్దాః స ఏకో గంధర్వలోక ఆనన్దోఽథ యే శతం గన్ధర్వలోక ఆనన్దాః సఏకః కర్మదేవానామానన్దో యే కర్మణా దేవత్వ మభిసమ్పద్యన్తే॥ అథ యే శతం కర్మదేవానామానన్దాః స ఏక ఆజానదేవానామానన్దో యశ్చ శ్రోత్రియోఽ వృజినోఽకామహతోఽథయే శత మాజాన దేవానామానన్దాః స ఏకః ప్రజాపతిలోక ఆనన్దో యశ్చశ్రోత్రియోఽ వృజినోఽ కామహతోఽథ యే శతం ప్రజాపతి లోక ఆనన్దాః స ఏకో బ్రహ్మలోక ఆనన్దో యశ్చ శ్రోత్రియోఽ వృజినోఽ కామహతోఽ థైష ఏవ పరమ ఆనన్దః ఏష బ్రహ్మలోకస్సమ్రాడితిహోవాచ యాజ్ఞవల్క్యః సోఽహం భగవతే సహస్రం దదామ్యత ఊర్ధ్వంవిమోక్షాయైవ బ్రూహి త్యత్రహ యాజ్ఞవల్క్యో బిభయాఞ్చకార మేధావీ రాజా సర్వేభ్యోమాఽ న్తేభ్య ఉదరౌత్సీదితి [33]

తా:— మానవులలో ఎవరు సర్వావయవములు చక్కగా కలిగియున్నాడో, సమస్త ఉపకరణములు సమృద్ధిగ గలిగియున్నాడో, మనుష్యుడనుభవింపగల భోగములలో ఏదియు కొఱతలేకయున్నాడో, అందఱికిని యజమానుడై యున్నాడో, అట్టివాని ఆనందము ఒక్క మనుష్యానందమని చెప్పబడినది. దానికి వంద రెట్లుకలది ఒక పితరుల ఆనందము. దానికి నూఱింతలు గలది ఒక గంధర్వానందము. దానికి నూఱురెట్లుకలది ఒక కర్మదేవతల ఆనందము. దానికి నూఱింతలు కలది ఒకఆజానదేవతల ఆనందము. వేదాధ్యయనము చేసినవాడును, పాపరహితుడును, కోరికలులేనివాడును ఆజానదేవతల ఆనందముతో సమానమైన ఆనందము కలవాడై యుండును. ఆ ఆనందమునకు వందరెట్లధికమైనది ఒక ప్రజాపతి ఆనందము. దానికి నూఱురెట్లధికమైనది బ్రహ్మానందము. ఇదియే పరబ్రహ్మ మాత్రమైన ఆనందము అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. మరల జనకమహారాజు, ఓ యాజ్ఞవల్క్యా! నీకు వేయిగోవులను ఇచ్చెదను. ఇకమీద మోక్షము ప్రాప్తించు బోధ నాకు చెప్పుమాయనెను. ఇట్లడుగగా, జనకమహారాజు మహా ప్రజ్ఞగలవాడు గనుక సమస్తములైన ప్రశ్న నిర్ణయములయొక్క అంతములనుండి నిరోధించునని యాజ్ఞవల్క్యుడు భయపడెను.

మం. శ్లో॥ స వా ఏష ఏతస్మిన్ స్వప్నాన్తే రత్వా, చరిత్వా దృష్ట్వైవ పుణ్యం చ పాపం చ పునః
ప్రతిన్యాయం ప్రతియోన్యాద్రవతి బుద్ధాన్తాయైవ [34]

తా:- ఈ ఆత్మ (పురుషుడు) స్వప్నము నొందినప్పుడు అచ్చట విహరించి, కేవలము పుణ్యపాపముల దర్శన మాత్రముననే తృప్తినొంది పోయిన మార్గముచే, మరల జాగరిక స్థానమును పొందును.

మం. శ్లో॥ తద్యథాఽనస్సుసమాహితముత్సర్జద్యాయా దేవమేవాయగ్ం శారీర ఆత్మా
ప్రాజ్ఞేనాత్మనాన్వారూఢ ఉత్సర్జన్యాతి యత్రైతదూర్ధ్వోచ్ఛ్వాసీ భవతి [35]

తా:- ఈ ఆత్మ ఏ ప్రకారముగా స్వప్నస్థానమునుండి జాగరితస్థానమును పొందునో, ఆ రీతిగానే, ఆత్మ ఈ దేహమునుండి ఇంకొక దేహమును పొందుచున్నది. ఎట్లనగా, ఓ జనకా ! లోకములో శకటము బరువుచే నిండింపబడి బండివానిచే అధిష్ఠింపపడినదై, ధ్వనిచేయుచు మఱియొక స్థానమును చేరునట్లు, ఈదేహము ఊర్ధ్వశ్వాసముతోనున్నపుడు లింగాత్మ (జీవుడు), ప్రాజ్ఞాత్మచే నధిష్ఠింపబడినదై, ధ్వనిసేయుచు మరియొక శరీరమును ధరించుచున్నవి.

మం. శ్లో॥ స యత్రాయ మణిమానం న్యేతి జరయా వో పతపతా వాఽణిమానం నిగచ్ఛతి
తద్యథాఽఽమ్రం వోదుమ్బరం వా పిప్పలం వా బన్ధనాత్ప్రముచ్యతే
ఏవమేవాయం పురుష ఏభ్యోఽఙ్గేభ్యః సమ్ప్రముచ్య పునః ప్రతిన్యాయం
ప్రతియోన్యాద్రవతి ప్రాణాయైవ [36]

తా:- శిరః పాణ్యాదులతో గూడుకొనిన ఈ దేహము ఏకాలమునందు అణుత్వమును పొందుచున్నదో, వృద్ధత్వముచేతగాని, జ్వరాదిరోగముచేతగాని, అణుత్వమును పొందుచున్నదో, అప్పుడు ఈ దేహము ఊర్ధ్వశ్వాసము కలది యగుచున్నది. ఎట్లనగా, మామిడిపండుగాని, మేడిపండుగాని, రావిపండుగాని, ఏ ప్రకారము తొడిమనుండి బయటకు వచ్చుచున్నదో, ఈ రీతిగనే ఈ పురుషుడు (జీవుడు), ఈఅవయవములనుండి బయటకువచ్చి ప్రతియోనిని ప్రాణము కొఱకే చేరుచున్నాడు. (ప్రాణాదులు అవయవములు ఉన్నప్పుడే కర్మఫలముల ననుభవించగలడు. అందువలన మరొక శరీరము కొరకు వెతుకుచుండును.)

మం. శ్లో॥ తద్యథా రాజానమాయాన్తముగ్రాః ప్రత్యేనసః సూతగ్రామణ్యోఽన్నైః పానై
రావసథైః ప్రతికల్పన్తేఽయమాయాత్యయమాగచ్ఛతీత్యేవగ్ం హైవం విదగ్ం
సర్వాణి భూతాని ప్రతికల్పన్త ఇదం బ్రహ్మాఽఽయాతీ దమాగచ్ఛతీతి [37]

తా:- ఓ జనకా ! (జీవుడు మరణమునుపొంది దేహాంతరమును పొందునపుడు) లోకములో తప్పుచేసిన వారలను శిక్షించుటయందు నియోగింపబడి ఉగ్రకర్మములు చేయు సూతులును, గ్రామాధికారులును, చక్రవర్తివచ్చినచో భక్ష్య భోజ్యాన్నములతోడను, మద్యము మొదలైన పానద్రవ్యములతోడను, మేడలు మొదలయిన నివాసములతోడను నిరీక్షించుచున్నట్లు, కర్మఫలమును తెలిసియున్న ఈ జీవునిగూర్చి ఈ పరబ్రహ్మము వచ్చుచున్నది. బ్రహ్మమే వచ్చుచున్నదని సమస్త భూతములు నిరీక్షించును.

మం. శ్లో॥ తద్యథా రాజానం ప్రయియాసన్త ముగ్రాః ప్రత్యేనస స్సూత గ్రామణ్యో౽ భిసమాయ న్త్యేవమే వే మమాత్మానమన్తకాలే సర్వే ప్రాణా అభిసమాయన్తి యత్రై౯తదూర్ధ్వోచ్ఛ్వాసీ భవతి [38]

తా:- ఏ రీతిగా సైన్య సమేతుడై వెళ్ళుటకు సంసిద్ధుడైన మహారాజు ననుసరించి అతని సైనికులు, అంగ రక్షకులు, సేవకులు, గ్రామాధికారులును అందరును అతని వెంటకు వచ్చెదరో, ఆ రీతిగా అంత్యకాలమున ఈతని శ్వాస పైకి పోవనారంభించిన, ఆత్మకడకు సర్వ ప్రాణములు వచ్చి చేరును.

షష్ఠాధ్యాయః—చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ స యత్రాయమాత్మా౽బల్యం నేత్యసమ్మోహమివ న్యేత్యథైన మేతే ప్రాణా అభి సమాయన్తి స ఏతాస్తేజో మాత్రాః సమభ్యాదదానో హృదయమేవాన్వవక్రామతి స యత్రై౯ష చాక్షుషః పురుషః పరాఙ్పర్యావర్తతే తథా౽ రూపజ్ఞో భవతి [1]

తా:- శరీరస్థమగు జీవాత్మ దుర్బలుడైనపుడు, మరణకాలమున, మఱియు మూర్ఛపొందినపుడు ఈ ప్రాణములన్నియు ఆ జీవునికడకుపోవును. తేజస్సుగల చక్షురాది అవయవములనెల్ల ఆకర్షించి అతడు హృదయము నందు ప్రవేశించును. కంటియందుండు పురుషుడు విముఖుడై అంతటను వ్యాపించును, ఆ పిదప (ఆత్మకు) రూప జ్ఞానము ఉండదు. (అప్పుడు స్వప్న కాలమునందువలెనే ఆత్మచక్షురాదీంద్రియములయొక్క తేజోంశములను పొందిన వాడగును.)

మం. శ్లో॥ ఏకీభవతి న పశ్యతీ త్యాహు రేకీభవతి న జిఘ్రతీత్యాహు రేకీభవతి న రసయత ఇత్యాహు రేకీభవతి న వదతీత్యాహు రేకీభవతి న శృణోతీత్యాహు రేకీభవతి న మనుత ఇత్యాహు రేకీభవతి న స్పృశతీత్యాహు రేకీభవతి న విజానాతీ త్యాహుస్తస్య హైతస్య హృదయస్యాగ్రం ప్రద్యోతతే తేన ప్రద్యో తేనైష ఆత్మా నిష్క్రామతి। చక్షుషో వా మూర్ధ్నో వా౽ న్యేభ్యో వా శరీర దేశేభ్యస్తము త్క్రామన్తం ప్రాణో౽ నూత్క్రామతి ప్రాణమ నూత్క్రామన్తగ్ం సర్వే ప్రాణా అనూత్క్రామన్తి సవిజ్ఞానో భవతి సవిజ్ఞానమే వాన్వవక్రామతి। తం విద్యాకర్మణీ సమన్వారభేతే పూర్వప్రజ్ఞా చ [2]

తా:- ఇంద్రియ సముదాయము లింగాత్మతో గూడుకొని ఒకటియైనప్పుడు, ఈ పురుషుని పార్శ్వమునం

మం. శ్లో॥ స వా ఏష ఏతస్మిన్ స్వప్నాన్తే రత్వా, చరిత్వా దృష్ట్వైవ పుణ్యం చ పాపం చ పునః ప్రతిన్యాయం ప్రతియోన్యాద్రవతి బుద్ధాన్తాయైవ [34]

తా:- ఈ ఆత్మ (పురుషుడు) స్వప్నము నొందినప్పుడు అచ్చట విహరించి, కేవలము పుణ్య పాపముల దర్శన మాత్రముననే తృప్తినొంది పోయిన మార్గముచే, మరల జాగరిక స్థానమును పొందును.

మం. శ్లో॥ తద్యథాఽనస్సుసమాహితముత్సర్జద్యాయా దేవమేవాయగ్ంం శారీర ఆత్మా ప్రాజ్ఞేనాత్మనాన్వారూఢ ఉత్సర్జన్యాతి యత్రైత దూర్ధ్వోచ్ఛ్వాసీ భవతి [35]

తా:- ఈ ఆత్మ ఏ ప్రకారముగా స్వప్నస్థానమునుండి జాగరితస్థానమును పొందునో, ఆ రీతిగానే, ఆత్మ ఈ దేహమునుండి ఇంకొక దేహమును పొందుచున్నది. ఎట్లనగా, ఓ జనకా ! లోకములో శకటము బరువుచే నిండింపబడి బండివానిచే అధిష్ఠింపపడినదై, ధ్వనిచేయుచు మఱియొక స్థానమును చేరునట్లు, ఈదేహము ఊర్ధ్వశ్వాసముతోనున్నపుడు లింగాత్మ (జీవుడు), ప్రాజ్ఞాత్మచే నధిష్ఠింపబడినదై, ధ్వనిసేయుచు మరియొక శరీరమును ధరించుచున్నవి.

మం.శ్లో॥ స యత్రాయ మణిమానం న్యేతి జరయా వో పతపతావాణిమానంనిగచ్ఛతి తద్యథాఽమ్రం వోదుమ్బరం వా పిప్పలం వా బన్ధనాత్ప్రముచ్యతే ఏవమేవాయం పురుష ఏభ్యోఽఙ్గేభ్య స్సమ్ప్రముచ్య పునః ప్రతిన్యాయం ప్రతియోన్యాద్రవతి ప్రాణాయైవ [36]

తా:- శిరః పాణ్యాదులతో గూడుకొనిన ఈ దేహము ఏకాలమునందు అణుత్వమును పొందుచున్నదో, వృద్ధత్వముచేతగాని, జ్వరాదిరోగముచేతగాని, అణుత్వమును పొందుచున్నదో, అప్పుడు ఈ దేహము ఊర్ధ్వశ్వాసము కలది యగుచున్నది. ఎట్లనగా, మామిడిపండుగాని, మేడిపండుగాని, రావిపండుగాని, ఏ ప్రకారము తొడిమనుండిబయటకు వచ్చుచున్నదో, ఈ రీతిగనే ఈ పురుషుడు (జీవుడు), ఈఅవయవములనుండి బయటకువచ్చి ప్రతియోనిని ప్రాణము కొఱకే చేరుచున్నాడు. (ప్రాణాదులు అవయవములు ఉన్నప్పుడే కర్మఫలముల ననుభవించగలడు. అందువలన మరొక శరీరము కొరకు వెతుకుచుండును.)

మం. శ్లో॥ తద్యథా రాజానమాయాన్తముగ్రాః ప్రత్యేనసః సూతగ్రామణ్యోఽన్నైః పానై రావసథైః ప్రతికల్పన్తేఽయమాయాత్యయమాగచ్ఛతీత్యేవగ్ంం హైవం విదగ్ంం సర్వాణి భూతాని ప్రతికల్పన్త ఇదం బ్రహ్మాఽఽయాతి దమాగచ్ఛతీతి [37]

తా:- ఓ జనకా ! (జీవుడు మరణమునుపొంది దేహాంతరమును పొందునపుడు) లోకములో తప్పుచేసిన వారలను శిక్షించుటయందు నియోగింపబడి ఉగ్రకర్మములు చేయు సూతులును, గ్రామాధికారులును, చక్రవర్తివచ్చినచో భక్ష్య భోజ్యాద్యన్నములతోడను, మద్యము మొదలైన పానద్రవ్యములతోడను, మేడలు మొదలయిన నివాసములతోడను నిరీక్షించుచున్నట్లు, కర్మఫలమును తెలిసియున్న ఈ జీవునిగూర్చి ఈ పరబ్రహ్మము వచ్చుచున్నది. బ్రహ్మమే వచ్చుచున్నదని సమస్త భూతములు నిరీక్షించును.

మం. శ్లో॥ తద్యథా రాజానం ప్రయియాసన్త ముగ్రాః ప్రత్యేనస స్సూత గ్రామణ్యోఽభిసమాయ న్త్యేవమే వే మమాత్మానమన్తకాలే సర్వే ప్రాణా అభిసమాయన్తి యత్రైత దూర్ధ్వోచ్ఛ్వాసీ భవతి [38]

తా:- ఏ రీతిగా సైన్య సమేతుడై వెళ్ళుటకు సంసిద్ధుడైన మహారాజు ననుసరించి అతని సైనికులు, అంగ రక్షకులు, సేవకులు, గ్రామాధికారులును అందరును అతని వెంటను వచ్చెదరో, ఆ రీతిగా అంత్యకాలమున ఈతని శ్వాస పైకి పోవనారంభించిన, ఆత్మకడకు సర్వ ప్రాణములు వచ్చి చేరును.

షష్ఠాధ్యాయః—చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ స యత్రాయమాత్మాఽబల్యం నేత్యసమ్మోహమివ న్యేత్యథైన మేతే ప్రాణా అభి సమాయన్తి స ఏతాస్తేజో మాత్రాః సమభ్యాదదానో హృదయమేవాన్వవక్రామతి స యత్రైష చాక్షుషః పురుషః పరాఙ్పర్యావర్తతే ఽథాఽరూపజ్ఞో భవతి [1]

తా:- శరీరస్థమగు జీవాత్మ దుర్బలుడైనపుడు, మరణకాలమున, మఱియు మూర్ఛనొందినపుడు ఈ ప్రాణములన్నియు ఆ జీవునికడకుపోవును. తేజస్సుగల చక్షురాది అవయవములనెల్ల ఆకర్షించి అతడు హృదయము నందు ప్రవేశించును. కంటియందుండు పురుషుడు విముఖుడై అంతటను వ్యాపించును, ఆ పిదప (ఆత్మకు) రూప జ్ఞానము ఉండదు. (అప్పుడు స్వప్న కాలమునందువలెనే ఆత్మచక్షురాదీంద్రియములయొక్క తేజోంశములను పొందిన వాడగును.)

మం. శ్లో॥ ఏకీభవతి న పశ్యతీ త్యాహు రేకీభవతి న జిఘ్రతీత్యాహు రేకీభవతి న రసయత ఇత్యాహు రేకీభవతి న వదతీత్యాహు రేకీభవతి న శృణోతీత్యాహు రేకీభవతి న మనుత ఇత్యాహు రేకీభవతి న స్పృశతీత్యాహు రేకీభవతి న విజానాతీ త్యాహు స్తస్య హైతస్య హృదయస్యాగ్రం ప్రద్యోతతే తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి। చక్షుషో వా మూర్ధ్నో వాఽన్యేభ్యో వా శరీర దేశేభ్య స్తము త్క్రామన్తం ప్రాణో ఽనూత్క్రామతి ప్రాణమనూత్క్రామన్తగ్ం సర్వే ప్రాణా అనూత్క్రామన్తి సవిజ్ఞానో భవతి సవిజ్ఞానమేవాన్వవక్రామతి। తం విద్యాకర్మణీ సమన్వారభేతే పూర్వప్రజ్ఞా చ [2]

తా:- ఇంద్రియ సముదాయము లింగాత్మతో గూడుకొని ఒకటియైనప్పుడు, ఈ పురుషుని పార్శ్వమునం

దుంచెడి జనులు చూడదన్నియు, ఆఘ్రాణించలేదనియు, రుచి చూడదనియు, పలుకలేదనియు, వినలేదనియు, ఆలోచించ లేదనియు, స్పృశించలేదనియు, తెలిసికొనలేదనియు చెప్పుదురు. ఈ రీతిగా సర్వేంద్రియములు పరమమునొందిన విజ్ఞానమయాత్మతో గూడుకొనునప్పుడు ఆ హృదయ రంధ్రముయొక్క జీవనిర్గమ స్థానమగు నాడీద్వారము ఆత్మతేజముతో ప్రకాశించుచున్నది. అదే రీతిగా ఈ లింగశరీరోపాధికుడగు విజ్ఞానమయాత్మ నేత్రముద్వారాగాని, శిరస్సుద్వారాగాని, ఇతర శరీర ప్రదేశముద్వారాగాని బయటకు పోవుచున్నది. ఇట్లు ఈ దేహమును విడిచి బయటకు పోయిన (జీవుని) విజ్ఞానమయాత్మను, ఈ దేహేంద్రియాది సర్వమున కధికారియైన ప్రాణము అనుసరించి పోవుచున్నది. వాగాదీంద్రియము లన్నియు గూడ అనుసరించి వెళ్ళుచున్నవి. ఆత్మ, కర్మాధీనము వలన (స్వప్నమునందువలననే) విశేషజ్ఞానసహితమైన దానినే పొందుచున్నది. ఇట్లు పరలోకమును పొందుచున్న ఆత్మను, విధిప్రతిషేధ రూపమైన విద్యయును కర్మయును, అనుభవ రూపమైన వాసనలను, అన్నియు అనుసరించే వెళ్ళుచున్నవి.

మం. శ్లో॥ తద్యథా తృణజలాయుకా తృణస్యాన్తం గత్వా ఽ న్యమాక్రమ మాక్రమ్యాత్మాన
ముపసగ్ంహర త్యేవమేవాయ మాత్మేదగ్ం శరీరం నిహత్యావిద్యాం గమయిత్వా ఽ
న్యమా క్రమమా క్రమ్యాత్మానముపసగ్ంహరతి [3]

తా:- ఈ దేహమును విడిచి, అన్య శరీరమునకు ఆత్మ ఏరీతిగా పోవుచున్నదనెడి విషయమున దృష్టాంతము: తృణ జలూకమను ఒక గడ్డి పురుగు ఏ రీతిగా ఒక గడ్డిపోచ చివరకు వెళ్ళి మఱొక గడ్డిపోచ నాలంబనముగ గైకొని, ఆ పిదప తన దేహమును మొదటి గడ్డిపోచనుండి తీసికొనునో, అదే విధముగా ఆత్మ, శరీరమును క్రింద పడవైచి, నిశ్చేష్ట మొనర్చి, రెండవ శరీరమును పొంది, తన్ను ఈ శరీరమునుండి ఉపసంహరించుకొనును. వేఱొక దేహమును పొంది, పూర్వ వాసనచే తిరిగి తాను పొందిన దేహమునందు ఆత్మ భావమును చేయుచున్నాడు.

మం శ్లో॥ తద్యథా పేశస్కారీ పేశసో మాత్రాముపాదాయాన్య న్నవతరం కళ్యాణతరగ్ం
రూపం తనుత ఏవమేవాయ మాత్మేదగ్ం శరీరం నిహత్యాఽవిద్యాం గమయిత్వాన్యన్న
వతరం కల్యాణతరగ్ం రూపం కురుతే పిత్ర్యం వా గాన్ధర్వం వా దైవం వా ప్రాజా
పత్యం వా బ్రాహ్మం వా ఽ న్యేషాం వా భూతానామ్ [4]

తా:- స్వర్ణకారుడు ఏ రీతిగా కొద్ది సువర్ణమును దీసికొని నూతన శోభతో సుందరమైన ఆభరణమును నిర్మించునో, అదే విధముగ ఆత్మ, శరీరమును విడిచి క్రింద పడవైచి దానిని నిశ్చేష్ట మొనర్చి, నూతనమును మరియు సుందరమునగు మరొక శరీరమును నిర్మించుకొనును. పితరుల, లేక గంధర్వుల, లేక దేవతల, లేక ప్రజాపతి, లేక అన్యభూతముల శరీరములను నిర్మాణము చేసికొనును.

మం. శ్లో॥ స వా అయమాత్మా బ్రహ్మ విజ్ఞానమయో మనోమయః ప్రాణ మయశ్చక్షుర్మయః
శ్రోత్రమయః పృథివీమయ ఆపోమయో వాయుమయ ఆకాశమయస్తేజోమయో ఽ
తేజోమయః కామమయో ఽ కామమయః క్రోధమ యో ఽ క్రోధమయో ధర్మమయో ఽ

ధర్మమయః సర్వమయస్తద్య దేతదిదం మయోఽథోమయ ఇతి యథాకారీ యథా చారీ తథా భవతి సాధుకారీ సాధుర్భవతి పాపకారీ పాపో భవతి పుణ్యః పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన అథో ఖల్వాహుః కామమయ ఏవాయం పురుష ఇతి స యథాకామో భవతి తత్క్రతుర్భవతి యత్క్రతుర్భవతి తత్కర్మకురుతే యత్కర్మకురుతే తదభిసమ్పద్యతే [౫]

తా - ఆ ప్రసిద్ధమగు విజ్ఞానస్వరూపమగు ఈ ఆత్మ పరబ్రహ్మము మనోస్వరూపుడును ప్రాణస్వరూపుడును నేత్రస్వరూపుడును శ్రోత్రస్వరూపుడును భూస్వరూపుడును ఉదకస్వరూపుడును వాయుస్వరూపుడును ఆకాశస్వరూపుడును తేజోరూపుడును తేజోరహిత స్వరూపుడును కామరూపుడును అకామస్వరూపుడును క్రోధరూపుడును క్రోధరహితరూపుడును ధర్మస్వరూపుడును అధర్మస్వరూపుడును సర్వస్వరూపుడును యై యున్నాడు ఈ ఆత్మ ప్రత్యక్షమగు ఇంద్రియగోచర శబ్దాదివిషయస్వరూపమైనవి మరియు అప్రత్యక్షముగా అంతః కరణమునందుండెడి శబ్దాదివిషయరూపమైనవి ఈ ఆత్మయే జీవరూపుడుగానుండి పుణ్యకర్మముచేయువాడై పుణ్యాత్ముడు గాను, పాపకర్మము చేయువాడై పాపాత్ముడుగాను అగుచున్నాడు మఱియు కొందఱు ఈ జీవుడు కామస్వరూపుడని గూడ చెప్పుచున్నారు ఆ కామరూపుడగు పురుషుడు తన వాంఛ ప్రకారము ఏ కర్మనుచేయునో ఆ కర్మఫలమును పొందుచున్నాడు (ఆత్మయే బ్రహ్మము అనగా కూటస్థుడు ఈ ఆత్మ విజ్ఞానమయాత్మ)

మం. శ్లో॥ తదేష శ్లోకో భవతి తదేవ సక్తస్సహ కర్మణైతి లిఙ్గం మనో యత్ర నిషక్తమస్య ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయం॥ తస్మాల్లోకాత్పున రేత్యస్మై లోకాయ కర్మణ ఇతి తు (ను) కామయమానోఽథాకామయమానో యోఽకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామః న తస్య ప్రాణా ఉత్క్రామన్తి బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి [6]

తా - ఆ పూర్వార్థమునందు ఈ మంత్రము కిందు జనుడు ఆసక్తుడై కర్మతోగూడ ఆ ఫలమునే పొందుచున్నాడు ఈ పురుషునియొక్క మనస్సు దేనియందు ఆసక్తమైనదో అదియే కర్మలింగమగుచున్నది ఈ సంసారియగు పురుషుడు ఈ లోకమునందే ఆ కర్మనుయొక్క ఫలమును అనుభవించి మరణమును పొంది ఆయా లోకముల నుండి మరల ఈ లోకమునకు కర్మచేయుటకై వచ్చుచున్నాడు ఈ రీతిగా కర్మఫలమును కోరువాడు జనన మరణ రూప సంసారమును పొందుచున్నాడు జ్ఞాని కర్మఫలమును కోరనివాడు నిష్కాముడు ఆప్తకాముడు ఆత్మకాముడు (తన స్వరూపమును మాత్రము కోరువాడు)అగుచున్నాడు వానియొక్క వాగాదింద్రియములు ఇక్కడనే బ్రహ్మమేయై పరబ్రహ్మమును పొందుచున్నవి

మం శ్లో తదేష శ్లోకో భవతి యదా సర్వే ప్రముచ్యన్తే కామా యేఽస్య హృది శ్రితాః అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుత ఇతి తద్యథాఽహి నిర్ల్వయనీ

వల్మీకే మృతా ప్రత్యస్తా శయీతైవ మేవేదగ్ం శరీరగ్ం శేతే అథాయ మశరీరోఽమృతః ప్రాణో బ్రహ్మైవ తేజ ఏవ సోఽహం భగవతే సహస్రం దదా మీతి హోవాచ జనకో వైదేహః [7]

తా:- ఆ యర్థమునందు, ఈ మంత్రము కలదు. ఎపుడు జీవుని హృదయమందుగల కోరిక లన్నియు నశించిపోవునో, అపుడు మనుజుడు అమృతుడగుచున్నాడు. ఇచటనే బ్రహ్మమును పొందుచున్నాడు. ఏ ప్రకారము, సర్పముయొక్క కుబుసము, పుట్టయందు ఉంచబడినదై, మరణమును పొందినదై పండుకొనునో, ఈ ప్రకారముగానే, ఈ దేహము క్రిందపడిపోయినది. అనంతరము శరీరములేనివాడును, మరణము లేనివాడునగు పరమాత్మయే, తేజస్వియగుచున్నాడు. విదేహదేశ ప్రభువైన జనకమహారాజు, నీకు వేయి గోవులను ఇచ్చుచున్నానని యాజ్ఞవల్క్యునకు చెప్పెను.

మం. శ్లో॥ త దేతే శ్లోకా భవన్తి। అణుః పన్థా వితతః పురాణో మాగ్ం స్పృష్టోఽనువిత్తో మయైవ'
తేన ధీరా అపి యన్తి బ్రహ్మవిద స్స్వర్గం లోకమిత ఊర్ధ్వ విముక్తాః [8]

తా:- ఆత్మకాముడగు బ్రహ్మవేత్తకు మోక్షము కలుగుననెడి అర్థమునందు శ్లోకములుకలవు. ప్రాచీనమును, సూక్ష్మమును, తరింపజేయునదియునగు జ్ఞానమార్గము నన్ను పొందియున్నది. నాచేతనే, అనుసరించి తెలిసికొనబడినది, ఆ మార్గముననే ప్రజ్ఞావంతులగు బ్రహ్మవేత్తలు, జీవించియుండగనే ముక్తులై, ఈ దేహమున్నప్పుడే మోక్షమును పొందుచున్నారు.

మం. శ్లో॥ తస్మిన్ శుక్ల ముత నీలమాహుః పిఙ్గళగ్ం హరితం లోహితం చ । ఏష
పన్థా బ్రహ్మణా హానువిత్తః తేనైతి బ్రహ్మవిత్పుణ్యకృ త్తైజసశ్చ [9]

తా:- ఓ జనకా ! ఆ జ్ఞానమార్గము విషయమై, కొందఱు పండితులు శుక్లనాడిని, మఱికొందరు నల్లనినాడిని, ఇంక కొందఱు పసుపురంగునాడిని. మఱికొందఱు పచ్చనినాడిని, ఎర్రనినాడిని, మోక్షమార్గమని చెప్పిరి. బ్రహ్మవిద్యారూపమైన మోక్షమార్గము పరమాత్మ స్వరూపమైన బ్రాహ్మణునిచేత తెలిసికొనబడినది. బ్రహ్మవిద్యాస్వరూపమైన ఆ మోక్షమార్గమును పరమాత్మస్వరూపుడగు బ్రహ్మజ్ఞాని పొందుచున్నాడు.

మం. శ్లో॥ అన్ధం తమః ప్రవిశన్తి యేఽవిద్యాముపాసతే । తతో భూయ ఇవ తే
తమో య ఉ విద్యాయాగ్ం రతాః [10]

తా:- అవిద్యను (అజ్ఞానమును) ఉపాసించువారు తమస్సును (అంధకారబంధురమైన సంసారమును) పొందుదురు. వేదమునందు ఆసక్తిగలవారు ఆ పూర్వాజ్ఞానముకంటె మిక్కిలి అధికమైన అజ్ఞానమును పొందుచున్నారు. (విద్యకు అవిద్యకు అతీతమైనది, ఆత్మజ్ఞానమని తెలియవలెను.)

మం. శ్లో॥ అనన్దా నామ తే లోకా అన్ధేన తమసావృతాః। తాగ్ం స్తే
ప్రేత్యాభిగచ్ఛన్త్యవిద్వాగ్ం సోఽబుధో జనాః [11]

తా:- ఓ జనకా! అజ్ఞానావృతములగు అసుఖకరములైన లోకములుకలవు, అజ్ఞానముచే ఆవరింపబడి కర్మలను చేయుచు, ఆత్మజ్ఞానములేక దేహమను సంసారమును పొందియున్న ఈ జనులు మరణమునుపొంది తమస్సుతో నిండియున్న లోకములకు పోవుదురు. (ఆత్మ జ్ఞానము మాత్రమే మోక్షమునకు సాధనము.)

మం. శ్లో॥ ఆత్మానాం చేద్విజానీయా దయమస్మీతి పూరుషః।
కిమిచ్ఛన్కస్య కామాయ శరీరమనుసజ్జ్వరేత్ [12]

తా:- "ఈ ఆత్మను నేనైయున్నాను" అని తెలిసికొనిన మనుజుడు ఇక దేనికిని తన శరీరమును కష్టపెట్టవలసిన పనిలేదు. దుఃఖపడవలసిన పనిలేదు. వాడు సర్వదా ఆత్మగానే యుండుటవలన తదితరమైన యే కోరికయు వానికి లేదు.

మం. శ్లో॥ యస్యానువిత్తః ప్రతిబుద్ధ ఆత్మాఽస్మిన్సన్దే హ్యే గహనే ప్రవిష్టః।
స విశ్వకృత్స హి సర్వస్య కర్తాతస్య లోక స్సతులోక ఏవ [13]

తా:- సందేహముచే నిండిన గహనమగు సంసారమునందు ప్రవేశమొనర్చి ఆత్మతత్త్వమును ఎవడు తెలిసియున్నాడో, సాక్షాత్కారమునొంది యున్నాడో, అతడే విశ్వకర్త, సర్వకర్త. సమస్త లోకములును అతనివే. అతడే ఈ లోకమంతయును. వానికి సర్వమును ఆత్మ, సర్వమునకు వాడు ఆత్మయగుచున్నాడు, గనుక అద్వితీయమును ఏకమునగు పరమాత్మనేనని భావించవలయును.

మం. శ్లో॥ ఇహైవ సన్తోఽథ విద్మ స్తద్వయం న చే దవేదిర్మహతీ వినష్టిః।
య ఏత ద్విదురమృతాస్తే భవన్త్యథేతరే దుఃఖమేవాపి యన్తి [14]

తా:- ఈ ప్రపంచమున మనము సాధనచే బ్రహ్మత్వమొందినారము. లేనియెడల మహాకష్టము కలుగును. బ్రహ్మవిద్యచే మోక్షము కలుగును. అదిలేనిచో దుఃఖము కలుగును. పరబ్రహ్మమును తెలిసికొననివారు జనన మరణాది దుఃఖమును అనుభవించుచున్నారు.

మం. శ్లో॥ యదై తమనుపశ్యత్యాత్మానం దేవమఞ్జసా।
ఈశానం భూతభవ్యస్య న తతో విజుగుప్సతే [15]

తా:- ఓ జనకమహారాజా! భూతభవిష్యద్వర్తమాన కాలత్రయమునకు నియామకుడగు ఈశ్వరుని తన ఆత్మగా (తన్నుగా) తెలిసికొనువాడు సర్వస్వరూపుడగుచున్నాడు. అతడు దేనికిని భయపడవలసిన పనిలేదు.

మం. శ్లో॥ యస్మాదర్వాక్సంవత్సరోఽహోభిః పరివర్తతే। తద్దేవా
జ్యోతిషాం జ్యోతి రాయు ర్హోపాసతేఽమృతం [16]

తా:- ఈశ్వరునికంటె వేరుగానున్న సంవత్సరము (కాలాత్మ) కాలావయవములగు దినములచేత అంతటను నిండి ఉన్నది. ఆ సూర్యాదితేజస్సులకు ప్రకాశకమగు అమృతమును దేవతలు ఆయుస్సు అని ధ్యానించుచున్నారు.

మం. శ్లో॥ యస్మిన్పఞ్చ పఞ్చజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః తమేవ
మన్య ఆత్మానం విద్వాన్బ్రహ్మాఽమృతోఽమృతం [17]

తా:- అయిదుగురగు గంధర్వులు (గంధర్వులు, పితరులు, దేవతలు, అసురులు, రక్షస్సులు), ఆకాశము దేనియందు (అక్షర స్వరూపమునందు) ఉంచబడెనో, ఆ పరమాత్మనే, ఆత్మస్వరూపముగా భావించుచున్నాను. నాశరహితమగు పరబ్రహ్మమును తెలిసికొనినవాడనై అమృతమయమగు పరమాత్మనైతిని.

మం. శ్లో॥ ప్రాణస్య ప్రాణముత చక్షుష శ్చక్షురుత శ్రోత్రస్య శ్రోత్రం।
మనసో యే మనోవిదుః। తే నిచిక్యుర్బ్రహ్మ పురాణమగ్ర్యం [18]

తా:- ఓ జనకా! అక్షర స్వరూపమగు ఆత్మను ప్రాణ వ్యాపారమునకు ఆధారముగాను, నేత్రమునకు ఆధారముగాను, శ్రోత్రమునకు ఆధారముగాను, మనస్సునకు మనస్సుగాను, తెలిసికొనినవారే, పరబ్రహ్మమును నిశ్చయముగా దెలిసికొనువారు.

మం. శ్లో॥ మనసైవాను ద్రష్టవ్యం నేహ నానాస్తి కిఞ్చన।
మృత్యో స్స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి [19]

తా:- ఆ పరబ్రహ్మమును మనస్సుచేతనే తెలిసికొనవలెను. బ్రహ్మదర్శన విషయమునందు కొంచెము గూడ అనేకత్వములేదు. పరబ్రహ్మదర్శన విషయమునందు నానాత్వమును చూచువాడు మరణమువలన మరణమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ ఏకధైవానుద్రష్టవ్య మేతదప్రమేయం ధ్రువం। విరజః
పర ఆకాశా దజ ఆత్మా మహాన్ ధ్రువః [20]

తా:- ఈ బ్రహ్మమును ఏకముగ చూడవలెను. అది అప్రమేయమైనది; ధ్రువమైనది: నిత్యమైనది; మాలిన్యరహితమైనది. ఆకాశముకంటె సూక్ష్మమైనది. జన్మములేనిది సర్వశ్రేష్ఠమైనది. ధ్రువమైనది.

మం. శ్లో॥ తమేవ ధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః।
నానుధ్యాయా ద్బహూన్ శబ్దా న్వాచో విగ్లాపనగ్ం హి తదితి [21]

తా:- విజ్ఞానియగు బ్రహ్మవిదుడైన బ్రాహ్మణుడు ఆత్మతత్త్వమును దెలిసి తన్నిష్ఠావంతుడు గావలెను. బహుశమగు ఇతర అనాత్మ శబ్దములను (విషయములను) అభ్యసించరాదు. కారణ మేమన, అట్టి వృధా శబ్దములు శ్రమను కలుగజేయును.

మం. శ్లో॥ స వా ఏష మహానజ ఆత్మా యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు య ఏషోఽన్తర్హృదయ ఆకాశ స్తస్మింఛేతే సర్వస్య వశీ సర్వస్యేశానః సర్వస్యాధిపతిః స న సాధునా కర్మణా భూయాన్నో ఏవా సాధునా కనీయాన్। ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతి రేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి। యజ్ఞేన దానేన తపసాఽనాశకేన నైతమేవ విదిత్వా మునిర్భవతి। ఏత మేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి। ఏతద్ధస్మ వై తత్పూర్వే విద్వాగ్ంసః ప్రజాం న కామయన్తే కిం ప్రజయా కరిష్యామః। యేషాం నోఽయ మాత్మాఽయం లోక ఇతి తే హ స్మ పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి యా హ్యేవ పుత్రైషణా సా విత్తైషణా యా విత్తైషణా సా లోకైషణో భే హ్యేతే ఏషణే ఏవ భవతః। స ఏషనేతి నేత్యాత్మాఽగృహ్యో న హి గృహ్యతేఽశీర్యో న హి శీర్యతేఽసఙ్గో న హి సజ్యతే ఽసితో న వ్యథతే న రిష్యత్యేత ముహైవైతే న తరత ఇతి। అతః పాపమకరవ మిత్యతః కల్యాణ మకరవ మిత్యుభే ఉహైవైష ఏతే తరతి నైనం కృతా కృతే తపతః [22]

తా:- ప్రాణములయందున్న ఈ విజ్ఞానస్వరూపుడు (అనగా జీవుడు), సాక్షాత్తు ఆ పూర్వోక్తమైన పరమాత్మయే. అట్టి పరమాత్మ హృత్పుండరీకముయొక్క మధ్యమందు (బుద్ధియొక్క విజ్ఞానమునకు ఆశ్రయమైన ఆకాశమునందు) నివసించుచున్నాడు. ఆ పరమాత్మయే సర్వులను వశమునందుంచుకొన్నవాడు. సర్వాధిపతి, సర్వశాసకుడగు ఈశ్వరుడు. మంచి కర్మలచే పెద్దవాడగుటలేదు. చెడ్డకర్మలచే చిన్నవాడగుటలేదు. అతడు సర్వేశ్వరుడు భూతాధిపతియు భూతపాలకుడును. అతడే సేతువుగానున్నాడు. ఈ లోకములు స్థిరముగానుండుటకు అతడాధారమువలెనున్నాడు. ఆ బ్రహ్మమును వేదవిదులగు బ్రాహ్మణులు వేదవచనములచేతను, యజ్ఞముచేతను, దానముచేతను, తపస్సుచేతను, ఉపవాసవ్రతముచేతను తెలియవలయునని చెప్పుదురు. ఈ బ్రహ్మతత్త్వము నెఱిగినవాడు ఋషియని చెప్పబడును. ఈ

బ్రహ్మతత్త్వము నపేక్షించియే సన్న్యాసులు సన్న్యాస దీక్ష నొందుదురు. ఈ కారణమువలననే ప్రజలు నిశ్చయించుట లేదు. మేము ప్రజలను అనగా (సంతానము) వాంఛించి పొందవలసిన దేమున్నది ? ఈ ఆత్మయే మా సర్వస్వమగు లోకమైయున్నది. అందువలననే వారు పుత్త్రైషణ, విత్తైషణ, లోకైషణలనువీడి భిక్షాటనము చేయుదురు. పుత్త్రేచ్ఛయే విత్తేచ్ఛ, విత్తేచ్ఛయే లోకేచ్ఛ. ద్వివిధములే వాంఛలు. ఆత్మయన్ననో "నేతి నేతి" ఇది కాదు ఇది కాదని వర్ణింపబడి యున్నాడు. అత డగ్రాహ్యుడు. ఎందుకనగా, కర్మేంద్రియములచే పట్టుబడువాడుకాడు. అతడు అశీర్యుడు అనగా నాశ మొందువాడుకాడు. అసంగుడు. కాబట్టి ఆసక్తుడు కాడు; బద్ధుడుకాడు. అవినాశియు బ్రహ్మజ్ఞానియునైన అతనికి పాపపుణ్యములు రెండును సోకవు. అందువల్లనే అతడు నేను పాపమును చేసితిని లేక పుణ్యమునుజేసితిననియనడు. అతడీ రెండిటికి అతీతుడు అతనికి ఇవి తాపము నొసగవు. ఇట్లు ఈ బ్రహ్మవేత్త పుణ్యపాపములను రెండిని అతిక్రమించు చున్నాడు. విహితకర్మను చేయుటయును చేయకపోవుటయును, ఈ రెండును బ్రహ్మవేత్తను సంతాపమును నొందింప జాలవు.

మం. శ్లో॥ తదేతదృచాఽభ్యుక్తం । ఏష నిత్యో మహిమా బ్రాహ్మణస్య న వర్ధతే కర్మణా నో కనీయాన్ । తస్యైవస్యాత్పదవిత్తం విదిత్వా న లిప్యతే కర్మణా పాప కేనేతి । తస్మా దేవంవి చ్ఛాన్తో దాన్త ఉపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాఽఽత్మన్యేవాత్మానం పశ్యతి సర్వమాత్మానం పశ్యతి నైనం పాప్మా తరతి సర్వం పాప్మానం తరతి నైనం పాప్మా తపతి సర్వం పాప్మానం తపతి విపాపో విరజోఽవిచికిత్సో బ్రాహ్మణో భవ త్యేష బ్రహ్మలోకః సమ్రాడితి హోవాచ యాజ్ఞవల్క్యః సోఽహం భగవతే విదేహాన్ దదామి మాం చాపి సహ దాస్యాయేతి [23]

తా:- ఇట్టి ఆత్మను గురించి వేదఋక్కుచే స్పష్టముగా చెప్పబడియున్నది. ఆ ఆత్మ నిత్యమైనది. బ్రహ్మ వేత్తయొక్క మహిమ అయియున్నది. అది పుణ్యకర్మచే వృద్ధినిగాని, పాపకర్మచే క్షీణత్వమునుగాని పొందుటలేదు. దాని మహిమ నెఱింగినవాడే "పదవిత్" అనబడును. ఆ మహిమ నెఱిగిన వానికింక కర్మముతో సంబంధములేనేలేదు. అతడు శాంతుడు, ఇంద్రియనిగ్రహము కలవాడు. ఉపరతుడు, తితిక్షువు, ఏకాగ్రచిత్తుడు. ఇట్టిసల్లక్షణములతోనిండి ఆ మహనీయుడు తనయందే పరమాత్మను దర్శించుచున్నాడు. సమస్తమును ఆత్మగా చూచుచున్నాడు. అతనిని పుణ్య పాపములు అంటవు. అతడు పుణ్యపాపములను దాటుచున్నాడు. అట్టి బ్రహ్మజ్ఞానిని కృతాకృత కర్మలు బాధింపవు.అట్టి కర్మల నతడు భస్మముచేసియున్నాడు. అతడు పాపరహితుడై విరజుడై, ఇచ్ఛారహితుడై, సంశయవర్జితుడై బ్రహ్మము నెఱిగినవాడై యుండును. ఇదియే బ్రహ్మలోకము—అని యాజ్ఞవల్క్యుడు జనకమహారాజునకు బోధించెను. అప్పుడు జనకుడు యాజ్ఞవల్క్యునితో మహాత్మా ! మీరు నాకీ అమూల్యమైన ఉపదేశము చేసినందులకు మీ సేవ చేయు నిమిత్తము నా రాజ్యమును మీ కొసంగితిని. నేను మీ దాసుడనైతిని—అని చెప్పెను.

మం. శ్లో॥ స వా ఏష మహా నజ ఆత్మాన్నాదో వసుదానో విన్దతే వసు య ఏవం వేద [24]

తా:- ఆ ప్రసిద్ధమగు, (జనక యాజ్ఞవల్క్య సంవాదరూపమగు) ఆత్మ స్వరూపము, అన్నమును భక్షించు

నదియును, ప్రాణులయొక్క కర్మఫలమును కూర్చునదియును అగుచున్నది. ఎవడు ఈ ప్రకారము తెలిసికొను చున్నాడో, అతడు సర్వభూతములయందును ఆత్మస్వరూపుడై, అన్నమును భక్షించుచున్నాడు. సమస్త కర్మఫలమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ స వా ఏష మహా నజ ఆత్మాఽజరోఽ మరోఽమృతోఽభ యో బ్రహ్మ భయం వై బ్రహ్మాభయగ్ం హి వై బ్రహ్మాభవతి య ఏవం వేద [25]

తా:- ఈ పురుషుడు మహాత్ముడు, అజుడు, ఆత్మయే. ఈతడు జరామరణములు లేనివాడు, అమరుడు, అమృతుడు, అభయస్వరూపమగు పరబ్రహ్మము. ఈ ప్రకారము ఎవడు తెలిసికొనునో అతడు భయరహితమగు పరబ్రహ్మ స్వరూపమే.

షష్ఠాధ్యాయః — పంచమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ హ యాజ్ఞవల్క్యస్య ద్వే భార్యే బభూవతు ర్మైత్రేయీ చ కాత్యాయనీ చ తయోర్హ మైత్రేయీ బ్రహ్మవాదినీ బభూవ స్త్రీ ప్రజ్ఞైవ తర్హి కాత్యాయన్యథ హ యాజ్ఞవల్క్యోఽ న్యద్వృత్త ముపాకరిష్యన్ [1]

తా:- యాజ్ఞవల్క్యఋషికి, మైత్రేయియును, కాత్యాయనియును, ఇద్దఱు భార్యలు కలరు. ఆ యిద్దఱు భార్యలలో, మైత్రేయియను భార్య బ్రహ్మవాదినిగా నుండెను. అప్పుడు కాత్యాయని మాత్రము స్త్రీకి ఉచితమైన జ్ఞానము కలదిగా నుండెను. ఈ ప్రకారముగానుండగా, యాజ్ఞవల్క్యుడు సన్న్యాసాశ్రమమును స్వీకరింపదలచినవాడై యుండెను.

మం. శ్లో॥ మైత్రేయీతి హోవాచ యాజ్ఞవల్క్యః ప్రవ్రజిష్యన్వా అరేఽహ మస్మాత్స్థానా దస్మి హన్త తేఽనయా కాత్యాయన్యాన్తం కరవాణీ తి [2]

తా:- సన్న్యసించుటకు నిర్ణయించినవాడై యాజ్ఞవల్క్యుడు మైత్రేయీ యని పిలిచి, ఓ మైత్రేయీ! నేను ఈగృహస్థాశ్రమమునుండి సన్యసింప నిచ్ఛగలవాడనై తిని. కావున నీకు సమ్మతమైన యెడల, ఈ కాత్యాయనితో స్నేహమును చేయించెదనని చెప్పెను.

మం. శ్లో॥ సా హోవాచ మైత్రేయీ యన్ను మ ఇయం భగో స్సర్వా పృథివీ విత్తేన పూర్ణాస్యా త్స్యాన్న్వహం తే నా మృతా ఆహో 3 నేతి నేతి హోవాచ యాజ్ఞవల్క్యో యథై వోపకరణవతాం జీవితం తథైవ తే జీవితగ్ం స్యాదమృతత్వస్యతు నా శాస్తి విత్తే నేతి [3]

తా॥ ఓ యాజ్ఞవల్క్యా! ఈ సమస్త భూమియు, అనంత ధనము కలిగియున్న యెడల, అట్టి ధనము చేతను నాకు మోక్షము లభించునా? అని ఈ రీతిగా ఆ మైత్రేయి ప్రశ్నించగా యాజ్ఞవల్క్యుడు ఓ మైత్రేయా! లోకమునందు సమస్త సాధనసంపదగలవారలకు సుఖజీవనము కలుగునట్లు ధనముచేత సుఖజీవనము కలుగునేగాని మోక్షము కావలెనను ఆశ యింతమాత్రమును వారికిలేదు.

మం. శ్లో॥ సా హోవాచ మైత్రేయీ యేనాహం నామృతా స్యాం కిమహం తేన కుర్యాం యదేవ భగవాన్వేత్థ త దేవ మే విబ్రూ హీతి [4]

తా:- ఆ మైత్రేయి ఈ రీతిగా చెప్పెను. నేను దేనిచేత ముక్తురాలను కానో, ఆ సంపదలను నేను ఏమి చేయుదును? పూజ్యుడవగు ఓ యాజ్ఞవల్క్యా! దేనిచేత బ్రహ్మమును గుర్తెఱుగుదువో, దానిచే నాకు బోధింపుము. (మైత్రేయి పలికెను.)

మం. శ్లో॥ స హోవాచ యాజ్ఞవల్క్యః ప్రియా వై ఖలు నో భవతీ సతీ ప్రియ మవృధద్ధన్త తర్హి భవత్యే తద్వ్యాఖ్యాస్యామి తే వ్యాచక్షాణస్య తు మే నిదిధ్యాసస్వేతి [5]

తా:- ఓ మైత్రేయీ! నీవు నాకు ప్రియురాలవై ప్రియమునే అభివృద్ధిపొందించినదానవైతివి. కనుక నీవు మోక్షసాధనమును వాంఛించితివేని నీకు దానినే చెప్పెదను. ఈ చెప్పెడి నాయొక్క వాక్యమును సావధాన మనస్సుతో వినుము. (యాజ్ఞవల్క్యుడు చెప్పెను.)

మం. శ్లో॥ స హోవాచ న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవ త్యాత్మ నస్తుకామాయ పతిః ప్రియో భవతి। న వా అరే జాయాయై కామాయ జాయా ప్రియా భవత్యాత్మ నస్తు కామాయ జాయా ప్రియా భవతి। న వా అరే పుత్రాణాం కామాయ పుత్రాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ పుత్రాః ప్రియా భవన్తి। న వా అరే విత్తస్య కామాయ విత్తం ప్రియం భవత్యాత్మ నస్తు కామాయ విత్తం ప్రియం భవతి। న వా అరే పశూనాం కామాయ పశవః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయ పశవః ప్రియా భవన్తి। న వా అరే బ్రహ్మణః కామాయ బ్రహ్మ ప్రియం భవత్యాత్మనస్తు కామాయ బ్రహ్మ ప్రియం భవతి। న వా అరే క్షత్రస్య కామాయ క్షత్రం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ క్షత్రం ప్రియం భవతి। న వా అరే లోకానాం కామాయ లోకాః ప్రియా భవన్త్యాత్మనస్తు కామాయలోకాః ప్రియాభవన్తి। న వా అరే దేవానాం కామాయ దేవాః ప్రియాభవన్త్యాత్మనస్తు కామాయ దేవాః ప్రియా భవన్తి। న వా అరే వేదానాం

కామాయ వేదాః ప్రియాభవన్త్యాత్మనస్తు కామాయ వేదాః ప్రియా భవన్తి । న వా అరే భూతానాం కామాయ భూతాని ప్రియాణి భవన్త్యాత్మనస్తు కామాయ భూతాని ప్రియాణి భవన్తి । న వా అరే సర్వస్య కామాయ సర్వం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి । ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యో మైత్రేయ్యాత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాత ఇదగ్ం సర్వం విదితం [6]

తా:- ఓ మైత్రేయీ, భర్తయొక్క ఆనందముకొరకు భార్య తనభర్తను ప్రేమించుటలేదు. తనయొక్క ఆనందముకొరకే భర్తను ప్రేమించుచున్నది. భార్యయొక్క సంతోషము కొరకై భార్యను భర్త ప్రేమించుటలేదు. తనసంతోషముకొరకే. ఎవరెవరు ఏదేది ప్రేమించినను ఆయాపదార్థముకొఱకై ప్రేమించుటలేదు. తన సంతోషముకొఱకై యే ఆయాపదార్థము లను ప్రేమించుచున్నారు. తనను ప్రేమించుటయనునది ఎవరి సంతోషము కొఱకునుగాదు. ఈ ప్రేమ నిర్హేతుకము ఆనందస్థానము, ఆత్మ. కనుక ఓ మైత్రేయీ ! ఆత్మయే చూడదగినది. (తానై యుండవలెనది). ఆచార్యాగమములవలన వినదగినది. తర్కముతోను ఉపపత్తితోను విచారించదగినది. (మననము చేయదగినది). ధ్యానించదగినది. ఇట్లు శ్రవణ మనన నిదిధ్యాసనములచే ఆత్మ చూడబడి తన్నుగా తెలిసికొనబడినయెడల సర్వమును తెలియుచున్నది.(యాజ్ఞవల్క్యుడు మైత్రేయితో జెప్పెను.)

మం. శ్లో॥ బ్రహ్మ తం పరాదాద్యోఽన్యత్రాత్మనో బ్రహ్మ వేద క్షత్రం తం పరాదాద్యోఽన్యత్రాత్మనః క్షత్రం వేద లోకాస్తం పరాదుర్యోఽన్యత్రాత్మనో లోకాన్వేద దేవాస్తం పరాదుర్యోఽన్యత్రాత్మనో దేవాన్వేద వేదాస్తం పరాదుర్యోఽన్యత్రాత్మనో వేదాన్వేద భూతాని తం పరాదుర్యోఽన్యత్రాత్మనో భూతాని వేద సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనస్సర్వం వేదేదం బ్రహ్మేదం క్షత్రమిమే లోకా ఇమే దేవా ఇమే వేదా ఇమాని సర్వాణి భూతానీదగ్ం సర్వం యదయమాత్మా [7]

తా:- ఓ మైత్రేయీ ! ఈ బ్రహ్మక్షత్రాది జాతులన్నియు ఆత్మస్వరూపమయ్యే యున్నవి. ఈ మంత్రము నందు జెప్పిన బ్రహ్మక్షత్రాది సర్వమును ఆత్మకంటె అన్యముగా జూచెడివానిని గూర్చి, బ్రహ్మక్షత్రాదిజాతులు అన్యముగా భావించునని యాజ్ఞవల్క్యుడు పలికెను.

మం. శ్లో॥ స యథా దున్దుభేర్హన్యమానస్య న బాహ్యాన్ శబ్దాన్ శక్నుయాద్గ్రహణాయ దున్దుభేస్తు గ్రహణేన దున్దుభ్యాఘాతస్య వా శబ్దో గృహీతః [8]

మం. శ్లో॥ స యథా శఙ్ఖస్య ధ్మాయమానస్య న బాహ్యాన్ శబ్దాన్ శక్నుయాద్గ్రహణాయ శఙ్ఖస్యతు గ్రహణే న శఙ్ఖధ్మస్య వా శబ్దో గృహీతః [9]

మం. శ్లో॥ స యథా వీణాయై వాద్యమానాయై న బాహ్యాన్ శబ్దాన్ శక్ను యాద్గ్రహణాయ వీణాయైతు గ్రహణేన వీణావాదస్య వా శబ్దో గృహీతః [10]

తా:- ఓ మైత్రేయీ ! ఆత్మకంటె నన్యముగానేదియునులేక అంతయును ఆత్మమాత్రమేయైయున్నది. ఆత్మను తెలిసికొనుటచే సర్వమును తెలియుచున్నది. ఎట్లనగా, భేరి మ్రోగించుచుండగా, ఇతర ధ్వనులు తెలిసికొనుటకు వీలుగాక, భేరీధ్వనిని మాత్రమే తెలిసికొనినట్లును, శంఖమును ఊదుచుండగా, ఇతర ధ్వనులు తెలిసికొన శక్యముగాక, శంఖధ్వని మాత్రమే తెలిసినట్లును, వీణ వాయించుచుండగా, ఇతర శబ్దములు తెలిసికొన శక్యముగాక, వీణాధ్వని మాత్రమే తెలిసినట్లును, ఆత్మకంటె వేరైనదేదియును ఆత్మకు వేఱుగా లేకపోవుటవలన,ఆత్మను తెలిసికొనిన తోడనే ఆత్మస్వరూపమైనయంతయును తెలియుచున్నది. యని యాజ్ఞవల్క్యుడు పలికెను.

మం. శ్లో॥ స యథార్ద్రైధాగ్నే రభ్యాహితస్య పృథగ్ధూమా వినిశ్చరన్త్యేవం వా అరేఽస్య మహతో భూతస్య నిశ్వసిత మేతద్యదృగ్వేదో యజుర్వేద స్సామవేదోఽథర్వాఙ్గిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానా నీష్టగ్ం హుతమాశితం పాయితమయం చ లోకః పరశ్చ లోకస్సర్వాణిచ భూతాన్యస్యై వైతాని సర్వాణి నిశ్వసితాని [11]

తా:- ఈ సమస్తమును ఆత్మనుండియే, యేరీతిగా వచ్చుచున్నదనగా, ఓ మైత్రేయీ! తడికట్టెలనిప్పువలన పొగలు అగ్నికి వేరుగా బయటకు వెళ్ళుచున్నట్లు, ఆ పరమాత్మవలన ఋగ్వేద యజుర్వేద సామవేద అథర్వణవేదములును, ఇతిహాస పురాణాదికములును, ఇహలోక పరలోకములును, సమస్తభూతములును, ఇవన్నియును ఈ పరబ్రహ్మముయొక్క నిట్టూర్పు వాయువులై కలుగుచున్నవని యాజ్ఞవల్క్యుడు బోధించెను.

మం. శ్లో॥ స యథా సర్వాసామపాగ్ం సముద్ర ఏకాయన మేవగ్ం సర్వేషాగ్ం స్పర్శానాం త్వగేకాయనమేవగ్ం సర్వేషాగ్ం రసనాం జిహ్వైకాయనమేవగ్ం సర్వేషాం గన్ధానాం నాసికైకాయన మేవగ్ం సర్వేషాగ్ం రూపాణాం చక్షురేకాయన మేవగ్ం సర్వేషాగ్ం శబ్దానాగ్ం శ్రోత్రమేకాయన మేవగ్ం సర్వేషాగ్ం సంకల్పానాం మన ఏకాయన మేవగ్ం సర్వాసాం విద్యానాగ్ం హృదయమేకాయన మేవగ్ం సర్వేషాగ్ం కర్మణాగ్ం హస్తావేకాయన మేవగ్ం సర్వేషామానన్దానాముపస్థ ఏకాయన మేవగ్ం సర్వేషాం విసర్గాణాగ్ం పాయు రేకాయన మేవగ్ం సర్వేషామధ్వనాం పాదావేకాయన మేవగ్ం సర్వేషాం వేదానాగ్ం వాగేకాయనం [12]

తా:- ఏ రీతిగా సముద్రము సమస్తములైనఉదకములకు ముఖ్యమైన స్థానమో, అదే రీతిగా

సమస్తములైన, స్పర్శములకు త్వగింద్రియము ముఖ్యస్థానము: నాలుక సమస్తములైన రసములకు ముఖ్యస్థానము ఘ్రాణేంద్రియము సమస్తములైన గంధములకు ముఖ్యస్థానము; నేత్రము సమస్తములైన రూపములకు ముఖ్యస్థానము.; శ్రవణేంద్రియము సమస్తములైన శబ్దములకు ముఖ్యస్థానము; మనస్సు సమస్తములైన సంకల్పములకు ముఖ్యస్థానము: బుద్ధి సమస్తములైన విద్యలకు ముఖ్యస్థానము; హస్తములు సమస్తములైన కర్మములకు ముఖ్యస్థానము: ఉపస్థ సమస్తములైన ఆనందములకు ముఖ్యస్థానము; గుదము సమస్తములైన మలోత్సర్జనాదులకు ముఖ్యస్థానము; పాదములు సమస్తములైన మార్గములకు ముఖ్యస్థానము; వాగింద్రియము సమస్తములైన వేదములకు ముఖ్యస్థానము.

మం. శ్లో॥ స యథా సైన్ధవఘనోఽనన్తరోఽబాహ్యః కృత్స్నో రసఘన ఏవైవం వా అరేఽయ మాత్మాఽనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవై తేభ్యో భూతేభ్యః సముత్థాయ తాన్యేవా ను వినశ్యతి న ప్రేత్య సంజ్ఞాస్తీత్యరే బ్రవీమీతి హోవాచ యాజ్ఞ వల్క్యః [13]

రా:- ఓ మైత్రేయీ! బాహ్యాంతర భేదములేని ఉప్పుకల్లుయొక్క పూర్తి రూపము నీటిగడ్డయే యైనట్లు, బాహ్యాంతరములేని ఈ సర్వాత్మయును ప్రజ్ఞానముయొక్క ఘనీభావమే యగుచున్నది. ఇట్టియాత్మ ఈ భూతముల నుండి పుట్టి ఆ భూతముల ననుసరించియే మరణమును పొందుచున్నది. జ్ఞానోదయమునకు పూర్వము విశేషజ్ఞానము కలదియై మరణానంతరము, భేదవిషయక సూచనలేనిదై బ్రహ్మమాత్రమే యైనదని చెప్పుచున్నాను. (యాజ్ఞవల్క్యు డిట్లు బోధించెను.)

మం. శ్లో॥ సో హోవాచ మైత్రేయ్యత్రైవ మా భగవాన్ మోహాన్తమా పీపిపన్న వా అహమిమం విజానామీతి స హోవాచ న వా అరేఽహం మోహం బ్రవీమ్య వినాశీ వా అరేఽయ మాత్మాఽనుచ్ఛిత్తి ధర్మా [14]

రా:- మైత్రేయి: ఓ యాజ్ఞవల్క్యా! పూజ్యుడవగు నీవు నన్ను ఈ ప్రజ్ఞానఘనస్వరూపమైన బ్రహ్మ వస్తువు విషయమై మోహమును పొందించుచున్నావు. ఈ ఆత్మస్వరూపమును నేను గ్రహించలేను. యాజ్ఞ: ఓ మైత్రేయీ! నేను మోహమును చెప్పనేలేదు. ఈ ఆత్మస్వరూపము వినాశస్వభావము లేనిదిగను, వికారరూపమైన నాశముగాని, అభావరూపమైన నాశమునుగాని లేనిదై యున్నదనియు తెలిసికొనవలెను.

మం. శ్లో॥ యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి తదితర ఇతరం జిఘ్రతి తదితర ఇతరగ్ం రసయతే తదితర ఇతర మభివదతి తదితర ఇతరగ్ం శృణోతి తదితర ఇతరం మనుతే తదితర ఇతరగ్ం స్పృశతి తదితర ఇతరం విజానాతి యత్రత్వస్య సర్వమా త్మైవా భూత్తత్కేన కం పశ్యేత్తత్కేన కం జిఘ్రేత్తత్కేన కగ్ం రసయేత్తత్కేన

కమభివదేత్తత్కేన కగ్ం శృణుయాత్తత్కేన కం మన్వీత తత్కేన కగ్ం స్పృశేత్తత్కేన కం విజానీయాద్యే నేదగ్ం సర్వం విజానాతి తం కేన విజానీయాత్స ఏష నేతి నేత్యాత్మాఽగృహ్యో న హి గృహ్యతేఽశీర్యో న హి శీర్యతేఽ సఙ్గో న హి సజ్యతేఽ సితో న వ్యథతే న రిష్యతి విజ్ఞాతారమరే కేన విజానీయాదిత్యుక్తానుశాసనాసి మైత్రేయ్యేతావదరే ఖల్వమృతత్వమితి హోక్త్వా యాజ్ఞవల్క్యో విజహార [15]

తా:- యాజ్ఞ: ఓ మైత్రేయీ! ఆత్మ ఎప్పుడు భేదముగలది వలెనే కనపించుచున్నదో, అప్పుడు ఆ యాత్మయే తాను వేరై తనకు వేరుగానుండు రూప రస గంధాదులను నేత్ర జిహ్వా ఘ్రాణాదులద్వారా తెలిసికొను చున్నాడు. ఆత్మ అజ్ఞానావస్థయందు భేదమైనదివలెనేయుండి జ్ఞానావస్థయందు సర్వాత్మస్వరూపమగు తాను తనకు వేఱు లేక యొకటిగానే యుండును. ద్వైతముండిన చోట అనగా రెండవ పదార్థముండినచో ఒకటి ఇంకొక్కదిని చూచుటయు, మఱొకదిని వినుటయు, వేఱొకదిని మాటలాడుటయు విచారించుటయు, తెలిసికొనుటయు నుండును. కాని ఎవనికి సర్వము ఆత్మరూపమే యను ఏకత్వానుభవమేర్పడి యుండునో, అపుడు అతడు దేనిచేత దేనిని అఘ్రాణించును? దేనిచే దేనిని చూచును? దేనిచే దేనిని వినును? దేనిచే దేనిని మాటలాడును? విచారించును? దేనివలన ఇంకొక దానిని తెలిసికొనును? ఏ ఆత్మమూలమున ఈ సమస్తమును అతడు తెలియునో అట్టి ఆత్మను మఱిదేనిచే తెలియవలయును? తెలియుటకు వీలులేదు. ఆత్మయే ఆత్మను తెలిసికొనును. ఇట్లు ఆజ్ఞాపించబడిన దానవైతివి. ఓ మైత్రేయీ! ఆత్మ తనకు వేరులేకపోవుటనే సర్వవిజ్ఞాతగా తాను నిలుచునట్టి ఇదియే ముక్తియని తెలియుము. యాజ్ఞవల్క్యుడు భార్యయైన మైత్రేయికి స్వస్వరూపమును ఈరీతిగా నుపదేశించి సన్యసించెను.

షష్ఠాధ్యాయః — షష్ఠం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథవగ్ంశః పౌతిమాష్యాత్పౌతిమాష్యో గౌపవనాద్గౌపవనః పౌతిమాష్యాత్పౌతిమాష్యో గౌపవనాద్గౌపవనో కౌశికాత్కౌశికః కౌణ్డిన్యాత్కౌణ్డిన్యః శాణ్డిల్యాచ్ఛాణ్డిల్యః కౌశికాచ్చ గౌతమాచ్చ గౌతమః [1]

మం. శ్లో॥ అగ్నివేశ్యాదాగ్నివేశ్యో గార్గ్యాద్గార్గ్యో గార్గ్యాద్గార్గ్యో గౌతమః సైతవాత్సైతవః పారాశర్యాయణాత్పారాశర్యాయణో గార్గ్యాయణాద్గార్గ్యాయణ ఉద్దాలకాయనాదుద్దాలకాయనో జాబాలయానాజ్జాబాలాయనో మాధ్యన్దినాయనాన్మాధ్యన్దినాయనా త్సౌకరాయణాత్సౌకరాయణః కాషాయణాత్కాషాయణః సాయకాయనాత్సాయకాయనః కౌశికాయనేః కౌశికాయనిః (2)

మం. శ్లో॥ ఘృతకౌశికాద్ఘృతకౌశికః పారాశర్యాయణా త్పారాశర్యాయణః పారాశర్యాత్పారాశర్యో జాతూకర్ణ్యా జ్జాతూకర్ణ్య ఆసురాయణాచ్చ యాస్కాచ్చాసురాయణ స్త్రైవణే స్త్రైవణి రౌపజన్ధనే రౌపజన్ధని రాసు రేరాసురి ర్భారద్వాజాద్భారద్వాజ ఆత్రేయా దాత్రేయో మాణ్టేర్మాణ్టి ర్గౌతమాద్గౌతమో గౌతమాద్గౌతమో వాత్స్య ద్వాత్స్యః శాణ్డిల్యా చ్ఛాణ్డిల్యః కైశోర్యాత్కాప్యాత్కైశోర్యః కాప్యః కుమార హారితాత్కుమార హారితో గాలవాద్గాలవో విదర్భీకౌణ్డిన్యాద్విదర్భీ కౌణ్డిన్యో వత్సనపాతో బాభ్రవాద్వత్సన పాద్బాభ్రవః పథస్సౌభ రాత్పన్థాస్సౌభరోఽయాస్యాదాఙ్గిరసా దయాస్య ఆఙ్గిరస ఆభూతేస్త్వాష్ట్రా దాభూతి స్త్వాష్ట్రో విశ్వరూపా త్త్వాష్ట్రా ద్విశ్వరూపస్త్వాష్ట్రోఽశ్విభ్యామశ్వినౌ దధీచ ఆథర్వణా ద్దధ్యఙ్ఙాథర్వణోఽథర్వణో దైవా దథర్వాదైవో మృత్యోః ప్రాధ్వగ్ంసనా న్మృత్యుః ప్రాధ్వంసనః ప్రధ్వగ్ంసనాత్ప్రధ్వగ్ంసన ఏక ఋషే రేకర్షి ర్విప్రచిత్తే ర్విప్రచిత్తి ర్వ్యష్టేర్వ్యష్టి స్సనారోః సనారుః సనాతనాత్సనాతనః సనకాత్సనకః పరమేష్ఠినః పరమేష్ఠీ బ్రహ్మణో బ్రహ్మ స్వయమ్భు బ్రహ్మణే నమః[8]

తా:- ఈ మూడు మంత్రములకు, ఇంతవరకు బోధించియున్న బ్రహ్మవిద్యకు ఆచార్య పరంపర, గురుశిష్య పరంపర చెప్పబడియున్నది. గురుశిష్య పరంపరలో ఆ ద్యంతములలో చేయు ప్రార్థన, మంగళము అంతమునందు పరబ్రహ్మమునకు నమస్కారము చెప్పబడినవి. ఋషీశ్వరుల నామధేయములు మాత్రమే చెప్పబడియున్నందున, వివరములు వ్రాయలేదు. అధ్యా - 4, (బ్రాహ్మ - 6 చూడుము.)

సప్తమాధ్యాయః — ప్రథమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓమ్. పూర్ణ మదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే।
పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణమేవా వశిష్యతే [1]

తా:- కారణ కార్యముల రెండింటిలో, కారణ స్వరూపమగు పరబ్రహ్మము కార్యరూపమునకంటే ఉత్తమము. అందు కార్యమునందలి కల్పితములగు నామరూపాదులను పరిత్యజించి కార్యమునకు లక్ష్యమైన కారణాత్మక పరబ్రహ్మము తెలిసికొనుటచే, కల్పితమగు నామరూపాదికము నశించి కారణస్వరూపము పూర్ణముగా శేషించుచున్నది.

మం. శ్లో॥ ఓం 3 ఖం బ్రహ్మ। ఖం పురాణం వాయురం ఖమితి హ స్మాహ కౌరవ్యాయణీ పుత్రో
వేదోఽయం బ్రాహ్మణా విదుర్వేదై నేన యద్వేదితవ్యమ్ [2]

తా:- ఓం ఖం బ్రహ్మ అను ఈ మంత్రము బ్రాహ్మణులచేత ధ్యానకర్మయందు వినియోగింపబడు

చున్నది. కౌరవ్యాయణీపుత్రుడగు ఒక ఋషి ఆ ఓంకారమును ప్రాచీనమగు పరమాత్మాకాశమనియును, (చిదాకాశమని యును), వాయువుండెడి ఆకాశమనియును చెప్పెను. సాధకుడగు మానవుడు ఈ ఓంకారముచేత తెలిసికొనదగిన బ్రహ్మ విషయమును తెలిసికొనుచున్నాడు. బ్రాహ్మణులు ఈ ఓంకారము వేదమని తెలిసికొనిరి.

సప్తమాధ్యాయః — ద్వితీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ త్రయాః ప్రాజాపత్యాః ప్రజాపతౌ పితరి బ్రహ్మచర్య మూషుర్దేవా మనుష్యా అసురా ఉషిత్వా బ్రహ్మచర్యం దేవా ఊచుర్బ్రవీతు నో భవానితి తేభ్యో హైతదక్షర మువాచ ద ఇతి వ్యజ్ఞాసిష్టా 3 ఇతి వ్యజ్ఞాసిష్మేతి హోచు ర్దామ్యతేతి న ఆత్థేత్యోమితి హోవాచ వ్యజ్ఞాసిష్టేతి [1]

తా:- బ్రహ్మపుత్రులగు దేవ మనుష్య రాక్షసులు, తండ్రియగు బ్రహ్మమునుచేరి బ్రహ్మచర్య నియమమును పొందియుండిరి. వారిలో దేవతలు ఓ బ్రహ్మదేవా! మాకు నియమము నుపదేశించుమని పలికిరి. అప్పుడు బ్రహ్మ, దేవతలకొఱకు "ద" అను వర్ణను నుపదేశించెను. ఇట్లుపదేశించి ఓ దేవతలారా! నేనుపదేశించిన అక్షరముయొక్క అర్థమును గ్రహించితిరా? యని బ్రహ్మ యడిగెను. దేవతలు, తెలిసికొంటిమని పలికిరి. బ్రహ్మ, ఓ దేవతలారా! మీరు తెలిసికొనియున్నచో నేను ఏమి చెప్పితినో, దానిని చెప్పుడీయని అడిగెను. అప్పుడు దేవతలు, ఓ బ్రహ్మదేవా! "ఇంద్రియ నిగ్రహములేని మీరు ఇంద్రియ నిగ్రహము కలవారలు కండు" అని మాకు ఉపదేశించితిరని పలికిరి. ఇట్లు పలుకుటతోడనే, బ్రహ్మ, ఓ దేవతలారా! మీరు బాగుగా తెలిసికొంటిరి యని వచించెను (దమము = ఇంద్రియ నిగ్రహము.)

మం. శ్లో॥ అథ హైనం మనుష్యా ఊచుర్బ్రవీతు నో భవానితి తేభ్యో హైత దేవాక్షర మువాచ ద ఇతి వ్యజ్ఞాసిష్టా 3 ఇతి వ్యజ్ఞాసిష్మేతి హోచు ర్దత్తేతి న ఆత్థేత్యోమితి హోవాచ వ్యజ్ఞాసిష్టేతి [2]

తా:- ఆ పిమ్మట మనుష్యులు ఓ బ్రహ్మదేవా! నీవు మాకు నియమము నుపదేశింపుమని పలికిరి. అప్పుడా ప్రజాపతి మనుష్యులకొఱకు "ద" అను అక్షరమును ఉపదేశించెను. ఇట్లుపదేశించి ఓ మనుష్యులారా! నేను ఉపదేశించిన అక్షరముయొక్క అర్థము తెలిసికొంటిరాయని బ్రహ్మ యడిగెను. తిరిగి ఆ మనుష్యులు బ్రహ్మనుగూర్చి తెలిసికొంటి మని చెప్పగా, బ్రహ్మ ఓ మనుష్యులారా! మీరు తెలిసికొనినచో, నేనేమి చెప్పితినో దానిని చెప్పుడీయని యడిగెను. అప్పుడు మనుష్యులు ఓ బ్రహ్మదేవా! "దానము లేని మీరు దానమును చేయుడీ"యని మాకు మీరుపదేశము చేసి యున్నారు. అని చెప్పిరి. ఇట్లు పలుకగా బ్రహ్మ మనుష్యులారా! మీరు సత్యముగా తెలిసికొంటిరి యని చెప్పెను.

మం. శ్లో॥ అథ హైన మసురా ఊచు ర్బ్రవీతు నో భవానితి తేభ్యోహైత దేవాక్షరమువాచ ద ఇతి వ్యజ్ఞాసిష్టా 3 ఇతి వ్యజ్ఞాసిష్మేతి హోచుర్దయధ్వ మితి న ఆత్థే త్యోమితి హోవాచ వ్యజ్ఞాసిష్టేతి తదే తదేవై షా దైవీవాగనువదతి స్తనయిత్నుర్ద దద ఇతి దామ్యత దత్త దయధ్వమితి తదే తత్త్రయగ్గ్ం శిక్షే ద్దమం దానం దయామితి [3]

తా:- ఆ పిమ్మట దైత్యులుగూడ ఉపదేశము చేయుమని బ్రహ్మను ప్రార్థించిరి. ప్రజాపతి ఆ రాక్షసుల కొఱకుగూడ "ద" అను అక్షరమే ఉపదేశించెను. ఆ రాక్షసులను గూర్చి బ్రహ్మ తెలిసికొంటిరాయని అడిగెనును. ఆ రాక్షసులు తెలిసికొంటిమని పలికిరి. అప్పుడు బ్రహ్మ, ఓ రాక్షసులారా! మీరు తెలిసికొనినయెడల నేను చెప్పిన దానిని చెప్పుడని యని అడిగెను. రాక్షసులు తిరిగి ఓ బ్రహ్మదేవా! ప్రాణులయందు దయను చేయుడీ యని మమ్మును గూర్చి బోధించితివి. ప్రజాపతి బ్రహ్మ మీరు బాగుగా తెలిసికొంటిరని పలికెను. దీనినే (అనాడు ప్రజాపతి చేసిన అనుశాసనను పరె) ఈనాటికిగూడ మేఘ గర్జనరూపములో 'దదద' గా దైవవాణి వినిపించుచున్నది. అనగా దమనముచేయుము, దానము చేయుము, దయచూపుము అని. ప్రజాపతి ద ద ద యని దకారమును మూడు సార్లుచ్చరించుటతోడనే, వారి వారి సందేహముల ప్రకారము పూర్వము చెప్పినట్లు వేఱు వేఱు అర్థములను గ్రహించిరి. అనగా, దేవాసురులు మనుష్యుల కంటె వేఱుగాలేరు. గనుక మనుష్యులలోనే సమస్త గుణసంపత్తు కలిగి ఇంద్రియ నిగ్రహములేక దేవతలగు వారిని ఇంద్రియ నిగ్రహము చేయుడు అనియును, దానములేక మనుష్యులగు వారిని దానముచేయుడు అనియును, ప్రాణుల యందు దయలేక రాక్షసులగువారిని ప్రాణులయందు దయను కలిగియుండుడు అనియును. మనుష్యులను గూర్చియే ఈ దకారత్రయము.

సప్తమాధ్యాయః — తృతీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఏష ప్రజాపతి ర్యద్ధృదయ మేతద్బ్రహ్మైతత్సర్వం త దేతత్ర్యక్షరగ్ం హృదయమితి హృ ఇత్యేక మక్షర మభిహర న్త్యస్మై స్వాశ్చా న్యే చ య ఏవం వేద ద ఇత్యేక మక్షరం దద త్యస్మై స్వాద్చా న్యే చ య ఏవం వేద య మిత్యేక మక్షర మేతి స్వర్గం లోకం య ఏవం వేద [1]

తా:- దమము, దానము, దయ - ఈ మూడు సద్గుణములుగలవాడు సర్వోపాసనలయందును అధికారియగు చున్నాడు. ఇంతకుముందు నిరుపాధిక పరబ్రహ్మోపాసన చెప్పబడినది. ఇప్పుడు సోపాధిక పరబ్రహ్మయొక్క యుపాసన వాని ఫలములను చెప్పవలయునని ఈ మంత్రమారంభింపబడినది. ఇదివఱకు దాంతదానదయల నుపదేశించిన సృష్టికర్తయగు బ్రహ్మ ఎవడనగా, ఈ హృదయమే, పరబ్రహ్మము. ఈ హృదయమే సర్వము. గనుక హృదయమే పరబ్రహ్మమని యుపాసించవలయును. ఇంతేకాదు. ఈ హృదయమను నామమునందలి మూడు అక్షరములలో ఒక్కొక్క అక్షరమును ఉపాసించుటవల్లనే మానవుడు విశేష ఫలమును పొందుచున్నాడు. హృదయమను నామము నందలి హృ అను అక్షరమును బ్రహ్మస్వరూపముగా గ్రహించి యుపాసించువాని కొఱకు హృదయబ్రహ్మో పాసన చెప్పబడినది, హృదయమను నామమునందలి ద యను అక్షరమును బ్రహ్మముగా నుపాసించువానికి ఇంద్రియములును విషయములును వాటి వాటి శక్తులను ఇచ్చుచున్నవి. హృదయమను నామమునందలి య, అను అక్షరమును బ్రహ్మముగా ఉపాసించువారు దేవలోకమును పొందుచున్నారు. ఇట్లు హృదయమను నామమునందలి ఒక్కొక్క అక్షరమును ఉపాసించుటచేతనే ఇట్టి ఫలమును పొందునప్పుడు హృదయమను నామమును పరబ్రహ్మముగా ఉపాసించు

వాని ఫలమేయని చెప్పవచ్చును. హృదయబ్రహ్మోపాసనమునకు విశేషఫలమని భావము. ఇక్కడ హృదయమను నామములో మూడు ఉపాసనలుగా విభజించి చెప్పబడినవి.

సప్తమాధ్యాయః – చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ తద్వై తదేతదేవ తదాస సత్యమేవ స యో హైతం మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మేతి జయతీమాల్లోకాన్జిత ఇన్న్వసావసద్య ఏవ మేతం మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మేతి సత్యగ్ంహ్యేవ బ్రహ్మ [1]

తా:- ఇంతకుమునుపు చెప్పిన హృదయపరబ్రహ్మము మూర్తామూర్తస్వరూపముగా నుండెడి పంచభూతాత్మకముగానున్నది. గొప్పదియు పూజ్యమును మొదట పుట్టినదియునగు పంచభూతాత్మక హృదయబ్రహ్మమును దెలిసికొని యుపాసించువాడు, ఈ సర్వలోకములను తన అధీనములో నుంచుకొనుచున్నాడు. ఈ రీతిగా తెలిసికొని యుపాసించు వానికి తనకంటె వేరుగా నేదియు లేకపోవుటవలన సర్వము స్వాధీనమై, అజాతశత్రువగుచున్నాడు.

మం. శ్లో॥ ఆప ఏవేదమగ్ర ఆసు స్తా ఆపః సత్య మసృజన్త సత్యం బ్రహ్మ బ్రహ్మ ప్రజాపతిం ప్రజాపతిర్దేవాగ్ం స్తేదేవా స్సత్యమేవో పాసతే త దేత త్త్ర్యక్షరగ్ం సత్యమితి స ఇత్యేక మక్షరం తీ త్యేకమక్షరం యమిత్యేకమక్షరం ప్రథమో త్తమే అక్షరే సత్యం మధ్యతోఽనృతం త దేత దనృతముభయత స్స త్యేన పరిగృహీతగ్ం సత్యభూయ మేవ భవతి నైనం విద్వాగ్ంస మనృతగ్ం హి నస్తి [2]

తా:- సత్యబ్రహ్మనుపాసించు విధము చెప్పబడుచున్నది. ఈ వికారజాతమగు జగత్తు, సృష్టికి పూర్వము ఉదకములుగానే ఉండెను. ఉదకములు, సత్యముగా నున్నవి. ఆ సత్యము హిరణ్యగర్భుని, (చతుర్ముఖ బ్రహ్మను) సృష్టించెను. చతుర్ముఖుడు, విరాట్పురుషుని సృష్టించెను. విరాట్ పురుషుడు దేవతలను సృష్టించెను. ఆ దేవతలు, సత్యబ్రహ్మముచే ధ్యానించుచున్నారు. సత్యమనునది మూడు అక్షరములుగలది. (అవి యేవియనగా), స, అనునది ఒక అక్షరము, తీ యనునది ఒక అక్షరము; య అనునది ఒక అక్షరము: ఆ మూడిలో ఒకటివియును కడపటిది యునగు సకార య కారములను అక్షరములు రెండును సత్యములైనవి; (ఎప్పటికిని నశింపనివి), మధ్యమునందలి తకారము అబద్ధమైనది (మృత్యుస్వరూపమైనది). రెండైన సకార యకారములే లక్షణముగాగల సత్యస్వరూపముచేత గ్రహింపబడిన ఆ స్వరూపము సత్యాధిక్యము గలదిగానే అగుచున్నది. (మృత్యువు స్వల్పమగుచున్నది.) ఈ రీతిగా తెలిసికొనిన విద్వాంసుని మృత్యువు ఎప్పుడూ హింసింపదు.

సప్తమాధ్యాయః – పంచమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ తద్యత్సత్యమసౌ స ఆదిత్యో య ఏష ఏతస్మిన్మణ్డలే పురుషో యశ్చాయం దక్షిణేఽక్షన్పురుషస్తా వేతావన్యోన్యస్మిన్ప్రతిష్ఠితా రశ్మిభిరేషోఽస్మిన్ప్రతిష్ఠితః ప్రాణైరయ

మముష్మిన్న ఉదోత్రర్కా మిష్యన్భవతి శుద్ధమేవైతన్మణ్డలం పశ్యతి నైనమేతే రశ్మయః
ప్రత్యాయన్తి [1]

తా:- సత్యస్వరూపమే ఆదిత్యుడు. అవ్యక్తమగు పృథివ్యాది పంచభూతములయొక్క సారాంశమే సత్యము. ఈ ఆదిత్యమండలమునందలి సూర్యుడును, ఈ దేహమునందలి కుడినేత్రమునందలి విజ్ఞాన స్వరూపుడగు జీవుడును, వీరిరువురును ఒకరియందొకరు ప్రకాశించుచున్నారు. ఈ సూర్యుడు కిరణములచేత అధ్యాత్మరూపమగు నేత్రమునందును జీవుడు ప్రాణములచేత అధిదైవ స్వరూపమగు సూర్యమండలమునందును ప్రకాశించుచున్నారు. ఇట్లు దెలిసికొనిన జీవుడెప్పుడు దేహమును విడుచుటకు ఇచ్ఛగలవాడగునో, అప్పుడే ఈ చాక్షుష స్వరూపుడైన ఆ సూర్యుడు తనకిరణముల నుపసంహరించుకొని, కేవల తటస్థరూపముతో నుండును. అప్పుడు జీవుడు కిరణములులేని ఈసూర్యమండలమును చంద్రమండలమునువలె, పరిశుద్ధమైనదానినిగా తెలిసికొనుచున్నాడు. ఈ సూర్యుని, నేత్రమునందలి విజ్ఞాన స్వరూపుని, ఒకడిగా భావించి యుపాసించెడి వానిని ఈ సూర్యకిరణములు బాధింపవు.

మం. శ్లో॥ య ఏష ఏత ఏతస్మిన్మణ్డలే పురుషస్తస్య భూరితి శిర ఏకగ్ం శిర ఏక మేతదక్షరం భువ
ఇతి బాహూ ద్వౌ బాహూ ద్వే ఏతే అక్షరే సువరితి ప్రతిష్ఠా ద్వే ప్రతిష్ఠే ద్వే ఏతే
అక్షరే తస్యోపనిష దహరితి హన్తి పాప్మానం జహాతి చ య ఏవం వేద [2]

తా:- ఆదిత్యమండలాంతర్గతుడైన ఆ పురుషునకు, భూః అను వ్యాహృతి ఒక్కటియగు శిరస్సు; భువః అనువ్యాహృతి భుజములు (రెండు భుజములును): సువః అనువ్యాహృతి పాదములు, (సువ యను అక్షరములు రెండు పాదములు); భూరాది వ్యాహృతులే అవయవములుగాగల ఆ సత్యస్వరూప సూర్యమండలాంతర్గత పురుషునకు అహః అనునది రహస్యమైన పేరు; ఈ ప్రకారముగా తెలిసికొనినవాడు పాపములను నాశనము చేయుచున్నాడు. మరియు విడిచిపెట్టుచున్నాడు.

మం. శ్లో॥ యోఽయం దక్షిణేఽక్షన్పురుషస్తస్య భూరితి శిర ఏకగ్ం శిర ఏకమేతదక్షరం భువ ఇతి
బాహూ ద్వౌ బాహూ ద్వే ఏతే అక్షరే సువరితి ప్రతిష్ఠా ప్రతిష్ఠే ద్వే ద్వే ఏతే అక్షరే
తస్యోపనిషదహ మితి హన్తి పాప్మానం జహాతి చ య ఏవం వేద [3]

తా:- ఇంతకుముందు చెప్పిన సత్యపురుషునకు మరల శిరస్సు మొదలైన అవయవములు చెప్పబడుచున్నవి. ఈ దేహమునందలి దక్షిణ నేత్రమునందున్న సత్యాత్మకమగు అధ్యాత్మపురుషునకు భూః భువః సువః అను వ్యాహృతులయొక్క మూడింటిలో మొదటియగు భూః అను వ్యాహృతియగు అక్షరమొక్కటియే శిరస్సు. భువః అను వ్యాహృతి యందలి రెండు అక్షరములూ రెండు భుజములు. సువః అను వ్యాహృతియందలి రెండు అక్షరములూ రెండు పాదములు. ఇట్లు భూరాది వ్యాహృతులే అవయవములుగాగల ఆ సత్యస్వరూపుని కుడికంటియందున్న అధ్యాత్మ పురుషుడు సమస్తపాపములను నశింపజేయుటవలన, అహమను రహస్యమైన పేరుగల వాడాయెను. ఆసత్యపురుషుని తెలిసినవాడు పాపములను నశింపజేయుచున్నాడు. మరియు పాపములను వదలగలుగుచున్నాడు. ఈ సత్యాత్మక బ్రహ్మకు రహస్యనామము ఉపనిషత్.

సప్తమాధ్యాయః — షష్ఠం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ మనోమయోఽయం పురుషో భాస్సత్య స్తస్మిన్న న్తర్హృదయే యథా వ్రీహిర్వా యవో వా స ఏష సర్వస్యేశానః సర్వస్యాధిపతి స్సర్వమిదం ప్రశాస్తి యదిదం కిఞ్చ [1]

తా:- ఈ మనోహరరూపమైన పురుషుడు కాంతియే సత్యస్వరూపముగాగలవాడై, హృదయ మధ్యమునందు ఋషపడ్లగింజవలెను, యవధాన్యపుగింజవలెను, చిన్న పరిమాణముగలవాడై సమస్తమునకు నియామకుడుగానున్నాడు. మరియు సమస్తమునకు ప్రభువుగానున్నాడు. ఈ సమస్తమును శాసించుచున్నాడు. (జ్యోతియే సత్యము అని ఉపాసన.)

సప్తమాధ్యాయః — సప్తమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ విద్యుద్బ్రహ్మేత్యాహుర్విదానా ద్విద్యుద్విద్యత్యేనం పాప్మనో
య ఏవం వేద విద్యుద్బ్రహ్మేతి విద్యుద్ధ్యేవ బ్రహ్మ [1]

తా:- విద్యుత్తు అంధకారమును ఖండించుటవలన పరబ్రహ్మమని చెప్పిరి. ఈ ఆత్మను గురించి (విరోధములైన), పాపములను మెఱుపు రూపమగు పరబ్రహ్మము ఖండించుచున్నది. ఎవడు ఈ ప్రకారము విద్యుత్తును పరబ్రహ్మమని తెలిసికొనుచున్నాడో, అతడు బ్రహ్మస్వరూపమగు విద్యుత్తే అగుచున్నాడు.

సప్తమాధ్యాయః — అష్టమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ వాచం ధేను ముపాసీత తస్యాశ్చత్వారః స్తనాః స్వాహాకారో వషట్కారో హన్తకారః స్వధాకార స్తస్యై ద్వౌ స్తనౌ దేవా ఉపజీవన్తి స్వాహాకారం చ వషట్కారం చ హన్తకారం మనుష్యా స్స్వధాకారం పితర స్తస్యాః ప్రాణ ఋషభో మనో వత్సః [1]

తా:- వాక్కనబడు శబ్దము (వేదము), ఆ వాక్కునే కామధేనువుగా నుపాసించవలెను. ఈ వాగ్రూప కామధేనువునకు స్వాహా యనునదియును, వషట్ అనునదియును, హన్తయనునదియును, స్వధా అనునదియును, నాలుగు స్తనములుగానున్నవి. వీటిలో మొదటి స్వాహా వషట్ అను రెండు స్తనములచేతను దేవతలకు హవిస్సులు ఇయ్యబడుచున్నవి. హన్తయను స్తనముచే మనుష్యులకు అన్నము ఇయ్యబడుచున్నది. స్వధా యను స్తనముచేత పితృదేవతలకు కవ్యము ఇయ్యబడుచున్నది. ఈ వాగ్రూప కామధేనువు ప్రాణమువలన జన్మించుచున్నది. కనుక దీనికి ప్రాణమే వృషభము. మనస్సుచేత వాక్కును క్షీరములు స్రవింపజేయబడుచున్నవి గనుక మనస్సే వత్సముగానున్నది. కావున ఈ రీతిగా వాగ్రూప కామధేనువును తెలిసికొని దానిని ధ్యానించవలెను.

సప్తమాధ్యాయః — నవమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అయమగ్నిర్వైశ్వానరో యోఽయ మన్తః పురుషే యే నేద మన్నం పచ్యతే యదిద మద్యతే తస్యైష ఘోషో భవతి యమే తత్కర్ణావపిధాయ శృణోతి స యదోత్క్ర మిష్యన్భవతి నైనం ఘోషగ్ం శృణోతి [1]

తా:- ఇదియే వైశ్వానరమను జఠరాగ్ని; ఇది భూతాగ్నికాదు, పురుషుని లోపలనున్న ఈ అగ్ని (జాఠరాగ్ని) అన్నమును పచనము చేయుచున్నది. అన్నమేదియనగా పురుషుడు భుజించునట్టి అన్నము. అన్నమును పచనము చేయునట్టి అగ్నికి ఒక ధ్వని కలుగుచున్నది. (ఆ ధ్వని యేదియనగా), చెవులను మూసికొని ఆ ధ్వనిని వినవచ్చును. ఈ శరీరమునందు భోక్తయగు పురుషుడు, ఎప్పుడు శరీరములోనుండి లేచిపోవుటకు ప్రయత్నించునో అప్పుడు ఈ ధ్వని వినిపించదు.

సప్తమాధ్యాయః — దశమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ యదా వై పురుషోఽ స్మాల్లోకాత్ప్రైతి స వాయుమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథా రథచక్రస్య ఖంతేన స ఊర్ధ్వ ఆక్రమతే స ఆదిత్యమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథా డమ్బరస్య ఖం తేన స ఊర్ధ్వ ఆక్రమతే స చన్ద్రమసమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథా దున్దుభేః ఖం తేన స ఊర్ధ్వ ఆక్రమతే స లోకమాగ చ్ఛత్యశోక మహిమం తస్మిన్వసతి శాశ్వతీస్సమాః [1]

తా:- విద్వాంసుడగు పురుషుడు ఈ లోకమునుండి శరీరమును విడిచి వాయు రూపమును పొందుచున్నాడు. మహా వాయువు ఆ పురుషుని కొఱకు రథచక్రముయొక్క రంధ్రమువంటి మార్గము నిచ్చుచున్నది. ఆ మార్గము నుండి ఆ పురుషుడు వాయుమండలమును దాటి సూర్యుని చేరుచున్నాడు. ఆ పిమ్మట ఆదిత్యుడు వాయురూపములో నున్న ఆ పురుషునకు సూర్యమండలమునందు, అడంబరము (డమరుకము) యొక్క రంధ్రమువంటి మార్గమును ఇచ్చుచున్నాడు. ఆ మార్గము నుండి ఆ పురుషుడు సూర్యమండలమును దాటి చంద్రుని పొందుచున్నాడు. ఆ పిమ్మట చంద్రుడు ఆ పురుషునికి తన మండలమునందు భేరీవాద్యముయొక్క రంధ్రమువంటి మార్గము నొసంగుచున్నాడు. ఆ మార్గమునుండి ఆ పురుషుడు చంద్రమండలము నతిక్రమించి, పైకిపోయి శీతలములేనిదియును, దుఃఖరహితమునగు బ్రహ్మలోకమును చేరి అక్కడ శాశ్వత సంవత్సరములు నివసించుచున్నాడు.

సప్తమాధ్యాయః — ఏకాదశం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఏతద్వై పరమం తపో యద్వ్యాహితస్తప్యతే పరమగ్ం హైవ లోకం జయతి య

ఏవం వేదై తద్వై పరమం తపో యం ప్రేత మరణ్యగ్ం హరన్తి పరమగ్ం హైవ లోకం జయతి య ఏవం వేదై తద్వై పరమం తపోయం ప్రేతమగ్నావభ్యా దధతి పరమగ్ం హైవ లోకం జయతి య ఏవం వేద [1]

తా:- జ్వరపీడితుడగు జీవుడు సంతాపము నొందుట యగునదిగూడ శ్రేష్ఠమగు ఒక తపస్సు. ఈ విషయము నీరీతిగా నెవడు తెలిసికొనుచున్నాడో, ఆతడు పరమ లోకమునే జయించుచున్నాడు. ఋత్విక్కులు మరణమును పొందిన వానిని, అంత్యకర్మము కొరకు గ్రామమునుండి అడవికి తీసికొనిపోవుచున్నారు. ఇదియే పరమ తపస్సు. ఈ విషయమును ఎవడు తెలిసికొనుచున్నాడో, అతడు పరమ లోకమునే జయించుచున్నాడు. మరణమును పొందినవాని శరీరమును ఋత్విక్కులు అగ్నియందు దహించుచున్నారు. ఇదియే పరమతపస్సు, ఈ ప్రకారము ఎవడు, తెలిసికొనుచున్నాడో, ఆతడు పరమ లోకమునే జయించుచున్నాడు.

సప్తమాధ్యాయః — ద్వాదశం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అన్నం బ్రహ్మేత్యేక ఆహుస్తన్న తథా పూయతి వా అన్నమృతే ప్రాణాత్ప్రాణో బ్రహ్మేత్యేక ఆహుస్తన్న తథా శుష్యతి వై ప్రాణ ఋతేఽన్నా దేతే హ త్వేవ దేవతే ఏకధా భూయం భూత్వా పరమతాం గచ్ఛతస్తద్ధ స్మాహ ప్రాతృదః పితరం కిగ్ం స్విదేవైవం విదుషే సాధు కుర్యాం కిమేవాస్మా అసాధు కుర్యామితి స హ స్మాహ పాణినా మా ప్రాతృదకస్త్వేన యో రేకధా భూయం భూత్వా పరమతాం గచ్ఛతీతి తస్మా ఉ హైతదువాచ వీత్యన్నం వై వి అన్నే హీమాని సర్వాణి భూతాని విష్టాని ర మితి ప్రాణో వై రం ప్రాణేహీమాని సర్వాణి భూతాని రమన్తే సర్వాణి హ వా అస్మిన్భూతాని విశన్తి సర్వాణి భూతాని రమన్తే య ఏవం వేద [1]

తా:- కొందఱు అన్నమునే బ్రహ్మమని తెలిపిరి. అది సరికాదు. అన్నము ప్రాణము లేనప్పుడు పూతిభావమును పొందుటవలన పరబ్రహ్మముకాదు, కొందఱు ప్రాణమే బ్రహ్మస్వరూపమని చెప్పిరి, అయితే ఆ ప్రాణముగూడ అన్నము లేనిచో శోషించుచున్నది. అందువలన ప్రాణముగూడ బ్రహ్మముకాదు. ఇట్లు వేరు వేరుగా అన్నముగాని, ప్రాణముగాని బ్రహ్మమగుటలేదు. దేవతాస్వరూపములగు ఈ అన్న ప్రాణములు రెండును ఏక స్వరూపముగానున్నపుడు బ్రహ్మత్వమును పొందుచున్నవి. ఈ రీతిగా అన్న ప్రాణములను బ్రహ్మస్వరూపమైన వాటినిగా దెలిసికొనినవాడు దుష్టత్వమును చేసినను ఖండింపబడడు, పుణ్యము చేసినను పూజింపబడడు. కావున ఇట్లు నాచే దెలిసికొనబడిన ఈ పరబ్రహ్మము నిమిత్తము నేను ఏమి మంచిని చేయుదును? ఏమి చెడును చేయుదును? అని ప్రాతృదుడను పుత్రుడు తన తండ్రినిగూర్చి ప్రశ్నించెను. ఇట్లు అడిగిన ఆ పుత్రుని గూర్చి తండ్రి హస్తముతో ఇట్లు చెప్పవద్దని వారించుచు, ఓ పుత్రుడా ఈ సమస్త భూతములు అన్నము నాశ్రయించియున్నవి, గనుక అన్నము "వి" అనియును, ఈ భూతము

లన్నియు ప్రాణమునందు క్రీడించుచున్నవి. కాబట్టి ప్రాణము "రం" అనియును, చెప్పబడెను. ఇట్లు అన్న ప్రాణములను సమస్తభూతముల కాశ్రయ క్రీడాకరములనుగా దెలిసికొనిన వానిని సమస్త భూతములు ఆశ్రయించుచున్నవి. అనగా అట్టి పురుషుడు సర్వమునకు ఆశ్రయుడును బలశాలియునగుచున్నాడు.

సప్తమాధ్యాయః — త్రయోదశం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఉక్థం ప్రాణో వా ఉక్థం ప్రాణో హీదగ్ం సర్వముత్థాపయ త్యు ద్ధాస్మాదుక్థ విద్వీర
స్తిష్ఠత్యుక్థస్య సాయుజ్యగ్ం సవలోకతాం జయతి య ఏవం వేద [1]

తా:- శస్త్రమను ఋగ్వేద మంత్రమే ఉక్థము. ఉక్థమనగా ప్రాణము. ప్రాణమే ఈ సమస్తమును చలింప జేయుచున్నది. ఎవడు ఈ ప్రకారము తెలిసికొనుచున్నాడో, అటువంటి ప్రాణవేత్త, ధీరుడు. ఈ ప్రాణవేదనమునుండి కాపాడబడుచున్నాడు. ప్రాణముయొక్క సాయుజ్యమును, సమానలోకత్వమును పొందుచున్నాడు. (ఇది ఉక్థోపాసన.)

మం. శ్లో॥ యజుః ప్రాణో వై యజుః ప్రాణే హీమాని సర్వాణి భూతాని యుజ్యన్తే
యుజ్యన్తేహాస్మై సర్వాణి భూతాని శ్రైష్ఠ్యాయ యజుష స్సాయుజ్యగ్ం
సలోకతాం జయతి య ఏవం వేద [2]

తా:- ప్రాణమును హవిస్సు నొసంగు యజుర్వేదముగా ధ్యానము చేయవలయును. ఏలననగా, ప్రాణమే యజుస్సుగా నున్నది. అందువలననే ప్రాణమునందే ఈ సమస్త భూతములు కూర్చబడియున్నవి. కావున ప్రాణమునే యజుస్సుగా దెలిసికొనినవానికి సమస్త భూతములు ప్రత్యక్షమునందు శ్రేష్ఠత్వమును కూర్చుచున్నవి. ఇట్టి యుపాసకుడు పరోక్షములో ప్రాణముయొక్క ఐక్యమును, సమానలోకతను అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ సామ ప్రాణో వై సామ ప్రాణే హీమాని సర్వాణి భూతాని సమ్యఞ్చి
సమ్యఞ్చి హాస్మై సర్వాణి భూతాని శ్రైష్ఠ్యాయ కల్పన్తే సామ్న
స్సాయుజ్యగ్ం సలోకతాం జయతి య ఏవం వేద [3]

తా:- ప్రాణమును సామవేదముగా, ఉపాసన చేయవలయును. ప్రాణమే, సామవేదము. ప్రాణమునందే ఈ సమస్త భూతములు నివసించుచున్నవి. ఎవడు ఈ ప్రకారము, తెలిసికొనుచున్నాడో, వానియొక్క శ్రేష్ఠతకొఱకు సమస్త భూతములు ప్రత్యక్షమునందు సమర్థములగుచున్నవి. ఈ యుపాసకుడు అపరోక్షమునందు ప్రాణముయొక్క ఐక్యమును సమానలోకత్వమును అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ క్షత్రం ప్రాణో వై క్షత్రం ప్రాణో హి వై క్షత్రం త్రాయతే హైనం ప్రాణః క్షణితోః
ప్రక్షత్రమత్ర మాప్నోతి క్షత్రస్య సాయుజ్యగ్ం సలోకతాం జయతి య ఏవం వేద[4]

తా:- ప్రాణమును హింసనుండి కాపాడునట్టి క్షత్రస్వరూపముగా ఉపాసించవలయును. ఏలననగా ప్రాణమే ఈ దేహమును హింసనుండి రక్షించుచున్నది. అందుచేత ప్రాణము క్షత్ర స్వరూపమైయున్నది. ఇట్లు తెలిసికొని యుపాసించువాడు ఎవనిచేతను రక్షింపబడని సర్వమును, హింసవలన రక్షించునట్టి ప్రాణమును పొందుచున్నాడు. పరోక్షమందు ప్రాణముయొక్క ఐక్యమును సమానలోకతను అనుభవించుచున్నాడు.

సప్తమాధ్యాయః—చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ భూమిరన్తరిక్షం ద్యౌరిత్యష్టావక్షరాణ్యష్టాక్షరగ్ం హ వా ఏకం గాయత్ర్యై పదమేతదు హైవాస్యా ఏతత్స యావ దేషు త్రిషు లోకేషు తావద్ధ జయతి యోఽస్యా ఏత దేవం పదం వేద [1]

తా:- భూమియును, ఆకాశమును, స్వర్గలోకమును, ఈ ఎనిమిది అక్షరములు. (భూమిః అను పదమునందలి భూ అను అక్షరము మొదలు చివరి ద్యౌః అను పదమునందలి దకార యకారముల రెండితోకూడ ఎనిమిది అక్షరములు). గాయత్రియొక్క, ఎనిమిది అక్షరములు గల ఒక్కటే పదము. ఈ త్రిలోకస్వరూపమే, ఈ గాయత్రియొక్క ఈ ఎనిమిది అక్షరములు గల పదము. ఈ ప్రకారము ఎవడు ఈ గాయత్రియొక్క ఈ పాదమును తెలిసికొనుచున్నాడో వాడు ఈ మూడు లోకములయందును సర్వమును జయించుచున్నాడు. (గాయత్రి ఛందస్సులో ప్రతిపాదమునకు 8 అక్షరములుండును. అట్టి పాదములు 3 ఉండును.)

మం. శ్లో॥ ఋచో యజూగ్ంషి సామానీత్యష్టావక్షరాణ్యష్టాక్షరగ్ం హ వా ఏకం గాయత్ర్యై పదమేతదు హైవాస్యా ఏతత్స యావతీయం త్రయీ విద్యా తావద్ధ జయతి యోఽస్యా ఏత దేవం పదం వేద [2]

తా:- ఋగ్యజుస్సామరూపమైన వేదత్రయముయొక్క నామాక్షరములు ఎనిమిది గాయత్రియొక్క ఎనిమిది అక్షరములుగల రెండవ పాదము. ఈ గాయత్రియొక్క రెండవపాదము, ఋగ్యజుస్సామరూపమైన త్రయీవిద్యగా గ్రహించి యుపాసించెడివాడు ఋగ్యజుస్సామములను, వేదత్రయ ఫలములను అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ ప్రాణోఽపానో వ్యాన ఇత్యష్టావక్షరాణ్యష్టాక్షరగ్ం హ వా ఏకం గాయత్ర్యై పదమేతదు హైవాస్యా ఏతత్స యావదిదం ప్రాణి తావద్ధ జయతి యోఽస్యా ఏత దేవం పదం వేదాథాస్యా ఏతదేవ తురీయం దర్శతం పదం పరోరజా య ఏష తపతి యద్వై చతుర్థం తత్తురీయం దర్శతం పదమితి దదృశ ఇవ హ్యేష పరోరజా ఇతి సర్వము హ్యేవైష రజ ఉపర్యుపరి తపత్యేవగ్ం హైవ శ్రియా యశసా తపతి యోఽస్యా ఏత దేవం పదం వేద [3]

తా:- ప్రాణమును, అపానమును, వ్యానమును; ఈ ప్రాణాపాన వ్యానములను మూడుపదములయందలి వర్ణములు (వ్యానశబ్దమునందు వి, అ, న, యని మూడువర్ణములుగా తెలిసికొనవలయును.) ఎనిమిది అక్షరములుగల గాయత్రియొక్క అష్టాక్షర పాదము (మూడవపాదము), ఈ ప్రాణత్రయమే గాయత్రియొక్క మూడవపాదము. ఎవడు, ఈ ప్రకారము, ఈగాయత్రియొక్క ఈ మూడవపాదమును తెలిసికొనుచున్నాడో, వాడు ఈ ప్రాణిసమూహము నంతయును జయించుచున్నాడు. ఆ పిమ్మట ఈ ప్రత్యక్షమగు సూర్యమండలము పరోరజ యనునట్టి పదము. ప్రకాశించు చున్న ఇదియే ఈ గాయత్రియొక్క తురీయమనునట్టి దర్శితపాదము. (ఇక్కడ పరోరజా, తురీయం, దర్శితపదం అను ఈమూటికిని శ్రుతియే స్వయముగా అర్థమును చెప్పుచున్నది). నాలుగవదియే తురీయమనునది. దర్శితంపదం అనునది కనబడుచున్న ఈ మండలాంతర్గత పురుషుడు. పరోరజా యనునదిగూడ ఈ మండలాంతర్గతపురుషుడే. సమస్తమైన రజస్సును (సమస్తలోకమును), మీదుమీదుగా ప్రకాశించుచున్నాడు. ఎవడు ఈ ప్రకారము ఈ గాయత్రియొక్క ఈ నాలుగవపాదమును తెలిసికొనుచున్నాడో, వాడు ఈ పూర్వోక్తమైన సూర్యుడువలెనే, సర్వాధిపత్య లక్షణమైన సంపదతోను, ఖ్యాతితోను ప్రకాశించుచున్నాడు.

మం. శ్లో॥ సైషా గాయత్ర్యే తస్మిగ్‌ం స్తురీయే దర్శతే పదే పరోరజసి ప్రతిష్ఠితా తద్వైతత్సత్యే
ప్రతిష్ఠితం చక్షుర్వై సత్యం చక్షుర్హివై సత్యం తస్మాద్యదిదానీం ద్వౌ వివదమానా
వేయాతా మహమదర్శ మహమశ్రౌషమితి య ఏవ బ్రూయాదహ మదర్శమితి
తస్మా ఏవ శ్రద్ధధ్యామ తద్వై తత్సత్యం బలే ప్రతిష్ఠితం ప్రాణోవై బలం తత్ప్రాణే
ప్రతిష్ఠితం తస్మాదాహుర్బలగ్‌ం స త్యా దోగీయ ఇత్యేవమేషా గాయత్ర్యధ్యాత్మం
ప్రాణే ప్రతిష్ఠితా సా హైషాగయాగ్‌ం స్తత్రే ప్రాణా వై గయా స్తత్ప్రాణాగ్‌ం
స్తత్రేతద్యద్గయాగ్‌ం స్తత్రే తస్మాద్గాయత్రీ నామ స యా మేవా మూగ్‌ం సావిత్రీ
మన్వాహై షైవ స యస్మా అన్వాహ తస్య ప్రాణాగ్‌ం స్త్రాయతే [4]

తా:- ఇంతకు ముందు చెప్పిన ఈ మూడు పాదములుగల గాయత్రి పరోరజసియను దర్శితపదములో సూర్యమండలాంతర్గత పురుషుడే స్థానముగాగల తురీయమునందు ప్రతిష్ఠితమై యున్నది. ఆ ప్రసిద్ధమగు నాలుగవ పాదము సత్యమునందు ప్రతిష్ఠితమై యున్నది. (ఆ సత్యమేదియనగా) నేత్రమే సత్యమైనది. నేత్రము ప్రసిద్ధముగా సత్యమైయున్నది. (ప్రసిద్ధమెట్లనగా)ఇప్పుడు నేను చూచితిని, నేను వింటిని, అని, కలహించుచు ఇద్దరు మనుష్యులువచ్చి నప్పుడు ఎవడైతే నేను చూచితినని పలుకునో, వానినే మనము విశ్వసించెదము. ఆ ఈ ప్రసిద్ధమైన సత్యము (తురీయ పదమగు సూర్యున కాశ్రయమైన నేత్రము) బలమునందు ప్రతిష్ఠితమైయున్నది. ప్రాణమే ఆ బలము. ఆ సత్యాత్మక మగు నేత్రము బలరూపమగు ప్రాణమునందుంచబడియున్నది. ప్రాణము నేత్రేంద్రియముకంటె బలిష్ఠమైనది. ఈ ప్రకారముగానే మూడు పాదములుగల ఈ గాయత్రి, పరమాత్మస్వరూపమైన ఈ ప్రాణమునందు ప్రతిష్ఠితమైయున్నది. ఈ రీతిగా ప్రాణరూపమైన గాయత్రి వాగాదింద్రియములను కాపాడుచున్నది. ఈ ప్రకారము వాగాదింద్రియములను

కాపాడుటవల్లనే గాయత్రియను పేరుగలిగెను. లోకములో ఆచార్యుడు ఎనిమిది సంవత్సరముల వయస్సుగల బాలునికి ఉపనయన సంస్కారములను జేసి సవితృ దేవతాత్మకమైన గాయత్రిని ఉపదేశించుచున్నాడు. ఆసావిత్రిని ఉపదేశమును పొందిన బాలునియొక్క ప్రాణములను రక్షించుటవలన, గాయత్రియని ప్రసిద్ధమైనది.

మం. శ్లో॥ తాగ్ం హైతా మేకే సావిత్రీ మనుష్టుభమన్వాహుర్వాగనుష్టుబేతద్వాచమనుబ్రూమ ఇతి న తథా కుర్యాద్గాయత్రీ మేవ సావిత్రీ మనుబ్రూయాద్యదిహ వా అప్యేవం విద్బహ్వివ ప్రతిగృహ్ణాతి న హైవ తద్గాయత్ర్యా ఏకఞ్చ న పదమ్ప్రతి [5]

తా:- కొందఱు ఆ ప్రసిద్ధమైన సావిత్రిని అనుష్టుప్ఛందస్సులతో అనుసరించి చెప్పిరి. (ఏలననగా). అనుష్టుప్ఛన్దస్సును ఈ వాక్కును అనుసరించి చెప్పుచున్నాము, అని పలికిరి. ఆ ప్రకారము చేయగూడదు, అట్లుతెలిసి కొనినయెడల, గాయత్రినే సావిత్రి మంత్రముగా అనుసరించి చెప్పదగినదగును. పూర్వోక్త ప్రకారము గాయత్రిని తెలిసికొనినవాడు, అనేకమైన వానినిపలెనే ప్రతిగ్రహించుచున్నాడు. అప్రతిగ్రహసమూహముచే ఒక్కడియగు గాయత్రి పాదము విజ్ఞానఫలమును అపహరించదు, ప్రతి గ్రహీతకు పాపమురాదు.

మం. శ్లో॥ స య ఇమాగ్ం స్త్రీన్లోకాన్పూర్ణాన్ప్రతిగృహ్ణీయాత్సోఽస్యా ఏతత్ప్రథమం పద మాప్నుయాదథ యావతీయం త్రయీ విద్యా యస్తావత్ప్రతిగృహ్ణీయాత్సోఽస్యా ఏతద్ద్వితీయం పదమాప్నుయాదథ యావదిదం ప్రాణి యస్తావత్ప్రతిగృహ్ణీయాత్సోఽస్యా ఏతత్తృతీయం పదమాప్నుయా దథాఽస్యా ఏత దేవ తురీయం దర్శతం పదం పరోరజా య ఏష తపతి నైవ కేన చనాప్యం కుత ఉ ఏతావత్ప్రతి గృహ్ణీయాత్ [6]

తా:- ఈ మూడులోకములను దానముగా పొందువానిచే, గాయత్రియొక్క ప్రథమపద విజ్ఞానఫలము సరిపోవుచున్నది. ఋగ్యజుస్సామ వేదములను తెలిసికొనువానికి కలుగు ఫలము, గాయత్రి ద్వితీయ పాద విజ్ఞాన ఫలముతో సరిపోవుచున్నది. ఈ సమస్త ప్రాణిజాతమును పొందువానిచేత గాయత్రి తృతీయపాద విజ్ఞానఫలముపొందింప బడినదగుచున్నది. ఇట్లు గాయత్రియొక్క మూడు పాదములయొక్కయు విజ్ఞానఫలమును పొందిన పిమ్మట ఈ ప్రకాశించునట్టి సూర్యమండలాంతర్గత పురుష స్వరూపమగు గాయత్రియొక్క పరోరజసియను తురీయపాదము ఎవనిచేతను పొందుటకు శక్యమైనదికాదు. ఈ రీతిగా కల్పించి చెప్పుటయేగాక యథార్థముగా ఈ త్రిలోకాదులకు సమానముగా నుండెడి గాయత్రిఫలమును పొందుటకు ఎవని చేతను పొంద శక్యమైనదికాదు. ఇట్లు తెలిసికొని గాయత్రిని ఉపాసించు వాడు సమస్త దోషములను దూరముగా పోగొట్టుకొనుచున్నాడు.

మం. శ్లో॥ తస్యా ఉపస్థానం గాయత్ర్యస్యేకపదీ ద్విపదీ త్రిపదీ చతుష్పద్యపదసి నహి పద్యసే నమస్తే తురీయాయ దర్శతాయ పదాయ పరోరజసేఽసావదో మా ప్రాపదితి యం

ద్విష్యా దసావస్మై కామో మా సమర్ధీతి వా న హైవాస్మై స కామ ఋధ్యతే యస్మా ఏవ ముపతిష్ఠతేఽహ మదః ప్రాపమితి వా [7]

తా:- ఆ గాయత్రియొక్క నమస్కారమంత్రము చెప్పబడుచున్నది. ఓ గాయత్రీ ! నీవు త్రిలోకాత్మకమైన ఒక పాదము కలదానవును, త్రయీవిద్యాస్వరూపముతో రెండవపాదముగల దానవును, ప్రాణవాదిరూపమగు మూడవపాదము గలదానవును అగుచున్నావు. మరియు నాలుగవపాదముగలదానవుగూడ అగుచున్నావు. నిరుపాధికముగాగూడ అగుచున్నావు. నీవెవ్వరికి తెలియబడదములేదు. తురీయమగు పరోరజయను దర్శితపాదముగల నీ కొఱకు నమస్కారము. నీయొక్క పదప్రాప్తికి విఘ్నము చేయునట్టి శత్రువు, విఘ్నములను పొందునుగాక ! గాయత్రీ స్వరూపమును తెలిసిన జ్ఞాని స్వయముగా నెవనిని ద్వేషించునో, అట్టి శత్రువునకు ఇష్టసంపద కలుగకపోవుగాక, యని గాయత్రిని గూర్చి ఈ రీతిగా అభిచారక ప్రార్థనను చేసినచో, ఆ శత్రువునకు ఇష్టప్రాప్తి కలుగదు. నేను ఇష్టమగు శ్రీయస్సును పొందుదునుగాక ! యని గాయత్రినిగూర్చి అభ్యుదయిక ప్రార్థనను చేయుచూ అతడు ఇష్టఫలసిద్ధిననుభవించుచున్నాడు.

మం. శ్లో॥ ఏతద్ధ వై తజ్జనకో వైదేహో బుడిల మాశ్వతరాశ్వి మువాచ యన్ను హో యద్గాయత్రీవిద బ్రూథా అథ కథగ్ం హస్తీభూతో వహసీతి ముఖగ్ం హ్య స్యాస్సమ్రాణ్ణ విదాఞ్చకారేతి హోవాచ తస్యా అగ్ని రేవ ముఖం యదిహ వా అపి బహ్వివాగ్నా వభ్యాద ధతి సర్వమేవ తత్సన్దహ్యత్యేవగ్ం హైవైవం విద్యద్యపిబహ్వివ పాపం కురుతే సర్వమేవ తత్సంప్సాయ శుద్ధః పూతోఽజరోఽమృతస్సమ్భవతి [8]

తా:- విదేహ ప్రభువైన జనకమహారాజు అశ్వతరుని కుమారుదగు బుడిలుదను మునినిగూర్చి, ఓ బుడిలుడా! నీవు గాయత్రిని తెలిసికొంటినని పలికితివే, అట్లు తెలిసికొంటివేని హస్తములు కలవాడవై యెటుల ప్రతిగ్రహ దోషమును సహించుచున్నావని ప్రశ్నించెను. ఇట్లడుగగా, బుడిలుడనుముని ఓ జనకా ! నేను ఈ గాయత్రియొక్క ముఖమును తెలిసికొనలేదు. అందువల్లనే ఈ పాపమును సహించుచున్నానని చెప్పెను. అందువలన అగ్నియందు ఒనులు అనేకమైన కట్టెలు మండించుచుండగా, పచ్చికట్టెలనుగూడ ఆ అగ్ని దహించుచున్నది. ఆ అగ్నియే ముఖముగా గలిగిన గాయత్రిని తెలిసికొనినవాడు తాను చేయునట్టి ప్రతిగ్రహరూపమైన సర్వపాపమును దహింపజేసి, గాయత్రి స్వరూపుడై పరిశుద్ధుడును పవిత్రుడును జరామరణములు లేనివాడును అగుచున్నాడు. అమృతపదవిని పొందుచున్నాడు.

సప్తమాధ్యాయః — పఞ్చదశం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం। తత్త్వం పూషన్నపావృణు సత్య ధర్మాయ దృష్టయే పూషన్నేకర్షేయమ సూర్య ప్రాజాపత్య వ్యూహరశ్మీన్। సమూహ తేజోయత్తే రూపం కల్యాణతమం తత్తే పశ్యామి। యోఽసావసౌ పురుషః సోఽహ

మస్మి । వాయురనిలమమృతమథేదం భస్మాన్తగ్ం శరీరం । ఓం క్రతోస్మర కృతగ్ం స్మర క్రతో స్మర కృతగ్ం స్మర । అగ్నే నయ సుపథా రాయే అస్మాన్విశ్వానిదేవవయునాని విద్వాన్ । యుయోధ్యస్మజ్జుహురాణమేనో భూయిష్ఠాం తే నమ ఉక్తింవిధేమ [1]

తా:- సూర్యదేవా ! నీ తేజోమండలములో హిరణ్మయ పాత్రముచేత, సత్యమను పేరుగల (బ్రహ్మము యొక్క) నీ ముఖము కప్పబడినది. ఓ సూర్యదేవా! నీవు సత్యధర్మములుగల నా కొఱకు ఆ పాత్రమును (ఆ సత్యమను బ్రహ్మమునకు మఱుగైన తేజోరూప పాత్రమును) తీసివేయుము. జగత్పోషకుడును, ఏక ఋషియైనవాడును, సమస్త జగత్తును నియమించువాడును, జగత్తుయొక్క ప్రాణములను ప్రేరేపణ చేయువాడును, హిరణ్యగర్భ పుత్రుడవునగు ఓ సూర్యదేవా ! నీవు కిరణములను తేజస్సును ఉపసంహరించుమా! నీయొక్క కల్యాణతమమగు స్వరూపమును చూచుచున్నాను. ఈ పురుషుడు (భూః భువః సువః అను వ్యాహృతి రూపమైన ఈ పురుషుడు)ను నేనును అమృతస్వరూపము గలవారలము. నాశరీర పాతానంతరము శరీరమందుండెడి ప్రాణవాయువు బాహ్యవాయువులో లీనమగును. అనంతరము ఈ దేహముభస్మమై భూమినిపొందునుగాక! ఓఅగ్ని దేవా!నాచేతజేయబడు పుణ్యమునుతలంచి మమ్మును శుభమైన ఉత్తరాయణ మార్గముద్వారా కర్మఫల ప్రాప్తికొఱకు తీసికొనిపొమ్ము ! స్వయం ప్రకాశుడవగు ఓ స్వామీ! నీవు ప్రాణులయొక్క అన్ని ప్రజ్ఞలను తెలిసినవాడవు. కనుక కుటిలమైన పాపమును మానుండి పోగొట్టుము. నీ కొఱకు మిక్కిలి అధికముగా నమస్కార వాక్కులతో ప్రార్థించుచున్నాము.

అష్టమాధ్యాయః — ప్రథమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓం యో హవై జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ వేద జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ స్వానాం భవతి ప్రాణో వై జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ స్వానాం భవ త్యపి చ యేషాం బుభూషతి య ఏవం వేద [1]

తా:- ఎవడు ప్రాణముయొక్క జ్యేష్ఠత్వమును, శ్రేష్ఠత్వమును తెలిసికొనుచున్నాడో, వాడు జ్ఞాతులలో జ్యేష్ఠుడును, శ్రేష్ఠుడును అగుచున్నాడు. ప్రాణమే సమస్త ఇంద్రియములలో జ్యేష్ఠమైనదియును, శ్రేష్ఠమైనదియును అయియున్నది. ఎవడు ఈ ప్రకారము తెలిసికొనుచున్నాడో జ్ఞాతులలో జ్యేష్ఠుడును, శ్రేష్ఠుడును అగుచున్నాడు. మరియును, ఎవరు జ్యేష్ఠత్వ శ్రేష్ఠత్వములను తనలోనగుటకు కోరుచున్నాడో, వాడు జ్యేష్ఠుడును శ్రేష్ఠుడును అగుచున్నాడు.

మం. శ్లో॥ యో హ వై వసిష్ఠాం వేద వసిష్ఠస్స్వానాం భవతి వాగ్వై వసిష్ఠా వసిష్ఠస్స్వానాం భవత్యపి చ యేషాం బుభూషతి య ఏవం వేద [2]

తా:- వసిష్ఠతను తెలిసికొని యుపాసించువాడు జ్ఞాతులందరిలో వసిష్ఠ ఋషివలెనే, గొప్ప ప్రవక్తయగుచున్నాడు. వాగింద్రియమే వాచాలకమైనది గనుక అట్టి వాగింద్రియము వసిష్ఠరూపముగా తెలిసికొని యుపాసించువాడు జ్ఞాతులలోను, ఇంకను తాను కోరెడి అందరిలోను నిర్భయముగా మాట్లాడునట్టి ప్రవక్తయగుచున్నాడు.

మం. శ్లో॥ యో హ వై ప్రతిష్ఠాం వేద ప్రతితిష్ఠతి సమే ప్రతితిష్ఠతి దుర్గే
చక్షుర్వై ప్రతిష్ఠా చక్షుషా హి సమే చ దుర్గే చ ప్రతితిష్ఠతి
ప్రతితిష్ఠతి సమే ప్రతితిష్ఠతి దుర్గే య ఏవం వేద [3]

తా:- ఎవడు ప్రతిష్ఠను గుర్తించి తెలిసికొనుచున్నాడో, వాడు సమదేశమునందు, ప్రతిష్ఠను పొందుచున్నాడు. దుర్భిక్షకాలమునందుగూడ ప్రతిష్ఠతో ఉంటున్నాడు. నేత్రమే ప్రతిష్ఠగలది. నేత్రముచేతనే సమదేశ సమకాలములయందును, విషమదేశ దుర్భిక్ష కాలములయందును, ప్రతిష్ఠ గలిగియుంటున్నాడు. ఎవడు, ఈ ప్రకారము (సమస్తమునకు నేత్రమే స్థితియైనదని) తెలిసికొనుచున్నాడో, అతడు సమ దేశమునందు, సమకాలమునందు ప్రతిష్ఠతో ఉంటున్నాడు.

మం. శ్లో॥ యో హ వై సంపదం వేద సగ్ం హాస్మై పద్యతే యం కామం కామయతే
శ్రోత్రం వై సంపత్ శ్రోత్రే హీమే సర్వే వేదా అభిసంపన్నాః సగ్ం హాస్మై పద్యతే
యం కామం కామయతే య ఏవం వేద [4]

తా:- శ్రోత్రేంద్రియము వలననే ఈ సమస్త వేదములు సమృద్ధములగుచున్నవి. గనుక శ్రోత్రేంద్రియమే సంపద్గుణయుక్తమని తెలిసికొని యుపాసించువాడు తాను వాంఛించిన ఫలములను పొంది అనుభవించుచున్నాడు.

మం. శ్లో॥ యో హ వా ఆయతనం వేదాయతనగ్ం స్వానాం భవత్యాయతనం జనానాం మనో
వా ఆయతనమాయతనగ్ం స్వానాం భవత్యాయతనం జనానాం య ఏవం వేద [5]

తా:- ఆశ్రయమును (ఆయతనమును) తెలిసియున్నవాడు స్వజనులకు తాను ఆశ్రయమగుచున్నాడు. ఇంద్రియములకును విషయములకును అన్నిటికిని మనస్సే ఆశ్రయమైనది, యని తెలిసికొని సర్వాశ్రయమగు మన ఉపాసన చేయువాడు జ్ఞాతులకును ఇతరులకును ఆశ్రయమగుచున్నాడు.

మం. శ్లో॥ యో హ వై ప్రజాపతిం వేద ప్రజాయతే హ ప్రజయా పశుభీరేతో వై ప్రజాపతిః
ప్రజాయతే హ ప్రజయా పశుభిర్య ఏవం వేద [6]

తా:- ఉపస్థేంద్రియమే సృష్టికర్తయగు బ్రహ్మ. ఈ విధమును దెలిసికొనువాడు సంతానముతోను, పశు ధనములతోను, భాగ్యవంతుడగుచున్నాడు.

మం. శ్లో॥ తే హేమే ప్రాణా అహగ్ం శ్రేయసే వివదమానా బ్రహ్మ జగ్ము
స్తద్ధోచుః కో నో వసిష్ఠ ఇతి తగ్ం హోవాచ యస్మిన్ వ ఉత్క్రాం
న్త ఇదగ్ం శరీరం పాపీయో మన్యతే స వో వసిష్ఠ ఇతి [7]

తా:- ఆ ప్రసిద్ధములగు వాగాదీంద్రియములు, నేను గొప్ప, నేను గొప్ప (శ్రేయముగల దానవగు చున్నా నని) అని కలహించినవై ప్రజాపతివద్దకు పోయినవి. ఆ ప్రజాపతిని అడిగినవి. మాలోపల వసిష్ఠుడు (నివసించు వాడును, నివసింపజేయువాడును) ఎవడు? అని. ఆ ప్రజాపతి, మీలోపల ఎవడు లేచిపోవుచుండగా ఈ శరీరము మిక్కిలి పాపమైన దానినిగా, లోకము తలంచుచున్నదో, అది మీలోపల వసిష్ఠు అని(నివసించునది, నివసింప జేయునది)చెప్పెను.

మం శ్లో॥ వాగ్ఘోచ్చక్రామ సా సంవత్సరం ప్రోష్యాఽగత్యోవాచ కథ మశకత మదృతే జీవితు మితి తే హోచుర్యథా కలా అవదన్తో వాచా ప్రాణన్తః ప్రాణేన పశ్యన్తశ్చక్షుషా శృణ్వన్త శ్శ్రోత్రేణ విద్వాగ్ంసో మనసా ప్రజాయమానా రేతసైవ మజీవిష్మేతి ప్రవివేశ హ వాక్ [8]

తా:- ముందుగా వాక్కు ఈ దేహమునుండి ఉత్క్రమించినది. ఒక సంవత్సరము జరిగిన పిమ్మట తిరిగి మళ్ళీ వచ్చి యీ రీతిగా చెప్పినది - "నేను లేనప్పుడుగూడ మీరు ఏ రీతిగా జీవించి యుండగలిగినారు?" - అప్పుడు మిగతా యింద్రియములు ఈ రీతిగా పలికినవి. - లోకములో మూగలు వాక్కుతో పలుకనివారై ప్రాణముచేత ప్రాణ వ్యాపారము చేయుచు, నేత్రముతో చూచుచు, చెవితో వినుచు, మనస్సుతో కార్యాకార్యములను తెలిసికొనుచు, రేతస్సు చేత సంతానమును కనుచు, ఏరీతిగానున్నారో, ఆ ప్రకారము మేము జీవించుచున్నాము. ఇట్లు వాగింద్రియేతరములైన చక్షురాదీంద్రియములచే పలుకబడిన వాక్కు మరల దేహములో ప్రవేశించెను.

మం. శ్లో॥ చక్షుర్హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్య గత్య వాచ కథ మశకత మదృతే జీవితు మితి తే హోచుర్యథా అన్ధా అపశ్యన్తశ్చక్షుషా ప్రాణన్తః ప్రాణేన వదన్తో వాచా శృణ్వన్త శ్శ్రోత్రేణ విద్వాగ్ంసో మనసా ప్రజాయమానా రేత సైవమజీవిష్మేతి ప్రవివేశ హ చక్షుః [9]

తా:- ఆ పిమ్మట చక్షురింద్రియము దేహమును విడిచిపోయి ఒక సంవత్సరము వేరొక దేశమునందుండి తిరిగి వచ్చి యీ రీతిగా చెప్పినది. "ఓ వాగాదీంద్రియములారా! మీరు నేను లేకుండ నెట్లు జీవించుటకు సమర్థులైతిరి?" తక్కిన ఇంద్రియములన్నియు, "ఓ నేత్రేంద్రియమా! లోకమునందు అంధులు నేత్రముతో చూడనివారైనను ప్రాణముతో ప్రాణవ్యాపారమును జేయుచు, వాక్కుతో పలుకుచు, చెవితో వినుచు, మనసుతో కార్యాకార్యములను తెలిసి కొనుచు, రేతస్సుతో సంతానమును కనుచు, నెట్లు జీవించియుండిరో, ఆ ప్రకారమే మేముగూడ జీవించియుంటిమి." అని పలికెను. ఇట్లు వాగాదీంద్రియములు తెలుపగా నేత్రము. తాను శరీరమందుండి తక్కిన వానిని నిలుపుటకు శక్తిగల దానను కాదు గనుక నాకు వసిష్ఠత్వము లేదని తెలిసికొని, తిరిగి ఆ శరీరములో ప్రవేశించెను.

మం. శ్లో॥ శ్రోత్రగ్ం హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్యాగత్యోవాచ కథమశకత మదృతే జీవితు మితి తేహోచుర్య థా బధిరా అశృణ్వన్త శ్శ్రోత్రేణ ప్రాణన్తః ప్రాణేన వదన్తో

వాచా పశ్యన్తశ్చక్షుషా విద్వాగ్ంసో మనసా ప్రజాయమానా రేతసైవమజీవిష్మేతి ప్రవివేశ హ శ్రోత్రం [10]

తా:- శ్రోత్రము ఉత్క్రమణము చేసినది. ఒక సంవత్సరము ప్రవాసములోనుండి తిరిగి వచ్చి ఈ రీతిగా తక్కిన ఇంద్రియములను గూర్చి చెప్పినది. "ఓ వాగాదీంద్రియములారా! నేను లేకుండ జీవించుటకు మీరు ఎట్లు సమర్థులైతిరి?" ఆ వాగాదీంద్రియములు ఇట్లు పలికినవి. "ఓ శ్రోత్రేంద్రియమా! చెవిటివారు చెవితో వినని వారై, ప్రాణముతో ప్రాణవ్యాపారము చేయువారై, వాక్కుతో పలుకుచున్నవారై, నేత్రముతో చూచుచున్నవారై, మనస్సుతో మంచి చెడులను తెలిసికొనినవారై రేతస్సుతో సంతానమును కనుచున్నవారై ఏ ప్రకారము జీవించుచున్నారో, ఆ ప్రకారముగానే మేము జీవించుచున్నాము." అప్పుడు శ్రోత్రేంద్రియము తిరిగి శరీరమును ప్రవేశించెను.

మం. శ్లో॥ మనో హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్యాగత్యోవాచ కథ మశకత మదృతే జీవితుమితి తే హోచుర్యథా ముగ్ధా అవిద్వాగ్ంసో మనసా ప్రాణన్తః ప్రాణేన వదన్తో వాచా పశ్యన్తశ్చక్షుషా శృణ్వన్తః శ్రోత్రేణ ప్రజాయమానా రేతసైవమజీవిష్మేతి ప్రవివేశ హ మనః [11]

తా:- ఆ పిమ్మట అంతరింద్రియమైన మనస్సు శరీరమును విడిచిపోయి ఒక సంవత్సరము ప్రవాసములో నుండి తిరిగివచ్చి యిట్లు పలికెను.-"ఓ వాగాదీంద్రియములారా! మీరు నేను లేకుండా జీవించుటకు ఎట్లు సమర్థులైతిరి?" ఆ యింద్రియములు, ఓ మనసా! మూఢులు మనస్సుతో కార్యాకార్యములను తెలిసికొనలేనివారైనను ప్రాణముతో ప్రాణ వ్యాపారమును చేయుచున్నవారై, వాక్కుతో పలుకుచున్నవారై, నేత్రముతో చూచుచున్నవారై, రేతస్సుతో సంతానమును కనుచున్నవారై జీవించియున్నట్లు మేముగూడ జీవించియుంటిమి" అని చెప్పగా, మనస్సు తాను శరీరమునందుండి తక్కినవాటిని నిలుపుటకు శక్తికలదికాదని తెలిసికొని తిరిగి ఆ దేహమునందే ప్రవేశించెను.

మం. శ్లో॥ రేతో హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్యాగత్యోఽవాచ కథ మశకత మదృతే జీవితుమితి తే హోచుర్యథా క్లీబా అప్రజాయమానా రేతసో ప్రాణన్తః ప్రాణేన వదన్తో వాచా పశ్యన్తశ్చక్షుషా శృణ్వన్తశ్శ్రోత్రేణ విద్వాంగ్సో మనసైవ మ జీవిష్మేతి ప్రవివేశ హ రేతః [12]

తా: ఆ పిమ్మట రేతస్సు శరీరమునుండి లేచిపోయినది. ఒక సంవత్సరము ప్రవాసములో నుండి తిరిగి వచ్చి, మిగతా ఇంద్రియాలను ఈ విధంగా ప్రశ్నించినది-"నేను లేకుండా మీరందరూ ఎట్లా ఉండగలిగారు?" అని. అప్పుడు మిగతా ఇంద్రియములు ఇట్లు చెప్పినవి - "నపుంసకుడు జననేంద్రియముతో సంతానాన్ని పొందటానికి అసమర్థుడైనా, ప్రాణముతో ప్రాణక్రియ ఆచరిస్తూ, నోటితో మాట్లాడుచూ, కండ్లతో చూచుచూ, చెవులతో వింటూ, మనస్సుతో ఆలోచిస్తూ ఉన్నట్లే మేమూ బ్రతికాము." ఇది విని రేతస్సు తనకు వసిష్ఠత్వము లేకపోవుటను గుర్తించి, మళ్ళీ శరీరములో ప్రవేశించినది.

మం. శ్లో॥ అథ హ ప్రాణ ఉత్క్రమిష్యన్యథా మహాసుహయః సైన్ధవః పడ్వీశశంకూన్సంబృహే దేవగ్ం హైవేమాన్త్సాణా స్సంబబర్హా తే హోచుర్మా భగవ ఉత్క్రమీర్న వై శక్ష్యామస్త్వదృతే జీవితు మితి తస్యో మే బలిం కురుతేతి తథేతి [13]

తా:- ఆ పిమ్మట ముఖ్యప్రాణము లేచిపోవుటకు సిద్ధమాయెను. అప్పుడు శుభలక్షణము గల సింధుదేశాశ్వము కట్టుకొయ్యలను పెకలించుకొన్న రీతిగా, ఈ వాగాదీంద్రియములు, ఆయా స్థానములనుండి భ్రిష్టములయ్యెను. ఆ వాగాదీంద్రియములు ఇట్లు పలికినవి. ఓ ముఖ్యప్రాణమా! నీవు లేచిపోకుము. నీవు లేకుండా మేను జీవించుటకు సమర్థులముకాము. అప్పుడు ముఖ్యప్రాణము ఆ ఇంద్రియములనుగూర్చి, ఓ ఇంద్రియములారా! మీరు నాకు పూజను చేయుచుండవలెను, అని చెప్పెను. అనంతరము ఆ వాగాదీంద్రియములు అంగీకరించి ప్రతిజ్ఞను చేసినవి.

మం. శ్లో॥ సా హ వాగువాచ యద్వా అహం వసిష్ఠాస్మి త్వం తద్వసిష్ఠోఽసీతి యద్వా అహం ప్రతిష్ఠాస్మి త్వం తత్ప్రతిష్ఠోఽసీతి చక్షుర్య ద్వా అహగ్ం సమ్పదస్మిత్వం తత్సమ్పద సీతి శ్రోత్రం యద్వా అహమాయతనమస్మి త్వం తదాయతనమసీతి మనో యద్వా అహం ప్రజాతి రస్మి త్వం తత్ప్రజాతి రసీతి రేతస్తస్యో మే కిమన్నం కిం మే వాస ఇతి యదిదం కించాశ్వభ్య ఆక్రిమిభ్య ఆకీట పతఙ్గేభ్యస్తత్తేఽన్న మాపో వాస ఇతి న హ వా అస్యానన్నం జగ్ధం భవతి నా నన్నం ప్రతిగృహీతం య ఏవమే తదన స్యాన్నం వేద తద్విద్వాగ్ంసః శ్రోత్రియా అశిష్యన్త ఆచామన్త్య శిత్వా చా చామ న్త్యేత మేవ తదనమనగ్నం కుర్వన్తో మన్యన్తే [14]

తా:- ఈ రీతిగా వాగాదీంద్రియము లన్నియు ముఖ్యప్రాణమును గురించి తమయందేటి వసిష్ఠత్వాది గుణములన్నియు, ఓ ముఖ్యప్రాణమా! నీకుగూడ కలవు అని చెప్పెనవి. అప్పుడా ముఖ్యప్రాణము ఓ వాగాదీంద్రియములారా! మీయొక్క వసిష్ఠత్వాది గుణములు గల నాకు అన్నమేది? వస్త్రమేది? యని ప్రశ్నించెను. ఓ ముఖ్యప్రాణమా ఈ భూలోకమునందలి సమస్త ప్రాణులయొక్క అన్నమే నీకు అన్నము, ఉదకమే నీకు వస్త్రము, అని అన్ని యింద్రియములు పలికినవి. ఇట్లు ప్రాణముయొక్క అన్నమును గురించి తెలిసికొనినవానికి అభక్ష్యమగు అన్నములేదు. గ్రహించగూడని అన్నముగూడలేదు. ఆ ప్రాణమునకు ఉదకమే వస్త్రముగుటవలన, పండితులగు వేదాధ్యయనమును చేసినవారు. భోజనము చేయుటకు ముందును భోజనము చేసిన పిమ్మట ఆచమనమును చేయుచు, ఆ యాచమనమును (ప్రాణమునకు) వస్త్రమునుగా భావించుచున్నారు.

అష్టమాధ్యాయః — ద్వితీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ శ్వేతకేతుర్హా వా ఆరుణేయః పఞ్చాలానాం పరిషద మాజగామ స ఆజగామ జైబలిం

ప్రవాహణం పరిచారయమాణం త ముదీక్ష్యాభ్యువాద కుమా రా 8 ఇతి స భో 8
ఇతి ప్రతి శుశ్రావాను శిష్టో ఒ న్వసి పిత్రేత్యోమితి హోవాచ [1]

తా:- ఆరుణిముని పుత్రుడు శ్వేతకేతువు కీర్తికొఱకు తండ్రియైన ఆరుణిచేత ఆజ్ఞాపించబడినవాడై పాంచాలదేశముయొక్క పండిత సభను చేరెను. రాజుయొక్క సభను జయించెదనను గర్వముతో జీబలుడను వాని కుమారుడును సేవకులచేత సేవింపబడుచున్న వాడునగు ప్రవాహణుడను రాజును సమీపించెను. ఆ రాజు, వచ్చుచున్న ఆ శ్వేతకేతువును చూచి, కుమారా! యని 8 సార్లు సంబోధించి పలికెను. ఆ శ్వేతకేతువు 8 సార్లు ఓ రాజాయని తిరిగి పలికెను. ఆరాజు నీవు నీ తండ్రిచేత ఆజ్ఞాపింపబడివచ్చితివా? అని అడిగెను. ఆ శ్వేతకేతువు అవునని సమాధానము చెప్పెను.

మం. శ్లో॥ వేత్థ యథేమాః ప్రజాః ప్రయత్యో విప్రతి పద్యన్తా 8 ఇతి నేతి హోవాచ వేత్థో యథేమం లోకం పునరాపద్యన్తా 3 ఇతి నేతి హోవాచ వేత్థోయథాఽసౌ లోక ఏవం బహుభిః పునః పునః ప్రయద్భిర్న సమ్పూర్యతా 8 ఇతి నేతి హోవాచ వేత్థో యతిథ్యా మాహుత్యాగ్ం హుతాయామాపః పురుషవాచో భూత్వా సముత్థాయ వదన్తీ 3 ఇతి నేతి హైవోవాచ వేత్థో దేవయానస్య వా పథః ప్రతిపదం పితృయాణస్య వా యత్కృత్వా దేవయానం వా పన్థానం ప్రతిపద్యన్తే పితృయాణం వాపి హిన ఋషే ర్వచ శ్రుతం। ద్వే సృతీ అశృణవం పితౄణామహం దేవానాముత మర్త్యానాం। తాభ్యా మిదం విశ్వమేజత్స మేతి యదన్తరా పితరం మాతరం చేతి। నాహమత ఏకంచ న వేదేతి హోవాచ [2]

తా:- ప్రవాహణరాజు శ్వేతకేతువును అయిదు ప్రశ్నలను అడుగుచున్నాడు. ప్రవాహణుడు: ఈ ప్రజలు మరణమును పొందినపిమ్మట ఏ మార్గములో పోవుచున్నారు? శ్వేతకేతువు: నాకు తెలియదు. ప్రవాహ: జనులు ఈ లోకమును ఏ ప్రకారముగా తిరిగి చేరుచున్నారో, నీవు తెలిసికొంటివా? శ్వేత: నేను గుర్తెఱుంగలేను. ప్రవాహ: ఈ ప్రకారము తిరిగి తిరిగి మరణమును పొందుచున్న అనేక జనసంఖ్యతో స్వర్గలోకము ఎందుకు నిండింపబడదములేదు? శ్వేత: నేను తెలిసికొనలేదు. ప్రవాహ: ఎన్ని ఆహుతులు హోమము చేయబడుచుండగా ఉదకములు పురుషవాక్కులుగా మారి పుట్టినవై ధ్వనిచేయుచున్నవో, నీవు తెలిసికొంటివా? శ్వేత: తెలిసికొనలేదు. ప్రవాహ: మనుష్యులను పితృలోక దేవలోకములను పొందించునట్టి ప్రతిపత్తను కర్మయేది? శ్వేతకేతు: ఓ రాజా: నేను వీటిని తెలిసికొనలేదు. ప్రవాహ: ఓ శ్వేతకేతూ! మంత్రమందు రెండు మార్గము లున్నవనియును, అందులో ఒకటియగు దక్షిణాయన మార్గము పితృలోకమును పొందించునది యనియును, రెండవదియగు ఉత్తరాయణమార్గము దేవలోకమును పొందించునది యనియును, మనుష్యులు ఆ రెండు మార్గములవలననే అన్ని లోకములను పొందుచున్నారనియును, ఆ రెండు మార్గములు మంత్రము

నందు తల్లిదండ్రులని చెప్పబడుచుండెడి భూమ్యంతరిక్షముల మధ్యమందున్న పనియును నేను వింటిని నీవు వానిని తెలిసికొంటివా? శ్వేతకేతువు ఓ రాజా నీవడిగిన ఈ ప్రశ్నల సమూహములో ఒక్క ప్రశ్నకుగూడ నేను సమాధానము చెప్పలేను ఇవియేవియు నాకు తెలియదు

మం. శ్లో॥ అథైనం వసత్యోపమన్త్రయాఞ్చక్రేఽనాదృత్య వసతిం కుమారః ప్రదుద్రావ స ఆజగామ పితరం తగ్ం హోవాచేతి వావ కిల నో భవాన్ పురానుశిష్టా నవోచదితి కథగ్ం సుమేధ ఇతి పఞ్చ మా ప్రశ్నాన్ రాజన్యబన్ధు రప్రాక్షీ త్తతో నైకఞ్చన వేదేతి కతమే త ఇతీమ ఇతి హ ప్రతీకాన్యుదాజహార [౩]

తా. ఆ పిమ్మట ఆ ప్రవాహణ మహారాజు వినయవిధేయతలతో శ్వేతకేతువును ఆసనపాద్యార్ఘ్యాదులను గ్రహించుటకు ఆహ్వానించెను. అప్పుడా శ్వేతకేతువు ఆ ఆసనాదులను తిరస్కరించి అక్కడనుండిపోయి తండ్రి యొద్దకుచేరి ఓ తండ్రీ సమస్త విద్యలచేతను శిక్షితులమైతిమని మమ్ము గురించి నీవు చెప్పితివిగదా ఆ రాజమాత్రుడు నన్ను అయిదు ప్రశ్నలను ప్రశ్నించెను అందులో ఒక ప్రశ్నకును నేను చెప్పలేకపోతిని తండ్రి బదులు పలికెను మంచి బుద్ధిగల ఓ శ్వేతకేతూ నీకేల ఇంత దుఃఖము కలిగెను? ఆ రాజు అడిగిన ప్రశ్నలు ఏవి? నాకు చెప్పుము శ్వేతకేతువప్పుడా ప్రశ్నలు ఇవియని ప్రశ్నలను సంగ్రహముగా తండ్రికి తెలియపరచెను (రాజన్యబంధు అనుటవలన అనాదరభావము సూచన)

మం. శ్లో॥ స హోవాచ తథా నస్త్వం తాత జానీథా యథా యదహం కించన వేద సర్వమహం తత్తుభ్య మవోచం ప్రేహి తు తత్ర ప్రతీత్య బ్రహ్మచర్యం వత్స్యావ ఇతి భవా నేవగచ్ఛ త్వితి స ఆజగామ గౌతమో యత్ర ప్రవాహణస్య జైబలేరాస తస్మా ఆసనమాహృత్యోదక మాహారయాఞ్చకారాథ హాస్మా అర్ఘ్యం చకార తగ్ం హోవాచ వరం భగవతే గౌతమాయ దద్మ ఇతి [4]

తా.. ఆ పిమ్మట ఆరుణి ఓ శ్వేతకేతూ నీకంటె ప్రియతముడు నాకు ఇతరులెవ్వరూ లేకపోవుటవలన నేను తెలిసికొనిన విజ్ఞానమునంతయు నీకు బోధించితిని ఓ బిడ్డా ఆ రాజు అడిగిన ప్రశ్నలు నాకుగూడ తెలియవు మన మిద్దరమును ఆ రాజు సన్నిధికిపోయి విద్యానిమిత్తము బ్రహ్మచర్యమును శీలింతము రమ్ము అని తండ్రి పలికెను అప్పుడా శ్వేతకేతువు నాకు ఆ రాజు ముఖమును దర్శించుటకు సమ్మతముగాలేదు నీవే పొమ్మ అని పలికెను అప్పుడు ఆ యారుణిముని ఆ ప్రవాహణ మహారాజు ఉండెడి రాజ్యమునకు పోయెను. ఆరాజు అక్కడకు విచ్చేసిన ఆరుణి కొఱకు ఆసనోదకములను భృత్యులచే తెప్పించి భక్తితో పూజనుచేసి ఓ ఆరుణీ పూజ్యుడవగు నీ కొఱకు గవాశ్వాదికములను దానమొసంగెదనని చెప్పెను

మం. శ్లో॥ స హోవాచ ప్రతిజ్ఞాతో మ ఏష వరో యాం తు కుమార స్యాన్తే వాచమ భాషథాస్తామేవ బ్రూహీతి [5]

తా. ఓ ప్రవాహణ మహారాజా నీవు నాకు వరమునిచ్చితివని ప్రతిజ్ఞచేసితివి ఆ ప్రతిజ్ఞలో దృఢమనస్సు గలవాడవై శ్వేతకేతువు సమీపమునందు అడిగిన ప్రశ్నలకు సమాధానములను నాకు చెప్పుమా ఇదియే వరమని ఆరుణి (గౌతముడు) కోరెను

మం. శ్లో॥ స హోవాచ దైవేషు వై గౌతమో తద్వరేషు మానుషాణాం బ్రూహీతి [6]

తా. ప్రవాహణ ఓ గౌతమా నీవు కోరిన వరము దైవవరములలోనిది గనుక మనుష్యులకు సంబంధించిన వరమును కోరుము!

మం శ్లో స హోవాచ విజ్ఞాయతే హాస్తి హిరణ్యస్యాపాత్తం గో అశ్వానాం దాసీనాం ప్రవారాణాం పరిధానస్య మా నో భవాన్ బహో రనన్తస్యా పర్యన్తస్యా భ్యవదాన్యో భూదితి సవై గౌతమ తీర్థే నేచ్ఛాసా ఇత్యు పైమ్యహమ్ భవన్త మితి వాచా హ స్మైవై పూర్వ ఉపయన్తి సహోపాయన కీర్త్యావాస [7]

తా. గౌతముడు: నాకు బంగారముయొక్కయు గోవులయొక్కయు అశ్వములయొక్కయు దాసీలయొక్కయు పరిచారకులయొక్కయు పట్టువస్త్రముయొక్కయు సంప్రాప్తి కలదు అనన్తవలమునుగల భోగభాగ్యములను అందరికి దానముచేయుచున్నారు నా విషయములోగూడ మీరు దాతలు కావలెను నేను కోరినవిద్యలను బోధించుము ప్రవాహణః ఓ గౌతమా! నీవు శాస్త్రవిధిచేత విద్యను నానుండి కోరుచున్నావా? గౌతమ నీ శిష్యునిగా అర్థించుచున్నాను ప్రాచీనులగు బ్రాహ్మణులు వాక్కు చేతనేగదా రాజులదగ్గర శిష్యత్వమును పొందిరి (విద్యకొరకు శిష్యుడై యున్నానని పలికిన ఆ రాజుయొద్ద వాఙ్మాత్రములోనే శిష్యుడై యుండెను)

మం శ్లో స హోవాచ తథా నస్త్వం గౌతమ మాపరాధాస్తవ చ పితామహా యథేయం విద్యేతః పూర్వం నకస్మిగంశ్చన బ్రాహ్మణ ఉవాస తాం త్వహం తుభ్యం వక్ష్యామి కో హి త్వైవం బ్రువన్త మర్హతి ప్రత్యాఖ్యాతుమితి [8]

తా. ఆ గౌతముని బాధను గుర్తించి ప్రవాహణ మహారాజు ఇట్లు చెప్పెను ఓ గౌతమా మీ పితామహులు మా పితామహులయందు అపరాధమును గ్రహించక యుండినట్లు నీవుగూడ నాలో ఎట్టి అపరాధమును గ్రహించకుమా పంచాగ్ని విద్య ఇంతకుముందు ఏ బ్రాహ్మణునికిని బోధించలేదు ఈ విద్య క్షత్రియ పరంపరగా వచ్చినది అయినను శిష్యుడనై యుండెదనని నీవు ప్రతిజ్ఞ చేసియున్నావు ఈ రీతిగా ప్రార్థించెడివారిని విడిచిపెట్టి తిరస్కరించుటకు మనస్కరించలేదు నేను నీకు ఆ పంచాగ్ని విద్యను పూర్తిగా బోధించెదను అని చెప్పెను

మం. శ్లో॥ అసౌ వై లోకో ఽగ్నిర్గౌతమ తస్యాదిత్య ఏవ సమిద్రశ్మయో ధూమోఽహరర్చిర్దిశోఽఙ్గారా అవాన్తరదిశో విస్ఫులిఙ్గాస్తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుత్యై సోమో రాజా సమ్భవతి [9]

రా:- ఓ గౌతమా! ఈ ద్యులోకమే అగ్ని. ఆ అగ్నికి ఆదిత్యుడే ఇన్ధనము (కట్టెలు), కిరణములే ధూమము, పగలే జ్వాల, దిక్కులే నిప్పులు, మూలదిక్కులే మిణుగురు పురుగులు. అట్టి ద్యులోకాగ్నియందు దేవతలు శ్రద్ధయను ఉదకమును హోమము చేయుచున్నారు. ఆ ఆహుతివలన రాజగు చంద్రుడు సంభవించుచున్నాడు.

మం. శ్లో॥ పర్జన్యోవా అగ్నిర్గౌతమ తస్య సంవత్సర ఏవ సమిదభ్రాణి ధూమో విద్యుదర్చిరశని రఙ్గారా హ్రాదునయో విస్ఫులిఙ్గా స్తస్మిన్నే తస్మిన్నగ్నౌ దేవాస్సోమగ్ం రాజానం జుహ్వతి తస్యా ఆహుత్యై వృష్టి స్సమ్భవతి [10]

రా:- గౌతమా! పర్జన్యుడే అగ్ని. సంవత్సరమే ఆ అగ్నికి ఇంధనము, మేఘములే పొగ, మెఱుపే జ్వాల, పిడుగులే రవ్వలు, మేఘములే మిణుగురులు, ఇట్లు అగ్ని, ఇంధనము, జ్వాల, ధూమము, అంగారములు మిణుగురులను పదార్థ షట్కముగల ఈ పర్జన్యాగ్నియందు దేవతలు - పితృదేవతలకును, బ్రాహ్మణులకును, రాజైన చంద్రుని హోమము చేయుచున్నారు. అట్టి ఆహుతివలననే వర్షము వచ్చుచున్నది. ఈ రీతిగా పర్జన్యాగ్ని దర్శనమును చేయవల యునని ప్రవాహణరాజు బోధించెను.

మం. శ్లో॥ అయం వై లోకోఽగ్నిర్గౌతమ తస్య పృథివ్యేవ సమిదగ్నిర్ధూమో రాత్రిరర్చిశ్చన్ద్రమా అంగారా నక్షత్రాణి విస్ఫులింగాస్తస్మిన్నే తస్మిన్నగ్నౌ దేవా వృష్టిం జుహ్వతి తస్యా ఆహుత్యా అన్నగ్ం సమ్భవతి [11]

రా:- గౌతమా! సముద్రపర్వతాదులతో నిండిన ఈ లోకమే అగ్ని. భూమియే ఇంధనము. అగ్నియే ధూమము. రాత్రియే అర్చిస్సు. చంద్రుడే నిప్పులు. నక్షత్రములే మిణుగురులు, ఈ రీతిగా అగ్నీంధనజ్వాల ధూమాంగార విస్ఫులింగములను పదార్థ షట్కముగల ఈ లోకాగ్నియందు, దేవతలు వర్షమును హోమము చేయుచున్నారు. ఆ ఆహుతి వలన అన్నము పుట్టుచున్నది. ఇట్లు లోకాగ్ని దర్శనమును చేయవలయునని ప్రవాహణరాజు బోధించెను.

మం. శ్లో॥ పురుషోవా అగ్నిర్గౌతమ తస్య వ్యాత్తమేవ సమిత్ప్రాణో ధూమో వాగర్చి శ్చక్షురంగారా శ్రోత్రం విస్ఫులింగా స్తస్మిన్నే తస్మిన్నగ్నౌ దేవా అన్నం జుహ్వతి తస్యా ఆహుత్యై రేత స్సమ్భవతి [12]

రా:- గౌతమా! పురుషుడే అగ్ని. ఆ అగ్నికి తెఱవబడిన ముఖమే ఇంధనము (కట్టెలు), ప్రాణమే ధూమము. వాక్కే జ్వాల. నేత్రమే అంగారములు. శ్రోత్రమే మిణుగురులు. అట్టి ఈ అగ్నియందు దేవతలు అన్నమును హోమము చేయుచున్నారు. ఆ ఆహుతివలన రేతస్సు కలుగుచున్నది. అని ప్రవాహణరాజు బోధించెను.

మం. శ్లో॥ యోషావా అగ్నిర్గౌతమ తస్యా ఉపస్థ ఏవ సమిల్లోమాని ధూమో యోనిరర్చి

ర్యదస్తః కరోతిలేఽఙ్గారా అభినన్దా విస్ఫులింగా స్తస్మిన్నే తస్మిన్నగ్నౌ దేవా రేతో జుహ్వతి తస్యా ఆహుత్యై పురుష స్సమ్భవతి స జీవతి యావజ్జీవత్యథ యదా మ్రియతే [13]

తా - గౌతమా స్త్రీయే అగ్ని ఆ స్త్రీయొక్క ఉపస్థయే ఇంధనము దేహమునందున్న వెంట్రుకలే దూమము ఉపస్థయే జ్వాల అంతఃకరణమునందు చేయుచున్న మైథునవ్యాపారములు నిప్పురవ్వలు ఆనందలేశములే మిణుగురులు అట్టి ఈ అగ్నియందు దేవతలు రేతస్సును హోమము చేయుచున్నారు ఆ ఆహుతివలన పురుషుడు పుట్టుచున్నాడు ఆ పురుషుడు ఈ శరీరమునందు స్థితియున్నంతవరకు జీవనకర్మను చేయుచు జీవించుచున్నాడు. అనంతరము ప్రారబ్ధము తీరిన పిమ్మట జీవన కర్మను విడిచి మరణము పొందుచున్నాడు

మం శ్లో అథైనమగ్నయే హరన్తి తస్యాగ్ని రేవాగ్నిర్భవతి సమిత్సమి ద్ధూమో ధూమోఽర్చిరర్చి రంగారా అంగారా విస్ఫులింగా విస్ఫులింగా స్తస్మిన్నేతస్మిన్న గ్నౌ దేవాః పురుషం జుహ్వతి తస్యా ఆహుత్యై పురుషో భాస్వరవర్ణ స్సమ్భవతి [14]

తా:- ఆ పిమ్మట ఋత్విక్కులు మరణమును పొందిన ఈ పురుషుని కడపటి ఆహుతి (అగ్ని) కొఱకు తీసికొనిపోవుచున్నారు ఆహుతియైన ఆ పురుషునికి అగ్నియే అగుచున్నది ఇంధనమే ఇంధనము దూమమే దూమము నిప్పులే నిప్పులు మిణుగురులే మిణుగురులు అట్టి ఈ అగ్నియందు పురుషుని దేవతలు హోమము చేయుచున్నారు ఆ ఆహుతి వలన అన్త్యాహుతియైన పురుషుడు ప్రకాశించు దీప్తిగలవాడు అగుచున్నాడు (నిషేకము మొదలగు అన్త్యాహుతియే సర్వ కర్మములచేత సంస్కారముగలవాడు గనుక అధిక తేజోవంతుడగుచున్నాడు)

మం. శ్లో॥ తే య ఏవ మేతద్విదుః యే చామీ అరణ్యే శ్రద్ధాగం సత్యముపాసతే తేఽర్చిరభి సమ్భవన్తి అర్చిషోఽ హరహ్న ఆపూర్య మాణపక్ష మా పూర్యమాణ పక్షాద్యాన్ షణ్మాసానుదఙ్ఙాదిత్య ఏతి మాసేభ్యో దేవలోకం దేవలోకా దాదిత్య మాదిత్యాద్వైద్యుతం తాన్వైద్యుతా త్పురుషో మానస ఏత్య బ్రహ్మలోకాన్గమయతి తేషు బ్రహ్మలోకేషు పరాః పరావతో వసన్తి తేషాం న పునరావృత్తిః [15]

తా - ఇదియే పంచాగ్నివిద్య (ద్యులోకాగ్ని పర్జన్యాగ్ని లోకాగ్ని పురుషాగ్ని యోషాగ్ని) ఈ పంచాగ్నివిద్యను గృహస్థుడుగాని వానప్రస్థుడుగాని సన్న్యాసిగాని అభ్యసించి శ్రద్ధగలవారై అరణ్యములో హిరణ్యగర్భోపాసన చేయువారు జ్యోతిరభిమానదేవతను పొందుచున్నారు జ్యోతిరభిమానదేవతవలన అహరభిమాన దేవతను అహరభిమాన దేవతవలన ఆ పూర్యమాణ పక్షదేవతను (శుక్లపక్షదేవతను) పొందుచున్నారు సూర్యుడు నిండిన శుక్లపక్షమువలన ఆఱుమాసములను ఉత్తరదిక్కును పొందుచున్నారు మాసములవలన దేవలోకాభిమాన దేవతను ఆ దేవ

లోకాభిమాన దేవతనుండి సూర్యుని, సూర్యునివలన విద్యుదభిమాన దేవతను పొందుచున్నారు. అట్టివారిని (బ్రహ్మచే) మనస్సుచేత సృష్టింపబడిన ఒక పురుషుడు వచ్చి విద్యుదభిమాన దేవత వలన (విద్యుల్లోకము నుండి) బ్రహ్మలోకము లను పొందింపుచున్నాడు. వారు ఆ బ్రహ్మలోకములయందు శ్రేష్ఠులై, అనేక సంవత్సరములు నివసించుచున్నారు. అట్టి వారికి పునరావృత్తిలేదు.

మం. శ్లో॥ అథ యే యజ్ఞేన దానేన తపసా లోకాఞ్జయన్తి తే ధూమ మభిసమ్భవన్తి ధూమా ద్రాత్రిగ్ం రాత్రేరపక్షీయమాణ పక్ష మపక్షీయమాణ పక్షాద్యాన్ షణ్మాసాన్ దక్షిణాదిత్య ఏతి మాసేభ్యః పితృలోకం పితృలోకాచ్చన్ద్రం తే చన్ద్రం ప్రాప్యాన్నం భవన్తి తాగ్ంస్తత్ర దేవా యథా సోమగ్ం రాజానమాప్యాయ స్వా పక్షీయస్వే త్యేవమేనాగ్ం స్తత్ర భక్షయన్తి తేషాం యదా తత్పర్యవైత్యథేమ మేవా కాశమభి నిష్పద్యన్తే ఆకాశాద్వాయుం వాయోర్వృష్టిం వృష్టేః పృథివీం తే పృథివీం ప్రాప్యాన్నం భవన్తి తే పునః పురుషాగ్నౌ హూయన్తే తతో యోషాఽగ్నౌ జాయన్తే తే లోకాన్ప్రత్యుత్థాయినస్త ఏవ మేవానుపరివర్తన్తేఽథ య ఏతౌ పన్థానౌ న విదుస్తే కీటాః పతంగా యదిదం దన్దశూకమ్ [16]

తా॥ పైన చెప్పిన ఉపాసనలు చేయుటయేగాక, ఇంకా అగ్నిహోత్రాది కర్మముచేతను, దానముచేతను, తపస్సు చేతను, లోకములను జయించుచున్నారు. అట్టివారు ధూమమును (ధూమదేవతను)పొందుచున్నారు. ఆ ధూమదేవతవలన రాత్ర్యభిమాన దేవతను, రాత్ర్యభిమాన దేవతవలన కృష్ణపక్షదేవతను వారు పొందుచున్నారు. కృష్ణపక్ష దేవతవలన ఆదిత్యుడు ఆఱుమాసములను దక్షిణదిక్కును పొందుచున్నాడు. అట్టివారు ఆ మాసరూప దేవతలవలన పితృలోకమును, పితృలోకమువలన చన్ద్రుని పొందుచున్నారు. వారు చంద్రుని పొంది అన్నముగా అగుచున్నారు. ఆ చన్ద్రలోకము నందు, దేవతలు (చంద్రలోకమునుపొంది అన్నరూపములైన వారిని) ఋత్విక్కులు "ఆప్యాయస్వ అపక్షీయస్వ" "నింపు, ఖాళీచెయ్యి," అంటూ సోమరసమును భక్షించినట్లుగా, ఆ అన్నాన్ని భక్షిస్తారు. కర్మక్షయమై పోగానే ఆకాశాన్ని పొంది, ఆకాశంనుండి వాయువును, వాయువునుండి వర్షాన్ని, వర్షమునుండి భూమిని చేరెదరు. భూమిని చేరిన పిమ్మట ఆ కర్మిష్ఠులు మరల అన్నముగా అగుచున్నారు. ఆ పిమ్మట మరల పురుషాగ్నిలో హవనము చేయబడి, ఈ లోకం వైపుకు పోగల స్థితిని పొంది, యోషాగ్నిలో మళ్లీ జన్మిస్తారు. ఈ విధంగా మాటిమాటికీ జననమరణ రూపములో తిరుగుచుందురు. పైన చెప్పిన రెండు మార్గాలను (జ్ఞాన, కర్మమార్గాలు) తెలియనివారు కీటకాలుగా, పురుగులుగా, కుట్టే పురుగులుగా, దోమలుగా పుట్టుచున్నారు. (ఈ విధంగా పునరావృత్తిని గూర్చిన రెండవ ప్రశ్నకు సమాధానము) ఉత్తరాయణ దక్షిణాయన మార్గములు వివరించబడినవి.

అష్టమాధ్యాయః తృతీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ సయః కామయేత మహత్ప్రాప్నుయా మిత్యుదగయన ఆపూర్యమాణ పక్షస్య పుణ్యే

హేన్వాదశాహ ముపసద్వ్రతీ భూత్వా ఔదుమ్బరే కగ్ంసే చమసే వా సర్వౌషధం ఫలానీతి సమ్భృత్య పరిసమూహ్య పరిలిప్యాగ్ని ముపసమాధాయ పరిస్తీర్యావృతాజ్యగ్ం సగ్ంస్కృత్య పుగ్ంసా నక్షత్రేణ మన్థగ్ం సన్నీయ జుహోతి । యావన్తో దేవా స్త్వయిజాతవేద స్తిర్యఞ్చోఘ్నన్తి పురుషస్య కామాన్ । తేభ్యోఽహం భాగధేయం జుహోమి తేమా తృప్తా స్సర్వైః కామై స్తర్పయన్తు స్వాహా । యా తిరశ్చీ నిపద్యతేఽహం విధరణీ ఇతి । తాం త్వా ఘృతస్య ధారయా యజే సగ్ంరాధనీ మహగ్ం స్వాహా [1]

తా:- (మంథ అనుకర్మను గురించి చెప్పుచున్నారు.) కర్మాధికారియగు గృహస్థుడు ధనమును వాంఛించినచో ఈ క్రింద తెలిపినరీతిగా పయోవ్రతము నాచరించవలెను. ఉత్తరాయణమునందు సిందుపక్షమైన శుక్లపక్షముయొక్క పుణ్యదినమున ప్రారంభించి పన్రెండు రోజులు ఉపసదస్సులను నియమముగలవాడు (పయోభక్షణ రూపమైన నియమము గలవాడు)గా నుండవలెను. మేడికఱ్ఱతో చేసినదిగాని, కంచుచే నిర్మింపబడినదిగాని యగు, సోమపాన పాత్రలో సమస్త ఓషధులనుపోసి, పెరుగులో, తేనెలో, వెన్నలో, నానబెట్టి ఒక పుల్లతో బాగా కలియబెట్టి ఒక ముద్దయగునట్లుగా తయారుచేయవలెను. ఆ రీతిగా తయారుచేసిన ముద్దను మంథము అనెదరు. ఓషధులనగా వ్రీహి యవ, గోధుమాదులు. వాటన్నింటిని సమీపమందుంచుకొని దర్భలనుపఱచి, స్థాలీపాకాదికముతో నేతిని సంస్కరించి పురుష నక్షత్రముతోగూడిన శుభదినమునందు సర్వౌషధి ఫలవిశిష్టమైన దానినిగా అగ్ని సమీపములోనుంచి హోమము చేయుచున్నారు. ఓ అగ్నిదేవా ! దేవతలందరు నీయందు అధీనమైన వారై, వక్రమైన మతములుకలవారై, పురుషునియొక్క కోరికలను కొట్టివేయుచున్నారు. ఆ దేవతల కొఱకు నేను ఆజ్యభాగమును హోమము చేయుచున్నాను, ఆ దేవతలు తృప్తిని పొందినవారై నన్ను సమస్తకామములతో సంతోషపరచెదరుగాక ! ఓ అగ్నిదేవా ! ఏ దేవత కుటిలభావముతో నేను సర్వమును ధరించుచున్నానని, నిన్ను ఆశ్రయించియున్నదో, అట్టి సర్వసాధనమగు, పూజించదగిన దేవతనుగూర్చి, నేను ఆజ్యధారచేత యాగము చేయుచున్నాను, (ఆరాధించుచున్నాను). (స్వాహా = ఇది హోమ మంత్రము తెలియజేయుచున్నది.)

మం. శ్లో॥ జ్యేష్ఠాయ స్వాహా శ్రేష్ఠాయ స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి ప్రాణాయ స్వాహా వసిష్ఠాయై స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి వాచే స్వాహా ప్రతిష్ఠాయై స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి చక్షుషే స్వాహా సమ్పదే స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి శ్రోత్రాయ స్వాహా ఆయతనాయ స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి మనసే స్వాహా ప్రజాత్యై స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి రేతసే స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి [2]

తా:- జ్యేష్ఠాయ స్వాహా ! శ్రేష్ఠాయస్వాహా ! అను మంత్రములతో అవసథ్యాగ్నిలో హోమముచేసి, స్రువమలో మిగిలియున్న ఆజ్యమును పిష్టపిండరూపములోనున్న మంథములో వేయవలెను. — బాగా కారసీయవలెను (మంథపాత్ర వలెనే స్రుక్ స్రువములుగూడ ఉదుంబరకాష్ఠముతో చేసియుంచవలెను). ప్రాణాయస్వాహా ! వసిష్ఠాయ స్వాహా ! అను మంత్రములతో హోమముచేసి స్రువములో మిగిలియున్న ఆజ్యమును మంథములోనికి బాగా కారసీయవలెను. ప్రతిష్ఠ గుణముగల నేత్రముకొఱకు స్వాహా అని అగ్నియందు హోమముచేసి నేత్రముకొఱకు హోమము(అని) మథన పాత్రయందలి స్రువమను పాత్రలోనున్న ఆజ్యమును పోయుచున్నాడు. సంపద్గుణవిశిష్టమైన శ్రోత్రముకొఱకు హోమమని శ్రోత్రాయస్వాహా అని మథనపాత్రయందలి స్రువమను పాత్రను ఆశ్రయించియున్న ఆజ్యమును పొందించుచున్నాడు. ఆయతనత్వ గుణమైన మనస్సు కొరకు హోమము అని, మనసేస్వాహా అని మథనపాత్రయందలి స్రువమను పాత్రలోనున్న ఆజ్యమును పొందించుచున్నాడు. సంతానాది గుణవిశిష్టమైన రేతస్సుకొరకు హోమమని, మథన పాత్రయందలి స్రువమును పాత్రలోనున్న ఆజ్యమును పొందించుచున్నాడు. రేతస్సుకొఱకు హోమమని మథనపాత్రయందలి స్రువమను పాత్రను ఆశ్రయించియున్న ఆజ్యమును పొందించుచున్నాడు.

మం. శ్లో॥ అగ్నయే స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి సోమాయ స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవన యతి భూ స్స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి భువస్స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి సువ స్స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి భూర్భువ స్సువస్స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థేసగ్ంస్రవమనయతి బ్రహ్మణే స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి క్షత్రాయ స్వాహేత్యగ్నౌ హుత్వామన్థే సగ్ం స్రవమవనయతి భూతాయ స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి భవిష్యతేస్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి విశ్వాయ స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ం స్రవమవనయతి సర్వాయ స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ంస్రవమవనయతి ప్రజాపతయే స్వాహేత్యగ్నౌ హుత్వా మన్థే సగ్ం స్రవమవనయతి [౩]

తా:- ఐశ్వర్యమును ప్రసాదించు పయఃపానవ్రతమును చేయువాడు ఈ ప్రకారము అగ్ని మొదలుకొని ప్రజాపతివఱకు నున్న సకల దేవతల కొఱకును ఆజ్యాహుతిని చేయుచున్నాడు. పైన తెలిపిన మంత్రములను విధి విధానముగా నుచ్చరించవలెను.

మం. శ్లో॥ అథైనమభిమృశతి భ్రమదసి జ్వలదసి పూర్ణమసి ప్రస్తబ్ధమస్యేక సభమసి హిఙ్కృతమసి హిఙ్క్రియమాణ మస్యుద్గీథమసి ఉద్గీయమానమసి శ్రావిత మసి ప్రత్యాశ్రావిత మస్యార్ద్రే సన్దీప్తమసి విభూరసి ప్రభూరస్యన్న మసి జ్యోతిరసి నిధన మసి సంవర్గోఽసీతి [4]

తా:- ఆ పిమ్మట మథించిన ఆజ్యాహుతిరూప ద్రవ్యమును విచారించుచున్నాడు. (మస్థ ద్రవ్యమును ప్రాణముతో నైక్యముచేసి "భ్రమదసి"యను మంత్రముచే విచారింపబడుచున్నది). ఓ మస్థద్రవ్యమా! నీవు వాయురూపములో చరించుచున్నావు. అగ్ని రూపములో ప్రకాశించుచున్నావు, బ్రహ్మస్వరూపముచే నిండినదానవగుచున్నావు. ఆకాశ రూపముతో కంపము లేనిదానవగుచున్నావు. అద్వితీయ పరమార్థవస్తువగుచున్నావు. హింకారస్వరూప మగుచున్నావు. హింకారము చేసెడి స్వరూపమగుచున్నావు. సామవేద ప్రణవ స్వరూపమగుచున్నావు. సామగాన స్వరూపమగుచున్నావు. శ్రావితము నీవే. ప్రత్యాశ్రావితము నీవే. మేఘములో బాగుగా ప్రకాశించునది నీవే. సకల రూపములను ధరించునట్టి సర్వేశ్వరుడవు నీవే. అగ్ని రూపములోనున్న జ్యోతిస్స్వరూపము నీవే అగుచున్నావు. కారణస్థానములో లయ రూపమగుచున్నావు. సంవర్గ రూపముగూడ నీవే అగుచున్నావు.

మం. శ్లో॥ అథైన ముద్యచ్ఛ త్యామగ్ంస్యామగ్ం హి తే మహి స హి రాజే శానోఽధిపతిః సమాగ్ం రాజేశానోఽధిపతిం కరోత్వితి [5]

తా:- "ఆ మంసి, ఆ మంహి" అను మంత్రములను చదువుచు పాత్రతో సహా మంథమును పైకి ఎత్తెదరు. ఆ మంత్రార్థము ఈ రీతిగా నున్నది. "ఓ ప్రాణమా! నీవు సర్వము తెలిసికొనియున్నావు. మేము నీయొక్క మహిమను తెలిసికొనుచున్నాము. రాజుగా సర్వమును నియమించుచున్న సర్వప్రభువైన ఆ ప్రాణమే మేముగా అగుచున్నాము. రాజైన ఆ ప్రాణము నన్ను సమస్తమునకు అధిపతిగా చేయునుగాక!"

మం. శ్లో॥ అథైన మాచామతి తత్సవితుర్వరేణ్యం। మధు వాతా ఋతాయతే మధుక్షరన్తి సిన్ధవః। మాధ్వీర్నః సన్త్వోషధీః భూ స్స్వాహా భర్గో దేవస్య ధీమహి మధునక్తముతోషసో మధు మత్పార్థివగ్ం రజః। మధు ద్యౌరస్తునః పితా। భువస్స్వాహా। ధియో యో నః ప్రచోదయాత్। మధుమాన్నో వనస్పతిర్మధు మాగ్ం అస్తు సూర్యః। మాధ్వీర్గావో భవన్తు నస్సువస్స్వాహేతి సర్వాం చ సావిత్రీ మన్వాహ। సర్వాశ్చ మధుమతీరహమే వేదగ్ం సర్వం భూయాసం భూర్భువస్సువ స్స్వాహేత్యన్తత ఆచమ్యపాణీ ప్రక్షాళ్య జఘనేనాగ్నిం ప్రాక్ఛిరా స్సంవిశతి ప్రాత రాదిత్యముపతిష్ఠతే దిశామేక పుణ్డరీకమస్య హం మనుష్యాణా మేకపుణ్డరీకం భూయాసమితి యథేత మేత్య జఘనే నాగ్ని మాసీనో వగ్ంశం జపతి [6]

తా:- ఆ పిమ్మట "తత్సవితుర్వరేణ్యం" ఇత్యాదిమంత్రములతో మంథభక్షణము చేయుచున్నాడు. గాయత్రి ప్రథమ పాదమును చెప్పుచు భూః అను వ్యాహృతితో, ఆ హవిస్సు నందలి ప్రథమ కబళమును భక్షించుచున్నాడు. అదే రీతిగా అహోరాత్రములు భూపరాగమును ద్యులోకమును ఇవి మమ్ములను గురించి సుఖకరములగునుగాక యని

గాయత్రి ద్వితీయపాదమును చెప్పుచు, భువః అను వ్యాహృతితో రెండవ కబళమును భక్షించుచున్నాడు. తరువల్క లతాదులును, ఆదిత్యుడును, కిరణములు, దిక్కులు మమ్మునుగురించి సుఖకరములైనవి యగునుగాక! యని గాయత్రి తృతీయపాదమును చెప్పుచు సువః అను వ్యాహృతిలో మూడవ కబళమును భక్షించుచున్నాడు. ఆ పిమ్మట అన్నియు సుఖకరములైనవి, ఈ సమస్తము నేనే ఐతినని త్రిపద గాయత్రిని పూర్తిగా చెప్పుచు, భూః భువః సువః అను వ్యాహృతి త్రయముతో నాలుగవ కబళమును భక్షించుచున్నాడు. ఇట్లు భుజించిన పిమ్మట చేతులను కడుగుకొని అచమనముచేసి, అగ్నికి వెనుకవైపుగా తూర్పు ముఖముగలవాడై శయనించుచున్నాడు. మరల ప్రాతఃకాలమునందు లేచి సూర్యుని గూర్చి ఓ సూర్యదేవా! నీవు సమస్త దిక్కుల కధిపతివి యగుచున్నావు. నేను మానవులందరికిని అధిపతి యగుదును గాకయని స్తోత్రము చేయుచు యథావిధిగా అగ్నియొక్క వెనుకభాగమునకు వచ్చి కూర్చుండి వంశ బ్రాహ్మణమును ధ్యానించుచున్నాడు.

మం. శ్లో॥ తగ్ం హైతముద్దాలక ఆరుణిర్వాజసనేయాయ యాజ్ఞవల్క్యా
యాన్తే వాసిన ఉక్త్వోవాచాపి య ఏనగ్ం శుష్కే స్థాణౌ నిషించే
జ్ఞాయేరఞ్ఛాఖాః ప్రరోహేయుః పలాశానీతి (7)

తా.- ఆ సుప్రసిద్ధమైన మంథకర్మను అరుణపుత్రుడగు ఉద్దాలకుడను ఋషి, వాజసనేయ శాఖాధ్యయన మును చేసిన శిష్యుడగు యాజ్ఞవల్క్యునికి బోధించెను. ఎవడైనను ఈ ఆహుతిని, ఎండిన మొద్దునందు ఉంచినయెడల ఆ మొద్దునందు కొమ్మలు పుట్టును. ఆకులుగూడ మొలుచును. ఈ మంథన కర్మ యింతటి గొప్పది.

మం. శ్లో॥ ఏతముహైవ వాజసనేయో యాజ్ఞవల్క్యో మధుకాయ పైఙ్గ్యా
యాన్తేవాసిన ఉక్త్వోవాచాపి య ఏనగ్ం శుష్కే స్థాణౌ నిషించే
జ్ఞాయేరన్ శాఖాః ప్రరో హేయుః పలాశానీతి (8)

తా:- ఈ మంథవిద్యను వాజసనేయ యాజ్ఞవల్క్యఋషి శిష్యుడగు మధుక ఋషికి బోధించి యిట్లు చెప్పెను. ఓ మధుకుడా! దీనిని మొద్దుగా నుండెడి వృక్షములోనుంచిన యెడల ఆ మొద్దునను కొమ్మలు పుట్టి, చిగు రించును. ఆ యాహుతియొక్క ప్రభావము మిక్కిలి గొప్పది.

మం. శ్లో॥ ఏతముహైవ మధుకః పైఙ్గ్యశ్చూలాయ భాగవిత్తయేఽన్తేవాసి
న ఉక్త్వోవాచాపి య ఏనగ్ం శుష్కే స్థాణౌ నిషించేజ్ఞాయేరం
చ్ఛాఖాః ప్రరోహేయుః పలాశానీతి (9)

తా:- పింగఋషి పుత్రుడగు మధుకుడనుముని భగవిత్తి పుత్రుడును శిష్యుడును నగు చూలుడను ఋషి కొఱకు దీనినే బోధించెను. ఎవడైనను ఈ ఆహుతిని ఎండిన మొద్దునందుంచిన యెడల కొమ్మలు చిగిరించును. ఆకులు మొలుచును.

మం. శ్లో॥ ఏతముహైవ చూలో భాగవి త్తిర్జానకయే ఆయస్థూణాయా న్తే
వాసిన ఉక్త్వోవాచాపి య ఏనగ్ం శుష్కే స్థాణౌ నిషించేజ్జాయే
రంచ్ఛాఖాః ప్రరోహేయుః పలాశానీతి [10]

తా:- ఈ మంత్రవిద్యను చూలుడను మహాఋషి, శిష్యుడగు జనకపుత్రుడైన ఆయస్థూణునకు వానికి చెప్పెను. ఎవడైనను దీనిని ఎండిన మొద్దునందుంచినయెడల కొమ్మలతో ఆకులతో ఆ మొద్దు తిరిగి బ్రతుకుచున్నది.

మం. శ్లో॥ ఏతముహైవ జానకిరాయస్థూణః సత్యకామాయ జాబాలాయా న్తే
వాసిన ఉక్త్వోవాచాపి య ఏనగ్ం శుష్కే స్థాణౌ నిషించే జ్జాయేరం
చ్ఛాఖాః ప్రరోహేయుః పలాశానీతి [11]

తా: జనకపుత్రుడగు ఆయస్థూణుడగు ఋషి తన శిష్యుడైన జాబాల సత్యకాముని కొఱకు దీనిని బోధించెను. (ఈ విద్యతో ఎండు మొద్దు తిరిగి జీవించును).

మం. శ్లో॥ ఏతముహైవ సత్యకామో జాబాలోఽన్తే వాసిభ్య ఉక్త్వోవా చాపి య ఏనగ్ం శుష్కే
స్థాణౌ నిషించే జ్జాయేరం చ్ఛాఖాః ప్రరోహే యుః పలాశానీతి తమేతం నాపుత్రాయ
వాఽనన్తే వాసినే వా బ్రూయాత్ [12]

తా:- జాబాల సత్యకాముడను ఋషి శిష్యులకొఱకు ఈ మంత్రవిద్యను చెప్పెను. ఎవడైనను దీనిని ఎండిన మొద్దునందు ఉంచినయెడల కొమ్మలు, ఆకులు తిరిగి పుట్టును, అనిగూడ పలికెను. ఈ ప్రసిద్ధ మన్త్రరూపమైన హవిస్సును, పుత్రుడు, శిష్యుడు కానివానికి చెప్పగూడదు. ఈ విద్యను బోధించుటకు, శిష్యుడు, పుత్రుడు మాత్రమే అర్హులైనవారు.

మం. శ్లో॥ చతురౌదుమ్బరో భవత్యౌదుమ్బరః స్రువ ఔదుమ్బర శ్చమస ఔ దుమ్బర ఇధ్మ ఔ
దుమ్బ ర్యావుపమన్థన్యౌ దశ గ్రామ్యాణి ధాన్యాని భవ న్తి వ్రీహి యవా స్తిలమాషా
అణుప్రియఙ్గవో గోధూమాశ్చ మసూరాశ్చ ఖల్వాశ్చ ఖలకులాశ్చ తాన్ పిష్టాన్ దధిని
మధుని ఘృత ఉపసిఞ్చ త్యాజ్యస్య జుహోతి [13]

తా:- ఈ మధుకర్మలో ఉపయోగించు నాలుగు సాధనములు ఔదుంబర కాష్ఠముతో (మేడికఱ్ఱతో) చేసినవై యుండవలెను. అవియే స్రువము,చమసము ఉపమన్థనులను రెండు పాత్రలు. అందువలననే యీ యజ్ఞమును చతురౌదుంబరకర్మ అనియెదరు. ఈ యజ్ఞమునకు ఉపయోగించు ధాన్యములు పది రకములు. అవి యేవియనగా వడ్లును, యవలును (బార్లీ), నువ్వులును, మినుములును, సల్లవడ్లును, కొఱ్ఱలును, గోధుమలును, చిఱుసెనగలును, అనుములును,

ఉలవలును. ఆ ధాన్యములయొక్క పిండిని (పొళ్ళను), పెరుగునందును, తేనెయందును, నేతియందును కలిపి ముద్దచేసి, ఆజ్యముతో హోమమును చేయుచున్నాడు.

అష్టమాధ్యాయః — చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఏషాం వై భూతానాం పృథివీరసః పృథివ్యా అపోఽ పామోషధయ ఓషధీనాం
పుష్పాణి పుష్పాణాం ఫలాని ఫలానాం పురుషః పురుషస్య రేతః [1]

తా:- (ఈ బ్రాహ్మణములో సంతానోత్పత్తికి సంబంధించిన విషయము చెప్పబడినది.) ఈ జంగమ స్థావరాత్మకములైన భూతములలో, భూమి శ్రేష్ఠమైనది (సారమైనది). భూమియొక్క సారము ఉదకములు. ఉదకముల యొక్క సారము ఓషధులు (తరు గుల్మ లతాదులు). ఓషధులయొక్క సారము పుష్పములు. పుష్పములయొక్క సారము ఫలములు. ఫలములయొక్క సారము పురుషుడు. పురుషునియొక్క సారము రేతస్సు.

మం. శ్లో॥ సహ ప్రజాపతి రీక్షాఞ్చక్రే హన్తాస్మై ప్రతిష్ఠాం కల్పయానీతి స స్త్రియగ్ం ససృజే
తాగ్ం సృష్ట్వాఽధ ఉపాస్త తస్మాత్ స్త్రియ మధ ఉపాసీత స ఏతం ప్రాఞ్చం
గ్రావాణ మాత్మన ఏవ సముదపారయత్తే నైనామభ్యసృజత్ [2]

తా:- సర్వ భూతములయొక్క సారమే రేతస్సు. కనుక ఆ ప్రజాపతి దీనికి తగిన స్థితిని చేయవలయు నని భావించి స్త్రీని సృష్టించెను. ఇట్లు స్త్రీని సృజించి సంభోగకర్మను సేవించెను. కనుకనే ఇప్పుడును ప్రజలు స్త్రీలను సేవించుచున్నారు. ఆ బ్రహ్మ మిక్కిలి వేగముగల చంద్రకిరణమును, పాషాణసదృశ్యమగు ఈ జననేంద్రియమును నిండించెను. అట్టి జననేంద్రియముతో స్త్రీ సంసర్గమును చేసెను.

మం. శ్లో॥ తస్యా వేదిరుపస్థో లోమాని బర్హిశ్చర్మాధిషవణే సమిద్ధో మధ్యతస్తౌముష్కౌ స
యావాన్ హ వై వాజపేయేన యాజమానస్య లోకో భవతి తావానస్య లోకో
భవతి య ఏవం విద్వానధోపహాసం చరత్యాసాగ్ం స స్త్రీణాగ్ం సుకృతం
వృఙ్క్తేఽథ య ఇదమ విద్వానధోపహాసం చరత్యస్య స్త్రియః సుకృతం వృఞ్జతే [3]

తా:- (వాజపేయ యజ్ఞమును ఉపమానముగా చెప్పుచున్నారు.) ఆ స్త్రీయొక్క యోని యజ్ఞవేదిక, వెంట్రుకలు దర్భ, రహస్య ప్రదేశమునందలి చర్మము సోమఫలకమునందలి ఆ వృషణములు (యోని పార్శ్వములయందలి కఠినమైన మాంసఖండములు) అగ్ని. ఈ విధముగా భావించి యుపాసించెడి వానికి, వాజపేయ యజ్ఞము చేయువానికి, ఎట్టి ప్రసిద్ధలోకము కలుగునో, అట్టి లోకమును ప్రాప్తించుచున్నది. ఇట్లు తెలిసికొని మైధునమును చేయువాడు, స్త్రీల యొక్క పుణ్యమును పొందుచున్నాడు. ఈ రీతిగా తెలిసికొనక సంభోగమును చేయువానియొక్క సుకృతమును స్త్రీలు పొందుచున్నారు.

మం. శ్లో॥ ఏతద్ధస్మ వై తద్విద్వానుద్దాలక ఆరుణి రాహై తద్ధ స్మ వై తద్వి ద్వాన్నాకో మౌద్గల్య

ఆ హైతద్ధ స్మ వై తద్విద్వాన్ కుమార హారిత ఆహ బహవో మర్యా బ్రాహ్మణాయనా నిరింద్రియా విసుకృతోఽస్మాల్లోకాత్ప్రయన్తి య ఇద మవిద్వాగ్ంసోఽధోపహాసం చరన్తీతి బహు వా ఇదగ్ం సుప్తస్య వా జాగ్రతో వా రేతః స్కన్దతి [4]

తా:- ఈ వాజపేయ యజ్ఞమహిమను తెలిసిన అరుణనందనుడగు ఉద్దాలకుడును, నుద్గల పుత్రుడగు నాకుడును, కుమారహారితుడును, ఈ ముగ్గురును, ఈ రీతిగా బోధించిరి. బ్రాహ్మణ జాతివారు, వాజపేయ యాగ మహిమ తెలియక మైథునమును చేసినను, మేలుకొనియుండగా గాని, నిద్రించియుండగా గాని, రేతస్ఖలనమైనను ఈ క్రింద వివరించిన ప్రాయశ్చిత్తమును చేయవలెను.

మం. శ్లో॥ తదభి మృశేదను వా మన్త్రయేత యన్మేఽద్య రేతః పృథివీమస్కాన్త్సీద్య దోషధీరప్య సరద్యదపః। ఇదమహంత ద్రేత ఆదదే। పునర్మామైత్విన్ద్రియం పునస్తేజః పునర్భగః॥ పునరగ్ని ర్ధిష్ణియా యథాస్థానం కల్పన్తా మిత్యనామి కాఙ్గుష్ఠాభ్యా మాదాయాన్త రేణ స్తనౌ వా భ్రువౌ వా నిమృజ్యాత్ [5]

తా:- ఆ రేతస్సును స్పృశించి యీ రీతిగా అభిమంత్రించవలెను. ఈ నా వీర్యము స్ఖలనమై భూమిపైన పడినది. ఇదే అన్నములోగూడ పడినది. ఉదకములలోగూడ పడినది. ఈ రేతస్సును స్పృశించుచుంటిని—అని పలికి అనామికాంగుష్ఠములతో తీసి స్తనములకును, భ్రూమధ్య భాగములోను రాచి, ఈ క్రింద అర్థము వచ్చునట్టి మంత్రమును పఠించవలెను—"ఈ యింద్రియము మరల నా లోపలికి రావలెను. ఈ రీతిగా బయటకు వచ్చిన వీర్యము, మరల నాకు తేజస్సును, సౌభాగ్యమును ప్రాప్తింపజేయునుగాక! అగ్నియే స్థానముగాగల దేవతలు ఆ రేతస్సును నా దేహములో యథాస్థానములో వుంచెదరుగాక!" అని.

మం. శ్లో॥ అథ యద్యుదక ఆత్మానం పరిపశ్యే త్త దభిమన్త్రయేత మయి తేజ ఇన్ద్రియం యశో ద్రవిణగ్ం సుకృతమితి శ్రీర్హ్వా ఏషా స్త్రీణాం యన్మలోద్వాసా స్తస్మా న్మలోద్వాససం యశస్వినీమభి క్రమ్యో పమన్త్రయేత [6]

తా:- ఆ విమ్మట నీటిలో వీర్యపతనము జరిగినచో, జలములో తన ప్రతిబింబమును చూచుకొని "మయి తేజ", అను మంత్రమును పఠించి జలమును అభిమంత్రించవలెను. స్త్రీలందరి లోపల, రజస్వలయైయున్న ఈ నా భార్య లక్ష్మీస్వరూపమైనదిగా నుండవలెను. అట్టి యశోవంతురాలైన స్త్రీని మూడు రాత్రులు వెళ్ళిన తరువాత భోగించవలయును. (మా యిద్దటి చేతను పుత్రుడు గలుగుగాక అని భావించవలెను.)

మం. శ్లో॥ సా చేతస్మై న దద్యా త్కామ మేనామవక్రీణీయాత్ సా చేదస్మై నైవ దద్యాత్కామ

మేనాం యష్ట్యా వా పాణినా వోపహ త్యాతి క్రామేదిన్ద్రియేణ తే యశసా యశ
అదద ఇత్యయశా ఏవభవత [7]

తా - భార్యను సమీపించినపుడు ఆమె సంభోగమునకు అంగీకరించనిచో ప్రేమను ప్రకటించవలెను అప్పుడుగూడ అంగీకరించని పక్షములో భయపెట్టవలెను అప్పుడుకూడ అంగీకరించనిచో దండముతోగాని హస్తముతోగాని కొట్టి భోగించవలెను రజోరూపమైన ఇంద్రియములో నీయొక్క రజస్సును గ్రహించుచున్నానని (ఈ స్త్రీని) అతిక్రమించి భోగించవలయును (అది మొదలుకొని ఆ స్త్రీ) రజస్సు లనిదిగా అగుచున్నది

మం. శ్లో॥ సా చేదస్మై దద్యాదిన్ద్రియేణ తే యశసా యశ
అదధామీతి యశస్వినా వేవ భవతః [8]

తా ఆ స్త్రీ భర్తను స్వాధీనురాలైన యెడల 'ఇన్ద్రియేణ తే యశసా యశ ఆదధామి' యను మంత్రము చెప్పుచు భోగించవలయును అట్లు పొందెనేని ఆ స్త్రీ పురుషులిద్దఱును సత్సంతానవంతులగుచున్నారు

మం. శ్లో స యామిచ్ఛేత్కామయేత మేతి తస్యామర్థం నిష్ఠాయ ముఖేన ముఖగ్ం సన్ధాయో
పస్థమస్యా అభిమృశ్య జపేత్ అఙ్గాదఙ్గాత్సంభవసి హృదయా దధిజాయసే స
త్వమఙ్గ కషాయోఽసి దిగ్ధ విద్ధామివ మాదయే మా మమూం మయీతి [9]

తా - తన భార్య సంభోగమునకు ప్రీతిగానున్నదని తెలిసికొని ఉపస్థయందు జననేంద్రియమునుంచి ముఖమునకు ముఖము నానించి హస్తములతో యోనిని స్పృశించి యీ మంత్రమును పఠించవలెను — అంగా దంగాత్సంభవసి ఆ మంత్రార్థ మేమనగా ఓ రేతస్సా నీవు నాయొక్క శరీరావయవముల నుండి పుట్టుచున్నావు ముఖ్యముగా అన్నరసము నుండి హృదయము నుండి కలుగుచున్నావు అట్టి నీవు అవయవములయొక్క రసమైతివి కనుక నీవు విషముచే నిండిన బాణముతో కొట్టబడిన జింకవలెనె నా సంబంధమగు ఈ స్త్రీని స్వాధీనము చేయుమా

మం శ్లో అథయా మిచ్ఛేన్న గర్భం దధీతేతి తస్యామర్థం నిష్ఠాయ ముఖేన ముఖగ్ం సన్ధాయాభి
ప్రాణ్యా పాన్యాదిన్ద్రియేణ తే రేతసా రేత ఆదద ఇత్యరేతా ఏవ భవతి [10]

తా - పురుషుడు తన భార్య గర్భధారణ చేయరాదని కోరినచో పూర్వము చెప్పిన విధముగా భార్యయందు జననేంద్రియమునుంచి ముఖముతో ముఖమునుచేర్చి 'అభిప్రాణ్యాపాన్యాదిన్ద్రియేణతే రేతసా రేత ఆదదే' అను మంత్రమును జపించవలయును ఈ మంత్రాభిప్రాయ మేమనగా ముందుగా నిశ్వాసమును చేసి అపానమువలన నా ఇంద్రియముతో నీ రేతస్సుతోకూడా రేతస్సును గ్రహించుచున్నాను ఈ రీతిగా జపించిన యెడల అప్పుడే ఆ స్త్రీ రేతస్సు లేనిదై గర్భమును ధరించదు

మం శ్లో అథ చ యా మిచ్ఛేద్దధీతేతి తస్యామర్థం నిష్ఠాయ ముఖేన ముఖగ్ం సన్ధాయా పాన్యాభి ప్రాణ్యా దిన్ద్రియేణ తే రేతసా రేత ఆదధామీతి గర్భిణ్యేవ భవతి [11]

తా. ఆ పిమ్మట ఆ పురుషుడు తన స్త్రీని గర్భమును ధరించవలయునని కోరినచో ఆ స్త్రీ యందు జననేంద్రియమునుంచి ముఖముతో ముఖమును చేర్చి అపానమును విడిచి నిట్టూర్పుతో ఇంద్రియముచేత నీయొక్క రేతస్సుతో రేతస్సును ఉంచుచున్నానని మంత్రమును జపించవలయును ఆ స్త్రీ గర్భము కలది అగుచున్నది

మం శ్లో అథ యస్య జాయాయై జార స్స్యాత్తం చేద్ద్విష్యా దామపాత్రేఽగ్ని ముపసమాధాయ ప్రతిలోమగ్ం శరబర్హి స్తీర్త్వా తస్మిన్నే తా శ్శరభృష్టీః ప్రతిలోమా స్సర్పిషాక్తా జుహుయాన్మమ సమిద్ధే హౌషీః ప్రాణాపానౌ త ఆదదేఽసావితి మమ సమిద్ధేహౌషీః పుత్రపశూగ్ం స్త ఆదదే ఽ సావితి మమ సమిద్ధే హౌషీరిష్టా సుకృతే త ఆదదేఽసావితి మమ సమిద్ధే హౌషీ రాశా పరా కాశౌ త ఆదదేఽసావితి స వా ఏష నిరిన్ద్రియో విసుకృతోఽస్మాల్లో కాత్ప్రైతి య మేవం విద్వా న్బ్రాహ్మణ శ్శపతి తస్మా దేవం విచ్ఛ్రోత్రియ స్య దారేణ నో పహాసమిచ్ఛేదుత హ్యేవం విత్పరో భవతి [12]

తా. ఆ పిమ్మట ఆ గృహస్థ పురుషని భార్యకు జారు దెవడైన ఉన్నచో ద్వేషముతో ఆజార పురుషుని శిక్షించు పద్ధతిని వివరించుచున్నారు పంచ భూ సంస్కారయుతముగా పచ్చి మట్టిపాత్రలో అగ్నిని స్థాపించి విపరీత పద్ధతితో అనగా దక్షిణాగ్రముగా గాని పశ్చిమాగ్రముగాగాని కుశపృంతాలకు బర్హిస్సును పరచి వానిపై బాణాకారముగా ఉండే కుశాగ్రములను నేతితో తడిపి వాటి అగ్ర భాగాలను వ్యతిరేకదిశలో ఉంచి అంతకుపూర్వము సిద్ధపరచి ఉంచిన అగ్నిలో ఈ దిగువ అర్థము వచ్చే మంత్రాలు పఠించుచు నాలుగు ఆహుతులు ఇవ్వాలి ఈ నాలుగు మంత్రములకర్థమేమనగా నీవు నా సంబంధమగు యోషాగ్నియందు రేతస్సునుంచితివి కనుక నాకు శత్రువైన నీయొక్క ప్రాణాపానములను పశుపుత్రాదులను శ్రౌతస్మార్త కర్మములను ఆశా పరాకాశములను నేను గ్రహించుచున్నాను అని చెప్పు నాలుగు మంత్రములతో కిదపట శత్రునామమును ప్రత్యేక ప్రత్యేకముగా ఉచ్చరించుచు హోమమును చేయవలయును ఈ రీతిగా వాజపేయ యాగ సంపత్తు గల పురుషుడు తన భార్యతో సంభోగమును చేసిన శత్రువును శపించినయెడల ఆ శత్రువునకు ఇంద్రియములు పుణ్యకర్మములు నశించుచున్నవి మరణమునుగూడ పొందుచున్నాడు తెలిసినవాడు శ్రోత్రియునియొక్క భార్యతో పరిహాసముగాని సంభోగముగాని చేయగూడదు అట్లు చేసిన యెడల శత్రువై నశించుచున్నాడు (అభిచార కర్మ ఇక్కడ చెప్పబడినది)

మం. శ్లో అథ యస్య జాయామార్తవం విన్దేత్త్ర్యహం కగ్ంసేన పిబే ద హతవాసా నైనాం వృషలో న వృషల్యుపహన్యాత్త్రి రా త్రాన్త ఆప్లుత్య వ్రీహీనవ ఘాతయేత్ [13]

తా ఆ పిమ్మట ఋతుకాలమును తెలియజేయుచున్నాడు అతని భార్య ఋతుభావమును పొందినప్పుడు

మూడురోజులు కంచు గిన్నెలో జలపానము చేయవలయును. రజోదూషితమగల వస్త్రము ధరించియుండును గాన ఈ స్త్రీని శూద్రుడును, శూద్రస్త్రీయున్ను స్పృశించగూడదు. మూడు రాత్రులు వెళ్ళిన పిమ్మట స్నానముచేసినచో రజోదూషితముగాని వస్త్రముగలదిగా అగును. ఆ పిమ్మట స్నానముచేసిన ఆ స్త్రీని ధాన్యమును దంపుటకు వినియోగించవలయును.

మ. శ్లో॥ స య ఇచ్ఛేత్పుత్రో మే శుక్లో జాయేత వేద మనుబ్రువీత సర్వ మాయురియాదితి క్షీరౌదనం పాచయిత్వా సర్పిష్మన్త మశ్నీ యాతా మీశ్వరౌ జనయిత వై [14]

తా:- ఆ పురుషుడు నాకు తెల్లని పుత్రుడు కలుగుసుగాక! ఒక వేదమును అనుసరించి చెప్పునుగాక! పూర్ణాయుర్దాయమును పొందునుగాక! యని కోరినయెడల, ఆ బియ్యముతో క్షీరాన్నమును వండించి స్త్రీపురుషు లిద్దఱును భక్షించవలయును. ఈ రీతిగా భక్షించిరేని వారు అట్టి పుత్రుని పొందుటకు సమర్థులగుదురు.

మం. శ్లో॥ అథ య ఇచ్ఛేత్పుత్రో మే కపిలః పిఙ్గళో జాయేత ద్వౌ వేదా వనుబ్రువీత సర్వ మాయు రియాదితి దధ్యోదనం పాచయిత్వా సర్పిష్మన్త మశ్నీ యాతా మీశ్వరౌ జనయిత వై [15]

తా:- కపిలవర్ణము కలవాడును, పచ్చనిరంగుకలవాడునగు పుత్రుడు పుట్టునుగాక! రెండు వేదములను అనుసరించి చెప్పునుగాక! పూర్ణాయుస్సును పొందునుగాక! యని కోరినచో, ఆ దంపతులు దధ్యోదనము (పెరుగు అన్నము)తో నెయ్యికలిసి భక్షించవలెను. ఆ రీతిగా వారు భక్షించినచో, అట్టి పుత్రుని పొందుటకు సమర్థులగుచున్నారు.

మం. శ్లో॥ అథ య ఇచ్ఛేత్పుత్రో మే శ్యామో లోహితాక్షో జాయేత త్రీన్వేదా నను బ్రువీత సర్వమాయు రియాదిత్యుదోదనం పాచయిత్వా సర్పిష్మన్త మశ్నీ యాతా మీశ్వరౌ జనయితవై [16]

తా:- శ్యామవర్ణము లోహిత నేత్రములుగలవాడు జన్మించి, మూడు వేదములను అధ్యయనముచేసి పూర్ణాయుర్దాయము కలిగియుండవలెను, అని కోరిన దంపతులు, నీటితో బియ్యమును ఉడికించి ఆయన్నమును నెయ్యి కలిపి భక్షించవలెను. ఆ రీతిగా చేసినచో తాము వాంఛించిన పుత్రుడు జన్మించును.

మం. శ్లో॥ అథయ ఇచ్ఛే ద్దుహితా మే పణ్డితా జాయేత సర్వమా యు రియాదితి తిలౌదనం పాచయిత్వా సర్పిష్మన్త మశ్నీ యాతా మీశ్వరౌ జనయితవై [17]

తా:- పూర్ణాయుర్దాయము గలదియును, పాండిత్యము గలదియునగు కుమార్తె నాకు కలుగునుగాక! యని కోరెడు దంపతులు నువ్వుల పులగమును వండించి, నేతితో కలిపి భక్షించవలెను. ఆ దంపతులు అట్టి స్త్రీని కనుటకు సమర్థులగుదురు.

మం. శ్లో॥ అథ య ఇచ్ఛేత్పుత్రో మే పణ్డితో విగీతస్సమితింగమః శుశ్రూషితాం వాచం భాషితా జాయేత సర్వాన్వేదా ననుబ్రువీత సర్వమాయురియాదితి మాగ్ంసౌదనం పాచయిత్వా సర్పిష్మన్త మశ్నీయాతా మీశ్వరౌ జనయితవా ఔక్షేణవాఽఽర్షభేణ వా [18]

తా:- పండితుడును, ప్రసిద్ధుడును, సభలలో మనోహరమైన వాక్యములను పలికెడివాడునగు కుమారుడు కలుగునుగాక ! (ఆ పుత్రుడు) సమస్త వేదములను అనుసరించి అధ్యయనము చేయునుగాక ! సంపూర్ణాయుస్సును పొందునుగాక ! యని ఆ దంపతులు కోరుచో, అధిక వయస్సుగల యెద్దు మాంసముతో మాంసాన్నమును వండించి నెయ్యి కలిపి(స్త్రీపురుషులు)భక్షించవలయును. ఆ స్త్రీపురుషులు అట్టి పుత్రుని కనుటకు సమర్థులగుదురు. (ఈ మంత్రము మాంసాహారమును భుజించువారి నిమిత్తము చెప్పబడినది.)

మం. శ్లో॥ అథాభిప్రాతరేవ స్థాలీపాకావృతాజ్యం చేష్టిత్వా స్థాలీపాకస్యోపఘాతం జుహో త్యగ్నయే స్వాహా అనుమతయే స్వాహా దేవాయ సవిత్రే సత్యప్రసవాయ స్వాహేతి హుత్వోద్ధృత్య ప్రాశ్నాతి ప్రాశ్యేతరస్యాః ప్రయచ్ఛతి ప్రక్షాళ్య పాణీ ఉద పాత్రం పూరయిత్వా తేనైనాం త్రిరభ్యుక్షతి ఉత్తిష్ఠాతో విశ్వావసోఽన్యామిచ్ఛ ప్రపూర్వ్యాం సంజాయాం పత్యా సహేతి [19]

తా:- ఆ పిమ్మట నాలుగవ రోజున నిత్యకృత్యాలను తీర్చుకొని, ఉదయమే దంపించి ఉంచుకున్న బియ్యముతో స్థాలీపాక విధానముతో, ఘృతసంస్కారము చేయవలెను. గిన్నెలో నుండి కొద్దికొద్దిగా అన్నాన్ని తీసికొని "అగ్నయే స్వాహా, అనుమతయే స్వాహా, దేవాయ సవిత్రే సత్యప్రసవాయ స్వాహా" మొదలైన మంత్రములతో మూడు ప్రధాన ఆహుతులను ఈయవలెను. ఆహుతుల నొసంగి, మిగిలియున్న శేషాన్నమును (చరువును) ముందుగా భర్త భుజించవలెను. మిగిలిన ఉచ్ఛిష్టాన్నమును తన భార్యకు ఇచ్చుచున్నాడు. చేతులను కడుగుకొని ఉదకపాత్రను నింపించి ఆ ఉదకమునేత భార్యను "ఉత్తిష్ఠాతో విశ్వావసో" అను మంత్రమును చెప్పి 8 సార్లు ప్రోక్షించుచున్నాడు. ఈ మంత్రార్థమేమనగా ఓ విశ్వావసు అను గంధర్వుడా! నీవు ఈ నా భార్య సమీపమునుండి లేచిపొమ్ము: వయోవంతురాలై తన భర్తతో క్రీడించుచున్న భార్యను కోరుము అని.

మం. శ్లో॥ అథైనామభిపద్యతే అమోఽహమస్మి సా త్వగ్ం సా త్వమస్యమోఽహం సామాహ మస్మి ఋక్త్వం ద్యౌరహం పృథివీ త్వం తావేహి సగ్ంరభావహై సహ రేతో దధా వహై పుగ్ంసే పుత్రాయ విత్తయ ఇతి [20]

తా:- అనంతరము భర్త తన అభిమతము ప్రకారము భార్యతోగూడ క్షీరాన్నాదులను భుజించి శయనించ

పలెను. ఆ సమయమున "అమోఽహమస్మి" మొదలగు మంత్రములను పఠించుచు భార్యను ఆలింగనము చేసికొనవలెను. ఆ మంత్రార్థము ఈ రీతిగానున్నది. – "ఓ దేవీ! నేను ప్రాణమును నీవు వాక్కువు: ప్రాణమునకు వాక్కు స్వాధీనమైనట్లు నీవు నాకు అధీనమైనావు. నేను సామవేదము, నీవు ఋగ్వేదము: సామవేదమునకు ఋగ్వేద మాధారమైనట్లు నాకు నీవాధారమైయుంటివి. నేను అంతరిక్షము, నీవు భూమివి; భూమ్యంతరిక్షములు లోకమునకు తల్లితండ్రులైనట్లు మనము పుత్రులకు తల్లిదండ్రులమైయున్నాము. అందువలన నీవురమ్ము, మనమిద్దఱమును కూడి ఉత్తమ పుత్రోత్పత్తికొఱకు ప్రయత్నమును చేయుదము. రేతస్సును ధరించుదము." (అని చెప్పి ఆ పురుషుడు భార్యను కౌగలించుకొనుచున్నాడు).

మం. శ్లో॥ అథాస్యా ఊరూ విహాపయతి విజిహీథాం ద్యావాపృథివీ ఇతి తస్యామర్థం నిష్ఠాయ ముఖేన ముఖగ్ం సన్ధాయ త్రిరేనామనులోమా మనుమార్ష్టి విష్ణుర్యోనిం కల్పయతు త్వష్టా రూపాణి పిగ్ంశతు। ఆసిఞ్చతు ప్రజాపతిర్ధాతా గర్భం దధాతు తే। గర్భం దేహి సినీవాలి గర్భందేహి పృథుష్టుకే॥ గర్భం తే అశ్వినౌ దేవావాధత్తాం పుష్కర స్రజౌ [21]

తా:- ఆ పిమ్మట ఆ పురుషుడు ఓ భూమ్యంతరిక్షములారా! వియోగమును పొందుమీయని, ఈ స్త్రీయొక్క తొడలను విడతీయుచున్నాడు. ఆ స్త్రీయందు జననేంద్రియమునుంచి, తన ముఖమును భార్యయొక్క ముఖములో కలిపి, మూడు పర్యాయములు తల్లక్రిందుగా, (శిరస్సు మొదలుకొని), విష్ణుర్యోనిం అను మంత్రమును చెప్పుచు అనుసరించి స్పృశించుచున్నాడు. విష్ణుభగవానుడు నీకు సంతానోత్పాదనమునకు సమర్థమైన భగమును కల్పించుగాక. త్వష్టయను సూర్యుడు, రూపములను చేయునుగాక! ప్రజాపతి ఆ రూపముతో నీయందు రేతస్సును ఉంచునుగాక! సూత్రాత్మ నీయొక్క గర్భమును కాపాడుగాక! దర్శనార్హమగు ఓ దేవతా! గర్భమును ధరించుము! స్తోత్రరూపమైన ఓ దేవతా! గర్భమును ధరించుము! అశ్వినీపుత్రులగు అశ్వినీ దేవతలు నీకు గర్భమును ధరించుదురుగాక!

మం. శ్లో॥ హిరణ్మయీ అరణీ యాభ్యాం నిర్మన్థతామశ్వినౌ। తంతే గర్భం హవామ హే దశమే మాసి సూతవే। యథాఽగ్నిగర్భా పృథివీ యథా ద్యౌరిన్ద్రేణ గర్భిణీ। వాయుర్దిశాం యథా గర్భ ఏవం గర్భం దధామి తేఽ సావితి [22]

తా:- అరణులు తేజోరూపమైనవి. ఏ అరణులచేత అశ్వినీదేవతలు మథింపబడిరో, అట్టి నీయొక్క గర్భమును పదియవమాసమునందు ప్రసవించుటకు నీయందు హోమము చేయుచున్నాను. అగ్నిని భూమి ధరించిన రీతిగా దేవేంద్రుని స్వర్గము గర్భములో ధరించినట్లు, దిక్కులు వాయువును గర్భములో ధరించినరీతిగా, నీ గర్భములో ఈ పుత్రుని ఆ ధానము చేయుచున్నాను. (స్త్రీయొక్క నామము నుచ్చరించి ఆ పురుషుడు తన రేతస్సును స్త్రీయందుంచుచున్నాడు).

మం. శ్లో॥ సోష్యన్తీమద్భిరభ్యుక్షతి। యథా వాయుః పుష్కరిణీగ్ం సమిఙ్గయతి సర్వతః। ఏవా తే గర్భ ఏజతు సహైతు జరాయుణా ఇన్ద్రస్యాయం వ్రజః కృతః సార్గళ స్సపరిశ్రయః। తమిన్ద్ర నిర్జహి గర్భేణ సావరాగ్ం స హేతి [23]

తా:- భర్తయైన పురుషుడు ప్రసవసమయములో స్త్రీని "యథా వాయుః పుష్కరిణీం" అను మంత్రమును చెప్పుచు, జలములతో ప్రోక్షించుచున్నాడు. ఈ మంత్రమునకు అర్థము:- వాయువు, స్వరూపమునకు హానిచేయకుండ నెట్లు తటాకము నంతటను సంచలింపజేయునో, అదే రీతిగా గర్భము చలించి మావితోగూడ బైటకువచ్చునుగాక! ప్రాణమార్గము గర్భాధానకాలమున మావితోగూడుకొని యున్నది. ఆ మార్గముద్వారా, ఓ ప్రాణమా! నీవు గర్భముతో గూడా బయటకు వెడలిరమ్ము! ఈ మంత్రోచ్చారణమును చేయుచు ప్రసవాభిముఖురాలైన స్త్రీని జలములతో ప్రోక్షించవలయును.

మం. శ్లో॥ జాతేఽగ్ని ముప సమాధాయాఙ్క ఆధాయ కగ్ంసే పృష దాజ్యగ్ం సన్నీయ పృషదాజ్యస్యోపఘాతం జుహోతి। అస్మిన్ సహస్రం పుష్యాసమేధమానః స్వేగృహే। అస్యోపసద్యాం మాఛేత్సీత్ ప్రజయా చ పశుభిశ్చ స్వాహా। మయి ప్రాణాగ్ం స్త్వయి మనసా జుహోమి స్వాహా। యత్కర్మణా త్యరీరిచం య ద్వా న్యూన మిహాకరం। అగ్నిష్టత్స్విష్టకృద్విద్వాం త్స్విష్టగ్ం సుహుతం కరోతు న స్స్వాహేతి [24]

తా:- భర్తయైన ఆ పురుషుడు జాతకర్మమునందు, అగ్నిని వేల్చి, గిన్నెయందు పృషదాజ్యము (నేతితో గలిపిన పెరుగు) నుంచి తొడయందుంచుకొని పృషదమను పేరుగల ఆజ్యమునకు హోమార్హమగు సంస్కారమును చేయుచున్నాడు. ఈ నా గృహమునందు నేనే పుత్రరూపముతో వృద్ధిపొందినవాడనై, వేలాదిమనుష్యులను పోషించుదునుగాక! ఈ నా పుత్రునియొక్క వంశపరంపరలో సంతానముతో, పశువులతో, సంపదలతో ఎడతెగకయుండునుగాక! (స్వాహా=ఇది హోమము సూచించునది). నాయందలి ప్రాణములను, నీయందు మనస్సుతో హోమము చేయుచున్నాను. (స్వాహా) ఈ కర్మలో నేను అతిక్రమించి చేసిన దానిని కొంచెముగా చేసినదానిని విద్వాంసుడగు అగ్ని ప్రియమును చేయువాడై, ఆశీర్వదించునుగాక!

మం. శ్లో॥ అథాస్య దక్షిణం కర్ణ మభినిధాయ వాగ్వాగితి త్రిః అథ దధి మధు ఘృతగ్ం సన్నీయానన్తర్హితేన జాతరూపేణ ప్రాశయతి। భూస్తే దధామి। భువస్తే దధామి। సువస్తే దధామి। భూర్భువస్సువ స్సర్వం త్వయి దధామీతి [25]

తా:- ఆ పిమ్మట ఆ పురుషుడు ఈ పుత్రునియొక్క కుడిచెవియందు ముఖమునుంచి వాక్ వాక్ వాక్ అని మూడుసార్లు జపించవలెను. అనంతరము పెరుగును, తేనెను, నేతిని, కలిపి బంగారు చెంచాతో కుమారునికి తినిపించుచున్నాడు. భూః అను వ్యాహృతిని చెప్పుచు, భువః అను వ్యాహృతిని చెప్పుచు, సువః అను వ్యాహృతిని చెప్పుచు, నీయందు ఉంచుచున్నాను. భూర్భువస్సువః అను వ్యాహృతులను మూడిని చెప్పుచు సమస్తమును నీయందు ఉంచుచున్నానని, చెప్పి పుత్రునికి తినిపించుచున్నాడు.

మం. శ్లో॥ అథాస్య నామ కరోతి వేదోఽసీతి తదస్య తద్గుహ్య మేవ నామ భవతి [26]

తా:- ఆ పిమ్మట పురుషుడు ఈ పుత్రునికి వేదమని నామకరణము చేయుచున్నాడు. ఈ పుత్రునికి పెట్టిన ఆ వేదము అనుపేరు మిక్కిలి రహస్యమైయున్నది. అందుచే ఆ పేరుతో లోకమునందు వ్యవహారము లేకయున్నది.

మం. శ్లో॥ అథైనం మాత్రే ప్రదాయ స్తనం ప్రయచ్ఛతి యస్తే స్తనశ్శ శయో యో మయో భూ ర్యోరత్నధా వసువిద్యస్సుదత్రః। యేన విశ్వా పుష్యసి వార్యాణి సరస్వతి తమిహ ధాతవే కరితి [27]

తా:- ఆ పిమ్మట పుత్రుని తల్లి ఒడిలోనుంచి "యస్తేస్తనః" అను మంత్రములను పఠించి పిల్లవానికి స్తన్యము నిప్పించవలెను. ఈ మంత్రార్థ మిట్లున్నది. – "ఓ దేవీ! సరస్వతీ! నీ స్తనములు క్షీరమునకు అక్షయభాండములు. ఆ క్షీరమే జీవనాధారముగా దేవాది సమస్తభూతములను పోషించుచున్నది. నీయొక్క క్షీరస్తనమును ఈ నా పుత్రునకు పానముచేయుటకు నాభార్యయొక్క స్తనములో ప్రవేశపెట్టుము" అని ప్రార్థించుచు పుత్రునికి స్తన్యము నిప్పించవలెను.

మం. శ్లో॥ అథాస్య మాతర మభిమన్త్రయతే। ఇలాసి మైత్రావరుణీ వీరే వీర మజీజనత్। సాత్వం వీరవతీ భవ యాస్మాన్ వీరవతోఽకరదితి। తం వా ఏత మాహురతి పితా బతా భూరతి। పితామహో బతా భూః పరమాం బత కాష్ఠాం ప్రాపచ్ఛ్రియా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం విదో బ్రాహ్మణస్యపుత్రో జాయత ఇతి [28]

తా:- ఆ పిమ్మట "ఇలాఽసి" అను మంత్రములను పఠించుచు, పుత్రునితల్లిని అభిమంత్రించవలెను. ఓ అరుంధతీ! నేను నిమిత్తమగుచుండగా వీరుడగు పుత్రుని కంటివి. స్తుతించదగినదానవు. మమ్ములను వీరులైనపుత్రులు కలవారినిగా చేసితివి. ఇప్పుడు వీరపుత్రులు కలదానవు కమ్ము! ఇట్టి వీరపుత్రుని కని, నన్నుగూడ వీరునిగా చేసితివి. బ్రహ్మవేత్తలు ఈ నా పుత్రునిగూర్చి, ఓ పుత్రుడా! నీవు తండ్రిని, తాతను మించిన వాడవైతివి. ఆశ్చర్యమని స్తుతించుచున్నారు. బ్రాహ్మణ పుత్రుడు సంపదచేతను, యశస్సువలనను బ్రహ్మతేజస్సుచేతను, గొప్పస్థితిని పొంది ప్రశంసా పాత్రుడగుచున్నాడు.

అష్టమాధ్యాయః — పంచమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ వగ్ంశః। పౌతిమాషీ పుత్రః కాత్యాయనీ పుత్రాత్ కాత్యాయనీ పుత్రో గౌతమీ పుత్రా ద్గౌతమీ పుత్రో భారద్వాజీ పుత్రా ద్భారద్వాజీ పుత్రః పారాశరీపుత్రా త్పారాశరీపుత్ర ఔపస్వస్తీపుత్రా దౌపస్వస్తీపుత్రః పారాశరీపుత్రా త్పారాశరీపుత్రః కాత్యాయనీ పుత్రాత్కాత్యాయనీ పుత్రః కౌశికీపుత్రా త్కౌశికీ పుత్ర ఆలమ్బీ పుత్రాచ్చాలంబీపుత్రః వైయాఘ్రపదీపుత్రాచ్ఛ వైయాఘ్రపదీ పుత్రః కాణ్వీపుత్రాచ్ఛ కాణ్వీ పుత్ర కాపీపుత్రాచ్ఛ కాపీ పుత్రః [1]

మం. శ్లో॥ ఆత్రేయీ పుత్రా దాత్రేయీపుత్రో గౌతమీపుత్రా ద్గౌతమీపుత్రో భారద్వాజీపుత్రా
ద్భారద్వాజీ పుత్రః పారాశరీపుత్రాత్పారాశరీ పుత్రో వాత్సీపుత్రా ద్వాత్సీపుత్రః పారా
శరీపుత్రాత్పారాశరీపుత్రో వార్కారుణీ పుత్రాద్వార్కారుణీపుత్రో వార్కారుణీపుత్రా
ద్వార్కారుణీపుత్ర ఆర్తభాగీ పుత్రాదార్తభాగీ పుత్రః శౌంగీపుత్రాచ్ఛౌంగీపుత్రః సాఙ్కృతీ
పుత్రా త్సాఙ్కృతీపుత్ర ఆలమ్బాయనీ పుత్రా దాలమ్బాయనీపుత్ర ఆలమ్బీపుత్రా
దాలమ్బీపుత్రో జాయన్తీ పుత్రా జ్జాయన్తీపుత్రో మాణ్డూకాయనీపుత్రాన్మాండూకాయనీ
పుత్రో మాండూకీ పుత్రాన్మాండూకీపుత్రః శాణ్డిలీపుత్రాచ్ఛాణ్డిలీపుత్రో రాథీతరీపుత్రా ద్రాథీ
తరీ పుత్రో భాలుకీ పుత్రా ద్భాలుకీ పుత్రః క్రౌఞ్చికీ పుత్రాభ్యాం క్రౌఞ్చికీ పుత్రౌ
వైదృభతీ పుత్రాద్వైదృభతీ పుత్రః కార్శకేయీ పుత్రా త్కార్శకేయీ పుత్రః ప్రాచీన
యోగీపుత్రా త్ప్రాచీనయోగీపుత్రః సాఞ్జీవీ పుత్రాత్సాఞ్జీవీ పుత్రః ప్రాశ్నీపుత్రాదాసురి
వాసినః ప్రాశ్నీపుత్ర ఆసురాయణా దాసురాయణ ఆసురే రాసురిః [2]

మం. శ్లో॥ యాజ్ఞవల్క్య ద్యాజ్ఞవల్క్య ఉద్దాలకా దుద్దాలకో ఽరుణాదరుణ ఉపవేశే రుపవేశిః
కుశ్రేః కుశ్రి ర్వాజశ్రవసో వాజశ్రవ జిహ్వావతో వాధ్యో గాజ్జిహ్వావాన్ వాధ్యోగో ఽ
సితాద్వార్ష గణాదసితో వార్షగణో హరి తాత్కశ్యపాద్ధరితః కశ్యపః శిల్పాత్క శ్య
పాచ్ఛిల్పః కశ్యపః కశ్యపాన్నై ధ్రువేః కశ్యపో నైధ్రువిర్వాచో వాగమ్భిణ్యా
అమ్భిణ్యా దిత్యాదాదిత్యాత్తానీమాని శుక్లాని యజూగ్ంషి వాజసనేయేన యాజ్ఞ
వల్క్యనాఖ్యాయన్తే [3]

మం. శ్లో॥ సమానమా సాఞ్జీవీ పుత్రాత్సాఞ్జీవీ పుత్రో మాణ్డూకాయనే ర్మాణ్డూకాయనిః మాణ్డ
వ్యాన్మాణ్డవ్యః కౌత్సాత్కౌత్సో మాహిత్థేర్మాహిత్థిః వామకక్షాయణా ద్వామకక్షాయణః
శాణ్డిల్యాచ్ఛాణ్డిల్యో వాత్స్యాద్వాత్స్యః కుశ్రేః కుశ్రిః యజ్ఞ వచసో రాజ స్తమ్బాయనా
ద్యజ్ఞవచా రాజస్తమ్బాయనస్తురాత్కావషేయాత్తురః కావషేయః ప్రజాపతేః ప్రజాపతి
ర్బ్రహ్మణో బ్రహ్మస్వయమ్భు బ్రహ్మణే నమః [4]

ఇతి వాజసనేయకే బృహదారణ్యకోపనిషది షష్ఠోఽధ్యాయః (బృహదారణ్యకోపనిషత్సమాప్తా)

తా:- (1-2-3-4) (బ్రహ్మవిద్యావేత్తలయొక్క వంశము చెప్పబడుచున్నది.) పౌతిమాషియను స్త్రీయొక్క కుమారుడు కాత్యాయని పుత్రునివలనను, కాత్యాయనీపుత్రుడు గౌతమీపుత్రునివలనను, గౌతమీపుత్రుడు భారద్వాజీ పుత్రుని వలనను, భారద్వాజీపుత్రుడు పారాశరీ పుత్రునివలనను, పారాశరీపుత్రుడు ఔపస్వస్తి పుత్రునివలనను, ఔపస్వస్తీపుత్రుడు పారాశరి పుత్రునివలనను, పారాశరిపుత్రుడు కాత్యాయనీ పుత్రునివలనను, కాత్యాయనీపుత్రుడు కౌశికీ పుత్రునివలనను, కౌశికీపుత్రుడు ఆలమ్బిపుత్రునివలనను, వైయాఘ్రపదియను స్త్రీయొక్క పుత్రునివలనను, వైయాఘ్రపదపుత్రుడు కాణ్వీయను స్త్రీయొక్క కుమారుని వలనను, కాపీయను స్త్రీయొక్క పుత్రునివలనను, కాపీయను స్త్రీయొక్క పుత్రుడు ఆత్రేయీ యను స్త్రీయొక్క పుత్రునివలనను, ఆత్రేయియను స్త్రీ పుత్రుడు గౌతమీ యను స్త్రీయొక్క పుత్రునివలనను, గౌతమీ పుత్రుడు భారద్వాజీ యను స్త్రీయొక్క పుత్రునివలనను. భారద్వాజీ పుత్రుడు పారాశరీ యను స్త్రీయొక్క పుత్రునివలనను, పారాశరీ పుత్రుడు వాత్సియను స్త్రీయొక్క పుత్రునివలనను, వాత్సి పుత్రుడు పారాశరి యను స్త్రీయొక్క పుత్రునివలనను, పారాశరి పుత్రుడు వార్కారుణీ యను స్త్రీయొక్క పుత్రుని వలనను, వార్కారుణీ పుత్రుడు వార్కారుణీ యను ఇంకొక స్త్రీయొక్క పుత్రునివలనను, వార్కారుణీ పుత్రుడు ఆర్తభాగీ యను స్త్రీయొక్క పుత్రునివలనను. ఆర్తభాగీ పుత్రుడు శౌఙ్గీయను స్త్రీయొక్క పుత్రునివలనను, శౌంగీ పుత్రుడు సాఙ్కృతి యను స్త్రీయొక్క పుత్రునివలనను. సాఙ్కృతి పుత్రుడు ఆలమ్బాయనీ యను స్త్రీయొక్క పుత్రునివలనను, ఆలమ్బాయని పుత్రుడు ఆలమ్బియను స్త్రీయొక్క పుత్రునివలనను, ఆలమ్బిపుత్రుడు జాయన్తియను స్త్రీయొక్క పుత్రునివలనను, జాయన్తీపుత్రుడు మాండుకాయని యను స్త్రీయొక్క పుత్రునివలనను, మాండుకాయని స్త్రీయొక్క పుత్రుడు మాండుకియను స్త్రీయొక్క పుత్రునివలనను, మాండుకి పుత్రుడు శాణ్డిలియను స్త్రీయొక్క పుత్రునివలనను, శాణ్డిలి పుత్రుడు రాథీతరియను స్త్రీయొక్క పుత్రునివలనను, రాథీతరీ పుత్రుడు భాలుకి యను స్త్రీయొక్క పుత్రునివలనను, భాలుకిపుత్రుడు క్రౌఞ్చికియను స్త్రీయొక్క పుత్రులిద్దఱివలనను, క్రౌఞ్చికీపుత్రులు వైదృభతియను స్త్రీయొక్క పుత్రునివలనను, వైదృభతి పుత్రుడు కార్శకేయీ యను స్త్రీయొక్క పుత్రునివలనను, కార్శకేయి పుత్రుడు ప్రాచీనయోగియను స్త్రీయొక్క పుత్రునివలనను, ప్రాచీనయోగి పుత్రుడు సాంజీవీయను స్త్రీయొక్క పుత్రునివలనను, సాంజీవీయను పుత్రుడు ప్రాశ్నీయను స్త్రీయొక్క పుత్రునివలనను, ఆసురివాసియను వానివలనను, ప్రాశ్నీయను స్త్రీయొక్క పుత్రుడు ఆసురాయణుడను వానివలనను, (ఇంతవఱకు స్త్రీ ప్రాధాన్యతతో పురుషులు నిర్దేశింపబడిరి).

ఆసురాయణుడనువాడు ఆసురియను వానివలనను ఆసురియను ముని యాజ్ఞవల్క్య ఋషివలనను, యాజ్ఞవల్క్యుడు ఉద్దాలకునివలనను, ఉద్దాలకుడు అరుణునివలనను, అరుణుడు ఉపవేశిమునివలనను, ఉపవేశియను ముని కుశ్రియనువానివలనను, కుశ్రిముని వాజశ్రవసునివలనను, వాజశ్రవు జిహ్వావంతునివలనను, వాధ్యోగుడను వానివలనను, జిహ్వావంతుడును వాధ్యోగుడును, అసితుడను వానివలనను, వార్షగణుడనుమునివలనను, అసితుడనువాడును, వార్షగణుడనువాడును హరితుడనువానివలను, కశ్యపునివలనను, హరితుడును కశ్యపుడును శిల్పుడనువానివలనను, ఇంకొక కశ్యపుని వలనను, శిల్పుడును, కశ్యపుడును, ఇంకొక కశ్యపునివలనను, వైధ్రువుడనువానివలనను, కశ్యపుడు వైధ్రువియనుముని వాక్కు వలనను, వాక్కు అంభిణివలనను, అంభిణి సూర్యునివలనను, ఆ ప్రసిద్ధములైన ఈ శుక్ల యజుస్సులు వాజసనేయ శాఖాధ్యేతయగు యాజ్ఞవల్క్యునివలనను, సూర్యునివలనను బోధింపబడుచున్నవి. (ఈ వాజసనేయ శాఖలయందు బ్రహ్మ మొదలు సాంజీవి పుత్రుని వఱకు ఒక వంశము). సమానమాసుడు సాంజీవీయనుస్త్రీయొక్క పుత్రునివలనను, సాంజీవీ పుత్రుడు మాండూకాయని వలనను, మాండూకాయని మాండవ్యునివలనను, మాండవ్యుడు కౌత్సునివలనను, కౌత్సుడు

మహిత్థియను ముని వలనను, మాహిత్థి యను ముని వామకక్షాయణుడను వానివలనను, వామకక్షాయణుడు శాండిల్యుని వలనను, శాండిల్యుడు, వాత్స్యునివలనను, వాత్స్యుడు కుశ్రియను వానివలనను, కుశ్రియనుముని యజ్ఞవచసుడను వానివలనను, రాజస్తంబాయనుడను వానివలనను, యజ్ఞవచసుడనువాడును, రాజస్తంబాయనుడనువాడును, తురయను వానివలనను, కావషేయుడను మునివలనను, తురుడనువాడు కావషేయుడనువాడును హిరణ్యగర్భునివలనను, ప్రజాపతి బ్రహ్మమువలనను, (వేదమువలనను), బ్రహ్మ స్వకీయముగా బుట్టినది. నిత్యబ్రహ్మమునకు నమస్కారము. (ఈ పరబ్రహ్మవిద్య ఈ విధముగా బ్రహ్మ మొదలుకొని క్రమముగా అధికార తారతమ్యముతో భూమియందు ప్రవర్తించి నది. అట్టి పరబ్రహ్మవిద్యకు నమస్కారము చేయుచున్నాము.)

(బృహదారణ్యకోపనిషత్తు సమాప్తము) (శుక్ల యజుర్వేద శాంతిపాఠము పేజీ 12 చూడుము.)

(విద్వచ్ఛ్రీ సోమయాజుల వేంకట శివశాస్త్రిగారు 1889 - 90 ప్రాంతమున బృహదారణ్యకోపనిషత్తునకు అద్భుతముగా తాత్పర్య వ్యాఖ్యానములను వ్రాసి యున్నారు. శ్రీ శాస్త్రిగారి తాత్పర్య వ్యాఖ్యానముల ననుసరించియే ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాయబడియున్నవి.)

బ్రహ్మోపనిషత్-11

(కృష్ణయజుర్వేదాంతర్గతము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 13 చూడుము)

మం. శ్లో॥ ఓం బ్రహ్మ కైవల్య జాబాల శ్వేతాశ్వో హంస ఆరుణిః గర్భో నారా యణో హంసో బిందు నాద శ్శిర శ్శిఖా, ఏతా స్త్రయోదశ॥ ఓం [1]

తా:- ఓం=ప్రణవము. ఈ తెలిపిన 13 ఉపనిషత్తులు బ్రహ్మోపనిషత్తునకు సంబంధించినవి: 1. బ్రహ్మ 2. కైవల్య, 3. జాబాల, 4. శ్వేతాశ్వ, 5. హంస, 6. ఆరుణి, 7. గర్భ, 8 నారాయణ, 9. హంస, 10. బిందు, 11. నాద, 12. శిరః, 13. శిఖా.

మం. శ్లో॥ అథాస్యపురుషస్య చత్వారి స్థానాని భవంతి, నాభిర్ హృదయం కంఠం మూర్ధాచ, తత్ర చతుష్పాదం బ్రహ్మ విభాతి, జాగరితే బ్రహ్మ స్వప్నే విష్ణు స్సుషుప్తౌ రుద్ర స్తురీయ మక్షరమ్॥ [2]

తా:- పిమ్మట ఈ పూర్ణపురుషుడగు పరబ్రహ్మమునకు నాభి, హృదయము, కంఠము, శిరస్సు - అను నాలుగు స్థానములు గలవు. ఆ నాలుగు స్థానములయందును పరబ్రహ్మ నాలుగు పాదములుగా ప్రకాశించుచున్నది. జాగ్రదవస్థలో చతుర్ముఖ బ్రహ్మగాను, స్వప్నావస్థలో విష్ణువుగాను, సుషుప్తిలో రుద్రుడుగాను, తురీయములో పరమాత్మగాను ప్రకాశించుచున్నది.

మం. శ్లో॥ స ఆదిత్యో విష్ణు శ్చేశ్వర శ్చ, స్వయ మమనస్క మశ్రోత్ర మపాణిపాదం జ్యోతి ర్విదితమ్, యత్ర లోకానలోకా దేవా నదేవా వేదా నవేదా యజ్ఞా నయజ్ఞా మాతా

నమాతా పితా న పితా స్నుషా న స్నుషా చాండాలో నచాండాలః పౌల్కసో నపౌల్కస శ్శ్రమణో నశ్రమణస్తాపసో న తాపస ఏక మేవ తత్పరం బ్రహ్మ విభాతి నిర్వాణమ్॥ [3]

తా:- సూర్యభగవానుడు, విష్ణువు, ఈశ్వరుడును, ఆ పరమాత్మయే. ఆ యాత్మ, మనస్సులేనిదిగ, శ్రవణేంద్రియము లేనిదిగ, హస్త పాదములు లేనిదిగ జ్యోతిస్స్వరూపముగ తెలియబడుచున్నది. - ఏ పరమాత్మ యందు లోకములు లోకములుగా లేవో, దేవతలు దేవతలుగాలేరో, వేదములు వేదములుగావో, యజ్ఞములు యజ్ఞములు గావో, తల్లి తల్లిగాదో, తండ్రి తండ్రిగాడో, కోడలు కోడలుగాదో, చండాలుడు చండాలుడుగాడో, పౌల్కసుడు పౌల్కసుడుగాడో, సన్యాసి సన్యాసిగాడో, తపస్వి తపస్విగాడో, అట్టి పరబ్రహ్మము అఖండముగా నిర్వాణ స్వరూపముగా ప్రకాశించుచున్నది.

మం. శ్లో॥ న తత్ర దేవా ఋషయః పితర ఈశతే ప్రతిబుద్ధ్య స్సర్వవిద్యేతి, హృదిస్థా దేవతా స్సర్వా హృది ప్రాణాః ప్రతిష్ఠితాః హృది ప్రాణాశ్చ జ్యోతిశ్చ త్రివృత్సూత్రం చ తద్విదు రితి, హృది చైతన్యే తిష్ఠతి [4]

తా:- ఆ పరమాత్మను దేవతలును మహర్షులును నిర్ణయించలేరు. సర్వజ్ఞుడగు జ్ఞాని ఆ పరబ్రహ్మమును తెలిసికొని బ్రహ్మమును అనుభవించుచున్నాడు. – సమస్తములగు నింద్రియములు (ఇంద్రియ దేవతలు) హృదయము నందున్నవి. ప్రాణాపాన వ్యానోదాన సమానములను పంచప్రాణములును హృదయమునందు ప్రతిష్ఠింపబడియున్నవి. హృదయములోనున్న ఆ పంచప్రాణములును, జ్యోతిస్వరూపమగు ఆత్మయు, ఇంద్రియప్రాణ తేజస్సుల స్వరూపమగు సూత్రాత్మయు (యజ్ఞోపవీతమును) ఆ పరమాత్మయేయని బ్రహ్మజ్ఞానులు తెలిసికొనుచున్నారు. జ్యోతిస్వరూపమగు సూత్రాత్మ (యజ్ఞోపవీతము) జ్ఞానాత్మయగు బుద్ధిగుహలోనున్నది.

మం. శ్లో॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్, ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బల మస్తు తేజః॥ [5]

తా:- సృష్టికర్తయైన బ్రహ్మతో జన్మించినదియు, శ్రేష్ఠమైనదియు, పవిత్రమైనదియు, ఆయుర్దాయమును వృద్ధిచేయునదియు, అన్నిటికంటె ముందుగా పుట్టినదియునగు సూత్రమును (యజ్ఞోపవీతమును) తెలిసికొనుము. పరిశుద్ధమును, దృఢమును, జ్యోతిస్వరూపమునగు యజ్ఞోపవీతము ప్రాప్తించునుగాక!

మం. శ్లో॥ సశిఖం వపనం కృత్వా బహిస్సూత్రం త్యజే ద్బుధః, యదక్షరం పరం బ్రహ్మ తత్సూత్ర మితి ధారయేత్, సూచనాత్సూత్ర మిత్యాహుస్సూత్రం నామ పరంపదమ్, తత్సూత్రం విదితం యేన స విప్రో వేదపారగః॥ [6]

తా.. బుధుడు జుట్టుతోగూడ కేశఖండనము చేయించుకొని బాహ్యకర్మ నిమిత్తము శరీరమున ధరించి యున్న యజ్ఞోపవీతమును తీసివేయవలెను అక్షరపరబ్రహ్మమనే యజ్ఞోపవీతముగా భావించి ధరించవలెను. ఈ యజ్ఞోపవీతము పరమాత్మను తెలియజేయుచుండుటవలన సూత్రమని బుధులు చెప్పుదురు సూత్రాత్మరూపములోనున్న ఈ యజ్ఞోపవీతమే మోక్షస్వరూపమైనది

మం శ్లో యేన సర్వమిదం ప్రోతగ్ం సూత్రే మణిగణా ఇవ తత్సూత్రం ధారయేద్యోగీ
యోగవిత్తత్త్వదర్శివాన్, బహి స్సూత్రం,త్యజే ద్విద్వాన్ యోగముత్తమ మాస్థితః,
బ్రహ్మభావ మిదం సూత్రం ధారయే ద్య స్సచేతనః [7]

తా - ఈ సర్వ ప్రపంచము (సూత్రమునందున్న) మణుల రీతిగా ఏ సూత్రములో గ్రుచ్చబడియున్నదో, అట్టి పరమాత్మ సూత్రమును యోగవేత్తయు బ్రహ్మవేత్తయునగు యోగి ధరించుచున్నాడు ఉత్తమ యోగమునందు స్థితుడగు విద్వాంసుడు బాహ్యసూత్రమును త్యజించవలెను చైతన్యవంతమగు బ్రహ్మభావనయే సూత్రము (యజ్ఞోపవీతము)గా భావించి ధరించవలెను

మం శ్లో ధారణా త్తస్య సూత్రస్య నోచ్ఛిష్టో నాశుచి ర్భవేత్, సూత్రమ న్తర్గతం,యేషాం జ్ఞాన
యజ్ఞోపవీతినామ్, తే వై సూత్రవిదో లోకే తేచ యజ్ఞోపవీతినః, జ్ఞానశిఖినో జ్ఞాన
నిష్ఠాః జ్ఞానయజ్ఞోపవీతినః జ్ఞానమేవ వరం తేషాం పవిత్రం జ్ఞాన ముచ్యతే, అగ్నేరివ
శిఖా నాన్యా యస్య జ్ఞాన మయీ శిఖాః [8]

తా - బ్రహ్మ స్వరూపమగునట్టి యజ్ఞోపవీతము (సూత్రాత్మ)ను ధ్యానించుట (ధరించుట) వలన ఎంగిలి లేదు అపరిశుద్ధతయు లేదు ఆత్మజ్ఞానమే యజ్ఞోపవీతముగా భావించి ధ్యానించువారే యజ్ఞోపవీతమును యథార్థముగా తెలిసినవారు అట్టి జ్ఞానులే యజ్ఞోపవీతమును ధరించినవారు — ఆత్మజ్ఞానమను యజ్ఞోపవీతమును గలిగియుండి పరబ్రహ్మమును ధ్యానించువారికి బ్రహ్మజ్ఞానమే ఉత్తమమైయున్నది అందువలన పరబ్రహ్మజ్ఞానమే పవిత్రముగా చెప్పబడుచున్నది ఎవనికి అగ్ని వలె జ్ఞానమను శిఖగలదో అతడే విద్వాంసుడు

మం. శ్లో॥ స శిఖీ త్యుచ్యతే విద్వా న్నేతరే కేశధారిణః, కర్మ ణ్యధికృతా యేతు
వైదికే బ్రాహ్మణాదయః। తేభి ర్ధార్య మిదం సూత్రగ్ం క్రియాంగం
తద్ధి వై స్మృతమ్, శిఖా జ్ఞానమయీ యస్య ఉపవీతంచ తన్మయమ్॥[9]

తా॥ జ్ఞానశిఖను ధరించినవాడే విద్వాంసుడు ఇతరులు కేశధారులుమాత్రమే వేదవిహితములగు సత్కర్మలయందు అధికారముగల బ్రాహ్మణులు ఈ యజ్ఞోపవీతమును బాహ్యముగాగూడ ధరించవలెను బాహ్యముగ

ధరించిన యజ్ఞోపవీతము, బాహ్యముగచేయు సత్కర్మలకు సాధనముగ చెప్పబడినవి. జ్ఞానమయమగు శిఖ యెవనికి గలదో వారు సమస్త సత్కర్మలు చేసినవారే అగుచున్నారు.

మం. శ్లో॥ బ్రాహ్మణ్యగ్ం సకలం తస్య ఇతి బ్రహ్మవిదో విదుః। ఇదం యజ్ఞోపవీతం తు పరమం యత్పరాయణమ్। స విద్వాన్ యజ్ఞోపవీతీ స్యాత్స యజ్ఞస్తం యజ్వానం విదుః[10]

తా:- అట్టి జ్ఞానులకు సమస్తమగు బ్రాహ్మణ్యముగలదని బ్రహ్మవేత్తలు భావించుచున్నారు. ఈ యజ్ఞోపవీతము (సూత్రాత్మ) ఉత్తమమును, పరాయణము అగుటవలన దీనిని తెలిసినవాడు యజ్ఞోపవీతియగును. ఆ రీతిగా తెలిసినవాడే యజ్ఞస్వరూపుడు. అట్టివానినే బ్రహ్మవేత్తలు యజ్ఞమును చేసినవానినిగా అంగీకరించుచున్నారు.

మం. శ్లో॥ ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా। కర్మాధ్యక్షః సర్వభూతాధివాస స్సాక్షీచేతా కేవలో నిర్గుణశ్చ, ఏకో వశీ సర్వభూతాంతరాత్మైకగ్ం రూపం బహుధా యః కరోతి। త మాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరా స్తేషాగ్ం సుఖం శాశ్వతం నేతరేషామ్॥ [11]

తా:- ఏకముగానున్నవాడును, స్వయంతేజోరూపుడును, అగు పరబ్రహ్మము సర్వజీవులయందును నిగూఢముగా నివసించుచున్నాడు. సర్వ వ్యాపకుడును, సమస్త భూతములలో నివసించు ఆత్మస్వరూపుడును, కర్మాధ్యక్షుడును, సర్వభూతాధివాసుడును, సర్వసాక్షియు చైతన్యస్వరూపుడును గుణరహితుడును నయియున్నాడు. అఖండముగా నున్నవాడును, సర్వమును తన వశములో నుంచుకొనియున్నవాడును, సర్వభూతాంతరాత్మయునగు ఏ పరబ్రహ్మము ఒకే రూపమును అనేక రూపములుగా చేయుచుండునో, ఆ పరమాత్మను ధీరులు హృదయములలో దర్శించుచున్నారు. అట్టి ధీరులకు శాశ్వత సుఖము లభించును. ఇతరులకు లభించదు.

మం. శ్లో॥ ఆత్మాన మరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్।
ధ్యాననిర్మథనాభ్యాసా ద్దేవం పశ్యే న్నిగూఢవత్ [12]

తా: మనస్సును క్రింది కొయ్యగను, ప్రణవమును పైకొయ్యగను చేసి, ధ్యానాభ్యాసమను మథనమును గావించి, నిగూఢముగనున్న ఆత్మ దేవుని దర్శించవలయును.

మం. శ్లో॥ తిలేషు తైలం దధినీవ సర్పిరాప స్స్రోత స్స్వరణీషు చాగ్నిః। ఏవ మాత్మాత్మని జాయతేఽసౌ సత్యేన తపసా యోఽనుపశ్యతి। ఊర్ణ నాభి ర్యథా తంతూన్ సృజతే సగ్ంహరత్యపి। జాగ్ర త్స్వప్నే తథా జీవో గచ్ఛత్యా గచ్ఛతే పునః॥ [13]

తా:- తిలలయందు నూనెవలెను, పెరుగులో నవనీతమువలెను, ప్రవాహమునందు జలమువలెను, కొయ్యల

యందు అగ్నివలెను, పరమాత్మ అంతఃకరణమున నిగూఢముగ నున్నది. సత్యముచేతను, తపస్సుచేతను ధ్యానాభ్యాసము చేతను అట్టి ఆత్మ స్వరూపమును మానవుడు సాక్షాత్కరించుకొనుచున్నాడు. సాలెపురుగు ఏ రీతిగా తంతువులను సృజించి గూడును నిర్మించుకొని అందులోనికి వెళ్ళివచ్చుచుండునో, అదే రీతిగా జీవుడుగూడ జాగ్రత్ స్వప్నములను నిర్మించుకొని వానిలో సంచరించుచున్నాడు.

మం. శ్లో॥ నేత్రస్థం జాగరితం విద్యాత్కంఠే స్వప్నగ్ం సమావిశేత్। సుషుప్తగ్ం హృదయస్థంతు తురీయం మూర్ధ్ని సంస్థితమ్। యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ। ఆనంద మేత జ్జీవస్య యద్ జ్ఞాత్వా ముచ్యతే బుధః। సర్వవ్యాపిన మాత్మానం క్షీరేసర్పిరి వార్పితమ్। ఆత్మవిద్యాతపోమూలం తద్బ్రహ్మోపనిషత్పదం। తద్బ్రహ్మోపనిషత్పద మితి [14]

(బ్రహ్మోపనిషత్ సమాప్తా)

తా:- ఈ జీవుడు జాగ్రదవస్థలో నేత్రములలో నుండును; స్వప్నావస్థలో కంఠమునందుండును; సుషుప్తిదశలో హృదయములోనుండును; తురీయావస్థలో సహస్రారములోనుండును. వాగింద్రియము, మనస్సు, ఏ పరమాత్మను చేరలేక వెనుకకు తిరిగివచ్చుచున్నవో, బ్రహ్మజ్ఞాని యే యాత్మను తెలిసికొని జీవన్ముక్తుడగుచున్నాడో, ఆ యాత్మయే జీవునియొక్క పరమార్థము, ఆనందము. — క్షీరమునందుంచబడిన నేయివలె, బ్రహ్మవిద్యా తపస్సులే స్వరూపముగాగల పరమాత్మను సర్వాంతర్యామిగా బ్రహ్మవేత్తలు తెలిసికొనుచున్నారు. ఆ పరమాత్మను బ్రహ్మోపనిషత్తు తెలుపుచున్నది. ఆ పరబ్రహ్మమును బ్రహ్మోపనిషత్తు తెలుపుచున్నది.

(బ్రహ్మోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము / పేజీ 13 చూడుము)

(ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. — గట్టి సత్యనారాయణ గుప్త.)

కైవల్యోపనిషత్-12

(కృష్ణయజుర్వేదాంతర్గతము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజి 13 చూడుము)

(కైవల్యోపనిషద్వేద్యం, కైవల్యానంద తుందిలమ్।
కైవల్యగిరిజాఽఽరామం, స్వమాత్రం కలయేఽన్వహమ్)

మం. శ్లో॥ అథాశ్వలాయనో భగవన్తం, పరమేష్ఠినం పరిసమేత్యోవాచ॥ [1]

తా:- అనంతరము (సాధన చతుష్టయ సంపత్తిని పొందిన తర్వాత) ఆశ్వలాయనముని భగవంతుడైన బ్రహ్మదేవుని సన్నిధికేగి యిట్లని యడుగుచున్నాడు.

మం. శ్లో॥ అధీహి భగవన్ బ్రహ్మ విద్యాం వరిష్ఠాం సదా సద్భి స్సేవ్యమానాం నిగూఢామ్
యయోఽచిరా త్సర్వ పాపం వ్యపోహ్య, పరాత్పరం పురుష ముపైతి విద్వాన్॥ [2]

తా. ఓ భగవంతా ఉత్తమమైనదియును నిగూఢమైనదియును జ్ఞానియైనవాడు దేనివలన వేగముగా సమస్తపాపములను పోగొట్టుకొన్నవాడై శ్రేష్ఠమున కంటె శ్రేష్ఠమయిన పరమాత్మను బొందునో అట్టి బ్రహ్మవిద్యను ఉపదేశింపుమని ప్రార్థించెను

మం శ్లో॥ తస్మై సహోవాచ పితామహశ్చ, శ్రద్ధా భక్తి ధ్యాన యోగా దవైహి
నకర్మణా న ప్రజయా ధనేన త్యాగే నైకే అమృతత్వ మానశుః [3]

తా. (ఆశ్వలాయనమునికి బ్రహ్మదేవుడు చెప్పుచున్నాడు) ఓయి ఆశ్వలాయనా నీవు శ్రద్ధ భక్తి ధ్యానమను ధ్యానముచే యోగమును అను వీనిచే దెలిసికొనుము కర్మముచేతను పుత్రాదులచేతను ధనముచేతను మోక్షము సిద్ధింపదు ఒక్క త్యాగరూపమగు సన్యాసముచేతనే విద్వాంసులు (జ్ఞానులు) అమృతత్వమును (మోక్షమును) పొందగలరు

మం. శ్లో పరేణనాకం నిహితం గుహాయాం, విభ్రాజ దేతద్యతయో విశన్తి
వేదాన్త విజ్ఞాన సునిశ్చితార్థాః సన్యాస యోగా ద్యతయ శ్శుద్ధ సత్వాః [4]

తా. స్వర్గముకంటె శ్రేష్ఠమైనదై హృదయగుహయందుండునదై ఏది ప్రకాశించుచున్నదో ఆ పరబ్రహ్మమును వేదాంత జ్ఞానముచేత చక్కగా నిశ్చయింపబడియుండు అర్థమును తెలిసికొన్నవారును సన్న్యాసయోగము చేత పరిశుద్ధమైన అంతఃకరణ కలవారునగు యతులు ప్రవేశించుచున్నారు ఆ పరబ్రహ్మమును పొందుచున్నారు

మం. శ్లో॥ తే బ్రహ్మలోకేషు పరాన్తకాలే, పరామృతాత్పరిముచ్యన్తి సర్వే
వివిక్త దేశే చ సుఖాసనస్థః శుచి స్సమగ్రీవ శిరః శ్శరీరః [5]

తా. ఆ యతులందఱును కడపటి జన్మముయొక్క అంతమునందు బ్రహ్మలోకమున పరమాత్మనుపొంది పునర్జన్మరహితమైన మోక్షమును పొందుచున్నారు ఏకాంత ప్రదేశమున సుఖాసనస్థుడై పరిశుద్ధమనస్కుడై కంఠము శిరస్సు దేహము అను మూటిని సమముగా నుంచుకొన్నవాడై —

మం శ్లో అత్యాశ్రమ స్థ స్సకలేన్ద్రియాణి, నిరుధ్య భక్త్యా స్వగురుం ప్రణమ్య
హృత్పుండరీకం విరజం విశుద్ధం విచిన్త్య మధ్యే విశదం విశోకమ్ [6]

మం శ్లో అచిన్త్య మవ్యక్త మనన్తరూపం శివం ప్రశాన్త మమృతం బ్రహ్మ యోనిమ్
తదాది మధ్యాన్త విహీనమేకం విభుం చిదానన్ద మరూప మద్భుతమ్॥ [7]

మం. శ్లో॥ ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం త్రిలోచనం నీలకంఠం ప్రశాన్తమ్।
ధ్యాత్వా ముని ర్గచ్ఛతి భూతయోనిమ్। సమస్త సాక్షిం తమసః పరస్తాత్॥ [8]

తా:- (శ్లో. 6, 7, 8) సన్యాసభావముతో సర్వధర్మములను త్యజించి, సకలేంద్రియములను నిగ్రహించినవారై, భక్తితో గురువునకు నమస్కరించి, హృదయకమలమును రజోగుణము లేనిదిగా శుద్ధమైనదిగా భావించి, ఆ హృదయకమలమధ్యమందు పరిశుద్ధుండై, దుఃఖ రహితుండై, చింతింపనలవిగానివాడై, అగోచరుండై వ్యక్తముగాని వివిధ రూపములను పొందినవాడై, మంగళాకారుండై, మిక్కిలి శాంతస్వరూపుడై, మోక్షస్వరూపుడై, మాయకు జన్మకారణుండై, ఆది మధ్యాంత రహితుండై, ఒక్కడై, సర్వవ్యాపియై, జ్ఞానానంద స్వరూపుడై, రూపరహితుడై ఆశ్చర్యకరుడై, ప్రభువై, త్రినేత్రుడై, నీలకంఠుడై, శాంతస్వభావుడై, ఉమాసహితుడైయుండు పరమేశ్వరుని ధ్యానించి, మునియైనవాడు (మననశీలుడు) సర్వసాక్షియై, అజ్ఞానమున కిన్యమైనదై, సకల భూతములకు నాదికారణమైన పరమాత్మను చేరుచున్నాడు. (విరజస మనగా వైకుంఠ కైలాసములని గూఢార్థము.)

మం. శ్లో॥ స బ్రహ్మ స శివస్స ఇన్ద్రస్సోఽక్షరః పరమ స్వరాట్।
స ఏవ విష్ణు స్స ప్రాణ స్స కాలోఽగ్ని స్స చన్ద్రమాః [9]

తా:- ఆ పరమాత్మయే బ్రహ్మయు, శివుడును, ఇంద్రుడును, నాశములేనివాడును. శ్రేష్ఠుడును, స్వయం ప్రభువును, విష్ణువును, ప్రాణమును, కాలమును, అగ్నియును, చంద్రుడునునై యున్నాడు. (పరమాత్మకంటె భిన్నమైన దేదియును లేదు).

మం. శ్లో॥ స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యగ్ం సనాతనమ్।
జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి, నాన్యః పంథా విముక్తయే॥ [10]

తా:- ఇప్పుడుండునదియును, ఇకముందు కలుగబోవునదియును అగు సర్వమును, మరియు శాశ్వతముగ నుండునదియును, ఆ పరమాత్మయే. ఆ పరమాత్మను తెలిసికొని, (జ్ఞాని) మృత్యువునుండి తరించుచున్నాడు. అనగా మోక్షమును పొందుచున్నాడు. ఇంతకుమించి మోక్షప్రాప్తికి మరియొక మార్గములేదు.

మం. శ్లో॥ సర్వ భూతస్థ మాత్మానం, సర్వభూతాని చాత్మని।
సంపశ్యన్బ్రహ్మ పరమం, యాతి నాన్యేన హేతునా॥ [11]

తా:- సమస్త భూతములలో తన్నును, తనలో సమస్తభూతములను సరిగా తెలిసికొనగలిగినవాడు పరబ్రహ్మను చేరుచున్నాడు. తదితర కారణములలో పొందుటకు వీలుపడదు. (అనగా మరియొక పద్ధతిలో పరబ్రహ్మలో నైక్యము చెందుటకు వీలుకాదు.)

మం శ్లో ఆత్మాన మరణిం కృత్వా, ప్రణవంచోత్త రారణిమ్
జ్ఞాన నిర్మథనాభ్యాసాత్ పాశం దహతి పండితః [12]

తా - తన దేహమును అధరారణిగను (యజ్ఞమునందు నిప్పును గలుగజేయునట్టి యడుగు ప్రానుగను) ఓంకారమును ఊర్ధ్వారణిగను (కవ్వముగను) జేసి జ్ఞానమనెడి మథించుట యను పరిశ్రమము వలన బ్రహ్మజ్ఞానియైన వాడు అజ్ఞానమనెడి పాశమును దహించుచున్నాడు

మం శ్లో స ఏవ మాయా పరిమోహితాత్మా శరీర మాస్థాయ కరోతి సర్వమ్
స్త్ర్యన్న (స్త్రీ-అన్న) పానాది విచిత్రభోగైః స ఏవ జాగ్రత్పరితృప్తి మేతి [13]

తా - ఆ పరమాత్మయే మాయచే మోహింపబడిన అంతఃకరణము గలవాడై శరీరమునుబొంది సమస్త కార్యములను జేయుచున్నాడు అతడే జాగ్రదవస్థయందు స్త్రీ అన్నము పానము మొదలగు విచిత్రభోగములచే సంతుష్టి నొందుచున్నాడు (పరమాత్మ మాయారహితుడనియు మాయలోజేరి ప్రపంచమును గలుగజేసిన వాడనియు తెలియవలెను)

మం శ్లో స్వప్నే తు జీవ స్సుఖదుఃఖభోక్తా, స్వమాయయా కల్పిత విశ్వలోకే
సుషుప్తికాలే సకలే విలీనే, తమోఽభిభూత స్సుఖ రూపమేతి॥ [14]

తా - జీవుడు స్వప్నమందు తనయొక్క మాయచేత గల్పింపబడి సకల లోకములలో సుఖదుఃఖముల ననుభవించుచున్నాడు. సుషుప్తికాలమునందు సర్వమును లయమొందియుండునపుడు అజ్ఞానముచే నావరింపబడినవాడై సుఖస్వరూపమును పొందుచున్నాడు.

మం శ్లో పునశ్చ జన్మాన్తర కర్మయోగాత్ స ఏవ జీవః స్వపితి ప్రబుద్ధః
పురత్రయే క్రీడతి యశ్చజీవః, తతస్తు జాతగ్ం సకలం విచిత్రమ్ [15]

తా - తిరిగి పూర్వజన్మ కర్మ సంబంధమువలన ఆ జీవుడే (దుఃఖము లేక అజ్ఞానమునుండి, మెల్లని మరల జాగృతిని జెందుచున్నాడు స్థూల సూక్ష్మ కారణములనెడి మూడు దేహములయందును సంచరించు జీవుడెవడో వానిలోనుండి విచిత్రమైన విశ్వము కలుగుచున్నది

మం శ్లో ఆధార మానన్ద మఖణ్డ బోధం యస్మిన్ లయం యాతి పురత్రయంచ
ఏతస్మాజ్జాయతే ప్రాణో, మనస్సర్వేన్ద్రియాణిచ
ఖం వాయు ర్జ్యోతి రాపశ్చ పృథ్వీ విశ్వస్య ధారిణీ॥ [16]

తా - సమస్తమునకు ఆధారముగను ఆనందముగను అఖండజ్ఞానముగను నున్నట్టి పరమాత్మలో మూడు

శరీరములు లయమొందుచున్నవి దీనియందుండి (పరమాత్మయందుండి) ప్రాణము మనస్సును సకలేంద్రియములు, ఆకాశము వాయువు, అగ్ని, జలము సర్వమును ధరించియుండు భూమి - ఇవియన్నియు కలుగుచున్నవి

మం. శ్లో యత్పరం బ్రహ్మ సర్వాత్మా, విశ్వస్యాయతనం మహత్।
సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం, తత్త్వమేవ త్వమేవతత్॥ [17]

తా - సర్వస్వరూపిగను ఈ ప్రపంచమునకు ముఖ్యస్థానముగను సూక్ష్మముకంటె సూక్ష్మముగను నుండు పరబ్రహ్మమేదియో అదియే నీవు నీవే యది (ఇచ్చట తత్త్వమసి యను సామవేద మహావాక్యము ననుసంధించునది)

మం. శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్త్యాది, ప్రపంచం యత్ప్రకాశతే
తద్బ్రహ్మాఽహమితి జ్ఞాత్వా, సర్వబన్ధైః ప్రముచ్యతే [8]

తా - అవస్థలైన జాగ్రత్తు స్వప్నము సుషుప్తి మొదలగువానియందు ఏ ప్రపంచము తెలియబడుచున్నదో అదియే బ్రహ్మము అది "నేనే అని తెలిసినయెడల అన్ని బంధములనుండియు విముక్తినొందును బంధముక్తియే మోక్షము (అయమాత్మా అను అథర్వణవేద మహావాక్యము)

మం. శ్లో త్రిషుధామసు యద్భోజ్యం, భోక్తా భోగశ్చ యద్భవేత్
తేభ్యో విలక్షణస్సాక్షీ, చిన్మాత్రోఽహం సదాశివః [19]

తా - త్రివిధదేహములనెడు మూడు స్థానములందును అనుభవింపబడునది అనుభవించువాడు అనుభవము అనునది యేదియో దానికంటె వేరైనవాడును సాక్షియును చిన్మాత్ర స్వరూపుడును అగు సదాశివుడే నేను

(ఇచట ప్రజ్ఞానం బ్రహ్మ యను ఋగ్వేదవాక్యమును స్మరించునది)

మం శ్లో మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితమ్
మయి సర్వం లయం యాతి తద్బ్రహ్మాఽద్వయ మస్మ్యహమ్ [20]

తా - నాయందుండియే సర్వమును కలుగుచున్నది నాయందే సర్వము నున్నది నాలోనే సర్వము లయమగుచున్నది అట్టి అద్వయమైన బ్రహ్మము నేనే ("అహం బ్రహ్మాఽస్మి అను యజుర్వేద మహావాక్యము)

మం శ్లో అణోరణీయానహమేవ తద్వ న్మహానహం విశ్వమిదం విచిత్రమ్
పురాతనోఽహం పురుషోఽ హమీశో హిరణ్మయోఽ హం శివరూపమస్మి [21]

తా - అణువుకంటె అణువుగాను, మహత్తుకంటె మహత్తుగాను ఉన్నాడను విచిత్రమైన విశ్వమును నేనే ఆది పురుషుడను నేనే ఈశ్వరుడును (పరమాత్మయు) నేనే నేను జ్యోతిస్స్వరూపుడుగను మంగళస్వరూపుడుగ నున్నాడను

మం. శ్లో॥ అపాణిపాదోఽహ మచిన్త్యశక్తిః పశ్యా మ్యచక్షుః స శృణో మ్యకర్ణః।
అహం విజానామి వివిక్తరూపో, న చాస్తి వేత్తా మమ చిత్సదాఽహమ్॥ [22]

తా:- నేను చేతులు కాళ్ళు లేనివాడనై యున్నప్పటికి చింతింప నలవిగాని శక్తిగలవాడను. కన్నులులేకయే చూచువాడను, చెవులులేకయే వినువాడను. నేను సర్వమును తెలిసికొనగలను. ఒకేవిధమైన రూపముగలవాడను. నన్ను సరిగా తెలిసికొనువాడు లేడు. నేను ఎప్పుడును చిన్మాత్ర స్వరూపుడనే.

మం. శ్లో॥ వేదై రనేకై రహమేవ వేద్యో, వేదాన్తకృ ద్వేద విదేవచాఽహమ్।
న పుణ్యపాపే మమనాస్తి నాశో, న జన్మ దేహేంద్రియ బుద్ధి రస్తి॥ [23]

తా:- వేదములచే దెలియబడువాడను నేనే. వేదాంత సంప్రదాయ ప్రవర్తకుడను నేనే, వేదాంతార్థముల నెఱిగినవాడను నేనే. నాకు పుణ్యపాపములులేవు. నాకు నాశనములేదు. నాకు జన్మము, దేహము ఇంద్రియములు, బుద్ధి అనునవియు లేవు.

మం. శ్లో॥ న భూమి రాపో మమ వహ్ని రస్తి, నచాఽనిలో మే ఽస్తి నచామ్బరంచ।
ఏవం విదిత్వా పరమాత్మరూపమ్, గుహాశయం నిష్కళ మద్వితీయమ్।
సమస్త సాక్షిగ్ం సద సద్విహీనమ్ ప్రయాతి శుద్ధం పరమాత్మరూపమ్॥ [24]

తా:- నాకు భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము అను నీ పంచభూతములులేవు. హృదయకుహర మందుండునదియును, రూపరహితమైనదియును రెండవది లేనిదియును, సర్వమునకు సాక్షియైనదియును, సత్తు, అసత్తు అనునవి లేనిదియును, శుద్ధమైనదియును అగు పరమాత్మ స్వరూపమును పొందుచున్నాను. అనగా పరమాత్మలో నైక్యము చెందుచున్నాను.

మం. శ్లో॥ య శ్శతరుద్రీయ మధీతే సో ఽగ్ని పూతోభవతి। స వాయు పూతోభవతి। స స్వర్ణ స్తేయాత్పూతో భవతి స సురాపానా త్పూతోభవతి। స బ్రహ్మహత్యాయాః పూతో భవతి। స కృత్యా ఽకృత్యాత్పూతో భవతి। తస్మాద్విముక్త మాశ్రితో భవతి అత్యాశ్రమీ సర్వదా సకృద్వా జపేత్ [25]

తా:- ఎవడు ఈ శత రుద్రీయము (యజుర్వేదములో జేరిన యీ యుపనిషత్తును) అధ్యయనముచేయునో, వాడు అగ్నివలె గాలివలె, పరిశుద్ధుడగుచున్నాడు. మఱియు బంగారము దొంగిలించిన దోషమునుండియు, మద్యము గ్రోలిన పాతకమునుండియు, బ్రహ్మహత్యకావించిన కిల్బిషమునుండియు, చేయవలసిన వానిని చేయకపోయిన పాపము నుండియు, చేయదగనివానిని చేసిన దోషమునుండియు పరిశుద్ధుడగుచున్నాడు. ఆ కారణమువలన (పైజెప్పిన దోషము నుండి) విడివడుటకు ఈ యుపనిషత్తు నాశ్రయింపవలయును. (అనగా నీ యుపనిషత్తునందు జెప్పిన వానిని పొందగోరు వాడు అధ్యయనము చేయవలసినది). వర్ణాశ్రమ ధర్మసన్యాసము చేసినవాడు (ఈ యుపనిషత్తును) నిరంతరముగాని, ఒకప్పుడుగాని జపము చేయవలయును.

మం. శ్లో॥ అనేన జ్ఞానమాప్నోతి, సంసారార్ణవ నాశనమ్। తస్మా దేవం విదిత్వైనం,
కైవల్యం పద మశ్నుతే॥ కైవల్యం పదమశ్నుత ఇతి॥ [26](కైవల్యోపనిషత్ సమాప్తా)

తా:- కాబట్టి పరమాత్మను తెలిసికొని, సంసార సాగరమును నశింపజేయునట్టి జ్ఞానమును పొందుచున్నాడు. ఇందువలన కైవల్య పదమును పొందుచున్నాడు. శాశ్వత సుఖమును పొందుచున్నాడు.

(కైవల్యోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము/పేజీ 13 చూడుము)

(ఈ కైవల్యోపనిషత్తునకు తాత్పర్యములను వ్రాసిన పండితులు : తర్కాచార్య, భాషాప్రవీణ డాక్టరు శ్రీ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A; Ph. D; గారు,

జా బా లో ప ని ష త్-13

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్ల యజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 12 చూడుము

మం. శ్లో॥ జాబాలోపనిషత్ఖ్యాతం సన్న్యాస జ్ఞానగోచరమ్ ।
వస్తుత స్త్రైపదం బ్రహ్మ స్వమాత్ర మవశిష్యతే ॥

మం. శ్లో॥ బృహస్పతి రువాచ, యాజ్ఞవల్క్యమ్, య దనుకురుక్షేత్రం దేవానాం దేవయజన సర్వేషాం భూతానాం బ్రహ్మసదన మవిముక్తం వై కురుక్షేత్రం దేవానాం దేవ యజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదనం తస్మా ద్యత్ర క్వచ న గచ్ఛతి తదేవ మన్యేతేఽదం వై కురుక్షేత్రం దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మ సదన మత్ర హి జన్తోః ప్రాణేషూత్క్రమమాణేషు రుద్రస్తారకం బ్రహ్మ వ్యాచష్టే యేనాఽసా వమృతీ భూత్వా మోక్షీ భవతి తస్మా దవిముక్తమేవ నిషేవేతావిముక్తం నవిముంచే దేవమేవైత ద్యాజ్ఞవల్క్యః [1]

తా:- బృహస్పతి యిట్లు బోధించెను, యాజ్ఞవల్క్యా! కురుక్షేత్రము దేవతలకు దేవయజనముగను సర్వభూతములకును బ్రహ్మనివాసముగను నున్నది. ఈ కురుక్షేత్రమునకు అవిముక్తము అని పేరు. అందువలన నెచ్చటికి పోయినప్పటికిని కురుక్షేత్రమును పైన చెప్పిన రీతిగా భావించవలెను. ప్రాణముపైకి పోవునపుడు జీవునకు

రుద్రుడు తారక మంత్రమును ఉపదేశించుచున్నాడు. అందువలన జీవులు మోక్షమును పొందుచున్నారు. కావున ఈ అవిముక్త క్షేత్రమును (కాశీ) మరువక యెల్లరును సేవించవలెను.

మం. శ్లో॥ అథ హైన మత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యమ్. య ఏషోఽనన్తోఽవ్యక్త ఆత్మా తం కథ మహం విజానీయా మితి; స హోవాచ యాజ్ఞవల్క్యః సోఽవిముక్త ఉపాస్యో య ఏషోఽనన్తోఽవ్యక్త ఆత్మా సోఽవిముక్తే ప్రతిష్ఠిత ఇతి సోఽవిముక్తః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి, వరణాయాం నాశ్యాంచ మధ్యే ప్రతిష్ఠిత ఇతి కా వై వరణా కాచ నాశీతి, సర్వానిన్ద్రియ కృతాన్ దోషా న్వారయతీతి తేన వరణా భవతి, సర్వానిన్ద్రియ కృతాన్ పాపా న్నాశయతీతి తేన నాశీ భవతి, కత మ చ్చాఽస్య స్థానం భవతీతి: భ్రువో ర్ఘ్రాణస్యచ యః సన్ధి స్స ఏష ద్యౌర్లోకస్య పరస్య చ సన్ధి ర్భవతీతి, ఏత ద్వై సంధిం సంధ్యాం, బ్రహ్మవిద ఉపాసత ఇతి, సోఽవిముక్తస్సోఽవిముక్త ఉపాస్య ఇతి సోఽవిముక్తం జ్ఞాన మాచష్టే, యో వై త దేత దేవం వేదేతి [2]

తా:- ఆ పిమ్మట అత్రిమహర్షి, యాజ్ఞవల్క్య మహర్షిని ఆశ్రయించి "అనంతముగా అవ్యక్తముగానుండు ఆత్మను నేనేరీతిగా తెలిసికొనగలను?" అని ప్రశ్నించెను. - ఈ రీతిగా అడిగిన అత్రి మహామునికి యాజ్ఞవల్క్యముని బోధించుచున్నారు."నీవు ప్రశ్నించిన పరమాత్మ అవిముక్తమునందు స్థిరముగానున్నది;అందువలన అవిముక్తముతో ఆత్మను ప్రతిష్ఠించి ఉపాసించవలసియున్నది." అని చెప్పగా అత్రిముని "ఆ యాత్మ యెచ్చట ప్రతిష్ఠింపబడియున్నది?" అని మరల ప్రశ్నించెను. యాజ్ఞ : ఆ అవిముక్తము వరణకును నాశికిని మధ్యలోనున్నది. అత్రి : వరణ యనగానేమి? నాశి అనగానేమి? యాజ్ఞ : దేహేంద్రియములవలన గలుగు సమస్త పాపములను పోగొట్టుట వలన వరణ యనంబడెను. ఇంద్రియసంబంధమైన ఇతర పాపములను గూడ పూర్తిగ పోగొట్టుటవలన నాశి అనంబడెను. అత్రి : వీనికి స్థానమేది? యాజ్ఞ: భ్రుకుటికిని నాసికకును మధ్యలోనుండునది వీనియొక్క స్థానము. ఈసంధినే బ్రహ్మజ్ఞానులు సంధ్యగా ధ్యానించెదరు. అందువలన ఇది సర్వులును ఉపాసించదగినది. దీనివలన మోక్షస్థానమైన బ్రహ్మజ్ఞానము ప్రాప్తించును.

మం. శ్లో॥ అథ హైనం బ్రహ్మచారిణ ఊచుః, కిం జప్యే నాఽమృతత్వం బ్రూహీతి, సహోవాచ యాజ్ఞవల్క్యః శతరుద్రీయే ణేత్యే తాని హ వా అమృతస్య నామధేయాని భవన్తి, ఏతైర్హ వా అమృతో భవతీతి, ఏవ మేవై తద్యాజ్ఞవల్క్యః [3]

తా:- ఒకప్పుడు పూర్వము కొందరు బ్రహ్మచారులు యాజ్ఞవల్క్యమహామునిని సమీపించి "ఏది జపించినందు వలన మోక్షము ప్రాప్తించును?" అని ప్రశ్నించిరి. ఆప్రశ్నకు యాజ్ఞవల్క్యమునీంద్రులు "శతరుద్రీయ మంత్ర పఠనమువలన మోక్షము తప్పక సిద్ధించును. అది మోక్షసాధనము" అని సమాధానము చెప్పిరి.

మం. శ్లో॥ అథ జనకో హ వైదేహో యాజ్ఞవల్క్య ముపసమే త్యోవాచ, భగవన్ సన్న్యాస మను బ్రూహీతి, స హోవాచ యాజ్ఞవల్క్యః బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్, గృహీ భూత్వా వనీభవేత్, వనీభూత్వా ప్రవ్రజేత్, యదివేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్ గృహాద్వా వనాద్వా అథ పునరవ్రతీవా వ్రతీవా స్నాతకో వాఽస్నాతకో వోత్స న్నాగ్ని రనగ్నికో వా య దహ రేవ విరజే త్తదహ రేవ ప్రవ్రజేత్, తద్ధై కే ప్రాజాపత్య మే వేష్టిం కుర్వన్తి, తదు తథా న కుర్యా దాగ్నేయ్యామేవ కుర్యా దగ్ని ర్హి వై ప్రాణః ప్రాణ మే వైతయా కరోతి పశ్చాత్త్రైధా తన్మయ్యా మేవ కుర్యా దేతయైవ త్రయో ధాతవో యమతీ సత్వం రజ స్తమ ఇతి, అయం తే యోనిర్ఋత్విజో యతో జాతో అరోచథాః తం జాన న్నగ్న ఆరో హాథానో వర్ధయా రయి మితి, అనేన మన్త్రేణాఽగ్ని మాజిఘ్రే దేష వా అగ్నే ర్యోని ర్యః ప్రాణః ప్రాణం గచ్ఛస్వాహే త్యేవ మేవైత దాహ గ్రామా దగ్నిమాహృత్య పూర్వవ దగ్ని మాఘ్రాపయేత్, యదగ్నిం నవిన్దే దప్సు జుహుయాత్, ఆపోవై సర్వా దేవతా స్సర్వాభ్యో దేవతాభ్యో జుహోమి స్వాహేతి, హుత్వోద్ధృత్య ప్రాశ్నీయాత్సాజ్యం హవిరనామయం మోక్షమన్త్ర స్త్రైయ్యేవం విన్దేత్, తద్బ్రహ్మ త దుపాసితవ్యమ్, ఏవ మేవై త ద్భగవన్నితి వై యాజ్ఞవల్క్యః [4]

తా:- పూర్వ మొకప్పుడు విదేహచక్రవర్తియగు జనకుడు యాజ్ఞవల్క్యమునిని ఆశ్రయించి సన్న్యాసమును గురించి వివరించుమని ప్రార్థించెను. అప్పుడు యాజ్ఞవల్క్యమునీంద్రు లీవిధముగా బోధించెను. — బ్రహ్మచర్యము గార్హస్థ్యము వానప్రస్థము అను ఈ మూడు ఆశ్రమములను భవ్యముగా గడిపిన పిమ్మట సన్న్యాసాశ్రమమును స్వీకరించ వలెను. అనుకూలమగు సమయము ప్రాప్తించినచో, మొదటి రెండు ఆశ్రమములను నిర్వహించి (వానప్రస్థము లేకయే) సన్న్యాసమును గ్రహించవచ్చును. ఆచారనియమములున్నను లేకున్నను, స్నాతకుడై యున్నను స్నాతకుడు కాకున్నను, అగ్నికార్యములను నిర్వహించువాడైనను నిర్వహించని వాడైనను, ఎవరైనను ఎప్పుడు బలీయమైన వైరాగ్యము కలుగునో, అప్పుడే ఆ ముహూర్తములోనే సన్న్యాసమును స్వీకరించవలెను. కొందరు విధించినట్లుగా ప్రాజాపత్య యజ్ఞమును చేయకయే ప్రాణరూపమైన అగ్నిసంబంధమైన ఆగ్నేయేష్టిని చేయవలెను. ఈ యజ్ఞములో మంత్ర పూర్వకమైన అగ్నిని వేర్చి పిమ్మట గ్రామాగ్నిని చేయవలెను. గ్రామాగ్నిగూడ లభించనిచో ఉదకములలో హోమము చేయవలెను. జలము సమస్తదేవతా స్వరూపము; జలములో సకలదేవతలకును హోమము చేయుచున్నాను, అని పఠించి వేదోక్త విధానములో ఉత్తమమైన హవిస్సును నేతితో కలిపి భుజించవలెను. — అని యాజ్ఞవల్క్యులు వివరించి చెప్పిరి.

మం. శ్లో॥ అథ హైన మత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం పృచ్ఛామి త్వా యాజ్ఞవల్క్య యజ్ఞోపవీతి

కథం బ్రాహ్మణ ఇతి, సహోవాచ యాజ్ఞవల్క్యః ఇదమేవాఽస్య తద్యజ్ఞోపవీతం య ఆత్మాఽపః ప్రాశ్యాఽచమ్యాఽయం విధిః పరివ్రాజినామ్ వీరో ధ్యానేవాఽనాశకే వాఽపాం ప్రవేశే వాఽగ్నిప్రవేశే వా మహాప్రస్థానేవా, అథపరివ్రా ద్వివర్ణవాసా ముణ్డోఽపరిగ్రహ శ్శుచి రద్రోహీ భైక్షమాణో బ్రహ్మభూయాయ భవతీతి, య ద్యాఽతుర స్స్యాన్మనసా వాచావా సన్న్యసేత్, ఏషపన్థా బ్రహ్మణా హాను విత్తస్తేనైతి సన్న్యాసీ బ్రహ్మవిదిత్యేవ మే వైష భగవన్నితి వై యాజ్ఞవల్క్యః [5]

తా:- ఆ పిమ్మట అత్రిముని : యజ్ఞోపవీతములేనివాడు బ్రాహ్మణుడెట్లగును? యాజ్ఞ : ఇంతకుముందు చెప్పినరీతిగా ఎవడు హవిస్సును భుజించి ఆచమనముచేసి పవిత్రుడగుచున్నాడో, అట్టివాని పవిత్రతయే యజ్ఞోపవీతము. ఇయ్యది సమస్తవ్రతముల నియమములలోను కలదు. కాషాయవస్త్రము, ముండనము, భార్యలేకయుండుట, పరిశుద్ధము ద్రోహచింతనలేక యుండుట, భిక్షాన్న భోజనము ... వీనిని కలిగియున్న సన్యాసి బ్రహ్మమే యగుచున్నాడు వ్యాధులుగలవాడు వాక్కుతోను, మనస్సుతోను, సన్యాసమును స్వీకరించవచ్చును. సుఖముల ననుభవించువానికి ఈ పద్ధతి పనికిరాదు. నిజమైన సన్యాసి బ్రహ్మవేత్త యగుచున్నాడు.

మం. శ్లో॥ తత్ర పరమహంసానామ సంవర్తకారుణి శ్వేతకేతు దుర్వాస ఋభు నిదాఘ జడభరత దత్తాఽత్రేయ రైవతక ప్రభృతయోఽవ్యక్తలిఙ్గావ్యక్తాచారా అనున్మత్తా ఉన్మత్తవదాచరన్త స్త్రిదణ్డం కమణ్డలుం శిక్యం పాత్రం జలపవిత్రం శిఖాం యజ్ఞోపవీతం చేత్యేతత్సర్వం భూస్స్వాహే త్యప్సు పరిత్య జ్యాఽత్మాన మన్విచ్ఛేత్, యథా జాతరూపధరో నిర్ద్వంద్వో నిష్పరిగ్రహ స్తత్వబ్రహ్మమార్గే సమ్యక్సంపన్న శుద్ధమానసః ప్రాణసంధారణార్థం యథోక్తకాలే విముక్తో భైక్ష మాచర న్నుదరపాత్రేణ లాభాఽలాభౌ సమౌ భూత్వా శూన్యాఽగార దేవగృహ తృణకూట వల్మీక వృక్షమూల కులాల శాలాఽగ్నిహోత్రశాలా నదీ పులిన గిరి కుహర కన్దర కోటర నిర్ఝర స్థణ్డిలేష్వనికేతవా స్యప్రయత్నో నిర్మమ శ్శుక్ల ధ్యానపరాయణోఽధ్యాత్మనిష్ఠోఽ శుభ శుభకర్మ నిర్మూలనపర స్సన్న్యాసేన దేహత్యాగం కరోతి, స పరమహంసో నామే త్యుపనిషత్ [6]

(జాబాలోపనిషత్సమాప్తా)

తా:- మఱియు సంవర్తక, ఆరుణి, శ్వేతకేతువు, దుర్వాస, ఋభు. నిదాఘ, జడభరత, దత్తాత్రేయ రైవతక, ప్రభృతి మునులందరు ఈ విధముగు పరమహంసలు. వీరందరు పరమపవిత్రమైన నియమములు గలవారు ఇతరులకుమాత్రము ఉన్మత్తులవలె కనిపించుచుందురు. ఇట్టి పరమహంసలు త్రిదండము, కమండలువు, కావడి, జల పాత్రము, శిఖ, యజ్ఞోపవీతము అను వీనినన్నింటిని మంత్రపూర్వకముగా ఉదకములలో పరిత్యజించి ఆత్మధ్యానమును

చేయవలెను బాల్యములోపలె ఎట్టి సంబంధమును లేనివారై ఆత్మధ్యానమార్గములో చక్కగా అభ్యాసము చేయవలెను పరిశుద్ధ హృదయముతో ప్రాణధారణము నిమిత్తము నియమిత కాలములయందు భిక్షాన్నమును తినుచుండవలెను లాభ నష్టములను సమానముగా భావించవలెను — శిథిలగృహము దేవాలయము పుట్ట పొద వృక్షమూలము కుమ్మరి గృహము అగ్నిహోత్రశాల నదిలోని ఇసుకతిప్ప కొండ గుహ తొఱ్ఱ సెలయేరు ఎడారి— ఈ ప్రదేశములలో నివసించవలెను ప్రయత్నములేకయే అహంకారము లేకయే తిరుగుచుండవలెను నారాయణధ్యానమును ఆత్మవిచారమును చేయుచుండవలెను పాప ప్రక్షాళనము కొరకు ప్రయత్నము చేయుచుండవలెను —అట్టివారే పరమహంసలు ఇదియే పరమహంస పేరుగల ఉపనిషత్తు (జాబాలోపనిషత్ సమాప్తము)

(శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 12 చూడుము)

(ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసి యుంచిని — గట్టి సత్యనారాయణ గుప్త)

శ్వేతాశ్వతరోపనిషత్ - 14

(కృష్ణ యజుర్వేదాంతర్గతము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము/మంత్రము పేజీ 18 చూడుము)

ప్రథమోఽధ్యాయః

మం శ్లో॥ ఓం బ్రహ్మవాదినోవదన్తి, కిం కారణం బ్రహ్మ? కుత స్స్మజాతా? జీవామకేన? క్వచ
సంప్రతిష్ఠితా? అధిష్ఠితాః కేన సుఖేతరేషు వర్తామహే? బ్రహ్మవిదో వ్యవస్థామ్[1]

తా - బ్రహ్మవాదు లొకచోటను జేరి చర్చించుకొనుచున్నారు ఈ ప్రపంచమునకు కారణము బ్రహ్మమా? లేక కాలమా? లేక బ్రహ్మము ఈ సృష్టికి ఉపాదాన కారణమా? మనము దేనివలన జన్మించితిమి? సృష్టింపబడిన మనము దేనిచేత జీవించుచున్నాము? ప్రళయ సమయములో మనమెచ్చట నున్నాము? మన మనుభవించుచున్న సుఖదుఃఖములు ఎవరి అధికారముతో అనుభవించుచున్నాము?

మం. శ్లో॥ కాలస్వభావో నియతిర్యదృచ్ఛా భూతాని యోనిః పురుష ఇతి చింత్యమ్।
సంయోగ ఏషా న్న త్వాత్మ భావాదాత్మా ఽప్యనీశ స్సుఖ దుఃఖ
హేతోః [2]

తా - ఈ జగత్తునకు కారణము కాలమే అని కాలవేత్తలు చెప్పుచున్నారు స్వభావము కారణమని లోకాయతికులు చెప్పుచున్నారు కర్మ కారణమని మీమాంసకులు భావించుచున్నారు యదృచ్ఛచేతనే ప్రపంచము సృష్టింపబడుచున్నదని నిరీశ్వరవాదులు పలుకుచున్నారు పంచభూతములే సృష్టికి కారణమని జగన్నిత్యత్వవాదులు చెప్పు

చున్నారు. ప్రకృతియే కారణమని శాక్తేయులు చెప్పుచున్నారు: జీవుడు లేక హిరణ్యగర్భుడు కారణమని యోగులు తలంచుచున్నారు; సంయోగము కారణమని కొందరు భావించుచున్నారు.— ఆత్మభావము కలదగుటవలన పైన చెప్పిన 7 వస్తువుల సమూహముకూడ జగత్కారణము కాలేదు. జీవుడుగూడ సుఖదుఃఖభూతమగు జగత్తునకు కారణముకాలేదు.

మం. శ్లో॥ తే ధ్యానయోగా ఽనుగతా అపశ్యన్ దేవాత్మశక్తిగ్ం స్వగుణైర్ని
గూఢామ్, యః కారణాని నిఖిలానితాని కాలాత్మయుక్తాన్యధితిష్ఠత్యేకః[3]

తా:- ఆ బ్రహ్మవేత్తలు ధ్యానయోగము ననుసరించినవారలై అద్వితీయుడును, కాలరూపుడును, సర్వకారణుడును, అగు ఆ పరమాత్మయొక్క మాయాశక్తిని దర్శించిరి. ఆ మాయాశక్తి త్రిగుణాత్మకమై నిగూఢముగా నున్నది.

మం. శ్లో॥ త మేకనేమిం త్రివృతగ్ం షోడశాన్తగ్ం శతార్ధారం విగ్ంశతిప్రత్యరాభిః,
అష్టకైష్షడ్భిర్విశ్వరూపైకపాశం త్రిమార్గభేదం ద్వినిమిత్తైకమోహమ్[4]

తా:- ఆ పరమాత్మను కారణావస్థయను బండిచక్రనేమిగా నున్నవానిగను, త్రిగుణాత్మక ప్రకృతిచే ఆవరింపబడిన వానిగను, యాభై (అరములు) ఆకులు, ఇరవై ప్రత్యరములు గల బండిచక్రము గలవానిగను, ఆరు ఎనిమిది తత్త్వములుగలవానిగను, విశ్వరూపైకపాశము గలవానిగను, ధర్మాధర్మ జ్ఞానములను మూడు మార్గములుగల వానిగను, పుణ్యా పుణ్యములలో మోహముగలవానిగను దర్శించిరి,

మం. శ్లో॥ పంచస్రోతోఽంబుం పంచయోన్యుగ్రవక్త్రాం పంచప్రాణోర్మిం పంచబుద్ధ్యాదిమూలామ్,
పంచావర్తాం పంచదుఃఖౌఘవేగాం పంచాశద్భేదాం పంచపర్వా మధీమః [౫]

తా:- (పరమాత్మను నదీరూపములో వర్ణించుచున్నారు.) ఆ పరమాత్మను, పంచేంద్రియములే ప్రవాహముగా గలదియు, కారణ పంచమహాభూతములతో కుటిలముగా నున్నదియు, పంచప్రాణములే అలలుగా గలదియు, మనస్సే కారణముగా గలదియు, శబ్దాది పంచవిషయములను సుడిగుండములు గలదియు, పంచవిధ దుఃఖములను ప్రవాహవేగములు గలదియు, 50 రకములగు తమో మోహ భేదములు గలదియు, పంచవిధ క్లేశములు గలదియునగు నదీ రూపములో ధ్యానించుచున్నాము.

మం. శ్లో॥ సర్వాజీవే సర్వసంస్థే బృహంతే అస్మిన్హగ్ంసో భ్రామ్యతే బ్రహ్మచక్రే,
పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్ట స్తత స్తేనామృతత్వ మేతి[6]

తా:- సర్వులకు జీవనరూపమైనట్టియు, అందరకు ప్రళయ రూపమైనట్టియు, అన్నిటికంటె గొప్పదియు కార్యకారణాత్మకమైనదియునగు ఈ బ్రహ్మచక్రములో నివసించుచు జీవుడు అనాత్మ పదార్థములను దేహాది సంఘాతము

లను ఆత్మగా భావించుచున్నాడు: దేవ మానవ పశ్వాది వివిధ శరీరములలో పుట్టుచు గిట్టుచు తిరుగుచున్నాడు. ఇందుకు కారణము జీవేశ్వరులకు విభేదమును భావించుటయే యగును. ఆ పిమ్మట మనస్సమాధానమును పొందినప్పుడు, ఈశ్వరాను సంధానమువలన మోక్షమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ ఉద్గీత మేత త్పరమం తు బ్రహ్మ తస్మిగ్ంస్త్రయగ్ం స్వప్రతిష్ఠాక్షరంచ, అత్రాంతరం వేదవిదో విదిత్వాలీనా బ్రహ్మణితత్పరా యోనిముక్తాః॥[7]

తా:- ఈ నిర్విశేషమగు బ్రహ్మము శ్రేష్ఠమని చెప్పబడినది. ఈ పరబ్రహ్మమునందు భోక్త, భోగ్యము, ప్రేరకుడు అను మూడును చక్కగా ప్రతిష్ఠితములై యున్నవి. బ్రహ్మము అక్షరమున గూడ అయియున్నది. ఈ దేహమునందు (ప్రపంచమునందు) బ్రహ్మమును బ్రహ్మవేత్తలు అంతర్యామిగా తెలిసికొనుచున్నారు; పరబ్రహ్మమునందు లీనమై, ఆ బ్రహ్మమునందే సమాధిగలవారలై జననమరణరూప సంసారము నుండి విముక్తులగుచున్నారు.

మం. శ్లో॥ సంయుక్త మేతత్ క్షరమక్షరంచ వ్యక్తావ్యక్తం భరతే విశ్వమీశః, అనీశ శ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్, జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః॥ [8]

తా:- వ్యక్తావ్యక్తములను క్షరము అక్షరముగా చెప్పెదరు. ఈశ్వరుడు పరస్పరము కూడుకొనియున్న విశ్వమును భరించుచున్నాడు. ఈశ్వర భిన్నుడగు జీవుడు భోక్తృభావమువలన బద్ధుడగుచున్నాడు; పరమేశ్వర దేవుని తెలిసికొని సర్వపాశముల నుండి ముక్తుడగుచున్నాడు.

మం. శ్లో॥ జ్ఞాజ్ఞౌ ద్వా వజా వీశా నీశా వజా హ్యేకా భోక్తృభోగ్యార్థయుక్తా। అనంత శ్చాత్మా విశ్వరూపో హ్యకర్తా త్రయం యదా విందతే బ్రహ్మ మేతత్॥ [9]

తా:- జ్ఞుడనగా సర్వమును తెలిసిన ఈశ్వరుడు. అజ్ఞుడనగా అల్పజ్ఞుడగు జీవుడు, ఈ జీవేశ్వరులిద్దరును అజులు; జన్మాదివికారములు లేనివారలే. బ్రహ్మమే మాయవలన జీవేశ్వరరూపములతో గోచరించుచున్నది.

మం. శ్లో॥ క్షరం ప్రధాన మమృతాక్షరగ్ం హరః క్షరాత్మా నావీశతే దేవ ఏకః। తస్యా భిధ్యానా ద్యోజనా త్తత్వ వాదా ద్భూయశ్చాంతే విశ్వమాయా నివృత్తిః ॥ [10]

తా:- క్షరమనగా నశించునది. ప్రధానమే క్షరము, మాయ. హరుడనగా పరమేశ్వరుడు. అవిద్యను హరించువాడు గావున పరమేశ్వరుడు, స్వయంప్రకాశుడగు ఆ దేవుడు ప్రధానజీవులను నియమించుచున్నాడు. అట్టి పరమాత్మ ధ్యానమువలనను, జీవపరమాత్మల సంయోజనమువలనను నిరంతర తత్త్వ చింతనమువలనను, విశ్వమాయా నివృత్తి కలుగుచున్నది.

మం. శ్లో॥ జ్ఞాత్వా దేవగ్ం సర్వపాశాప హానిః క్షీణైః క్లేశైర్జన్మ మృత్యుప్రహాణిః। తస్యాభి

ధ్యానా త్తృతీయం దేహభేదే విశ్వైశ్వర్యం కేవల ఆప్తకామః ॥ [11]

తా:- పరమాత్మను తెలిసికొనినచో పాశరూపమగు అజ్ఞానమంతయు నశించును. అజ్ఞానము నశించుట వలన జనన మరణరూప దుఃఖము నశించును. ఆ పరమాత్మను ధ్యానించుటవలన దేహముదాలించిన పిమ్మట మూడవది యగు విశ్వైశ్వర్యమునుపొంది పరబ్రహ్మ స్వరూపుడై ఆప్తకాముడగుచున్నాడు.

మం. శ్లో॥ ఏతత్ జ్ఞేయం నిత్యమేవాత్మసగ్గ్ స్థం నాతః పరం వేదితవ్యగ్ం హి కించిత్। భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మమేతత్॥ [12]

తా:- తనయందున్న పరమాత్మను సర్వదా తెలిసికొనుచుండవలెను. తెలియదగిన వస్తువు ఇంతకంటె మరేదియులేదు. భోక్తయగు జీవుడు, భోగ్యమగు ప్రపంచము, ప్రేరకుడగు అంతర్యామి— ఈ మూడు విధములుగా నున్న సర్వస్వము పరబ్రహ్మమేయని తెలియవలెను

మం. శ్లో॥ వహ్నేర్యథా యోనిగతస్య మూర్తి ర్న దృశ్యతే నైవచలింగనాశః, స భూయ ఏవేంధనయోని గృహ్య స్తద్వోభయం వై ప్రణవేన దేహే [13]

తా:- అరణిని పొందియున్న అగ్నియొక్క స్వరూపము ఏ రీతిగా (ముందుగా) కనిపించదో, లింగ నాశములేదో, అరణిని మథించినప్పుడు ఆ అగ్నియే యెట్లు వ్యక్తమగుచున్నదో, అదే రీతిగా ప్రణవోపాసనమువలన ఆత్మ స్వరూపము వ్యక్తమగుచున్నది.

మం. శ్లో॥ స్వదేహమరణిం కృత్వా ప్రణవంచోత్తరారణిమ్, ధ్యాన నిర్మథనాభ్యాసా ద్దేవం పశ్యే న్నిగూఢవత్॥ [14] తిలేషు తైలం దధినీవ సర్పి రాప స్స్రోత స్స్వరణీషు చాగ్నిః॥ ఏవ మాత్మాత్మని జాయతేఽసౌ సత్యే నైనం తపసా యోఽనుపశ్యతి॥[15]

తా:- తన శరీరమును క్రింది కొయ్యగను, ప్రణవమును పై కొయ్యగను చేసిన ధ్యానాభ్యాసమను మథన ముచేసి నిగూఢముగానున్న పరమాత్మదేవుని దర్శించవలెను. గానుగలోవేసి త్రిప్పుటవలన నువ్వులనుండి నూనెవచ్చు చున్నది. పెరుగును చిలుకుటవలన నెయ్యి బహిర్గతమగుచున్నది. ప్రవహించు నదినుండి జలము వచ్చుచున్నది. అరణి మథనమువలన అగ్ని పుట్టుచున్నది. అదే విధముగా, సత్యముచేతను తపస్సు చేతను తనలోనున్న ఆత్మ దర్శింప బడుచున్నది.

మం. శ్లో॥ సర్వవ్యాపిన మాత్మానం క్షీరే సర్పిరివార్పితమ్। ఆత్మవిద్యా తపో మూలం తద్బ్రహ్మోపనిష త్పరం తద్బ్రహ్మోపనిష త్పర మితి [16]

తా:- బ్రహ్మవిద్యకు, తపశ్చర్యకు మూలకారణమైన పరమాత్మను పాలలో నేయివలె సకల సృష్టిలోను వ్యాపించియున్నట్లు గ్రహించి, జీవుడు బంధవిముక్తుడగుచున్నాడు.

ద్వితీయోఽధ్యాయః

మం. శ్లో॥ ఓం. యుంజానః ప్రథమం మనస్తత్వాయ సవితా ధియః।
అగ్నే ర్జ్యోతిర్నిచాయ్య పృథివ్యా అధ్యాభరత్॥ [1]

తా:- ధ్యానముయొక్క ప్రారంభములో మనస్సును సర్వేంద్రియములను పరమాత్మయందు చేర్చవలెను. తత్వజ్ఞానము నిమిత్తము అగ్ని ప్రకాశమును చూచి భూతత్త్వమగు శరీరమును శుద్ధిచేసికొనవలెను.

మం. శ్లో॥ యుక్తేన మనసా వయం దేవస్య సవితు స్సవే, సువర్గే యాయ శక్త్యా[2]

తా:- మేము పరమాత్మయందు లగ్నమైన మనస్సుతో, స్వయంప్రకాశుడు సవితృ దేవతానుగ్రహముతో, స్వర్గ ప్రాప్తికి అనుకూలమగు శక్తితో ప్రయత్నించుచున్నాము.

మం. శ్లో॥ యుక్త్వాయ మనసా దేవాన్ సువర్యతో ధియా దివమ్, బృహజ్జ్యోతిః కరిష్యత స్సవితా ప్రసువాతి తాన్ [3] యుంజతే మన ఉత యుంజతే ధియో విప్రా విప్రస్య బృహతో విపశ్చితః। విహోత్రాదధే వయునావిదేక ఇన్మహీ దేవస్య సవితుః పరిష్టుతిః॥ [4]

తా:- సవితృ దేవత మా మనస్సును పరమాత్మయందు లగ్నమొనర్చి, సర్వేంద్రియములను బ్రహ్మమును పొందువానినిగా చేయుసుగాక!— బ్రాహ్మణులు తమయొక్క చిత్తమును పరబ్రహ్మమునందే చేర్చుచున్నారు. సవితృ శబ్దవాచ్యుడును, సర్వవ్యాపకుడును, సర్వమహత్తునగు పరమాత్మను అధికముగా కొనియాడవలెను.

మం. శ్లో॥ యుజే వాం బ్రహ్మపూర్వ్యం నమోభి ర్విశ్లోకాయన్తి పథ్యేవ సూరాః। శృణ్వన్తు విశ్వే అమృతస్య పుత్రా ఆయే ధామాని దివ్యాని తస్థుః [5] అగ్ని ర్యత్రాభిమథ్యతే వాయు ర్యత్రాధియుంజతే, సోమో యత్రాతిరిచ్యతే తత్ర సంజాయతే మనః [6]

తా:- ఓ దేవతలారా! మీకు కారణభూతమైనట్టియు, అత్యంత ప్రాచీనమైనట్టియు పరబ్రహ్మమునకు నమస్కరించుచున్నాను. చిత్తమును ఆ బ్రహ్మమునందే లీనమొనర్చుచున్నాను. ఈ రీతిగా బ్రహ్మములో సమాధానము చేయుచున్న నాకీర్తి ముక్తమానవులనుసరించిన సన్మార్గమునే అనుసరించునుగాక! ఆ పరమేశ్వర పుత్రులగు హిరణ్యగర్భాది దేవతలందరు నా యీ ప్రార్థనమును ఆలకించెదరుగాక! మనోబుద్ధులారా! మీ యిద్దరిని సర్వకారణుడును చిరంతనుడునగు బ్రహ్మమునందు నమస్కారముతో చేర్చుచున్నాను.— ఎవ్వరు పరమేశ్వరునారాధించక, అగ్న్యాధానాది క్రతువులను చేయుచున్నారో, వాయువు ఎచ్చట సవితృ ప్రేరితమయి శబ్దమొనర్చుచున్నదో, సోమరస మెచ్చట వృద్ధిపొందుచున్నదో, అట్టి యజ్ఞములో మనస్సు పుట్టుచున్నది.

మం. శ్లో॥ సవిత్రా ప్రసవేన జుషేత బ్రహ్మపూర్వ్యమ్। తత్ర యోనిం కృణవసే న హి తే పూర్వ మక్షిపత్ [7] త్రిరున్నతగ్ం స్థాప్య సమం శరీరం హృదీంద్రియాణి మనసా నివేశ్య। బ్రహ్మోడుపేన ప్రతరేత విద్వాన్ స్రోతాంసి సర్వాణి భయావహాని [8]

తా:- సర్వకారణుడును, సవితృరూపుడును, పురాతనుడునునగు పరబ్రహ్మమును సేవించవలెను. ఆ బ్రహ్మమునందే సమాధి నిష్ఠను చేయుము. అట్లు చేయనిచో నీయొక్క పూర్వకర్మ చలింపచేయజాలదు.— శిరస్సు, కంఠము, శరీరము—అను ఈ మూడిందిని సమానముగా నిలిపి, ఇంద్రియములను, మనస్సును హృదయమందు స్థాపించి, బ్రహ్మమనెడు ఓడచేత భయావహములైన జననమరణాది సంసారమనెడు ప్రవాహమును జీవుడు దాటవలెను.

మం. శ్లో॥ ప్రాణాన్ ప్రపీడ్యేహ సంయుక్తచేష్టః క్షీణే ప్రాణే నాసికయోచ్ఛ్వసీత। దుష్టాశ్వయుక్తమివ వాహమేనం విద్వాన్మనో ధారయేతాఽప్రమత్తః [9] సమే శుచౌ శర్కరావహ్నివాలుకా వివర్జితే శబ్దజలాశ్రయాదిభిః, మనోఽనుకూలేన తు చక్షుపీడనే గుహా నివాతాశ్రయణే ప్రయోజయేత్ [10]

తా:- యుక్తాహార విహారములుగలవాడయి ఈ శరీరములో మనస్సును నిరోధించి ప్రాణాయామమును చేయవలెను. ఉచ్ఛ్వాస నిశ్వాసములద్వారా ప్రాణాయామమును సలుపవలెను. చెడ్డగుఱ్ఱములుకల రథమును సారథి బహు జాగరూకుడై నడపించునట్లు, సాధకుడు అప్రమత్తుడై మనస్సును జయించవలయును.- సమానముగానున్నట్టియు, శుచిగానున్నట్టియు, గులకరాళ్ళు, అగ్ని, యిసుక లేనట్టియు, జలాశ్రయముయొక్క ధ్వనిలేనట్టియు, మనస్సునకు అనుకూలమైనట్టియు, చూచుటకు రమ్యమైనదియు, పెనుగాలిబాధ లేనట్టియు ప్రదేశములో (కొండగుహలలో) యోగాభ్యాసము చేయవలెను.

మం. శ్లో॥ నీహారధూమార్కానలానిలానాం ఖద్యోతవిద్యుత్ స్ఫటికశశీనాం। ఏతాని రూపాణి పురస్సరాణి బ్రహ్మణ్యభివ్యక్తికరాణి యోగే [11] పృథ్వ్యాప్యతేజోఽనిల ఖే సముత్థితే పంచాత్మకే యోగగుణే ప్రవృత్తే। న తస్య రోగో నజరా నమృత్యుః ప్రాప్తస్య యోగాగ్నిమయం శరీరమ్ [12]

తా:- యోగాభ్యాసము చేయుసమయములలో అతని చిత్తవృత్తికి మొదట అంతయు మంచువలె కనిపించును, పిమ్మట ధూమమువలెను భానునివలెను, పిమ్మట అగ్నివలె తోచును. ఆ పిమ్మట సూర్యునివలె కనబడును, తరువాత మెఱుపువలె ప్రకాశించును, ఆ తరువాత స్ఫటికమువలె కనిపించును, పిమ్మట చంద్రునివలె కనిపించును. ఇవన్నియు బ్రహ్మాభివ్యక్తికరములు. ఇట్టి రూపములు కనిపించినచో యోగము సిద్ధించినదనియు, త్వరలో బ్రహ్మప్రాప్తి కలుగుననియు భావించవలెను.— ఈ దేహము పంచభూతమయమగుటవలన పంచాత్మక మనబడును. ఈ శరీరము పాంచభౌతికమైనను యోగాభ్యాసము సిద్ధించిన పిమ్మట యోగాగ్నిమయమగుచున్నది. యోగాగ్నిమయ శరీరము గలవానికి వ్యాధి, వార్ధక్యము మరణము సంభవింపవు.

మం. శ్లో॥ లఘుత్వ మారోగ్య మలోలుపత్వం వర్ణప్రసాదం స్వరసౌష్ఠవం చ। గంధ శ్శుభో మూత్ర పురీష మల్పం యోగప్రవృత్తిం ప్రథమాం వదంతి [13] యథైవ బింబం మృదయోపలిప్తం తేజోమయం భ్రాజతే త త్సుధాంతమ్, తద్వాఽఽత్మతత్వం ప్రసమీక్ష్య దేహీ ఏకః కృతార్థో భవతే వీతశోకః [14]

తా:- యోగాభ్యాసమందు ప్రవర్తించిన వానికి శరీరము తేలికగా నుండును. ఆరోగ్యవంతముగా నుండును. ఆశలు లేకుండును. శరీరము ప్రకాశమానమై యుండును. కంఠధ్వని స్పష్టముగానుండును. దేహమంతయు సుగంధముతో నుండును. మూత్రపురీషములు స్వల్పముగా నుండును. అని పెద్దలు నుడువుచున్నారు.— సువర్ణవిగ్రహములు మున్ను గునవి నుండు మట్టితో పూయబడి పిమ్మట అగ్నిలో కాల్చబడి తేజోమయమై ప్రకాశించుచున్నవి. ఆ రీతిగనే జిజ్ఞాసువు ఆత్మతత్త్వమును దర్శించి అద్వితీయుడును, ధన్యుడును శోకవిముక్తుడునగుచున్నాడు.

మం. శ్లో॥ యదాత్మతత్వేన తు బ్రహ్మతత్వం దీపోపమే నేహ యుక్తః ప్రప శ్యేత్, అజం ధ్రువగ్ం సర్వతత్త్వై ర్విశుద్ధం జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః [15] ఏష హి దేవః ప్రదిశోఽను సర్వాః పూర్వోహి జాత స్స ఉ గర్భే అంతః। సఏవజాత స్స జనిష్యమాణః ప్రత్యఙ్ జనాం స్తిష్ఠతి సర్వతోముఖః [16] యో దేవో అగ్నౌ యో అప్సు యో విశ్వం భువనమావివేశ। య ఓషధీషు యో వనస్పతిషు తస్మై దేవాయ నమోనమః [17]

తా:- ఎప్పుడు ఈ పరబ్రహ్మమునందే లీనుడై, దీపముతో సమానమగు ఆత్మతత్త్వముతో బ్రహ్మతత్త్వమును దర్శించునో అట్టి జీవుడు, జన్మరహితుడై, నిశ్చలమగు పరిశుద్ధమగు ఆత్మదేవుని తెలిసికొని సమస్త పాశముల నుండి విముక్తుడగుచున్నాడు.— ఈ దేవుడు నాలుగు దిక్కులకును, నాలుగు విదిక్కులకును, ఊర్ధ్వాధో భాగములకును అనుసరించి అంతట నిండియున్నాడు. అందరికంటె హిరణ్యగర్భ రూపములో జన్మించినది అతడే. తల్లియొక్క యుదరములో గర్భరూపములోనున్నది యీతడే, పిమ్మట శిశువుగా జన్మించినది గూడ నీ దేవుడే. జన్మించబోవునది, అందరికి అభిముఖుడుగా, సర్వతోముఖుడుగా నుండునదిగూడ నీతడే.- ఏ ఆత్మదేవుడు అగ్నియందును, జలమునందును, సమస్త ప్రపంచమునందును, ఓషధులయందును, వనస్పతులయందును, ప్రవేశించి నిండియున్నాడో, ఆ పరమేశ్వరునికి నమస్కారము.

తృతీయోఽధ్యాయః

మం. శ్లో॥ ఓం. య ఏకో జాలవా నీశత ఈశనీభి స్సర్వాన్లోకా నీశత ఈశనీభిః। యఏవైక ఇహ ఉద్భవే సంభవే చ య ఏత ద్విదు రమృతా స్తే భవంతి [1] ఏకో హి రుద్రో న

ద్వితీయాయ తస్థు ర్యఇమాంల్లో కా నీశత ఈశనీభిః। ప్రత్యఙ్ జనాంస్తిష్ఠతి సంచుకో చాంతకాలే సగ్ంసృజ్య విశ్వాభువనాని గోపాః [2]

తా:- అద్వితీయుడగు ఆ పరమాత్మయే మాయా విశిష్టుడై తన శక్తితో సర్వమును నియమించుచున్నాడు. ఆ పరమాత్మయే యీ సమస్త ప్రపంచమును, మాయాశక్తితో పుట్టించుచు, పోషించుచు, సంహరించుచున్నాడు. ఈ విషయము నెవ్వరెరుంగుదురో, వారు మరణరహితులై ముక్తులగుదురు.— జగదుత్పత్తికిముందు పరమాత్మ ఒక్కడే కావున బ్రహ్మవేత్తలు రెండవవాడున్నట్లు భావించలేదు. ఒక్కడేయగు పరమాత్మయే తన మాయాశక్తితో ఈ ప్రపంచమును నియమించుచున్నాడు. అతడే అందరియందు ప్రత్యగాత్మ రూపములోనున్నాడు. ఈతడే యీ ప్రపంచమును స్థితి కాలములో పోషించుచున్నాడు. ప్రళయకాలములో తనయందు లీనముచేసికొనుచున్నాడు.

మం. శ్లో॥ విశ్వత శ్చక్షు రుత విశ్వతో ముఖో విశ్వతో బాహు రుత విశ్వత స్పాత్, సంబాహుభ్యాం ధమతి సంపతత్రై ర్ద్యావా పృథివీ జనయన్దేవ ఏకః [3] యో దేవానాం ప్రభవ శ్చోద్భవశ్చ విశ్వాధిపో రుద్రో మహర్షిః। హిరణ్యగర్భం జనయామాస పూర్వగ్ం స నో బుద్ధ్యా శుభయా సంయునక్తు [4]

తా:- ఆత్మదేవుడును అద్వితీయుడునునగు పరమాత్మ ఆకాశమును భూమిని పుట్టించుచున్నవాడయి అంతటను నేత్రములుగలవాడుగా నున్నాడు. మరియు అంతట ముఖములు గలవాడును, అంతట బాహువులు గలవాడును, అంతట పాదములుకలవాడును అయి, బాహువులతో మనుష్యులను చేర్చుచున్నాడు, రెక్కలతో పక్షులను చేర్చుచున్నాడు,- ఏ దేవుడు సకల దేవతలకు ఆదికారణుడో, దేవతల ఐశ్వర్యములకుగూడ కారణభూతుడో, సర్వప్రపంచమునకు పరిపాలకుడగుచున్నాడో, మహర్షిగా సర్వజ్ఞుడగుచున్నాడో, పూర్వము హిరణ్యగర్భుని పుట్టించినాడో, అట్టి రుద్రుడు మాకు యోగ్యబుద్ధిని ప్రసాదించునుగాక !

మం. శ్లో॥ యాతే రుద్ర శివా తనూ రఘోరాఽపాప కాశినీ। తయాన స్తనువా శంతమయా గిరిశంతాభిచాకశీహి [5] యామిషుం గిరిశంత హస్తే బిభర్ష్యస్తవే। శివాం గిరిత్రతాం కురు మా హిగ్ంసీః పురుషం జగత్ [6]

తా:- ఓ రుద్రదేవా! మంగళకరమగు నీ శరీరము అఘోరము, స్మరించిన మాత్రముననే పాపములను పోగొట్టి పుణ్యమును గలుగజేయుచున్నది. పర్వతము నివాసమైన ఓ రుద్రదేవా! సుఖకరమగు శరీరముతో మమ్ముల నంతట కలయజూడుము.— పర్వతవాసివగు ఓ రుద్రదేవా! నీవు శత్రువులపై ప్రయోగించు బాణమును చేతియందు ధరించియున్నావు; ఆ బాణమును మంగళమొసంగు దానినిగా మార్చుము. నా సన్నిహితులనుగాని ప్రపంచమునుగాని హింసింపకుము.

మం. శ్లో॥ తతః పరంబ్రహ్మ పరం బృహంతం యథానికాయం సర్వభూతేషు గూఢమ్। విశ్వ

స్మైకం పరివేష్టితార మీశం తం జ్ఞాత్వా అమృతా భవంతి [7] వేదాహమేతం పురుషం మహాన్త మాదిత్యవర్ణం తమసః పరస్తాత్ త మేవ విదిత్వాఽతిమృత్యు మేతి నాన్యః పంథా విద్యతేఽయనాయ [8]

తా. ఆ దాత్మయగు విరాట్టుకంటె పరుడైనవాడును బ్రహ్మశబ్దవాచ్యుడును సర్వప్రాణులలో అంతర్యామిగా వ్యాపించియున్నవాడును సర్వప్రపంచమును తనలో లీనమొనర్చుకొని అంతటను వ్యాపించియున్నవాడు నగు పరమేశ్వరుని తెలిసికొనినవారు అమృతులగుచున్నారు. ఆ పరమపురుషుని మహాత్ముడుగను ప్రకాశస్వరూపుడుగను తమస్సునకు ఆవలనున్నవానిగను నేను తెలిసికొనుచున్నాను అతని నెఱింగి జీవుడు మృత్యువును జయించుచున్నాడు మోక్షమును పొందుటకు ఇంతకంటె మరియొక మార్గములేదు

మం శ్లో యస్మాత్పరం నాపర మస్తి కించి ద్యస్మా న్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిత్ వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠ త్యేక స్తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్ [9] తతో యదుత్తరతరం తదరూప మనామయమ్ య ఏత ద్విదు రమృతా స్తే భవంత్యథేతరే దుఃఖమేవాపియంతి [10]

తా. ఏ బ్రహ్మముకంటె శ్రేష్ఠమైనదికాని వేఱైనదికాని పెద్దదికాని చిన్నదికాని ఏదియులేదో ఏది వృక్షమువలె ఆకాశమందు నిలబడియున్నదో, అట్టి బ్రహ్మముచేత ఈ సమస్త ప్రపంచము పరిపూర్ణమై వ్యాప్తమైయున్నది ఈ జగత్తుయొక్క కార్యకారణములకంటె వేఱైనదియు రూపరహితమైనదియు తాపత్రయవర్జితమైనదియునగు బ్రహ్మమును ఎఱిగినవారు మరణరహితులగుచున్నారు తదితరులు దుఃఖమునే అనుభవించుచున్నారు

మం శ్లో సర్వానన శిరోగ్రీవ స్సర్వభూతగుహాశయః సర్వవ్యాపీ సభగవాం స్తస్మా త్సర్వగత శ్శివః [11] మహా న్ప్రభుర్వై పురుష స్సత్వస్యైష ప్రవర్తకః సునిర్మలా మిమాం ప్రాప్తి మీశానో జ్యోతి రవ్యయః [12]

తా. ఆ భగవంతుడు సమస్త ప్రాణులయొక్క ముఖములును శిరస్సులును కంఠములును గలవాడైయున్నాడు సర్వజీవులయొక్క హృదయగుహలలో నివసించుచున్నాడు అతడు సర్వవ్యాపి మంగళస్వరూపుడు అయియున్నాడు.— పరిపూర్ణుడగు ఈ శివుడు మహాప్రభువుగదా ఈతడు విరాట్పురుషునకు (అంతఃకరణమునకు) ప్రవర్తకుడు గదా పరిశుద్ధమయిన ఈ పరమపదప్రాప్తిని నియమించువాడు జ్యోతిస్వరూపుడు అవ్యయుడు

మం. శ్లో॥ అఙ్గుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః హృదా మన్వీశో మనసాఽభిక్లృప్తో య ఏత ద్విదు రమృతా స్తే భవంతి [13]

తా. పరబ్రహ్మము అఙ్గుష్ఠమాత్ర పరిమాణముతో హృదయగుహలో నివసించుచున్నాడు ఆ సర్వ

మాత్మ పరిపూర్ణుడు, సకలజీవుల హృదయములయందుండి మనస్సుచే మూయబడియున్నాడు. అతడు ఆత్మజ్ఞానమునకు సార్వభౌముడు. ఈ రీతిగా తెలిసినవారు మృత్యువులేనివారలగుచున్నారు.

మం. శ్లో॥ సహస్రశీర్షా పురుషస్సహస్రాక్షస్సహస్రపాత్। స భూమిం విశ్వతో వృత్వాఽత్యతిష్ఠ ద్దశాంగులమ్ [14] పురుష ఏవేదగ్ం సర్వం యద్భూతం యచ్చ భవ్యమ్। ఉతామృతత్వస్యేశానో యదన్నేనా తిరోహతి [15]

తా:- ఆ పరమాత్మ సహస్ర శీర్షములు గలవాడు, పూర్ణపురుషుడు, సహస్ర నేత్రములుగలవాడు సహస్ర పాదములు గలవాడు. ఆ పరమాత్మ ఈ భూమిలోపలను బయటను వ్యాపించినవాడయి అపారమైన భాగమును అధిష్ఠించి యున్నాడు.— ఏ ప్రపంచము అన్నముతో జన్మించి మన నేత్రములకు కనబడుచున్నదో, ఏ ప్రపంచము ఇంతకు మందు గతించిపోయినదో, ఏ ప్రపంచము ముందు ముందు రాగలదో, ఆ ప్రపంచమంతయు పరమపురుష స్వరూపమే, తద్భిన్న ముకాదు. అమృతమయకైవల్యమునకు ఆ పురుషుడే ప్రభువు.

మం. శ్లో॥ సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షిశిరోముఖమ్। సర్వత శ్శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి [16] సర్వేంద్రియగుణాభాసగ్ం సర్వేంద్రియ వివర్జితమ్। సర్వస్య ప్రభుమీశానగ్ం సర్వస్య శరణగ్ం సుహృత్ [17] నవద్వారే పురే దేహీ హంసో లేలాయతే బహిః। వశీ సర్వస్య లోకస్య స్థావరస్య చరస్య చ [18] అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుస్సశృణోత్యకర్ణః। స వేత్తి వేద్యం నచ తస్యాఽస్తి వేత్తా త మాహు రగ్ర్యం పురుషం మహాన్తమ్ [19]

తా:- అంతట హస్తములు పాదములు గలదియు, అంతట నేత్రములు శిరస్సులు ముఖములు గలదియు, అంతట శ్రోత్రములుగలదియు, నగు ఆ పరబ్రహ్మస్వరూపము ఈ ప్రపంచముతోగల సర్వజీవులను ఆవరించి వుండియున్నది.- ఆ బ్రహ్మతత్త్వమును సర్వేంద్రియ గుణములను భాసింపజేయునదిగను, సర్వేంద్రియములు లేనిదానిగను, సమస్తమునకు ప్రభువిగను, ఈశ్వరునిగను, సకలమునకు రక్షకమైనదానిగను తెలిసికొనవలెను.- ఆ యాత్మ దేవుడు నవద్వారములుగల యీ దేహమను పట్టణములో ఆత్మరూపముతో వెలుగొందుచు, స్థావర జంగమాత్మకమైన సకల లోకమును స్వాధీన పరచుకొని బయటగూడ సంచరించుచున్నాడు.— ఆ పరమాత్మ హస్తములు, పాదములు లేనివాడైనను శీఘ్రముగా నడచుచున్నాడు, గ్రహించుచున్నాడు. నేత్రములు లేనివాడైనను అంతట చూచుచున్నాడు. శ్రోత్రములులేనివాడైనను సర్వమును వినుచున్నాడు. తెలిసికొనదగినవన్నియు తెలిసికొనుచున్నాడు. అట్టి పరమపురుషుని అగ్రగణ్యునిగను మహాత్మునిగను చెప్పుచున్నారు.

మం. శ్లో॥ అణో రణీయా న్మహతో మహీయానాత్మా గుహాయాం నిహితోఽస్య జంతోః। త మక్రతుం పశ్యతి వీతశోకో ధాతుః ప్రసాదా న్మహిమాన మీశమ్ [20] వేదాహ మేత

మజరం పురాణం సర్వాత్మానగ్ం సర్వగతం విభుత్వాత్। జన్మనిరోధం ప్రవదన్తి యస్య బ్రహ్మవాదినోహి ప్రవదన్తి నిత్యమ్ [21]

తా:- అతిసూక్ష్మ పరమాణువుకంటె సూక్ష్మమైనవాడును, పృథివ్యాదులకంటె గొప్పవాడునగు నాత్మ సర్వప్రాణి సమూహముయొక్క హృదయగుహ నాశ్రయించియున్నాడు. హృదయగుహ నివాసియు, భోగసంకల్ప రహితుడును, వృద్ధిక్షయవిరహితుడునునగు పరమాత్మను దర్శించినవాడు దుఃఖవిరహితుడగుచున్నాడు. పరమేశ్వరాను గ్రహము వలన బ్రహ్మజ్ఞానము కలుగును— బ్రహ్మవేత్తలు ఏ పరమాత్మకు జన్మలేదనియు శాశ్వతుడనియు భావించుచున్నారో, ఆ పరమాత్మ పరిణామ వివర్జితుడనియు, పురాతనుడనియు, సర్వాత్మకుడనియు, సర్వవ్యాపకుడనియు, సర్వగతుడనియు మంత్రద్రష్టలు స్వానుభవముతో చెప్పుచున్నారు.

చతుర్థోఽధ్యాయః

మం. శ్లో॥ ఓం. య ఏకోఽవర్ణో బహుధా శక్తియోగా ద్వర్ణాననేకాన్ నిహితార్థో దధాతి। విచైతి చాంతే విశ్వ మాదౌ స దేవా స్స నో బుద్ధ్యా శుభయా సంయునక్తు [1] తదే వాగ్ని స్తదాదిత్య స్తద్వాయు స్తదు చంద్రమాః। తదేవ శుక్ర మమృతం తద్బ్రహ్మ తదాప స్స ప్రజాపతిః [2]

తా:- అద్వితీయుడగు ఏ పరమాత్మ జాతివిరహితుడయి, మాయాశక్తితో అపేక్షారహితుడై, నానా జాతులను నిర్మించుచున్నాడో, ప్రళయకాలములో ప్రపంచమును లయముచేయుచున్నాడో, మధ్యకాలములో పోషించు చున్నాడో, ఆ పరమాత్మ నిత్యప్రకాశస్వరూపుడు. ఆ పరమాత్మ మంగళకరబుద్ధిని మాకు ప్రసాదించుగాక !— ఆ యాత్మతత్త్వమే అగ్ని, సూర్యుడు, వాయువు, చంద్రుడు, పరిశుద్ధమైనది, బ్రహ్మము, జలములు, విరాట్పురుషుడు.

మం. శ్లో॥ త్వగ్ం స్త్రీ త్వం పుమానసి త్వం కుమార ఉతవా కుమారీ। త్వం జీర్ణో దండేన వంచసి త్వం జాతో భవసి సర్వతోముఖః [3] నీలం పతంగో హరితో లోహితాక్ష స్తటిద్గర్భ ఋతవ స్సముద్రాః, అనాది మత్త్వం విభుత్వేన వర్తసే యతో జాతాని భువనాని విశ్వా [4]

తా:- పరమేశ్వరా! నీవు స్త్రీవి, పురుషుడవు, పుత్రుడవు, పుత్రికవు అగుచున్నావు. నీవే వృద్ధుడవయి చేతితో కఱ్ఱను పట్టుకొని తిరుగుచున్నావు. అప్పుడు జన్మించిన బాలుడవుగూడ అగుచున్నావు. ఇంతేల సర్వతోముఖుడవు నీవే. స్వేచ్ఛగా మాయాశక్తితో వివిధ రూపములతో కనిపించుచున్నావు— దేవా ! నీనుండియే సకల లోకములు జన్మించినవి. నీవు సర్వాత్మకుడవగుచున్నావు. నల్లని తుమ్మెద, పచ్చని రంగుతో ఎఱ్ఱని కన్నులుగల చిలుక, మెఱుపుతోనున్న మేఘము, సత్వఋతువులు, సముద్రములు నీవే అయియున్నావు. సర్వవ్యాపకుడవైనందున అద్యంత శూన్యుడవుగా నున్నావు.

మం శ్లో అజా మేకాం లోహిత శుక్ల కృష్ణాం బహ్వీః ప్రజాః సృజమానాగ్ం సరూపామ్
అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగా మజోఽన్యః [5]
ద్వాసుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే తయో రన్యః పిప్ప
లగ్ం స్వాద్వ త్త్యనశ్న న్నన్యో అభిచాకశీతి [6]

తా - పుట్టుకలేని జీవుడు లోహిత శుక్ల కృష్ణయు సమస్త జీవకోటిని సృజించుచున్నదియు స్వరూపయు ఒక్కలేనిదియు ఒక్కటియునగు ప్రకృతిని అనుసరించుచున్నాడు. సద్గురువుయొక్క సదుపదేశముతో భుక్తభోగయగు నీ ప్రకృతిని వదులుచున్నాడు - (ఈ 6వ మంత్రము ముండకోపనిషత్తు 8-3-1లోను ఋగ్వేదము 1.164-20లోను అధర్వవేదము 9-5-9 లోను కలదు) అన్యోన్యం స్నేహముతో బంధింపబడినవై ఒకే వృక్షముపైన రెండు పక్షులు నివసించుచున్నవి అందులో నొక పక్షి ఆనందముతో ఫలమునను భవించుచుండగా రెండవ పక్షి యేమియు తినకుండ చూచుచున్నది

మం శ్లో సమానే వృక్షే పురుషో నిమగ్నోఽనీశయా శోచతి ముహ్యమానః జుష్టం యదా
పశ్యత్యన్యమీశమస్య మహిమాన మితి వీతశోకః [7] ఋచో అక్షరే పరమే
వ్యోమన్య స్మిన్దేవా అధివిశ్వే నిషేదుః యస్తన్న వేద కి మృచా కరిష్యతి య ఇ
త్తద్విదు స్త ఇమే సమాసతే [8]

తా - (ఈ 7వ మంత్రము ఋగ్వేద అధర్వవేదములయందును ముండకోపనిషత్తులోను కలదు) ఒకే చెట్టుమీద కూర్చున్నను జీవుడైన ఒక పక్షి అజ్ఞాన మోహములలో మునిగినదై దుఃఖించుచున్నది పూజ్యుడైన రెండవ పక్షియగు ఈశ్వరుని యతని మహిమను ఎప్పుడైతే చూచుచున్నదో, మొదటి పక్షియైన జీవుడుకూడ దుఃఖమునుండి విముక్తుడగుచున్నాడు — దేవతలందరును వేదస్వరూపుడును అక్షరస్వరూపుడును, ఆకాశకల్పుడును అగు పరమాత్మయందు ఆశ్రయించియున్నారు ఆ పరమాత్మను తెలిసికొనలేనివానికి ఋగాదివేదములతో ఏమి ప్రయోజనము ఆ పరమాత్మను తెలిసికొనినవారే కృతార్థులు.

మం శ్లో ఛందాగ్ంసి యజ్ఞాః క్రతవో వ్రతాని భూతం భవ్యం యచ్చ వేదా వదంతి అస్మా
న్మాయీ సృజతే విశ్వ మేత త్తస్మిగ్ంశ్చాఽన్యో మాయయా సన్నిరుద్ధః [9]
మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరమ్, తస్యావయవభూతైస్తు
వ్యాప్తగ్ం సర్వ మిదం జగత్ [10] యో యోనిం యోని మధితిష్ఠత్యేకో యస్మి
న్నిదగ్ం సంచవిచైతి సర్వమ్ తమీశానం వరదం దేవమీడ్యం నిచాయ్యేమాగ్ం
శాంతి మత్యంత మేతి [11]

తా:— ఈ అక్షర పరబ్రహ్మమునుండియే, నాలుగువేదములును, యజ్ఞములును, క్రతువులును, సమస్త వ్రతములును, భూతభవిష్యద్వర్తమాన కాలములును పుట్టుచున్నవి. ఈ విశ్వమునంతయు మాయోపాధిగలవాడై ఆ యక్షరుడే సృజించుచున్నాడు. ఈ ప్రపంచమునందే మాయచేత పరునివలె సంబంధము కలిగియున్నాడు. ప్రకృతిని మాయయని తెలిసికొనవలెను. మహేశ్వరుని మాయాధిపతిగా తెలిసికొనవలెను. ఆ మహేశ్వరుని యొక్క మాయా కల్పితములగు అవయవములచేతనే యీ దృశ్యజగత్తంతయు నిండియున్నది— అద్వితీయుడగు ఆ పరమేశ్వరుడు, మూలప్రకృతి, మాయ, అవాంతర ప్రకృతులు, పంచభూతములు మున్నగు సకల యోనులయందు అంతర్యామి రూపములో అధిష్ఠించియున్నాడు. ఆ పరమేశ్వరునియందే ఈ సమస్తము ప్రళయసమయములో లయమును పొందుచున్నది. మరల సృష్టికాలములో సర్వము నానారూపములను ధరించుచున్నది. మోక్షప్రదుడును, స్తుతింపదగినవాడును, దేవ దేవుడునునగు ఆ యీశ్వరుని దర్శించి "బ్రహ్మాస్మి" అని అనుభవించి శాంతిని పొందుచున్నాడు.

మం. శ్లో॥ యో దేవానాం ప్రభవ శ్చోద్భవశ్చ విశ్వాధికో రుద్రో మహర్షిః। హిరణ్యగర్భం పశ్యతి జాయమానగ్ం సనో బుద్ధ్యా శుభయా సంయునక్తు [12] యో దేవానా మధిపో యస్మిన్లోకా అధిశ్రితాః। య ఈశే అస్య ద్విపద శ్చతుష్పదః కస్మై దేవాయ హవిషా విధేమ [13]

తా:- ఏ రుద్రుడు సకలదేవతలకు ఆదికారణభూతుడో, ఎవని యనుగ్రహమువలన ఆ యింద్రాది దేవతలకు సకలైశ్వర్యములు కలుగుచున్నవో, ఏ దేవుడీ ప్రపంచమునకు పరిపాలకుడో, ఎవడు సృష్టి ప్రారంభమున హిరణ్యగర్భుని సృజించెనో, అట్టి పరమేశ్వరుడు మాకు యోగ్యబుద్ధిని ప్రసాదించుగాక!— ఏ పరమేశ్వరుడు దేవతలందరికి అధిపతియో, ఏ దేవునియందు లోకములన్నియు అధిష్ఠింపబడియున్నవో, ఏ యీశ్వరుడు మనుష్యాదులకు పశ్వాదులకు నియామకుడో, అట్టి ఆనందస్వరూపుడును, దేవాదిదేవుడును అగు పరమేశ్వరునికి చరు పురోడాశాది ద్రవ్యములతో పరిచర్యను చేయుచున్నాము.

మం. శ్లో॥ సూక్ష్మాతిసూక్ష్మం కలిలస్య మధ్యే విశ్వస్య స్రష్టారం మనేకరూపమ్। విశ్వస్యైకం పరివేష్టితారం జ్ఞాత్వా శివం శాంతి మత్యంత మేతి [14] స ఏవ కాలే భువనస్య గోప్తా విశ్వాధిప స్సర్వభూతేషు గూఢః। యస్మిన్యుక్తా బ్రహ్మర్షయో దేవతాశ్చ తమేవం జ్ఞాత్వా మృత్యుపాశాం శ్ఛినత్తి [15]

తా:- ఈ లోకములో సూక్ష్మాతిసూక్ష్మమై వెలయువాడును, జగత్తుయొక్క సృష్టికర్తయు, అనేక రూపములు కలవాడును, అద్వితీయుడును, ప్రపంచమంతయు వ్యాపించియున్నవాడును, మంగళస్వరూపుడును అగు పరమేశ్వరుని తెలిసికొని మనుష్యుడు పరమశాంతిని అనుభవించుచున్నాడు. ఆ పరమాత్మయే కాలస్వరూపుడును, లోకమును సంరక్షించువాడును, జగత్పరిపాలకుడును, సమస్త ప్రాణులయందును నిగూఢముగ నున్నవాడును, ఋషులు,

దేవతలు ధ్యానించునట్టి దేవదేవుడును అయియున్నాడు. అతనిని తెలిసికొని జనులు మృత్యుపాశమును ఛేదించ గలుగుచున్నారు.

మం. శ్లో॥ ఘృతా త్పరం మండ మివాతిసూక్ష్మం జ్ఞాత్వా శివగ్ం సర్వభూతేషు గూఢమ్। విశ్వ స్యైకం పరివేష్టితారం జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః [16] ఏష దేవో విశ్వకర్మా మహాత్మా సదా జనానాగ్ం హృదయే సన్ని విష్టః। హృదా మనీషా మనసాఽభిక్లృప్తో యఏవం విదు రమృతా స్తే భవంతి [17]

తా:- నెయ్యిలో దానికంటె నతిసూక్ష్మమయిన మీగడ యున్నట్లు, సమస్త ప్రాణులలోను నిగూఢముగ పరమేశ్వరుడున్నాడు. విశ్వవ్యాపకుడును ఒక్కడును మహాప్రభువునగు పరమాత్మను తెలిసికొనినవాడు సకల పాశముల నుండియు విముక్తిని పొందుచున్నాడు.— విశ్వకర్మయు మహాత్ముడునగు పరమాత్మ జీవులయొక్క హృదయమునందు సర్వదా ప్రవేశించియున్నాడు. "నేతి నేతి" అని అనిత్య పదార్థములను విజ్ఞాన బుద్ధితో, వేదాంత విచారణవలన తిరస్కరించుటవలన ప్రకాశస్వరూపుడగు పరమేశ్వరుడు తెలియబడుచున్నాడు. ఆ పరమాత్మను తెలిసి కొనువారు అమృత స్వరూపులగుచున్నారు.

మం. శ్లో॥ యదాఽత మ స్త న్న దివా నరాత్రి ర్న స న్న చా సంచ్ఛివ ఏవ కేవలః త దక్షరం తత్సవితు ర్వరేణ్యం ప్రజ్ఞా చ తస్మా త్ప్రసృతా పురాణీ [18] నైన మూర్ధ్వం న తిర్యంచం న మధ్యే పరిజగ్రభత్। న తస్య ప్రతిమా స్తి యస్య నామ మహద్యశః [19]

తా:- ఏ సమయమునందు ఆత్మజ్ఞానము కలుగునో, ఆ సమయమునందు పగలులేదు, రాత్రిలేదు, సత్తు లేదు, అసత్తులేదు, కేవలపరిశుద్ధ శివుడేకలడు. ఆ బ్రహ్మతత్త్వము నిత్యమైనది, సవితృదేవతకుగూడ పొందదగినది. పరిశుద్ధమై యున్నందున అట్టి ప్రజ్ఞ వ్యాప్తమైయున్నది. సర్వులకు పరంపరగా ప్రాప్తమగుచున్నది.— ఈ పరమాత్మను ఊర్ధ్వాది దిక్కులయందుగాని, తిర్యగ్దిక్కులయందుగాని గ్రహించుటకు వీలుకాదు. అనంతకీర్తిని కలిగియున్న ఆ పరమాత్మతో పోల్చుటకు మరియెవ్వరును లేరు.

మం. శ్లో॥ నసందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చ నైనమ్। హృదా హృదిస్థం మనసా యఏన మేవం విదు రమృతా స్తే భవంతి [20] అ జాతో జాత ఇత్యేవం కశ్చి ద్భీరుః ప్రపద్యతే। రుద్ర య త్తే దక్షిణం ముఖం తే న మాం పాహి నిత్యమ్ [21] మాన స్తోకే తనయే మాన ఆయుషి మానో గోషు మానో అశ్వేషు రీరిషః। వీరా న్మానో రుద్ర భామితోఽవధీర్హ విష్మంత స్సదమిత్వా హవామహే [22]

తా:- ఈ పరమేశ్వరునియొక్క స్వరూపము నేత్రాదీంద్రియములతో గ్రహించుటకు సాధ్యముకాదు. ఇంద్రియములకు అగోచరుడు. ఆత్మవిచారణతో హృదయమునందున్న యీ పరమాత్మను తెలిసికొనినవారు అమృత

రూపులగుచున్నారు.— పరమేశ్వరుడు, జన్మ, జరా, మరణ, అశనాయా, పిపాసా, శోక, మోహాదివర్జితుడు. "ఓ పరమేశ్వరా! నిన్ను శరణువేడితిని, నీ దక్షిణముఖముతో నన్ను రక్షించుము." అని భక్తుడు ప్రార్థించుచున్నాడు.— పరమేశ్వరా! నీవు ఆగ్రహముగలవాడవై నా పుత్రపౌత్రాదులను చంపవలదు. నా ఆయుస్సును తగ్గించవలదు. నా యొక్క గో, అశ్వసంపదలను నశింపజేయవలదు. నిన్ను నిరంతరము మేము హవిస్సుతో పూజించుచు, మమ్ము సంరక్షింపవలెనని ఆహ్వానించుచున్నము.

ప ం చ మో ఽ ధ్యా యః

మం. శ్లో॥ ఓం. ద్వే అక్షరే బ్రహ్మపరే త్వనంతే విద్యాఽవిద్యే నిహితే యత్ర గూఢే। క్షరం త్వవిద్యా హ్యమృతం తు విద్యా। విద్యాఽవిద్యే ఈశతే యస్తు సోఽన్యః[1]యోఽ యోనిం యోని మధితిష్ఠ త్యేకో విశ్వాని రూపాణి యోనీశ్చ సర్వాః, ఋషిం ప్రసూతం కపిలం యస్తమగ్రే జ్ఞానైర్బిభర్తి జాయమానం చ పశ్యేత్ [2]

తా:- విద్య, అవిద్య అను నీ రెండును నాశరహితములు, అపరిచ్ఛిన్నములు. పరబ్రహ్మమునందు నిగూఢముగా ఉంచబడినవి. అవిద్య నశించునది, విద్య అమృతము. ఎవడు విద్యా విద్యలను నియమించుచున్నాడో, అతడు వాటికంటె అన్యముగా నున్నాడు; సాక్షిగా నున్నాడు.— పృథివ్యాది సకలయోనులను, సకలరూపములను, ఆయా ఉత్పత్తి స్థానములను ఎవడు అధిష్ఠించియున్నాడో, సర్వజ్ఞుడును కపిలవర్ణముగలవాడునునగు హిరణ్యగర్భుని ఆదిలో ఎవడు సృజించెనో, సృష్టిసమయములో ఎవడు ధర్మజ్ఞాన వైరాగ్యభాగ్యములను భరించియున్నాడో, అతడే పరమాత్మ.

మం. శ్లో॥ ఏకైకం జాలం బహుధా వికుర్వన్ యస్మిన్ క్షేత్రే సగ్ంహరత్యేష దేవః। భూయః సృష్ట్వా పతయస్తథేశ స్సర్వాధిపత్యం కురుతే మహాత్మా [3] సర్వా దిశ ఊర్ధ్వ మధశ్చ తిర్య క్ప్రకాశయన్ భ్రాజతే యద్వనడ్వాన్। ఏవగ్ం స దేవో భగవాన్వ రేణ్యో యోని స్వభావా నధితిష్ఠత్యేకః [4]

తా:- ఈ ఆత్మదేవుడు సురనర తిర్యగాది 84 లక్షల జీవకోటిని నానావిధములుగా సృజించి, ఆ జీవకోటి యందు తానుగూడచేరి ప్రకాశించుచున్నాడు. మరియు నీ పరమేశ్వరుడు భూతసృష్టికి అధిపతులగు మరీచ్యాది ప్రజాపతులను సృజించి, వారికి సర్వాధిపతిగా వ్యవహరించుచున్నాడు.— సూర్యుడు ఏ రీతిగా అన్ని దిక్కులను, ఆగ్నేయాది విదిక్కులను, ఊర్ధ్వాధో దిశలను ప్రకాశింపజేయుచున్నాడో, అదేరీతిగా ద్యోతస్వభావుడును, అద్వితీయుడును, షడ్గుణైశ్వర్య సంపన్నుడునగు ఆ పరమేశ్వరుడు, సకలమునకు కారణములగు పంచమహాభూతములనధిష్ఠించి వానిని నియమించుచున్నాడు.

మం. శ్లో॥ యచ్చస్వభావం పచతి విశ్వయోనిః పాచ్యాగ్ంశ్చ సర్వాన్ పరిణామయే ద్యః। సర్వ

మేత ద్విశ్వ మధితిష్ఠ త్యేకో గుణాగ్ంశ్చ సర్వా న్వినియోజయే ద్యః [5] త ద్వేద గుహ్యోపనిషత్సు గూఢం తద్బ్రహ్మా వేద తే బ్రహ్మయోనిమ్, యే పూర్వం దేవా ఋషయశ్చ తద్విదుస్తే తన్మయా అమృతా వై బభూవుః [6]

తా:. జగత్కారణుడగు పరమాత్మయే తన సన్నిధానముతో, ఆయా పదార్థ స్వభావమును వృద్ధిచేయుచున్నాడు. పాకయోగ్యములైన పంచమహాభూతములను పరిణమింపజేయుచున్నాడు. సత్త్వరజస్తమనస్సులను మూడు గుణములను నియమించుచున్నాడు. పరమాత్మ ఒక్కడే ఈ ప్రపంచమునంతయు నియమించుచున్నాడు.— ఆ పరమాత్మ స్వరూపము వేదముల రహస్య స్థానములగు ఉపనిషత్తులయందు ప్రతిపాదింపబడియున్నది. హిరణ్యగర్భుడు వేదప్రమాణకమైన ఆ పరబ్రహ్మను తెలిసికొనుచున్నాడు. పూర్వదేవులును, ఋషులును ఆ పరమాత్మ స్వరూపమును తెలిసికొనుచున్నారు. వారు ఆ పరమాత్మ స్వరూపులయి అమృతులైనారు.

మం. శ్లో॥ గుణాన్వయో యః ఫలకర్మకర్తా కృతస్య తస్యైవ సచోపభోక్తా। స విశ్వరూపస్త్రిగుణ స్త్రివర్త్మా విశ్వాధిప స్సంచరతి స్వకర్మభిః [7] అంగుష్ఠమాత్రో రవితుల్యరూప స్సంకల్పాహంకార సమన్వితో యః। బుద్ధేర్గుణే నాత్మ గుణేన చైవ ఆరాగ్రమాత్రోహ్య పరోఽపి దృష్టః [8]

తా:. జీవుడు వాసనామయమగు గుణములతో కూడియుండి, ఆయా ఫలములనొసంగు కర్మలనాచరించుచున్నాడు. ఆయా కర్మల ననుభవించువాడుగూడ జీవుడే. తత్తత్కర్మానుసారము ఈతడు దేవ పితృ మనుష్య యానములద్వారా ఇహపరలోకములతో సంచరించుచున్నాడు. ఈ దేహమునకు అధిపతియై సుఖదుఃఖముల ననుభవించుచుండును.— అంగుష్ఠమాత్ర పరిమాణముగలవాడును, సూర్యసమానరూపముగలవాడును, సంకల్పాహంకార సమన్వితుడును నగు పరమాత్మ, బుద్ధియొక్క గుణములచేతను, దేహసంబంధ (జరామరణ) గుణములచేతను, జనుపచీలయొక్క కొనయంతటి రూపముతో వేరయినవాడై చూడంబడుచున్నాడు.

మం. శ్లో॥ వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ। భాగో జీవ స్సవిజ్ఞేయ స్సచానంత్యాయ కల్పతే [9] నైవ స్త్రీ న పుమానేష నైవచాయం నపుంసకః। య ద్యచ్ఛరీర మాదత్తే తేన తేన సయుజ్యతే [10] సంకల్పన స్పర్శన దృష్టి మోహై ర్గ్రాసాంబువృష్ట్యా చాత్మ వివృద్ధజన్మ। కర్మానుగాన్యనుక్రమేణ దేహీ స్థానేషు రూపాణ్యభి సంప్రపద్యతే [11]

తా:. జీవుడు తలవెంద్రుకయొక్క కొనభాగమును నూరుగా భాగింపగా వచ్చిన భాగములో, మరల నూరుగా విభాగించిన ఎంత సూక్ష్మమో అంత సూక్ష్మమైన పరిమాణముగలవాడు. అనంత స్వరూపుడనగా పరమాత్మయే. ఈ జీవుడు స్త్రీకాడు, పురుషుడుకాడు, నపుంసకముకాడు. అయినను ఏయే శరీరముల నంగీకరించునో, ఆయా శరీరములయొక్క లింగములవలన వ్యవహారము చేయుచుండును. సంకల్పముచేతను, స్పర్శచేతను, చూచుట

వలనను, మోహమువలనను క్రమముగా ఈ జీవుడు అన్నపానములను సేవించుటవలన శరీరమును పెంచుకొనుచున్నాడు. ఆయా జన్మములయందు ఆయా పుణ్యపాపకర్మముల కనుకూలములైన రూపములను పొందుచున్నాడు.

మం. శ్లో॥ స్థూలాని సూక్ష్మాణి బహూనిచైవ రూపాణి దేహీ స్వగుణై ర్వృణోతి। క్రియాగుణై రాత్మగుణైశ్చ తేషాం సంయోగహేతు రపరోఽపి దృష్టః [12] అనాద్య నన్తం కలిలస్య మధ్యే విశ్వస్య స్రష్టారం అనేక రూపమ్। విశ్వస్యైకం పరివేష్టితారం జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః [13] భావగ్రాహ్య మనీడాఖ్యం భావా భావకరగ్ం శివమ్, కలాసర్గకరం దేవం యే విదుస్తే జహుస్తనుమ్ [14]

తా:- జీవుడు అనుభవ సంస్కారములతో, స్థూలములును సూక్ష్మములును అయిన అనేక రూపములను ఆవరించుచున్నాడు. స్థూల సూక్ష్మరూపములయొక్క క్రియాగుణములచేతను, స్వరూపగుణములచేతను చూడబడుటయే గాక, దేహాంతర సంయోగమునకు కారణుడుగాగూడ చూడబడుచున్నాడు. - ఈ జీవుడు, ఆద్యంతరహితుడును, మాయామయ సంసారసాగరమునకు సృష్టికర్తయును, వివిధరూపములతో కనిపించువాడును, సర్వవ్యాపియైయుండువాడునునగు ఆత్మదేవుని తెలిసికొని, సర్వపాశములనుండియు విముక్తుడగుచున్నాడు. — భావగ్రాహియు, శరీరములేనివాడును, భావా భావములను చేయువాడును, శివుడును, షోడశకళల సృష్టిచేయువాడునగు ఆత్మదేవుని "అహమస్మి" అని తెలిసికొనినవారు దేహాభిమానమును వదలి ముక్తులగుచున్నారు.

షష్ఠోఽధ్యాయః

మం. శ్లో॥ ఓం. స్వభావ మేకే కవయో వదంతి కాలం తథాఽన్యే పరిముహ్యమానాః। దేవస్యైష మహిమాతు లోకే యేనేదం భ్రామ్యతే బ్రహ్మచక్రమ్ [1] యేనావృతం నిత్యమిదగ్ంహి సర్వం జ్ఞః కాలకాలో గుణీ సర్వవిద్యః। తేనేశితం కర్మ వివర్తతేహ పృథ్వ్యాప్యతేజోఽనిలఖాని చింత్యమ్ [2]

తా:- ఈ అనంత విశ్వసృష్టికి, కొందరు పండితులు స్వభావము కారణమని చెప్పుచున్నారు; అదే రీతిగా కొందరు అజ్ఞానులు కాలము కారణమని చెప్పుచున్నారు: ఈ బ్రహ్మచక్రము ఎవనివలన భ్రమింపచేయబడుచున్నదో ఆ మహిమగలవాడు ఆత్మదేవుడొక్కడే. - ఏ పరమేశ్వరునిచేత ఈ విశ్వమంతయు నియమముగా వ్యాప్తమయియున్నదో ఆ పరమేశ్వరుడు జ్ఞానస్వరూపుడు; కాలమునకు గూడ కర్త; దోషరహితుడు, మంగళస్వరూపుడు. మరియు సర్వజ్ఞుడు. ఆ పరమేశ్వరునివలన శుభాశుభ కర్మములు ప్రేరితములై జగద్రూపముగా వివర్తమును పొందుచున్నవి. ఆ వివర్తమే పృథివి, జల, అగ్ని, వాయు రాకాశములని తెలియవలెను.

మం శ్లో తత్కర్మకృత్వా వినివృత్య భూయ స్తత్వస్య తత్వేన సమేత్య యోగమ్ ఏకేన ద్వాభ్యాం త్రిభి రష్టభి ర్వా కాలేన చైవాత్మగుణై శ్చ సూక్ష్మైః [3] ఆరభ్య కర్మాణి గుణాన్వితాని భావాగ్ంశ్చ సర్వా న్వినియోజయేద్యః తేషా మభావే కృతకర్మ నాశః కర్మక్షయే యాతి స తత్త్వతోఽన్యః [4]

తా. పరమేశ్వరుడు సృష్టినిచేసి దానిని బాగుగ ఆలోచించి మరల తత్తత్స్వరూపముతో సంబంధమును పొంది 1 2 3 8 అగువానితోను, కాలముతోను సూక్ష్మములగు అంతఃకరణగుణములతోను త్రిగుణసహితమగు సకల వస్తువులను సృజించెను ఈ సృజించిన సకల భావములను ఎవడు పరమేశ్వరునికే తిరిగి సమర్పించునో అతడు కర్మరహితుడగుచున్నాడు అట్టి కర్మక్షయము గలవాడు పంచభూత తత్త్వములకంటె పరుడగు పరమాత్మను పొందుచున్నాడు

మం శ్లో ఆదిః స సంయోగనిమిత్తహేతుః పరస్త్రికాలా దకలోఽపి దృష్టః తం విశ్వరూపం భవభూతమీడ్యం దేవం స్వచిత్తస్థ ముపాస్య పూర్వమ్ [5] స వృక్షకాలాకృతిభిః పరోఽన్యో యస్మా త్ప్రపంచః పరివర్తతేఽయమ్ ధర్మావహం పాపనుదం భగేశం జ్ఞాత్వాఽఽత్మస్థ మమృతం విశ్వధామ [6]

తా.- ఈ పరబ్రహ్మమే సమస్తసృష్టికి కారణభూతుడు మరియు ఈ పరమాత్మయే అవిద్యాదులకు కారణభూతుడు కాలత్రయముకంటె పరుడుగను షోడశకళారహితుడుగను చూడబడుచున్నాడు విశ్వరూపుడును సకలమునకు కారణభూతుడును తన హృదయమునందున్న వాడును స్తుతింపదగినవాడును నగు దేవుని ధ్యానించి పొందుచున్నాడు ఏ పరమాత్మవలన ఈ విశ్వమంతయూ ప్రవర్తించుచున్నదో ఆ పరమాత్మ సంసారవృక్షముయొక్కయు కాలముయొక్కయు ఆకారముకంటె అతీతుడును భిన్నుడును సర్వోత్తముడును నగుచున్నాడు ఆ పరమేశ్వరుని ధర్మరక్షకునిగను పాపవినాశకునిగను ప్రభువునిగను హృదయనివాసునిగను అమరునిగను జగదాధారునిగను తెలిసికొనిన వాడు పరబ్రహ్మమును పొందుచున్నాడు.

మం శ్లో॥ త మీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమంచ దైవతం పతిం పతీనాం పరమం పరస్తా ద్విదామ దేవం భువనేశ మీడ్యమ్ [7] న తస్య కార్యం కరణంచ విద్యతే న తత్సమ శ్చాభ్యధికశ్చ దృశ్యతే పరాఽస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబల క్రియా చ [8]

తా.. ఆ పరమేశ్వరుని వైవస్వతయమునికంటె గొప్పవానిగను దేవేంద్రాది దేవతలకంటె శ్రేష్ఠునిగను ప్రజాపతులందరికంటె శ్రేష్ఠప్రజాపతిగను అక్షర స్వరూపునికంటె పరునిగను జ్యోతిస్స్వరూపునిగను లోకేశ్వరునిగను స్తుతింపదగినవానిగను తెలిసికొన్నామని విద్వాంసులు స్వానుభవముతో చెప్పిరి.— ఆ పరమేశ్వరునకు శరీరము ఇంద్రియసమూహములేవు ఆ దేవునకు సముడుగాని అధికుడుగాని కనిపించుటలేదు ఆ పరమేశ్వరుని పరాశక్తి నానా

విధములుగానున్నదని వేదములు ప్రతిపాదించుచున్నవి. ఆ దేవుని పరాశక్తి స్వభావసిద్ధమయినది, జ్ఞానక్రియా బలములుగలది.

మం. శ్లో॥ న తస్య కశ్చిత్పతి రస్తి లోకే నచేశితా నైవచ తస్యలింగమ్। స కారణం కరణాధి
పాధిపో నచాస్య కశ్చి జ్జనితా నచాధిపః [9] య స్తంతునాభ ఇవ తంతుభిః ప్రధా
నజై స్స్వభావతః। దేవ ఏక స్సమావృణోత్ స నో దధాతు బ్రహ్మావ్యయమ్ [10]

తా:- ఆ పరమేశ్వరునకు ప్రభువుగాని, నియంతగాని లేడు. ఈతడిట్టివాడని ఊహించుటకు లింగమయ చిహ్నములులేవు. ఈతడే సర్వకారణుడు. ఈతడే సూర్యాదిదేవతలకు ప్రభువు. ఈతనికి జనకుడుగాని, అధిపుడుగాని ఎవ్వరూలేరు.— స్వభావముగా ప్రకాశించువాడును అద్వితీయుడునునగు పరమేశ్వరుడు సాలెపురుగు స్వోత్పన్నములగు దారములచేత చుట్టబడియున్న రీతిగా అవ్యక్తమునుండి పుట్టిన నామరూప కర్మాదిపాశనులతో ఆవరింపబడుచున్నాడు. అట్టి ఆత్మదేవుడు నాకు బ్రహ్మైకత్వభావమును ప్రసాదించునుగాక !

మం. శ్లో॥ ఏకో దేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా। కర్మాధ్యక్ష
స్సర్వభూతాధివాస స్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ [11] ఏకో వశీ నిష్క్రియాణాం
బహూనా మేకగ్ం రూపం బహుధా యః కరోతి। తమాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరా
స్తేషాగ్ం సుఖం శాశ్వతం నేతరేషామ్ [12]

తా:- అద్వితీయుడును, ప్రకాశస్వరూపుడునునగు ఆ పరమేశ్వరుడే సకల జీవులయందు అంతరాత్మగా నున్నాడు. ఈతడే ఆయా జీవులుచేయు వివిధకర్మలకు అధిష్ఠాత. ఈతడే సర్వభూతాధివాసుడును, సర్వసాక్షియు, చైతన్యరూపుడును, నిరుపాధికుడును, నిర్గుణుడును అగుచున్నాడు. - జీవులయొక్క సకలకర్మలు ఆత్మయందులేవు. సర్వక్రియలు దేహేంద్రియములయందే యున్నవి. ఆత్మ నిష్క్రియుడు, నిర్గుణుడు, గుణరహితుడు, కూటస్థుడు, అయినప్పటికి అనాత్మ ధర్మములన్నింటిని ఆత్మయందారోపించుకొని జీవులు బాధపడుచున్నారు. ఆ యీశ్వరుని బుద్ధియందున్న వానినిగా దర్శించువారు శాశ్వత సుఖమును పొందుచున్నారు. ఇతరులకు సుఖములేదు.

మం. శ్లో॥ నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్।
తత్కారణగ్ం సాంఖ్యయోగాధిగమ్యం జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః [13]
న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం నేమా విద్యుతో భాంతి కుతోఽయ మగ్నిః।
తమేవ భాంత మనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి [14]

తా:- (ఈ రెండు మంత్రములు కొంచెము భేదముతో, కఠోపనిషత్తులో గలవు) నిత్యులగు జీవులలోపల నిత్యుడును, చేతనులలోపల చేతనుడును, నయి ఒక్కడుగానుండి సమస్తజీవులకు వాంఛితార్థముల నెవ్వడొసంగు చున్నాడో, ఏ దేవుడు సర్వకారణుడో, ఎవడు జ్ఞానయోగముచేత పొందదగినవాడో, అట్టి దేవుని తెలిసినవాడు అవిద్యా

పాశములనుండి విముక్తుడగుచున్నాడు. — ఆ పరబ్రహ్మమునందు సూర్యుడు ప్రకాశించుటలేదు; చంద్రుడు నక్షత్రములు ప్రకాశించుటలేదు; ఈ మెఱుపులుగూడ ప్రకాశించుటలేదు. ఈ యగ్ని మాత్రమేరీతిగా ప్రకాశింపగలదు? స్వయం ప్రకాశుడగు పరమాత్మనే యివన్నియు అనుసరించి ప్రకాశించుచున్నవి ఆ పరమాత్మయొక్క కాంతిచేతనే యీ సర్వస్వము ప్రకాశించుచున్నది.

మం. శ్లో॥ ఏకోహగ్ంసో భువనస్యాస్య మధ్యే స ఏవాగ్నిః సలిలే సన్నివిష్టః। తమేవ విదిత్వాఽతి మృత్యుమేతి నాన్యః పంథా విద్యతేఽయనాయ [15] స విశ్వకృద్విశ్వవిదాత్మయోనిర్ జ్ఞః కాలకాలో గుణీ సర్వవిద్యః। ప్రధానక్షేత్రజ్ఞ పతిర్గుణేశః సంసారమోక్ష స్థితి బంధహేతుః [16]

తా:- ఈ భువన మధ్యభాగమునందు పరమాత్మ ఒక్కడే అవిద్యాంధకమును నశింపజేయువాడు. ఆ పరమాత్మయే దహించునట్టి అగ్ని. సలిలమునందు (దేహాత్మగా) ఒక్కడుగా ఆత్మభూతుడయి నివసించుచున్నాడు. ఆ పరమాత్మను తెలిసికొని మరణరహితుడగు పరమేశ్వరుని పొందుచున్నాడు. మోక్షమునకు మరియొక మార్గములేదు. — ఆ పరమాత్మయే విశ్వనిర్మాత; ఆతడే సర్వజ్ఞుడు; జ్ఞాన స్వరూపుడు; కాలమునకు కర్త; సర్వసుగుణములు గలవాడు; సర్వవిద్యుడు. ఈతడే ప్రధానమునకును క్షేత్రజ్ఞునకును పతి; సత్త్వ రజస్తమో గుణములకు ప్రభువు; సంసార మోక్షస్థితి బంధములకు కారణభూతుడు.

మం. శ్లో॥ స తన్మయో హ్యమృత ఈశ సంస్థో జ్ఞః సర్వగో భువనస్యాస్య గోప్తా, య ఈశే అస్య జగతో నిత్యమేవ నాన్యో హేతుర్విద్యత ఈశనాయ [17] యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాగ్ంశ్చ ప్రహిణోతి తస్మై, తగ్ం హ దేవ మాత్మ బుద్ధి ప్రకాశం ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే [18]

తా:- ఏ పరమాత్మ, యీ జగత్తునకు నియమముగా పాలకుడై యుండెనో, ఆ పరమాత్మ జ్యోతి స్వరూపుడు, అమృతుడు, ఈశ్వరత్వమునందు స్థితిగలవాడు, జ్ఞానస్వరూపుడు, సర్వగతుడు, ఈ లోకమునకు పాలకుడు. ఈ జగన్నియమనమునకు మరియొక కారణభూతుడు లేడు. - ఏ పరమేశ్వరుడు సృష్ట్యాదిలో చతుర్ముఖ బ్రహ్మను సృజించి ఆతనికి వేదములను ఉపదేశించెనో, అట్టి పరమేశ్వరుని ఆత్మబుద్ధి ప్రకాశకుని మోక్షేచ్ఛగల నేను శరణు జెందుచున్నాను.

మం. శ్లో॥ నిష్కలం నిష్క్రియగ్ం శాంతం నిరవద్యం నిరంజనమ్। అమృతస్య పరగ్ం సేతుం దగ్ధేంధనమివానలమ్ [19] యదా చర్మవ దాకాశం వేష్టయిష్యంతి మానవాః। తదా శివ మవిజ్ఞాయ దుఃఖస్యాంతో భవిష్యతి [20]

తా:- అవయవ రహితుడును, నిష్క్రియుడును, సర్వవికార రహితుడును, అనింద్యుడును, నిర్లేపుడును, మోక్షమున

పొందుటకు సేతువువంటివాడును, సంసార సముద్ర వారధియు, అగ్నిదేవునివలె ప్రకాశించువాడునగు పరమేశ్వరుని మోక్షార్థినయి శరణు జెందుచున్నాను.—ఆకాశమును చుట్టగాచుట్టుటకు చర్మమువలె, సాధ్యముకాదు, అట్లే పరమాత్మను తెలిసికొనకుండ దుఃఖమును అంతముచేయుటకు వీలుకాదు.

మం. శ్లో॥ తపః ప్రభావా ద్దేవప్రసాదాచ్చ బ్రహ్మహ శ్వేతాశ్వతరోఽథవిద్వాన్। అత్యాశ్రమిభ్యః పరమం పవిత్రం ప్రోవాచ సమ్యగృషిసంఘజుష్టమ్ [21] వేదాంతే పరమం గుహ్యం పురా కల్పప్రచోదితమ్। నాప్రశాన్తాయ దాతవ్యం నాపుత్రాయాశిష్యాయ వై పునః[22]

తా:- తపస్సుయొక్క ప్రభావమువలనను, పరమేశ్వరుని అనుగ్రహమువలనను విద్వాంసుడగు శ్వేతాశ్వతర మహర్షి బ్రహ్మతత్త్వమును పొందెనుగదా! ఆ పిమ్మట ఋషి గణముచేత సేవితమయినట్టి పరమ పవిత్రమైన బ్రహ్మ విద్యను, ఆ శ్వేతాశ్వతరముని యతీశ్వరుల నిమిత్తము బోధించెను. పరమ పురుషార్థమును సంపాదించుటకు ఉపక రించెడి బ్రహ్మజ్ఞానమును ఉపనిషత్తులలో రహస్యముగా పదిలపరచియున్నారు, పూర్వ కల్పములయందు అధికార మానవులకు మాత్రమే బోధింపబడినది. ఇప్పుడు రాగద్వేషములుగల శిష్యునకుగాని, పుత్రునకుగాని ఈ జ్ఞానము నుపదేశింపగూడదు.

మం. శ్లో॥ యస్య దేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ, తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః, ప్రకాశంతే మహాత్మన ఇత్యుపనిషత్ [23] బ్రహ్మవాదినోవదన్తి సప్త దశ, యుంజాన ష్షోడశ, య ఏకో జాలవా నేకవిగ్ంశతిః। య ఏకోవర్ణో ద్వావిగ్ం శతిః ద్వే అక్షరే చతుర్దశ। స్వభావమేకే త్రయోవిగ్ంశతిః అహత్య త్రయోదశాధికం శతమ్ [24] (శ్వేతాశ్వతరోపనిష త్సమాప్తా)

తా:- ఎవనికి ఆత్మదేవునియందు పరాభక్తికలదో, అదే రీతిగా గురువునందుగూడ భక్తికలదో, అట్టి మహాత్మునకు ఉపదేశించిన బోధలన్నియు బాగుగా అనుభవమునకు వచ్చును, ప్రకాశించును.

(శ్వేతాశ్వతరోపనిషత్ సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము/పేజీ 13 చూడుము)

(ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. — గట్టె సత్యనారాయణ గుప్త)

హంసోపనిషత్-15

(శుక్ల యజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 12 చూడుము)

శ్లో॥ హంసాఖ్యోపనిషత్ప్రోక్త నాదా విర్యత్ర వి శ్రమేత్।
తదాధారం నిరాధారం బ్రహ్మమాత్ర మహం మహః॥

108)

మం. శ్లో॥ (గౌతమఉవాచ) భగవాన్ సర్వధర్మజ్ఞ సర్వశాస్త్రవిశారద। బ్రహ్మవిద్యా ప్రబోధో హి యేనోపాయేన జాయతే [1] (సనత్కుమార ఉవాచ) విచార్య సర్వధర్మేషు మతం జ్ఞాత్వా పినాకినః। పార్వత్యా కథితం తత్త్వం శృణు గౌతమ తన్మమ [2] అనాఖ్యేయమిదం గుహ్యం యోగినాం కోశ సన్నిభమ్। హంస స్యాఽకృతి విస్తారం భుక్తి ముక్తి ఫల ప్రదమ్ [3]

తా:- (గౌతమముని చెప్పెను) భగవన్! సర్వధర్మజ్ఞుడవును, సర్వశాస్త్ర పారంగతుడవును, సకల ధర్మములను తెలిసినవాడవగుటవలన నిన్నొకటి అడుగుచున్నాను. బ్రహ్మవిద్యా ప్రబోధము ఏయుపాయముతో సులభముగా లభించునో అట్టి యుపాయమును బోధించుము.— (సనత్కుమారుడు చెప్పెను) పూర్వము పార్వతీదేవి, లోకానుగ్రహము నిమిత్తము పరమశివుని ప్రశ్నించెను. పరమశివుడు, ప్రపంచకలనాది రహితమైన సన్మాత్రమే బ్రహ్మమని పార్వతీదేవికి బోధించెను. పార్వతీదేవిగూడా ఈ సిద్ధాంతమును తెలిసికొని అనుగ్రహబుద్ధితో నాకు (సనత్కుమారునకు) ఉపదేశించెను. సావధానముగా నాలకింపుము.— నేనిప్పుడు చెప్పబోవు రహస్యమును యోగులు కానివారలకు బోధించగూడదు. యోగులకు ఈ రహస్యము పెన్నిధివంటిది. ఈ రహస్యమేమనగా హంసయొక్క ఆకృతి విస్తారము. భుక్తి ముక్తి ఫలప్రదము.

మం. శ్లో॥ అథ హంస పరమహంస నిర్ణయం వ్యాఖ్యాస్యామో బ్రహ్మచారిణే దాన్తాయ గురుభక్తాయ హంసోహంసేతి సదాధ్యాయన్ [4] సర్వేషు దేహేషు వ్యాప్య వర్తతే, యథా హ్యగ్నిః కాష్ఠేషు తిలేషు తైలమివ తం విదిత్వా న మృత్యుమేతి [5]

తా:- 'హంస హంస' అని ధ్యానించువాడవును, గురుభక్తిగలవాడవును, దాంతుడవును బ్రహ్మనిష్ఠుడవును నగు నీకు హంస - పరమహంస నిర్ణయమును వ్యాఖ్యానించుచున్నాను.— ఆ హంస సకల జీవులయొక్క దేహముల యందు, కొయ్యలోనున్న అగ్నివలెను, నువ్వులలో నూనెవలెను అంతట వ్యాపించియున్నది. ఇట్లు తెలిసినచో మృత్యు భయము లేదు.

మం. శ్లో॥ గుద మవష్టభ్యాఽధారా ద్వాయు ముత్థాప్య స్వాధిష్ఠానం త్రిః ప్రదక్షిణీకృత్య మణి పూరకం గత్వా అనాహత మతిక్రమ్య, విశుద్ధే ప్రాణా న్నిరుధ్యాఽఽజ్ఞా మను యాయన్ బ్రహ్మరన్ధ్రం ధ్యాయన్ త్రిమాత్రోఽహ మిత్యేవం సర్వదా ధ్యాయన్ పశ్య త్యనాకారశ్చ భవతి (శిశ్నోభే పార్శ్వే భవతః) [6]

తా:- ఎడమకాలిమడిమతో గుదమును మూసినవాడయి, నాసికతో వాయువును పూరించి కుంభించి, మూలాధారమునుండి వాయువును బాగుగ పైకిలాగుచు, మూలాధార త్రికోణగతమైన అగ్ని ప్రాణాపానములను మేళనముచేసి, కుండలిని మేల్కొలిపి, సుషుమ్నా గ్రంథిని భేదించి, విరాట్టును ధ్యానించి, పిమ్మట స్వాధిష్ఠానచక్రమును ముమ్మారు ప్రదక్షిణముచేసి, తరువాత మణిపూరక చక్రమునుపొంది, ఆ పిమ్మట అనాహత చక్రమునుచేరి, అచ్చటనుండి విశుద్ధ

చక్రమునుపొంది, అచ్చట ప్రాణమును నిరోధించి, ఆజ్ఞా చక్రమునుచేరి, అచ్చటనుంచి బ్రహ్మరంధ్రమును ప్రవేశించి, తుర్యుడను నేను అని భావించిన యోగి సాకారవత్తుగ తుర్యునిగను, నిరాకారముతో తుర్యతుర్యుడుగను అగుచున్నాడు.

మం. శ్లో॥ ఏషోఽసౌ పరమహంసో భానుకోటి ప్రతీకాశో యే నేదం సర్వం వ్యాప్తమ [7] తస్యాఽష్టధా వృత్తిర్భవతి పూర్వదళే పుణ్యే మతి రాగ్నేయే నిద్రాఽఽలస్యాదయో భవన్తియామ్యే క్రౌర్యే మతి ర్నైరృతే పాపే మనీషా వారుణ్యాం క్రీడా వాయవ్యాం గమనాఽదౌ బుద్ధి స్సౌమ్యే రతి ప్రీతి రీశాన్యే ద్రవ్యాదానం మధ్యే వైరాగ్యం, కేసరే జాగ్రదవస్థా, కర్ణికాయాం స్వప్నో, లింగే సుషుప్తిః పద్మత్యాగే తురీయం యదా హంసో నాదే విలీనో భవతి, తత్తురీయాతీతం భవతి [8] అథో నాద ఆధారా ద్బ్రహ్మరన్ధ్ర పర్యంతం శుద్ధస్ఫటికసఙ్కాశం స వై బ్రహ్మ పరమాత్మేత్యుచ్యతే [9]

తా:- అట్టి తుర్యతుర్యుడే పరమహంస, పరమాత్మ. ఆ పరమాత్మ కోటి సూర్యులకాంతితో సమానమగు కాంతి గలవాడు. ఆ పరమాత్మచే ఈ జగత్తంతయు వ్యాపించబడియున్నది.— ఆ పరమాత్మ జీవ భావమును పొంది నప్పుడు 8 విధములగు వృత్తులు కలుగుచున్నవి. జీవుడున్న హృదయకమలము 12 దళములు కలిగియున్నది. అందులో నాలుగు దళములు హంసతో స్పృశించుటకు శక్యముగాదు. మిగిలిన 8 దళములే వ్యవహార యోగ్యములు. హంసుడు (జీవుడు) తూర్పులోనున్న దళము నధిష్ఠించినయెడల పుణ్యమగు ఆసక్తి కలుగును. ఆగ్నేయదళము నధిష్ఠించిన యెడల నిద్రాలస్యములు మున్నగునవి కలుగును. దక్షిణ దళము నధిష్ఠించినయెడల క్రూరబుద్ధి కలుగును. నిరృతి దళము నధిష్ఠించినచో పాపకార్యబుద్ధి కలుగును. పడమటి దళము నధిష్ఠించినయెడల ఆటపాటలయందు ప్రీతికలుగును. వాయువ్యదళము నధిష్ఠించిన నడచుట మున్నగువానియందు ప్రీతికలుగును. ఉత్తరదళము నధిష్ఠించినచో జ్ఞానులకు ఆత్మ విచారణాభిలాషయు అజ్ఞానులకు కామరతి ప్రీతియు కలుగును. ఈశాన్యదళము నధిష్ఠించినచో ఇహపరలోక సుఖముల యందాసక్తి కలుగును. దళములయొక్క మధ్యభాగములో జీవుడున్నచో వైరాగ్యము కలుగును. కేసరములయందున్నచో జాగ్రదవస్థ కలిగియుండును. పద్మమునయొక్క కర్ణికయందు ప్రవేశించినచో స్వప్నమును గాంచును. పద్మముయొక్క రంధ్రమును ప్రవేశించినచో నిద్రవచ్చును. హృదయకమలమును వదలినచో తురీయుడగును. పరమాత్మయందు లీనమైన వెంటనే తురీయాతీతుడగుచున్నాడు.—ఇట్టి యోగియొక్క దేహములో తుర్యాత్మ సర్వదా ప్రకాశించును. ఇట్టి నిర్వికల్ప సమాధి సిద్ధించిన పిమ్మట యోగియొక్క హృదయములో ఆధారమునుండి బ్రహ్మరంధ్ర పర్యంతము నాదము స్ఫటికమువలె నిర్మలముగా నుండును, అదియే పరబ్రహ్మము.

మం శ్లో॥ అథహంస ఋషిః అవ్యక్తగాయత్రీఛన్దః పరమ హంసోదేవతా, హం బీజమ్, సంశక్తిః, సోహం కీలకం, [10] షట్సంఖ్యా ఽ హోరాత్రయో రేకవింశతి సహస్రాణి షట్శతా న్యధికాని భవంతి, సూర్యాయ సోమాయ నిరఞ్జనాయ నిరాభాసాయాఽతను

సూక్ష్మం ప్రచోదయాత్ [11] అగ్నిషోమాభ్యాం వౌషట్, హృదయాద్యఙ్గన్యాస కరన్యాసౌ భవతః [12] ఏవం కృత్వా హృదయే హంసమాత్మానం ధ్యాయేత్ [13]

తా:- అజపామంత్రమునకు హంస (ప్రత్యగాత్మ) ఋషి. అవ్యక్త గాయత్రి ఛందస్సు, పరమహంస దేవత, హం బీజము. సం శక్తి, సోఽహం కీలకము.— షడాధార దేవతలగు గణేశ, బ్రహ్మ, విష్ణు, రుద్ర, సదాశివులు జపకర్తలగుచున్నారు. ప్రతినిత్యము రాత్రియు పగలును కలసి 21600 శ్వాసలు, ఇదియే జపము; ఈ అజపా మంత్ర జపమును 4 విధములుగా విభజించవలెను. అందు మొదటి భాగము విరాడాత్మకు (సూర్యునకు) సమర్పించవలెను. రెండవ భాగము సోమునకు సమర్పించవలెను. మూడవ భాగము సర్వేశ్వరుడగు నిరంజనునికి సమర్పించవలెను. నాల్గవ భాగము, ప్రత్యగభిన్నుడును, సూక్ష్ముడునగు నిరాభాసునకు సమర్పించవలెను.— హృదయాద్యంగన్యాసములు:— హంసాం హృదయాయ నమః; హం సీం శిరసే స్వాహా; హంసూం శిఖాయై వషట్; హంసైం కవచాయ హుం. అని చెప్పి "అగ్నిషోమాభ్యాం నేత్రత్రయాయ వౌషట్" అని ఆరవ సారిగా చెప్పవలెను. కరన్యాసముగూడ ఇట్లే చెప్పవలెను.— ఈ రీతిగా అంగన్యాస కరన్యాసములనుచేసి హృదయమునందున్న హంసను (జీవుని) బ్రహ్మాస్మి అని ధ్యానించుచుండవలెను.

మం. శ్లో॥ అగ్నిషోమౌ పక్షౌ వోఙ్కారశ్శిర ఉకారో బిన్దు స్త్రిణేత్రం ముఖం రుద్రో రుద్రాణీ చరణౌ ద్వివిధం కణ్ఠతః కుర్యాదిత్యున్మనా అజపోపసంహార ఇత్యభిధీయతే [14] ఏవం హంసవశా త్తస్మా న్మనో విచార్యతే [15]

తా:- యోగభావమును పొందిన జీవునకు అగ్నిషోములు (సూర్య చంద్రులు) బాహువులు, ఓంకారము శిరస్సు, సబిందుకములగు అకార ఉకార మకారములు మూడు నేత్రములు, రుద్రుడు ముఖము, పాదములు రుద్రాణి అగుచున్నవి. ఇటుల సగుణ నిర్గుణ భేదములచేత ద్వివిధమగు హంస ధ్యానమును ముముక్షువు చేయవలెను. ఇట్లు ధ్యానించుటవలన ఉన్మనుడగుచున్నాడు. ఇదియే అజపోప సంహారము.— ఈ రీతిగా ద్వివిధ హంసధ్యాన మందాసక్తి గలవాడయి "సోహం" జపమును జపించుటవలన హంసకంటె మరియొకటి లేదని నిశ్చయించుకొనును.

మం. శ్లో॥ అ స్యైవ జపకోట్యా నాద మనుభవతి, సచ దశవిధ ఉపజాయతే చిణీతి ప్రథమః, చిణి చిణీతి ద్వితీయః, ఘంటానాద స్తృతీయః, శంఖనాదశ్చతుర్థః, పఞ్చమ స్తంత్రీనాదః, షష్ఠస్తాలనాదః, సప్తమో వేణునాదః, అష్టమోభేరీనాదః, నవమో మృదంగనాదః, దశమో మేఘనాదః (16) నవమం పరిత్యజ్య దశమమేవాఽభ్యసేత్ (17)

తా:- ఈ హంస మంత్రమును ఒక కోటి సంఖ్య జపించినచో అనాహత కమలమునందు నాదబ్రహ్మను కలుగుచున్నది. అనుభవముతో ప్రమాణముతో సాధకుడు తెలిసికొనుచున్నాడు. ఆనాదము కుడిచెవియందు పుట్టుచున్నది. మొదటి నాదము చిణి; రెండవ నాదము చిణిచిణి; మూడవనాదము ఘంటానాదము; నాల్గవది శంఖనాదము, అయిదవది వీణానాదము; ఆరవది తాళనాదము; ఏడవది వేణునాదము; ఎనిమిదవది భేరీనాదము; తొమ్మిదవది మృదంగనాదము; 10వ ధ్వని మేఘనాదము. వరుసగా 9 నాదములను వదలి 10వ దియగు మేఘనాదమునే ముముక్షువగువాడు బ్రహ్మ భావనలో సర్వదా అభ్యాసము చేయవలెను.

మం. శ్లో॥ ప్రథమే చించిణీగాత్రం ద్వితీయే గాత్రభంజనమ్, తృతీయే భేదనం యాతి, చతుర్థే కమ్పతే శిరః [18] పఞ్చమే స్రవతేతాలూ, షష్ఠేఽమృత నిషేవణమ్, సప్తమే గూఢ విజ్ఞానం, పరావాచా తథాఽష్టమే [19] అదృశ్యం నవమే దేహం, దివ్యం చక్షు స్తథాఽమలమ్, దశమం చ పరం బ్రహ్మ భవే ద్బ్రహ్మాఽత్మ సన్నిధౌ [20]

తా:- ప్రథమ నాదమగు "చిణి" అనునది పుట్టినప్పుడు సాధకునికి దేహమునందు "చించిణి" యను ధ్వని కలుగును. అప్పుడు శరీరమంతయు విరుచుచున్నటుల తోచును. 2వది యగు ఘంటానాదము పుట్టినప్పుడు భేదము కలుగును. హృదయకమలము వికసించును. నాల్గవదియగు శంఖనాదము పుట్టినప్పుడు శిరస్సు కంపించును—5వదియగు తంత్రీనాదము పుట్టినప్పుడు అంగిలియందు స్రవించును. 6వదియగు తాలనాదము 5వదియగు తంత్రీనాదము రెండును ప్రాదుర్భవించినప్పుడు చంద్రసూర్యమండలములేకమై స్రవించ ప్రారంభించిన అమృతమును పానముచేయును. 7వది యగు వేణునాద సమయములో నిగూఢ బ్రహ్మజ్ఞానము కలుగును. 8వదియగు భేరీనాదము పుట్టినప్పుడు పరావాక్కుతో సంభాషణము కలవాడగును; సర్వజ్ఞుడగును.— 9వదగు మృదంగనాదము వినినవెంటనే అదృశ్య దర్శనము, దివ్య దర్శనము మున్నగునవి కలుగును; ఈశ్వర స్వరూపుడగును. ఈ 9 నాదముల ఫలితములయందు ఉపేక్ష జనించినచో, 10వదియగు మేఘనాదము కలుగును. ఆ నాదమునే భావన చేయుచున్నచో, పరబ్రహ్మ స్వరూపుడగును.

మం. శ్లో॥ తస్మి న్మనో విలీనే మనసిగతే సంకల్పవికల్పే దగ్ధే పుణ్యపాపే సదాశివః శక్త్యాఽఽత్మా సర్వత్రాఽవస్థిత స్స్వయంజ్యోతి శ్శుద్ధో నిత్యో నిరఞ్జన శ్శాన్తతమః ప్రకాశయతీతి వేదానువచనం భవతీత్యుపనిషత్ [21] (హంసోపనిషత్సమాప్తా)

తా:- స్వజ్ఞానముచేత మనస్సు నిర్మూలనముకాగా, సంకల్ప వికల్పములును, పుణ్యపాపములును సమ్యక్ జ్ఞానాగ్ని చేత దహింపబడుచున్నవి. అప్పుడు సదాశివ బ్రహ్మము వ్యక్తా వ్యక్త ప్రపంచమునందు సచ్చిదానందాత్మకుడై ప్రకాశించుచున్నాడు. శుద్ధుడు, నిత్యుడు, నిరంజనుడు శాంతతముడునయి ప్రకాశింపజేయుచున్నాడని ఉపనిషత్ సిద్ధాంతము. వేదాను వచనము.

(హంసోపనిషత్తు సమాప్తము) (శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 12 చూడుము)

(ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుండిని.— గత్తి సత్యనారాయణ గుప్త.)

ఆ రు ణి కో ప ని ష త్ - 16

(సామ వేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము । మంత్రము పేజీ 18 చూడుము)

ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓం. ఆరుణిః ప్రజాపత్యః, ప్రజాపతే ర్లోకం జగామ, తం గత్వోవాచ, కేన భగవ

న్కర్మాణ్య శేషతో విసృజామీతి [1] తం హోవాచ ప్రజాపతిః తవపుత్రాన్ భ్రాతౄన్ బంధ్వాదీం చ్ఛిఖాం యజ్ఞోపవీతం యాగం చ సూత్రం చ స్వాధ్యాయంచ భూలోక భువర్లోక సువర్లోక మహర్లోక జనోలోక తపోలోక సత్యలోకం చాతల వితల సుతల పాతాళ రసాతల తలాతల మహాతల బ్రహ్మాండంచ విసృజేత్ [2] దండమాచ్ఛాదనం కౌపీనంచ పరిగ్రహేత్, శేషం విసృజేచ్ఛేషం విసృజే దితి [3]

తా:- ప్రజాపతి పుత్రుడగు అరుణిముని తన తండ్రియగు ప్రజాపతి లోకమునకు వెళ్ళెను. అక్కడ ప్రజాపతిని సమీపించి అరుణిముని యిట్లు ప్రశ్నించెను. "పూజ్యుడా! ఏ యుపాయముతో సకల కర్మలను వదల గలను?"— ప్రజాపతి ఈ రీతిగా పలికెను. "నీయొక్క పుత్రులు మున్నగు వారలను, శిఖను, యజ్ఞోపవీతమును, యాగములను, యజ్ఞశాస్త్రమును, వేదశాస్త్రములను, భూలోక భువర్లోక సువర్లోక మహర్లోక జనోలోక తపోలోక సత్య లోకములను, అతల వితల సుతల పాతాళ రసాతల తలాతల మహాతల బ్రహ్మాండ లోకములను, విడిచిపెట్టవలెను."— దండమును, కౌపీనమును, కాషాయవస్త్రమును పరిగ్రహింపవలయును. ఇతరములయిన వాటి నన్నింటిని పరత్యజింప వలయును.

ద్వితీయః ఖండః

మం. శ్లో॥ గృహస్థో బ్రహ్మచారీ వానప్రస్థోవా లౌకికాగ్నీ నుదరాగ్నౌ సమారోపయేత్ [1] గాయత్రీం చ స్వవాగగ్నౌ సమారోపయేత్ [2] ఉపవీతం భూమావప్సు వా విసృజేత్ [3] కుటీచరో బ్రహ్మచారీ కుటుంబం విసృజేత్ [4] పాత్రం విసృజేత్ [5] పవిత్రం విసృజేత్ [6] దండా న్లోకా న్విసృజే దితి హోవాచ [7] అత ఊర్ధ్వ మమంత్రవ దాచరేత్ [8] ఊర్ధ్వగమనం విసృజేత్ [9] ఔషధవ దశన మాచరేత్ [10] త్రి సంధ్యాదౌ స్నాన మాచరేత్ [11] సంధిం సమాధా వాత్మన్యాచరేత్ [12] సర్వేషు వేదేష్వారణ్యక మావర్తయేదుపనిషదమావర్తయేదుపనిషదమావర్తయేదితి [13]

తా:- గృహస్థుడుగాని, బ్రహ్మచారిగాని, వానప్రస్థుడుగాని, లోక సంప్రదములగు అగ్నులను జఠరాగ్ని యందు సమారోపణ చేయవలెను.— యజ్ఞోపవీతమును భూమియందుగాని జలములయందుగాని వదలవలయును.— బహూదకుడు బ్రహ్మచర్యాశ్రమ కుటుంబమును పరిత్యజించవలెను.— భిక్షాపాత్రమను వదలిపెట్టవలెను.—వస్త్రమును పరిత్యజించవలెను—మూడు దండములను, లౌకికాగ్నులను పరిత్యజించవలెను. ఈ రీతిగా (ప్రజాపతి) చెప్పెను.— ఇట్లు పరిత్యజించిన పిమ్మట మంత్రములు లేకయే, అన్ని కర్మలను ఆచరించవలెను. ఊర్ధ్వలోక ప్రాప్తిని కలుగ జేయు కర్మలను పరిత్యజించవలెను.— అన్నమును ఔషధమువలె భుజించవలెను. — మూడు సంధ్యలలో స్నానమును

చేయవలెను.— సంధ్యావందన కర్మను సమాధిరూపమగు ఆత్మయందు ఆచరించవలెను.— సకల వేదములలో ఆరణ్యకమును పఠించవలెను. ఉపనిషత్తును పఠించవలెను. ఉపనిషత్తును పఠించవలెను.

తృతీయః ఖండః

మం. శ్లో॥ ఖల్వహం బ్రహ్మ, సూచనా త్సూత్రం బ్రహ్మసూత్ర మహమేవ విద్వాన్, త్రివృత్సూత్రం, త్యజే ద్విద్వాన్యఏవం వేద సన్న్యస్తం మయా సన్న్యస్తం మయా సన్న్యస్తం మయేతి త్రిరుక్త్వాఽభయం సర్వభూతేభ్యో మత్తః సర్వం ప్రవర్తతే [1] సఖామాగోపా యోజ స్సఖా యోఽసీం ద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్న శ్శర్మమే భవ యత్పాపం తన్నివారయేతి [2] అనేన మంత్రేణ కృతం వైణవం దండం కౌపీనం పరిగ్రహేదౌషధవదశన మాచరే దౌషధవదశనం ప్రాశ్నీయా ద్యథాలాభ మశ్నీయాత్ [3] బ్రహ్మచర్య మహింసాం చాపరిగ్రహంచ సత్యంచ యత్నేన హే రక్షత హే రక్షత హే రక్షత ఇతి [4]

తా:- నేనే బ్రహ్మమును అగుచున్నాను. నిశ్చయము సూచించుటవలన సూత్రభూతము బ్రహ్మము. సూత్రరూపమగు బ్రహ్మము నేనే. ఇట్లు తెలిసిన విద్వాంసుడు త్రివృత్సూత్రమును పరిత్యజించవలెను. ఏ విద్వాంసుడు ఈరీతిగా నెరుంగుచున్నాడో ఆతడు "మయాసన్యస్తం" అని ముమ్మారు పలికి సమస్తభూతములకు నానుండి అభయము కలుగునుగాక అని చెప్పవలెను. నా వలననే సమస్త ప్రకృతియు ప్రవర్తించుచున్నది. - ఓ దండమా! నీవు నాకు మిత్రమవు. అట్టి భావముతో నిన్ను పరిగ్రహించుచున్నాను. నన్ను రక్షించుము. దుష్టజంతువులనుండి దుష్ప్రవృత్తులు కలుగకుండ రక్షించుము. నీవు ఓ జంబవు. నీవు ఇంద్రుని వజ్రమువంటిదానవు. వృత్రాసుని సంహరించితివి. అట్టి నీవు నాకు సుఖమును కలుగజేయుము. నాయందున్న పాపమును పోగొట్టుము.— ఈ మంత్రమును ధరించి కుడిచేతితో వేణు దండమును ధరించవలెను. కౌపీనము పెట్టుకొనవలెను. ఔషధమువలె అన్నమును తినవలెను. యథా ప్రాప్తమగు అన్నమును తినవలెను.—బ్రహ్మచర్య నిర్వహణార్థము, అహింసా పరిపాలనార్థము, అపరిగ్రహార్థము, సత్యవచనార్థము ఈ నిర్ణయములు. జనులారా! మీరు వీనిని పరిపాలించుడు!

చతుర్థః ఖండః

మం. శ్లో॥ అథాతః పరమహంస పరివ్రాజకానా మాసనశయనాదికం భూమౌ బ్రహ్మచారిణాం మృత్పాత్ర మలాబుపాత్రం దారుపాత్రం వేణుపాత్రం వా యతీనాం కామక్రోధ హర్ష రోష లోభ మోహ మదమాత్సర్య దంభ దర్పేచ్ఛాసూయా మమత్వాహంకారాదీనపి

పరిత్యజేత్ [1] వర్షాసు ధ్రువశీలోஉష్టౌమాస్యేకాకీ యతి శ్చరే ద్ద్వావేవా చరే ద్ద్వావే వాచరే దితి [2]

తా:- ఇంతమాత్రముతోనే పురుషార్థము సిద్ధించుటలేదు. పరమహంస పరివ్రాజకులయొక్క ధర్మములు చెప్పబడుచున్నవి. భూమియందే ఆసన శయ్యాదికములుండవలెను. బ్రహ్మచారులు(యతులు) మట్టిపాత్రగాని, సొరకాయ బుర్రగాని, దారుపాత్రగాని ఉపయోగించవలెను. కామము, క్రోధము, మోహము. దంభము, దర్పము, అసూయ, మమత్వము, అహంకారము, అసత్యవచనము, మున్నగునవి పరిత్యజించవలెను.— వర్షాకాలము నుండి నాలుగు నెలలు ధ్రువశీలుడై యుండవలెను. తక్కిన 8 నెలలు ఏకాకియై జితేంద్రియుడై పర్యటన చేయవలెను. ఇద్దరు కలసియైనను పర్యటన చేయవలెను.

పంచమః ఖండః

మం. శ్లో॥ స ఖలు వేదార్థంయో విద్వాన్ సోపనయనా దూర్ధ్వ మేతాని ప్రాగ్వా త్యజేత్ [1] పితరం పుత్ర మగ్న్యుపవీతం కర్మ కళత్రం చాన్యద పీహ యతయో హి భిక్షార్థం గ్రామం ప్రవిశంతి పాణిపాత్ర ముదర పాత్రం వా [2] ఓంహి ఓంహి ఓంహీత్యే తదుపనిషదం విన్యసేత్ [3] ఖల్వే తదుపనిషదం విద్వాన్ యఏవం వేద [4] పాలాశం బైల్వ మౌదుంబర మాశ్వత్థం దండం మౌంజీం మేఖలాం యజ్ఞోపవీతంచ త్యక్త్వా శూరో య ఏవం వేద [5] తద్విష్ణోః పరమంపదగ్ం సదా పశ్యంతి సూరయః, దివీవ చక్షు రాతతం, తద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ంసస్సమింధతే, విష్ణోర్య త్పరమంపద మితి [6] ఏవం నిర్వాణానుశాసనం వేదాను శాసనం వేదానుశాసన మి త్యుపనిషత్[7]

(ఆరుణి కోపనిషత్సమాప్తా)

తా:- ఎవడు యదార్థవేదార్థమును తెలిసికొనునో, అతడు ఉపనయన సంస్కారము పిమ్మట, కామక్రోధాది దుర్గుణములను పరిత్యజించవలెను. జన్మాంతర సుకృతమువలన బాల్యములోనే ఆత్మజ్ఞానము కలిగినచో, ఉపనయన సంస్కారము కాకముందె సన్యసించవలెను.— తండ్రిని, పుత్రుని, వైదిక లౌకికాగ్నిని, యజ్ఞోపవీతమును, శ్రౌత స్మార్తకర్మలను, భార్యను, ఇతర గృహాదికములను పరిత్యజించవలెను. యతులై హస్తమే పాత్రగాను. ఉదరమే పాత్ర గాను గలవారలై, భిక్షార్థమై గ్రామమును తిరుగుచున్నారు.— సమస్త వాగ్జాతము ఓంకారము. ఓంకారమే సర్వము, ఓంకారమే సర్వము, ఓంకారమే సర్వము అని భావించి ఉపనిషత్తును ఆయా అంగములయందు ప్రయోగించవలెను — ఎవడు ఈరీతిగా ప్రణవమును తెలిసికొనునో అతడే విద్వాంసుడు, ఇది నిశ్చయము.— బ్రహ్మచర్యములోనే సన్యసించు నతడు మోదుగతోగాని, బిల్వముతోగాని, రావి కర్రతోగాని, మేడికర్రతోగాని చేసిన దండమును, కృష్ణాజినమును ముంజగడ్డితో పేనిన త్రాడును, యజ్ఞోపవీతమును వదలి అకంపితుడు కావలెను. ఎవడు ఈ విధముగా తెలిసి

కొనునో,— (అతడు ఈ క్రింద తెలిపిన స్థితిని పొందగలడు). ఆ విష్ణువు (పరమాత్మ) యొక్క పరమ పదమును సన్యాసులు సదా దర్శించుచున్నారు. స్వయంప్రకాశ స్వరూపమునందు ఆనందించుచున్నారు. ఆ విష్ణుపదము స్వయం ప్రకాశము, విస్తృతము. కామక్రోధాది రహితులును, అజ్ఞాన నిద్రారహితులును నగు వేదవేత్తలు స్పష్టముగా పలుకుచున్నారు. ఆ విష్ణువుయొక్క పరమపదము సర్వవేద పురాణాదులలో స్పష్టముగా చెప్పబడినది. ఇది ఉపనిషద్రహస్యము. ఈ రీతిగా నిర్వాణాను శాసనము వేదానుశాసనము. సమస్తము నియ్యదియే (ఆరుణి కోపనిషత్తు సమాప్తము). (సామవేద శాంతి పాఠము పేజీ 18 చూడుము) (ప్రాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని— గత్తి సత్యనారాయణ గుప్త)

గర్భోపనిషత్ - 17

(కృష్ణ యజుర్వేదాంతర్గతము) (కృష్ణ యజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 18 చూడుము)

శ్లో॥ యద్గర్భోపనిషద్వేద్యం గర్భస్య స్వాత్మబోధకమ్ ।
శరీరాపహ్నవాత్సిద్ధం స్వమాత్రం కలయే హరిమ్ ॥

మం. శ్లో॥ ఓం. పంచాత్మకం పంచసు వర్తమానం షడాశ్రయం షడ్గుణ యోగయుక్తమ్, తం సప్తధాతుం త్రిమలం త్రియోనిం చతుర్విధాహారమయం శరీరమ్ [1] భవతి పంచాత్మక మితి కస్మాత్, [2] పృథివ్యాపస్తేజోవాయురాకాశ మిత్యస్మిన్ పంచాత్మకే శరీరే [3] కా పృథివీ, కా ఆపః, కిం తేజః, కో వాయుః, కి మాకాశమిత్యస్మిన్పంచాత్మకే శరీరే [4]

తా:- ఈ దేహము 5 వస్తువులను కలిగియున్నది. అయిదు వస్తువులలోనున్నది. ఆరింటిని ఆశ్రయించియున్నది. ఆరు గుణములతో గూడియున్నది; ఏడు ధాతువులను, మూడు మలములను, మూడు కారణములను కలిగియున్నది. 4 విధములగు ఆహారములను కలిగియున్నది— ఏ రీతిగా అయిదింటివి ముఖ్యముగా కలిగియున్నది? ఈ శరీరములో పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము అను నీ పంచభూతములు ప్రధానముగా నున్నవి,— ఈ దేహమునందు పృథివి ఏది? జలము ఏది? తేజస్సు ఏది? వాయువు ఏది? ఆకాశము ఏది?

మం. శ్లో॥ యత్కఠినం సా పృథివీ, యద్ద్రవం తదాపో, యదుష్ణం తత్తేజో, యత్సంచరతి స

వాయు, ర్యత్సుషిరం తదాకాశ మిత్యుచ్యతే [5] తత్ర పృథివీ నామధారణే, ఆపః పిండీకరణే, తేజో రూపదర్శనే, వాయుర్గమనే, ఆకాశ మవకాశ ప్రదానే, శ్రోత్రం శబ్దే, త్వక్ స్పర్శే, చక్షూ రూపే, జిహ్వా రసే, ఘ్రాణం గంధే, వాగ్వచనే, పాణి రాదానే, పాదో గమనే, పాయుర్విసర్గే, ఉపస్థ ఆనందే వర్తతే [6]

తా:- కఠినముగా నుండునది పృథివి; ద్రవముగా నుండునది జలము; ఉష్ణముగా నుండునది అగ్ని; సంచరించునది వాయువు; ద్వారముగా నుండునది ఆకాశము అని చెప్పబడుచున్నది.— ఆ పంచభూతములయందు, భూమి ధరించుటయందును, జలము ముద్దగా చేయుటయందును, అగ్ని రూపములను చూపుటయందును, వాయువు సంచరించుటయందును, ఆకాశము అవకాశము నిచ్చుటయందును, శ్రోత్రము శ్రవణముచేయుటయందును, త్వక్కు స్పృశించుటయందును, నేత్రము రూపమునందునను, నాలుక రసమును గ్రహించుటయందును, ముక్కు వాసన చూచుటయందును, వాక్కు సంభాషించుటయందును, హస్తము ఎత్తుటయందును, పాదను నడచుటయందును, పాయువు విడుచుటయందును, ఉపస్థ ఆనందించుట యందును ప్రవర్తించుచున్నవి.

మం. శ్లో॥ బుద్ధ్యా బుద్ధ్యతి నిశ్చినోతి; మనసా సంకల్పతే వికల్పతే చ: చిత్తేన సంజానా త్యహంకారే ణాహంకరోతి, తాని తాని తత్తద్విషయేషు వర్తంతే [7] కుత షడాశ్రయమితి, షడ్వై రసా, మధురామ్ల లవణకటుకషాయ తిక్తా స్తా నాశ్రయతే తై రప్యాశ్రితమ్ [8]

తా:- బుద్ధితో గ్రహించుచున్నాడు నిశ్చయించుచున్నాడు. మనస్సుతో సంకల్పము చేయుచున్నాడు సంశయించుచున్నాడు. చిత్తముతో గట్టిగా తెలిసికొనుచున్నాడు. అహంకారముతో గర్వమును కలిగియున్నాడు. అవన్నియు వాని వాని విషయములలో నున్నవి.— దేహము ఆరింటిని ఆశ్రయించియుండుట యెట్లు? షడ్రసములు, అవి తీపి, పులుపు, ఉప్పు, కారము, వగరు, చేదు, అను వీనిని ఆశ్రయించియున్నవి.

మం. శ్లో॥ షడ్వై భావవికారా, అస్తి జాయతే వర్ధతే పరిణమతే అపక్షీయతే వినశ్యతీతి భవతి విక్రియతే చ [9] షడ్వై చక్రాణి, మూలాధార స్వాధిష్ఠాన మణిపూర కాగ్నేయానాహత విశుద్ధాని, తత్త మన్యాశ్రితమ్ [10] షడ్భావగుణాః, కామాదయ శ్శమాదయశ్చ, తద్యోగ స్తన్నిష్ఠా తయాచ యుక్తమ్ (11) అథచ షడ్జర్షభగాంధార పంచమ మధ్యమ దైవత నిషాదా శ్చే తీష్టానిష్ట శబ్దసంజ్ఞాః ప్రతివిధా భవంతి సప్త, శుక్లో రక్తః కృష్ణో ధూమ్రః పీతః కపిలః పాండర ఇతి సప్తధాతవ స్తద్వర్ణాః (12)

తా:- ఆ వస్తువులయొక్క వికారములు ఆరు. అవి ఉండుట, కలుగుట, వృద్ధిపొందుట, పక్వమగుట.

కృశించుట, నశించుట అనునవి. ఈ రీతిగా అవి వికారములను చెందుచున్నవి.— చక్రములు ఆరు. మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరకము, అగ్నేయము, అనాహతము, విశుద్ధము అని. ఈ చక్రములు వాని వాని నాడులను ఆశ్రయించినవి. — కామము, క్రోధము, లోభము. మోహము. మదము, మాత్సర్యము. అను ఆరును అవ గుణములు. శమము, దమము. తితిక్ష, ఉపరతి, శ్రద్ధ సమాధానము అను ఆరు గుణములును వాని వాని నిష్ఠతో చేరియున్నవి. - షడ్జము, ఋషభము, గాంధారము, పంచమము, మధ్యమము, దైవతము. నిషాదము అను నీ 7ను ఇష్ట శబ్దము, అనిష్టశబ్దము అను నామములు గలవి. తెలుపు, ఎరుపు, నలుపు, ధూమ్రమము, పసుపు. కపిలము, పాండరము అను ఏడు ధాతువులును ఆయా వర్ణములు కలవి.

మం. శ్లో॥ కస్మాద్యదా కస్య చిద్ద్రవ్య విషయా జాయంత ఉపచీయంతే పరస్పర రసగుణత్వాద్వా యోనిస్సా రసః (18) షడ్విధో రసో, రసాచ్ఛోణితం, శోణితాన్మాంసం, మాంసాన్మేదో, మేదసోఽస్థీన్యస్థిభ్యో మజ్జా, మజ్జాయాశ్శుక్లం శుక్ల శోణిత సంయోగాదావర్తతే గర్భో హృదవ్యవస్థాం నయతి (14) హృదయేభ్యోఽంతరాగ్ని రగ్నిస్థానే పిత్తం, పిత్తస్థానే వాయు ర్వాయుస్థానే హృదయం ప్రాజాపత్యర్తుకాలే సంప్రయోగత ఏకరాత్రోషితం కలిలం భవతి (15)

తా:- ఏ సమయములో అతనికి ద్రవ్యవిషయములు కలిగి అభివృద్ధి పొందుచున్నవో, అప్పుడు ఒక్కొక్కటియు రసగుణము కలుగుటకు ఎయ్యది కారణమో అదియే రసము.— రసములు 6 రకములు. రసమునుండి రక్తమును, రక్తమునుండి మాంసమును, మాంసమునుండి క్రొవ్వును, క్రొవ్వునుండి ఎముకలును ఎముకలనుండి మజ్జయు, మజ్జయందుండి శుక్లమును ఏర్పడుచున్నవి.— శుక్ల శోణిత సంయోగమువలన గర్భము కలుగుచున్నది. ఆ గర్భము హృదయస్థానమును పొందియుండును.— భుజించిన పదార్థములయందుండి జఠరాగ్నియు, ఆ యగ్ని స్థానమునందుండి పిత్తమును, పిత్తస్థానమునుండి వాయువును, వాయుస్థానమునుండి హృదయమును, బ్రహ్మ నిర్మిత ప్రకారముగా పోయి చేరుచున్నవి. ఋతు సమయములో, సంయోగానంతరము ఒక్క రాత్రి గడిచెనేని మీగడవంటి ముద్దయగుచున్నది.

మం. శ్లో॥ సప్తరాత్రోషితం బుద్బుదం భవత్యర్ధమాసాభ్యంతరేణ పిండో భవతి (16) మాసాభ్యంతరేణ కఠినో భవతి, మాసద్వయేన శిరః కురుతే, మాసత్రయేణ పాదప్రదేశో భవత్యథ చతుర్థే మాసే జఠర కటి ప్రదేశో భవతి, పంచమే మాసే పృష్ఠవంశో భవతి, షష్ఠే మాసే నాసాక్షి శ్రోత్రాణి భవంతి, సప్తమే మాసే జీవసంయుక్తో భవత్యష్టమే మాసే సర్వసంపూర్ణో భవతి, నవమేఽపివతే [17] శుక్లం పుంభాగ శ్శోణితం స్త్రీభాగ ఉభయం క్లీబం [18]

తా:- ఋతు సమయమున సంభోగము జరిగిన పిమ్మట ఒక్క రాత్రియుండెనేని (శుక్ల శోణిత పదార్థము) ముద్ద అగుచున్నది. ఏడురోజులు ఉండినచో బుగ్గ అగుచున్నది. 15 దినములకు పిండమగుచున్నది. ఒక మాసమునకు

గట్టిదగుచున్నది. రెండు నెలలకు కాళ్ళు వచ్చుచున్నవి. నాలుగు నెలలకు కడుపు, నడుము వచ్చుచున్నవి. ఐదవ నెల వెన్నెముక కలుగుచున్నది. ఆరవనెల ముక్కు, కన్నులు, చెవులు కలుగుచున్నవి. ఏడవనెల ప్రాణము కలుగుచున్నది. ఎనిమిదవనెల శరీరముయొక్క అవయవములన్నియు సంపూర్ణముగ నేర్పడును. తొమ్మిదవనెలలో సంచరించుచున్నది - శుక్లము పురుషునియొక్క భాగము. శోణితము స్త్రీయొక్క భాగము. శుక్ల శోణితములు వేరువేరుగా నున్నప్పుడు క్లీబము.

మం. శ్లో॥ పిత్రృ రేతోఽతిరేకా త్పురుషో భవతి, మాతృరేతోఽతిరేకాత్ స్త్రియో భవంతి, స్త్రియోహి కామిన్య స్తాసాం సుఖాధిక్యాత్తా ఏవ బహుళా జాయంత ఉభయో ర్బీజతౌల్యే నపుంసకో భవతి[19]వృత్త్యనుగుణాహి ప్రవృత్తి స్తతోహి పిత్రను గుణా ప్రజా వ్యాకులితమనోభ్యా మంధాః ఖంజాః కుబ్జా వామనా వ్యంగా జాయంతే [20]

తా:- తండ్రియొక్క శుక్లము ఎక్కువగా నున్నప్పుడు పురుషుడు జన్మించును. తల్లియొక్క శోణితము అధికముగా నున్నప్పుడు స్త్రీశిశువు జన్మించును. సాధారణముగా స్త్రీలు అధిక కామముకలిగి యుందురు. స్త్రీలకు సుఖము అధికమగుటవలన స్త్రీ సంతానము అధికముగా కలుగుచుండును. స్త్రీ పురుషుల శుక్లశోణితములు సమపాళ్ళలో నున్నప్పుడు నపుంసకుడు పుట్టును.— కారణమునకు తగినట్లుగనే కార్యము కలుగుచున్నది. అందువలననే తల్లిదండ్రులయొక్క మానస ప్రవృత్తులననుసరించి శిశువులు కలిగెదరు. స్త్రీ పురుషులు సంయోగసమయములో చిత్తచాంచల్యముకలవారైనచో, అట్టి దంపతులకు గ్రుడ్డి, గూని, పొట్టి, వంకర, మొదలగు శిశువులు పుట్టెదరు.

మం. శ్లో॥ పుష్పవతో రుపరక్తయో రంగవైకల్యభాజః కాల దేశక్రియా ద్రవ్య భోగోపాధిభి రుపచితా పచితాను రూపాననురూప మూర్తయో భవంతి [21] సమ్యగ్యోగే సారూప్య మవాప్య సమానగుణా భవంతి, బింబమి వోపాధౌ ప్రతిబింబమ్ [22] అన్యోన్యవాయు పరిపీడితానాం శుక్లద్వైవిధ్యే యమళౌ భవతః పిత్రో ర్వ్యథాత్వేన రేతోవిభాగే మిశ్రప్రజా మ్రేడితాభవతి (23) పంచమానుషీపేశ్య ఏకా సాధారణీ ద్వౌ కాసాంచి ద్బహ్వ్యః స్వహస్రతమీషు ముహు ర్నిషేకేఽధికాంగాస్సూ స్వకృ న్నిషేకే శుష్క అసకృ దాధానే స్త్రీయోన్యాం యుగ్మాః ప్రజాయంతే (24)

తా:- చంద్రసూర్య గ్రహణము లేర్పడిన సమయములో అంగవైకల్యము లేర్పడును. కాలము, దేశము, క్రియ, ద్రవ్యము, భోగము, ఈ మొదలగు కారణములవలన, ఎక్కువయును, తక్కువయును, సమానమును అసమాన మును అగు రూపములు కలవారయ్యెదరు.— మంచి ముహూర్తములో పుట్టిన శిశువులు తల్లిదండ్రులవంటి రూపమును, వారి గుణములును కలవారలగుదురు. తల్లిదండ్రులవలెనే శిశువుగూడ నుండును.... పరస్పర వాయువుచే పీడింపబడినవారికి శుక్లము రెండు విధములయ్యెనేని అప్పుడు కవలపిల్లలు పుట్టెదరు. ఆ విధముగా తల్లిదండ్రుల కిరువురకును రేతస్సు పిడిపోయినచో ఒకరితో నొకరు అంటుకొని కవలలు పుట్టెదరు.... మానవులకు ౬ అండములు (పేగులు) కలవు. ఒక అండము సాధారణమైనది. కొందరికి రెండు కలవు. ఇంతకంటె ఎక్కువగా, వెయ్యిమందిలో

ఒక్కొక్కరికి ఉండును. అనేక పర్యాయములు రేతస్సును సేవించుచున్నచో శిశువులు ఎక్కువ అంగములతో పుట్టెదరు రేతస్సు తక్కువగా సేవించినచో అంగహీనులై పుట్టెదరు. ఎప్పుడో ఒకప్పుడు స్త్రీతో సంభోగించినచో కవలలు కలుగుదురు.

మం శ్లో॥ పంచాత్మక స్సమర్థః పంచాత్మక తేజసాధిగంధ రసశ్చ సమ్యగ్జ్ఞానా ద్ధ్యానా దక్షర మోంకారం చింతయతి, తదేవ చై కాక్షరం జ్ఞాత్వాఽష్టౌ ప్రకృతయః షోడశ వికారా శ్శరీరే తస్యైవ దేహినోఽథ నవమేమాసే సర్వలక్షణ సంపూర్ణోభవతి, పూర్వజాతిం స్మరతి కృతా కృతం కర్మ విభాతి శుభాశుభం కర్మ విందతి [25] నానాయోని సహ స్రాణి దృష్ట్వా చైవ తతోమయా, ఆహారా వివిధా భుక్తాః పీతాశ్చ వివిధాః స్తనాః [26]

తా:- గర్భములోనున్న శిశువు పంచభూతమయుడును, సమర్థుడును అగుచున్నాడు. పంచేంద్రియములతో గూడి ఆ శిశువు శబ్దస్పర్శగంధ రసములను తెలిసికొనుచున్నాడు, సమ్యక్ జ్ఞానముచేతను, ధ్యానముచేతను ప్రణవము నెరుంగుచున్నాడు. పరమాత్మ స్వరూపమైన ఆ ప్రణవమును తెలిసికొనుచున్నాడు. ఈ దేహమునందు 8 ప్రకృతులును, 16 వికారములును గలవు. 9వ మాసమునందు అన్ని లక్షణములును పూర్తియగుచున్నవి. అప్పుడు జీవుడు తన పూర్వ జాతిని, పూర్వకర్మలను, భవిష్యత్కర్మను, పాపపుణ్యకర్మలను తెలిసికొనుచున్నాడు.— నేను లెక్కలేనన్ని స్త్రీల యోనులను దర్శించితిని. అనేక రకములైన ఆహారములను భుజించితిని. అనేక స్తనములను పానము చేసియుంటిని.

మం శ్లో॥ జన్మభూమిర్హి సర్వా భూశ్మ్మశాన మపి మే పురా। చతురశీతి లక్షేషు యోనిభేదేషు చాభవమ్ [27] జాత శ్చాస్మి మృతశ్చాస్మి సంసార్యస్మి పునః పునః। జన్మమృత్యూ పునర్జన్మ పునర్మృత్యుః పునర్జనిః [28] గర్భవాసే మహ ద్దుఃఖం మోహో దుఃఖంచ జన్మను। బాల్యే దుఃఖం తథా శోకః పారవశ్యంచ మూఢతా [29] హితాకరణ మాలస్య మహితాచరణం తథా। యౌవనే విషయాశక్తి స్తాపత్రయ నిపీడితః [30]

తా:- ఈ సమస్త పృథివియు నా జన్మభూమి, సమస్తభూమియు శ్మశానభూమియే. నేను 84 లక్షల రకములను యోనులలో జన్మించియుంటిని. ఎన్నియోసార్లు పుట్టితిని, ఎన్నోసార్లు చచ్చితిని, ఎన్నియోసార్లు సంసారినై యుంటిని. పుట్టుట, చచ్చుట, మరల పుట్టుట- గిట్టుట ఈ ప్రకారముగ నా కాలము గడచిపోయినది. గర్భవాసము మహా దుఃఖకరమైనది.— జన్మల నెత్తుటయందలి మోహము మహా దుఃఖకరమైనది. బాల్యమునందు దుఃఖము, శోకము పారవశ్యము, మూఢత్వము, సంభవించుచున్నవి. యౌవనమునందు హితకార్యములు చేయకపోవుటయు, సోమరితనము, అహితకార్యముల నాచరించుట, విషయాసక్తి. తాపత్రయముచే బాధింపబడుట సంభవించుచున్నవి.

మం శ్లో॥ చింతారోగశ్చ వార్ధక్యే మరణేతు మహద్భయమ్। ఆశయాచాభిమానేన కామక్రో

ధాది సంకటే। అత్యుత్కటే మహద్దుఃఖ మస్వతంత్రశ్చ దుఃఖితః [31] దుఃఖబీజ మిదం జన్మ దుఃఖరూపం చ దుస్సహమ్। నివృత్తిధర్మో నోపాత్తో నయోగజ్ఞాన సాధనమ్[32]అహో దుఃఖోదధౌ మగ్నో నపశ్యామి ప్రతిక్రియామ్। ధిగజ్ఞానం ధిగజ్ఞానం ధిక్కామ క్రోధసంకటమ్ [33]

తా:- వార్ధక్యమునందు చింతయు, వ్యాధులు కలుగుచున్నవి. మరణమునందు మహాభయము కలుగుచున్నది. ఆశచేతను, అభిమానముచేతను అధికమైన కామక్రోధాదుల సంకటమునందు చిక్కుకొనుటచేతను, అస్వతంత్రతచేతను గొప్ప దుఃఖము కలుగుచున్నది. ఈ జన్మము దుఃఖమునకు కారణమైయున్నది. దుఃఖమయమైనది. మిగుల సహింపరానిదై యున్నది. నేను నివృత్తి ధర్మమును కొంచెముగూడ చేయలేదు. యోగసాధనలు, జ్ఞాన సాధనలు అసలేచేయలేదు.— అహా దుఃఖసాగరమును నేను మునిగిపోవుచుంటిని. దీనికి ప్రతిక్రియను సలుపుటకు అసమర్థుడనైయున్నాను. అజ్ఞానమునకు మాటిమాటికి ధిక్కారము. కామక్రోధాది సంకటములకు ధిక్కారము!

మం. శ్లో॥ సంసార శృంఖలం ధిగ్ధిగాచార్యాత్ జ్ఞానమాప్నుయామ్, యది యోఽన్యాం ప్రముంచామి సాంఖ్యం యోగం సమాశ్రయే [34] అశుభక్షయ కర్తారం ఫలముక్తి ప్రదాయకమ్। యోన్యా యదిప్రముంచామి తం ప్రపద్యే మహేశ్వరమ్ [35] అశుభ క్షయ కర్తారం పురుషార్థ ప్రదాయినమ్ యది యోన్యా ప్రముంచామి ప్రపద్యే జగదీశ్వరమ్ [36]

తా:- సంసార శృంఖలమునకు ధిక్కారము! ఈ మాతృ గర్భమునుండి బైటకు వచ్చిన పిమ్మట సద్గురువును సమాశ్రయించి బ్రహ్మజ్ఞానమును పొందెదను. ఈ యోని ద్వారమునుండి బయటపడినవెంటనే నేను సాంఖ్య యోగ శాస్త్రమును సమాశ్రయించెదను.—ఈ యోనిద్వారమునుండి బయటకు వచ్చినవెంటనే, అశుభమును నశింపజేయువాడును, మోక్షమును ప్రసాదించువాడునునగు మహేశ్వరుని శరణుజొచ్చెదను.— ఈ యోని ద్వారమునుండి నేను బయటకు వచ్చినచో, అశుభమును తొలగించువాడును, పురుషార్థముల నొసంగువాడును అగు జగదీశ్వరుని శరణు జొచ్చెదను.

మం. శ్లో॥ సర్వశక్తిం చిదాత్మానం సర్వకారణ కారణమ్। యది యోన్యాః ప్రముచ్యేయం ప్రపద్యే పరమేశ్వరమ్, భర్గం పశుపతిం రుద్రం మహాదేవం జగద్గురుమ్ [37] యోనిబంధాత్ ప్రముచ్యేయం యది తప్స్యేమహత్తపః గర్భవాసాత్ప్రముచ్యేయం యది విష్ణుంభజే హృది। అమృతప్రద మానందం నారాయణ మనామయమ్ (38) మాతృకుక్షౌ నిబద్ధోస్మి ముచ్యే యద్యద్య బంధనైః। వాసుదేవం ప్రతోష్యామి భగవంత మనన్యధీః (39)

తా:- ఈ యోనినుండి నేను బయటకు వచ్చినచో, సర్వశక్తిమంతుడును, సర్వకారణములకును కారణభూతమైనవాడును, భర్గుడును, పశుపతియు, రుద్రుడును, మహాదేవుడును, జగద్గురువును అయిన పరమేశ్వరుని శరణుజేరెదను.- ఈ యోని బంధమునుండి వెలువడినచో గొప్ప తపస్సు నాచరించెదను. ఈ గర్భవాసమునుండి బయటకు వచ్చినచో అమృతత్వమును కలుగజేయువాడును, ఆనందరూపుడును, అనామయుడును, నారాయణుడును అగు విష్ణువును హృదయమునందు ధ్యానించెదను.- నేనిప్పుడు మాతృగర్భములో బంధింపడియున్నాను. ఈ బంధనమునుండి ముక్తుడనైనచో, వాసుదేవభగవంతుని అనన్య చిత్తముతో భజించి ఆస్వామిని సంతోషపరచెదను.

మం. శ్లో॥ పురా పరజనస్యార్థే కృతంకర్మ శుభాశుభమ్। ఏకాకీ తేన దహ్యామి గతా స్తే ఫల
భాగినః (40) నాస్తిక్యేన భయంత్యక్త్వా పాపా న్యకరవం పురా। భుంజామి తత్ఫలం
హ్యద్య భవిష్యా మ్యాస్తిక స్త్వితః (41) ఏవం నానావిధా నర్థాన్పరిచింత్య ముహు
ర్ముహుః। శశ్వ త్సాంసారికం దుఃఖం స్మృత్వా నిర్వేద మాప్య చ। అవిద్యా కామక
ర్మాద్యై ర్ముహ్యతే జంతు రాంతరః (42)

తా:- పూర్వము నేను పరుల నిమిత్తము కర్మలను సలిపితిని. ఇప్పుడు ఒక్కడుగా బాధతో దహింపబడుచున్నాను. ఫలమును అనుభవించినవారందరూ గతించిపోయిరి. — పూర్వము నేను నాస్తికుడనై నిర్భయముగా అనేక పాపములను సల్పితిని. ఆ పాపఫలములన్నింటిని ఇప్పుడు అనుభవించుచున్నాను. ఇకనుండి ఆస్తికుడనై కాలమును గడిపెదను.- ఈ రీతిగా పూర్వము జరిగియున్న అనేక అనర్థములను గురించి మాటి మాటికి ఆలోచించి, సంసార దుఃఖమును పెక్కుమార్లు స్మరించి గర్భములోనున్న జీవుడు వైరాగ్యము నవలంబించి, అజ్ఞాన కామ కర్మాదులతో మోహమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ స వై జంతుః స్త్రీయోనిశతం గత్వా యోని ద్వార ముపేత్య ముముక్షుర్యతతే।
తత్రాఽశక్తో యంత్రేణ పీడ్యతే। మహతా దుఃఖేన క్లిశ్యతి, పిష్యతేచ ప్రసూతివాతేన,
జాత మాత్రస్తు వైష్ణవేన వాయునా సంస్పృశ్యతే, తదా నస్మరతి, నైవ కించన పార
త్రికం నాపరోక్షదృగ్భవతి [43] భూమిసంస్పర్శనా జ్జంతు రుగ్ర దృక్పామరో
భవేత్। జలసంస్పర్శనా దూర్ధ్వం దృగ్దోష స్తస్య నశ్యతి [44]

తా:- ఆ జీవుడు వందలాది స్త్రీల యోనిద్వారములను పొందియున్నాడు. ఇప్పుడు ఆ యోని ద్వారమునుండి విడుదల పొందుటకు ప్రయత్నించుచున్నాడు. అట్లు విడుదల పొందుటకు శక్తిలేనివాడై యంత్రము నందు తగుల్కొనినట్లు పీడింపబడుచున్నాడు. దుఃఖాతిశయముచే కష్టము నొందుచున్నాడు. ప్రసవవాయువుచేత పీడింపబడుచున్నాడు. జనన మొందినవెంటనే అతడు వైష్ణవవాయువుచే వ్యాపింపబడుచున్నాడు. అప్పుడు అతడు పరలోకసాధనను దేనిని స్మరించడు. అప్పుడు అపరోక్షజ్ఞానములేక బాధపడును. పృథివీ స్పర్శ అయిన వెంటనే, జీవుడును క్రూరదృష్టి కలవాడును, పామరుడును అగును. నీడిచే తడుపబడిన తరువాత అతనికి ఆ దృష్టిదోషము నశించుచున్నది

మం. శ్లో॥ నహ వై జాతస్య జన్మమరణకర్మ శుభాశుభ సాధనస్ఫూర్తి ర్వాసనాశ్చ నిగూహితా భవంతి, కథ మథో జానాతి, వాతః పిత్తం శ్లేష్మా చ త్రయో ధాతవ స్సమానా ఆరోగ్యదా భవంతి (45) విషమాస్తే రోగదా, నైవ రోగీ విందతే వేద్యంచ తేన తర్హి పిత్తే నానురూపేణ జానాతి న్యూనేవాల్పమధికేనాధికం వికృతేవ వికృతోఽవ్మత్తో యతే తద్ధి పిత్తమగ్నిః కర్మాశయగతో ధర్మాధర్మమూలేన వాయునా ప్రజ్వాల్యతే యద్వ ఓంధనం భోగ్య మాంతరం బాహ్యంచ. (46)

తా: జీవుడు పుట్టిన పిమ్మట జన్మ, మృత్యువు, కర్మ, శుభాశుభ సాధనములు అను ఈ విధములైన విషయములేవియును స్ఫురించుటలేదు. అతనికి వాసనలన్నియు బీజరూపములో గూఢముగానుండును — ఆ పిమ్మట యీ జీవి యెట్లు తెలిసికొనుచున్నది? వాతము పిత్తము శ్లేష్మము అను మూడు ధాతువులును సక్రమముగా నున్నప్పుడు మంచి ఆరోగ్యము కలుగుచున్నది.—వాత పిత్త శ్లేష్మములు సక్రమముగా లేనప్పుడు వ్యాధిగ్రస్తుడగును. విషయములను అర్థము చేసికొనలేడు. కావున పిత్తము అనుకూలముగా నున్నప్పుడు చక్కగా గ్రహించుచున్నాడు. తక్కువగా నున్నప్పుడు తక్కువగా గ్రహించుచున్నాడు, అధికముగా నున్నప్పుడు అధికముగా తెలిసికొనుచున్నాడు. పిత్తము వికారము చెందియున్నపుడు పిచ్చివాడగుచున్నాడు. పిత్తాగ్ని కర్మాశయమునందుచేరి ధర్మా ధర్మములను కారణ వాయువుచేత ప్రజ్వలింపజేయబడుచున్నది. అప్పుడు దానికి లోపలి అనుభవములను, బయటనున్న అనుభవములను కొయ్యలవలె నుండును.

మం. శ్లో॥ స హ్యగ్నిః కతివిధో భవతి త్రీణి వై శరీరాణి త్రీణివావ రేతాగ్ంసి త్రైపుర స్త్రిధా తు త్రయీమయ స్త్రివిధోఽగ్ని స్త్రైతానామశరీరకో వైశ్వానరః (47) స ఏవజ్ఞానాగ్ని ర్దర్శనాగ్నిః కోష్ఠాగ్ని రితిచ భవతి, తత్ర జ్ఞానాగ్ని ర్మానసో దర్శనాగ్ని రైంద్రియకః కోష్ఠాగ్ని ర్దాహర స్సతు నిత్య మశిత పీతలేహ్య చోష్యాదికం పాచయతి సమం ప్రాణాపానాభ్యామ్ (48)

తా:- ఆ యగ్ని యెన్ని రకములుగానున్నది? మూడు విధములు. ఈ దేహమునందు మూడు అగ్నులు కలవు. రేతస్సుగూడ అగ్నిసంబంధమైనదే. అగ్ని వలెనే ధాతువులు మూడు గలవు. పురములును మూడు.—ఆ యగ్ని జ్ఞానాగ్ని, దర్శనాగ్ని, కోష్ఠాగ్ని అను మూడు విధములుగానున్నది. అందు జ్ఞానాగ్ని మనస్సులో నుండును. దర్శనాగ్ని ఇంద్రియములలో నుండును, కోష్ఠాగ్ని దహనమునందుండును, ఆ యగ్ని ప్రాణము, అపానము అను వాయువుతో గలసి ప్రతి దినమును భుజించునట్టి షడ్రసోపేతమైన అన్నపానములను జీర్ణము చేయుచున్నది.

మం. శ్లో॥ దృగేవదర్శనాగ్ని ర్విజ్ఞాన వికృతిర్ద్రష్ట్య దర్శనం కరోతి తస్య త్రీణిస్థానాని భవంతింద్రియగోళకా న్యవస్థానాని చక్షురే వావసథః (49) హృదయే

దక్షిణాగ్ని రుదరే గార్హపత్యం ముఖే చాహవనీయం యజతే పురుషో యజమానః, బుద్ధిం పత్నీం పరిగృహ్య దీక్షాం సంతోషం ధీంద్రియాణి యజ్ఞ పాత్రాణి కర్మేం ద్రియాణ్యుపకరణాని సత్రే శారీరకే తత్తద్దేవతా ఏవ ర్త్విజ స్తత్స్థా ఏవ యథా దేశం యజమాన మను యజంతే, తత్రశాలా శరీరం కుండంతు శిరః కపాలం కేశా దర్భాముఖ మంతర్వేదిః కామ మాజ్యం జీవితకాల స్సత్రకాలో దాహరో నాద స్సామ వైఖరీ యజుః పరాపశ్యంతీ మధ్యమా చర్చః పరుషాణ్యథర్వఖిలాని సూనృ తాని వ్యాహృతయ ఆయుర్బలం పిత్తం పశవో మరణ మవభృథః [౫౦]

తా:- నేత్రమే దర్శనాగ్ని, ఆ నేత్రము విజ్ఞాన వికారమైయుండి పదార్థములను గోచరింప జేయుచున్నది. దానికి స్థానములు మూడు గలవు: ఇంద్రియగోళములు, ఉపస్థానము, నేత్రములు— మానవుని హృదయమునందు దక్షిణాగ్నియు, ఉదరమునందు గార్హపత్యాగ్నియు, ముఖమునందు ఆహవనీయాగ్నియుగలవు. అందువలన పురుషుడు యజమానుడుగానుండి, బుద్ధిని భార్యగను, సంతోషమును దీక్షగను, జ్ఞానేంద్రియములను యజ్ఞపాత్రములుగను, కర్మేంద్రియములను పనిముట్లుగను చేసికొని యజ్ఞము చేయుచున్నాడు. శారీరక యజ్ఞమునందు ఆయా దేవతలే తటస్థమైన ఋత్విక్కులుగానుండి ఆయా స్థానములయందు యజమానునితోగూడ యజ్ఞమును చేయుచున్నారు. ఆ యజ్ఞమునందు దేహమే యజ్ఞశాల, శిరఃకపాలమే యజ్ఞకుండము, కేశములే దర్భలు, ముఖమే అంతర్వేది, కామమే ఆజ్యము, జీవిత కాలమే యజ్ఞకాలము, దహరశబ్దమే సామగానము, వైఖరీశబ్దమే యజుర్వేదము, పరాపశ్యంతీ మధ్యమములు ఋగ్వేదము. క్రూర వాక్యములు అథర్వవేదముయొక్క ఖిలభాగములు. సత్యవాక్కులు వ్యాహృతులు. ఆయుస్సు బలము పిత్తము అనునవి పశువులు. మరణమే అవభృథ స్నానము.

మం. శ్లో॥ తస్మి న్యజ్ఞే ప్రజ్వలం త్యగ్నయ స్తత్ర దేవా స్సాంసారిక మనురూప ముప యచ్ఛంతి యే కేచి చ్చేతయేయు స్సర్వే యజ్ఞకృతో నా యజ్ఞ కృజ్జీవతి యజ్ఞా యేదం శరీరం యజ్ఞాద్భవతి యజ్ఞానురూపం వివర్తతే పరిణామినీ శరీరధారా దుఃఖాబ్ధిం గచ్ఛతి [౫౧]

తా:- ఈ యజ్ఞమునందు అగ్నులు ప్రజ్వలించుచున్నవి. ఇందులో దేవతలు సరియైన సంసార సౌఖ్యము ననుభవించుచున్నారు. ఈ వివరమును సరిగా తెలిసికొనినవారందరును యజ్ఞమును చేసినవారే. ఇట్టి యజ్ఞమును చేయలేని వాడు జీవించియున్నవాడుకాడు. ఈ దేహము యజ్ఞము నిమిత్తమే. యజ్ఞమునుండియే కలుగుచున్నది. యజ్ఞమునకు తగి నట్లుగా వికారమును చెందుచున్నది. పరిణామమును పొందుచున్నది. దుఃఖసాగరములో చేరుచున్నది.

మం. శ్లో॥ తస్యైత చ్ఛరీరస్య షోడశ పాత్ర దంతపటలాని దశపంచసుషయ షణ్ణవత్యంగుళో న్మానం చతుర్దశ నాడీస్థానా న్యష్టోత్తరం మర్మాణి, తత్ర ద్వినప్తతి ధమన్య స్తాసాం

మధ్యే ద్విసప్తతిస్తాసు ముఖ్యాస్తిస్ర ఇడా పింగళా సుషుమ్నా చేతి తురీయా పురీతతిః పంచమీ జీవితం జీవితాదధి పిత్తం పిత్తాదర్వా క్పురీతతి ర్నాభే రూర్ధ్వం ద్వ్యంగులే వామభాగే పిత్తమూలం ప్రతిష్ఠిత మన్న మశితం త్రేధా విధీయతే, మూత్రం పురీషం సార ఇతి మూత్రం ద్విధా భూత్వా నాభే రధో వామే ప్రస్రవతి, పురీషం సప్తధా, తత్రదక్షిణే వర్తతే, సారః పంచవిధ శ్శరీరం వ్యాప్నోతి. తేనవై రేతశ్శోణితం చాన్న పానాభ్యామ్ [52]

తా:- అట్టి ఈ దేహమునందు దంతములు 32 కలవు. సుషిరములు 15. దేహముయొక్క పొడవు 96 అంగుళములు. నాడిస్థానములు 14. మర్మములు 108. ముఖ్యమగు నాడులు 72. వీనిలో ఇడా పింగళా సుషుమ్నలను నాడులు ప్రధానములు. నాల్గవది పురీతతి. అయిదవనాడియే జీవుడు. దానికి పిమ్మట పిత్తమున్నది. పిత్తమునకుముందు పురీతతి యున్నది. నాభితలమునకు ఎడమవైపులో రెండంగుళముల దూరములో పిత్తమూలమున్నది, భుజించిన ఆహారము మూత్రము మలము సారము అని మూడు విధములుగా మారుచున్నది. మూత్రము రెండు భాగములై క్రిందుగను ఎడమవైపునను ప్రవహించుచున్నది. మలము ఏడు విధములుగా దేహముయొక్క కుడివైపులోనున్నది. సారము 5 విధములై దేహమునందు వ్యాపించుచున్నది. అందువలన అన్నపానములవలన, రేతస్సును రక్తమును ఏర్పడుచున్నవి.

మం. శ్లో॥ తత్రదేహే బాలకో వాయు స్స్వప్రాణ స్సూత్రాత్మా తేనోచ్ఛ్వసతి, నిశ్వసతి చేష్టతేచ, సహ్యంగం శారీరకం తేన వినా న జీవతి, వాయునా వై రుధిరస్రోతాం స్యూర శ్చక్రా న్నాడీషు చాల్యంతే తత స్త్వాచం సర్వదగ్ధనమ్ [53] రసః పక్వ స్సవిత్రీ కుక్షౌ స్రంసిన్యా జరాయుం గత్వా శిశుశిరః కపాలం ప్రవిశ్య సుషుమ్నా ద్వారా గర్భశాబక ప్రాణం తర్పయతి [54] సుషుమ్నా బ్రహ్మనాడీ భవతి తత్ర వ్యజ్యతే ప్రాణాది ర్గర్భస్య జన్మాభిముఖేఽధోధః ప్రస్కందతే జాతస్యతు హృదయే ప్రతిష్ఠితః, తంతుయోగే నాయమ్య భ్రూమధ్యాత్సుషుమ్నాంతం ప్రాపయే ద్యథా గర్భగ స్తథాఽ పరోక్షదర్శీ భవతి [55]

తా:- ఆ శరీరములో సంచరించునట్లు చేయువాయువు ప్రాణమనంబడును. ఆ ప్రాణము సూత్రపోగువలె నున్నది. దానివలననే శ్వాసవిడుచుట పీల్చుట సంచరించుట మున్నగు కార్యములు జరుగుచున్నవి. ఈ ప్రాణములేనిచో దేహములోనున్న యే యంగమున్గూడ జీవించదు. వాయువువలననే రక్తప్రవాహములు హృదయ చక్రమునుండి సర్వ నాడులలోను ప్రవహించుచున్నవి. అచ్చటనుండి సర్వేంద్రియములకు పోవునట్లుచేయుచున్నవి.— పాకము చేయబడిన రసము మాతృగర్భమునందు నాడిద్వారముగా గర్భాశయమునుజేరి, శిశువుయొక్క కపాలమూలముగా ప్రవేశించి, సుషుమ్నా నాడీ మార్గముగా గర్భకోశములోనున్న జీవియొక్క ప్రాణమును సంతృప్తిపరచుచున్నది.— ఆ సుషుమ్నా నాడియే బ్రహ్మనాడి. — గర్భముయొక్క ప్రాణము మున్నగునవి అక్కడ కనబడుచున్నవి. జన్మించునప్పుడు

క్రిందకుగా జారుచున్నది. పుట్టిన పిమ్మట హృదయమునందు ఏర్పరుపబడుచున్నది. దానిని గర్భములోనున్న జీవి యోగముతో విరోధము సలిపి భ్రూమధ్యమందున్న సుషుమ్నానాడివరకు తీసికొనిపోయినచో అప్పుడు పరమాత్మ వస్తువును చూడవచ్చును.

మం. శ్లో॥ తాదృగ్విధే దేహేఽంతర్యామ్యాత్మాఽమృత స్సాక్షీ పురుష స్సహోర్యవృతో జీవ త్యభిమాన్యవిద్యయా చేతతే ప్రాణీ తస్యావరక మజ్ఞానం బీజం తదంకుర మంతః కరణం తద్వృక్ష శ్శరీరం [56] తస్మిన్ లోమ్నా మష్టౌ కోట్యయ స్త్వశీతి సంధిశతం నవస్నాయుశతాని హృదయపలాన్యష్టౌ ద్వాదశపలా జిహ్వా పిత్తం ప్రస్థం కఫ శ్చాఢకం శుక్లం కుడపం మేదః ప్రస్థౌ ద్వౌ సర్వం నశ్వరం విజ్ఞాయ యథాగర్భగస్సు షుమ్నా ప్రతిష్ఠితో భూయా జ్జంతు ర్వివేకీ ముచ్యతే స పున శ్శరీరం ప్రాప్నోతి [57]

తా:- ఇట్టి దేహములో అంతర్యామిగను, అమృతముగను, ఆత్మసాక్షిగా నుండునది పురుషుడు. ఆ పురుషుడు అవిద్యచే నాచ్ఛాదింపబడి అభిమానియై జీవుడగుచున్నాడు. జీవుడు అవిద్యతో వ్యాపింపజేయబడియున్నాడు. అతనికి చాటుగానున్న అజ్ఞానము బీజము. ఆ బీజముయొక్క మొలక అంతఃకరణము. దానియొక్క వృక్షము శరీరము.— ఈ దేహములో 8 కోట్ల రోమములు, 80 వందల సంధులు. 9 వందల నరములు నున్నవి. గుండె 8 పలములు, నాలుక 12 పలములు, పిత్తము ఒక పడి, కఫము ఒక తూమెడు, శుక్లము రెండు తూములు. క్రొవ్వు రెండు పడులు. ఇవియన్నియు నశించుచున్నవని తెలిసికొని, నీ గర్భములోనున్న జంతువువలె సుషుమ్నానాడిలో స్థిరముగా నుండి విజ్ఞానికావలెను. ఈ రీతిగా మోక్షమును పొందవలెను. అట్టి జ్ఞానికి పునర్జన్మలేదు.

మం. శ్లో॥ అన్యథా త్వజ్ఞస్య సంసారిణ అహరహః క్రిమివ త్తన్మూత్ర పురీషయోః పానం యథా నరకే తద్వ దిహైవ శరీరే, త దేత త్పరిమాణం పరిజ్ఞాయ నిర్విద్యా దితి పైప్పలాదం మోక్షశాస్త్రం పరిసమాప్తం, పైప్పలాదం మోక్షశాస్త్రం పరిసమాప్త మి త్యుపనిషత్ [58]

(గర్భోపనిషత్సమాప్తా)

తా:- ఆ విధముగా తెలిసికొనక, అజ్ఞానముతో సంసారము చేయువానికి కీటకమునకువలె, నరకసమానమైన ఈ శరీరములో, మూత్రపురీష పానముచేయు దుస్థితి కలుగును. ఈ జ్ఞానము తెలిసికొనినచో జీవుడు వైరాగ్యభావమును పొందును, అని పిప్పలాద మహాముని బోధించెను, ఇదే మోక్ష శాస్త్రము. (గర్భోపనిషత్తు సమాప్తము)

(కృష్ణ యజుర్వేద శాంతి పాఠము | పేజీ 18 చూడుము)

(ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.— గద్దె సత్యనారాయణ గుప్త.)

నారాయణోపనిషత్ - 18

(కృష్ణ యజుర్వేదాంతర్గతము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 13 చూడుము)

శ్లో॥ మాయా తత్కార్య మఖిలం, యద్బోధాద్యాత్యపహ్నవమ్ ।
త్రిపాన్నా రాయణాఖ్యం తత్ కలయే స్వాత్మమాత్రతః ॥

మం. శ్లో॥ ఓం. అథపురుషో హ వై నారాయణోఽకామయత, ప్రజాః సృజేయేతి, నారాయణాత్ప్రాణో జాయతే, మన స్సర్వేంద్రియాణిచ, ఖం వాయుర్జ్యోతి రాపః పృథివీ విశ్వస్య ధారిణీ, నారాయణా ద్బ్రహ్మజాయతే, నారాయణాద్రుద్రో జాయతే, నారాయణా దింద్రో జాయతే, నారాయణాత్ప్రజాపతిః ప్రజాయతే, నారాయణా ద్ద్వాదశాదిత్యా రుద్రా వసవ స్సర్వాణి ఛందాంసి, నారాయణాదేవ సముత్పద్యంతే, నారాయణాత్ప్రవర్తంతే, నారాయణే ప్రలీయంతే, ఏత దృగ్వేదశిరోఽధీతే [1]

తా:- ఈ సృష్టి ప్రారంభములో పరమపురుషుడగు నారాయణుడు ప్రాణులను సృజించదలచెను. అపుడు సమష్టి సూక్ష్మశరీర రూపియగు హిరణ్యగర్భుడు పుట్టెను. పిదప ఆకాశము, వాయువు, అగ్ని, జలము, ఈ పృథివి పుట్టినవి. ఇట్లు నారాయణుని నుండియే, బ్రహ్మదేవుడు, రుద్రుడు, ఇంద్రుడు, మరీచి, కశ్యపుడు మున్నగు ప్రజాపతు లుద్భవించిరి. నారాయణునినుండియే ద్వాదశాదిత్యులును, ఏకాదశరుద్రులును, అష్టవసువులును, సకలవేదములును ఆవిర్భవించినవి. ఇట్లు సకల చరాచరములును నారాయణుని నుండియే ఉత్పన్నములగుచున్నవి. నారాయణునియందే యివి యన్నియు నున్నవి. చివరకు నారాయణునియందే సర్వస్వమును లయమగుచున్నవి. ఈ తత్త్వము ఋగ్వేద శిరస్సులో బోధింపబడినది.

మం. శ్లో॥ అథ నిత్యో నారాయణః, బ్రహ్మనారాయణః, శివశ్చ నారాయణః, శక్రశ్చ నారాయణః, ద్యావాపృథివ్యౌ చ నారాయణః, కాలశ్చ నారాయణః దిశశ్చ నారాయణః, ఊర్ధ్వంచ నారాయణః, అధశ్చ నారాయణః, అంతర్బహిశ్చ నారాయణః, నారాయణ ఏవేదగ్ంసర్వం, యద్భూతం యచ్చభవ్యం, నిష్కళంకో నిరంజనో నిర్వికల్పో నిరాఖ్యాతశ్శుద్ధో దేవ ఏకో నారాయణః, న ద్వితీయోఽస్తి కశ్చిత్, య ఏవం వేద స విష్ణు రేవ భవతి, స విష్ణురేవ భవతి, ఏత ద్యజుర్వేద శిరోఽధీతే [2]

తా:- నారాయణుడు నిత్యుడు. బ్రహ్మదేవుడు నారాయణుడే, శివుడు నారాయణుడే, ఇంద్రుడు నారాయణుడే, భూమ్యాకాశములు నారాయణుడే, కాలతత్త్వము నారాయణుడే, దశదిక్కులు నారాయణుడే, ఊర్ధ్వభాగమున ఉన్న దంతయు నారాయణుడే, అధోభాగమున ఉన్న దంతయు నారాయణుడే, మధ్యభాగమున ఉన్న దంతయు నారాయణుడే, బాహ్యాభ్యంతరములయందున్న దంతయు నారాయణుడే, ఈ సమస్తము నారాయణుడే, భూతభవిష్యద్వర్తమానము లన్నియు నారాయణుడే, నారాయణుడు నిష్కళంకుడు, నిరంజనుడు, నిర్వికల్పుడు, వాక్కులతో నిర్వచించుటకు వీలుకానివాడు, శుద్ధుడు, దేవుడు, అద్వితీయుడు, ఆ నారాయణుడు తప్ప మరియొక డెవ్వడునులేడు. ఈ విధముగా గ్రహించినవాడు నారాయణుడే యగుచున్నాడు. ఈ వివరము యజుర్వేద శిరస్సులో బోధింపబడినది.

మం. శ్లో॥ ఓమి త్యగ్రే వ్యాహరేత్, నమ ఇతిపశ్చాత్ నారాయణాయేత్యుపరిష్టాత్, ఓమిత్యేకాక్షరమ్, నమ ఇతి ద్వే అక్షరే, నారాయణాయేతి పంచాక్షరాణి, ఏతద్వై నారాయణ స్యాష్టాక్షరం పదమ్, యోహవై నారాయణస్యాష్టాక్షరం పదమధ్యేతి, అనపబ్రువస్సర్వ మాయు రేతి, విందతే ప్రాజాపత్యమ్, రాయస్పోషం గౌపత్యమ్, తతోఽమృతత్వ మశ్నుతే తతోఽమృతత్వమశ్నుత ఇతి, ఏత త్సామవేద శిరోఽధీతే [3]

తా:- ముందుగా "ఓమ్" అని పలుకవలెను. ఆ పిమ్మట "నమో" అని ఉచ్చరించవలెను. తదుపరి "నారాయణాయ" అని చెప్పవలెను, "ఓమ్" అక్షరము ఒకటి, "నమో" అను అక్షరములు రెండు, "నారాయణాయ" అను అక్షరములు అయిదు. ఇయ్యది "ఓమ్ నమో నారాయణాయ" అష్టాక్షరమహా మంత్రము. 8 అక్షరములున్న యీ మహామంత్రమును ఎవడు శ్రద్ధాభక్తులతో, ప్రీతితో, విశ్వాసముతో జపించునో, ఆతడు పూర్ణాయుర్దాయము గలవాడగును, ఆతడు ప్రజాపతి పదమును, స్వర్గాధిపత్యమును పొందును. ధనధాన్యములను సకలసంపదలను పొందును. ఎవడు దీనిని తెలిసికొనునో ఆతడు అమృతత్వమును పొందుచున్నాడు ఈ తత్త్వము సామవేదోపనిషత్తులలో బోధింపబడినది.

మం. శ్లో॥ ప్రత్యగానందం బ్రహ్మ పురుషం ప్రణవస్వరూపమ్, అకార ఉకారో మకార ఇతి, తానేకధా సమభవ త్తదేత దోమితి యముక్త్వా ముచ్యతే యోగీ జన్మసంసారబంధనాత్, ఓం నామోనారాయణాయేతి మంత్రోపాసకః, వైకుంఠభవనం గమిష్యతి, తదిదం పరం పుండరీకం విజ్ఞానఘనం తస్మాత్తటిదాభమాత్రమ్, బ్రహ్మణ్యో దేవకీపుత్రో బ్రహ్మణ్యో మధుసూదన ఇతి, సర్వభూతస్థ మేకం వై నారాయణం కారణపురుష మకారణం పరంబ్రహ్మోమ్, ఏతదథర్వశిరోఽధీతే [4]

తా:- 'అ'కార, 'ఉ'కార, 'మ'కారములను ఈ మూడక్షరములను చేరి 'ఓమ్' అను ప్రణవ మగుచున్నది. ఈ ప్రణవమునకు అర్థము ప్రత్యగానందస్వరూపముగు పరబ్రహ్మము. ఈ ఓంకారమును అర్థయుక్తముగా స్మరణ

చేయు యోగి జనన మరణ రూప సంసారబంధనమునుండి ముక్తుడగుచున్నాడు. 'ఓమ్ నమోనారాయణాయ' అను అష్టాక్షర మంత్రమును ఉపాసించువాడు వైకుంఠలోకమును చేరుచున్నాడు. సర్వవ్యాపకమగు ఆ పరబ్రహ్మము, హృదయ పుండరీకమందు విజ్ఞానఘనమై, అంతర్యామిగా, అంతరాత్మగా ప్రకాశించుచున్నది. అది మెఱుపువలె ప్రకాశమానమైనది. పరబ్రహ్మస్వరూపుడగు నారాయణుడు బ్రహ్మణ్యుడు, దేవకీపుత్రుడు, మధుసూదనుడు, సమస్త ప్రాణులందును ఒక్కడే నారాయణుడు అంతర్యామిగా ప్రకాశించుచున్నాడు. అతడు సర్వవ్యాపియై ఈ సమస్త ప్రపంచమునకు కారణభూతుడై, తనకు వేఱొకకారణమేదియు లేనివాడై ప్రకాశించుచున్నాడు. ఈ తత్త్వము అథర్వ వేద శిరస్సు బోధింపబడినది.

మం. శ్లో॥ ప్రాతరధీయానో రాత్రికృతంపాపం నాశయతి, సాయమధీయానో దివసకృతం పాపం నాశయతి, తత్సాయంప్రాతరధీయానః అపాపో భవతి, మాధ్యందిన మాదిత్యాభి ముఖోఽధీయానః పంచమహాపాతకో పపాతకా త్ప్రముచ్యతే, సర్వ వేద పారాయణ పుణ్యం లభతే, నారాయణసాయుజ్య మవాప్నోతి, శ్రీమన్నారాయణసాయుజ్య మవాప్నోతి, య ఏవం వేద, ఇత్యుపనిషత్ [5] (నారాయణోపనిష త్సమాప్తా)

తా:- సర్వోపనిషత్సారమగు నీ యుపనిషత్తును ఎవడు ప్రాతఃకాలమున పారాయణ చేయునో ఆతడు రాత్రియందొనర్చిన పాపమును నశింపజేసికొనుచున్నాడు. ఎవడు సాయంకాలమున దీనిని పారాయణము చేయునో ఆతడు పగటియందు సలిపిన పాపమును నశింపజేసికొనుచున్నాడు. మధ్యాహ్నకాలమున సూర్యునకు అభిముఖుడుగా నుండి యెవడు దీనిని పారాయణముచేయునో అతడు పంచమహాపాతకములను, ఉపపాతకములను పోగొట్టుకొనుచున్నాడు. ఈ నారాయణ ఉపనిషత్తును పారాయణము చేయువాడు నాలుగువేదములను పారాయణము చేసిన పుణ్యమును సంపాదించు కొనుచున్నాడు. మరియు నీ యుపనిషత్పారాయణపరుడు అంతిమ దశయందు నారాయణ సాయుజ్యమును పొందు చున్నాడు, ఎవడు దీనిని తెలిసికొని అట్లు మెలగునో, ఆతడు నారాయణ సాయుజ్యమును బడయుచున్నాడు. ఇట్లు ఉపనిషత్తు చెప్పుచున్నది. (నారాయణోపనిషత్తు సమాప్తము)

(కృష్ణ యజుర్వేద శాంతి పాఠము పేజీ 18 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. — గజ్జె సత్యనారాయణ గుప్త)

పరమహంసోపనిషత్ - 19

(శుక్ల యజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 12 చూడుము)

శ్లో॥ పరమహంసోపనిషద్వేద్యాపార సుఖాకృతి।
త్రైపాద శ్రీరామతత్త్వం స్వమాత్ర మితి చిన్తయే॥

మం. శ్లో॥ ఓం. అథ యోగినాం పరమహంసానాం కోఽమార్గ స్తేషాం కాస్థితిః రితి నారదో భగవంత ముపసమేత్యోవాచ [1]

తా:- మరి, నారదమునీంద్రుడు పరమేశ్వరుని (హిరణ్యగర్భుని) సమీపించి యోగులకు పరమహంసల మార్గ మెట్లుండును ? వారలస్థితి, సంప్రదాయము లెట్లుండును ? అని ప్రశ్నించెను.

మం. శ్లో॥ తం భగవా నాహ యోఽయం పరమహగ్ంస మార్గో లోకే దుర్లభతరో న తు బాహుళ్యో య ద్యేకో భవతి సఏవ నిత్యపూతస్థ స్సఏవ వేదపురుష ఇతి విదుషో మన్యంతే మహాపురుషో యచ్చిత్తం తత్సదా మయ్యేవ తిష్ఠతే తస్మా దహంచ తస్మిన్నే వావస్థీయతేఽసౌ స్వపుత్ర మిత్ర కళత్ర బంధ్వాదీం చ్ఛిఖాం యజ్ఞోపవీతగ్ం స్వాధ్యాయంచ సర్వకర్మాణి సన్న్యస్యాయం బ్రహ్మాండంచ హిత్వా కౌపీనం దండ మాచ్ఛాదనం చ స్వశరీరోప భోగార్థాయ లోకస్యోపకారార్థాయ చ పరిగ్రహే త్తచ్చ న ముఖ్యోఽస్తి కోఽయం ముఖ్య ఇతి చ య దయం ముఖ్యః [2]

తా:- హిరణ్యగర్భ పరమాత్మ యిట్లు చెప్పెను. పరమహంసమార్గము అత్యంత దుర్లభతరమైయున్నది. బాహుళ్యముగ ఈ పరమహంసమార్గమునందు సంచరించువారు చాల తక్కువగానుందురు, బ్రహ్మచారి గృహస్థాశ్రమములవలె అధికసంఖ్యలో నుండరు. పుణ్యతీర్థక్షేత్రములలో ఎక్కడో ఒక్కడు కనిపించును. అట్టివాడే నిత్య పవిత్రుడు, శిఖాయజ్ఞోపవీతములు లేకపోయినను అతడు నిత్యపూతుడు. అతడే వేదపురుషుడు. పుత్రులను, మిత్రులను, భార్యను, బంధ్వాదులను, శిఖాయజ్ఞోపవీతములను, స్వాధ్యాయమును, సర్వకర్మలను శాస్త్రానుసారము త్యజించి బ్రహ్మాండమును గూడ వదలి, కౌపీనమును, దండమును, కాషాయవస్త్రమును స్వశరీర భోగముకొరకు ధరించి, లోకోపకారము నిమిత్తమే పరిగ్రహించవలెను. ఈ కౌపీనాది పరిగ్రహణము ముఖ్యముకాదు, ఈ చెప్పబోవు విషయము ముఖ్యమైయున్నది.

మం. శ్లో॥ న దండం నకమండలుం న శిఖాన్న యజ్ఞోపవీతం నచాచ్ఛాదనం చరతి పరమ హగ్ంసో నశీతం నచోష్ణం నసుఖం నదుఃఖం న మానావమాన ఇతి షడూర్మివర్జితో నశబ్దం నస్పర్శం నరూపం నరసం నగంధం నచమనోఽప్యేవ నిందా గర్వ మత్సర దంభ దర్పేచ్ఛాద్వేష సుఖదుఃఖ కామ క్రోధ లోభ మోహ హర్షా సూయాహంకారా దీంశ్చ హిత్వా స్వవపుః కుణప మివ దృశ్యతే యత స్తద్వపు రపధ్వస్తం సగ్ంశయ మిథ్యాజ్ఞానానాం యో హేతుస్తేన నిత్య నివృత్త స్తన్నిత్యబోధ స్తత్స్వయమే వావ స్థిత స్తగ్ం శాంతమచల మద్వయానంద చిద్ఘన ఏవాస్మి తదేవ మమ పరమంధామ

తదేవ శిఖా తదేవోపవీతంచ పరమాత్మాత్మనోరేకత్వజ్ఞానేన, తయో ర్భేదఏవ విభగ్న స్సా సంధ్యా [3]

తా:- పరమహంస దండకమండలములను పరిగ్రహింపడు. శిఖను ధరించడు. స్వాధ్యాయము చేయడు. యజ్ఞోపవీతమును అచ్ఛాదన వస్త్రమును ధరించడు, ఈ రీతిగా సంచరించును. శీతోష్ణములులేవు, సుఖదుఃఖములులేవు మానావమానములులేవు. మరియు నీరీతిగా షడూర్ములను, శబ్దస్పర్శలను, రూపమును, రసమును, గంధమును, మనస్సును లేనివాడై మెలంగును. నింద, గర్వము, మత్సరము, దంభము, దర్పము, ఇచ్ఛాద్వేషములు, సుఖదుఃఖములు, అరిషడ్వర్గములు, వీటన్నిటిని పరిత్యజించుచున్నాడు. తన దేహమును శవమురీతిగా చూచుచున్నాడు. ఎందువలననగా ఈ శరీరము నశించుచున్నది. సంశయవిపరీత మిధ్యాజ్ఞానములకు కారణమగు అజ్ఞానవృత్తిని విడిచిపెట్టి యున్నాడు. ఆ నిత్యబోధము నేనే, శాంతస్వరూపుడను నేనే, అచలుడను నేనే, అద్వయానంద విజ్ఞానఘనుడను నేనే అని గట్టి విశ్వాసముతో నున్నాడు. ఆ పరమస్థానమే నా నివాసము. అదియే శిఖాయజ్ఞోపవీతములుగానున్నది. తత్త్వం పదార్థములు ఒక్కటియేయని గ్రహించినందువలన వాని భేదము భంగమైనది, అదియే సంధ్యావందనము.

మం. శ్లో॥ సర్వా న్కామా న్పరిత్యజ్య అద్వైతే పరమే స్థితిః, జ్ఞానదండో ధృతో యేన ఏకదండీ స ఉచ్యతే, కాష్ఠదండో ధృతో యేన సర్వాశీ జ్ఞానవర్జితః, తితిక్షాజ్ఞానవైరాగ్యశమాది గుణవర్జితః, భిక్షామాత్రేణ యో జీవే త్సపాపీ యతి వృత్తిహా, స యాతి నరకా న్ఘోరాన్మహారౌరవ సంజ్ఞి కాన్, ఇద మంతరం జ్ఞాత్వా స పరమహగ్ంసః [4]

తా:- సర్వకామములను పరిత్యజించి అద్వైతసిద్ధిలోనున్నవాడు జ్ఞానదండమును ధరించును. ఆతడే ఏకదండియని చెప్పబడుచున్నాడు. ఎవడు కేవలము కాష్ఠదండమును మాత్రము ధరించి, పరమహంసకు పనికిరాని (యత్యాశ్రమికి నిషిద్ధమైనవానిని) విషయభోగముల ననుభవించుచు, మధురపదార్థములను భుజించుచు జ్ఞానవిహీనుడై యుండువాడు అతిభయంకరములైన మహారౌరవాది నరకములకు పోవును. అచ్చట దారుణ దుఃఖముల ననుభవించును. ఎవడు తితిక్ష, జ్ఞానము, వైరాగ్యము, శమాదిగుణములు కలిగియుండక, కేవల భిక్షాన్న భక్షణముతో యత్యాశ్రమ ధర్మము నాచరించితినని భావించునో, అట్టివాడు పాపి. యతివృత్తికి అపఖ్యాతిని కలిగించుచున్నాడు.

మం. శ్లో॥ ఆశాంబరో న నమస్కారో న స్వాహాకారో న స్వధాకారో ననిందాస్తుతిర్యాదృచ్ఛికో భవేత్ సభిక్షుః, నావాహనం నవిసర్జనం నమంత్రం నధ్యానం నోపాసనం చ నలక్ష్యం నాలక్ష్యం నపృథక్నాపృథగహం న సత్వం న సర్వం చానికేతః స్థిరమతిరేవం స భిక్షుః సౌవర్ణాదీనాం నైవ పరిగ్రహే న్న లోకనం నావలోకనం చ నబాధకో నచాబాధకః క ఇతి చేద్బాధకోఽస్త్యేవ యస్మా ద్భిక్షు ర్హిరణ్యగ్ం రసేన దృష్టం చేత్స బ్రహ్మహా భవే ద్యస్మాద్భిక్షు ర్హిరణ్యం రసేన స్పృష్టం చేత్సపౌల్కసో భవేత్ [5]

తా:- ఆ పరమహంస దిగంబరుడు. నమస్కారములేదు. స్వధాకారములేదు. నిందాస్తుతులులేవు. యాదృచ్ఛికుడుగానుండును. అతడు భిక్షువు. అతనికి దేవతావాహనములేదు, దేవతా విసర్జనములేదు. మంత్రములేదు. ధ్యానములేదు. ఉపాసనములేదు. లక్ష్యములేదు, అలక్ష్యములేదు, భేదములేదు. అభేదములేదు. అహంభావనలేదు. త్వం భావనలేదు. సమస్తమైనదియులేదు. గృహమునందు నివసింపక భిక్షువుగా తిరుగుచుండును. సువర్ణము మున్నగు విలువగల వస్తువులను పరిగ్రహించడు. ఆభరణములను ధరించడు. వాహనములు కలిగియుండగూడదు. ఆ స్తితియే బాధించునది. భిక్షువు బంగారమును అభిలాషతో చూచినచో, బ్రహ్మహత్యా దోషముగలవాడగును.. బంగారమును స్పృశించినచో పౌల్కసుడుగానగును.

మం. శ్లో॥ యస్మాద్భిక్షు ర్హిరణ్యగ్ం రసేన గ్రాహ్యంచే త్స ఆత్మహా భవే త్తస్మాద్భిక్షు ర్హిర
ణ్యగ్ం రసేన న దృష్టం చ న స్పృష్టం చ నగ్రాహ్యంచ సర్వేకామా మనోగతా వ్యా
వర్తంతే దుఃఖేచ నోద్విగ్న స్సుఖే నస్పృహ స్త్యాగే రాగే సర్వత్ర శుభాశుభయో రనభి
స్నేహో నద్వేష్టి నమోదతేచ సర్వేషా మింద్రియాణాం గతి రుపరమో య ఆత్మన్యే
వావస్థీయతే తత్పూర్ణానందైక బోధస్తద్బ్రహ్మైవాహ మస్మీతి కృత కృత్యో భవతి
కృత కృత్యో భవతి త్యుపనిషత్. (6) (పరమ హంసోపనిషత్సమాప్తా)

తా:- భిక్షువు బంగారమును గ్రహించినచో ఆత్మహంతయగును. అందువలన భిక్షువు హిరణ్యమును ప్రీతితో చూడగూడదు. స్పృశించగూడదు. గ్రహించగూడదు. సర్వకామములను మనోగతములగు అభిలాషలనుండి మరల్చవలెను. దుఃఖము కలిగినప్పుడు సంతాపమును పొందగూడదు. సుఖము కలిగినప్పుడు ఆసక్తిని పెంచగూడదు. త్యాగమునందు ఆసక్తి కలిగియుండవలెను. అంతట శుభాశుభ కృత్యములయందు స్నేహములేకయుండవలెను. ద్వేషించ గూడదు. మోదమును జెందరాదు. సమస్తేంద్రియముల గమనమును ఉపరమింపజేసి వానిని ఆత్మయందే చేర్చవలెను. పూర్ణానంద బోధమగు బ్రహ్మమును నేనే అని భావించవలెను. ఈ రీతిగా పరమహంస కృతకృత్యుండగుచున్నాడు.

(పరమ హంసోపనిషత్ సమాప్తము) (శుక్ల యజుర్వేద శాంతిపాఠము పేజీ 12 చూడుము)

(ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుండిని.
— గట్టి సత్యనారాయణగుప్త)

అమృతబిందూపనిషత్ - 20

(కృష్ణ యజుర్వేదాంతర్గతము) (కృష్ణ యజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 13 చూడుము

(నిర్ణయ సాగర ప్రతిలో "బ్రహ్మబిందూపనిషత్" అని యున్నది.)

శ్లో॥ అమృతబిందూపనిషద్వేద్యం యత్ పరమాక్షరం।
తదేవహి త్రిపాద్రామ చంద్రాఖ్యం నః పరా గతిః॥

మం. శ్లో॥ ఓం మనోహి ద్వివిధం ప్రోక్తం, శుద్ధంచాఽశుద్ధమేవచ
అశుద్ధం కామ సంకల్పం, శుద్ధం కామవివర్జితమ్ ॥ (1)

తా - మనస్సు శుద్ధమనియును అశుద్ధమనియును రెండు విధములుగా చెప్పబడుచున్నది కామసంకల్పము (కోరిక) కల మనస్సు అశుద్ధము కామసంకల్పములేని మనస్సు శుద్ధము

మం. శ్లో॥ మన ఏవ మనుష్యాణాం, కారణం బన్ధ మోక్షయోః
బన్ధాయ విషయాసక్తం, ముక్త్యై నిర్విషయగ్ం స్మృతమ్ ॥ (2)

తా - మనుష్యులయొక్క బన్ధమోక్షములకు కారణము మనస్సేయగుచున్నది విషయములయం దాసక్తిగల మనస్సు బంధముకొరకు విషయముల యందాసక్తిలేని మనస్సు మోక్షముకొరకు అగుచున్నది

మం శ్లో॥ యతో నిర్విషయస్యాస్య, మనసో ముక్తి రిష్యతే
అతో నిర్విషయం నిత్యం, మనః కార్యం ముముక్షుణా॥ (3)

తా - ఏ కారణముచేత విషయాసక్తముకాని మనస్సునకు మోక్షము చెప్పబడియున్నదో ఆ కారణముచే ముముక్షువుచేత సదామనస్సు విషయ రహితమైనదిగా జేయదగినది

మం. శ్లో॥ నిరస్త విషయాసంగం సంనిరుద్ధం మనోహృది
యదా యాత్యాత్మనోభావం, తదా తత్పరమం పదమ్॥ (4)

తా - ఎప్పుడు విషయముల యందలి యాసక్తిని విసర్జించిన వెంటనే హృదయమునందు చక్కగా నిరోధింపబడిన మనస్సు సదా ఆత్మరూపమును పొందినదగుచున్నదో అప్పుడు అది ఉత్తమమైన స్థానమగుచున్నది

మం. శ్లో॥ తావదేవ నిరోద్ధవ్యం, యావ ద్ధృది గతం క్షయమ్
ఏతద్జ్ఞానం చ ధ్యానం చ, శేషో న్యాయశ్చ విస్తరః॥ (5)

తా - హృదయమునందుండు సంకల్పము క్షయమగు నంతవరకును (మనస్సును) నిరోధింపవలయును. ఇదే జ్ఞానము ఇదే ధ్యానము తక్కిన న్యాయములన్నియు (వాక్యములన్నియు) విస్తరమే అనగా అనవసరమే యని భావము

మం. శ్లో॥ నైవ చిన్త్యం నచాఽచిన్త్యం నచిన్త్యం చిన్త్యమేవ తత్
పక్షపాత వినిర్ముక్తం, బ్రహ్మ సంపద్యతే తథా ॥ (6)

తా:- అది (ఆ బ్రహ్మము) చింతింపఁబలులేదు. చింతింప దగనియట్టిదియును కాదు. చింతింపదగినదియును కాదు. చింతింప దగినదే. అప్పుడు (ఇట్టి జ్ఞానము కలవాడైనప్పుడు) పక్షపాతములేనట్టి బ్రహ్మమగుచున్నాడు.

మం. శ్లో॥ స్వరేణ సంధయేద్యోగ మస్వరం భావయేత్పరమ్ ।
అస్వరే ణాను భావేన, నభావో భావ ఇష్యతే ॥ (7)

తా:- యోగమును స్వరముతో (నాదముతో) చేర్చవలయును. బ్రహ్మమును నాదరహితముగా భావింప వలయును. స్వరరహితముగా భావన చేయుటచేత ఉన్నది. (ఆ బ్రహ్మము) లేక పోవుటలేదు.

మం. శ్లో॥ తదేవం నిష్కళం బ్రహ్మ, నిర్వికల్పం నిరంజనమ్ ।
తద్బ్రహ్మాహమితి జ్ఞాత్వా, బ్రహ్మ సంపద్యతే ధ్రువమ్॥ (8)

తా:- ఇట్టి ఆ బ్రహ్మము నిష్కళముగాను, నిర్వికల్పముగాను, నిరంజనముగాను, (శాంతమైనది, మనస్సున కార్యములేనిది) ఉన్నది. ఆ బ్రహ్మమే. "నేను" అని తెలిసికొనిన యెడల సత్యముగా బ్రహ్మమే యగుచున్నాడు.

మం. శ్లో॥ నిర్వికల్ప మనంతంచ, హేతు దృష్టాంత వర్జితమ్ ।
అప్రమేయ మనాదించ, యత్ జ్ఞాత్వా ముచ్యతే బుధః ॥ (9)

తా:- ఏ బ్రహ్మము నిర్వికల్పమైనదో, కారణము లేనిదో, ప్రయాణములేనిదో, ఊహింప నలవికానిదో, అనాదియైనదో, దానిని జ్ఞానియైనవాడు తెలిసికొని (బంధమునుండి) తొలగుచున్నాడు.

మం. శ్లో॥ న నిరోధో నచోత్పత్తి ర్నబద్ధో నచ సాధకః ।
న ముముక్షు ర్నవై ముక్త ఇత్యేషా పరమార్థతా ॥ (10)

తా:- నాశములేదు. ఉత్పత్తియును లేదు, బద్ధుడుకాడు, ఉపాసకుడును కాడు. ముముక్షువునులేడు. ముక్తుడును లేడు. ఇదే నిశ్చయమైన పరమార్థతత్వము.

మం. శ్లో॥ ఏక ఏవాత్మా మన్తవ్యో, జాగ్రత్స్వప్న సుషుప్తిషు ।
స్థానత్రయ వ్యతీతస్య పునర్జన్మ న విద్యతే ॥ (11)

తా:- జాగ్రత్స్వప్న సుషుప్తులయందు మననము చేయదగిన ఆత్మ ఒక్కటే. త్రివిధ (జాగ్రత్, స్వప్న, సుషుప్తి) స్థానములను (అవస్థలను) అతిక్రమించినవానికి పునర్జన్మములేదు.

మం. శ్లో॥ ఏక ఏవహి భూతాత్మా భూతే, భూతే, వ్యవస్థితః ।
ఏకధా బహుధా చైవ, దృశ్యతే జలచన్ద్రవత్॥ (12)

తా:- భూతములకు ఆత్మయైనవాడొక్కడే ప్రతి భూతమునందు నున్నాడు. జలమునందు చంద్రునివలె నొకడుగాను అనేకముగాను కనబడుచున్నాడు.

మం. శ్లో॥ ఘట సంవృత మాకాశం, నీయమానే ఘటే యథా ।
ఘటో నీయేత నాకాశ, స్తద్వజ్జీవో నభోపమః ॥ (13)

తా:- ఘటమును తీసికొని పోవునప్పుడు అందుండు ఆకాశమును కొనిపోవుటలేదు. ఘటమును మాత్రమే కొనిపోవునట్లు సజీవుడైనవాడు ఆ యాకాశమునకు సమానముగా నున్నాడు.

మం. శ్లో॥ ఘటవద్వివిధాకారం, భిద్యమానం పునః పునః ।
తద్భేదే చ న జానాతి, సజానాతి చ నిత్యశః ॥ (14)

తా:- ఘటమువలె (శరీరము) వివిధములైన ఆకృతిగలది. మరల మరల నాశము నొందదగిన శరీరము తనయొక్క నాశమును తెలిసికొనుటలేదు. వాడు (ఆత్మ) మాత్రము సదా తెలిసికొనుచున్నాడు.

మం. శ్లో॥ శబ్ద మాయావృతోనైవ, తమసో యాతి పుష్కరే ।
భిన్నే తమసి చైకత్వ, మేక ఏ వాను పశ్యతి ॥ (15)

తా:- శబ్దాది ప్రపంచమైనట్టి మాయచేత నావరింపబడియుండువాడు (ఆ మాయయనెడి) అంధకారము నుండి ప్రకాశమునకు వచ్చుటయే (ప్రకాశమైన బ్రహ్మమును తెలిసికొనుటయే) లేదు. ఆ యంధకారమును తొలగినయెడల ఏకమైన స్థితిని ఒక్కడుగానే చూచుచున్నాడు.

మం. శ్లో॥ శబ్దాక్షరం పరం బ్రహ్మ; తస్మిన్ క్షీణే యదక్షరమ్ ।
తద్విద్వానక్షరం ధ్యాయే, ద్యదిచ్ఛే చ్ఛాన్తిమాత్మనః ॥ (16)

తా:- పరబ్రహ్మము (శబ్దమనెడి వేదము - అక్షరము) శబ్దాక్షరముగా నున్నది. ఆ శబ్దము (వేదము సమాప్తినొందిన పిదప నేది శేషించుచున్నదో. ఆ అక్షరమును (నాశములేని బ్రహ్మమును) ఆత్మశాంతిని గోరు విద్వాంసుడు ధ్యానింపవలయును.

మం. శ్లో॥ ద్వే విద్యే వేదితవ్యేతు, శబ్దబ్రహ్మ పరంచయత్ ।
శబ్ద బ్రహ్మణి నిష్ణాతః, పరం బ్రహ్మాధి గచ్ఛతి ॥ (17)

తా:- రెండు విద్యలను తెలిసికొనదగినవి. అనగా శబ్దబ్రహ్మమును, పరబ్రహ్మమును చక్కగా తెలిసికొనినవాడు పరబ్రహ్మమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ గ్రంథమభ్యస్య మేధావీ, జ్ఞాన విజ్ఞాన తత్పరః
పలాల మివ ధాన్యార్థీ, త్యజే ద్గ్రంథ మశేషతః॥ [18]

తా - బుద్ధిశాలియైనవాడు వేదశాస్త్రములను అభ్యసించి జ్ఞాన విజ్ఞానము (జ్ఞానము—తెలివి విజ్ఞానము — అనుభవజ్ఞానము) లందు తత్పరుడై (గట్టి ప్రయత్నము కలవాడై) యుండవలయును ధాన్యమును కోరువాడు పొట్టును వదలిపెట్టి బియ్యమును స్వీకరించునట్లుగా వేదశాస్త్రముల నన్నిందిని విసర్జింపవలెను

మం. శ్లో॥ గవా మనేక వర్ణానాం క్షీరస్యాప్యేక వర్ణతా
క్షీర వత్పశ్యతే జ్ఞానం, లిజ్గిన స్తు గవాం యథా॥ [19]

తా - గోవులనేక విధములైన రంగులు కలవియైనను వానియొక్క పాలు ఒకటే వర్ణము కలవి జ్ఞానము పాలవలె కనబడుచున్నది లింగములు (ప్రపంచమందలి పలువిధరూపములు) ఆవులవలె నున్నవి

మం. శ్లో॥ ఘృతమివ పయసి నిగూఢం, భూతే భూతే చ వసతి విజ్ఞానమ్
సతతం మనసి మంథయితవ్యం, మనో మంథానుభూతేన ॥ [20]

తా - పాలయందు నేయి దాగియుండునట్లు ప్రతి భూతమునందును విజ్ఞానము దాగియున్నది మనస్సును మథించి (కవ్వమును కవ్వముతో చిల్కినట్లు) నిష్కలముగను నిశ్చలముగను శాంతముగను నుండు ఆ బ్రహ్మమే నేనని తలంచి పరబ్రహ్మమును వెలువరించవలయును

మం. శ్లో॥ జ్ఞాననేత్రం సమాధాయ, చోద్ధరేద్వహ్నివ త్పరమ్
నిష్కలం నిశ్చలం శాన్తం తద్బ్రహ్మాహమితి స్మృతమ్॥ [21]

తా - జ్ఞాన దృష్టికల స్థిరచిత్తుడు మనస్సును (కవ్వమును కవ్వముతో మథించి చిల్కినట్లు) నిష్కలముగ నుండు ఆ బ్రహ్మమే నేనని తలంచి పరబ్రహ్మమును వెలువరించవలయును

మం. శ్లో॥ సర్వభూతాధి వాసంచ, యద్భూతేషు వసత్యపి
సర్వాను గ్రాహకత్వేన, తదస్మ్యహం వాసుదేవః
తదస్మ్యహం వాసుదేవ ఇత్యుపనిషత్॥ [22] (అమృతబిందూపనిషత్సమాప్తా)

తా - సకలభూతములకాధారముగను సకలభూతములందు వసించుచును సకల ప్రాణులను సంరక్షించుచును నుండు వాసుదేవుడెవడో ఆ వాసుదేవుడే నేను అని ఉపనిషత్తు (అమృతబిందూపనిషత్తు సమాప్తము)

(కృష్ణ యజుర్వేద శాంతిపాఠము పేజీ 8 చూడుము)

(ఈ అమృతబిందూపనిషత్తునకు తాత్పర్యములను వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph D గారు

అమృతనాదోపనిషత్ - 21

(కృష్ణయజుర్వేదాంతర్గతము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 18 చూడుము)

శ్లో॥ అమృతనాదోపనిషత్ప్రతిపాద్యం పరాక్షరం
త్రైపదానంద సామ్రాజ్యం హృది మే భాతుసర్వదా॥

మం శ్లో ఓం శాస్త్రాణ్యధీత్య మేధావీ అభ్యస్య చ పునః పునః పరమం బ్రహ్మ విజ్ఞాయ ఉల్కావ త్తాన్యథోత్సృజేత్ (1) ఓంకారరథ మారుహ్య విష్ణుం కృత్వాథ సారథిమ్ బ్రహ్మలోక పదాన్వేషీ రుద్రారాధన తత్పరః (2) తావ ద్రథేన గంతవ్యం యావ ద్రథపథి స్థితః, స్థాతా రథ పతిస్థానం రథ ముత్సృజ్య గచ్ఛతి (3) మాత్రాలింగపదం త్యక్త్వా శబ్దవ్యంజన వర్జితమ్ అస్వరేణమకారేణ పదగ్ం సూక్ష్మం హి గచ్ఛతి శబ్దాది విషయాన్పంచ మనశ్చైవాతిచంచలమ్ (4).

తా. మేధావంతుడు శాస్త్రములను చక్కగా అధ్యయనముచేసి ఆ శాస్త్రములను మాటి మాటికి పఠించి అర్థముచేసికొని పరబ్రహ్మమును తెలిసికొనినవాడై ఆ పిమ్మట కొఱవికట్టెను పారవేసినట్లుగా శాస్త్రములను త్యజించి వేయవలెను — ప్రణవమను రథము నారోహించి శ్రీ మహావిష్ణువును సారథిగా చేసికొని పరబ్రహ్మ లోకపదమును అన్వేషించుచు రుద్రారాధన తత్పరుడై యుండవలెను — బ్రహ్మలోక యాత్రాపరుడైన సాధకుడు రథమార్గమున్నంతవరకు రథములోపోయి తదుపరి రథమునుగూడ విడి బ్రహ్మలోకమునకు పోవలెను — మాత్రాలింగ పదములను విడిచిపెట్టి శబ్దవ్యంజన వర్జితమైన స్వర రహితమైన సూక్ష్మమార్గమున పోవలెను శబ్దస్పర్శ రూపరస గంధములను, చంచలమనస్సు అను పంచములను వశమునందుంచుకొనవలెను

మం శ్లో చింతయే దాత్మనో రశ్మీ న్ప్రత్యాహారస్స ఉచ్యతే (5) ప్రత్యాహారస్తథా ధ్యానం ప్రాణాయామోఽథ ధారణా తర్కశ్చైవ సమాధిశ్చ షడంగో యోగ ఉచ్యతే (6) యథా పర్వతధాతూనాం దహ్యంతే ధమనాన్మలాః తథేంద్రియకృతా దోషా దహ్యంతే ప్రాణధారణాత్ (7) ప్రాణాయామై ర్దహే ద్దోషాన్ధారణాభిశ్చ కిల్బిషమ్ ప్రత్యాహారేణ సంసర్గాన్ ధ్యానేనానీశ్వరాన్గుణాన్ (8)

తా:- సర్వేంద్రియములను వశపరచుకొని సంయమశీలుడై యుండుటయే ప్రత్యాహారమనంబడును. — ప్రత్యాహారము, ధ్యానము, ప్రాణాయామము, ధారణ, సత్యాసత్య విచారణ, సమాధి - అను ఆరు అంగములు యోగమని చెప్పబడును. — పర్వత ధాతువులను కొలిమిలోపెట్టి ఊదుటవలన, ఆ ధాతువులయందలి మాలిన్యము పూర్తిగా పోవునట్లు, ఇంద్రియములను చెందిన దోషములు ప్రాణాయామ సాధనముచే నశించిపోవు చున్నవి. — ప్రాణాయామ సాధనతో మనస్సులోని మాలిన్యములను నశింపజేయవలెను. ధారణలతో పాపము పోగొట్టుకొనవలెను. ప్రత్యాహారముతో సంసర్గ పాపములను పోగొట్టుకొనవలెను. ధ్యానసాధనతో అనీశ్వర గుణములను నశింపజేయవలెను.

మం. శ్లో॥ కిల్బిషంహి క్షయం నీత్వా రుచిరం చైవ చింతయేత్ (9) రుచిరగ్ం రేచకం చైవ వాయోరాకర్షణం తథా। ప్రాణాయామా స్త్రయః ప్రోక్తా రేచ పూరకకుంభకాః (10) సవ్యాహృతిం సప్రణవాం గాయత్రీం శిరసా సహ, త్రిః పఠే దాయతప్రాణః ప్రాణా యామ స్స ఉచ్యతే (11) ఉత్క్షిప్య వాయు మాకాశం శూన్యం కృత్వా నిరాత్మకమ్। శూన్యభావే నియుంజీయా ద్రేచకస్యేతి లక్షణమ్ (12) వక్త్రేణోత్పలనాళేన తోయ మాకర్షయే న్నరః। ఏవం వాయు ర్గృహీతవ్యః పూరకస్యేతి లక్షణమ్ (13)

తా:- పాపమును పోగొట్టుకొని పరమాత్మ చింతనమును చేయవలెను. — పవిత్రమగు రేచకముతో శ్వాసను విడువవలెను. రేచక, పూరక, కుంభకములని మూడు విధములైన ప్రాణాయామములు చెప్పబడినవి. — వ్యాహృతితో కూడినదియు, ప్రణవసహితమైనదియునగు గాయత్రీ మహామంత్రమును శిరస్సుతో సహా, ప్రాణాయామ పరుడగు సాధకుడు మూడు పర్యాయములు పఠించవలెను. దానిని ప్రాణాయామమని చెప్పెదరు. - శ్వాసవాయువును బాగుగా బయటకు వదలి నిరాత్మకమగు శూన్యాకాశములో లయింపజేసి యోగముచేయుట రేచకమని పలికెదరు. తామరకాడనుండి జలమును పీల్చురీతిగా శ్వాసవాయువును లోపలకు పీల్చి యోగముచేయుట పూరక లక్షణమని చెప్పెదరు.

మం. శ్లో॥ నోచ్ఛ్వసే న్న చ నిశ్వాసే న్నైవగాత్రాణి చాలయేత్, ఏవం భావే నియుంజీయా త్కుంభకస్యేతిలక్షణమ్ (14) అంధవ త్పశ్య రూపాణి శబ్దం బధిరవచ్ఛృణు, కాష్ఠవ త్పశ్య వై దేహం ప్రశాంత స్యేతి లక్షణమ్ (15) మనస్సంకల్పకం ధ్యాత్వా సంక్షిప్యాత్మని బుద్ధిమాన్, ధారయిత్వా తథాఽఽత్మానం ధారణా పరికీర్తితా (16) ఆగమస్యావిరోధేన ఊహనం తర్క ఉచ్యతే; సమం మన్యేత య ల్లబ్ధ్వా స సమాధిః ప్రకీర్తితః (17)

తా:- ఉచ్ఛ్వాస నిశ్వాసములను నిలిపి, దేహమును చలింపనీయక, దమ్ముపట్టియుండుటయే కుంభక

ప్రాణాయామ లక్షణము. — అంధునివలె రూపములను దర్శించుము. చెవిటివానివలె శబ్దములను శ్రవణముచేయుము. శరీరమును కొయ్యవలె భావించుము. ఈ రీతిగా నుండుటయే ప్రశాంత మనస్కుని లక్షణము. — సంకల్పరూపమైన మనస్సును విచారణచే చక్కగ తెలిసికొని, బుద్ధిమంతుడు తనయొక్క మనస్సును ఆత్మయందు స్థాపించి ధ్యాన పరాయణుడై యుండుట ధారణయని చెప్పబడును. — వేదములకు అనుగుణ్యముగ ఊహించుట తర్కమని చెప్పబడును. దేనిని పొంది సర్వత్ర సమముగా నున్న పరబ్రహ్మమందు నిలుకడకలిగి యుండునో, అది సమాధియని చెప్పబడును.

మం. శ్లో॥ భూమౌ దర్భాసనే రమ్యే సర్వదోషవివర్జితే, కృత్వా మనోమయీం రక్షాం జప్త్వా వై రథమండలే (18) పద్మకం స్వస్తికం వాపి భద్రాసన మథాపివా, బద్ధ్వా సుఖాసనం సమ్య గుత్తరాభిముఖః స్థితః (19) నాసికాపుట మంగుళ్యా పిధాయై కేనమారుతమ్, ఆకృష్యధారయే దగ్నిం శబ్దమేవ విచింతయేత్ (20)

తా:- పరిశుద్ధమై, దోషరహితమైనట్టి భూమిపై దర్భాసనము వేసికొని కూర్చుండి, మంత్రమూర్తిని మనస్సుతో భావించుచు, రథమండలమున ప్రణవమును జపించవలయును. — జిజ్ఞాసువు ధ్యానమునకు అనుకూల మైనట్టి పద్మకము, స్వస్తికము, భద్రము మున్నగు యోగాసనములలో దేనినైన వేసికొని ఉత్తరదిక్కున కభిముఖముగా కూర్చుండి ధ్యానము చేయవలెను. ఒక నాసికాపుటమును బొటనవ్రేలితో నొక్కిపెట్టి, రెండవ నాసికముతో వాయువును స్వీకరించి అగ్నిశబ్దమునే చింతించుచు ధారణ చేయవలెను.

మం. శ్లో॥ ఓమిత్యేకాక్షరం బ్రహ్మ ఓమి త్యేత న్న రేచయేత్, దివ్యమంత్రేణ బహుధా కుర్యా దామల ముక్తయే (21) పశ్చా ద్ధ్యాయీత పూర్వోక్తక్రమశో మంత్రవిద్బుధః స్థూలాది స్థూల సూక్ష్మంచ నాభేరూర్ధ్వ ముపక్రమః (22) తిర్యగూర్ధ్వ మథో దృష్టిం విహాయచ మహామతిః, స్థిరస్థాయీ వినిష్కంపః సదా యోగం సమభ్యసేత్ (23) నాళమాత్రవినిష్కంపో ధారణాయోజనం తథా, ద్వాదశమాత్రో యోగస్తు కాలతో నియమస్స్మృతః (24)

తా:- ఏకాక్షరమును, బ్రహ్మస్వరూపమును అగు ఓంకారముతో బ్రహ్మధ్యానపూర్వకముగ రేచకము సలుపవలెను. ఈ రీతిగా దివ్యమంత్రముతో పలుపర్యాయములు రేచక పూరకములను చేయుచు, మనస్సులోపలి మలినము లన్నియు నశించిపోవువరకు ప్రాణాయామములను చేయుచుండవలెను. — మంత్రవిదులగు బుధులు పూర్వోక్తరీతిగ, స్థూలాది సూక్ష్మములగు సాధనలను నాభిస్థానమునుండి పైభాగములో చేయవలెను. — అడ్డముగను, నిలువుగను, క్రింది భాగములోను ప్రసరించునట్టి దృష్టిని వదలిపెట్టి, ధ్యానపరాయణుడు ధైర్యముగలవాడై, చలింపని దేహముగలవాడై నిత్యము యోగాభ్యాసము చేయుచుండవలెను. — చలింపని చిత్తముతో నాళమాత్రము ధారణ చేయవలెను. యోగకాలము పన్నెండు మాత్రలకు పెంచవలెనని నియమము.

౨౦. శ్లో॥ అఘోష మవ్యంజన మస్వరంచ యత్తాలు దంతోష్ఠ మనాసికం చ యత్। అరేఫజాత ముభయోష్మవర్జితం యదక్షరం న క్షరతే కథంచిత్ [25] యేనాఽసౌ గచ్ఛతే మార్గం ప్రాణ స్తేనాభిగచ్ఛతి, అత స్త మభ్యసే న్నిత్యం యన్మార్గగమనాయ వై [26] హృద్ద్వారం వాయుద్వారంచ మూర్ధ్నిద్వార మథాపరమ్, మోక్షద్వారం బిలం చైవ సుషిరం మండలం విదుః [27]

తా:- ఆ యక్షరము ఘోషలేనిది, వ్యంజనముకానిది, స్వరసులేనిది, తాలువులు దంతములు నాసిక, పెదవులతో సంబంధములేనిది, రేఫలేనిది, ఉభయతాపములులేనిది; ఆ యక్షరము కొంచెముగూడ నశించుటలేదు.—ప్రాణము ఏ మార్గములో పోవునో ఆ యక్షరముగూడ అదే మార్గములో పోవుచున్నది. అట్టి ప్రాణాయామ మార్గమును నిత్యము అభ్యసించవలెను.— హృదయద్వారము, వాయుద్వారము, బ్రహ్మరంధ్రద్వారము, ఇవన్నియు మోక్షద్వారములుగా సుషిరమండలముగా తెలిసికొనవలెను.

౨౧. శ్లో॥ భయంక్రోధ మథాలస్య మతిస్వప్నాతి జాగరమ్। అత్యాహార మనాహారం నిత్యం యోగీ వివర్జయేత్ [28] అనేన విధినా సమ్యఙ్నిత్య మభ్యస్యతే క్రమాత్। స్వయ ముత్పద్యతే జ్ఞానం త్రిభి ర్మాసై ర్న సంశయః [29] చతుర్భిః పశ్యతేదేవాన్ పంచభి ర్వితత క్రమాన్। ఇచ్ఛయాప్నోతి కైవల్యం షష్ఠేమాసి నసంశయః [30] పార్థివః పంచమాత్రస్తు చతుర్మాత్రస్తువారుణః, ఆగ్నేయస్తు త్రిమాత్రోఽసౌ వాయవ్యస్తు ద్విమాత్రకః [31]

తా:- ధ్యానయోగి భయమును, క్రోధమును, సోమరితనమును, అధికనిద్రను, అతిజాగరణమును అధికముగా భుజించుటయును, ఉపవాసమును, సర్వదా వర్జించవలెను.— ఈ విధముగ క్రమబద్ధముగ సర్వదా ధ్యానాభ్యాసము చేయుచున్నచో, మూడు మాసములలో స్వయముగ బ్రహ్మజ్ఞానము ప్రాప్తించగలదు.— 4 నెలలలో దేవతా దర్శనము కలుగును. 5 నెలలలో సర్వసాధనములు సిద్ధించును. 6 నెలలలో కైవల్యప్రాప్తి కలుగును. ఇందులో సంశయములేదు.— పంచమాత్రలు పార్థివతత్వము. నాలుగు మాత్రలు వరుణతత్త్వము. మూడు మాత్రలు అగ్నితత్త్వము. రెండు మాత్రలు వాయుతత్త్వము.

౨౨. శ్లో॥ ఏకమాత్ర స్తథాఽఽకాశో హ్యమాత్రంతు విచింతయేత్, సంధింకృత్వాతు మనసా చింతయేదాత్మనాఽఽత్మని [32] త్రింశ త్పా ర్ధాంగుళప్రాణో యత్రప్రాణైః ప్రతిష్ఠితః। ఏష ప్రాణ ఇతి ఖ్యాతో బాహ్యప్రాణస్య గోచరః [33] అశీతిశ్చ శతంచైవ సహస్రాణి త్రయోదశ। లక్షశ్చైకో వినిశ్వాసో అహోరాత్ర ప్రమాణతః [34]

తా:- ఏకమాత్ర ఆకాశతత్త్వము. మనస్సుతో సంధి చేసికొని జీవాత్మను అమాత్రయగు పరమాత్మలో నుంచి ధ్యానము చేయవలెను.— బాహ్యముగా 15 అంగుళముల (30లో సగము) పొడవు ప్రాణవాయువు తిరుగు

చున్నది దీనిని ప్రాణము అని చెప్పెదరు.— 1 లక్ష 18 వేల నూటయెనుబది (1 18 80) శ్వాసలు అహోరాత్ర ప్రమాణముగా చెప్పబడినవి.

మం. శ్లో॥ ప్రాణ ఆద్యో హృది స్థానే అపానస్తు పునర్గుదే సమానో నాభిదేశేతు ఉదానః కంఠమాశ్రితః [35] వ్యానస్సర్వేషు చాంగేషు వ్యాప్యతిష్ఠతి సర్వదా అథవర్ణాస్తు పంచానాం ప్రాణాదీనా మనుక్రమాత్ [36] రక్తవర్ణో మణిప్రఖ్యః ప్రాణవాయుః ప్రకీర్తితః అపాన స్తస్యమధ్యేతు ఇంద్రగోపసమ ప్రభ [37]

తా॥ హృదయ స్థానములో నుండునది ప్రాణము గుదప్రదేశములో నుండునది అపానము నాభి ప్రదేశములో నుండునది సమానము కంఠము నాశ్రయించి యుండునది ఉదానము.— వ్యానము సర్వావయవములలో వ్యాపించియుండును. పిమ్మట పంచప్రాణములయొక్క వర్ణములను కూడ తెలిసికొనవలెను — ప్రాణవాయువు రక్త వర్ణములోనున్న మణివలె ప్రకాశించుచున్నది అపానవాయువు ఇంద్రగోపమణి కాంతివలె వెలుగుచున్నది

మం శ్లో సమానస్తు ద్వయో ర్మధ్యే గోక్షీరధవళప్రభ అపాండర ఉదానశ్చ వ్యానో హ్యర్చి స్సమప్రభః [38] యస్యేదం మండలం భిత్వా మారుతోయాతి మూర్ధని యత్ర యత్ర మ్రియే ద్వాపి నసభూయో ఽభిజాయతే న సభూయో ఽభి జాయత ఇత్యుపనిషత్ [39] (అమృతనాదోపనిష త్సమాప్తా)

తా. సమానవాయువు ఆ రెండింటి మధ్యలో గోక్షీరమువలె తెల్లని కాంతిలోనున్నది ఉదానవాయువు నుపురంగులోనున్నది వ్యానవాయువు అగ్నిజ్వాలవంటి కాంతిలోనున్నది — ఎవనియొక్క బ్రహ్మరంధ్రములో (సహస్రారములో) ఈ వాయుమండలములను భేదించుకొని ప్రాణవాయువు చేరుచున్నదో అట్టి ధ్యానయోగి పరాయణుడు ఎచ్చటెచ్చట మరణించినను వానికి పునర్జన్మములేదు (బ్రహ్మలీనుడగును) ఇయ్యది ఈ యుపనిషత్తుయొక్క ఆత్మ బోధ (అమృత నాదోపనిషత్తు సమాప్తము) (కృష్ణ యజుర్వేద శాంతిపారము పేజీ 13 చూడుము) (ప్రాచీన అర్వాచీన విద్వాంసులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసి యుంటిని.— గత్తి సత్యనారాయణ శాస్త్రి)

అథర్వశిరోపనిషత్ - 22

(అథర్వ వేదము అథర్వణ వేదము - ఎట్లైనను పలుకవచ్చును)

(అథర్వ వేదాంతర్గతము) (అథర్వణ వేదము శాంతిపారము మంత్రము పేజీ 14 చూడుము)

శ్లో॥ అథర్వ శిరసామర్థ మనర్థ ప్రాతమాచకమ్ ।
సర్వాధారమనాధారం స్వమాత్రం త్రైపదాక్షరమ్ ॥

ప్రథమః ఖండః

మం. శ్లో. ఓం. దేవా హ వై స్వర్గం లోక మగమం స్తే రుద్ర మపృచ్ఛన్
కో భవా నితిసోఽబ్రవీ దహ మేకః ప్రథమ మాసం వర్తామి చ
భవిష్యామి చ నాన్యః కశ్చిన్మత్తో వ్యతిరిక్త ఇతి [1]

తా. దేవతలు శ్రీమహా రుద్రుడు నివసించునట్టి స్వర్గలోకమునకు వెళ్ళిరి అచ్చట మహారుద్రుని దేవతలు దేవా నీ వెవరవు? అని ప్రశ్నించిరి ఆ రుద్రుడు నేను ఒక్కడినే మొట్ట మొదట ఉన్నాను ఇప్పుడున్నాను భవిష్యత్తులోగూడ ఉందును నాకంటె భిన్నుడగు ఇతరుడు ఒక్కడునూ భూత భవిష్యద్వర్తమాన కాలములందులేడు అని చెప్పెను

మం శ్లో సోఽంతరా దంతరం ప్రావిశ ద్దిశ శ్చాంతరం ప్రావిశ త్సోఽహం నిత్యానిత్యోఽహం
బ్రహ్మాహం ప్రాంచః ప్రత్యంచోఽహం దక్షిణాం చోదం చోహ మధశ్చోర్ధ్వంచ
దిశశ్చ విదిశశ్చాహం పుమా నపుంసాం స్త్రియ శ్చాహం గాయత్ర్యహం సావిత్ర్యహం
సరస్వత్యహం త్రిష్టు జ్జగ త్యనుష్టుప్చాహం ఛందోఽహం గార్హపత్యోఽహం దక్షిణాగ్ని
రాహవనీయోఽ హం సత్యోఽహం గౌరహం గౌర్యహం జ్యేష్ఠోఽహం శ్రేష్ఠోఽహం
వరిష్ఠోఽహమాపోఽహం తేజోఽహమృగ్యజుస్సామాథర్వాంగిరసోఽ హమక్షర మహం
క్షరమహం గోప్యోఽహం గుహ్యోఽహ మరణ్యోఽహం పుష్కర మహం పవిత్ర మహ
మగ్రంచ మధ్యంచ బహిశ్చ పురస్తా ద్దశసు దిక్ష్వవస్థిత మనవస్థితంచ జ్యోతి ర
త్యహమేక స్సర్వేచ మామేవ మాంయో వేద సర్వాన్ దేవా న్వేద గాం గోభి
ర్బ్రాహ్మణాన్ బ్రాహ్మణేన హవిగ్ంషి హవిషా యు రాయుషా సత్యగ్ం సత్యేన
ధర్మం ధర్మేణ తర్పయామి స్వేన తేజసా తతో దేవా రుద్రం నాపశ్యం స్తే దేవా
రుద్రం ధ్యాయంత తతో దేవా ఊర్ధ్వబాహవ స్స్తువంతి [2]

తా - ఆ మహా రుద్రుడు అదృశ్యుడై అంతరిక్షమునకు పోయెను దేవతలను సంతోషపెట్టుటకై దిక్కుల మధ్యలోనుండి యిట్లు భాషించెను త్రికాలాతీతుడనగు నేను నిత్యానిత్యుడను బ్రహ్మమును నేనే చక్షురాదీంద్రియములు నేనే వాగాదీంద్రియములు నేనే శ్రోత్రాదీంద్రియములు నేనే మనస్సు మున్నగునవి నేనే అధోదిక్కు ఊర్ధ్వ దిశ దిక్కులు విదిక్కులు నేనే పురుషుడు నపుంసకుడు స్త్రీలు నేనే సావిత్రి నేనే గాయత్రి నేనే త్రిష్టుప్ ఛందస్సు నేనే జగతీఛందస్సు నేనే అనుష్టుప్ఛందస్సు నేనే ఛందస్సులన్నియు నేనే గార్హపత్యాగ్ని నేనే దక్షిణాగ్ని నేనే ఆహవనీయాగ్ని నేనే సత్యస్వరూపుడును నేనే గోవుగానుండునది నేనే గౌరీదేవియు నేనే జ్యేష్ఠుడను నేనే శ్రేష్ఠుడను

నేనే అధిపుడను నేనే జలములు నేనే తేజస్సు నేనే ఋగ్వేద యజుర్వేద సామవేద అథర్వవేదములు నేనే ప్రణవాక్షరము నేనే క్షరమును నేనే గుహ్యము నేనే అరణ్య స్వరూపము నేనే పుష్కరము నేనే పవిత్రము నేనే అగ్రభాగము మధ్యభాగము బాహ్యభాగము ముందుభాగము పది దిక్కులలో నున్నట్టి భాగము పది దిక్కులలో లేనట్టి భాగము జ్యోతి రూపము ఈ రీతిగా నేను ఒక్కడినే అగుచున్నాను. సర్వులును నన్నే సేవించుచున్నారు. ఎవడు నన్ను తెలిసికొనునో అట్టివాడు దేవతలందరిని తెలిసికొనును మరియునట్టి నేనే భూమిని సూర్యకిరణముల చేతను బ్రాహ్మణులను వేదాధ్యయనాదుల చేతను హవిస్సులను ఆజ్యము చేతను ప్రాణమును ప్రాణావస్థానము చేతను భూతపంచకమును బ్రహ్మము చేతను ధర్మమును సత్కర్మచేతను అభివృద్ధి చేయుచున్నాను ఆ పిమ్మట దేవతలు రుద్రుని చూడకపోయిరి ఆ దేవతలందరు ఊర్ధ్వబాహువులు గలవారలై స్తోత్రములను చేయుచున్నారు

ద్వితీయః ఖండః

మం శ్లో ఓం యోవై రుద్ర స్సభగవాన్ యశ్చ బ్రహ్మ భూర్భువస్సువ స్తస్మైవై నమోనమః శీర్షం జనపదోం విశ్వరూపోఽసి [ ] (యథా ప్రథమ మంత్రోక్తా వాద్యం తా తథా సర్వమంత్రేషు ద్రష్టవ్యో)యశ్చవిష్ణుః [2] యశ్చమహేశ్వరః [3] యాచోమా [4] యశ్చవినాయకః [5] యశ్చస్కందః [6] యశ్చేంద్రః [7] యశ్చాగ్నిః [8] యాచభూ [9] యశ్చభువః [10] యశ్చసువః [11] యశ్చమహః [12] యశ్చ జనః [13] యచ్చతపః [14] యచ్చసత్యం[15] యాచపృథివీ[16] యాశ్చాపః[7] యచ్చతేజః [8] యశ్చవాయుః [9] యచ్చాకాశం [20] యశ్చసూర్యః [21] యశ్చ సోమః [22] యానిచ నక్షత్రాణి [23] యేచాష్టాగ్రహాః [24] యశ్చ ప్రాణః [25] యచ్చకాలః [26] యశ్చయమః [27] యశ్చమృత్యుః [28] యచ్చామృతం [29] యచ్చభూతం భవ్యం భవిష్యత్ [30] యచ్చ విశ్వం [3] యచ్చ కృత్స్నం [32] యచ్చసర్వం [33] యచ్చసత్యం [84]

తా - సర్వశాస్త్రములయందును ప్రసిద్ధిగా ఎవడు రుద్రుడను పదముతో వ్యవహరించబడుచున్నాడో అట్టి భగవంతుడగు రుద్రుడును చతుర్ముఖ బ్రహ్మయు ఈ యుభయరూపములుగల మహారుద్రునకు నమస్కారము ఇయ్యది నిశ్చయము పరాపరోభయ రూపుడగు ఆ రుద్రుడే శ్రీమహావిష్ణువు మహేశ్వరుడు ఉమాదేవి వినాయకుడు స్కందుడు ఇంద్రుడు అగ్ని భూలోకము భువర్లోకము సువర్లోకము మహర్లోకము జనోలోకము తపోలోకము పంచమహాభూతములు సూర్యుడు చంద్రుడు నక్షత్రములు అష్టగ్రహములు ప్రాణము కాలము యముడు మృత్యువు అమృతము భూతభవిష్యద్వర్తమానకాలములు విశ్వము సమస్త ప్రపంచము ఈసర్వము సత్యము— అన్ని రూపములలోనున్న నీకొరకు నమస్కరించుచున్నాను

తృతీయః ఖండః

మం శ్లో ఓ మాదౌ మధ్యే భూర్భువ స్సువరంతే శీర్షం జనదోం [1] విశ్వరూపోఽసి బ్రహ్మైకత్వం ద్విత్రివిధోర్ధ్వ మధశ్చ త్వం శాంతిశ్చ త్వం పుష్టిశ్చ త్వం తుష్టిశ్చ త్వం హుత మహుతం విశ్వమవిశ్వం దత్త మదత్తం కృతమకృతం పర మపరం పరాయణంచేతి [2] అపా మసోమ మమృతా అభూ మాగన్మ జ్యోతి రవిదామదేవాన్ కిం నూన మస్మాన్ కృణవ దరాతిః కిము ధూర్తిరమృతమర్త్య స్య సర్వం జగద్ధితం వా ఏత దక్షరం ప్రాజాపత్యం సూక్ష్మం సౌమ్యం పురుష మగ్రాహ్య మగ్ర హ్యేణ వాయుం వాయవ్యేన సోమం సౌమ్యేన గ్రసతి స్వేన తేజసా తస్మా దుపసంహర్త్రే మహా గ్రాసాయవై నమోనమః [3]

తా — ఆదిలో ఓంకారము మధ్యలో భూర్భువస్సువ అను వ్యాహృతులు అంతమునందు స్వాహా జనదోమ్ అను పదములు (మంత్ర మీ విధముగా నుండును — ఓం భూర్భువస్సువస్స్వాహా జనదోమ్) — ఓ ప్రణవమా నీవు విశ్వరూపముగలదానవు నీవు అద్వితీయమగు పరబ్రహ్మవు నీవు రెండు మూడుగానున్నావు మంత్రముయొక్క ఊర్ధ్వభాగములోను క్రింది భాగములోను నీవే శాంతివి నీవే. పుష్టివి నీవే తుష్టియు నీవే హుతము అహుతము నీవే విశ్వము అవిశ్వము నీవే దత్తము అదత్తము నీవే కృతము అకృతము నీవే పరము అపరము నీవే పరాయణమును నీవే ఈ విధముగా నీవు విశ్వరూపముగా నున్నావు — బ్రహ్మవిద్యా స్వరూపిణియగు ఉమాదేవితో కూడియున్న మహారుద్రుని మేము పొందితిమి అందువలన మేము మరణ రహితులము ఆనందజ్యోతిని పొందితిమి ఇంద్రియములను తెలిసికొంటిమి అనర్థముల నిచ్చునట్టియు ధూర్తమైనట్టియునగు ఇంద్రియగణము మమ్ములను ఏమి చేయగలదు ? (ఇంద్రియగణము మాకు అపకారము చేయలేదు) ఈ ప్రణవము సకల జగములకును హితమును చేయునదిగదా నశించనిది హిరణ్యగర్భునిచేత తెలిసికొనబడినది. సూక్ష్మమైనది సౌమ్యమైనది పరిపూర్ణమైనది గ్రహించుటకు వీలుకానిది గ్రహించశక్యముగాని స్వీయతేజస్సుతో వాయువును వాయుసంబంధియగు స్వతేజస్సుతో సోముని సోమసంబంధమగు స్వశక్తిచేత భక్షించుచున్నది అట్టి ఉపసంహార కర్తయు మహా గ్రాసముగలవాడును నగు మహా రుద్రునికి ప్రణవస్వరూపునికి నమస్కారము

చతుర్థః ఖండః

మం శ్లో॥ హృదిస్థా దేవతా స్సర్వా హృది ప్రాణాః ప్రతిష్ఠితాః హృది త్వమసి యో నిత్యం తిస్రో మాత్రాః పరస్తు పః [1] తస్యోత్తరతః శిరోదక్షిణతః పాదౌ య ఉత్తరతః స ఓంకారోయ ఓంకార స్సప్రణవో యః ప్రణవస్స సర్వవ్యాపీ యస్సర్వవ్యాపీ సోఽ

నంతో యోఽనంత స్తత్తారం యత్తారం తత్సూక్ష్మం యత్సూక్ష్మం తచ్ఛుక్లం యచ్ఛుక్లం తద్వైద్యుతం యద్వైద్యుతం తత్పరం బ్రహ్మేతి స ఏక స్స ఏకో రుద్ర స్స ఈశానస్స భగవాన్ స మహేశ్వరః స మహాదేవః [2]

తా. దేవతలందరు హృదయమునందున్నారు హృదయకమలమందున్న సూత్రాత్మయందు దేవతలందరు లరు అద్వితీయుడవగు నీవు హృదయమందున్నావు మూడు మాత్రలకంటె పరమగు ఓంకారమే నీవు — ఓ రుద్రదేవా నీకు నివృత్తిమార్గము శిరస్సు ప్రవృత్తి మార్గమగు సంసారచక్రము పాదములు ఏది మోక్షమార్గమో అదియే ఓంకారమను అక్షరము ఆ యోంకారమే ప్రణవమనియు సర్వవ్యాపియనియు అనంతమనియు తారమనియు సూక్ష్మమనియు శుక్లమనియు వైద్యుతమనియు పరబ్రహ్మమనియు పిలువబడుచున్నది ఆ యొక్కడే రుద్రుడు ఈశానుడు భగవంతుడు మహేశ్వరుడు మహాదేవుడు

పంచమః ఖండః

మం శ్లో అథ కస్మా దుచ్యత ఓంకారో యస్మా దుచ్చార్యమాణ ఏవ సర్వగ్ం శరీర మూర్ధ్వ మున్నమయతి తస్మా దుచ్యత ఓంకారః [1] అథ కస్మా దుచ్యతే ప్రణవో యస్మా దుచ్చార్యమాణ ఏవ ఋచో యజూగ్ంషి సామాన్యథర్వాంగిరస శ్చ యజ్ఞే బ్రహ్మ చ బ్రాహ్మణేభ్యః ప్రణామయతి తస్మా దుచ్యతే ప్రణవః [2] అథ కస్మా దుచ్యతే సర్వ వ్యాపీ యస్మా దుచ్చార్యమాణ ఏవ సర్వాన్ లోకాన్ వ్యాప్నోతి స్నేహో యథా పలల పిండం శాంత మూల మోతం ప్రోత మను ప్రాప్య సర్వం వ్యతిషిక్త స్తస్మా దుచ్యతే సర్వవ్యాపీ [3] అథ కస్మా దుచ్యతేఽనంతో యస్మా దుచ్చార్యమాణ ఏవాద్యంతం నోపలభ్యతే తిర్యగూర్ధ్వ మధస్తా త్తస్మా దుచ్యతేఽనంతః [4]

తా. ఉచ్చరింపగనే శరీరమునంతను పైకి లేవదీయును కాబట్టి ఓంకారము అని చెప్పబడుచున్నది — ఉచ్చరింపగనే ఉచ్చరించు బ్రాహ్మణులకు ఋగ్యజుస్సామాథర్వణ వేదములను షడంగములు మున్నగు వానిని జప యజ్ఞమునందు బ్రహ్మమును పొందింపజేయును కావున ప్రణవము అని చెప్పబడుచున్నది — ఈ ఓంకారమునకు "సర్వవ్యాపి యను నామధేయము ఏలకలిగినది? ఉచ్చరింపబడుచుండగనే సకల లోకములను నువ్వుపిండిలో మాంసపుముద్దలో నూనెవలె అంతట వ్యాపించియున్నదై శాంతమూలమును ఓత ప్రోతమునగు జగమును పొంది సర్వదా జనన మరణములుగలదానివలె నుండియు ఆ జగత్తునకు సంబంధించిన జననమరణాది శూన్యమయి వెలయు చున్నది అందువలన "సర్వవ్యాపి అని చెప్పబడును — అనంతమని ఎందువలన చెప్పబడుచున్నది? ఓంకారము

ఉచ్చరించుచుండగనే ఆద్యంతములు తెలియుటలేదు దశదిశలయందును ఆద్యంతములు కనబడుటలేదు అందువలన "అనంత మని చెప్పబడుచున్నది

మం శ్లో॥ అథ కస్మా దుచ్యతే తారం యస్మా దుచ్చార్యమాణ ఏవ గర్భజన్మవ్యాధి జరామరణ సంసార మహద్భయా త్సంతారయతి తస్మాదుచ్యతే తారమ్ [5] అథ కస్మా దుచ్యతే సూక్ష్మం యస్మా దుచ్చార్యమాణఏవ సూక్ష్మో భూత్వా సర్వశరీరా ణ్యేవాధి తిష్ఠతి తస్మా దుచ్యతే సూక్ష్మమ్ [6] అథ కస్మా దుచ్యతే శుక్లం యస్మాదుచ్చార్య మాణ ఏవ క్లందతే క్లామయతే తస్మాదుచ్యతే శుక్లమ్ [7]

తా - తారమని ఎందుకు చెప్పబడుచున్నది ? ఉచ్చరింపగానే గర్భ జన్మ జరామరణరూప సంసారము యొక్క మహాభయమునుండి తరింపజేయును కావున ఓంకారము తారమని చెప్పబడుచున్నది — సూక్ష్మమను నామము ఎందుకు వచ్చినది ? ప్రణవము పలుకబడుచుండగనే అతిసూక్ష్మమును మిక్కిలి పెద్దదియును నయి స్థావర జంగ మాత్మకములగు భూతములయొక్క దేహములను ఆధీనము చేసికొనుచున్నది అందువలన సూక్ష్మమని చెప్పబడు చున్నది — శుక్లమని ఎందుకు చెప్పబడుచున్నది ? ఓంకారము పలికిన వెంటనే లోపల ధ్వనివచ్చును అజ్ఞానమును తత్కార్యమగు ద్వైతభావమును నశింపజేయుచున్నది గావున శుక్లమని చెప్పబడుచున్నది

మం. శ్లో॥ అథ కస్మా దుచ్యతే వైద్యుతం యస్మా దుచ్చార్యమాణ ఏవ మహతి తమసి సర్వం శరీరం విద్యోతయతి తస్మా దుచ్యతే వైద్యుతమ్ [8] అథ కస్మా దుచ్యతే పరం బ్రహ్మ యస్మా దుచ్చార్యమాణఏవ బృహతి బృంహయతి తస్మాదుచ్యతే పరం బ్రహ్మ [9] అథ కస్మా దుచ్యత ఏకో య స్సర్వా న్లోకాన్ ఉద్గృహ్ణాతి అజస్రం సృజతి విసృజతి వాసయతి తస్మా దుచ్యత ఏకః [10]

తా - ప్రణవము వైద్యుతమని ఏల పిలువబడుచున్నది ? ఈ ఓంకారము నుచ్చరించిన వెంటనే అత్యంత గాఢమయిన అజ్ఞానమును పోగొట్టి దేహజాతమంతయు జ్ఞానప్రకాశముతో నిండింపజేయుచున్నది గావున వైద్యుతమని చెప్పబడుచున్నది — పరబ్రహ్మము అని ఏల చెప్పబడుచున్నది? ఉచ్చరింపగనే వృద్ధిని పొందుటవలన ఇతరము లైన వానిని (జ్ఞానాదులను) వృద్ధిని పొందింపజేయుటవలన ఓంకారము "పరం బ్రహ్మ అని చెప్పబడుచున్నది — ఏక అని యెందువలన చెప్పబడుచున్నాడు? ఎవ్వడు లోకములనన్నింటిని మోక్షకాలమునందు తనలో నైక్యముచేసి కొనుచు సకల లోకములను సృష్టిస్థితి సంహారముల నొనర్చుచున్నాడో అతడు ఒక్కడే అందువలన ఏక అని చెప్పబడును.

మం శ్లో అథ కస్మా దుచ్యత ఏకో రుద్రః ఏకఏవ రుద్రో న ద్వితీయాయ తస్థే తురీయ ఇమాం లోకా నీశత ఈశనీయు ర్జననీయుః ప్రత్యంజనా స్తిష్ఠత సంచుకో చాంతకాలే

సంసృజ్య విశ్వా భువనాని గోప్తా, తస్మా దుచ్యతే ఏకో రుద్రః [11] అథ కస్మా దుచ్యత ఈశానో య స్సర్వాన్లోకా నీశత ఈశనీభి ర్జననీభిః పరమశక్తిభిః, అభిత్వా శూర నోను మోఽదుగ్ధా ఇవ ధేనవః, ఈశాన మస్య జగత స్సువ ర్దృశ మీశాన మింద్ర తస్థుషః తస్మా దుచ్యతే ఈశానః [12]

తా:- ఇంక రుద్రుదొక్కడేయని ఎందువలన చెప్పబడుచున్నాడు? రుద్రుడు ఒక్కడే, రెండవవాడులేడు. నాల్గవదియగు ఈ లోకమును పరిపాలించుచున్నాడు. నియమనశక్తిగలవాడు. ఉత్పాదనశక్తిగలవాడు. ఓ జనులారా! సర్వాంతరుడై ఉన్నాడు. యుగము యొక్క అంతకాలమునందు లోకములనన్నింటిని తనయందు ఉపసంహార మొనర్చుకొని రక్షించును. అందువలన ఒక్కడే రుద్రుడని చెప్పబడుచున్నాడు. — ఈశానుడని యేల చెప్పబడుచున్నాడు? సకల లోకములను అచింత్య వైభవము గలిగినట్టి అవిద్యా విలాస భూతములగు నియమన శక్తులచేత పరిపాలించుచున్నాడు. స్థావర జగత్తునకు ఈశానుడు. స్వయం ప్రకాశానందాత్మ స్వరూపుడగు నిన్ను అంతట స్తోత్రములను చేసెదము; పాలు పితుకకుండ పూజించుచున్న గోవులవంటివి మాస్తోత్రములు. అందువలన ఈశానుడని చెప్పబడుచున్నాడు.

మం. శ్లో॥ అథ కస్మా దుచ్యతే భగవాన్ య స్స ర్వాన్భావాన్నిరీక్షత్యాత్మజ్ఞానం నిరీక్షయతి యోగం గమయతి స ఏవ తస్మా దుచ్యతే భగవాన్ [13] అథ కస్మాదుచ్యతే మహేశ్వరో య స్సర్వాన్లోకా స్సంభక్ష స్సంభక్షయత్యజస్రం సృజతి విసృజతి వాసయతి తస్మాదుచ్యతే మహేశ్వరః (14)

తా:- "భగవాన్" అని ఏల చెప్పబడును? సకల పదార్థములను దర్శించుచుండుట వలనను, బ్రహ్మజ్ఞానమును కలుగజేయుటవలనను, జీవబ్రహ్మైక్యము పొందింపజేయుట వలనను పరమాత్మ 'భగవాన్, అని చెప్పబడుచున్నాడు. — మహేశ్వరుడను పేరు ఏల వచ్చినది? ఎవడు సమస్తలోకములను తన యుదరమునందు చేర్చుకొనుచు, నిరంతరము లోకములన్నింటిని సృష్టిస్థితి సంహారముల నొనర్చుచున్నాడో, అట్టి దేవుడు తానే కావున మహేశ్వరుడనంబడుచున్నాడు.

మం. శ్లో॥ అథ కస్మా దుచ్యతే మహాదేవో య స్సర్వాన్భావా న్పరిత్య జ్యాత్మజ్ఞాన యోగైశ్వర్యే మహతి మహీయతే తస్మా దుచ్యతే మహాదేవః (15) తదేత ద్రుద్ర చరితం, ఏషోహి దేవః ప్రదిశో ను సర్వాః పూర్వోహి జాత స్స ఉగర్భే అంతః, స ఏవ జాత స్సజనిష్యమాణః ప్రత్యం జనా స్తిష్ఠతి విశ్వతో ముఖః, విశ్వత శ్చక్షు రుత విశ్వతోముఖో విశ్వతో బాహు రుత విశ్వత స్పాత్. సంబాహుభ్యాం ధమతి సంపత త్రైర్ద్యావా భూమీ జనయన్దేవ ఏకః (16)

తా:- మహాదేవుడని ఏల చెప్పబడుచున్నాడు? సమస్త పదార్థములను అంతట విడిచిపెట్టి బ్రహ్మజ్ఞానమను ప్రౌఢమైన ఐశ్వర్యమునందు సకల యోగులచేతను స్తుతింపబడుచున్నాడు కావున మహాదేవుడని చెప్పబడుచున్నాడు. - ఆ ప్రసిద్ధమైన ప్రణవనామము రుద్రచరిత్రము. ఓ జనులారా! ఈ దేవుడు సమస్త దిక్కులను అవాంతర దిశలను వ్యాపించియున్నాడు, ఆశ్చర్యము. ఆతడే పూర్వుడుగా పుట్టియున్నాడు. మరియు బ్రహ్మాండ గర్భమునకు లోపలను ఆతడే; ఆతడే పుట్టినవాడు, ఆతడే పుట్టబోవువాడు. ప్రత్యక్ స్వరూపుడు, విశ్వతోముఖుడై ఉన్నాడు. సర్వత్ర నేత్రములు గలవాడు. మరియు విశ్వతోముఖుడు, అంతట బాహువులుగలవాడు మరియు అంతట పాదములుగలవాడు. బాహువులచేత వివిధ శబ్దములను పుట్టించుచున్నాడు. పంచీకృత మహాభూతములతో సంబంధమున్నవాడు. అంతరిక్ష లోకమును భూలోకమును పుట్టించుచు (స్థితిలయములను గూడచేయుచు)మహాదేవుడై అద్వితీయుడై ప్రకాశించుచున్నాడు.

మం. శ్లో॥ తదేత దుపాసితవ్యం, యద్వాచో వదన్తి తదేవ గ్రాహ్యం, అయం పంథా వితత ఉత్తరేణ యేన దేవా యేన ఋషయో యేన పితరః ప్రాప్నువంతి పరమపరం పరాయణం చేతి [17] వాలాగ్రమాత్రం హృదయస్య మధ్యే విశ్వం దేవం జాతవేదం వరేణ్యమ్। త మాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరా స్తేషాం శాంతి శ్శాశ్వతీ నేత రేషామ్ [18]

తా:- ఆ యాత్మ స్వరూపము, శ్రవణమనన నిదిధ్యాసలచేత ఉపాసింపదగినది. ఆ యాత్మస్వరూపము స్వసత్తచేత వేదరాశిని రక్షించుచున్నది. అయ్యది సచ్చిదానంద స్వభావరూపమయినది, సర్వజనులకు సమీపమున సుందునది. ఓంకారమునందు ఆద్యంతరూపమగు అకార మకారాత్మకమే వాస్తవము. మధ్యరూపము వాస్తవముకాదు. ఈ మోక్షమార్గము విస్తీర్ణమయియున్నది. ఆ ఉత్తమమార్గములో, అగ్న్యాది దేవతలు, మహర్షులు, పితృదేవతలు, పరాపర స్వరూపుడగు బ్రహ్మమును పొందుచున్నారు,- కేశాగ్రభాగ సూక్ష్మపరిమాణము కలవాడును, హృదయములో నివసించువాడును, విశ్వరూపుడును, స్వయం ప్రకాశుడును, వేదమునకు జన్మస్థానమయిన వాడును, శ్రేష్ఠుడును అంతఃకరణమున ఉన్నవాడును అగు పరమాత్మను ఏ ధీరులు చూచుచున్నారో, అట్టివారికే శాశ్వతమగు శాంతి కలుగునుగాని ఇతరులకు కలుగదు.

మం. శ్లో॥ యో యోనిం యోని మధితిష్ఠ త్యేకో యేనేదం పూర్ణం పంచవిధం చ సర్వమ్। త మీశానం పురుషం దేవ మీడ్యం నిధిధ్యాయా త్తారం శాంతి మత్యంత మేతి [19] ప్రాద్యే ష్వంతర్మనసోలింగ మాహు ర్యస్మిన్క్రోధో యాచ తృష్ణా క్షమాచ। తృష్ణాం ఛిత్వా హేతుజాలస్య మూలం బుద్ధ్యా సంచింత్య స్థాపయిత్వాతు రుద్రే [20]

తా:- అద్వితీయుడగు ఏ పరమాత్మ ప్రతి శరీరమందును వెలయుచున్నాడో, ఎవనిచే ఈ పంచవిధమైన

సకల ప్రపంచము స్థితిని బొందియున్నదో సర్వనియంతయు పరిపూర్ణుడును స్వయం ప్రకాశకుడును స్తుతింపదగిన వాడును అగు అట్టి పరమాత్మను ధ్యానించవలయును అట్టి ధ్యానముచే సంసారతారకమగు మహత్తరకాంతిని మానవుడు చక్కగా పొందుచున్నాడు - ఆ యింద్రియముల (ప్రాణముల) యొక్క మధ్యభాగమునందు లింగశరీరము గలదు ఆ లింగ శరీరమునందు క్రోధము తృష్ణ క్షమ ఉన్నవి దుఃఖసమూహమునకు మూలభూతమగు తృష్ణను నశింపజేసి బుద్ధితో తనలో తృష్ణలేదని గ్రహించి (మహారుద్రుని) ఆత్మచింతన చేయవలెను

మం శ్లో రుద్ర ఏకత్వ మాహుః రుద్రం శాశ్వతం వై పురాణ మిష మూర్జం తపసా నియచ్ఛత వ్రత మేతత్పాశుపతమ్ [21] అగ్ని రితి భస్మ వాయు రితి భస్మ జలమితి భస్మ స్థల మితి భస్మ వ్యోమేతి భస్మ సర్వగ్ం హవా ఇదం భస్మ మన ఇత్యేతాని చక్షూంషి భస్మాని అగ్ని రిత్యాదినా భస్మ గృహీత్వా నిమృజ్యాంగాని సంస్పృశేత్, తస్మాద్వ్రత మేత త్పాశుపతమ్ పశు పాశవిమోక్షాయ [22]

తా - రుద్రునియందు సకల భావములకు ఐక్యమును చెప్పుచున్నారు శాశ్వతుడును పురాణుడును అన్న రూపుడును అమృతరూపుడును అగు రుద్రుని తపస్సుతో పొందుడు ఈ వ్రతము పేరు పాశుపతము - అగ్నియే భస్మము వాయువే భస్మము జలమే భస్మము స్థలమే భస్మము ఆకాశమే భస్మము ఈ సమస్తము భస్మము మనస్సు ఈ నేత్రాది ఇంద్రియములును భస్మమే అగ్నిరితిభస్మ ఈ మున్నగు ఏడు మంత్రములచేత భస్మమును గ్రహించి దేహమునను బాగుగా పూసికొని శిరస్సు మున్నగు అవయవములను స్పృశించవలెను అందువలన ఈ వ్రతము పాశుపతమని చెప్పబడుచున్నది ఈ వ్రతము అజ్ఞాన జీవులయొక్క అజ్ఞానమును తత్కార్యములను పోగొట్టుకొనుటకు చేయవలెను

మం శో॥ యోఽథర్వశిరసం బ్రాహ్మణో నిత్య మధీతే సోఽగ్ని పూతో భవతి, స వాయుపూతో భవతి స ఆదిత్యపూతో భవతి, స సోమపూతో భవతి స సత్యపూతో భవతి స సర్వపూతో భవతి స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి స సర్వేషు వేదే ష్వధీతో భవతి స సర్వ వేదచర్యాసు చరితో భవతి సర్వైర్దేవైర్జ్ఞాతో భవతి స సర్వయజ్ఞ క్రతుభి రిష్టవాన్భవతి తే నేతిహాసపురాణానాం రుద్రాణాం శతసహస్రాణి జప్తాని భవంతి గాయత్ర్యా శ్శత సహస్రం జప్తం భవతి ప్రణవానా మయుతం జప్తం భవతి రూపే రూపే దశపూర్వా న్పునాతి, దశోత్తరా నాచక్షుషః పఙ్క్తిం పునాతి ఇత్యాహ భగవా నథర్వశి రోఽథర్వశిరః (23)

తా- ఏ బ్రాహ్మణుడు అథర్వశిరోపనిషత్తును అధ్యయనము చేయునో ఆ బ్రాహ్మణుడు అగ్నివలె పవిత్ర

మైన వాడగుచున్నాడు ఆతడు వాయువువలెను సూర్యునివలెను చంద్రునివలెను పవిత్రమైనవాడగుచున్నాడు ఆతడు సత్యపూతుడు సర్వపూతుడు సకల తీర్థములయందును స్నానమొనర్చినవాడగుచున్నాడు సకల వేదవ్రత నియమాచరణములను ఆచరించిన వాడగుచున్నాడు ఆతడు సర్వ దేవతలచేత తెలిసికొనబడుచున్నాడు సమస్త యజ్ఞక్రతువులను చేసినవాడగుచున్నాడు ఇతిహాస పురాణములను పఠించినవాడగుచున్నాడు శతసహస్ర రుద్రమంత్రములను జపించినవాడగుచున్నాడు శతసహస్ర గాయత్రీ మంత్రములను జపించినవాడగుచున్నాడు పదివేలు ప్రణవ మంత్రములను జపించినవాడగుచున్నాడు ఒక్కొక్కమారు పఠించినప్పుడు తనకంటె పూర్వులయిన 10 తరముల వారిని తన తరువాత 10 తరములవారిని పవిత్రులనుగా చేయుచున్నాడు కనుచూపుమేరనున్న పంక్తిని పవిత్రన చేయుచున్నాడు ఈ విధముగా భగవంతుడగు అథర్వవేదపురుషుడు పలికెను

మం శ్లో సకృజ్జప్త్వా శుచిః పూతః కర్మణ్యో భవతి ద్వితీయం జప్త్వా గాణాపత్య మవాప్నోతి
తృతీయం జప్త్వా దేవ మే వానుప్రవిశతిత్యోగ్ం సత్యమ్ (24) యో రుద్రో అగ్నౌ
యో అప్స్వంతర్య ఓషధీ ర్వీరుధ ఆవివేశ య ఇమా విశ్వా భువనాని చాక్లపే తస్మై
రుద్రాయ నమో అస్తు (25)

తా - ఈ అథర్వశిరోపనిషత్తును ఒక్క పర్యాయము జపించినవాడు శుచియు పూతుడును కర్మణ్యుడును అగుచున్నాడు రెండవ పర్యాయమును జపించి గాణాపత్యమును పొందుచున్నాడు మూడవ పర్యాయము జపించి దేవునియందు ఆనందస్వరూపమునే ప్రవేశించుచున్నాడు ఈ వాక్యము సత్యము - ఏ రుద్రుడు అగ్నియందు అభిమానియై యున్నాడో జలములయందున్నాడో మధ్యభాగమునందున్నాడో ఓషధులను లతలను వ్యాపించియున్నాడో ఈ సమస్త భువనములను నిర్మించియున్నాడో అట్టి మహారుద్రునికి నమస్కరించుచున్నాను

మం శ్లో॥ అద్య మూర్ధానమస్య సగ్ం శిర్యోఽథర్వా హృదయం చ మస్తిష్కాదూర్ధ్వం ప్రేర
యన్పవమానోఽథర్వశిర్ష స్తద్వాథర్వ శిరో దేవకోశ స్స ముజ్ఝిత స్తత్ప్రాణోఽ
భిరక్షతు శ్రియ మన్న మథో మనః శ్రియ మన్న మథో మనః విద్యా మన్న మథో
మనో విద్యా మన్న మథో మనః, మోక్ష మన్న మథో మనో మోక్ష మన్న మథో మన
ఇత్యోగ్ం సత్య మిత్యుపనిషత్ (26) [అథర్వశిరోపనిష త్సమాప్తా]

తా - (ఇప్పుడు అథర్వశిరః అను పేరు వచ్చుటకు కారణమును ఒక అఖ్యాయికను చెప్పుచున్నారు) పూర్వము ఒకప్పుడు ఒక ఋషి అథర్వమునికి శాప మొసంగెను ఆ శాపమిది - ఈ సమయమునందే నా విరోధియగు అథర్వునియొక్క శిరస్సు ఊడి క్రిందపడును గాక మరియు అతని హృదయముగూడ క్రిందపడిపోవుగాక అథర్వముని ఈ శాపసమయమును తెలిసికొని యోగమహిమతో దేహమునుండి ముందుగా వెలుపలకు వచ్చెను అథర్వముని శిరస్సు క్రిందపడెను క్రిందపడియున్న తన శిరస్సునమ్ము క్రిందనున్న హృదయముతో సంధానముచేసి సూక్ష్మశరీరముతో దానిలో ప్రవేశించి శరీరమును మామూలు పరిస్థితిలోనికి మార్చగలిగెను ఈ అథర్వుడే పవమానుడనబడుచున్నాడు

ఈతడు ప్రాణోపాసన చేసినందున పవమానుడను పేరు వచ్చినది. ప్రాణోపాసనా బలమువలననే, బహిర్గతమై పడియున్న శిరస్సును హృదయమును మరల శరీరముతో చేర్చగలిగెను. అందువలననే అతనికి 'అథర్వశిరుడు' అను పేరు ఏర్పడినది. అట్టి మహర్షిచేత దృష్టమగు మంత్రరాశియు 'అథర్వశిరము' అనంబడును. ప్రాణప్రదుడగు ఆ అథర్వుడు అన్ని విధములుగానన్ను సంరక్షించునుగాక! బ్రహ్మవిద్యను, అన్నమును, మోక్షమును ప్రసాదించి నన్ను సంరక్షించును గాక! (అథర్వశిరోపనిషత్తు సమాప్తము)

(అథర్వవేద శాంతి పాఠము పేజీ 14 చూడుము) (ప్రాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో నీయుపనిషత్తునకుతాత్పర్యములు వ్రాసియుంటిని. — గజ్జె సత్యనారాయణ గుప్త.)

అథర్వశిఖోపనిషత్ - 23

(అథర్వవేదాంతర్గతము) (అథర్వ, అథర్వణ ఎట్లైనను పలుకవచ్చును)

(అథర్వవేద శాంతి పాఠము / మంత్రము పేజీ 14 చూడుము)

మం. శ్లో॥ ఓం. అథ హైనం పైప్పలా దోఽంగిరాః సనత్కుమారశ్చా థర్వణ ముువాచ [1] భగవ న్కి మాదౌ ప్రయుక్తం ధ్యానం ధ్యాయితవ్యం కిం తత్ ధ్యానం కో వా ధ్యాతా కశ్చ ధ్యేయః [2] స ఏభ్యోఽథర్వా ప్రత్యువాచ, ఓ మిత్యేత దక్షర మాదౌ ప్రయుక్తం ధ్యానం ధ్యాయితవ్య మితి [3]

తా:- అనంతరము పైప్పలాదుడును, ఆంగిరసుడును, సనత్కుమారుడును, అథర్వణమునిని సమీపించి యిట్లు ప్రశ్నించిరి. - ఓ భగవంతా! సృష్టి సమయములో బ్రహ్మాదిదేవతలు ఏమి ఉపయోగించినారు? ధ్యానమనగా నేది? ధ్యానింపదగినది యేది? ధ్యానమునకు సాధనమెయ్యది? శ్రేష్ఠమైన ధ్యాత ఎయ్యది? ధ్యేయము ఎయ్యది? - ఆ పైప్పలాదులకు అథర్వమహర్షి యీ రీతిగా బోధించెను. ప్రణవాక్షరమే ఆదిలో నుపదేశింపబడినది. అదియే ధ్యానము. అట్టి ప్రణవధ్యానమునే ధ్యానింపవలయును.

మం. శ్లో॥ ఏత దక్షరం పరంబ్రహ్మాస్య పాదా శ్చత్వారో వేదా శ్చతుష్పా దిద మక్షరం పరం బ్రహ్మ [4] పూర్వాస్యమాత్రా పృథివ్యకార స్సఋుగ్భి ర్ఋగ్వేదో బ్రహ్మా, వసవో గాయత్రీ, గార్హపత్యః [5] ద్వితీయాంతరిక్షగ్ం స ఉకార స్స యజుర్భి ర్యజుర్వేదో విష్ణూ రుద్రా స్త్రిష్టు బ్దక్షిణాగ్నిః [6] తృతీయా ద్యౌ స్స మకార స్ససామభి స్సామ వేదో రుద్రా ఆదిత్యా జగత్యాహవనీయః (7)

తా - ఈ ప్రణవాక్షరము పరబ్రహ్మ స్వరూపము. ప్రణవముయొక్క నాలుగు పాదములు నాలుగు వేదములు నాలుగు పాదములతో గూడిన ఈ యోంకారము పరమాత్మ స్వరూపము.— ప్రణవముయొక్క మొదటి మాత్ర అకారము దీనికి భూతము పృథివి ఇది ఋక్కులతో గూడియున్నది దీనికి అధిదేవత బ్రహ్మ పితృదేవతలు అష్టవసువులు గాయత్రీ ఛందస్సు గార్హపత్యాగ్ని.— ప్రణవముయొక్క రెండవమాత్ర ఉకారము దీనికి భూతము ఆకాశము యజుస్సులతో గూడినది, యజుర్వేదమునకు విష్ణువు అధిదేవత ఏకాదశ రుద్రులు పితృదేవతలు త్రిష్టుప్ ఛందస్సు దక్షిణాగ్ని.— ప్రణవముయొక్క మూడవ మాత్ర మకారము దీనికి లోకము స్వర్గము సామగానములతో గూడినది రుద్రుడు అధిదేవత ద్వాదశాదిత్యులు పితృదేవతలు జగతి ఛందస్సు ఆహవనీయాగ్ని

మం శ్లో॥ యాఽవసానేఽస్య చతుర్థ్యర్ధమాత్రా స సోమలోక ఓంకార స్సాథర్వణు మంత్రై రథర్వవేద స్సంవర్తకోఽగ్నిర్మరుతో విరాడే కర్షి ర్భాస్వతీః స్మృతాః (8) ప్రథమా రక్తపీతా మహ ద్బ్రహ్మ దైవత్యా ద్వితీయా విద్యుమతీ కృష్ణా విష్ణుదైవత్యా తృతీయా శుభాశుభాశుక్లా రుద్రదైవత్యా, యావసానేఽస్యచతుర్థ్యర్ధమాత్రా సా విద్యుమతీ సర్వవర్ణా పురుషదైవత్యా (9) స ఏష హ్యోంకారః చతురక్షర శ్చతుష్పాద శ్చతుశ్శిర శ్చ తురర్ధమాత్రస్థూలమేత ద్ధ్రిస్వదీర్ఘ ప్లుత ఇతి ఓం 1 ఓం 2 ఓం 3 ఇతి (10)

తా - ప్రణవముయొక్క చివరదియు నాల్గవదియునగు అర్ధ మాత్ర సోమలోకము ఓంకారము అయ్యది అథర్వమంత్రములతో గూడిన అథర్వణవేదము సంవర్తకాగ్ని మరుత్తులు విరాట్టు ఏక ఋషి భాస్వతి యనంబడును అకార ఉకార మకారములకు చివర అతిసూక్ష్మమైయుండు అర్ధమాత్రమే నాదస్వరూపము.— ప్రథమమాత్ర ఎరుపు రంగులోనుండును దానిశక్తి స్వర్ణ కాంతిగలది దీనికి అధిదేవత మహాత్ముడగు బ్రహ్మ రెండవమాత్ర నల్లగానుండును దానిశక్తి విద్యుత్కాంతిగలది అధిదేవత విష్ణుమూర్తి మూడవ మాత్ర తెల్లగానుండును దానిశక్తి శుక్ల వర్ణము దీని అధిదేవత రుద్రమూర్తి నాలుగవ (అర్ధ) మాత్ర లక్ష్మీదేవివంటి వర్ణముగలది దానిశక్తి సమస్త వర్ణములతోనుండును దీని కధిదేవత పరమాత్మ — ఇయ్యదియే ఓంకారము ఇది 4 అక్షరములుగలది నాలుగు పాదములు గలది నాలుగు శిరములు గలది. నాల్గవది అర్ధమాత్రగలది ఇది స్థూలమైనపుడు హ్రస్వము దీర్ఘము ప్లుతము అని చెప్పబడును

మం శ్లో॥ త్రి రుక్త్వా చతుర్థ శ్శాంత ఆత్మా ప్లుత ప్రణవ ప్రయోగేన సమస్త మోమితి ప్రయుక్త ఆత్మజ్యోతి స్సకృదావర్తతే (11) సకృదుచ్చారితమాత్ర స ఏష ఊర్ధ్వమున్నామయతీత్యోంకారః (12) ప్రాణాం త్సర్వా న్ప్రలీయత ఇతి ప్రలయః ప్రాణాం త్సర్వా న్పరమాత్మని ప్రణామయతీ త్యేతస్మా త్ప్రణవః చతుర్ధావస్థిత ఇతి సర్వదేవ వేద యోనిస్సర్వ వాచ్యవస్తు ప్రతిపాదకమ్ (13)

తా. 3 4 మాత్రలు గల ప్రణవమును త్రయమముగా ఉచ్చరించి, నాల్గవదానిని శాంతమాత్రలుగల ప్రణవమును

ఉచ్చరించవలెను ఈ రీతిగా నుపాసించినప్పుడు శాంతమైనదియు ఆత్మయైనదియు సమస్తమును ప్రణవమును నగు ఆత్మజ్యోతి ఒక్కమారుగా ప్రకాశించును.— ఒక్కసారి ప్రణవము నుచ్చరించిన పరమపదమును ఉత్తమ స్థానమును తీసికొనిపోవుచున్నదిగాన ఓంకార మనబడును — ప్రాణములన్నియు లయించు స్థానంబగుటవలన ప్రళయమన బడును సకల ప్రాణములను పరమాత్మయందు చేర్పించుటవలన ప్రణవమనబడును. 4 పాదములతో గూడియుండుట వలన సకల దేవతలకును సమస్తవేదములకును యోనిస్థానమైయున్నది సకల వాచ్యవస్తువులును ప్రణవాత్మకమగును

మం శ్లో॥ దేవాశ్చేతి సంధత్తాం సర్వేభ్యో దుఃఖభయేభ్య స్సంతారయతీతి తారణా త్తారః (14) సర్వే దేవాః సంవిశంతీతి విష్ణుః, సర్వాణి బృంహయతీతి బ్రహ్మ సర్వస్యాంతః స్థానేభ్యోఽధ్యే యేభ్యో ప్రదీపవ త్ప్రకాశయతీతి ప్రకాశః (15) ప్రకాశేభ్య స్సదోమి త్యంతఃశరీరే విద్యుద్వ ద్ద్యోతయతి ముహుర్ముహురితి విద్యుద్వత్ప్రతీయా ద్దిశం దిశం భిత్వా సర్వాన్లోకాన్ వ్యాప్నోతి వ్యాపయతీతి వ్యాపనాద్వ్యాపీ మహాదేవః (16)

తా. సమస్త దేవతలును ప్రవణస్వరూపమే సకల దుఃఖములనుండియు భయములనుండియు తరింపజేయుచున్నది గావున తారణమనబడును తారణము చేయుచుండుటవలన తారకమనబడును — సమస్త దేవతలును ఎక్కడ విశ్రమించుచున్నారో ఆచోటు విష్ణువనబడును సకల ప్రాణులను మరల సృష్టించుచున్నందువలన బ్రహ్మయని చెప్పబడును సకల ప్రాణులయొక్క హృదయ స్థానమునందు ధ్యానయోగ్యమైన పరమాత్మను దీపము వలె ప్రకాశింపజేయుచున్నది గావున ప్రకాశమనబడును — సమస్త ప్రకాశములకును పరమప్రకాశమై మాటి మాటికి దేహములోపల ఓం అని మెరుపువలె ప్రకాశించుచున్నందున విద్యుత్ అనబడును సమస్త దిక్కులయందును అంతర్యామిగా ప్రవేశించి సమస్త లోకములను వ్యాపించుట వలనను వ్యాపింపజేయుటవలనను వ్యాపియని మహా దేవుడని చెప్పబడుచున్నాడు

మం శ్లో॥ పూర్వాన్యమాత్రా జాగర్తి జాగరితం ద్వితీయా స్వప్నం తృతీయా సుషుప్తి శ్చతుర్థీ తురీయం మాత్రా మాత్రాః ప్రతిమాత్రా గతా స్సమ్య క్సమస్తానపి పాదాఞ్జయతీతి స్వయం ప్రకాశః స్వయం బ్రహ్మ భవతీ త్యేషసిద్ధికర ఏతస్మాద్ధ్యానాదౌ ప్రయు జ్యతే(17) సర్వకరుణోపసంహారత్వా ద్ధార్య ధారణా ద్బ్రహ్మ తురీయమ్ సర్వ కరణాని మనసి సంప్రతిష్ఠాప్య ధ్యానం విష్ణుః (18)

తా. ప్రణవముయొక్క మొదటి మాత్ర జాగ్రత్తు రెండవ మాత్ర స్వప్నము మూడవమాత్ర సుషుప్తి నాల్గవమాత్ర తురీయము. ఒక్కొక్క మాత్ర భిన్న మాత్రలయందు లయించును ఇది స్వయంప్రకాశమైనది దీనిని ప్రకాశింపజేయునది వేరొకటిలేదు దీనిని శ్రద్ధగా ధ్యానముచేసినచో పూర్వపదములను కలుగజేయును. ఇయ్యది స్వయం బ్రహ్మమైయుండుట వలన మోక్షసిద్ధిని కలుగజేయును. కావున ఈ ఓంకారము ధ్యానధారణ సమాధులయందు వినియో గింపబడుచున్నది.— సకలకరణములను ఉపసంహరించుటవలన ధరింపదగిన దానిని ధరింపజేయుటవలనను

బ్రహ్మము తురీయమనబడును స్థూలశరీరమునందలి దశేంద్రియములను మనస్సునందు చక్కగా స్థాపించి ధ్యానించుటయే విష్ణువు

మం శ్లో॥ ప్రాణం మనసి సహకరణై స్సంప్రతిష్ఠాప్య ధ్యాతా రుద్రః, ప్రాణం మనసి సహకరణై ర్నాదాంతే పరమాత్మని సంప్రతిష్ఠాప్య ధ్యాయీ తేశానం ప్రధ్యాయితవ్యగ్ం(19) సర్వ మిదం బ్రహ్మవిష్ణు రుద్రేంద్రాస్తే సంప్రసూయంతే సర్వాణి చేంద్రియాణి సహభూతై ర్న కారణం కారణానాం ధాతాధ్యాతా కారణంతు ధ్యేయ స్సర్వైశ్వర్య సంపన్న స్సర్వేశ్వర శ్శంభు రాకాశమధ్యే (20) ధ్రువం స్తబ్ధ్వాధికం క్షణ మేకం క్రతు శతస్యాపి చతు స్సప్తత్యా యత్ఫలం త దవాప్నోతి (21)

తా - సూక్ష్మ దేహములోని తత్త్వములను ఇంద్రియములను మనస్సులో చక్కగా నిలిపి ధ్యానించువాడు రుద్రుడు ప్రాణమును ఇంద్రియములను మనస్సునందుచేర్చి నాదాంతమైన పరమాత్మయందు చక్కగా నిలిపి ఈశానుని ధ్యానముచేయవలయును విశేషముగా ఆ ఈశాన పరమాత్మను ధ్యానము చేయవలెను — సర్వమును బ్రహ్మ విష్ణు రుద్రేంద్రాదులును అందరును పుట్టుచుండువారు వీటన్నిండికి కారణమైన వస్తువుమాత్రము పుట్టుటలేదు అది నాశరహితమైనది ఈ రీతిగా సమస్త కారణములకు కారణమైనవాడును సకల సంపదలు గలవాడును సర్వేశ్వరుడును శంభువును గగన మధ్యభాగములో నివసించువాడును అగు పరమాత్మను ధ్యానించవలెను ఆ పరమాత్మయే ధ్యానింపదగిన ధ్యేయవస్తువు — ఈ రీతిగా ఒక్కసారి ధ్యానము చేసినవాడు శతాధిక యజ్ఞములను 74 పర్యాయములు చేసిన వారికి ఎట్టి ఫలము కలుగునో అట్టి ఫలమును పొందుచున్నాడు

మం శ్లో॥ కృత్స్న మోంకారగతిం చ సర్వధ్యాన యోగజ్ఞానానాం యత్ఫల మోంకారో వేద పర ఈశో వా(22) శివ ఏకో ధ్యేయ శ్శివంకర స్సర్వమన్య త్పరిత్యజ్య సమస్తాథర్వశిఖై తా మధీత్య ద్విజో గర్భవాసాద్విముక్తో విముచ్యత ఏతామధీత్య ద్విజోగర్భవాసాద్విముక్తో విముచ్యత ఇత్యోగ్ం సత్య ఇత్యుపనిషత్(23) [అథర్వశిఖోపనిషత్సమాప్తా]

తా - సమస్త ప్రణవ స్వరూపమును సకలవిధములైన ధ్యానములు సకల యోగములు సకల జ్ఞానములు వాని ప్రయోజనములు వీటన్నిండిని ఓంకారధ్యానము చేయువాడు తెలిసికొనియున్నాడు దానిని పరమేశ్వరుడే యెరుంగును — సర్వమును పరిత్యజించి శివునే ధ్యేయముగా భావించి ధ్యానించవలెను ఇట్లు అథర్వశిఖోపనిషత్తు సమాప్తమైనది.— ఈ యథర్వ శిఖోపనిషత్తును అధ్యయనముచేయు ద్విజుడు జననమరణ దుఃఖములనుండి విముక్తు డగును. ఈ యుపనిషత్తును పారాయణము చేయు ద్విజుడు జనన దుఃఖములను పొందనివాడై కైవల్యమును జేరును ఓం సత్యం అని ఉపనిషత్తు

(అథర్వ శిఖోపనిషత్తు సమాప్తము)

(అథర్వవేద శాంతిపాఠము పేజీ 14 చూడుము) (ప్రాచీన విద్వాంసుల యొక్క తాత్పర్యముల ఆధారముతో యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని — గత్తె సత్యనారాయణ గుప్త)

మైత్రాయణ్యుపనిషత్ - 24

(సామ వేదాంతర్గతము) సామవేద శాంతిపాఠము / మొదటి పేజి 18 చూడుము)

శ్లో॥ వైరాగ్యోత్థ భక్తియుక్త బ్రహ్మమాత్ర ప్రబోధతః
యత్పదం మునయో యాన్తి తత్త్రిపాద్ మహం మహః ॥

శ్లో॥ మైత్రాయణీ కౌషీతకి బృహజ్జాబాలతాపనీ।
కాలాగ్ని రుద్రమైత్రేయీ సుబాల క్షురి మన్త్రికా ॥

ప్రథమః ప్రపాఠకః

మం శ్లో॥ ఓం బృహద్రథో హ వై నామ రాజా రాజ్యే జ్యేష్ఠం పుత్రం నిధాపయిత్వేద మశాశ్వతం మన్యమాన శ్శరీరం వైరాగ్య ముపేతో ఽరణ్యం నిర్జగామ స తత్ర పరమం తప ఆస్థాయాదిత్య మీక్షమాణ ఊర్ధ్వబాహు స్తిష్ఠత్యంతే సహస్రస్యమునే రంతిక మాజగా మాగ్నిరి వాధూమక స్తేజసా నిర్దహ న్ని వాత్మవిద్భగవాం చ్ఛాకాయన్య ఉత్తిష్ఠోత్తిష్ఠ వరం వృణీష్వేతి రాజాన మబ్రవీ త్స తస్మై నమస్కృత్యోవాచ భగవ న్నాహ మాత్మవి త్త్వం తత్త్వవిచ్ఛృణుమో వయం స త్వన్నో బ్రూహీ త్యేతద్వృత్తం పురస్తా దశక్యం మాపృచ్ఛ ప్రశ్న మైక్ష్వాకాన్యా న్కామాన్ వృణీష్వేతి శాకాయన్యస్య చరణా వభిమృశ్యమానో రాజేమాం గాథాం జగాద (1)

తా. బృహద్రథుడను మహారాజు రాజ్యమును జ్యేష్ఠపుత్రునికిచ్చి ఈ దేహము అశాశ్వతమని భావించినవాడై వైరాగ్యముగలవాడై అరణ్యమునకు వెళ్ళెను ఆయరణ్యములో ఘోరతపమునాని సూర్యుని చూచుచు ఊర్ధ్వబాహువై వెయ్యి సంవత్సరములు తపస్సుచేసెను ధూమరహితాగ్నివలె ఆత్మ తేజస్సుతో ప్రకాశించుచుండును భగవంతుడును ఆత్మవేత్తయైనగు శాకాయన్యముని రాజువద్దకేతెంచి లెమ్ము లెమ్ము మహారాజా వరమును కోరుకొనుము అని పలికెను అంతట మహారాజు శాకాయన్యునకు నమస్కరించి అనెను. భగవానుడా నేను ఆత్మవేత్తనుగాను నీవు తత్త్వవేత్తవు కాన ఆ తత్త్వమును నాకు బోధించుము అని ప్రార్థించెను ఆ రాజును జూచి శాకాయన్యుడు ఓ ఇక్ష్వాకు వంశోద్భవా మరొక వరమును కోరుము ఆ యాత్మ తత్త్వము అసాధ్యమైనది ఆ ప్రశ్న నడుగకుము అని చెప్పెను ఆ మహారాజు శాకాయన్య మహామునియొక్క చరణకమలములను పట్టుకొని ఈ రీతిగా ప్రార్థించెను

మం శ్లో॥ భగవన్నస్థిచర్మస్నాయు మజ్జా మాంస శుక్ర శోణిత శ్లేష్మాశ్రుదూషితే విణ్మూత్ర
వాతపిత్త కఫసంఘాతే దుర్గంధే నిస్సారేఽస్మిం చ్ఛరీరే కింకామోపభోగైః? [2]

తా - హే భగవన్ ఎముకలు చర్మము నరములు మజ్జ మాంసము శుక్రము శోణితము శ్లేష్మము కన్నీరు—వీనిచే దూషితమైనదియు మలమూత్రములచే వాతపిత్త కఫములచే దుర్గంధమైనదియు సారహీనమైనదియు నగు ఈ దేహమునందు కామోపభోగముల వలన మానవులకు కలుగు లాభమేమి?

మం శ్లో కామ క్రోధ లోభ మోహ భయ విషాదేర్ష్యేష్టవియోగా నిష్టసంప్రయోగ క్షుత్పిపాసా
జరామృత్యురోగ శోకాద్యై రభిహతేఽస్మిం చ్ఛరీరే కిం కామోపభోగైః? [3]

తా - మహాత్మా కామము క్రోధము లోభము మోహము భయము విషాదము ఈర్ష్య ఇష్టజన వియోగము అనిష్టప్రాప్తి ఆకలి దప్పిక ముసలితనము మరణము రోగము శోకము మున్నగు బాధలచే పీడింపబడు ఈ శరీరమునందు కామోపభోగములవలన మానవులకు కలుగు ప్రయోజన మేమున్నది?

మం. శ్లో॥ సర్వం చేదం క్షయిష్ణు పశ్యామో యథేమే దంశమశ
కాదయ స్తృణవన్నశ్యత యోద్భూత ప్రధ్వంసినః [4]

తా - ఈ జగత్తంతయు నశించు స్వభావము కలదిగా చూచుచున్నాము ఉదా ఈగలు దోమలు మున్నగున వన్నియు గడ్డివలె పుట్టుచు చచ్చుచున్నవి

మం శ్లో॥ అథ కి మేతై ర్వా పరేఽన్యే మహాధనుర్ధరా శ్చక్రవర్తినః కేచి త్సుద్యుమ్నేంద్ర
ద్యుమ్న కువలయాశ్వ యవనాశ్వ వధ్రియాశ్వాఽ శ్వపతి శ్శశిబిందు ర్హరిశ్చంద్రో
ఽంబరీషోన నుక్త స్స్వయాతిర్యయాతి రనరణ్యోక్షసేనాదయోథ మరుద్భరత ప్రభృ
తయో రాజానో మిషతో బంధువర్గ స్య మహతీం శ్రియం త్య క్త్వాస్మాల్లోకా దముం
లోకం ప్రయాంతి [5]

తా - మహాధనుర్ధరులగు చక్రవర్తులు కొందరు సుద్యుమ్నుడు ఇంద్రద్యుమ్నుడు కువలయాశ్వుడు, యవనాశ్వుడు వధ్రియాశ్వుడు అశ్వపతి శశిబిందువు హరిశ్చంద్రుడు అంబరీషుడు అనుక్తుడు స్వయాతి యయాతి అనరణ్యుడు అక్షసేనుడు మున్నగు చక్రవర్తులు బంధువర్గము చూచుచుండగా అనంతభోగములను వదలి యిహలోకమునుండి పరలోకమునకు వెళ్ళిరి

మం. శ్లో॥ అథ కి మేతై ర్వా పరేఽన్యే గంధర్వాసురయక్ష
రాక్షస భూతగణ పిశాచోరగ గ్రహాదీనాం నిరోధనం పశ్యామః [6]

తా. ఇంకను గంధర్వులు అసురులు యక్షులు రాక్షసులు భూతగణములు పిశాచములు ఉరగులు గ్రహములు మున్నగు వానియొక్క అడగించుటను చూచుచున్నాము. వీనితోనేమి?

మం. శ్లో॥ అథ కిమేతైర్వా న్యానాం శోషణం మహార్ణవానాం శిఖరిణాం ప్రపతనం ధ్రువస్య ప్రచలన మస్థానం వా తరూణాం నిమజ్జనం పృథివ్యాః స్థానా దపసరణం సురాణాం సోఽహమి త్యేతస్మిం త్సంసారే కిం కామోపభోగై ర్యై రేవా శ్రిత స్యాసకృ దిహా వర్తనం దృశ్యత ఇత్యుద్ధర్తు మర్హసి త్యంధూదపానస్థో భేక ఇవాహ మస్మిం త్సంసారే భగవం స్త్వన్నో గతి స్త్వన్నో గతి రితి [7]

తా. మహాసముద్రములు ఎండిపోవుచున్నవి పర్వతములు పడిపోవుచున్నవి ధ్రువనక్షత్రము చలించుచున్నది వృక్షములు నిలుచుటలేదు భూమండలము మునుగుచున్నది దేవతలు పదభ్రష్టులగుచున్నారు ఇట్టి స్థితిలో అహంకారముతో సంసారములో కామోపభోగములవలన వచ్చు లాభమేమున్నది? కామభోగములను నమ్ముకొనిన జీవుడు ప్రపంచములో అనేక జన్మలను పొందుచుండుట కలిపించుచున్నది ఓ భగవానుడా ఈ సంసారమున కూపస్థ మండూకమువలెనున్న నాకు నీవే గతి నీవే శరణము అనెను

ద్వితీయః ప్రపాఠకః

మం శ్లో అథ భగవాంఛాకాయన్య స్సుప్రీతోఽబ్రవీ ద్రాజానం మహారాజ బృహద్రథేక్ష్వాకువంశధ్వజశీర్షాత్మజ్ఞః కృతకృత్య స్త్వం మరున్నామ్నా విశ్రుతోఽసీ త్యయం వావ ఖల్వాత్మా తే కతమో భగవా న్వర్ణ్య ఇతి తగ్ం హోవాచేతి [1]

తా. అంతట భగవానుడగు శాకాయన్య మహర్షి సంతోషించినవాడై రాజుతో మహారాజా బృహద్రథా ఇక్ష్వాకువంశముఖ్యా నీవు ఆత్మజ్ఞుడవు కృతకృత్యుడవు మరుత్తను పేరుతో ప్రసిద్ధుడవు అనగా ఆ రాజు 'అయ్యా ఆత్మ ఎవరు? వర్ణించి చెప్పు మని అడిగెను మహర్షి చెప్పినారు

మం శ్లో॥ య ఏషో బాహ్యావష్టంభనే నోర్ధ్వముత్క్రాంతో వ్యథమానోఽవ్యథమాన స్తమః ప్రణుద త్యేష ఆత్మే త్యాహ భగవా నథ య ఏష సంప్రసాదో ఽ స్మాచ్ఛరీరా త్సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యత ఏష ఆత్మేతి హోవాచైత దమృత మభయ మేతద్బ్రహ్మేతి [2]

తా. బాహ్యేంద్రియ స్తంభనము కలగా ఊర్ధ్వము ఉత్క్రమించి (పోయి) బాధపడుచు - పడక తమస్సును పోగొట్టునే అతడె ఆత్మ మరియు ఏ ఇతడు నిర్మలుడై ఈ శరీరమునుండి లేచి పరమజ్యోతిరూపమా పొంది నిజరూపమును పొందునో అతడే ఆత్మ ఈ బ్రహ్మ అమృతము అభయమును

౩వ శ్లో॥ అథ ఖల్వియం బ్రహ్మవిద్యా సర్వోపనిషద్విద్యా వా రాజన్నస్మాకం భగవతా మైత్రే
యేణ వ్యాఖ్యాతాహం తే కథయిష్యామి త్యథాపహతపాప్మాన స్తిగ్మతేజస ఊర్ధ్వ
రేతసో వాలఖిల్యా ఇతి శ్రూయంతేఽథైతే ప్రజా ప్రజాపతి మబ్రువన్భగవం చ్ఛకట
మివాచేతన మిదం శరీరం కస్యైష ఖల్వీదృశో మహిమాతీంద్రియభూతస్య యేనైత
ద్విధ మిదం చేతనవత్ప్రతిష్ఠాపితం ప్రచోదయితాస్య కో భగవ న్నేత దస్మాకం
బ్రూహీతి తాన్ హోవాచ [3]

తా. ఈ బ్రహ్మవిద్య సర్వోపనిషద్విద్య రాజా భగవంతుడైన మైత్రేయునిచే మాకు చెప్పబడినది దానిని నీకు చెప్పుచున్నాను వాలఖిల్యులు పాపముపోయి తీక్ష్ణతేజస్సుకలవారై ఊర్ధ్వరేతస్కులైరని వినుదుమే వారు ప్రజాపతి నడిగినారు- భగవన్ శకటమువలె అచేతనమైన ఈ శరీరము ఎవనిచే కదపబడి చేతనముకలదివలె కదులు చున్నదో అది అతీంద్రియుడైన ఎవనియొక్క మహిమ? దీనికి ప్రేరకుడెవడు? అయ్యా ఇది మాకు చెప్పుము? అని అడిగిరి ఆయన చెప్పినారు.

౪వ శ్లో॥ యోహ ఖలు వావోపరి సః శ్రూయతే స వా ఏష శుద్ధః పూత శ్శూన్యశ్శాంతో
ఽప్రాణో నిరాత్మానంతోఽక్షయ్యస్స్థిరః శాశ్వతోఽజః స్వతంత్రః స్వే మహిమ్ని
తిష్ఠత్యనేనేదం శరీరం చేతనవత్ప్రతిష్ఠాపితం ప్రచోదయితా చైషోఽస్యేతి తే హోచు
ర్భగవ న్కథ మనేనేదృశేనానిచ్ఛేనైత ద్విధమిదం చేతనవత్ప్రతిష్ఠాపితం ప్రచో
దయితా చైషోఽస్యేతి కథమితి తాన్హోవాచ [4]

తా. ఏ మహాత్ముడు శుద్ధుడు పవిత్రుడు శూన్యుడు శాంతుడు ప్రాణముకానివాడు అనంతుడు అక్షయుడు స్థిరుడు శాశ్వతుడు (అజుడు స్వతంత్రుడునై తన మహిమయందున్నాడని మనకు వినబడుచున్నదో అతని చేతనే ఈ శరీరము చేతనము కలదివలె ఉంచబడినది దీనికి ప్రేరకుడు (నడుపువాడు) నితడే వారడిగినారు. అయ్యా ఇచ్ఛలేని ఇట్టి ఇతనిచే ఇటువంటి ఈ శరీరమును ఎట్లు నిలబెట్టబడినది? దీనికితడు ప్రేరకుడెట్లయినాడు? అని వారితో అతడన్నాడు.

౫వ శ్లో॥ సవా ఏష సూక్ష్మోఽగ్రాహ్యోఽదృశ్యః పురుషసంజ్ఞో బుద్ధిపూర్వ మిహైవావర్తతేఽంశేన
సుషుప్తస్యైవ బుద్ధిపూర్వం నిబోధయత్యథ యో హ ఖలు వావైతస్యాంశోఽయం
య శ్చేతన మాత్రః ప్రతిపూరుషం క్షేత్రజ్ఞః సంకల్పాధ్యవసాయాభిమానలింగః
ప్రజాపతి ర్విశ్వాఖ్య స్తేన చేతనే నేదం శరీరం చేతనవత్ప్రతిష్ఠాపితం ప్రచోదయితా
చైషోఽస్యేతి తే హోచు ర్భగవ న్నీదృశస్య కథ మంశేన వర్తనమితి తాన్హోవాచ [5]

తా. అతడే సూక్ష్మమైనవాడు అగ్రాహ్యుడు అదృశ్యుడు పురుషసంజ్ఞకలవాడు బుద్ధిపూర్వకముగా

ఇక్కడ (దేహమందు) అంశతో ఉండును నిద్రించు వానిని బుద్ధిపూర్వకముగా మేల్కొల్పును అతని అంశయే చేతనమై ప్రతి పురుషునియందు క్షేత్రజ్ఞుడై సంకల్పము, అధ్యవసాయము అభిమానము లింగము (ఉన్నట్లు తెలుపునది)గా కలవాడై ప్రజాపతి విశ్వాత్ముడై యున్నాడు చేతనుడైన అతని చైతన్యముచేతనే శరీరము చేతనము కలదై ఉన్నది అతడే దీనికి ప్రేరకుడును వారడిగినారు- "భగవాన్ ఇట్టి వానికి అంశచే ఉండుటయెట్లు? వారికతడు చెప్పినాడు-

మం శ్లో ప్రజాపతి ర్వా ఏషోఽగ్రే తిష్ఠ త్స నారమ తైక స్స ఆత్మాన మభిధ్యాయ స్బహ్వీః ప్రజా అసృజ త్తా అస్యైవా అప్రబుద్ధా స్థాణురివ తిష్ఠమానా అపశ్య త్సనార మత సోఽమన్యతైతాసాం ప్రతిబోధనా యాభ్యంతరం ప్రవిశా నీత్యథ స వాయు మి వాత్మానం కృత్వాభ్యంతరం ప్రావిశ త్స ఏకో నావిశ త్సపంచధాత్మానం ప్రవిభ జ్యోచ్యతే యః ప్రాణోఽపాన స్సమాన ఉదానో వ్యాన ఇతి [6]

తా- ఇతడే ప్రజాపతి సృష్టికిముందు ఏకాకిగా ఉండి సుఖపడలేక పోయినాడు. ఆత్మను ధ్యానించుచు చాలమంది ప్రజలను సృష్టించెను చూడగా వారందరు ప్రబోధములేక స్థాణువువలె (కర్రమొద్దువలె) ఉన్నారు అతని కానందము కల్గలేదు వారికి జ్ఞానముకల్గుటకై లోపలికి ప్రవేశింపదలచినాడు అతడు తనను వాయువుగాచేసి లోనికి ప్రవేశించెను ఒక్కడుగా ప్రవేశించలేదు తనను అయిదుగా విభజించినాడు- అవే ప్రాణాపాన సమానోదానవ్యానములు

మం. శ్లో అథ యోయ మూర్ధ్వ ముత్క్రామతీ త్యేషవావ స ప్రాణోథ యోయమవాఙ్చం సంక్రా మత్యేషవావ సోఽపానోథ యోయం స్థవిష్ఠ మన్నధాతు మపానే స్థాపయ త్యణిష్ఠం చాంగేఽంగే సమున్న యత్యేషవావ సమానోఽథ యోఽయం పీతాశిత ముద్గిరతి నిగిర తీతి చైషవావ స ఉదానోఽథ యేనైతా స్సి రా అనువ్యాప్తా ఏషవావ స వ్యానః[7]

తా:- పైకి ఉత్క్రమించునది ప్రాణము క్రిందికి ప్రసరించునది అపానము ఇది పెద్దదైన అన్నధాతువును అపానమున స్థాపించును అనువైన అన్నధాతువుసు ప్రతి అవయవమునకు చేర్చునది సమానము. త్రాగినదానిని తిన్న దానిని క్రిందికి పైకి పంపునది ఉదానము. సిరలను వ్యాపించియున్నది వ్యానము

మం. శ్లో అథోపాంశు రంతర్యా మభిభవ త్యంతర్యామ ఉపాంశు మేతయో రంతరాళే చౌష్ణ్యం ప్రాస్రవద్య దౌష్ణ్యం స పురుషోథయః పురుష స్సోఽగ్ని ర్వైశ్వానరోఽప్యన్యత్రాప్యుక్త మయ మగ్ని ర్వైశ్వానరో యోయమంతః పురుషే యే నేద మన్నం పచ్యతే య దిద మద్యతే, త స్యైష ఘోషో భవతి య దేత త్కర్ణావపిధాయ శృణోతి న య దోత్క్ర మిష్యన్ భవతి నైనం ఘోషం శృణోతి [8]

తా:- శరీరమంతయు తిరుగు అంతర్యామి, ఉపాంశులైన బ్రహ్మ - ఈ యిద్దరిమధ్యన ఔష్ణ్యము (వేడిమి) ప్రసరించుచున్నది. అతడే పురుషుడు, అతడే అగ్ని, వైశ్వానరుడు. మరొకచోటగూడ ఇదే చెప్పబడినది. ఎవనిచే అన్నము పచనము చేయబడుచున్నదో, ఎవనిచే అన్నము తినబడుచున్నదో అతడే అగ్ని, వైశ్వానరుడు - అని చెవులు మూసుకొన్నప్పుడు వినబడు శబ్దము అతనిదే. ఉత్క్రమింప బోవునప్పుడు (మరణోన్ముఖమైనప్పుడు) ఆ శబ్దము (చప్పుడు) వినబడదు.

మం. శ్లో॥ సవా ఏషపంచధాఽఽత్మానం ప్రవిభజ్య నిహితో గుహాయాం మనోమయః, ప్రాణ శరీరో భారూప స్సత్యసంకల్ప ఆత్మేతి సవా ఏషోఽస్యహృదంతరే తిష్ఠ న్నకృతార్థోఽమన్యతార్థా నశ్నామీ త్యతః స్వానిమాని భిత్త్వోదితః పంచభీ రశ్మిభి ర్విషయానత్తీతి బుద్ధీంద్రియాణి యానీమాన్యేతా న్యస్య రశ్మయః కర్మేంద్రియాణ్యస్య హయా రథ శ్శరీరం మనో నియంతా ప్రకృతమయోఽస్య ప్రతోదనేన ఖ ల్వీరితం పరిభ్రమ తీదం శరీరం చక్రమివ మృతేచ నేదం శరీరం చేతనవ త్ప్రతిష్ఠాపితం ప్రచోదయితా చైషోఽస్యేతి [9]

తా:- ఆ యితడు తనను అయిదు విధములుగా విభజించి హృదయమున ఉంచెను. మనోమయుడు, ప్రాణ మయుడు, ప్రభారూపుడు, సత్యసంకల్పుడు, ఆత్మ అని. అతడు హృదంతరమున ఉండియు కృతార్థుడు కాదను కొన్నాడు. విషయముల ననుభవింపవలెనని తలచినాడు. ఈ పంచరూపములను భేదించుకొని వచ్చిన పంచకిరణములతో విషయముల ననుభవింపదలచెను, బుద్ధీంద్రియనులు (జ్ఞానేంద్రియములు) ఇతని కిరణ (పగ్గ) ములు. కర్మేంద్రియము లితని గుర్రములు. శరీరము రథము - మనస్సే నియంతయైన సారథి. ఇతని తోలుకర్రతో ప్రేరిపింపబడిన ఈ శరీరము చక్రమువలె పరిభ్రమించుచున్నది. మరణమురాగా ఈ శరీరము చేతనము కలిగియుండదు. కాన దీనికితడే ప్రేరకుడు.

మం. శ్లో॥ సవా ఏష ఆత్మేత్యదో వశం నీత ఇవ సితాసితైః కర్మఫలై రభిభూయమాన ఇవప్రతి శరీరం చర త్యవ్యక్తత్వా త్సౌక్ష్మ్యత్వా దదృశ్యత్వా దగ్రాహ్యత్వా న్నిర్మమత్వా చ్చానవస్థోఽకర్తా కర్తేవావస్థితః (10)

తా:- ఈ ఆత్మ దీని వశమయినట్లుగా శుభాశుభ కర్మఫలములచే పీడింపబడునట్లు, ప్రతి శరీరమునందును అవ్యక్తుడు, సూక్ష్ముడు, అదృశ్యుడు, అగ్రాహ్యుడు నిర్మలుడు సగుటవలన అంతము (అవధి) లేనివాడై కర్త కాకపోయినను కర్తవలె ఉండును.

మం. శ్లో॥ సవా ఏష శుద్ధః స్థిరోఽ చలశ్చాఽలేపోఽవ్యగ్రో నిస్పృహః, ప్రేక్షకవ దవస్థితః స్వస్వచరితభుగ్గుణమయేన పటే నాత్మాన మంతర్ధాయావస్థిత ఇత్యవస్థిత ఇతి (11)

తా:- ఈ పరమాత్మ పరిశుద్ధమైనది, స్థిరమైనది, నిశ్చలమైనది, అసంగమైనది, (ఏమియు అంటనిది) అవ్యగ్రమైనది, నిస్పృహమైనది. నాటకమును వీక్షించు ప్రేక్షకుని రీతి యుండునది. తమ తమ కర్మఫలముల ననుభవించునదై, గుణమయమైన వస్త్రముచే నిజస్వరూపమును ఆచ్ఛాదించుకొని యుండునదిగా నున్నది.

తృతీయః ప్రపాఠకః

మం. శ్లో॥ తే హోచు ర్భగవ న్నద్యైవ మ ప్యాత్మనో మహిమానం సూచయ త్యన్యోపరః కోఽయమాత్మా యోఽయం సితాసితైః కర్మఫలై రభిభూయమాన స్సదసద్యోని మాపద్యత ఇ త్యవాచీం వోర్ధ్వాం వా గతిం ద్వంద్వై రభిభూయమానః పరిభ్రమతీతి కతమ ఏష ఇతి తాన్ హోవాచ (1)

తా:- వారడిగినారు - భగవన్! ఇట్లయినను ఆత్మయొక్క మహిమను సూచించుచునేయున్నది. మరి శుభాశుభ కర్మఫలముచే పీడింపబడుచు సదసద్యోనులను పొందునని, అధోగతిని, ఊర్ధ్వగతిని పొందుచు ద్వంద్వములచే పీడింపబడుచు పరిభ్రమించుచున్నదన్నారే, ఆ మరొక ఆత్మ ఎవరు? అనగా పైని చెప్పుటలో రెండు ఆత్మల విషయము వచ్చినది. ఒక్కడే ఆత్మ అయినచో పరమాత్మ అని, బ్రహ్మమని అనవచ్చును. మరి యీ రెండవ ఆత్మ కర్మఫల భోక్త ఎవరని ప్రశ్న. వారికిట్లన్నాడు—

మం. శ్లో॥ అస్తి ఖల్వన్యోపరో భూతాత్మా యోయం సితా సితైః కర్మఫలై రభిభూయమాన స్సదస ద్యోని మాపద్యత ఇత్యవాచీం వోర్ధ్వాం గతిం ద్వంద్వై రభిభూయమానః పరిభ్రమతి త్యస్యోప వ్యాఖ్యానం పంచతన్మాత్రాణి భూతశబ్దేనోచ్యంతే పంచమహాభూతాని భూతశబ్దేనోచ్యంతేఽథతేషాం య స్సమవాయ శ్శరీర ముక్తమథ యోహ ఖలువావ శరీర మిత్యుక్తం స భూతాత్మే త్యుక్త మథా స్తిత స్యాత్మా బిందురివ పుష్కర ఇతి సవా ఏహోఽభిభూతః ప్రాకృతైర్గుణై రిత్యతోఽభిభూతత్వా త్సంమూఢత్వం ప్రయాత్య సమ్మూఢత్వా దాత్మస్థం ప్రభుం భగవంతం కారయితారం నాపశ్య ద్గుణౌఘై స్తప్య మానః కలుషీకృత శ్చాస్థిర శ్చంచలో లోలుప్యమాన స్సస్పృహో వ్యగ్రశ్చాభిమానిత్వం ప్రయాత ఇ త్యహం స మమేదమిత్యేవం మన్యమానో నిబధ్నా త్యాత్మ నాత్మానం జాలే నేవ ఖచరః కృత స్యానుఫలై రభిభూయమానః పరిభ్రమతీతి (2)

తా:- మరొక భూతాత్మ ఉన్నాడు. ఎవడైతే శుభాశుభ కర్మఫలములచే పీడింపబడువాడై సదసద్యోనుల

పొందును, అధోగతిని ఊర్ధ్వగతిని పొందుచు, ద్వంద్వములచే పీడింపబడుచు, పరిభ్రమించుచున్నాడో, అతని వివరణము చెప్పుచున్నాను. భూతశబ్దమునకు పంచతన్మాత్రలు, పంచమహాభూతములు అర్థము. వాటి సమవాయమే (కలిసినరూపమే) శరీరమనబడును. శరీరమే భూతాత్మ. తామరాకుపైన నీటిబిందువువలె దానిలో ఆత్మ ఉన్నది. అది ప్రకృతి సంబంధమైన (ప్రాకృత) గుణములచే పీడింపబడి నందున మూఢుడగుచున్నాడు. అందుచే ఆత్మస్థుడైన, ప్రభువైన భగవంతుడైన, కారయిత (చేయించువాడగు) అగు ఆత్మను చూడలేడు. గుణములచే తపింపబడుచు, కలుషీకృతుడై, అస్థిరుడై, చంచలుడై, ఆశకలవాడై, కోరికలుకలవాడై, వ్యగ్రుడై అభిమానిత్వమును పొందుచున్నాడు. 'నేను, ఇది నాది' అని తలచుచు, ఆత్మచే ఆత్మను (తనను) కట్టుచున్నాడు. వలచే పక్షివలె స్వకృతమైన కర్మఫలముచే కట్టబడుచు పరిభ్రమించుచున్నాడు.

మం. శ్లో॥ అథాన్యత్రా ప్యుక్తం యః కర్తా సోఽయం వై భూతాత్మా కరణైః కారయితాంతః పురుషోఽథ యథాఽగ్ని నాఽయఃపిండో వాఽభిభూతః కర్తృభిర్హ న్యమానో నానాత్వ ముపై త్యేవం వావ ఖల్వసౌ భూతాత్మాంతఃపురుషే ణాభిభూతో గుణై ర్హన్యమానో నానాత్వ ముపైత్యథ యత్త్రిగుణం చతురశీతి లక్షయోనిపరిణతం భూతగణ మేతద్వై నానాత్వస్యరూపం తాని హవా ఇమాని గుణాని పురుషేణేరితాని చక్రమివ చక్రిణేత్యథ యథాయః పిండే హన్యమానే నాగ్ని రభిభూయ త్యేవం నాభిభూయ త్యసౌ పురుషోఽభిభూయ త్యయం భూతాత్మోపసంశ్లిష్టత్వా దితి (3)

తా:- మరొకచోటకూడ ఈ విషయము చెప్పబడినది. కర్తయే భూతాత్మ. లోపలి పురుషుడు కరణములచే ఇంద్రియములచే, కారయిత (చేయించువాడు) నిప్పుతో నింపిన ఇనుపగోళము కమ్మరులచే కొట్టబడి ముక్కముక్కలగును. అట్లే యీ భూతాత్మ అంతఃపురుషునిచే నిండియుండబడినదై గుణములచే కొట్టబడినదై నానా ప్రకారమగును. త్రిగుణములుకలది, ఎనుబదినాల్గులక్షల జాతులుగానున్న భూత (ప్రాణి) గణము నానాత్వరూపము. ఆ గుణములు పురుషునిచే ప్రేరేపింపబడినవై కుమ్మరిచే చక్రమువలె త్రిప్పబడుచున్నవి. ఇనుపముక్కను కొట్టినపుడు అగ్నికి బాధ లేనట్లుగా ఈ గుణాదులచే ఈ పురుషుడు బాధింపబడడు, కలిసియున్నందున భూతాత్మకే ఆ బాధలు సంక్రమించును.

మం. శ్లో॥ అథాన్యత్రా ప్యుక్తం శరీర మిదం మైథునా దేవో ద్భూతం సంవి ద్ద్యపేతం నిరయ ఏవ మూత్రద్వారేణ నిష్క్రాంత మస్థిభిశ్చితం మాంసేనానులిప్తం చర్మణావబద్ధం విణ్మూత్రపిత్తకఫమజ్జా మేదోవసాభి రన్యైశ్చ మలై ర్బహుభిః పరిపూర్ణం కోశ ఇవ ధనేనేతి (4)

తా:- ఈ దేహము మైథునమువలన పుట్టినది. జ్ఞానరహితమైనది. నరకసమానమైన యోనినుండి వెలువడినది. ఎముకలతో కూడియున్నది. మాంసమయమైనది. చర్మముతో కప్పబడినది. మలమూత్రములు, పిత్తము,

కఫము, మజ్జ, మేదస్సు, క్రొవ్వు, తదితరములైన వివిధ మాలిన్యములతో నిండియున్నది. సంపదతో నిండిన ధన కోశాగారమువలె నున్నది.

మం. శ్లో॥ అథాన్యత్రాప్యుక్తం సంమోహం భయం విషాదో నిద్రా తంద్రీ వ్రణో జరాశోకః క్షుత్పిపాసా కార్పణ్యం క్రోధో నాస్తిక్య మజ్ఞానం మాత్సర్యం వై కారుణ్యం మూఢత్వం నిర్వ్రీడత్వం నికృతత్వ ముద్ధతత్వ మసమత్వమితి తామసాన్విత స్తృష్ణా స్నేహో రాగో లోభోహింసా రతి ర్దృష్టి ర్వ్యాపృతత్వ మీర్ష్యాకామ మవస్థితత్వం చంచలత్వం జిహీర్షార్థోపార్జనం మిత్రానుగ్రహణం పరిగ్రహావలంబోఽనిష్టే ష్వింద్రియార్థేషు ద్విష్టి రిష్టేష్వభిషంగ ఇతి రాజసాన్వితైః పరిపూర్ణ ఏతై రభిభూత ఇత్యయం భూతాత్మా తస్మా న్నానారూపా ణ్యాప్నో తీత్యాప్నోతీతి (5)

తా:- సంమోహము, భయము, విషాదము, నిద్ర, ఆలస్యము, వ్రణము, ముసలితనము, శోకము, ఆకలి, దాహము, లోభము, క్రోధము, నాస్తిక్యము, అజ్ఞానము,. మాత్సర్యము, కారుణ్యము, మూఢత్వము, విర్లజ్జత్వము నికృతత్వము గర్వము, అసమానత, అను తామసగుణములతో కూడినవారై, కుదురుగాలేకపోవుట, చంచలత్వము, హరింపకోరిక, ధనార్జనము, మిత్రుల ననుగ్రహించుట, చేరినవారి కాధారమగుట, ఇష్టముకాని ఇంద్రియార్థములందు ద్వేషము, ఇష్టమైనవాటియందాసక్తి- అను రాజస గుణములతోకూడినవారై, వీటిచే పరిపూర్ణులై ఆ వీటిచే కప్పబడుచు ఈ భూతాత్మ ఉండును. కాన నానారూపములను పొందుచునేయుండును. సత్యము.

చతుర్థః ప్రపాఠకః

మం. శ్లో॥ తేహఖల్వథోర్ధ్వరేతసోఽతివిస్మితా అతి సమేత్యోచు ర్భగ వన్నమస్తేత్వ న్న శ్శాధి త్వ మస్మాకం గతి రన్యా న విద్యత ఇత్యస్య కోఽతిథి ర్భూతాత్మనోయేనేదం హిత్వా త్మన్యేవ సాయుజ్య ముపైతి తాన్‌హోవాచ (1)

తా:- అంతట నా ఊర్ధ్వ రేతస్కులైన మునులు అతివిస్మితులై ఏకకంఠముగా అడిగిరి-భగవన్ నమస్తే నీవు మమ్ము శాసించుము. నీవే మాకు గతి. మరొక గతిలేదు. ఈ భూతాత్మకు గతి యేమున్నది? దేనిచే ఈబాధను వదలి ఆత్మయందు సాయుజ్యమును పొందును? అనగా వారలగూర్చి పలికెను.

మం. శ్లో॥ అథాన్యత్రాప్యుక్తం మహానదీషూర్మయఇవ నివర్తక మస్య యత్పురాకృతం సముద్ర వేలేవ దుర్నివార్య మన్య మృత్యోరాగమ సం సదసత్ఫలమయైర్హి పాశైః పశురివ బద్ధం బంధనస్థస్యేవాస్వాతంత్ర్యం యమవిషయస్థ ఇవబహుభయావస్థం మది

రోన్మత్త ఇవామోద మదిరోన్మత్తం పాప్మనాగృహీతఇవ భ్రామ్యమాణం మహోరగదష్ట ఇవ విపద్దష్టం మహాంధకారఇవ రాగాంధ మింద్రజాల మివ మాయామయం స్వప్న ఇవ మిథ్యా దర్శనం కదళీగర్భ ఇవాసారం నట ఇవ క్షణవేషం చిత్రభిత్తిరివ మిథ్యా మనోరమ మిత్యథోక్తమ్, శబ్దస్పర్శాదయో యేఽర్థా అనర్థాఇవ తే స్థితాః, యేషాం సక్తస్తు భూతాత్మా న స్మరేచ్ఛ పరంపదమ్ [2]

తా:- పూరాకృతమే మహానదులందు కెరటములవలె వీనికి నివారించునది; సముద్రపు చెలియలికట్టవలె దుర్నివార్యమైనది. ఇతనికి మృత్యువుయొక్క ఆగమనము; సదసత్ఫలములను పాశములచే పశువువలె బద్ధుడైన, బంధనస్థునికివలె స్వాతంత్ర్యములేని, యముని దృష్టిలో పడినవాడువలె ఎక్కువ భయనుతోకూడిన కల్లుచే ఉన్మత్తునివలె మత్తుడైన, పాపముచే గ్రహింపబడిన వాడువలె భ్రమచెందుచున్న (తిరుగుచున్న) సర్పదష్టునివలె ఆపత్తులతో కూడిన కటిక చీకటివలె రాగముచే అంధుడైన, ఇంద్రజాలమువలె మాయామయమైన, స్వప్నమువలె మిథ్యాదర్శనమైన (దర్శనము నిజముకాని) అరటి స్తంభమువలె సారములేని, నటుడువలె క్షణమునకొక వేషముకల, చిత్రమైన గోడవలె చూపుచెంగుగానున్న వాడు. శబ్ద స్పర్శాది విషయములే ఇతనికి అనర్థములు. వాదిలో ఆసక్తి కలిగి భూతాత్మ పరమ పదమును స్మరించదు.

మం. శ్లో॥ అయం వావ ఖల్వస్య ప్రతినిధి ర్భూతాత్మనో య దేవ విద్యాధిగమ స్స్వధర్మ స్యాను సరణం స్వాశ్ర మేష్వేవానుక్రమణం స్వధర్మ ఏవ సర్వం ధత్తే స్తంభశాఖే చేతరాణ్య నేనోర్ధ్వ భాగ్భవత్యన్య థాధః పత త్యేష స్వధర్మోఽభిహితో యో వేదేషు న స్వధ ర్మాతిక్రమే ణాశ్రమీ భవత్యాశ్ర మేష్వేవావస్థిత స్తపస్వీ చేత్యుచ్యత ఏత ద ప్యుక్తం నాతపస్కస్యాత్మ జ్ఞానాధిగమః కర్మ శుద్ధిర్వేత్యేవం హ్యాహ, "తపసా ప్రాప్యతే సత్వం సత్వా త్సంప్రాప్యతే మనః। మనసా ప్రాప్యతే త్వాత్మా హ్యాత్మా ప్యానని వర్తత" ఇతి [3]

తా:- ఈ భూతాత్మకు ఇదే ప్రతిక్రియ, విద్యాభ్యాసము స్వధర్మాను సరణము, స్వాశ్రమానుక్రమణమున్ను, స్వధర్మమే సర్వమును ధరించును. దీనిచే ఊర్ధ్వలోకములను పొందును, మరొక విధముగానున్నచో - అధఃపతనమునందును. వేదములందు విహితమైనదే స్వధర్మము. స్వధర్మాతిక్రమణముచే ఆశ్రమవంతుడుకాడు. ఆశ్రమమందున్న వాడే తపస్వి అనబడును. ఇదే చెప్పబడినది. తపస్సులేనివానికి ఆత్మజ్ఞానప్రాప్తిలేదు; కర్మశుద్ధిలేదు. తపస్సుచే సత్వము, సత్వముచే మనస్సు, మనస్సుచే ఆత్మ, పొందబడును. ఆత్మప్రాప్తిచే ఇక నివర్తించదు.

మం. శ్లో॥ (అత్రైతే శ్లోకా భవంతి) "యథా నిరింధనో వహ్ని స్స్వయోనా వుపశామ్యతి। తథా వృత్తిక్షయా చ్చిత్తం స్వయోనా వుపశామ్యతి॥ స్వయోనావుపశాంతస్య మనస స్సత్య

కామినః। ఇంద్రియార్థా విమూఢస్యానృతాః కర్మవశానుగాః॥ చిత్తమేవ హి సంసార స్తత్ప్రయత్నేన శోధయేత్। యచ్చిత్త స్తన్మయోభవతి గుహ్యమేత త్సనాతనమ్॥ చిత్తస్య హి ప్రసాదేన హంతి కర్మ శుభాశుభమ్। ప్రసన్నాత్మాఽఽత్మని స్థిత్వా సుఖ మవ్యయ మశ్నుతే॥ సమాసక్తం యథాచిత్తం జంతోర్విషయగోచరే। యద్యేవం బ్రహ్మణి స్యాత్త త్కోన ముచ్యేత బంధనాత్॥ మనో హి ద్వివిధం ప్రోక్తం శుద్ధం చాశుద్ధ మేవచ/అశుద్ధం కామసంకల్పం శుద్ధం కామవివర్జితమ్॥ లయవిక్షేప రహితం మనః కృత్వా సునిశ్చలమ్। యదా యా త్యమనీభావం తదా తత్పరమం పదమ్॥ తావదేవ నిరోద్ధవ్యం హృదియావత్క్షయంగతమ్। ఏతత్ జ్ఞానంచ మోక్షంచ శేషాస్తు గ్రంథవిస్తరాః। సమాధినిర్ధూతమలస్య చేతసో నివేశిత స్యాత్మని యత్సుఖంభవేత్। న శక్యతే వర్ణ యితుం గిరా తదా స్వయం తదంతఃకరణేన గృహ్యతే। అప అప్స్వగ్ని రగ్నౌ వావ్యోమ్ని వ్యోమ న లక్షయేత్। ఏవ మంతర్గతం చిత్తం పురుషః ప్రతిముచ్యతే॥ మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః। బంధాయ విషయా సక్తం ముక్త్యై నిర్వి షయం స్మృత॥ మితి. అథ యథేయం కౌత్సాయని స్తుతిః, త్వం బ్రహ్మ త్వంచ వై విష్ణు స్త్వం రుద్ర స్త్వం ప్రజాపతిః, త్వమగ్ని ర్వరుణో వాయు స్త్వమిన్ద్ర స్త్వం నిశాకరః, త్వం మను స్త్వం యమశ్చ త్వం పృథివీ త్వ మథాచ్యుతః, స్వార్థేస్వాభా వికేఽర్థేచ బహుధా తిష్ఠసే దివి। విశ్వేశ్వర నమస్తుభ్యం విశ్వాత్మా విశ్వకర్మకృత్॥ విశ్వభుగ్విశ్వమాయ స్త్వం విశ్వక్రీడారతి ప్రభుః। నమ శ్శాంతాత్మనే తుభ్యం నమో గుహ్యతమాయచ॥ అచింత్యాయాప్రమేయాయ అనాది నిధనాయ చేతి [4]

తా:- ఇచ్చటనే శ్లోకములున్నవి. కట్టెలులేని అగ్ని తన కారణమందే ఉపశమించును. అట్లే చిత్తవృత్తి క్షయము వలన చిత్తముపశమించును. ఉపశాంతమైన మనస్సునకు ఇంద్రియార్థములు సత్యకాములగును. మూఢునకు ఇంద్రియార్థములు కర్మ వశానుగములగును. చిత్తమే సంసారము. కాన దానిని ప్రయత్నించి శోధించవలెను. దేనిపై చిత్తముండునో తన్మయుడగునన్నది పురాతన సత్యము. చిత్తము నిర్మలమగుచో శుభాశుభకర్మను పోగొట్టును. నిర్మలాత్మయైనవాడు ఆత్మయందుండి అవ్యయమైన సుఖమును పొందును. చిత్తవిషయములందాసక్తమైనట్లు బ్రహ్మయం దాసక్తమైనచో బంధముక్తుడు కానివాడెవడు? మనస్సు రెండు విధములు. కామసంకల్పము అశుద్ధము, కామవివర్జము శుద్ధమును. మనస్సును లయవిక్షేప రహితముగాను నిశ్చలముగానుచేసి, అమనీభావమునెపుడు చెందునో అప్పుడే పరమపదమును పొందును. మనస్సును విషయములు క్షయమగు నంతవరకు నిరోధింపవలెను. ఇదే జ్ఞానము, ఇదే మోక్షము. తక్కినదంతయు గ్రంథవిస్తారము మాత్రమే. సమాధిచే మలమును పోగొట్టి, ఆత్మయందుంచబడిన చిత్తమున

కల్గు సుఖము వాక్కుచే చెప్పనలవికానిది. అది స్వయము అంతః కరణముచేతనే గ్రహింపబడును. నీరు నీటిలోను, అగ్ని అగ్నిలోను, ఆకాశమాకాశములోను వేరుగా గుర్తింపబడదు. అట్లే అంతర్గతమైన చిత్తముగల పురుషుడు ముక్తినందును. మనుష్యులకు బంధమోక్షములకు మనస్సే కారణము. విషయాసక్తమైన మనస్సు బంధము కల్గించగా, నిర్విషయమైన మనస్సు ముక్తిని కల్గించును. కౌత్సాయిని స్తుతియిది. నీవే బ్రహ్మవు, నీవే విష్ణువవు, నీవే రుద్రుడవు, ప్రజాపతివి, అగ్నివి, వరుణుడవు, వాయువవు, ఇంద్రుడవు, చంద్రుడవు, మనువవు, యముడవు, భూమివి అచ్యుతుడవు, స్వార్థము, స్వాభావికములైన అర్థమున ఉన్నావు. విశ్వేశ్వరుడవు, విశ్వాత్మవు, విశ్వ కర్మకరుడవు, విశ్వభుక్కువు, విశ్వమాయుడవు, విశ్వ క్రీడారతివి, ప్రభువవైన నీకు నమస్కారము. శాంతాత్ముడవు. గుహ్యతము డవు, అచింత్యుడవు, అప్రమేయుడవు, అనాదినిధనుడవైన నీకు నమస్కారము.

మం. శ్లో॥ తమో వా ఇద మేక మాస, తత్పశ్చా త్తత్పరేణేరితం విషయత్వం ప్రయా త్యేత ద్వై రజసో రూపం। తద్రజః ఖల్వీరితం విషయత్వం ప్రయా త్యేత ద్వై తమసోరూపం। తత్తమః ఖల్వీరితం తమస స్సంప్రాస్రవ త్యేతద్వై సత్త్వస్యరూపం। తత్సత్త్వమేవేరితం తతో రసః సంప్రాస్రవ త్సోఽంశోఽయం యశ్చేతన మాత్రః। ప్రతిపూరుషం క్షేత్రజ్ఞ స్సఙ్కల్పాధ్యవసాయాభిమానలింగః ప్రజాపతి స్తస్య ప్రోక్తా అగ్ర్యా స్తనవో బ్రహ్మ రుద్రో విష్ణు రిత్యథ యో హ ఖలువావాస్య రాజసోఽంశో ఽ సౌ సయో ఽ యం బ్రహ్మథ యో హ ఖలు వావాస్య తామసాంశో ఽ సౌ స యో ఽ యం రుద్రోఽథ యోహ ఖలు వావాస్య సాత్వికాంశోఽ సౌ సయోఽయం విష్ణు స్సవా ఏష ఏకధా త్రిధాభూతోఽష్టధై కాదశధా ద్వాదశధా పరిమితధా చోద్భూత ఉద్భూతత్వాద్భూతేషు చరతి ప్రతిష్ఠా సర్వభూతానామధిపతి ర్బభూవేత్యసావాత్మాఽంతర్బహిశ్చాం తర్బహిశ్చ [౫]

తా:- తమస్సొకటే ఉండెను. అది మరొకదానిచే ప్రేరేపించబడి విషయత్వమును పొందినది, అదే రజస్సు. అది ప్రేరేపింపబడి తమోరూపమునందినది. ఆ తమస్సు ప్రేరేపింపబడి సత్వరూపమునందినది. ఆ సత్వము ప్రేరేపింప బడి రసమైనది. అదే అంశము. అదే చేతనము కల్గి ప్రతి పురుషునందు సంకల్ప, అధ్యవసాయ, అభిమానములు చిహ్న ముగా కల్గి క్షేత్రజ్ఞుడైనది. ప్రథముడు ప్రజాపతి. అతని శ్రేష్ఠమైన తనువులే బ్రహ్మవిష్ణురుద్రులు. అతని రాజసాంశయే బ్రహ్మ, తామసాంశయే రుద్రుడు, సాత్వికాంశయే విష్ణువు, అతడే ఒకే విధముగా, ముప్పిధములుగా, ఎన్మిది విధము లుగా పదునొకండు విధములుగా, పంద్రెండు విధములుగా అపరిమిత విధములుగానై ఉద్భూతుడైనందున భూతము లందు చరించుచున్నాడు. సర్వభూతములకు అధిపతియైనాడు. ఇట్లే ఆత్మయే లోపల, బయట అంతట ఉన్నాడు.

పఞ్చమః ప్రపాఠకః

మం. శ్లో॥ ద్విధా వా ఏష ఆత్మానం బిభర్త్యయం యః ప్రాణో యశ్చా సా వాదిత్యోఽథ ద్వౌవా ఏతా వాస్తాం పంచధా నామాంతర్బహి శ్చా హోరాత్రే తౌ వ్యావర్తతే

అసౌవా ఆదిత్యో బహిరాత్మాంతరాత్మా ప్రాణో బహిరాత్మగత్యాంతరాత్మానాను మీయతే గతి రిత్యేవం హ్యా హ యః కశ్చిద్విద్వా నపహతపాప్మాఽధ్యక్షోఽవదాత మనా స్తన్నిష్ఠ ఆ వృత్త చక్షు సోఽంతరాత్మాఽగత్య బహిరాత్మనోఽనుమీయతే గతి రిత్యేవం హ్యా హాథయ ఏషోఽ న్తరాదిత్యే హిరణ్మయః పురుషో యః పశ్యతి మాం హిరణ్యవత్స ఏషోఽంతరే హృత్పుష్కర ఏవాశ్రితోఽన్న మత్తి [1]

తా - ఇతడు తనను రెండు విధములుగా భరించుచున్నాడు - ప్రాణము ఆదిత్యుడు అని ఈ రెండును అయిదు విధములైనవి అహస్సు రాత్రియు సూర్యుని బహిరాత్మ అంతరాత్మలు ప్రాణము బహిరాత్మగతిచే అంతరాత్మ అను మేయింపబడుచున్నది ఒకానొక విద్వాంసుడు పాపములేనివాడు అధ్యక్షుడు స్వచ్ఛమైన మనస్సుకలవాడు అదే నిష్ఠగాకలవాడు ఆ వృత్తచక్షుడై అంతరాత్మయై బహిరాత్మయొక్క గతినూహించును ఆదిత్యునిలో హిరణ్మయ పురుషుడు నన్ను హిరణ్యమువలె చూచువాడు అతడే హృత్పుష్కరము నాశ్రయించి అన్నమును భుజించుచున్నాడు.

మం శ్లో అథ య ఏషోఽంతరే హృత్పుష్కరఏవాశ్రి తోఽన్న మత్తి స ఏషోఽగ్నిర్దివి శ్రిత స్సౌరః కాలాఖ్యోఽదృశ్య స్సర్వభూతాన్న మత్తి కః పుష్కరః కి మయం వేదం వావ తత్పుష్కరం యోఽయ మాకాశోఽస్యేమా శ్చతస్రో దిశ శ్చతస్ర ఉపదిశ స్సంస్థా అయ మర్వాగగ్నిః పరత ఏతౌ ప్రాణాదిత్యా వేతావుపాసీతోమిత్యక్షరేణ వ్యాహృతిభి స్సావిత్ర్యా చేతి [2]

తా - ఎవడు లోపల హృత్పుష్కరమందాశ్రయించి అన్నభోక్తయైయున్నాడో అతడే అగ్ని ఆకాశము నాశ్రయించి సూర్యుడు కాలమను పేరుకల్గి అదృశ్యుడై సర్వభూతాన్నమును భుజించుచున్నాడు ఆ పుష్కరమేది? ఆకాశమే పుష్కరము ఈ దిక్కులు నాల్గు నాల్గువిదిక్కులు సంస్థ క్రిందిది అగ్ని పరత్ర ఉన్నవి ప్రాణాదిత్యులు వీటి నుపాసించవలెను ఓం అను అక్షరముతోను వ్యాహృతులు- భూ భువ సువః - అనువానితోను సావిత్రితోను- గాయత్రితోను ఉపాసించవలెను

మం శ్లో ద్వేవావ బ్రహ్మణో రూపే మూర్తంచామూర్తం చాథ యన్మూర్తం తదసత్యం యదమూర్తం తత్సత్యం తద్బ్రహ్మ యద్బ్రహ్మ తజ్జ్యోతిర్యజ్జ్యోతిస్స ఆదిత్య స్సవా ఏష ఓ మిత్యేతదాత్మా త్రేధాత్మానం వ్యకురుత ఓ మితి తిస్రో మాత్రా ఏతాభి స్సర్వమిదమోతం ప్రోతం చైవాస్మి న్ని త్యేవం హ్యాహైతద్వా ఆదిత్య ఓమిత్యేవం ధ్యాయం స్తథాఽఽత్మానం యుంజీతేతి [3]

తా - బ్రహ్మకు మూర్తము అమూర్తము అని రెండు రూపములు మూర్తమైనది- మూర్తికలది అసత్యము

అమూర్తమైనది సత్యమైనది అదే బ్రహ్మ. అదే జ్యోతి, అదే ఆదిత్యుడు. అతడే ఓం అని ఆత్మకలవాడు. తనను మూడుగా విభజించెను. ఓం అని మూడు మాత్రలు. వీటితోనే జగత్తంతయు ఓతప్రోతమైయున్నది, కాన ఆదిత్యుని ఓం అని ధ్యానించుచు ఆత్మను కలియవలెను.

మం. శ్లో॥ అథాన్యత్రాప్యుక్త మథఖలు య ఉద్గీథ స్సప్రణవో యః ప్రణవస్స ఉద్గీథ ఇత్యసా వాదిత్య ఉద్గీథ ఏష ప్రణవ ఇత్యేవం హ్యా హోద్గీథః ప్రణవాఖ్యం ప్రణేతారం నామ రూపం విగతనిద్రం విజర మమృత్యుం పునః పంచధాజ్ఞేయం నిహితం గుహాయా మిత్యేవం హ్యా హోర్ధ్వమూలం వా అ బ్రహ్మ శాఖా ఆకాశవాయ్వగ్న్యుదక భూమ్యా దయ ఏకేనాత్త మేతద్బ్రహ్మ తత్తస్యై తత్తేయ దసా వాదిత్య ఓ మిత్యేతదక్షరస్య చైతత్తస్మాదోమి త్య నైనైతదుపాసీతాజస్రమిత్యేకో౽రసం బోధయాత ఇత్యేవం హ్యా హైతదేవాక్షరం పుణ్యమేత దేవాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్ [4]

తా:- ఉద్గీథమే ప్రణవము, ప్రణవమే ఉద్గీథము, ఈ ఆదిత్యుడే ఉద్గీథము, అతడే ప్రణవము. ప్రణవాఖ్యుని, ప్రణేతను, నామరూపుని, నిద్రలేనివానిని, జరలేనివానిని, మృత్యువులేనివానిని, శరీరమున ఉన్నవానిని తిరిగి పంచవిధముగా జ్ఞేయునిగా చెప్పుచున్నారు. ఊర్ధ్వమూలుడు- ఆకాశ, వాయు, అగ్ని ఉదక, భూమి, రూపమున ఉన్నవాడు - అతడే బ్రహ్మ. ఓం అను అక్షరరూపమే ఆదిత్యుడు. కాన ఓం అనియే ఎల్లప్పుడును ఉపాసించవలెను. ఈ అరసమును తెలిసికోవలెను. పుణ్యమైన ఈ అక్షరమును తెలిసికొన్నచో ఎవడేది కోరునో అది లభించును.

మం. శ్లో॥ అథాన్యత్రా ప్యుక్తం స్వనయ త్యేషాన్య తనూ ర్యా ఓ మితి స్త్రీపు న్నపుంసకమితి లింగవత్యేషాథాగ్ని ర్వాయు రాదిత్య ఇతిభాస్వత్యేషాథ బ్రహ్మ రుద్రో విష్ణురిత్యధిపతి రిత్యేషాథ గార్హ్యపత్యో దక్షిణాగ్ని రాహవనీయ ఇతి ముఖవత్యేషాథ ఋగ్యజుస్సామేతి విజానాత్యేషాథ భూర్భువస్స్వరితి లోకవత్యేషాథ భూతం భవ్యం భవిష్యదితి కాలవత్యేషాథ ప్రాణో౽గ్ని స్సూర్యఇతి ప్రతాపవత్యేషాథాన్న మాప శ్చంద్రమా ఇత్యాప్యాయనవత్యేషాథ బుద్ధిర్మనో౽హంకార ఇతి చేతనవత్యేషాథ ప్రాణో౽పానోవ్యాన ఇతి ప్రాణవత్యేకే త్యజామిత్యు క్తైతాహప్రస్తోతార్పితా భవతీత్యేవం హ్యాహైత ద్వై సత్యకామపరం చాపరంచ యదోమిత్యేతదక్షర మితి [5]

తా:- ఓం అన్నది ఇతని తనువని మోషించుచున్నది. ఇది స్త్రీ పున్నపుంసకమని లింగవతి; అగ్ని, వాయువు, ఆదిత్యుడు అని భాస్వతి (కాంతికలది); బ్రహ్మ, రుద్రుడు, విష్ణువు అని అధిపతి; గార్హపత్యము, దక్షిణాగ్ని,

ఆహవనీయము అని ముఖవతి (ముఖముకలది); ఋక్కు, యజుస్సు, సామ అని జ్ఞానము కలది, భూః, భువః, సువః అని లోకవతి; భూతము, భవ్యము, భవిష్యత్తు అని కాలవతి; ప్రాణము, అగ్ని, సూర్యుడు అని ప్రతాపముకలది: అన్నము, నీరు, చంద్రుడు అని ఆప్యాయనవతి; బుద్ధి మనస్సు, అహంకారము అని చేతనవతి; ప్రాణము, అపానము వ్యానము అని ప్రాణవతి; అది ఒక్కటే ప్రస్తోత, అర్పిత అగుచున్నది. ఈ ఓం అను అక్షరము సత్యకామ పరము, అపరమును.

మం. శ్లో॥ అథ వ్యాత్తంవా ఇద మాసీ త్సత్యం ప్రజాపతి స్తప స్తప్త్వా అనువ్యాహర ద్భూర్భువ స్వరిత్యేషా హాథ ప్రజాపతే స్స్థవిష్ఠా తనూ ర్యా లోకవతీతి స్వరి త్యస్యాః శిరో నాభిర్భువో భూః పాదా ఆదిత్య శ్చక్షురాయ త్తః పురుషస్య మహతో మాత్రా శ్చక్షుషా హ్యయం మాత్రా శ్చరతి సత్యంవై చక్షురక్షిణ్యుపస్థితోహి పురుష స్సర్వార్థేషు వద త్యే తస్మా ద్భూర్భువస్వరిత్యుపాసీ తాన్నం హి ప్రజాపతి ర్విశ్వాత్మా విశ్వచక్షు రివోపాసితో భవతీత్యేవం హ్యాహైషా వై ప్రజాపతే ర్విశ్వభృత్తనూ రేతస్యా మిదం సర్వ మంతర్హిత మస్మింశ్చ సర్వస్మి న్నేషాంతర్హి తేతి తస్మా దేషోపాసీతేతి [6]

తా:- ప్రజాపతి తపస్సుచేసి భూర్భువస్వః అని పలికెను: అదే ప్రజాపతియొక్క లోకవతియైన పెద్ద తనువు. స్వర్లోకము శిరస్సు, భువర్లోకమునాభి, భూలోకము పాదములు, ఆదిత్యుడు చక్షువులైనాడు. ఆ మహత్పురుష నికి చక్షస్సుచే మాత్రలు, ఇతడు మాత్రలుగా చరించును. సత్యమేకన్నులు. కన్నునందుపస్థితుడే పురుషుడు సర్వార్థము లందు పల్కును. కాన భూర్భువస్వః అని ఉపాసించవలెను. అన్నమే ప్రజాపతి, విశ్వాత్మ. విశ్వచక్షువుగా ఉపాసించ బడినవాడగును. ఇదే ప్రజాపతియొక్క విశ్వభృత్తైన శరీరము. దీనియందే విశ్వమంతయు అంతర్హితమైనది. ప్రపంచ మందంతట నీ శరీరమంతర్హితమైనది. కాన ఈ శరీరము నుపాసించవలెను.

మం. శ్లో॥ తత్సవితుర్వరేణ్య మిత్యసౌ వా ఆదిత్య స్సవితా సవా ఏవం ప్రవరణాయ ఆత్మ కామేనేత్యాహు ర్బ్రహ్మ వాదినోఽథభర్గో దేవస్య ధీమహీతి సవితావై దేవస్థి తాయోఽస్య భర్గః కం సంచింతయామిత్యా హు ర్బ్రహ్మవాదినోఽథ ధియో యోనః ప్రచోదయాదితి బుద్ధయో వై ధియ స్తాయోఽస్మాకం ప్రచోదయాదిత్యా హుర్బ్రహ్మవాదినోఽథ భర్గ ఇతి యోహవా అస్మి న్నాదిత్యే నిహిత స్తారకేఽక్షిణి చైష భర్గాఖ్యో భాభి ర్గతి రస్య హీతి భర్గో భర్జతి వైష భర్గ ఇతి రుద్రో బ్రహ్మవాది నోఽథ భర్గ ఇతి భాసయ తీమా న్లోకా నితి రంజయతీమాని భూతాని గచ్ఛత ఇతి గచ్ఛ త్యస్మి న్నాగచ్ఛత్యస్యా ఇమాః ప్రజా స్తస్మా ద్భారకత్వా ద్భర్గశ్శ్రత్రూం త్సూయమానత్వా త్సూర్య స్సవనా త్సవితాదానా దాదిత్యః పవనా త్పావమానోఽ

థాయోఽథాయనా దాదిత్య ఇత్యేవం హ్యాహ ఖల్వాత్మనాత్మాఽమృతాఖ్య శ్చేతామంతా గంతా స్రష్టాఽనందయితా కర్తా వక్తా రసయితా ఘ్రాతా స్పర్శయితాచ విభువిగ్రహే సన్నివిష్టా ఇత్యేవం హ్యాహాథ యత్ర ద్వైతీభూతం విజ్ఞానం తత్రహి శృణోతి పశ్యతి జిఘ్రతీతి రసయతేచైవ స్పర్శయతి సర్వమాత్మా జానీతేతి యత్రా ద్వైతీభూతం విజ్ఞానం కార్య కారణనిర్ముక్తం నిర్వచన మనౌపమ్యం నిరుపాఖ్యం కిం తదంగవాచ్యమ్ [7]

తా:- బ్రహ్మవాదులు తత్సవితుర్వరేణ్యంఅన్నది ఆదిత్యుడు సవిత, ఆతడే ఆత్మకామునిచే ప్రపరణమున గునన్నారు. ఇక భర్గోదేవస్య దీమహి అని సవిత. ఇతనికి భర్గుడు ఎవరిని తలంచుమన్నారు. ఇక ధియోయోనః ప్రచోదయాత్ అని ధియః అనగా బుద్ధులు. అవి మమ్ము ప్రేరేపించుగాక, అన్నారు. భర్గః అనగా ఆదిత్యునియందు కంటిలో కనుపాపవలె ఉన్నవాడు. భర్గుడనగా కిరణములచే గమనము కలవాడని, భయపెట్టువాడు కనుక భర్గుడని,రుద్రుడని; ఈ లోకములను ప్రకాశింపజేయువాడు, రంజింపజేయువాడు, ఈ భూతములు వెళ్ళుచున్నవని, ఇతనియందు లీనమగుచున్నవని, ప్రజలితని కొరకు వచ్చుచున్నారని, భారముకలవాడు కనుకను భర్గుడను పేరువచ్చినది. శత్రువులను చంపువాడు కనుక సూర్యుడు, ప్రజలను కనుచు కనుకసవిత, ఆదానము (గ్రహించుట) చేయువాడు కనుక ఆదిత్యుడు, పవిత్రము చేయువాడు కనుక పావమానుడు ఆత్మ అమృతుడు, చేత (జ్ఞానముకలవాడు) మంత (మననము చేయువాడు) గంత (పొందువాడు) స్రష్ట, ఆనందయిత, కర్త, వక్త, రసయిత, ఘ్రాత (వాసన చూచువాడు) స్పర్శయిత,ఇవన్నియు విభు విగ్రహమున సన్నివిష్టములైయున్నవి. రెండుగా తెలిసికొన్నపుడు-వినుచున్నాడు, చూచుచున్నాడు, వాసన చూచుచున్నాడు, రుచి చూచుచున్నాడు, స్పర్శ తెలిసికొనుచున్నాడు, సర్వముసు ఆత్మ తెలిసికొనుచున్నాడు అని. అద్వైతమైన విజ్ఞానము కార్యకారణ నిర్ముక్తమై చెప్పశక్యముకానిదై ఔపమ్యరహితమై ఉన్నపుడు దానినేమనవలెను?

మం. శ్లో॥ ఏష హి ఖల్వాత్మేశాన శ్శంభు ర్భవో రుద్రః ప్రజాపతి ర్విశ్వసృ డ్ఢిరణ్యగర్భ స్సత్యం ప్రాణో హంస శ్శాస్తా విష్ణు ర్నారాయణోఽర్క స్సవితా దాతా సమ్రా డింద్రఇందు రితి య ఏష తపత్యగ్నినా పిహిత స్సహస్రాక్షేణ హిరణ్మయేనానందే నైష వావ విజిజ్ఞాసితవ్యో ఽ న్వేష్టవ్య స్సర్వభూతేభ్యో ఽ భయం దత్వారణ్యం గత్వాథ బహిః కృతేంద్రియార్థాన్ స్వశరీరా దుపలభతేఽథైన మితి, విశ్వరూపం హరిణం జాతవేదసం పరాయణం జ్యోతి రేకం తపంతమ్, సహస్రరశ్మిశ్శతధావర్తమానః ప్రాణః ప్రజానా ముదయత్యేష సూర్యః [8] [మైత్రాయణ్యుపనిషత్సమాప్తా]

తా:- ఇతడే ఆత్మ. ఈశానుడు, శంభుడు, భవుడు, రుద్రుడు, ప్రజాపతి, విశ్వస్రష్ట, హిరణ్యగర్భుడు, సత్యము, ప్రాణము, హంస, శాస్త, విష్ణువు, నారాయణుడు, అర్కుడు, సవిత, దాత, సమ్రాట్టు,ఇంద్రుడు, చంద్రుడు, అని చెప్పబడును. ఇతడే తపింపజేయువాడు. అగ్ని చేతను, సహస్రాక్షుని చేతను, హిరణ్మయుని చేతను కప్పబడి

యుండును. ఇతడే జిజ్ఞాస చేయదగినవాడు, అన్వేషింపదగినవాడు. సర్వభూతములకు అభయమిచ్చి, అరణ్యమునకే ఇంద్రియార్థముల బహిష్కరించి స్వశరీరమునుండియే, ఇతనిని పొందనగును. విశ్వరూపుడు, హరిద్వర్ణ ముకలవాడు జాతవేదసుడు, పరాయణుడు, ఏకజ్యోతిగా వెలుగువాడు, సహస్రరశ్మి శతవిధముల నుండువాడు. ప్రజలకు ప్రాణమై ఈ సూర్యుడు ఉదయించుచున్నాడు. (మైత్రాయణ్యుపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము /మంత్రముపేజీ 18 చూడుము) (ఈ మైత్రాయణ్యుపనిషత్తునకు తాత్పర్యము వ్రాసిన పండితులు: తార్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A., Ph.D; గారు)

కౌషీతకీ బ్రాహ్మణోపనిషత్ - 25

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 12 చూడుము)

శ్లో॥ శ్రీమత్కౌషీతకి విద్యా వేద్య ప్రజ్ఞా మాత్ర పరాక్షరమ్।
ప్రతియోగి వినిర్ముక్త బ్రహ్మమాత్రం విచిన్తయే ॥

ప్రథమోఽధ్యాయః

మం. శ్లో॥ ఓం చిత్రోహవై గార్గ్యాయణి ర్యక్ష్యమాణ అరుణిం వవ్రే సహపుత్రం శ్వేతకేతుం ప్రజి ఘాయ। యాజయేతితం హాసీనం పప్రచ్ఛ గౌతమస్యం పుత్రాస్తి సంవృతం లోకే యస్మిన్నాధా న్య స్యన్ మహో బుద్ధ్వోర్ధ్వ లోకే ధాస్య సీతి। సహోవాచ నాహమేత ద్వేద హంతాచార్యం ప్రచ్ఛానీతి సహపితరమాసాద్య పప్రచ్ఛేతీతి మాప్రాక్షీ త్కథం బ్రువాణీతి సహోవాచాహ మప్యేతన్న వేద। సదస్యేవ వయం స్వాధ్యాయ మధీత్య హరామహే యన్నః పరే దద త్యే హ్యుభౌ గమయిష్యావ ఇతి। సహ సమిత్పాణి శ్చిత్రం గార్గ్యాయణిం ప్రతిచక్రామోపా యానీతి తం హోవాచ। బ్రహ్మార్ఘోఽసి గౌతమ యో మాముపా గా దేహి త్వా జ్ఞప యిష్యామీతి॥ [1]

తా:- చిత్రనామధేయుడగు గార్గ్యాయణి ముని ఒక యజ్ఞమును చేయసంకల్పించి, అరుణియను మహర్షి

వద్దకు వచ్చి యాచించెను. ఆరుణిమహర్షి తన వెంటనున్న తన పుత్రుడగు శ్వేతకేతువును ఆ యజ్ఞమును నిర్వహించు మని ఆజ్ఞాపించెను. అప్పుడు గార్గ్యాయణి ముని "ఓ గౌతమపుత్రా! శ్వేతకేతూ! ఊర్ధ్వలోకమునకు నన్ను పంప గలవా? లేక ఊర్ధ్వలోకములకు వెళ్ళు మార్గమును చూపగలవా?" అని వినయముతో ప్రశ్నించెను. శ్వేతకేతువు ఈ విధముగా చెప్పెను "నాకు ఈ విద్య తెలియదు. మా నాన్నగారిని అడిగితెలిసి కొనెదను." శ్వేతకేతువు తన తండ్రి అరుణి (గౌతమ) మహర్షి యొద్దకు వెళ్ళి ఈ విషయమును వివరించెను. అరుణి మహర్షి "నాకుగూడ ఈ విషయము తెలియదు. వారి గృహములోనే వేదాధ్యయనముచేసి తెలిసికొనుటకు ప్రయత్నించుదము" అని చెప్పి సమిత్పాణియై తన పుత్రునితో చిత్రగార్గ్యాయణిని సమీపించెను. "చిత్ర గార్గ్యాయణీ! నన్ను మీ శిష్యునిగా అంగీకరించుము. వేదాధ్యయనము చేయుదును" అని అరుణిమహర్షి పలికెను. అప్పుడు చిత్రగార్గ్యాయణిమహర్షి, అరుణి (గౌతమ) మహామునితో నిట్లు చెప్పెను. "ఓ గౌతమా! నీవు యథార్థముగా బ్రహ్మజ్ఞానివి. తెలియని విషయమును తెలియదని నిరభిమానముగా పలుకు చున్నావు. నాతో రమ్ము! నీకు అర్థమగునట్లు ప్రవచించెదను."

మం. శ్లో॥ సహోవాచ యేవైకే చాస్మాల్లోకాత్ ప్రయంతి చంద్రమస మేవ తే సర్వేగచ్ఛంతి, తేషాం ప్రాణైః పూర్వపక్ష ఆప్యాయతేఽథాపరపక్షే నప్రజనయ త్యేతద్వై స్వర్గస్య లోకస్య ద్వారం। యశ్చంద్రమా స్తం యత్ ప్రత్యాహ త మతిసృజతే య ఏనం ప్రత్యాహ తమిహ వృష్టిర్భూత్వా వర్షతి। త ఇహ కీటోవా పతంగో వా శకునిర్వా శార్దూలోవా సింహో వా మత్స్యోవా పరశ్వావా పురుషోవా న్యోవై తేషు స్థానేషు ప్రత్యా జాయతే యథాకర్మ యథా విద్యం తమాగతం పృచ్ఛతి కోఽసీతి తం ప్రతి బ్రూయాత్। విచక్షణా దృత వో రేత ఆభృతం పంచదశాత్ ప్రసూతాత్ పిత్ర్యావతస్తనమా పుంసి। కర్తర్యేర యద్ధ్వం పుంసా కర్త్రా మాతరి మాసి షిక్త స్సజాయమాన ఉపజాయమానో। ద్వాదశ త్రయోదశ ఉపమాసో ద్వాదశ త్రయోదశేన పిత్రా సంత ద్విదేఽహం। తవ ఋతవో మర్త్యవ ఆరభధ్వం - తేన సత్యేన తపసర్తు రస్మ్యృర్తవోఽస్మికోఽసి త్వమసీతి త మతిసృజతే॥ (2)

తా:- చిత్రగార్గ్యాయణిముని ఈ విధముగా చెప్పెను. "ఈ ప్రపంచమును విడిచి చంద్రలోకమును చేరిన జీవులు అక్కడ నుండి తిరిగి ప్రయాణము చేయవలసియున్నది. చంద్రలోకము స్వర్గలోకమునకు ద్వారముగానున్నది. శుక్ల పక్షములో చంద్రలోకము చేరినవారు స్వర్గలోకమునకు వెళ్ళుటకు అవకాశము కలదు. కృష్ణపక్షములో చంద్ర లోకము చేరినవారు తిరిగి భూలోకములో జన్మించవలసి యున్నది. ఏ జీవులైతే (పుణ్యకర్మలు చేసియున్నామని) తగిన సమాధానము చెప్పగలరో, ఆ జీవులు మాత్రమే స్వర్గమునకు పోగలరు. పుణ్యకర్మలు తగినంతగా చేయని జీవులు తిరిగి వర్షముద్వారా భూలోకమునకు వచ్చెదరు. వర్షబిందువునుండి భూమికి వచ్చిన జీవులు కీటకముగానో, పక్షిగానో, పతం

గముగానో, పెద్దపులిగానో, సింహముగానో, చేపగానో, క్రూరమృగముగానో, మనుష్యుడుగానో, వారివారి పూర్వకర్మం ననుసరించి జన్మించెదరు. చంద్రలోకమునుండి భూమికి దిగివచ్చిన వెంటనే జీవులను "మీరెవరు?" అని కర్మదేవతలు ప్రశ్నించెదరు. ఈ విధముగా సమాధానము చెప్పవలసియున్నది. "ఓ కర్మదేవతలారా! చంద్రలోకము నుండి దిగి వచ్చితిని. 12వ నెలలోగాని 13వ నెలలోగాని ఉత్తమ రేతస్సులో నన్నుంచుము. మాతృగర్భము నుండి మనుష్యునిగా నన్ను జన్మింపజేయుము".— నేను జన్మించిన పిమ్మట 12 లేక 18వ నెలలో జ్ఞానోపదేశము కావలెను. ఓ ఋతు దేవతలారా! ఈ జ్ఞానమును నాకు ప్రసాదించుడు. ఈ సత్య తపస్సుల వలన నేనుగూడ ఒక ఋతుదేవతనే. నేను ఎవరిని? నేను నీవు ఒక్కటియే. నేనే నీవు. ఇంక ముందుకు సాగుదము.—

మం. శ్లో॥ తమేతం దేవయానం పంథాన మాసా ద్యాగ్నిలోకమాగచ్ఛతి। సవాయులోకం
స వరుణలోకం స ఆదిత్యలోకం స ఇంద్రలోకం స ప్రజాపతిలోకం స బ్రహ్మలోకం।
తస్యహవా ఏతస్య బ్రహ్మలోక స్యారో హ్రదో ముహూర్తాయేష్టిహా విరజా న దీల్యో।
వృక్షస్సాయుజ్యం సంస్థాన మపరాజిత మాయతనం। ఇంద్రప్రజాపతీ ద్వారగోపౌ
విభుం ప్రమితం విచక్షణా సంధ్యమితౌ జాః పర్యంకః ప్రియాచ। మానసీ ప్రతి
రూపాచ్ఛ చాక్షుషి పుష్పాణ్యాదాయా వయతౌ వైచ జగ త్యంబా శ్చాంబా వయవా
శ్చా ప్సరసోఽంబ యా నద్య స్తమిత్థం విదా గచ్ఛంతి। తం బ్రహ్మహాభి ధావత
మమ యశసా విరజాం వాయం పాలయన్నదీం ప్రాపంన వాఽయం జిగిష్యతీతి॥[3]

తా:- (బ్రహ్మలోక మార్గమును గురించి) దేవయాన మార్గములో ప్రయాణమైన జీవుడు (జీవాత్మ) ముందుగా అగ్నిలోకమును చేరుచున్నాడు. ఆ పిమ్మట వాయులోకమునకు, వరుణలోకమునకు, ఆదిత్యలోకమునకు, ఇంద్రలోకమునకు ప్రజాపతి లోకమునకు వరుసగా వెళ్ళి బ్రహ్మలోకమునకు చేరుచున్నాడు. ఆ బ్రహ్మలోకములో "ఆరః"అను ఒక సరస్సు కలదు. అక్కడ "యేష్టిహా"ముహూర్తములు గడుపును. అక్కడ "విరజా"నది (వయస్సును శాశ్వతముచేయునది), "ఈ ల్యః" అను వృక్షము, "సాయుజ్య" మను పట్టణము, "అపరాజిత" అను సౌధము (అజేయ మైనది), కలవు. ఆ సౌధములో ఇంద్రుడు ప్రజాపతి ద్వారపాలకులుగా నుందురు. ఆ భవనములో 'విభు' అను పేరుగల గొప్ప సభావేదికగలదు. అందులో "విచక్షణా" అను పేరుగల తేజోవంతమైన సింహాసనను కలదు. అక్కడ 'అమితౌజాః' అను గొప్ప వాహనము గలదు. 'మానసీ' 'చాక్షుషి' అను పేర్లుగల ఇద్దరు దేవకాంతలు పుష్పములు చేతులతో తీసికొని జగత్తులను చూపుచుందురు. అప్సరసలు, మాతృదేవతలు, నదీమతల్లులు దాసీజనము అక్కడ సహకరించెదరు. అక్కడకు చేరినవారు ఈ బ్రహ్మలోక సుఖమునుభవించెదరు. బ్రహ్మ స్వయముగా వచ్చి ఈ విధముగా చెప్పును "నా ఐశ్వర్యమును దర్శించండి! అనుభవించండి! విరజానదిలో స్నానము చేయండి! మీకు ముసలితనము రాదు."—

మం. శ్లో॥ తం పంచశతా న్య ప్సరసాం ప్రతి ధావంతి శతం మాలా హస్తాశ్శత మాంజన హస్తా

శ్శతం చూర్ణ హస్తాశ్శతం వాసో హస్తా శ్శతం। ఫణా హస్తాస్తం బ్రహ్మాలంకారే ణాలం కుర్వన్తి। స బ్రహ్మాలంకా రేణాలంకృతో బ్రహ్మ విద్వాన్ బ్రహ్మైవాభి ప్రైతి। స ఆగచ్ఛ త్యారం హ్రదం త న్మనసాత్యేతి తమృత్వా సంప్రతి విదోమజ్జంతి। ఆగచ్ఛతి ముహూర్తాన్యేష్టి హాన్త స్మా దపద్రవంతి। స ఆగచ్ఛతి విరజాం నదీం తాం మనసై వా త్యేతి తత్సుకృత దుష్కృతే ధూనుతే తస్య ప్రియా జ్ఞాతయ స్సుకృత ముపయం త్య ప్రియా దుష్కృతం తద్యథా రథేవ। ధావయ న్రథ చక్రే పర్యవేక్షత ఏవమహో రాత్రే పర్యవేక్షత। ఏవం సుకృత దుష్కృతే సర్వాణిచ ద్వంద్వాని స ఏష విసుకృతో విదుష్కృతో బ్రహ్మ విద్వాన్ బ్రహ్మై వా భి ప్రైతి॥ [4]

తా:- (బ్రహ్మలోకానుభవములు) ఆతని దగ్గరకు అయిదు వందలమంది అప్సరసలు వచ్చెదరు. అందులో వంద మంది మధురములగు పండ్లను చేతులతో తెచ్చెదరు. వందమంది సుగంధ లేపనములను తెచ్చెదరు. వందమంది పుష్ప మాలలు తెచ్చెదరు. వందమంది సుగంధ ద్రవ్యములను తెచ్చెదరు. బ్రహ్మగారివలె అక్కడకు చేరినవారిని గూడ అందముగాఅలంకరించెదరు. బ్రహ్మవలె అందముగా ఆనందముగా అలంకరింపబడిన పిమ్మట, బ్రహ్మ సన్నిధానమునకు ప్రయాణమగును. "ఆరః" అను సరస్సు దగ్గరకు చేరును. మనస్సుతోనే ఆ సుందర సరస్సులో స్నానముచేయును. 'యేష్టిహా' అను ముహూర్తములు గడుపును. అక్కడ నుండి ఉత్సాహముతో విరజానదికి (అమరులను చేయునట్టినది) చేరును. విరజానదిలోగూడ, మనస్సుతోనే స్నానము చేయును. అక్కడ పుణ్యములను, పాపములను అన్నిందిని విడిచి పెట్టును. అప్పుడు తన ప్రియమైన బంధువులకు పుణ్యములు చేరును; అప్రియమైనవారికి పాపములు చేరును. రెండు రథచక్రములు పరుగిడిపోయినట్లుగా, పుణ్య పాపములు, సుఖదుఃఖములు మొదలగు అన్ని ద్వంద్వములు అతని నుండి పారిపోవును, అన్ని ద్వంద్వములను విడిచిపెట్టి అతడు బ్రహ్మమును చేరును.—

మం. శ్లో॥ స ఆగచ్ఛతీల్యం వృక్షం తం బ్రహ్మ గంధః ప్రవిశతి స ఆగచ్ఛతి సాయుజ్యం। సంస్థానం తం బ్రహ్మ సప్రవిశతి స ఆగచ్ఛ త్యపరాజిత మాయతనం తం బ్రహ్మ తేజః ప్రవిశతి। స ఆగచ్ఛతీంద్ర ప్రజాపతి ద్వారగోపౌ తావస్మా దప ద్రవత స్స ఆగచ్ఛతి విభు ప్రమితం। తం బ్రహ్మ యశః ప్రవిశతి స ఆగచ్ఛతి విచక్షణా మాసందీం సా ప్రజ్ఞా ప్రజ్ఞయా హి విపశ్యతి స ఆగచ్ఛ త్యమితౌజసం పర్యంకం। తం స ప్రాణ స్తస్య భూతంచ భవిష్యచ్చ పూర్వౌ పాదౌ శ్రీశ్చేరా చాపరౌ బృహద్రథంతరే। అనూచ్యే భద్ర యజ్ఞా యజ్ఞీ యే శీర్షణ్య మృచశ్చ సామానిచ ప్రాచీనా గానం యజూంషి। తిరశ్చీనాని సోమాంశవ ఉప స్తరణ ముద్గీథ ఉప శ్రీ ర్శీ రుప బర్హణం। తస్మిన్ బ్రహ్మాస్తే తమిత్థం విత్పాదే నైవాగ్ర ఆరోహతి తం బ్రహ్మాహ కో ఽసీత తం ప్రతి బ్రూయాత్॥ [5]

తా:- (బ్రహ్మ సింహాసనమునకు చేరుట) ఈల్య అను వృక్షము దగ్గరకు చేరుచున్నాడు. బ్రహ్మయొక్క సుగంధ చైతన్యము ఈతనిలో చేరును. పిమ్మట సాయుజ్యము అను పట్టణమును చేరుచున్నాడు. అక్కడ బ్రహ్మ చైతన్యము ఈతనిలో చేరును. అపరాజిత అను సౌధమును చేరుచున్నాడు. అక్కడ బ్రహ్మ తేజస్సు ఈతనిలో చేరును. పిమ్మట ఇంద్రుడు ప్రజాపతి అను ఇద్దరు ద్వారపాలకులవద్దను చేరును. వారు ప్రీతితో మార్గము నిచ్చెదరు. పిమ్మట 'విభు' అను దివ్య సభావేదికకు చేరును. అక్కడ బ్రహ్మతేజస్సు ఈతనిలో ప్రవేశించును. పిమ్మట విచక్షణ అను బ్రహ్మ సింహాసనమును చేరును. బృహద్రథంతర సామగానములు ముందుకాళ్ళలో వినిపించును, ద్వైత నౌధస గానములు కాళ్ళ వెనుక వినిపించును. వైరూప, వైరాజ, శాక్వర, రైవత ప్రజ్ఞలు ప్రకాశించును. ఆ ప్రజ్ఞలతో సంభాషణలు జరుగునుకి అక్కడ అమితౌజసమను తేజోవంతమగు వాహనము కనిపించును. అది ప్రాణవాయువు. భూత భవిష్యత్తులు దాన్కి ముందు కాళ్ళు. సంపదలు ఆహారములు వెనుక కాళ్ళు. భద్రయజ్ఞాయజ్ఞీయములు రెండు శిరస్సులు, బృహత్ రథంతర సామగానములు రెండు ప్రక్క కర్రలు. యజస్సులు అడ్డముగానుండు చెక్కలు. సోమలతలు క్రిందున్న చాపలు. ఉద్గీథములు మెత్తని దిండ్లు అక్కడ బ్రహ్మగారు ఆసీనులైయుందురు. ఇది తెలిసినవెంటనే బ్రహ్మగారి సమీపమునకు చేరెదరు, అక్కడ బ్రహ్మ "మీరెవరు" అని ప్రశ్నించును. ఈ క్రిందిరీతిగా సమాధానము చెప్పవలసియున్నది.—

మం. శ్లో॥ ఋతు రస్మ్యార్తవోఽ స్మ్యాకాశా ద్యోనే స్సంభూతో హ వై। తత్సం వత్స రస్య తేజో
భూతస్య భూతస్యాత్మ భూతస్య త్వ మాత్మాసి। య స్త్వమసి సోహమస్మీతి తమాహ
కోఽహ మస్మీతి సత్యమితి బ్రూయా త్కిం తత్సత్యమితి। యదన్యద్దేవేభ్యశ్చ ప్రాణే
భ్యశ్చ తత్సదథ యద్దేవాశ్చ ప్రాణాశ్చ। తద్యంత దేతయా వాచాభి వ్యాహ్రియతే
సత్యమిత్యే తావ దిదం సర్వమిదం। సర్వమసీ త్యేవైనం తదాహ తమాహకేన
పౌంస్నాని నామా న్యాప్నోతీతి। ప్రాణేనేతి బ్రూయాత్కేన స్త్రీనామానీతి వాచేతి
కేన నపుంసకనామానీతి। మనసేతి కేన గంధానితి ఘ్రాణేనేతి బ్రూయాత్కేన రూపా
ణీతి చక్షుషేతి కేన శబ్దానితి శ్రోత్రేణేతి। కేనా న్నరసానితి జిహ్వయేతి కేన కర్మాణీతి
హస్తాభ్యామితి కేన సుఖదుఃఖ ఇతి శరీరేణేతి కేనానందం రతిం ప్రజాతిమిత్యు
పస్థేనేతి। కేనేత్యా ఇతి పాదాభ్యామితి కేనధియో విజ్ఞాతవ్యం కామానితి ప్రజ్ఞయేతి
ప్రబ్రూయా త్తమాపో హైవఖలు మే హ్యసావయంతే లోక ఇతి సాయా బ్రహ్మణి
చితి ర్యా వ్యష్టిస్తాం చితిం జయతి తాం వ్యష్టిం వ్యశ్నుతే య ఏవం వేద
య ఏవం వేద [6]

తా:- (అనంత బ్రహ్మముతో సంబంధము) నేను ఋతుదేవతను. ఈ ఋతుధర్మములతో నాకు సంబంధమున్నది. ఆకాశమునుండి శుక్లరూపములో స్త్రీ గర్భములో చేరితిని. సంవత్సర తేజస్సుగా, అన్ని జీవాత్మలవలె ఆత్మ

నుండిని. నీవు సర్వ జీవాత్మలకు ఆత్మవైయున్నావు. నీవలెనే నేనూ ఆత్మనే. అప్పుడు బ్రహ్మ చెప్పెను "నేను ఎవరను?" అప్పుడితడు "నీవు సత్యాత్మవు" అని పలికెను. "సత్యాత్మ అనగా ఎవరు?" "ఇంద్రియదేవతలుకారు. ప్రాణ వాయువుకాదు.— అదియే సత్యము, సత్" ఇదియే సమస్తజగత్తు, నీవుగూడ ఈ జగత్ రూపమైయున్నావు. అప్పుడీ విధముగా పలికెను. "అపో రూపములగు నా పురుషరూపములను నీవెట్లు తెలిసికొంటివి?"— "ప్రాణ వాయువు శ్వాసలవలన తెలిసికొంటిని,"— "స్త్రీ రూపములనెట్లు తెలిసికొంటివి?"— "వాక్కుద్వారా తెలిసి కొంటిని." "నపుంసక రూపములనేరీతిగా తెలిసికొంటివి?"—"మనస్సుద్వారా." "వాసనలెట్లు తెలిసికొంటివి?– "ఘ్రాణేంద్రియము ద్వారా". "రూపములెట్లు తెలిసికొంటివి?"-"నేత్రేంద్రియముద్వారా." "శబ్దములనేరీతిగా తెలిసికొంటివి?"-"శ్రోత్రేంద్రియముద్వారా" "అన్న రసములనే విధముగా తెలిసికొంటివి?" - "జిహ్వేంద్రియముద్వారా" "నీవుచేయుకర్మల నేరీతిగా తెలిసికొంటివి?"— "రెండు హస్తములద్వారా." "సుఖదుఃఖముల నేవిధముగా తెలిసికొంటివి?"– "శరీరముద్వారా." "ఆనందమును, రతి సుఖమును సంతానోత్పత్తిని ఏ రీతిగా తెలిసి కొంటివి?— "ఉపస్థేంద్రియము ద్వారా."— "నడచుట ఎట్లు తెలిసికొంటివి?"— "రెండు పాదములతో" "సంకల్పములను, భావనలను, కోరికలను ఎట్లు తెలిసి కొంటివి?" "బుద్ధి ప్రజ్ఞతో". ఈ జలమయమైన ప్రపంచమంతయు నాయదియే. నీదిగూడ. ఈ సమస్త ప్రపంచము బ్రహ్మమయము. ఈ విషయమును అర్థము చేసికున్నవారు బ్రహ్మమే అగుచున్నారు.

ద్వితీయోఽధ్యాయః

మం. శ్లో॥ ప్రాణో బ్రహ్మేతి హస్మాహ కౌషీతకి స్తస్య హవా ఏ తస్య ప్రాణస్య బ్రహ్మణో మనో భూతా వా క్పరివేష్ట్రృ చక్షుశ్శ్రోత్రం సంశ్రావయితృ తస్మైవా ఏతస్మై ప్రాణాయ బ్రహ్మణ ఏ తా స్స ర్వా దేవతా అయాచమానాయ। బలిం హరంతి తథో ఏవాస్మై సర్వాణి భూతాన్యయాచమానాయైవ బలిం హరంతి య ఏవం వేద। తస్యోపనిషన్నయాచే దితి తద్యథా గ్రామం భిక్షిత్వా। లబ్ధ్వోపవిశేన్నా హమతో దత్త మశ్నీ యామితి య ఏ వైనం పురస్తాత్ ప్రత్యాచక్షీరం స్త ఏవైన ముపమంత్ర యంతే। దదామత ఇత్యేష ధర్మో యాచితో భవ త్యనంతర స్త్వేవైన ముపమంత్ర యంతే దదామత ఇతి। [1]

తా:. (ప్రాణమే బ్రహ్మయను సిద్ధాంతము) "ప్రాణవాయువే బ్రహ్మము" ఇట్లు కౌషీతకి బ్రాహ్మణము చెప్పుచున్నది. ఈ ప్రాణబ్రహ్మమే సంకల్పాత్మకముగా మనస్సు అగుచున్నది; పలుకుటకు వాగింద్రియమగుచున్నది. మరియు గమనించు నేత్రమగుచున్నది; మరియు వినుటకు శ్రవణేంద్రియమగుచున్నది. ప్రాణవాయువే బ్రహ్మమని గుర్తించినవారికి, సర్వదేవతలూ అయాచితముగా వారి వారి సంపదలనిచ్చెదరు. అదే విధముగా ప్రాణ బ్రహ్మమునకు జీవులందరును వారి సంపదల నొసంగి పూజచేసెదరు. ఈ యుపనిషత్తును ఈ విధముగా అర్థము చేసికొన్నవారు

ఏ విధముగను యాచించగూడదు: ఒక గ్రామమును దానముగా గ్రహించి ఆ గ్రామములోనే తినుటకు తిండిలేక పస్తు ఉండవలసివచ్చును. యాచన చేయువారి స్థితి యీ విధముగా నుండును. యాచన చేయక యుండువారు ఎప్పుడూ భాగ్యవంతులే. యాచన చేయనివారిని అందరూ గౌరవించి పోషించెదరు.

మం. శ్లో॥ ప్రాణో బ్రహ్మేతి హస్మాహ పైంగ్యస్తస్య హవా ఏతస్య ప్రాణస్య। బ్రహ్మణో వాక్పరస్తా చక్షు రా గుంధే చక్షుః పరస్తాత్। శ్రోత్ర మారుంధే శ్రోత్రం పరస్తాన్మన ఆరుంధే మనః పరస్తాత్ ప్రాణ ఆరుంధే తస్మైవా ఏ తస్మై ప్రాణాయ బ్రహ్మణ ఏ తాస్స ర్వా దేవతా అయాచమానాయ। బలిం హరంతి తథో ఏ వాస్మై సర్వాణి భూతాన్యయాచ మానాయ బలిం హరంతి। య ఏవం వేద తస్యోపనిషన్న యాచేదితి తద్య థా గ్రామం భిక్షిత్వా। లబ్ధ్వోపవిశే న్నాహ మతో దత్త మశ్నీ యామితి య ఏ వైనం పరస్తాత్। ప్రత్యాచక్షీరం స్త ఏ వైనముపమంత్రయంతే దదామత। ఇత్యేష

ధర్మో యాచితో భవత్యన్య తర స్త్వేవైన ముపమంత్ర యంతే దదామత ఇతి॥ [2]

తా:- ప్రాణమే బ్రహ్మము. ప్రాణ బ్రహ్మమును "పైంగ్యః" అని పలుకుదురు. ఈ ప్రాణ బ్రహ్మము అంతర్యామిగా నున్నది. వాక్కును పలికించుచున్నది. నేత్రమును ప్రకాశింపజేయుచున్నది. శ్రోత్రమును స్పందింపజేయుచున్నది. మనస్సును ప్రాణవంతము చేయుచున్నది. అనగా సర్వమూ ప్రాణబ్రహ్మమే. ఈ ప్రాణ బ్రహ్మమునకు దేవతలందరు వారి దివ్యశక్తులను సమర్పించుకొనుచున్నారు. మరియు జీవులందరు అయాచితముగా వారి వస్తు సామగ్రిని సమర్పించుకొనుచున్నారు. ఈ యుపనిషత్ సిద్ధాన్తమును తెలిసికొన్నవారు ఎప్పుడూ ఎవ్వరిని యాచించరు. ఒక గ్రామములో ఎన్నాళ్ళు తిరిగి యాచించినా భిక్ష లభించలేదు. అదే వ్యక్తి ఈ యుపనిషత్తు నధ్యయనముచేసిన పిమ్మట ఆ గ్రామములోనే గౌరవింపబడుచున్నాడు. ఆ గ్రామములోనున్న ధార్మికులందరు ఈతనికి సహాయముచేసి గౌరవించుటకు పోటీపడుచున్నారు. యాచన చేయకయుండుట మహాభాగ్యము.—

మం.శ్లో॥ అథాత ఏక ధనావరోధనం యదేకధన మభిధ్యాయాత్। పౌర్ణ మాస్యాం వామావాస్యాం వా శుద్ధ పక్షే వా పుణ్యే నక్షత్రేఽగ్ని ముపసమాధాయ పరిసమూహ్య। పరిస్తీర్య పర్యుక్ష్య పూర్వ దక్షిణం జాన్వా వాచ్య। స్రువేణ వా చమసేన వా కంసేన వైతా ఆజ్యాహుతి ర్జుహోతి వాఙ్నామ దేవతా ఽ వరోధినీ సామే ఽ ముష్మా దిద మవరుంధా। తస్యై స్వాహా ప్రాణోనామ దేవతా వరోధినీ సామేఽముష్మాదిద మవరుంధా। తస్యై స్వాహా చక్షుర్నామ దేవతా వరోధినీ సామే ముష్మా దిద మవరుంధా। తస్యై స్వాహా శ్రోత్రం నామ దేవతావరోధినీ సామేఽముష్మాదిద మవరుంధా। తస్యై

స్వాహా మనోనామ దేవతావరోధినీ సామే ముష్మా దిద మవరుంధా। తస్యై స్వాహా
ప్రజ్ఞానామ దేవతావరోధినీ సామే ముష్మా దిద మవరుంధా। తస్యై స్వాహే త్యథ
ధూమ గంధం ప్రజిఘూయాజ్యలేపే నాంగా న్యను విమృజ్య వాచం। యమోభి
ప్రవ్ర జ్యార్థం బ్రవీతి దూతం వా ప్రహిణుయాల్లభతే హైవ॥ [3]

తా:- (ప్రత్యేక భోగములను సంపాదించుట) ప్రత్యేక దివ్యలోక భాగములు కోరువారు ఈ క్రింద తెలిపిన రీతిగా అగ్ని కార్యమును (యజ్ఞమును) చేయవలెను:- పౌర్ణమీ తిథి రోజునగాని, అమావాస్య రోజునగాని, శుక్ల పక్షములో శుభ తిథులలోగాని. ఏదో ఒక శుభదినమున యజ్ఞమును ప్రారంభించవలెను. పవిత్రమైన ప్రదేశమును నిర్ణయించి, మంచి చీపురుతో పరిశుభ్రముచేసి, నీళ్ళు చల్లి పవిత్రభావముతో అగ్నిని వెలిగించవలెను. కుడిచేతితో స్రువముతో గాని, చమసముతో గాని కంచుపాత్రతోగాని, ఆజ్యమును పోయవలెను.- అవసరమైన దేవత పేరు చెప్పి ఆజ్యమును పోసి మంత్రమును చెప్పి స్వాహా అని పలుకవలెను. ప్రాణదేవత నాకీ భోగమును (కావలసిన భోగము చెప్పి) ప్రసాదించుగాక! అని చెప్పి మంత్రముతో స్వాహా అని పలుకవలెను. చక్షురింద్రియ దేవత (కావలసిన భోగము చెప్పి) నాకీ భోగము ప్రసాదించుగాక! అని చెప్పి ఆజ్యమును పోసి స్వాహా పలుకవలెను. శ్రవణేంద్రియ దేవత నాకీ భోగమును ప్రసాదించుగాక! అని సంకల్పించి ఆజ్యమును పోసి "స్వాహా" అని పలుకవలెను. మనోధిదేవత నాకీ సహాయమును చేయునుగాక! అని చెప్పి, ఆజ్యమును పోసి మంత్రముతో "స్వాహా" పలుకవలెను. బుద్ధి ప్రజ్ఞయొక్క అధిదేవత నాకీ భోగమును ప్రసాదించుగాక! అని చెప్పి మంత్రముతో స్వాహా పలుకవలెను.- ఆ పిమ్మట ఆ యగ్ని ధూమమును ఆఘ్రాణించి, చేతిలోనున్న ఆజ్యమును పూర్తిగా అగ్నిలోవేసి, చేతులను తుడుచుకొని తన భావములను సంకల్పమూలద్వారా పంపించవలెను.— నీవు కోరిన భోగములన్నియు లభించును.-

మం. శ్లో॥ అథాతో దైవస్మరో యస్య ప్రియో బుభూషే యస్యైవా ఏషాం వై తేషా మే
వైతస్మి న్పర్వణ్యగ్ని ముపసమాధా యైత యైవా వృతైతా ఆజ్యాహుతీ ర్జుహోతి
వాచం తే మయి జుహోమ్యసౌ స్వాహా ప్రాణం తే మయి జుహో మ్యసౌ స్వాహా
చక్షుస్తే మయి జుహోమ్యసౌ స్వాహా శ్రోత్రం తే మయి జుహోమ్యసౌ స్వాహా
మన స్తే మయి జుహోమ్యసౌ స్వాహా। జుహోతే మయి జుహోమ్యసౌ స్వాహే
త్యథ ధూమగంధం। ప్రజిఘూయాజ్య లేపేనాంగా న్యనువిమృజ్య వాచం యమోభి
ప్రవ్రజ్య సంస్పర్శం జిగమి షేదపి వాతాద్వా। సంభాషమాణ స్తిష్ఠే త్ప్రియోహై భవతి
స్మరంతి హైవ భవతి స్మరంతి హైవ స్యాత్ [4]

తా:- (ఇతరుల యొక్క అభిమానమును సంపాదించు పద్ధతి) దైవస్మరః అను పేరుగల దివ్యమహిమలను సంపాదించవచ్చును. ఒక పురుషుడు నిన్ను ప్రేమించవలసినను, ఒక స్త్రీ నిన్ను ప్రేమించవలసియున్నను, లేక కొందరు పురుషులు నిన్ను ప్రేమించవలసియున్నను, కొందరు స్త్రీలు నిన్ను ప్రేమించవలసియున్నను, పైన తెలిసిన

విధముగనే అగ్ని కార్యమును (యజ్ఞమును) చేయవలెను. "ఓ దేవా! నీయొక్క వాక్కు నాయందు లభించుగాక!... స్వాహా" "ఓ దేవా! నీ ప్రాణశక్తి నాయందు లభించుసుగాక!... స్వాహా" ఓ దేవా నీ నేత్రశక్తి నాయందు లభించునుగాక!...స్వాహా" "ఓ దేవా నీ శ్రవణశక్తి నాయందు లభించునుగాక!...స్వాహా" "ఓ దేవా నీ మానస తేజస్సు నాయందు లభించును గాక!...స్వాహా" "ఓ దేవా! నీ బుద్ధిబలము నాయందు లభించుగాక!...స్వాహా". ఆ పిమ్మట అగ్నినుండి వచ్చు ధూమము నా ఘ్రాణించవలెను, దేహమంతయు అజ్యలేపనమును చేసికొనవలెను. నిశ్శబ్దముగా అగ్ని కుండమును సమీపించి, స్పర్శచేసి, నిలువబడి, గాలిలో తన వాంఛితములను పలుకవలెను. అప్పుడేతడు అందరికి ప్రియతముడగును. ఈతనిని అందరూ కాంక్షించెదరు.—

మం. శ్లో॥ అథాత స్సాయ మన్నం ప్రాతర్దన మంతర మగ్నిహోత్ర మితి చాచక్షతే। యావద్వై పురుషో భాసతే న తావ ప్రాణితుం శక్నోతి ప్రాణం తదా వాచి జుహోతి యావ ద్వై పురుషః ప్రాణితి న తావద్భాతుం శక్నోతి వాచం తదా ప్రాణే జుహోత్యే తేనంతే మృతాహుతీర్జా గ్రచ్ఛ స్వరూపం చ సంతత మవ్యవచ్ఛిన్నం జుహోత్యథ యా అన్యా ఆహుతయోఽంతవత్య స్తాః కర్మమయ్యో భవంత్యేత దు వై పూర్వే విద్వాంసోఽగ్నిహోత్రం జుహ్వాం చక్రుః॥ [5]

తా:- (ఇంద్రియ నిగ్రహమును గురించి) లోపల జరుపు (అంతర) యజ్ఞమును ప్రాతర్దనమని చెప్పెదరు. వ్యక్తి మాట్లాడునప్పుడు అతని శ్వాసపనిచేయదు. అప్పుడు తన (ప్రాణ) శ్వాసను వాక్కుతో ఆహుతి చేయుచున్నాడు. ఆ వ్యక్తి శ్వాస పీల్చునప్పుడు వాక్కులు పలుకలేడు. అప్పుడు తన వాక్కులను శ్వాస (ప్రాణము)లో ఆహుతిచేయుచున్నాడు. ఈ రెండు కార్యములు అంతములేని ఆహుతులు. జాగ్రత్తులోగాని, నిద్రపోవునప్పుడుగాని నిరంతరము అంతరంగములో ఈ ఆహుతులను చేయుచున్నాడు. అట్టివారికి బహిరంగముగా జరుపునట్టి ఆహుతులన్నియు అంతముగల కర్మలు. ఈ మార్గములను తెలిసికొన్న పూర్వమహర్షులు బహిరంగ కర్మలగు అగ్నిహోత్రములను చేయుచున్నారు.

మం. శ్లో॥ అథ కథం బ్రహ్మేతి హ స్మాహ శుష్క అంగార మృ గిత్యుపాసీత। సర్వాణి హాస్మై భూతాని శ్రైష్ఠ్యా యాభ్యర్చ్యంతే తద్యజురిత్యుపాసీత। సర్వాణి హాస్మై భూతాని శ్రైష్ఠ్యాయ యుజ్యంతే। తత్సామే త్యుపాసీత సర్వాణి హాస్మై భూతాని శ్రైష్ఠ్యాయ సన్న మంతే తచ్ఛ్రీ త్యుపాసీత తద్యశ ఇ త్యుపాసీత తత్తేజ ఇత్యుపాసీత తద్యథై త చ్ఛాస్త్రాణాం శ్రీమత్తమం యశస్వితమం తేజస్వితమం భవతి। తథైవైవం విద్వాన్ సర్వేషాం భూతానాం శ్రీమత్తమో యశస్వితమ స్తేజస్వి త మోభవతి। త మేత మైష్టకం కర్మమయమాత్మాన మధ్వర్యుస్సంస్కరోతి తస్మి న్యద్ధర్మ మయం ప్రభవతి। తద్ధర్మమయం ఋఙ్మయం హోతా ఋఙ్మయం సామమయ

ముద్గాతా స ఏష సర్వస్యైత్రయీ విద్యాయా ఆత్మైష ఉత ఏవాస్యాత్మైత దాత్మా భవతి। య ఏవం వేద॥ (6)

తా:- ఈ చెప్పబడినదంతయు బ్రహ్మమే. దీనిని శుష్క అంగారమృక్ అని ఉపాసించెదరు. సర్వ ప్రాణులును ఆ బ్రహ్మమును కీర్తించుచున్నట్లుగా భావననేసి యజుర్వేద ఋక్కులతో ప్రార్థన చేయవలెను. సర్వ ప్రాణులును యజుర్వేద ఋక్కులతో ఆ బ్రహ్మమును స్తోత్రములను చేయుచున్నట్లుగా ప్రార్థన చేయవలెను. ఆ బ్రహ్మయొక్క మాహాత్మ్యములను, సర్వప్రాణులును సామగానములతో స్తోత్రములు చేయుచున్నట్లుగా ప్రార్థన చేయవలెను. ఆ బ్రహ్మనుయొక్క మహత్తర సౌందర్యమును కీర్తించవలెను; యశస్సును కీర్తించవలెను. ఐశ్వర్యమును కీర్తించవలెను: తేజస్సును కీర్తించవలెను; ఆ బ్రహ్మనుయొక్క సౌందర్యమును, ఐశ్వర్యమును, తేజస్సును ప్రాణులందరిలోను దర్శించవలెను. యోగి ఈ విధముగా ఆత్మను సంస్కరించుకొనును. శాస్త్రములో చెప్పిన రీతిగా యజ్ఞ కార్యములను నిర్వర్తించును. అధ్వర్యుడు సంస్కరింపబడి సర్వమును ఋఙ్మయము చేయును. సామమయము చేయును. త్రయీ విద్యలతో సర్వము ఆత్మమయమగును. ఇది తెలిసికొన్న వాడు ఆత్మయగును.

మం. శ్లో॥ అథాత స్సర్వజితః కౌషీతకే స్త్రీ ణ్యుపాసనాని భవంతి యజ్ఞోపవీతం కృత్వాప ఆచమ్య
త్రిరుదపాత్రం ప్రసిచ్యోద్యంత మాదిత్య ముపతిష్ఠే ద్వర్గోఽసి పాప్మానం మే
ఉద్వృఙ్ ధీ త్యేతయైవా వృతామధ్యే సంతముద్వర్గోసి పాప్మాన మంతద్వృ పా
వాత్యేతైవా వృతా స్తంయంతం యద్వర్ణోసి పాప్మానం మే సర్వం వాత్యేతి య
దహో రాత్రాభ్యాం పాపం కరోతి సంతత్ వృంక్తే ॥ (7)

తా:- (పాపములు పోవుటకు ప్రతినిత్య సూర్యారాధన - మూడు విధములైన కౌషీతకి ఉపనిషత్తుయొక్క ఉపాసనలు) యజ్ఞోపవీతమును ఉపవీతముగా (మామూలుగా) వేసికొని 8 సార్లు ఉదకపాత్రపై నీరు చల్లి కమండలము లోని జలమును అంతట చల్లి, ఉదయించుచున్న సూర్యుని ఉపాసించవలెను. - "సూర్యదేవా! నీవు పాపములను పోగొట్టు వాడవు. నా సర్వపాపములను ప్రక్షాళనము చేయుము." ఇదే విధముగా మధ్యాహ్న సమయములో (12 గంటల సమయములో) గూడ ఈ రీతిగా పలుకవలెను.-"ఓ దేవా! నీవు పాపరాహిత్యము చేయువాడవు. నా పాపములను పోగొట్టుము." ఇదేరీతిగా సాయం సంధ్యలోగూడ ఈ విధముగా చెప్పవలెను. "ఓ దేవా! నీవు పాపములను పోగొట్టువాడవు. నా పాపములను పూర్తిగా పోగొట్టుము." ఈ విషయము సరిగా తెలిసివవారు సూర్యభగవానుని ఉపాసన చేసెదరు. ఈ యుపాసన చేసినందువలన పగలు చేసిన పాపములు. రాత్రులందు చేసిన పాపములు పూర్తిగా పోవును.

మం. శ్లో॥ అథామాసిమా స్యమావాస్యాయాం పశ్చా చ్చంద్రమసం దృశ్యమాన ముపతిష్ఠేతై
తయైవావృతా హరిత తృణాభ్యాం వా వృత్తస్యాద్యత్తే స్వపీమే హృదయ మధి

చంద్రమసి శ్రితం తేనామృతత్వ మస్యేశానం మాహం పౌత్ర మఘం రుద మితి
సహాస్మా త్పూర్వాః ప్రజాః ప్రయంతీతి సజాతపుత్రస్యాథా జాతపుత్ర స్యాహ యం
సమేతాతు ఆప్యాయస్వసమేతు తే సంతే పయాంసి సముయంతువా రాజా య
మాదిత్యామాత్వా అంశు మాప్యాయయంతితే తా స్త్రిస ఋచో జపిత్వా నాస్మాకం
ప్రాణేన ప్రజయా పశుభి రాప్యాయయస్వ యోఽస్మాన్ద్వేష్టి యంచ వయం
ద్విష్మస్తస్య ప్రాణేన ప్రజయా పశుభి రాప్యాయస్వేతి దైవీ మావృత మావర్త ఆదిత్య
స్యావృత మన్వావర్తయతి దక్షిణం బాహు మన్వా వర్తతే॥ (8)

తా:- (ఐశ్వర్యము కొరకు శుక్లపక్ష చంద్రుని ఉపాసించు విధానము) ప్రతినెలలో పాడ్యమినుండి పౌర్ణమి తిథివరకు, చంద్రుడు పడమటి దిక్కులో ప్రకాశించువరకు, చంద్రోపాసన చేయవలెను. లేదా కొన్ని పచ్చటి తృణములను సమర్పించి యీ క్రిందిరీతిగా చెప్పవలెను "ఓ చంద్రదేవా! నీవు నా హృదయములో స్వసీమా రూపములో నున్నావు. ఆ విషయము నాకు బాగుగా తెలియును. నా పుత్రులు చేసిన పాపములు నాకు దుఃఖములను తెచ్చిపెట్టకయుండును గాక! "యత్తే స్వసీమే... అఘంరుదం" అను మంత్రము చెప్పవలెను. ఈ విధముగా ఉపాసన చేసినవారి సంతతికి వ్యాధులురావు. పుత్రులు కలవారు, పుత్రసంతతిలేనివారుకూడ ఈ క్రిందరీతిగా ప్రార్థన చేయవలెను. - "దేవా! నీవే నాకాధారము నీలోనన్ను చేర్చుకొనుము. నీలోనే సర్వ రసములు, సర్వశక్తులు కలవు. సూర్యభగవానుడు గూడ అనుగ్రహించునుగాక!" పైన తెలిపిన ఋక్కులతో ప్రార్థన చేసిన పిమ్మట ఈ విధముగా చెప్పవలెను. - "ప్రాణశక్తివలన, సంతతివలన, పశుపులవలన నాకు దుఃఖములు కలుగకయుండునుగాక! హస్తములను దేవతయైన దేవేంద్రుడు రక్షించును గాక! సూర్యభగవానుడు కాపాడునుగాక! దక్షిణ హస్తముతో పుణ్యకార్యములను చేయుదును గాక!

మం. శ్లో॥ అథ పౌర్ణ మాస్యాం పురస్తా చ్చంద్రమసందృశ్యమాన ముపతిష్ఠేతైతయైవావృతా
సోమో రాజాసి విచక్షణః పంచముఖోఽసి ప్రజాపతి ర్బ్రాహ్మణ స్త ఏకం ముఖం తేన
ముఖేన రాజ్ఞోఽత్సి తేన ముఖేన మా మన్నాదం కురు రాజా త ఏకం ముఖం తేన
ముఖేన విశోత్సితేనైవ ముఖేన మామన్నాదం కురుశ్యేన స్త ఏకం ముఖం తేన ముఖేన
పక్షిణోత్సితేన ముఖేన మా మన్నాదం కుర్వగ్ని స్త ఏకంముఖం తేన ముఖేనే మంలోక
మత్సి తేన ముఖేన మా మన్నాదం కురు సర్వాణి భూతాని ముఖం తేన ముఖేన సర్వాణి
భూతా న్యత్సి తేన ముఖేన మామన్నాదం త్యేవ పంచమం కురు మాస్మాకం ప్రాణేన
ప్రజయా పశుభి రవక్షేషా యోస్మాన్ ద్వేష్టియంచ వయం ద్విష్మ స్తస్య ప్రాణేన
ప్రజయా పశుభి రవక్షియన్వేతి స్థితిర్దైవీమావృత మావర్త ఆదిత్యస్యావృత మన్వా
వర్తంత ఇతి దక్షిణం బాహు మన్వా వర్తతే ॥ (9)

తా:- (పౌర్ణమీ తిథిరోజునగూడ పైన తెలిపిన విధముగానే, తూర్పుదిక్కున చంద్రుడు ప్రకాశించువరకు ఉపాసన చేయవలెను.) ఈ విధముగా ప్రార్థన చేయవలెను. - ఓ దేవా! నీవు సోమనామధేయముతో రాజువై యున్నావు. నీవే మహాతేజస్సుతో ప్రకాశించు పంచముఖ ప్రజాపతి (బ్రహ్మ)వి. ఒక ముఖముతో సృష్టికర్త బ్రహ్మవై యున్నావు. ఆ ముఖముతో చక్రవర్తులనే భుజించుచున్నావు. ఆ ముఖముతో నన్ను అన్నమును భుజించువానినిగా చేయుము. మరియొక ముఖముతో నీవు రాజువై యున్నావు. ఆ ముఖముతో విశ్వప్రజలను భక్షించుచున్నావు. మరియొక ముఖముతో శ్యేనమైయున్నావు. ఆ ముఖముతో పశులను భుజించుచున్నావు. ఆ ముఖముతోగూడ నన్ను అన్నమును భుజించు వానినిగా చేయుము. మరియొక ముఖముతో అగ్ని రూపములో నున్నావు. ఆ ముఖముతో నన్ను విశ్వమును అనుభవింప జేయుము. నీయొక్క అయిదవ ముఖముతో సర్వజీవరాసులను భక్షించుచున్నావు. ఆ ముఖముతోగూడ నన్ను అన్నమును భుజించువానినిగా చేయుము. మాయొక్క ప్రాణశక్తి, సంతానము, పశుసంతతి వ్యర్థము కాకయుండునుగాక! మమ్ములను ద్వేషించువారిని మాత్రమే మేము వారిని ద్వేషించెదము. మేము ద్వేషించిన వారియొక్క ప్రాణశక్తులను, సంతతిని, పశువులను, దేవా! వ్యర్థము చేయుము. ఆ పిమ్మట దేవతారాధన చేసెదను. సూర్యభగవానుని పూజించెదను. దక్షిణహస్తముతో పుణ్యములను చేసెదను.

మం. శ్లో॥ అథ సంవేశ్యన్ జాయాయై హృదయ మభిమృశేత్ యత్తే సుసీమే హృదయే హిత
మంతః ప్రజాపతౌ మన్యేఽహం మాం తద్విద్వాంసం మాహం పౌత్ర మఘం రుదమితి
నహాస్మా త్పూర్వాః ప్రజాః ప్రైతి॥ (10)

తా:- (భార్యతో బిడ్డలతో చేయునట్టి ప్రార్థన) భార్యతో పడకపై పరుండునపుడు ఆమెయొక్క హృదయము స్పృశించవలెను. ఈ క్రిందిరీతిగా ప్రార్థన చేయవలెను. - "నా హృదయములో ఆరాధింపబడుచున్న ఓ దేవీ! సుందరమూర్తీ! సుసంతానము కలుగజేయుము! ప్రజాపతి రూపములో నన్ను రక్షించుము! ఓ దేవీ! అమరమూర్తీ! మా సంతతికి వ్యాధులు రాకుండ రక్షించుము!" ఈరీతిగా ఋక్కులతో ప్రార్థించువారి సంతతికి ఎట్టి వ్యాధులునురావు.

మం. శ్లో॥ అథ ప్రోష్యాయన్ పుత్రస్య మూర్ధానమభిమృశతి అంగా దంగా త్సంభవసి హృదయా
దధిజాయసే ఆత్మావై పుత్ర మావిధ స జీవ శరదశ్శతమ్ అసావితి నామాస్య [1]గృహ్ణాతి
మాచ్ఛేత్తా మావ్యథిష్ఠా శ్శతం శరద ఆయుషో జీవ పుత్ర తేనామ్నా మూర్ధాన మభి
జిఘ్రామ్యసావితి త్రిభిర్మూర్ధాన మభిజిఘ్రేద్గవా త్వాహింకారేణాఽభిహింకరో మీతి
త్రిరస్యమూర్ధాన మభిహింకుర్యాత్॥ (11)

తా:- (పరదేశమునుండి తిరిగివచ్చిన తండ్రి పుత్రుని ప్రేమతో ఆశీర్వదించుట) చాలా కాలమునకు తిరిగి వచ్చిన పిమ్మట తండ్రి, పుత్రుని మూర్ధమును (ఆఘ్రాణించి) ముద్దుపెట్టుకొని ఈ క్రిందిరీతిగా చెప్పవలెను. - "నా అన్ని అవయవములనుండి హృదయమునుండి నీవు పుట్టినావు. నేనే నీవు. నీకు రక్షణ కలుగునుగాక. నా హృదయము నుండి నీకు ఆశీర్వాదములు. పుత్రా! నీవే నేనుగా నున్నావు. నీవు నూరేండ్లు జీవించుదువుగాక!" పుత్రునిపేరు చెప్పి దీవించవలెను. గోవులయొక్క హింకారముతో నిన్ను - హింకరించుచున్నాను. మూడు పర్యాయములు మూర్ధమును ఆఘ్రాణించవలెను.

---

1 అశ్మాభవ, పరశుర్భవ, హిరణ్య మస్తృతం భవ, తేజోవై పుత్ర నామాసి స జీవ శరదశ్శతం, అసావితి నామాస్య గృహ్ణాతి, యేన ప్రజాపతిః ప్రజాః పర్యగృహ్ణీతారిష్ట్యై తేన త్వాపరిగృహ్ణా మ్యసావిత్యథాస్య దక్షిణేకర్ణే జపతి, అస్మే ప్రయన్ధి మఘవన్ ఋజీషిన్నితీంద్రశ్రేష్ఠాని ద్రవిణాని ధేహీతి.

మం. శ్లో॥ అథాతో దైవః పరిమర ఏత ద్వై బ్రహ్మ దీప్యతే యదగ్నిర్జ్వలత్య థైతన్మ్రియతే యన్న జ్వలతి తస్యాదిత్య మేవ తేజో గచ్ఛతి వాయుం ప్రాణ ఏత ద్వై బ్రహ్మ దీప్యతే యథామర్త్యో దృశ్యతేఽథై తన్మ్రియతే యన్న దృశ్యతే తస్య చంద్రమస మేవ తేజో గచ్ఛతి వాయుం ప్రాణ ఏతద్వై బ్రహ్మ దీప్యతే యచ్చంద్ర మా దృశ్యతే యద్విద్యుద్విద్యోతతేఽథై తన్మ్రియతే యన్న విద్యోతతే తస్య విద్యుతమేవ వాయు మేవ తేజోగచ్ఛతి వాయుం ప్రాణ స్తావా ఏతా స్సర్వా దేవతా వాయుమేవ ప్రవిశ్య వాయౌ సృప్తాన మూర్ఛంతే తస్మా దేవ పున రుదీరత ఇత్యధి దైవత మ థా ధ్యాత్మమ్॥ (12)

తా:- (గాలినుండి అంతర్యామిద్వారా వచ్చు మహామహిమలు) మృత్యువు సంభవించు క్రమము, దేవతల సహాయము:- అగ్ని ప్రజ్వరిల్లి ప్రకాశించునప్పుడు, ఈ బ్రహ్మ తేజోవంతముగా నుండును. అగ్నిలో జ్వాలలు తగ్గి పోయినపుడు, అయ్యది మరణించి సూర్యభగవానునిలో లీనమగును. అగ్నిలోనున్న ప్రాణశక్తి వాయుభూతములో లీనమగును. అప్పుడు బ్రహ్మ తేజోవంతముగా ప్రకాశించును. సూర్యదేవతగూడ అదృశ్యమగును. సూర్యతేజస్సు చంద్రునిలో లీనమగును. సూర్యునిలోనున్న ప్రాణవాయువు, వాయుభూతములో చేరును. అప్పుడుగూడ బ్రహ్మ ప్రకాశించును. చంద్రదేవతగూడ అదృశ్యమగును. చంద్రతేజస్సు విద్యుత్తులో లీనమగును. ప్రాణశక్తి వాయు భూతములో లీనమగును. అప్పుడుగూడ బ్రహ్మ ప్రకాశించును. ఆ విద్యుత్తు ప్రకాశించినప్పుడు, ఆ విద్యుత్తు నశించి నప్పుడుగూడ బ్రహ్మతేజోవంతముగానుండును. ఆ విద్యుత్తుయొక్క ప్రకాశము ప్రాణశక్తి అన్నియు వాయుభూతములో కలియును. సర్వదేవతలు వాయుభూతములో లీనమగుదురు. వాయుభూతములో నున్నందున అమరులైయున్నారు. సర్వ దేవతలు మరల వాయుభూతమునుండి జన్మించుచున్నారు. అమరులై అధిదేవతలై వెలుగుచున్నారు. ఇది అధిదైవతము. ఇక అధ్యాత్మము.

మం. శ్లో॥ ఏతద్వై బ్రహ్మదీప్యతే యద్వాచా వదత్యథైత న్మ్రియతే య న్న వలతి తస్య చక్షు రేవ తేజో గచ్ఛతి ప్రాణం ప్రాణ ఏత ద్వై బ్రహ్మ దీప్యతే యచ్చక్షుషా పశ్యత్యథైత న్మ్రియతే యన్న పశ్యతి తస్య శ్రోత్రమేవ తేజో గచ్ఛతి ప్రాణం ప్రాణ ఏతద్వై బ్రహ్మ దీప్యతే యన్మనసా ధ్యాయత్యథైతన్మ్రియతే యన్న ధ్యాయతి తస్య ప్రాణ మేవ తేజో గచ్ఛతి ప్రాణం ప్రాణ స్తావా ఏతా స్సర్వా దేవతాః ప్రాణమేవ ప్రవిశ్య ప్రాణే సృప్తాన మూర్ఛంతే తస్మాద్దైవ పునరుదీరతే తద్యపి హ వా ఏవం విద్వాంస ఉభౌ పర్వతా వభిప్రవర్తయాతాం తస్తృర్షమాణో దక్షిణ శ్చోత్తరశ్చ న హై వైనం స్తృణ్వీయాతా మథ యఏనం ద్విషంతి యాంశ్చ స్వయం ద్వేష్టి త ఏవం సర్వే పరితో మ్రియంతే॥ (13)

తా:- ఈ విధముగా సర్వదా బ్రహ్మ ప్రకాశించుచుండును. యోగి వాక్కులతో స్తోత్రము చేయును వాక్కు నశించినప్పుడు, వాక్కులోనున్న తేజస్సు చక్షురింద్రియములో చేరును. ప్రాణశక్తి అనంత ప్రాణవాయువులో చేరును. అప్పుడుగూడ బ్రహ్మ ప్రకాశించును. నేత్రములతో చూచును, నేత్రేంద్రియము నశించినప్పుడు ఆ తేజస్సు శ్రవణేంద్రియము చేరును. ప్రాణవాయువు అనంత ప్రాణవాయువులో లీనమగును. అప్పుడుగూడ బ్రహ్మ ప్రకాశించును. చెవులతో వినును. శ్రవణేంద్రియము నశించినప్పుడు ఆ తేజస్సు మనస్సులో గలియును. ప్రాణశక్తి అనంత ప్రాణములో లీనమగును. అప్పుడుగూడ బ్రహ్మ ప్రకాశించును. మనస్సుతో సంకల్పించును. మనస్సుగూడ నశించినప్పుడు, ఆ తేజస్సు, ప్రాణశక్తి అనంత ప్రాణవాయువులో లీనమగును, సర్వ దేవతలూ అనంత ప్రాణవాయువులో లీనమై యున్నారు. ఆ యనంత వాయుభూతము నుండి మరల జన్మించుచున్నారు. ఈ వివరములను అర్థము చేసికున్నవారు రెండు పర్వతములను (వింధ్య హిమాలయ పర్వతములను) అవలీలగా తృణములవలె చుట్టగలరు. ఈ విషయములను ద్వేషించువారు నశించెదరు.

మం. శ్లో॥ అథాతో నిఃశ్రేయసా దానం సర్వాహ వై దేవతాఽహం శ్రేయసే వివదమానా అస్మా చ్ఛరీరా దుచ్చక్రముః స్తద్దారుభూతం శిష్య అథ హైనం వా క్ప్రవివేశ తద్వాచాఽ వద చ్ఛిష్య ఏవాథ హైనం చక్షుః ప్రవివేశ త ద్వాచా వద చ్చక్షుషా పశ్య చ్ఛిష్య ఏవాథ హైనం శ్రోత్రం ప్రవివేశ తద్వాచా వద చ్చక్షుషా పశ్య చ్ఛ్రోత్రేణ శృణ్వన్ శిష్య ఏవాథ హైనం మనః ప్రవివేశ తద్వాచా వద చ్చక్షుషా పశ్యచ్ఛ్రోత్రేణ శృణ్వన్మనసా ధ్యాయ చ్ఛిష్య ఏవాథ హైన త్ర్పాణః ప్రవివేశ తత్తత ఏవ సము త్తస్థౌ తద్దేవాః ప్రాణే నిశ్రేయసం విచింత్య ప్రాణమేవ ప్రజ్ఞాత్మాన మభిసం స్తూయ స హైతై స్సర్వై రస్మాల్లో కా దుచ్చక్రమ స్తే వాయు ప్రతిష్ఠాకాశాత్మాన స్స్వర్యయుస్తథో ఏ వైవం విద్వాన్ సర్వేషాం భూతానాం ప్రాణమేవ ప్రజ్ఞాత్మాన మభిసంస్తూయ సహైతై స్సర్వై రస్మా చ్ఛరీరా దుత్క్రామతి స వాయు ప్రతిష్ఠా కాశాత్మాన స్వరేతి త ద్భవతి యత్రైత ద్దేవా స్తత్ప్రాప్య తదమృతో భవతి యదమృతా దేవాః॥ [14]

తా:- (దేహమునుండి ఉద్భవించు దివ్య శక్తులను ఆత్మసాక్షాత్కారమునకు ఉపయోగించవలెను.) నిశ్రేయ సాదానమును గురించి:- దేహములోనున్న దేవతలందరు, బ్రహ్మను గురించి వివాదములు పెట్టుకొని, దేహమునుండి బయటకు వెడలిరి. అప్పుడా దేహముయొక్క శ్వాస నిలిచిపోయినది. ఒక కొయ్యవలె పడియుండినది.— అప్పుడు వాక్కు మాత్రము దేహములో ప్రవేశించెను. వెంటనే వాగింద్రియము పనిచేయుచుండెను. మాటలు చెప్పగలిగెను. చక్షురింద్రియముగూడ దేహములో ప్రవేశించెను. మాట్లాడుట, చూచుటగూడ చేయగలిగెను. శ్రవణేంద్రియముగూడ ప్రవేశించెను. అప్పుడు నోటితో మాట్లాడుచు, కన్నులతో చూచుచు, చెవులతో వినగలుగుచుండెను. మనస్సుగూడ

ప్రవేశించెను. అప్పుడు నోటితో మాట్లాడుచు, కంటితో చూచుచు, చెవులతో వినుచు మనస్సుతో ఆలోచించగలిగెను. అప్పుడు ప్రాణశక్తిగూడ ప్రవేశించెను. వెంటనే దేహము జీవముగలదాయెను, వాగింద్రియదేవత, చక్షురింద్రియదేవత, శ్రవణేంద్రియ దేవత, అంతఃకరణదేవత.— ఈ సర్వదేవతలూ ప్రజ్ఞాత్మ (బుద్ధి)తో సహా, ప్రాణదేవత శ్రేష్ఠమని. గ్రహించగలిగిరి. ఆకాశభూతములో సంచరించుచున్న ప్రాణాత్మలో సర్వదేవతలూ లీనమై స్వర్గమును చేరిరి. ఎవరైతే ప్రాణాత్మ సర్వదేవతలకంటె, సర్వోత్తమమని అర్థము చేసికొనుచున్నారో, అట్టివారు, ప్రజ్ఞావంతులుగూడ, ఈ దేహమును విడిచినప్పుడు సర్వ దేవతలతో దివ్యలోకములను చేరుచున్నారు. దేవతలు సంచరించు స్వర్గలోకమునకు వెళ్ళుచున్నారు. ఈ భావములను గ్రహించినవారు దివ్యలోకముచేరి, దేవతలవలె అమరులై సంచరించెదరు.

మం. శ్లో॥ అథాతః పితా పుత్రీయం సంప్రదాన మితి చాచక్షతే పితా పుత్రం ప్రేష్యాహ్వయతి నవై స్తృణై రాగారం సంస్తీర్యాగ్ని ముపసమాధా యోదకుంభం సపాత్ర ముపనిధాయా హతేన వాససా సంప్రచ్ఛన్న శ్శ్యేత ఏత్య పుత్ర ఉపరిష్టా దభినిపద్యత ఇంద్రియై రస్యేంద్రియాణి సంస్పృశ్యాపివాఽ స్యాభిముఖత ఏవాసీతాథాస్మై సంప్రయచ్ఛతి వాచం మే త్వయి దధానీతి పితా వాచంతే మయి దధ ఇతి [1] పుత్రశ్చక్షుర్మే త్వయి దధానీతి పితా చక్షు స్తే మయి దధ ఇతి పుత్రశ్శ్రోత్రం మే త్వయి దధానీతి పితా శ్రోత్రం తే మయి దధ ఇతి పుత్రోమనో మే త్వయి దధానీతి పితా మన స్తే మయి దధ ఇతి పుత్ర అన్న రసాన్మే త్వయి దధానీతి పితా అన్న రసాం స్తే మయి దధ ఇతి పుత్రః కర్మాణి మే త్వయి దధానీతి పితా కర్మాణి తే మయి దధ ఇతి పుత్ర స్సుఖదుఃఖే మే త్వయి దధానీతి పితా సుఖదుఃఖే తే మయి దధ ఇతి పుత్ర ఆనందం రతిం ప్రజాతిం మే త్వయి దధానీతి పితా ఆనందం రతిం ప్రజాతిం తే మయి దధ ఇతి పుత్ర ఇత్యాం మే త్వయి దధానీతి పితా ఇత్యాస్తే మయి దధ ఇతి పుత్రో ధియో విజ్ఞాతవ్యం కామాన్మే త్వయి దధానీతి పితా ధియో విజ్ఞాతవ్యం కామాం స్తే మయి దధ ఇతి పుత్రోఽథ దక్షిణా ప్రాక్ ప్రాజ్ పరిక్రామతి తం పితా సమంత్రయతి యశో బ్రహ్మవర్చస మన్నాద్యం కీర్తి స్త్వా జుషతా మిత్యథేతరస్సవ్య మంసమన్వవేక్షతే పాణినాంతర్ధాయ [2] వసనం తనువా ప్రచ్ఛాద్య స్వర్గాన్ లోకాన్కామా నవాప్నుహీతి స యద్యగద స్స్యా త్పుత్ర స్యైశ్వర్యే పితా వసేత పరివా వ్రజేయు ర్యద్యువై ప్రయుజ్యా దేవై సం సమాపయతి తథా సమాపయితవ్యో భవతి॥ [15]

[1] ప్రాణం మేత్వయి దధానీతి పితాప్రాణం తేమయిదధ ఇతిపుత్ర [2] వసనాంతేనవా

తా:- (మరణించుటకు ముందుగా, తండ్రి తనకుగల మహిమలన్నిందిని పుత్రునకు ప్రసాదించుట) తండ్రి, కొమరుడు, ఇద్దరూ కలసి నిర్వహించు యజ్ఞము:- మరణ సమయములో తండ్రి పుత్రుని పిలిపించును. గృహమును పరిశుభ్రము చేయించి, గడ్డిని పరిపించి, జలకుంభమును సిద్ధపరచి, ఒక పాత్రలో నీళ్ళు తెప్పించి, అగ్నిని ప్రజ్వలింపజేయును. తండ్రి పరిశుభ్రవస్త్రమును ధరించి పుత్రుని రప్పించి సర్వేంద్రియములను స్పృశించును. తన కెదురుగా పుత్రుని కూర్చుండజేయును. ఈ క్రింది రీతిగా సంభాషణ జరుగును.

తండ్రి: నా వాక్కును నీలో ప్రవేశింప చేయుచున్నాను. పుత్రుడు: నాలో ప్రవేశించిన నీ వాక్కును గ్రహించితిని. తండ్రి: నా ప్రాణశక్తిని నీలో ప్రవేశింపజేయుచున్నాను. పుత్రుడు: నాలో ప్రవేశించిన నీ ప్రాణశక్తిని గ్రహించితిని. తండ్రి: నా నేత్రశక్తిని నీలో నుంచుచున్నాను పుత్రుడు: నాలోనుంచిన నీ నేత్రశక్తిని గ్రహించితిని. తండ్రి: నా శ్రవణేంద్రియమును నీలో నుంచుచున్నాను. పుత్రుడు: నాలో నుంచిన నీ శ్రవణేంద్రియమును గ్రహించితిని. తండ్రి:- నా జిహ్వేంద్రియమును నీలో నుంచుచున్నాను. పుత్రుడు: నాలోనుంచిన నీ జిహ్వేంద్రియమును గ్రహించితిని. తండ్రి: నాయొక్క కర్మఫలములను నీలో నుంచుచున్నాను. పుత్రుడు: నాలోనుంచిన నీ కర్మఫలములను స్వీకరించితిని. తండ్రి: నాయొక్క సుఖదుఃఖములను నీలో నుంచితిని. పుత్రుడు: నాలోనుంచిన నీసుఖదుఃఖములను స్వీకరించితిని, తండ్రి: నాయొక్క ఆనందమును, రతిని, సంతతిని నీలోనుంచుచున్నాను. పుత్రుడు: నాలోనుంచిన నీ ఆనందమును, రతిని, సంతతిని స్వీకరించుచున్నాము. తండ్రి: నామనస్సును నీలోనుంచుచున్నాను. పుత్రుడు: నాలోనుంచిన నీ మనస్సును స్వీకరించితిని. తండ్రి; నాయొక్క బుద్ధి(ప్రజ్ఞ) నీలోనుంచుచున్నాను. పుత్రుడు: నాలోనుంచిన నీప్రజ్ఞనుస్వీకరించితిని. పుత్రుడు: ఇంతకంటే అధికముగా మాట్లాడలేకపోయెను. తండ్రి: నా ప్రాణశక్తిని నీలోనుంచుచున్నాను. పుత్రుడు: నాలోనుంచిన నీ ప్రాణాత్మను స్వీకరించితిని. పుత్రుడు; కుడివైపునకు తిరిగెను. తండ్రి తూర్పుదిక్కునకు తిరిగి పుత్రుని పిలిచి యిట్లు చెప్పెను. "యశస్సుతో నుండుము. బ్రహ్మవర్చస్సు కలిగియుండుము. కీర్తి ప్రతిష్ఠలు కలిగియుందుము."– పుత్రుని ఎడమ భుజముపై హస్తమునుంచును. తండ్రి తన వస్త్రముతో పుత్రుని ముఖమును కప్పి యిట్లు చెప్పును. "స్వర్గసౌఖ్యములన్నియు నీకు లభించును, నా సర్వస్వము నీకు లభించుచు. నేను జీవించియున్నను, లేదా మరణించినను, నా సర్వస్వము నీకు లభించును."

తృతీయోఽధ్యాయః

మం. శ్లో॥ ప్రతర్దనో హ వై దైవోదాసి రింద్రస్య ప్రియంధా మో పజగామ యుద్ధేన పౌరుషేణ
చ తం హేంద్ర ఉవాచ ప్రతర్దన వరం తే దదానీతి స హోవాచ ప్రతర్దన స్త్వమేవ
వృణీష్వ యం త్వం మనుష్యాయ హితతమం మన్యస ఇతి తం హేంద్ర మువాచ
నవై వరం పరస్మై వృణీతే త్వమేవ వృణీష్వేత ద్ధి వరో వైతర్హి కిల మ ఇతి
హోవాచ ప్రతర్దనోఽథో ఖ ల్వింద్ర స్స త్యా దేవ నేయాయ స్సత్యం హీంద్ర స్స
హోవాచ మా మేవ విజానీహ్యేతదే వాహం మనుష్యాయ హితతమం మన్యే య

న్మాం విజానీయాం త్రిశీర్షాణం త్వాష్ట్ర మహన మవాఙ్ముఖాన్యతీంత్సాలావృకేభ్యః ప్రాయచ్ఛం బహ్వీస్సంధా అతిక్రమ్య దివి ప్రహ్లాదీన తృణ మహ మంతరిక్షే పౌలోమాన్ పృథివ్యాం కాలకాశ్యాం స్తస్య మే తత్ర న లోమచనా మీయతే సయో మాం విజానీయా న్నాస్య కేనచ కర్మణా లోకో మీయతే స మాతృవధేన పితృవధేన న స్తేయేన న భ్రూణహత్యయా నాస్య పాపంచ నచ కృషో ముఖాన్నీ లం వేత్తీతిః॥ [1]

తా:- (ప్రాణాత్మ సిద్ధాన్తము.– దేవేంద్రుడు ప్రసాదించు సంపదలు) ప్రతర్దన నామధేయుడగు దైవోదాసి (దివోదాసుని కొడుకు) యుద్ధము చేయుటకు సంకల్పించి దేవేంద్రుని సుందర భవనమునకు విచ్చేసెను. దేవేంద్రుడు ప్రతర్దనునితో నిట్లు చెప్పెను.— "ఓ ప్రతర్దనా! నీకు ప్రియమైన ఒక వరమును కోరుకొనుము" ప్రతర్దను డీవిధముగా కోరుకొనెను.— "ఇంద్రా! మానవులకు గొప్ప భాగ్యముల నీయగల మహిమను (వరమును) నీవే నిర్ణయించి నాకు ప్రసాదించుము." ఇంద్రుడు: ఉత్తమ వరమును మర్త్యులనిమిత్తము ప్రసాదించుటకు వీలుకాదు. నీకొరకుగా ఒక మంచి వరమును కోరుకొనుము. ప్రతర్దన: బాగున్నది. నా నిమిత్తమే కోరుకొందును. దేవేంద్రుడు అసత్యమాడువాడు కాదు. ఇంద్రుడనగా సత్యస్వరూపి. ఇంద్రుడు: నన్ను అర్థము చేసికొనుము. మానవులకు నేను ప్రియమైనవాడను. అయితే వారు నన్ను అర్థము చేసికొనవలెను. త్రిశీర్షములుగల త్వాష్ట్రుని (వృత్రుని) నేను సంహరించియుంటిని. అవాఙ్ముఖములను సాలావృకములకు (అడవి కుక్కలకు) ప్రసాదించితిని. పెక్కు జీవులకు ఉత్తమగతులను కల్పించితిని. ప్రహ్లాదుని రాజ్యములోని ప్రజలకు దివ్యలోక నివాసములనిచ్చితిని. అదే విధముగా అంతరిక్షములోని పౌలోమ ప్రజలకు, భూమిలోనున్న కాలకాశ్యులకు దేవలోక ప్రాప్తిని కలుగజేసితిని. నాయొక్క ఒక్క వెంట్రుకకుకూడ అపకారము కలుగలేదు. నన్ను సరిగా అర్థము చేసికొన్న వారు, వారి వారి లోకములో ఏయే పాపములను చేసియున్నను, దొంగతనము, మాతృహత్య, పితృహత్య, భ్రూణహత్య మున్నగు పాపములనెన్ని చేసియుండినను భయములేక యుండెదరు. యమదూతలిక్కడకురారు.—

మం. శ్లో॥ సహోవాచ ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మా మాయు రమృత మి త్యుపాస్స్వాయుః [1] ప్రాణః ప్రాణో వా ఆయుః ప్రాణ ఉ వా అమృతం యావ ధ్యస్మిం చ్ఛరీరే ప్రాణో వసతి తావదాయుః ప్రాణేన హ్యేవాముష్మిన్ లోకేఽమృతత్వ మాప్నోతి ప్రజ్ఞయా సత్యసంకల్ప స్స యో మ ఆయు రమృత మిత్యుపాస్తే సర్వ మాయు రస్మిన్ లోకే అప్నో త్యమృతత్వ మక్షితిం స్వర్గే లోకే తద్ధైక అహు రేకభూయం వై ప్రాణా గచ్ఛంతీతి నహికశ్చన శక్ను యా త్సకృద్వాచా నామ ప్రజ్ఞాపయితుం చక్షుషా రూపం శ్రోత్రేణ శబ్దం మనసా ధ్యాత మిత్యేక [2] భూయం వై ప్రాణాభూత్వా ఏకై కం

---

[1] ప్రాయుః [2] భూత్వా

సర్వాణ్యేవైతాని ప్రజ్ఞాపయంతి వాచం వదతీం సర్వే ప్రాణా అను వదంతి చక్షుః పశ్యత్సర్వే ప్రాణా అనుపశ్యంతి శ్రోత్రం శృణ్వత్సర్వే ప్రాణా అనుశృణ్వంతి మనో ధ్యాయత్సర్వే ప్రాణా అనుధ్యాయంతి ప్రాణః ప్రాణం తం సర్వే ప్రాణా అనుప్రాణంతీత్యేవముహైవై తదితి హేంద్ర ఉవాచాస్త్విత్యేవ ప్రాణా నాన్ని శ్రేయ సాదానమితి॥ [2]

తా:- (జీవ చైతన్యముతో అంతర్యామితో తాదాత్మ్యము చెందుట) ఇంద్రుడిట్లు చెప్పెను.- "నేను ప్రాణాత్మను, మరియు ప్రజ్ఞాత్మనుగూడ. అందువలన ఆయువుగా అమృతమూర్తినిగా నన్ను ఉపాసించుము. జీవ చైతన్యమే శ్వాసరూపములో నున్నది. నిజముగా శ్వాసయే జీవాత్మ. ఈ జీవాత్మకు మరణములేదు. ఈ దేహములో శ్వాస తిరుగుచున్నంతవరకు మాత్రమే జీవాత్మ నివసించును. ఈ శ్వాసయొక్క చైతన్యముతోనే యీ జీవాత్మ యీ లోకములో అమరత్వమును పొందును. అనగా ప్రజ్ఞాత్మతో సత్యసంకల్పముతో అమరత్వమును సాధించును. అందు వలన ఎవరైతే నన్ను జీవాత్మగా, అమరునిగా నుపాసించెదరో వారు ఈ స్వర్గలోకములో నివసించెదరు. అమరులైయుండెదరు, అక్షితిని పొందెదరు.- (ప్రాణశక్తులయొక్క యేకత్వము) ఈ విషయమై కొందరీ విధముగా చెప్పుచున్నారు. - "ప్రాణశ్వాసలు నిరంతరము అనంత ప్రాణములో కలియుచున్నవి" - సీ ప్రాణశక్తి అనంతప్రాణ చైతన్యముతో సంబంధము పెట్టుకొనని పక్షములో, వాగింద్రియము పలుకలేదు, నేత్రము చూడలేదు, శ్రవణేంద్రియము వినలేదు, మనస్సు ఆలోచించలేదు. పంచప్రాణములు ఐకమత్యముననుండి శ్వాసను నడుపుచున్నవి. ఇంద్రియములను పనిచేయించుచున్నవి.— మాట్లాడునప్పుడుగాని, చూచు సమయములోగాని. శ్రవణము చేయునప్పుడుగాని, ఆలోచించునప్పుడుగాని, పంచప్రాణములు ఐక్యముతో పనిచేయుచున్నవి. ఉచ్ఛ్వాస నిశ్వాస సమముయలలోగూడ పంచప్రాణములు ఐక్యముగా పనిచేయుచున్నవి. అందువలన ప్రాణచైతన్యము ప్రధాన తత్త్వమని దేవేంద్రుడు చెప్పెను.

మం. శ్లో॥ జీవతి వాగపేతో మూకా న్హిపశ్యామో జీవతి చక్షురపేతోఽంధా న్హిపశ్యామో జీవతి శ్రోత్రాపేతో బధిరా న్హిపశ్యామో జీవత బహుచ్ఛిన్నో జీవత్యూరుచ్ఛిన్న ఇత్యేవం హి పశ్యామ ఇతి ప్రాణ ఏవ ప్రజ్ఞాఽఽత్మేదం శరీరం పరిగృహ్యోత్థాపయతి. అథ ఖలు తస్మా దేత మేవోక్థ ముపాసీత యో వై ప్రాణ స్సా ప్రజ్ఞా యావా ప్రజ్ఞా స ప్రాణస్సహ హ్యేతావస్మించ్ఛరీరే వసత స్సహోత్క్రామత స్తస్యైషైవ దృష్టి రేతద్విజ్ఞానం యత్రై౧త త్పురుష స్సు ప్తస్స్వప్న న్న కంచన పశ్యత్యథాఽస్మిన్ ప్రాణఏవై కధా భవతి తథై నం వా క్సర్వై ర్నామభి స్సహా ప్యేతిచ మనస్సర్వై రూపై స్సహా ప్యేతి శ్రోత్రం సర్వై శ్శబ్దై స్సహాప్యేతి మనస్సర్వై ర్ధ్యాతై స్సహాప్యేతి స యదా

ప్రతిబుధ్యతే యథాగ్నే ర్జ్వలతో విస్ఫులింగా విప్రతిష్ఠేర న్నేవ మేవైతస్మాదాత్మనః ప్రాణా యథాఽఽయతనం విప్రతిష్ఠంతే ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకా స్తస్యైషైవ సిద్ధి రేతద్విజ్ఞానం య త్రైతత్పురుష ఆర్తో మరిష్య న్నాబల్యం న్యేత్య మోహం నేతి తదాహు రుదక్రమీ చ్చిత్తం న శృణోతి న పశ్యతి వాచా వదత్య థాస్మిన్ ప్రాణ ఏవై కథా భవతి తథైనం వాక్సర్వైర్నా మభి స్సహా ప్యేతి చక్షు స్సర్వైరూపై స్సహా ప్యేతి శ్రోత్రం సర్వై శ్శబ్దైస్సహా ప్యేతి మనస్సర్వైర్ధ్యాతై స్సహా ప్యేతి స యదా ప్రతిబుధ్యతే యథాగ్నే ర్విస్ఫులింగా విప్రతిష్ఠేర న్నేవ మేవైతస్మాదాత్మనః ప్రాణా యథాయ తనం విప్రతిష్ఠంతే ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకాః॥ [3]

తా:- (ప్రాణాత్మయొక్క యథార్థ తత్త్వము) వాగింద్రియము పనిచేయనివారుగూడ, మూగవారుగా జీవించుచున్నారు. నేత్రేంద్రియము పనిచేయనివారుగూడ, గ్రుడ్డివారుగా జీవించుచున్నారు. శ్రవణేంద్రియము పనిచేయని వారుగూడ, చెవిటివారుగా జీవించుచున్నారు. మనస్సు పనిచేయనివారుగూడ, పిచ్చివారుగా జీవించుచున్నారు. ఒక చెయ్యి లేనివారిని, ఒక కాలులేనివారిని (జీవించుచుండుట) మనము చూచుచున్నాము. బుద్ధి ప్రజ్ఞనుగూడ ప్రాణమే రక్షించు చున్నది. అందువలన ప్రాణాత్మను (ఉక్థం) విధిగా ఉపాసించవలెను. ప్రాణశక్తితో సర్వమును పొందవచ్చును. ప్రాణాత్మయే బుద్ధిప్రజ్ఞగా పనిచేయుచున్నది. బుద్ధిప్రజ్ఞయే ప్రాణాత్మగా పనిచేయుచున్నది. వేరువేరుగా చెప్పుచున్నను బుద్ధి ప్రజ్ఞ, ప్రాణాత్మ రెండు శక్తులూ ఒకటిగా పనిచేయుచున్నవి. ఈ దృష్టియే విజ్ఞాన దృష్టి. పురుషుడు నిద్రించు నపుడు సుషుప్తి (గాఢనిద్ర)లో స్వప్నములను చూచుటలేదు. సుషుప్తిలో వాగింద్రియము, నేత్రేంద్రియము, శ్రవణేంద్రియము, మనస్సు, అన్నియు ప్రాణాత్మలో లీనమగుచున్నవి. నిద్రనుండి లేచినవెంటనే (జాగృతి)లో కాంతి కిరణములు వ్యాపించినట్లుగా. సర్వేంద్రియములకు, ప్రాణాత్మ శక్తిని వ్యాపింపజేయును. ప్రాణాత్మనుండి, ఇంద్రియ శక్తులు, ఇంద్రియ కార్యములనుండి విషయములు ప్రకాశించును. ఈ ప్రాణాత్మ బుద్ధి ప్రజ్ఞతో దేహమంతయు ప్రవేశించి వ్యాపించును. అందువలన ప్రాణాత్మను భక్తితో ఉపాసించవలెను. ఈ ప్రాణాత్మయే అన్నింటిని రక్షించు చున్నది. ప్రాణాత్మను బుద్ధి ప్రజ్ఞగా భావించవలెను. బుద్ధి ప్రజ్ఞను ప్రాణాత్మగా ఆరాధించవలెను. ఇదియే సిద్ధి. ప్రాణాత్మ నారాధించుట.— ఆర్తిలోనున్న పురుషుడు మరణ సమయములో సమ్మోహితుడగును. ఆతని చిత్తము దేహమునుండి వేరగును, ఆతడు వినుటలేదు, చూచుటలేదు, మాట్లాడుటలేదు, ఆలోచించుటలేదు. అప్పుడాతడు బీజరూప ములో ప్రాణాత్మలో లీనమైయున్నాడు. వాగింద్రియము, నేత్రేంద్రియము శ్రవణేంద్రియము, మనస్సు— వాటి అన్ని అనుభవములతో నవి బీజరూపములో ప్రాణాత్మలో లీనమైయున్నవి.

మం. శ్లో॥ స యదాస్మా చ్ఛరీరా దుత్క్రామతి వాగస్మాత్సర్వాణి నామాన్యభి విసృజతే వాచా సర్వాణి నామాన్యాప్నోతి ప్రాణోఽస్మాత్సర్వాన్ గంధా నభివిసృజతే ప్రాణేన సర్వాన్ గంధా నాప్నోతి చక్షు రస్మాత్సర్వాణి రూపా ణ్యభివిసృజతే చక్షుషా సర్వాణి

రూపాణ్యాప్నోతి శ్రోత్ర మస్మాత్సర్వాం చ్ఛబ్దా నభివిసృజతే శ్రోత్రేణ సర్వాం చ్ఛబ్దానాప్నోతి మనోఽస్మాత్సర్వాణి ధ్యాతా న్యభివిసృజతే మనసా సర్వాణి ధ్యాతా న్యాప్నోతి సైషా ప్రాణే సర్వాప్తి ర్యోవై ప్రాణస్సా ప్రజ్ఞా యావా ప్రజ్ఞా స ప్రాణ స్సహ హ్యేతా వస్మింశ్ఛరీరే వసత స్సహో త్క్రామతోఽథోఖలు యథా ప్రజ్ఞాయాం సర్వాణి భూతాన్యేకీ భవంతి త ద్వ్యా ఖ్యా స్యామః॥ [4]

తా:- ఈ దేహమును విడిచి ప్రయాణము చేయునపుడు, జీవుడు ఈ క్రింద తెలిపిన నామములనన్నింటిని వెంట తీసికొనిపోవుచున్నాడు. సమస్త వాసనలను ప్రాణశక్తితో తీసికొనిపోవుచున్నాడు. వాగింద్రియము వాక్కులతో ఆర్జించిన వాసనలనన్నింటిని ఇచ్చుచున్నది. ప్రాణశక్తి తాను ఆర్జించిన (వాసనలను) గంధములను ఇచ్చుచున్నది. నేత్రేంద్రియము, నేత్రములతో ఆర్జించిన వాసనలన్నింటిని ఇచ్చుచున్నది. శ్రవణేంద్రియము తాను ఆర్జించిన శబ్ద సంస్కారముల నిచ్చుచున్నది. మనస్సు తాను ఆర్జించిన సంకల్ప వాసనలనన్నింటిని ఇచ్చుచున్నది. ఈ విధముగా ప్రాణాత్మ సర్వమును స్వీకరించుచున్నది. ప్రాణాత్మయే బుద్ధిప్రజ్ఞగా పనిచేయుచున్నది. బుద్ధిప్రజ్ఞయే ప్రాణాత్మగా పనిచేయుచున్నది. ఈ రెండునూ కలిసియే, దేహములో నివసించియున్నవి. దేహమును విడిచినప్పుడు గూడ ఈ రెండునూ కలిసియే ప్రయాణము చేయుచున్నవి. వాటియొక్క ప్రత్యేక శక్తి సామర్థ్యములను విచారణ చేసెదము.

మం. శ్లో॥ వాగేవాస్యా ఏక మంగ ముదూఢం తస్యై నామ పరస్తా త్ప్రతివిహితా భూత మాత్రా ఘ్రాణ మేవాస్యా ఏక మంగ ముదూఢం తస్య గంధః పరస్తా త్ప్రతివిహితా భూతమాత్రా చక్షురే వాస్యా ఏక మంగ ముదూఢం తస్య రూపం పరస్తాత్ప్రతివిహితా భూతమాత్రా శ్రోత్ర మేవాస్యా ఏకమఙ్గ ముదూఢం తస్యశబ్దః పరస్తాత్ ప్రతివిహితా భూతమాత్రా జిహ్వైవాస్యాఏక మఙ్గముదూఢం తస్యాన్నరసః పరస్తాత్ ప్రతివిహితా భూతమాత్రా హస్తా వేవాస్యా ఏక మంగ ముదూఢం తయోః కర్మ పరస్తా త్ప్రతివిహితా భూతమాత్రా శరీరమేవాస్యా ఏక మంగ ముదూఢం తస్య సుఖదుఃఖే పరస్తా త్ప్రతివిహితా భూతమాత్రా ఉపస్థ ఏవాస్యా ఏక మంగ ముదూఢం తస్యా నందో రతిః ప్రజాతిః పరస్తా త్ప్రతివిహితా భూతమాత్రా పాదావే వాస్యా ఏక మంగ ముదూఢం తయో రిత్యాపరస్తా త్ప్రతివిహితా భూతమాత్రా ప్రజ్ఞై వాస్యా ఏక మంగ ముదూఢం తస్యై ధి యో విజ్ఞాతవ్యం కామాః పరస్తా త్ప్రతివిహితా భూత మాత్రా॥ [౫]

తా:- (సర్వజీవులలోనున్న బుద్ధి ప్రజ్ఞ ఏకముగా నెట్లు వ్యాపించియున్నదో విచారించెదము.) వాగిం

ద్రియము ఒక భాగముగా వ్యవహరించబడుచున్నది. దానికి నామము బాహ్యరూపము. (భూతమాత్రా) ఘ్రాణము మరియొక భాగముగా వ్యవహరించబడుచున్నది. ఘ్రాణమునకు గంధము బాహ్యరూపము. నేత్రేంద్రియము ఇంకొక భాగముగా వ్యవహరించబడుచున్నది. దానికి రూపము బాహ్యరూపము. శ్రవణేంద్రియము వేరొకభాగముగా వ్యవహరించబడుచున్నది శ్రవణేంద్రియమునకు శబ్దము బాహ్యరూపము. జిహ్వేంద్రియముగూడ ఒక భాగముగా వ్యవహరించబడుచున్నది. జిహ్వేంద్రియమునకు (రసము) రుచి బాహ్యరూపము. రెండు హస్తములు ఒక భాగముగా వ్యవహరించబడుచున్నవి. స్వీయకర్మ వానికి బాహ్యరూపము. శరీరము మరియొక భాగముగా వ్యవహరించబడుచున్నది. సుఖదుఃఖములు శరీరమునకు బాహ్యరూపములు. ఉపస్థ యింకొక భాగముగా వ్యవహరించబడుచున్నది. ఆనందము, రతి, సంతానోత్పత్తి ఉపస్థయొక్క బాహ్యరూపములు. రెండు పాదములు ఒక భాగముగా వ్యవహరించబడుచున్నవి. గమనము చేయుట వాటి బాహ్య స్వరూపములు. అంతఃకరణము (బుద్ధి) మరియొక భాగముగా వ్యవహరించబడుచున్నది. సంకల్పములు, కోరికలు అంతఃకరణమునకు బాహ్యరూపములు.

మం. శ్లో॥ ప్రజ్ఞయా వాచం సమారుహ్య వాచా సర్వాణి నామాన్యాప్నోతి ప్రజ్ఞయా ప్రాణం సమారుహ్య ప్రాణేన సర్వా న్గంధా నాప్నోతి ప్రజ్ఞయా చక్షు స్సమారుహ్య చక్షుషా సర్వాణి రూపా ణ్యాప్నోతి ప్రజ్ఞయా శ్రోత్రం సమారుహ్య శ్రోత్రేణ సర్వాం చ్ఛబ్దానాప్నోతి ప్రజ్ఞయా జిహ్వాం సమారుహ్య జిహ్వయా హి సర్వా నన్న రసానాప్నోతి ప్రజ్ఞయా హస్తౌ సమారుహ్య హస్తాభ్యాం సర్వాణి కర్మాణ్యాప్నోతి ప్రజ్ఞయా శరీరం సమారుహ్య శరీరేణ సుఖదుఃఖే ఆప్నోతి ప్రజ్ఞయోపస్థం సమారుహ్యోపస్థేనానందం రతిం ప్రజాపతి మాప్నోతి ప్రజ్ఞయా పాదౌ సమారుహ్య పాదాభ్యాం సర్వా ఇత్యా ఆప్నోతి ప్రజ్ఞయైవ ధియం సమారుహ్య ప్రజ్ఞయైవ ధియో విజ్ఞాతవ్యం కామా నాప్నోతి॥ [6]

తా:- (సర్వకార్యములను కర్మలను బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది) సర్వనామములను వాగింద్రియముతో బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది. సర్వగంధములను ప్రాణాత్మతో బుద్ధి ప్రజ్ఞ గ్రహించుచున్నది. సర్వరూపములను చక్షురింద్రియములతో బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది. సర్వశబ్దములను శ్రవణేంద్రియముతో బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది. సర్వరసములను (రుచులను) జిహేంద్రియములతో బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది. సర్వ కర్మలను రెండు హస్తములతో బుద్ధిప్రజ్ఞ గహించుచున్నది. సమస్త సుఖ దుఃఖములను శరీరముతో బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది. ఆనందమును, రతిని, సంతానోత్పత్తిని, ఉపస్థద్వారా బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది. గమనమును పాదములద్వారా బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది. సర్వసంకల్పములను అంతఃకరణముద్వారా బుద్ధిప్రజ్ఞ గ్రహించుచున్నది.

మం. శ్లో॥ నహి ప్రజ్ఞా పేతా వాఙ్నామ కించన 1 ప్రజ్ఞాపయే దన్యత్రమే మనోఽభూ దిత్యాహ నాహ 2 మేత న్నామప్రాజ్ఞా సిష మితి న హి ప్రజ్ఞాపేతః ప్రాణో గంధం కంచన

---

1 ప్రజ్ఞపయే 2 మేతం శబ్దం

ప్రజ్ఞాపయే దన్యత్రమే మనోఽభూదిత్యాహనామేతం గంధం ప్రజ్ఞాసిష మితి నహి ప్రజ్ఞాపేతం చక్షూరూపం కించన ప్రజ్ఞాపయే దన్య త్ర మేమనోఽభూదిత్యాహ నాహ మేతద్రూపం ప్రాజ్ఞాసిష మితి నహి ప్రజ్ఞాపేతం శ్రోత్రం శబ్దం కంచన ప్రజ్ఞాపయే దన్యత్ర మేమనోఽభూదిత్యా హనాహ మేతం శబ్దం ప్రజ్ఞాసిష మితి నహి ప్రజ్ఞాపేతా జిహ్వాన్నరసం కంచన ప్రజ్ఞాపయే దన్యత్ర మే మనోఽభూ దిత్యాహ నాహమేత మన్న రసం ప్రజ్ఞాసిషమితి నహి ప్రజ్ఞా పేతౌ హస్తౌ కర్మ కించన ప్రజ్ఞాపయేతా మన్యత్ర మే మనోఽభూదిత్యాహ నాహ మేత త్కర్మ ప్రజ్ఞాసిషమితి నహి ప్రజ్ఞాపేతం శరీరం సుఖదుఃఖే కించన ప్రజ్ఞాపయే దన్యత్ర మేమనోఽభూ దిత్యాహ నాహ మేతత్సుఖదుఃఖే ప్రజ్ఞాసిష మితి నహి ప్రజ్ఞాపేత ఉపస్థ ఆనందం రతిం ప్రజాతిం కంచన ప్రజ్ఞాపయే దన్యత్ర మే మనో ఽ భూదిత్యాహ నాహమేత మానందం రతిం ప్రజ్ఞాతిం ప్రజ్ఞాసిష మితి నహి ప్రజ్ఞాపేతౌ పాదా విత్యాం కాంచన ప్రజ్ఞాపయే తా మన్యత్ర మే మనోఽభూదిత్యాహ నాహ మేత మిత్యాం ప్రజ్ఞాసిష మితి నహి ప్రజ్ఞాపేతా ధీః కాచన సిధ్యే న్న ప్రజ్ఞాతవ్యం ప్రజ్ఞాయేత [7]

తా:- (అన్ని అనుభవములలోనున్న మెఱుక ఒక్కటియేయని నిరూపించుట) యథార్థమేమనగా బుద్ధి ప్రజ్ఞతో గూడిన వాక్కులతో మాత్రమే యే విషయమును నిర్ణయించి చెప్పలేము. "నా మనస్సు ఎక్కడో ఉన్నది. అందువలన గమనించలేకపోతిని" అని ఒకడు చెప్పవచ్చును. నిజముగా బుద్ధి ప్రజ్ఞతో నిండని ప్రాణశక్తితో మాత్రమే యే వాసనను గుర్తించలేము. "నా మనస్సు ఎక్కడో ఉన్నది. అందువలన ఆ గంధమును గమనించలేదు"అని ఒకడు చెప్పుచున్నాడు. యథార్థముగా బుద్ధి ప్రజ్ఞతోగూడని నేత్రేంద్రియముతో మాత్రమే యే రూపమును గుర్తించలేము. "నా మనస్సు ఎక్కడో ఉన్నది. అందువలన ఆ రూపమును గమనించలేదు" అని ఒకడు చెప్పవచ్చును. నిజముగా బుద్ధి ప్రజ్ఞతో నిండని శ్రవణేంద్రియముతో మాత్రమే యే శబ్దము గుర్తించలేము. "నా మనస్సు ఎక్కడో ఉన్నది. అందువలన ఆ శబ్దమును గమనించలేకపోతిని" అని ఒకడు పలుకుచున్నాడు.— యథార్థముగా బుద్ధి ప్రజ్ఞతో గూడని రసనేంద్రియముతో మాత్రమే యెట్టి రుచిని గుర్తించలేము. "నా మనస్సు ఎక్కడో ఉన్నది. అందువలన ఆ భోజనము రుచిని గుర్తించలేకపోతిని." అని ఒకడు చెప్పుచున్నాడు. నిజముగా బుద్ధిప్రజ్ఞతో నిండని రెండు చేతులతో చేసిన కర్మములను గుర్తించలేము. "నా మనస్సు ఎక్కడో ఉన్నది. అందువలన హస్తములతో చేసిన కర్మలను గుర్తించుటలేదు." అని ఒకడు పలుకుచున్నాడు. యథార్థముగా బుద్ధిప్రజ్ఞతో గూడని దేహముతో మాత్రమే సుఖదుఃఖములను గుర్తించలేము. "నా మనస్సు ఎక్కడో ఉన్నది. అందువలన ఆ సుఖదుఃఖములను గుర్తించలేకుంటిని." అని ఒకడు చెప్పుచున్నాడు. నిజముగా బుద్ధి ప్రజ్ఞతో నిండని ఉపస్థతో మాత్రమే ఆనందమును, రతి సుఖమును, సంతా

నోత్పత్తిని గుర్తించుటలేదు. "నా మనస్సు అప్పుడు ఎక్కడో ఉన్నది. అందువలన ఆ యానందమును, రతి సుఖమును, సంతానోత్పత్తిని గుర్తించనైతిని, అని ఒకడు పలుకుచున్నాడు. యథార్థముగా బుద్ధి ప్రజ్ఞలేని పాదద్వయముతో నడచుటను గుర్తించుటలేదు. "నా మనస్సు ఆ సమయములో ఎక్కడో ఉన్నది. అందువలన ఆ నడచుటను గమనించలేదు." అని ఒకడు చెప్పుచున్నాడు. నిజముగా బుద్ధి ప్రజ్ఞతో మాత్రమే సంకల్పములను గుర్తించుట జరుగదు. మనస్సు పనిచేసినప్పుడు మాత్రమే అన్నియు జ్ఞాపకముండును.

మం. శ్లో॥ న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యాన్న గంధం విజిజ్ఞాసీత ఘ్రాతారం విద్యాన్న రూపం విజిజ్ఞాసీత రూపవిదం విద్యాన్న శబ్దం విజిజ్ఞాసీత శ్రోతారం విద్యాన్నాన్నరసం విజిజ్ఞాసీతాన్న రసవిజ్ఞాతారం విద్యాన్నాన్న రసం విజిజ్ఞాసీతాన్న రసవిజ్ఞా తారం విద్యాన్న కర్మ విజిజ్ఞాసీత కర్తారం విద్యాన్న సుఖదుఃఖే విజిజ్ఞాసీత సుఖదుఃఖయోర్విజ్ఞాతారం విద్యాన్నానందం రతిం ప్రజాతిం విజిజ్ఞాసీతానందస్య రతేః ప్రజాతేః ప్రవిజ్ఞాతారం విద్యాన్నేత్యాం విజిజ్ఞాసీతై తారం విద్యాన్న మనో విజిజ్ఞాసీతమన్తారం విద్యాత్తావా ఏతా దశైవ భూతమాత్రా అధిప్రజ్ఞందశ ప్రజ్ఞామాత్రాధిభూతం యద్ధి భూతమాత్రా నస్యుర్న ప్రజ్ఞా మాత్రాస్స్యుర్యద్వా ప్రజ్ఞా మాత్రాన స్యుర్న భూత మాత్రాస్యుః॥ [8]

తా:- (సర్వ జ్ఞానములయొక్క సారము) వాగింద్రియమును మాత్రమే తెలిసికొనిన చాలదు. వాక్కులను పలుకువానిని తెలిసికొనవలెను. గంధమును మాత్రము తెలిసికొనినచాలదు. గంధమును అనుభవించువానిని తెలిసికొనవలెను. రూపములను మాత్రము తెలిసికొనిన చాలదు. ఆ రూపములను చూచువానిని తెలిసికొనవలెను. శబ్దములను మాత్రము శ్రవణము చేయుటచాలదు. ఆ శ్రవణానందమును అనుభవించువానిని తెలిసికొనవలెను. భోజనముయొక్క రుచిని మాత్రము అనుభవించుటచాలదు. ఆ రుచిని అనువవించినవానిని తెలిసికొనవలెను. కర్మలను చేయుట మాత్రము తెలిసిన సరిపోదు. కర్మలను చేయువానిని తెలిసికొనవలెను. సుఖదుఃఖములను తెలిసికొనుట సరిపోదు. సుఖదుఃఖములను అనుభవించిన వానిని తెలిసికొనవలెను. ఆనందము, రతిసుఖము సంతానోత్పత్తి వీనిని తెలిసికొనుట సరిపోదు. వీనిని అనుభవించిన వానిని తెలిసికొనవలెను. నడచుట మాత్రము తెలిసికొనినచాలదు. నడచువానిని తెలిసికొనవలెను. మనస్సును మాత్రముతెలిసికొనినచాలదు. మనస్సుతో సంకల్పములను చేయువానిని తెలిసికొనవలెను. పైన తెలిపిన పది భూత మాత్రలు బుద్ధిప్రజ్ఞకు సంబంధించినవి. ఈ ప్రజ్ఞా మాత్రలన్నియు అధి భూతములు. ప్రాణాత్మలేనిచో ఈ ప్రజ్ఞా మాత్రలు పనిచేయవు. ప్రజ్ఞామాత్రలులేనప్పుడు, ప్రాణాత్మ పనిచేయదు.

మం. శ్లో॥ నహ్యన్య తరతో రూపంకించ నసిద్ధ్యే న్నో ఏత న్నానా త ద్యథా రథస్యారేషు నేమిరర్పితా నాభా వరా అర్పితా ఏవ మేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రా స్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణే అర్పితా స్సవా ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాऽऽత్మానందోऽజరో

ఉమృతో న సాధునా కర్మణా భూయా న్నో ఏవా సాధునా కర్మణా కనీయా
నేష హ్యేవైనం సాదు కర్మ కారయతి యమన్వాను నేష త్యేష ఏవైన మసాధు
కర్మ కారయతి తం యమేభ్యో లోకేభ్యోనునుత్సత ఏష లోకపాల ఏష లోకాధిపతి
రేష లోకేశ్వర స్సమ ఆత్మేతి విద్యా త్సమ ఆత్మేతి విద్యాత్॥ [9]

తా:- యథార్థముగా ఎందులోనుండి వచ్చిన రూపమైనను, ఆ రూపము ప్రత్యేక వస్తువుకాదు. అంతర్యామి తత్త్వములో అన్ని రూపములు ఒకటిగనే ఉన్నవి. ప్రత్యేకముగా ఒకే రూపమనునది లేనేలేదు. ఒక రథమునకు చక్రములు అమర్చబడియున్నవి. ఆ చక్రములో ఆకులున్నవి. ఆకులన్నియు మధ్య దిమ్మెకు (బండికుండకు) అమర్చబడి యున్నవి. ఈ భూతమాత్రలన్నియు, ప్రజ్ఞామాత్రల నుండియే వచ్చినవి. ఈ ప్రజ్ఞామాత్రలన్నియు, ప్రాణాత్మనుండి ఉద్భవించినవి. ఈ శ్వాసరూపములోనున్న ప్రాణాత్మ ప్రజ్ఞామాత్రమే. ఇదియే ఆత్మానందము, అజరము, అమృతము. వ్యక్తియొక్క సాదువర్తనము ననుసరించియే, లోకవర్తనము జరుగుచుండును. సాధు (పుణ్య) కర్మలు చేసినంతమాత్రమున వ్యక్తి గొప్పవాడు కానేరడు. పాపకర్మలు చేసినంత మాత్రముననే పాపిష్ఠివాడుకాడు. తన ప్రయత్నమునకు ప్రకృతిగూడ సహకరించినప్పుడు మాత్రమే ఉన్నతపదవికి వెళ్ళగలడు. ప్రకృతికి ఆగ్రహము కలిగినప్పుడు మాత్రమే, పాపము చేసినవారికి శిక్షకలుగును. ఈ జ్ఞానము కలవాడే లోకపాలకుడు; ఈతడే లోకాధిపతి; ఈతడే అందరికి ప్రభువు. ఈతడు నా ఆత్మ, ఈతడే నా ఆత్మయైయున్నాడు, అని గ్రహించవలెను.

చతుర్థోఽధ్యాయః

మం. శ్లో॥ గార్గ్యోహవై బాలాకి రనూచాన స్సంస్పష్ట ఆస సోఽయ ముశీనరేషు సత్సు
మత్స్యేషు కురుపాంచాలేషు కాశీవిదేహేష్వితి సదహా-జాతశత్రుం కాశ్య మేత్యోవాచ
బ్రహ్మ తే బ్రవాణీతి తం హోవాచా జాత శ్శత్రు స్సహస్రం దద్మ స్తఏతస్యాం
వాచి జనకో జనక ఇతి వా ఉ జనా ధావంతీతి॥ [1]

తా:- (బ్రహ్మయొక్క మరియొక నిర్వచనము - బ్రహ్మను గురించి బాలాకిముని యొక్క సందేశము) బ్రహ్మజ్ఞానము బాగుగా తెలిసిన గార్గ్యబాలాకియను గొప్ప ఋషి పూర్వముండెను. ఆ మునీశ్వరుడు, ఉశీనరులుండగా, మత్స్యదేశస్థులుండగా, కురు పాంచాల వంశీయులుండగా, కాశీవాసులుండగా, విదేహదేశీయులుండగా నివసించుచుండెను. అప్పుడు కాశీపట్టణ చక్రవర్తియైన అజాతశత్రు మహారాజు దగ్గరకు ఈ గార్గ్య బాలాకిముని వచ్చి యిట్లు చెప్పెను— "బ్రహ్మమును గురించి నేను నీకు చెప్పెదను." ఆ మాటలు వినగానే అజాతశత్రు మహారాజు ఇట్లు పలికెను.— "వెయ్యి గోవులను మీకు బహుమానముగా ఇచ్చుచున్నాను." అక్కడనున్న ప్రజలందరు "మీరు జ్ఞానములో జనకమహారాజులు" అని ప్రశంసించిరి.

మం. శ్లో॥ సహోవాచ బాలాకి ర్య ఏవైష ఆదిత్యే పురుష స్తమేవాహ ముపాస ఇతి తం హోవాచా

జాతశత్రు ర్మా మైతస్మిన్ సమవాదయిష్ఠా బృహన్ పాండరవాసాధిష్ఠా సర్వేషాం భూతానాం మూర్ధేతివా అహమేత ముపాసఇతి సయో హైత మేవ ముపాస్తేఽధిష్ఠా స్సర్వేషాం భూతానాం మూర్ధాభవతి॥ [2]

తా:- (బాలాకిముని, అజాత శత్రుమహారాజు, ఇద్దరూ బ్రహ్మమును గురించి ప్రవచించిన నిర్వచనము) బాలాకిముని: సూర్యభగవానునిలోనున్న, నేను ఆరాధించవలసిన ఆ పురుషుడెవరు? అజాతశత్రు: నేను అతనిని గురించి అభివర్ణించలేను. అతడు మహాత్ముడు, సమస్త భూతములకు అధిష్ఠానము, శుద్ధసాత్త్వికుడు. సర్వజీవులకు శిరస్సు వంటివాడు. ఆ సూర్యాత్మను ఆరాధించెదను.— ఆ సూర్యభగవానుని ఆరాధించినవారు సూర్య తేజస్సు కలిగి సర్వజీవులకు శిరస్సువంటి వారగుదురు.

మం. శ్లో॥ స ఏవైష బాలాకిర్య ఏవైష చంద్రమసి పురుష ఏత మేవాహం బ్రహ్మోపాస ఇతి తం హోవా చాజాతశత్రు ర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా స్సోమోరాజ న్న న్న స్యాత్మేతి వా అహ మేత ముపాస ఇతి సయో హైత మేవ ముపాస్తే ఽన్న స్యాత్మా భవతి॥ [3]

తా:- బాలాకిముని: చంద్రునిలోనున్న నేను ఆరాధించవలసిన ఆ పురుషుడెవరు? అజాతశత్రు: ఆ పురుషుని నేను అభివర్ణించలేను. ఆ చంద్రునిలోనున్న పురుషుడే సోముడు, రాజు, ఆహారము (అన్నమునకు) నకు ఆత్మ. నేనాతనిని భక్తితో ఉపాసించెదను.— ఆ సోమపురుషుని ఆరాధించినవారు సమస్త ఆహారములకు ఆత్మయగుచున్నారు.

మం. శ్లో॥ స హోవాచ బాలాకిర్య ఏవైష విద్యుతి పురుష ఏతమేవా హం బ్రహ్మోపాస ఇతి తం హోవాచాజాతశత్రు ర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా స్తేజస్యాత్మేతివా అహ మేత ముపాస ఇతి స యో హైతమేవ ముపాస్తే తేజస్యాత్మా భవతి। [4]

తా:- బాలాకిముని: విద్యుత్ తేజస్సులోనున్న, నేనుపాసించవలసిన, ఆ పురుషుడెవరు? అజాతశత్రు: నేనా తేజోపురుషుని అభివర్ణించలేను. ఆ పురుషుడు సమస్త తేజస్సునకు ఆత్మ; ఆతనిని భక్తితో ఉపాసించెదను.— తేజస్సునకు ఆత్మగా అతనిని ఉపాసించినవాడు, సమస్త తేజస్సులకు ఆత్మయగుచున్నాడు.

మం శ్లో॥ స హోవాచ బాలాకిర్య ఏవైష స్తనయిత్నౌ పురుష ఏతమేవాహం బ్రహ్మోపాస ఇతి తంహోవాచాజాత శత్రు ర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా శ్శబ్దస్యాత్మేతి వా అహ మేత ముపాస ఇతి సయో హైతమేవ ముపాస్తే శబ్దస్యాత్మా భవతి॥ [5]

తా:- బాలాకిముని: ఉరుములతో ప్రకాశించుచున్న, నేను పాసించవలసిన ఆ పురుషుడెవరు? అజాతశత్రు: ఆ పురుషుని నేను అభివర్ణించలేను. సమస్తశబ్దములకు ఆత్మగా, ఆతనిని ఉపాసించుచున్నాను.— ఆ పురుషుని శబ్దాత్మగా ఉపాసించువారు సమస్తశబ్దములకు ఆత్మయగుచున్నారు.

మం. శ్లో॥ సహోవాచ బాలాకిర్య ఏవైష ఆకాశే పురుషస్తమేవాహ ముపాస ఇతి తంహోవాచా జాతశత్రు ర్మామైతస్మిన్ సంవదిష్ఠాః పూర్ణ మప్రవర్తి బ్రహ్మేతివా అహమేత ముపాస ఇతి సయోహైత మేవ ముపాస్తే పూర్యతే ప్రజయా పశుభిర్నో ఏవ స్వయం నాస్య ప్రజా పురాకాలా త్ప్రవర్తతే॥ [6]

తా:- బాలాకిముని: ఆకాశములోనున్న, నేనుపాసించవలసిన, ఆ పురుషుడెవరు? అజాతశత్రు: ఆ పురుషుని నేను అభివర్ణించలేను. అతడు పూర్ణ పురుషుడు. అప్రివర్తి, ఆ బ్రహ్మమును భక్తితో ఉపాసించుచున్నాను.— ఆకాశాత్మను ఈ విధముగా ఉపాసించినవారు, సుసంతానమును, పశుసంపదను, యశస్సునుపొంది, మరణానంతరము స్వర్గలోకమునుగూడ పొందుచున్నారు.

మం. శ్లో॥ సహోవాచ బాలాకిర్య ఏవైష వాయౌ పురుష స్తమేవాహ ముపాస ఇతి తం హోవాచాజాత శత్రుర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా ఇంద్రో వైకుంఠో పరాజితా సేనేతి వా అహ మేత ముపాస ఇతి స యో హైత మేవ ముపాస్తే జిష్ణుర్హవై పరాజిష్ణు రన్యత స్త్యజ్యాయాన్భవతి॥ [7]

తా:- బాలాకిముని: వాయువులోనున్న నేనుపాసించవలసిన ఆ పురుషుడెవరు? అజాతశత్రు: నేనా పురుషుని అభివర్ణించలేను. వాయువుయొక్క ఆత్మను ఇంద్రునిగా, వైకుంఠునిగా, అపరాజిత వీరునిగా ఉపాసించుచున్నాను.— అతనిని ఈ విధముగా నుపాసించువారు, పరాజయములేని జిష్ణువువలె ప్రకాశించుచున్నారు.

మం. శ్లో॥ సహోవాచ బాలకిర్య ఏవైషోఽగ్నౌ పురుష స్తమేవాహ ముపాస ఇతి తం హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా విషాసహిరితి వా అహ మేత ముపాస ఇతి స యోహైత మేవ ముపాస్తే విషాసహి ర్వా ఏష భవతి॥ [8]

తా:- బాలాకిముని: అగ్నిభూతములోనున్న, నే నుపాసించవలసిన ఆ పురుషుడెవరు? అజాతశత్రు: అతనిని నేను పూర్తిగా అభివర్ణించలేను. అతడు సర్వమును భస్మము చేయగలడు. అతనిని భక్తితో ఉపాసించుచున్నాను. అతని ఉపాసించువారు అగ్నివంటి తేజస్సు కలవారగుచున్నారు.

మం. శ్లో॥ సహోవాచ బాలాకిర్య ఏవైషోఽప్సు పురుషస్త మేవాహ ముపాస ఇతి తం హోవా చాజాతశత్రుర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా నామ్న్య స్యాత్మేతివా అహ మేత ముపాస ఇతి స యో హైత మేవ ముపాస్తే నామ్నో స్యాత్మా భవతి త్యధిదైవత మథా ధ్యాత్మమ్॥ [9]

తా:- బాలాకిముని: జలములోనున్న, నేనుపాసించవలసిన ఆ పురుషుడెవరు? అజాతశత్రు: ఆ పురుషుని గురించి నేను అభివర్ణించలేను. అతడు సర్వ నామసులకు ఆత్మయైయున్నాడు. ఆతనిని నేను భక్తితో ఉపాసించుచున్నాను. ఆ పురుషుని ఉపాసించినవారు సమస్తనామములకు ఆత్మయగుచున్నారు. ఆ యాత్మయే అధిదైవతము. ఇక అధ్యాత్మము.

మం. శ్లో॥ స హోవాచ బాలాకిర్య ఏవైష ఆదర్శే పురుష స్త మేవాహ ముపాస ఇతి తంహోవాచాజాత శత్రుర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా ప్రతిరూప ఇతి వా అహ మేత ముపాస ఇతి సయోహైత మేవ ముపాస్తే ప్రతిరూపో హైవాస్య ప్రజాయా మాజాయతే నా ప్రతి రూపః॥ [10]

తా:- (ప్రతిబింబ రూపమగు జీవాత్మను గురించి) బాలాకిముని: అద్దములో ప్రతిబింబరూపములో ప్రకాశించు ఆ పురుషుడెవరు? ఆతనిని నేనెట్లు ఉపాసించవలెను? అజాతశత్రు: ఆతనిని నేను పూర్తిగా అభివర్ణించలేను. ఆ పురుషుని నా యొక్క ప్రతిరూపముగా నేనుపాసించుచున్నాను. ఆతనిని ప్రతిరూపముగా ఎవరు ఉపాసించుచున్నారో, వారు ఆ పురుషునియొక్క ఆత్మయగుచున్నారు; వారు ప్రతిరూపముకాదు (వారేవీరు)

మం. శ్లో॥ స హోవాచ బాలాకి ర్య ఏవైష ప్రాతిశ్రుత్కా యాం పురుష స్తమేవాహ ముపాస ఇతి తంహోవా చాజాతశత్రుర్మామై తస్మిన్ సమవాదయిష్ఠా ద్వితీయోఽనపగ ఇతివా అహ మేత ముపాస ఇతి సయోహైత మేవ ముపాస్తే విందతే ద్వితీయం ద్వితీయ వాన్భవతి॥ [11]

తా:- బాలాకిముని: ఛాయలో (నా నీడలో) నున్న ఆ పురుషుడెవరు? వానిని నేనెట్లు ఉపాసించవలెను? అజాతశత్రు: ఆతనిని నేను అభివర్ణించలేను. ఆ ఛాయాపురుషుని రెండవవానిగా వేరుచేయలేను. ఒకే ఆత్మగా ఉపాసించుచున్నాను. ఛాయాపురుషుని ఈ విధముగా ఉపాసించినవారు ఏకాత్మయగుచున్నారు.

మం. శ్లో॥ స హోవాచ బాలాకి ర్య ఏవైష శబ్దః పురుష మన్వేతి తమే వాహ ముపాస ఇతి తం హోవాచాజాతశత్రుర్మామైతస్మిన్ సమవాద యిష్ఠా ఆయురితివా అహ మేత ముపాస ఇతి సయోహైతమేవముపాస్తే నో ఏవ స్వయం నాస్య ప్రజా పురా కాలాత్సంమోహ మేతి॥ [12]

తా:- బాలాకిముని; అహం తత్త్వములోనున్న ఆ పురుషుడెవరు? ఆతనిని నేనెట్లు ఉపాసించవలెను? అజాతశత్రు: ఆతనిని నేను సరిగా అభివర్ణించలేను. అతనిని నేను ఆయువుగా (జీవముగా) ఉపాసించుచున్నాను.—ఆ పురుషుని ఆ విధముగా ఉపాసించినవారు మరణ సమయములో సమ్మోహమును చెందరు.

మం. శ్లో॥ సహోవాచ బాలాకిర్య ఏవైష చ్ఛాయాయాం పురుష స్త మేవాహ ముపాస ఇతి తంహోవాచాజాతశత్రు ర్మామైతస్మిన్ సమవాద యిష్ఠా మృత్యురితి వా అహ మేత ముపాస ఇతి సయోహైత మేవ ముపాస్తే నో ఏవ స్వయం నాస్య ప్రజా పురా కాలా త్ప్రమీయతే॥ [13]

తా:- బాలాకిముని: ఆ ఛాయా పురుషుడెవరు? అతనిని నేనెట్లు ఉపాసించవలెను? అజాతశత్రు: అతనిని నేను అభివర్ణించలేను. అతనిని మృత్యుదేవతగా నేను ఉపాసించుచున్నాను.— ఆ పురుషుని ఈ విధముగా ఉపాసించిన వారికి, వారి సంతతికి అకాలమృత్యు భయములేదు.

మం. శ్లో॥ స హోవాచ బాలాకిర్య ఏవైష శారీరః పురుష స్తమేవా ముపాస ఇతి తంహో వాచా జాత శత్రుర్మా మైతస్మిన్ సమవాదయిష్ఠాః ప్రజాపతి రితి వా అహ మేత ముపాస ఇతి స యోహైత మేవ ముపాస్తే ప్రజాయతే ప్రజయా పశుభిః॥ [14]

తా:- బాలాకిముని: ఈ శరీరములోనున్న, నేనుపాసించవలసిన ఆ పురుషుడెవరు? అజాతశత్రు: ఆ పురుషుని నేను అభివర్ణించలేను. సృష్టికర్తయగు ప్రజాపతిగా ఆ పురుషుని నేను ఉపాసించుచున్నాను, ఈ విధముగా ఆ పురుషుని ఉపాసించినవారికి, సుసంతానము, పశుసంపద సమృద్ధిగా చేకూరును.

మం. శ్లో॥ సహోవాచ బాలాకిర్య ఏవైష ప్రాజ్ఞ ఆత్మా యేనైతత్సుప్త [1] స్స్వప్న్యయాచరతి త మే వాహ ముపాస ఇతి తంహోవాచాజాతశత్రు ర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా యమో రాజేతి వా అహమేత ముపాస ఇతి స యోహైతమేవ ముపాస్తే సర్వం హాస్మా ఇదం శ్రైష్ఠ్యాయ [2] యమ్యతే॥ [15]

తా:- బాలాకిముని: స్వప్నములో సంచరించుచున్న ఆ పురుషుడెవరు? అతనిని నేనెట్లు ఉపాసించవలెను? అజాతశత్రు: ఆ పురుషుని నేను అభివర్ణించలేను. అతనిని యమమహారాజుగా ఉపాసించుచున్నాను.— ఈ విధముగా ఉపాసించినవారికి, లోకములో అన్ని సంపదలకంటె శ్రేష్ఠములగు సంపదలు లభించును.

మం. శ్లో॥ సహోవాచ బాలాకిర్య ఏవైష దక్షిణేఽక్షన్ పురుష స్తమేవాహ ముపాస ఇతితంహోవా చాజాత శత్రుర్మామైతస్మిన్ సమవాదయిష్ఠా నామ్న ఆత్మాఽగ్నే రాత్మా జ్యోతిష ఆత్మేతి వా అహ మేత ముపాస ఇతి స యో హైత మేవ ముపాస్త ఏ తే షాం సర్వేషా మాత్మా భవతి॥ [16]

---

[1] స్స్వప్నమాచరతి [2] గమ్యతే

తా:- బాలాకిముని: కుడికంటిలో నివసించు ఆ పురుషుడెవరు? అతని నేనెట్లు ఉపాసించవలెను? అజాతశత్రుః ఆతనిని నేను అభివర్ణించలేను. ఆతనిని సర్వనామములయొక్క ఆత్మగాను, అగ్నియొక్క ఆత్మగాను, జ్యోతుల యొక్క ఆత్మగాను ఉపాసించుచున్నాను. ఈ విధముగా ఉపాసించినవారు, సర్వనామములయొక్క, అగ్నియొక్క, జ్యోతులయొక్క ఆత్మయగుచున్నారు.

మం. శ్లో॥ స హోవాచ బాలాకి ర్య ఏవైష సవ్యేఽక్షన్ పురుష స్తమేవాహ ముపాస ఇతి తం హోవాచాజాతశత్రుర్మా మైతస్మిన్ సమవాదయిష్ఠా స్సత్యస్యాత్మా విద్యుత ఆత్మా తేజస ఆత్మేతివా అహ మేత ముపాస ఇతి సయో హైత మేవ ముపా స్త ఏతేషాం సర్వేషా మాత్మా భవతీతి॥ 17

తా:- బాలాకిముని: ఎడమకంటిలో నివసించు ఆ పురుషుడెవరు? ఆతనిని నేనెట్లు ఉపాసించవలెను? అజాత శత్రుః ఆతనిని నేను అభివర్ణించలేను. ఆ పురుషుని నేను సత్యాత్మగాను, విద్యుదాత్మగాను, తేజస్సుల ఆత్మగాను ఉపాసించుచున్నాను.— ఈ విధముగా ఉపాసించినవారు, సత్యమునకు, విద్యుత్తుకు, తేజస్సుకు ఆత్మయగుచున్నారు.

మం. శ్లో॥ తత ఉహ బాలాకి స్తూష్ణీ మాస తం హోవా చాజాతశత్రు రేతావన్నూ [1] బాలాకా ఇతి ఏతావ ద్ధీతి హోవాచ బాలాకి స్తం హోవాచాజాతశత్రు ర్మృషావై కిల మా సంవదిష్ఠా బ్రహ్మతే బ్రవాణీతి సహోవాచ యోవై బాలాక ఏతేషాం పురుషాణాం కర్తా యస్యవై తత్కర్మ సంషైర్వేదితవ్య ఇతి తత ఉహ బాలాకి స్సమిత్పాణిః ప్రతి చక్రామోపాయానీతి తం హోవాచాజాతశత్రుః ప్రతిలోమ రూపమేవ స్యా ద్యత్క్షత్రి యో బ్రాహ్మణ ముపనయే దేహి వ్యేవ త్వాజ్ఞపయిష్యామీతి తం హ ప్రాణా వభిమత్య ప్రవవ్రాజ తౌ హ సుప్తం పురుష మీయతు స్తంహాజాతశత్రు రామంత్ర యాం చక్రే బృహన్ పాండరవాసా స్సోమరాజ న్నితి స తూష్ణీ మేవ శిశ్యేత త ఉహైనం యష్ట్యా విచిక్షేప తత ఉ ఏవ సముత్తస్థౌ తం హోవాచా జాతశత్రుః క్వైష ఏతద్బాలాకే పురుషో శయిష్ఠ యత్రైతత దభూ ద్యత ఏత దగా దితి తదుహ బాలాకిర్న విజజ్ఞౌ॥ [18]

తా:- అప్పుడు బాలాకిముని కొంతసేపు మౌనము వహించెను. అజాతశత్రు: ఇంతవరకేనా నీ ప్రశ్నలు? బాలాకిముని: ఇంతవరకు మాత్రమే. అజాతశత్రుః యథార్థముగా ఇప్పుడు చెప్పినవన్నీ భ్రాంతిమాత్రములే. బ్రహ్మమును గురించి స్పష్టముగా చెప్పెదను, వినుము. ఓ బాలాకీ! ఈ పురుషులందరినీ ఎవరు సృష్టించెనో, ఈ సృష్టి

[1] బాలాకీతి

నిర్మాణమును ఎవరు చేసియున్నారో, ఆ బ్రహ్మమును గురించి సంపూర్ణముగా తెలిసికొనవలెను. అప్పుడు బాలాకిముని సమిత్పాణియై (సమిధలను సమర్పించి) "నన్ను మీ శిష్యునిగా స్వీకరించవలెను" అని ప్రార్థించవలెను. అజాతశత్రుః బ్రాహ్మణముని ఒక క్షత్రియునకు శిష్యుడుగా నుండుట ధర్మ విరుద్ధమగును. అయినను నాతోరమ్ము! పరబ్రహ్మమును, నీకు అర్థమగునట్లు చేసెదను. అప్పుడు అజాతశత్రు, బాలాకిమునిని హస్తముతో స్పృశించి నిద్రపోవుచున్న ఒక పురుషుని దగ్గరకు తీసికొనిపోయెను. అజాతశత్రు "తెల్లదుస్తులు ధరించియున్న సోమరాజా!" అని నిద్రపోవువానిని పిలిచెను, కాని అతడు పలుకలేదు. ఒకచిన్న కర్రలో తిన్నగా కొట్టెను. అప్పుడాతడు నిద్రమండిలేచెను. అజాతశత్రుః ఓ బాలాకి! ఈతడెక్కడకు వెళ్ళియుండెను? ఏమి చేయుచుండెను? ఎక్కడనుండి తిరిగివచ్చెను?— అంతమాత్రముతో బాలాకిముని అర్థముచేసికొనలేదు. అజాతశత్రుః ఓ బాలాకి నిద్రలో ఈ పురుషుడు ఎక్కడున్నాడు? ఎక్కడ తిరిగియున్నాడు? అని నేను ప్రశ్నవేసియుంటిని. నీకు అర్థముకాలేదు.

మం. శ్లో॥ తం హోవా చాజాతశత్రుర్యత్రైష ఏతద్బాలాకే పురుషో శయిష్ట యత్రైతదభూద్యత ఏతదగాద్ధితా నామ హృదయస్య నాడ్యో హృదయాత్పురీతత మభిప్రతన్వంతి, యథా సహస్రధా కేశో విపాటిత స్తావ దణ్వ్యః పింగళ స్యాణిమ్నా తిష్ఠంతే శుక్లస్య కృష్ణస్య పీతస్య లోహిత స్యేతి తాసు తదా భవతి యదా సుప్తస్స్వప్నం న కంచన పశ్యత్యథాస్మిన్ ప్రాణఏవైకధా భవతి తథైనం వాక్సర్వై ర్నామభి స్సహాప్యేతి చక్షుస్సర్వై రూపైస్సహాప్యేతి శ్రోత్రం స్సర్వైశ్శబ్దై స్సహాప్యేతి, మనస్సర్వైర్ధ్యాతై స్సహాప్యేతి స యదా ప్రతి బుధ్యతే యథాగ్నేర్విస్ఫులింగా విప్రతిష్ఠేర న్నేవ మేవైతస్మా దాత్మనః ప్రాణా యథాయతనం విప్రతిష్ఠంతే, ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకా స్తద్యథా క్షురః క్షుర ధానే హ్యాతస్యా స్య విశ్వంభరో వా విశ్వంభరః కులాయ ఏవమే వైషప్రాజ్ఞ ఆత్మేదం శరీరమను ప్రవిష్ట ఆలోమభ్య ఆన ఖేభ్యః॥[19]

తా:- అజాతశత్రువు మరల అతనికి ఈ విధముగా చెప్పెను.— ఓ బాలాకి! ఈతడు పండుకొని యున్నప్పుడు, స్వప్నములో ఏమి జరిగినది? ఎక్కడకువెళ్ళి తిరిగివచ్చినాడు? హృదయతలములోనుండి "హితా" యను నాడి ద్వారా ప్రయాణము చేసియున్నాడు. బహుదూరము ప్రయాణము చేసియున్నాడు. ఆ హితానాడి ఒక వెంట్రుక కంటె సన్ననైనది. వెంట్రుకను వెయ్యి భాగములు వేయగా— ఒక భాగముకంటె సన్ననైయున్నది. అతి సూక్ష్మముగా పింగళవర్ణము, తెలుపు, నలుపు, పసుపు, ఎరుపు రంగులతో నున్నది. అందులో శ్వేతవర్ణము కనిపించినప్పుడు, స్వప్నములురావు, అప్పుడాతడు ప్రాణచైతన్యముతో కలిసియుండును. అప్పుడు సర్వవాక్కులు నామములతో ఏకమగును. చక్షురింద్రియము సర్వరూపములతో నేకమగును, శ్రోత్రేంద్రియము సర్వశబ్దములతో నేకమగును. మనస్సు సర్వసంకల్పములతో నేకమగును. - నిద్రనుండి మెలకువవచ్చిన వెంటనే ఒకసారిగా అగ్ని ప్రజ్వలించినట్లుగా, ప్రాణ

131)

చైతన్యము ప్రకాశించును. ఇంద్రియ దేవతలు మేల్కొంచెదరు. జాగ్రత్ ప్రపంచము వ్యక్తమగును, ప్రాణాత్మ చలనము కాగా బుద్ధి ప్రజ్ఞ దేహమంతయు, సర్వేంద్రియములలోను వెంట్రుకలనుండి, గోళ్ళవరకు ప్రవేశించును.

మం. శ్లో॥ త మేత మాత్మాన మేత మాత్మానోఽ న్వ పశ్యంతి యథా శ్రేష్ఠినం స్వాన్త ద్యథా శ్రేష్ఠి స్తైర్భుంక్తే యథావా శ్రేష్ఠినం స్వా భుంజంత ఏవం శ్రేష్ఠినం స్వాన్త ఏవా నర్థయాః ఇంద్ర ఏత మాత్మానం నవిజిజ్ఞౌ తావ దేన మసురా అభిబభూవు స్వ యదా విజిజ్ఞావథ హత్వా సురాన్విజిత్య సర్వేషాం భూతానాం శ్రైష్ఠ్యం స్వారాజ్య మాధిపత్యం పర్యేతి తథో ఏవైవం విద్వాన్ సర్వేషాం తానాం శ్రైష్ఠ్యం స్వారాజ్య మాధిపత్యం పర్యేతి య ఏవం వేద య ఏవం వేద॥ [20]

(కౌషీతకి బ్రాహ్మణోపనిషత్సమాప్తా)

తా:- యోధుడు తన సేనలను, తన ఆజ్ఞలలో నుంచుకొన్నట్లు, బుద్ధి ప్రజ్ఞ, దేహేంద్రియములను తన ఆజ్ఞలతో నుంచుకొనును. దేవేంద్రుడు ఈయాత్మ జ్ఞానమును అర్థము చేసికొనలేనప్పుడు, రాక్షసులు దేవేంద్రునిపై దండెత్తివచ్చెదరు. ఆత్మజ్ఞానమును అనుభవించినప్పుడు, రాక్షసులను జయించి శ్రేష్ఠత్వమును సంపాదించుచున్నాడు.— జిజ్ఞాసువగు సాధకుడు (ఆత్మజ్ఞాన సాధనలద్వారా) సమస్త పదార్థములకంటె శ్రేష్ఠమైన స్వారాజ్యమును (మోక్షమును) స్వర్గరాజ్యమును ఆత్మసామ్రాజ్యమును అనుభవించుచున్నాడు.

(**Robert Ernest Hume** గారి ఆంగ్లానువాదము ప్రకారము ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుండిని.— గట్టి సత్యనారాయణ గుప్త) (కౌషీతకి బ్రాహ్మణోపనిషత్తు సమాప్తము)

(ఋగ్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 12 చూడుము)



ఈ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు

1. ఈశావాస్య, 2. కేనోపనిషత్, 3. కఠోపనిషత్, 4. ప్రశ్నోపనిషత్, 5. ముండక, 6. మాండూక్య, 7. తైత్తిరీయ, 8. ఐతరేయోపనిషత్, 9. ఛాందోగ్య, 10. బృహదారణ్యక, 11. బ్రహ్మోపనిషత్, 12. కైవల్య, 13. జాబాలోపనిషత్, 14. శ్వేతాశ్వతర, 15. హంసోపనిషత్, 16. ఆరుణిక, 17. గర్భోపనిషత్, 18. నారాయణ, 19. పరమహంస, 20. అమృతబిందు, 21. అమృతనాద, 22. అథర్వశిర, 23. అథర్వశిఖ, 24. మైత్రాయణి, 25. కౌషీతకీబ్రాహ్మణ.



వెల రూ. 210-00